జువాన్ ఫాలున్

(తెలుగు అనువాదం)

లీ హోంగ్ జీ

B. Jain Publishers (P) Ltd.
USA — Europe — India

లున్యు[1]

దాఫా[2] అనేది సృష్టికర్త యొక్క జ్ఞానం. ఇది సృష్టి యొక్క ఆధారశిల, దేని మీద అయితే స్వర్గం, భూమి, మరియు విశ్వము నిర్మించబడి ఉన్నాయో, విశ్వ సంబంధిత సమూహాల జీవన తలాల్లో ప్రతి ఒక్క దాంట్లోను విభిన్నమైన సాక్షాత్కారాలను కలిగి ఉంటూ, ఇది అత్యంత సూక్ష్మమైన దాన్నుండి విశాలంలోనే విశాలమైన దాని వరకు, అన్ని విషయాలను ఇముడ్చుకొని ఉంటుంది. సూక్ష్మ జగత్తు యొక్క లోతుల్లో నుండి ఎక్కడైతే రేణువుల్లో అతి చిన్నవి మొట్టమొదట ప్రత్యక్షం అవుతాయో, అక్కడ లెక్క లేనన్ని పొరలు పొరలుగా రేణువులు, నిడివిలో చిన్న దాన్నుండి బ్రహత్తరమైన దాని వరకు వ్యాపించి ఉన్నాయి, మానవాళికి తెలిసిన ఆ బాహ్య తలాల వరకు కూడా చేరుకొని-అణువులు, కణాలు, గ్రహాలూ, మరియు నక్షత్ర మండలాలు-మరియు దాన్ని దాటి, ఏదైతే ఇంకా ఎక్కువ విశాలమైనదో, విశ్వ సంబంధిత సమూహం అంతటా కనిపించే రకరకాల కొలతల్లో ఉన్న రేణువులు వేటితోనైతే రకరకాల కొలతల్లో ఉన్న జీవులు దాంతోపాటు రకరకాల కొలతల్లోని ప్రపంచాలు తయారు అవుతాయో వాటి వరకు. రేణువుల యొక్క వివిధ తలాల్లోని జీవులు వాటి తరువాత ఇంకా పెద్ద తలంలో ఉన్న రేణువులను వాటి ఆకాశాల్లో ఉన్న గ్రహాలుగా పరిగణిస్తాయి, మరియు ప్రతి ఒక్క తలంలో కూడా ఇదే నిజం. విశ్వం యొక్క ప్రతి ఒక్క తలంలో ఉన్న జీవులకు, ఇది అనంతంగా అలా-అలా సాగుతూనే ఉన్నట్టు అనిపిస్తుంది. కాలము మరియు దిగంతరం, అనేకానేకమైన ప్రాణులు మరియు జీవరాశులు, మరియు ఈ సృష్టి మొత్తం అంతా, ఈ దాఫా ద్వారా సృష్టించబడినవే; ఉనికిలో ఉన్న ప్రతీ విషయము దీనికి రుణపడి ఉన్నాయి, దీన్ని దాటి బయట ఏదీ లేదు, ఈ విషయాలు అన్ని కూడా విభిన్న తలాల్లో, దాఫా యొక్క స్వభావాలైన: *జెన్, షాన్,* మరియు *రెన్* [3] యొక్క, ఒక స్పర్శనీయమైన వ్యక్తీకరణాలు.

---

1 లున్యూ Lunyu (loon-yew)—ప్రకటన; వ్యాఖ్యానము, వివరణ.

2 దాఫా Dafa (dha-fah) —"మహత్తర ధర్మం" "మహత్తరమైన మార్గం" గొప్ప ధర్మం మరియు బుద్ధ పాఠశాలయొక్క సూత్రాలు.

3 జెన్-షాన్-రెన్ (jhun-shahn-ren)—జెన్—సత్యం, సత్య శీలత; షాన్–దయ, ఉదార గుణం, అనుగ్రహము; రెన్—సహనము, ఓర్పు, తాళిమి.

మనుషుల యొక్క అంతరిక్ష అన్వేషణ మరియు జీవ పరిశోధన విధానాలు ఎంత మేరకు అభివృద్ధి చెందినా గాని, తద్వారా పొందిన జ్ఞానం విశ్వంలోని ఒక కింది తలంలో మానవులు జీవించే ఈ ఒక్క పరిమాణంలోని కొన్ని నిర్దిష్టమైన భాగాలకే పరిమితం. చరిత్ర ముందటి కాలంలో ఉన్న నాగరికతల మానవుల ద్వారా ఇంతకు ముందు ఇతర గ్రహాలు పరిశోధించబడ్డాయి. అయినాగాని సాధించిన ఔన్నత్యాలు మరియు దూరాలు ఎన్నో ఉన్నా, మానవాళి అది నివసించే పరిమాణం ఏదైతే ఉందో ఆ పరిమాణాన్ని వదిలి వెళ్లలేకపోయింది, మరియు ఆ విశ్వం యొక్క నిజమైన స్వరూపం అనేది దానికి ఎప్పటికి అందుబాటులోకి రాదు. ఒక మానవుడు విశ్వం, కాల-ప్రమాణము, మరియు శరీరం యొక్క రహస్యాలను అర్థం చేసుకోవాలి అంటే, అతడు ఒక సత్యమైన మార్గాన్ని కృషి చెయ్యడం మొదలు పెట్టాల్సి ఉంది మరియు తన అస్తిత్వ తలం యొక్క స్థాయి పెంచుకుంటూ, యధార్థమైన జ్ఞానోదయం సాధించాలి. కృషి ద్వారా అతని నైతిక స్వభావం ఎదుగుతుంది, మరియు ఒక్కసారి అతడు ఎప్పుడైతే నిజంగా చెడు నుండి మంచిని, మరియు వ్యసనాన్నుండి సుగుణాన్ని గుర్తించగలుగుతాడో, మరియు మానవ తలాన్ని అధిగమించి వెళ్తాడో, అతడు విశ్వం యొక్క వాస్తవాలను దానితో పాటు ఇతర పరిమాణాల మరియు తలాల యొక్క జీవులను చూడడము మరియు అందుకోగలగడం సాధిస్తాడు.

మనుషులు తరచుగా వాళ్ళ యొక్క వైజ్ఞానిక అన్వేషణలు అనేవి "జీవన ప్రమాణాలని అభివృద్ధి," చెయ్యడానికే అని చెప్పినా గాని, వాళ్లని ముందుకి నడిపించేది మాత్రం ఆ సాంకేతిక పరమైన పోటీ అనేదే. మరియు దాదాపు అన్ని పరిస్థితుల్లోను అది మనుషులు దైవత్వాన్ని వదిలి వేసి మరియు స్వయం-నియంత్రణను ఆ కాపాడే ఆ నైతిక నియమావళి త్యజించిన తరువాతే ఇది జరిగింది. ఇటువంటి కారణాలు వల్లనే అనేక మార్లు గత కాలపు నాగరికతలు వినాశనాన్ని చవిచూశాయి. అయినా గానీ మనుషుల యొక్క పరిశోధనలు అనేవి అవశ్యంగా ఈ భౌతిక ప్రపంచానికే పరిమితమై ఉన్నాయి, మరియు పద్ధతులు అనేవి ఎటువంటివి అంటే కేవలం ఏదైతే గుర్తించబడిందో అదే అధ్యయనం చేయబడుతుంది. అది అలా ఉండగా, మానవ పరిమాణంలో విషయాలు ఏవైతే తాకరానివి లేక అగోచరమో, కాని ఏవైతే నిష్పాక్షికంగా ఉనికి కలిగి ఉండి మరియు ఈ తక్షణ ప్రపంచంలో నిజమైన మార్గాల్లో వాటిని అవి వెల్లడి చేసుకుంటాయో-ఎటువంటివి అంటే, ఆధ్యాత్మికత, నమ్మకము, దివ్యమైన పదము, మరియు అద్భుతాలు-ఇవి నిషిద్ధంగా చూడబడతాయి, ఎందుకంటే మనుషులు ఆ దైవత్వాన్ని వదిలివేసారు కావున.

మానవ జాతి దాని యొక్క స్వభావము, ప్రవర్తన మరియు ఆలోచన వీటిని నైతిక విలువలపై స్థిరపరిచి మెరుగుపరుచుకోగలిగితే, మానవ ప్రపంచంలో నాగరికత అనేది నిలబడి

ఉండగలదు మరియు ఇంకా అద్భుతాలు కూడా మరల సంభవించే అవకాశం ఉంది. గతంలో చాలా సార్లు, సంస్కృతులు ఏవైతే ఎంత మానవత్వం కలిగి ఉన్నాయో అంతే దైవత్వాన్ని కలిగి ఉన్నవి ఈ ప్రపంచంలో ప్రత్యక్షం అయ్యాయి మరియు మనుషులకు విశ్వం మరియు జీవితాన్ని గురించి ఒక ఇంకా వాస్తవికమైన అవగాహనను చేరుకోవడానికి సహాయం చేశాయి. ఎప్పుడైతే మనుషులు దాఫా మరియు ఇక్కడ ఈ ప్రపంచంలో అది స్వీకరించే స్వరూపాల యెడల సరైన గౌరవం మరియు భక్తి చూపిస్తారో, వాళ్ళు, వాళ్ళ జాతి, లేక వాళ్ళ దేశము దీవెనలు, సన్మానము, మరియు కీర్తి అనుభవిస్తారు. అలా కాకుండా, ఎలాంటి జీవి అయినా దాఫా నుండి వ్యతిరేకంగా తిరిగితే, అది నిజంగా చెడిపోయినట్టే, ఎందుకంటే ఇది దాఫా-విశ్వం యొక్క ఆ గొప్ప మార్గం-ఏదైతే ఆ విశ్వ సంబంధిత సమూహాన్ని, ఆ విశ్వము, జీవము, మరియు పూర్తి సృష్టి అంతటిని సృష్టించిందో. ఏ మనిషి అయినా ఎవరైతే దాఫా ప్రకారం నడుచుకోగలరో, వారు వాస్తవంగా ఒక మంచి మనిషి, ఆరోగ్యము మరియు సంతోషము బహుమానంగా, మరియు దీవెనగా పొందుతారు, మరియు సాధకులు ఎవరైతే దాఫా తో ఏకం కాగలుగుతారో వారు జ్ఞానోదయం పొందిన వాళ్ళు-దైవం.

లీ హోంగ్ జీ

మే 24, 2015

విషయసూచిక

లున్యు

మొదటి ప్రసంగం.....1

మనుషులను స్వచ్ఛంగా ఉన్నతమైన స్థాయిల వైపు మార్గదర్శకం చేయడం.....1

విభిన్న స్థాయిలకి విభిన్నమైన ఫా ఉంటుంది..... 8

జెన్-షాన్-రెన్ అనేది మంచి లేక చెడు మనుషులను గుర్తించే ఏకైక ప్రామాణికం 13

ఛిగొంగ్ అనేది చరిత్ర పూర్వ సంస్కృతి.....17

ఛిగొంగ్ అనేది కృషి సాధన..... 23

మీ యొక్క సాధనద్వారా మీ గొంగ్ ఎందుకు పెరగదు? 27

ఫాలున్ దాఫా యొక్క లక్షణాలు 38

రెండవ ప్రసంగం 48

దివ్య నేత్రానికి సంబంధించిన విషయం 48

దివ్య దృష్టియొక్క అతీంద్రియ సామర్థ్యం..... 64

భవిష్య దృష్టి మరియు గతకాల దృష్టియొక్క అతీంద్రియ సామర్థ్యం..... 67

పంచ భూతములను మరియు మూడు లోకాలను అధిగమించుట..... 74

యత్నానికి సంబంధించిన విషయం 80

మూడో ప్రసంగం..... 93

నేను అందరు సాధకులను నా శిష్యులుగానే చూసుకుంటాను..... 93

బుద్ధ పాఠశాల *ఛిగొంగ్* మరియు బౌద్ధమతం..... 94

ఒకే ఒక కృషి మార్గాన్ని సాధన చేయడం..... 101

అతీంద్రియ సామర్థ్యాలు మరియు *గొంగ్ యొక్క* పాటవం.....105

తిరోగమన కృషి మరియు *గొంగ్* అప్పు తీసుకోవడం 107

ఆత్మ లేక బంతు ఆవాహన..... 117

జగత్ సంబంధిత భాష 126

సాధకులకు టీచర్ ఏమని ఇచ్చారు..... 129

శక్తి క్షేత్రం 139
ఫాలున్ దాఫా సాధకులు సాధన ఎలా వ్యాప్తి చెయ్యాలి? 140
నాలుగో ప్రసంగం 145
నష్టము మరియు లాభము 145
కర్మయొక్క రూపాంతరం 147
షిన్ షింగ్ అభివృద్ధి చేయడం 161
గ్వాన్డింగ్ 169
రహస్య రహదారియొక్క అమరిక 174
ఐదో ప్రసంగం 184
ఫాలున్ చిహ్నం 184
ఛిమెన్ పాఠశాల 188
దుష్ట కృషి సాధన చేయడం 190
ఒక స్త్రీ మరియు పురుషుడి జంట కృషి 195
మనసు మరియు శరీరంయొక్క కృషి 197
ఫాషన్ 200
ప్రాణ ప్రతిస్థాపన 201
జ్యయో కహ్ 212
ఆరో ప్రసంగం 214
కృషి ఉన్మాదం 214
కృషిలో పైశాచిక జోక్యం 227
ఒకరియొక్క స్వంత మనసులో నుండే పైశాచిక జోక్యం 236
మీ ప్రధాన చైతన్యం ఆధిక్యతను కలిగి ఉండాలి 243
మీ మనసు సక్రమముగా ఉండాల్సి ఉంది 245
యుద్ధ కళల *ఛిగొంగ్* 254
ప్రదర్శన చేసుకునే మనస్తత్వం 260

ఏడో ప్రసంగం.....266

చంపడానికి సంబంధించిన విషయం 266

మాంసాహారం తినడానికి సంబంధించిన విషయం..... 272

అసూయ.....281

వ్యాధి నయం చేయడానికి సంబంధించిన విషయం..... 289

ఆసుపత్రి చికిత్స మరియు *ఛిగొంగ్* చికిత్స 296

ఎనిమిదవ ప్రసంగం 303

బీగూ..... 303

ఛి దొంగిలించడం..... 306

ఛి సేకరించడం 310

ఎవరైతే కృషి సాధన చేస్తారో వారే *గొంగ్* ను పొందుతారు.....314

దివ్యమైన వలయం 323

అతిభక్తి అనే బంధం..... 337

మాటయొక్క కృషి 340

తొమ్మిదవ ప్రసంగం 343

ఛిగొంగ్ మరియు శారీరక వ్యాయామాలు 343

మానసిక–సంకల్పం 346

ఒక స్పష్టమైన మరియు స్వచ్ఛమైన మనసు..... 355

జన్మసిద్ధ స్వభావం 362

జ్ఞానోదయం..... 365

గొప్ప జన్మసిద్ధ స్వభావం కలిగి ఉన్న మనుషులు 375

పదపట్టిక.....387

మొదటి ప్రసంగం

మనుషులను స్వచ్ఛంగా ఉన్నతమైన స్థాయిలవైపు మార్గదర్శకం చేయడం

ఫా మరియు కృషి సాధనపై నేను ఇచ్చే ప్రసంగాల పూర్తి క్రమ గమనంలో, నేను సమాజానికి మరియు సాధకులకి బాధ్యత కలిగి ఉన్నాను. మనం అందుకున్న ఫలితాలు బాగున్నాయి, మరియు మొత్తం సమాజం మీద వాటియొక్క ప్రభావం కూడా ఎంతో బాగుంది. కొన్నేళ్ళ క్రితం *ఛిగొంగ* [1] ను బోధించే *ఛిగొంగ* గురువులు చాలామంది ఉండేవాళ్లు. వాళ్ళు బోధించినదంతా చికిత్సలు మరియు శారీరక దృఢత్వం స్థాయికి చెందినవి మాత్రమే. అయితే, వాళ్ళ సాధన మార్గాలు మంచివి కావని నేను అనడం లేదు. వాళ్ళు దేన్ని ఉన్నతమైన స్థాయిలో బోధించలేదని ఎత్తి చూపుతున్నాను అంతే. నాకు దేశం మొత్తం మీద *ఛిగొంగ* పరిస్థితులు కూడా తెలుసు. ప్రస్తుతానికి, దేశ విదేశాల్లో స్వచ్ఛంగా ఉన్నత స్థాయిలో *ఛిగొంగ* బోధిస్తుంది నేను ఒక్కడినే. ఉన్నత స్థాయిలలో *ఛిగొంగ* బోధించే పని ఎవ్వరూ ఎందుకు చేయలేదు? ఇది ఎందుకంటే, ఇది గొప్ప సమస్యాత్మకమైన ప్రశ్నలకు, ప్రగాఢమైన చారిత్రాత్మక కారణాలకు, ఒక విస్తారమైన పరిధిలోని విషయాలకు, మరియు చాలా గంభీరమైన విషయాలకు సంబంధించింది కాబట్టి. ఇది ఒక సామాన్య మానవుడు బోధించగలిగేది కాదు, ఎందుకంటే ఇది అనేకమైన *ఛిగొంగ* పాఠశాలల యొక్క సాధనలను కలుపుకొని ఉంది కాబట్టి. అతి ముఖ్యంగా, మన సాధకుల్లో చాలామంది ఈ రోజు ఒక సాధన మరియు రేపు ఇంకొక సాధనను అధ్యయనం చేసి, ఇప్పటికే తమ స్వంత శరీరాలను చెడగొట్టుకున్నారు. వాళ్ళ కృషి అనేది తప్పకుండా విఫలమౌతుంది. ఇతరులు కృషిలో ప్రధాన మార్గాన్ని తీసుకొని పురోగతిని సాధిస్తుండగా, ఈ మనుషులు ప్రక్క మార్గాల్లో ఉన్నారు. వాళ్ళు ఒక మార్గంలో సాధన చేస్తే, ఇంకొక మార్గం అడ్డుపడుతుంది. వాళ్ళు ఇంకొక మార్గంలో సాధన చేస్తే, ఈ సాధన అడ్డుపడుతుంది. వాళ్లతో ప్రతిది జోక్యం చేసుకుంటుంది, మరియు వాళ్ళు ఇకపై కృషి సాధనలో సఫలత సాధించలేరు.

[1] *ఛిగొంగ* (chee-gong)—చి లేక "మౌలిక శక్తిని" కృషిచేసే సాంప్రదాయకమైన చైనీయ వ్యాయామానికి ఒక స్వరూపం.

మేము ఈ విషయాలు అన్నిటినీ సరిదిద్దుతాం, మరియు మంచి భాగాన్ని కాపాడడం మరియు చెడు భాగాన్ని తొలగించడం ద్వారా, మీరు ఆ తరువాత కృషి సాధన చేయగలగడానికి హామీ ఇస్తాం. ఏది ఏమైనా, మీరు ఈ *దాఫా*[2] ను స్వచ్ఛంగా అధ్యయనం చెయ్యాలనే ఇక్కడ ఉండాల్సి ఉంది. మీరు రకరకాల బంధాలను ఉంచుకుని, మరియు అతీంద్రియ సామర్థ్యాలను పొందాలని, అనారోగ్యాలకు చికిత్సలు చేయించుకోవాలని, కొన్ని సిద్ధాంతాలను వినాలని లేక ఏమైనా చెడు ఉద్దేశ్యాలతో వస్తే మాత్రం అది అసలు పనికిరాదు. నేను సూచించినట్టు, ఇది ఎందుకంటే అటువంటి పనిని చేస్తుంది నేనొక్కడినే. ఇటువంటి దాని కొరకు ఎక్కువ అవకాశాలు లేవు, మరియు నేను ఈ మార్గాన్ని శాశ్వతంగా బోధిస్తూనే ఉండబోను. నేను అనుకునేది ఏమిటంటే నా ప్రసంగాలను స్వయంగా ఎవరైతే వినగలరో, నేను ఎలా చెప్పాలంటే, న్యాయంగా... మీరు భవిష్యత్తులో తెలుసుకుంటారు ఈ కాలంయొక్క సమయం అత్యంత అమూల్యమైనదని. అయితే, మనం విధిచేత ముందే నిర్ణయించబడ్డ సంబంధాలను నమ్ముతాం. విధిచేత ముందే నిర్ణయించబడ్డ సంబంధం కారణంగానే అందరు ఇక్కడ కూర్చొని ఉన్నారు.

దాని గురించి, అందరూ ఆలోచించండి: ఉన్నత స్థాయిలకి ఛిగొంగ్ ను బోధించడం అనేది ఎటువంటి సంగతి? ఇది మానవాళికి ముక్తిని ప్రసాదించడం కాదా? మానవాళికి ముక్తి ప్రసాదించడం అంటే అర్థం కేవలం వ్యాధులను నయం చేయడం మరియు శరీరాన్ని దృఢంగా ఉంచుకోవడమే కాదు, మీరు నిజంగా కృషి సాధన చేస్తుంటారని అర్థం. అనుగుణంగా, స్వచ్ఛమైన కృషి సాధన చేసే సాధకులకు ఇంకా ఉన్నతమైన *షిన్ షింగ్*[3] *(xinxing)* ప్రమాణాల అవసరం ఉంది. అందరు ఇక్కడ దాఫా ను నేర్చుకోడానికే కూర్చుంటారు, అందుకే ఇక్కడ మిమ్మల్ని మీరు తప్పక నిజమైన సాధకులుగా నిర్వహించుకోవాలి, మరియు మీరు బంధాలని తప్పకుండా విడిచిపెట్టాలి. మీరు రకరకాల కోరికలతో సాధనను మరియు ఈ దాఫా ను నేర్చుకోవాలని వస్తే, మీరు ఏదీ నేర్చుకోలేరు. మీకు నిజం చెప్పాలంటే, ఒక సాధకుడికి ఈ పూర్తి కృషి ప్రక్రియ అనేది నిరంతరము మానవ బంధాలను వదిలివేయడమే. సామాన్య మానవ సమాజంలో, చిన్న స్వప్రయోజనం కోసం జనం పోటీలు పడి, మోసం చేసి, మరియు ఒకరికి ఒకరు హాని కలిగించుకుంటారు. తప్పనిసరిగా ఇటువంటి మనస్తత్వాలన్నీ విడనాడాలి. రోజు ఎవరైతే సాధన అధ్యయనం ఎవరైతే చేస్తున్నారో

---

[2] దాఫా Dafa (dah-fah) — "మహత్తరమైన (గొప్ప) ధర్మం" లేక "మహత్తరమైన మార్గం"; సూత్రాలు.

[3] షిన్ *షింగ్ xinxing* (shin-shing) — మనసు లేక హృదయంయొక్క స్వభావం: నైతిక ప్రవృత్తి.

ఆ మనుషులు ఇటువంటి మనస్తత్వాలని ఇంకా ఎక్కువగా వదిలించుకోవాలి. అతి ముఖ్యంగా ఈ రోజు ఎవరైతే సాధన అధ్యయనం చేస్తున్నారో ఆ మనుషులు ఇటువంటి మనస్తత్వాలని ఇంకా ఎక్కువగా వదిలించుకోవాలి.

నేను ఇక్కడ అనారోగ్యాన్ని నయం చేయడాన్ని గురించి మాట్లాడను, మనము వ్యాధులు నయం చేయబోము కూడా. ఒక నిజమైన సాధకుడిగా, ఎలాగైనా గాని, మీరు ఒక రోగగ్రస్త శరీరంతో కృషి సాధన అనేది చేయలేరు. నేను మీ శరీరాన్ని శుద్ధి చేస్తాను. శరీర శుద్ధి అనేది మాత్రం కేవలం సాధన మరియు ఫా నిజంగా నేర్చుకోవడానికి వచ్చిన వాళ్ళకే చేయబడుతుంది. మనం ఒక విషయాన్ని నొక్కి చెబుతాం: మీరు వ్యాధి మీద బంధాన్ని లేక చింత అనేదాన్ని వదిలించుకోలేక పోతే, మేము ఏమీ చేయలేం మరియు మీకు సహాయం కూడా చేయలేం. ఇది ఇలా ఎందుకు? ఇది ఎందుకంటే ఈ విశ్వంలో అటువంటి సూత్రం ఉంది కాబట్టి: సామాన్య మానవ వ్యవహారాలు, బుద్ధ పాఠశాల ప్రకారం, అన్నిటికి విధిచేత ముందే నిర్ణయించబడ్డ సంబంధాలు ఉంటాయి. జననము, వృద్ధాప్యము, అనారోగ్యము, మరియు మరణము సామాన్య జనులకు ఉంటూనే ఉంటాయి. గతంలో చేసిన తప్పుడుపనుల ద్వారా ఏర్పడిన కర్మ కారణంగానే, ఒకరికి అనారోగ్యాలు, లేదా కష్టాలు కలుగుతాయి; బాధను అనుభవించడం అనేది కర్మకు సంబంధించిన ఒక ఋణాన్ని తీర్చడమే. అందువల్లనే ఎవరైనా గాని దీన్ని వాళ్లకి తోచినట్లుగా మార్చలేరు. దీన్ని మార్చడం అంటే ఒకరు ఋణ పడి ఉండి ఆ ఋణాన్ని తీర్చవలసిన అవసరం లేకుండా చేయడం అని అర్థం, మరియు దీన్ని ఇష్టం వచ్చినట్టు చేయలేం. ఇంకో విధంగా చేస్తే అది తప్పుడుపని చేసినదానికి సమానం అవుతుంది.

కొంతమంది రోగులకు చికిత్స చేయడం, వాళ్ళ వ్యాధులను నయం చేయడం, మరియు వాళ్ళ ఆరోగ్యాన్ని మెరుగుపరచడం, అనేవి మంచి కార్యాలని అనుకుంటారు. నా దృష్టిలో వాళ్ళు నిజంగా వ్యాధులను నయం చేయలేదు. వాటిని తొలగించడానికి బదులు వాళ్ళు దాన్ని వాయిదా వేయడం గాని లేక రూపాంతరం చేయడం గాని చేసారు. అటువంటి ఇబ్బందులను నిజంగానే తొలగించాలంటే, కర్మను తప్పకుండా నిర్మూలించాలి. ఒకరు నిజంగా ఒక వ్యాధిని నయం చేసి మరియు పూర్తిగా అటువంటి కర్మను తొలగించగలిగితే, ఒకరి యొక్క స్థాయి ఎంతో ఉన్నతంగా ఉండవలసిన అవసరం ఉంది. వాళ్ళు అప్పటికే ఒక నిజాన్ని చూసి ఉండి ఉంటారు. సామాన్య మానవ సమాజంయొక్క సిద్ధాంతాలను తేలికగా ఉల్లంఘించకూడదు. కృషి సాధన చేసే క్రమంలో, ఒక సాధకుడు అతని లేక ఆమెయొక్క దయా గుణం కారణంగా, వ్యాధులకు చికిత్స చేయడానికి సహాయం చేయడము మరియు ఇతరుల అనారోగ్యాలను నయం చేయడం, లేక వాళ్ళ ఆరోగ్యం కాపాడడం ద్వారా, కొన్ని మంచి కార్యాలు చేయవచ్చు—ఇటువంటివి అనుమతించబడతాయి. అయితే, ఒకరు ఇతరుల అనారోగ్యాలను పూర్తిగా నయం చేయలేరు. ఒక సామాన్య మానవుడి

యొక్క అనారోగ్యానికి కారణం నిజంగానే తొలగిస్తే, ఒక సాధకుడు కాని వాడు ఎటువంటి అనారోగ్యము లేకుండా తప్పించుకోగలడు. ఒక్కసారి ఈ వ్యక్తి ఈ గుమ్మం దాటి అడుగు బయటకు వేస్తే, అతడు ఒక మామూలు మనిషిగానే మిగిలిపోతాడు. సామాన్యమైన మానవుల్లానే అతడు ఇంకా వ్యక్తిగత లాభం కోసం పోటీపడతాడు. అతని కర్మ అంత తేలికగా ఎలా నిర్మూలించబడుతుంది? ఇది పూర్తిగా నిషేధించడమైనది.

మరి, ఇది ఒక సాధకుడికి ఎందుకు చేయవచ్చు? ఇది ఎందుకంటే సాధకుడు అనేవాడు అత్యంత అమూల్యమైనవాడు కాబట్టి, ఎందుకంటే అతడు లేక ఆమె కృషి సాధన చెయ్యాలి అనుకుంటున్నారు కాబట్టి. అందువల్ల, ఈ ఆలోచన అనేది అభివృద్ధి చేసుకోవడమే ఎంతో అమూల్యమైనది. బౌద్ధమతంలో, మనుషులు బుద్ధ-గుణాన్ని గురించి మాట్లాడుతారు. ఎప్పుడైతే ఒక వ్యక్తియొక్క బుద్ధ-గుణము బయటపడుతుందో, జ్ఞానోదయం పొందిన జీవులు అతడికి సహాయం చేయగలరు. దీనికి అర్థం ఏమిటి? నన్ను అడిగితే, నేను సాధనను ఉన్నత స్థాయిలలో బోధిస్తున్నాను కాబట్టి, ఇది ఉన్నతమైన స్థాయిలలో సిద్ధాంతాలను దాంతోపాటు గొప్ప ప్రాముఖ్యత ఉన్న విషయాలను కలుపుకొని ఉంది. ఈ విశ్వంలో ఒక మానవ జీవితం సామాన్య మానవ సమాజంలో సృష్టించబడింది కాదని మనం చూడగలం; ఒకరి నిజమైన జీవితంయొక్క సృష్టి విశ్వంయొక్క శూన్యంలో జరుగుతుంది. ఎందుకంటే వివిధ రకాల పదార్థము ఈ విశ్వంలో చాలా ఉంది కాబట్టి, అటువంటి పదార్థం, దాని యొక్క పరస్పర కలయికల ద్వారా, జీవాన్ని సృష్టించగలదు. ఇంకో విధంగా చెప్పాలంటే, ఒక మనిషియొక్క మొట్టమొదటి జీవితం విశ్వంనుండి వస్తుంది. విశ్వంయొక్క శూన్యం ఆరంభంలో ఉదార గుణాన్ని కలిగి ఉంటుంది మరియు ఇది జెన్–షాన్-రెన్ యొక్క లక్షణాలను మూర్తీభవించి ఉంటుంది. జన్మించినప్పుడు, ఒకరు ఈ విశ్వంయొక్క గుణాలతో సమానమై ఉంటారు. అయితే జీవుల సంఖ్య పెరిగేకొలది, ఒక సామూహిక స్వరూపంలో సామాజిక సంబంధాలు వేటిల్లోనైతే మనుషులు స్వార్థం పెంపొందించుకోగలరో అవి అభివృద్ధి చెంది, మరియు క్రమంగా వాళ్ళ స్థాయి దిగజారిపోతుంది. వాళ్ళు ఈ స్థాయిలో కూడా ఉండలేకపోతే, వాళ్ళు తప్పకుండా ఇంకా కిందికి దిగజారాలి. ఆ స్థాయిలో కూడా వాళ్ళు అంత మంచివాళ్లుగా ఉండకపోవచ్చు మరియు అక్కడ కూడా ఉండలేకపోవచ్చు. వాళ్ళు కిందికి జారడం కొనసాగించి చివరికి, ఈ మానవుడి స్థాయికి చేరుకుంటారు.

మొత్తం మానవ సమాజం అంతా ఒకే స్థాయిలో ఉంది. అతీంద్రియమైన సామర్థ్యాల లేక గొప్ప జ్ఞానోదయాన్ని పొందిన జీవుల దృక్పథం నుండి, ఈ జీవులు ఈ స్థితికి దిగజారిన తరువాత

నాశనం చేయబడాలి. ఎలాగైతేనేం, గొప్ప జ్ఞానోదయం పొందిన ఆ జీవులు వాళ్ళ యొక్క ఉదారమైన దయా గుణం చేత వీళ్లకి ఇంకొక అవకాశాన్ని ఇచ్చారు మరియు ఈ విశేషమైన పర్యావరణాన్ని మరియు విలక్షణమైన పరిమాణాన్ని నిర్మించారు. ఈ పరిమాణంలోని అన్ని జీవులు ఈ విశ్వంలో ఉన్న ఇతర పరిమాణాల్లో ఉన్న జీవులకు వ్యత్యాసాన్ని కలిగి ఉంటాయి. ఈ పరిమాణంలోని జీవులు ఇతర పరిమాణంలోని జీవులను లేక ఈ విశ్వంయొక్క సత్యాన్ని చూడలేవు. అందువల్ల, ఈ మానవులు నిజానికి మాయా ప్రపంచంలో తప్పిపోయి ఉన్నారు. అనారోగ్యాన్ని నయం చేసుకోడానికి లేక ఇబ్బందులను, కర్మను నిర్మూలించడానికి, ఈ మనుషులు తప్పక కృషి సాధన అనేది చెయ్యాలి మరియు తమ మౌలికమైన, నిజస్థితికి తిరిగి చేరుకోవాలి. అన్ని విభిన్నమైన కృషి పాఠశాలలు దీన్ని ఇలాగే చూస్తాయి. ఒకరు ఒకరి యొక్క మౌలికమైన నిజస్థితికి తప్పకుండా తిరిగి వెళ్లాలి; మనిషిగా ఉండడానికి ఇదే అసలైన ధ్యేయం. అందువల్ల, ఒక్కసారి ఒక వ్యక్తి కృషి సాధన చెయ్యాలనుకుంటే, అతని లేక ఆమెయొక్క బుద్ధ-గుణం ముందుకు వచ్చినట్లుగా పరిగణించబడుతుంది. అటువంటి ఆలోచన అనేది చాలా అమూల్యమైనది, ఎందుకంటే ఈ వ్యక్తి తన మౌలికమైన, నిజస్థితికి తిరిగి వెళ్లాలని మరియు సామాన్య మానవ స్థాయిని అధిగమించాలి అనుకుంటున్నాడు కాబట్టి.

బహుశ అందరూ బౌద్ధమతంలోని ఈ వాక్యాన్ని వినే ఉంటారు: “ఒకరి యొక్క బుద్ధ-గుణం అనేది ఉద్భవిస్తే అది ‘పది దిక్కుల ప్రపంచాన్ని’[4] కుదిపేస్తుంది.” దీన్ని ఎవరు చూసినా గాని చేయూతనివ్వడానికి వస్తారు మరియు ఈ వ్యక్తికి బేషరతుగా సహాయం చేస్తారు. మానవాళికి ముక్తిని ప్రసాదించడంలో, బుద్ధ పాఠశాల ఎటువంటి షరతును విధించదు లేక దేన్ని సంపాదించాలి అని ఆశించదు, మరియు అది ఎటువంటి షరతులు లేకుండా సహాయాన్ని చేస్తుంది. అనుగుణంగా, మేము సాధకులకు అనేకమైన విషయాలను చేయగలం. కాని ఒక సామాన్య మానవుడు ఎవరయితే కేవలం ఒక సామాన్య మానవుడిగానే ఉండాలని మరియు అతని లేక ఆమెయొక్క వ్యాధినే నయం చేయించుకోవాలి అనుకుంటే, అది పనికిరాదు. కొంతమంది అనుకోవచ్చు, "నా అనారోగ్యం నయం అయిన తరువాత నేను కృషి సాధన చేస్తాను." కృషి సాధన చేయడానికి ఎటువంటి ముందస్తు ఆంక్షలు ఉండవు, మరియు ఎవరికైనా కృషి సాధన చెయ్యాలని అనిపిస్తే వాళ్ళు కృషి సాధన అనేది చెయ్యాలి అంతే. అయితే కొంతమంది శరీరాలు వ్యాధులను కలిగి ఉంటాయి, మరియు కొంతమంది తమ శరీరాల్లో అక్రమమైన సందేశాలను కలిగి ఉంటారు. కొంతమంది

[4] “పది దిక్కుల ప్రపంచం”—ఈ విశ్వంయొక్క ఒక తలంపు బౌద్ధ దృక్పథంలో.

ఎన్నడు *ఛిగొంగ్* సాధన అనేదే చేయలేదు. అనేకమైన దశాబ్దాలుగా దీన్ని సాధన చేసి ఇంకా ఛి (*qi*)[5] స్థాయిలోనే తిరుగుతూ కృషిలో ప్రగతి సాధించని వాళ్ళు కూడా ఉన్నారు.

దీని గురించి ఏం చెయ్యాలి? మేము వాళ్ళ శరీరాలను శుద్ధి చేస్తాం, మరియు వాళ్ళు ఉన్నత స్థాయిలలో కృషి సాధనను చేయడం సాధ్యమయేలా చేస్తాం. అతి తక్కువ స్థాయి కృషి సాధనలో ఒక స్థిత్యంతరం ఉంది, మరియు ఇది మీ శరీరాన్ని పూర్తిగా శుద్ధి చేయడానికే. మీ మనసులో ఉన్న అన్ని చెడు విషయాలు, మీ శరీరాన్ని చుట్టి ఉన్న కర్మ క్షేత్రాన్ని, మరియు మీ శరీరాన్ని అనారోగ్యానికి గురి చేసే మూలకాలన్నీ శుభ్రం చేయబడి తొలగించబడతాయి. అవి శుభ్రం చేయబడకపోతే, మీరెలా, అంత మలినమైన, నల్లని శరీరం మరియు కలుషితమైన మనస్సుతో ఉన్నత స్థాయిలో కృషి సాధన చేయగలరు? మనం ఇక్కడ 'ఛి' సాధన చెయ్యము. మీరు అంత కింది స్థాయి విషయాలు సాధన చేయవలసిన అవసరం లేదు, మేము మిమ్మల్ని దానికి అతీతంగా తీసుకుని వెళతాం, మీ శరీరాన్ని ఎటువంటి అనారోగ్యమూ లేని స్థితికి చేరుకునేట్టుగా. ఇదే సమయంలో, మేము మీ శరీరంలో కింది స్థాయిలో పునాది వేయడానికి అవసరం అయ్యే ముందుగానే తయారు చేయబడిన యంత్రాలయొక్క ఒక వ్యవస్థను అమర్చడం చేస్తాం. ఈ విధంగా, మీరు ఎంతో ఉన్నత స్థాయిలో కృషి సాధనను చేస్తారు.

కృషి సాధన యొక్క సంప్రదాయాల ప్రకారం, ఇక్కడ మూడు స్థాయిలు ఉన్నాయి ఛి(ప్రాణశక్తి)ని కూడా కలిపితే. కాని స్వచ్ఛమైన కృషి సాధనలో మాత్రం మొత్తం కలిపి రెండు పెద్ద స్థాయిలు ఉన్నాయి (ఛి సాధనను తొలగిస్తే). ఒకటి "ముల్లోకాలలోని-ఫా"[6](షి-జియన్-ఫా) కృషి సాధన, మరొకటి "ముల్లోకాతీత-ఫా"(చు-షి-జియన్-ఫా) కృషి సాధన. ముల్లోకాలలోని-ఫా

[5] ఛి*qi* (chee)—చైనీయ సంస్కృతిలో, ఇది "ప్రాణ శక్తిగా" నమ్మబడుతుంది; *గొంగ్* తో పోలిస్తే, శక్తిలో తక్కువ స్థాయి స్వరూపం.

[6] ముల్లోకాలలోని-ఫా In-Triple-World-Fa—బౌద్ధమతం ఒకరు మూడు లోకాలయందు ధర్మపు కృషిని లేక ముల్లోకాలను అధిగమించకపోతే ఒకరు తప్పకుండా సంసార చక్రాన్ని (పునర్జన్మ చక్రం) కొనసాగిందాలని నమ్ముతుంది.

మరియు ముల్లోకాతీత-ఫా కృషి సాధనలు అనేవి దేవాలయాలలోని "లోకాతీత" మరియు "లోకంలోని " అనే వాటికి విభిన్నం—ఇవి సిద్ధాంత పరమైన పదాలు. మనది కృషి సాధన ద్వారా రెండు ప్రధానమైన స్థాయిలలో జరిగే మానవ శరీరం యొక్క స్వచ్ఛమైన పరివర్తనం, ఎందుకంటే "ముల్లోకాలలోని-ఫా" కృషి సాధన క్రమంలో ఒకరి యొక్క శరీరం నిరంతరమూ శుద్ధి చేయబడుతూ ఉంటుంది, ఒకరు ముల్లోకాలలోని-ఫా లో అత్యున్నతమైన స్వరూపానికి చేరుకున్న తరువాత అది ఉన్నతమైన - శక్తి గల పదార్థంచేత పూర్తిగా భర్తీ చేయబడుతుంది. ముల్లోకాతీత-ఫా లో కృషి సాధన అనేది ప్రాథమికంగా ఒక బుద్ధ-శరీరాన్ని కృషి చేయడమే. ఆ శరీరం ఉన్నతమైన - శక్తి గల పదార్థంచేత తయారైనది, మరియు అన్ని అతీంద్రియ సామర్థ్యాలు తిరిగి అభివృద్ధి చేయబడతాయి. ఇవే మనం సూచించే రెండు ముఖ్యమైన స్థాయిలు.

మనము విధిచేత ముందే నిర్ణయించబడిన సంబంధాలని నమ్ముతాం, ఇక్కడ కూర్చున్న ప్రతి ఒక్కరికి నేను అటువంటి దాన్ని చేయగలను. ప్రస్తుతానికి ఇక్కడ కేవలం రెండు వేల మంది పైచిలుకు మనుషులు మాత్రమే ఉన్నారు, కొన్ని వేల మందికి లేక ఇంకా ఎక్కువమంది మనుషులకి, పదివేల మంది దాటినా కూడా నేను ఇది చేయగలను. దీని ద్వారా చెప్పేదేమిటంటే, మీరు తక్కువ స్థాయిలో సాధన చేయవలసిన అవసరమే లేదని. మీ యొక్క శరీరాలను శుద్ధిచేసి పైకి తీసుకుని వెళ్లడం చేసిన తరువాత, మీ శరీరంలో ఒక పరిపూర్ణమైన కృషి సాధన వ్యవస్థని స్థాపిస్తాను. వెంటనే మీరు అత్యున్నత స్థాయిలలో కృషి సాధన చేస్తారు. ఇది చేయబడుతుంది, కాని ఇదంతా కేవలం స్వచ్ఛంగా కృషి సాధన చేయటానికి వచ్చిన సాధకులకే; ఊరికే ఇక్కడ కూర్చున్నంత మాత్రాన మీరు సాధకులు అని అర్థం కాదు. మీరు సమూలంగా మీ యొక్క ఆలోచనా విధానాన్ని మార్చుకుంటూ ఉన్నంత వరకు మీకు ఇవన్నీ ఇవ్వబడతాయి. మరియు ఇది వీటి వరకే పరిమితం కాదు. ఆ తరువాత అందరికి నేను ఏమని ఇచ్చాను అనేది మీకే అర్థం అవుతుంది. వ్యాధిని నయం చేయడం గురించి మనము ఇక్కడ మాట్లాడ్డం కూడా చెయ్యము, దానికి బదులుగా, మేము మీకు కృషి సాధన సాధ్యమయేలా చేసేందుకు సాధకుల శరీరాలను సమగ్రంగా సవరించడాన్ని గురించి మాట్లాడుతాం. ఒక వ్యాధిగ్రస్త శరీరంతో మీరు *గొంగ్* [7](సాధన శక్తి)ని అస్సలు అభివృద్ధి చేసుకోలేరు. అందువల్ల, మీరు వ్యాధులను నయం చేసుకోవడం కోసం నా దగ్గరకు రాకూడదు, నేను అటువంటివి చేయను కూడా.

[7] *గొంగ్* (*gong*)—1. కృషిద్వారా వచ్చే శక్తి; 2. ఒక సాధన అటువంటి శక్తిని కృషి చేసేది.

నేను ప్రజల ముందుకి రావడానికి ప్రధానమైన ధ్యేయం మనుషులను ఉన్నత స్థాయిలకి మార్గదర్శకం చేయడానికి, స్వచ్ఛంగా మనుషులను ఉన్నత స్థాయిలకి మార్గదర్శకం చేయడానికి.

విభిన్న స్థాయిలకి విభిన్నమైన ఫా ఉంటుంది

గతంలో, చాలామంది *చిగొంగ్* గురువులు *చిగొంగ్* కు అలా-పిలవబడే ప్రథమ స్థాయి, మధ్య స్థాయి, అగ్ర స్థాయి ఉన్నాయి అనే వాళ్ళు. అదంతా చి మరియు కేవలం చి స్థాయిలోనే ఉన్న ఏదో ఒక సాధన, కాని దీన్ని కూడా ప్రథమ స్థాయి, మధ్య స్థాయి, అగ్ర స్థాయి *చిగొంగ్* గా విభజించారు. స్వచ్ఛమైన ఉన్నత స్థాయి విషయాలకు వస్తే, అధిక సంఖ్యాక మన *చిగొంగ్* సాధకులకు బుద్ధి శూన్యం, ఎందుకంటే వీటి గురించి వాళ్ళకి ఏమీ తెలియదు కాబట్టి, ఇకపై మనం ప్రస్తావించేది అంతా ఉన్నత స్థాయిలలోని ఫా మాత్రమే. దీనికి అదనంగా, నేను కృషి సాధనయొక్క కీర్తిని పునరుద్ధరణ చేస్తాను, నా ప్రసంగాల ద్వారా కృషి సాధకుల సమాజంలో అనారోగ్యకరమైన ఉత్పాతాలను గురించి ప్రస్తావిస్తాను. ఈ ధోరణులు ఏవిధంగా ఎదుర్కోవాలో మరియు వాటిని ఎలా చూడాలో కూడా నేను చెబుతాను, ఇంతే కాకుండా, ఒక కృషి సాధన పద్ధతి మరియు ఫా ఉన్నతమైన స్థాయిలో బోధించడంలో అనేకమైన దృష్టి కోణాలు మరియు చాలా ముఖ్యమైన విషయాలు ఇమిడి ఉంటాయి. వీటిలో కొన్ని అయితే చాలా గంభీరమైన విషయాలు కూడా; ఈ విషయాలను కూడా నేను చూప కోరుతున్నాను. మనయొక్క సామాన్య మానవ సమాజంలో, ముఖ్యంగా కృషి సాధకుల సమాజంలో, కొన్ని అవరోధాలు ఇతర పరిమాణాలనుండి వస్తాయి. నేను ఈ విషయాన్ని కూడా ప్రజల ముందు వెల్లడి చెయ్యాలి అనుకుంటున్నాను. అదే సమయంలో, సాధకులకు ఈ సమస్యల నుండి పరిష్కారం చేస్తాను. ఈ సమస్యలను పరిష్కరించకుండా వదిలివేస్తే, మీరు కృషి సాధన చేయలేక పోతారు. ఈ విషయాలను సమూలంగా పరిష్కరించాలంటే, మనము అందరిని తప్పక నిజమైన సాధకులుగా పరిగణించాలి. తప్పకుండా, మీ ఆలోచనలను ఇప్పటికిప్పుడు మార్చటం అంత తేలికైన విషయమేమీ కాదు. ఇకపై రాబోవు ప్రసంగాల క్రమంలో మీ ఆలోచనలను మీరు క్రమంగా మార్చుకుంటారు. వాటిని వినేటప్పుడు మీరందరూ పూర్తి శ్రద్ధ చూపిస్తారని నేను ఆశిస్తున్నాను. నేను సాధన ప్రక్రియను నేర్పే పద్ధతి ఇతరుల నుండి వ్యత్యాసంగా ఉంటుంది, కొంతమంది కేవలం వాళ్ళ సాధన పద్ధతియొక్క సిద్ధాంతాలను గురించి క్లుప్తంగా మాట్లాడడం ద్వారా నేర్పిస్తారు. ఆ తరువాత

వాళ్ళ యొక్క సందేశాలను మీకు చేర్చి కొన్ని వ్యాయామాలను నేర్పిస్తారు, అంతే. జనం ఇప్పటికే ఈ విధంగా ఒక సాధనను బోధించే పద్ధతికి అలవాటు పడిపోయారు.

స్వచ్ఛంగా ఒక కృషి సాధన వ్యవస్థని బోధించడానికి ఫా లేక ధావొ ను బోధించడం అనేది అవసరం. ఒక పది ప్రసంగాల్లో అన్ని ఉన్నత స్థాయి సిద్ధాంతాలను మీకు నేను తెలియ పరుస్తాను ఎందుకంటే వాటి ద్వారా మీరు కృషి సాధన చేయగలగాలి కాబట్టి. లేకపోతే మీరు ఎట్టి పరిస్థితుల్లోను కృషి సాధన చేయలేరు. మిగతా వాళ్లందరూ నేర్పించేవి అన్నీ చికిత్సలు లేక శారీరక దృఢత్వం స్థాయి లోవే. మీరు ఉన్నత స్థాయిలో కృషి సాధన చెయ్యాలంటే, ఉన్నత స్థాయి ఫా యొక్క మార్గదర్శకం అనేది లేకుండా సఫలం కాలేరు. దీన్ని పాఠశాలకు వెళ్లటంతో పోల్చవచ్చు: మీరు ఒక కళాశాలకు ప్రాథమిక పాఠశాల పాఠ్య పుస్తకాలను తీసుకొని వెళితే, మీరింకా ప్రాథమిక పాఠశాల విద్యార్థులే. కొంతమంది తాము ఇలాంటి సాధన లేక అలాంటి సాధన లాంటివి, అనేకమైన సాధన ప్రక్రియలను నేర్చేసుకున్నాము అని అనుకుంటారు. వాళ్ళ దగ్గర ఒక గుట్ట యోగ్యతా పత్రాలు ఉంటాయి. కాని వాళ్ళ *గొంగ్* మాత్రం ఇంకా ఎటువంటి పురోగతి సాధించలేదు. వాళ్ళు అదే *ఛిగొంగ్* యొక్క నిజమైన సారం అని *ఛిగొంగ్* అంటే ఇంతేనని అనుకుంటారు. కాదు, అవి ఛిగొంగ్ యొక్క చర్మపు పై పొర మాత్రమే మరియు అత్యంత అట్టడుగు స్థాయిలో ఉన్నది ఏదో అది. *ఛిగొంగ్* వీటికి మాత్రమే పరిమితమై లేదు, ఎందుకంటే ఇది ఒక కృషి సాధన ప్రక్రియ అనేది మాత్రమే కాకుండా ఎంతో విశాలమైనది మరియు ప్రగాఢమైనది కూడా. దీనికి అదనంగా, విభిన్న స్థాయిలలో విభిన్నమైన ఫా ఉంటుంది. అందువల్ల, ప్రస్తుతం మనకు తెలిసిన ఛి సాధనలకు ఇది విభిన్నం. దీనికి పైన మీరు ఎంత నేర్చుకున్నా గాని అంతా ఒకటే అవుతుంది. ఉదాహరణకి, మీరు బ్రిటీష్ పాఠశాలలో ప్రాథమిక విద్య పాఠ్యపుస్తకాలు చదివినా, అమెరికన్ పాఠశాల ప్రాథమిక విద్య పాఠ్యపుస్తకాలు చదివినా, జపాను ప్రాథమిక విద్య పాఠ్యపుస్తకాలు చదివినా, మరియు చైనీయ ప్రాథమిక విద్య పాఠ్యపుస్తకాలు చదివినా, మీరు మాత్రం ప్రాథమిక పాఠశాల విద్యార్థులుగానే మిగిలిపోతారు. ఎంత ఎక్కువ కింది-స్థాయి *ఛిగొంగ్* పాఠాలు నేర్చుకుంటే మీరు వాటి నుండి అంత ఎక్కువగా సంగ్రహించుకుంటారు, అంత ఎక్కువ మీరు అపాయం పాలౌతారు – మీ శరీరం ఇప్పటికే చెడిపోయి ఉంది.

నేను ఇంకొక విషయాన్ని నొక్కి చెప్పాలి; మన కృషి సాధనలో ఒక కృషి విధానము మరియు ఫా రెండిటిని నేర్పించవలసిన అవసరం ఉంది. దేవాలయాలలో కొంతమంది సాదువులు, ముఖ్యంగా జెన్ బౌద్ధమతానికి సంబంధించిన వాళ్ళకి, విభిన్నమైన అభిప్రాయాలు ఉండొచ్చు. ఫా బోధించే మాటను విన్న వెంటనే వాళ్ళు దాన్ని వినేందుకు ఒప్పుకోరు. ఎందుకలా? జెన్ బౌద్ధమతం ఫా అనేది బోధించకూడదు, బోధించబడితే ఫా అనేది ఫా కాదని, మరియు బోధించగలిగే ఫా అనేది లేదని; ఒకరు వాళ్ళ హృదయం మరియు ఆత్మ ద్వారానే దేన్నైనా అర్థం చేసుకోగలరని నమ్ముతుంది. దీని ఫలితంగా, ఈనాటి వరకు జెన్ బౌద్ధమతం ఎటువంటి ఫా బోధించలేక పోయింది. జెన్ బౌద్ధమతంయొక్క మూలపురుషుడు బోధిధర్మ శాక్యముని[8] చేత చేయబడిన ఈ వ్యాఖ్యానాన్ని ఆధారంగా చేసుకొని అటువంటి బోధనలు చేశాడు, ఆయన(శాక్యముని): "ఎటువంటి ధర్మము[9] నిర్దిష్టం కాదు" అని అన్నాడు. శాక్యముని చేత చేయబడిన ఈ ఒక్క వ్యాఖ్యానాన్ని ఆధారం చేసుకొని వారు(బోధిధర్మ) ఈ జెన్ బౌద్ధమతాన్ని స్థాపించారు. మేము ఈ యొక్క సాధనను "ఎద్దు కొమ్ములోకి తవ్వడం"[10]గా పరిగణిస్తాం. ఎద్దు కొమ్ములోకి తవ్వడం అని ఎందుకు అంటారు? బోధిధర్మ ఇందులోకి తవ్వడం మొదలుపెట్టినప్పుడు, ఆయనకు అంతా విశాలంగా అనిపించింది. రెండవ మూలపురుషుడు తవ్వితే అంత విశాలంగా అనిపించలేదు. మూడో మూలపురుషుడి సమయానికి అది పర్వాలేదు. నాలుగో మూలపురుషుడికి అది ఎంతో ఇరుకు అయ్యింది. ఐదవ మూలపురుషుడికి ముందుకు పోయేందుకు స్థలమే లేదు. ఆరో మూల పురుషుడైన హ్వేనంగ్ కాలనికి, చిట్టచివర చేరిపోయింది మరియు ఇక ముందుకు వెళ్ళే అవకాశమే లేదు. ఈ రోజుల్లో జెన్ బౌద్ధ మతస్థులను ధర్మాన్ని అధ్యయనం చేయడానికి మీరు కలిస్తే మీరు ఎటువంటి ప్రశ్నలూ అడగకూడదు. మీరు ఏదైనా ప్రశ్న వేస్తే ఆమె గాని అతడు గాని మీ వైపు తిరిగి మీ తలమీద కర్రతో ఒక దెబ్బ వేస్తారు, దీన్ని "కర్ర హెచ్చరిక" అంటారు. మీరు పరిశోధించకూడదు, మరియు స్వయంగా మీ అంతట మీరు జ్ఞానోదయాన్ని పొందాలని దీని అర్థం. మీరు అనవచ్చు "నాకు ఏమీ తెలియదు కాబట్టే నేను నేర్చుకునేందుకు వచ్చాను, దేని గురించి నేను జ్ఞానోదయం కావాలి, నన్ను కర్రతో ఎందుకు కొట్టారు?!" ఇది జెన్ బౌద్ధమతం ఎద్దు కొమ్ము చిట్టచివరికి చేరుకుందని, మరియు ఇకపై నేర్చేందుకు ఏమీలేదని సూచిస్తుంది. బోధిధర్మ స్వయంగా తన

---

[8] శాక్యముని (Sakyamuni)—చారిత్రాత్మక బుద్ధుడు, గౌతమ సిద్ధార్థ.

[9] ధర్మం (Dharma)—బుద్ధ శాక్యముని యొక్క బోధనలు.

[10] "ఎద్దు కొమ్ములోకి తవ్వడం" "digging into a bull's horn"—ఇక ముందుకు వెళ్ళలేని మార్గంగుండా ప్రయాణం చేసే ప్రక్రియను వివరించే ఒక చైనీయ పదం

బోధనలు కేవలం ఆరు తరాల వరకే పనికి వస్తాయని, ఆ తరువాత అది దేనికి పనికిరాదని తెలియజేశారు. కొన్ని వందల సంవత్సరాలు గడిచిపోయాయి. అయినప్పటికి జెన్ బౌద్ధమత సిద్ధాంతాలను దృఢంగా నమ్ముతున్న మనుషులు ఈనాటికి ఇంకా ఉన్నారు. శాక్యముని యొక్క ప్రవచనం "ఏ ధర్మము నిర్దిష్టం కాదు" అర్థం ఏమిటి? శాక్యముని యొక్క స్థాయి "తథాగత" [11]. ఆ తరువాత వచ్చిన చాలామంది సాదువులు శాక్యముని స్థాయికి జ్ఞానోదయాన్ని పొందలేదు, ఆయన ఆలోచనా తలాన్ని చేరి ఆలోచించలేదు, ఆయన చేత ప్రతిపాదించబడిన ధర్మంయొక్క నిజమైన సారాంశాన్ని అర్థం చేసుకోలేదు, లేక ఆయన చెప్పినదానికి నిజమైన అర్థాన్ని కూడా తెలుసుకోలేదు. ఇందు కారణంగా, జనం వారి వ్యాఖ్యానాలను ఎవరికి తోచినట్టు వాళ్ళు చాలా తప్పుదారి పట్టించేలా అనువదించారు. ఆయన "ఏ ధర్మము నిర్దిష్టం కాదు" అంటే ధర్మాన్ని బోధించకూడదు, ధర్మాన్ని నేర్పిస్తే ధర్మం కాకుండా పోతుంది అని వాళ్ళు అనుకున్నారు. నిజానికి దానర్థం అది కాదు. శాక్యముని బోధి వృక్షం క్రింద జ్ఞానోదయం పొందినప్పుడు, ఆయన వెంటనే తథాగత స్థాయికి చేరుకోలేదు. తనయొక్క నలబై తొమ్మిదేళ్ల ధర్మాన్ని బోధించే సమయంలో ఆయన తన్ని తాను నిరంతరము మెరుగు పరచుకుంటూనే ఉన్నాడు. ఎప్పుడైతే తన్ని తాను పై స్థాయికి అభివృద్ధి చేసుకున్నారో వెనక్కి తిరిగి చూసుకుంటే ఇంతకు ముందే తాను బోధించిన ధర్మం అంతా తప్పని తెలుసుకొనే వాళ్ళు. ఆయన మళ్లీ పురోగతి సాధించిన తరువాత, తాను ఇంతకుముందు బోధించిన ధర్మం మళ్లీ తప్పని కనిపెట్టారు. తాను ఇంకా ముందుకు పురోగతి సాధించిన తరువాత, ఆయన తిరిగి అర్థం చేసుకున్నారు తాను ఇంతకుముందు బోధించిన ధర్మం మళ్లీ తప్పని. ఆయన తన పూర్తి నలబై తొమ్మిదేళ్ల జీవితకాలంలో నిరంతరము అటువంటి పురోగతి సాధించారు. ఎప్పుడైతే ఆయన పై స్థాయికి చేరుకున్నారో తాను ఇంతకు మునుపు బోధించిన ధర్మం అవగాహనలో చాలా తక్కువ స్థాయిలోది అని కనుగొన్నారు. దానికి తోడు ప్రతి స్థాయిలోని ధర్మం ఎల్లప్పుడూ ఆ స్థాయియొక్క ధర్మానికి సాక్షాత్కారమని, ప్రతి స్థాయిలోను ఒక ధర్మం ఉంటుందని, మరియు వాటిల్లో ఏది కూడా ఈ విశ్వంయొక్క సంపూర్ణమైన సత్యం కాదని కూడా కనుగొన్నారు. పై స్థాయిలో గల ధర్మం విశ్వంయొక్క లక్షణాలకు కింది స్థాయి ధర్మంకన్నా దగ్గరగా ఉంటుందని గుర్తించారు. అందువల్లనే, ఆయన "ఏ ధర్మమూ నిర్దిష్టం కాదు" అని వ్యాఖ్యానించారు.

[11]తథాగత)Tathagata(—ఒక జ్ఞానోదయం పొందిన జీవి బుద్ధ పాఠశాలలో ,ఫలసిద్ధి కలిగి ఉండి బోధిసత్వులకి మరియు అర్హతులకు పై స్థాయిలో ఉన్నవాళ్లు.

చివరికి, శాక్యముని ప్రకటన కూడా చేసారు, "నా జీవితకాలంలో నేను ఎటువంటి ధర్మాన్ని బోధించలేదు." జెన్ బౌద్ధమతం మరలా దీన్ని బోధించటానికి ఎటువంటి ధర్మము లేదని అని అర్థంగా అపార్థం చేసుకుంది. ఆయన యొక్క చివరి సంవత్సరాలలో, శాక్యముని అప్పటికే తథాగత స్థాయికి చేరిపోయారు. తాను ఏ ధర్మము బోధించలేదని ఆయన ఎందుకు అన్నారు? నిజానికి ఆయన ఏ విషయాన్ని ఎత్తి చూపారు? ఆయన చెబుతోంది ఏమిటంటే, "నేను చేరుకున్న తథాగత స్థాయిలో కూడా, ఈ విశ్వంయొక్క సంపూర్ణమైన సత్యము లేక అంతిమ ధర్మము అనేది చూడలేదు." తద్వారా, ఆయన వచ్చే తరాల ప్రజలను తనయొక్క వాక్యాలను సంపూర్ణమైన లేక మార్చరాని సత్యాలుగా పరిగణించ వద్దని కోరారు. లేకపోతే, ఆ తరువాత అది ప్రజలను తథాగత స్థాయి లేక కింది స్థాయికే పరిమితం చేస్తుందని, మరియు వాళ్ళు ఉన్నతమైన స్థాయిల వైపు చేరుకోలేక పోతారేమో అని. తరువాత, ప్రజలు ఈ వాక్యంయొక్క నిజమైన అర్థాన్ని తెలుసుకోలేకపోయారు మరియు బోధిస్తే ధర్మం అనేది ధర్మం కాదని–వాళ్ళు దాన్ని ఈ విధంగా అర్థం చేసుకున్నారు. నిజానికి, శాక్యముని విభిన్న స్థాయిలలో విభిన్నమైన ధర్మం ఉందని చెబుతున్నారు, మరియు ప్రతి స్థాయి యొక్క ధర్మం అనేది విశ్వంయొక్క సంపూర్ణమైన సత్యం కాదని. అయినప్పటికి ఒక ప్రత్యేకమైన స్థాయిలోని ధర్మం ఆ స్థాయిలో ఒక మార్గదర్శక పాత్రను వహిస్తుంది. వాస్తవానికి, ఆయన అటువంటి సిద్ధాంతాన్ని చెబుతున్నారు.

గతంలో, చాలామంది, ముఖ్యంగా జెన్ బౌద్ధమతంలోని వాళ్ళు, అటువంటి దుర్బ్యములు మరియు విపరీతమైన వంకర నమ్మకాలను పెట్టుకొని ఉండేవాళ్లు. బోధించకుండా మరియు మార్గదర్శకం లేకుండా సాధన మరియు మిమ్మల్ని మీరు కృషి ఎలా చేసుకోగలరు? బౌద్ధమతంలో అనేకమైన బౌద్ధమత కథలు ఉన్నాయి. స్వర్గానికి వెళ్లిన ఒక వ్యక్తిని గురించి కథలు కొంతమంది చదివే ఉంటారు. స్వర్గం చేరుకున్న తరువాత, అతను వజ్ర సూత్రాల్లో[12] ప్రతి మాట అక్కడ పైన ఇక్కడ క్రింద నుండి విభిన్నమని కనుగొన్నాడు, మరియు సారాంశం అనేది పూర్తిగా భిన్నమని కనుగొన్నాడు. ఎలా ఈ వజ్ర సూత్రాలు, సామాన్య మానవ ప్రపంచం నుండి భిన్నంగా ఉండగలవు? ఇంకా కొంతమంది ఉన్నారు వాళ్ళు ఇలా పేర్కొన్నారు: "పరిపూర్ణానంద స్వర్గంలో ఉన్న గ్రంథం, ఇక్కడ క్రింద ఉన్న దానికి పూర్తిగా భిన్నం, మరియు అది ఏ విధంగాను ఒకటి కాదు. కేవలం పదాలే

[12] వజ్ర సూత్రం (Diamond Sutra)—బౌద్ధమతంలో ఒక ప్రాచీనమైన గ్రంథం.

వేరు కాదు, వాటి అంతర్ భావం మరియు అర్థం అన్ని కూడా వేరుగా ఉంటాయి, ఇది ఎందుకంటే అవి మారిపోయాయి కాబట్టి." నిజానికి చెప్పుకోవాలంటే, ఇది ఎందుకంటే అదే ధర్మం విభిన్న స్థాయిలలో విభిన్నమైన రూపాంతరాలను మరియు సాక్షాత్కారాల యొక్క స్వరూపాలను కలిగి ఉంటుంది కాబట్టి, మరియు ఇది సాధకుల కోసం విభిన్న స్థాయిలలో విభిన్నమైన మార్గదర్శక పాత్రలను పోషించగలదు.

బౌద్ధమతంలో సంపూర్ణానంద స్వర్గానికి ఒక పర్యటన అనబడే ఒక గ్రంథం ఉందనేది తెలిసిన విషయమే. ఒక సాధువు ధ్యానంలో కూర్చొని ఉన్నప్పుడు అతనియొక్క ప్రథమ ఆత్మ[13](*యుయన్ షెన్*) సంపూర్ణానంద స్వర్గాన్ని చేరుకుందని మరియు అక్కడ దృశ్యాలను చూసిందని అది పేర్కొంటుంది. అతడు అక్కడ ఒక్కరోజు గడిపాడు; అతడు తిరిగి మానవ లోకానికి వచ్చేటప్పటికి, ఆరు సంవత్సరాలు గడిచిపోయాయి. అతడు దాన్ని చూశాడా? చూసాడు, కాని అతడు ఏదైతే చూసాడో అది దాని యొక్క నిజ స్వరూపం కాదు. ఎందుకు? ఇది ఎందుకంటే అతడి స్థాయి అంత ఎత్తుకి సరిపోలేదు కాబట్టి, మరియు అతనికి ఏదైతే చూపబడిందో అది కేవలం అతడి స్థాయి బుద్ధ ఫా యొక్క ప్రత్యక్ష రూపం మాత్రమే. ఎందుకంటే అటువంటి ఒక స్వర్గం కేవలం ఫా యొక్క మేళనానికి ఒక సాక్షాత్కారం మాత్రమే కాబట్టి, దాని యొక్క నిజస్థితిని అతడు చూడలేకపోయాడు. "ఏ ధర్మము నిర్దిష్టం కాదు" అనే దాని గురించి నేను మాట్లాడేటప్పుడు దాని అర్థం ఇదే.

జెస్-షాస్-రెస్ అనేది మంచి లేక చెడు మనుషులను గుర్తించే ఏకైక ప్రామాణికం

బౌద్ధమతంలో బుద్ధ ఫా అంటే ఏమిటి అనే విషయాన్ని గురించి మనుషులు చర్చలు జరుపుతూనే ఉన్నారు, బౌద్ధమతంలో వివరించిన ధర్మమే బుద్ధ ఫా యొక్క సంపూర్ణమైన వివరణ అని నమ్మే వాళ్ళు కూడా కొంతమంది ఉన్నారు. వాస్తవానికి, ఇది కాదు, శాక్యముని రెండువేల అయిదు వందల సంవత్సరాల క్రితం బోధించిన ధర్మం అనేది కేవలం చాలా తక్కువ స్థాయిలో ఉన్న

[13] ప్రథమ ఆత్మ Primordial Spirit—ఇది ప్రథమ ఆత్మ(జూ యుయన్ షెన్)గాను మరియు సహాయక ఆత్మ(పు *యుయన్* షెన్)గాను తిరిగి విభజన చేయబడుతుంది. చైనీయ సాంప్రదాయక ఆలోచనల్లో, శరీరంలో అనేకమైన ఆత్మలు ఉంటాయని నమ్మబడుతుంది, కొన్ని నిర్దిష్ట ప్రక్రియలను మరియు కార్యక్రమాలపైన ఆధిపత్యాన్ని వహిస్తూ(ఉదాహరణకి, కాలేయంలో ఒక ఆత్మ నివసిస్తూ దాని కార్యక్రమాలపైన ఆధిపత్యాన్ని వహిస్తుందని చాలామంది నమ్మే వాళ్ళు).

మామూలు మనుషుల కోసం; అప్పుడే ఒక ఆది మానవ సమాజం నుండి ఉద్భవించి ఇంకా చాలా సాధారణమైన మనస్సులు గల వాళ్లని ఉద్దేశించి బోధించినది. ఈరోజు ఆయన సూచించిన ధర్మం-ముగింపుకు వచ్చే కాలం[14]. ఇకపై ప్రజలు ఆ ధర్మాన్ని అనుసరించి సాధన చేయలేరు. ధర్మం-ముగింపుకు వచ్చే ఈ కాలంలో దేవాలయాల్లో నివసించే సాదువులు ఇతరులకు ముక్తిని ప్రసాదించడాన్ని పక్కనపెడితే, వాళ్లని వాళ్ళు రక్షించుకోవటమే కష్టం. శాక్యముని ఆ కాలంలో బోధించిన ధర్మం ఆ పరిస్థితిని పరిగణలోకి తీసుకుంది ఆయన బుద్ధ ఫా ను తాను స్వయంగా అర్థం చేసుకున్న స్థాయిలో పూర్తిగా స్పష్ట పరచలేదు. దాంతోపాటు దాన్ని ఎప్పటికి మార్చకుండా ఉంచడం అనేది కూడా అసంభవం.

సమాజం అనేది అభివృద్ధి చెందుతూ ఉంటే, ఆ మానవ మనస్సు ఇంకా అధునాతనంగా మార్పు చెందుతుంది. మనుషులకి ఈ మార్గంలో కృషి సాధన చేయటం అంత తేలిక కాకుండా అయ్యింది. బౌద్ధమతంలోని ధర్మంలో పూర్తి బుద్ధ ఫా ను సంక్షిప్త పరచడం అనేది సాధ్యంకాదు, మరియు అది కేవలం బుద్ధ ఫా లో చిన్న భాగం మాత్రమే. బుద్ధ పాఠశాలలో ఇంకా ఎన్నో గొప్ప సాధన విధానాలు పారంపర్యంగా ప్రజలకు నేర్పబడుతు ఉన్నాయి. చరిత్ర మొత్తం మీద అది ఒకే ఒక శిష్యుడికి మాత్రమే సంప్రాప్తం చేయబడుతుంది. వివిధ స్థాయిలకి విభిన్నమైన ఫా ఉంటుంది, మరియు విభిన్న పరిమాణాలు విభిన్నమైన ఫా ను కలిగి ఉంటాయి, ఇవన్నీ కూడా బుద్ధ ఫా యొక్క విభిన్న స్థాయిలలో విభిన్నమైన సాక్షాత్కారాలే. శాక్యముని బౌద్ధత్వాన్ని కృషి చేయడానికి ఎనభై-నాలుగువేల కృషి సాధన మార్గాలు ఉన్నాయని కూడా ప్రస్తావించారు. బౌద్ధమతం మాత్రం, కేవలం పదికి పైగా కృషి మార్గాలనే కలుపుకుంటుంది, ఎటు వంటివి అంటే, జెన్ బౌద్ధమతం, పవిత్ర భూమి (PureLand), టియన్ టాయ్ (Tiantai), హ్వాయన్(Huayan), మరియు తాంత్రిజం(Tantrism)వంటివి; ఇవి మొత్తం బుద్ధ ఫా కు ప్రాతినిధ్యాన్ని వహించలేవు. శాక్యముని తనంతట తాను తన ధర్మం మొత్తాన్ని కూడా స్పష్టం చేయలేదు; దాంట్లో ఒక భాగాన్ని మాత్రమే ఆయన ఆ కాలంలో మనుషుల యొక్క గ్రహించుకునే శక్తికి సరిపడేట్టుగా బోధించాడు.

అయితే, బుద్ధ ఫా అంటే ఏమిటి? ఈ విశ్వంయొక్క అత్యంత మౌలికమైన లక్షణము,

[14] ధర్మం-ముగింపుకు వచ్చే కాలం Dharma-ending Period—బుద్ధ శాక్యముని ప్రకారం, ఆయన మరణించిన అయిదు వందల సంవత్సరాల తరువాత ధర్మం-అంతమయ్యే కాలం ఆరంభం అవుతుంది, ఆ తరువాత ఆయన ధర్మం ఇకపై మనుషులను రక్షించలేదు.

జెన్-షాన్-రెన్, అనేది బుద్ధ ఫా యొక్క అత్యున్నతమైన సాక్షాత్కారం. ఇది అత్యంత మౌలికమైన బుద్ధ ఫా. ఇది విభిన్న స్థాయిలలో విభిన్నమైన స్వరూపాల్లో సాక్షాత్కరిస్తుంది, మరియు విభిన్నమైన స్థాయిలలో విభిన్నమైన మార్గదర్శక పాత్రలను పోషిస్తుంది. స్థాయి ఎంత తక్కువ అయితే, అంత ఎక్కువ జటిలంగా ఉంటుంది. జెన్-షాన్-రెన్, అనే ఈ లక్షణం, గాలి, రాయి, చెక్క, మట్టి, లోహము, ఉక్కు, మానవ శరీరము, మరియు అన్నిరకాల పదార్థముయొక్క సూక్ష్మ కణాల్లో కూడా ఉంటుంది. పూర్వకాలంలో విశ్వంలో అన్ని వస్తువులు మరియు పదార్థం మొత్తము పంచ భూతములచేత[15] నిర్మితమై ఉన్నాయని చెప్పబడింది; అవి కూడా ఈ లక్షణాలు *జెన్-షాన్-రెన్* ను కలిగి ఉంటాయి. ఒక సాధకుడు అతడు లేక ఆమె చేరుకున్న స్థాయికి నిర్దేశించబడ్డ బుద్ధ ఫా యొక్క సాక్షాత్కారాలను మాత్రమే అర్థం చేసుకోగలరు, ఇదే అతడు లేక ఆమెయొక్క సాధన ఫలసిద్ధి మరియు స్థాయి.[16] దీన్ని విశదీకరిస్తే, ఫా అనేది అత్యంత అపారమైనది. అత్యంత ఉన్నత స్థాయి యొక్క దృక్పథం నుండి ఇది ఎంతో సరళమైనది, ఎందుకంటే ఫా యొక్క స్వరూపం ఒక పిరమిడ్(సూచ్యగ్రస్థూపం)ని పోలి ఉంటుంది కాబట్టి. శిఖర తలం దగ్గర ప్రాంతాన్ని మూడు పదాలతో సమీక్షించవచ్చు: జెన్-షాన్-రెన్. ఇది విభిన్న స్థాయిలలో సాక్షాత్కరించేటప్పుడు అత్యంత క్లిష్టంగా గోచరిస్తుంది. ఒక మానవుడిని ఉదాహరణగా తీసుకుందాము. ధావో పాఠశాల మానవ శరీరాన్ని ఒక చిన్న విశ్వంగా పరిగణిస్తుంది. ఒక మనిషికి ఈ భౌతిక దేహం ఉంటుంది, అయినా ఆ వ్యక్తి కేవలం భౌతిక దేహంతోనే పరిపూర్ణం కాలేడు. అతడు ఒక పూర్తి స్వతంత్ర వ్యక్తిత్వం గల వ్యక్తిగా ఉండాలంటే, మానవ వ్యక్తిత్వం, శీలము, మరియు ప్రథమ ఆత్మను కూడా కలిగి ఉండాలి. మన విశ్వం విషయంలో కూడా ఇదే నిజం, ఇది పాలపుంత, మరియు ఇతర నక్షత్ర మండలాలను కలిగి ఉంది, దాంతోపాటు, జీవులు, నీరు కూడా కలిగి ఉంది. విశ్వంలో ఉన్న అన్ని విషయాలు, పదార్థము అనేవి భౌతిక ఉనికికి సంబంధించిన స్వరూపాలు. అలాగే, ఏమైనా గానీ, ఇది *జెన్-షాన్-రెన్* అనే లక్షణాలను కూడా కలిగి ఉంటుంది. పదార్థంయొక్క అతి సూక్ష్మమైన కణాలన్ని కూడా ఈ గుణాలను రూపొందించుకొని ఉన్నవే – అత్యంత సూక్ష్మమైన కణాలు కూడా ఈ లక్షణాలను కలిగి ఉంటాయి.

---

[15] పంచ భూతాలు Five Elements—లోహము, చెక్క, నీరు, అగ్ని, మరియు భూమి.

[16] ఫలసిద్ధి Fruit Status—బుద్ధ పాఠశాలలో ఒకరు సాధించిన స్థాయి, ఉదాహరణకి అర్హత, బోధిసత్వ, తథాగత, మొదలగునవి.

జెన్-షాన్-రెన్, అనే ఈ గుణం, ఈ విశ్వంలో మంచిని, చెడును కొలవడానికి ఒక ప్రమాణం. ఏది మంచి లేక ఏది చెడు? అనేది దీని ద్వారానే నిర్ణయించబడుతుంది. ఇంతకుముందు మనం సూచించిన డ (*de*)[17] (పుణ్యం) కూడా ఇదే. నిస్సందేహంగా, ఈ కాలపు సామాజిక నైతిక ప్రమాణం ఇప్పటికే మారిపోయింది మరియు వక్రమార్గాన్ని పట్టింది. ఇప్పుడు ఎవరైనా లే ఫంగ్[18] నుండి నేర్చుకుంటే అతనిని లేక ఆమెను మానసిక రుగ్మత గల వాళ్ళు అని అంటారు. కాని 1950, లేక 1960 వ సంవత్సరాల్లో ఎవరైనా వాళ్ళకి మానసిక రుగ్మత ఉంది అని అనేవాళ్లూ? మానవ నైతిక ప్రమాణం విపరీతంగా దిగజారిపోతుంది, మానవ నైతిక విలువలు రోజురోజుకు అట్టడుక్కి పోతున్నాయి. మనుషులు కేవలం స్వప్రయోజనాలనే వెంటాడి, ఒక చిన్న భాగం లాభం కోసం ఇతరులకు హాని కలిగిస్తారు. అన్నివిధాలుగా ఒకరితో ఒకరు పోటీపడుతూ పోరాడు కుంటారు. ఒక్కసారి, అందరు ఆలోచించండి: ఇది ఇలాగే కొనసాగించడం అనుమతించబడుతోందా? ఒక వ్యక్తి తప్పు చేస్తున్నప్పుడు, నువ్వు తప్పుడు కార్యం చేస్తున్నావు అని మీరు ఎత్తి చూపితే అతడు దాన్ని నమ్మడు. ఆ వ్యక్తి ముమ్మాటికి తాను చేస్తుంది ఒక తప్పని నమ్మడు. కొంతమంది తమని తాము దిగజారిన నైతిక ప్రమాణంతో పోల్చు కుంటారు. ఎందుకంటే విలువలు కట్టే ప్రామాణికాలు అనేవి మారిపోయాయి కాబట్టి, వాళ్ళు తాము ఇతరులకంటే ఉన్నతమైన వాళ్ళము అని పరిగణించుకుంటారు. మానవ నైతిక ప్రమాణం ఎంత మార్పు చెందినా గాని, ఈ విశ్వంయొక్క ఈ లక్షణం మార్పు లేకుండా ఉంటుంది, ఇది చెడు మనుషుల నుండి మంచి మనుషులను గుర్తించడానికి ఒకే ఒక ప్రామాణికం. ఒక సాధకుడిగా తనని తాను మామూలు మనుషుల ప్రమాణాలతో కాకుండా, ఈ విశ్వంయొక్క ఈ లక్షణాలను అనుసరించి ప్రవర్తించాలి. మీరు కృషి సాధనలో పురోగతిని సాధించి మీ యొక్క నిజమైన పూర్వ స్థితికి చేరుకోవాలంటే, మీరు తప్పకుండా ఈ ప్రమాణానికి అనుగుణంగానే నడచుకోవాలి. ఒక మానవునిగా ఈ విశ్వంయొక్క జెన్-షాన్-రెన్ గుణాలను అనుసరిస్తేనే మీరు ఒక మంచి మనిషి. ఒక వ్యక్తి ఈ గుణాలనుండి దూరమైతే అతడు నిజంగానే ఒక చెడ్డ మనిషి. మీరు పనిచేసే చోట లేకపోతే సమాజంలో, కొంతమంది మిమ్మల్ని చెడ్డవారు అని అనవచ్చు, అయితే మీరు నిజంగా చెడ్డ వాళ్ళు కాకపోవచ్చు. కొందరు మిమ్మల్ని మంచివారు అనవచ్చు, కాని నిజానికి మీరు మంచివాళ్లు కాకపోవచ్చు. ఒక సాధకుడిగా మిమ్మల్ని

[17] డ *de* (duh)—"సద్గుణం," "సుకృతము"; ఒక అమూల్యమైన తెల్లని పదార్థం.

[18] లే ఫంగ్ Lei Feng (lay fung)—1960 లో చైనీయ నైతిక ఉదాహరణం.

మీరు, ఈ గుణానికి సమీకరించుకుంటే మీరు ధావో ను పొందినవారౌతారు – ఇది అటువంటి తేలికైన ఒక సూత్రం.

జెన్-షాన్-రెన్ ను సాధన చేసే ప్రక్రియలో, ధావో పాఠశాల *జెన్* గుణాన్ని పెంపొందించడం మీద శ్రద్ధ చూపుతుంది. అందువల్ల ధావో పాఠశాల ఒకరియొక్క స్వభావాన్ని కాపాడుకోడానికి *జెన్* ను కృషి చేయడాన్ని నమ్ముతుంది; ఒకరు నిజాన్నే పలకాలి, పనులను నిజాయితీగా చెయ్యాలి, సత్యసంధుడైన వ్యక్తిగా మారాలి, తమయొక్క నిజ పూర్వ స్థితికి చేరుకొని, చివరికి, కృషిద్వారా నిజమైన మనిషిగా మారాలి. అయినప్పటికీ, ఇది దయ, సహనాన్ని కూడా కలిగి ఉంటుంది, కాని *జెన్* (సత్య గుణం) యొక్క కృషికే ప్రాధాన్యత ఇవ్వబడుతుంది. బుద్ధ పాఠశాల *జెన్-షాన్-రెన్* నుండి *షాన్* (దయా గుణం) యొక్క కృషికి ప్రాధాన్యతను ఇస్తుంది. ఎందుకంటే *షాన్* యొక్క కృషి గొప్ప ఉదారమైన దయా గుణాన్ని ఉత్పత్తి చేయగలదు కాబట్టి, ఎప్పుడైతే దయా గుణం అభివృద్ధి చెందుతుందో ఒకరు సర్వ జీవకోటి కష్టాలను అనుభవిస్తుందని కనుగొంటారు, బుద్ధ పాఠశాల ఈ విధంగా జీవకోటికి ముక్తిని ప్రసాదించే ఆకాంక్షను పెంపొందింపజేస్తుంది. ఇందులో *జెన్* (సత్యం), *రెన్* (సహనం) కూడా ఉంటాయి, కాని *షాన్* (దయా గుణం) యొక్క కృషి మీద ప్రాధాన్యత ఉంటుంది. మన యొక్క ఫాలున్ దాఫా మన విశ్వం యొక్క అత్యున్నతమైన ప్రమాణాలను ఆధారం చేసుకొని, జెన్-షాన్-రెన్ అన్నింటినీ ఏకకాలంలో కృషి చేస్తాం. మనం కృషి చేసే పద్ధతి ఏదైతే ఉందో అది మహత్తరమైనది.

ఛిగొంగ్ అనేది చరిత్ర పూర్వ సంస్కృతి

ఛిగొంగ్ అంటే ఏమిటి? చాలామంది *ఛిగొంగ్* గురువులు దాని గురించి మాట్లాడుతారు. నేను చెబుతోంది వాళ్ళు చెప్పేదానికి భిన్నంగా ఉంటుంది. చాలామంది *ఛిగొంగ్* గురువులు దాని గురించి తమ స్థాయిలలో మాట్లాడుతారు, కాని నేను మాత్రం ఒక ఉన్నత స్థాయి నుండి *ఛిగొంగ్* యొక్క అవగాహనను గురించి మాట్లాడుతున్నాను. వాళ్ళ అవగాహనకు ఇది పూర్తిగా భిన్నం. కొంతమంది *ఛిగొంగ్* గురువులు *ఛిగొంగ్* కు మన దేశంలో రెండువేల సంవత్సరాల చరిత్ర ఉందని చెబుతారు. *ఛిగొంగ్* కు మూడువేల సంవత్సరాల చరిత్ర ఉందని అనే వాళ్ళు కూడా కొంతమంది ఉన్నారు. కొంతమంది *ఛిగొంగ్* కు అయిదువేల సంవత్సరాల చరిత్ర ఉందని

చెబుతారు, ఇది ఇంచుమించు మన చైనీయ నాగరికతకు సమకాలీనం అవుతుంది. ఇంకా కొంతమంది పురాతత్వ శాఖయొక్క తవ్వకాలు ఆధారంగా, దీనికి ఏడువేల సంవత్సరాల చరిత్ర ఉందని చెబుతారు, ఈ విధంగా మన చైనీయ సంస్కృతియొక్క చరిత్రకంటే ఎంతో ముందు నుండి ఉంది. వాళ్ళు ఏ విధంగా అర్థం చేసుకున్నా గాని, *చిగొంగ్* మానవ నాగరికత యొక్క చరిత్రకంటే ఎంతో మందునుండి ఉండే అవకాశం లేదు. డార్విన్ జీవ పరిణామ సూత్రం ప్రకారం, మానవులు, జలచరమైన మొక్కలనుండి, జలచరమైన జంతువులుగా వికాసం పొందారు. అక్కడి నుండి, వాళ్ళు జీవించడానికి భూమి మీదకి, చివరికి వృక్షాల మీదకి తరలి వెళ్లారు. మరల భూమి మీద, కోతులుగా మారారు, చివరికి సంస్కృతి మరియు ఆలోచన శక్తి గల ఆధునిక మానవులుగా వికాసం పొందారు. ఆ లెక్క ప్రకారం చూస్తే, మానవ నాగరికత అనేది నిజంగా ఉద్భవించి ఇంకా పదివేల సంవత్సరాలు కూడా కాలేదు. ఇంకా దూరంగా వెనక్కి చూస్తే, తాడుముళ్ళు వెయ్యడం ద్వారా ప్రతి లేఖనం అనేది కూడా లేదు, ఆ మానవులు వృక్షాల ఆకులను కట్టుకునేవారు మరియు పచ్చి మాంసం తినే వాళ్ళు. ఇంకా దూరంగా వెనక్కి చూస్తే, వాళ్ళు పూర్తిగా ఆటవిక లేక ఆది మానవులు. వాళ్ళకి నిప్పు ఎలా ఉపయోగించాలో అనేది కూడా తెలిసి ఉండకపోవచ్చు.

అయినప్పటికి మేము ఒక సమస్యని గుర్తించాము. ఈ ప్రపంచంలో చాలా ప్రదేశాల్లో ఉన్న అనేకమైన సాంస్కృతిక అవశేషాలు మన మానవ నాగరికత చరిత్రకంటే ఎంతో సుదూరమైన కాలం నాటివి. ఈ పురాతన అవశేషాలు చాలా ఉన్నత స్థాయి పనితనాన్ని కలిగి ఉన్నాయి. కళాత్మక విలువల విషయానికి వస్తే, అవి చాలా ఉన్నతమైన స్థాయిలో ఉన్నాయి. ఆధునిక మానవజాతి అనేది కేవలం మన పూర్వీకుల కళలను అనుకరిస్తున్నారు అంతే, వాళ్ళ కళలు ఎంతో గొప్ప కళాత్మక విలువలను కలిగి ఉన్నాయి. కాని ఇవన్నీ కూడా వంద వేల సంవత్సరాలకు, కొన్ని పదుల లక్షల సంవత్సరాలకు, వేల లక్షల సంవత్సరాలకు ముందటి అవశేషాలు. దీని గురించి ఆలోచించండి, అందరు: వాళ్లందరూ ఈనాటి చరిత్రను ఎగతాళి చేయడం లేదా? నిజానికి ఇది ఎగతాళి కాదు, ఎందుకంటే మానవాళి ఎల్లప్పుడూ దాన్ని అదే మెరుగు పరచుకుంటూ మరియు ఆవిష్కరించుకుంటూ ఉంది. సమాజం అనేది అభివృద్ధి చెందేది ఈ విధంగానే. మొట్టమొదటి అవగాహన అనేది పరిపూర్ణంగా సరైనది కాకపోవచ్చు.

చాలామంది వినే ఉండి ఉంటారు "చరిత్ర పూర్వ సంస్కృతిని" గురించి, దీన్ని "చరిత్ర పూర్వ

నాగరికత" అని కూడా అంటారు. మనం చరిత్ర పూర్వ సంస్కృతిని గురించి మాట్లాడు కుందాం. ఈ భూమి మీద, ఆసియా, యూరోప్, దక్షిణ అమెరికా, ఉత్తర అమెరికా, ఓషియానియా, ఆఫ్రికా, మరియు అంటార్కటికా అనే ఖండాలున్నాయి. భూగర్భ శాస్త్రజ్ఞులు వీటిని ఖండాంతర తలాలని అంటారు. ఈ ఖండాంతర తలాలు ఏర్పడినప్పటి నుండి ఈనాటి వరకు, కొన్ని వందల లక్షల సంవత్సరాలు గడిచిపోయాయి. అంటే, అనేక ఖండాలు సముద్రగర్భంలో నుంచి ఉద్భవించాయి, మరియు అనేక ఖండాలు సముద్రం అడుగుకు మునిగిపోయాయి కూడా. ఇవి ప్రస్తుత స్థితిలో స్థిరపడి వందల లక్షల సంవత్సరాలకు పైన గడిచిపోయాయి. అనేక సముద్రాలయొక్క జల గర్భాల క్రింద, ఏది ఏమైనప్పటికీ, కొన్ని ఎత్తైన మరియు విస్తారమైన పురాతన నిర్మాణాలు కనుగోనబడ్డాయి. ఈ భవంతులు ఎంతో అందంగా మలచబడ్డాయి మరియు ఇవి మన ఆధునిక మానవాళి యొక్క సాంస్కృతిక పరంపరకు సంబంధించినవి కావు. అంటే అవి సముద్రగర్భంలో మునగక ముందే నిర్మించబడి ఉండాల్సి ఉంది. వందల లక్షల సంవత్సరాల క్రితం ఈ నాగరికతలను ఎవరు సృష్టించారు? ఆ కాలంలో, మన మానవజాతి కోతి రూపంలో కూడా లేదు. అంత గొప్ప జ్ఞానంతో కూడుకున్నటువంటి వాటిని మనం ఎలా సృష్టించగలిగాము? ప్రపంచ వ్యాప్తంగా పురావస్తు శాస్త్రజ్ఞులు త్రిలోబైట్(trilobite) అనబడే ఒక జీవిని కనుగొన్నారు ఏదైతే 60 నుండి 26 కోట్ల సంవత్సరాల ముందు జీవించి ఉండేదో. ఇటువంటి జీవి 26 కోట్ల సంవత్సరాల ముందు అదృశ్యమైపోయింది. దానిపై ఒక మానవ కాలు ముద్ర ఉన్న ఒక త్రిలోబైట్ శీలజాన్ని (fossil) ఒక అమెరికా శాస్త్రజ్ఞుడు కనుగొన్నాడు; ఆ శీలజం పై కాలు ముద్ర అనేది స్పష్టంగా పాదరక్షలు ధరించిన ఒక వ్యక్తి చేత ముద్రించబడినది. ఇది చరిత్రకారులను ఎగతాళి చేయడం లేదా? డార్విన్ జీవ పరిణామ సూత్రం ప్రకారం, 26 కోట్ల సంవత్సరాల ముందు మానవులు ఎలా ఉండగలరు?

పెరూ దేశపు జాతీయ విశ్వవిద్యాలయం యొక్క పురావస్తుశాలలో, మానవ ఆకారంలో చెక్కబడిన ఒక శిల ఉంది. పరిశోధనల ద్వారా, ఈ మానవాకారం ముప్పై వేల సంవత్సరాల ముందు చెక్కబడిందని నిర్ధారించబడింది. అయినప్పటికి, ఈ మానవాకారం, దుస్తులు, టోపీ, మరియు పాదరక్షలను ధరించి, ఒక దుర్బిణి చేతబట్టి ఉంది, మరియు అతడు ఒక ఖగోళ నక్షత్రాన్ని వీక్షిస్తున్నాడు. మనుషులు ముప్పై వేల సంవత్సరాల క్రితం బట్ట నేత నేసి మరియు వాటిని ఎలా ధరించగలరు? ఇంకా ఊహాతీతంగా, అతడు దుర్బిణి ద్వారా నక్షత్రాలను వీక్షిస్తున్నాడు మరియు కొంత మేరకు ఖగోళ శాస్త్ర జ్ఞానాన్ని కలిగి ఉన్నాడు. మనము ఎప్పుడూ

ఐరోపా ఖండ వాసి గెలీలియో దుర్బిణి కనిపెట్టాడని అనుకుంటాం, దానికి కేవలం మూడు వందల సంవత్సరాల పైచిలుకు చరిత్రే ఉన్నట్టు చూపిస్తూ. అయితే ముప్పై వేల ఏళ్ళ క్రితం దుర్బిణి ఎవరు కనిపెట్టారు? ఇక్కడ సమాధానం దొరకని ప్రశ్నలు ఇంకా అనేకం ఉన్నాయి. ఉదాహరణకి, ఫ్రాన్సు, దక్షిణ ఆఫ్రికా, మరియు ఆల్ప్స్ పర్వతాల్లో అనేకమైన గుహల్లో జీవం ఉట్టిపడుతూ, వాస్తవానికి దగ్గరగా చెక్కబడిన చిత్రాలు ఉన్నాయి. ఆ విధంగా చెక్కబడిన ఆకారాలు ప్రశంసా యోగ్యమైన సున్నితత్వంతో కనబడతాయి మరియు ఖనిజాలతో తయారైన రంగుల చేత చిత్రీకరించబడ్డాయి. ఈ మనుషులు, ఎలాగైతేనేం, ఆధునికమైన పాశ్చాత్య సూట్లకు దగ్గరగా కనిపించేటువంటి దుస్తులను ధరించి ఉన్నారు, మరియు వాళ్ళు బిగువు పంట్లాములను వేసుకుని ఉంటారు. కొంతమంది పొగ తాగే పైపులవలే కనిపించేవాటిని పట్టుకుని ఉంటారు, మిగతా వాళ్ళు చేతి కర్రలను మోస్తూ టోపీలను వేసుకుని ఉంటారు. అనేకమైన వందల వేల సంవత్సరాల క్రితానికి చెందిన కోతులు అంత అధునాతన కళాత్మక స్థాయికి ఎలా చేరుకోగలిగాయి?

ఇంకా ఒక సుదూరమైన యుగంయొక్క ఉదాహరణ ఇవ్వాలంటే, ఆఫ్రికాలో గల గేబన్ రిపబ్లిక్ లో యురేనియం ఖనిజం ఉంది. పోల్చి చూస్తే ఈ దేశం వెనుకబడి ఉంది. అది యురేనియంను స్వయంగా తయారు చేసుకోలేదు మరియు ఖనిజాన్ని అగ్ర దేశాలకి ఎగుమతి చేస్తుంది. 1972వ సంవత్సరంలో ఒక ఫ్రెంచ్ ఉత్పాదకుడు దాని యొక్క యురేనియం ఖనిజాన్ని దిగుమతి చేసుకున్నాడు. ప్రయోగశాలలో చేసిన పరీక్షల తరువాత, ఆ యురేనియం ఖనిజంయొక్క సారాలన్నీ సంగ్రహించబడ్డాయి మరియు వినియోగించబడ్డాయి అని కనుగొనబడినది. వాళ్ళు దీన్ని ఒక అసాధారణమైన విషయంగా పరిగణించి, పరిశీలన చేయటానికి శాస్త్రజ్ఞులను పంపించారు. ఇంకా చాలా దేశాలనుండి శాస్త్రజ్ఞులు కూడా పరిశోధన కోసం అక్కడికి వెళ్లారు. చివరికి, ఈ యురేనియం గని అనేది ఒక పెద్ద ఎత్తు హేతుబద్ధమైన రూపురేఖలు గల అణు రియాక్టర్ అని నిర్ధారించబడింది. మన ఆధునిక మానవులు కూడా బహుశ దీన్ని సృష్టించలేరు, అయితే మరి ఇది ఎప్పుడు నిర్మించబడింది? ఇది రెండు బిలియన్ (వేల కోట్లు) సంవత్సరాల క్రితం నిర్మించబడింది మరియు ఒక 500 వేల సంవత్సరాలు కార్యాచరణలో ఉంది. ఇవన్నీ అవలీలగా ఖగోళ పరిమాణపు లెక్కలు, డార్విన్ జీవ పరిణామ సూత్రంద్వారా ససేమిరా దీన్ని వివరించలేము. ఇటువంటివి అనేకమైన ఉదాహరణలు ఉన్నాయి. ఈనాటి మన శాస్త్రజ్ఞ మరియు సాంకేతిక సమాజాలు కనిపెట్టిన విషయాలు మన ప్రస్తుత పాఠ్యపుస్తకాలని మార్చివేయడానికి సరిపోతాయి. ఎప్పుడైతే మానవాళి యొక్క సాంప్రదాయక మనస్తత్వాలు ఒక పద్ధతి ప్రకారం పనిచేయడం మరియు ఆలోచించడంగా ఏర్పడతాయో, కొత్త ఆలోచనలు ఒప్పుకోవటం అనేది ఎంతో కష్టం. ఎప్పుడైతే నిజం బయటకు

వస్తుందో, ప్రజలు దాన్ని ఒప్పుకోవడానికి ధైర్యం చేయరు మరియు స్వాభావికంగా నిరాకరిస్తారు. సాంప్రదాయక పరిపాటి యొక్క ప్రభావం కారణంగా, అటువంటి కనుగొనబడిన విషయాలను ఎవ్వరూ క్రమబద్ధంగా సంగ్రహించడం అనేది చేయలేదు. అందువల్ల, మానవ భావనలు, జరిగే పరిణామాలకు ఎప్పుడూ వెనుకబడే ఉంటాయి. ఒక్కసారి ఇలాంటి విషయాలను మీరు ప్రస్తావిస్తే, కొంతమంది మనుషులు ఉంటారు, ఇవన్నీ మూఢనమ్మకాలని వాటిని వాళ్ళు కొట్టి పడేస్తారు – అవి ఇంతకు ముందే కనుగోనబడినా గాని. అవన్నీ విస్తృతంగా ఇంకా ప్రచారం చేయబడలేదు అంతే.

చాలామంది సాహస వంతులైన విదేశీ శాస్త్రజ్ఞులు దీన్ని ఒక చరిత్ర పూర్వ సంస్కృతి మరియు ఇప్పటి మానవ జాతికి ముందటి నాగరికత అని ఇప్పటికే బాహాటంగా గుర్తించారు. మరో విధంగా చెప్పాలంటే, ఇప్పటి నాగరికతకు ముందు ఒకటికంటే ఎక్కువ అనేక నాగరికతలు ఉన్నాయి. తవ్వకాల్లో దొరికిన ప్రాచీన అవశేషాల ద్వారా మనం అవి ఒక్క కాలంయొక్క నాగరికతకు సంబంధించిన వస్తువులు కావని తెలుసుకున్నాం. ఇందువలన నమ్మేది ఏమిటంటే అనేకమైన పర్యాయాలు మానవ నాగరికత నాశనమై పోయిన తరువాత ప్రతిసారీ, కేవలం కొద్ది సంఖ్యలో మనుషులు మాత్రమే మిగిలారు మరియు వాళ్ళు ఒక అనాగరిక జీవనాన్ని సాగించారు. ఆ తరువాత, వాళ్ళు క్రమంగా సంఖ్యలో విస్తరించి, ఒక కొత్త నాగరికతను ఆరంభిస్తూ ఒక కొత్త మానవజాతిగా తయారయ్యారు. ఆ తరువాత, వాళ్ళు మళ్లీ వినాశనానికి గురయ్యారు మరియు మరలా ఇంకొక సారి ఒక కొత్త మానవజాతిని పుట్టిస్తారు. ఇది అటువంటి విభిన్న నిర్ణీతకాల మార్పులకు లోనవుతుంది. భౌతిక శాస్త్రవేత్తలు పదార్థంయొక్క గమనం ప్రత్యేకమైన ధర్మాలను అనుసరిస్తుందని నమ్ముతారు. మన యావత్తు విశ్వంయొక్క మార్పులు కూడా ధర్మాలను అనుసరిస్తాయి.

ఈ అనంతమైన విశ్వం మరియు పాలపుంతలో ఉన్న, మన భూమండలం అన్ని సమయాల్లోనూ చాలా సాఫీగా పరిభ్రమణం చేస్తుంది అనేది అసంభవం. ఇది ఒకానొక గ్రహాన్ని డీ కొట్టడమో లేక ఇంకా ఏదో సమస్యలను ఎదుర్కొని ఉండొచ్చు, గొప్ప ప్రళయాలకి దారితీసి ఉండొచ్చు. మా యొక్క అతీంద్రియ సామర్థ్యాల దృక్పథం నుండి, ఇది ఇలాగే ఏర్పాటు చేయబడింది. నేను ఒకసారి జాగ్రత్తగా పరిశోధన చేసి మానవాళి ఎనభై-ఒక్క సార్లు పూర్తి వినాశనానికి లోను అయినట్టు కనుగొన్నాను. ఇంతకు ముందటి నాగరికత నుండి చాలా కొంచెమే మిగిలి ఉండి, కేవలం తక్కువ సంఖ్యలో మనుషులే బ్రతికి ఉండేవాళ్లు మరియు అ తరువాత యుగంలోకి ప్రవేశించే వాళ్ళు, మరలా ఒక అనాగరిక జీవితాన్ని గడుపుతారు. మానవుల జనాభా పెరుగడంతో పాటు,చివరికి నాగరికత మరలా తిరిగి ఉద్భవిస్తుంది. మానవాళి ఇటువంటి నిర్ణీతకాలంలో జరిగే మార్పులను ఎనభై-ఒక్క సార్లు ఎదుర్కొంది, అయినప్పటికి నేను

వాటిని చివరివరకూ మాత్రం జూడ తీయలేకపోయాను. చైనీయ ప్రజలు జగత్ సంబంధిత సమయం, భూమియొక్క అనుకూల స్థితులు, మరియు మానవ సామరస్యాన్ని గురించి మాట్లాడుతారు. విభిన్నమైన జగత్ సంబంధిత మార్పులు మరియు విభిన్నమైన జగత్ సంబంధిత సమయాలు సామాన్య మానవ సమాజంలో విభిన్నమైన పరిస్థితులను తీసుకురాగలవు. భౌతిక శాస్త్రం ప్రకారం పదార్థంయొక్క గమనం నిర్దిష్టమైన ధర్మాలను పాటిస్తుంది – విశ్వంయొక్క గమనం విషయంలో కూడా ఇదే నిజం.

చరిత్ర పూర్వ సంస్కృతిని గురించి పైన ఇవ్వబడిన నిర్దేశం, ప్రధానంగా మీకు చెప్పేదేమిటంటే *చిగొంగ్* అనేది మన మానవాళి కనుగొన్నది కాదని. ఇది ఎప్పుడో సుదీర్ఘమైన కాలంనుండి వారసత్వంగా వచ్చింది, ఇది కూడా ఒక రకమైన చరిత్ర పూర్వ సంస్కృతి. బౌద్ధమత గ్రంథాల నుండి దీనికి సంబంధించిన కొన్ని వివరణలు కూడా దొరుకుతాయి. శాక్యముని తాను కృషి సాధనలో అనేకమైన వందల పదుల లక్షల కల్పాల[19] (*jie*) క్రింద సాఫల్యం సాధించానని ఒకసారి అన్నారు. ఒక కల్పంలో ఎన్ని సంవత్సరాలు ఉన్నాయి? ఒక్క కల్పం అనేది పదుల కోట్ల సంవత్సరాలకు సమానం. అంత పెద్ద సంఖ్య తేలికగా ఊహకు అందదు. ఇదే నిజమైతే, ఈ మానవ చరిత్రతో మరియు మొత్తం భూమండలం యొక్క జరిగిన మార్పులతోను ఇది ఏకీభవించడం లేదా? దీనికి తోడు, ఆరుగురు ప్రాచీన బుద్ధులు తనకంటే ఇంకా ముందు ఉన్నారని తనకి కూడా గురువులు ఉన్నారని కూడా శాక్యముని ప్రస్తావించారు, వీళ్ళు అందరూ ఎవరైతే కృషి సాధన ప్రక్రియల్లో అనేకమైన వందల పదుల లక్షల కల్పాల క్రితం సాఫల్యం పొందారో. ఇదంతా నిజమైతే, అటువంటి నిజమైన, సాంప్రదాయకమైన మరియు శుద్ధమైన బోధనలు కలిగి ఉన్న కృషి విధానాలు, ఇప్పటి మన సమాజంలో బోధించబడుతున్నాయా? నన్ను అడిగితే మాత్రం, అది తప్పకుండా జరుగుతుంది, కాని అవి అరుదుగా కనబడతాయి. ఈ రోజుల్లో, బూటకపు *చిగొంగ్*, అబద్ధపు *చిగొంగ్*, ఇంకా ఆత్మల చేత ఆవహించ బడ్డ వాళ్ళు, అందరూ తమ ఇష్టానికి ప్రజల్ని మోసం చేయటానికి దేన్నో దాన్ని తయారు చేసారు, వాళ్ళ యొక్క సంఖ్య శుద్ధమైన *చిగొంగ్* సాధనలకు ఎన్నో రెట్లు మించి ఉంది. శుద్ధమైన లేక బూటకమైన వాటి మధ్య తేడా కనిపెట్టడం

[19] కల్పం *kalpa*—రెండు వందల కోట్ల సంవత్సరాలు ఉండే ఒక కాల సమయం; ఇక్కడ ఈ పదం ఒక సంఖ్యగా ఉపయోగించబడుతుంది.

అనేది కష్టం. ఒక శుద్ధమైన *ఛిగొంగ్* సాధనను గుర్తించడం అనేది అంత తేలిక కాదు, వెదికి పట్టుకోవడం కూడా అంత తేలిక కాదు.

వాస్తవానికి, కేవలం *ఛిగొంగ్* మాత్రమే పురాతన కాలంనుండి పారంపర్యంగా రావడం లేదు, టై జీ,[20] హ టూ, లొ షు[21], మార్పులయొక్క గ్రంథం,[22](Book of Changes), ఎనిమిది ట్రయాగ్రాములు,[23](The Eight Triagrams), మొదలగునవి, ఇవన్నీ చరిత్ర పూర్వంనుండి సంక్రమించినటువంటివే. అందువల్ల ఇప్పటి కాలపు మామూలు మనుషుల దృష్ట్యా వీటిని చదివి అర్థం చేసుకుంటే, మనం వీటిని ఎట్టి పరిస్థితుల్లోను అవగాహన చేసుకోలేము. ఒక మామూలు మనిషియొక్క స్థాయినుండి, దృక్పథంనుండి, మరియు మానసిక స్థితినుండి ఒకరు నిజమైన విషయాలను తెలుసుకోలేరు.

ఛిగొంగ్ అనేది కృషి సాధన

ఛిగొంగ్ కు ఇంత సుదీర్ఘమైన చరిత్ర ఉంది కాబట్టి, అది దేని కోసం? నేను అందరికి చెబుతున్నాను, మనం బుద్ధ పాఠశాలలో ఒక గొప్ప సాధన మార్గానికి సంబంధించిన వాళ్ళము కాబట్టి, మనం తప్పనిసరిగా బౌద్ధత్వాన్ని కృషి చేసుకుంటాం. ధావొ పాఠశాలలో ఒకరు తప్పనిసరిగా ధావొని పొందటానికి ధావొ ను కృషి చేస్తారు. నేను అందరికి చెబుతున్నాను, "బుద్ధ" అనేది ఒక మూఢనమ్మకం కాదు. ఇది భారత దేశపు ప్రాచీనమైన సంస్కృత భాషలో ఒక పదం. చైనాలో దీన్ని పరిచయం చేసినప్పుడు, ఇది "ఫోటో" [24] అని పిలవబడింది. దీన్ని "ఫూటూ" [25] అని అనువదించిన వాళ్ళు కూడా కొంతమంది ఉన్నారు. ఈ పదం ఒకరి నుండి ఇంకొకరికి తిరిగి వచ్చేసరికి, మన

---

[20] టై జీ Taiji(tie-jee)—ధావొ పాఠశాలయొక్క చిహ్నం, పశ్చిమ దేశాల్లో "యిన్-యాంగ్" చిహ్నంగా ప్రజాదరణ పొందింది.

[21] హ టూ(huh-too), లొ షు(luoa-shew)—ప్రాచీన చైనా దేశంలో ప్రత్యక్షమైన చరిత్ర పూర్వ విపుల చిత్రాలు మరియు అవి ప్రకృతి యొక్క గమనంలో వచ్చే మార్పులను వెల్లడి చేస్తాయి.

[22] మార్పులయొక్క గ్రంథం(Book of Changes) — (క్రి. పూ.1100–క్రి. పు. 221)జోవ్ సామ్రాజ్య కాలానికి చెందిన ఒక పురాతనమైన చైనీయ భవిష్య దర్శనానికి సంబంధించిన గ్రంథం.

[23] ఎనిమిది ట్రయగ్రాములు Eight Triagrams—మార్పులయొక్క గ్రంథం నుండి, ఒక చరిత్ర పూర్వ విపుల చిత్రం ప్రకృతి యొక్క మార్పుల క్రమాన్ని వెల్లడి చేస్తుందని నమ్మబడుతుంది.

[24] ఫో టో Fo Tuo—"బుద్ధ" కు సంప్రదాయకమైన చైనీయ పదం.

[25] ఫూ టూ Fu Tu—"బుద్ధ" కు సంప్రదాయకమైన చైనీయ పదం.

చైనా ప్రజలు దాంట్లో ఒక అక్షరాన్ని వదలి వేసి, దాన్ని "ఫో" అని పిలిచారు. చైనీయ భాషలో దీని అర్థం ఏమిటి? దీని అర్థం "ఒక జ్ఞానోదయమయిన వ్యక్తి," ఒకరు కృషి సాధన ద్వారా జ్ఞానోదయాన్ని పొందారు అని అర్థం. ఇందులో మూఢనమ్మకం ఏముంది?

దాన్ని గురించి ఆలోచించండి, అందరూ: కృషి సాధన ద్వారా మనం అతీంద్రియ సామర్థ్యాలను పెంపొందించుకోవచ్చు. ఈనాటి ప్రపంచంలో, ఆరు అతీంద్రియ సామర్థ్యాలను గుర్తించారు, కాని అవి వీటికి మాత్రమే పరిమితం కావు. పది వేలకు పైచిలుకు స్వచ్ఛమైన అతీంద్రియ సామర్థ్యాలు ఉన్నాయని నేను చెప్పగలను. ఒక వ్యక్తి అక్కడ కూర్చని, తనయొక్క కాళ్లు చేతులను కూడా కదపకుండా, ఇతరులు తమ చేతులు కాళ్లతో కూడా చేయలేని పనులను చేయగలుగుతున్నాడు, మరియు ఈ విశ్వంలో ఒకొక్క పరిమాణంయొక్క నిజమైన సత్యాన్ని చూడగలడు. ఈ వ్యక్తి ఈ విశ్వం యొక్క సత్యాన్ని మరియు ఒక మామూలు మనిషి చూడలేనటువంటి విషయాలను చూడగలడు. ఇతను కృషి సాధన ద్వారా ధావొని పొందిన ఒక వ్యక్తి కాడా? అతను ఒక గొప్ప జ్ఞానోదయాన్ని పొందిన వ్యక్తి కాడా? అతన్ని మామూలు మనిషికి సమానంగా ఎలా పరిగణించగలం? అతడు కృషి సాధన ద్వారా జ్ఞానోదయమయిన వ్యక్తి కాడా? అతన్ని జ్ఞానోదయమయిన వ్యక్తి అని పిలవడమే సరైనది కాదా? పురాతన భారతీయ భాషలో అతన్ని ఒక బుద్ధ అని పిలిచే వాళ్ళు. నిజానికి, అది ఇంతే. *ఛిగొంగ* అనేది దీని కోసమే.

ఛిగొంగ గురించి ప్రస్తావించేటప్పుడు, కొందరు అనవచ్చు, "ఏ అనారోగ్యము లేకుండా, *ఛిగొంగ* సాధన ఎవరు చేస్తారు?" *ఛిగొంగ* అనేది వ్యాధిని నయం చేయడానికే అని ఇది సూచిస్తుంది. ఇది చాలా, చాలా లోతులేని అవగాహన. ఇది మీ తప్పు కాదు, ఎందుకంటే చాలామంది *ఛిగొంగ* గురువులు నిజానికి వ్యాధులు నయం చేయడం, మరియు శారీరక పుష్టిని కాపాడడం లాంటివే చేస్తారు. వాళ్లందరూ వ్యాధులను నయం చేయడాన్ని మరియు శరీర పుష్టిని గురించే మాట్లాడుతారు. ఎవ్వరు ఉన్నత స్థాయిలలో దేన్ని నేర్పించరు. దీని అర్థం వాళ్ళ సాధనలు మంచివి కావని కాదు. వాళ్ళ ధ్యేయం చికిత్సలు చేయడం, శారీరక దారుఢ్యం స్థాయిలో విషయాలను బోధించడం, మరియు *ఛిగొంగ్* ను ప్రచారం చేయడమే. ఉన్నత స్థాయిలో కృషి సాధన చేయటానికి ఇష్టపడే వాళ్ళు ఎంతోమంది ఉన్నారు. వాళ్ళకి ఇటువంటి ఆలోచనలు మరియు కోరికలు

ఉన్నాయి, కాని వాళ్ళు కృషి చేయడం కోసం సరియైన పద్ధతులను పొందలేక పోయారు, తద్వారా, గొప్ప కష్టాలను మరియు అనేకమైన సమస్యలను కలుగజేశారు. అయితే, స్వచ్ఛంగా ఉన్నత స్థాయిలలో ఒక సాధనను బోధించడం అనేది అనేకమైన గంభీరమైన విషయాలతో కూడుకొని ఉంది. అందువల్లనే, మనము మనుషులకి, సమాజానికి బాధ్యత కలిగి ఉన్నాం, మరియు సాధనను బోధించడం యొక్క సమగ్రమైన ఫలితాలనేవి శ్రేష్టంగా ఉన్నాయి. కొన్ని విషయాలు అయితే నిజంగానే ఎంతో ప్రగాఢమైనవి మరియు, చర్చించినప్పుడు, మూఢనమ్మకంగా వినిపించవచ్చు. ఏది ఏమైనా, మనం వాటిని ఆధునిక విజ్ఞాన శాస్త్రంతో వివరించేందుకు, పూర్తి ప్రయత్నం చేస్తాం.

మనం కొన్ని విషయాలను గురించి మాట్లాడినప్పుడు, కొంతమంది మనుషులు వాటిని మూఢనమ్మకాలు అని అంటారు. అది ఎందుకలా? అటువంటి వ్యక్తియొక్క ప్రామాణికం ఏమిటంటే, విజ్ఞాన శాస్త్రం గుర్తించ లేనిది, అంతవరకు తాను అనుభవించనిది, లేక అతని ఆలోచన ప్రకారం దేని ఉనికి అయితే అసంభవం అనుకుంటాడో అవన్నీ మూఢనమ్మకం మరియు ఆదర్శపూర్వకం అని అతను భావిస్తాడు–ఇది అతని మనస్తత్వం. ఈ మనస్తత్వం సరైన దేనా? విజ్ఞాన శాస్త్రం ఇంతవరకు గుర్తించనిది లేక దాని యొక్క పురోగతిని మించి ఉంటే వాటిని మూఢనమ్మకాలు మరియు ఆదర్శవాదంగా ముద్ర వేయ వచ్చా? అంటే ఈ వ్యక్తి అతనే మూఢనమ్మకంతో మరియు ఆదర్శవాదిగా ఉన్నట్లేగా? ఇటువంటి మనస్తత్వంతో విజ్ఞాన శాస్త్రం అభివృద్ధి చెంది ముందుకు ఎలా పోగలదు? ఈ మానవ సమాజం కూడా ముందుకు పోజాలదు. వైజ్ఞానిక, సాంకేతిక వర్గం విజ్ఞానంద్వారా కనుగోన్నవి అన్ని గతకాలపు ప్రజలకు తెలియని విషయాలే. అటువంటి విషయాలన్నీ మూఢనమ్మకాలుగా పరిగణించబడి ఉంటే, అప్పుడు, తప్పకుండా, అభివృద్ధి యొక్క అవసరమే ఉండేది కాదు. *ఛిగొంగ్* అనేది ఏదో ఆదర్శ పూర్వకమైనది కాదు. *ఛిగొంగ్* ను అర్థం చేసుకోలేని జనం చాలామంది ఉన్నారు, అందువల్ల, ఎప్పుడు *ఛిగొంగ్* ను ఆదర్శపూర్వకంగా పరిగణిస్తారు. ప్రస్తుతం, వైజ్ఞానిక పరికరాలతో మనం *ఛిగొంగ్* గురువుల శరీరంలో ఇన్ఫ్రాసోనిక్ తరంగాలు (అతి సూక్ష్మ శబ్ద తరంగాలు), సూపర్ సోనిక్ తరంగాలు(అతి వేగవంతమైన శబ్ద తరంగాలు), విద్యుత్ అయిస్కాంత తరంగాలు, ఇన్ఫ్రా రెడ్, అల్ట్రా వయిలెట్, గామా కిరణాలు, న్యుట్రానులు, పరమాణువులు, సూక్ష్మ ధాతు మూలకాలు, మొదలగునవి అన్ని కనుగొన్నారు. ఇవన్నీ భౌతిక ఉనికి కలిగి ఉన్నవి కావా? అవి కూడా పదార్థానికి సంబంధించినవే. సర్వము పదార్థంచేత తయారు చేయబడింది కాదా? ఇతర కాల-ప్రమాణాలు కూడా పదార్థంచేత తయారు చేయబడ లేదా? *ఛిగొంగ్* "మూఢనమ్మకంగా" ఎలా ముద్ర వేయబడగలదు? దీన్ని బుద్ధత్వం యొక్క

కృషికొరకు ఉపయోగిస్తారు కాబట్టి, తప్పకుండా అనేక ప్రగాఢమైన విషయాలను కలుపుకొని ఉంటుంది, మరియు మనం వీటన్నిటినీ సంబోధిస్తాము.

ఛిగొంగ్ అనేది అటువంటి ప్రయోజనానికి ఉపయోగపడుతుంది కాబట్టి, దీన్ని *ఛిగొంగ్* అని ఎందుకు పిలుస్తాం? అది, వాస్తవికంగా, "*ఛిగొంగ్*" అని పిలవబడలేదు. ఏమని పిలవబడింది? ఇది "కృషి సాధన" అని పిలవబడేది, మరియు ఇది కేవలం కృషి సాధన మాత్రమే. తప్పనిసరిగా, దీనికి ఇంకా వేరే విశేషమైన పేర్లు ఉన్నాయి, కాని సర్వసాధారణంగా చెప్పాలంటే కృషి సాధన అని పిలవబడుతుంది. అయితే, ఇది *ఛిగొంగ్* అని ఎందుకు పిలవబడింది? తెలిసిన విషయమేమిటంటే, *ఛిగొంగ్* అనేది సమాజంలో ఇరవై ఏళ్ళకు పైగా ప్రచారం చేయబడుతుందని. ఇది మొట్టమొదట "గొప్ప సాంస్కృతిక విప్లవం"[26] యొక్క మధ్య కాలంలో ప్రత్యక్షమైంది. ఆ తరువాత దాని ప్రజాదరణ శిఖరాగ్రానికి చేరుకుంది. అందరు, ఒక్కసారి ఆలోచించండి: ఆ కాలంలో లెఫ్టిస్ట్ ఆదర్శం ఎంతో ప్రబలంగా ఉండేది. చరిత్ర పూర్వ నాగరికతల్లో *ఛిగొంగ్* కి ఉన్న పేర్లను మనం ప్రస్తావించము. ఈ మానవ నాగరికత దాని యొక్క అభివృద్ధి క్రమంలో, ఒక జమీందారి వ్యవస్థయొక్క ఒక కాలాన్ని అనుభవించింది. కావున, ఇది సాధారణంగా భూస్వామ్య వ్యవస్థయొక్క అంశాలతో పేర్లను కలిగి ఉంటుంది. మతానికి సంబంధించిన సాధనలకు సాధారణంగా మత సంబంధమైన గర్భితార్థాలు ఎక్కువ పాళ్ళలో కలిపిన పేర్లు ఉండేవి. ఉదాహరణకి "ధావొ మహా కృషి మార్గం" (The Great Cultivation Way of Tao), "వజ్ర యొక్క ధ్యానం" (The Dhyana of Vajra), "అర్హతుని[12] యొక్క మార్గం" (The Way of Arhat), "బుద్ధ ధర్మంయొక్క గొప్ప కృషి మార్గం" (The Great Cultivation Way of Buddha Dharma), "తొమ్మిది-పొరల అంతర్గత రస విజ్ఞానం" (Nine-fold Internal Alchemy), మొదలగునవి అన్ని ఇటువంటి విషయాలే. ఇటువంటి పేర్లు గొప్ప సాంస్కృతిక విప్లవం కాలంలో ఉపయోగిస్తే, మిమ్మల్ని విమర్శించకుండా ఉంటారా? ఆ *ఛిగొంగ్* గురువులయొక్క *ఛిగొంగ్* ను ప్రచారం చెయ్యాలనే కోరిక మంచిది అయినా గాని మరియు వాళ్ళు సాధారణ జనులయొక్క వ్యాధులను నయం చేయాలని, శరీరాన్ని దృఢంగా ఉంచాలని, మరియు వాళ్ళ శారీరక పరిస్థితులను మెరుగుపరచాలని అనుకున్నా గాని – అది ఎంత గొప్పగా ఉండి ఉండేది – అది అనుమతించబడదు. జనం పేర్లను ఊరికే ఈ విధంగా ఉపయోగించడానికి ధైర్యం చేయలేదు అంతే. అందువల్ల, *ఛిగొంగ్* ను ప్రచారం చేసేందుకు చాలామంది *ఛిగొంగ్* గురువులు, దన్ జింగ్(Dan Jing) మరియు ధావొ

[26] గొప్ప సాంస్కృతిక విప్లవం Great Cultural Revolution—సాంప్రదాయక విలువలను మరియు సంస్కృతిని తూలనాడే కమ్యూనిజానికి సంబంధించిన ఒక రాజకీయ ఉద్యమం(1966-1976).

[27] అర్హతుడు Arhat—బుద్ధ పాఠశాలలో ఫలసిద్ధి కలిగి ఉన్న ఒక జ్ఞానోదయం పొందిన జీవి మరియు ఎవరైతే ఈ "ముల్లోకాలను" అధిగమించారో.

జంగ్ (Tao Zhang)[28] యొక్క గ్రంథాలనుండి రెండు పదాలను తీసుకొని "*చిగొంగ*" అని పేరు పెట్టారు. కొంతమందైతే *చిగొంగ* పదజాలాల పరిశోధనల మీద కూడా దృష్టి కేంద్రీకరిస్తారు. అక్కడ అధ్యయనం చేయడానికి ఏమీ లేదు. గతంలో, దీన్ని కేవలం కృషి సాధన అని పిలిచే వాళ్ళు. "*చిగొంగ*" అనేది కేవలం ఒక కొత్తగా-తయారు చేయబడ్డ పదము ఏదైతే ఆధునిక ప్రజల మనస్తత్వానికి సరిపోతుందో.

మీ యొక్క సాధన ద్వారా మీ గొంగ్ ఎందుకు పెరగదు?

మీ సాధన ద్వారా మీ *గొంగ్* ఎందుకు పెరగదు? చాలామంది ఇలా అనుకుంటారు "నాకు స్వచ్ఛమైన బోధన దొరకలేదు. ఒక గురువు నాకు ప్రత్యేకమైన సామర్థ్యాలు మరియు కొన్ని ఉన్నతమైన మెళకువలను నేర్పారంటే, నా *గొంగ్* పెరుగుతుంది." ఈ రోజుల్లో తొంభై-అయిదు శాతం మంది జనం ఇలాగే ఆలోచిస్తారు, నాకు ఇది ఎంతో హాస్యాస్పదంగా అనిపిస్తుంది. ఇది ఎందుకు హాస్యాస్పదం? ఎందుకంటే *చిగొంగ* అనేది మామూలు మనుషుల నైపుణ్యం కాదు. ఇది పూర్తిగా అతీంద్రియమైనది. అనుగుణంగా, దీన్ని పరిశీలించడానికి ఉన్నతమైన స్థాయిల సూత్రాలను ఉపయోగించాలి. అందరికి చెబుతున్నాను ఒకరి యొక్క *గొంగ్* ను పెంచుకోవడంలో విఫలం అవ్వటానికి మూల కారణం అనేది ఇది: "కృషి" మరియు "సాధన" అనే రెండు పదాల్లో ప్రజలు కేవలం సాధన మీదే దృష్టి కేంద్రీకరించి, కృషిని నిర్లక్ష్యం చేస్తారు. మీరు బాహ్యంగా దేని గురించైనా వెదికితే, మీకు అది ఏ విధంగాను లభించదు. ఒక మామూలు మనిషి శరీరంతో, ఒక మామూలు మనిషి చేతులతో, మరియు ఒక మామూలు మనిషి మనస్సుతో, మీరు ఉన్నత-శక్తి పదార్థాన్ని *గొంగ్* గా మార్చగలమని లేక *గొంగ్* ని పెంచుకోగలమని అనుకుంటున్నారా? అది అంత తేలిక ఎలా కాగలదు! నా దృష్టిలో, ఇది ఒక వేళాకోళం. ఇది దేన్నైనా బయట యత్నించడంతో, మరియు దేన్నైనా బయట వెతుక్కోడానికి సమానం. మీరు దాన్ని ఎప్పటికీ పొందలేరు.

ఇది కొంత ధనాన్ని ఇచ్చి లేక కొన్ని మెళకువలు నేర్చుకోవడం ద్వారా పొందడానికి ఇది ఒక మామూలు మనుషుల నైపుణ్యంలా కాదు. ఇది అలా కాదు, ఎందుకంటే ఇది మామూలు మనుషుల స్థాయికి అతీతమైన విషయం కాబట్టి. ఇందు కారణంగానే మీరు అతీంద్రియమైన సిద్ధాంతాలను

[28] దన్ జింగ్ Dan Jing (dahn jing), దావో జంగ్ Tao Zang (daow zang)—కృషి సాధన కొరకు సాంప్రదాయకమైన చైనీయ ప్రతులు.

పాటించాలని ఆశించడం జరుగుతుంది. మరి, మీ దగ్గర నుండి దేని యొక్క అవసరం ఉంటుంది? మీరు మీ యొక్క అంతర చేతనను కృషి చేసుకోవాలి మరియు విషయాలను బాహ్యంగా యత్నించకూడదు. చాలామంది మనుషులు విషయాలను బయట వెతుకులాడుతున్నారు. వాళ్ళు ఈ రోజు ఒక దాన్ని రేపు ఇంకొక దాన్ని యత్నిస్తారు. దానికి అదనంగా, వాళ్ళు అతీంద్రియ సామర్థ్యాలను పొందాలని బలీయమైన కోరికను కలిగి ఉండి, మరియు అన్నిరకాల అభీష్టాలను కలిగి ఉంటారు. కొంతమంది మనుషులు *ఛిగొంగ* గురువులుగా మారి వ్యాధులను నయం చేయడంద్వారా అపారమైన ధనాన్ని సంపాదించాలి అనుకునే వాళ్ళు కూడా ఉంటారు. నిజంగా కృషి సాధన చెయ్యాలంటే, మీరు మీ యొక్క మనస్సుని తప్పకుండా కృషి చెయ్యాలి. దీన్ని *షిన్ షింగ్*(xin xing) కృషి అంటారు. ఉదాహరణకి, ఇద్దరి మధ్య విభేదంలో మీ యొక్క రకరకాల వ్యక్తిగత అభిప్రాయాలకు, మరియు కోరికలకు మీరు ఎక్కువగా ప్రాముఖ్యత ఇవ్వకూడదు. మీరు స్వప్రయోజనాల కొరకు పోరాటం చేస్తూ, మీ *గొంగ్* మెరుగు పరచుకోవాలి అనుకుంటున్నారు – ఇదెలా సాధ్యపడుతుంది? మీరు ఒక మామూలు మనిషితో సమానం కాదా? మీ యొక్క *గొంగ్* ఎలా పెరగగలదు? కాబట్టి, కేవలం మీ యొక్క *షిన్ షింగ్* కృషిపై దృష్టి కేంద్రీకరిస్తేనే మీ యొక్క *గొంగ్* పెరగగలదు మరియు మీ స్థాయి అనేది అభివృద్ధి చెందుతుంది.

షిన్ షింగ్ అంటే ఏమిటి? *డ* (ఒక రకమైన పదార్థం), సహనము, జ్ఞానోదయపు నాణ్యత, త్యాగము, సామాన్య జనుల విభిన్న వ్యామోహాలు మరియు బంధాలను విడిచిపెట్టడం, కష్టాలను సహించ గలగడం మొదలగువాటిని ఇది కలిగి ఉంటుంది. ఇది విభిన్న రకాల విషయాలను ఇముడ్చుకొని ఉంటుంది. మీరు నిజమైన పురోగమనం సాధించాలంటే *షిన్ షింగ్* యొక్క అన్ని అంశాలను అభివృద్ధి చేయాలి. *గొంగ్* పాటవం(gongli) వృద్ధి చేసుకోవటంలో ఇదొక కీలకమైన అంశం.

కొందరు అనుకోవచ్చు: “మీరు చెప్పే ఈ *షిన్ షింగ్* సంగతి ఏదో ఆదర్శప్రాయం మరియు ఒకరి ఆలోచనల తలానికి సంబంధించిన విషయం. మనం కృషి చేసే *గొంగ్* తో దీనికి ఎటువంటి సంబంధమూ లేదు.” అది ఒకే విషయం ఎందుకు కాదు? చరిత్ర మొత్తం మీద, పదార్థము మనస్సును నిర్ణయిస్తోందా లేక మనస్సు పదార్థాన్ని నిర్ణయిస్తోందా అనే విషయం మీద, తాత్విక ప్రపంచంలో నిరంతరమూ చర్చించబడింది మరియు వాదించబడింది. వాస్తవానికి, పదార్థము, మనస్సు అనేవి ఒకటే విషయమని నేను అందరికి చెబుతాను. మానవ దేహంయొక్క వైజ్ఞానిక పరిశోధనలో, ఈ కాలపు శాస్త్రజ్ఞులు మానవ మెదడు ద్వారా ఉద్భవించిన ఆలోచన అనేది ఒక

పదార్థము అని నమ్ముతారు. ఇది భౌతిక ఉనికి కలిగి ఉన్నదైతే, ఇది మానవ మెదడుకు కూడా సంబంధించిన ఒక విషయం కాదా? అవి ఒకటే కాదా? సరిగ్గా నేను వర్ణించినటువంటి విశ్వం లాగే, దానికి కేవలం దాని భౌతిక ఉనికే ఉండడం కాదు, దానికి తోడుగా, అదే సమయంలో, దానికి దాని యొక్క లక్షణం కూడా ఉంది. ఒక మామూలు మనిషి జెన్-షాన్-రెన్, అనే ఈ లక్షణాన్ని, విశ్వంలో ఉన్నట్టుగా గుర్తించలేడు, ఎందుకంటే మామూలు మనుషులు అందరు ఒకే స్థాయిలో ఉన్నారు కాబట్టి. మీరు మామూలు మనుషుల స్థాయిని దాటి పైకి ఎదిగినప్పుడు, మీరు దీన్ని గుర్తించగలుగుతారు. మీరు దీన్ని ఎలా గుర్తిస్తారు? విశ్వంలో ఉన్న పదార్థం అంతా, విశ్వాన్ని ఆవరించుకున్న అన్ని ద్రవ్యాలను కలుపుకొని, ఆలోచించే మెదడు కలిగిన ప్రాణమున్న జీవులే, అవన్నీ విభిన్న స్థాయిలలో విశ్వానికి సంబంధించిన ఫా యొక్క ఉనికి స్వరూపాలు. అవి మిమ్మల్ని పైకి వెళ్ళనివ్వవు. మీరు పైకి వెళ్లాలని అనుకున్నా గాని, మీరు వెళ్ళలేరు. అసలు అవి మిమ్మల్ని పైకి వెళ్ళనివ్వవు అంతే. అవి మిమ్మల్ని పైకి ఎందుకు వెళ్ళనివ్వవు? ఎందుచేతనంటే మీ యొక్క షిన్ *పింగ్* అభివృద్ధి చెందలేదు కాబట్టి. ప్రతి స్థాయికి విభిన్నమైన ప్రమాణాలు ఉంటాయి. మీరు ఇంకా ఉన్నతమైన స్థాయికి చేరుకోవాలనుకుంటే, ఆ స్థాయియొక్క ప్రామాణికాల ఆవశ్యకతలతో సమీకృతం కావాలంటే మీరు మీ యొక్క తుచ్ఛమైన ఆలోచనలను విడిచిపెట్టి, మీలో ఉన్న మలినమైన విషయాలను శుద్ధి చేసుకోవాలి. కేవలం అలా చేయడం ద్వారానే మీరు పైకి వెళ్లగలరు.

ఒక్కసారి మీరు మీ షిన్ *పింగ్* అభివృద్ధి చేసుకున్న తరువాత, మీ శరీరం గొప్ప మార్పుకు లోనవుతుంది. షిన్ *పింగ్* మెరుగుపడిన తరువాత మీ శరీరంలో పదార్థం రూపాంతరం చెందడం అనేది తప్పనిసరిగా జరుగుతుంది. ఎటువంటి మార్పులు జరుగుతాయి? మీరు బంధాలుగా చేసుకున్న ఆ చెడు విషయాలను వదిలివేస్తారు. ఉదాహరణకి ఒక మురికి పదార్థాలతో నిండిన సీసాను గట్టిగా మూత బిగించి నీళ్లలో పడేస్తే, అది అట్టడుక్కి మునిగిపోతుంది. మీరు దాంట్లో కొంత మురికి పదార్థాలను బయటకు పారబోస్తారు. ఆ సీసాని ఎంతగా ఖాళీ చేస్తే, అది నీళ్ళలో అంత పైకి తేలుతుంది. మొత్తం ఖాళీ చేయబడితే, అది పూర్తిగా ఉపరితలం మీద తేలుతుంది. మనయొక్క కృషి సాధన క్రమంలో, మీరు పైకి వెళ్లాలంటే మీ యొక్క శరీరంలో వివిధ రకాల చెడు విషయాలను తప్పకుండా శుద్ధిచేసి తొలగించాలి. ఈ విశ్వంయొక్క ఈ లక్షణం కచ్చితంగా ఈ పాత్రనే పోషిస్తుంది. మీరు మీ యొక్క షిన్ *పింగ్* ను కృషి చేయకపోయినా లేక మీ నైతిక ప్రమాణాన్ని అభివృద్ధి

చేయకపోయినా, లేక మీ యొక్క తుచ్ఛ ఆలోచనలు మరియు చెడు పదార్థాలు తొలగించబడక పోయినా, అది మిమ్మల్ని పైకి వెళ్ళనివ్వదు. అవి ఒకే విషయం కాదని మీరెలా అనగలరు? మీకు ఒక నవ్వు తెప్పించే విషయం చెబుతాను. ఒక వ్యక్తి, మామూలు మనుషుల మధ్య అన్ని రకాల మానవ మనోభావాలతో మరియు కోరికలతో, పైకి వెళ్లి ఒక బుద్ధ కావడానికి అనుమతించబడితే–మీరే ఆలోచించండి – ఇది సాధ్యమా? ఒక బోధిసత్వ[29] అంత అందంగా ఉండడాన్ని చూసి ఇతడిలో చెడు ఆలోచన కలగొచ్చు. ఈ వ్యక్తి ఒక బుద్ధుడితో విరోధం మొదలు పెట్టవచ్చు, ఎందుచేతనంటే అతనిలో ఉండే అసూయ అనేది నిర్మూలించబడలేదు కాబట్టి. ఇలాంటివి అన్ని జరగడానికి ఎలా అనుమతించబడుతుంది? అయితే, దాని గురించి ఏం చెయ్యాలి? మీరు తప్పకుండా మామూలు మనుషుల మధ్య అన్ని చెడు ఆలోచనలను నిర్మూలించాలి – అప్పుడు గాని మీరు పైకి వెళ్ళలేరు.

మరో విధంగా చెప్పాలంటే, మీరు *పిన్ పింగ్* కృషి మీద శ్రద్ధ వహించి విశ్వంయొక్క లక్షణమైన, *జెన్-షాన్-రెన్* ప్రకారం కృషి సాధన చెయ్యాలి. సామాన్య జనుల కోరికలను, నీతిమాలిన ఆలోచనలను, మరియు తప్పుడు పని చేసే ఉద్దేశాన్ని పూర్తిగా విడిచిపెట్టాలి. మీ మానసిక స్థితిలో కలిగే ప్రతి చిన్న అభివృద్ధితో మీ శరీరంలో కొన్ని చెడు విషయాలు తొలగించబడతాయి. ఈలోగా, మీ కర్మను కరిగించుకొనేందుకు మీరు కొంత బాధపడాలి మరియు కొంత కష్టాలను సహించాలి కూడా. అప్పుడు మీరు కొంచెం పైకి వెళ్లగలరు; అంటే, ఈ విశ్వంయొక్క లక్షణం మిమ్మల్ని అంతగా అడ్డుకోదు. కృషి అనేది ఒకరి యొక్క స్వంత ప్రయత్నాల మీద ఆధారపడుతుంది, *గొంగ* యొక్క రూపాంతరం మాత్రం ఒకరి యొక్క గురువు ద్వారా జరుగుతుంది. గురువు మీ యొక్క *గొంగ* ను పెంపొందించే *గొంగ* యంత్రాంగాన్ని మీకు ఇస్తారు, మరియు ఈ *గొంగ* యంత్రాంగం పని చేస్తుంది. మీ శరీరం బయట ఉన్న *డ* పదార్థాన్ని ఇది *గొంగ* గా రూపాంతరం చేయగలదు. ఈ విధంగా మిమ్మల్ని మీరు నిరంతరం అభివృద్ధి పరచుకొని మరియు కృషి సాధనలో పైకి వెళ్లే కొలది మీ యొక్క *గొంగ* స్తంభం(*gongzhu*) కూడా నిరంతరము ఉన్నత స్థాయిలకి చేరుకుంటూ ఉంటుంది. ఒక సాధకునిగా, మీరు కృషి చేసి మామూలు మనుషుల పర్యావరణంలో మిమ్మల్ని మీరు మలుచుకొని క్రమంగా బంధాలను మరియు రకరకాల కోరికలను బహిష్కరించాలి. ఎన్నో సార్లు మన మానవాళి ఏదైతే

[29] బోధిసత్వ Bodhisattva—బుద్ధ పాఠశాలలో ఫలసిద్ధి ఉన్న జ్ఞానోదయం పొందిన జీవి, అర్హతుని కంటే పైన కాని తథాగత కంటే తక్కువ స్థాయి.

మంచిదిగా పరిగణిస్తుందో సాధారణంగా ఉన్నత స్థాయిల యొక్క దృక్పథంలో చెడుగా చూడబడుతుంది. అందువల్ల, మనుషులు ఒక వ్యక్తికి మంచిదని దేన్ని పరిగణిస్తారంటే మామూలు మనుషుల మధ్య ఎక్కువ స్వప్రయోజనాలను నెరవేర్చుకోవడం, తద్వారా ఇంకా మెరుగైన జీవితాన్ని జీవించాలి అని. గొప్ప జ్ఞానోదయం అయ్యిన జీవులకు, ఈ వ్యక్తి ఇంకా చెడిపోయినట్టు. దీంట్లో అంత చెడు ఏముంది? ఒకరు ఎంత ఎక్కువ లాభం పొందితే, ఇతరుల పై అంత ఎక్కువగా అతిక్రమిస్తారు. వాళ్ళు తమకు ప్రాప్తం లేని వాటిని పొందుతారు. ఈ వ్యక్తి పేరు ప్రతిష్టలకు మరియు లాభానికి బంధాన్ని పెంచుకుంటాడు, తద్వారా డ ను కోల్పోతాడు. మీరు *షిన్ షింగ్* కృషి మీద శ్రద్ధ చూపకుండా *గొంగ్* ను పెంచుకోవాలనుకుంటే, మీ యొక్క *గొంగ్* ముమ్మాటికి పెరగదు.

కృషి సాధన సమాజానికి చెందిన వాళ్ళు, ఒకరి ప్రథమ ఆత్మ అనేది ఎప్పటికీ నాశనం అవ్వదు అని నమ్ముతారు. గతంలో, మనుషులు మానవ ప్రథమ ఆత్మను గూర్చి చర్చించడం అనేది మూఢనమ్మకమని చెప్పి ఉండవచ్చు. భౌతిక శాస్త్రంలో మానవ శరీరం మీద చేయబడిన పరిశోధన అనేది, అణువులు, ప్రోటానులు, ఎలక్ట్రాన్లు, ఇంకా లోపలికి వెళితే క్వార్క్యులు, న్యూట్రినోలు మొదలగువాటిని కనుగొన్నది అన్నది తెలిసిన విషయం. ఆ తరువాత, ఒక సూక్ష్మదర్శిని వాటిని ఇకపై పసిగట్ట లేదు. అయినప్పటికి వాళ్ళు జీవం యొక్క మూలానికి మరియు పదార్థంయొక్క మూలానికి ఎంతో దూరంలో ఉన్నారు. అణు ఏకీకరణ లేక విచ్ఛేదనము కోసం అపారమైన శక్తి, మరియు గొప్ప మోతాదులో వేడి అవసరమని అందరికి తెలిసిన విషయమే. ఒకరు చనిపోయినప్పుడు ఒకరి యొక్క శరీరంలో ఉన్న కేంద్రకాలు అంత తేలికగా ఎలా నశించిపోగలవు? అందువల్ల, ఒక వ్యక్తి చనిపోయినప్పుడు మనము కనుగొన్నదేమిటంటే, కేవలం మనయొక్క ఈ పరిమాణానికి చెందిన అతిపెద్ద అణు సంబంధిత మూలకాలు మాత్రమే క్రుళ్ళి నశించిపోతాయని, కాని ఇతర పరిమాణాల్లో శరీరాలు మాత్రం నాశనం కావు. అందరూ, ఒక్కసారి ఆలోచించండి: ఒక సూక్ష్మదర్శిని క్రింద మానవ శరీరం ఎలా కనబడుతుంది? మానవ శరీరం మొత్తం గమనంలో ఉంది. మీరు అక్కడ కదలకుండా కూర్చొన్నప్పుడు, మొత్తం శరీరం అయినప్పటికీ గమనంలో ఉంది. కణాల అణువులు గమనంలో ఉంటాయి, శరీరం మొత్తం వదులుగా మట్టితో కూర్చినట్టు ఉంటుంది. సూక్ష్మదర్శిని క్రింద మానవ శరీరం ఇలాగే ఉంటుంది, ఇది మన మామూలు కళ్లతో చూసిన దానికి పూర్తి భిన్నంగా ఉంటుంది. ఇది ఎందుకంటే ఈ జత మానవ నేత్రాలు మీకు ఒక అబద్ధపు భావాన్ని సృష్టించి మిమ్మల్ని ఈ విషయాలని చూడనివ్వకుండా చేస్తాయి కాబట్టి. ఎప్పుడైతే

ఒకరి దివ్య నేత్రం[30] *(tianmu)* తెరుచుకుంటుందో, ఇది వాటిని పెద్దవిగా చేయడంద్వారా విషయాలను చూడగలదు; ఇది నిజానికి ఒక సహజమైన మానవ సామర్థ్యం దేన్నయితే ఇప్పుడు ఒక అతీంద్రియ సామర్థ్యం అంటున్నారో. మీరు అతీంద్రియ సామర్థ్యాలను పెంపొందించుకోవాలి అనుకుంటే, మీరు తప్పకుండా మీ యొక్క అసలైన, నిజస్థితికి చేరుకోవాలి మరియు కృషి సాధన ద్వారా తిరిగి వెళ్లాలి.

మనం *డ* గురించి మాట్లాడు కుందాం. దానికి ఎటువంటి ప్రత్యేకమైన సంబంధం ఉంది? మనం దాన్ని క్షుణ్ణంగా పరిశీలిద్దాం. మానవులుగా ఉండడంవల్ల, మనం అనేకమైన పరిమాణాల్లో ప్రతి దాంట్లో ఒక శరీరాన్ని కలిగి ఉంటాం. ఇప్పుడు మానవ శరీరాన్ని పరిశీలిస్తే, అతి పెద్ద మూలకాలనేవి కణాలు, అవి ఈ మానవ భౌతిక శరీరంలో ఇమిడి ఉంటాయి. ఈ కణాలకూ మరియు అణువులకూ మధ్యనున్న శూన్యంలోకి లేక అణువుల మధ్య ఉన్న శూన్య ప్రాంతాల్లోకి మీరు ప్రవేశించగలిగితే, మీరు ఇంకొక పరిమాణంలో ఉన్న అనుభవాన్ని పొందుతారు. ఆ శరీరంయొక్క ఉనికి స్వరూపం దేన్ని పోలి ఉంటుంది? అయితే దీన్ని అర్థం చేసుకోవడానికి మీరు ఈ పరిమాణపు భావనలను ఉపయోగించలేరు, మరియు మీ శరీరం ఆ పరిమాణపు ఉనికి స్వరూపం యొక్క ఆవశ్యకతలకు తగినట్టుగా ఉండాలి. ఇంకొక పరిమాణంలో ముందుగా శరీరం పెద్దదిగా లేక చిన్నదిగా కాగలదు. ఆ సమయంలో, అది కూడా ఒక అనంతమైన పరిమాణమని మీరు తెలుసుకుంటారు. ఇది ఇతర పరిమాణాలు ఏవైతే ఒకేసారి ఒకే ప్రదేశంలో ఉనికిని కలిగి ఉంటాయో వాటియొక్క సాధారణ స్వరూపాన్ని గురించి సూచిస్తుంది. అందరికి అనేకమైన ఇతర పరిమాణాల్లో ఒక ప్రత్యేకమైన శరీరం ఉంది. ఒక నిర్దిష్ట పరిమాణంలో ఈ మానవ శరీరాన్ని చుట్టుముట్టి ఒక క్షేత్రం ఉంటుంది. ఇది ఎటువంటి క్షేత్రం? ఈ క్షేత్రమే మనం సూచించిన *డ*. *డ* అనేది ఒక తెల్లని పదార్థం, మరియు పూర్వం మనం అనుకున్నట్టు ఏదో ఆధ్యాత్మికత, లేక ఆదర్శవంతమైన విషయం కాదు–దీనికి నిస్సందేహంగా ఒక రకమైన భౌతిక ఉనికి ఉంది. అందుకే, పూర్వకాలంలో, పెద్దలు *డ* ని కూడబెట్టు కోవడం లేక పోగొట్టుకోవడాన్ని గురించి మాట్లాడే వాళ్ళు, వాళ్ళు ఎంతో వివేకవంతంగా మాట్లాడారు. ఈ *డ* ఒకరి శరీరం చుట్టూ ఒక క్షేత్రంగా ఏర్పడుతుంది. పూర్వకాలంలో, ధావో పాఠశాల ఒక శిష్యుడు ఒక గురువును ఎంచుకోవడం అనేది కాకుండా ఒక గురువే తన శిష్యుణ్ణి ఎంచుకుంటాడని నమ్మే వాళ్ళు. దీని అర్థం ఏమిటి? ఒక గురువు ఈ శిష్యుడి శరీరం ఒక గొప్ప మొత్తంలో *డ* ను కలిగి ఉందా లేదా అని పరిశీలించేవాళ్లు. ఈ శిష్యుడు ఎక్కువ *డ* ని కలిగి ఉంటే, అతడికి కృషి సాధన చేయటం

[30] దివ్య నేత్రం Celestial Eye — "మూడో నేత్రం" అని కూడా అంటారు.

అనేది తేలిక అవుతుంది. లేకపోతే, అతడు అంత తేలికగా సాధించలేక పోతాడు, మరియు ఉన్నతమైన స్థాయిలలో *గొంగ్* ను అభివృద్ధి చేసుకోవడం అతనికి చాలా కష్టతరం అవుతుంది.

అలాగే, ఒక విధమైన నల్లని పదార్థం ఒకటి ఉంటుంది దేన్నయితే మనం "కర్మ" అని అంటామో మరియు దీన్నే బౌద్ధమతం "పాపిష్టి కర్మ" అని అంటుంది. ఈ నలుపు మరియు తెలుపు పదార్థాలు ప్రక్క ప్రక్కనే ఉంటాయి. ఈ రెండు పదార్థాలకు ఎటువంటి సంబంధం ఉంటుంది? మనం *డ* ను బాధపడడం, ఎదురుదెబ్బలు తట్టుకోవడం, మరియు మంచి కార్యాలు చేయడం ద్వారా పొందుతాము; నల్లని పదార్థాన్ని చెడు కార్యాలు చేయడం, తప్పుడు పనులు చేయడం, ఇతరులను బాధపెట్టడం ద్వారా చేర వేసుకుంటాము. ఈ రోజుల్లో, కొంతమంది మనుషులు కేవలం లాభాలపైన దృష్టి ఉంచడంతోనే సరిపెట్టుకోరు, వాళ్ళు ఎంత దూరం వెళ్తారంటే అన్నిరకాల దుష్కార్యాలను చేస్తారు. వాళ్ళు ధనం కోసం అన్నిరకాల దుష్కార్యాలు చేస్తారు, మరియు వాళ్ళు హత్యలు కూడా చేస్తారు, ఇతరులకు డబ్బిచ్చి చంపిస్తారు, స్వలింగ సంపర్కానికి పాల్పడతారు, మరియు మాదకద్రవ్యాలను దుర్వినియోగం చేస్తారు. వాళ్ళు అన్నిరకాల పనులూ చేస్తారు. ఒకరు తప్పుడుపని చేసినప్పుడు *డ* ను పోగొట్టుకుంటారు. ఒక మనిషి *డ* ని ఎలా పోగొట్టుకుంటాడు? ఒక వ్యక్తి ఇంకొక వ్యక్తిని దూషించినప్పుడు, అతడు తాను పై చెయ్యి సాధించానని అనుకుంటాడు మరియు ఆనందిస్తాడు. ఈ విశ్వంలో "నష్టం లేకుండా, లాభం లేదు" అనబడే ఒక సూత్రం ఉంది. లాభం పొందాలంటే, ఒకరు నష్టపోవాల్సిందే. నష్టపోవాలని మీకు లేకపోయినా, మీరు బలవంతంగా నష్టపోయేలా చేయబడతారు. ఇటువంటి పాత్రను ఎవరు నిర్వహిస్తారు? ఇది కచ్చితంగా విశ్వంయొక్క లక్షణం ఇలాంటి పాత్రను నిర్వహిస్తుంది. ఆ విధంగా, మీరు కేవలం లాభమే పొందాలని కోరుకుంటే అది అసంభవం. మరి అప్పుడు ఏం జరుగుతుంది? ఇంకొక వ్యక్తిని దూషిస్తున్నప్పుడు లేదా బాధ పెడుతున్నప్పుడు, అతడు ఆ ఎదుటి వ్యక్తికి *డ* ను విసురుతున్నాడు. ఆ ఇతర వ్యక్తి తన పట్ల తప్పు జరిగింది అని అనుకుంటాడు కాబట్టి, మరియు అతడు ఏదో కోల్పోయాడు మరియు బాధపడ్డాడు కాబట్టి, అతడికి తగినట్టుగా పరిహారం ఇవ్వబడుతుంది. ఒక వ్యక్తి ఇక్కడ ఉండి దుర్భాషలు ఆడుతుండగా, ఈ దూషణ వల్ల, అతనియొక్క స్వంత పరిమాణపు క్షేత్రంలో నుండి ఒక భాగం *డ* వెళ్లిపోతుంది మరియు ఆ ఇతర వ్యక్తికి చేరుకుంటుంది. అతడు ఎంత ఎక్కువగా దూషిస్తే, అతడికి అంత ఎక్కువ *డ* ను ఇస్తాడు. ఇతరులను కొట్టడం లేక బాధించడం విషయంలో కూడా ఇదే నిజం. ఒకరు ఇంకొక వ్యక్తిని కొట్టడం లేదా తన్నడం చేస్తే, ఒకరు ఇంకొక వ్యక్తిని ఎంత దారణంగా కొట్టాడో దానికి తగినట్టుగా *డ* ఇచ్చేస్తాడు. ఈ స్థాయిలో ఒక మామూలు మనిషి ఈ సూత్రాన్ని చూడలేడు.

అవమానాన్ని భరిస్తూ, ఇదంతా తట్టుకోలేక ఇలా అనుకుంటాడు, "నువ్వు నన్ను కొట్టావు కాబట్టి, నేను అదే నీకు తిరిగి ఇవ్వాలి." అతడు "డాం" అని ఆ వ్యక్తిని తిరిగి ఒక గుద్దు గుద్ది, అతనికి *డ* తిరిగి ఇచ్చేస్తాడు. ఇద్దరూ ఏదీ పొందలేదు, ఏదీ పోగొట్టుకోలేదు. అతను ఇలా అనుకోవచ్చు: "నన్ను ఒక్కసారి కొట్టావు, అందుకే నేను నిన్ను రెండుసార్లు కొడతాను. లేకపోతే నాకు పగ తీరినట్టు లేదు." అతన్ని తిరిగి కొడతాడు, అతని యొక్క ఇంకొక *డ* భాగం ఆ ఇంకొక వ్యక్తికి ఇచ్చి వేయబడుతుంది.

డ కి ఎందుకంత విలువ? *డ* యొక్క రూపాంతరంలో ఎటువంటి సంబంధం ఉంది? మతాలు ఇలా చెబుతాయి: "*డ* తో, ఒకరు ఈ జన్మలో కాకపోయినా వచ్చే జన్మలోనైనా ఏదో ఒకటి పొందుతారు." చాలా ఎక్కువ *డ* ఉంటే, ఒకరు ఉన్నతమైన-పదవి గల అధికారి కావచ్చు లేకపోతే గొప్ప ధనాన్ని సంపాదించవచ్చు. ఒకరు ఏం కావాలనుకుంటే దాన్ని పొందవచ్చు, దీన్ని అటువంటి *డ* తో మార్పిడి చేసుకోవచ్చు. మతాలు ఇలా కూడా చెబుతాయి ఒకరికి ఏ మాత్రము *డ* అనేది లేకపోతే, ఒకరి యొక్క ఆత్మ మరియు శరీరం రెండూ కూడా నాశనం అయిపోతాయని. ఒకరి ప్రథమ ఆత్మ అనేది సర్వనాశనం చేయబడుతుంది, మరియు చనిపోయిన తరువాత వాళ్ళు పూర్తిగా ఏమీ మిగలకుండా చనిపోతారని. అయినప్పటికీ, మనయొక్క కృషి సాధకుల సమాజంలో, *డ* అనేది తిన్నగా *గొంగ్* క్రింద రూపాంతరం కాగలదని మనము నమ్ముతాము.

మనం *డ గొంగ్* గా ఎలా రూపాంతరం చెందుతుందో తెలుసుకుందాం. కృషి సాధకుల సమాజంలో ఒక నానుడి ఉంది: "కృషి అనేది ఒకరియొక్క స్వంత ప్రయత్నాల మీద ఆధారపడి ఉంటుంది. *గొంగ్* యొక్క రూపాంతరం మాత్రం ఒకరి గురువు చేస్తారు." అయినప్పటికి కొంతమంది "శారీరక మూస మరియు కొలిమిని ఏర్పాటు చేసుకొని పోగుచేసిన ఔషధీయ మూలికలను [31] మరియు మానసిక క్రియలను ఉపయోగించడం ద్వారా *దన్* [32] ను తయారు చేయడం," గురించి మాట్లాడ్తారు, వీటిని వాళ్ళు చాలా ముఖ్యమైనవిగా పరిగణిస్తారు. అవి ఏ విధంగాను ముఖ్యం కానే కాదని

[31] "ఒక శారీరక మూస మరియు కొలిమిని స్థాపించి మరియు ఔషధీయ మూలికలను ఉపయోగించడం *దన్* తయారు చేయడానికి" "setting up a bodily crucible and furnace to make dan using gathered medicinal herbs"–*దావో* మతంలో అంతరంగికమైన రసవాదానికి ఉపమానం

[32] దన్ *dan* (dahn)—ఇతర పరిమాణాల నుండి సేకరించబడ్డ, కృషి సాధకుడి శరీరంలో ఉన్న శక్తి సమూహం.

నేనంటాను, దాని గురించి ఎక్కువగా ఆలోచిస్తే, అది ఒక బంధం. దాని గురించి ఎక్కువగా ఆలోచిస్తే, ఒక యత్నానికి మీరు బందీ కావడం లేదా? కృషి అనేది ఒకరి స్వంత ప్రయత్నాల మీద ఆధారపడి ఉంది, అలాగే ఒకరి *గొంగ* యొక్క రూపాంతరం ఒకరి యొక్క గురువుచేత చేయబడుతుంది. మీకు ఈ కోరిక ఉంటేనే అది చాలు. మీ గురువే నిజానికి ఈ పని చేస్తారు, ఎందుకంటే మీరు అది ససేమిరా చేయలేరు కాబట్టి. మీకు ఉన్న ఈ సామాన్య మానవ శరీరంతో, దాన్ని ఉన్నత-శక్తి పదార్థంచేత చేయబడ్డ ఒక ఉన్నతమైన జీవియొక్క శరీరంగా ఎలా మార్చగలరు? ఇది ఎట్టి పరిస్థితుల్లోను సంభవం కాదు మరియు ఒక పరిహాసంగా అనిపిస్తుంది. ఇతర పరిమాణాలలో మానవ శరీరంయొక్క రూపాంతర ప్రక్రియ అనేది ఎంతో సున్నితమైనది మరియు జటిలమైనది. మీరు ఇటువంటి విషయాలను అస్సలు చేయలేరు.

గురువు మీకు ఏమిస్తారు? ఆయన మీకు మీ *గొంగ* ను అభివృద్ధి చేసేందుకు ఆ *గొంగ* యంత్రాంగాన్ని ఇస్తారు. *డ* అనేది ఒకరి శరీరం బయట ఉంటుంది కాబట్టి, ఒకరి నిజమైన *గొంగ డ* నుండి ఉత్పత్తి అవుతుంది. ఒకరి స్థాయియొక్క ఎత్తు మరియు ఒకరి *గొంగ* పాటవం యొక్క బలము అనేవి రెండూ *డ* నుండే ఉత్పత్తి చేయబడతాయి. గురువు మీ *డ* ను *గొంగ* గా రూపాంతరం చేస్తారు, అది ఒక వలయాకారంలో పైకి పెరుగుతుంది. ఒకరి యొక్క స్థాయి నిజంగా నిర్ణయించే *గొంగ* ఒకరి యొక్క శరీరం బయట పెరుగుతుంది, మరియు ఇది ఒక వలయాకారంలో పెరుగుతుంది, ఒకరి యొక్క తలపైన పెరిగిన తరువాత, చివరికి ఒక *గొంగ* స్తంభంగా ఏర్పడుతుంది. ఒక వ్యక్తియొక్క *గొంగ* స్తంభం వైపు కేవలం ఒక్క చూపుతో, అతడి *గొంగ* యొక్క స్థాయిని తెలుసుకోవచ్చు. బౌద్ధమతంలో చెప్పినట్టుగా, ఇదే ఒకరి యొక్క స్థాయి మరియు ఫలసిద్ధి. ధ్యానంలో కూర్చొని ఉండగా, కొంతమంది యొక్క ప్రథమ ఆత్మ వాళ్ళ శరీరాలను వదిలి ఒక నిర్ణీత స్థాయికి చేరుకోవచ్చు. అది ప్రయత్నించినా గాని, అతడి ప్రథమ ఆత్మ అంతకంటే ఎత్తు ఎక్కలేదు, మరియు పైకి వెళ్లడానికి ధైర్యం చేయదు. అతని యొక్క *గొంగ* స్తంభం పైన కూర్చోవడం ద్వారా పైకి కదల్తుంది కాబట్టి, అది ఆ స్థాయిని మాత్రమే చేరుకోగలదు. అతని *గొంగ* స్తంభం అంతే ఎత్తు ఉంది కాబట్టి, అది అంతకంటే పైకి వెళ్లలేదు. ఇదే బౌద్ధమతంలో సూచించిన ఫలసిద్ధి సంబంధించిన విషయం.

పిన్ *పింగ్* యొక్క స్థాయిని కొలవడానికి కూడా ఒక కొలబద్ద ఉంది. ఈ కొలబద్ద మరియు *గొంగ* స్తంభం ఒకే పరిమాణంలో ఉండవు, కాని అవి పక్క పక్కనే ఉంటాయి. మీ యొక్క పిన్ *పింగ్* కృషి ఇప్పటికే పురోగతి సాధించినట్టు అర్థం ఎప్పుడు అంటే, ఉదాహరణకి,

మామూలు మనుషుల మధ్య మిమ్మల్ని ఎవరైనా దూషించినప్పుడు, మీరు ఒక్క మాట కూడా మాట్లాడరు మరియు చాలా ప్రశాంతంగా ఉంటారు; లేక ఎవరైనా మీ వైపు ఒక బిగించిన పిడికిలి విసిరినప్పుడు మీరు ఒక్క మాట కూడా మాట్లాడరు మరియు దాన్ని చిరునవ్వుతో వదిలేస్తారు. మీ యొక్క పిన్ *పింగ్* స్థాయి ఇప్పటికే ఎంతో ఎత్తులో ఉంది. అందుకే ఒక సాధకునిగా మీరు దేన్ని పొందాలి? మీరు *గొంగ్* ని పొందబోవడం లేదా? ఎప్పుడైతే మీ యొక్క పిన్ *పింగ్* అనేది అభివృద్ధి చెందుతుందో, మీ *గొంగ్* పెరుగుతుంది. ఒకరి యొక్క *గొంగ్* స్థాయి ఒకరి యొక్క పిన్ *పింగ్* స్థాయి ఎంత ఎత్తుంటే అంత ఎత్తులో ఉంటుంది, మరియు ఇది ఒక సంపూర్ణమైన నిజం. గతంలో, ప్రజలు *చిగొంగ్* సాధన పార్కుల్లోనైనా లేక ఇంట్లో అయినా చేస్తే, వాళ్ళు దాన్ని ఎంతో ప్రయాసతో మరియు అంకిత భావంతోను చేసే వాళ్ళు, మరియు వాళ్ళు చాలా బాగా సాధన చేసే వాళ్ళు. ఒక్కసారి ఎప్పుడైతే గడప దాటి బయటపడ్డారో, వాళ్ళు చాలా తేడాగా ప్రవర్తించేవాళ్లు మరియు ఎవరి దారిన వాళ్ళు వెళ్లి, మామూలు మనుషుల మధ్య కీర్తి మరియు లాభంకొరకు పోటీపడుతూ పోరాడుతుంటారు. వాళ్ళు *గొంగ్* ను ఎలా పెంచుకోగలరు? అది ససేమిరా పెరగదు అంతే, మరియు ఇదే కారణంగా వాళ్ళ వ్యాధులు కూడా నయం కావు. కొంతమంది ఒక సుదీర్ఘమైన కాల పరిధి వరకు సాధన చేసినా గాని వాళ్ళ యొక్క వ్యాధులు ఎందుకు నయం కావు? *చిగొంగ్* అనేది కృషి సాధన మరియు ఇది ఒక అతీంద్రియమైనది, మామూలు మనుషుల యొక్క శారీరక వ్యాయామాలకు విరుద్ధంగా. వ్యాధులు నయం కావాలన్నా, *గొంగ్* పెరగాలన్నా, ఒకరు పిన్ *పింగ్* పై తప్పకుండా దృష్టి కేంద్రీకరించాలి.

కొంతమంది శారీరక మూస మరియు కొలిమిని స్థాపించి ఔషధీయ మూలికల చేత *దన్* ని తయారు చేయడం అనేదాన్ని నమ్ముతారు, వాళ్ళు ఈ *దన్* ను *గొంగ్* అని నమ్ముతారు. ఇది కాదు. ఈ *దన్* అనేది శక్తిలో ఒక భాగాన్ని మాత్రమే సేకరిస్తుంది, మరియు అది శక్తిని అంతటిని కలుపుకోదు. *దన్* అనేది ఎటువంటి పదార్థం? జీవమును కృషి చేయడానికి వేరే ఇతర విషయాలు కూడా మనకు ఉన్నాయని, మరియు మన శరీరాలు అతీంద్రియ సామర్థ్యాలను మరియు అనేకమైన ఇతర సామర్థ్యాలను అభివృద్ధి చేస్తాయని; వీటిల్లో అధిక సంఖ్యాకమైన వాటిని తాళం వేసి ఉంచుతారని మరియు ఉపయోగించడానికి అనుమతించబడవు అనేది తెలిసిన విషయమే. అతీంద్రియ సామర్థ్యాలు అనేవి అనేకమైనవి ఉన్నాయి–ఎన్ని అంటే ఒక పదివేల వరకు. ఒక్కటి అభివృద్ధి చెందిన వెంటనే, అది తాళం చేయబడుతుంది. అవి వ్యక్తం కావడానికి ఎందుకు అనుమతించబడదు? సామాన్య మానవ సమాజంలో పనులు నిర్వర్తించడానికి వాటిని అనాలోచితంగా ఉపయోగించకుండా ఉంచడమే ఇక్కడి ఉద్దేశ్యం.

సామాన్య మానవ సమాజాన్ని అనాలోచితంగా భంగం కలిగించడానికి మీకు అనుమతి లేదు, లేక సామాన్య మానవ సమాజంలో అనాలోచితంగా మీ యొక్క సామర్థ్యాలను ప్రదర్శన చేయడానికి కూడా అనుమతి లేదు. ఇది ఎందుకంటే అలా చేయడం సామాన్య మానవ సమాజ పరిస్థితికి భంగం కలగొచ్చు కాబట్టి. చాలామంది జ్ఞానోదయం ద్వారా కృషి మార్గాన్ని సాధన చేస్తారు. మీ యొక్క సామర్థ్యాలను వాళ్ళకి ప్రదర్శన చేస్తే, వాళ్ళు ప్రతీది నిజమని గుర్తించి మరియు కృషి సాధన చేయడానికి అందరూ వస్తారు. క్షమించరాని దుష్ట కార్యాలు చేసిన మనుషులు కూడా కృషి సాధన చేయడానికి వస్తారు, మరియు ఇది అనుమతించబడదు. మీరు ఈ విధంగా ప్రదర్శన చేయడానికి అనుమతి లేదు. ఇంకా, మీరు తేలికగా తప్పుడు పనులు చేయవచ్చు ఎందుకంటే మీరు విధిచేత ముందే నిర్ణయించబడ్డ సంబంధాలను మరియు విషయాల నిజమైన ప్రవృత్తిని చూడలేరు కాబట్టి. మీరు మంచి పని చేస్తున్నారని మీరు అనుకోవచ్చు, కాని అది తప్పుడుపని కావచ్చు. అందువల్ల, మీరు వాటిని ఉపయోగించడానికి అనుమతి ఉండదు, ఎందుకంటే ఒక్కసారి మీరు తప్పుడుపని చేస్తే, మీ యొక్క స్థాయి దిగజారిపోతుంది మరియు మీ కృషి సాధన అనేది వ్యర్థం అయిపోతుంది కాబట్టి. దీని ఫలితంగా, అనేకమైన అతీంద్రియ సామర్థ్యాలు తాళం వెయ్యబడతాయి. ఏం జరుగుతుంది? ఒకరు *గొంగ్* ను విడుదల చేసుకునే(*క్వి గొంగ్*) మరియు జ్ఞానోదయం పొందే స్థాయికి చేరుకొన సరికి, ఈ *దన్* అనేది ఒక పేలేటువంటి ఒక బాంబుగా అవుతుంది మరియు అన్ని అతీంద్రియ సామర్థ్యాలను, శరీరంలో ఉన్న అన్ని తాళాలను, వందలకొలది శక్తి మార్గాలను, తెరవడం చేస్తుంది. "డాం" అన్నీ కుదుపుతో తెరవబడతాయి. *దన్* అనేది దీని కోసమే ఉపయోగపడుతుంది. ఒక సాధువు మరణించి అంత్యక్రియలు జరిగిన తరువాత, *శరీర* అనేది మిగిలి ఉంటుంది. కొంతమంది వాటిని ఎముకలు మరియు దంతాలు అని పేర్కొంటారు. మామూలు మనుషులకి ఈ *శరీర* ఎందుకు ఉండదు? అవి కేవలం పేలిపోయిన *దన్*, మరియు వాటియొక్క శక్తి అనేది విడుదల చేయబడింది. అవి వాటికి అవే ఇతర పరిమాణాలలోని చాలా పదార్థాలను కలిగి ఉంటాయి. ఏమైనా, అవి కూడా భౌతిక ఉనికికి సంబంధించినవే, కాని పెద్ద ఉపయోగం లేనివి. ఇప్పుడు జనం వాటిని ఏదో చాలా అమూల్యమైనవి అని భావిస్తారు. అవి శక్తిని కలిగి ఉంటాయి, మరియు కాంతివంతంగా ఉండి, ఎంతో గట్టిగా కూడా ఉంటాయి. అవి అంతవరకే.

గొంగ్ పెంచుకోవడంలో విఫలం కావడానికి ఇంకొక కారణం కూడా ఉంది. ఎలాగంటే, ఉన్నత స్థాయిలలో ఫా తెలుసుకోకుండా, ఒకరు కృషి సాధనలో పైకి ఎదగలేరు. దీనికి అర్థం ఏమిటి? నేను ఇప్పుడే చెప్పినట్టు, కొంతమంది అనేకమైన *ఛిగొంగ్* వ్యాయామాలను సాధన చేసారు. నేను చెప్పేది ఏమిటంటే మీరు ఇకపై ఎన్ని చదివినా గాని, దానివల్ల ఎటువంటి ఉపయోగము లేదు. మీరు ఒక ప్రాథమిక పాఠశాల విద్యార్థిగానే మిగిలిపోతారు–కృషి సాధనలో ఒక

ప్రాథమిక పాఠశాల విద్యార్థి. అవన్నీ తక్కువ స్థాయి సూత్రాలు. అటువంటి తక్కువ స్థాయి సూత్రాలు మీ యొక్క ఉన్నత స్థాయిల కృషి సాధనను మార్గదర్శకం చేయడంలో ఎటువంటి పాత్రను పోషించలేవు. మీరు కాలేజీలో ప్రాథమిక పాఠశాల పాఠ్య పుస్తకాలు చదివితే, మీరు ప్రాథమిక పాఠశాల విద్యార్థిగానే మిగిలిపోతారు. మీరు ఎన్ని చదివినా గాని, అది ఎందుకూ పనికిరాదు. దానికి బదులు, మీరు ఇంకా చెడిపోతారు. విభిన్న స్థాయిలకి విభిన్నమైన ఫా ఉంటుంది, మరియు ఫా విభిన్న స్థాయిలలో విభిన్నమైన మార్గదర్శక పాత్రలను పోషిస్తుంది. అందువల్ల, తక్కువ స్థాయి సూత్రాలు మీరు ఉన్నత స్థాయిలకి కృషి సాధన చేయడంలో మార్గదర్శకం చేయలేవు. మనం తరువాత మాట్లాడేది అన్ని ఉన్నత స్థాయిలలో కృషి సాధన చేయడానికి పనికి వచ్చే సూత్రాలు మాత్రమే. బోధనలో నేను విభిన్న స్థాయిలలో నుండి విషయాలను మిశ్రమం చేస్తున్నాను. ఆ విధంగా అవి మీ భవిష్యత్ కృషి సాధనలో ఎప్పటికీ మార్గదర్శక పాత్రను పోషిస్తాయి. నావి అనేకమైన పుస్తకాలు, ఆడియో టేపులు, మరియు వీడియో టేపులు ఉన్నాయి. మీరు వాటిని ఒక్కసారి చూడటం మరియు వినడం చేసిన తరువాత మీకే తెలుస్తుంది, కొంతకాలం తరువాత మళ్లీ వాటిని వినడం మరియు చూడడం చేస్తే అవి ఇంకా మిమ్మల్ని మార్గదర్శకం చేస్తూనే ఉంటాయి. మిమ్మల్ని మీరు నిరంతరము మెరుగుపర్చుకుంటూ కూడా ఉంటారు, మరియు అవి మిమ్మల్ని నిరంతరము మార్గదర్శకం చేస్తుంటాయి—ఇదే ఫా అంటే. పైన చెప్పబడినవే *గొంగ్* ను పెంచుకోలేక పోవడానికి రెండు కారణాలు. ఉన్నత స్థాయిలలో ఫా తెలుసుకోకుండా, ఒకరు కృషి సాధన అనేది చేయలేరు. ఒకరి యొక్క అంతర చేతనను మరియు ఒకరి యొక్క షిన్ *షింగ్* ను కృషి చేసుకోకుండా, ఒకరు గొంగ్ ను పెంచుకోలేరు. ఇవే ఆ రెండు కారణాలు.

ఫాలున్ దాఫా యొక్క లక్షణాలు

మన *ఫాలున్ దాఫా* అనేది బుద్ధ పాఠశాలలోని ఎనభై-నాలుగువేల కృషి మార్గాల్లో ఒకటి. ఈ మానవ నాగరికత చారిత్రాత్మక కాలంయొక్క క్రమంలో, ఇది ఎన్నడు వెల్లడి చేయబడలేదు. చరిత్ర పూర్వ కాలంలో మాత్రం, ఇది ఒకప్పుడు మానవాళికి ముక్తిని ప్రసాదించడానికి విస్తృతంగా ఉపయోగించబడింది.

ఆఖరి ఉపద్రవం[33] యొక్క అంతిమ కాలంలో, నేను దీన్ని మరలా ప్రజల ముందుకు తీసుకొస్తున్నాను. అందువల్లనే, ఇది అత్యంత అమూల్యమైనది. నేను *డ* ని సూటిగా *గొంగ్* గా మార్చే రీతిని గురించి మాట్లాడాను. *గొంగ్* అనేది, నిజానికి, సాధనద్వారా పొందడం జరగదు. అది కృషి ద్వారా సాధించబడుతుంది. చాలామంది కృషి ఎలా చెయ్యాలి అనేదాన్ని పట్టించుకోకుండా, తమ *గొంగ్* ను పెంచుకోడానికి ప్రయత్నం చేస్తారు మరియు కేవలం సాధన చేయడం మీదే శ్రద్ధ చూపుతారు. నిజానికి, *గొంగ్* అనేది పూర్తిగా *షిన్ షింగ్* కృషి ద్వారానే పొందడం జరుగుతుంది. మరి, ఎందుకు, మనం ఇక్కడ వ్యాయామాలను కూడా నేర్పిస్తాం? మొట్టమొదట, ఒక సాధువు ఎటువంటి వ్యాయామాలూ ఎందుకు చేయడు అనే దాని గురించి చెప్పనివ్వండి. అతడు ఊరికే పరవశంలో కూర్చొని, గ్రంథాలను వల్లిస్తాడు, *షిన్ షింగ్* కృషి చేస్తాడు అంతే, మరియు ఆ పైన అతడి *గొంగ్* పెరుగుతుంది. అతడి స్థాయిని అభివృద్ధి చేసే *గొంగ్* ను పెంచుకుంటాడు. శాక్యముని మనుషులకి ఈ ప్రపంచంలో వాళ్ళ శరీరాలతో పాటుగా సర్వం త్యజించమని బోధించాడు కాబట్టి, శారీరక వ్యాయామాల అవసరం లేకుండా పోయింది. ధావొ పాఠశాల జీవులు అన్నింటికీ ముక్తిని ప్రసాదించదు. అది ఎదుర్కొనేది విభిన్నమైన మనస్తత్వాలు, స్థాయిలున్న అన్నిరకాల మనుషులు కాదు, వాళ్లలో కొంతమంది ఎక్కువ స్వార్థపరులు ఐతే మరి కొంతమంది తక్కువ స్వార్థపరులు. అది దాని యొక్క శిష్యులను ఎంచుకుంటుంది. ముగ్గురు శిష్యులు ఎంచుకోబడ్డారంటే, వాళ్లలో ఒకరికి మాత్రమే నిజమైన బోధన అందుతుంది. అది ఈ శిష్యుడు ఎంతో పుణ్యాత్ముడు, చాలా మంచివాడు, మరియు వక్రమార్గం పట్టకుండా ఉండేలా చూసుకోవాలి. అది ఆ విధంగా జీవమును కృషి చేయడానికి మరియు అతీంద్రియమైన సామర్థ్యాలు, నైపుణ్యాలు మొదలగు వాటిని కృషి చేయడానికి సాంకేతికపరమైన విషయాలను బోధించడాన్ని ఉద్ఘాటిస్తుంది. దీనికి కొన్ని శారీరకమైన వ్యాయామాలయొక్క అవసరం ఉంది.

ఫాలున్ దాఫా అనేది కూడా మనస్సు మరియు శరీరం యొక్క కృషి సాధన, మరియు దీనికి వ్యాయామాల అవసరం ఉంది. ఒక వైపు చూస్తే, ఈ వ్యాయామాలు అతీంద్రియ సామర్థ్యాలను బలపరచడం కోసం ఉపయోగపడతాయి. "బలపరచడం" అంటే ఏమిటి? అది మీ యొక్క శక్తివంతమైన *గొంగ్* పాటవం ద్వారా మీ అతీంద్రియ సామర్థ్యాలను శక్తివంతం చేయడం, ఆ విధంగా వాటిని క్రమంగా బలపరచడానికి. ఇంకొక వైపు చూస్తే, మీ శరీరంలో అనేక జీవులను అభివృద్ధి చెయ్యాల్సిన అవసరం ఉంది. ఉన్నత-స్థాయి కృషి సాధనలో,

---

[33] ఆఖరి ఉపద్రవం Last Havoc—కృషి సాధకుల సమాజంలో ఈ విశ్వానికి మూడు విడతలుగా వికాసం కలిగి ఉంటుందని నమ్ముతారు (మొదటి ఉపద్రవం, మధ్య ఉపద్రవం, చివరి ఉపద్రవం), మరియు ఇప్పుడు చివరి ఉపద్రవం యొక్క ఆఖరి కాలం నడుస్తుంది.

ధావో పాఠశాలకు చిరంజీవ శిశువు(*యుయన్ యింగ్*) జన్మ యొక్క అవసరం ఉంది, అదే విధంగా బుద్ధ పాఠశాలకు నాశనం కాని వజ్ర దేహం యొక్క అవసరం ఉంది. దాని పైన, అనేకమైన అతీంద్రియ సామర్థ్యాలు తప్పక వృద్ధి చెయ్యాల్సిందే. ఈ విషయాలను శారీరక వ్యాయామాల ద్వారా అభివృద్ధి చెయ్యాల్సిన అవసరం ఉంది, మన వ్యాయామాలు అభివృద్ధి చేసేది వాటినే. మనసు మరియు శరీరానికి సంబంధించిన ఒక పూర్తి కృషి సాధన ప్రక్రియకు కృషి మరియు సాధన రెండింటి అవసరమూ ఉంది. *గొంగ్* అనేది ఏ విధంగా ఉనికిలోకి వస్తుందో అందరికి ఈపాటికే అర్థం అయ్యింది అనుకుంటాను. మీరు సాధించిన స్థాయిని నిజంగా నిర్ధారించే *గొంగ్* అనేది సాధన ద్వారా ఎట్టి పరిస్థితుల్లోనూ అభివృద్ధి చెందదు, కాని కృషి ద్వారానే అభివృద్ధి అవుతుంది. మామూలు మనుషుల మధ్య కృషి సాధనలో మీ షిన్ *షింగ్* స్థాయి పెంచుకోవడం మరియు ఈ విశ్వంయొక్క లక్షణాలకు సమీకృతం కావడం ద్వారా, విశ్వంయొక్క లక్షణాలు ఇకపై మిమ్మల్ని నిర్బంధించవు; అప్పుడు మీరు పైకి వెళ్లడానికి అనుమతించబడతారు. అప్పుడు మీ *డ* అనేది *గొంగ్* గా పరివర్తనం చెందడం ఆరంభిస్తుంది. మీ షిన్ *షింగ్* ప్రమాణం పెరిగే కొద్ది, మీ *గొంగ్* కూడా పెరుగుతుంది. ఇది కేవలం అటువంటి ఒక సంబంధం.

మనది మనసు మరియు శరీరం రెండింటి యొక్క స్వచ్ఛమైన కృషి సాధన. మనం కృషి చేసే *గొంగ్* శరీరంయొక్క ప్రతి కణంలోను నిక్షిప్తం చేయబడి ఉంటుంది, మరియు ఉన్నత-శక్తి పదార్థంతో కూడిన *గొంగ్* అనేది అత్యంత సూక్ష్మ స్థాయిలో పదార్థంయొక్క మౌలికమైన అతి సూక్ష్మ రేణువులలో కూడా నిక్షిప్తమై ఉంటుంది. మీ యొక్క *గొంగ్* పాటవం పెరిగేకొలది *గొంగ్* యొక్క సాంద్రత మరియు బలం కూడా పెరుగుతుంది. ఇటువంటి ఉన్నత-శక్తి పదార్థానికి తెలివి ఉంటుంది. ఎందుకంటే ఇది మానవ శరీరంలో ప్రతి కణంలోను జీవం యొక్క మూలం వరకూ కూడా నిక్షిప్తం చేయబడి ఉంటుంది కాబట్టి, అది క్రమంగా మీ శరీరంలో కణాల ఆకారంతో సమానమైన అణుసంబంధిత కలయికలను మరియు కేంద్రకముల స్వరూపాన్ని వహించుకుంటుంది. దాని యొక్క సారం మారిపోయింది, ఏమైనా గాని, ఈ శరీరం ఇకపై మౌలికమైన భౌతిక కణాలచేత కూర్చబడి ఉండదు కాబట్టి. మీరు పంచ భూతములకు అతీతం అయిపోరు? అయితే మాత్రం, మీ యొక్క కృషి సాధన ఇంకా ముగిసిపోలేదు, మరియు మీరు ఇంకా మామూలు మనుషుల మధ్యనే సాధన చేయవలసిన అవసరం ఉంది. అందువల్ల, చూడటానికి ఉపరితలంపై మాత్రం ఒకరు ఇంకా సామాన్య మానవుడి లాగే ఉంటారు. ఒకే ఒక వ్యత్యాసం ఏమిటంటే మీరు మీ వయస్సులో వాళ్లకంటే

తక్కువ వయస్సు ఉన్నవారిలా కనబడతారు. నిస్సందేహంగా, మొట్టమొదట మీ శరీరంలో గల చెడు విషయాలను, వ్యాధులను కూడా కలుపుకొని, తప్పకుండా ముందే తొలగించాలి, కాని మనము ఇక్కడ వ్యాధులకు చికిత్సలు చేయము. మీ శరీరాలను శుద్ధి చేస్తున్నాం, మరియు "వ్యాధికి చికిత్స" అనే పదం కూడా సరైనది కాదు. మనము దీన్ని "శరీరం యొక్క శుద్ధి" అని అంటాము, మరియు మనము నిజమైన సాధకుల యొక్క శరీరాలనే పరిశుద్ధం చేస్తాం. ఇక్కడికి కొంతమంది కేవలం వ్యాధులను నయం చేయించుకోవాలనే వస్తారు. ఇక పోతే తీవ్రమైన వ్యాధులున్న రోగుల విషయానికి వస్తే, వాళ్లని మనయొక్క తరగతులకు హాజరు కానివ్వం, ఎందుకంటే వాళ్ళు తమ అనారోగ్యాన్ని చికిత్స చేయించుకునే బంధాన్ని మరియు తాము రోగులు అనే భావన విడిచిపెట్ట లేరు కాబట్టి. ఎవరికైనా ఒక తీవ్రమైన వ్యాధి ఉండి మరియు అతడు చాలా అసౌఖ్యత అనుభవిస్తూ ఉంటే, దాన్ని వాళ్ళు విడిచిపెట్టగలరా? ఈ వ్యక్తి కృషి సాధన చేయలేడు. మనము ఎప్పటికప్పుడు నొక్కి చెబుతూనే ఉన్నాము తీవ్రమైన వ్యాధులున్న రోగులను మనము చేర్చుకోమని. ఇక్కడ ఇది కృషి సాధన, వాళ్ళు ఆలోచించే దాన్నుండి మరీ దూరమైనది. ఇటువంటి వాటిని చేయటానికి వాళ్ళు ఇతర *ఛిగొంగ్* గురువులను వెతుక్కోవచ్చు. అయినప్పటికి, చాలామంది సాధకులు వ్యాధులు కలిగి ఉన్నారు. మీరు నిజమైన సాధకులు కాబట్టి, మీ కోసం ఈ విషయాలను మేము సరి చేస్తాము.

కొంతకాలం కృషి సాధన తరువాత, మన *ఫాలున్* దాఫా సాధకులు చూడటానికి చాలా విభిన్నంగా కనబడతారు. వాళ్ళ యొక్క చర్మం మృదువుగాను మరియు గులాబి ఛాయలోకి మారుతుంది. వృద్ధులకు అయితే ముడతలు తగ్గడం లేక అత్యంత తక్కువగా అవడం జరుగుతుంది, ఇది ఒక సామాన్యమైన ఉత్పాతం. నేను ఇక్కడ ఏదో ఊహకు అతీతమైన విషయాన్ని గూర్చి మాట్లాడటం లేదు, ఎందుకంటే ఇక్కడ కూర్చున్న చాలామంది బహుకాల సాధకులకు ఈ పరిస్థితి తెలుసు. దీనికి తోడు, వయస్సు మళ్లిన మహిళలు తమయొక్క ఋతు క్రమాన్ని తిరిగి పొందుతారు ఎందుకంటే మనస్సు మరియు శరీరం యొక్క కృషి సాధనకొరకు ఋతు క్రమం యొక్క అవసరం ఉంది కాబట్టి. ఒకరి యొక్క ఋతు క్రమం తిరిగి వస్తుంది, కాని ఋతు స్రావం అంత ఎక్కువగా ఉండదు. ప్రస్తుతానికి, ఆ కొంత సరిపోతుంది. ఇది కూడా ఒక సామాన్యమైన ఉత్పాతమే. లేకపోతే, అది లేకుండా వాళ్ళ యొక్క శరీరాలను కృషి ఎలా చేయగలరు? పురుషులకు కూడా ఇదే వర్తిస్తుంది: వయస్సు మళ్లిన వాళ్ళు మరియు యువకులు అందరికి శరీరం మొత్తం తేలిగ్గా అనిపిస్తుంది. నిజమైన సాధకుల విషయానికి వస్తే, వాళ్ళు ఈ రూపాంతరాన్ని అనుభూతి పొందుతారు.

మనయొక్క ఈ సాధన ఎంతో అపారమైన ఒక విషయాన్ని కృషి చేస్తుంది, అనేకమైన సాధనలు ఏవైతే తమ వ్యాయామాల్లో జంతువులను అనుకరిస్తాయో వాటికి విభిన్నంగా. ఈ సాధన అత్యంత బ్రహ్మాండమైన విషయాన్ని కృషి చేస్తుంది. శాక్యముని మరియు లావొ జు[34] వాళ్ళ కాలంలో చర్చించిన అన్ని సూత్రాలు మనయొక్క పాలపుంత లోపలి సూత్రాల వరకే పరిమితమై ఉన్నాయి. మన *ఫాలున్ దాఫా* దేన్ని కృషి చేస్తుంది? మన కృషి సాధన ఈ విశ్వంయొక్క పరిణామ సూత్రాలపై ఆధారపడి ఉంది, మరియు ఇది విశ్వంయొక్క అత్యున్నతమైన లక్షణం *జెన్-షాన్-రెన్* ల ప్రమాణంచేత మార్గదర్శకం చేయబడుతుంది. మనం కృషి చేసేది ఎంత బృహత్తరమైనది అంటే అది ఈ విశ్వాన్ని కృషి చేయడంతో సమానం అవుతుంది.

మన *ఫాలున్ దాఫా* కు ఇంకొక అత్యంత విలక్షణమైన, అత్యంత విశేషమైన ఇక ఏ ఇతర సాధనకు పోలిక లేని విశిష్టత ఉంది. ప్రస్తుతానికి, సమాజంలో ప్రజాదరణ పొందిన అన్ని *చిగొంగ్* సాధనలు *దన్* ని కృషి చేయడం లేక *దన్* ని సాధన చేసే మార్గాన్ని అవలంబించాయి. *దన్* ని కృషి చేసే *చిగొంగ్* సాధనలలో, సామాన్య జనుల మధ్య ఉండగా *గొంగ్* యొక్క తాళం తెరుచుకున్న లేక జ్ఞానోదయం పొందే స్థితిని చేరుకోవడం అనేది ఎంతో కష్టం. మన *ఫాలున్ దాఫా దన్* ను కృషి చేయదు. మన సాధన పొత్తికడుపు క్రింద భాగాన ఒక *ఫాలున్* ను కృషి చేస్తుంది. నేను దాన్ని తరగతిలోని సాధకులకు స్వయంగా అమరుస్తాను. నేను *ఫాలున్ దాఫా* బోధించేటప్పుడు, మనం దీన్ని అందరికి క్రమపద్ధతిలో అమర్చడం చేస్తాం. కొంతమంది దాన్ని అనుభూతి పొందగలుతారు అదే విధంగా ఇతరులు అనుభూతి పొందలేరు; అధిక సంఖ్యాక జనం దాన్ని అనుభూతి పొందగలరు. ఇది ఎందుకంటే మనుషులు రకరకాల భౌతిక స్థితులను కలిగి ఉంటారు కాబట్టి. మనం *దన్* కి బదులుగా *ఫాలున్* ను కృషి చేస్తాం. *ఫాలున్* అనేది విశ్వంయొక్క సూక్ష్మరూపం ఇది విశ్వంయొక్క అన్ని శక్తి సామర్థ్యాలను కలిగి ఉంటుంది, మరియు ఇది స్వతఃసిద్ధంగా పనిచేయగలదు మరియు పరిభ్రమించగలదు. ఇది నిరంతరమూ మీ యొక్క పొత్తికడుపు కింది భాగంలో పరిభ్రమిస్తూనే ఉంటుంది. ఒక్కసారి ఇది మీ శరీరంలో అమర్చబడిన తరువాత, సంవత్సరాలు సంవత్సరాలైనా ఆగదు, మరియు నిరంతరము ఈ విధంగా పరిభ్రమిస్తూనే ఉంటుంది. కుడిచేతి వైపుకు(clockwise)

[34] లావొ జు (డ్జు) Lao Zi (laow-dzz)—ధావొ పాఠశాల యొక్క సంస్థాపకుడు మరియు ధావొ డ జింగ్(ధావొ ట చింగ్) యొక్క రచయత, మరియు చైనాలో క్రి. పూ. 5వ లేక 4వ శతాబ్దంలో జీవించి బోధనలు చేసేవాడు అని నమ్మబడుతుంది.

పరిభ్రమిస్తున్నప్పుడు ఇది స్వతఃసిద్ధంగా విశ్వంనుండి శక్తిని గ్రహించుకోగలదు. దీనికితోడు, ఇది దానంతట అదే మీ యొక్క శరీరంలో ఉన్న ప్రతి భాగాన్ని రూపాంతరం చేయటానికి కావలసిన శక్తిని సరఫరా చేయగల శక్తిని రూపాంతరం చేయగలదు. దాంతోపాటు, ఎడమచేతి వైపుకు(counter-clockwise) పరిభ్రమిస్తున్నప్పుడు కూడా ఇది శక్తిని ప్రసరింపజేస్తుంది, అనవసరమైన పదార్థాలను విడుదల చేస్తుంది ఏవైతే మీ శరీరం చుట్టూ గాల్లో కలిసిపోతాయో. ఇది శక్తిని ప్రసరింపజేసినప్పుడు, శక్తి అనేది చాలా దూరం వరకు విడుదల కాగలదు, ఆ తరువాత కొత్త శక్తిని తిరిగి లోనికి తెస్తుంది. ప్రసరింపజేయబడిన శక్తి ద్వారా మీ చుట్టూ ఉన్నవాళ్లు ప్రయోజనం పొందగలరు. బుద్ధ పాఠశాల స్వయం-ముక్తి మరియు అన్ని సచేతన జీవులయొక్క ముక్తిని బోధిస్తుంది. ఒకరు స్వయంగా కృషి సాధన చేసుకోవడమే కాకుండా, అన్ని సచేతన జీవులకు కూడా ముక్తిని ప్రసాదిస్తారు. ఇతరులు కూడా ప్రయోజనాన్ని పొందవచ్చు, మరియు మీరు అసంకల్పితంగా ఇతరుల శరీరాలను పరిశుద్ధం చేయవచ్చు, వాళ్ళ యొక్క వ్యాధులను నయం చేయడం మరియు ఇంకెన్నో చేయవచ్చు. అయినప్పటికీ, శక్తిని కోల్పోవడం అనేది ఉండదు. ఫాలున్ కుడి వైపు(clockwise)కు తిరిగినప్పుడు, శక్తినంతా తిరిగి సేకరించగలదు ఎందుకంటే ఇది నిరంతరమూ పరిభ్రమిస్తూనే ఉంటుంది కాబట్టి.

కొంత మందికి సందేహం రావచ్చు, "ఈ ఫాలున్ నిరంతరం ఎందుకు పరిభ్రమిస్తుంది?" ఇంకా నన్ను ఇలా అడిగే వాళ్ళు కూడా ఉన్నారు "అది ఎందుకు పరిభ్రమించగలదు? దానికి కారణం ఏమిటి?" శక్తి అనేది పోగయినప్పుడు *దన్* అనేది ఏర్పడుతుందని తేలికగా అర్థం చేసుకోవచ్చు, కాని ఫాలున్ పరిభ్రమిస్తుంది అనేది ఊహకు అతీతంగా ఉంటుంది. నేనొక ఉదాహరణ ఇస్తాను. విశ్వం అనేది గమనంలో ఉంది, మరియు ఈ విశ్వంయొక్క అన్ని పాలపుంతలు, మరియు నక్షత్ర మండలాలు కూడా గమనంలో ఉన్నాయి. తొమ్మిది గ్రహాలు, సూర్యుడు చుట్టూ భ్రమణం చేస్తాయి, భూమి కూడా దానంతట అదే భ్రమణం చేస్తుంది. మీరే ఆలోచించండి: వీటన్నిటినీ ఎవరు తిప్పుతున్నారు? వాటికి శక్తిని ఎవరు ఇచ్చారు? మీరు ఒక సామాన్య మానవుని మనస్తత్వంతో దీన్ని అర్థం చేసుకోలేరు, ఎందుకంటే, ఇది కేవలం ఇటువంటి భ్రమించే యంత్రాంగమే కాబట్టి. మన ఫాలున్ విషయంలో కూడా ఇదే నిజం, ఎందుకంటే ఇది పరిభ్రమిస్తుంది కాబట్టి. వ్యాయామ సమయాన్ని పెంచడం ద్వారా మామూలు మనుషుల యొక్క సామాన్య జీవన పరిస్థితుల మధ్య కృషి సాధన చేయడం అనే సమస్యను పరిష్కరించింది. ఇది ఎలా పెరుగుతుంది? ఇది నిర్విరామంగా భ్రమణం చేస్తుంటుంది కాబట్టి, నిరంతరము విశ్వంనుండి శక్తిని గ్రహించుకుంటుంది మరియు దాన్ని రూపాంతరం చేస్తుంటుంది. మీరు పనికి వెళ్లినప్పుడు, ఇది మిమ్మల్ని కృషి చేస్తుంటుంది. అంతే కాదు ఫాలున్ తో పాటు అదనంగా మీ యొక్క శరీరంలో మనం ఇంకా చాలా రకాల శక్తి వ్యవస్థలను

మరియు యంత్రాంగాలను కూడా అమర్చడం చేస్తాం ఏవైతే, ఫాలున్ తోపాటు కలిసి, పరిభ్రమిస్తూ మిమ్మల్ని స్వతఃసిద్ధంగా రూపాంతరం చేస్తుంటాయో. అందువల్ల, ఈ *గొంగ్* మనుషుల్ని అంతా స్వతఃసిద్ధంగా రూపాంతరం చేస్తుంది. ఈ విధంగా, ఇది "*గొంగ్* అనేది సాధకులను కృషి చేస్తుంది" గా మారుతుంది, దీన్నే "ఫా సాధకులను కృషి చేస్తుంది" అని కూడా పిలవబడుతుంది. మీరు సాధన చేయనప్పుడు *గొంగ్* మిమ్మల్ని కృషి చేస్తుంది, ఏ విధంగానైతే మీరు సాధన చేసే సమయంలో కృషి చేస్తుందో ఆ విధంగానే. మీరు భోజనం చేస్తున్నప్పుడు, నిద్రిస్తున్నప్పుడు లేక పని చేస్తున్నప్పుడు, మీరు *గొంగ్ చేత* ఎల్లప్పుడూ రూపాంతరం చేయబడుతూనే ఉన్నారు. మీరు వ్యాయామం దేని కోసం చేస్తున్నారు? మీరు ఫాలున్ ని బలపర్చడానికి వ్యాయామం చేస్తారు మరియు నేను ఇచ్చిన శక్తి యంత్రాంగాలను, వ్యవస్థలను, బలపరచడానికి చేస్తారు. ఒకరు ఉన్నత స్థాయిలలో కృషి సాధన చేసినప్పుడు ఇది పూర్తి వూవే [35] (wuwei) స్థితిలోనే జరగాలి మరియు వ్యాయామం యొక్క కదలికలు కూడా యంత్రాంగాలను అనుసరిస్తాయి. మనస్సు యొక్క ఎటువంటి మార్గదర్శకం అనేది వద్దు, లేక ఒకరు ఏ విధమైన శ్వాస పద్ధతులు మొదలగువాటిని కూడా ఉపయోగించకూడదు.

మనం సమయము లేక పరిసరాలను గురించి ఎటువంటి పట్టింపు అనేది లేకుండా సాధన చేస్తాం. కొంతమంది అడిగారు, "సాధన చేయడానికి మేలైన సమయం ఏది? అర్ధరాత్రా, ప్రాతఃకాలమా, లేక మధ్యాహ్న కాలమా?" మనకు వ్యాయామ సమయం కోసం ఎటువంటి ఆవశ్యకత లేదు. మీరు అర్ధరాత్రి సాధన చేయనప్పుడు *గొంగ్* మిమ్మల్ని కృషి చేస్తుంది. మీరు తెల్లవారుజామున సాధన చేయనప్పుడు కూడా *గొంగ్* మిమ్మల్ని కృషి చేస్తుంది. మీరు నిద్రపోతున్నప్పుడు, *గొంగ్* మిమ్మల్ని యథావిధిగా కృషి చేస్తుంది. మీరు నడుస్తున్నప్పుడు, ఇంకా *గొంగ్* మిమ్మల్ని కృషి చేస్తుంది. మీరు పనిలో ఉన్నప్పుడు కూడా *గొంగ్* మిమ్మల్ని కృషి చేస్తుంది. ఇది మీ యొక్క సాధన సమయాన్ని విశేషంగా తగ్గించడం లేదా? మీలో చాలామందికి నిజంగా *ధావో* ను సాధించేందుకు హృదయం ఉంది, తప్పకుండా, కృషి సాధనయొక్క ధ్యేయం కూడా, ఇదే. కృషి సాధనయొక్క అంతిమ ధ్యేయం *ధావో* ని పొందడం మరియు కృషిని పూర్తి చేయడము. కాని కొంత మందికి జీవితాల్లో సమయం పరిమితంగా మిగిలి ఉంటుంది. వాళ్ళు జీవించి ఉండే కాలం అనేది లెక్కించబడి ఉంటుంది మరియు కృషి చేసేందుకు సమయం చాలకపోవచ్చు. మన *ఫాలున్ దాఫా* ఈ సమస్యని పరిష్కరించి సాధన యొక్క క్రమాన్ని తగ్గించడం చేస్తుంది. దీంతోపాటు, ఇది మనసు మరియు శరీరానికి కూడా సంబంధించిన కృషి సాధన. మీరు ఆపకుండా కృషి సాధన చేస్తూ ఉంటే,

[35] వూవే *wuwei* (woo-way)—"క్రియ-లేనితనం", క్రియా శూన్యత, ఉద్దేశ్యం లేనితనం.

మీరు ఎప్పటికప్పుడు జీవితాన్ని పొడిగించుకుంటూ ఉంటారు. స్థిరమైన సాధనతో, మీ యొక్క జీవితం ఎప్పటికి అప్పుడు పొడిగించబడుతూ ఉంటుంది. మంచి జన్మసిద్ధ స్వభావం ఉన్న వృద్ధులకు వాళ్ళ సాధనకొరకు సరిపడే సమయం ఉంటుంది. దానికో షరతు ఉంది, నిర్ణయించిన కాలానికంటే పొడిగించబడ్డ జీవితాన్ని కేవలం సాధన కోసమే కేటాయించబడింది. మీ మనసు కొంచెం తప్పుదారి పట్టినా గాని, మీ ప్రాణానికే ముప్పు, ఎందుకంటే మీ జీవితకాలం ఎప్పుడో ముగిసిపోవలసింది కాబట్టి. మీరు ముల్లోకాతీత కృషికి చేరేవరకు మీకు ఇటువంటి నిబంధన ఉంటుంది. ఆ తరువాత, ఒకరు ఇంకొక స్థితిలో ఉంటారు.

మనం సాధన చేయటానికి ఒక నిర్ణీతమైన దిశవైపు చూస్తూ చేయాలనే నిబంధన లేదు, లేక సాధనను ఒక నిర్ణీత పద్ధతులలో ముగించాల్సిన అవసరం లేదు. ఎందుకంటే ఫాలున్ నిరంతరము పరిభ్రమణం చేస్తూనే ఉంటుంది కాబట్టి, దాన్ని ఆపడం అనేది కుదరదు. ఏదైనా ఫోన్ వచ్చినా లేక ఎవరైనా తలుపు తట్టినా, మీరు ముందుకు సాగి సాధన పూర్తి చేయవలసిన అవసరం లేకుండానే వెంటనే పని ముగించుకోవచ్చు. మీరు ఏదైనా పని చేయడం కోసం ఆపినప్పుడు ఫాలున్ వెంటనే కుడి వైపుకి(clockwise) తిరుగుతుంది మరియు శరీరం చుట్టూ ప్రసరించబడ్డ శక్తిని వెనక్కు తిసేసుకుంటుంది. ఎవరైతే ఉద్దేశపూర్వకంగా ఫా ని పట్టుకొని తమ తలలోకి పోసుకుంటారో, మీరు దాన్ని ఏ విధంగా పట్టుకున్నా గాని, అది మాత్రం నష్టం అవుతుంది. ఫాలున్ అనేది తెలివితేటలు కలిగి ఉన్న ఒక విషయం, మరియు దానంతట అదే ఈ విషయాలు ఎలా చెయ్యాలో తెలుసు. మనకు దిశల అవసరం లేదు, కూడాను, ఎందుకంటే విశ్వం మొత్తం గమనంలో ఉంది కాబట్టి. ఆ పాలపుంత గమనంలో ఉంది, తొమ్మిది గ్రహాలు సూర్యుని చుట్టూ కక్ష్య గమనం చేస్తున్నాయి. భూమి కూడా స్వయం-భ్రమణం చేస్తుంది. మనము విశ్వంయొక్క ఈ గొప్ప సూత్రాన్ని అనుసరించి సాధన చేస్తాం. తూర్పు, దక్షిణం, పడమర లేక ఉత్తరం ఎక్కడుంది? ఏదీ లేదు. ఏ దిక్కులో సాధన చేసినా అన్ని దిక్కుల్లోనూ సాధన చేసినట్లే, మరియు ఏ దిక్కులో సాధన చేసినా తూర్పు, దక్షిణం, పడమర, మరియు ఉత్తరం దిక్కుల్లో ఒకేసారి చేసినట్టే. మన ఫాలున్ దాఫా సాధకులను దారి తప్పకుండా రక్షణ కల్పిస్తుంది. అది మిమ్మల్ని ఎలా కాపాడుతుంది? మీరు ఒక నిజమైన సాధకుడే అయితే, మన ఫాలున్ మీకు రక్షణ కల్పిస్తుంది. నేను ఈ విశ్వంలో పాతుకుపోయి ఉన్నాను. ఎవరైనా మీకు హాని చేయగలిగితే, అతడు లేక ఆమె నాకు హాని చేయగలిగి ఉండాలి. దాన్ని సులభంగా చెప్పాలంటే, ఆ వ్యక్తి ఈ విశ్వానికే హాని చేయగలిగి ఉండాలి. నేను చెప్పింది అంత చాలా ఊహాతీతమైనదిగా

ఉండవచ్చు. మీరు ఇంకా అధ్యయనం చేస్తూ ముందుకు వెళ్ళాక మీకే అర్థం అవుతుంది. ఇంకా కొన్ని వేరే విషయాలు కూడా ఉన్నాయి ఏవైతే నేను తెలియజేయడానికే మరీ ప్రగాఢమైనవో. మనం క్రమానుసారంగా ఉన్నత స్థాయిల యొక్క ఫా ను వివరించుకుంటాము, తేలిక నుండి ప్రగాఢమైన దాని వరకూ. మీ యొక్క స్వంత పిన్ *పింగ్* ధర్మభద్ధమైనది కాకపోతే ఇది పని చేయదు. మీరు దేన్నైనా యత్నిస్తే, మీరు ఇబ్బందిలో పడవచ్చు. నేను ఎంతోమంది బహుకాల సాధకుల ఫాలున్ వంకరలు పోగా చూసాను. ఎందుకు? మీరు వేరే విషయాలను మీ సాధనలో కలగాపులగం చేసారు కాబట్టి, మరియు మీరు ఇతరుల విషయాలను అంగీకరించారు కాబట్టి. అప్పుడు *ఫాలున్* మిమ్మల్ని ఎందుకు రక్షించలేదు? అది మీకు ఇవ్వబడింది అంటే, అది మీదే, మరియు అది మీ మనస్సు చేతనే ఆదేశించబడి ఉంటుంది. ఈ విశ్వంయొక్క సూత్రం ఏమిటంటే ఎవ్వరూ మీరు దేని గురించైతే ప్రయత్నం చేస్తారో దానికి ఆటంకం కలిగించకూడదని. మీరు కృషి సాధన చేయకూడదు అనుకుంటే, ఎవ్వరూ మిమ్మల్ని బలవంతం చేయలేరు–అది ఒక చెడు కార్యాన్ని చేసినదానికి సమానం అవుతుంది. మీ హృదయాన్ని మార్చుకోడానికి మిమ్మల్ని ఎవరు బలవంతం చేయగలరు? మిమ్మల్ని మీరే స్వయంగా క్రమశిక్షణ చేసుకోవాలి. ప్రతి పాఠశాల యొక్క మంచిని తీసుకోవడం అంటే అందరి దగ్గర ఉన్న విషయాలనూ అంగీకరించినట్టే. మీరు మీ వ్యాధిని నయం చేసుకోవడానికి ఈ రోజు ఒక *ఛిగొంగ్* సాధన రేపు ఇంకొకటి చేస్తే, మీ యొక్క వ్యాధి నయం అవుతుందా? అవ్వదు. మీరు దాన్ని కేవలం వాయిదా మాత్రమే వేయగలరు. ఉన్నత స్థాయిలలో సాధన చేయటానికి ఒకరు ఒక పాఠశాల మీదే దృష్టి కేంద్రీకరించి దాంతోనే ఉండవలసిన అవసరం ఉంది. మీరు ఒక సాధనను అనుసరిస్తే, మీరు మీ హృదయాన్ని ఆ పాఠశాలలో పూర్తిగా జ్ఞానోదయం పొందేంతవరకూ దానికే ఇవ్వగలగాలి. అప్పుడు గాని మీరు ఇంకొక పాఠశాలలో కృషి సాధన చేయలేరు, మరియు అది ఇంకొక విభిన్నమైన పద్ధతి అవుతుంది. ఎందుకంటే ఒక స్వచ్ఛమైన బోధనల పద్ధతి ఎంతో సుదీర్ఘమైన కాలంనుండి వస్తూ ఉండడంవల్ల అది ఎంతో సంక్లిష్టమైన రూపాంతరం క్రమానికి లోనై ఉంటుంది. కొంతమంది దేన్ని అయిన సాధన చేస్తున్నప్పుడు పొందిన అనుభూతిని బట్టి వెళుతుంటారు. మీ యొక్క అనుభూతి ఎందుకు పనిచేస్తుంది? ఎందుకూ పనికిరాదు. నిజమైన రూపాంతరం ప్రక్రియ అనేది ఇతర పరిమాణాల్లో జరుగుతుంది మరియు అది అత్యంత సంక్లిష్టమైనది మరియు సున్నితమైన దీను. అక్కడ చిన్న తప్పు కూడా జరగకూడదు. ఇది కచ్చితమైన, సూక్ష్మమైన ఒక పరికరంలాంటిదే ఏదైతే వేరే అన్యమైన భాగాన్ని దీంట్లో అమర్చడం చేస్తే వెంటనే చెడిపోతుందో. మీ యొక్క శరీరం ప్రతి పరిమాణంలోనూ మార్పు చెందుతూ ఉంటుంది; ఇది అసాధారణమైన సున్నితత్వం గలది మరియు దీంట్లో కొంచెం కూడా తప్పు జరగడానికి వీల్లేదు. నేను ఇప్పటికే చెప్పాను, కృషి అనేది ఒకరి స్వంత ప్రయత్నాల మీద ఆధారపడి ఉంటుంది, *గొంగ్*

యొక్క రూపాంతరం ఒకరి యొక్క గురువు ద్వారా జరుగుతుంది అని. మీరు ఇష్టానికి ఇతరుల విషయాలను తీసుకొని మీ యొక్క సాధనకు చేర్చుకుంటే, ఆ పరాయి సందేశాలు ఈ సాధన పాఠశాల విషయాల్లో జోక్యం చేసుకుంటాయి, మరియు మీరు వక్రమార్గం పడతారు. దీనికి తోడు, ఇది సామాన్య మానవ సమాజంలోకి ప్రతిబింబించబడుతుంది మరియు సామాన్య జనులయొక్క సమస్యలను తీసుకొస్తుంది. ఇది మీ యొక్క యత్నం కారణంగానే జరుగుతుంది, మరియు ఇతరులు జోక్యం చేసుకోకూడదు. ఇది మీ యొక్క జ్ఞానోదయపు నాణ్యతకు సంబంధించిన విషయం. తద్వారా, మీరు చేర్చుకునేది ఏదైతే ఉందో అది మీ *గొంగ్* ని చెడగొడుతుంది, మరియు మీరు ఇకపై కృషి సాధన చేయలేరు. ఈ సమస్య తలఎత్తుతుంది. నేను అందరూ *ఫాలున్ దాఫా* ను తప్పకుండా అధ్యయనం చెయ్యాలి అని అనడం లేదు. మీరు *ఫాలున్ దాఫా* ని అధ్యయనం చేయకపోయినా మరియు ఇతర *ఛిగొంగ్* సాధనల ద్వారా స్వచ్ఛమైన బోధనలు పొందినా గాని, నేను దాన్ని కూడా ఆమోదిస్తాను. నేను చెబుతాను వినండి, ఏమైనా గాని, స్వచ్ఛంగా ఉన్నత స్థాయిల వైపు కృషి సాధన చెయ్యాలంటే, ఒకరు ఒకే సాధన మీద ఏకాగ్ర-దృష్టిని కలిగి ఉండాలి. నేను ఇంకో విషయాన్ని కూడా తప్పకుండా ఎత్తి చూపాలి: ఈ ప్రస్తుత కాలంలో, ఏ ఇతర వ్యక్తి కూడా స్వచ్ఛంగా ఉన్నత స్థాయిల వైపు మనుషులకి నాలాగ బోధించడం చేయట్లేదు. నేను మీకు ఏం చేసానో అనేది భవిష్యత్తులో మీరే తెలుసుకుంటారు. అందువల్ల, నేను మీకు చాలా అల్పమైన జ్ఞానోదయపు నాణ్యత ఉండకూడదని ఆశిస్తున్నాను. ఎంతోమంది మనుషులు ఉన్నత స్థాయిల వైపు కృషి సాధన చెయ్యాలనుకుంటారు. ఇది ఇప్పుడు సరిగ్గా మీ ముందే ఉంచబడింది, మరియు మీకు ఇంకా దాని గురించి అవగాహన లేకపోవచ్చు. మీరు ఒక గురువు కోసం చాలా చోట్ల వెతికారు మరియు ఎంతో డబ్బు ఖర్చుచేసి ఉంటారు, అయినప్పటికి మీకు ఏదీ దొరకలేదు. ఈ రోజు, ఇది మీ గుమ్మం ముందే ఉంచబడింది, మరియు బహుశ దాన్ని మీరింకా తెలుసుకొని ఉండకపోవచ్చు! ఇది మీరు దీనికి జ్ఞానోదయాన్ని పొందగలరా లేరా అనే విషయం మరియు మీరు రక్షింపబడగలరా అనే విషయానికి సంబంధించింది.

రెండవ ప్రసంగం

దివ్య నేత్రానికి సంబంధించిన విషయం

చాలామంది *చిగొంగ్* గురువులు దివ్య నేత్రాన్ని గురించి ఇప్పటికే మాట్లాడారు. కాని ఫా, విభిన్న స్థాయిలలో విభిన్నమైన సాక్షాత్కారాలను కలిగి ఉంది. ఒక సాధకుడు ఎవరి కృషి అయితే ఒక నిర్దిష్ట స్థాయికి చేరుకుందో కేవలం ఆ స్థాయి యొక్క సాక్షాత్కారాలను మాత్రమే చూడగలడు. ఆ స్థాయికి అతీతమైన సత్యాన్ని చూడలేడు, అంతే కాదు, దాన్ని నమ్మలేడు కూడా. అందుకే అతడు కేవలం తన స్థాయిలో తాను చూడగలిగిన దాన్నే సరైనది అని పరిగణిస్తాడు. తన కృషియొక్క స్థాయి ఇంకా పైకి ఎదగక ముందు, అతడు ఆ విషయాలు అనేవే లేవు అనుకుంటాడు మరియు అవి నమ్మదగినవి కాదు అనుకుంటాడు; ఇది అతని స్థాయిని బట్టి నిర్ణయించబడుతుంది, మరియు అతని మనస్సు అనేది పైకి ఎదగలేక పోతుంది. మరో విధంగా చెప్పాలంటే, దివ్య దృష్టి విషయానికి వస్తే, కొంతమంది దాని గురించి ఒక రకంగా మాట్లాడుతారు ఇంకొంత మంది ఇంకొక రకంగా మాట్లాడుతారు. దీని ఫలితంగా, దాన్ని గందరగోళం చేసారు, మరియు చివరికి ఎవ్వరు కూడా ఈ విషయాన్ని స్పష్టంగా వివరించ లేకపోయారు. నిజానికి, దివ్య దృష్టి అనేది, అదొక కింది స్థాయిలో స్పష్టంగా వివరించలేని విషయం. గతంలో, దివ్య నేత్రంయొక్క నిర్మాణం రహస్యాల్లో రహస్యంగా పరిగణించబడేది, మామూలు మనుషులకి ఈ విషయం తెలియడం నిషేధించడమైనది. దీని కారణంగా, చరిత్ర అంతటా ఎవ్వరూ ఈ విషయాన్ని ప్రస్తావించలేదు. కాని ఇక్కడ మనం దీన్ని గతంలోని సిద్ధాంతాలను ఆధారంగా తీసుకొని సంబోధించడం లేదు. మనం దీన్ని వివరించడానికి ఆధునిక శాస్త్ర విజ్ఞానం మరియు అతి సాధారణమైనటువంటి ఆధునిక భాషను ఉపయోగిస్తాం, మరియు దాని యొక్క మౌలికమైన విషయాలను సంబోధిస్తున్నాము.

మనం సూచించే దివ్య నేత్రం ఏదైతే ఉందో అది, వాస్తవానికి, మన కనుబొమ్మలకు కొంచెం పైన మరియు మధ్యలో ఉంటుంది, ఇది సుషుమ్న నాడి(పీనియల్ గ్లాండ్)కి సంధించబడి ఉంటుంది. ఇదే ప్రధానమైన మార్గం. మానవ శరీరానికి అదనంగా అనేకమైన కళ్ళు ఉన్నాయి. ధావో పాఠశాల చెప్పింది ఏమిటంటే, ప్రతి రంధ్రము ఒక నేత్రమేనని. ధావో పాఠశాల మన శరీరంలో గల ఆక్యుపంక్చర్

బిందువుని ఒక "రంధ్రము"(aperture) అంటుంది అదేవిధంగా చైనీయ వైద్యం దాన్ని ఒక ఆక్యుపంక్చర్ బిందువు అని అంటుంది. బుద్ధ పాఠశాల ఒక్కొక్క స్వేద రంధ్రం ఒక నేత్రం అని నమ్ముతుంది. అందువల్లనే, కొంతమంది తమ చెవులతో చదవగలరు, మరియు ఇంకొంతమంది చేతులతో చూడగలరు లేక తల వెనుక భాగం నుండి చూడగలరు; ఇంకా కొంతమంది తమ పాదాలతో లేక పొట్టతో చూడగలరు. ఇది అంతా సాధ్యం.

దివ్య నేత్రాన్ని గురించి మాట్లాడాలంటే, ముందుగా మనం ఈ జత మానవ భౌతిక నేత్రాల గురించి చెప్పుకుందాం. ఈ రోజుల్లో, కొంతమంది ఈ రెండు కళ్ళు ప్రపంచంలో ఎటువంటి పదార్థాన్ని అయినా లేక వస్తువుని అయినా చూడగలవు అని అనుకుంటారు. అందువల్ల, కొంతమంది మనుషులు ఒకరు కేవలం తమ కళ్లతో ఏదైతే చూస్తారో అదే నిజం అయినది అని మరియు పటిష్టమైనదని మూర్ఖపు భావనని పెంపొందించుకున్నారు. వాళ్ళు చూడలేనిది ఏదైతే ఉందో దాన్ని వాళ్ళు నమ్మరు. గతంలో, అటువంటి మనుషులను అల్పమైన జ్ఞానోదయపు నాణ్యత గల వాళ్ళుగా పరిగణించబడేవారు, ఈ మనుషుల జ్ఞానోదయపు నాణ్యత ఎందుకు అల్పమైనదో కొంతమంది స్పష్టంగా వివరించ లేకపోయినా. చూడ లేదంటే, నమ్మేది లేదు. అది వినడానికి ఎంతో సమంజసంగా ఉండొచ్చు. అయినప్పటికి ఆ కొంత ఉన్నతమైన స్థాయి దృక్పథం నుండి, ఇది సమంజసమైనది కాదు. ప్రతీ కాల-ప్రమాణము పదార్థం చేత తయారు చేయబడింది. సహజంగానే, విభిన్న కాల-ప్రమాణాలు విభిన్నమైన భౌతిక నిర్మాణ క్రమాలు మరియు విభిన్నమైన జీవుల విభిన్నమైన సాక్షాత్కార స్వరూపాలను కలిగి ఉంటాయి.

మీకు నేనొక ఉదాహరణ ఇస్తాను. బౌద్ధమతంలో ఇలా చెప్పబడింది, మానవ సమాజంలో ప్రతి ఉత్పాతము భ్రాంతి జనకమైనది మరియు అవాస్తవమని. అవన్నీ ఏవిధంగా భ్రమలు? వాస్తవమైన మరియు ఆకారం కలిగి ఉన్న భౌతిక అంశాలు ఇక్కడ ఉంచబడ్డాయి, అయితే అవి నిజం కావని ఎవరు అనగలరు? ఒక భౌతిక పరమైన అంశం యొక్క ఉనికి స్వరూపం ఇలాగే కనిపిస్తుంది, కాని అది నిజంగా సాక్షాత్కరించేది ఇలా కాదు. మన కళ్ళు, ఏమైనా గాని, భౌతిక అంశాలను, మన భౌతిక పరిమాణంలో మనం చూడగలిగే ఈ స్థితిలో నిలకడను చేకూర్చగలిగే సామర్థ్యాన్ని కలిగి ఉన్నాయి. ఆ వస్తువులు వాస్తవానికి ఈ స్థితిలోనే లేవు, మన పరిమాణంలో కూడా ఈ స్థితిలో లేవు. ఉదాహరణకి, సూక్ష్మదర్శిని క్రింద ఒక మనిషి ఎలా కనిపిస్తాడు? మొత్తం శరీరం వదులైన, చిన్నచిన్న అణువుల చేత, అచ్చం గమనంలో ఉన్న ఇసుక రేణువుల లాగ కనిపిస్తాయి. విద్యుత్ కణాలు(ఎలక్ట్రాన్లు) కేంద్రకాల చుట్టూ భ్రమణం చేస్తాయి, మరియు శరీరం మొత్తం కదులుతూ మరియు

మెలికలు తిరుగుతూ ఉంటుంది. శరీరంయొక్క ఉపరితలం అటు నున్నగా గాని లేక ఒక క్రమంలోగాని లేదు. ఈ విశ్వంలో ఏ పదార్థమైనా గాని, ఉక్కు, ఇనుము, రాగి మొదలగునవి, అన్ని ఇలాగే ఉంటాయి, మరియు లోపల, వాటియొక్క అన్ని అణుసంబంధిత మూలకాలు గమనంలో ఉన్నాయి. వాటియొక్క సంపూర్ణ స్వరూపాన్ని మీరు చూడలేరు, మరియు వాస్తవానికి అవి స్థిరంగా లేవు. ఈ బల్ల కూడా మెలికలు తిరుగుతూ ఉంటుంది, అయినప్పటికి మీ కళ్ళు నిజాన్ని చూడలేవు. ఈ రెండు కళ్ళు ఆ విధంగా ఒక అబద్ధపు భావనని ఇవ్వగలవు.

సూక్ష్మ స్థాయిలో విషయాలను మనం చూడలేము అని కాదు, లేక మనుషులుకి ఆ సామర్థ్యం లేదని కూడా కాదు. మనుషులు ఈ సామర్థ్యంతోనే జన్మిస్తారు, మరియు వాళ్ళు ఒక నిర్దిష్ట సూక్ష్మమైన స్థాయిలోని విషయాలను చూడగలరు. ఈ భౌతిక పరిమాణంలో మనకు ఈ జత కళ్ళు ఉన్నాయి కాబట్టి సరిగ్గా అందుకే, మనుషులు ఒక అబద్ధపు భావనను స్వీకరిస్తారు మరియు విషయాలను చూడనివ్వకుండా నిర్బంధించబడతారు. అందువల్లనే, పూర్వం ఇలా చెప్పబడింది మనుషులు వాళ్ళు చూడలేని విషయాలను నమ్మలేక పోతే, సాధకుల సమాజంలో అటువంటి మనుషులను అల్పమైన జ్ఞానోదయపు నాణ్యత గల వాళ్ళుగా, మామూలు మనుషుల యొక్క తప్పుడు భావనల చేత వంచించబడినట్టు, మరియు మామూలు మనుషుల మధ్య తప్పిపోయినట్టు పరిగణించబడే వాళ్ళు. చారిత్రాత్మకంగా ఈ వ్యాఖ్యానం మతాల చేత చేయబడింది. వాస్తవానికి, మాకు కూడా ఇది ఎంతో సమంజసంగా అనిపించింది.

మనకున్న ఈ రెండు కళ్ళు మనయొక్క భౌతిక పరిమాణంలోని విషయాలను అటువంటి స్థితిలో నిలకడ చేసి ఉంచగలుగుతాయి. ఇది తప్ప, వీటికి వేరే ప్రత్యేకమైన సామర్థ్యం ఏదీ లేదు. ఒకరు దేన్ని అయినా చూసినప్పుడు, దాని యొక్క ప్రతిబింబం సూటిగా మన కళ్లలో ఏర్పడదు. మన కళ్ళు కెమెరాయొక్క లెన్సులు(కటకం) లాంటివి, కేవలం ఒక సాధనంలానే పనిచేస్తాయి. దూరంగా చూస్తున్నప్పుడు, ఈ లెన్సులు పొడిగించబడతాయి; మన కళ్ళు కూడా ఈ ప్రక్రియను అనుసరిస్తాయి. చీకటిలో చూస్తున్నప్పుడు, కను పాపలు పెద్దవి అవుతాయి. ఒక కెమెరా చీకటిలో చిత్రాన్ని తీసినప్పుడు దాని యొక్క రంధ్రం(aperture) కూడా పెద్దదౌతుంది. లేకపోతే, తగినంత వెలుతురు తగలక పోవడంవల్ల చిత్రం మొత్తం చీకటిగా ఉంటుంది. ఒకరు ఒక కాంతివంతమైన బహిరంగ స్థలంలోకి నడిచి వెళ్లినప్పుడు, ఒకరి యొక్క కను పాపలు వెంటనే కుచించుకుని పోతాయి. లేకపోతే ఒకరి యొక్క కళ్ళు కాంతివల్ల మిరుమిట్లకు గురౌతాయి, మరియు వాళ్ళు విషయాలను

స్పష్టంగా చూసే సమర్థత లేకుండా పోతారు. ఒక కెమెరా ఇదే సూత్రంతో పనిచేస్తుంది, మరియు దాని యొక్క రంధ్రం కూడా చిన్నదిగా అవ్వవలసిన అవసరం ఉంది. ఇది ఒక వస్తువుయొక్క ప్రతిబింబాన్ని మాత్రమే బంధించగలదు, మరియు అది ఒక సాధనం మాత్రమే. మనం వాస్తవికంగా విషయాలను చూసినప్పుడు, ఒక మనిషి, లేక వస్తువులయొక్క ఉనికి స్వరూపాన్ని చూసినప్పుడు, మన మెదడులో వాటి ప్రతిబింబాలు ఏర్పడతాయి. అంటే, మన కళ్ళ ద్వారా ఏదైతే చూసామో అది మనయొక్క మెదడు వెనుక భాగంలో గల సుషుమ్న నాడికి దృష్టి నాడి ద్వారా పంపబడుతుంది, ఆ తరువాత అవి ఆ ప్రదేశంలో ప్రతిమలుగా ప్రతిబింబించబడతాయి. దీని ద్వారా చెప్పేదేమిటంటే వాస్తవంగా ప్రతిబింబించబడిన ప్రతిమలు మెదడుయొక్క సుషుమ్న నాడిలో చూడబడతాయి. ఆధునిక వైద్య శాస్త్రం కూడా దీన్ని గుర్తిస్తుంది.

మనం సూచించే దివ్య నేత్రం తెరుచుకోవడం మానవ దృక్ నాడి(optic nerve)ని వాడడాన్ని తప్పిస్తుంది మరియు ఒకరి కనుబొమ్మల మధ్య నుండి ఒక మార్గాన్ని తెరుస్తుంది ఎలాగంటే దాని ద్వారా సుషుమ్న నాడి సూటిగా బయటకు చూడగలిగేలా. దీన్నే దివ్య నేత్రం తెరుచుకోవడం అంటారు. కొంతమంది ఆలోచించవచ్చు: "ఇది వాస్తవానికి దూరంగా ఉంది. ఏది ఏమైనా, ఈ రెండు కళ్ళు ఇంకా ఒక సాధనంలా ఉపయోగపడుతున్నాయి కదా, మరియు అవి వస్తువులయొక్క ప్రతిబింబాలను బంధించగలవు, ఈ కళ్ళు లేకుండా అది ఒక అసాధ్యమైన విషయం." ఆధునిక వైద్యంయొక్క అంగచ్ఛేద (dissection) పరిశోధన ద్వారా సుషుమ్న నాడియొక్క ముందు భాగం ఒక మానవ నేత్రంయొక్క సంపూర్ణ నిర్మాణాన్ని కలిగి ఉందని కనుగొనబడినది. ఇది మనయొక్క కపాలం లోపల పెరుగుతుంది కాబట్టి, ఇది సకారణంగా ఒక పనికిరాని నేత్రంగా చెప్పబడుతుంది. ఇది పనికిరాని నేత్రమో కాదో, మన సాధకులయొక్క సమాజం అభ్యంతరాలను కలిగి ఉంది. ఇంకను, ఆధునిక వైద్య శాస్త్రం, అయినప్పటికి, ఇప్పటికే మానవ మెదడుయొక్క మధ్య భాగంలోని ఒక నేత్రం ఉందని గుర్తించింది. మనం తెరిచే రహదారి కచ్చితంగా ఈ ప్రదేశాన్నే గురిపెడుతుంది, మరియు ఆధునిక వైద్య శాస్త్రంయొక్క అవగాహనతో ఇది పూర్తిగా ఒప్పుకోవడం జరిగింది. ఈ నేత్రం మన ఈ భౌతిక నేత్రాలలా తప్పుడు ప్రతిబింబాలను సృష్టించదు, ఎందుకంటే ఇది పదార్థంయొక్క స్వభావాన్ని మరియు పదార్థంయొక్క సారాన్ని రెండిటిని చూడగలుగుతుంది కాబట్టి. అందువల్ల, ఉన్నత-స్థాయిలో దివ్య దృష్టి గల వ్యక్తి మనయొక్క ఈ పరిమాణం దాటి ఇతర కాల-ప్రమాణాల్లోకి చూడగలడు, సామాన్య మానవులు చూడలేని దృశ్యాలను అతడు చూడగలడు. తక్కువ స్థాయి దివ్య నేత్రాన్ని కలిగిన వ్యక్తి చొచ్చుకుపోయే దృష్టిని కలిగి ఉండి

గోడలగుండా విషయాలను లేక ఒక మానవ శరీరంలో నుండి చూడగలుగవచ్చు. దీనికి సరిగ్గా ఈ అతీంద్రియ సామర్థ్యం ఉంది.

బుద్ధ పాఠశాల అయిదు స్థాయిలలోని నేత్ర దృష్టిని గూర్చి మాట్లాడుతుంది: ఐహిక దృష్టి, దివ్య దృష్టి, జ్ఞాన దృష్టి, ఫా దృష్టి, మరియు బుద్ధ దృష్టి. ఇవి దివ్య దృష్టి యొక్క అయిదు ముఖ్య స్థాయిలు, మరియు ఒక్కొక్కటీ ఉత్తమ, మధ్యమ, మరియు అధమ స్థాయిలుగా విభజించడం జరిగింది. ధావో పాఠశాల తొమ్మిది మార్లు తొమ్మిది లేక ఎనభై ఒక్క స్థాయిల ఫా నేత్ర దృష్టిని గూర్చి చెబుతోంది. మేము ఇక్కడున్న వాళ్ళ అందరి దివ్య నేత్రాలను తెరుస్తున్నాం, కాని మేము దాన్ని దివ్య దృష్టి స్థాయి వద్ద గాని దాని కింది స్థాయిలో గాని తెరవం. ఎందుకు? మీరు ఇక్కడ కూర్చొని, కృషి సాధన మొదలు పెట్టినా గాని, మీరు, ఎంత కాదన్న, కేవలం ఒక మామూలు మనిషి స్థాయి నుంచే ప్రారంభిస్తున్నారు ఇంకా అనేకమైన మామూలు మనుషుల బంధాలను విడిచిపెట్టడం అనేది జరగలేదు. మీ దివ్య నేత్రం అనేది దివ్య దృష్టి క్రింద స్థాయిలో తెరుస్తే మీరు ఏదైతే మామూలు మనుషులు అతీంద్రియ సామర్థ్యాలు అనుకుంటారో వాటిని పొందుతారు, మీరు గోడల్లో నుంచి మరియు మానవ శరీరాల్లో నుంచి చూడగలుగుతారు కాబట్టి. మేము ఈ అతీంద్రియ సామర్థ్యాన్ని విస్తారంగా ప్రసాదించి మరియు అందరి దివ్య నేత్రాలు ఈ స్థాయిలో తెరవబడితే, ఇది సామాన్య మానవ సమాజాన్ని తీవ్రంగా భంగపరుస్తుంది మరియు సామాన్య మానవ స్థితికి అంతరాయాన్ని కలుగజేస్తుంది: దేశ రహస్యాలు ప్రమాదంలో పడతాయి, జనం దుస్తులు ధరించినా ధరించకపోయినా ఒకటే అవుతుంది, మరియు మీరు ఒక ఇంట్లో మనుషులను బైటనుండే చూడగలరు; మీరు రోడ్ల మీద నడుస్తూనే వాటిని చూడగలిగితే లాటరిలో అన్ని ముఖ్య బహుమతులను తీసేసుకోగలరు. ఇది అనుమతించబడదు! అందరు, ఒక్కసారి ఆలోచించండి: అందరి దివ్య నేత్రం దివ్య దృష్టి స్థాయిలో తెరవబడితే అదింకా ఒక మానవ సమాజం అవుతుందా? మానవ సమాజ పరిస్థితిని తీవ్రంగా భంగపరచడం అనేది పూర్తిగా నిషేధించడమైనది. నేను నిజంగానే మీ దివ్య నేత్రాన్ని ఆ స్థాయిలో తెరుస్తే, మీరు వెంటనే ఒక *ఛిగొంగ్* గురువుగా అయిపోవచ్చు. కొంతమంది ఇంతకు ముందు *ఛిగొంగ్* గురువులు అవుదామని కలలు కన్నారు. వాళ్ళ దివ్య నేత్రాలు మొత్తం ఒక్కసారిగా తెరిచి వేయబడితే, వాళ్ళు రోగులకు చికిత్సలు చేయగలుగుతారు. ఆ సందర్భంలో నేను మిమ్మల్ని ఒక దుష్ట మార్గంలో తీసుకువెళ్తున్నట్టే కదా?

అయితే, నేను మీ దివ్య నేత్రాన్ని ఏ స్థాయిలో తెరవాలి? నేను మీ దివ్య నేత్రాన్ని సూటిగా జ్ఞాన దృష్టి స్థాయిలో తెరుస్తాను. ఇంతకంటే పై స్థాయిలో దాన్ని తెరుస్తే మీ యొక్క *పిన్ పింగ్* సరిపోదు. అంతకంటే కింది స్థాయిలో తెరుస్తే, అది సామాన్య మానవ సమాజ పరిస్థితిని తీవ్రంగా భంగపరుస్తుంది. జ్ఞాన దృష్టితో మీకు ఒక గోడలో నుంచి లేక ఒక శరీరంలో నుంచి చూడగలిగే సామర్థ్యం ఉండదు, కాని మీరు వేరే పరిమాణాల్లో ఉన్న దృశ్యాలను చూడగలరు. దీనివల్ల ప్రయోజనాలు ఏమున్నాయి? ఇది సాధన మీద మీ నమ్మకాన్ని పెంచగలదు. మీరు నిజంగానే మామూలు మనుషులు చూడ లేనివి చూడగలిగినప్పుడు, మీరు అది తప్పకుండా ఉందని అనుకుంటారు. ప్రస్తుతానికి మీరు ఏదైనా స్పష్టంగా చూడగలరా అనే దానికి సంబంధం లేకుండా, మీ యొక్క దివ్య నేత్రం ఈ స్థాయిలో తెరువబడుతుంది, మరియు ఇది మీ యొక్క సాధనకు మంచిది. ఒక నిజమైన దాపా సాధకుడు తనయొక్క *పిన్ పింగ్* ను మెరుగు పరుచుకోవడంలో తనతో తాను కచ్చితంగా ఉండగలిగాడంటే, ఈ పుస్తకం చదవడం ద్వారా ఇదే ఫలితాన్ని పొందగలడు.

ఒకరి దివ్య నేత్రం యొక్క స్థాయిని ఏది నిర్ణయిస్తుంది? మీ యొక్క దివ్య నేత్రం తెరుచుకున్న వెంటనే, మీరు అన్ని చూసెయ్యగలరు అని కాదు—అది అలా కాదు. ఇంకా స్థాయిల యొక్క విభజన ఉంది. అయితే, స్థాయిలను నిర్ణయించేది ఏది? ఇక్కడ మూడు అంశాలున్నాయి. మొదటిది ఏమిటంటే ఒకరి దివ్య నేత్రానికి లోపలి నుండి బయటకు వెళుతున్న ఒక క్షేత్రం ఉండాలి, దీన్ని మనం *ఛి* యొక్క సారం అంటాము. దీనివల్ల ఉపయోగం ఏముంది? ఇది ఒక టెలివిజన్ తెరలాంటిది: భాస్వరం లేకుండా, టెలివిజన్ ఆన్ చేసిన తరువాత, అది కేవలం ఒక లైటు బల్బు మాత్రమే. దానికి కాంతి మాత్రమే ఉంటుంది, బొమ్మలు ఉండవు. భాస్వరం కారణంగానే బొమ్మలు ప్రదర్శింపబడతాయి. ఈ ఉదాహరణ సరైనది కాదు, ఎందుకంటే మనం విషయాలను సూటిగా చూస్తాము కాని టెలివిజన్ పరికరం బొమ్మలను ఒక తెరమీద చూపిస్తుంది. అది సుమారుగా దాని భావం. ఈ చిన్న ముక్క *ఛి* యొక్క సారం అత్యంత అమూల్యమైనది, మరియు ఇది *డ* నుండి శుద్ధి చేయబడ్డ చాలా సున్నితమైన పదార్థం. సాధారణంగా, ప్రతి వ్యక్తి *ఛి* యొక్క సారం విభిన్నమైనది. బహుశ పదివేల మంది మనుషుల్లో ఇద్దరు ఒకే స్థాయిలో ఉండొచ్చు.

దివ్య దృష్టి యొక్క స్థాయి మన విశ్వంయొక్క ఫై కి ప్రత్యక్ష సాక్షాత్కారం. ఇది అతీంద్రియమైనది మరియు ఒకరి పిన్ *పింగ్* కు దగ్గర సంబంధాన్ని కలిగి ఉంది. ఒక మనిషియొక్క పిన్ *పింగ్* తక్కువగా ఉంటే, అతని స్థాయి తక్కువగా ఉంటుంది. తక్కువ స్థాయి పిన్ *పింగ్* కారణంగా, ఆ వ్యక్తి ఛి యొక్క సారం చాలా వరకు పోతుంది. ఒక వ్యక్తియొక్క పిన్ *పింగ్* స్థాయి ఉన్నతమైనది ఐతే, సామాన్య మానవ సమాజంలో అతడు చిన్నతనం నుండి పెద్దయ్యేవరకు, ప్రతిష్ట, లాభం, వ్యక్తుల సహ సంబంధాల విభేదాలు, వ్యక్తిగత లాభం మరియు అనేక మానవ మనోభావాలు, కోరికలు గూర్చి తక్కువగా పట్టించుకున్న వాడైతే, పోల్చి చూస్తే అతడి ఛి యొక్క సారం ఇంకా చక్కగా పరిరక్షించబడి ఉంటుంది. అందువల్ల, అతని దివ్య నేత్రం తెరుచుకున్న తరువాత, అతడు విషయాలను ఇంకా స్పష్టంగా చూడగలడు. ఆరు సంవత్సరాల లోపు పిల్లవాడు వాడి దివ్య నేత్రం ఒక్కసారి తెరుచుకుందంటే విషయాలను చాలా స్పష్టంగా చూడగలడు. వాడి దివ్య నేత్రం తెరవడం కూడా తేలిక. నేను ఒక్క మాట పలికితే చాలు, అది తెరుచుకుంటుంది.

సామాన్య మానవ సమాజంయొక్క శక్తివంతమైన ప్రవాహం లేక రంగులు వేసే పెద్ద తొట్టియొక్క కాలుష్యం కారణంగా, ప్రజలు సరైనది అని దేన్నైతే అనుకుంటారో, నిజానికి, తరచుగా అది తప్పు. అందరికి ఒక మంచి జీవితాన్ని సాగించాలని ఉండదా? ఒక మంచి జీవితాన్ని కోరుకోవడం ద్వారా ఇతరుల యొక్క ప్రయోజనాలను అతిక్రమించగలరు, ఒకరి స్వార్థపూరితమైన కోరికలను తీర్చుకోవడం ద్వారా, ఇతరుల లాభాలను మీరు తీసుకోవడం లేక ఇతరులను బెదిరించడం లేదా గాయపరచడం జరగొచ్చు. ఒకరు మామూలు మనుషుల మధ్య స్వప్రయోజనాలు కోసం పోటీపడి, పోరాటం సాగిస్తాడు. ఇది ఈ విశ్వంయొక్క లక్షణాలకు వ్యతిరేకంగా వెళ్లడం కాదా? అందువల్ల, ప్రజలు ఏదైతే సరైనది అనుకుంటారో అది సరైనది కాకపోవచ్చు. పిల్లలకు బోధించేటప్పుడు, పెద్దవాళ్లు తరచుగా ఇలా బోధిస్తారు, "నువ్వు తెలివిగా ఉండటం నేర్చుకోవాలి," ఈ విధంగానే భవిష్యత్తులో వాళ్ళు ఈ సామాన్య మానవ సమాజంలో నిలదొక్కుకోగలరని. మన విశ్వంయొక్క దృష్టి కోణం నుంచి చూస్తే, "తెలివిగా ఉండడం" అనేది అప్పటికే తప్పు, ఎందుకంటే మనం ప్రకృతియొక్క క్రమాన్ని అనుసరించాల్సిన మరియు స్వప్రయోజనాలను గురించి అంతగా పట్టించుకోకుండా ఉండవలసిన అవసరం ఉంది. అంత తెలివిగా ఉన్నాడంటే, అతడు స్వప్రయోజనాలను యత్నించాలనే ఉద్దేశ్యంతోనే ఉంటాడు. "ఎవరైనా నిన్ను బెదిరిస్తే వాడి టీచర్ దగ్గరకు వెళ్లి, వాడి తల్లి తండ్రులు ఎవరో కనుక్కో." "క్రింద పడిన డబ్బు కనిపిస్తే తీసి పెట్టుకో." ఆ పిల్లాడికి ఇలా బోధిస్తారు. చిన్నప్పటి నుండి పెద్దయ్యేవరకు, అతడు మరిన్ని వస్తువులను తీసుకుంటాడు కాబట్టి, అతడు క్రమంగా ఈ

సామాన్య మానవ సమాజంలో మరీ మరీ స్వార్థపరుడైపోతాడు. అతడు ఇతరులను వాడుకొని తనయొక్క *డ* ను కోల్పోతాడు.

ఈ పదార్థం, *డ*, ఒకరు దాన్ని పోగొట్టుకున్న తరువాత అది మాయమైపోదు. ఇది ఇంకొక వ్యక్తికి బదిలీ చేయబడుతుంది. ఇంకా ఈ *చి* యొక్క సారం అదృశ్యం అయిపోవచ్చు. ఒకరు చిన్నతనం నుండి పెద్దయ్యేవరకు కపట బుద్ధి కలవాడై స్వప్రయోజనాల మీద బలమైన కోరిక కలిగియుండి మరియు కేవలం లాభాలే కోరుకునే వాడైతే, ఈ వ్యక్తియొక్క దివ్య నేత్రం తెరుచుకున్న తరువాత సాధారణంగా పని చేయదు లేక విషయాలను స్పష్టంగా చూడలేదు. ఆ సమయం తరువాత అది ఎప్పటికి పనికిరాదని కూడా దీని అర్థం కాదు. ఎందుకు? ఎందుకంటే కృషి సాధన క్రమంలో మనం మనయొక్క అసలైన, నిజమైన ఆత్మలను తిరిగి చేరుకునేందుకు నిర్విరామంగా చేసే సాధనలో మనం ఎప్పటికప్పుడు దాన్ని పరిహారం చేసుకోగలం మరియు దాన్ని తిరిగి పొందగలం. ఇందుచేత, ఒకరు *పిన్ పింగ్* పై ఎప్పుడు శ్రద్ధ వహించాలి. మనం పరిపూర్ణమైన మెరుగుదల మరియు సంపూర్ణమైన అభివృద్ధి మీద ధ్యానం పెడతాం. *పిన్ పింగ్* స్థాయి పెరిగితే మిగతావి అన్ని దాని వెనుకనే వస్తాయి. *పిన్ పింగ్* స్థాయి పెరగలేదు అంటే, ఆ చిన్న తునక *చి* యొక్క సారం కూడా తిరిగి రాదు. ఇదీ ఇక్కడి సూత్రం.

రెండవ అంశం ఏమిటంటే ఒక వ్యక్తి తనకు తాను స్వయంగా *చిగొంగ్* సాధన చేస్తే, అతనియొక్క జన్మసిద్ధ స్వభావం మంచిదైతే అతడి దివ్య నేత్రం అలా కూడా తెరుచుకోవచ్చు. చాలా సార్లు, కొంతమంది వాళ్ళ యొక్క దివ్య నేత్రం తెరుచుకున్న క్షణంలో భయపడిపోతారు. వాళ్ళు ఎందుకు భయపడుతారు? ఇది ఎందుకంటే మనుషులు సామాన్యంగా *చిగొంగ్* ను అర్ధరాత్రి సాధన చేస్తారు కాబట్టి, ఎప్పుడైతే రాత్రి చీకటిగా, నిశ్శబ్దంగా ఉంటుందో. ఆ వ్యక్తి సాధన చేస్తున్నప్పుడు, అతడు తన కళ్ళముందు అతన్ని హఠాత్తుగా భయపెడుతూ, అకస్మాత్తుగా ఒక పెద్ద నేత్రాన్ని చూడవచ్చు. ఈ బెదురు అనేది అసాధారణమైన రీతిలో చాలా ఎక్కువగా ఉంటుంది, దీని తరువాత అతడు *చిగొంగ్* సాధన చేయటానికి సాహసం కూడా చేయడు. ఎంత భయంకరం! ఒక మిటకరిస్తున్న చాలా పెద్దగా ఉన్న నేత్రం మిమ్మల్ని చూస్తూ, మరియు అది చాలా స్పష్టంగా కనబడుతుంది. ఈ కారణంగా, కొంతమంది దీన్ని ఒక రాక్షస నేత్రం, మరి కొంతమంది బుద్ధుని యొక్క నేత్రం, అని రకరకాలుగా అంటారు. నిజానికి, ఇది మీ స్వంత నేత్రం. ఏమైనా గాని, కృషి అనేది ఒకరి స్వంత ప్రయత్నాల మీద ఆధారపడి ఉంటుంది, *గొంగ్* యొక్క రూపాంతరం మాత్రం ఒకరి గురువుచేత చేయబడుతుంది. *గొంగ్* యొక్క రూపాంతరం ప్రక్రియ అనేది ఎంతో క్లిష్ట తరమైనది, మరియు ఇతర పరిమాణాలలో జరుగుతుంది.

ఈ శరీరం కేవలం ఇంకొక ఒక్క పరిమాణంలోనే మార్పు చెందడం కాకుండా, మిగతా అన్ని విభిన్న పరిమాణాల్లో కూడా మార్పు చెందుతుంది. ఇది మీరు స్వయంగా చేసుకోగలరా? మీ వల్ల కాదు. ఇవన్నీ మీ గురువుచేత ఏర్పాటు చేయబడతాయి మరియు గురువుచేత నిర్వహించబడతాయి. ఇందుచేత, ఇలా చెప్పబడుతుంది కృషి అనేది ఒకరి స్వంత ప్రయత్నాల మీద ఆధారపడి ఉంటుంది, కాని గొంగ్ యొక్క రూపాంతరం ఒకరి గురువుచేత చేయబడుతుంది అని. మీకు అటువంటి కోరిక మాత్రమే ఉండాలి మరియు దాని గురించి అలాగే అనుకోవాలి, కాని గురువే వాస్తవానికి ఇటువంటి విషయాలను చేస్తారు.

కొంతమంది తమ దివ్య నేత్రాన్ని వాళ్ళ స్వంత సాధన ద్వారా తెరుచుకుంటారు. మేము మీ యొక్క ఆ నేత్రం గురించి సూచిస్తాము, కాని మీరు స్వయంగా దాన్ని అభివృద్ధి చేసుకునే సామర్థ్యం మీకు లేదు. కొంత మందికి గురువులు ఉంటారు, వాళ్ళ దివ్య నేత్రం తెరుచుకుందని తెలుసుకున్న పిదప, వాళ్ళ కోసం ఒకటి రూపాంతరం చేస్తారు. దాన్ని ఒక నిజ నేత్రము అని పిలవబడుతుంది. సహజంగానే, కొంతమంది మనుషులకి ఒక గురువు ఉండడు, కాని అక్కడ ఒక గురువు ఎవరో ఆ పక్కగా వెళ్తూ ఉండవచ్చు. బుద్ధ పాఠశాల ఇలా వ్యాఖ్యానిస్తుంది: "బుద్ధులు సర్వాంతర్యాములు." వాళ్ళు ఎంత అసంఖ్యాకం అంటే వాళ్ళు అంతటా ఉంటారు. కొంతమంది ఇలా కూడా అంటారు: "ఒకరి యొక్క తలపై మూడు అడుగుల ఎత్తులో అక్కడ ఆధ్యాత్మిక జీవులు ఉన్నారు" అని, దీనికి అర్థం వాళ్ళు లెక్కలేనంత మంది ఉన్నారని. అటుగా పోతున్న గురువు మీరు దివ్య నేత్రాన్ని తెరుచుకొని సాధన చాలా బాగా చేశారని మరియు మీకు ఒక నేత్రం అవసరమని చూస్తే, అతడు గాని లేక ఆమె గాని మీ కోసం ఒక దాన్ని రూపాంతరం చేస్తారు, ఇది కూడా మీ యొక్క స్వంత కృషియొక్క ఒక ప్రతిఫలంగానే లెక్కించవచ్చు. ప్రజలకు ముక్తి ప్రసాదించడంలో, ఎటువంటి నిబంధన లేక ఖర్చు కోసం, ప్రతిఫలం కోసం లేక, ప్రతిష్ఠ కోసం ఆలోచన అనేది ఉండదు. వాళ్ళు ఈ విధంగా మామూలు మనుషుల యొక్క కథానాయకుల కంటే ఎంతో ఎక్కువ ఉన్నతమైన వాళ్ళు. వీళ్ళు దీన్ని పూర్తిగా వాళ్ళ యొక్క ఉదార దయా గుణం వల్ల చేస్తారు.

ఒకరి యొక్క దివ్య నేత్రం అనేది తెరచుకున్న తరువాత, ఒక పరిస్థితి ఏర్పడుతుంది: ఒకరి యొక్క కళ్ళు తీవ్రంగా కాంతిచేత మిరుమిట్లకు గురి అవుతాయి మరియు చికాకు అనిపిస్తాయి. ఇది నిజానికి మీ కళ్ళను చికాకు పెట్టడం లేదు. దానికి బదులుగా, అది మీ యొక్క మూడో నేత్రం (సుషుమ్న నాడి) చికాకు పాలు అవుతుంది, మీరు మీ కళ్ళు చికాకుకు గురి అయినట్టు అనుకున్నా గాని. అది ఎందుచేతనంటే మీరు ఇంకా ఈ నేత్రాన్ని పొందలేదు కాబట్టి. ఈ నేత్రం మీకు పొందుపరచబడిన తరువాత, మీ యొక్క భౌతిక నేత్రాలు ఇకపై చికాకుకు లోను కావు. చాలా మంది మన సాధకులు ఈ కంటిని అనుభూతిని పొందడం గాని లేక చూడడం గాని

చేయగలుగుతారు. ఎందుకంటే ఇది విశ్వంతో సమానమైన స్వభావాన్ని పొందుపరుచుకుంటుంది కాబట్టి, ఇది చాలా అమాయకమైనది మరియు ఆసక్తి కూడా గలది. ఇది మీ దివ్య నేత్రం తెరుచుకుందో లేదో మరియు అది విషయాలను చూడగలుగుతుందో లేదో అని పరీక్షించడానికి లోపలికి చూస్తుంది. అది మీ లోకి కూడా చూస్తుంది. ఈ సమయంలో మీ యొక్క దివ్య నేత్రం తెరుచుకుని ఉంటుంది. అది మిమ్మల్ని చూస్తున్నప్పుడు, మీరు దాన్ని అకస్మాత్తుగా చూసి భయపడ్డారు. వాస్తవానికి, ఇది మీ స్వంత నేత్రం. ఇప్పటి నుండి, మీరు విషయాలు చూసినప్పుడు, మీరు ఈ నేత్రం ద్వారానే విషయాలను చూస్తారు. మీ యొక్క దివ్య నేత్రం తెరుచుకున్నా గాని, మీరు పూర్తిగా విషయాలను ఈ నేత్రం లేకుండా చూడలేక పోతారు.

మూడో అంశం అనేది ఒకరు స్థాయిలలో అవరోధాలను అధిగమించిన తరువాత విభిన్న పరిమాణాల్లో సాక్షాత్కరించే వ్యత్యాసాలు. ఇదే ఒక విషయం ఏదైతే ఒకరి స్థాయిని నిజంగా నిర్ధారిస్తుందో. విషయాలను చూడడం కోసం ప్రధాన మార్గానికి అదనంగా, మనుషులకి ఇంకా అనేకమైన ఉప-మార్గాలు కూడా ఉన్నాయి. బుద్ధ పాఠశాల ప్రతి స్వేద రంధ్రం ఒక నేత్రం అని నమ్ముతుంది, ధావో పాఠశాల శరీరంలోని ప్రతి రంధ్రమూ ఒక నేత్రం అని అంటుంది. అంటే, అన్ని ఆక్యుపంక్చర్ బిందువులు కళ్లే అని అర్థం. అవశ్యంగా, వారందరూ ప్రస్తావించేది ఇంకను శరీరం లోపల ఫా యొక్క రూపాంతరాల యొక్క ఒక స్వరూపం మాత్రమే, ఒకరు తమ శరీరంలో ఏ భాగంలో నుండైన విషయాలను చూడగలరు.

మేము సూచించే స్థాయి అనేది దాన్నుండి విభిన్నమైనది. ఆ ముఖ్యమైన మార్గానికి అదనంగా, ఇంకా చాలా చోట్ల చాలా ఉప-మార్గాలు కూడా ఉన్నాయి, అంటే, రెండు కనుబొమ్మల పైన, కను పాపలు పైన మరియు క్రింద, మరియు షన్ *గన్* [1] బిందువు వద్ద. అవి స్థాయిలలో అవరోధాలు దాటే విషయాన్ని నిర్ధారిస్తాయి. అవశ్యంగా, ఒక సగటు సాధకుడికి, అతడు అనేకమైన ఈ చోట్ల నుండి విషయాలను చూడగలిగితే, అతడు అప్పటికే ఒక చాలా ఉన్నతమైన స్థాయికి చేరుకున్నట్టు లెక్క. కొంతమంది తమ భౌతిక నేత్రాలతో కూడా విషయాలను చూడగలరు. వాళ్ళు, కూడా, ఈ నేత్రాలను కృషి చేయడంలో సఫలత సాధించారు వీటికి విభిన్నమైన స్వరూపాల యొక్క అతీంద్రియ సామర్థ్యాలు కూడా అమర్చబడి ఉంటాయి. ఈ నేత్రాన్ని సరిగా ఉపయోగించకపోతే,

[1] షన్ గన్ బిందువు *shangen* (shahn-ghun) point—ఒకరి కనుబొమ్మలు మధ్యనున్న ఒక ఆక్యుపంక్చర్ బిందువు.

అయినప్పటికీ, ఒకరు ఎల్లప్పుడూ ఒక వస్తువునే చూస్తారు ఇంకొక వస్తువుని చూడకుండా. అదైనా, అది పనికి రాదు. ఆ విధంగా, కొంతమంది తరచుగా ఒక కంటితో ఒక వైపు మరియు ఇంకొక కంటితో ఇంకొక వైపు చూడగలరు. అయినా ఇక్కడ ఈ కంటి(ఆ కుడి కన్ను)క్రింద ఉప-మార్గం అనేది లేదు, ఎందుకంటే ఇది నేరుగా ఫొ కి సంబంధించింది కాబట్టి. మనుషులు తప్పుడు పనులు చేయడానికి ఆ కుడి కన్ను ఉపయోగిస్తారు; కావున ఆ కుడి కంటి క్రింద ఉప-మార్గం అనేది లేదు. ఇవి ఒకరి యొక్క ముల్లోకాల్లోని-ఫొ కృషిలో అనేకమైన ప్రధానమైన ఉప-మార్గాలు ఏవైతే అభివృద్ధి చేయబడతాయో వాటిని సూచిస్తాయి.

ఒక అత్యంత ఉన్నత స్థాయి మరియు ముల్లోకాతీత-ఫొ కృషిని చేరుకున్న తరువాత, ఒక మిశ్రమ నేత్రాన్ని పోలిన నేత్రం ఏర్పడుతుంది. ముఖ్యంగా, ముఖం యొక్క పై భాగాన అందులో అనేకమైన చిన్న కళ్ళను కలిగి ఉన్నటువంటి ఒక పెద్ద నేత్రం ప్రత్యక్షం అవుతుంది. అత్యంత ఉన్నత స్థాయిలలో గొప్ప జ్ఞానోదయం పొందిన వాళ్ళు కొంతమంది, ఎన్ని కళ్ళను కృషి చేశారు అంటే అవి వాళ్ళ ముఖం అంతటా నిండి ఉంటాయి. అన్ని కళ్ళు ఈ పెద్ద నేత్రం ద్వారా చూస్తాయి, మరియు వాళ్ళు ఏం కావాలనుకుంటే అది చూడగలరు. ఒక్క చూపుతో, వాళ్ళు అన్ని స్థాయిలను చూడగలరు. ఈ రోజుల్లో, జంతు శాస్త్రజ్ఞులు మరియు క్రిమి కీటక శాస్త్రజ్ఞులు ఈగల మీద పరిశోధనలు చేస్తారు. ఈగయొక్క నేత్రం చాలా పెద్దది; సూక్ష్మదర్శిని ద్వారా, దాని లోపల లెక్క లేనన్ని చిన్నచిన్న కళ్ళు ఉన్నాయని తెలుసుకోడం జరిగింది, దీన్నే మిశ్రమ నేత్రం అంటారు. సాధకులు ఎంతో ఉన్నత స్థాయి చేరుకున్న తరువాత, ఇటువంటి సందర్భం ఏర్పడవచ్చు. ఒకరు తథాగత స్థాయిని దాటి అనేకమైన రెట్లు పై స్థాయిలో ఉంటేనే ఇది సాధ్యం. కాని ఒక సామాన్య మానవుడు దీన్ని చూడలేడు. సగటు స్థాయిలో మనుషులు కూడా దీని యొక్క ఉనికిని చూడలేరు, మరియు ఎందుకంటే ఇది మరొక పరిమాణంలో ఉంటుంది కాబట్టి వాళ్ళు అతడు లేక ఆమెను ఒక సామాన్యమైన మనిషిగానే చూడగలరు. ఇది స్థాయిలలో అవరోధాలు అధిగమించడం గురించి వివరిస్తుంది. దాని ద్వారా చెప్పేదేమిటంటే, ఇది ఒకరు విభిన్న పరిమాణాలను చేరుకోగలరా అనే విషయానికి సంబంధించింది అని.

నేను ప్రధానంగా దివ్య నేత్రం యొక్క నిర్మాణాన్ని అందరికి నివేదించాను. మేము మీ దివ్య నేత్రాన్ని ఒక బాహ్యమైన శక్తితో తెరుస్తాం, అందుకే పోల్చిచూస్తే ఇది వేగవంతమైనది మరియు తేలికైన దీను. నేను దివ్య నేత్రాన్ని గూర్చి మాట్లాడుతున్నప్పుడు, మీలో ప్రతివాళ్లు మీ యొక్క నుదురు బిగుతుగా, కండరాలు దగ్గరగా అయ్యి ముడుచుకున్నట్టు లోపలికి తొలుస్తున్నట్టు

అనిపిస్తుంది. అలాగే ఉంది, అవును కదు? అది అలాగే ఉంది. మీరు ఇక్కడ "ఫాలున్ దాఫా" అధ్యయనం చేయడంలో నిజంగా మనసు పెట్టి ఉంటే, అందరూ దీన్ని అనుభూతి పొందుతారు; లోపలికి తొలుస్తున్నప్పుడు బయట నుండి శక్తి చాలా బలంగా వస్తుంది. నేను దివ్య నేత్రాన్ని తెరవడానికి ఒక ప్రత్యేకమైన శక్తిని విడుదల చేసాను. అదే సమయంలో, నేను మీ యొక్క దివ్య నేత్రాన్ని మరమ్మత్తు చేయటానికి, ఫాలున్ ని కూడా పంపించాను. నేను దివ్య దృష్టి గూర్చి మాట్లాడుతున్న సమయంలో, నేను మీ అందరి దివ్య నేత్రాన్ని తెరుస్తున్నాను, వాళ్ళు ఫాలున్ దాఫా లో కృషి సాధన చేయడం చేశారు అంటేనే. అలాగని అందరూ అవశ్యంగా విషయాలను స్పష్టంగా చూడలేరు, లేక అవశ్యంగా దీని ద్వారా అందరూ విషయాలను చూడను లేరు. అది నేరుగా మీరు, మీ మీదే ఆధారపడి ఉంది. దీని గురించి ఎక్కువగా ఆలోచించకండి, ఎందుకంటే అది పర్వాలేదు, దీని ద్వారా మీరు విషయాలను చూడలేకపోతే. దాన్ని కృషి చేయడానికి సమయం తీసుకోండి. మీరు నిరంతరము మీ స్థాయిని అభివృద్ధి చేసుకుంటూ ఉంటే, మీరు క్రమంగా విషయాలను చూడగలుగుతారు, మరియు మీ యొక్క మబ్బు కమ్మిన దృష్టికి క్రమంగా స్పష్టత పెరుగుతూ ఉంటుంది. మీరు కృషి సాధన చేసినంత కాలం మరియు మానసికంగా నిర్ణయించుకున్నంత కాలం, మీరు పోగొట్టుకున్నవి అన్ని తిరిగి పొందుతారు.

మీ అంతట మీరు దివ్య నేత్రాన్ని తెరుచుకోవడం అనేది సాపేక్షికంగా కష్టసాధ్యం. దివ్య నేత్రాన్ని ఒకరు స్వయంగా తెరుచుకునే వివిధ స్వరూపాలను గురించి చెప్తాను. ఉదాహరణకి, మీరు కూర్చొని ధ్యానం చేస్తున్నప్పుడు మీ యొక్క నుదురు భాగాన్ని మరియు దివ్య నేత్రాన్ని చూస్తున్నప్పుడు, మీలో కొంతమంది మీ యొక్క నుదురు లోపల చీకటిగా ఉందని, మరియు అక్కడ ఏమీ లేదని గ్రహిస్తారు. సమయం గడిచే కొలది, ఒకరి నుదురు లోపల క్రమంగా తెల్లగా మారుతుందని తెలుసుకుంటారు. కొంతకాలం కృషి సాధన తరువాత, మీ యొక్క నుదురు లోపల క్రమంగా వెలుగుతో నిండి ఉందని ఆ తరువాత ఇది ఎర్రగా మారిందని కనుగొంటారు. ఈ సమయంలో, ఇది టీవీలోగాని సినిమాలోగాని చూసినట్టు పువ్వుల మాదిరిగా విచ్చుకుంటుంది ఎక్కడైతే పువ్వులు ఒక్క క్షణంలో ఎలా విచ్చుకుంటాయో అలా. అటువంటి దృశ్యాలు ప్రత్యక్షమౌతాయి. ఎరుపు రంగు పేలవంగా మొదలై, ఆ తరువాత అకస్మాత్తుగా మధ్యలో కొట్టొచ్చినట్లు వచ్చి స్థిరంగా పరిభ్రమణం చేస్తుంది. దీన్ని మీరు స్వయంగా చివరి వరకు పూర్తిగా తిప్పాలనుకుంటే, ఎనిమిది, పది సంవత్సరాలు కూడా సరిపోవు, ఎందుకంటే దివ్య నేత్రం

పూర్తిగా నిరోధించబడి ఉంది కాబట్టి.

కొంతమంది మనుషుల దివ్య నేత్రాలు నిరోధించబడి ఉండవు, మరియు వాటికి మార్గ ద్వారం ఒకటి అమర్చబడి ఉంటుంది. కాని అక్కడ ఎటువంటి శక్తి ఉండదు, ఎందుకంటే వాళ్ళు *ఛిగొంగ్* సాధనను చేయరు కాబట్టి. అందువల్ల, వాళ్ళు *ఛిగొంగ్* సాధన చేసినప్పుడు, ఒక నల్లని పదార్థంచేత తయారైన ఒక గోళం కళ్ళముందు అకస్మాత్తుగా ప్రత్యక్షమౌతుంది. వాళ్ళు కొంతకాలం సాధన చేసిన తరువాత, అది క్రమంగా తెల్లగా మారుతుంది, మరియు తరువాత కాంతివంతంగా మారుతుంది. చివరికి, ఇది ఇంకా ఇంకా కాంతివంతంగా వెలుగుతుంది, మరియు కళ్ళు కొంత మేరకు మిరుమిట్లకు గురౌతాయి. అందువల్ల, కొంతమంది, "నేను సూర్యుడిని చూసాను" లేక "నేను చంద్రుణ్ణి చూసాను" అని అంటారు. నిజానికి, వాళ్ళు సూర్యుడిని చూడలేదు, చంద్రుడిని చూడలేదు. మరి వాళ్ళు దేన్ని చూసారు? అది వాళ్ళ యొక్క మార్గ ద్వారం. కొంతమంది వాళ్ళ స్థాయిలలో త్వరితంగా అవరోధాలు అధిగమిస్తారు. ఆ నేత్రం అమర్చబడిన తరువాత, వాళ్ళు విషయాలను వెంటనే చూడగలుగుతారు. ఇతరులకు, ఇది చాలా కష్టం. వాళ్ళు ఛిగొంగ్ సాధన చేసినప్పుడు, వాళ్ళు ఈ మార్గ ద్వారం గుండా బయటకు పరుగు పెడుతున్నట్టు అనుభూతిని పొందుతారు, ఇది ఒక సోరంగంలాగానో లేక నూతిలాగానో ఉంటుంది. వాళ్ళు నిద్రలో కూడా బయటకు పరుగు పెడుతున్నట్టు అనుభూతిని పొందుతారు. కొంతమంది గుర్రపు సవారి చేస్తున్నట్టు అనుభూతి పొందుతారు; కొంతమంది ఎగురుతున్నట్టు, కొంతమంది పరుగు పెడుతున్నట్టు, మరి కొంతమంది కార్లో ముందుకు దూసుకుని పోతున్నట్టూగా అనుభూతి పొందుతారు. ఎందుకంటే ఒకరికి స్వయంగా దివ్య నేత్రాన్ని తెరవడం అనేది చాలా కష్టం, వాళ్ళు ఎప్పుడూ అనుకుంటారు పరుగున చివరి వరకు చేరుకోలేమని. ధావొ పాఠశాల మానవ శరీరాన్ని ఒక చిన్న విశ్వంలా పరిగణిస్తుంది. ఇది ఒక చిన్న విశ్వం అయితే, దాన్ని గురించి ఆలోచించండి, మీ యొక్క నుదురు నుండి సుషుమ్న నాడికి అది 108 వేల *లీ* [2] కంటే ఎక్కువ దూరం. అందువల్లనే, ఒకరికి ఎల్లప్పుడూ బయటకు పరుగు పెడుతున్నట్టు మరియు చివరికి చేరుకోలేనట్టుగా అనిపిస్తుంది.

ధావొ పాఠశాల మానవ శరీరాన్ని ఒక చిన్న విశ్వంగా పరిగణించడం అనేది ఎంతో సమంజసం. దీని అర్థం దాని యొక్క మిశ్రమం మరియు నిర్మాణ క్రమమూ విశ్వానికి పోలి ఉంటుందని కాదు, లేక ఇది మన భౌతిక పరిమాణంలో ఉనికిని కలిగి ఉన్న శరీర స్వరూపాన్ని

[2] లీ *li* (lee)—దూరానికి చైనా దేశపు ప్రామాణికం (=0.5 కి. మీ). చైనా దేశంలో, చాలా ఎక్కువ దూరాన్ని వర్ణించడానికి సాధారణంగా "108 వేల లీ" అని సంబోధించడం జరుగుతుంది.

కూడా ఉద్దేశించింది కాదు. మనం అడుగుతాము "ఆధునిక శాస్త్ర విజ్ఞానం యొక్క అవగాహన ప్రకారం, ఏది, ఇంకా సూక్ష్మ స్థాయిలో, కణాల చేత నిర్మించబడిన భౌతిక దేహం యొక్క స్థితి?" విభిన్న రకాల అణు సంబంధిత మిశ్రమాలున్నాయి. అణువులకంటే చిన్నవి పరమాణువులు, ప్రోటానులు, కేంద్రకాలు (న్యుక్లియై), ఎలక్ట్రానులు మరియు క్వార్క్‌లు. ఇప్పటివరకు శోధించబడిన అతి సూక్ష్మమైన పదార్థం అనేవి న్యుట్రినోలు. మరి, అతి సూక్ష్మమైన పదార్థం అనేది ఏమిటి? దీన్ని అధ్యయనం చేయడం వాస్తవంగానే అత్యంత కష్టం. తనయొక్క యుక్త వయసులో, శాక్యముని ఇలా వ్యాఖ్యానించారు: "ఇది ఎంత అపారమైనది అంటే దీనికి బాహ్యం అనేది లేదు, ఇది ఎంత చిన్నదంటే దీనికి అంతరం అనేది లేదు." దీనికి అర్థం ఏమిటి? తథాగత స్థాయిలో, ఈ విశ్వం అనేది ఎంత అపారమైనది అంటే, దీని యొక్క పరిధులు అనేవి అగోచరం, అయినా ఎంత చిన్నదంటే దీని యొక్క అతి సూక్ష్మ కణాలయొక్క పదార్థం కూడా అగోచరం. పర్యవసానంగా, ఆయన వ్యాఖ్యానించారు: "ఇది ఎంత అపారమైనది అంటే దీనికి బాహ్యం అనేది లేదు మరియు ఇది ఎంత చిన్నదంటే దీనికి అంతరం అనేది లేదు" అని.

శాక్యముని మూడువేల లోకాలయొక్క సిద్ధాంతాన్ని గూర్చి కూడా మాట్లాడారు. మనయొక్క విశ్వంలో మరియు పాలపుంతలో, మన మానవ జాతివలే భౌతిక శరీరాలను కలిగి ఉన్న జీవులతో మూడువేల గ్రహాలు ఉన్నాయని, ఆయన చెప్పారు. ఆయన ఒక ఇసుక రేణువులో అటువంటి మూడువేల లోకాలు ఉన్నాయని కూడా చెప్పారు. ఆ విధంగా ఒక ఇసుక రేణువు అచ్చం ఈ విశ్వంలాంటిదే, మన లాగే జ్ఞానాన్ని కలిగిన మనుష్యులతో నిండి, గ్రహాలు, పర్వతాలు, మరియు నదులు కలిగి ఉంది. ఇది అసలు వినడానికే ఊహాతీతమైనదిగా అనిపిస్తుంది! ఇలా అయితే, అందరూ, దాని గురించి ఆలోచించండి: ఈ మూడువేల లోకాల్లో ఇసుక ఉందా? మరియు ఆ ఒకొక్క ఇసుక రేణువుల్లో ఏ ఒక్క దాంట్లోనన్నా ఇంకో మూడువేల లోకాలు ఉన్నాయా? అప్పుడు, ఆ మూడువేల లోకాల్లో ఇసుక ఉందా? అప్పుడు, ఆ ఇసుక రేణువుల్లో ఏదో ఒక దానిలో ఇంకా మూడువేల లోకాలున్నాయా? అనుగుణంగా, తథాగత స్థాయిలో, ఒకరు దాని యొక్క ముగింపు చూడలేరు.

మానవ అణుసంబంధిత కణాల విషయంలో కూడా ఇదే నిజం. ఈ విశ్వం ఎంత పెద్దది అని మనుషులు అడుగుతారు. ఈ విశ్వానికి కూడా దాని యొక్క సరిహద్దు ఉందని నేను చెప్పగలను. తథాగత స్థాయిలో కూడా, ఎలాగైతేనేం, ఒకరు దీన్ని అవధుల్లేని దానిగా మరియు

అనంతమైన విస్తీర్ణమైనదిగా పరిగణిస్తారు. అయినా మానవ శరీరంయొక్క లోపల ఈ విశ్వం అంత పెద్దది, అణువుల నుండి సూక్ష్మమైన స్థాయిలోని సూక్ష్మమైన కణాల వరకు. ఇది వినడానికి చాలా ఊహకు అతీతమైనదిగా ఉండవచ్చు. ఒక మానవుడు గాని లేక ఒక ప్రాణి గాని సృష్టించబడినప్పుడు, అతడియొక్క ప్రత్యేకమైన జీవ మూలకాలు మరియు అవశ్యమైన గుణం అన్ని అత్యంత సూక్ష్మ స్థాయిలో అప్పటికే కూర్చబడి ఉంటాయి. అందువల్ల, ఈ అంశాన్ని అధ్యయనం చేయడంలో, మన ఆధునిక విజ్ఞాన శాస్త్రం చాలా వెనకబడి ఉంది. యావత్ విశ్వం అంతటా గ్రహాల మీద ఉన్నటువంటి ఇంకా ఉన్నతమైన జ్ఞానం గల ఆ జీవులతో పోలిస్తే, మన మానవ జాతియొక్క శాస్త్ర విజ్ఞాన స్థాయి ఎంతో అధమం. ఇతర గ్రహాలనుండి ఎగిరే పళ్ళాలు(ఫ్లయింగ్ సాసర్) సూటిగా ఇతర పరిమాణాలలో ప్రయాణం చేయగలుగుతూ ఉండగా, మనం ఒకే ప్రదేశంలో ఒకే సారి ఉన్న ఇతర పరిమాణాలు ఏవైతే ఉన్నాయో వాటిని కూడా చేరుకోలేకపోతున్నాం. ఆ కాల-ప్రమాణం యొక్క భావన అనేదే పూర్తిగా విభిన్నం. అందువల్ల, అవి ఇష్టానికి రావచ్చు మరియు ఇష్టానికి పోవచ్చు మరియు ప్రయాణించే గమనం ఎంత వేగమంటే మానవ మనసు దాన్ని అంగీకరించలేనంత.

దివ్య నేత్రాన్ని గూర్చి మాట్లాడుతున్నప్పుడు నేను ఒక అవధుల్లేని మరియు అంతులేని మార్గంలో బయటకు పరుగెడుతున్నట్టు మీరు పొందే అనుభూతి విషయాన్ని ప్రస్తావించాను. కొంతమంది ఇంకొక పరిస్థితిని చూడవచ్చు, ఎక్కడైతే వాళ్ళు ఒక మార్గంద్వారా పరుగులు పెడుతున్నట్టు కాకుండా ఒక అవధుల్లేని అంతులేని రహదారి మీద దూసుకుని పోతున్నట్టు అనిపిస్తుంది. బయటకు దూసుకుపోతుండగా, ఇరు పక్కలా పర్వతాలు, నదులు, మరియు నగరాలు ఉంటాయి. అది వినడానికి ఇంకా ఊహకు అతీతమైనదిగా అనిపించవచ్చు. నాకొక చిగొంగ్ గురువు ఇటువంటి వ్యాఖ్యానం చేయడం గుర్తు: "మన శరీరంలో ప్రతి స్వేద రంధ్రంలోనూ ఒక నగరం ఉంది, దాంట్లో రైలు బండ్లతో పాటు కార్లు కూడా తిరుగుతాయి." ఇది విన్న తరువాత, ఇతరులు ఆశ్చర్యపోతారు మరియు అది ఊహాతీతమైనదిగా అనిపిస్తుంది. మీకు తెలుసు పదార్థంయొక్క సూక్ష్మ రేణువులు, అణువులు, పరమాణువులు మరియు ప్రోటాన్లనూ కలిగి ఉంటాయని. ఇంకా లోతుకు పరిశోధించినప్పుడు, మీరు ప్రతి స్థాయియొక్క ఒక బిందువును కాకుండా ఆ తలాన్ని చూడగలిగితే, మరియు ఆ అణువుల యొక్క తలాన్ని, ప్రొటానులయొక్క తలాన్ని, మరియు కేంద్రకముల యొక్క తలాన్ని చూడగలిగితే, మీరు విభిన్న పరిమాణాలలో ఉన్న ఉనికి యొక్క స్వరూపాలను చూడగలరు. పదార్థం అంతా, మానవ శరీరాన్ని కూడా కలుపుకొని, అన్ని ఏక కాలంలోనే ఉనికిని

కలిగి ఉంటాయి జగత్ సంబంధిత శూన్యం యొక్క పరిమాణపు స్థాయిలకి సంబందించినంతవరకు. మన ఆధునిక భౌతిక శాస్త్రం పదార్థంయొక్క సూక్ష్మ రేణువులను అధ్యయనం చేసినప్పుడు, అది కేవలం ఒక సూక్ష్మ రేణువుని విడదీయడం ద్వారా మరియు విచ్ఛేదనం చేసి అధ్యయనం చేస్తారు. దీని యొక్క మూల అంశాలను అణు సంబంధిత విచ్ఛేదన తరువాత అధ్యయనం చేస్తుంది. ఏ స్థాయిలోనైతే అన్ని పరమాణు సంబంధిత లేక అణు సంబంధిత మూలకాలను మనం వాటి పరిపూర్ణతను సాక్షాత్కరించగలిగేలా విస్తృతం చేసి మరియు చూడగలిగేలా చేసేటువంటి పరికరం అనేది ఒకటి ఉంటే, లేక ఈ దృశ్యాన్ని వీక్షించగలిగితే, మీరు ఈ పరిమాణాన్ని దాటగలరు మరియు ఇతర పరిమాణాలలో ఉన్న నిజమైన దృశ్యాలను చూడగలరు. మానవ శరీరం బాహ్య పరిమాణాలతో సంబంధాన్ని కలిగి ఉంటుంది, మరియు అవి అన్ని అటువంటి ఉనికియొక్క స్వరూపాలను కలిగి ఉన్నాయి.

ఒక వ్యక్తి స్వయంగా ఒకరి యొక్క దివ్య నేత్రాన్ని తెరుచుకుంటున్నప్పుడు ఇంకా కొన్ని ఇతర విభిన్నమైన పరిస్థితులు కూడా ఉన్నాయి. మనం ప్రధానంగా కొన్ని చాలా సామాన్యమైన ఉత్పాతాలను గూర్చి మాట్లాడుకున్నాం. కొంతమంది తమ దివ్య నేత్రం తిరుగుతుందని కనుగొంటారు. ధావో పాఠశాలలో సాధన చేసే వాళ్ళు తరచుగా తమయొక్క దివ్య నేత్రం లోపల ఏదో పరిభ్రమిస్తున్నట్లు చూస్తారు. టైజీ(taiji) పళ్ళెం అనేది పగిలి టపీమని తెరుచుకున్న తరువాత, ఒకరు ప్రతిమలను చూస్తారు; అయినప్పటికీ, మీ తలలో ఒక టైజీ ఉందని కాదు. మొట్ట మొదట్లో మీ గురువే ఒక విషయాల సమూహాన్ని స్థాపించాడు, వీటిల్లో టైజీ ఒకటి. ఆయన మీ దివ్య నేత్రాన్ని మూసివేసాడు. మీ దివ్య నేత్రం తెరుచుకునే సమయానికి, ఇది పగిలి, తెరుచుకుంటుంది. గురువు కావాలనే దీన్ని ఇలా అమర్చడం చేస్తాడు, ఇది మీ తలలో ముందు నుండే ఉన్నది కాదు.

ఇంకను, కొంతమంది దివ్య నేత్రాన్ని తెరవడానికి ప్రయత్నాలు చేస్తారు. దీని గురించి ఎంత ఎక్కువ సాధన చేస్తే, అది తెరుచుకోవడం అనేది ఇంకా అంత అసంభవం అవుతుంది. దీనికి కారణం ఏమిటి? అది వాళ్ళకే తెలియదు. ఇది ప్రధానంగా ఎందుకంటే దివ్య దృష్టి అనేదాన్ని యత్నించకూడదు; ఒకరు ఎంత ఎక్కువ కోరుకుంటే, అంత తక్కువగా పొందగలరు. ఒక వ్యక్తి దీన్ని మరీ ఎక్కువగా కావాలనుకున్నప్పుడు, ఇది తెరుచుకోక పోవడమే కాదు, అటు తెలుపు ఇటు నలుపు కాకుండా ఉన్నది ఏదో దివ్య నేత్రం నుండి కారుతుంది. ఇది అతడి దివ్య నేత్రాన్ని కప్పి వేస్తుంది. కాలం గడిచే కొద్ది, ఇదొక చాలా పెద్ద క్షేత్రంగా తయారు అవుతుంది. అది ఎంత ఎక్కువగా ముందుకు పారుతుందో, అంత మేరకు అది పేరుకుపోతుంది. దివ్య నేత్రం తెరుచుకోవడం ఎంత

అసంభవం అవుతుందో, అతడు అంత ఎక్కువగా దీన్ని యత్నిస్తాడు, మరియు అంత ఎక్కువగా ఈ పదార్థం బయటకు వస్తుంది. దీని ఫలితంగా, అది అతని శరీరాన్ని మొత్తం కప్పి వేస్తుంది, ఎంత మేరకు అంటే అది చాలా చిక్కగా చాలా పెద్ద ఒక క్షేత్రంగా తయారవుతుంది. ఇతడి దివ్య నేత్రం నిజంగానే తెరుచుకున్నా గాని, అతడు ఇంకా దేన్ని చూడలేడు, ఎందుచేతనంటే అది అతనియొక్క బంధం చేతనే మూసి వేయబడింది కాబట్టి. అతడు భవిష్యత్తులో దాని గురించి ఎప్పుడైతే ఆలోచించడం మానివేస్తాడో మరియు ఆ బంధాన్ని ఎప్పుడైతే పూర్తిగా విడిచిపెడతాడో, అప్పుడు గాని ఇది క్రమంగా అదృశ్యం కాదు. కాని, దీన్ని తొలిగించడానికి చాలా కఠినమైన మరియు దీర్ఘకాలిక కృషి సాధన పడుతుంది. ఇది చాలా అనవసరం. కొంత మందికి ఇది తెలియదు. గురువు దీని వెంట పడవద్దని మరియు దీన్ని యత్నించ వద్దని చెప్పినాగాని, వాళ్ళు దాన్ని నమ్మరు. దీన్ని యత్నిస్తూనే ఉంటారు, మరియు చివరికి, ఫలితాలు మాత్రం పూర్తిగా వ్యతిరేకంగా కలుగుతాయి.

దూరదృష్టి యొక్క అతీంద్రియ సామర్థ్యము

దివ్య నేత్రానికి ప్రత్యేకంగా సంబంధించిన ఒక అతీంద్రియ సామర్థ్యాన్ని దూర దృష్టి అంటారు. కొంతమంది అంటారు. "ఇక్కడ కూర్చొని నేను బీజింగ్ లో అమెరికాలో వాటితో పాటు భూమికి అవతలి వైపున దృశ్యాలను కూడా చూడగలను" అని. కొంతమంది దీన్ని అర్థం చేసుకోలేరు, లేక దీన్ని విజ్ఞాన శాస్త్రంద్వారా వివరించనూ లేము. ఇదెలా సాధ్యం? కొంతమంది దీన్ని ఈ విధంగానో లేక ఆ విధంగానో వివరిస్తారు, కాని అర్థవంతంగా మాత్రం వివరించలేరు. వాళ్ళు మనుషులు ఇంత సామర్థ్య వంతులుగా ఎలా కాగలిగారా అని ఆశ్చర్యపోతుంటారు. ఇది ఇలా కాదు. ముల్లోకాలలోని-ఫా కృషి చేసే సాధకుడికి ఈ సామర్థ్యం ఉండదు. అతను చూసేది, దూర దృష్టి మరియు ఇతర అతీంద్రియ సామర్థ్యాలను కలుపుకొని, అన్ని ఒక నిర్దిష్ట పరిమాణంలోనే పని చేస్తాయి. మహా అయితే, మన మానవ జాతి నివసించే ఈ భౌతిక పరిమాణాన్ని దాటి ఉండవు. ఇవి సాధారణంగా ఆ వ్యక్తియొక్క స్వంత పరిమాణ క్షేత్రాన్ని కూడా దాటి ఉండవు.

ఒక నిర్దిష్టమైన పరిమాణంలో, మానవ శరీరానికి ఒక క్షేత్రం ఉంటుంది ఏదైతే *డ* యొక్క

క్షేత్రానికి భిన్నమైనదో. ఇవి ఒకే పరిమాణంలో ఉండవు, కాని ఒకే ప్రమాణాన్ని కలిగి ఉంటాయి. ఈ క్షేత్రం విశ్వానికి అనుగుణంగా ఉంటుంది. విశ్వంలో అక్కడ బయట ఉనికిని కలిగి ఉన్న ఏదైనా గాని అది ఇక్కడ సమతుల్యంగా ప్రతిబింబించబడుతుంది. ప్రతిది ప్రతిబింబించబడగలదు. ఇది ఒక రకమైన ప్రతిమ, కాని ఇది నిజమైనది కాదు. ఉదాహరణకి, ఈ భూమి మీద అమెరికా, మరియు వాషింగ్టన్ డి.సి. అనేవి ఉన్నాయి. ఒక వ్యక్తియొక్క క్షేత్ర పరిధిలో అమెరికా మరియు వాషింగ్టన్ డి.సి. అనేవి ప్రతిబింబించబడతాయి, కాని అవి ప్రతిబింబించబడిన ప్రతిమలు. ప్రతిబింబించబడిన ప్రతిమలు కూడా ఎలా కాదన్న ఒక విధంగా పదార్థం యొక్క ఉనికి స్వరూపమే, మరియు అవి అక్కడి మార్పులకు అనుగుణంగా మార్పు చెందే సమతుల్యమైన ప్రతిబింబం యొక్క ఫలితం. అందువల్ల, కొంతమంది సూచించే దూర దృష్టి అనే అతీంద్రియ సామర్థ్యం అనేది ఒకరి స్వంత పరిమాణాల్లో గల విషయాలని చూడటానికే. ఒక వ్యక్తి ముల్లోకాతీత-ఫా కృషి సాధన చేసినపుడు, అతడు ఇకపై విషయాలను ఈ విధంగా చూడడు. అతడు విషయాలు నేరుగా చూస్తాడు, దాన్ని బుద్ధ ఫా యొక్క దివ్యమైన శక్తి అని అంటారు. ఇది అద్భుతమైన శక్తిని కలిగి ఉన్న ఒక విషయం.

ముల్లోకాలలోని-ఫా కృషి సాధనలో, దూరదృష్టి అనే అతీంద్రియ సామర్థ్యం ఏమిటి? నేను అందరికి వివరంగా చెబుతాను. ఈ యొక్క క్షేత్రంలో, ఒకరి యొక్క నుదురు మీద ఒక దర్పణం ఉంది. ఒక సాధకుడు -కాని వాడి దర్పణం అతడి వైపే తిరిగి ఉంటుంది, కాని ఒక సాధకుని దర్పణం మాత్రం ఎదుటి వైపుకు తిరిగి ఉంటుంది. ఒక వ్యక్తియొక్క అతీంద్రియ సామర్థ్యమైన దూరదృష్టి ఉద్భవించబోతున్నప్పుడు, అది వెనక్కి ముందుకి తిరుగుతుంది. ఒక చలన చిత్రాన్ని నిర్విరామమైన కదలిక గల దృశ్యంగా చేయడానికి ఒక సెకనుకు ఇరవై నాలుగు ఫ్రేములను చూపిస్తుంది అనేది తెలిసిన విషయం. కాని సెకనుకు ఇరవై నాలుగు ఫ్రేములకన్నా తక్కువ చూపిస్తే దృశ్యాలు ఎగుడుదిగుడుగా కదులుతూ ఉంటాయి. ఈ దర్పణంయొక్క తిరిగే గమనం సెకనుకు ఇరవై నాలుగు ఫ్రేములకన్నా వేగంగా ఉంటుంది, మరియు అది అందుకున్నవి ఏవైతే ఉన్నాయో వాటిని ప్రతిబింపజేస్తుంది మరియు మరలా మీరు చూడగలిగేలా వెనక్కి తిరుగుతుంది. మరలా ఇంకొక సారి తిరిగే పాటికి, ఆ దృశ్యాలు చెరిపి వేయబడతాయి. అది ప్రతిబింబింపజేస్తుంది మరియు పరిభ్రమణం చేస్తుంది, మరియు తరువాత ఆ దృశ్యాలను చెరిపి వేస్తుంది. ఈ భ్రమణం నిరంతరము కొనసాగుతుంది. అందువల్ల, మీరు ఏదైతే చూస్తున్నారో అది కదలికలో ఉంటుంది. ఇది మీ యొక్క స్వంత పరిమాణంలో ఏవైతే ప్రతిబింబించబడ్డాయో వాటినే చూడనిస్తుంది, మరియు ఇది ఈ

అపారమైన విశ్వంలో ఏదైతే ఉందో దానికి అనుగుణంగా ఉంటుంది.

మరి ఐతే, ఒకరి యొక్క శరీరానికి వెనుక ఏదైతే ఉందో వాటిని ఎలా చూడగలరు? ఒక అంత చిన్న దర్పణంతో, అది ఒకరి శరీరం చుట్టూ ఉన్నవాటిని ఎలా ప్రతిబింబించగలదు? ఎప్పుడైతే ఒకరి దివ్య నేత్రం అనేది దివ్య దృష్టిని దాటి తెరవబడి మరియు జ్ఞాన నేత్ర దృష్టిని పొందబోతుందో, మీకు తెలిసేది ఏమిటంటే, అది మన పరిమాణానికి అతీతంగా చేరుకోడానికి దగ్గర అయింది అని. ఈ సమయంలో ఎప్పుడైతే పురోగతి అనేది దగ్గరగా ఉందో, దివ్య నేత్రం ఒక రూపాంతరానికి లోనవుతుంది. అది భౌతిక అంశాలను చూసినప్పుడు, అవి అదృశ్యం అయిపోయి ఉంటాయి. మనుషులు, గోడలు, అన్ని అదృశ్యం అయిపోతాయి—ప్రతిది అదృశ్యం అయిపోతుంది. ఇకపై ఎటువంటి భౌతిక పరమైన ఉనికి ఉండదు. అంటే, క్షుణ్ణంగా పరిశీలించిన మీదట, మీరు కనుగొనేది ఏమిటంటే, ఈ నిర్దిష్ట పరిమాణంలో మనుషులు ఇక ఉండరని; మీ యొక్క పరిమాణపు క్షేత్ర తలంలో అక్కడ ఒక దర్పణం మాత్రమే నిలబడి ఉంది. అయితే, మీ పరిమాణపు క్షేత్రంలో ఉన్న ఈ దర్పణం మీ పరిమాణపు క్షేత్రం యొక్క యావత్తు క్షేత్రం అంత పెద్దదిగా ఉంటుంది. ఆ విధంగా, అది ముందుకి వెనక్కి భ్రమణం చేసినప్పుడు ఇది అన్నింటినీ అన్నిచోట్ల ప్రతిబింబింపజేస్తుంది. మీ యొక్క పరిమాణపు క్షేత్రంలో, ఇది మీకు ప్రతి దాన్ని చూపించగలదు, ఎంతవరకు అంటే ఇది ఈ విశ్వంనుండి వచ్చేదానికి సమతుల్యంగా ఉన్నంత వరకు. దీన్నే మనం దూరదృష్టి అనబడే అతీంద్రియ సామర్థ్యం అంటాము.

ఈ అతీంద్రియ సామర్థ్యాన్ని మానవ శరీర శాస్త్రం అధ్యయనం చేసే వాళ్ళు పరీక్ష చేసినపుడు, సాధారణంగా వాళ్ళు దీన్ని తేలికగా కొట్టి పడేస్తారు. ఇలా తిరస్కరించడానికి కారణం ఈ విధంగా ఉంటుంది. ఉదాహరణకు, ఒక వ్యక్తిని బీజింగ్ లో ఉన్న ఎవరో ఒకరి బంధువుల గురించి అడిగితే, “ఆ బంధువు ఇంట్లో ఏం చేస్తున్నారు”? ఆ బంధువు యొక్క పేరు మరియు మామూలు వివరాలు ఇవ్వబడిన తరువాత, ఆ వ్యక్తి ఆమెను చూడగలుగుతాడు. అతడు ఆ భవంతి ఎలా ఉంది, తలుపులోకి ఎలా ప్రవేశించాలి, ఆ గదిలోకి ప్రవేశించిన తరువాత అది ఎలా అమర్చబడి ఉంది అనేవి వర్ణిస్తాడు. అతడు చెప్పింది అంతా సరైనదే. బంధువు ఏం చేస్తున్నారు? అతను చెబుతాడు ఆ బంధువు ఏదో వ్రాసుకుంటూన్నారని. దీన్ని నిర్ధారించుకోడానికి, వాళ్ళు ఆ బంధువుకి ఫోను చేసి అడుగుతారు, “మీరు ఇప్పుడు ఏం చేస్తున్నారు?” “నేను భోజనం చేస్తున్నాను.” అది అతను చూసిన

దానితో ఏకీభవించదు కదా? పూర్వం ఈ అతీంద్రియ సామర్థ్యాన్ని గుర్తించకపోవడానికి ఇదే కారణం. అతడు చూసిన పర్యావరణం మాత్రం, ఏమైనప్పటికీ, అసలు తప్పే కాదు. ఎందుకంటే మన ప్రమాణము మరియు కాలము, దేన్నైతే మనం "కాల-ప్రమాణం" అని అంటామో, దానికి ఆ అతీంద్రియ సామర్థ్యం ఉండే పరిమాణంయొక్క కాల-ప్రమాణానికి మధ్య కాల వ్యత్యాసం ఉంది కాబట్టి, ఈ రెండు ప్రదేశాలకి సమయం అనే భావనలో కూడా వ్యత్యాసం ఉంది. ఆమె ఇంతకుముందు ఏదో వ్రాస్తుంది, మరియు ఇప్పుడు భోజనం చేస్తుంది; అక్కడ అటువంటి సమయం యొక్క తేడా అనేది ఉంది. దీని ఫలితంగా, ఎవరయితే మానవ శరీరాన్ని అధ్యయనం చేస్తారో వాళ్ళు ఆధునిక శాస్త్ర జ్ఞానాన్ని మరియు సాంప్రదాయకమైన సిద్ధాంతాలను ఆధారం చేసుకొని పరిశోధన నిర్వహించి ఒక అనుమానిత ప్రాకల్పనకు చేరుకుంటే, ఇంకా పదివేల సంవత్సరాల తరువాత అయినా గాని వాళ్ళ ప్రయత్నాలు విఫలమే అవుతాయి, ఎందుకంటే ఇవి మొట్టమొదటే సామాన్య జనులకు అతీతమైనవి. అనుగుణంగా, మానవ జాతి దాని మనస్తత్వాన్ని మార్చుకోవాలి మరియు విషయాలను ఈ విధంగా అర్థం చేసుకోడాన్ని మానెయ్యాలి.

భవిష్య దృష్టి మరియు గతకాల దృష్టి యొక్క అతీంద్రియ సామర్థ్యం

దివ్య నేత్రానికి నేరుగా సంబంధం కలిగి ఉన్న ఇంకొక అతీంద్రియ సామర్థ్యాన్ని భవిష్య దృష్టి మరియు గతకాల దృష్టి అని అంటారు. ఈ రోజు, దూరదృష్టి, దివ్య దృష్టి, భవిష్య దృష్టి మరియు గతకాల దృష్టి కలుపుకొని, ఆరు రకాల అతీంద్రియ సామర్థ్యాలనేవి ఈ ప్రపంచంలో బహిరంగంగా గుర్తించబడ్డాయి. భవిష్య దృష్టి మరియు గతకాల దృష్టి అంటే ఏమిటి? ఇది ఏమిటంటే ఒకరు ఇంకొక వ్యక్తియొక్క భవిష్యత్తు మరియు గతాన్ని చెప్పగలగడం. గట్టి సామర్థ్యంతో, ఒకరు సమాజంయొక్క పురోగతి మరియు అధోగతిని చెప్పగలరు. ఇంకా గొప్ప సామర్థ్యంతో, ఒకరు అన్ని జగత్ సంబంధిత మార్పులయొక్క ధర్మాన్ని చూడగలరు. ఇదే భవిష్య దృష్టి మరియు గతకాల దృష్టి అనే అతీంద్రియ సామర్థ్యం. ఎందుకంటే పదార్థం అనేది చలనంలో ఉంటుంది మరియు ఒక నిర్దిష్టమైన ధర్మాన్ని పాటిస్తుంది కాబట్టి, ఒక ప్రత్యేకమైన పరిమాణంలో, పదార్థం అంతటికీ అనేకమైన ఇతర పరిమాణాల్లో దాని యొక్క ఉనికి స్వరూపం ఉంటుంది. ఉదాహరణకి, ఒక వ్యక్తియొక్క శరీరం కదలినప్పుడు, అతడి శరీరంలో ఉన్న కణాలు కూడా కదులుతాయి, మరియు సూక్ష్మ స్థాయిలో అన్ని మూలకాలు, అన్ని అణువులు, ప్రోటానులు,

ఎలక్ట్రానులు, మరియు సూక్ష్మాతి సూక్ష్మమైన రేణువులు వంటివి కూడా, కదులుతాయి. ఇంకను అవి వాటియొక్క స్వంత స్వతంత్రమైన ఉనికి స్వరూపాలను కలిగి ఉంటాయి, మరియు ఇతర పరిమాణాల్లో శరీరంయొక్క స్వరూపాలు కూడా మార్పుకు లోనవుతాయి.

పదార్థం అనేది నశించిపోదని మనము సంబోధించ లేదా? ఒక నిర్దిష్టమైన పరిమాణంలో, ఒక వ్యక్తి చేసింది ఏదైతే ఉందో లేక ఒక వ్యక్తి చేతి కదలిక ద్వారా ఏదైతే చేస్తాడో అన్నిటికి ఒక భౌతికమైన ఉనికి ఉంటుంది, మరియు అతను ఏం చేసినా గాని అది ఒక ప్రతిరూపాన్ని మరియు సందేశాన్ని వదల్తుంది. ఇది ఇంకొక పరిమాణంలో నాశనం కాదు మరియు ఎప్పటికీ అక్కడే ఉండిపోతుంది. అతీంద్రియ సామర్థ్యాలు గల ఒక వ్యక్తి అక్కడ గతంలో మిగిలి ఉన్న ప్రతిబింబాలను చూసి ఏం జరగబోతుందో అది తెలుసుకోగలడు. మీరు భవిష్యత్తులో భవిష్య దృష్టి మరియు గతకాల దృష్టి అనే అతీంద్రియ సామర్థ్యాలను పొందిన తరువాత ఈ రోజు నా ఈ ప్రసంగం యొక్క ప్రతిరూపాన్ని గురించి మీరు వెతికినప్పుడు అది ఇంకా అక్కడే ఉంటుంది. అది అప్పటికే అక్కడ ఏకకాలంలో ఉంటుంది. ఒక ప్రత్యేకమైన పరిమాణంలో ఎక్కడైతే సమయం అనే భావన ఉండదో అక్కడ, ఒక వ్యక్తి జన్మించినప్పుడు, అతడు లేక ఆమెయొక్క పూర్తి జీవిత కాలం అక్కడ అప్పటికే ఏకకాలంలో ఉంటుంది. కొంత మందికైతే, ఒక జీవితకాలంకంటే ఇంకా ఎక్కువ అక్కడ ఉంటాయి.

కొంతమంది ఇలా ఆలోచించవచ్చు, "మనల్ని మనం మార్చుకోవడం కోసం వ్యక్తిగతంగా చేసే ప్రయత్నాలు అనేది అవసరం లేకుండా పోతోందా?" వాళ్ళు దీన్ని అంగీకరించ లేరు. నిజానికి, వ్యక్తిగత ప్రయత్నాలు అనేవి ఒకరి జీవితంలో చిన్న విషయాలను మాత్రమే మార్చగలవు. కొన్ని చిన్న విషయాలను వ్యక్తిగత ప్రయత్నాల ద్వారా స్వల్పంగా మార్చవచ్చు, కాని కచ్చితంగా మార్పు కోసం మీ ప్రయత్నాలు కారణంగానే మీరు కర్మను పొందవచ్చు. లేకపోతే, కర్మ చేయడం అనేది ఉండదు, మరియు అలాగే మంచి కార్యాలు లేక చెడు కార్యాలను చేయడం అనే విషయమే ఉండబోదు. ఒకరు విషయాలను ఇలాగే చేస్తానని పట్టుబట్టినప్పుడు, ఎదుటి వాళ్లని ఉపయోగించుకొని తద్వారా తప్పుడు కార్యాలు చేస్తారు. దీని కారణంగానే కృషి సాధనలో పదే పదే ప్రకృతియొక్క ధర్మాన్ని అనుసరించి నడచుకోవాల్సిన అవసరం ఉంది ఎందుకంటే మీ యొక్క ప్రయత్నాల ద్వారానే మీరు ఇతరులకు హాని కలుగజేస్తారు. మీ జీవితానికి ఏదైనా ముందు ఎన్నడూ లేనప్పుడు

మరియు మీరు ఈ సమాజంలో మరో వ్యక్తికి సంబంధించిన దాన్ని మీరు పొందితే, మీరు ఆ వ్యక్తికి ఋణ పడి ఉంటారు.

ఇంకా పెద్ద సంఘటనల విషయానికి వస్తే, వాటిని ఒక సామాన్య మానవుడు అస్సలు మార్చలేడు. ఇలా చేయటానికి ఒకే ఒక మార్గం ఉంది. ఈ వ్యక్తి కేవలం చెడు కార్యాలే చేస్తే, చెడు కార్యాలు తప్ప ఇక ఎటువంటి కార్యాలు చేయకపోతే, అతడు తన జీవితాన్ని మార్చుకోగలడు. అయినప్పటికీ, అతడు ఎదుర్కొనేది మాత్రం, పూర్తి వినాశనం. ఉన్నత స్థాయి దృష్ట్యా, ఒక వ్యక్తి మరణించినప్పుడు అతని ప్రథమ ఆత్మ అనేది నాశనం కాదని కనుగొంటాం. ఈ ప్రథమ ఆత్మ ఎందుకు నాశనం కాదు? నిజానికి, ఒక వ్యక్తి చనిపోయినప్పుడు, శవాల గదిలో అతని శవం అనేది కేవలం మన పరిమాణంలో ఉన్న మానవ కణాలచేత నిండిన ఒక కళేబరం మాత్రమే అని మనం చూశాము. ఈ పరిమాణంలో, వివిధ అంతర్గతమైన అవయవాలకు సంబంధించిన కణజాలాలు మరియు మొత్తం శరీరంలో ఉన్న అన్ని కణాలు కుళ్ళిపోతాయి, ఇదేవిధంగా ఇతర పరిమాణాల్లో ఎక్కడైతే, అణువులు, పరమాణువులు, ప్రోటానులు మొదలగునటువంటి వాటికంటే సూక్ష్మంగా ఉన్న రేణువుల చేత తయారైన దేహాలుంటాయో, ఇవి చనిపోనేలేదు. అవి ఇతర పరిమాణాల్లో ఉంటాయి మరియు అవి ఇంకా సూక్ష్మ పరిమాణాల్లో జీవించే ఉంటాయి. అన్నిరకాల దుష్ట కార్యాలు చేసే వాళ్ళు ఎదుర్కొనేది మాత్రం అతడి కణాలయొక్క పూర్తి విచ్ఛిన్నం, దీన్నే బౌద్ధమతం శరీరం మరియు ఆత్మయొక్క వినాశనం అని అంటుంది.

ఒకరి జీవితాన్ని మార్చుకోవడానికి ఇంకొక మార్గం ఉంది. మరియు ఇది ఒకే ఒక మార్గం: ఇదేమిటంటే ఇప్పటి నుండి ఈ వ్యక్తి కృషి సాధన మార్గాన్ని ఎంచుకోవడం. కృషి సాధన మార్గాన్ని తీసుకుంటే ఒకరి యొక్క జీవితం ఎందుకు మార్చబడ గలుగుతుంది? అటువంటి విషయాన్ని ఎవరైనా తేలిగ్గా ఎలా మార్చగలరు? ఒక్కసారి ఈ వ్యక్తి కృషి సాధన మార్గం తీసుకోవాలని ఆలోచించాడు అంటే మరియు ఆ ఆలోచన అనేది కలిగిన తరువాత, ఇది బంగారం లాగ మెరుస్తుంది, ప్రపంచాన్ని పది దిక్కుల్లోనూ కుదిపేస్తుంది. బుద్ధ పాఠశాలయొక్క విశ్వ సంబంధిత దృష్టిలో, అది పది-దిక్కుల ప్రపంచమనే సిద్ధాంతాన్ని కలిగి ఉంది. ఒక ఉన్నత స్థాయి జీవి దృష్టిలో, ఒక వ్యక్తి యొక్క ప్రాణం అనేది కేవలం మానవునిగా ఉండటానికే కాదు. ఈ జీవి ఆలోచించేది ఏమిటంటే ఒకరి యొక్క ప్రాణం అనేది విశ్వం యొక్క శూన్యంలో జన్మిస్తుంది, మరియు విశ్వానికి ఉన్న అదే స్వభావాన్ని ఉనికి పుచ్చుకొని ఉంటుందని; ప్రాణం అనేది ఉదార గుణం గలది అని మరియు జెన్-షాన్-రెన్ పదార్థంచేత చేయబడుతుంది అని. ఇంకను ఒక జీవి సాంఘిక సంబంధాలను కూడా ఏర్పరచుకుంటుంది. సమాజంలో సాంఘిక కలయికల క్రమంలో,

కొన్ని జీవులు కలుషితం అవుతాయి మరియు అందువలన అవి ఒక కింది స్థాయికి పడిపోతాయి. అక్కడ కూడా అవి ఉండలేక పోయినప్పుడు మరియు ఇంకా చెడిపోయినప్పుడు, అవి ఇంకా కింది స్థాయికి పడతాయి. అవి ఇలా పడుతూ పడుతూనే ఉంటాయి ఎంతవరకు అంటే, చివరికి, ఈ మామూలు మనుషుల స్థాయికి చేరుకునే వరకు.

ఈ స్థాయిలో, ఈ మనుషులు నాశనం చేయబడాలి మరియు నిర్మూలించబడాలి. అయినప్పటికి తమయొక్క గొప్ప ఉదార దయా గుణంచేత, ఆ మహత్తరమైన జ్ఞానోదయం గల మనుషులు ప్రత్యేకంగా ఒక స్థలాన్ని ఏర్పాటు చేసారు అచ్చం మన ఈ మానవ సమాజంలాంటి దాన్నే. ఈ స్థలం యొక్క పరిమాణంలో, ఒకరికి ఈ అదనపు మానవ భౌతిక శరీరం మరియు అదనంగా ఒక జత కళ్ళు ఏవైతే ఈ యొక్క భౌతిక పరిమాణంలో విషయాలనే చూడగలవో అవి ఇవ్వబడ్డాయి. అంటే, ఒకరు మాయలో కోల్పోయి మరియు ఈ విశ్వంయొక్క సత్యాన్ని చూసేందుకు అనుమతి అనేది లేకుండా ఉండిపోతారు, ఏదైతే మిగతా అన్ని పరిమాణాల్లోనూ చూడవచ్చునో. ఈ మాయలో, మరియు ఇటువంటి పరిస్థితుల్లో, ఒకరికి ఇటువంటి ఒక అవకాశం ఇవ్వబడుతుంది. ఒకరు మాయలో పడిపోవడంచేత, ఇది అత్యంత బాధాకరమైనది కూడా. ఈ శరీరంతో, ఒకరు కష్టాలు పడేలా చేయబడతారు. ఒక వ్యక్తి ఈ పరిమాణం నుండి అతనియొక్క మూలానికి చేరుకోవాలనుకుంటే, ధావో పాఠశాల అతడు తనయొక్క అసలైన, నిజస్థితికి చేరుకోవడానికి కృషి సాధన చెయ్యాలి అని చెబుతోంది. అతడికి కృషి సాధన కోసం హృదయం ఉంటే, అతనియొక్క బుద్ధ-గుణం ఉద్భవించిందని అర్థం. ఈ హృదయం అత్యంత అమూల్యమైనదిగా పరిగణించబడుతుంది, మరియు అందరు ఇతనికి సహాయం చేస్తారు. అటువంటి కష్టతరమైన పరిస్థితుల్లో, ఈ వ్యక్తి ఇంకా తప్పిపోలేదు మరియు తిరిగి రావాలని అనుకుంటున్నాడు. దీని ఫలితంగా, మనుషులు ఇతనికి సహాయం చేస్తారు, మరియు ఎటువంటి షరతులూ లేకుండా చేయూతనిస్తారు–అతనికి ఏ విషయంలోనైనా సహాయం చేస్తారు. ఒక సామాన్యమైన వ్యక్తికి చేయకుండా ఒక సాధకుడికి మనం ఎందుకు ఇటువంటిది చేయగలం? దానికి ఇదే కారణం.

వ్యాధిని నయం చెయ్యాలి అనుకునే ఒక మామూలు మనిషి విషయానికి వస్తే, అతనికి ఎటువంటి సహాయము చేయలేం. ఒక మామూలు మనిషి కేవలం ఒక మామూలు మనిషి మాత్రమే. ఒక మామూలు మనిషి సామాన్య మానవ సామాజికపు పరిస్థితులకు అనుగుణంగా నడచుకోవాలి. చాలామంది చెబుతుంటారు, బుద్ధుడు సమస్త జీవులకు ముక్తిని ప్రసాదిస్తాడని మరియు బుద్ధ పాఠశాల సమస్త జీవులకు ముక్తిని బోధిస్తుంది అని. నేను చెబుతాను మీరు బౌద్ధమత గ్రంథాలు అన్నింటినీ

పరిశీలించుకోవచ్చు, మరియు వాటిల్లో ఏదీ కూడా సామాన్య మానవుని వ్యాధులు చికిత్స చేయడం అనేది సమస్త జీవులకి ముక్తిని ప్రసాదించడం అని చెప్పలేదు. ఇటీవల కాలానికి చెందిన ఆ బూటకపు *ఛిగొంగ్* గురువులు ఈ విషయాన్ని గందరగోళం చేసి పెట్టారు. నిజమైన ఆ *ఛిగొంగ్* గురువులు, ఎవరైతే మార్గాన్ని సుగమం చేసారో, వాళ్ళు ఇతరుల వ్యాధులకు చికిత్స చేయమని అస్సలు చెప్పలేదు. వాళ్ళు మీకు కేవలం సాధన చేయడం, వ్యాధులని నయం చేయడం, మరియు మీకు మీరు ఆరోగ్యవంతంగా ఉండడాన్ని బోధించారు. మీరు ఒక మామూలు మనిషి. దాన్ని రెండు రోజులు చదివేసి మీరు వ్యాధులకు చికిత్స ఎలా చేయగలరు? ఇది ఇతరులను మోసం చేయడం కాదా? ఇది మీ యొక్క బంధాన్ని ప్రోత్సహించడం లేదూ? ఇది పేరుప్రతిష్ఠ, స్వప్రయోజనాలను, మరియు మామూలు మనుషుల మధ్య ప్రదర్శించుకోవడానికి ఏదో ఒక అతీంద్రియమైన దాన్ని యత్నించడం! ఇది పూర్తిగా నిషేధించడం అయింది. అందువల్ల, కొంతమంది మనుషులు దేని గురించైనా ఎంత ఎక్కువగా యత్నిస్తే, అంత తక్కువగా దాన్ని పొందగలుగుతారు. ఇలా చేయడానికి మీకు అనుమతి లేదు, మరియు సామాన్య మానవ సమాజ స్థితిని అంత తేలిగ్గా భంగ పరచడానికి అనుమతి లేదు.

ఈ విశ్వంలో అటువంటి ఒక సూత్రం ఉంది అదేమిటంటే మీరు మీ యొక్క అసలైన, నిజస్థితికి తిరిగి వెళ్లాలనుకుంటే, ఇతరులు మీకు సహాయం చేస్తారు. వాళ్ళు ఆలోచించేది ఏమిటంటే ఒక మానవ ప్రాణం అనేది, మామూలు మనుషుల మధ్య ఉండే దానికంటే అతడు ఎక్కడి నుండి వచ్చాడో అక్కడికే తిరిగి చేరుకోవాలని. ఒక వ్యక్తిని ఏ అనారోగ్యం లేకుండా సుఖ జీవనం చేయనిస్తే, అతడికి ఒక అమరజీవి కావాలనే ఆసక్తి కూడా ఉండదు–అతడ్ని అడిగినా గాని. ఒకరు ఏ రోగము లేక కష్టంతోను బాధపడకుండా ఉండి మరియు దేన్ని కోరుకుంటే అది దొరుకుతుందంటే, ఎంత అద్భుతంగా ఉంటుంది! ఇది నిజంగానే అమర జీవుల ప్రపంచం అయిపోతుంది. కాని, మీరు కలుషితం అయ్యారు కాబట్టి ఈ స్థాయికి పడిపోయారు, అందువల్లనే మీరు సుఖంగా ఉండరు. మానవుడు అనేవాడు మాయలో తేలికగా తప్పుడుపనులు చేయగలడు, బౌద్ధమతం దీన్ని కర్మయొక్క ప్రాయశ్చిత్తం అంటుంది. అందువల్ల, కొంతమంది మనుషులకి కొన్ని ఇబ్బందులు లేక దురదృష్టాలు కలిగినప్పుడు, తమయొక్క కర్మ ప్రాయశ్చితాన్ని అనుసరించి వాళ్ళ కర్మను తీర్చుకుంటున్నారు. బౌద్ధమతం అన్ని చోట్ల బుద్ధులు ఉన్నారని నమ్ముతుంది. ఒక బుద్ధుడు తన చేతిని ఒక్కసారి ఊపితే, పూర్తి మానవాళి యొక్క వ్యాధులన్నీ తుడిచిపెట్టుకుపోగలవు; ఇది తప్పకుండా సాధ్యం. ఇంతమంది బుద్ధులు చుట్టూ ఉండి, ఎవరైనా కూడా ఇదెందుకు చేయలేదు? ఇది

ఎందుచేతనంటే, ఆ వ్యక్తి గతంలో తప్పు చేశాడు కాబట్టి అతడు ఈ కష్టాలు పడతాడు. మీరు అతడి వ్యాధిని నయం చేస్తే, అది ఈ విశ్వంయొక్క సూత్రాన్ని ఉల్లంఘించడంతో సమానం, ఎందుకంటే ఒకరు తప్పుడు కార్యాలు చేసి మరియు ఎవరికైనా ఋణ పడి ఉండి దాన్ని తీర్చకుండా ఉండిపోవచ్చు. ఇది అనుమతించబడదు. అందుకే, అందరూ ఈ సామాన్య మానవ సమాజ స్థితిని కాపాడ్తారు, మరియు ఎవ్వరూ దాన్ని భంగ పరచడానికి ఇష్టపడరు. కృషి సాధన అనేది మిమ్మల్ని మీరు సుఖంగా అనారోగ్యం లేకుండా, మరియు నిజమైన స్వతంత్రులుగా ఉండడం అనే ధ్యేయాన్ని సాధించడానికి ఒకే మార్గం! కేవలం మనుషుల చేత ఒక ధర్మభద్ధమైన మార్గాన్ని సాధన చేయించడం ద్వారానే అన్ని జీవులకు నిజమైన ముక్తి ఉండగలదు.

చాలామంది *ఛిగొంగ్* గురువులు వ్యాధులను ఎందుకు నయం చేయగలరు? వాళ్ళు రోగాలను చికిత్స చేయడం గూర్చి ఎందుకు మాట్లాడుతారు? కొంతమంది ఈ ప్రశ్నలను పరిగణించి ఉండవచ్చు. చాలామంది ఇటువంటి *ఛిగొంగ్* గురువులు ధర్మభద్ధమైన సాధనలనుండి వచ్చినవారు కారు. ఇది ఎప్పుడు ఆమోదించబడుతుంది అంటే, తన కృషి క్రమంలో, ఒక నిజమైన *ఛిగొంగ్* గురువు ఎవరైతే మొత్తం ప్రాణం ఉన్న జీవులంతా బాధపడడం చూసి అతడి యొక్క జాలి మరియు దయా గుణంతో ఎవరికైనా సహాయం చేయవచ్చు. అతడు వ్యాధులను నయం చేయలేడు, ఏది ఏమైనప్పటికీ, అతడు కేవలం వాటిని తాత్కాలికంగా అణచడం లేక వాయిదా వేయడం మాత్రమే చేయగలడు. అవి మీకు ఇప్పుడు ఉండవు, కాని తరువాత వస్తాయి, అతను మీ వ్యాధిని కొన్నాళ్ళు తరువాతకి వాయిదా వేస్తాడు కాబట్టి. వాటిని వేరే చోటుకి లేక మీ యొక్క బంధువుల దేహాల్లోకి పంపిస్తాడు. అతడు మీకు వాస్తవంగా కర్మను పూర్తిగా నిర్మూలించలేడు. అతడు క్రమరహితంగా ఒక మామూలు మనిషికి ఇలా చేయడానికి అనుమతి లేదు, కాని కేవలం సాధకుల కొరకే. ఇదే ఆ సూత్రం.

బుద్ధ పాఠశాలలో "అన్ని జీవుల యొక్క ముక్తికి" అర్థం మిమ్మల్ని మామూలు మనుషుల యొక్క అత్యంత బాధాకరమైన స్థితినుండి ఉన్నత స్థాయిలకి తీసుకెళ్లడమే. మీరు ఇకపై బాధకు లోను కారు, మరియు మీరు విడుదల చేయబడతారు–ఇదే దీని అర్థం. శాక్యముని నిర్వాణానికి అవతలి వైపుని గురించి మాట్లాడ లేదా? ఇది అన్ని జీవుల ముక్తికి నిజమైన అర్థం. మీరు మామూలు మనుషుల మధ్య చాలా మొత్తం డబ్బుతో, సుఖంగా జీవిస్తుంటే, మరియు మీ యొక్క పడక పానుపు డబ్బుతో మెత్తగా చేయబడి ఉంటే, మీకు బాధ అనేది లేకుండా ఉంటే, మిమ్మల్ని అమర జీవులుగా

మారమని అడిగితే, మీరు ఆసక్తి చూపించక పోవచ్చు. ఒక సాధకుడిగానే, మీ జీవితం యొక్క గమనం మార్చబడగలదు. కేవలం కృషి సాధన ద్వారానే మీ యొక్క జీవితం మార్చబడగలదు.

భవిష్య దృష్టి మరియు గతకాల దృష్టి అనే అతీంద్రియ సామర్థ్యం, పనిచేసే విధానం మీ యొక్క నుదుట ఒక చిన్న టెలివిజన్ తెరను కలిగి ఉన్నట్టే. కొంత మందికి నుదురు మీద ఉంటుంది, కొంత మందికి నుదురు దగ్గర ఉంటుంది. కొంత మందికి నుదురు లోపల ఉంటుంది. కొంతమంది తమ కళ్ళు మూసుకొని కూడా విషయాలను చూడగలరు. సామర్థ్యం గాని బలంగా ఉంటే, ఒకరు కళ్ళు తెరుచుకొని కూడా విషయాలను చూడగలరు. అయినప్పటికీ, ఇతరులు, వాటిని చూడలేరు, ఎందుకంటే అవి ఒకరి పరిమాణంయొక్క క్షేత్ర పరిధుల్లోనే ఉన్న ఏదైనా విషయాలు కావడం కారణంగానే. మరో విధంగా చెప్పాలంటే, ఈ అతీంద్రియ సామర్థ్యం అభివృద్ధి చెందిన తరువాత, తప్పకుండా అక్కడ ఇంకొకటి ఉండాల్సి ఉంది ఏదైతే ఇతర పరిమాణాల్లో నుండి దృశ్యాలను ప్రతిబింబించజేయటానికి ఒక వాహకంగా పనిచేస్తుందో. పర్యవసానంగా, దాన్ని ఈ దివ్య దృష్టి ద్వారా చూడవచ్చు. ఒక వ్యక్తియొక్క భవిష్యత్తు మరియు గతాన్ని ఒకరు చాలా కచ్చితంగా చూడవచ్చు. ఈ జ్యోతిష్యం ఎంత బాగా పనిచేసినా గాని, అది చిన్న సంఘటనలు మరియు వాటి వివరాలనూ చెప్పలేదు. ఈ వ్యక్తి, ఏమైనప్పటికీ, విషయాలను ఎంతో స్పష్టంగా, సంవత్సరంయొక్క సమయంతో పాటు చూడగలుగుతాడు. మార్పులయొక్క వివరాలన్నీ కనబడతాయి ఎందుకంటే ఒకరు చూసేది విభిన్నమైన పరిమాణాల్లోని మనుషులు మరియు విషయాలయొక్క వాస్తవ్య మైన ప్రతిబింబాన్నే కాబట్టి.

మీరందరూ ఫాలున్ దాఫా సాధన చేసినంత కాలం, మీ అందరి దివ్య నేత్రము తెరువబడుతుంది. కాని మనం తరువాత సంబోధించిన అతీంద్రియ సామర్థ్యాలు ఇవ్వబడవు. మీ స్థాయియొక్క నిరంతరమైన అభివృద్ధి ద్వారా, భవిష్య దృష్టి మరియు గతకాల దృష్టి యొక్క సామర్థ్యం సహజంగానే ఉద్భవిస్తుంది. ఇటువంటి పరిస్థితి మీ భవిష్యత్ కృషి సాధనలో జరుగుతుంది, మరియు ఈ సామర్థ్యం అభివృద్ధి చెందినప్పుడు మీకు ఏం జరుగుతుందో అనేది తెలుస్తుంది. అందువల్ల, మేము ఫా యొక్క ఈ సూత్రాలను బోధించాము.

పంచ భూతములను మరియు మూడు లోకాలను అధిగమించుట

"పంచ భూతములను మరియు మూడు లోకాలను అధిగమించడం అంటే ఏమిటి?" ప్రస్తావించడానికి అయితే ఇది చాలా సున్నితమైన విషయం. ఇంతకుముందు, ఈ వియన్నాగూర్చి ఎంతోమంది *ఛిగొంగ్* గురువులు మాట్లాడారు, మరియు వాళ్ళు *ఛిగొంగ్* అంటే నమ్మకం లేని వాళ్ళు వేసే ప్రశ్నలతో ఖంగుతిన్నారు, "*ఛిగొంగ్* సాధన చేసే వాళ్లలో మీలో ఎవరు పంచభూతాలను అధిగమించారు, మరియు ఈ మూడు లోకాల్లో లేరు?" కొంతమందైతే *ఛిగొంగ్* గురువులే కారు, మరియు వాళ్ళు తమని తాము *ఛిగొంగ్* గురువులుగా ముద్ర వేసుకుంటారు. వాళ్ళకి దాని గురించి స్పష్టత లేకపోతే, వాళ్ళు నోరెత్తకుండా ఉండాలి. ఏది ఏమైనా గాని, వాళ్ళు ఇంకా దాని గురించి మాట్లాడటానికి సాహసం చేస్తారు, మరియు మిగతా జనం వాళ్లను మాటల్లెకుండా చేస్తారు. ఇది సాధకుల సమాజానికి ఎంతో నష్టాన్ని తీసుకొచ్చింది, గొప్ప గందరగోళాన్ని సృష్టిస్తూ. కొంతమంది దీన్ని అవకాశంగా తీసుకొని *ఛిగొంగ్* పై దాడి చేస్తారు. పంచ భూతములను మరియు ముల్లోకాలను అధిగమించడం అనేది, సాధకుల సమాజంలో ఒక నానుడి. ఇది మతంలో పాతుకొని ఉంది మరియు మతం నుండి వచ్చింది. అందువల్ల, మనం దీని యొక్క చారిత్రాత్మక పూర్వరంగం మరియు ఆ కాలంలో ఉన్న పరిస్థితులను పరిగణలోకి తీసుకోకుండా ఈ విషయాన్ని సంబోధించలేం.

పంచ భూతములను అధిగమించడం అంటే ఏమిటి? పురాతన చైనీయ భౌతిక శాస్త్రం మరియు ఆధునిక భౌతిక శాస్త్రం రెండూ చైనీయ పంచ భూతముల సిద్ధాంతాన్ని సరైనదానిగా పరిగణిస్తారు. పంచ భూతములైన లోహం, చెక్క, నీరు, నిప్పు, మరియు భూమి అనేవి ఈ విశ్వంలో ప్రతి దాన్ని నిర్మిస్తాయి అనేది నిజం. అందువల్ల, మనం పంచ భూతములయొక్క సిద్ధాంతాన్ని గూర్చి మాట్లాడుతున్నాం. ఒక వ్యక్తి పంచ భూతములను అధిగమించాడు అని చెప్పబడితే, ఆధునిక భాషలో అతడు మనయొక్క ఈ భౌతిక ప్రపంచాన్ని దాటి చేరుకున్నాడని దీని యొక్క అర్థం. ఇది కొంత ఊహకు అతీతమైనదిగా అనిపిస్తుంది. ఈ విషయాన్ని గూర్చి ఆలోచించండి, అందరూ: ఒక *ఛిగొంగ్* గురువు *గొంగ్* ను కలిగి ఉంటాడు. నేనొక ప్రయోగంలో పాల్గొన్నాను, మరియు ఇంకా చాలామంది *ఛిగొంగ్* గురువులు కూడా వాళ్ళ యొక్క శక్తిని కొలవటానికి ఈ ప్రయోగంలో పాల్గొన్నారు. *గొంగ్* లో గల మూల పదార్థాలను ఈ కాలానికి సంబంధించిన చాలా పరికరాలు పసిగట్టగలవు. దీని ద్వారా చెప్పేదేమిటంటే, ఇలాంటి పరికరం అనేది ఉన్నంత కాలం *ఛిగొంగ్* గురువు ప్రసరించే మూలకాలను మరియు *గొంగ్* యొక్క ఉనికిని పసిగట్టవచ్చని.

ఆధునిక పరికరాలు, ఇన్ఫ్రారెడ్ కిరణాలను, అల్ట్రావయొలెట్ కిరణాలు, అల్ట్రాసోనిక్ తరంగాలు, ఇన్ఫ్రాసోనిక్ తరంగాలు, విద్యుత్తు, అయస్కాంత శక్తి, గామా కిరణాలు, పరమాణువులు, మరియు న్యుట్రానులను పసిగట్టగలవు. ఒక *ఛిగొంగ్* గురువు ఈ పదార్థాలన్నీ కలిగి ఉంటాడు, మరియు *ఛిగొంగ్* గురువులు చేత ప్రసరింపజేయబడే ఇంకా కొన్ని పదార్థాలు ఉన్నాయి ఏవైతే పసిగట్టలేనివో ఎందుకంటే అటువంటి పరికరమే లేదు కాబట్టి. అటువంటి పరికరం ఉన్నంత కాలం, ప్రతిది గుర్తించబడగలదు. *ఛిగొంగ్* గురువుల ద్వారా ప్రసరించబడే పదార్థాలు అనేవి పుష్కలంగా ఉన్నట్టు కనుగొనబడ్డాయి.

ఒక అయిస్కాంత క్షేత్రంయొక్క ప్రత్యేకమైన ప్రభావం కారణంగా, ఒక *ఛిగొంగ్* గురువు ఒక శక్తివంతమైన మరియు ఎంతో సుందరమైన సౌరభాన్ని ప్రసరింపజేయగలడు. ఒకరి *గొంగ్* పాటవం గొప్పది అయ్యే కొద్ది, ప్రసరించే శక్తి క్షేత్రం అంత విస్తృతంగా ఉంటుంది. ఒక సామాన్య మానవుడికి కూడా సౌరభం అనేది ఉంటుంది, కాని అది చాలా చిన్నది మరియు బలహీనమైనది. ఉన్నత శక్తి-భౌతిక శాస్త్రం యొక్క పరిశోధనలో, శక్తి అనేది రేణువుల చేత అనగా న్యుట్రానులు మరియు అణువులు మొదలగువాటి చేత తయారు చేయబడిందని మనుషులు నమ్ముతారు. చాలామంది *ఛిగొంగ్* గురువులు, పేరుగాంచిన వాళ్లతో సహా, పరీక్ష చేయబడ్డారు. నేను కూడా పరీక్ష చేయబడ్డాను, ఉత్పత్తి చేయబడిన గామా కిరణాలు మరియు థర్మల్ న్యుట్రానులు యొక్క కనుగొనబడిన ధార్మికత(రేడియేషన్) అనేది సాధారణ పదార్థంకంటే ఎనభై నుండి నూటడెబ్భై రెట్లు ఎక్కువగా ఉంది. ఈ సమయానికి, పరీక్ష చేసే పరికరంయొక్క సూచకం పరిమితిని చేరుకుంది, ఎందుకంటే కొలిచే ముల్లు చిట్టచివర స్థానం మీద నిలిచిపోయింది కాబట్టి. చివరికి, నాకు అంతకు పైన ఇంకా ఎంత శక్తి ఉందో ఆ పరికరం చెప్పలేక పోయింది. ఒక మనిషిలో అంత శక్తివంతమైన న్యుట్రానులు ఉన్నాయన్నది ముమ్మాటికి ఊహించగలిగింది కాదు! అంత శక్తివంతమైన న్యుట్రానులు ఒకరు ఎలా ఉత్పత్తి చేయగలరు? మేము *ఛిగొంగ్* గురువులు గొంగ్ మరియు శక్తిని కలిగి ఉన్నామన్న విషయాన్ని కూడా ఇది నిర్ధారిస్తుంది. ఇది శాస్త్రజ్ఞ మరియు సాంకేతిక సమాజాల ద్వారా నిర్ధారితం చేయబడింది.

పంచ భూతములను అధిగమించడానికి, మనస్సు మరియు శరీరం రెండింటి యొక్క కృషి సాధన అవసరం ఉంది. ఏదైనా సాధన మనస్సుకు మరియు శరీరానికీ సంబంధించింది కాకపోతే మరియు ఒక వ్యక్తి స్థాయికి కేవలం *గొంగ్* మాత్రమే అభివృద్ధి చేసి శరీరాన్ని కృషి చేయకపోతే, అది ఈ విషయానికి సంబంధించింది కాదు మరియు పంచ భూతములను అధిగమించడం అనేది

అవసరం లేదు. మనస్సు మరియు శరీరంయొక్క ఒక సాధన శరీరంయొక్క అన్ని కణాల్లోనూ శక్తిని భద్రపరుస్తుంది. ఒక సగటు స్థాయి సాధకులు లేక ఎవరైతే *గొంగ్* ను అప్పుడే అభివృద్ధి చేయడం ఆరంభించారో వాళ్ళు చాలా ముతకైన తక్కువ సాంద్రత గల శక్తి రేణువులను ఉత్పత్తి చేస్తారు. కావున, దానికి కొంచెమే శక్తి ఉంటుంది. ఎప్పుడైతే ఒకరి స్థాయి పెరుగుతుందో, వాళ్ళ శక్తియొక్క సాంద్రత సామాన్యమైన నీటి అణువులకంటే వంద రెట్లు, వెయ్యి రెట్లు, లేక వంద కోట్ల రెట్లు ఎక్కువ అవ్వడం పూర్తిగా సాధ్యం. ఒకరి స్థాయి ఉన్నతంగా ఉంటే, వాళ్ళ యొక్క శక్తి ఇంకా ఎక్కువ సాంద్రత, ఇంకా నునుపైన - రేణువులతో మరియు మరింత శక్తివంతంగా ఉంటుంది. ఇటువంటి పరిస్థితుల్లో, శరీరంలో ప్రతి కణంలోను శక్తి పొందుపరచబడి ఉంటుంది. ఇటువంటి శక్తి కేవలం ఈ భౌతిక పరిమాణంలో ఉన్న శరీరంయొక్క ప్రతి కణంలోనే కాక, ఇది ఇతర పరిమాణాల్లో గల అన్ని శరీరాల్లోని అణువులు, ప్రోటానులు, మరియు ఎలక్ట్రాన్లను, అది అత్యంత సూక్ష్మమైన కణాలను చేరుకునేంతవరకు కూడా నింపేస్తుంది. సమయం గడిచే కొద్ది, ఒకరి యొక్క శరీరం మొత్తం ఇటువంటి ఉన్నత-శక్తి పదార్థంచేత నింపి వేయబడుతుంది.

ఈ ఉన్నత-శక్తి పదార్థం తెలివి కలిగి ఉంటుంది, మరియు ఇది చాలా సామర్థ్యం గలది. ఒక్కసారి ఇది ఎక్కువ అయ్యి మరియు మందంగా తయారైతే, ఇది మానవ శరీరంలో అన్ని కణాలను నింపేస్తుంది మరియు భౌతిక మానవ కణాలు—ఏవైతే అత్యంత అయోగ్యమైన కణాలో వాటిని అణచివేస్తుంది. ఎప్పుడైతే ఈ కణాలు అణచివేయబడతాయో, అవి ఇకపై జీవక్రియకు లోను కావు. చివరికి, మానవ భౌతిక కణాలు పూర్తిగా భర్తీ చేయబడతాయి. అయినప్పటికీ, నేను చెప్పడం అనేది తేలిక. కృషిలో ఈ స్థితికి రావడం అనేది క్రమమైన మరియు నెమ్మదైన ప్రక్రియ. మీ కృషి ఈ స్థితికి చేరుకునేటప్పటికి, ఉన్నత-శక్తి పదార్థం మీ శరీరంలో అన్ని కణాలను భర్తీ చేసేస్తుంది. దాన్ని గురించి ఆలోచించండి: మీ యొక్క శరీరం ఇంకా పంచ భూతముల చేతనే తయారు చేయబడిందా? ఇది ఇంకా మనయొక్క ఈ పరిమాణంలోని వచ్చిన పదార్థమేనా? ఇది ఇప్పటికే ఇతర పరిమాణాల నుండి సేకరించబడిన ఉన్నత-శక్తి పదార్థంచేత చేయబడింది. *డ* మూలకం కూడా ఇతర పరిమాణంలో ఉండే పదార్థం. ఇది మన పరిమాణం యొక్క ఈ కాల క్షేత్రం చేత పరిమితం చేయబడదు.

ఆధునిక విజ్ఞాన శాస్త్రం కాలానికి ఒక క్షేత్రం ఉంటుందని నమ్ముతుంది. ఏదైనా విషయం

ఆ కాల-క్షేత్రం పరిధిలోని లేదంటే, అది ఆ కాలంచేత పరిమితం చేయబడదు. ఇతర పరిమాణాల్లో, కాల-ప్రమాణాలు అనే భావన మన ఇక్కడి వాటికి భిన్నంగా ఉంటాయి. ఇక్కడి కాలం ఇతర పరిమాణాల్లో ఉన్న పదార్థాన్ని ఎలా క్రమబద్ధం చేయగలదు? ఎట్టి పరిస్థితుల్లోనూ చేయదు. దాని గురించి ఆలోచించండి, అందరూ: అప్పటికే మీరు ఆ పంచ భూతములని అధిగమించి ఉండి ఉండరా? మీ యొక్క శరీరం ఇంకా ఒక మామూలు మనిషిది అయ్యుంటుందా? ఇది అలా కచ్చితంగా కాదు, కాని సామాన్య మానవులు ఆ తేడా చెప్పలేరు. ఒకరి శరీరం ఇంత మేరకు రూపాంతరం చెందినా గాని, ఇది కృషి సాధనకు ముగింపు కాదు. ఒకరు కృషిలో ఇంకా ఉన్నతమైన స్థాయిల వైపు అవరోధాలు తొలగించు కోవడం కొనసాగించవలసిన అవసరం ఉంది. ఈ విధంగా, ఒకరు మామూలు మనుషుల మధ్య ఇంకా కృషి సాధన చేస్తూనే ఉండాల్సి ఉంది; మనుషులు ఈ వ్యక్తిని చూడలేకపోతే అది పనికిరాదు.

ఆ తరువాత ఏం జరుగుతుంది? కృషి సాధన చేసే క్రమంలో ఈ వ్యక్తియొక్క అణు స్థాయిలో అన్ని కణాలు ఉన్నత-శక్తి పదార్థంచేత భర్తీ చేయబడినా గాని, పరమాణువులు వాటి కలయికల క్రమాన్నే కలిగి ఉంటాయి, అణు సంబంధిత కలయికలు మరియు పరమాణు సంబంధిత ఆకృతులు మార్పు చెందవు. కణాలయొక్క అణు సంబంధిత కలయికలు ఎటువంటి స్థితిలో ఉంటాయంటే, వాటిని ముట్టుకుంటే మెత్తగా అనిపిస్తుంది. ఎముకల యొక్క అణు సంబంధిత కలయికలు అత్యంత సాంద్రత కలిగి ఉంటాయి మరియు ఎముకలు గట్టిగా ఉంటాయి. నెత్తుటి కణాల యొక్క సాంద్రత చాలా తక్కువగా ఉంటుంది, అందుకే అది ద్రవం. ఒక మామూలు మనిషి మీలో జరిగిన మార్పులను మీ బయటి రూపాన్ని చూడటం ద్వారా గుర్తించలేడు, ఎందుకంటే మీ యొక్క కణాల అణువులు ఇంకా వాటియొక్క అసలైన నిర్మాణ క్రమాన్ని మరియు కలయికను కాపాడుకుంటాయి కాబట్టి; వాటియొక్క నిర్మాణ క్రమం మారదు. కాని లోపల ఉన్న శక్తి మారింది. అందువల్ల, ఇప్పటి నుండి ఈ వ్యక్తికి స్వాభావికంగా వయస్సు పైనబడదు, మరియు అతని కణాలు చనిపోవు. అనుగుణంగా, అతడు ఎల్లప్పుడూ పడుచుగానే ఉండిపోతాడు. కృషి సాధన ప్రక్రియలో, ఒకరు పడుచుగా కనబడతారు మరియు, చివరకు, అలాగే ఉండిపోతారు.

అవశ్యంగా, ఒక కారు ఒకరి శరీరాన్ని గుద్దినప్పుడు వాళ్ళ ఎముకలు ఇంకా విరగొచ్చు. కత్తితో కోస్తే వాళ్ళకి ఇంకా రక్తం కారుతుంది, ఎందుచేతనంటే వాళ్ళ యొక్క అణు సంబంధిత కలయికలు మారలేదు కాబట్టి. కేవలం ఏమిటంటే కణాలు స్వాభావికంగా చనిపోవు మరియు

ప్రకృతి పరంగా వయస్సు మళ్లదు. జీవక్రియ ఉండదు. దీన్నే మనం "పంచ భూతములను అధిగమించడం" అని అంటాము. ఇది ఏ రకంగా మూడనమ్మకం? దీన్ని శాస్త్రీయ విజ్ఞాన సూత్రాలద్వారా కూడా వివరించవచ్చు. కొంతమంది దీన్ని వివరించలేరు, అందుకే వాళ్ళు నిర్లక్ష్యమైన వ్యాఖ్యానాలు చేస్తారు. ఇతరులు అందువల్ల వాళ్ళు మూడనమ్మకాలను ప్రచారం చేస్తున్నారని అంటారు. ఈ ప్రవచనం మతంనుండి వచ్చింది కావున, అది ఆధునిక *ఛిగొంగ్* తయారు చేసిన ఒక పదం కాదు.

"ముల్లోకాలను అధిగమించడం" అంటే ఏమిటి? నేను ఇంతకు ముందు రోజు ప్రస్తావించాను *గొంగ్* ను పెంచుకోడానికి కీలకమైనది మన *షిన్ షింగ్* ను కృషి చేయడంలో మరియు విశ్వంయొక్క లక్షణాలకు సమీకృతం కావడంలో ఉంది అని. అప్పుడు విశ్వంయొక్క లక్షణం మిమ్మల్ని నిర్బంధించదు. ఒక్కసారి మీరు *షిన్ షింగ్* ను అభివృద్ధి చేస్తే, ఆ *డ* మూలకం నిరంతరం ఉన్నత స్థాయికి పైకి ఎదుగుతూ ఉండే *గొంగ్* గా రూపాంతరం చెందుతుంది, తద్వారా *గొంగ్* ఒక స్తంభంగా ఏర్పడుతుంది. ఈ *గొంగ్* స్తంభంయొక్క ఎత్తు ఎంతైతే ఉంటుందో, అదే మీ యొక్క శక్తి స్థాయి యొక్క ఎత్తు. ఇటువంటి సూక్తి ఒకటి ఉంది; "ఆ మహత్తరమైన ఫా అనేది అపారమైనది." దీన్ని కృషి చేయడం పూర్తిగా మీ హృదయం మీదే ఆధారపడి ఉంది. మీ కృషి సాధన ఎంత ఎత్తుకు చేరుకోగలదో, ఇదంతా మీ యొక్క సహనము మరియు మీ యొక్క కష్టాలను భరించే సామర్థ్యం మీద ఆధారపడి ఉంటుంది. మీ స్వంత తెల్లని పదార్థాన్ని వాడేసి ఉంటే, మీరు కష్టాలను ఎదుర్కోవడం ద్వారా మీ నల్లని పదార్థాన్ని తెల్లని పదార్థంగా రూపాంతరం చేయవచ్చు. ఇది ఇంకా సరిపోకపోతే, మీరు మీ యొక్క స్నేహితులు లేక బంధువులు ఎవరైతే కృషి సాధన చేయరో వాళ్ళ పాపాలను మోయవచ్చు, మరియు ఈ విధంగా మీరు ఇంకా *గొంగ్* ను పెంచుకోగలరు. దీనికి ఒకరు కృషి సాధనలో అత్యంత ఉన్నతమైన స్థాయికి చేరుకుని ఉండాల్సిన అవసరం ఉంది; ఒక సాధారణమైన సాధకుడు బంధువుల యొక్క పాపాలను భరించాలని అనుకోకూడదు. అంత పెద్ద మొత్తంలో కర్మ అంటే, ఒక సగటు మనిషి కృషిలో సాఫల్యం సాధించలేడు. నేను ఇక్కడ విభిన్న స్థాయిలలోని సూత్రాలను వివరిస్తున్నాను.

మతాలు ప్రస్తావించే ముల్లోకాలను సూచించేది స్వర్గలోకం యొక్క తొమ్మిది స్థాయిలు లేక స్వర్గలోకం యొక్క ముప్పై మూడు స్థాయిలను గురించే – అనగా, స్వర్గం, భూమి, మరియు పాతాళము, అవి మూడు లోకాల్లో ఉన్న అన్ని జీవులను కలుపుకొని. ఈ ముప్పై మూడు

స్థాయిల స్వర్గాల్లో ఉన్న అన్ని జీవులు "సంసారం" యొక్క పునర్జన్మ చక్రంద్వారా వెళ్లాల్సి ఉంటుందని వాళ్ళు నమ్ముతారు. "సంసారం" అంటే ఒకరు ఈ జన్మలో మానవుడు అని అర్థం, మరియు ఒకరు వచ్చే జన్మలో ఒక జంతువు కావచ్చు. బౌద్ధమతంలో ఇలా చెప్పబడింది: "ఒకరు ఈ జన్మలో ఉన్న స్వల్పమైన కాలాన్ని సరిగ్గా వినియోగించుకోవాలి. మీరు కృషి సాధన ఇప్పుడు చేయకపోతే ఇంకెప్పుడు చేస్తారు?" ఇది ఎందుకంటే జంతువులు కృషి సాధన అనేది చేయడం నిషేధించడమైనది కాబట్టి, మరియు అవి ఫా వినడం కూడా చేయకూడదు. అవి కృషి సాధన చేసినా గాని, అవి కృషిలో సరైన ఫలసిద్ధి [3] సాధించలేవు. వాటి *గొంగ్* స్థాయి ఉన్నతంగా అయితే, స్వర్గలోకం వాటిని చంపేస్తుంది. మీకు కొన్ని వందల సంవత్సరాల వరకు మానవ శరీరం అనేది రాకపోవచ్చు; బహుశ ఒక వెయ్యి సంవత్సరాలలో మీరు దాన్ని పొందవచ్చు. ఒక్కసారి మీరు మానవ శరీరాన్ని పొందిన తరువాత, దాన్ని ఎలా కాపాడుకోవాలో కూడా మీకు తెలీదు. మీరు ఒక రాతి బండగా పునర్జన్మ ఎత్తితే, మీరు పదివేల సంవత్సరాల వరకు బయటకు రాలేరు. ఆ భాగం రాతి బండను పగలగొట్టలేక పోయినా లేక వాతావరణంచేత శిథిలం అవ్వకపోయినా, మీరు ఎప్పటికీ బయటపడ లేరు. మానవ శరీరాన్ని పొందడం అనేది ఎంతో కష్టం! ఒక వ్యక్తి నిజంగా *ఫా* పొందగలిగితే, ఆ వ్యక్తి బేషరతుగా ఎంతో అదృష్టవంతుడు. ఒక మానవ శరీరాన్ని పొందడం అనేది కష్టం–దీనికి ఇదే అర్థం.

కృషి సాధనలో మనం స్థాయిల విషయాన్ని గురించి పట్టించుకుంటాం, ఇది పూర్తిగా ఒకరి స్వంత కృషి సాధన మీద ఆధారపడి ఉంది. మీరు ముల్లోకాలను అధిగమించాలి అనుకుంటే మరియు మీ యొక్క *గొంగ్* స్తంభం చాలా ఉన్నత స్థాయికి కృషి చేయబడి ఉంటే, మీరు ముల్లోకాలను దాటినట్టే కద? కూర్చొని ధ్యానం చేస్తున్నప్పుడు ఎవరిదైనా ప్రాథమిక ఆత్మ వాళ్ళ శరీరాన్ని వదలి వెళితే, అది వెంటనే చాలా ఉన్నత స్థాయికి చేరుకోగలదు. ఇక సాధకుడు తన అనుభవాల పత్రంలో ఇలా రాశాడు, "టీచర్,[4] నేను స్వర్గం యొక్క అనేకమైన స్థాయిలను చేరుకున్నాను, మరియు కొన్ని దృశ్యాలను చూసాను." నేను అతన్ని ఇంకా పైకి ఎక్కమని చెప్పాను. అతను "నా వల్ల కాదు. ఇంకా పైకి వెళ్లటానికి సాహసించలేను, నేను ఇక పైకి వెళ్లలేకపోతున్నాను" అని అన్నాడు.

[3] ఫల సిద్ధి Right Fruit—బుద్ధ పాఠశాలలో ఫలసిద్ధి ప్రాప్తి.

[4] గురువు Teacher—(మాస్టర్ అని కూడా పిలుస్తారు) చైనాలో మర్యాద సూచకంగా బోధకుడిని సంబోధించే విధానం.

ఎందుకని? ఇది ఎందుచేతనంటే అతడియొక్క *గొంగ్* స్తంభం కేవలం అంత ఎత్తే ఉంది కాబట్టి, మరియు అతడు తన యొక్క *గొంగ్* స్తంభం పైన కూర్చొని అక్కడికి చేరుకున్నాడు. బౌద్ధమతం ప్రస్తావించే ఫలసిద్ధి ఏదైతే ఉందో అదే ఇది, మరియు అతడి కృషి ఆ హోదాకు చేరుకుంది. ఒక సాధకుడికి, అయినప్పటికి, ఒకరియొక్క ఫలసిద్ధి కి అది ఇంకా శిఖరాగ్రం కాదు. ఒకరు ఇంకా నిరంతరం పైకి వెళ్తూ ఉన్నారు మరియు వాళ్లను వాళ్ళు నిరంతరం అభివృద్ధి పరచుకుంటూ ఉంటారు. మీ *గొంగ్* స్తంభం ముల్లోకాల యొక్క పరిధికి అతీతంగా చేరుకుంటే, మీరు ముల్లోకాలకు అతీతంగా లేరా? మేము పరిశోధించాము మరియు కనుగొన్నాము ఏమిటంటే మతాల్లో ఉదహరించిన ముల్లోకాలు అనేవి కేవలం మన తొమ్మిది ప్రధానమైన గ్రహాల పరిమితిలో ఉన్నవే అని. కొంతమంది మనుషులు పది ప్రధానమైన గ్రహాలను గురించి మాట్లాడుతారు. నేను చెప్పగలను అది అసలు నిజమే కాదని. నేను కనుగొన్నది ఏమిటంటే గతంలో ఆ కొంతమంది *చిగొంగ్* గురువులకు చాలా ఎత్తైన గొంగ్ స్తంభం ఉండేదని అది పాలపుంతకు అతీతంగా చేరుకుందని; అవి ఆ ముల్లోకాలకు అతీతంగా చాలా దూరానికి చేరుకున్నాయి. నేను ఇప్పుడే ఆ ముల్లోకాలను అధిగమించడం గురించి మాట్లాడాను. అది వాస్తవానికి స్థాయిలకి సంబంధించిన ఒక విషయం.

యత్నానికి సంబంధించిన విషయం

చాలామంది మన సాధన స్థలానికి యత్నం అనే బంధంతో వస్తారు. కొంతమంది అతీంద్రియ సామర్థ్యాలను పొందాలని వస్తారు; కొంతమంది కొన్ని సిద్ధాంతాలని వినాలని వస్తారు; కొంతమంది వ్యాధులు నయం కావాలని; మరి కొంతమంది ఫాలున్ కూడా సంపాదించాలి అని కూడా అనుకుంటారు. అన్నిరకాల మనస్తత్వాలు ఉన్నాయి. ఇంకా, ఇతరులు అంటారు: “మా కుటుంబంలో ఒకరు ఉపన్యాసం వినడానికి ఇక్కడ లేరు. నేను కొంచెం దక్షిణ ఇస్తాను, మరియు దయచేసి అతనికి ఒక ఫాలున్ ఇవ్వండి.” మాకు అనేకమైన తరాలు, అత్యంత దీర్ఘమైన కాలం తరువాత, మరియు భయం కొలిపే వంటి సంఖ్యలోని సంవత్సరాలు పట్టింది ఈ ఫాలున్ ని తయారు చేయడానికి. ఒక ఫాలున్ ను కొన్ని డజన్ల యుయన్లతో [5]ఎలా కొనగలరు? మీ అందరికి ఎటువంటి ఆంక్షలు లేకుండా దీన్ని ఎందుకు ఇవ్వగలం? ఇది ఎందుకంటే మీరందరూ సాధకులు కావాలి అనుకుంటున్నారు కాబట్టి. ఈ హృదయాన్ని ఎంత మొత్తం డబ్బైనా కొనలేదు. కేవలం మీ బుద్ధ-గుణం ఉద్భవిస్తేనే

[5] యుయన్ *yuan* (yu-en)—చైనా దేశపు ద్రవ్యమునకు(కరెన్సీ) ఒక్క ఎకాంశం (సుమారుగా = USD$ 0.12)

మనం ఇలా చేయగలం. మీరు యత్నం అనే బంధాన్ని పట్టుకుని వేళ్లాడుతున్నారు. మీరందరూ కేవలం దీని కోసమేనా ఇక్కడికి వచ్చేది? నా యొక్క ఫాషన్[6] కి ఇంకొక పరిమాణంలో మీ మనస్సులో ఉన్నది అంతా తెలుసు. ఈ రెండు కాల-ప్రమాణాల భావనల్లో భేదం ఉంటుంది కాబట్టి, మీ యొక్క ఆలోచనలు పుట్టడం అనేదాన్ని, వేరే పరిమాణంలో చాలా నెమ్మదైన ప్రక్రియగా చూడబడుతుంది. మీరు దాని గురించి ఆలోచించక ముందే దానికి అంతా తెలిసిపోతుంది. అందువల్ల, మీరు మీ తప్పుడు ఆలోచనలన్నీ విడనాడాలి. ఆ బుద్ధ పాఠశాల విధిచేత ముందే నిర్ణయించబడ్డ సంబంధాన్ని నమ్ముతుంది. ఇక్కడికి అందరూ విధిచేత నిర్ణయించబడిన సంబంధం కారణంగానే వస్తారు. మీరు దాన్ని పొందారు అంటే, బహుశ మీరు దాన్ని పొందాల్సి ఉందేమో. అందుకే మీరు దీన్ని అమూల్యంగా పదిల పరచుకొని ఎటువంటి యత్నాలకి బంధాన్ని కలిగి ఉండకూడదు.

గతకాలపు మత సంబంధమైన కృషి సాధనలో బుద్ధ పాఠశాల శూన్య భావాన్ని కావాలి అనేది. ఎవ్వరూ దేన్ని గురించి ఆలోచించకూడదు మరియు శూన్యత యొక్క ద్వారంలోకి ప్రవేశించాలి. ధాహో పాఠశాల ఏమీ లేనితనాన్ని బోధించింది, ఎందుకంటే ఏమీ లేదు కాబట్టి. ఒకరు దేన్ని కావాలని అనుకోకూడదు, మరియు దేన్ని యత్నించకూడదు. ఒక సాధకుడు తను కేవలం సాధన మీదే దృష్టి ఉంచాలి అని నమ్ముతాడు, గొంగ్ పొందడాన్ని పట్టించుకోకుండా. కృషిలోను మరియు సాధనలోనూ ఒకరు ఎటువంటి ఉద్దేశం లేని స్థితిలో ఉండాలి. మీరు మీ షిన్ *పింగ్* కృషి మీద దృష్టి కేంద్రీకరించినంత కాలం మీ స్థాయిలో అభివృద్ధులను సాధిస్తారు మరియు తప్పకుండా మీరు పొందవలసి ఉన్నవాటిని అన్నీ పొందుతారు. మీరు దేన్ని అయినా గాని వదులుకోలేకపోతే, అది కూడా ఒక బంధం కాదా? ఒక్కసారిగా మేం ఇక్కడ అంత ఉన్నత-స్థాయి ఫా బోధించాం, ఏమైనా గాని, మీ యొక్క షిన్ *పింగ్* ఆవశ్యకత కూడా, తప్పకుండా, ఉన్నత ప్రమాణం గలదిగా ఉండాలి. అందువల్ల, ఒకరు ఫా నేర్చుకోవడానికి యత్నం అనే బంధంతో రాకూడదు.

అందరి యెడల బాధ్యతాయుతంగా ఉండడానికి, మనం మిమ్మల్ని సరైన మార్గంలో నడిపిస్తాం, మరియు మీకు ఈ ఫా తప్పకుండా క్షుణ్ణంగా వివరిందాలి. ఎవరైనా దివ్య దృష్టి యత్నించినప్పుడు, అది దానంతట అదే నిరోధించబడుతుంది మరియు మూసి వేయబడుతుంది. అంతే కాకుండా,

[6] ఫాషన్ *fashen* (fah-shun)—"ధర్మ దేహం"; *గొంగ్* మరియు ఫా చేత తయారు చేయబడిన ఒక శరీరం.

నేను అందరికి చెబుతోంది ఏమిటి అంటే ఒకరు తమ ముల్లోకాలలోని-ఫా కృషి సాధనలో అభివృద్ధి చేసిన అన్ని అతీంద్రియ సామర్థ్యాలు, ఈ భౌతిక శరీరంయొక్క మౌలికమైన, జన్మసిద్ధ సామర్థ్యాలు. ఈ రోజుల్లో వీటిని అతీంద్రియ సామర్థ్యాలూ అంటున్నాము. ఇవి కేవలం మనయొక్క ఈ పరిమాణంలోనే పనిచేయగలవు మరియు మామూలు మనుషులను లొంగదీయగలవు. మీరు ఇటువంటి చిన్న యుక్తుల వెంట దేని కోసం పడడం? మీరు దాని వెంట దీని వెంట పడతారు, కాని ముల్లోకాలలోని-ఫా కృషి సాధనను దాటి వెళ్లిన తరువాత అవి ఇతర పరిమాణాల్లో పని చేయవు. ముల్లోకాతీత-ఫా కృషి సాధన సమయానికి, ఈ అతీంద్రియ సామర్థ్యాలన్నిటిని తప్పకుండా విడిచిపెట్టాలి మరియు ఒక లోతైన పరిమాణంలోకి భద్రపరిచేందుకు కుదించి వేయాలి. భవిష్యత్తులో, అవి మీ యొక్క కృషి సాధనకు ఒక రికార్డుగా పని చేస్తాయి, అవి కేవలం ఆ చిన్న అవసరానికే పనికి వస్తాయి.

ముల్లోకాతీత-ఫా ను చేరుకున్న తరువాత, ఒకరు తప్పక కృషిని మరలా మొదటి నుండి ప్రారంభించాలి. నేను ఇప్పుడు సూచించినట్టు ఒకరి శరీరం పంచ భూతములను అధిగమించినదై ఉంటుంది. ఇదొక బుద్ధ-శరీరం. అటువంటి శరీరాన్ని బుద్ధ-శరీరం అని అనకూడదా? ఈ బుద్ధ-శరీరం మరల తిరిగి కృషి సాధనను మొదటి నుండి చెయ్యాలి మరియు అతీంద్రియ సామర్థ్యాలను కూడా తిరిగి అభివృద్ధి చేసుకోవాలి. "అతీంద్రియ సామర్థ్యాలు" అని కాకుండా ఇవి ఇప్పుడు "బుద్ధ ఫా యొక్క దివ్య శక్తులు" అని పిలవబడతాయి. ఇవి అపరిమితమైన శక్తి గలవి మరియు విభిన్న పరిమాణాలపై పనిచేయగలవు, నిజంగా ప్రభావితంగా ఉండగలవు. అతీంద్రియ సామర్థ్యాల వెంట మీరు పడడంవల్ల ఏం లాభం? ఎవరైతే అతీంద్రియ సామర్థ్యాల వెంటపడతారో వాళ్ళ విషయానికి వస్తే, మీరు వాటిని వాడాలని మరియు మామూలు మనుషుల మధ్య వాటిని ప్రదర్శించాలని యోచించడం లేదా? లేకపోతే, అవి మీకు ఎందుకు కావాలి? ఇవి అదృశ్యమైనవి, మరియు స్పర్శించలేనివి. కేవలం అలంకార నిమిత్తమే అయినా కూడా, ఒకరు అందంగా కనపడేదానికోసం వెతుకుతారు. మీకు ఎక్కడో అంతర్లీనంగా వాటిని ఉపయోగించాలనే కోరిక ఉంది అనేది కచ్చితంగా చెప్పొచ్చు. సామాన్య మానవ నైపుణ్యాలలాగ వాటి కోసం యత్నించకూడదు. ఇవి పూర్తిగా అతీంద్రియమైనటువంటివి, మరియు వాటిని మీరు మామూలు మనుషుల మధ్య ప్రదర్శించడం నిషేధించబడింది. ప్రదర్శించుకోవడం అనేది దానికి అది ఒక బలమైన బంధం మరియు చాలా చెడ్డ బంధం ఒక సాధకుడు

దీన్ని తప్పకుండా వదిలించుకోవాలి. వాటిద్వారా మీరు ధనం, సంపద కూడగట్టుకోవాలి అనుకున్నా గాని, లేక వాటితో మామూలు మనుషుల మధ్య మీ యొక్క స్వప్రయోజనాలు సాధించాలి అనుకున్నా గాని, ఇది నిషేధించడం అయ్యింది. అది సామాన్య మానవ సమాజాన్ని ఉన్నత స్థాయి విషయాలను ఉపయోగించి భంగపరచడం మరియు నష్టం కలిగించడం అవుతుంది. ఆ ఆలోచన అయితే ఇంకా నీచమైనది. అందువల్లనే, వాటిని ఇష్టానుసారంగా ఉపయోగించడం అనేది నిరాకరించబడింది.

సాధారణంగా అతీంద్రియ సామర్థ్యాలు అభివృద్ధి చెందే అవకాశం రెండు వర్గాల మనుషులకి ఎక్కువ; చిన్న పిల్లలు, మరియు వృద్ధులు. ఇంకా ప్రత్యేకంగా, వయస్సు మళ్లిన మహిళలు సాధారణంగా మామూలు మనుషుల మధ్య బంధాలు లేకుండా మంచి *పిన్ పింగ్* ను కాపాడుకుంటారు. వాళ్ళ యొక్క అతీంద్రియ సామర్థ్యాలు అభివృద్ధి చెందిన తరువాత వాళ్ళు వాటిని ప్రదర్శన చేసుకోవాలి అనే కోరిక లేకుండా, తమని తాము తేలికగా అదుపులో పెట్టుకోగలరు. యువకులకు అతీంద్రియ సామర్థ్యాలు అభివృద్ధి చేసుకోవడం ఎందుకు కష్టం? అతి ముఖ్యంగా, ఒక యువకుడు ఇంకా ఈ సామాన్య మానవ సమాజంలో కొన్ని లక్ష్యాలను సాధించాలని ప్రయత్నం చేయాలనుకుంటాడు! ఒక్కసారి అతనికి అతీంద్రియ సామర్థ్యాలు లభించాక, వాటిని తన లక్ష్యాలను సాధించడానికి ఉపయోగిస్తాడు. వాటిని అతనియొక్క లక్ష్యాలను సాధించడానికి ఉపయోగించడం అనేది పూర్తిగా నిషేధించడమైనది, అందుకే అతడు అతీంద్రియ సామర్థ్యాలను అభివృద్ధి చేయలేడు.

కృషి సాధన అనే విషయం చిన్న పిల్లల ఆట కాదు, లేక ఇది మామూలు మనుషులకి సంబంధించిన ఒక తంత్రం కూడా కాదు–ఇది ఒక చాలా గంభీరమైన విషయం. మీరు కృషి సాధన చెయ్యాలని అనుకోవడం లేక కృషి సాధన చేయగలగడం అనేది పూర్తిగా మీ యొక్క పిన్ *పింగ్* ఎలా అభివృద్ధి చెందుతుంది అనే దాని మీద ఆధారపడి ఉంది. ఎవరైనా అతీంద్రియ సామర్థ్యాలను వాటిని యత్నించడం ద్వారా నిజంగానే పొందగలిగితే అది దారుణంగా ఉంటుంది. మీకు తెలిసిపోతుంది, అతడు కృషిని గూర్చి పట్టించుకోడని లేక ఈ విషయాన్ని గురించి అసలు ఆలోచనే చేయడని. ఎందుకంటే అతడి యొక్క పిన్ *పింగ్* మామూలు మనుషుల స్థాయిలో ఉండి మరియు అతడి అతీంద్రియ సామర్థ్యాలు యత్నించడం ద్వారానే వచ్చేస్తాయి అంటే, అతడు అన్ని రకాల తప్పుడు కార్యాలను చేయవచ్చు. బ్యాంకులో చాలా డబ్బు ఉంటుంది, అతడు అందులో కొంచెం తీసుకోవచ్చు. రోడ్డు మీద చాలా లాటరి టికెట్లు అమ్ముతారు, అతడు మొదటి బహుమతి పొందవచ్చు. ఇలాంటి విషయాలు ఎందుకు జరగలేదు? కొంతమంది *ఛిగొంగ్* గురువులు అంటారు: “అతీంద్రియ సామర్థ్యాలను అభివృద్ధి

చేసుకున్న తరువాత, సద్గుణం అనేది లేకపోతే ఒకరు చాలా తేలిగ్గా చెడు కార్యాలు చేయగలరు." నేను ఇదొక తప్పుడు వ్యాఖ్యానం అని అంటాను—ఇటువంటి పరిస్థితే ఉండదు. మీరు సద్గుణానికి విలువ ఇవ్వకపోతే లేక మీ యొక్క పిన్ *పింగ్* ను కృషి చేయకపోతే, మీరు ఎటువంటి అతీంద్రియ సామర్థ్యాలను అభివృద్ధి చేయరు అంతే. మంచి పిన్ *పింగ్* తో, కొంతమంది వాళ్ళ స్థాయిలో అతీంద్రియ సామర్థ్యాలను అభివృద్ధి చేసుకోగలరు. ఆ తరువాత వాళ్ళు తమని తాము సరిగ్గా వ్యవహరించుకోలేరు మరియు వాళ్ళు చేయకూడని పనులను చేస్తారు. ఈ పరిస్థితి కూడా ఉంటుంది. ఒక్కసారి ఒకరు ఏదైనా తప్పు చేస్తే, ఏమైనప్పటికీ, వాళ్ళ అతీంద్రియ సామర్థ్యాలు బలహీనం అయిపోవడమో లేదా పోవడమో జరుగుతుంది. ఒక్కసారి అవి పోతే, అవి శాశ్వతంగా పోయినట్టే. దాని పైన, ఇంకా చెడ్డ విషయం ఏమిటంటే అవి ఒకరిని బంధాలను పెంచుకునేలా చేస్తుంది.

ఒక *ఛిగొంగ్* గురువు ఇలా చెబుతాడు ఏమిటంటే ఎవరైనా ఒక వ్యక్తి తన సాధనను మూడు లేదా అయిదు రోజులు అధ్యయనం చేస్తే, ఈ వ్యక్తి వ్యాధులను నయం చేయగలడని. ఇదొక వ్యాపార ప్రకటనలా ఉంది మరియు అతన్ని *ఛిగొంగ్* వ్యాపారి అని పిలవాలి. దీని గురించి ఆలోచించండి, అందరు: ఒక మామూలు మనిషిగా ఉండి, మీరు ఇంకొక మనిషియొక్క రోగాన్ని కేవలం మీ *ఛి* ని కొంచెం ప్రసరింపజేసి చికిత్స ఎలా చేయగలరు? ఒక మామూలు మనిషి శరీరంలో కూడా *ఛి* ఉంటుంది, సరిగ్గా మీకు ఉన్నట్టు గానే. మీరు ఇప్పుడే సాధన ప్రారంభించారు, మరియు అది ఏమిటంటే కేవలం మీ యొక్క *లావొ గొంగ్* బిందువు[7] తెరుచుకుంది అంతే, అందువల్ల మీరు *ఛి* ను పీల్చుకోగలరు మరియు విడుదల చేయగలరు. మీరు ఇతర జనాల యొక్క వ్యాధులను చికిత్స చేస్తున్నప్పుడు, వాళ్ళ శరీరంలో కూడా *ఛి* ఉంటుంది. బహుశ వాళ్ళ *ఛి* మీ వ్యాధులకు చికిత్స చేస్తుందేమో! ఒకరి *ఛి* ఇంకొకరి *ఛి* పైన ఆధిపత్యం ఎలా చేయగలదు? *ఛి* అనేది వ్యాధులను అసలు చికిత్స చేయలేదు. దీనికి తోడు, మీరు ఒక రోగికి చికిత్స చేసినప్పుడు, మీరూ ఆ రోగి ఒక క్షేత్రాన్ని ఏర్పరుకుంటారు దీని ద్వారా రోగియొక్క వ్యాధిగ్రస్త *ఛి* అంతా మీ శరీరంలోకి వస్తుంది. అది ఆ రోగి శరీరంలో పాతుకొని ఉన్నా గాని, మీకు కూడా మీ రోగికి ఎంతుందో అంతే ఉంటుంది. మరీ ఎక్కువ వ్యాధిగ్రస్త *ఛి* మిమ్మల్ని కూడా రోగిగా మారుస్తుంది. ఎప్పుడైతే మీరు వ్యాధులను నయం చేయగలను అనుకుంటారో, మీరు రోగులను చూసే సాధనను మొదలు పెడతారు. మీరు విన్నపాలను తిరస్కరించరు మరియు ఒక బంధాన్ని ఏర్పరుకుంటారు. ఎంత ఆనందదాయకంగా ఉంటుంది ఇతరుల వ్యాధులకు చికిత్స చేయగలగడం!

[7] లావొ గొంగ్ (laow-gong) బిందువు—అర చేతి మధ్యలో ఉన్న ఒక ఆక్యుపంక్చర్ బిందువు.

వాళ్ళకి చికిత్స ఎందుకు చేయవచ్చు? దీని గురించి మీరు ఆలోచించ లేదా? బూటకపు *చిగొంగ* గురువులు అందరికి వాళ్ళ శరీరాల మీద ఆత్మ లేక జంతువు ఆవహించి ఉంటుంది. మీరు వాళ్లని నమ్మేలా చేయటానికి, వాళ్ళ యొక్క సందేశాలను కొన్ని మీకు ఇస్తారు మీరు ముగ్గుర్నో, అయిదుగురినో, ఎనిమిది మందినో, లేక పది మందినో రోగులను చికిత్స చేసిన తరువాత ఇవి అయిపోతాయి. ఇది శక్తిని హరించి వేస్తుంది, మరియు ఆ తరువాత ఆ కొంచెం శక్తి కూడా ఇకపై ఉండదు. మీకు మీ స్వంత *గొంగ్* లేదు, అయితే దాన్ని ఎక్కడ నుండి అయినా తెచ్చుకోగలరా? *చిగొంగ్* గురువులుగా మేము అనేకమైన డజన్ల సంవత్సరాలు కృషి సాధన చేసాం. గతంలో కృషి సాధన చేయడం అనేది ఎంతో కష్టంగా ఉండేది. ఒకరు ధర్మభద్ధమైన మార్గాన్ని అనుసరించకుండా వక్రమార్గాన్ని లేక చిన్న దారి పడితే కృషి సాధన చేయడం చాలా కష్టం.

కొంతమంది గొప్ప *చిగొంగ్* గురువులు ప్రసిద్ధిగాంచిన వాళ్ళు అని మీరు విని ఉన్నా గాని, ఆ కొంచెం *గొంగ్* ను అభివృద్ధి చేయడానికి వాళ్ళు దశాబ్దాలుగా కృషి సాధన చేసారు. మీరు ఇప్పటివరకూ కృషి సాధనే చేయలేదు. ఒక్క *చిగొంగ్* తరగతికి వెళ్లి *గొంగ్* ను ఎలా పొందగలరు? అదెలా సాధ్యం? ఆ తరువాత మీరు ఒక బంధాన్ని కూడా పెంచుకుంటారు. ఒక్కసారి ఒక బంధం ఏర్పడింది అంటే, మీరు ఒక వ్యాధిని నయం చేయలేక పోయినప్పుడు మనస్థాపానికి గురౌతారు. ఒకరి యొక్క పేరు ప్రతిష్టను కాపాడుకోడానికి, వ్యాధికి చికిత్స చేస్తున్నప్పుడు ఒకరి మనసులో ఏముంటుంది? "దయచేసి ఈ వ్యాధి నాకు రానిచ్చి ఆ విధంగా రోగికి నయం కానివ్వు." ఇది దయా గుణం కారణంగా కాదు, ఎందుకంటే ఒకరి పేరు ప్రతిష్ట మరియు స్వప్రయోజనం మీద బంధం అస్సలు విడిచిపెట్టలేదు కాబట్టి. ఈ వ్యక్తి కొంచెం అయినా దయా గుణాన్ని అభివృద్ధి చేసుకోలేకపోతాడు. తన పరువు పోతుందని అతనికి భయం. తన పరువును నిలబెట్టు కొనేందుకు అతను ఈ వ్యాధి తనకు వచ్చినా పర్వాలేదని అనుకుంటాడు. ఎంత బలమైన బంధం పేరు ప్రతిష్ఠ మీద! ఎప్పుడైతే ఈ కోరిక కోరడం జరిగిందో, ఆ వ్యాధి అతని శరీరానికి ఒక్కసారిగా బదిలీ చేయబడుతుంది–అది నిజంగానే జరుగుతుంది. ఆ రోగి నయం అయిపోగా ఇతడు వ్యాధితో ఇంటికి వెళ్తాడు. రోగిని చూసిన తరువాత, ఇతను ఇంటి వద్ద బాధ అనుభవిస్తాడు. ఇతను ఒక రోగాన్ని నయం చేసాను అనుకుంటాడు. మిగతా వాళ్లందరూ ఇతన్ని చిగొంగ్ గురువు అని అంటు ఉన్నప్పుడు, ఇతడు సంతోష పడిపోతాడు మరియు చాలా ప్రసన్నుడౌతాడు. ఇదీ ఒక బంధం కాదా? ఒక రోగాన్ని నయం చేయలేక పోయినప్పుడు, ఇతడు తలవంచుకొని నీరస పడిపోతాడు.

ఇదంతా అతడి పరువు ప్రతిష్ట మరియు స్వప్రయోజనం మీద బంధం కారణంగా జరగలేదా? దీనికి తోడు, మొత్తం వ్యాధిగ్రస్త ఛి అతడి రోగుల నుండి అతని శరీరానికి వచ్చేస్తుంది. ఆ బూటకపు *ఛిగోంగ్* గురువులు అతనికి దాన్ని తన శరీరంలో నుండి ఎలా తీసెయ్యాలో నేర్పించినా గాని, నేను చెబుతున్నాను అతను ముమ్మాటికి దాన్ని తీయలేడు, కొంచెం కూడా కాదు, ఎందుకంటే అతనికి చెడు ఛి నుండి మంచి ఛి ని వేరుగా గుర్తించే సామర్థ్యం లేదు. సమయం గడిచే కొలది, అతని యొక్క శరీరం లోపల మొత్తం నల్లగా అవుతుంది, మరియు అదే కర్మ అంటే.

మీరు నిజంగా కృషి సాధన చెయ్యాలనుకుంటే, అది ఒక కఠినమైన పరీక్ష కాబోతుంది. దాని గురించి మీరు ఏం చేస్తారు? కర్మని తెల్లని పదార్థంగా మార్చడానికి మీరు ఎంత బాధపడవలసి ఉంటుంది? ఇది చాలా కష్టం. అతి ముఖ్యంగా, ఒకరి జన్మ సిద్ధమైన స్వభావం ఎంత మేలైనది ఐతే, ఈ విషయాన్ని ఎదుర్కోవడం అంత తేలిక అవుతుంది. కొంతమంది మనుషులు ఎప్పుడూ వ్యాధులకు చికిత్స చేయాలని ప్రయత్నం చేస్తుంటారు. మీకు ఏమైనా ఒక కోరిక ఉంటే, ఒక జంతువు దాన్ని చూస్తుంది మరియు మిమ్మల్ని ఆవహించడానికి వస్తుంది. ఇదే జంతువు లేక ఆత్మయొక్క ఆవాహనం. మీకు వ్యాధులను చికిత్స చెయ్యాలని లేదు? ఇది చేయడానికి అది మీకు సహాయం చేస్తుంది. కాని మీరు వ్యాధిని చికిత్స చేయడానికి అది కారణం అనేది లేకుండా సహాయం చేయదు. నష్టం లేకుండా, లాభం లేదు. ఇది చాలా ప్రమాదకరం, మీరు చివరికి దాన్ని ఆహ్వానించడం చేస్తారు. మీరు మీ యొక్క కృషి సాధన ఎలా కొనసాగిస్తారు? అది అంతా ముగిసిపోతుంది.

కొంతమంది జన్మ సిద్ధమైన మంచి స్వభావం గల వాళ్ళు తమ జన్మసిద్ధ స్వభావాన్ని ఇతరులతో కర్మ కోసం మార్పిడి చేసుకుంటారు. ఆ వ్యక్తికి వ్యాధి ఉంది మరియు చాలా కర్మ ఉంది. తీవ్రమైన ఒక వ్యాధి గల ఒక రోగికి మీరు చికిత్స చేస్తే, చికిత్స చేసిన తరువాత మీరు ఇంట్లో చాలా అసౌకర్యాన్ని అనుభవిస్తారు. గతంలో, చాలామంది ఒక రోగిని చూసిన తరువాత ఈ విధంగానే అనుభూతి పొందారు: ఆ రోగి కోలుకుంటున్నాడు, కాని మీరు మాత్రం ఇంట్లో చాలా అనారోగ్యంతో ఉన్నారు. సమయం గడిచే కొలది, ఇంకా ఎక్కువ కర్మ మీకు రవాణా అవుతుంది; మీరు ఇతరులకు కర్మకు బదులుగా *డ* ను ఇస్తారు. నష్టం లేకుండా, లాభం లేదు. మీకు వచ్చేది అనారోగ్యం అయినా గాని, కర్మ అనేదాన్ని *డ* తోనే చెల్లించాల్సిందే. ఈ విశ్వంలో ఈ సూత్రం ఉంది అదేమిటంటే మీకు కావలసిఉంది ఇదే అయినంత కాలం మిమ్మల్ని ఎవ్వరూ ఆపరు, మీరు మంచివాళ్లు అని కూడా ఎవ్వరూ అనరు. ఈ విశ్వంలో ఒక నిర్దిష్టమైన నియమం ఉంది, అదేమిటంటే, ఎవరికైతే ఎక్కువ కర్మ

ఉందో అతడు ఒక చెడ్డ మనిషి. మీరు మీ యొక్క జన్మ సిద్ధమైన సుగుణాన్ని ఇంకొక వ్యక్తికి కర్మకు బదులుగా ఇచ్చేస్తున్నారు. ఇంకా ఎక్కువ కర్మతో, మీరు కృషి సాధన ఎలా చేయగలరు? మీ యొక్క జన్మసిద్ధ స్వభావం ఆ వ్యక్తి ద్వారా పూర్తిగా నాశనం చేయబడుతుంది. ఇది భయానకంగా లేదు? ఆ వ్యక్తి యొక్క అనారోగ్యం పోయింది; అతను ఇప్పుడు సౌఖ్యవంతంగా అనుభూతి పొందుతాడు, కాని మీరు మాత్రం ఇంట్లో బాధపడుతున్నారు. మీరు ఇద్దరు కేన్సర్ రోగులకు చికిత్స చేస్తే, మీరే వాళ్ళ స్థానాన్ని తీసుకోవాల్సి వస్తుంది. ఇది ప్రమాదకరం కాదా? ఇది ఈ విధంగానే ఉంటుంది, మరియు చాలామంది మనుషులకి ఈ నిజం తెలీదు.

కొంతమంది బూటకపు *ఛిగొంగ్* గురువులు చాలా ప్రసిద్ధిగాంచిన వాళ్ళు అనేదాన్ని చూసి మోస పోవద్దు. ఒక పేరు-గాంచిన మనిషికి అన్ని విషయాలూ బాగా తెలియాలి అని ఏమీ లేదు. మామూలు మనుషులకి ఏం తెలుసు? ఒక్కసారి ఏ విషయాన్నైనా పొగడ్తలతో ఎత్తేస్తే, వాళ్ళు వాటిని అంగీకరిస్తారు. వాళ్ళు ఇప్పుడు అటువంటి విషయాలు చేయడాన్ని మీరు తెలుసుకున్నా గాని, వాళ్ళు కేవలం ఇతరులకే కాదు, వాళ్ళకి వాళ్ళే హాని చేసుకుంటున్నారు. ఇంకా ఒకటి లేక రెండు సంవత్సరాల్లో మీరే చూడవచ్చు వాళ్ళకి ఏమవుతుందో. కృషి సాధన అనేదాన్ని ఈ విధంగా చెడగొట్టకూడదు. కృషి సాధన వ్యాధులను నయం చేయగలదు, కాని దీన్ని వ్యాధిని చికిత్స చెయ్యాలనే ఉద్దేశ్యంతో ఉపయోగించకూడదు. ఇది ఏదో ఒక అతీంద్రియమైనది ఒక సామాన్య మానవుడియొక్క తంత్రాలకి బదులుగా. మీరు దీన్ని అనాలోచితంగా నాశనం చేయడం అనేది పూర్తిగా నిషేధించడం అయ్యింది. ఈ రోజుల్లో కొంతమంది బూటకపు *ఛిగొంగ్* గురువులు విషయాలను గందరగోళం చేసేశారు, మరియు *ఛిగొంగ్* ను ప్రతిష్ట లేక ధనాన్ని పొందు పరచుకునే ఒక సాధనంగా ఉపయోగించుకుంటున్నారు. వాళ్ళు వాళ్ళ యొక్క దుష్ట ప్రభావాన్ని వ్యాప్తి చేసుకుంటున్న భక్తి సమూహాలు(cults), మరియు ఆ స్వచ్ఛమైన *ఛిగొంగ్* గురువులకంటే వాళ్ళు సంఖ్యలో ఎన్నో రెట్లు ఎక్కువగా మించిపోయి ఉన్నారు. మామూలు మనుషులు అందరూ సంగతులను ఈ విధంగానే మాట్లాడుతారు మరియు చేస్తారు, మరియు మీరు వాళ్లని ఊరికే నమ్మేస్తారా? మీరు అనుకోవచ్చు *ఛిగొంగ్* అనేది కేవలం ఆ విధంగానే ఉంటుందని, కాని అది అలా కాదు. నేను చెప్పేది ఒక స్వచ్ఛమైన సూత్రం.

మామూలు మనుషులు మధ్య ఎప్పుడైతే విభిన్నమైన సాంఘిక పరస్పర కలయికలు వివృతం అవుతాయో, ఒకరు స్వయం ప్రయోజనం కోసం తప్పుడు కార్యాలు చేస్తారు మరియు ఇతరులకు ఋణ పడతారు. ఒకరు ఋణాలు తీర్చడానికి కష్టాలను అనుభవించాలి. మీరు ఇష్టానికి ఒక వ్యాధిని చికిత్స చేసారే అనుకోండి. ఒక వ్యాధిని నిజంగా నయం చేయడానికి మీకు ఎలా అనుమతి ఇవ్వబడగలదు? బుద్ధులు అన్ని చోట్లా ఉన్నారు. వాళ్ళు అంత మంది ఉండగా, అటువంటి పని వాళ్లకెందుకు చేయరు? ఒక బుద్ధుడు మొత్తం మానవాళిని సౌఖ్యవంతంగా చేసేస్తే

ఎంత అద్భుతంగా ఉంటుంది! ఆయన ఎందుకు చేయడు? ఒకరు తమ స్వంత కర్మను తిరిగి తీర్చాల్సిందే, మరియు ఎవ్వరూ ఈ సూత్రాన్ని అతిక్రమించడానికి సాహసం చేయరు. కృషి సాధన చేసే క్రమ గమనంలో, ఒక సాధకుడు అప్పుడప్పుడూ ఇంకొక వ్యక్తికి తన దయా గుణం చేత సహాయం చేయవచ్చు; ఏమైనా గాని, అది ఆ వ్యాధిని కేవలం వాయిదా వేస్తుంది అంతే. మీరు ఇప్పుడు బాధ పడకపోతే, మీరు తరువాత బాధ పడతారు. దాంతోపాటు, ఒకరు దాన్ని రూపాంతరం చేయవచ్చును ఎలాగంటే మీరు అనారోగ్యం పాలు అయ్యే దానికి బదులు డబ్బు పోగొట్టుకోవచ్చు లేక ఏదో ఒక ఇబ్బంది కలగొచ్చు. అది అలా ఉండవచ్చు. నిజంగా ఒక మనిషియొక్క కర్మను ఒక్కసారిగా నిర్మూలించడం కేవలం సాధకుల కోసమే చేయవచ్చు, మరియు మామూలు మనుషుల కోసం కాదు. నేను ఇక్కడ కేవలం నా సాధన యొక్క సూత్రాలను మాత్రమే బోధించడం లేదు. నేను యావత్తు విశ్వంయొక్క సూత్రాలను సంబోధిస్తున్నాను, మరియు నేను కృషి సాధకుల సమాజంలో ఉన్న నిజమైన వాస్తవాలను చర్చిస్తున్నాను.

ఇక్కడ, మేము మీకు వ్యాధులను చికిత్స చేయడాన్ని నేర్పించం. మేము మిమ్మల్ని మహత్తరమైన మార్గంలో, ధర్మభద్ధమైన మార్గానికి తీసుకుని వెళుతున్నాము, మరియు మేము మిమ్మల్ని ఉద్ధరిస్తున్నాం. అందువల్ల, నా ప్రసంగాల్లో నేను ఎల్లప్పుడూ ఫాలున్ దాఫా సాధకులు వ్యాధులకు చికిత్సలు చేయడానికి అనుమతి లేదని చెబుతాను. మీరు వ్యాధికి చికిత్స చేస్తే, మీరు ఫాలున్ దాఫా సాధకులు కాదు. ఎందుకంటే మేము మిమ్మల్ని ఒక ధర్మభద్ధమైన మార్గంలోకి తీసుకుని వెళుతున్నాము కాబట్టి, ముల్లోకాలలోని-ఫా కృషి సాధన క్రమంలో మీ యొక్క శరీరం ఉన్నత-శక్తి పదార్థంచేత అది పూర్తిగా రూపాంతరం చేయబడే దాక నిరంతరం శుద్ధి చేయబడుతుంది. మీరు ఆ నల్లని విషయాలను మీ శరీరంలో ఇంకా పోగుచేస్తూనే ఉంటే మీరు కృషి సాధన ఎలా చేయగలరు? ఆ విషయాలన్నీ కర్మ! మీరు కృషి సాధన అనేది అస్సలు చేయనేలేరు. మరీ ఎక్కువ కర్మతో, మీరు దాన్ని భరించలేకపోతారు. మీరు మరీ ఎక్కువగా బాధపడితే, మీరు కృషి సాధన చేయలేక పోతారు. ఇదే దీనికి కారణం. నేను ఈ దాఫా ను జనం మధ్యకు తీసుకువచ్చాను, మరియు మీకు నేను ఏం బోధించానో అనేది ఇంకా మీకు తెలియక పోవచ్చు. ఈ దాఫా ను బహిర్గతం చేయవచ్చు కాబట్టి, దాన్ని కాపాడడానికి కూడా మార్గాలున్నాయి. మీరు ఇతరుల రోగాలకి చికిత్స చేస్తే, కృషి కోసం మీ శరీరానికి ఇచ్చినవి అన్నీ నా ఫాషన్ తిరిగి తీసేసుకుంటుంది. మీరు అనాలోచితంగా ఇంత అమూల్యమైన దాన్ని ప్రతిష్ట మరియు స్వయం-ప్రయోజనం కోసం నాశనం చేయడాన్ని మేము అనుమతించలేం. మీరు ఫా యొక్క ఆవశ్యకతలను అనుసరించకపోతే, మీరు ఫాలున్ దాఫా యొక్క సాధకులు కాదు. ఎందుకంటే మీరు మామూలు

మనుషులుగా ఉండాలి అనుకుంటున్నారు కాబట్టి, మీ శరీరం మామూలు మనుషుల స్థాయికే తిరిగి అమర్చబడుతుంది మరియు చెడు విషయాలు అన్ని మీకు వాపసు ఇవ్వబడతాయి.

నిన్నటి ప్రసంగం తరువాత, మీలో చాలామంది మీ శరీరం మొత్తం తేలిక అయినట్టు అనుభూతిని పొందారు. అయినప్పటికి, తీవ్రమైన వ్యాధులున్న చాలా తక్కువమంది ముందుకు సాగి నిన్నటి రోజు అసౌఖ్యత అనుభూతి చెందడం ఆరంభించారు. నేను నిన్న మీ శరీరంనుండి చెడు విషయాలను తొలగించిన తరువాత, మీలో చాలామంది మీ శరీరం మొత్తం తేలికగా మరియు చాలా సౌఖ్యంగా ఉన్నట్టుగా అనుభూతిని పొందారు. ఏది ఏమైనప్పటికీ, మన విశ్వానికి ఈ సూత్రం ఉంది "నష్టం లేకుండా, లాభం లేదు." మేము మీ కోసం అన్నిటినీ తొలగించలేము. మీరు కొంత కష్టాన్ని కూడా భరించకుండా ఉండడం అనేది పూర్తిగా నిషేధించడమైనది. అంటే, మీ వ్యాధులకు మరియు క్షీణించిన ఆరోగ్యానికి మౌలిక కారణాలను మేము తొలగించాము. కాని మీకు ఒక అనారోగ్యపు క్షేత్రం ఇంకా ఉంది. అతి తక్కువ స్థాయిలో దివ్య నేత్రం తెరుచుకునే ఒక వ్యక్తి మీ శరీరంలో నల్లని ఛి సమూహాలను మరియు బురదలా ఉన్న వ్యాధిగ్రస్త ఛి , ఏదైతే ఎక్కువ సాంద్రత కలిగిన ఒక ఘనీభవించిన నల్లని ఛి యొక్క సమూహమో దాన్ని చూడగలడు. ఒక్కసారి అది విస్తరించింది అంటే, మీ శరీరం అంతటా వ్యాపిస్తుంది.

ఈ రోజునుండి, కొంత మందికి వాళ్ళ శరీరం అంతటా చలిగా అనిపిస్తుంది వాళ్ళు ఏదో ఒక భారమైన రొంపతో బాధ పడుతున్నట్టు అనుభూతిని పొందుతారు, మరియు వాళ్ళ ఎముకలు కూడా నొప్పి పెట్టవచ్చు. మీలో చాలామంది ఎక్కడో ఒక చోట అసౌఖ్యత అనుభూతి పొందుతారు. మీ కాళ్లు నొప్పి పుట్టవచ్చు మరియు మీకు తల తిరుగుతున్నట్లు అనిపించవచ్చు. మీ శరీరంలో వ్యాధిగ్రస్త భాగం, ఏదైతే మీరు ఇంతకుముందు *ఛిగొంగ్* వ్యాయామాల ద్వారా లేక ఒక *ఛిగొంగ్* గురువుద్వారా నయం అయిపోయింది అనుకున్నారో, మళ్లీ అనారోగ్యాన్ని కలిగి ఉంటుంది. ఇది ఎందుకంటే మీకు ఆ *ఛిగొంగ్* గురువు ఆ వ్యాధిని నయం చేయలేదు–అతడు దాన్ని కేవలం వాయిదా వేశాడు అంతే. అది ఇంకా అక్కడే ఉంది మరియు ఆ సమయంలో కాకపోయినా తరువాత అయినా తిరిగి వస్తుంది. మనం తప్పక దాన్ని తవ్వి బయటకు తీయాలి మరియు దాని యొక్క వేరు నుండి సమూలంగా నిర్మూలించాలి. దీంతో, మీ వ్యాధులు తిరిగోచ్చాయని మీకు అనిపించవచ్చు. ఇది మీ కర్మను మౌలికంగా తొలగించడానికే. అందువల్లనే, మీకు ప్రతిచర్యలు అనేవి ఉంటాయి. కొంత మందికి శరీరంలో ఎక్కడో ఒక చోట భౌతికమైన ప్రతిచర్యలు కలగొచ్చు. కొంతమంది ఏదో ఒక విధంగా అసౌఖ్యత అనుభూతి పొందవచ్చు ఎందుకంటే వివిధ రకాల అసౌఖ్యతలు వ్యక్తం అవుతాయి కాబట్టి.

ఇవన్నీ సర్వసాధారణం. నేను అందరికీ చెబుతున్నాను ఏమిటంటే మీకు ఎంత అసౌకర్యంగా ఉన్నా గాని, మీరు ఈ తరగతికి హాజరుకావడం కొనసాగించాలి. ఒక్కసారి ఈ తరగతిలోకి ప్రవేశించిన వెంటనే, మీ వ్యాధి లక్షణాలన్నీ అదృశ్యం అయిపోతాయి మరియు ఎటువంటి ప్రమాదము ఉండదు. అందరికి తెలియజెప్పాల్సిన విషయం ఒక్కటి ఉంది: మీరు "వ్యాధి" చేత ఎంత బాధించబడినా గాని, మీరు రావడం కొనసాగిస్తారని ఆశిస్తున్నాను, ఎందుకంటే ఫా ను పొందడం కష్టం. మీరు చాలా అసౌఖ్యత అనుభవించినప్పుడు, అది సూచిస్తుంది ఏమిటంటే విషయాలు అనేవి పరాకాష్టకు చేరుకున్న తరువాత తిరుగుముఖం పడతాయని. మీ శరీరం మొత్తం శుద్ధి చేయబడుతుంది మరియు అది తప్పకుండా పూర్తిగా శుద్ధి చేయబడాల్సిందే. మీ వ్యాధికి కారణం తొలగించబడింది, మరియు మిగిలింది ఏమిటంటే అది ఈ కొంచెం నల్లని ఛి మాత్రమే, అది దానికదే బయటకు వచ్చి మిమ్మల్ని కొంత కష్టం మరియు కొంత బాధను అనుభవించనిస్తుంది. ఈ పిసరంత కూడా మీరు బాధ పడకుండా ఉండడం అనేది నిషేధించడం అయ్యింది.

సామాన్య మానవ సమాజంలో, ప్రతిష్ట మరియు స్వప్రయోజనం కోసం మీరు ఇతరులతో పోటీ పడతారు. మీరు సరిగ్గా నిద్రపోలేరు లేక తిండి తినలేరు, మరియు మీ శరీరం చాలా దారుణమైన పరిస్థితిలో ఉంది. మీ శరీరాన్ని ఇంకొక పరిమాణం నుండి చూసినప్పుడు, ఎముకలన్నీ నల్లగా ఉంటాయి. ఈ శరీరంతో, దాన్ని మొత్తం ఒక్కసారిగా శుద్ధి చేసినప్పుడు మీకు ఎటువంటి ప్రతిచర్యలు కలగక పోవడం అనేది అసంభవం. అందువల్లనే మీకు ప్రతిచర్యలు ఉంటాయి. కొంతమంది వాంతులు చేసుకుంటారు మరియు విరేచనాలు చేసుకుంటారు. విభిన్నమైన ప్రదేశాలనుండి వచ్చిన చాలామంది సాధకులు ఇంతకుముందు ఈ విషయాన్ని తమ అనుభవాల నివేదికలో ప్రస్తావించారు, "టీచర్, మీ తరగతికి హాజరు అయ్యిన తరువాత నేను ఇంటికి వెళ్లే దారి పొడుగునా టాయిలెట్ కోసం వెతుకుతూనే ఉన్నాను." ఇది ఎందుకంటే మీ యొక్క అంతర్గత అవయవాలు తప్పకుండా శుద్ధి చేయబడాలి కాబట్టి. కొంతమంది వ్యక్తులు నిద్రలోకి వెళ్లిపోవచ్చు మరియు నా ప్రసంగం ముగిసిన వెంటనే మేలుకోవచ్చు. అది అలా ఎందుకు? ఇది ఎందుకంటే వాళ్ళ యొక్క మెదడులో నయం చేయవలసిన వ్యాధులున్నాయి. వాళ్ళ యొక్క మెదడు మీద పని చేయవలసి ఉంటే వాళ్ళు దాన్ని భరించలేరు. అందువల్ల, వాళ్లని మత్తు ఇవ్వబడిన స్థితిలో లేక స్పృహ కోల్పోయేలా ఉంచవలసిన అవసరం ఉంది. అయినప్పటికి, కొంత మందికి నన్ను వినడానికి ఎటువంటి సమస్యా లేదు. వాళ్ళు గాఢంగా నిద్రపోయినా గాని, వాళ్ళు అంతా వింటారు ఒక్క పదాన్ని

కూడా వదలకుండా. వాళ్ళు ఆ తరువాత శక్తివంతంగా అవుతారు, మరియు రెండు రోజులు నిద్ర లేకుండా ఉన్నా గాని వాళ్ళకు నిద్ర రాదు. విభిన్నమైన వ్యాధి లక్షణాలు ఉన్నాయి వీటన్నిటికీ సవరణలు అవసరం. మీ శరీరం యావత్తు శుద్ధి చేయబడుతుంది.

మీరు ఫాలున్ దాఫా యొక్క నిజమైన సాధకులైతే, మరియు మీరు మీ బంధాలను విడిచి పెట్టగలిగినప్పుడు, ఇప్పటి నుండి మీలో అందరికి ప్రతిచర్యలు కలుగుతాయి. ఎవరైతే తమ బంధాలను విడిచిపెట్టలేకపోతారో వాళ్ళు వాటిని వదిలేసామని చెప్పుకోవచ్చు, కాని నిజానికి వాళ్ళు వాటిని వదులుకోలేదు. అందువల్ల దాన్ని సాధించడం చాలా కష్టం. నా ప్రసంగంయొక్క సారాన్ని కొన్నాళ్ళకు తరువాత అర్థం చేసుకునే వాళ్ళు కూడా కొంతమంది ఉన్నారు. వాళ్ళు తమ బంధాలను విడిచిపెట్టడం మొదలు పెడతారు మరియు వాళ్ళ శరీరాలు శుద్ధి చేయబడతాయి. మిగతా వాళ్ళ శరీరాలు అన్ని తేలికగా అనిపిస్తుండగా, ఈ మనుషులు అప్పుడే తమ వ్యాధులను నయం చేసుకుంటూ ఉంటారు మరియు అసౌఖ్యత అనుభవిస్తారు. అల్పమైన జ్ఞానోదయపు నాణ్యత కలిగి ఉండి ఎవరైతే వెనుకబడతారో అటువంటి వాళ్ళు ప్రతి తరగతిలోను ఉంటారు. అందువల్ల, మీరు దేన్ని ఎదుర్కున్నా గాని అంతా సర్వ సాధారణమే. ఇటువంటి పరిస్థితి నేను ఇతర ప్రదేశాల్లో తరగతులు నిర్వహించినప్పుడు ప్రతిసారీ జరిగింది. కొంతమందైతే గొప్ప అస్వస్థతతో ఉంటారు మరియు వాళ్ళ కుర్చీల్లో నుండి కదలకుండా, వాళ్ళకి నయం చెయ్యడానికి నేను డయాసు మీద నుండి కిందికి దిగి రావాలి అని వేచి ఉండేవారు. నేను అది చేసే వాడ్ని కాదు. మీరు ఈ పరీక్షను కూడా దాట లేకపోతే, మీరు ఇంకా భవిష్యత్తులో కృషి సాధన ఎలా చేయగలరు ఎప్పుడైతే మీరు అనేకమైన పెద్ద ఇబ్బందులను ఎదుర్కోబోతారో? మీరు ఇంత చిన్న ఇబ్బందిని అధిగమించ లేరా? అందరూ సాధించగలరు. అందువల్ల, నా దగ్గరకు ఎవ్వరూ వ్యాధికి చికిత్సల కోసం రాకూడదు, మరియు నేను వ్యాధికి చికిత్స చేయను కూడా. ఒక్కసారి మీరు "వ్యాధి" అనే మాట ఎత్తితే నేను వినడానికే నిరాకరిస్తాను.

మానవులను రక్షించడం చాలా కష్టం. ప్రతి తరగతిలోను అయిదు నుండి పది శాతం మంది ఎప్పుడు ఇతరులతో సమానంగా ఉండలేని వాళ్ళు ఉంటారు. ప్రతి ఒక్కరూ ధావో ను పొందడం అనేది అసంభవం. కృషి సాధనను కొనసాగించగలిగే వాళ్లలో కూడా, మీరు సాఫల్యం సాధించగలరా మరియు కృషి సాధన చేయడానికి మీరు పట్టుదల కలిగి ఉన్నారా అనేది ఇంకా వేచి చూడాల్సి ఉంది. ప్రతి ఒక్కరు బుద్ధుడు కావడం అనేది అసంభవం. నిజమైన దాఫా సాధకులు ఈ

పుస్తకం చదవడం ద్వారా ఇవే అనుభవాలని పొందుతారు, మరియు వాళ్ళు దేనికి ఐతే అర్హులో వాళ్ళు ఎలాగైనా గాని దాన్ని పొందగలుగుతారు.

మూడో ప్రసంగం

నేను అందరు సాధకులను నా శిష్యులుగా చూసుకుంటాను

నేను చేస్తున్నది ఏమిటో అందరికి తెలుసా? నేను అందరు సాధకులను, స్వయం అధ్యయనం ద్వారా ఎవరైతే నిజంగా కృషి సాధన చేయగలుగుతున్నారో వాళ్లని కూడా కలుపుకొని, నా శిష్యులలా చూసుకుంటాను. ఉన్నత స్థాయిలలో కృషి సాధన బోధించడంలో, నేను మిమ్మల్ని అలా చూడకపోతే అది పనిచేయదు. లేకపోతే, అది బాధ్యతారహితంగా ఉండడము మరియు సమస్యను సృష్టించడానికి సమానం. మీకు మేము చాలా విషయాలను ఇచ్చాం మరియు మీకు చాలా సూత్రాలు ఏవైతే మామూలు మనుషులు తెలుసుకోకూడదో వాటిని తెలియజేసాం. ఇంతేకాకుండా అనేకమైన ఇతర విషయాలను పొందు పరచడంతోపాటు, నేను మీకు ఈ దాఫా బోధించాను. దీనికి సంబంధించి ఉన్న ఇంకా కొన్ని ఇతర విషయాలను కూడా చేర్చుకొని, మీ శరీరం అనేది శుద్ధి చేయబడింది. అనుగుణంగా, మిమ్మల్ని శిష్యులుగా చూడకపోవడం అనేది నాకు ససేమిరా ఒప్పుకోదగిన విషయం కాదు. అనాలోచితంగా అన్ని దివ్యమైన రహస్యాలను మామూలు మనుషులకి వెల్లడిచేయడం అనేది అనుమతించబడదు. కాని ఇంకొక విషయాన్ని చెప్పవలసిన అవసరం ఉంది. ఇప్పుడు, కాలం మారిపోయింది. మనం సాష్టాంగ నమస్కారాలు మరియు వంగి దణ్ణాలు పెట్టడాలు వంటి ఆచారాలను సాధన చెయ్యము. అటువంటి మర్యాద దేనికి పనికిరాదు, మరియు అది ఒక మతంలా పనిచేస్తుంది. మనం దాన్ని సాధన చెయ్యము. ఒక్కసారి మీరు ఈ గడప దాటితే, ఇంకా మిమ్మల్ని మీరు యథావిధిగా వ్యవహరించుకొని మరియు మీకు ఏది కావాలంటే అది చేసి, మామూలు మనుషుల మధ్య మీ ప్రతిష్ట మరియు స్వంత-ప్రయోజనం కోసం, పోటీపడి మరియు పోరాడితే గురువుకి సాష్టాంగ నమస్కారాలు చేయడం వంగి దణ్ణాలు పెట్టడంవల్ల ఏం లాభం? నా పతాకం క్రింద ఫాలున్ దాఫా యొక్క కీర్తిని కూడా మీరు చెడగొట్టవచ్చు!

నిజమైన కృషి సాధన అనేది పూర్తిగా మీ హృదయం మీద ఆధారపడి ఉంటుంది. మీరు కృషి సాధన చేసినంత కాలం మరియు కృషి సాధన చేయడంలో అడుగులు తడబడకుండా మరియు పట్టుదలతో ఉన్నంత కాలం, మేము మిమ్మల్ని శిష్యులుగా చూసుకుంటాము. మిమ్మల్ని ఈ విధంగా చూసుకోక పోవడం అనేది నాకు సాధ్యం కానిది. ఇంకను కొంతమంది మనుషులు ఉన్నారు వాళ్ళు తమని తాము నిజమైన సాధకులుగా పరిగణించుకోక పోవచ్చు మరియు కృషి సాధన

కొనసాగించకపోవచ్చు. కొంతమంది మనుషులకి ఇది అసంభవం. కాని చాలామంది స్వచ్ఛంగా కృషి సాధన చేస్తూ పోతుంటారు. మీరు దాన్ని చేస్తున్నంత కాలం, మేము మిమ్మల్ని శిష్యులుగానే చూసుకుంటాం.

మీరు ప్రతిరోజు కేవలం ఈ కొన్ని జతల వ్యాయామాలు సాధన చేసేస్తే మిమ్మల్ని ఒక *ఫాలున్ దాఫా* సాధకుడిగా పరిగణించ వచ్చా? అవసరం లేదు. ఇది ఎందుకంటే స్వచ్ఛమైన కృషి సాధన అనేది మేము స్థాపించిన *షిన్ షింగ్* ప్రమాణాల యొక్క ఆవశ్యకతలను తప్పకుండా అనుసరించాల్సి ఉంది కాబట్టి మరియు మీరు వాస్తవికంగా మీ *షిన్ షింగ్* ను అభివృద్ధి చెయ్యాలి– అప్పుడే, ఇది నిజమైన కృషి సాధన. మీరు *షిన్ షింగ్* ను మెరుగు పరచుకోకుండా కేవలం వ్యాయామాలనే సాధన చేస్తే మరియు అన్నిటికి బలాన్ని చేకూర్చే ఆ శక్తివంతమైన పాటవం అనేది లేకుండా చేస్తే, అది కృషి సాధన అని పిలవబడదు; లేక మేము మిమ్మల్ని *ఫాలున్ దాఫా* సాధకులుగా చూడలేము కూడా. మీరు అలాగే ఫాలున్ దాఫా యొక్క ఆవశ్యకతలను పాటించకుండా మరియు మామూలు మనుషుల మధ్య మిమ్మల్ని మీరు యథావిధిగా ప్రవర్తన చేసుకుంటూ మీ *షిన్ షింగ్* అభివృద్ధి చేసుకోకుండా పోతూ ఉంటే, మీరు వ్యాయామాలను సాధన చేసినా గాని ఇంకా ఏదైనా ఇంకొక సమస్యలను ఎదుర్కోవచ్చు. మీరు *ఫాలున్ దాఫా* యొక్క సాధనే మిమ్మల్ని దారితప్పే విధంగా చేస్తుందని పేరుకోవచ్చు కూడా. ఇదంతా సంభవమే. అందువల్ల, మీరు తప్పకుండా మా యొక్క *షిన్ షింగ్* ప్రామాణికాలను అనుసరించాలి—అప్పుడు గాని మీరు అసలైన సాధకులు కారు. నేను అందరికి స్పష్టం చేసాను. అనుగుణంగా, దయచేసి గురువుని పూజించే పిచ్చి మర్యాద కోసం మాత్రం నా దగ్గరకు రావద్దు. మీరు నిజంగా కృషి సాధన చేసినంత కాలం, నేను మిమ్మల్ని ఈ విధంగా చూసుకుంటాను. నా యొక్క ఫాషన్ అనేవి ఎంత అసంఖ్యాకం అంటే వాటిని లెక్క కూడా పెట్టలేం. ఈ సాధకులే కాకుండా, ఎంత మంది మనుషులు ఉన్నా గాని, ఇంకా నేను వాళ్ళు అందర్నీ కూడా కాపాడగలుగుతున్నాను.

బుద్ధ పాఠశాల ఛిగొంగ్ మరియు బౌద్ధమతము

బుద్ధ పాఠశాల *ఛిగొంగ్* అనేది బౌద్ధమతం కాదు. నేను అందరికి తప్పకుండా ఈ విషయాన్ని స్పష్టం చెయ్యాలి. వాస్తవానికి, *ధావో* పాఠశాల *ఛిగొంగ్* అనేది కూడా *ధావో* మతం

కాదు. మీలో కొంతమంది వీటి విషయంలో ఎప్పుడు తికమకకు గురౌతారు. కొంతమంది దేవాలయాల్లో సాదువులు, మరియు కొంతమంది లౌకిక-బౌద్ధ మతస్థులు. వాళ్ళకి బౌద్ధ మతం గురించి కొంచెం ఎక్కువగానే తెలుసు అని అనుకుంటారు, అందుకే వాళ్ళు ఎంతో ఉత్సాహంగా మన సాధకుల మధ్య బౌద్ధమతాన్ని ప్రచారం చేస్తుంటారు. మీరు అలాంటి పని చేయకూడదని నేను చెబుతున్నాను ఎందుకంటే అది విభిన్నమైన కృషి పాఠశాల నుండి వచ్చిన ఏదో ఒక విషయం కాబట్టి. మతానికి మత సంబంధిత స్వరూపాలు ఉంటాయి. ఇక్కడ మేము మా పాఠశాల యొక్క కృషికి సంబంధించిన భాగాన్ని బోధిస్తున్నాం. *ఫాలున్ దాఫా* సాధకులైన ఆ సాదువులు మరియు సాద్వినులకు వాళ్ళకు తప్పించి, మిగిలిన వారెవ్వరూ మత సంబంధమైన స్వరూపాలను పాటించకూడదు. అందువల్ల, మన పాఠశాల అనేది ధర్మం-ముగింపుకు వచ్చే కాలంలో బౌద్ధమతం అనేది కాదు.

బౌద్ధమతంలోని ధర్మం బుద్ధ ఫా లోని కేవలం ఒక చిన్న భాగం మాత్రమే. ఇంకా ఇక్కడ అనేకమైన రకాల గొప్ప ఉన్నత-స్థాయి ఫా ఉంది. విభిన్నమైన స్థాయిలకి కూడా విభిన్నమైన ఫా ఉంది. శాక్యముని ఎనభై-నాలుగువేల కృషి మార్గాలు ఉన్నాయి అన్నారు. బౌద్ధమతం అనేది కేవలం కొన్ని కృషి మార్గాలనే కలుపుకుంటుంది. అది కేవలం, *టియన్ టాయ్, హ్వాయన్, జెన్* బౌద్ధమతం, పవిత్ర భూమి, *తాంత్రిజం,* మొదలగువాటిని మాత్రమే కలిగి ఉంటుంది. అవి చిన్న సంఖ్యలో కూడా లెక్కకి రావు! అందువల్ల, బౌద్ధమతం అనేది యావత్తు బుద్ధ ఫా కు ప్రాతినిధ్యాన్ని వహించలేదు, మరియు అది బుద్ధ ఫా లో కేవలం ఒక చిన్న భాగం మాత్రమే. మన *ఫాలున్ దాఫా* కూడా బుద్ధ పాఠశాలలో ఎనభై-నాలుగువేల కృషి మార్గాల్లో ఒకటి, మరియు దీనికి అసలైన బౌద్ధమతంతో లేక ధర్మం-ముగింపు కాలంలో బౌద్ధమతంతో ఎటువంటి సంబంధము లేదు; దీనికి ఆధునిక మతాలతో కూడా సంబంధం లేదు.

బౌద్ధమతం ఇరవై - అయిదు వందల సంవత్సరాల క్రితం శాక్యముని చేత ప్రాచీన భారత దేశంలో స్థాపించబడింది. శాక్యముని *గొంగ్* యొక్క తాళం తెరుచుకునే స్థాయికి చేరుకుని మరియు జ్ఞానోదయం పొందినప్పుడు, ఆయన తాను ఇంతకుముందు చేసిన కృషిని గుర్తు చేసుకున్నారు మరియు దాన్ని మనుషులను రక్షించాలనే ఉద్దేశ్యంతో బహిర్గతం చేసారు. ఆ పాఠశాల నుండి ఎన్ని వేల పుటల గ్రంథాలు వెలువడినా గాని, వాస్తవానికి ఇది కేవలం మూడు పదాలనే కలిగి ఉంటుంది.

ఈ పాఠశాలయొక్క లక్షణాలు ఏమిటంటే: "ఉపదేశం, సమాధి[1], జ్ఞానము." ఉపదేశం అనేది మామూలు మనుషుల యొక్క అన్ని బంధాలను విడిచిపెట్టడానికి మరియు మిమ్మల్ని స్వప్రయోజనాల వెంటపడడాన్ని బలవంతంగా విడిచిపెట్టేలా చేయడము, ఏదైతే ఐహికమో అవన్నీ తుంచి వేయడము, మొదలగునవి. ఈ విధంగా, ఒకరి మనసు శూన్యంగా ఉండి దేని గురించి ఆలోచన లేకుండా ఉంటుంది, మరియు అది ప్రశాంతం కాగలుగుతుంది. అవి ఒకదానికి ఇంకొకటి పరిపూర్ణతను చేకూర్చుకుంటాయి. ఎప్పుడైతే ప్రశాంతతను పొందగలుగుతారో, ఒకరు వాస్తవమైన కృషి చేయటానికి ధ్యానంలో కూర్చొనగలరు మరియు కృషిలో పురోగతి సాధించడానికి పరవశంమీద ఆధారపడగలరు. ఇది ఆ పాఠశాలయొక్క స్వచ్ఛమైన కృషి సాధనలో భాగం. ఇది వ్యాయామాన్ని గూర్చి పట్టించుకోదు, లేక ఒకరి *బెన్ టీ*[2] ని మార్చదు కూడా. ఒక వ్యక్తి కేవలం తన స్థాయి యొక్క ఎత్తును నిర్ధారించే *గొంగ్* నే కృషి చేస్తాడు. అందువలన, అతడు కేవలం తన షిన్ *షింగ్* నే కృషి చేస్తాడు. అతడు తన శరీరాన్ని కృషి చేయడు, అందుకే అతడు తన *గొంగ్* యొక్క రూపాంతరాన్ని గూర్చి పట్టించుకోడు. ఇదే సమయంలో, తన ధ్యానం ద్వారా తాను పరవశంలో ఉండే సామర్థ్యాన్ని బలపరుచుకుంటాడు, మరియు బాధపడడం కోసం మరియు కర్మ నిర్మూలన కోసం ధ్యానంలో కూర్చొంటాడు. "జ్ఞానం" అనేది ఒకరు గొప్ప జ్ఞానంతో జ్ఞానోదయాన్ని పొందే విషయాన్ని సూచిస్తుంది, మరియు ఒకరు విశ్వంయొక్క సత్యాన్ని చూడగలగుతారు దాంతోపాటు విశ్వంలోని విభిన్న పరిమాణాల యొక్క సత్యాన్ని కూడా చూడగలరు. అన్ని దివ్య శక్తులు ఉద్భవిస్తాయి. జ్ఞానానికి మరియు జ్ఞానోదయానికి మేలుకోవడాన్ని *గొంగ్* యొక్క తాళం తెరుచుకోవడం అని కూడా అంటారు.

శాక్యముని ఈ కృషి మార్గాన్ని స్థాపించినప్పుడు, అప్పుడు భారతదేశంలో ఒకే కాలంలో ఎనిమిది మతాలు వ్యాపించి ఉన్నాయి. అక్కడ బ్రాహ్మణత్వం అనబడే ఒక లోతుగా-పాతుకుపొయిన మతం ఒకటి ఉంది. తన జీవితకాలం అంతటా, శాక్యముని ఇతర మతాలతో సిద్ధాంతపరంగా పోరాడుతూనే ఉన్నాడు. ఎందుచేతనంటే శాక్యముని బోధించింది ఒక ధర్మభద్ధమైన మార్గం కాబట్టి, ఆయన బోధించిన బౌద్ధ ధర్మం దాన్ని బోధిస్తున్న క్రమంలో ఇంకా ఇంకా ప్రఖ్యాతి గాంచింది అదే సమయంలో ఇతర మతాలు మరింతగా బలహీనం అయ్యాయి. బాగా పాతుకుపొయిన బ్రాహ్మణత్వం కూడా వినాశనం

[1] సమాధి Samadhi—బౌద్ధ మతంలో "పరవశంలో ఉండి ధ్యానం చేయడం."

[2] బెన్ టీ *benti* (bun-tee)—ఒకరి భౌతిక శరీరం మరియు ఇతర పరిమాణాల్లో ఉన్న శరీరాలు.

అంచుకు వచ్చింది. శాక్యముని యొక్క నిర్వాణం[3], తరువాత, ఎలాగైతేనేం, ఇతర మతాలు, అతి ముఖ్యంగా బ్రాహ్మణత్వం తరిగి ప్రజాదరణ పొందాయి. అయితే బౌద్ధమతంలో ఎటువంటి పరిస్థితి ఏర్పడింది? కొంతమంది సాదువులు *గొంగ్* తాళం తెరుచుకునే స్థితికి చేరుకున్నారు మరియు విభిన్న స్థాయిలలో జ్ఞానోదయం పొందారు, కాని వాళ్ళ జ్ఞానోదయపు స్థాయులు చాలా కింది స్థాయిలోవి. శాక్యముని తథాగత యొక్క స్థాయికి చేరుకున్నారు, కాని చాలామంది సాదువులు ఈ స్థాయికి చేరుకోలేదు.

బుద్ధ ఫా అనేది విభిన్నమైన స్థాయిలలో విభిన్నమైన సాక్షాత్కారాలను కలిగి ఉంది. ఏమైనా గాని, స్థాయి పెరిగే కొలది, అది సత్యానికి అంత దగ్గరగా ఉంటుంది. స్థాయి తగ్గే కొలది, సత్యానికి అంత దూరంగా ఉంటుంది. ఈ సాదువులు అందరూ *గొంగ్* ను తాళం తెరచుకునే స్థితికి చేరుకున్నారు మరియు తక్కువ స్థాయిలలో జ్ఞానోదయాన్ని పొందారు. శాక్యముని చెప్పిన వాటిని వివరించటానికి, వాళ్ళ వాళ్ళ స్థాయిలలో వాళ్ళు చూసిన విశ్వంయొక్క సాక్షాత్కారాన్ని మరియు పరిస్థితులను మరియు వాళ్ళు అర్థం చేసుకున్న సూత్రాలను ఉపయోగించారు. అంటే, కొంతమంది సాదువులు శాక్యముని యొక్క ధర్మాలను ఏదో ఒక విధంగా వివరించారు. శాక్యముని యొక్క అసలైన పదాలు ఉపయోగించడానికి బదులుగా, కొంతమంది సాదువులు తాము ఏదైతే శాక్యముని మాటలని అర్థం చేసుకున్నారో వాటిని కూడా బోధించారు; ఇది బౌద్ధ ధర్మాన్ని గుర్తు పట్ట లేనంతగా వక్రీకరించింది, ఇది ఇక మీదట శాక్యముని బోధించిన ధర్మం కాకుండా పోయింది. చివరికి, ఇది భారతదేశంలో బౌద్ధత్వ ధర్మాన్ని అదృశ్యం అయ్యేలా చేసింది. ఇది చరిత్రలో ఒక గంభీరమైన గుణపాఠం. అందువల్ల ఆ తరువాత, భారతదేశంలో బౌద్ధమతం అనేదే లేకుండా పోయింది. ఇది అదృశ్యం అవ్వడానికి ముందు, బౌద్ధమతం అనేకమైన సంస్కరణలకు లోను అయింది. ఇది చివరికి బ్రాహ్మణత్వంలో వేటినో కలుపుకుంది మరియు ఈనాటి హిందుత్వము అనే మతంగా మారింది. ఈ మతం ఎటువంటి బుద్ధుడిని పూజించడం మానేసింది. ఇది ఇక దేన్నో పూజిస్తుంది, మరియు శాక్యమునిని నమ్మదు. ఇది ఇక్కడ పరిస్థితి.

ఇది అభివృద్ధి చెందే క్రమంలో, బౌద్ధమతం అనేకమైన చెప్పుకోదగ్గ పెద్ద ఎత్తు సంస్కరణలకు లోను అయింది. ఇందులో ఒకటి శాక్యముని చనిపోయిన కొంతకాలం తరువాత

[3] నిర్వాణం nirvana—(సంస్కృతం నుండి) ఈ భౌతిక దేహం లేకుండా ఈ మానవ లోకం నుండి నిష్క్రమించడం, బుద్ధ శాక్యముని పాఠశాలలో కృషిని పూర్తిచేసే పద్ధతి.

జరిగింది. శాక్యముని బోధించిన ఉన్నత-స్థాయి సూత్రాలను ఆధారంగా చేసుకొని కొంతమంది "మహాయాన"[4] ను స్థాపించారు. వాళ్ళు శాక్యముని జనాల మధ్య బోధించిన ధర్మం మామూలు మనుషుల యొక్క స్వయం ముక్తి మరియు అర్హతుని స్థాయిని పొందటం కోసం అని నమ్మారు. ఆ ధర్మం అన్ని జీవులకు ముక్తి ప్రసాదించదు మరియు అందుకే అది హీనయాన[5] అని పిలవబడింది. ఆగ్నేయ ఆసియా నుండి సాదువులు ఇప్పటికి శాక్యముని కాలంలోని అసలైన సాధన మార్గాన్ని అనుసరిస్తుంటారు. చైనాలో, దీన్ని మనం "చిన్న వాహనం" బౌద్ధమతం అని అంటాము. సహజంగానే, వాళ్ళంతట వాళ్ళు అలా అనుకోరు. వాళ్ళు శాక్యముని యొక్క అసలైన సాంప్రదాయాన్ని సంక్రమించుకున్నాం అనుకుంటారు. ఇది యదార్థం కూడా, వాళ్ళు ప్రాథమికంగా శాక్యముని కాలంయొక్క సాధన మార్గాన్ని సంక్రమించుకున్నారు.

సంస్కరించబడిన ఈ మహాయానం చైనా దేశానికి పరిచయం చేయబడిన తరువాత, ఇది మన దేశంలో పాతుకుపోయి చైనాలో బోధించబడే ఈనాటి బౌద్ధమతంగా తయారు అయింది. నిజానికి, ఇది శాక్యముని కాలంలో గల బౌద్ధమతానికి పూర్తిగా విభిన్నమైన స్వరూపాన్ని సంతరించుకుంది. అన్ని విషయాలూ మారిపోయాయి, కట్టు బట్టల నుండి యావత్తు జ్ఞానోదయపు స్థితి మరియు యావత్తు కృషి సాధన యొక్క క్రమం వరకు. అసలైన బౌద్ధమతంలో కేవలం శాక్యముని మాత్రమే బౌద్ధమత స్థాపకుడిగా పూజించబడేవాడు. కాని ఇప్పుడు ఐతే, బౌద్ధమతం ఎంతోమంది బుద్ధులను మరియు గొప్ప బోధిసత్వులుని కలిగి ఉంది. దీనికి అదనంగా, ఇప్పుడు నమ్మకం అనేది ఎంతోమంది బుద్ధులకు అంకితం చేయబడుతుంది. ఎంతోమంది తథాగతులు పూజించబడుతున్నారు, మరియు బౌద్ధమతం అనేది అనేకమైన బుద్ధులను పూజించే మతంగా మారిపోయింది, బుద్ధ అమితాభ, వైద్య బుద్ధ, మహా సూర్య తథాగత మొదలగువార్ని కలుపుకొని. ఇంకా అనేకమైన గొప్ప బోధిసత్వులు కూడా ఉన్నారు. ఈ విధంగా, బౌద్ధమతం మొత్తం శాక్యముని ఆయన కాలంలో స్థాపించిన దానికి పూర్తి భిన్నంగా మారిపోయింది.

ఈ కాల అవధిలో, ఎప్పుడైతే బోధిసత్వ నాగార్జున ఒక రహస్య కృషి సాధన బోధించాడో అప్పుడు ఇంకొక సంస్కరణ జరిగింది. ఇది భారతదేశం నుండి వచ్చింది మరియు *ఆఫ్గానిస్తాన్* ద్వారా

[4] మహాయాన Mahayana—"మహా వాహనం బౌద్ధమతం"

[5] హీనయానం Hinayana—"చిన్న వాహనం బౌద్ధమతం."

చైనాకి పరిచయం చేయబడింది, ఆ తరువాత, షీన్ *జ్యాంగ్* [6] ద్వారా. ఇది *టాంగ్* సామ్రాజ్యంలో [7] జరిగింది, అందుకే ఇది *టాంగ్* తాంత్రిజం అని పిలవబడింది. *కన్ఫ్యూజనిజం* యొక్క ప్రభావం కారణంగా చైనా యొక్క నైతిక విలువలు సామాన్యంగా ఇతర దేశాలకు విభిన్నంగా ఉండేవి. ఈ రహస్య సాధన ఒక పురుషుడు మరియు ఒక స్త్రీ యొక్క ద్వంద్వ సాధనను కలిగి ఉండేది, మరియు ఆ కాలంలో సమాజం దీన్ని అంగీకరించలేక పోయింది. అందువల్లనే *టాంగ్* సామ్రాజ్యంలో *హ్వాచాంగ్* కాలంలో బౌద్ధమతం అనేది అణగదొక్కబడినప్పుడు ఇది తుడిచి పెట్టుకు పోయింది, మరియు అందుకే *టాంగ్* తాంత్రిజం చైనా నుండి అదృశ్యం అయిపోయింది. ఇప్పుడు, ఆ కాలంలో చైనా నుండి వచ్చిన ప్రాచ్య తాంత్రిక మతం అనేది ఒకటి జపాన్ దేశంలో ఉంది; అయితే ఇది *గ్వాన్డింగ్*[8] కు లోను కాలేదు. తాంత్రిజం ప్రకారం, ఒకరు తాంత్రిజాన్ని *గ్వాన్డింగ్* చేయకుండా అధ్యయనం చేస్తే, ఒకరు ధర్మాన్ని దొంగతనం చేస్తున్నదానికి సమానంగా పరిగణిస్తారు, మరియు ఒకరు వ్యక్తిగతంగా బోధించబడిన వాళ్ళుగా గుర్తించబడరు. ఇంకొక కృషి మార్గం, టిబెట్ దేశానికి భారతదేశం మరియు నేపాల్ దేశాల ద్వారా పరిచయం చేయబడింది, "టిబెటియ తాంత్రిజం" అని పిలవబడుతుంది, ఇది ఈ నాటి వరకు పారంపర్యంగా అందజేయబడుతూ వచ్చింది. ప్రధానంగా, బౌద్ధమతంలోని పరిస్థితి ఇదే. నేను దాని యొక్క అభివృద్ధి క్రమం మరియు పరిణామాన్ని చాలా క్లుప్తంగా సంగ్రహ పరిచాను. బౌద్ధ ధర్మం యొక్క యావత్ అభివృద్ధి క్రమంలో, కొన్ని సాధనలు బయటపడ్డాయి ఎటు వంటివి అంటే బోధిధర్మ చేత స్థాపించబడ్డ *జెన్* బౌద్ధమతం, పవిత్ర భూమి(pure land) బౌద్ధ ధర్మం మరియు *హ్వాయన్* బౌద్ధ ధర్మం. అవన్నీ శాక్యముని ఆ కాలంలో చెప్పిన విషయాల యొక్క ఏదో ఒక అర్థాన్ని ఆధారం చేసుకొని స్థాపించబడ్డాయి. ఇవన్నీ సంస్కరించబడిన బౌద్ధమతానికి సంబంధించినవి, అటువంటి ఒక పది కృషి సాధన మార్గాలు బౌద్ధమతంలో ఉన్నాయి, మరియు అన్ని మత స్వరూపాన్ని కల్పించుకున్నాయి. అందువల్ల, అవన్నీ బౌద్ధమతానికి చెందుతాయి.

---

[6] షీన్ జ్యాంగ్ Xinjiang (sheen-jyang)—వాయువ్య చైనాలో ఒక ప్రదేశం.

[7] టాంగ్ సామ్రాజ్యం Tang (tahng) Dynasty—చైనా చరిత్రలో అత్యంత భాగ్యవంత మైన యుగం (618 A.D.-907 A.D.).

[8] గ్వాన్ డింగ్ *guanding* (gwan-ding)—ఒకరి తల మకుటంలోకి శక్తిని ధార పోయడం; ఆరంభ ఆచార కాండ.

ఈ శతాబ్దంలో స్థాపించిన మతాలు, లేకపోతే కేవలం ఈ శతాబ్దమే కాకుండా మునుపటి అనేకమైన శతాబ్దాల క్రితం ప్రపంచంలో అనేకమైన భాగాలలో స్థాపించబడిన చాలా కొత్త మతాల విషయానికి వస్తే, వీటిలో చాలా మట్టుకు బూటకం. ఆ గొప్ప జ్ఞానోదయం పొందిన మనుషులు అందరికి వాళ్ళ స్వంత స్వర్గాలు ఉన్నాయి వేటిల్లోకి అయితే వాళ్ళు మానవులను రక్షిస్తారో. ఈ తథాగత బుద్ధులు ఎవరంటే శాక్యముని, బుద్ధ అమితాభ, మరియు ఆ గొప్ప సూర్య తథాగతుడు ప్రతి ఒక్కరికి వాళ్ళ స్వంత స్వర్గాలు ఉన్నాయి మనుషులను రక్షించడానికి. మన పాలపుంతలో, అలాంటి స్వర్గాలు ఒక వందకు పైగా ఉన్నాయి. మన ఫాలున్ దాఫా కు కూడా ఒక ఫాలున్ స్వర్గం ఉంది.

ముక్తి విషయానికి వస్తే, ఆ బూటకపు సాధనలు తమను అనుసరించే వాళ్లని ఎక్కడికి తీసుకెళ్లగలవు? అవి మనుష్యులను రక్షించలేవు, ఎందుకంటే అవి బోధించేది ఫా కాదు కాబట్టి. అయితే, కొంతమంది, వాళ్ళ మతాన్ని స్థాపించినప్పుడు, వాళ్ళు సనాతన ధర్మాలను నాశనం చేసే రాక్షసులుగా మారాలని అనుకోలేదు. వాళ్ళు *గొంగ్* తాళం తెరుచుకునే స్థితికి చేరుకున్నారు మరియు విభిన్న స్థాయిలలో జ్ఞానోదయాన్ని పొందారు. వాళ్ళు కొన్ని సూత్రాలను చూసారు, కాని ప్రజలను రక్షించగలిగే శక్తి గల జ్ఞానోదయం పొందిన జీవులకు ఎంతో దూరంలో ఉన్నారు. వాళ్ళు చాలా తక్కువ స్థాయిలలో ఉన్నారు మరియు వాళ్ళు కొన్ని సూత్రాలను కనుగొన్నారు. వాళ్ళు మామూలు మనుషుల మధ్య కొన్ని విషయాలు తప్పని తెలుసుకున్నారు, మరియు ప్రజలకు మంచి కార్యాలు ఎలా చెయ్యాలో కూడా చెప్పే వాళ్ళు. ఆరంభంలో, వాళ్ళు ఇతర మతాలకు వ్యతిరేకంగా లేరు. కాని మనుషులు వాళ్ళు చెప్పింది సమంజసం అని అనుకొని, చివరకు వాళ్ళ మీద నమ్మకాన్ని చూపే వాళ్ళు; సకారణంగా, ప్రజలు వాళ్లని ఇంకా ఇంకా నమ్మడం మొదలు పెట్టారు. దీనివల్ల జనం మతాలకి కాకుండా వాళ్ళకి భక్తి శ్రద్ధలతో ఉండేవాళ్లు. ప్రతిష్టకు మరియు స్వప్రయోజనానికి బంధం పెంచుకున్న తరువాత, వాళ్ళు కొన్ని బిరుదులతో తమని గౌరవించమని ప్రజలను అడిగే వాళ్ళు. దాని తరువాత, వాళ్ళు కొత్త మతాలను స్థాపించేవాళ్లు. నేను చెబుతున్నాను ఏమిటంటే ఇవన్నీ కూడా దుష్ట మతాలే. అవి జనానికి నష్టం చేయకపోయినా, ఇంకా అవి దుష్టమైన సాధనలే ఎందుకంటే ఇవి ప్రజలయొక్క సనాతన ధర్మాల మీద నమ్మకంతో జోక్యం చేసుకున్నాయి కాబట్టి. సనాతన ధర్మాలు మనుషుల్ని రక్షించగలవు, కాని వాళ్ళు అది చేయలేరు. సమయం గడిచే కొద్ది, వాళ్ళు కపట బుద్ధితో చెడు కార్యాలు చేస్తారు. ఇటీవల, ఇలాంటి అనేకమైన విషయాలు చైనాకి కూడా పరిచయం చేయబడ్డాయి. అలా-పిలవబడే ఆ గ్వన్ యిన్[9] వర్గం వాటిల్లో ఒకటి. అందువల్ల,

మీరు చాలా జాగ్రత్తగా ఉండాలి. ఒక ప్రత్యేకమైన తూర్పు ఆసియాకు సంబంధించిన దేశంలో రెండు వేలకు పైగా సాధనలు ఉన్నాయని చెప్పబడుతుంది. ఆగ్నేయ ఆసియా మరియు ఇతర పశ్చిమ దేశాల్లో అన్నిరకాల నమ్మకాలు ఉన్నాయి. ఒక దేశం బహిరంగంగా సైతానును-పూజించే సాధనను కలిగి ఉంది. ఈ విషయాలన్నీ ధర్మం-ముగిసే కాలంలో ముందుకు వచ్చిన రాక్షసులు. ధర్మం-ముగిసే కాలం అనేది కేవలం బౌద్ధమతానికే చెందింది కాదు, ఒక ఉన్నత-స్థాయి పరిమాణం క్రింద ఉన్న అనేకమైన పరిమాణాలు కలుషితం అవ్వడానికి సంబంధించిన విషయం కూడా. "ధర్మంయొక్క-ముగింపు" కేవలం బౌద్ధమతాన్నే సూచించదు; దీనికి ఇంకొక అర్థం ఏమిటంటే మానవ సమాజంలో నైతికతను కాపాడే ఆధ్యాత్మిక బాధ్యత యొక్క వివేకం కూడా లేదని.

ఒకే ఒక కృషి మార్గాన్ని సాధన చేయడం

మనము ఒక మనిషి ఒకే ఒక కృషి మార్గాన్ని సాధన చెయ్యాలి అని బోధిస్తాం. మీరు కృషి సాధన ఎలా చేసినా గాని, మీ యొక్క కృషిని ఇతర విషయాలను కలపడం ద్వారా పాడుచేసుకోకూడదు. కొంతమంది లౌకిక బౌద్ధ మతస్థులు బౌద్ధమతం మరియు మన *ఫాలున్ దాఫా* రెండిటిని సాధన చేస్తారు. నేను చెబుతున్నాను చివరికి మీరు దేన్ని సాధించలేరు ఎందుకంటే మీకు ఎవ్వరూ ఏమీ ఇవ్వరు కాబట్టి. ఎందుకంటే మనం అందరం బుద్ధ పాఠశాలకు చెందిన వాళ్ళము కాబట్టి, ఇక్కడ *షిన్ షింగ్* కు సంబంధించిన విషయం ఉంది, మరియు అలాగే, ఒకే ఒక సాధనలో నైపుణ్యాన్ని సాధించడం అనే విషయం కూడా ఉంది. మీకు ఒకే శరీరం ఉంది. మీ శరీరం ఏ పాఠశాలయొక్క *గొంగ్* ను అభివృద్ధి చేస్తుంది? ఇది రూపాంతరం ఎలా చేయబడగలదు? మీరు ఎక్కడికి వెళ్లాలనుకుంటున్నారు? మీరు మీ కృషి మార్గం ఎలా తీసుకెళ్తే అక్కడికి వెళతారు. మీరు కృషిలో ప్యూర్ లాండ్(పవిత్ర భూమి) బౌద్ధమతాన్ని అనుసరిస్తే, మీరు బుద్ధ అమితాబుని పరమానంద స్వర్గానికి వెళతారు. మీరు కృషిలో వైద్య బుద్ధ ను అనుసరిస్తే, మీరు గ్లేజేడ్(మెరుపుల) స్వర్గానికి వెళతారు. మతాల్లో కూడా ఇదే చెప్పబడింది, మరియు దీన్ని "రెండోది లేని కృషి మార్గం" అని అంటారు.

[9] గ్వన్ యిన్ తెగ Guanyin (gwan-yeen) sect—"దయా గుణం గల దేవత" బోధిసత్వ అవలోకితేశ్వర పేరు మీద ఏర్పడిన ఒక మతపరమైన తెగ.

మనం ఇక్కడ సంబోధించే సాధన వాస్తవికంగా శక్తియొక్క రూపాంతరం చెందే పూర్తి ప్రక్రియను సూచిస్తుంది, మరియు ఇది ఒకరి స్వంత పాఠశాలయొక్క కృషి సాధనను అనుసరిస్తుంది. అప్పుడు, మీకు ఎక్కడికి, వెళ్లాలని ఉందని చెబుతారు? మీరు ఒకేసారి రెండు పడవల్లో కాలు పెడితే, మీరు దేన్ని సాధించలేరు. కేవలం *ఛిగొంగ్* సాధన మాత్రమే దేవాలయాల్లో బౌద్ధమత సాధనతో కలపడం కుదరదని కాదు, కృషి సాధనల్లోని విషయాలు, *ఛిగొంగ్* సాధనలు, లేక మతాల్లోని విషయాలను కూడా దేన్ని కలపకూడదు. కృషిలో, ఒకే మతంలోని విషయాలైనా గాని, అనేకమైన మత వర్గాలను కూడా సంగతం చేయకూడదు. ఒకరు కేవలం ఒకే ఒక కృషి మార్గాన్ని ఎంచుకోవాల్సిందే. మీరు ప్యూర్ లాండ్ బౌద్ధమతాన్ని సాధన చేస్తే, మీరు ప్యూర్ లాండ్ బౌద్ధత్వాన్నే సాధన చెయ్యాలి. మీరు తాంత్రిజూన్ని కృషి చేస్తే, మీరు కేవలం తాంత్రిజూన్నే కృషి చెయ్యాలి. మీరు *జెన్* బౌద్ధమతాన్ని కృషి చేస్తే, మీరు కేవలం *జెన్* బౌద్ధమతమే కృషి చెయ్యాలి. మీరు రెండు పడవల మీద ఒకేసారి కాపువేసి మరియు దీన్ని దాన్ని రెండూ కృషి చేస్తే, మీరు ఏదీ సాధించలేరు. అది చెప్పేది ఏమిటంటే, బౌద్ధమతంలో కూడా మీరు ఇంకొక వ్యవస్థను సాధన చేయకూడదు అనే ఆవశ్యకత ఉంది, మరియు మీరు కృషి సాధనలను కలపడానికి అనుమతి లేదు. బౌద్ధమతం, కూడా, *గొంగ్* సాధన మరియు కృషి రెండూ. అతడు లేక ఆమె యొక్క *గొంగ్* ను రూపాంతరం చేసే ప్రక్రియ ఆ కృషి సాధన మార్గంయొక్క కృషి సాధన మరియు రూపాంతర ప్రక్రియను అనుసరించి ఉంటుంది. దీంతోపాటు ఇతర పరిమాణాల్లో *గొంగ్* పరిణమించే ఒక ప్రక్రియ కూడా ఉంది, మరియు ఇది ఒక అత్యంత క్లిష్టమైన మరియు జటిలమైన ప్రక్రియ ఏదైతే తోచినట్లుగా కృషిలో ఇతర విషయాలతో కలపకూడదో.

బుద్ధ పాఠశాలనుండి *ఛిగొంగ్* సాధన చేస్తున్నారని తెలుసుకోగానే, కొంతమంది లౌకిక బౌద్ధ మతస్థులు మన సాధకులను మత మార్పిడి కోసం దేవాలయాలకు తీసుకుని వెళతారు. ఇక్కడ కూర్చున్న వారందరికీ చెబుతున్నాను మీలో ఎవ్వరూ అటువంటి కార్యాలను చేయకూడదు. మీరు మా *ధాఫా* కు మరియు బౌద్ధమత నియమాలకు రెండింటికి నష్టాన్ని కలిగిస్తున్నారు. అలాగే, మీరు సాధకులతో జోక్యం చేసుకుంటున్నారు, వాళ్లని దేన్ని సాధించలేని వాళ్ళుగా తయారు చేస్తున్నారు. ఇది అనుమతించబడదు. కృషి సాధన అనేది గంభీరమైన విషయం. ఒకరు తప్పకుండా ఒక సాధనలో

ఏకాగ్ర-దృష్టిని కలిగి ఉండాలి. మామూలు మనుషుల మధ్య మనము బోధించే ఈ భాగం ఒక మతం కాకపోయినా, కృషి సాధనలో దీని యొక్క ధ్యేయం మాత్రం ఒక్కటే. *గొంగ్* తాళం తెరుచుకునే స్థితికి చేరుకోవాలని, జ్ఞానోదయం పొందాలని, మరియు కృషిలో సంపూర్ణత సాధించాలని రెండూ ప్రయత్నం చేస్తాయి.

శాక్యముని చెప్పారు ధర్మం-ముగిసే కాలంలో దేవాలయాల్లో సాదువులు వాళ్లను రక్షించుకోవడమే కష్టం అయిపోతుంది అని, ఆ లౌకిక బౌద్ధ మతస్థులు సంగతి అయితే చెప్పనక్కరలేదు వీళ్లని ఎవ్వరూ చూసుకోవడం లేదు. మీకు "గురువు" ఉన్నా గాని, అలా-పిలవబడే ఆ గురువు కూడా ఒక సాధకుడే. ఆ గురువు స్వచ్ఛంగా కృషి సాధన చేయకపోతే, అది ఎందుకూ పనికిరాదు. హృదయాన్ని కృషి చేయకుండా, ఎవ్వరు దీన్ని సాధించలేరు. మతం మార్పిడి అనేది మామూలు మనుషుల యొక్క పిచ్చి సంప్రదాయం. మతం మార్పిడి తరువాత మీరు బుద్ధ పాఠశాలలో ఒక సభ్యుడా? ఆ తరువాత బుద్ధుడు మీకు రక్షణ కల్పిస్తాడా? అటువంటిదీ ఏమీ లేదు. మీరు ప్రతిరోజు మీ తలనుంచి రక్తం వచ్చేంతవరకు సాష్టాంగ నమస్కారాలు చేసినా గాని, లేక మీరు కట్టలు కట్టలు అగరువత్తులు కాల్చినా గాని, ఇది ఇంకా ఎందుకు పనికిరాదు. ఇది పని చెయ్యాలంటే మీరు మీ హృదయాన్ని స్వచ్ఛంగా కృషి చెయ్యాలి. ధర్మం-ముగిసే కాలానికి, విశ్వం అనేది చాలా పెద్ద మార్పులకు లోను అయింది. మత సంబంధమైన అర్చన స్థలాలు కూడా ఇక మీదట మంచివి కావు. అతీంద్రియ సామర్థ్యాలు గల వాళ్ళు కూడా(సాదువులతోపాటు) ఈ పరిస్థితిని కనుగొన్నారు. ప్రస్తుతానికి, ప్రపంచంలో మనుషుల మధ్య ఒక ధర్మభద్ధమైన మార్గాన్ని బోధిస్తున్న వ్యక్తిని నేనొక్కడినే. నేను మునుపు ఎన్నడూ జరగనిదాన్ని చేసాను. ఇంతే కాకుండా ఈ ధర్మం-ముగిసే కాలంలో నేను ఈ ద్వారాన్ని ఎంతో వెడల్పుగా తెరిచాను. నిజానికి, ఇటువంటి అవకాశం ఒక వెయ్యి సంవత్సరాలలో లేక పదివేల సంవత్సరాలలో రాదు. కాని ఒకరు రక్షింపబడగలరా లేరా – ఇంకో విధంగా చెప్పాలంటే, ఒకరు కృషి సాధన చేయగలరా అనేది – ఇంకా ఆ ఒక్కరి మీదే ఆధారపడి ఉంటుంది. నేను మీకు చెప్పేది అనంతమైన విశ్వంయొక్క ఒక సూత్రం.

మీరు నా *ఫాలున్ దాఫా* నే అధ్యయనం చెయ్యాలి అని నేను చెప్పడం లేదు. నేను చెప్పింది ఏమిటంటే ఒక సూత్రం. మీరు కృషి సాధన చెయ్యాలి అనుకుంటే, మీరు ఒకే ఒక కృషి మార్గాన్ని సాధన చెయ్యాలి. లేకపోతే, మీరు కృషి సాధన అనేది ససేమిరా చేయలేరు. అలాగని, మీరు కృషి సాధన చేయకూడదు అనుకుంటే, మీ మానాన మిమ్మల్ని వదిలేస్తాం. ఈ ఫా

కేవలం ఆ స్వచ్ఛమైన సాధకులకే నేర్పబడుతుంది. అందువల్ల, ఒకరు ఒకే ఒక సాధనలో ఏకాగ్రత కలిగి ఉండాలి, మరియు ఇతర సాధనల నుండి ఆలోచనలను కూడా కలగాపులగం చేయకూడదు. నేను ఇక్కడ మానసిక క్రియలను నేర్పించను; మన ఫాలున్ దాఫా లో మానసిక క్రియ అనేది లేదు. అందువల్ల, ఎవ్వరూ దీనికి ఎటువంటి ఆలోచన అనేదాన్ని చేర్చకూడదు. ఇది మనస్సులో ఉంచుకోవడం మాత్రం తప్పక మరచిపోవద్దు: వాస్తవానికి ఎటువంటి మానసిక క్రియ అనేది లేదు. బుద్ధ పాఠశాలకు శూన్య భావం యొక్క ఆవశ్యకత ఉంది, మరియు ధావొ పాఠశాల ఏమి లేనితనాన్ని బోధిస్తుంది.

ఒకానొక సందర్భంలో నా మనసు నలుగురు లేక అయిదుగురు గొప్ప జ్ఞానోదయం పొందిన వ్యక్తులకు మరియు అత్యంత ఉన్నతమైన స్థాయిలలో ఉన్న గొప్ప ధావొ లకు జోడించబడింది. ఉన్నత స్థాయిలను గూర్చి మాట్లాడాలంటే, వాళ్ళ స్థాయిలు ఎంత ఉన్నతంగా ఉన్నాయంటే మామూలు మనుషులకి అది నమ్మశక్యం కానిది అనిపిస్తుంది. వాళ్ళకి నా మనస్సులో ఏముందో తెలుసుకోవాలని అనిపించింది. నేను చాలా ఏళ్ళు కృషి సాధన చేసాను. వేరే మనుషులకి నా ఆలోచనలు చదవడం అనేది పూర్తిగా అసంభవం, మరియు ఇతరుల అతీంద్రియ సామర్థ్యాలు నన్ను అసలు చేరుకోలేవు. ఎవ్వరు నన్ను అర్థం చేసుకోలేరు లేక నా మనస్సులో ఏముందో తెలుసుకోలేరు. వాళ్ళు, నేను ఏం ఆలోచిస్తున్నానో తెలుసుకోవాలని కోరుకున్నారు. అందువల్ల, వాళ్ళు నా అనుమతితో, నా మనసును తమ మనసులతో కొంతకాలం కలిపారు. కలయిక జరిగిన తరువాత, అది నాకు కొంచెం భరించరానిదిగా అయ్యింది ఎందుకంటే నా స్థాయి అనేది ఎంత ఉన్నతమైనది లేక ఎంత తక్కువ అనేదాన్ని పక్కన పెడితే, నేను మామూలు మనుషుల మధ్య ఉన్నాను మరియు ఒక ఉద్దేశ్య పూర్వకమైన విషయాన్ని చేస్తున్నాను–అది ఏమిటంటే, మానవులను రక్షించడం – మరియు నా హృదయం మనుషుల్ని రక్షించడానికి అర్పించబడి ఉంది. కాని వాళ్ళ మనసులు ఎంత శాంతివంతంగా ఉన్నాయి? వాళ్ళ మనస్సులు భయం కొలిపేంత మేరకు ప్రశాంతంగా ఉన్నాయి. ఒక మనిషికి ఇంత ప్రశాంతతను పొందడం సంభవమే. కాని అక్కడ అంతటి ప్రశాంతతతో నలుగురు అయిదుగురు కూర్చొని ఉండగా, అది అందులో ఏమీ లేకుండా ఒక కదలిక లేని నీటితో నిండిన కోనేరును పోలి ఉంటుంది. నేను వాళ్లను అనుభూతి పొందడానికి విఫలయత్నం చేసాను. ఆ కొన్ని రోజులు, నేను నిజంగా మానసికంగా ఎంతో అసౌకర్యాన్ని అనుభవించాను మరియు ఒక వినూత్నమైన అనుభూతి పొందాను. మామూలు మనుషులు అటువంటి దాన్ని ఎట్టి పరిస్థితుల్లోను ఊహించలేరు లేక అనుభవించలేరు: అది పూర్తిగా బంధాలు లేకుండా మరియు శూన్యంగానూ ఉంది.

చాలా ఉన్నతమైన స్థాయిలలో కృషి కోసం ఎటువంటి మానసిక క్రియ ఉండదు. ఇది ఎందుకంటే మీరు మామూలు మనుషుల పునాది-నిర్మించే స్థాయిలో ఉండగా, ఆ పునాది వ్యవస్థ అప్పటికే స్థాపించబడి ఉంది. ఉన్నత స్థాయి కృషికి చేరుకున్న తరువాత, అతి ముఖ్యంగా మనయొక్క కృషి వ్యవస్థ స్వతఃసిద్ధంగా పని చేస్తుంది, మరియు కృషి సాధన అనేది పూర్తిగా స్వతఃసిద్ధము. మీరు మీ యొక్క షిన్ *పింగ్* ను అభివృద్ధి చేసుకున్నంత కాలం, మీ *గొంగ్* పెరుగుతుంది. మీరు ఎటువంటి వ్యాయామాలు కూడా చెయ్యనక్కర లేదు. మనయొక్క వ్యాయామాలు ఈ యొక్క స్వతఃసిద్ధ యంత్రాంగాన్ని బలపరచడం కోసమే. ఒకరు ధ్యానంలో కదలకుండా ఎందుకు కూర్చుంటారు? వాళ్ళు పూర్తిగా వూవే(wuwei) అనే స్థితిలో ఉంటారు. మీరు తెలుసుకోవచ్చు ఏమిటంటే *ధావొ* పాఠశాల ఈ వ్యాయామం నేర్పిస్తుంది లేక ఆ వ్యాయామం నేర్పిస్తుంది అని, అలా పిలవబడే మానసిక ప్రక్రియ లేక మనసు ద్వారా మార్గదర్శకం చేయడాన్ని నేర్పిస్తుంది అని. నేను చెప్పగలను *ధావొ* పాఠశాల *ఛి* స్థాయిని అధిగమించిన వెంటనే, దానికి ఏమీ ఉండదు మరియు అది ఇది మానసిక ప్రక్రియను ఉపయోగించదు. అందువల్ల, కొంతమంది ఇతర *ఛిగొంగ్* లను సాధన చేసిన వాళ్ళు శ్వాస తీసుకునే పద్ధతులను, మానసిక ప్రక్రియలను, వీటన్నిటినీ ఎప్పటికి మానుకోలేరు. నేను వాళ్ళకి ఒక కళాశాల స్థాయి విషయాలను నేర్పిస్తుంటే వాళ్ళు ప్రాథమిక పాఠశాల విద్యార్థికి సంబంధించిన విషయాలను అడుగుతారు, ఎలాంటివి అంటే మానసిక ప్రక్రియలను ఎలా మార్గదర్శకం చెయ్యాలి మరియు వాటిని ఎలా వాడాలి లాంటివి. వాళ్ళు ఇప్పటికే ఆ పద్ధతికి అలవాటు పడిపోయారు. వాళ్ళు *ఛిగొంగ్* అనేది అలాగే ఉంది అనుకుంటారు కాని, నిజానికి, అది అలా కాదు.

అతీంద్రియ సామర్థ్యాలు మరియు గొంగ్ పాటవం

మీలో చాలామందికి *ఛిగొంగ్* లో పదజాలం యొక్క విషయంలో స్పష్టత లేదు, మరియు కొంతమంది దానివల్ల ఆనవాయితీగా తికమక కూడా పడుతుంటారు. వాళ్ళు అతీంద్రియ సామర్థ్యాలను *గొంగ్* పాటవంగా అనుకుంటారు, లేక దాన్ని ఇది దీన్ని అది అనుకుంటారు. మనం షిన్ *పింగ్* కృషిని చేసి, విశ్వంయొక్క లక్షణాలకు సమీకరించుకోవడం ద్వారా సంపాదించిన *గొంగ్* మనయొక్క *డ* నుండి ఉద్భవిస్తుంది. ఇది ఒకరి స్థాయియొక్క ఎత్తు; ఒకరి యొక్క గొంగ్ పాటవం యొక్క బలాన్ని, మరియు ఒకరి యొక్క కృషి యొక్క ఫలసిద్ధి నిర్ధారిస్తుంది. ఇది అత్యంత కీలకమైన *గొంగ్*. కృషి గమన క్రమంలో, ఒక వ్యక్తికి ఎటువంటి పరిస్థితులు ఆవిర్భవిస్తాయి? ఒకరు కొన్ని

అపూర్వమైన మరియు అతీంద్రియమైన సామర్థ్యాలను అభివృద్ధి చేయవచ్చు వేటినైతే టూకీగా, అతీంద్రియ సామర్థ్యాలు అని అంటామో. ఒకరి స్థాయిని మెరుగుపర్చే *గొంగ్* అనేది, నేను ఇప్పుడే సూచించినట్టు, *గొంగ్* పాటవం అని పిలవబడుతుంది. ఒకరి స్థాయి ఎక్కువైన కొద్ది, వాళ్ళ *గొంగ్* పాటవం అంత గొప్పది మరియు వాళ్ళ యొక్క అతీంద్రియ సామర్థ్యాలు ఇంకా శక్తివంతంగా ఉంటాయి.

అతీంద్రియ సామర్థ్యాలు అనేవి కేవలం ఒకరి కృషి సాధన ప్రక్రియ యొక్క అనుజనితాలు మాత్రమే; ఇవి ఒకరి స్థాయి మరియు స్థాయి యొక్క ఎత్తును గాని, లేక ఒకరి *గొంగ్* పాటవం యొక్క శక్తిని గాని సూచించవు. వాటిని కొంతమంది ఎక్కువగా అభివృద్ధి చేయగా మరి కొంతమంది తక్కువగా అభివృద్ధి చేస్తారు. ఇంతేకాకుండా, అతీంద్రియ సామర్థ్యాలు అనేటివంటివే కృషి సాధన ప్రక్రియలో ప్రధానమైన ధ్యేయంగా యత్నించకూడదు. ఎప్పుడైనా ఒకరు స్వచ్ఛంగా కృషి సాధన చెయ్యాలని పట్టుదల కలిగి ఉంటేనే వాటిని అభివృద్ధి చేయగలరు; అయినప్పటికి, వాటిని కృషిలో ముఖ్యమైన ఆశయాలుగా పరిగణించకూడదు. వాటిని కృషి చెయ్యాలని మీరు ఎందుకు అనుకుంటున్నారు? మీరు వాటిని మామూలు మనుషుల మధ్య ఉపయోగించాలని అనుకుంటున్నారా? మీకు ఇష్టం వచ్చినట్టు మామూలు మనుషుల మధ్య వాటిని ఉపయోగించడం అనేది పూర్తిగా నిషేధించడం అయ్యింది. అందువలన, మీరు ఎంత ఎక్కువగా కోరుకుంటే, వాటిని అంత తక్కువగా పొందుతారు. ఇది ఎందుకంటే మీరు ఏదో ఒక విషయాన్ని గురించి యత్నిస్తున్నారు కాబట్టి. యత్నించడం అనేది దానికదే ఒక బంధం. కృషి సాధనలో, బంధాలు అనేవే నిర్మూలించవలసిన అవసరం ఉన్నటువంటివి.

చాలామంది మనుషులు, అతీంద్రియ సామర్థ్యాలు లేకుండానే, చాలా ఉన్నతమైన కృషియొక్క తలాలను చేరుకున్నారు. గురువు వీటిని తాళం వేసి ఉంచాడు ఎందుకంటే వాళ్ళు తమని తాము సరిగ్గా నిర్వహించుకోలేని పక్షంలో మరియు తప్పుడు కార్యాలను చేస్తారేమో అని. అందువల్ల, వాళ్ళకి తమ అతీంద్రియ సామర్థ్యాలను ఉపయోగించడానికి అనుమతి ఇవ్వబడలేదు. అటువంటి వాళ్ళు చాలామంది ఉన్నారు. అతీంద్రియ సామర్థ్యాలనేవి ఒకరి మనసు ద్వారా ఆజ్ఞాపించబడతాయి. తమయొక్క నిద్రావస్థలో ఒకరు తమని తాము నియంత్రించుకోలేక పోవచ్చు. ఒక్క కలతో వాళ్ళు ఆ తరువాత రోజు తెల్లారే సరికి భూమ్యాకాశాలను తలక్రిందులుగా చేసెయ్యొచ్చు, మరియు అది అనుమతించబడదు. ఎందుకంటే కృషి సాధన మామూలు మనుషుల మధ్య జరుగుతుంది కాబట్టి, ఎవరైతే గొప్ప అతీంద్రియ సామర్థ్యాలను కలిగి ఉంటారో వాళ్ళు వాటిని ఉపయోగించడానికి సాధారణంగా అనుమతించబడదు. వాటిల్లో చాలా మేరకు తాళం వేయబడి

ఉంటాయి, కాని ఇది నిర్దిష్టం కాదు. ఎవరైతే కృషి సాధన చాలా బాగా చేస్తారో మరియు తమని తాము చాలా బాగా నడిపించుకోగలరో అలాంటి చాలామంది మనుషులు ఉన్నారు. వీళ్ళు కొన్ని అతీంద్రియ సామర్థ్యాలను ఉంచుకోటానికి అనుమతి ఇవ్వబడుతుంది. ఇలాంటి వాళ్ళ విషయానికి వస్తే, మీరు ఊరికే వాళ్లను తమ అతీంద్రియ సామర్థ్యాలను చూపించమని అడిగినా గాని, వాళ్ళు ససేమిరా అలా చేయరు; వాళ్ళు తమని తాము నియంత్రించుకోగలరు.

తిరోగమన కృషి మరియు గొంగ్ అప్పు తీసుకోవడం

కొంతమంది ఎన్నడు *ఛిగొంగ్* సాధన చేసి ఉండరు, లేక వాళ్ళు *ఛిగొంగ్* తరగతుల్లో కొన్ని విషయాలనే నేర్చుకొని ఉండి ఉంటారు. కాని అవి వ్యాధులను చికిత్స చేయటానికి మరియు శరీరాన్ని దృఢంగా ఉంచుకోడానికే, మరియు అవి కృషి సాధన కాదు. మరో విధంగా చెప్పాలంటే, ఈ మనుషులు ఎన్నడు స్వచ్ఛమైన బోధన అందుకోలేదు, అయినప్పటికి వాళ్ళు రాత్రికి రాత్రి అకస్మాత్తుగా *గొంగ్* ను పొందుతారు. మనం ఇటువంటి *గొంగ్* ఎక్కడి నుండి వస్తుంది అనే విషయాన్ని గురించి మాట్లాడు కుందాము. వాటిల్లో అనేకమైన రకాలు ఉన్నాయి.

ఒకటి తిరోగమన కృషికి సంబంధించింది. తిరోగమన కృషి అంటే ఏమిటి? కొంతమంది పోల్చి చూస్తే వృద్ధులుగా ఉంటారు మరియు కృషి సాధన చెయ్యాలి అనుకుంటారు. ఆరంభం నుంచి వాళ్ళు కృషి సాధన చెయ్యాలంటే చాలా ఆలస్యం అయిపోతుంది. *ఛిగొంగ్* యొక్క ప్రజాదరణ అనేది శిఖరాగ్రంలో ఉన్నప్పుడు, వాళ్ళు కూడా కృషి సాధన చెయ్యాలనుకున్నారు. *ఛిగొంగ్* సాధన అనేది ఇతరులకు మంచి విషయాలను చేయగలదని, మరియు అదే సమయంలో తమని తాము అభివృద్ధి చేసుకోగలమని వాళ్ళకి తెలుసు. వాళ్ళకి ఈ కోరిక మరియు అభివృద్ధి చెందాలని మరియు కృషి సాధన చెయ్యాలని ఉంది. అయినప్పటికి, కొన్నేళ్ళ క్రితం *ఛిగొంగ్* ప్రజాదరణ కలిగి ఉన్నప్పుడు, ఆ *ఛిగొంగ్* గురువులు అందరూ *ఛిగొంగ్* ను ప్రచారం చేస్తున్నారు, మరియు ఎవ్వరూ ఉన్నత స్థాయిలో స్వచ్ఛంగా బోధించడం లేదు. ఈ రోజు వరకు కూడా, జనం మధ్య ఉన్నత స్థాయిలో *ఛిగొంగ్* బోధించే విషయానికి వస్తే, ఈ విధంగా చేస్తున్న వ్యక్తి కేవలం నేను ఒక్కడినే. ఇలాంటిది చేస్తున్న రెండో వ్యక్తి లేడు. తిరోగమన కృషిలో ఉన్న వాళ్లందరికీ ఏభై ఏళ్ళకు పైనే, మరియు పోల్చి చూస్తే కొంచెం వయస్సు మళ్లిన వాళ్ళే. వాళ్లందరూ మంచి జన్మసిద్ధ స్వభావం కలిగి ఉన్నారు మరియు వాళ్ళ శరీరాల్లో చాలా మంచి విషయాలను కలిగి ఉన్నారు. వీళ్లలో సుమారుగా అందరూ ఆయా గురువులకు

శిష్యులుగా గాని లేక వాళ్ళకి వారసులుగా గాని అయ్యేందుకు సరిపడ మంచి అర్హతను కలిగి ఉన్నవాళ్లే. ఇంకను వీళ్ళు అందరూ కొంచెం వయస్సు మళ్లిన వాళ్ళు. వాళ్ళు కృషి సాధన చెయ్యాలనుకుంటే, అది చెప్పడానికి తేలికగా ఉంటుంది కాని చేయడం అనేది కష్టం. వీళ్ళు గురువును ఎక్కడ నుండి వెతుక్కోగలరు? కాని వాళ్ళు కృషి సాధన చెయ్యాలి అనుకున్న వెంటనే మరియు ఈ ఆలోచన వాళ్ళ హృదయంలో కలిగి ఉండి, అది బంగారంలా మెరిచి మరియు పది దిక్కుల ప్రపంచాన్ని ఊపి వేస్తుంది. మనుషులు బుద్ధ-గుణాన్ని గురించి తరచుగా మాట్లాడుతారు, మరియు ఇదే ఉద్భవించిన బుద్ధ-గుణం అవుతుంది.

ఉన్నత-స్థాయి యొక్క దృష్టి కోణం నుండి, ఒకరి జీవితం అనేది మానవునిగా ఉండటానికి కాదు. ఎందుకంటే ఒకరి ప్రాణం విశ్వంయొక్క అంతరాళాల్లో సృష్టించబడింది కాబట్టి, ఇది విశ్వంయొక్క లక్షణాలు అయిన *జెన్-షాన్-రెన్* లకు సమీకృతమై ఉంది. దీని యొక్క స్వభావం దయగలది మరియు ఉదారమైనది. ఏది ఏమైతేనేమి, ప్రాణులయొక్క సంఖ్య పెరిగిన తరువాత, ఒక సామాజిక సంబంధం ఏర్పడుతుంది. దీని ఫలితంగా, కొంతమంది స్వార్థపూరితంగా లేక చెడ్డగా మార్తారు మరియు వాళ్ళు ఉన్నత స్థాయిలలో ఉండలేరు. వాళ్ళు తప్పకుండా కింది స్థాయికి పడిపోవాలి అక్కడ వాళ్ళు మళ్లీ చెడిపోతారు, మరియు వాళ్ళు ఇంకా దూరం క్రింద స్థాయికి పడిపోవాల్సిందే. ఇది జరుగుతూనే ఉంటుంది ఎంతవరకు అంటే చివరికి ఈ సామాన్య మానవ స్థాయికి పడే దాక. ఇక్కడ పడిన తరువాత, వాళ్ళు పూర్తిగా నాశనం చేయబడాలి. అయినప్పటికీ, ఉదార గుణం మరియు దయా గుణం ఉండడంవలన, ఆ గొప్ప జ్ఞానోదయం పొందిన మనుషులు మానవాళికి అత్యంత బాధాకరమైన పర్యావరణం మధ్య ఇంకొక అవకాశం ఇవ్వాలని నిర్ణయించారు; ఆ విధంగా వాళ్ళు ఇటువంటి ఒక పరిమాణాన్ని సృష్టించారు.

ఇతర పరిమాణాల్లో, మనుషులు ఇటువంటి శరీరాలను కలిగి ఉండరు. వాళ్ళు గాల్లో ఎగరగలరు మరియు పెద్దగానూ లేక చిన్న గాను కాగలరు. కాని ఈ పరిమాణంలో మనుషులకి ఇటువంటి శరీరాలు ఇవ్వబడ్డాయి, మన భౌతిక శరీరాలు. ఈ శరీరంతో, ఒకరు శరీరం చలిగా, వేడిగా, అలసటగా, లేక ఆకలిగా ఉంటే తట్టుకోలేరు. ఎలాంటి పరిస్థితి వచ్చినా గాని, అది యాతనే. మీరు అనారోగ్యం పాలైనపుడు, మీరు బాధపడతారు. ఒకరు జననం, వృద్ధాప్యం, అనారోగ్యం మరియు మరణము అనుభవించాల్సిందే ఎందుకంటే ఒకరు కర్మయొక్క ప్రాయశ్చిత్తాన్ని బాధ పడడం ద్వారానే చేయగలరు కాబట్టి. మీరు మీ మూలానికి చేరుకోగలరా అని చూడటానికే మీకు ఇంకొక అవకాశం ఇవ్వబడింది. అందువల్లనే, మానవులు ఒక మాయాజాలంలో పడిపోయారు. మీరు

ఇక్కడ కిందికి వచ్చిన తరువాత, ఈ జత కళ్ళు మీ కొరకు సృష్టించబడ్డాయి ఇది ఎందుకంటే మీరు ఇతర పరిమాణాలను మరియు పదార్థంయొక్క సత్యాన్ని చూడకూడదని. మీరు మీ మూలానికి తిరిగి వెళ్లగలిగితే, అత్యంత చేదైన బాధలు మీకు అత్యంత అమూల్యమైనవి కూడా అవుతాయి. ఈ మాయాజాలంలో కృషి సాధన ద్వారా మరియు విషయాల యొక్క నిజ స్వరూపం తెలుసుకోవడం ద్వారా ఒకరి మూల స్థితికి చేరుకోవాలంటే, అనేకమైన ఇబ్బందులు ఉన్నాయి; తద్వారా ఒకరు తిరిగి త్వరగా చేరుకోగలరు. కాని మీరు ఇంకా చెడిపోతే మీ యొక్క జీవితం నిర్మూలించబడుతుంది. అందువల్ల, ఇతర ప్రాణుల దృష్టిలో, ఒకరి యొక్క జీవితం మానవునిగా ఉండటానికి కాదు. ఇది ఒకరి యొక్క అసలైన, నిజస్థితికి తిరిగి చేరుకోవడం కోసమే. ఒక మామూలు మనిషి ఇది తెలుసుకోలేడు. ఒక మామూలు మనిషి సామాన్య మానవ సమాజంలో కేవలం ఒక సాధారణమైన వ్యక్తి మాత్రమే, తనని తాను పురోగమించుకోవాలని మరియు మంచి జీవితం సాగించాలి అనుకునే ఒక వ్యక్తి. అతను ఎంత బాగా జీవిస్తే అంత ఎక్కువ స్వార్థపరుడుగా మారతాడు; అతను ఎంత ఎక్కువగా స్వాధీనం చేసుకోవాలి అనుకుంటే, విశ్వంయొక్క లక్షణానికి అంత దూరం అవుతాడు. ఆ తరువాత అతడు వినాశనంవైపు పయనిస్తాడు.

పై స్థాయినుండి చూడబడినప్పుడు, మీరు ముందుకి పురోగతి సాధిస్తున్నామని అనుకుంటుండగా, వాస్తవానికి మీరు వెనక్కి వెళ్తున్నారు. మానవాళి అనుకుంటుంది అది శాస్త్ర జ్ఞానాన్ని అభివృద్ధి చేస్తుంది మరియు పురోగతి సాధిస్తుంది అని; అది, వాస్తవానికి, కేవలం విశ్వంయొక్క నియమాన్ని అనుసరిస్తుంది అంతే. *జూంగ్ గ్యోలావ్*, ఎనిమిది మంది దేవతల్లో[10] ఒకరు, తన గాడిద మీద వెనక్కు తిరిగి సవారీ చేశాడు. చాలా తక్కువ మందికి తెలుసు ఆయన వెనక్కి తిరిగి ఎందుకు సవారీ చేశాడో. ఆయన ముందుకు వెళ్లడం అనేది వెనక్కు వెళ్లడం అని కనుగొన్నాడు, అందువల్లనే ఆయన గాడిదను వెనక్కి తిరిగి సవారీ చేశాడు. అందుకే, ఒక్కసారి మనుషులు కృషి సాధన చెయ్యాలి అని అనుకుంటే, ఆ గొప్ప జ్ఞానోదయం పొందిన మనుషులు ఆ హృదయానికి చాలా విలువ ఇస్తారు మరియు బేషరతుగా సహాయాన్ని అందజేస్తారు. ఇది సరిగ్గా ఇక్కడ కూర్చున్న సాధకుల్లానే. మీరు కృషి సాధన చెయ్యాలి అనుకుంటే, నేను మీకు బేషరతుగా సహాయం చేయగలను. అయితే మీరు ఒక సాధారణ వ్యక్తిలాగా వ్యాధులకు చికిత్స చేయాలని మరియు దీనికోసం దానికోసం వెంటబడితే చేయడానికి కుదరదు, మరియు నేను మీకు సహాయం చేయలేను. అది అలా ఎందుకు? ఇది ఎందుకంటే మీరు ఒక మామూలు మనిషిగా ఉండాలని అనుకుంటున్నారు కాబట్టి, మరియు మామూలు మనుషులు జననము, వృద్ధాప్యము, అనారోగ్యము,

[10] ఎనిమిది మంది దేవతలు – చైనీయ చరిత్రలో ప్రసిద్ధి గాంచిన ధావో లు.

మరియు మరణము అనుభవించాల్సి ఉంది—ఇది అ విధంగానే ఉండాలి. ప్రతి విషయానికి దాని యొక్క కర్మకు సంబంధించిన బాధ్యత దేనితోనైతే జోక్యం చేసుకోకూడదో అది ఉంటుంది. మీ జీవితం ఆరంభంలో కృషి సాధన కలుపుకొని లేదు, కాని ఇప్పుడు మీరు కృషి సాధన చెయ్యాలని అనుకుంటున్నారు. దానికి అనుగుణంగా, మీ యొక్క భవిష్యత్తు జీవితం తప్పకుండా తిరిగి అమర్చడం చెయ్యాలి, మరియు అందుకే మీ కోసం మీ శరీరాన్ని సరిదిద్దటానికి అనుమతించబడుతుంది.

ఒక్కసారి ఒక వ్యక్తి కృషి సాధన చెయ్యాలి అని అనుకుంటే మరియు ఈ కోరిక అనేది ఉద్భవించినప్పుడు, ఆ గొప్ప జ్ఞానోదయం పొందిన మానవులు దాన్ని చూస్తారు మరియు దాన్ని అత్యంత అమూల్యమైనదిగా పరిగణిస్తారు. కాని వాళ్ళు అతడికి ఎలా సహాయం చేయగలరు? ఈ ప్రపంచంలో ఒక గురువును అతడు ఎక్కడ అని వెతకగలడు? దీనికి తోడు, ఇతను ఏభై ఏళ్ళు వయసు దాటినవాడు కూడా. ఆ గొప్ప జ్ఞానోదయం పొందిన వాళ్ళు ఈ వ్యక్తికి బోధించ లేరు. ఇది ఎందుకంటే వాళ్ళు తమని తాము సాక్షాత్కరించుకొని మరియు అతడికి ఫా అదే విధంగా వ్యాయామాలను బోధిస్తే, ఇది దైవ రహస్యాలను వెల్లడి చేసినట్టు అవుతుంది; వాళ్ళు తమని తాము కిందికి దిగజార్చుకోవాల్సి వస్తుంది. మనుషులు మాయలోకి పడతారు ఎందుకంటే వాళ్ళు తప్పుడు కార్యాలు చేసారు కాబట్టి, మరియు అందుకే వాళ్ళు కృషి సాధన చెయ్యాలి మరియు నిరంతరం ఈ మాయలోనే జ్ఞానోదయాన్ని పొందాలి. కావున, ఆ గొప్ప జ్ఞానోదయం పొందిన మనుషులు అతడికి బోధించలేరు. ఒక బుద్ధుడు నిజజీవితంలో ప్రజలకు కళ్ళముందు కనిపించి మరియు వాళ్ళకి ఫా మరియు వ్యాయామాలు రెండిటిని బోధిస్తే, క్షమించరాని పాపాలు ఉన్న వాళ్ళు కూడా నేర్చుకోడానికి ముందుకు వస్తారు. ప్రతి ఒక్కరు దాన్ని నమ్ముతారు. అప్పుడు, మనుషులకి జ్ఞానోదయం పొందటానికి ఇంకేం మిగులుతుంది? జ్ఞానోదయం పొందడం అనే ఒక విషయమే ఇక్కడ ఉండదు. ఎందుకంటే మనుషులు తమంతట తామే మాయలోకి పడ్డారు కాబట్టి, వాళ్ళు నాశనం చేయబడాలి. ఈ మాయ నుండి మీ యొక్క మూలానికి తిరిగి వెళ్లటానికి మీకు ఇంకొక అవకాశం ఇవ్వబడింది. మీరు మూలానికి తిరిగి వెళ్లగలిగితే, మీరు చేరుకుంటారు. మీరు చేరుకోలేకపోతే, సంసార చక్రంలో కొనసాగుతూనే ఉంటారు లేక నాశనం చేయబడతారు.

ఒకరి యొక్క మార్గాన్ని వాళ్ళే ఏర్పరచుకుంటారు. ఒక వ్యక్తి కృషి సాధన చెయ్యాలి అనుకుంటే ఏం జరుగుతుంది? వాళ్ళు ఒక మార్గాన్ని సృష్టించుకున్నారు. *ఫాలున్ గాంగ్* ఆ కాలంలో ఎంతో జనాదరణను పొందింది, మరియు అది జగత్ సంబంధిత వాతావరణంలో ఒక మార్పు కూడా. ఈ జగత్ సంబంధిత వాతావరణానికి సహాయకారిగా ఉండటానికి, ఆ జ్ఞానోదయం పొందిన మనుషులు

ఈమెకి *గొంగ* ను ఆమె యొక్క పిన్ *పింగ్* అర్థతను బట్టి ఒక మెత్తని గొట్టం ద్వారా సరఫరా చేస్తారు. ఒక నీళ్ళ కుళాయిలా, అది తెరిచి ఉంచితే శక్తి వస్తుంది. ఆమె *గొంగ్* విడుదల చెయ్యాలి అని అనుకుంటే, ఆ *గొంగ్* వస్తుంది. ఆమె *గొంగ్* ను తనంతట తాను ప్రసరింపచెయ్యలేదు, ఎందుకంటే ఆమెకు స్వంతంగా *గొంగ్* లేదు కాబట్టి. ఇది అలాగే ఉండేది. ఇదే "తిరోగమన కృషి సాధన" అని పిలవబడుతుంది మరియు ఒకరు వాళ్ళ కృషిని ఏదైతే ఉన్నతమైనదో అక్కడ నుండి వెనుక వైపు ఏదైతే క్రిందనో అక్కడికి పూర్తి చేస్తారు.

మనం సాధారణంగా కృషి సాధన అనేది ఏదైతే క్రిందనో దాన్నుండి ఏదైతే ఉన్నతమైనదో దానికి *గొంగ్* యొక్క తాళం తెరుచుకొన వరకు లేక కృషి పూర్తి అయ్యేంతవరకు చేస్తాం. ఈ తిరోగమన కృషి సాధన ఎవరి కోసం అంటే ఆ వయస్సు మళ్లిన మనుషులు ఎవరికి అయితే కింది స్థాయి ఏదైతే ఉందో దాన్నుండి ఉన్నతమైన స్థాయి ఏదైతే ఉందో దానికి కృషి సాధన కోసం సరిపడ సమయం లేదో వాళ్ళ కోసం. కావున, ఉన్నత స్థాయిలో నుండి కింది స్థాయిలో ఏదైతే ఉందో దానికి సాధన చేస్తే అది త్వరగా అవుతుంది. ఇది ఆ కాలంలో సృష్టించబడ్డ ఉత్పాతం. అటువంటి ఒక వ్యక్తి చాలా ఉన్నత స్థాయి పిన్ *పింగ్* ను కలిగి ఉండాల్సి ఉంది, మరియు ఆమె యొక్క పిన్ *పింగ్* అర్థతను బట్టి ఆమెకు శక్తి ఇవ్వబడింది. వాటియొక్క ఉద్దేశ్యాలు ఏమిటి? ఒకటి ఆ సమయంలో జగత్ సంబంధిత వాతావరణానికి సహాయకారిగా ఉండేందుకు. ఈ వ్యక్తి ఒక మంచి కార్యం చేస్తున్నప్పుడు, అలాంటప్పుడే ఆమె ఇబ్బందులతో బాధపడగలదు. ఇది ఎందుకంటే మామూలు మనుషుల మధ్య, విభిన్నమైన సామాన్య మానవ బంధాలు ఆమెతో జోక్యం చేసుకోగలవు కాబట్టి. ఆమె ఒక రోగియొక్క వ్యాధిని నయం చేసినప్పుడు, ఆ రోగి దాన్ని మెచ్చుకోక పోవచ్చు. ఆమె ఆ రోగిని చికిత్స చేసినప్పుడు, ఆమె అతడి శరీరం నుండి చాలా చెడు విషయాలను తీసేసి ఉండవచ్చు. ఆ రోగిని అంత మేరకు నయం చేసినప్పటికీ, ఆ సమయంలో కొట్టొచ్చినట్లు ఎటువంటి మార్పులు ఉండి ఉండకపోవచ్చు. ఆ రోగి, ఏమైనప్పటికీ, మానసికంగా సంతోషంగా ఉండడు. కృతజ్ఞత చూపించడానికి బదులు, అతడు ఆమె మోసం చేసిందని నిందించవచ్చు కూడా. ఈ సమస్యలతో, ఈ పర్యావరణంలో ఆమె మానసికమైన ఇబ్బందులకు లోను అవుతూ ఉంది. ఆమెకు శక్తిని ఇవ్వటానికి కారణం ఆమె తనంతట తాను కృషి సాధన చేసుకొని మరియు స్థాయి పెంచుకోడానికి అవకాశాన్ని కల్పించడానికే. మంచి కార్యాలు చేస్తున్న తరుణంలో, ఆమెయొక్క స్వంత అతీంద్రియ సామర్థ్యాలను అభివృద్ధి చేసుకోగలదు మరియు ఆమె స్వంత *గొంగ్* ను బలపరుచుకోవచ్చు; ఏమైనప్పటికీ, కొంత మందికి ఈ

సూత్రం తెలీదు. నేను చెప్పలేదు ఈ వ్యక్తికి ఎవ్వరు ఫా బోధించలేరని? ఈ వ్యక్తి దీన్ని అర్థం చేసుకోగలిగితే, ఆమెకు అది అర్థం అయి ఉండేది. ఇది జ్ఞానోదయం పొందడానికి సంబంధించిన విషయం. ఆమె దీన్ని అర్థం చేసుకోలేకపోతే, ఏమీ చేయడానికి కుదరదు.

కొంతమంది మనుషులు శక్తిని పొందినప్పుడు, వాళ్ళు ఒకానొక రాత్రి నిద్రలో చాలా వెచ్చగా అనుభూతి పొందవచ్చు మరియు వాళ్ళు కప్పుకున్న దుప్పట్లు కూడా ఉంచుకోలేకపోతారు. ఆ మరుసటి రోజు ఉదయం నిద్ర లేచిన తరువాత, వాళ్ళు చెయ్యి ఎక్కడ పెట్టినా గాని అక్కడ వాళ్ళకి ఒక కరెంట్ షాకు తగులుతుంది. వాళ్ళకి తాము శక్తిని పొందామని తెలిసింది. ఎవరికైనా ఒంట్లో ఎక్కడో ఒక చోట నొప్పి వస్తే, వాళ్ళ యొక్క చేతులతో సమస్యను తీర్చగలరు, మరియు అది ఎంతో బాగా పని చేసింది. అప్పటి నుండి వాళ్ళకి తెలుసు తమకి శక్తి ఉందని. వాళ్ళు *ఛిగొంగ్* గురువులు అయిపోయారు మరియు బోర్డులు తగిలించారు. వాళ్ళు తమని తాము *ఛిగొంగ్* గురువులుగా ముద్ర వేసుకున్నారు మరియు తమయొక్క వైద్య సాధనలను స్థాపించారు. ఆరంభదశలో, ఈమె చాలా మంచిది. ఇతరుల కోసం వ్యాధులను నయం చేసినప్పుడు, వాళ్ళు ఈమెకు డబ్బు లేక కొన్ని బహుమతులను ఇచ్చే వాళ్ళు—వాటిని అన్నింటినీ ఆమె తిప్పికొట్టడం లేక తీసుకోడానికి నిరాకరించడం చేసేది. ఇంకను ఈమె మామూలు మనుషుల యొక్క పెద్ద రంగుల తొట్టియొక్క కాలుష్యంనుండి తప్పించుకోలేక పోయింది. ఎందుకంటే ఈ తిరోగమన కృషి సాధన మనుషులు ఎప్పుడు స్వచ్ఛమైన షిన్ *షింగ్* కృషి చేయక పోవడంవలన, వాళ్ళకు వాళ్ళ షిన్ *షింగ్* ను సరిగ్గా నడిపించు కోవడం అనేది చాలా కష్టం. క్రమంగా, ఈ వ్యక్తి చిన్న చిన్న బహుమతులను స్వీకరించడం మొదలుపెడుతుంది. ఆ తరువాత, పెద్ద పెద్ద బహుమతులను కూడా స్వీకరించడం మొదలు పెడుతుంది. చివరికి ఆమె బహుమతులు తక్కువైతే ఆగ్రహానికి కూడా గురి అయ్యేది. చివరికి, ఇలా అనేది, "నాకు ఇవన్నీ ఎందుకు ఇస్తారు? డబ్బులు ఇవ్వండి!" ఆమె మరీ తక్కువ డబ్బులు ఇచ్చినా ఆనందంగా ఉండేది కాదు. ఆమె ఎంత సమర్థురాలో అని ఎదుటి వాళ్ళ పొగడ్తలను చెవుల నిండా విని, ఆమె ధర్మభద్ధమైన పాఠశాలల నుండి వచ్చిన ఛిగొంగ్ గురువులను కూడా గౌరవించేది కాదు. ఎవరైనా ఆమెను గురించి చెడుగా మాట్లాడితే ఆమె మనస్తాపం చెందేది. ఈమెయొక్క పేరుప్రతిష్ఠ మరియు స్వయం-ప్రయోజనాలు అనే బంధాలన్నీ అభివృద్ధి అయ్యాయి. ఆమె తనని తాను ఇతరులకంటే ఉత్తమమైన దాని గాను మరియు అసాధారణమైన దాని గాను అనుకునేది. ఆమె తనకి ఒక *ఛిగొంగ్* గురువు కావడానికి మరియు గొప్ప ఆస్తి సంపాదించడానికి ఆ శక్తిని ఇచ్చారు అని పొరపాటుగా ఆలోచించింది, కాని వాస్తవానికి అది ఆమెకు కృషి సాధన చేయడానికి

ఇవ్వబడింది. ఒక్కసారి పేరు ప్రతిష్ట మరియు లాభంపై బంధాలు అభివృద్ధి చేయబడ్డాయో, ఈ వ్యక్తి యొక్క *షిన్ షింగ్* స్థాయి అనేది వాస్తవంగా పడిపోయింది.

ఒకరి యొక్క *షిన్ షింగ్* స్థాయి ఎంత ఎత్తు ఉంటే ఒకరి యొక్క *గొంగ్* స్థాయి అంత ఎత్తు ఉంటుంది అని నేను చెప్పాను. ఒకరి *షిన్ షింగ్* స్థాయి దిగజారినప్పుడు, అప్పుడు ఒకరికి అంత ఎక్కువ *గొంగ్* సరఫరా చేయబడదు ఎందుకంటే అది వాళ్ళ యొక్క *షిన్ షింగ్* స్థాయికి అనుగుణంగానే ఇవ్వబడాలి కాబట్టి. *గొంగ్* స్థాయి అనేది *షిన్ షింగ్* స్థాయి ఎంత ఉంటే అంతే ఉంటుంది. పేరు ప్రతిష్ట మరియు స్వప్రయోజనాల మీద ఎంత బంధాన్ని పెంచుకుంటే, ఒకరు అంత తక్కువ స్థాయికి ఈ మామూలు మనుషులు మధ్య దిగజారుతారు. ఒకరి యొక్క *గొంగ్* కూడా సకారణంగా తగ్గుముఖం పడుతుంది. చివరికి, ఒకరు పూర్తిగా అట్టడుక్కి దిగజారిన తరువాత, ఒకరికి ఇకపై ఏ *గొంగ్* ఇవ్వబడదు. ఈ వ్యక్తికి *గొంగ్* ఉండదు. కొన్నేళ్ళ క్రితం అటువంటి వాళ్ళు చాలా మంది మనుషులు ఉండేవారు, మరియు పోల్చి చూస్తే ఏభై ఏళ్ళు దాటిన స్త్రీలు ఎక్కువమంది ఉన్నారు. మీరు ఒక వయస్సు మళ్లిన స్త్రీ *ఛిగొంగ్* సాధన చేయడం చూసి ఉండొచ్చు, ఆమె ఎన్నడు స్వచ్ఛమైన బోధనను అందుకోలేదు. ఆమె ఒక *ఛిగొంగ్* తరగతిలో చికిత్సలు లేక శారీరక దృఢత్వానికి సంబంధించిన వ్యాయామాలు నేర్చుకొని ఉండవచ్చు. ఒక రోజు, ఆమె అకస్మాత్తుగా *గొంగ్* ను పొందింది. ఒక్కసారి ఆమెయొక్క *షిన్ షింగ్* క్షీణిస్తే లేక ఆమె యొక్క పేరుప్రతిష్ఠ మరియు స్వంత-ప్రయోజనంపై బంధం అభివృద్ధి చెందితే, ఆమె యొక్క స్థాయి పడిపోయేది. ఆ తరువాత ఆమె ఒక అనామకురాలిగా మిగిలేది, మరియు ఆమెయొక్క *గొంగ్* కూడా అదృశ్యం అయ్యేది. ఈ రోజుల్లో ఈ తిరోగమన సాధన మనుషులు ఎవరి స్థాయులు అయితే దిగజారాయో వాళ్ళు చాలామంది ఉన్నారు. వాళ్లలో చాలా తక్కువ మంది మాత్రమే మిగిలారు. ఎందుకు? ఆ మహిళకు ఇది ఆమె కృషి సాధన చేయడానికి ప్రసాదించబడిందన్న విషయం తెలియదు, మరియు ఆమె తను ఆస్తిని గడించడానికి, పేరు ప్రతిష్టలు సంపాదించడానికి, మరియు ఒక *ఛిగొంగ్* గురువుగా మారటానికి అని పొరపాటుగా ఆలోచించింది. వాస్తవానికి అది ఆమె కృషి సాధన చేయటం కోసం.

"*గొంగ్* అప్పు తీసుకోడం" అంటే ఏమిటి? దానికి వయోపరిమితి లేదు, కాని ఇక్కడ ఒక ఆవశ్యకత ఉంది: ఒకరికి తప్పకుండా చాలా మంచి *షిన్ షింగ్* ఉండాలి. *ఛిగొంగ్* ఒకరికి కృషి సాధన చేయటానికి అవకాశం కల్పిస్తుందని ఈ వ్యక్తికి తెలుసు, మరియు అతను కృషి సాధన చెయ్యాలి అని అనుకుంటున్నాడు కూడా. అతనికి కృషి సాధన చేసేందుకు హృదయం ఉంది, కాని అతడు ఒక

గురువును ఎక్కడ వెతకగలడు? ఒక కొన్నేళ్ళ క్రితం, *ఛిగొంగ్* గురువులు నిజంగానే స్వచ్ఛమైన *ఛిగొంగ్* ను బోధిస్తూ ఉండేవారు. వాళ్ళు బోధించింది, ఏమైనప్పటికీ, పూర్తిగా ఏదో చికిత్సలు మరియు శరీర దృఢత్వం కోసమే. ఎవ్వరూ ఉన్నత-స్థాయి *ఛిగొంగ్* ను బోధించలేదు, మరియు వాళ్ళు ఇది చేయరు కూడా.

గొంగ్ అప్పు తీసుకోడం గూర్చి మాట్లాడాలంటే, నేను ఇంకొక విషయాన్ని కూడా ఎత్తుతాను. ప్రధాన ఆత్మ[11] (జు యుయన్ షెన్) (ప్రధాన చైతన్యం)తో పాటుగా, ఒకరికి సహాయక ఆత్మ[12](ఫు యుయన్ షెన్) (సహాయక చైతన్యం) కూడా ఉంటుంది. కొంత మందికి ఒకటి, రెండు, మూడు, నాలుగు, లేక అయిదు సహాయక ఆత్మలు ఉంటాయి. ఒకరి యొక్క సహాయక ఆత్మయొక్క లింగం ఆ వ్యక్తి యొక్క లింగం ఒకటే కాకపోవచ్చు. కొన్ని పురుషులు మరియు కొన్ని స్త్రీలు. అవన్నీ కూడా విభిన్నమైనవి. వాస్తవానికి, ప్రధాన ఆత్మయొక్క లింగం కూడా ఆ భౌతిక శరీరం యొక్క లింగం తప్పనిసరిగా ఒకటి కాకపోవచ్చు, ఎందుకంటే మనం కనుగొన్నది ఏమిటంటే ప్రస్తుతం చాలామంది పురుషులకు స్త్రీ ప్రథమ ఆత్మలు ఉన్నాయని, అదే విధంగా చాలా మంది స్త్రీలు పురుష ప్రథమ ఆత్మలను కలిగి ఉన్నారు. ఇది ధావో పాఠశాల వర్ణించినట్టు జగత్ సంబంధిత వాతావరణానికి కచ్చితంగా ఏకీభవిస్తుంది, ఎందుకంటే *యిన్* మరియు *యాంగ్*[13] తలక్రిందులుగా అయ్యాయి కాబట్టి, *యిన్* అనేది అభ్యుదయంలో *యాంగ్* అనేది పతనంలో ఉంది.

ఒకరి యొక్క సహాయక ఆత్మ సాధారణంగా ఒకరి ప్రధాన ఆత్మకంటే ఉన్నతమైన స్థాయినుండి వస్తుంది. అతి ముఖ్యంగా కొంతమంది మనుషులకి, వారి సహాయక ఆత్మ ఒక చాలా ఉన్నతమైన స్థాయినుండి వస్తుంది. సహాయక ఆత్మ ఆవహించే ఆత్మ కాదు, ఎందుకంటే అది మీ తల్లి గర్భంలో నుండి మీతో పాటు ఒకేసారి జన్మించింది. ఇది మీతో పాటు మీ పేరే పంచుకుంటుంది, ఎందుకంటే ఇది మీ శరీరంలో ఒక భాగం కాబట్టి. సాధారణంగా, మనుషులు దేని గురించైనా ఆలోచించినప్పుడు లేక ఏదైనా చేసినప్పుడు, ఒక నిర్ణయాన్ని తీసుకోవడం అనేది ప్రధాన ఆత్మయొక్క

[11] ప్రథమ ఆత్మ Main Spirit—ఒకరి ప్రధానమైన ఆత్మ; ప్రధాన చైతన్యం.

[12] సహాయక ఆత్మ—ఒకరి రెండవ ఆత్మ(లు); సహాయక చైతన్యం.

[13] యిన్ మరియు యాంగ్ *yin* (yeen) and *yang* (yahng)—ధావో పాఠశాల ప్రతి దానికి *యిన్* మరియు *యాంగ్* అనబడే పరస్పర వ్యతిరేక సామర్థ్యాలను కలిగి ఉంటుందని అవి పరస్పరంగా ప్రత్యేకత కలిగి ఉండి, అయినప్పటికి ఒకదాని మీద ఒకటి ఆధారపడి ఉండేటు వంటివి, ఉదాహరణకు ఆడ(యిన్) మరియు మగ(యాంగ్).

బాధ్యతే. ఆ సహాయక ఆత్మ ప్రధానంగా దానికి చేతనైనంతవరకు ఒకరి యొక్క ప్రధాన ఆత్మ తప్పుడు కార్యాలను చేయకుండా ఆపడానికి ప్రయత్నిస్తుంది. ప్రధాన ఆత్మ చాలా మొండి అయినప్పుడు, ఏమైనా గాని, ఆ సహాయక ఆత్మ సహాయం చేయలేదు. సహాయక ఆత్మ సామాన్య మానవ సమాజం ద్వారా మోసపోదు కాని ప్రధాన ఆత్మ మాత్రం చాలా తేలికగా మోసపోతుంది.

కొన్ని సహాయక ఆత్మలు చాలా ఉన్నతమైన స్థాయిల నుండి వస్తాయి మరియు బహుశ కృషిలో సరైన ఫలసిద్ధి సాధించడానికి అంచుల్లో ఉండి ఉంటాయి. ఆ సహాయక ఆత్మ కృషి చేయాలనే అనుకుంటుంది, కాని ప్రధాన ఆత్మకు అది చెయ్యాలని లేకపోతే అది ఈ విషయంలో ఏమీ చేయలేదు. *చిగొంగ* చాలా జనాదరణను కలిగి ఉన్నప్పుడు, ఒక రోజు ప్రధాన ఆత్మ కూడా *చిగొంగ* సాధన చెయ్యాలనుకుంది. ఉన్నత స్థాయిలలో కృషి సాధన చెయ్యాలి అనే ఆలోచన అనుమానం లేకుండా చాలా స్వచ్ఛమైనది మరియు కపటం లేనిది; ఒకరికి పేరు ప్రతిష్ట స్వప్రయోజనం అనే విషయాలను గురించి ఎటువంటి కోరిక లేదు. సహాయక ఆత్మ, ఏమైతేనేమి, సంతోష పడిపోయింది, "నాకు కృషి సాధన చెయ్యాలని ఉంది, కాని నిర్ణయాలు నేను తీసుకోను. ఇప్పుడు నీకే కృషి సాధన చెయ్యాలనిపించింది, నాకు కావలసిఉంది కేవలం అదే." అయినా ఆ వ్యక్తి ఒక గురువును ఎక్కడ వెతకగలడు? సహాయక ఆత్మ ఎంతో సామర్థ్యం గలది, మరియు అది ఆ శరీరాన్ని వదిలి తన ముందటి జన్మలో పరిచయం ఉన్న ఒక గొప్ప జ్ఞానోదయం పొందిన వ్యక్తిని వెతకడానికి వెళ్తుంది. ఎందుకంటే కొన్ని సహాయక ఆత్మలు చాలా ఉన్నత స్థాయిల నుండి వచ్చాయి కాబట్టి, అవి శరీరాన్ని వదిలి వెళ్లగలవు. అది అక్కడ పైకి చేరుకున్న తరువాత, అది దాని యొక్క కృషి చేసే మరియు *గొంగ్* ను అప్పు తీసుకునే కోరికలను ప్రకటించింది. ఆ గొప్ప జ్ఞానోదయం పొందిన మనుషులకి ఇది చాలా మంచిది అనిపిస్తుంది, మరియు దాని యొక్క కృషిలో తప్పనిసరిగా సహాయాన్ని అందజేస్తారు. అనుగుణంగా, సహాయక ఆత్మ కొంత *గొంగ్* ను అప్పు తీసుకుంది. సాధారణంగా, ఈ *గొంగ్* ఒక గొట్టం ద్వారా అందజెయ్యబడిన ఒక ప్రసరించే శక్తి. అప్పు తీసుకున్న కొంత *గొంగ్* ఆకారాల్లో కూడా వస్తుంది, మరియు ఇది సాధారణంగా అతీంద్రియ సామర్థ్యాలను తీసుకొస్తుంది.

ఈ విధంగా, ఈ వ్యక్తి ఒకేసారి అతీంద్రియ సామర్థ్యాలను కూడా పొందవచ్చు. ఈ వ్యక్తి కూడా నేను ఇప్పుడే వర్ణించినట్టు, ఒక రాత్రి నిద్ర సమయంలో చాలా వెచ్చదనాన్ని అనుభూతి పొందుతాడు. తరువాత రోజు ఉదయం లెగిచే అప్పటికి అతడికి శక్తి ఉంది.

అతను చేతులు ఎక్కడ పెట్టినా గాని అతనికి కరెంట్ షాక్ వచ్చింది. అతడు ఇతరులకు వ్యాధులను నయం చేయగలిగాడు, మరియు అతడు తాను శక్తి పొందాను అని కూడా అర్థం చేసుకున్నాడు. ఈ శక్తి ఎక్కడ నుండి వచ్చింది? ఈ విషయంలో అతనికి స్పష్టత లేదు. అతడికి చూచాయగా ఆలోచన మాత్రమే ఉంది అది విశ్వంయొక్క అంతరాళాల్లో నుండి వచ్చిందని. కాని అతనికి కచ్చితంగా అది ఎలా వచ్చింది అనేది తెలియదు. అతని సహాయక ఆత్మ అతనికి చెప్పదు, ఎందుకంటే కృషి సాధన చేసేది సహాయక ఆత్మే కాబట్టి. అతనికి కేవలం తాను శక్తిని పొందానని మాత్రమే తెలుసు.

మనుషులు ఎవరైతే శక్తి అప్పు తీసుకున్నరో వాళ్ళ కోసం సాధారణంగా వయస్సు పరిమితి లేదు, మరియు పోల్చిచూస్తే ఎక్కువగా యౌవనంలో ఉన్న మనుషులే అక్కడ ఉన్నారు. అందువల్ల, కొన్నేళ్ళ క్రితం కొంతమంది ఇరవై, ముప్పై, మరియు నలభై ఏళ్ళ వయస్సులో ఉన్న వాళ్ళు కూడా జనం మధ్యకు వచ్చారు. వీళ్ళ తోపాటు కొంత వయస్సు మళ్లిన వాళ్ళు కూడా ఉన్నారు. ఒక యౌవనంలో ఉన్న ఆమె లేక అతడికి గాని తమని తాము సరిగా నడిపించు కోవడం అనేది ఇంకా ఎక్కువ కష్టం. అతడికి సామాన్య మానవ సమాజంలో సామర్థ్యాలు ఎక్కువగా లేనప్పుడు, అతడు తనయొక్క పేరు ప్రతిష్ట మరియు స్వప్రయోజనాన్ని గురించి చాలా తక్కువగా పట్టించుకోవడంతో బహుశ మీరు ఈ వ్యక్తిని మామూలుగా చాలా మంచివాడిగా అనుకొని ఉండవచ్చు. ఒక్కసారి అతడు పేరు-గాంచితే, ప్రఖ్యాతి మరియు లాభం అనేది తేలికగా జోక్యం చేసుకుంటుంది. తాను జీవితంలో ఇంకా ఎంతో ముందుకు పోవాల్సి ఉందని అతడు అనుకుంటాడు, మరియు అతడు సామాన్య జనులయొక్క కొన్ని ఆశయాలను సాధించాలని ఇంకా అన్నివిధాలా ప్రయత్నం చెయ్యాలనుకుంటాడు. అందుకే, ఒక్కసారి అతడు కొన్ని అతీంద్రియ సామర్థ్యాలు మరియు కొన్ని సామర్థ్యాలను అభివృద్ధి చేసినప్పుడు, అవి సామాన్య మానవ సమాజంలో అతని స్వంత ఆశయాలను సాధించేందుకు ఉపాయాలుగా ఉపయోగించబడేవి. అప్పుడు అవి పనిచేయకుండా పోయేవి మరియు వాటిని ఈ విధంగా ఉపయోగించకుండా నిషేధించబడేవి. అతడు వాటిని ఎంత ఎక్కువగా ఉపయోగిస్తే, అతని శక్తి అంత తక్కువగా ఉండేది. చివరికి, అతను ఏమి లేకుండా మిగిలేవాడు. ఈ విధంగా స్థాయి దిగజారిన మనుషులు ఇంకా కొంత మంది ఉన్నారు. ఇప్పుడు ఇంకేవ్వరు మిగలలేదని నేను తెలుసుకున్నాను.

నేను ఇప్పుడే సంబోధించిన రెండు ఉదంతాలు పోల్చిచూస్తే మంచి పిన్ పింగ్ ను కలిగి ఉన్న మనుషులుచేత పొందే శక్తికి సంబంధించినవే. ఈ శక్తి వాళ్ళ స్వంత కృషి సాధన ద్వారా అభివృద్ధి చేయబడింది కాదు. ఇది గొప్ప జ్ఞానోదయాన్ని పొందిన

మనుషుల వద్ద నుండి వచ్చింది, అందువల్ల ఆ శక్తి స్వతహాగానే మంచిది.

ఆత్మ లేక జంతు ఆవాహన

సాధకుల సమాజంలో జంతువుల ద్వారా అంటే నక్కలు, వీజిల్ లు(weasels), దయ్యాలు మరియు పాములలాంటి వాటి ద్వారా ఆవహించబడడాన్ని గూర్చి మీలో చాలామంది ఏదో ఒకటి వినే ఉంటారు. ఇదంతా దేని గురించి? కొంతమంది *చిగొంగ్* సాధన ద్వారా అతీంద్రియ సామర్థ్యాలు అభివృద్ధి చేసుకోవడాన్ని గురించి మాట్లాడుతారు. నిజానికి, ఇక్కడ అతీంద్రియ సామర్థ్యాలు అనేవి అభివృద్ధి చేయబడలేదు; దానికి బదులు, అవి మానవుల జన్మసిద్ధ సామర్థ్యాలు. అది కేవలం ఏమిటంటే ఈ మానవ సమాజంయొక్క పురోగతితోపాటు, మనుషులు ఈ భౌతిక ప్రపంచంలో ఉన్న ప్రత్యక్ష వస్తువుల మీద ఎక్కువ దృష్టిని కేంద్రీకరిస్తుంటారు, ఆ విధంగా మన ఆధునిక పరికరాల మీద ఎక్కువగా ఆధారపడి పోతుంటారు. పర్యవసానంగా, మన జన్మసిద్ధ సామర్థ్యాలు ఇంకా భ్రష్టు పట్టి పోతున్నాయి. చివరికి, అవి మొత్తానికి అదృశ్యం అయిపోయేలా చేయబడ్డాయి.

అతీంద్రియ సామర్థ్యాలు కలిగి ఉండాలంటే, ఒకరు వాటిని కృషి సాధన ద్వారా అభివృద్ధి చేసుకోవాలి మరియు ఒకరి యొక్క అసలైన నిజస్థితికి తిరిగి చేరుకోవాలి. కాని ఒక జంతువు ఇటువంటి సునిశితమైన మనసు కలిగి ఉండదు, అందుకే ఇది దాని యొక్క మౌలిక స్వభావం ద్వారా విశ్వంయొక్క లక్షణాలతో కలుస్తుంది. కొంతమంది జంతువులు కృషి సాధన చేయగలవని పేర్కొంటారు, అది నక్కలకి *దన్* ని కృషి చేయడం ఎలాగో తెలుసని, లేక అది సర్పాలకు కృషి సాధన ఎలా చెయ్యాలో తెలుసని, ఇంకా ఇలా. మరియు ఇంకా ఆ జంతువులకు కృషి సాధన ఎలా చెయ్యాలో తెలుసు అనేది కాదు. మొట్టమొదట, వాటికి కూడా కృషి అంటే ఏమిటో అసలు తెలియదు. వాటికి కేవలం ఆ మౌలిక స్వభావం ఉంటుంది అంతే. అప్పుడు, కొన్ని ప్రత్యేకమైన నిబంధనలు మరియు పరిస్థితుల్లో, ఒక నియమిత కాలం తరువాత అది కొంత ప్రభావాన్ని కలిగి ఉండవచ్చు. అవి శక్తిని పొందగలవు మరియు అతీంద్రియ సామర్థ్యాలను అభివృద్ధి చేయగలవు.

ఈ విధంగా, ఒక జంతువు కొన్ని సామర్థ్యాలను కలిగి ఉంటుంది. గతంలో, మనం ఈ జంతువు కొన్ని సామర్థ్యాలతో చాలా సూక్ష్మ బుద్ధి గలదిగా మారిందని అని ఉండే వాళ్లం. మామూలు మనుషుల దృష్టిలో, జంతువులు ఎంత బలమైనవి అంటే అవి మనుషులను

తేలిగ్గా లొంగదీసుకోగలవని. వాస్తవానికి, అవి అసలు బలమైనవే కావని మరియు స్వచ్ఛమైన సాధకుల ముందు ఎందుకూ పనికి రావు అని నేను అంటాను. మీకు సుమారు వెయ్యి సంవత్సరాలు సాధన చేసిన ఒకటి ఎదురుపడినా గాని, ఒక చిన్న వేలు చాలా ఎక్కువ దాన్ని నలిపి వేయడానికి. మనం చెప్పుకున్నాం జంతువులు ఈ మౌలికమైన స్వభావాన్ని కలిగి ఉంటాయని, మరియు వాటికి కొన్ని సామర్థ్యాలు ఉండగలవు అని. అయినప్పటికి, మన విశ్వంలో ఒక సూత్రం ఉంది: జంతువులు కృషి సాధనలో సఫలత సాధించడానికి అనుమతించబడదు. అందువల్ల, ప్రాచీన గ్రంథాల్లో మీరందరూ చదవొచ్చు కొన్ని వందల సంవత్సరాలకు ప్రతి సారి, జంతువులు ఒక పెద్ద ఉపద్రవం రావడంవల్లనో లేక ఒక చిన్న విపత్తులోనో చనిపోయాయని. ఒక నియమిత కాలం తరువాత, జంతువులు శక్తి అభివృద్ధి చేసుకుంటాయి మరియు తప్పకుండా చంపబడాల్సిందే లేక పిడుగుపాటుకు గురికావడం, మొదలగునవి జరగాలి. అవి కృషి సాధన చేయకుండా నిషేధించడం అయ్యింది ఎందుకంటే వాటికి మానవుల జన్మతః వచ్చే స్వభావం అనేది లేదు కాబట్టి; అవి మానవులలా కృషి సాధనను చేయలేవు ఎందుకంటే అవి మానవ స్వభావాలను కలిగి ఉండవు కాబట్టి. అవి కృషిలో సఫలం అయితే, అవి తప్పకుండా రాక్షసులు అవుతాయి. అందువల్ల వీటి కృషి సఫలం కావడానికి అనుమతి ఇవ్వబడదు. లేకపోతే, అవి స్వర్గంద్వారా చంపబడతాయి. వాటికి కూడా ఇది తెలుసు. కాని నేను చెప్పినట్టుగా, మానవ సమాజం అనేది ఇప్పుడు గొప్ప దిగజారుడు స్థితిలో ఉంది మరియు కొంతమంది అన్నిరకాల పాపాలు చేస్తారు. ఇటువంటి స్థితిలో, మానవ సమాజం అనేది ప్రమాదంలో లేదా?

ఒక పరిమితికి చేరుకున్న తరువాత విషయాలు తిరుగుముఖం పట్టడం అనేది తప్పదు! మేం కనుగొన్నదేమిటంటే చరిత్ర పూర్వ కాలంలో ఎప్పుడైనా మానవ సమాజాలు నియమిత కాలంలో జరిగే వినాశనాన్ని అనుభవించినప్పుడు, అది ఎల్లప్పుడూ మానవాళి అనేది నైతికంగా మితిమీరి కలుషితమైనప్పుడే జరిగింది. ఇప్పుడు, మానవులు నివాసం చేస్తున్న పరిమాణంలో దాంతోపాటు ఇతర పరిమాణాలు అన్ని చాలా ప్రమాదకరమైన పరిస్థితిలో ఉన్నాయి. ఈ స్థాయిలో ఉన్న ఇతర పరిమాణాల విషయంలో కూడా ఇదే నిజం; ఆవహించే ఆత్మలు లేక జంతువులు కూడా తప్పించుకోవాలని కంగారుగా ఉన్నాయి మరియు ఇంకా ఎత్తైన స్థాయిలకి వెళ్లిపోవాలని అనుకుంటున్నాయి. ఇంకా ఎత్తైన స్థాయిలకి ఎక్కడం ద్వారా తప్పించుకోగలవని అవి అనుకుంటున్నాయి. అయినా అది అంత తేలిక ఎలా అవుతుంది? కృషి సాధన చేయగలగాలంటే,

ఒకరికి తప్పకుండా ఒక మానవ శరీరం ఉండాల్సిందే. అనుగుణంగా, కొంతమంది *చిగొంగ్* సాధకులు ఆత్మల లేక జంతువుల ఆవాహనలను ఎందుకు పొందారు అనే దానికి ఇదొక కారణం.

కొంతమంది అనుకోవచ్చు, "అంతమంది గొప్ప జ్ఞానోదయం పొందిన మనుషులు లేక ఉన్నత-స్థాయి గురువులు ఉండగా, వాళ్ళు దీని గురించి ఎందుకు జాగ్రత్త తీసుకోరు?" మన విశ్వంలో ఇంకొక సూత్రం ఉంది: మీరు దేన్నైనా యత్నించినా లేక కావాలి అనుకున్నా గాని, ఇతరులు జోక్యం చేసుకోవడానికి సమ్మతించరు. ఇక్కడ, మనం అందరికి ధర్మబద్ధమైన మార్గాన్ని అనుసరించమని బోధిస్తాం, మరియు అదే సమయంలో మీకు మీరు స్వయంగా జ్ఞానోదయం కావడానికి మీకు ఫా ను పరిపూర్ణంగా వివరిస్తాం. మీకు నేర్చుకోవాలని ఉందా లేదా అనేది మీకు సంబంధించిన విషయం. ఆ గురువు మిమ్మల్ని ద్వారంగుండా తీసుకుని వెళ్తాడు, కృషి సాధన చేయడం అనేది మీ మీదే ఆధారపడి ఉంది. ఎవ్వరు మిమ్మల్ని బలవంతం చేయరు లేక మీ చేత కృషి సాధన చెయ్యించరు. మీరు కృషి సాధన చేస్తారా లేదా అనేది మీ స్వంత విషయం. మరో విధంగా చెప్పాలంటే, మీరు ఏ మార్గాన్ని ఎంచుకుంటారో, మీకు ఏం కావాలో, మీరు ఏం తెచ్చుకోవాలని ప్రయత్నం చేస్తారు అనే విషయానికి వస్తే అందులో ఎవ్వరు జోక్యం చేసుకోరు. మనం మనుషులను మంచివాళ్లు గా ఉండమని మాత్రమే సలహా ఇవ్వగలం.

మీరు కొంతమంది *చిగొంగ్* సాధన చేయడాన్ని చూసి ఉన్నా గాని, వాళ్ళ శక్తి అనేది నిజానికి ఆవహించిన ఆత్మలు లేక జంతువుల ద్వారా పొందిందే. ఒకరికి ఆత్మ లేక జంతు ఆవాహన ఎలా కలుగుతుంది? దేశం అంతటా ఎంతమంది *చిగొంగ్* సాధకులు వాళ్ళ శరీరాల వెనుక ఆవహించే ఆత్మలు లేక జంతువులను కలిగి ఉన్నారు? నేను లెక్కని వెల్లడి చేస్తే, చాలా మంది *చిగొంగ్* సాధన చేయడానికి మరీ భయపడిపోతారు. ఆ సంఖ్య అనేది భయం కొలిపేంత పెద్దది! అయితే, అటువంటి ఈ పరిస్థితి ఎందుకు ఉంది? ఈ విషయాలు సామాన్య మానవ సమాజానికి సమస్యలను సృష్టిస్తున్నాయి. ఇది ఎందుకు ఇంత గంభీరమైన ఉత్పాతంగా మారింది? ఇది కూడా మనుషులు స్వయంగా ప్రేరేపించుకున్నది మానవాళి అనేది దిగజారిపోతుంది మరియు అన్నిచోట్ల దానవులు ఉన్నారు గనుక. అతి ముఖ్యంగా, ఆ బూటకపు *చిగొంగ్* గురువులు అందరు ఆవహించిన ఆత్మలను జంతువులను తమ శరీరాల మీద కలిగి ఉన్నారు, మరియు ఇది ఏదైతే ఉందో అదే వాళ్ళ బోధనల్లో ప్రసారం చేస్తారు. మానవ చరిత్ర అంతటా, మానవులను ఆవహించకూడదని జంతువులకు నిషేధం ఉంది. అవి అలా చేసినప్పుడు, అవి చంపబడ్డాయి; ఎవరైనా అది చూస్తే దాన్ని అనుమతించేవాళ్లు కాదు. ఈ రోజు మన సమాజంలో, అయినప్పటికీ, కొంతమంది మనుషులు సహాయం చేయమని

వాటికి పూజలు చేస్తారు, వాటిని కావాలంటారు, మరియు వాటికి పూజ చేస్తారు. కొంతమంది మనుషులు అనుకోవచ్చు, "నేను దాన్ని కావాలని ప్రత్యేకంగా ఏమీ కోరుకోలేదు!" మీరు దాని గురించి అడగలేదు, కాని మీరు అతీంద్రియ సామర్థ్యాలను కోరుకున్నారు. ఒక ధర్మభద్దమైన కృషి సాధన నుండి ఒక జ్ఞానోదయం పొందిన వ్యక్తి వాటిని మీకు ఇస్తాడా? యత్నించడం అనేది మామూలు మనుషుల యొక్క ఒక అనుబంధం, ఈ బంధాన్ని తప్పకుండా విడనాడాలి. అయితే వాటిని మీకు ఎవరు ఇస్తారు? కేవలం ఇతర పరిమాణాల నుండి రాక్షసులు మరియు రకరకాల జంతువులు వాటిని మీకు ఇవ్వగలవు. ఇది మీరే ఆత్మ లేక జంతు ఆవాహనను అడగడానికి సమానం కాదా? అప్పుడు, అవి రానే వస్తాయి.

ఎంతమంది మనుషులు *ఛిగొంగ* ను సరియైన మనసుతో సాధన చేస్తారు? *ఛిగొంగ* సాధనలో ఒకరు సద్గుణానికి ప్రాముఖ్యత ఇవ్వాల్సిన ఆవశ్యకత ఉంది, మంచి కార్యాలు చెయ్యాలి, మరియు దయతో ఉండాలి. ఒకరు తనని తాను ప్రతీ విషయంలో మరియు అన్ని పరిస్థితుల్లోను ఈ విధంగానే నడిపించుకోవాలి. *ఛిగొంగ* సాధన ఒక పార్కులో చేసినా గాని లేక ఇంట్లో చేసినా గాని , ఎంతమంది మనుషులు ఈ విధంగా ఆలోచిస్తారు? కొంతమంది సాధన చేసే *ఛిగొంగ* ఏమిటో ఎవరికి తెలీదు. సాధన చేస్తుండగా మరియు శరీరాన్ని ఊపుతూ, ఒకరు ఇలా గొణుగుతారు, "ఓహ్, నా కోడలు నాకు మర్యాద చేయదు. నా అత్తగారు ఎంత భయంకరమైనది!" కొంతమంది అయితే ప్రతి విషయం మీద వ్యాఖ్యానిస్తారు—వాళ్ళ పని స్థలం నుండి దేశ వ్యవహారాల వరకు. వాళ్ళు దీని గురించి మాట్లాడరు అనేటువంటి విషయాలే ఉండవు, వాళ్ళ ఆలోచన విధానానికి అంగీకరించకుండా ఏదైనా విషయం ఉంటే వాళ్ళు ఎంతో మధన పడిపోతారు. దాన్ని *ఛిగొంగ* సాధన అని మీరు అంటారా? ఇంకా పైగా, అలాంటి వ్యక్తి ఒక నిలబడి చేసే వ్యాయామ సాధన చేస్తుంటాడు బడలికతో కాళ్లు వణుకుతుండగా. ఆపైన ఇంకను అతని మనసు విశ్రాంతిగా ఉండదు: "ఈ రోజుల్లో వస్తువులు ఎంత ఖరీదు ఉన్నాయి మరియు ధరలు పెరిగిపోతున్నాయి. పని స్థలం నా జీతం చెల్లించ లేకపోతుంది. నేను *ఛిగొంగ* సాధన ద్వారా కొన్ని అతీంద్రియ సామర్థ్యాలు ఎందుకు అభివృద్ధి చేయకూడదు? నేను అతీంద్రియ సామర్థ్యాలు అభివృద్ధి చేస్తే, నేను, కూడా, *ఛిగొంగ* గురువు అయిపోతాను మరియు ధనవంతుణ్ణి అవుతాను. నేను రోగులను చూడవచ్చు మరియు డబ్బు సంపాదించవచ్చు." ఒక్కసారి ఇతరులు అతీంద్రియ సామర్థ్యాలు అభివృద్ధి నిశ్శబ్దంగా చూసాడంటే, అతడు ఇంకా ఆరాట పడిపోతాడు. అతడు అతీంద్రియ సామర్థ్యాల వెంటపడతాడు, దివ్య దృష్టి మరియు వ్యాధులు నయం చేసేందుకు సామర్థ్యం కోసం యత్నిస్తాడు. దాని గురించి ఆలోచించండి, అందరు: ఇది మన విశ్వంయొక్క గుణాలు, జెన్-షాన్-రెన్ కు ఎంత దూరమో! ఇది పూర్తిగా వ్యతిరేక దిశలోకి వెళ్తుంది.

గంభీరంగా చెప్పాలంటే, ఈ వ్యక్తి దుష్ట కృషి సాధన చేస్తున్నాడు! ఏమైనా గాని, ఇది అతనికి తెలియకుండానే చేస్తాడు. ఈ మార్గంలో ఎంత ఎక్కువగా ఆలోచిస్తాడో, అతని మనస్సు అంత నీచంగా తయారవుతుంది. ఈ వ్యక్తి ఫా ను పొందలేదు మరియు సద్గుణానికి ప్రాముఖ్యత ఇవ్వడం తెలియదు. అలాగే కేవలం వ్యాయామం చేయడం ద్వారానే తేలికగా శక్తి అభివృద్ధి చేసుకోగలను అని అనుకుంటాడు మరియు యత్నంద్వారా తనకి ఏది కావాలంటే అది వచ్చేస్తుందని అనుకుంటాడు. ఈ వ్యక్తి అదే ఆలోచిస్తాడు.

ఇది సరిగ్గా ఎందుకంటే ఒకరి యొక్క చెడు ఉద్దేశ్యాల కారణంగానే తమంతట తాము చెడు ఆపాదించుకుంటారు కాబట్టి. ఒక జంతువు, ఎలాగైతేనేం, దీన్ని చూడగలదు: "ఈ మనిషి *చిగొంగ్* సాధన ద్వారా ధనవంతుడు కావాలని అనుకుంటున్నాడు. ఆ ఇంకొక వ్యక్తి ప్రసిద్ధికెక్కాలి మరియు అతీంద్రియ సామర్థ్యాలను పొందాలి అనుకుంటున్నాడు. నా అదృష్టం, వాడి శరీరం అంత చెడ్డది ఏమీ కాదు మరియు చాలా మంచి విషయాలను కూడా కలిగి ఉంది. కాని అతని మనస్సు నిజంగానే చెడ్డది, మరియు అతను అతీంద్రియ సామర్థ్యాలు యత్నిస్తున్నాడు! అతనికి ఒక గురువు ఉండి ఉండొచ్చు, కాని అతనికి ఒక గురువు ఉన్నా గాని, నాకేం భయం లేదు." ఒక ధర్మభద్ధమైన కృషి సాధన నుండి వచ్చిన ఒక గురువు అతనికి అతడు వాటికోసం ఆ విధంగా యత్నించడం చూసి అతీంద్రియ సామర్థ్యాలు ఇవ్వడని ఆ జంతువుకు తెలుసు. అతడు వాటిని ఎంత ఎక్కువగా కావాలనుకుంటే, అతనికి అతడి గురువు అంత తక్కువగా ఇస్తాడు, ఎందుకంటే అది కచ్చితంగా విదలించుకోవాల్సిన బంధం కాబట్టి. ఎంత ఎక్కువ ఈ విధంగా ఆలోచిస్తాడో, అతడు అంత తక్కువ అతీంద్రియ సామర్థ్యాలు పొందుతాడు, మరియు అతడు దానికి జ్ఞానోదయం పొందడానికి అంత తక్కువ అవకాశం ఉంది. వాటిని ఎంత ఎక్కువగా యత్నిస్తే, అతని మనస్సు అంత నీచంగా తయారవుతుంది. చివరికి, ఇతడు ఎందుకు పనికిరాడని చూసి, అతడి గురువు ఒక నిట్టూర్పుతో అతడ్ని వదిలి వెళ్లిపోతాడు మరియు అతడ్ని గురించి ఇక పట్టించుకోవడం మానేస్తాడు. కొంత మందికి ఒక గురువు ఉండడు మరియు బహుశ దారిన వెళుతున్న గురువుచేత చూడబడుతూ ఉండవచ్చు, విభిన్నమైన పరిమాణాల్లో చాలా మంది గొప్ప జ్ఞానోదయం పొందిన మనుషులు ఉన్నారు కాబట్టి. ఒక గొప్ప జ్ఞానోదయం పొందిన వ్యక్తి ఆ వ్యక్తిని చూసి మరియు ఒక రోజు అతడి వెంట తిరుగుతాడు. తరువాత ఆ జ్ఞానోదయం పొందిన వ్యక్తి ఇతడు అంత మంచివాడు కాదని తెలుసుకుని వెళ్లిపోతాడు. ఆ తరువాత రోజు ఇంకొక గొప్ప జ్ఞానోదయం పొందిన వ్యక్తి అటు పక్కకి రావచ్చు, మరియు ఆయన కూడా అతడు మంచివాడు కాదని తెలుసుకున్న తరువాత అతడ్ని వదిలి వెళ్లిపోతాడు.

ఆ జంతువుకి ఇతడికి ఒక గురువు లేదా దారిన పోయే గురువు ఉన్నా లేకపోయినా, అతడి గురువు అతడు కోరుకున్నదాన్ని ఇవ్వడు అనే విషయం తెలుసు. జంతువులు గొప్ప జ్ఞానోదయం పొందిన జీవులు ఎక్కడ ఉంటారో ఆ పరిమాణాలను చూడలేవు కాబట్టి, వాటికి భయం లేదు, మరియు అవి ఆ లొసుగుని ఒక ప్రయోజనంగా వాడుకుంటాయి. మన విశ్వంలో ఒక సూత్రం ఉంది ఏమిటంటే ఒకరు దేని కోసం యత్నించినా గాని మరియు ఒకరికి ఏం కావాల్సి ఉన్నా గాని సామాన్యంగా ఇతరులు ఆ విషయంలో జోక్యం చేసుకోకూడదు. ఆ జంతువు ఈ లొసుగుని అవకాశంగా తీసుకుంటుంది, "అతనికి ఏదైనా కావాలంటే, నేను ఏర్పాటు చేస్తాను. అతనికి సహాయం చేయటంలో నా తప్పేమీ లేదు, అవునా కాదా?" ఆ జంతువు దాన్ని అతనికి ఇస్తుంది. ఆరంభంలో, ఆ జంతువు అతన్ని ఆవహించడానికి ధైర్యం చేయదు, మరియు అతనికి ఉపయోగించి చూసుకోడానికి ముందు కొంత శక్తిని ఇస్తుంది. ఒక రోజు, ఆ వ్యక్తి అకస్మాత్తుగా తాను వెతుకుతున్న శక్తిని కలిగి ఉన్నానని కనుగొంటాడు, మరియు అతను వ్యాధులు నయం కూడా చేయగలడు. అది పని చేస్తుందని చూసిన తరువాత, జంతువు దాన్ని సంగీతంలో ఒక ఆలాపనలా ఉపయోగిస్తుంది, "అతనికి ఇది కావాలి కదు, అతని శరీరానికి అంటుకుంటాను. అలాగైతే అతనికి ఇంకా ఎక్కువ విషయాలను ఇవ్వగలను మరియు అది తేలికగా చేయొచ్చు. అతనికి దివ్య దృష్టి కావాలా వద్దా? ఇప్పుడు అతనికి అన్ని ఇస్తాను." అది అలా అతన్ని ఆవహించేస్తుంది.

ఈ వ్యక్తియొక్క యత్నం చేసే మనసు ఈ విషయాలు గురించి అలోచిస్తుండగా, అతడి దివ్య నేత్రం తెరుచుకుంటుంది మరియు కొన్ని క్షుద్రమైన అతీంద్రియ సామర్థ్యాలతో అతడు శక్తి కూడా పంచి పెట్టగలుగుతాడు. అతడు చాలా ఉత్తేజితుడైపోతాడు మరియు తను సాధన ద్వారా ఏదైతే కావాలనుకున్నాడో అది చివరికి తనకు దక్కిందని అనుకుంటాడు. నిజానికి, అతడు తన సాధన ద్వారా దేన్ని సాధించింది లేదు. తాను మానవ శరీరంలో నుండి చూడగలను మరియు ఒకరి శరీరంలో ఉన్న వ్యాధి ఎక్కడ నివాసం ఉందో కనిపెట్టగలనని అతను అనుకుంటాడు. నిజానికి, అతని దివ్య నేత్రం అసలు తెరుచుకోనే లేదు; అదేమిటంటే అతని మనసుని ఆ జంతువు నియంత్రణ చేస్తుంది. ఆ జంతువు దాని కళ్లతో అది చూసిన వాటిని అతడి మనసులోకి ప్రతిబింబింపజేస్తుంది, అందుకే అతడు ఆ విధంగా తన దివ్య నేత్రం తెరుచుకుందని అనుకుంటాడు. "*గొంగ్* విడుదల చెయ్యాలా? ఇదిగో తీసుకో." తన *గొంగ్* శక్తిని విడుదల చేసేందుకు చేయి చాపినప్పుడు, ఆ జంతువు కూడా దాని పంజా అతని వెనుక నుండి చాపుతుంది. అతను ఆ శక్తిని ఇచ్చేసిన వెంటనే, సర్పం యొక్క తలనుండి చీలిన నాలుక బయటకు వస్తుంది ఆ రోగియొక్క వ్యాధి గల లేక వాచిన భాగాన్ని నాకడానికి. అటువంటి సంఘటనలు కొంచెం

ఎక్కువే ఉన్నాయి, మరియు ఈ మనుషులు అందరు స్వంత యత్నాల ద్వారానే ఆత్మ లేక జంతు ఆవాహనలను తెచ్చుకున్నారు.

ఈ వ్యక్తి దేన్నో యత్నిస్తున్నాడు కాబట్టి—ఐశ్వర్యం మరియు ప్రతిష్ట వెనుక పడి—అతడు అలా అతీంద్రియ సామర్థ్యాలను పొందాడు. అతను వ్యాధులు నయం చేయగలడు, మరియు అతడి దివ్య నేత్రం కూడా విషయాలను చూడగలదు. ఇది అతనికి చాలా సంతోషాన్ని ఇస్తుంది. ఆ జంతువు దాన్ని చూసి, "నీకు ధనవంతుడుగా కావాలని లేదా? మంచిది, నేను నిన్ను ధనం సంపాదించుకోనిస్తాను." ఒక సామాన్య మానవుడి మనసు లోబరచుకోవడం చాలా తేలిక. ఆ జంతువు చాలా మందిని, ఎంతో ఎక్కువ మందిని, అతని దగ్గరకు చికిత్స కోసం వచ్చేలా చేయగలదు. ఎంత అదృష్టం, అతడు ఇక్కడ వ్యాధులకు చికిత్స చేస్తుండగా, అక్కడ ఆ జంతువు పత్రికా విలేఖరులు అతని గురించి పత్రికల్లో ప్రచారం చేసేలా చేస్తుంది. ఇలాంటి పనులు చేసేందుకు మామూలు మనుషులను ఉపయోగించుకుంటుంది. అతడికి ఒక రోగి సరిపడ డబ్బులు ఇవ్వకపోతే, అది అనుమతించబడదు; ఆ జంతువు ఆ రోగికి తలనొప్పి వచ్చేలా చేస్తుంది. ఏమైనా గాని, ఒకరు అతడికి చాలా ఎక్కువ డబ్బులు ఇవ్వాల్సిందే. అతడు పేరు ప్రతిష్ట మరియు ధనము రెండూ సాధించాడు, ధనం కూడబెడుతూ మరియు పేరు ప్రతిష్ట సాధించే సరికి. అతడు ఒక *ఛిగొంగ్* గురువు కూడా అయిపోయాడు. సాధారణంగా, అటువంటి వ్యక్తి షిన్ *షింగ్* కు విలువ ఇవ్వడు మరియు ఏదైనా గానీ అనడానికి సాహసిస్తాడు. అతడు స్వర్గానికి తఱువాయి తానేనని అనుకుంటాడు, తిరిగి అవతరించిన లేడి క్వీన్ మదర్(మహిళా రాణీ మాత)[14] లేక గ్రేట్ జేడ్ ఎంపరర్(గొప్ప జేడ్ చక్రవర్తి)[15] తానేనని చెప్పుకునేందుకు కూడా సాహసం చేస్తాడు. అతడు తన్ని తాను ఒక బుద్ధ అనడానికి కూడా ధైర్యం చేస్తాడు. ఎందుకంటే అతడు నిజమైన షిన్ *షింగ్* కృషి అనుభూతి పొందలేదు కాబట్టి, అతడు తన సాధనలో అతీంద్రియ సామర్థ్యాలను యత్నిస్తాడు. పర్యవసానంగా, తన మీదకి ఆత్మల లేక జంతువుల ఆవాహాన్ని తనే తెచ్చుకుంటాడు.

కొంతమంది ఆలోచించవచ్చు "అందులో తప్పేముంది? డబ్బు లేక ఆస్తి గడించ గలిగితే అది మంచిదే, మరియు పేరు ప్రతిష్ట కూడా సాధించవచ్చు." చాలామంది ఇలాగే ఆలోచిస్తారు. అందరికి నేను చెప్పేది ఏమిటంటే ఆ జంతువుకు వాస్తవానికి దాని స్వంత ఉద్దేశం ఉంటుంది,

[14] మహిళా రాణీ మాత Lady Queen Mother—చైనీయ పురాణాల్లో, మూడు లోకాల్లో అత్యున్నతమైన-స్థాయి మహిళా దేవత.

[15] గొప్ప జేడ్డ్ చక్రవర్తి Great Jade Emperor—చైనీయ పురాణాల్లో, ముల్లోకాలను పర్యవేక్షించే దేవుడు.

మరియు ఒక కారణం లేకుండా అది దేన్ని ఇవ్వదని. ఈ విశ్వానికి ఒక సూత్రం ఉంది: "నష్టం లేకుండా లాభం లేదు." అది పొందుతుంది దేన్ని? నేను ఇప్పుడే ఈ విషయాన్ని సంబోధించ లేదా? ఇది మీ శరీరంలో ఉన్న సారాన్ని పొందాలని అనుకుంటుంది ఆ విధంగా అయినా ఒక మానవ స్వరూపాన్ని కృషి చెయ్యాలని, మరియు అది ఒక మనిషి శరీరం నుండి మానవ సారాన్ని సేకరించుకుంటుంది. ఒక మానవ శరీరానికి ఒక్క భాగం సారమే ఉంటుంది. ఒకరు కృషి సాధన చెయ్యాలని అనుకుంటే, అక్కడ ఆ ఒక్క భాగమే ఉంది. ఆ జంతువుని అది కూడా తీసుకోనిస్తే, మీరు కృషి సాధన గురించి తప్పకుండా మర్చిపోవాల్సిందే. మీరు కృషి సాధన ఎలా చేస్తారు? మీకు ఏమీ మిగలదు మరియు కృషి సాధన అస్సలు చేయలేరు. కొంతమంది అనవచ్చు: "నాకు కృషి సాధన చెయ్యాలని లేదు, కూడా, నాకు కేవలం డబ్బు సంపాదించాలి. నాకు డబ్బు ఉన్నంత కాలం, అది చాలు. ఎవరు పట్టించుకుంటారు!" నేను చెప్పేది ఏమిటంటే మీరు ఆస్తి గడించాలని అనుకోవచ్చు, కాని నేను కారణం చెప్పిన తరువాత మీరు ఇలా ఆలోచించరు, ఎందుకు? అది మీ శరీరాన్ని త్వరగా వదిలేస్తే, మీ నాలుగు అవయవాలు చాలా బలహీనంగా అనిపిస్తాయి. ఆ తరువాత, మీ మిగిలిన జీవితం అంతా ఇలాగే ఉండిపోతారు ఎందుకంటే అది మీ యొక్క సారాన్ని మరీ ఎక్కువగా తీసేసుకుంది కాబట్టి. కాని అది మీ శరీరాన్ని ఆలస్యంగా వదిలి వెళితే, మీరు ఒక కూరగాయలా అవుతారు మరియు మీ మిగిలిన జీవితమంతా కేవలం ఒకే శ్వాస ఊపిరితో మంచాన పడి ఉంటారు. మీకు డబ్బు ఉన్నా గాని దాన్ని ఖర్చు చేయగలుగుతారా? మీకు పేరు ప్రతిష్ట ఉన్నా గాని, దాన్ని ఆనందంగా అనుభవించగలరా? ఇది భయానకంగా లేదు?

ఈ సంఘటనలు ముఖ్యంగా ఈనాటి సాధకుల మధ్య గమనించదగినవి, మరియు వాళ్ళు చాలా అధిక సంఖ్యాకము. ఒక జంతువు ఒక వ్యక్తిని కేవలం ఆవహించ గలగడమే కాదు ఒకరి యొక్క ప్రధమ ఆత్మను చంపేయగలదు కూడా మరియు వాళ్ళ నీవన్ మందిరం[16]లోకి ప్రవేశించగలదు మరియు అక్కడ నివసించగలదు. ఆ వ్యక్తి ఒక మానవుడిగా కనపడినప్పటికీ అతడు మనిషి కాదు. ఇవాళ రేపు ఇలాంటి విషయాలు కూడా జరగగలవు. ఇది ఎందుకు అంటే మానవుల నైతిక విలువలు మారిపోయాయి. ఎవరో ఒకరు ఏదో ఒక తప్పు చేస్తే, మీరు అతనికి నువ్వు ఒక తప్పుడు పని చేస్తున్నావు అని చెప్పినా అతడు నమ్మడు .అతను

[16] నీవన్ మందిరం *niwan* (nee-wahn) palace—పీనియల్ నాడి(సుషుమ్న నాడి)యొక్క ధావో మతానికి సంబంధించిన పదం.

డబ్బు సంపాదించడం, డబ్బు కోరుకోవడం, లేక ఆస్తి గడించడం అనేది ఒప్పు మరియు సక్రమము, మరియు అదే సరైనది అనుకుంటాడు. అందువల్ల, ఇతరులకు హాని మరియు నష్టం చేస్తాడు. డబ్బు సంపాదించడానికి, ఏ పాపమైనా చేస్తాడు మరియు ఏది చేయడానికైనా సాహసం చేస్తాడు. ఏదో ఒకటి పోగొట్టుకోకుండా ఆ జంతువు దేన్నో దాన్ని లాభం పొందలేదు. అది ఏదీ లేకుండా మీకు ఏదైనా ఒకటి ఎలా ఇస్తుంది? అది మీ శరీరంలోని విషయాలను తీసుకోవాలి అనుకుంటుంది. అవశ్యంగా, మేం చెప్పింది ఏమిటంటే ఒకరు ఒకరి యొక్క స్వంత విలువలు మరియు మనస్సు సరిగ్గా లేక ధర్మ బద్ధంగా లేకపోవడంవలన సమస్యల్లో పడతారని.

మేము ఫాలున్ దాఫా బోధిస్తున్నాం. మన పాఠశాల యొక్క కృషి సాధన చేయడంలో, మీరు మీ యొక్క షిన్ *షింగ్* ని సరిగ్గా నడిపించుకున్నంత కాలం మీకు ఎటువంటి సమస్యలు ఉండవు, ఎందుకంటే ఒక ధర్మభద్ధమైన మనస్సు వంద దుష్టత్వాలను అణచివేయగలదు కాబట్టి. మీరు మీ యొక్క షిన్ *షింగ్* ను సరిగ్గా నిర్వహించుకోలేక దాని వెంట లేక దీని వెంట పడతే, మిమ్మల్ని మీరు తప్పకుండా కష్టం పాలు చేసుకుంటారు. కొంతమంది వాళ్ళు ఇంతకుముందు సాధన చేసినదాన్ని ససేమిరా వదులుకోలేరు. మనకు మనుషులు ఒకే ఒక కృషి సాధన మార్గాన్ని సాధన చేయవలసిన ఆవశ్యకత ఉంది ఎందుకంటే స్వచ్ఛమైన కృషి సాధనలో ఒకరు ఏకాగ్ర-మనస్సుతో ఉండాల్సి ఉంది గనుక. కొంతమంది *చిగొంగ* గురువులు పుస్తకాలు వ్రాసినా గాని, నేను చెప్పేది ఏమిటంటే ఆ పుస్తకాలు అన్ని రకాల విషయాలు కలిగి ఉంటాయి మరియు వాళ్ళు ఏదైతే సాధన చేస్తారో అవి ఇవి ఒక్కటే: అవి పాములు, నక్కలు మరియు వీజిల్(Weasel)లు. మీరు ఆ పుస్తకాలు చదివితే, అక్షరాల నుండి ఇవన్నీ బయటకి వస్తాయి. నేను చెప్పాను బూటకపు *చిగొంగ* గురువులు ఆ నిజమైన వాళ్లకంటే సంఖ్యలో ఎన్నో రెట్లు దాటి ఉన్నారని, మరియు వాళ్లని మీరు గుర్తించలేరని. అందువల్ల, మిమ్మల్ని మీరు సరిగ్గా నడిపించుకోవాలి. నేను ఇక్కడ మీరు తప్పకుండా ఫాలున్ దాఫా సాధన చెయ్యాల్సిందే అనడం లేదు; మీరు మీకు కావలసిన ఏ పాఠశాలల్లోనైనా సాధన చేయవచ్చు. అయినా గతంలో ఒక నానుడి ఉంది: "ఒకరు ఒక వెయ్యి సంవత్సరాలు ఒక ధర్మభద్ధమైన మార్గాన్ని పొందకుండా ఉన్నా పర్వాలేదు ఒక్క రోజు అడవి నక్క సాధనను చేయడంకంటే." అందువల్ల, ఒకరు వాళ్లని వాళ్ళు బాగా నడిపించుకోవాలి మరియు ధర్మభద్ధమైన మార్గంలో స్వచ్ఛంగా కృషి సాధన చెయ్యాలి. కృషిలో ఇంకొక దాంతో దేనితోను కలప వద్దు, ఎటువంటి మానసిక సంకల్పంతో కూడా వద్దు. కొంతమంది ఫాలున్ లు వంకరపోయాయి. అవి వంకర ఎందుకు

పోయాయి? వాళ్ళు చెప్పేది ఏమిటంటే ఏ ఇతర ఛిగొంగ్ సాధన చేయలేదు అని. మండలాలను , వాళ్ళు సాధన చేస్తున్నప్పుడల్లా, వాళ్ళ మనసుల్లో వాళ్ళు ఇంతకుముందు చేసిన సాధన నుండి సంగతులను కలుపుతారు. ఆ విషయాలు సాధనలోకి తీసుకురా బడడము లేదు? ఆత్మ లేక జంతు ఆవాహన అనే విషయానికి వస్తే, మనం ఇంత మట్టుకే సంబోధిస్తాము.

జగత్ సంబంధిత భాష

"జగత్ సంబంధిత భాష" అంటే ఏమిటి? ఇది ఒక వ్యక్తి అకస్మాత్తుగా ఒక తెలియని భాష మాట్లాడడం విషయాన్ని సూచిస్తుంది. అతను ఏదో ఒకటి గొణుగుతాడు, తనకే అర్థం కానిది. దూర శ్రవణ సామర్థ్యం గల ఒకరు దీని యొక్క సాధారణ భావం గ్రహించగలరు కాని నిర్దిష్టంగా ఈ వ్యక్తి దేని గురించి మాట్లాడుతున్నాడు అనేది చెప్ప లేకుండా ఉంటారు. అలాగే, కొంతమంది మనుషులు అనేక విభిన్నమైన భాషలు మాట్లాడగలరు. కొంతమంది దీన్ని ఎంతో విలక్షణమైన దానిగా కూడా పరిగణిస్తారు మరియు దీన్ని ఒక సామర్థ్యంగా లేక ఒక అతీంద్రియ సామర్థ్యంగా పరిగణిస్తారు. ఇది ఒక అతీంద్రియమైన సామర్థ్యం కాదు లేక ఒక సాధకుని సామర్థ్యం కూడా కాదు; ఇది అలాగే ఒకరి యొక్క స్థాయి కూడా సూచించదు. అయితే ఇదంతా దేని గురించి ? ఇది ఏమిటంటే మీ మనసు అనేది ఒక పరాయి ఆత్మచేత నియంత్రించబడుతుంది అని. అయినప్పటికి మీరు ఇంకా ఇది ఎంతో బాగుంది మరియు మీకు ఇది కావాలి అనిపించవచ్చు, ఎందుకంటే మీరు దాని గురించి సంతోషంగా ఉన్నారు కాబట్టి. మీరు ఎంత ఎక్కువ సంతోషపడితే, అంత చక్కగా అది మిమ్మల్ని నియంత్రిస్తుంది. ఒక నిజమైన సాధకునిగా, అది మిమ్మల్ని నియంత్రించడానికి ఎలా ఒప్పుకుంటారు? ఇంతే కాకుండా, ఇది చాలా కింది స్థాయిలోంచి వస్తుంది. స్వచ్ఛమైన సాధకులుగా, మనం ఆ విధంగా ఇటువంటి సమస్యలను ఆహ్వానించకూడదు.

పదార్థం మొత్తానికే ఆత్మగా ఉండి, మానవులు అత్యంత అమూల్యమైన వాళ్ళు. వీటిద్వారా మీరు ఎలా నియంత్రించబడగలరు? మీ శరీరాన్ని మీరే కాదనుకోగలరంటే ఎంత బాధాకరం! వీటిల్లో కొన్ని మానవ శరీరాలకి అంటుకొని ఉంటాయి. కొన్ని ఉండవు, కాని మనుషుల నుండి కొంత దూరంలో ఉంటాయి. కాని ఇవి మిమ్మల్ని వాడుకుంటున్నాయి మరియు నియంత్రణ చేస్తున్నాయి. మీరు మాట్లాడాలి అనుకుంటే, మిమ్మల్ని మాట్లాడనిస్తాయి మరియు గొణగనిస్తాయి. ఆ భాష ఇంకొక వ్యక్తికి కూడా పంపవచ్చు ఆ వ్యక్తి దాన్ని నేర్చుకోవాలనుకుంటే. ఆ వ్యక్తి దాన్ని ప్రయత్నించడానికి ధైర్యం చేస్తే, అతడు లేక ఆమె కూడా దాన్ని మాట్లాడగలరు. నిజానికి,

అవి కూడా గుంపులుగా వస్తాయి. మీరు దాన్ని మాట్లాడాలనుకుంటే, ఒకటి మీ దగ్గరకు వస్తుంది మరియు మిమ్మల్ని దాన్ని పలకనిస్తుంది.

ఈ పరిస్థితి ఎందుకు ఏర్పడగలదు? నేను చెప్పినట్టు, అవి వాటి స్వంత స్థాయిలను అభివృద్ధి చేసుకోవాలని అనుకుంటాయి. కాని అటు వైపు కష్టాలు అనేవి లేవు, అందుకే అవి కృషి సాధన చేయ లేవు మరియు వాటిని అవి మెరుగుపరుచుకోలేవు. అవి ఒక ప్రణాళికను తయారు చేసుకున్నాయి. అవి మంచి కార్యాలు చేయడం ద్వారా మనుషులకి సహాయం చెయ్యాలని అనుకున్నాయి, కాని వాటికి అది ఎలాగో తెలీదు. అయినా అవి పంచిపెట్టే శక్తి ద్వారా ఒక రోగియొక్క వ్యాధిని అణచవచ్చని మరియు ఒక రోగియొక్క బాధను ఆ క్షణం కోసం ఉపశమనాన్ని కలిగించవచ్చని వాటికి తెలుసు, ఆ వ్యాధికి అది చికిత్స చేయలేకపోయినా గాని. అనుగుణంగా, వాటికి తెలుసు ఆ శక్తిని పంచడానికి ఆ వ్యక్తియొక్క నోటిని ఉపయోగించడం ద్వారా సాధించవచ్చని. జరిగేది ఏమిటంటే ఇదే. కొంతమంది మనుషులు దీన్ని దైవికమైన భాష అని అంటారు, మరియు ఇతరులు ఉన్నారు దీన్ని బుద్ధుల భాష అని అంటు. అది బుద్ధుడిని దూషించినట్టు. నేను దాన్ని వట్టి పిచ్చి కూతలు అంటాను!

ఒక బుద్ధుడు మాట్లాడటానికి ఊరికే నోరు తెరవడు అనేది తెలిసిన విషయమే. మన పరిమాణంలో ఆయన గాని నోరు తెరిచి మాట్లాడితే, మానవాళికి ఆయన ఒక భూకంపాన్ని పుట్టించగలడు. అంత పెద్ద శబ్దంతో, అది ఎలా అనుమతించబడగలదు? కొంతమంది అంటారు: "నా దివ్య నేత్రం ఒక బుద్ధుడు నాతో మాట్లాడడాన్ని చూసింది." ఆయన నీతో మాట్లాడడం లేదు. కొంతమంది నా ఫొషన్ ఇదే విధంగా చేయడాన్ని కూడా చూసారు. అతను కూడా, మీతో మాట్లాడటం లేదు. ఆయన ఇచ్చిన సందేశం స్టీరియో సౌండులో ఉంది. మీరు అది విననప్పుడు, ఆయన మాట్లాడుతున్నట్లుగా వినిపించింది. ఆయన సాధారణంగా తన పరిమాణంలో మాట్లాడతాడు. అది ఇక్కడికి ప్రసారం అయ్యిన తరువాత, ఏమైనా గాని, మీకు ఆయన చెప్పింది స్పష్టంగా వినబడదు ఎందుకంటే కాలం మరియు ప్రమాణంయొక్క భావనలు ఆ రెండు పరిమాణాల మధ్య వ్యత్యాసాన్ని కలిగి ఉంటాయి కాబట్టి. మన పరిమాణంలో ఒక షీచన్ (shichen)[17] అనేది రెండు గంటలు. ఆ వైపు ఆ పెద్ద పరిమాణంలో, మనయొక్క ఒక షీచన్ అనేది ఒక సంవత్సరం, మరియు మనది అక్కడి సమయం కంటే నెమ్మదిగా ఉంటుంది.

[17] షీ చన్ *shichen* (shr-chuhn)—రెండు గంటల సమయాన్ని సూచించే చైనీయ అంకం.

గత కాలంలో ఒక సూక్తి ఉండేది: "స్వర్గంలో అది ఒక్క రోజు, కాని భూమి మీద వెయ్యి సంవత్సరాలు గడిచిపోయాయి." ఇది యునిటరి పేరడైజ్(ఏక సంఖ్య స్వర్గం)లను సూచిస్తుంది వేటిల్లో అయితే కాలం మరియు ప్రమాణం అనే భావన లేదో. ఎలాగంటే, ఎక్కడైతే గొప్ప జ్ఞానోదయం పొందిన మనుష్యులు ఉంటారో అవి ఆ స్వర్గలోకాలు, ఎలాంటివి అంటే సంపూర్ణానంద స్వర్గం, గ్లేజేడ్ పేరడైజ్ (మెరుగుల స్వర్గం), ఫాలున్ స్వర్గం, మరియు తామర (లోటస్) స్వర్గం. ఇది ఈ చోట్లను సూచిస్తుంది. ఆ పెద్ద పరిమాణంలో, ఏమైనప్పటికీ, సమయం అనేది దానికి బదులు మన దానికంటే వేగంగా ఉంటుంది. మీరు దాన్ని గ్రహించగలిగారంటే, మీరు ఎవరో మాట్లాడటం వినగలరు. కొంత మందికి *క్లేర్* ఆడియన్స్(ఎవ్వరూ వినలేని శబ్దాలను వినగలిగే శక్తి) అనే సామర్థ్యం ఉంటుంది మరియు తమ చెవులు తెరుచుకొని ఉంటారు. వాళ్ళు ఎవరో మాట్లాడడాన్ని వినగలరు, కాని స్పష్టంగా కాదు. మీరు ఏదైతే వినగలరో అది ఒక పక్షియొక్క కిచకిచల్లాగ లేక ఒక గ్రామఫోన్ రికార్డ్ వేగంగా పరుగెడుతుంటే ఎలా ఉంటుందో దాన్ని పోలి ఉంటుంది; అది ఏమిటో ఒకరు చెప్పలేరు. అవశ్యంగా, కొంతమంది మనుషులు సంగీతం మరియు మాటలు వినగలరు. కాని కాల వ్యత్యాసం అనేది అతీంద్రియ సామర్థ్యం ద్వారా తప్పక నిర్మూలించాలి ఇది ఒక వాహకంగా పని చేస్తుంది. అప్పుడు శబ్దం మీ చెవులను చేరుకోగలదు, మరియు అలా మీరు దాన్ని స్పష్టంగా వినగలరు. ఇది కేవలం ఆ విధంగానే ఉంటుంది. కొంతమంది మనుషులు దీన్ని ఆ బుద్ధుల భాష అని అంటారు, కాని ఇది అది అలా కానే కాదు.

ఇద్దరు గొప్ప జ్ఞానోదయం పొందిన మనుషులు ఒకర్ని ఒకరు కలిసినప్పుడు, వాళ్ళు ఒక్క చిరునవ్వుతో అన్ని విషయాలు అర్థం చేసుకోగలరు. ఇది శబ్దం లేని దూర శ్రవణం కారణంగా జరుగుతుంది, మరియు ఏదైతే గ్రహించబడిందో అది స్టీరియో శబ్దంలో ఉంటుంది. వాళ్ళు దరహాసం చేసినప్పుడు, వాళ్ళ యొక్క భావాలు అప్పటికే తెలియజేయబడ్డాయి. వాళ్ళు ఉపయోగించే పద్ధతి ఇదొక్కటే కాదు, వాళ్ళు కొన్ని సమయాల్లో ఇంకొక పద్ధతిని కూడా ఉపయోగిస్తారు. తాంత్రిజంలో మీకు ఇది తెలుసు, టిబెట్ దేశపు లామాలు వాళ్ళ చేతి సంకేతాలను ఉపయోగించే విషయంలో చాలా హేతుబద్ధంగా ఉంటారని. కాని మీరు ఒక లామాని చేతి సంకేతాలు ఏమిటి అని అడిగితే, అతడు అది మహోన్నతమైన యోగవిద్య అని చెబుతాడు. ఎందుకు, ప్రత్యేకంగా, అవి పనికి వస్తాయి? అతనికి తెలియదు, కూడా. వాస్తవానికి, అవి ఆ గొప్ప జ్ఞానోదయం పొందిన మనుషుల యొక్క భాష. ఎప్పుడైనా ఎక్కువ మంది మనుషులు ఉన్నప్పుడు, ఒకరు పెద్ద చేతి సంకేతాలను ఉపయోగిస్తారు; అవి చాలా అందమైనవి మరియు రకరకాల పెద్ద చేతి సంకేతాలతో చేయబడి ఉంటాయి. ఎప్పుడైతే కొంత తక్కువమంది మనుషులు ఉంటారో, ఒకరు చిన్న చేతి సంకేతాలను వాడతారు; అవి కూడా చాలా అందంగా ఉంటాయి మరియు రక రకాల చిన్న చేతి సంకేతాలచేత

చేయబడతాయి. అవి చాలా సునిశితమైనవి మరియు ఘనమైనవి, అవి ఒక భాష గనుక. గతంలో, ఇదొక దివ్యమైన రహస్యం, మరియు ఇప్పుడు మేము దీన్ని వెల్లడి చేసాం. టిబెట్ దేశంలో ఉపయోగించేవి ఏవైతే ఉన్నాయో అవి కేవలం సాధన కోసం కొన్ని చేష్టలు మాత్రమే, మరియు మనుషులు వాటిని వర్గీకరించారు మరియు క్రమీకరించారు. ఇవి కేవలం సాధనలో ఒక భాషగా పని చేస్తాయి మరియు ఆ సాధనకొరకు కొన్ని స్వరూపాలు. ఆ స్వచ్ఛమైన చేతి సంకేతాలు ఎంతో సునిశితమైనవి.

గురువు సాధకులకు ఏమి ఇచ్చారు?

నన్ను చూసిన తరువాత, కొంతమంది మనుషులు నా చెయ్యి పట్టుకుంటారు మరియు దాన్ని వదలరు. ఇతరులు ఈ మనుషులు నాతో కరచాలనం చేయడం చూసి, వాళ్ళు కూడా నాకు కరచాలనం చేస్తారు. నాకు తెలుసు వాళ్ళ మనస్సులో ఏముందో. కొంతమంది గురువుతో కరచాలనం చేసినందుకు చాలా సంతోషపడతారు. కొంతమంది కొన్ని సందేశాలు పొందాలనుకుంటారు మరియు నా చేతిని వదలరు. మేము మీకు చెప్పాము నిజమైన సాధన అనేది మీ స్వంత విషయం అని. మేం చికిత్సలు మరియు శరీర దారుఢ్యం గురించి ఇక్కడ లేము, లేక మీకు కొన్ని సందేశాలు ఇచ్చి మీ వ్యాధులకు చికిత్సలు చేసేందుకు కాదు; అది కాకుండా మనం వాటిని గురించి పట్టించుకొనేది కూడా లేదు. మీ వ్యాధులు నేరుగా నా చేతనే నయం చేయబడతాయి. సాధన స్థలంలో ఎవరైతే సాధన చేస్తారో వాళ్ళకి వ్యాధులు నయం చేయడానికి నా ఫోషన్ ఉంటుంది. ఎవరైతే నా పుస్తకం చదివి *దాఫా* ను తమంతట తాము అధ్యయనం చేస్తారో వాళ్ళకి కూడా నా ఫోషన్ ఉంటుంది వాళ్ళ వ్యాధులను నయం చేయడానికి. మీరు నా చేతిని ముట్టుకోవడం ద్వారా *గొంగ* పెంచుకోగలరని అనుకుంటున్నారా. అది హాస్యాస్పదం కాదా?

గొంగ ఒకరు *షిన్ షింగ్* ను కృషి చేయడం మీద ఆధారపడి ఉంటుంది. మీరు స్వచ్ఛంగా కృషి సాధన చేయకపోతే, *గొంగ* పెరగడం జరగదు; ఇది ఎందుకంటే ఒక *షిన్ షింగ్* ప్రమాణం ఉంది కాబట్టి. మీ *గొంగ* పెరుగుతుండగా, ఉన్నత స్థాయిలలో ఉన్న ఒకరు చూడగలరు అది ఏమిటంటే మీ యొక్క బంధం, ఒక పదార్థం, అది తొలగించబడినప్పుడు, మీ తలమీద ఒక కొలబద్ద పెరుగుతుంది. దీనికి అదనంగా, ఈ కొలబద్ద ఒక *గొంగ* స్తంభం ఆకారంలో ఉంటుంది. ఆ కొలబద్ద మీ *గొంగ* స్తంభం ఎంత ఎత్తుంటే అంత ఎత్తు ఉంటుంది. ఇది మీరు కృషి చేసిన *గొంగ*కి ప్రాతినిధ్యం వహిస్తుంది. ఇది మీ *షిన్ షింగ్* స్థాయి

యొక్క ఎత్తుకి కూడా ప్రాతినిధ్యం వహిస్తుంది. వేరే మనుషులు దీన్ని ఎంత మొత్తం మీకు కలిపినా గాని అది పని చేయదు. ఒక చిన్న ముక్క కూడా కలపలేం, ఎందుకంటే అది అక్కడ ఉండదు మరియు అది పూర్తిగా అక్కడ నుండి వచ్చేస్తుంది. నేను ఇప్పటికి ఇప్పుడు మిమ్మల్ని "మూడు పుష్పాలు తల మీద కలుసుకునే స్థితికి(సన్త్వా జుడింగ్)" చేరుకునేలా చేయగలను. అయినప్పటికి, ఒక్కసారి మీరు ఈ గుమ్మం దాటితే, *గొంగ్* అనేది పోతుంది ఎందుకంటే అది మీది కాదు కాబట్టి, మరియు అది మీ కృషి నుండి వచ్చింది కాదు. మీ షిన్ *షింగ్* స్థాయి ఇంకా అక్కడకు చేరుకోలేదు కాబట్టి, అది అక్కడ ఉండలేదు. మీకు కలపాలని ఎవరు కోరుకున్నా గాని వాళ్ళు అది చేయలేక పోతారు, ఎందుకంటే అది పూర్తిగా ఒకరి యొక్క స్వంత కృషి నుండి మరియు ఒకరి యొక్క స్వంత మనస్సును కృషి చేయడం ద్వారానే వస్తుంది కాబట్టి. మీరు కేవలం *గొంగ్* ను దృఢంగా అభివృద్ధి చేసుకోవడం, మిమ్మల్ని మీరు నిరంతరము మెరుగు పరుచుకోవడం, మరియు విశ్వంయొక్క లక్షణాలకు సమీకరించుకోవడం ద్వారా పైకి వెళ్లగలరు. కొంతమంది నా సంతకం కోసం అడుగుతారు, కాని అది ఇవ్వటానికి నేను అంగీకరించను. కొంతమంది టీచర్ సంతకం ఉందని చెప్పి గొప్పలు పోతారు. వాళ్ళు దాన్ని ప్రదర్శించుకోవాలని అనుకుంటారు లేక టీచర్ సందేశం తమకు రక్షణ కల్పించాలనుకుంటారు. ఇది ఇంకొక బంధం కాదా? మీ అంతట మీరు స్వయంగా కృషి సాధన చెయ్యాలి. మీరు ఎలాంటి సందేశాలను గురించి మాట్లాడుతున్నారు? ఉన్నత-స్థాయి కృషిలో దీని గురించి మీరు అడగవచ్చా? దీనివల్ల ఏం లాభం? అది కేవలం ఏదైనా చికిత్సలు మరియు దృఢత్వం కోసమే.

ఒక చాలా సూక్ష్మ స్థాయిలో, మీరు అభివృద్ధి చేసే *గొంగ్*, లేక ఆ *గొంగ్* నుండి ప్రతి సూక్ష్మ పదార్థం, అచ్చం మీరు ఎలా ఉన్నారో అలాగే ఉంటుంది. ముల్లోకాతీత-ఫా కు చేరుకున్న తరువాత, మీరు ఒక బుద్ధ-శరీరం యొక్క కృషి సాధన చేస్తారు. ఆ గొంగ్ ఒక బుద్ధుడి స్వరూపాన్ని కల్పించుకుంటుంది. ఒక తామర పుష్పం మీద కూర్చొని, అది చాలా అందంగా ఉంటుంది. ప్రతి సూక్ష్మ పదార్థం ఆ విధంగా ఉంటుంది. ఒక జంతువుయొక్క *గొంగ్*, ఎలాగైనా గాని, ఏదో చిన్న నక్కలలాగా లేక పాములలాగా ఉంటుంది. ఒక చాలా సూక్ష్మ స్థాయిలో, వాటియొక్క సన్నని రేణువులు అన్ని ఇలాంటివే. ఇక్కడ సందేశాలు అనేది కూడా ఏదో ఒకటి ఉంది. కొంతమంది మనుషులు టి ని కలిపి మిమ్మల్ని దాన్ని తాగమంటారు ఎందుకంటే అది *గొంగ్* అని భావించబడుతుంది కాబట్టి. ఒక మామూలు మనిషి కేవలం అతని వ్యాధిని అణచి వేయడం మరియు వాయిదా వెయ్యడం ద్వారా తాత్కాలిక ఉపశమనం కావాలని అనుకుంటాడు అంతే. ఏది ఏమైనా, తుదకు, ఒక మామూలు మనిషి అనేవాడు ఒక మామూలు మనిషే.

అతడు అతని శరీరాన్ని ఎలా చెడగొట్టు కుంటాడు అనే దాని గురించి మనం పట్టించుకోము. మీరు సాధకులు. అందుకే మీకు ఈ విషయాలు చెబుతున్నాను. ఇప్పటి నుండి మీరు ఇలాంటి విషయాలు చేయకూడదు. దీన్ని లేక దాని కోసం ఎలాంటివి అంటే అలా-పిలవబడే "సందేశాలు," ఎన్నడూ అడగొద్దు. ఒక *ఛిగొంగ్* గురువు పేర్కొంటాడు, "నేను మీకు సందేశాలు ఇస్తాను, మరియు మీరు దేశంలో అన్ని చోట్లా వాటిని అందుకోగలరు." మీరు అందుకునేది ఏమిటి? నేను చెప్పేది ఏమిటంటే ఈ విషయాలు అంతగా పనికి రావు. అవి మంచివి అయినా గాని, అవి ఇంకా కేవలం చికిత్సలు లేక దృఢత్వం కోసమే. సాధకులుగా, ఎలాగైనా గాని, మన *గొంగ్* మన స్వయం కృషి నుండే వస్తుంది. ఇతరుల దగ్గర నుండి వచ్చే సందేశాలు ఒకరి యొక్క స్థాయిని అభివృద్ధి చేయలేవు, కాని కేవలం మామూలు మనుషుల కోసం వ్యాధులను నయం చేయగలవు. ఒకరు తప్పకుండా ఒక ధర్మభద్ధమైన మనసు ఉంచుకోవాలి; ఎవ్వరూ ఇంకొకరి కోసం కృషి సాధన చేయలేరు. కేవలం కృషి సాధన స్వచ్ఛంగా మీకు మీరు స్వంతంగా చేసినప్పుడే మీరు మీ స్థాయిని అభివృద్ధి చేసుకోగలరు.

అప్పుడు, మరి మీకు నేను ఏమి ఇచ్చినట్టు? అందరికి తెలిసింది ఏమిటంటే మన సాధకులు చాలా మంది ఎన్నడూ ఛిగొంగ్ సాధన చేయలేదు మరియు వాళ్ళ శరీరాలు వ్యాధులను కలిగి ఉంటాయని. ఎంతోమంది అనేక సంవత్సరాలు *ఛిగొంగ్* సాధన చేసినా గాని, వాళ్ళు కొంచెం *గొంగ్* అయినా పొందకుండా ఇంకా *ఛి* స్థాయిలోనే వేళ్లాడుతుంటారు. అయినా గాని కొంతమంది మనుషులు రోగులకు చికిత్స చేసారు అది తాము ఎలా చేసామే అనేది తెలియకుండానే. నేను ఆత్మ లేక జంతు ఆవాహనల గురించి మాట్లాడినప్పుడు, నేను అప్పటికే స్వచ్ఛమైన *దాఫా* సాధకుల శరీరాల నుండి – ఆవహించిన ఆత్మలను లేక జంతువులను తొలగించాను – అవి ఏమైనా కానివ్వండి, నేను అలాంటి అన్ని విషయాలను వాళ్ళ శరీరాల లోపల నుండి మరియు బయట నుండి తొలగించాను. స్వచ్ఛంగా కృషి సాధన చేసే వాళ్ళు తమంతట తాము స్వంతంగా ఈ *దాఫా* ను చదివినప్పుడు, నేను వాళ్ళ శరీరాలను కూడా శుభ్రం చేస్తాను. దీనికి అదనంగా, మీ ఇంటి పరిసరాలు కూడా తప్పకుండా శుద్ధి చేయబడాలి. ఎంత త్వరగా కుదిరితే అంత త్వరగా, మీరు ఆ ఆత్మ ఫలకాన్ని[18] ఏదైతే ఆ నక్క లేక *వీజిల్* కోసం ఇంతకుముందు ప్రతిష్టించారో అది తీసి బయట పారెయ్యాలి. అవి అన్నీ తీసి పారేయ పడ్డాయి మరియు ఇక మీదట లేవు.

[18] ఆత్మల ఫలకం spirit tablet—పూర్వీకుల లేక ఇతర ఆత్మల పూజల కోసం ఇంట్లో స్థాపించబడిన చెక్క ఫలకం.

ఎందుకంటే మీరు కృషి సాధన చెయ్యాలి అనుకుంటున్నారు కాబట్టి, మీకు మేము అత్యంత అనుకూలమైన ఆ ద్వారాన్ని తెరవగలం, మరియు అందు కారణంగా ఈ విషయాలు మీ కోసం చేయవచ్చు. అయినా గాని అవి కేవలం స్వచ్ఛమైన సాధకుల కోసమే చెయ్యాలి. అవశ్యంగా, కొంతమంది కృషి సాధన చేయదల్చుకోలేదు మరియు ఈ క్షణం వరకు దాన్ని అర్థం చేసుకోరు. అనుగుణంగా, వాళ్లని కూడా, మేము చూసుకోలేము. మేము కేవలం స్వచ్ఛమైన సాధకులనే చూసుకోగలము.

ఇంకొక రకమైన వ్యక్తి కూడా ఉన్నాడు. ఎవరో ఒకరికి గతంలో చెప్పబడింది ఏమిటంటే అతడికి ఆత్మ లేక జంతు ఆవాహన ఉందని. అతడికి కూడా అలాగే అనిపించింది. ఎలాగైతేనేం, దాన్ని అతడి నుండి తొలగించినా గాని, అతని మనసు ఇంకా దాని గురించే ఆందోళన చెందుతుంది. అతడు ఎల్లప్పుడు ఆ స్థితి ఇంకా ఉందని అనుకుంటాడు. అతడు ఇంకా అది అక్కడే ఉందని ఆలోచిస్తాడు, మరియు ఇది ఇప్పటికే అనుమానం అనే ఒక బంధం. సమయం గడిచే కొద్ది ఈ వ్యక్తి దాన్ని తిరిగి మళ్లీ తన మీదకి తెచ్చుకోవచ్చు. ఒకరు ఈ బంధాన్ని వదిలించుకోవాల్సిందే, ఎందుకంటే ఈ ఆత్మ లేక జంతు ఆవాహన ఇక మీదట లేదు కాబట్టి. కొంతమంది మనుషులు ఈ విషయాల నుండి ఇంతకు ముందటి తరగతిలోనే శుభ్రం చేయబడ్డారు. నేను ఇప్పటికే వాళ్ళ కొరకు ఆ విషయాలు చేశాను మరియు అన్ని ఆత్మ లేక జంతు ఆవాహనలను తొలగించి వేసాను.

ధావో పాఠశాలలో కింది స్థాయి సాధనలో పునాది వేయవలసిన ఆవశ్యకత ఉంది. ఆ దివ్యమైన వలయం, దన్ త్యెన్ (dantian),[19] మరియు కొన్ని ఇతర విషయాలను కూడా తప్పకుండా అభివృద్ధి చేయాల్సి ఉంది. ఇక్కడ మేము మీకు ఫాలున్, ఛిజీ (qiji)[20] మరియు కృషి సాధన కొరకు అన్ని రకాల యాంత్రిక విధానాలు అలా ఇంకా – పది వేలకు పైగా వాటిని సమకూరుస్తాము. మీ శరీరంలో విత్తనాలు నాటినట్టు అవి మీకు ఇవ్వబడతాయి. మీ వ్యాధులు తొలగించిన తరువాత, నేను చేయవలసిన అవసరం ఉన్న ప్రతి విషయము చేస్తాను మరియు మీకు ఇవ్వవలసిన అవసరం ఉన్న ప్రతి విషయం ఇస్తాను. అప్పుడు, మీరు వాస్తవంగా మన పాఠశాలలో కృషి సాధన చివరి దాకా కొనసాగించగలుగుతారు. లేకపోతే, మీకు దేన్ని ఇవ్వకుండా ఉంటే, ఇది కేవలం చికిత్స కోసం మరియు శరీర దారుఢ్యం కోసమే. స్పష్టంగా చెప్పాలంటే, కొంతమంది మనుషులు *పిన్ పింగ్* కు విలువ ఇవ్వరు,

[19] దన్ త్యెన్ *dantian* (dahn-tyen)—"దన్ యొక్క క్షేత్రం"; పొత్తికడుపు కింది భాగం.

[20] ఛిజీ (chee-jee)—"శక్తి యంత్రాంగాలు."

మరియు వాళ్ళు శారీరక వ్యాయామాలు చేసుకోవడమే ఉత్తమం.

మీరు నిజంగా కృషి సాధన చేస్తుంటే, మీకు తప్పకుండా మేము బాధ్యత వహించాలి. ఆ స్వయం-బోధిత సాధకులు కూడా అవే విషయాలు పొందుతారు, కాని వాళ్ళు తప్పకుండా స్వచ్ఛమైన సాధకులు అయ్యి ఉండాల్సి ఉంది. మేము ఈ విషయాలన్నీ నిజమైన సాధకులకు ఇస్తాం. నేను చెప్పాను నేను మిమ్మల్ని వాస్తవంగా నా శిష్యులలా చూసుకోవాల్సి ఉందని, దానికి అదనంగా, మీరు తప్పకుండా ఉన్నత-స్థాయి ఫా క్షుణ్ణంగా అధ్యయనం చెయ్యాల్సి ఉంది మరియు కృషి సాధన ఎలా చెయ్యాలో తెలుసుకోవాలి. ఆ అయిదు వర్గాల వ్యాయామాలు మీకు అన్ని ఒక్కసారిగా బోధించబడతాయి, మరియు మీరు వాటన్నిటినీ నేర్చుకుంటారు రాబోవు కాలంలో మీరు చాలా ఉన్నత స్థాయికి చేరుకోగలుగుతారు—అది ఎంత ఎత్తు అయినది అంటే అది మీ ఊహకు అతీతం. మీరు కృషి సాధన చేసినంత కాలం, మీరు కృషిలో సరియైన ఫలసిద్ధి సాధించడంలో మీకు ఎటువంటి సమస్య ఉండదు. ఈ ఫా బోధించడంలో, నేను విభిన్నమైన స్థాయిలను మిశ్రమం చేసాను. మీ భవిష్యత్ కృషి సాధనలో విభిన్నమైన స్థాయిల వద్ద, మీరు ఎల్లప్పుడు ఇది మీ కోసం మార్గదర్శక పాత్రను పోషించడాన్ని కనుగొంటారు.

ఒక సాధకుడిగా, ఇప్పటి నుండి మీ జీవితం యొక్క మార్గం అనేది మార్చబడుతుంది. మీ కోసం దీన్ని నా ఫాషన్ తిరిగి అమర్చడం చేస్తుంది. ఇది ఎలా తిరిగి అమర్చబడుతుంది? ఒక వ్యక్తికి అతని జీవితంలో ఇంకా ఎన్ని సంవత్సరాలు మిగిలి ఉన్నాయి? ఒకరికి తనంతట తాను ఇది తెలుసుకోలేడు. కొంతమంది మనుషులకి ఒక సంవత్సరం లేక అర్ధ సంవత్సరం తరువాత తీవ్రమైన వ్యాధి రావచ్చు, లేక వాళ్ళు కొన్ని సంవత్సరాల వరకు వ్యాధిగ్రస్తులు కావచ్చు. కొంతమంది మనుషులు సెరిబ్రల్ త్రోంబోసిస్ లేక ఇతర వ్యాధుల చేత బాధపడవచ్చు, మరియు అసలు కదల్చలేకపోవచ్చు. మరి మీ మిగిలిన జీవితం అంతా కృషి సాధన ఎలా చేయగలరు? మేము తప్పక మీ కోసం వాటిని అన్నిటినీ సరిదిద్దాల్సిందే మరియు ఈ విషయాలు జరగకుండా నివారించాలి. మేము, ఏమైనా గాని, సమయానికి ముందే తప్పకుండా స్పష్టం చెయ్యాలి ఏమిటంటే మేము ఈ విషయాలు కేవలం నిజమైన సాధకుల కోసమే చేయగలం. అవి ఒక మామూలు వ్యక్తికి క్రమరహితంగా చేయడానికి అనుమతి లేదు. లేకపోతే, ఇది ఒక చెడు పని చేసినదానికి సమానం అవుతుంది. మామూలు మనుషులకి జననం, వృద్ధాప్యం, అనారోగ్యం మరియు మరణం అన్నిటికి కర్మ సంబంధిత సంబంధాలు ఉంటాయి, మరియు వాటిని ఇష్టం వచ్చినట్టు నష్టపరచకూడదు.

మేము సాధకులను అత్యంత అమూల్యమైన మనుషులుగా పరిగణిస్తాం. అందువల్ల, మేము కేవలం సాధకులకే విషయాలను చేయగలం. మేము వీటిని ఎలా చేస్తాం? ఒక గురువు గొప్ప సద్గుణాలు కలిగి ఉంటే—ఎలా అంటే, ఒక గురువు గొప్ప *గొంగ్* పాటవాన్ని కలిగి ఉండి ఉంటే—ఈ గురువు మీ కర్మను తొలగించగలడు. ఒక గురువు యొక్క శక్తి స్థాయి ఉన్నతంగా ఉండి ఉంటే, ఆయన మీ యొక్క కర్మను చాలావరకు తొలగించగలడు. ఒక గురువుయొక్క శక్తి స్థాయి తక్కువగా ఉంటే, ఆయన కేవలం మీ కర్మ కొంచెమే తొలగించగలడు. ఒక ఉదాహరణ తీసుకుందాము. మీ భవిష్యత్ జీవితంలో మీ విభిన్నమైన కర్మలన్నీ మేము ఒక చోట చేరుస్తాము, మరియు కొంత భాగాన్ని లేక సగం భాగాన్ని గాని నిర్మూలిస్తాము. ఆ మిగిలిన సగం భాగం ఇంకా ఒక పర్వతంకంటే ఎత్తుగా ఉంటుంది, మరియు దీన్ని మీరు అధిగమించ లేరు. ఏం చెయ్యాలి మరి? మీరు ధావో ను సాధించినప్పుడు, భవిష్యత్తులో ఎంతోమంది మనుషులు ప్రయోజనం పొందుతారు. ఈ విధంగా, చాలామంది మనుషులు మీ కోసం ఒక భాగాన్ని మోస్తారు. సహజంగానే, వాళ్ళకి అది ఒక పెద్ద విషయం ఏమీ కాదు. మీ సాధన ద్వారా మీ శరీరంలో అనేకమైన జీవులను కూడా అభివృద్ధి చేస్తారు. మీ యొక్క ప్రధాన ఆత్మకు మరియు సహాయక ఆత్మకు అదనంగా, మీ యొక్క ఇతర అనేకమైన స్వయం ప్రతిరూపాలు మీ కోసం ఒక భాగాన్ని తీసుకుంటారు. మీరు ఇబ్బందులు అనుభవించే సమయానికి మీకు దరిదాపుగా ఏమీ మిగలక పోవచ్చు. దరిదాపుగా ఏది మిగిలి ఉండకపోయినా గాని, అది ఇంకా ఎంతో ఎక్కువ, మీరు ఇంకా దీన్ని అధిగమించలేక పోతారు. అప్పుడు, ఏం జరుగుతుంది? మీ కృషి సాధనయొక్క విభిన్నమైన చరణాలకొరకు ఇది అనేకమైన భాగాలుగా విభజించబడుతుంది. అవి మీ *షిన్ షింగ్* అభివృద్ధి చేయటానికి, మీ కర్మను రూపాంతరం చేయటానికి మరియు మీ *గొంగ్* ను పెంచడానికి ఉపయోగించబడతాయి.

ఇంతే కాకుండా, ఒకరు కృషి సాధన చెయ్యాలని అనుకుంటే అది తేలికైన విషయం కాదు. నేను చెప్పాను ఇది చాలా గంభీరమైన ఒక విషయమని. ఇది ఏదో సామాన్య జనులకు అతీతమైనది మరియు సామాన్య జనులకు అన్నింటికంటే కష్టతరమైనది. ఇది అతీంద్రియమా కాదా? అందువల్లనే, మీకు మామూలు మనుషులకి సంబంధించిన ఎలాంటి విషయానికన్నా ఉన్నతంగా ఆవశ్యకతలు ఉంటాయి. మానవులుగా, మనకు ప్రధమ ఆత్మలు ఉంటాయి, మరియు ఆ ప్రధమ ఆత్మ అనేది నాశనం కాదు. ప్రధమ ఆత్మ నాశనం కాదంటే, అందరూ, దాని గురించి ఆలోచించండి: మీ ప్రధమ ఆత్మ పూర్వ జన్మలో దాని యొక్క సామాజిక కలయికల్లో తప్పుడు కార్యాలు చేసి ఉండదా? దానికి చాలా అవకాశం ఉంది.

ప్రాణులను చంపడం, ఎవరో ఒకరికి ఏదో ఒకటి ఋణ పడడం, ఎవరిని అయినా బెదిరించడం, లేక ఎవరికైనా హాని చేయడం లాంటివి మీరు చేసే ఉంటారు. ఇదే నిజమైతే, మీరు ఇక్కడ కృషి సాధన చేసినప్పుడు, వాళ్ళు అటు వైపు నుండి మిమ్మల్ని స్పష్టంగా చూడగలరు. మీరు వ్యాధులకు నయం చేసుకుంటూ మరియు శరీరాన్ని దృఢంగా ఉంచుకుంటున్నారు అంటే వాళ్ళు పట్టించుకోరు, ఎందుకంటే వాళ్ళకి తెలుసు మీరు అప్పుడు ఋణాన్ని కేవలం వాయిదా వేస్తున్నారని. దాన్ని మీరు ఇప్పుడు తీర్చకపోతే, మీరు దాన్ని తరువాత తీరుస్తారని. మరియు మీరు భవిష్యత్తులో దానికి ఇంకా ఎక్కువగా చెల్లిస్తారని. అందుకే ప్రస్తుతానికి మీరు దాన్ని తీర్చకపోయినా వాళ్ళు పట్టించుకోరు.

మీరు కృషి సాధన చేయబోతున్నాం అని చెప్పినప్పుడు, వాళ్ళు మిమ్మల్ని అది చెయ్యనివ్వరు, “నువ్వు కృషి సాధన చెయ్యాలి మరియు వెళ్లిపోవాలి అనుకుంటున్నావు. నువ్వు *గొంగ్* అభివృద్ధి చేసిన తరువాత నిన్ను మేము అందుకోలేము లేక ముట్టుకోలేము.” వాళ్ళు అది జరగనివ్వరు, వాళ్ళు అన్ని విధాలుగా మిమ్మల్ని కృషి సాధన చేయనివ్వకుండా ఆపడానికి ప్రయత్నం చేస్తారు. అనుగుణంగా, అన్నిరకాల పద్ధతులు ఉపయోగించబడతాయి మీతో జోక్యం చేసుకోవడానికి. వాళ్ళు మిమ్మల్ని నిజంగా చంపడానికి కూడా వస్తారు. అవశ్యంగా, మీరు కూర్చొని ధ్యానం చేస్తున్నప్పుడు మీ తల నరకబడడం జరగదు అనుకోండి. అది అసంభవం ఎందుకంటే అది సామాన్య మానవ సమాజంయొక్క స్థితికి కట్టుబడి ఉండాలి కాబట్టి. గుమ్మంలోంచి బయటకు అడుగు పెట్టగానే ఒక కారు వచ్చి మీకు డీ కొట్టవచ్చు, లేక మీరు ఒక భవంతి నుండి క్రింద పడవచ్చు లేక ఇతర ప్రమాదాలని ఎదుర్కోవచ్చు. ఈ విషయాలు జరగొచ్చు మరియు ఇవి చాలా ప్రమాదకరంగా ఉంటాయి. స్వచ్ఛమైన కృషి సాధన మీరు ఊహించినంత తేలిక కాదు. మీరు అనుకుంటున్నారా మీరు కృషి సాధన చెయ్యాలి అనుకుంటే మీరు అది సాధించగలుగుతారని? ఒక్కసారి మీరు స్వచ్ఛంగా కృషి సాధన చెయ్యాలి అనుకుంటారో, మరుక్షణమే మీ జీవితం ప్రమాదంలో ఉంటుంది మరియు ఈ విషయం మిమ్మల్ని తక్షణం కలవరపరుస్తోంది. చాలామంది *ఛిగొంగ్* గురువులు విద్యార్థులకు ఉన్నత స్థాయిలోని బోధించడానికి సాహసం చేయరు. ఎందుకు? వాళ్ళు అస్సలు ఈ విషయాన్ని చూడలేరు కాబట్టే, మరియు వాళ్ళు మీకు రక్షణను కల్పించ లేరు.

గతంలో *ధావొ* ను బోధిస్తున్న మనుషులు చాలామంది ఉండేవాళ్లు. వాళ్ళు కేవలం ఒక శిష్యుడికే బోధించగలిగే వాళ్ళు, మరియు వాళ్ళు చేయగలిగింది అంతా ఒక్క శిష్యుడిని చూసుకోగలగడమే. ఏది ఏమైనా, ఇంత పెద్ద ఎత్తున చేసే విషయానికి వస్తే అది ఒక సగటు వ్యక్తి సాహసం చేయడు. కాని మేము ఇక్కడ మీకు చెప్పాం నేను అది చేయగలనని, ఎందుకంటే నాకు అనేకమైన ఫాషన్ లు ఉన్నాయి ఎవరికైతే నా శక్తివంతమైన దైవిక శక్తులు ఉంటాయో.

వాళ్ళు గొప్ప అతీంద్రియ శక్తులను ప్రదర్శించగలరు—ఫా యొక్క అత్యంత మహత్తరమైన శక్తులు. దీనికి అదనంగా, ఈ రోజు మనం చేసేది ఉపరితలం మీద చూసిన దానంత తేలిక అయినది కాదు. నేను ప్రజల ముందుకు వచ్చినప్పుడు నాకు తలబిరుసు లేదు. ఈ ఘటన చాలామంది గొప్ప జ్ఞానోదయం పొందిన వాళ్ళు చూస్తున్నారని నేను చెప్పగలను. మేము ధర్మం-అంతమయ్యే కాలంలో ఒక ధర్మబద్ధమైన మార్గాన్ని బోధించడం ఇదే ఆఖరి సారి. ఇలా చేయడంలో, మేము ఇది తప్పుదారి పట్టడానికి కూడా అనుమతించం. మీరు నిజంగా కృషి సాధనలో ధర్మబద్ధమైన మార్గాన్ని అనుసరిస్తే, మిమ్మల్ని ఎవ్వరు వాళ్ళకి ఇష్టం వచ్చినట్లుగా చేయటానికి సాహసించరు. అదే కాకుండా, మీకు నా ఫాషన్ యొక్క రక్షణ ఉంది, మీరు ఎటువంటి ప్రమాదంలోను ఉండరు.

ఋణం అనేది ఏదైతే ఉందో అది తప్పక తీర్చాల్సిందే. అందువలన, కృషి సాధన క్రమంలో కొన్ని ప్రమాదకరమైన విషయాలు జరగొచ్చు. ఈ విషయాలు జరిగినప్పుడు, ఏది ఏమైనా, మీకు భయం అనేది ఉండదు, లేక మీకు నిజమైన ప్రమాదం జరగడానికి అనుమతించబడదు. నేను మీకు కొన్ని ఉదాహరణలు ఇవ్వగలను. నేను *బీజింగ్* లో తరగతి బోధించినప్పుడు. ఒక సాధకురాలు తన సైకిల్ మీద వీధి దాటింది. ఆ వీధి ఒక మలుపులో, ఒక ఖరీదైన కారు వచ్చింది మరియు ఈ సాధకురాలిని గుద్ది కింద పడేసింది, ఏభై ఏళ్ల పైన వయస్సులో ఒక స్త్రీని. అది ఆమెను ఒక్కసారిగా అకస్మాత్తుగా చాలా గట్టిగా గుద్దుకుంది. "ధడేలున" ఒక శబ్దం చేస్తూ ఆమె తలకు తగిలింది, ఆమె తల కారు టాపుకు తిన్నగా గుద్దుకుంది. ఆ క్షణంలో, సాధకురాలి కాళ్లు ఇంకా సైకిల్ *పెడల్* మీదే ఉన్నాయి. ఆమె తలకు దెబ్బ తగిలినా గాని, ఆమెకి ఎటువంటి నొప్పి అనిపించలేదు. ఆమెకు ఎటువంటి నొప్పి అనిపించక పోవడమే కాదు, ఇటు, ఆమె తల నుండి రక్తం కారలేదు; అటు వాయడం జరగలేదు. ఆ కారు డ్రైవర్ ప్రాణం పోయినంత భయపడ్డాడు మరియు కార్లో నుండి బయటకు దూకాడు. అతను కంగారుగా ఆమెకు దెబ్బలు తగిలాయా అని అడిగి ఆసుపత్రికి వెళ్దాం అని సలహా ఇచ్చాడు. ఆమె తనకి ఏమీ కాలేదని సమాధానం ఇచ్చింది. సహజంగానే, ఈ సాధకురాలికి ఒక చాలా ఉన్నతమైన *షిన్ షింగ్* స్థాయి ఉంది మరియు ఆ డ్రైవర్ని ఇబ్బందిలో పెట్టకూడదు అనుకుంది. ఆమె అంతా బాగానే ఉంది అని చెప్పింది, కాని ఈ తాకిడి మాత్రం కారు మీద ఒక పెద్ద సొట్ట వదిలింది.

అటువంటి విషయాలు అన్ని ఒకరి ప్రాణం తియ్యడానికే వస్తాయి. కాని ఒకరికి ఏ ప్రమాదము జరగదు. మనం జీలిన్ యూనివర్సిటీలో ఆఖరి సారి తరగతి జరిపినప్పుడు, జీలిన్ యూనివర్సిటీ ప్రధాన ద్వారం గుండా ఒక సాధకుడు తన సైకిల్ ని తోసుకుంటూ వెళుతున్నాడు.

అతను రోడ్డు మధ్యకు చేరుకున్న వెంటనే, అకస్మాత్తుగా రెండు కార్లు అటు నుండి ఇటునుండి మీదకి వచ్చేశాయి. ఆ కార్లు అతన్ని ఢీకొన్నంత పనిచేశాయి, కాని అతనికి అసలు భయమే వెయ్యలేదు. సాధారణంగా, ఇటువంటి సంఘటనలు జరిగినప్పుడు మనకు భయం అనేది కలగదు. అదే క్షణంలో ఆ కార్లు ఆగిపోయాయి మరియు ఏమీ జరగలేదు.

ఇటువంటి సంఘటన *బీజింగ్* లో కూడా జరిగింది. శీతాకాలంలో చాలా త్వరగా చీకటి పడుతుంది, మరియు జనం త్వరగా పడుకుంటారు. వీధుల్లో ఒక్క ప్రాణి కూడా లేక ఎంతో నిశ్శబ్దంగా ఉంది. ఒక సాధకుడు తన సైకిల్ *మీద* ఇంటికి తొందరగా వెళుతున్నాడు కేవలం అతని ముందు ఒక జీపు మాత్రం వెళ్తుంది. అకస్మాత్తుగా, ఆ జీపుకి బ్రేకులు పడ్డాయి. ఇతనికి ఆ విషయం తెలీదు మరియు తల కిందికి దించుకుని వేగంగా ముందుకు పోతూ ఉన్నాడు. కాని ఆ జీపు అకస్మాత్తుగా వెనక్కి రావడం మొదలుపెట్టింది, అది వెనక్కి చాలా ఎక్కువ వేగంతో కదిలింది. వాళ్ళు గుద్దుకొని ఉంటే అది అతని ప్రాణాన్ని తీసేసేదే. సరిగ్గా గుద్దుకునే ముందు, ఒక శక్తి అతని సైకిల్ ని అకస్మాత్తుగా ఒక అర మీటరుకు పైగా వెనక్కి లాగింది, మరియు ఆ జీపు ఒక్కసారిగా అతని సైకిల్ చక్రం దగ్గరగా వచ్చి ఆగింది. బహుశ ఆ జీపు డ్రైవర్ కూడా వెనక ఎవరో ఉన్నారని కనుగొన్నాడు కాబోలు. ఈ సాధకుడు ఆ క్షణంలో భయపడలేదు. ఎవరైతే ఇటువంటి పరిస్థితులు ఎదుర్కున్నారో అందరిలో ఎవ్వరూ భయపడలేదు, అయినప్పటికి ఆ తరువాత భయపడి ఉండచ్చు. అతని మనస్సులో వచ్చిన మొదటి ఆలోచన, "వావ్! నన్ను వెనక్కి ఎవరు లాగారు? నేను వాళ్ళకి కృతజ్ఞత తెలపాలి." ఎప్పుడైతే అతడు వెనక్కి తిరిగాడో మరియు అతని యొక్క కృతజ్ఞత చెప్పబోయాడో, అతడికి రోడ్డు మొత్తం నిశ్శబ్దంగా ఎవ్వరూ లేకుండా కనిపించింది. అతను ఒక్కసారిగా అర్థం చేసుకున్నాడు "టీచర్ గారే నన్ను కాపాడారు!"

ఇంకొక ఘటన చాంగ్ చున్[21]లో జరిగింది. ఒక సాధకుని ఇంటికి దగ్గరగా ఒక భవనం యొక్క నిర్మాణం జరుగుతుంది. ఈ రోజుల్లో, భవనాలు చాలా ఎత్తుగా కట్టబడుతున్నాయి, మరియు పరంజా(scaffolding) అనేది రెండు అంగుళాల వెడల్పు నాలుగు మీటర్ల పొడవు గల ఇనుముతో తయారైన గొట్టాలతో కడతారు. ఈ సాధకుడు తన ఇంటినుండి కొంత దూరం నడిచిన తరువాత,

[21] చాంగ్ చున్ Changchun (chahng-choon)— జీలిన్ ప్రదేశంయొక్క రాజధాని నగరం.

ఒక ఇనుప గొట్టం ఆ పొడవాటి భవంతినుండి జారి నిట్ట నిలువుగా సరిగ్గా అతని తలమీద పడింది. ఆ సందులో ఉన్న జనం అందరూ ఆశ్చర్యపోయారు, అతను "నా తలమీద ఎవరు తట్టారు?" అని అడిగాడు. అతను తన తలను ఎవరో తట్టారు అనుకున్నాడు. అదే క్షణంలో, అతడు తల తిప్పి తన తలమీద ఒక పెద్ద ఫాలున్ పరిభ్రమణం చేస్తూ ఉండడాన్ని చూసాడు. ఈ ఇనుప గొట్టం అతని తలని ఆనుకోని జారిపడి నేలను తాకి క్రింద పడకుండా గుచ్చుకొని ఉండిపోయింది. అది నిజానికి ఒక మనిషి శరీరానికి గుచ్చుకొని ఉంటే—ఒక్కసారి ఆలోచించండి, అందరూ–అది ఆ శరీరాన్ని అవలీలగా వెన్నపూసలో కత్తి దిగినట్టు చీల్చి దిగబడిపోయి ఉండేది, ఎందుకంటే అది అంత బరువుగా ఉంది కాబట్టి. అది ఎంతో ప్రమాదకరమైనది.

ఇలాంటి ఘటనలు ఇంకా ఎన్నో లెక్క లేనన్ని ఉన్నాయి. అయినప్పటికి ఎటువంటి ప్రమాదమూ జరగలేదు. ప్రతి వాళ్ళు ఇటువంటి విషయాలను ఎదుర్కోరు, కాని కొంతమంది మనుషులే వీటిని ఎదుర్కుంటారు. మీరు వాటిని ఎదుర్కున్నా లేక ఎదుర్కోక పోయినా, నేను హామీ ఇవ్వగలను మీరు ఎటువంటి ప్రమాదంలోను ఉండరని—దీనికి నేను అభయం ఇవ్వగలను. కొంతమంది సాధకులు *షిన్ షింగ్* ఆవశ్యకతలను అనుసరించరు, వాళ్ళు కేవలం వ్యాయామాలను మాత్రమే సాధన చేస్తారు వాళ్ళ షిన్ *షింగ్* ను కృషి చేయకుండా. వాళ్లను సాధకులుగా పరిగణించడం కుదరదు.

టీచర్ ఇచ్చింది ఏమిటి అనే విషయానికి వస్తే, నేను మీకు ఇచ్చిన విషయాలు ఇవి. మిమ్మల్ని మీరు రక్షించుకోగలిగే సమయం వచ్చేంతవరకు నా ఫాషన్ మిమ్మల్ని రక్షిస్తుంది. అప్పటికి, మీరు ముల్లోకాతీత-ఫా లో కృషి సాధనను చేస్తుంటారు. మరియు మీరు అప్పటికే *ధావో* ను సాధించి ఉంటారు. కాని మిమ్మల్ని మీరు నిజమైన సాధకుడిగా నిర్వహించుకోవాలి, మరియు అప్పుడు మీరు దీన్ని సాధించగలరు. ఒక వ్యక్తి ఉన్నాడు రోడ్డు మధ్య అడ్డంగా నడుస్తూ తన చేతిలో నా పుస్తకాన్ని పట్టుకొని, గట్టిగా అరుస్తూ, "నాకు టీచర్ లీ రక్షణ ఉంది, అందుకే నాకు కారు గుద్దుతుంది అనే భయం లేదు." ఇది *దాఫా* ని చెడగొట్టినట్టు. ఇటువంటి వ్యక్తికి రక్షణ కల్పించబడదు. నిజానికి, ఒక స్వచ్ఛమైన సాధకుడు అలాంటి పని చేయడు.

శక్తి క్షేత్రం

మనం సాధన చేస్తున్నప్పుడు, మన చుట్టు ఒక క్షేత్రం ఉంటుంది. ఇది ఎలాంటి క్షేత్రం? కొంతమంది దీన్ని ఒక ఛి క్షేత్రం, ఒక అయస్కాంత క్షేత్రం, లేక ఒక విద్యుత్ క్షేత్రం అని అంటారు. నిజానికి, దీన్ని ఏ క్షేత్రం అని పిలిచిన అది తప్పే ఎందుకంటే ఈ క్షేత్రంలో కలిగి ఉన్న పదార్థం అనేది అత్యంత సంపన్నమైనది కాబట్టి. ఇంచుమించు పదార్థం మొత్తం ఏదైతే మన విశ్వంయొక్క ప్రతి మూల ఆవరించి ఉందో అది ఈ *గొంగ్* లో దొరుకుతుంది. దీన్ని ఒక శక్తి క్షేత్రం అని పిలవడం అనేది ఎక్కువ సముచితం, మరియు మనం సాధారణంగా దీన్ని ఒక శక్తి క్షేత్రం అని పిలుస్తాం.

అయితే ఈ క్షేత్రం ఏం చేయగలదు? మీకు అందరికీ తెలిసినట్టు, ఈ ధర్మభద్ధమైన మార్గంయొక్క మన సాధకులకు ఈ అనుభూతి ఉంటుంది: ఇది ధర్మభద్ధమైన కృషి మార్గంనుండి వస్తుంది కాబట్టి, ఇది ఉదార గుణం గలది మరియు ఇది ఈ విశ్వంయొక్క గుణాలు, *జెన్-షాన్-రెన్* కు సమీకరించబడి ఉంది. అందువల్ల, మన సాధకులు అందరు ఇక్కడ ఈ క్షేత్రంలో కూర్చొన్నప్పుడు దీన్ని అనుభూతి పొందగలరు, మరియు వాళ్ళ మనసులు చెడు ఆలోచనలు లేకుండా ఉంటాయి. దీనికి అదనంగా, ఇక్కడ కూర్చున్నంత సేపూ చాలామంది సాధకులు పొగ త్రాగాలని ఆలోచన కూడా చేయరు. వాళ్ళు ప్రశాంతమైన మరియు శాంతియుతమైన వాతావరణాన్ని అనుభూతి పొందుతారు, ఏదైతే చాలా సుఖదాయకమో. ఇది ఒక ధర్మభద్ధమైన మార్గంలో సాధన చేసే వాళ్ళు కలిగి ఉండే శక్తి, మరియు ఈ క్షేత్రంయొక్క పరిధి లోపల ఇది ఈ విధంగానే చేస్తుంది. ఆ తరువాత, ఈ తరగతి అయిన తరువాత, ఇంచుమించు మన సాధకులు అందరు *గొంగ్* ను కలిగి ఉంటారు–ఆ స్వచ్ఛంగా వృద్ధి చేయబడ్డ శక్తి. ఎందుకంటే నేను బోధించేది ఒక ధర్మభద్ధమైన కృషియొక్క మార్గం నుండి కాబట్టి, మీరు కూడా ఈ *షిన్ షింగ్* ప్రమాణాలను మీకు ఆపాదించుకోవాలి. మీరు నిరంతరం సాధన చేసి మరియు కృషి సాధనలో మా *షిన్ షింగ్* ఆవశ్యకతలను అనుసరిస్తూ ఉంటే, మీ శక్తి క్రమంగా ఇంకా ఎక్కువ శక్తివంతంగా తయారు అవుతుంది.

మేము మన కోసం మరియు ఇతరులకు ఇద్దరికి, దాంతోపాటు అన్ని జీవులకు ముక్తిని బోధిస్తాం. అందువలన ఫాలున్ లోపలి దిశలో తిరగడం ద్వారా ఒకర్ని స్వయంగా మరియు బయటి దిశలో తిరగడం ద్వారా ఇతరులను రక్షించగలదు. బయటి దిశలో తిరిగే సమయంలో, అది శక్తిని ప్రసరింపజేసి ఇతరులకు ప్రయోజనాన్ని చేకూర్చగలదు. ఈ పద్ధతిలో, మీ యొక్క శక్తి-వ్యాపించే క్షేత్రం లోపల ఇతరులు ప్రయోజనం పొందుతారు, మరియు వాళ్ళకు చాలా సుఖంగా అనిపిస్తుంది.

మీరు నడుస్తూ రోడ్డుమీద ఉన్నా గాని, పనిచేసే ప్రదేశంలోగాని, లేక ఇంట్లో గాని, మీరు ఇతరుల మీద ఈ ప్రభావాన్ని కల్పించగలరు. మీ క్షేత్రంలో ఉన్న మనుషులకి అసంకల్పితంగానే వాళ్ళ యొక్క వ్యాధులు నయం అయిపోవచ్చు ఎందుకంటే ఈ క్షేత్రం అన్నిరకాల అసహజమైన స్థితులను సరిదిద్దగలదు కాబట్టి. ఒక మానవ శరీరం అనేది అనారోగ్యం పాలు కాకూడదు, మరియు వ్యాధితో ఉండడం అనేది ఒక అసహజమైన స్థితి. ఈ అసహజమైన స్థితిని ఇది సరిదిద్దగలదు. ఎప్పుడైనా ఒక దుష్ట ఆలోచనలున్న వ్యక్తి ఏదైనా చెడు ఆలోచన చేస్తుంటే, మీ యొక్క శక్తివంతమైన క్షేత్రంయొక్క ప్రభావంవల్ల ఈ వ్యక్తి తన మనస్సు మార్చుకోవచ్చు; ఆ తరువాత అతను ఆ తప్పుడు కార్యం ఇకపై చేయాలి అనుకోక పోవచ్చు. బహుశ ఒక వ్యక్తి ఎవర్నైనా తిట్టాలనుకోవచ్చు. అకస్మాత్తుగా, అతడు తన మనసు మార్చుకోవచ్చు మరియు అతడు తిట్టకూడదు అనుకోవచ్చు. కేవలం ధర్మభద్ధమైన మార్గంలో కృషి సాధన నుండి శక్తి క్షేత్రమే ఈ ప్రభావాన్ని కలుగజేయగలదు. అందువల్ల, గతంలో బౌద్ధమతంలో ఒక సూక్తి ఉండేది: “ఆ బుద్ధ-కాంతి ప్రతి చోటా కాంతివంతం చేస్తుంది మరియు అన్ని అసహజత్వాలను సరిదిద్దుతుంది.” దాని అర్థం ఇదే.

ఫాలున్ దాఫా సాధకులు సాధనను వ్యాప్తి ఎలా చెయ్యాలి?

ఈ తరగతి ముగిసిన తరువాత, మన సాధకులలో చాలామంది ఈ సాధన చాలా బాగుందని ఆలోచిస్తారు, మరియు వాళ్ళు దీన్ని బంధువులకు లేక స్నేహితులకు అందజేయాలని అనుకుంటారు. అవును, మీరందరూ దీన్ని వ్యాప్తి చేయవచ్చు మరియు ఎవరికైనా అందేలా చేయవచ్చు. కాని మనం అందరికి తేల్చి చెప్పాల్సిన విషయం ఒకటి ఉంది. మనం అందరికి డబ్బుతో కొలవలేనివి లేక వెల కట్టలేనివి అనేకమైన విషయాలను ఇచ్చాము. నేను వాటిని అందరికి ఎందుకు ఇస్తాను? అవి మీ కృషి సాధన కొరకు. కేవలం మీరు కృషి సాధన చేస్తేనే, మీకు ఈ విషయాలు ఇవ్వబడగలవు. మరో విధంగా చెప్పాలంటే, మీరు భవిష్యత్తులో సాధన వ్యాప్తి చేసినప్పుడు, మీరు ఈ విషయాలను మీ పరువు ప్రతిష్ట లేక స్వంత-ప్రయోజనం వెతకడం కోసం ఉపయోగించకూడదు. అందువలన, నేను చేసినట్టు మీరు తరగతులను నడపకూడదు మరియు శుల్కాన్ని(ఫీజు) సేకరించకూడదు. ఎందుకంటే మేము పుస్తకాలు మరియు సామగ్రి ప్రచురించాలి మరియు సాధన బోధించడానికి చుట్టుపక్కల ప్రయాణం చెయ్యాలి కాబట్టి, మేము పెట్టిన ఖర్చులు కోసం అయినా సంపాదించాలి. మన ఫీజు ఇప్పటికే దేశంలో అందరికంటే తక్కువ, అయినా అందించే ఆ విషయాలు మాత్రం సంఖ్యలో అందరికంటే గొప్పవి. మనం ప్రజలను స్వచ్ఛంగా ఉన్నత స్థాయికి

తీసుకుని వెళుతున్నాము; ఈ విషయం అందరికి వాళ్ళంతట వాళ్ళకి తెలుసు. ఒక ఫాలున్ దాఫా సాధకుడిగా, భవిష్యత్తులో మీరు సాధన వ్యాప్తి చేసినపుడు, మాకు మీ నుండి రెండు ఆవశ్యకతలు ఉన్నాయి.

మొదటిది ఏమిటంటే మీరు శుల్కం(ఫీజు) అనేదాన్ని సేకరించకూడదు. మీకు మేము అనేకమైన విషయాలు ఇచ్చాము, కాని ఇవన్నీ మీరు ఆస్తి గడించడానికి లేక పేరు సంపాదించడానికి కాదు. దానికంటే, అవి మిమ్మల్ని రక్షించడానికి మరియు మీకు కృషి సాధన చేసేందుకు అవకాశం కల్పించడానికి. మీరు ఒక ఫీజు సేకరిస్తే, నా యొక్క ఫౌషన్ మీకు ఇచ్చిన అన్నిటినీ తిరిగి తీసేసుకుంటుంది, మరియు మీరు ఇక మీదట మన ఫాలున్ దాఫా సాధకులు కాబోరు. మీరు ఏదైతే వ్యాప్తి చేసారో అది ఫాలున్ దాఫా అవ్వదు. మీరు దాన్ని వ్యాప్తి చేసినప్పుడు, మీరు పేరుప్రతిష్ఠ లేక వ్యక్తిగత లాభం కోసం యత్నించకూడదు, కాకుండా ఇతరులకు స్వచ్ఛందంగా సహాయం చెయ్యాల్సి ఉంది. దేశవ్యాప్తంగా అందరు సాధకులు ఇది ఇలాగే చేస్తున్నారు, మరియు విభిన్నమైన ప్రాంతాలనుండి సహాయకులు ఈ విధంగానే తమంతట తాము ఇలాంటి ప్రమాణాలే స్థాపిస్తున్నారు. మీరు మన సాధన నేర్చుకోవాలనుకుంటే, దాన్ని నేర్చుకోవాలని అనుకున్నంత కాలం మీరు రావచ్చు. మేము మీ యెడల బాధ్యతను కలిగి ఉంటాము మరియు మీ దగ్గర ఒక్క పైసా కూడా తీసుకోము.

రెండవ ఆవశ్యకత ఏమిటంటే ఈ దాఫా కి మీరు మీ స్వంత విషయాలను చేర్చకూడదు. ఇంకొక విధంగా చెప్పాలంటే, వ్యాయామం నేర్పించే క్రమంలో, మీ యొక్క దివ్య నేత్రం తెరుచుకుందా లేదా అనే దానికి సంబంధం లేకుండా, మీరు ఏదైనా చూసినా గాని, లేక మీరు ఏదైనా అతీంద్రియ సామర్థ్యాలు అభివృద్ధి చేసినా గాని, మీరు ఏదైతే చూసారో దాన్ని ఈ ఫాలున్ దాఫా ని వివరించడానికి ఉపయోగించకూడదు. మీ స్థాయిలో ఏదైతే చూసారో ఆ చిన్న భాగం అది శూన్యం మరియు మనం బోధించే ఫా యొక్క వాస్తవమైన తాత్పర్యానికి ఇది ఎంతో దూరం. అందుకే మీరు భవిష్యత్తులో సాధన వ్యాప్తి చేసినపుడు, ఈ విషయాన్ని గురించి మీరు చాలా జాగ్రత్తగా ఉండాలి. కేవలం ఈ విధంగా చేయడం ద్వారానే మనం మన ఫాలున్ దాఫా లో మౌలికమైన విషయాలు అనేవి మార్పు చెందకుండా ఉండేలా కాపాడగలం.

దీనికి అదనంగా, ఎవ్వరికీ సాధన నేను బోధించిన పద్ధతిలో బోధించడానికి అనుమతించబడదు, లేక ఎవ్వరికీ ఫా నేను ఉపయోగించే ఈ భారీ-ఎత్తు ప్రసంగపు రూపంలో బోధించడానికి అనుమతి లేదు. మీరు ఈ ఫా బోధించలేరు. ఇది ఎందుకంటే నేను నేర్పించేది అంతా అత్యంత ప్రగాఢమైన పర్యవసానాలను కలిగి ఉన్నాయి కాబట్టి, మరియు ఇది ఉన్నత స్థాయిలకి

సంబంధించిన ఏదో విషయాలను ఇముడ్చుకొని ఉంది. మీరు రకరకాల స్థాయిలలో కృషి సాధన చేస్తున్నారు. భవిష్యత్తులో మీరు మళ్లీ పురోగతి సాధించిన తరువాత, మళ్లీ ఈ రికార్డింగ్ విననప్పుడు మీరు అభివృద్ధి చెందడం కొనసాగిస్తూనే ఉంటారు. మీరు నిరంతరం దాన్ని వింటే, మీకు ఎల్లప్పుడు కొత్త అవగాహన మరియు కొత్త ఫలితాలు లభిస్తూనే ఉంటాయి. ఈ పుస్తకం చదవడంవల్ల అది ఇంకా ఎక్కువ. నా ఈ బోధన ఉన్నతమైన స్థాయిలలో అత్యంత ప్రగాఢమైనది ఏదో చేర్చడం ద్వారా బోధించడమైంది. అందువల్ల, ఈ ఫా మీరు బోధించలేరు. నా అసలైన పదాలను మీ స్వంతవిగా ఉపయోగించి, చెప్పడానికి మీకు అనుమతి లేదు, లేకపోతే ఇది ఫా అనుమతి లేకుండా దొంగలించే ఒక పని అవుతుంది. దాన్ని చెప్పడానికి మీరు కేవలం నా యొక్క అసలైన మాటల్నే ఉపయోగించగలరు, టీచర్ ఇలా చెబుతారు లేక పుస్తకంలో ఇలా వ్రాసి ఉంది అని చివర చేర్చి చెప్పడం ద్వారా. మీరు దీన్ని కేవలం ఈ విధంగానే చెప్పాలి. ఎందుకు? ఎందుకంటే మీరు ఇది ఈ విధంగా చెప్పినప్పుడు, ఇది *దాఫా* యొక్క శక్తిని పొందుపరచు కుంటుంది కాబట్టి. *ఫాలున్ దాఫా* గా మీరు అనుకున్న విషయాలను మీరు వ్యాప్తి చేయకూడదు. లేకపోతే, మీరు ఏదైతే పంచుతున్నారో అది *ఫాలున్ దాఫా* కాదు, మరియు మీరు చేసేది ఏదైతే ఉందో అది మన *ఫాలున్ దాఫా* ను నాశనం చేసినదానికి సమానం అవుతుంది. మీ యొక్క ఆలోచనలకు అనుగుణంగా మరియు మీ మనస్సుకు తోచినట్లుగా ఏదో ఒకటి చెప్పినా గాని, అది ఫా కాదు మరియు అది మనుషులను రక్షించలేదు; అది కాక ఇది ఎటువంటి ప్రభావము కలిగి ఉండదు. అందువలన, వేరే వాళ్ళు ఎవ్వరూ ఈ ఫా బోధించలేరు.

దీన్ని ప్రచారం చేసే మార్గం ఏమిటంటే వీడియో టేపులు గాని ఆడియో టేపులు గాని సాధకులకు వ్యాయామ స్థలాల్లో, బోధన స్థలాల్లో గాని చూపించడం లేక వినిపించడం ద్వారా, మరియు సహాయకులు ఆ తరువాత వాళ్ళకి వ్యాయామాలు నేర్పించవచ్చు. మీరు దీన్ని గోష్టి పద్ధతి ఉపయోగించి అందరూ ఒకరితో ఇంకొకరు మాట్లాడుకోవడం ద్వారా మరియు మీరు విషయాలను ఒకరితో ఒకరు చర్చించుకొని మరియు పంచుకోవచ్చు. మాకు మీరు ఈ విధంగా చేయవలసిన ఆవశ్యకత ఉంది. అలాగే, మీరు ఒక సాధకుడు(ఒక శిష్యుడు) ఎవరైతే *ఫాలున్ దాఫా* ని మీకు అందజేస్తారో వాళ్లని "టీచర్" లేక "మాస్టర్" అని పిలవకూడదు ఎందుకంటే ఇక్కడ *దాఫా* లో కేవలం ఒకే ఒక గురువు ఉన్నారు కాబట్టి. అందరు సాధకులు శిష్యులే, వాళ్ళు తమ సాధన ఎప్పుడు ప్రారంభించారు అనే దానికి సంబంధం లేదు.

మీరు సాధన ప్రచారం చేసేటప్పుడు, కొంతమంది మనుషులు అనుకోవచ్చు "టీచర్ గారు *ఫాలున్* ను అమర్చగలరు మరియు ఒకరి యొక్క శరీరాన్ని సరిదిద్దగలరు, కాని మనం అది చేయలేము." దానికి ఎటువంటి సంబంధము లేదు. నేను ఇంతకు ముందే చెప్పాను ప్రతి సాధకుడి

వెనుక నా ఫాషన్ ఉంటుందని. మరియు కేవలం ఆ ఒక్కటే కాదు. అనుగుణంగా, నా ఫాషన్ ఈ విషయాలను చూసుకుంటుంది. మీరు ఒక వ్యక్తికి సాధన నేర్పించినప్పుడు, అతడికి విధిచేత ముందే నిర్ణయించబడ్డ సంబంధం ఉంటే అతడు అప్పటికి అప్పుడే ఫాలున్ పొందుతాడు. అతడికి విధిచేత ముందే నిర్ణయించబడ్డ మంచి సంబంధం అనేది లేకపోతే, అతడు కొన్నాళ్ళు సాధన చేసిన తరువాత మరియు అతడి శరీరం సరిదిద్దబడిన తరువాత క్రమంగా ఇది పొందగలడు. నా ఫాషన్ తన శరీరాన్ని సరిదిద్దడానికి అతడికి సహాయం చేస్తుంది. ఈ విషయాలను పక్కన పెడితే, నేను చెప్పేది ఏమిటంటే ఒక వ్యక్తి నా పుస్తకాన్ని చదివి, నా వీడియో టేపులు చూసి, లేక నా రికార్డింగులు వినడం ద్వారా ఫా మరియు సాధన నేర్చుకుంటే, మరియు తన్ని తాను నిజంగా ఒక సాధకునిగా నిర్వహించుకుంటే, అతడికి కూడా అతనికి అర్హత ఉన్న విషయాలు దక్కుతాయి.

మనం సాధకులను రోగులను చూడ్డానికి అనుమతించం, ఎందుకంటే ఇతరుల కోసం ఫాలున్ దాఫా సాధకులు వ్యాధులు నయం చేయడం అనేది పూర్తిగా నిషేధించడమైనది కాబట్టి. మీకు ఏదో బంధాలు అభివృద్ధి చేసుకోవడానికి లేక శరీరాన్ని నాశనం చేసుకోడానికి అవకాశం ఇవ్వడానికి బదులుగా, మేము మీకు కృషిలో ఆరోహణ చేయడాన్ని బోధిస్తున్నాము. మన వ్యాయామ స్థలాలు అన్ని ఇతర చిగొంగ్ వ్యాయామ స్థలాలకన్నా ఉత్తమమైనవి. మీరు మన వ్యాయామ స్థలాలకు సాధన కోసం వెళ్ళినంత కాలం, అది మీ స్వంత వ్యాధికి మీరు చికిత్స చేసుకోవడంకంటే ఎంతో ఉత్తమం. నా ఫాషన్ ఒక వలయాకారంలో కూర్చోంటాయి, మరియు వ్యాయామ స్థలం పైన ఒక కవచం ఉంటుంది దేని మీదైతే ఒక పెద్ద ఫాలున్ ఉంటుందో. ఆ కవచం పైన ఒక పెద్ద ఫాషన్ ఆ స్థలానికి రక్షణ కల్పిస్తుంటుంది. ఈ స్థలం సామాన్యమైన స్థలం కాదు, లేక ఇది ఒక సాధారణమైన *చిగొంగ్* సాధన కోసం స్థలం కాదు. ఇది కృషి సాధన కోసం ఒక స్థలం. అతీంద్రియ సామర్థ్యాలు ఉన్న మన సాధకులు ఈ ఫాలున్ దాఫా స్థలం ఒక ఎర్రని కాంతితో ఆవరించబడి ఉండడాన్ని చూసారు, మరియు ఇది అంతటా ఎర్రగా ఉంటుంది.

నా యొక్క ఫాషన్ కూడా నేరుగా ఒక సాధకుడికి కోసం ఫాలున్ అమర్చగలదు, కాని మేము ఒకరి యొక్క బంధాన్ని ప్రేరేపించం. మీరు ఒక వ్యక్తికి వ్యాయామాలు నేర్పించినప్పుడు, అతడు అనవచ్చు "ఓహ్, నాకిప్పుడు ఫాలున్ ఉంది." ఇది మీ వల్ల అమర్చబడిందని మీరు పొరపాటుగా ఆలోచిస్తారు, కాని అది అలా కాదు. నేను ఇది ఎందుకు చెబుతున్నానంటే మీరు ఈ బంధాన్ని ఏర్పరచుకోకూడదు అని. ఇదంతా నా ఫాషన్ ద్వారా చేయబడుతుంది. ఇలాగే ఈ విధంగానే

మన ఫాలున్ దాఫా సాధకులు సాధన ప్రచారం చెయ్యాల్సి ఉంది.

ఫాలున్ దాఫా వ్యాయామాలను ఎవరైనా మార్చాలని ప్రయత్నిస్తే వాళ్ళు దాఫా మరియు ఈ పాఠశాల యొక్క సాధన చెడగొడుతున్నారు. కొంతమంది వ్యాయామ సూచనలను పద్యాలుగా మార్చారు, మరియు అది కచ్చితంగా అనుమతించబడదు. ఒక స్వచ్ఛమైన కృషి మార్గం అనేది ఎల్లప్పుడూ ఒక ప్రాచీన కాలంనుండి కిందికి సంప్రాప్తం చేయబడుతుంది. ఇది చాలా సుదూరమైన యుగాలనుండి పరిరక్షించబడుతూ వచ్చింది మరియు అనేకమైన గొప్ప జ్ఞానోదయం పొందిన మనుషులను సఫలంగా కృషి చేసింది. ఎవ్వరూ దీన్ని కొంచెం భాగం కూడా మార్చడానికి ధైర్యం చేయరు. ఇటువంటిది కేవలం మనయొక్క ఈ ధర్మం-అంతమయ్యే కాలంలోనే జరగగలదు. ఈ విషయాలు చరిత్ర అంతటా ఎన్నడూ జరగలేదు. ప్రతివాళ్లు ఈ విషయాన్ని గురించి తప్పకుండా చాలా జాగ్రత్తగా ఉండాలి.

నాలుగో ప్రసంగం

నష్టము మరియు లాభము

కృషి సాధకుల సమాజంలో, నష్టం మరియు లాభాల మధ్య సంబంధం తరచుగా ప్రస్తావనకి వస్తుంది. మామూలు మనుషుల మధ్య, ఇది కూడా చర్చించబడుతుంది. నష్టాలు మరియు లాభాలను మన సాధకులు ఎలా పరిగణించాలి? ఇది మామూలు మనుషుల నుండి విభిన్నంగా ఉంటుంది. మామూలు మనుషులకి కావలసిఉంది ఏమిటంటే వ్యక్తిగత ప్రయోజనం మరియు బాగా మరియు సుఖప్రదం గాను ఎలా జీవించాలి. మన సాధకులు ఈ విధంగా ఉండరు, కాని దానికి కచ్చితంగా వ్యతిరేకం. మనం మామూలు మనుషులు ఏదైతే కావాలి అనుకుంటారో వాటిని కోరుకోము. దానికి బదులు, మనకు వచ్చేది ఏమిటంటే మామూలు మనుషులు పొంద లేనిది – వాళ్ళు దాన్ని కావాలి అనుకున్నా గాని – కృషి సాధన ద్వారా తప్ప.

మనం సామాన్యంగా సూచించే నష్టం అనేది ఒక సంకుచిత పరిమితిలోని నష్టం కాదు. ఎప్పుడైతే ఒకరు నష్టాన్ని గురించి మాట్లాడతారో, ఒకరు కొంత డబ్బు దానం చేయడం, అక్కరలో ఉన్నవాళ్లకు చేయూతనివ్వడం, లేక వీధిలో ఒక భిక్ష గాడికి తిండిపెట్టడం గురించి ఆలోచిస్తారు. అవి కూడా ఇవ్వడానికి ఒక స్వరూపమే మరియు నష్టానికి ఒక స్వరూపం. అయినా ఇది కేవలం డబ్బూ లేక ఆస్తులను గురించి తక్కువగా పట్టించుకోవడం అనే ఒకే ఒక్క విషయాన్ని సంబోధిస్తుంది. ఆస్తిని వదులుకోవడం అనేది, తప్పకుండా, నష్టానికి ఒక ఆకృతి, మరియు సాపేక్షికంగా ఒక ముఖ్యమైన ఆకృతి కూడా. కాని మనం సూచించే నష్టం అనేది కేవలం ఈ సంకుచితమైన ఆశయానికే పరిమితమై లేదు. ఒక సాధకుడిగా, కృషి సాధన క్రమంలో త్యజించవలసిన బంధాలు అనేకం ఉన్నాయి, ప్రదర్శన నిశ్శబ్దంగా మనస్తత్వం, ఈర్ష్య, పోటీపడే మనస్తత్వం మరియు అతిభక్తి లాంటివి. అనేకమైన విభిన్నమైన బంధాలను తప్పకుండా విడనాడాలి, ఎందుకంటే మనం చర్చించే నష్టం అనేది ఒక విశాలమైన దృక్పథంతో కూడుకున్నది. పూర్తి కృషి సాధన క్రమ గమనంలో, మనం అన్ని మామూలు మనుషుల బంధాలను మరియు వివిధమైన కోరికలనూ వదిలించుకోవాలి.

ఒకరు ఆలోచించవచ్చు: “మనం మామూలు మనుషుల మధ్య కృషి సాధన చేస్తున్నాం.

మనం అన్నీ పోగొట్టుకుంటే, సాదువులకు లేక సన్యాసినులకు సమానం కామా? అన్నీ పోగొట్టుకోవడం అనేది అసంభవం అని అనిపిస్తుంది." మన సాధన యొక్క పాఠశాలలో, ఎవరైతే మామూలు మనుషుల మధ్య కృషి సాధన చేస్తారో వాళ్ళు కచ్చితంగా మామూలు మనుషుల మధ్యనే కృషి సాధన చేయవలసిన ఆవశ్యకత ఉంది, ఎంతవరకు కుదిరితే అంతవరకు మామూలు మనుషుల మధ్య ఇమిడి ఉండవలసిన అవసరం ఉంది. మిమ్మల్ని నిజంగా భౌతికంగా దేన్ని పోగొట్టుకోమని అడగడం లేదు. మీరు ఎంత ఉన్నత శ్రేణి పదవిలో ఉన్నారో లేక మీరు ఎంత ఆస్తులను కలిగి ఉన్నారు అన్న దానికి సంబంధం లేదు. ఆ కీలకమైనది ఏమిటంటే మీరు ఆ బంధాన్ని వదులుకోగలరా లేదా అనేదే.

మన పాఠశాలయొక్క సాధన సూటిగా ఒకరి మనస్సును గురిపెడుతుంది. కీలకమైన విషయం ఏమిటంటే మీరు వ్యక్తిగత ప్రయోజనాలు మరియు పరస్పర సంఘర్షణల గురించిన విషయాలను తేలికగా తీసుకోగలరా లేక తక్కువగా పట్టించుకోగలరా అనేది. దేవాలయాల్లోను లేక సుదూర పర్వతాల్లో మరియు అడవుల్లో కృషి సాధన సామాన్య మానవ సమాజానికి మీ యొక్క సంబంధాన్ని పూర్తిగా తెంపేస్తుంది, మీ చేత మామూలు మనుషుల బంధాలను బలవంతంగా వదులుకునేలా చేసి మరియు మీకు అన్ని భౌతిక ప్రయోజనాలను దూరం చేయడం ద్వారా మిమ్మల్ని వాటిని వదులుకునేలా చేస్తుంది. మామూలు మనుషుల మధ్య సాధన చేసే సాధకుడు ఈ మార్గాన్ని అనుసరించడు. ఈ మామూలు మానవ పర్యావరణంలో ఈ వ్యక్తి వాటిని తేలికగా తీసుకోవాల్సిన ఆవశ్యకత ఉంది. సహజంగానే, ఇది చాలా కష్టం. మన సాధన పాఠశాలయొక్క అత్యంత నిర్ణాయకమైన దృష్టి కోణం కూడా ఇదే. అందువల్లనే, మనం సంబోధించే నష్టం అనేది సంకుచితమైన దానికి బదులుగా ఒక విస్తారమైన భావార్థం. మంచి కార్యాలు చేయడం మరియు ధనాన్ని లేక వస్తువులను దానం చేయడాన్ని గురించి మనం మాట్లాడు కుందాము. ఈ రోజుల్లో, వీధుల్లో మీరు చూసే కొంతమంది బిక్షగాళ్ళకు అది ఒక వృత్తి మరియు వాళ్ళ దగ్గర మీ కన్నా ఎక్కువ ధనం ఉండే అవకాశం కూడా ఉంది. మనం చిన్న అల్పమైన విషయాల మీద కాకుండా విస్తారమైన పరిధి గల విషయాల మీద దృష్టి ఉంచాలి. కృషి సాధన అనేది వైశాల్యంతో మరియు హుందాతనంతో ఒక విస్తారమైన దృక్పథంపై దృష్టి కేంద్రీకరించవలసి ఉంది. మన నష్టాల యొక్క క్రమంలో, మనం వాస్తవానికి పోగొట్టుకునేవి ఏమిటంటే ఆ చెడు సంగతులు.

మానవులు తాము యత్నించేవి అన్ని మంచివి అని తరచుగా అనుకుంటారు. నిజానికి, ఒక ఉన్నత-స్థాయి దృక్పథం నుండి, ఇవి మామూలు మనుషుల మధ్య ఆ కొంచెం స్వార్థ ప్రయోజనాలను తృప్తి పరచడానికే. మతాల్లో ఇలా చెప్పబడింది అది ఏమిటంటే మీకు ఎంత ధనం ఉందో

లేక మీ పదవి శ్రేణి ఎంత ఉన్నతమైనదో అనే దానికి సంబంధం లేకుండా, అది కేవలం కొన్ని దశాబ్దాల వరకే పనికి వస్తుంది. ఒకరు పుట్టుకతో దాన్ని తోడు తీసుకురాలేదు లేక మరణం తరువాత దాన్ని మోసుకుని వెళ్లలేదు. గొంగ్ అనేది ఎందుకంత అమూల్యమైనది? ఇది కచ్చితంగా ఎందుకంటే అది తిన్నగా మీ ప్రథమ ఆత్మయొక్క శరీరం మీద పెరుగుతుంది మరియు పుట్టుకతో తీసుకురావచ్చు మరియు మరణం తరువాత ముందుకు తీసుకుని వెళ్లవచ్చు కాబట్టి. దీనికి అదనంగా, ఇది నేరుగా కృషిలో మీ యొక్క ఫల సిద్ధిని నిర్ధారిస్తుంది, మరియు అందువలన కృషి చేయడం అనేది కష్టం. మరో విధంగా చెప్పాలంటే, మీరు ఏదైతే పోగొట్టుకుంటారో అది ఏదో చెడు. దాని మూలంగా, మీరు మీ యొక్క మౌలికమైన, నిజ స్థితికి చేరుకోగలుగుతారు. అయితే మీరు దేన్ని సంపాదిస్తారు? మీ స్థాయి యొక్క అభివృద్ధి; చివరికి మీరు ఆ మూలాధారమైన విషయాన్ని పరిష్కరిస్తూ, సరైన ఫలసిద్ధి సాధిస్తారు మరియు కృషి పూర్తి చేస్తారు. తప్పకుండా, మీరు వెంటనే అన్ని రకాల మామూలు మనుషుల యొక్క కోరికలను పోగొట్టుకోవడం మరియు ఒక స్వచ్ఛమైన సాధకుడి స్థాయికి చేరుకోవడం అనేది అంత తేలిగ్గా ఉండదు, ఎందుకంటే అది సాధించడానికి సమయం పడుతుంది కాబట్టి. మీరు నేను దానికి సమయం పడుతుందని చెప్పడం వినగానే, మీరు అనవచ్చు టీచర్ సమయం తీసుకోమని చెప్పారని, మరియు అందుకే అలా చేయడంలో సమయం తీసుకుంటారు. అది అనుమతించబడదు! మేము మిమ్మల్ని క్రమంగా అభివృద్ధి సాధించడానికి అనుమతించినా గాని, మీతో మీరు కచ్చితంగా ఉండాలి. ఈ రోజే మీరు అంతా ఒక్కసారిగా చేసేయ్యగలిగితే, మీరు ఈ రోజే ఒక బుద్ధుడు అయిపోగలరు. ఆ విధంగా, ఇది వాస్తవికం కాదు. మీరు దీన్ని క్రమంగానే సాధించగలుగుతారు.

మనం ఏదైతే పోగొట్టుకుంటామో అది నిజానికి ఏదో చెడు విషయం. అది ఏమిటి? అదే కర్మ, ఇది విభిన్నమైన మానవ బంధాలతో జతగా కలిసిమెలిసి ఉంటుంది. ఉదాహరణకి, మామూలు మనుషులు అన్ని రకాల చెడు ఆలోచనలు కలిగి ఉంటారు. స్వయం-ప్రయోజనం కోసం, వాళ్ళు రకరకాల చెడు కార్యాలు చేస్తారు మరియు ఈ నల్లని పదార్థం కర్మ, సంపాదిస్తారు. ఇది నేరుగా మన స్వంత మనసులకు సంబంధించింది. ఈ ప్రతికూలమైన సంగతిని నిర్మూలించాలంటే, మీరు ముందు మీ మనసును మార్చుకోవాల్సిందే.

కర్మయొక్క రూపాంతరం

తెల్లని పదార్థం మరియు నల్లని పదార్థం మధ్య ఒక రూపాంతర ప్రక్రియ అనేది ఉంది. ఒకరికి ఇంకొకరి మధ్య ఒక సంఘర్షణ జరిగిన తరువాత, అక్కడ రూపాంతరంయొక్క ఈ ప్రక్రియ జరుగుతుంది.

ఒకరు ఒక మంచి కార్యం చేసినప్పుడు, ఒకరు *డ*, అనే తెల్లని పదార్థాన్ని పొందుతారు. ఒకరు ఒక చెడు కార్యం చేసినపుడు, వాళ్ళు ఆ నల్లని పదార్థం, కర్మను పొందుతారు. ఇక్కడ సంక్రమించు కోవడం అనే ఇంకొక ప్రక్రియ కూడా ఉంది. ఒకరు అడగచ్చు, "ఇది ఒకరి యొక్క జీవిత తొలి దశలో తప్పుడు కార్యాలు చేయడం కారణంగానా?" ఇది పూర్తిగా అలా కాకపోవచ్చు ఎందుకంటే ఈ కర్మ అనేది కేవలం ఒక్క జీవిత కాలంలో పోగు చేసుకున్నది కాదు కాబట్టి. కృషి సాధకుల సమాజం నమ్మేది ఏమిటంటే ఒక ప్రథమ ఆత్మ అనేది నాశనం కాదని. ఒక ప్రథమ ఆత్మ అనేది నాశనం కాకపోతే, ఒకరికి ఈ జన్మకు ముందు బహుశ సాంఘిక పరస్పర కలయికలు ఉండి ఉంటాయి. అందుకే ఒకరు ఎవరో ఒకరికి ఏదో ఒకటి ఋణ పడి ఉండి ఉంటారు, ఎవర్నైనా బెదిరించి ఉండి ఉంటారు, లేక ఇతర చెడు విషయాలు, చంపడం లాంటివి ఏవైతే ఈ కర్మను ప్రేరేపించగలవో చేసి ఉంటారు. ఈ విషయాలు ఇంకొక పరిమాణంలో పేరుకుపోతాయి, మరియు ఒకరు ఎల్లప్పుడూ వాటిని మోస్తుంటారు; తెల్లని పదార్థం విషయంలో కూడా ఇదే నిజం. కేవలం ఇది ఒక్కటే మూలం కాదు, ఎందుకంటే ఇంకొక స్థితి కూడా ఉంది. కుటుంబంలోని తరాలు అంతటా, పూర్వీకులు కూడా తమ రాబోవు తరాలకు కర్మను పోగుచేసి ఉండవచ్చు. గతంలో, ఆ పెద్దలు ఈ విధంగా చెబుతుండేవారు: "ఒకరు *డ* ను పోగు చేసుకోవాలి, మరియు ఒకరి పూర్వీకులు *డ* ను పోగుచేశారు. ఈ వ్యక్తి *డ* ఇచ్చేస్తున్నాడు మరియు *డ* దుర్వినియోగం చేస్తున్నాడు." అది చాలా చక్కగా చెప్పబడింది. ఈ రోజుల్లో, సగటు మనుషులు ఏ మాత్రమూ ఈ మాట వినరు. మీరు ఆ యువతరానికి *డ* ను పోగొట్టుకోవడం లేక *డ* యొక్క కొరత గురించి చెబితే, అది వాళ్ళు అస్సలు మనస్సులోకి ఎక్కించుకోరు. నిజానికి, దాని యొక్క సారాంశం వాస్తవంగా చాలా ప్రగాఢమైనది. ఇది ఊరికే ఆధునిక ప్రజల యొక్క సైద్ధాంతిక మరియు ఆధ్యాత్మిక ప్రమాణమే కాదు, ఒక నిజమైన భౌతికమైన ఉనికి కూడా. మన మానవ శరీరాలు రెండు రకాల పదార్థాలను కలిగి ఉంటాయి.

ఎవరో ఒకరు అడిగారు, "ఒకరికి మరీ ఎక్కువ నల్లని పదార్థం ఉంటే వాళ్ళు ఉన్నత స్థాయిలకి కృషి సాధన చేయలేరు అనేది నిజమేనా?" ఒక విధంగా అలా అనవచ్చు, ఎందుకంటే చాలా ఎక్కువ నల్లని పదార్థంతో, ఒకరి జ్ఞానోదయపు నాణ్యత అనేది ప్రభావితం అవుతుంది. ఎందుకంటే ఇది ఒకరి శరీరం చుట్టూ ఒక క్షేత్రంగా ఏర్పడుతుంది మరియు ఒక వ్యక్తిని మధ్యలో ఉంచి పూర్తిగా చుట్టేస్తుంది కాబట్టి, వాళ్ళు ఈ విశ్వంయొక్క లక్షణాలైన జెన్-షాన్-రెన్ నుండి దూరంగా వేరు చేయబడతారు. ఆ విధంగా, ఈ వ్యక్తి యొక్క జ్ఞానోదయపు నాణ్యత అధమంగా ఉండొచ్చు.

మనుషులు కృషి సాధన గురించి మరియు *చిగొంగ్* ను గురించి మాట్లాడితే ఈ వ్యక్తి అవన్నీ మూఢనమ్మకాలుగా పరిగణిస్తాడు, మరియు వాళ్లను అసలు నమ్మడు. వాళ్లను హాస్యాస్పదంగా అనుకుంటాడు. సాధారణంగా ఇది ఈ విధంగానే ఉంటుంది, కాని ఇది నిర్దిష్టంగా అలా కాదు. అంటే ఈ వ్యక్తికి కృషి సాధన చేయడం అనేది మరీ కష్టమా, మరియు అతడు ఉన్నత స్థాయి గొంగ్ సాధించ లేకపోతాడా? అది అలా కాదు. *దాఫా* అనేది అవధులు లేనిది అని, మరియు కృషి సాధన చేయడం అనేది పూర్తిగా మీ హృదయానికి సంబంధించిందని మేము చెప్పాము. గురువు మిమ్మల్ని ద్వారంగుండా లోపలికి తీసుకుని వెళ్తాడు, మరియు అది మీకు సంబంధించిన విషయం, మీ అంతట మీరు కృషి సాధన చేయడానికి. అది అంతా ఆధారపడి ఉంటుంది ఎలా మీరు, మీ అంతట కృషి సాధన చేస్తారో. అసలు మీరు కృషి సాధన చేయగలరా అనేది అసలు మీరు తట్టుకోగలరా, త్యాగం చేయగలరా, మరియు బాధ పడగలరా అనే దాని మీద ఆధారపడి ఉంది. మీరు మీ మనసు అప్పగించగలగితే, ఎటువంటి కష్టాలు మిమ్మల్ని ఆపలేవు. నేను చెప్పగలను అది ఒక సమస్య కాదని.

చాలా ఎక్కువ నల్లని పదార్థం కలిగి ఉన్న ఒక వ్యక్తి సాధారణంగా చాలా ఎక్కువ తెల్లని పదార్థం ఉన్న వ్యక్తికంటే అధికంగా త్యాగం చెయ్యాల్సి ఉంటుంది. ఎందుకంటే తెల్లని పదార్థం అనేది సూటిగా విశ్వంయొక్క లక్షణాలు, *జెన్-షాన్-రెన్* లను సమీకరించుకొని ఉంటుంది కాబట్టి, ఈ వ్యక్తి సంఘర్షణల్లో తన పిన్ *పింగ్* ను అభివృద్ధి చేసుకున్నంత కాలం, అతడి *గొంగ్* పెరగడం జరుగుతుంది. అది అంత తేలిక. ఎక్కువ *డ* ఉన్న ఒకరికి మంచి జ్ఞానోదయపు నాణ్యత ఉంటుంది. అతడు శారీరకమైనవే కాకుండా మానసికమైన బాధను కూడా భరించగలడు మరియు తట్టుకోగలడు. ఈ వ్యక్తి శారీరకంగా ఎక్కువగా కష్టాలు పడి మానసికంగా తక్కువ కష్టాలు పడినా గాని, అతడి *గొంగ్* ఇంకా పెరుగుతుంది. ఎక్కువ నల్లని పదార్థం ఉన్న వ్యక్తి విషయంలో మాత్రం ఈ పరిస్థితి ఉండదు, ఎందుకంటే ముందు అతడు ఈ ప్రక్రియ గుండా పయనించాలి కాబట్టి: అతడు నల్లని పదార్థాన్ని తెల్లని పదార్థంగా మార్చవలసి ఉంది. ఈ ప్రక్రియ అనేది చాలా బాధాకరం కూడా. అందువల్ల, అధమమైన జ్ఞానోదయపు నాణ్యత ఉన్న ఒక వ్యక్తి సాధారణంగా ఎక్కువ ఇబ్బందులు భరించాలి. చాలా ఎక్కువ కర్మ మరియు అధమమైన జ్ఞానోదయపు నాణ్యతతో, ఈ వ్యక్తికి కృషి సాధన చేయడం ఇంకా ఎక్కువ కష్టం.

ఉదాహరణకి, ఒక ప్రత్యేకమైన పరిస్థితి తీసుకుందాము. ఎలా ఈ వ్యక్తి కృషి సాధన చేస్తాడో చూద్దాం. కూర్చొనే ధ్యానానికి రెండు కాళ్లు ఒక దానిమీద ఇంకొకటి వేసుకొని ఎంతో ఎక్కువ

సమయం వరకు కూర్చొనవలసిన ఆవశ్యకత ఉంది. ఈ భంగిమ వేసుకున్న తరువాత కాళ్లు నొప్పి మరియు తిమ్మిరి పట్టి పోతాయి. సమయం గడిచే కొద్ది, ఒకరు చాలా అసౌకర్యాన్ని అనుభవిస్తారు మరియు తరువాత కొంచెం అసహనంగా అయిపోతారు. శారీరకంగానూ మరియు మానసికంగాను బాధపడడం అనేది శరీరాన్ని మరియు మనస్సు రెండిటిని ఎంతో అసౌకర్యానికి గురి చేస్తుంది. కాళ్లను అలా పెట్టి కూర్చోడంతో కొంతమంది బాధను భరించలేకపోతారు, మరియు కాళ్లు క్రింద పెట్టడం ద్వారా వాళ్ళు విరమించుకోవాలని అనుకుంటారు. కొంతమంది ఇకపై భరించలేక పోతారు ఇంకొంత సేపు కూర్చున్న తరువాత. ఒక్కసారిగా కాళ్లను క్రింద పెట్టేసిన తరువాత, ఒకరి సాధన అనేది వ్యర్థం అయిపోతుంది. ఒక్కసారి కాళ్లు నొప్పిగా ఉన్నప్పుడు, ఒకరు కొన్ని వ్యాయామాలు చేసి తిరిగి కూర్చొనే భంగిమ వేసుకుంటారు. మేము ఇది ఏ రకంగా పనికిరాదని అంటాము. ఇది ఎందుకంటే కాళ్లు నొప్పిగా ఉన్నప్పుడు మేము చూసింది ఏమిటంటే, ఆ నల్లని పదార్థం కాళ్లలోకి వెళ్తుంది అని. ఆ నల్లని పదార్థం కర్మ ఏదైతే బాధలు భరించడంద్వారా నిర్మాలించబడుతుందో; అప్పుడు ఇది *డ* గా రూపాంతరం చేయబడగలదు. ఒక్కసారి నొప్పి అనేది అనిపిస్తే, కర్మ నిర్మాలించబడడం ఆరంభం అవుతుంది. కర్మ ఎంత ఎక్కువగా వస్తే, కాళ్లకు అంత నొప్పి అనిపిస్తుంది. అందువల్ల, కాళ్లలో నొప్పి అనేది కారణం లేకుండా పుట్టదు. మామూలుగా, కూర్చొనే ధ్యానంలో ఒకరి కాళ్లలో నొప్పి వస్తూ పోతూ ఉంటుంది. ఒక క్షణం చాలా బాధాకరమైన నొప్పి తరువాత, అది ఆగిపోతుంది మరియు కొంత ఉపశమనం ఉంటుంది. ఇంతలోనే నొప్పి మరలా మొదటి నుండి ఆరంభం అవుతుంది. ఇది మామూలుగా ఇలాగే జరుగుతుంది.

కర్మ అనేది ఒక్కొక్క భాగంగా నిర్మాలించబడుతుంది, ఒక భాగం నిర్మాలించబడిన తరువాత కాళ్లకు కొంచెం ఉపశమనంగా అనిపిస్తుంది. త్వరలోనే ఇంకొక భాగం వస్తుంది, మరియు కాళ్లకు నొప్పి మళ్లీ అనిపిస్తుంది. నల్లని పదార్థం తొలగించబడిన తరువాత, అది చెదిరిపోదు, ఎందుకంటే ఈ పదార్థం నాశనం కాదు కాబట్టి. తొలగించబడిన తరువాత, అది సూటిగా తెల్లని పదార్థంగా రూపాంతరం చేయబడుతుంది, *డ* అనేది ఏదైతే ఉందో. అది ఈ విధంగా ఎలా రూపాంతరం చేయబడగలదు? ఇది ఎందుకంటే ఈ వ్యక్తి బాధను అనుభవించాడు, త్యాగం చేశాడు, మరియు ఇబ్బందులు సహించాడు కాబట్టి. *డ* అనేది బాధలను సహించడం మరియు భరించడం ద్వారా, లేక మంచి కార్యాలు చేయడంద్వారా పొందవచ్చని చెబుతున్నాము. అందువల్ల, కూర్చొని చేసే ధ్యానంలో ఈ పరిస్థితి ఏర్పడుతుంది. కొంతమంది ఒక్కసారి అవి నొప్పి వచ్చిన వెంటనే కాళ్లు కిందికి దించేస్తారు, మరియు తిరిగి కూర్చొనే భంగిమ వేసుకునే ముందు కొన్ని వ్యాయామాలు చేస్తారు.

అది ఏ విధంగాను దేన్ని సాధించదు. నిలబడి చేసే వ్యాయామాన్ని చేస్తున్నప్పుడు, చక్రాన్ని-పట్టుకునే భంగిమ చేయడం వల్ల ఒకరి చేతులు అలసిపోవచ్చు. ఒకరు అది అంతకంటే భరించలేక పోతే మరియు చేతులు క్రింద పెడితే, ఒకరు ఏ విధంగాను దేన్ని సాధించలేరు. ఆ కొంచెం నొప్పి ఏ లెక్కలోకి వస్తుంది? కేవలం చేతులు అలా పైకి పట్టుకోవడం ద్వారా కృషి సాధనలో సఫలత పొందగలిగితే అది ఊరికే మరీ తేలిక అని నేను చెప్పగలను. మనుషులు కూర్చొని చేసే ధ్యానం సాధన చేసినప్పుడు ఇదే జరుగుతుంది.

మన సాధన పాఠశాల ప్రాథమికంగా ఈ విధంగా కొనసాగదు, ఇందులో ఒక భాగం కూడా దీనికి సంబంధించి ఒక పాత్ర పోషించినా గాని. చాలా మేరకు పరిస్థితుల్లో, ఒకరు కర్మను ఒకరికి ఇంకొకరికి మధ్య *షిన్ షింగ్* సంఘర్షణల ద్వారానే రూపాంతరం చేసుకుంటారు, మరియు ఇది ఇక్కడే దాన్ని అది వ్యక్తం చేసుకుంటుంది. ఒకరు ఒక సంఘర్షణలో ఉన్నప్పుడు, ఒకరి మధ్య ఇంకొకరి ఆ ఘర్షణలు శారీరకమైన బాధలను కూడా దాటిపోతుంది. శారీరక బాధలనేవి భరించడానికి అతి తేలికైన సంగతులు అని నేను చెప్పగలను, ఎందుకంటే పళ్ళు గట్టిగా బిగించడం ద్వారా వాటిని అధిగమించవచ్చు. ఒకరికి ఇంకొకరికి మధ్య ఒక సంఘర్షణ జరిగినప్పుడు, ఆ మనసును నియంత్రించడం అనేది అత్యంత కష్టతరమైనది.

ఒక ఉదాహరణకి, పని స్థలానికి చేరుకున్న మీదట, ఒక వ్యక్తి ఇద్దరు మనుషులు అతన్ని గురించి చాలా చెడ్డగా అప్రతిష్ట పాలు చేస్తూ మాట్లాడడం యాదృచ్ఛికంగా విననప్పుడు కోపోద్రిక్తుడు అవుతాడు. మేము చెప్పి ఉన్నాం, ఏది ఏమైనా గాని, ఒక సాధకుడిగా ఒకరు పిడికిలితో గుద్దబడినా లేక అవమానం చేయబడినా తిరిగి పోరాటం చేయకూడదని, అంతే కాకుండా వాళ్ళు తమని తాము ఉన్నతమైన ప్రమాణంతో నడిపించుకోవాలని. అందువలన, అతడు ఆలోచిస్తాడు మనం సాధకులుగా ఇతరులతో సమానంగా ఉండకూడదు మరియు మనల్ని మనం ఉత్తమంగా నడిపించుకోవాలి అని టీచర్ గారు చెప్పారు. అతడు ఆ ఇద్దరు మనుషులుతో గొడవ పెట్టుకోడు. కాని సాధారణంగా ఒక సమస్య తలఎత్తినప్పుడు, అది ఒక వ్యక్తికి మానసికంగా చికాకు తెప్పించకపోతే, అది లెక్కలోకి రాదు లేక అది పనికిరాదు మరియు అది ఆమె లేక అతడ్ని మెరుగుపర్చలేదు. అనుగుణంగా, అతడి మనసు దాన్ని మరచిపోలేదు మరియు దానివల్ల ఇంకా అసహనానికి గురౌతుంటాడు. అతడి మనసు దాని పైనే చిక్కుకుని ఉందో ఏమో. అతడికి నిరంతరం వెనక్కి తిరిగి ఆ ఇద్దరి ముఖాలు

చూడాలని ఉంటుంది. వెనక్కి తిరిగి చూసిన పిదప, అతడు వేడివేడి కటుర్లలో మునిగి ఉన్న రెండు వికృతమైన ముఖాలు చూస్తాడు. అతను ఇక మీదట భరించలేక చాలా ఆగ్రహానికి గురౌతాడు. అతడు వాళ్లతో అప్పటికి అప్పుడే గొడవ కూడా పెట్టుకునే అవకాశం ఉంది. ఒకరికి ఇంకొకరికి మధ్య ఘర్షణ అనేది జరిగినప్పుడు, ఒకరి యొక్క మనసును నియంత్రించడం అనేది చాలా కష్టం. కూర్చొని ధ్యానం చేస్తే అన్ని సమస్యలు పరిష్కారం అయిపోతే అది చాలా తేలికగా ఉంటుందని నేను అంటాను; అయినప్పటికి, ఎల్లప్పుడూ అది ఈ విధంగా ఉండదు.

అనుగుణంగా, మీ భవిష్యత్తు కృషి సాధనలో మీరు అన్నిరకాల ఇబ్బందులు ఎదుర్కుంటారు. మీరు ఈ కష్టాలు లేకుండా కృషి ఎలా సాధన చేయగలరు? ప్రతివాళ్లు ఒకరితో ఇంకొకరు మంచితనంగా ఉండి ప్రయోజనాల విషయంలో సంఘర్షణలు లేక మానవ మనసు నుండి జోక్యం అనేది లేకుండా, మీ పిన్ *పింగ్* మీరు కేవలం అక్కడ కూర్చోవడం ద్వారానే ఎలా పురోగమనం సాధించగలదు? అది అసంభవం. ఒకరు వాస్తవమైన సాధన ద్వారానే ఒకరి స్వంతాన్ని స్వచ్ఛంగా నిగ్రహం చేసుకోవాలి మరియు అభివృద్ధి చేసుకోవాలి. ఎవరో ఒకరు అడుగుతారు, "కృషి సాధనలో మాకు ఎల్లప్పుడూ ఇబ్బందులు ఎందుకు ఉంటాయి? ఆ సమస్యలు మామూలు మనుషుల సమస్యలకంటే పెద్ద విభిన్నమైనవి కాదు." ఇది ఎందుకంటే మీరు మామూలు మనుషుల మధ్య కృషి సాధన చేస్తున్నారు కాబట్టి. మీరు అకస్మాత్తుగా మీ తలక్రిందులుగా మీ తల నేలవైపు తిరిగి ఉండేలా చేయబడరు, అక్కడ ఎగురుతూ ఉండి మరియు గాల్లో కష్టాలు భరిస్తూ – అది అలా ఉండదు. ప్రతిది రోజువారీ పరిస్థితుల యొక్క స్వరూపాన్నే దాల్చు కుంటాయి, ఎలాగంటే ఎవరో ఒకరు ఈ రోజు మిమ్మల్ని చికాకు పెట్టవచ్చు, ఎవరో మీకు మనస్థాపం కలిగించవచ్చు, ఎవరో మీతో తప్పుగా ప్రవర్తించవచ్చు, ఎవరో ఒకరు అకస్మాత్తుగా మీతో మర్యాద లేకుండా మాట్లాడవచ్చు. ఇదంతా మీరు ఇటువంటి వాటి గురించి ఎలా స్పందిస్తారో అని చూడడానికే.

మీరు ఈ సమస్యలను ఎందుకు ఎదుర్కుంటారు? అవి అన్ని మీ స్వంత కర్మ కారణంగానే జరుగుతాయి. మేము మీ కోసం ఇప్పటికే అనేకమైన, లెక్క లేనన్ని భాగాలను తొలగించి వేసాము, కేవలం ఆ కొంచెం ముక్క ఏదైతే వదిలేసి ఉందో మీ పిన్ *పింగ్* ను వృద్ధి చేయడానికి, మీ మనసు నిగ్రహం చేసుకోడానికి, మరియు మీ విభిన్నమైన బంధాలను తొలగించడానికి విభిన్నమైన స్థాయిలలో ఇబ్బందులుగా విభజించబడింది. ఇవన్నీ మీ స్వంత ఇబ్బందులు ఏవైతే మేము మీ పిన్ *పింగ్* ను అభివృద్ధి చేయడానికి ఉపయోగిస్తామో, మరియు మీరు వాటిని అధిగమించగలరు. మీరు మీ పిన్ *పింగ్* అభివృద్ధి చేసుకున్నంత కాలం, మీరు వాటిని అధిగమించగలరు. అలా కాక మీరు,

మీ అంతట మీరు అది చేయకూడదు అనుకుంటే తప్ప, మీరు అది సాధించగలరు, మీరు వాటిని అధిగమించాలి అనుకోవాలి అంతే. అందువల్ల, ఇప్పటి నుండి మీకు ఒక సంఘర్షణ ఎదురైతే అది కాకతాళీయంగా జరిగింది అనుకోకూడదు. ఇది ఎందుకంటే ఒక సంఘర్షణ జరిగినప్పుడు, అది అనుకోకుండానే జరుగుతుంది. కాని ఇది యాదృచ్ఛికం కాదు–అది మీ షిన్ *పింగ్* వృద్ధి చేయడం కోసమే. మిమ్మల్ని మీరు ఒక సాధకుడిగా చూసుకున్నంత కాలం, మీరు దాని పట్ల సముచితంగా వ్యవహరించగలరు.

సహజంగానే, ఒక ఇబ్బంది గురించి లేక ఒక సంఘర్షణ గురించి మీకు ముందే సమాచారం ఇవ్వబడదు. మీకు అన్ని చెప్పేస్తే మీరు కృషి సాధన ఎలా చేయగలరు? దానివల్ల ఏమి లాభం లేదు. అవి సాధారణంగా అనుకోకుండా జరుగుతాయి అవి అలా ఒకరి షిన్ *పింగ్* ని పరీక్షించడానికి మరియు ఒకరి షిన్ *పింగ్* నిజంగానే వృద్ధి చేయడానికి. కేవలం అప్పుడే అది చూడబడగలదు ఒకరు షిన్ *పింగ్* నిలుపుకోగలరా లేదా అని. అందువల్ల, ఒక సంఘర్షణ తల ఎత్తినప్పుడు, అది ప్రమాదవశాత్తు జరగదు. ఈ విషయం కృషి సాధన యావత్తు క్రమములో మరియు కర్మ యొక్క రూపాంతరంలోను ఉంటూనే ఉంటుంది. మామూలు మనుషులు ఊహించుకున్నట్టుగా కాకుండా, శారీరకంగా బాధను అనుభవించడంకన్నా ఇది మిక్కిలి ఎక్కువ కష్టం. కేవలం ఆ కూసంత ఎక్కువ సేపు వ్యాయామం చేసి మీ చేతులు ఎత్తి ఉంచడం వల్ల సలుపుతుంటే మరియు నిలబడడం వలన మీ కాళ్లు అలసిపోతే దాంతోనే మీ *గొంగ్* ఎలా పెంచుకోగలరు? కేవలం కొన్ని గంటలు ఎక్కువ సాధన చేయడంతో మీరు *గొంగ్* ఎలా పెంచుకోగలరు? అది కేవలం ఒకరి యొక్క *బెన్ టీ*(benti) రూపాంతరం చేయడానికే పనికి వస్తుంది, కాని అది ఇంకా శక్తి చేత బలోపేతం చేయబడాలి. అది ఒకరి స్థాయి అభివృద్ధి చేయడంలో సహాయం చేయదు. ఒకరి స్థాయిని నిజంగా వృద్ధి చేయడానికి కీలకమైనది మానసిక ఇబ్బందులను అధిగమించడమే. ఒకరు కేవలం శారీరకంగా బాధలు అనుభవించడం ద్వారానే పురోగతి సాధించగలిగితే, చైనా దేశపు రైతులు అందరికంటే ఎక్కువ కష్టపడతారని నేను చెప్పగలను. అప్పుడు, వాళ్ళు అందరూ *ఛిగొంగ్* గురువులు అయిపోవాలి కద? శారీరకంగా మీరు ఎంత బాధను అనుభవించినా గాని, ఎవరైతే పొలాల్లో మండుటెండలో ప్రతిరోజు బాధ మరియు శ్రమ, రెండూ పడతారో వాళ్ళు బాధపడినంత మీరు బాధపడరు. అది అంత తేలికైన విషయం కాదు. అందువల్ల, మేము చెప్పి ఉన్నాము ఒకరు తమని తాము నిజంగా వృద్ధి చేసుకోవాలంటే, ఒకరు ఒకరియొక్క మనసును స్వచ్ఛంగా అభివృద్ధి చేసుకోవాల్సిందే. కేవలం అప్పుడే నిజంగా

ఒకరు తమని తాము అభివృద్ధి చేసుకోగలుగుతారు.

కర్మ యొక్క రూపాంతరం క్రమ గమనంలో, మిమ్మల్ని మీరు నియంత్రణలో ఉంచుకోడానికి – ఒక సామాన్య మానవుడు ఎవరైతే విషయాలు గందరగోళం చేసుకుంటాడో అలా కాకుండా – మీరు ఎల్లప్పుడూ ఒక ఉదారమైన హృదయాన్ని మరియు ఒక దయ గల మనసును ఉంచుకోవాలి. మీరు అకస్మాత్తుగా ఒక సమస్య ఎదుర్కుంటే, మీరు దాన్ని సముచితంగా పరిష్కరించగలుగుతారు. మీరు ఎల్లప్పుడూ ఒక ఉదారమైన దయ గల హృదయాన్ని ఉంచుకుంటే, మీకు ఏదైనా సమస్య అకస్మాత్తుగా తలఎత్తితే, ఆ ఘర్షణను పరిష్కరించడానికి మరియు ఆలోచించడానికి సమయము మరియు స్థలము ఉంటుంది. మీరు ఎల్లప్పుడూ ఇతరులతో పోటీపడటానికి మరియు వెనక్కి ముందుకి పోరాడటానికే ఆలోచిస్తే, ఎప్పుడు సమస్య వచ్చినా గాని మీరు ఇతరులతో గొడవ ఆరంభిస్తారని నేను చెప్పగలను – ఇది తప్పకుండా జరుగుతుంది. అందు మూలంగా, మీరు ఒక ఘర్షణ ఎదుర్కున్నప్పుడు, అది మీ నల్లని పదార్థాన్ని తెల్లని పదార్థమైన, డ గా మార్చడానికే అని నేను చెప్పగలను.

ఎప్పుడైతే మన మానవజాతి ఈ రోజు ఈ మేరకు వికాసం చెందిందో, ఇంచుమించు అందరు కర్మ మీద కర్మ పేరుకుపోయి పుడతారు, మరియు ప్రతి ఒక్కరి యొక్క శరీరం చాలా ఎక్కువ కర్మతో నిండి ఉంది. అందువల్ల, కర్మ రూపాంతరంలో, సాధారణంగా ఈ పరిస్థితి ఏర్పడుతుంది: మీ *గొంగ్* పెరుగుతూ మీ పిన్ *పింగ్* వృద్ధి చెందుతూ ఉండగా, మీ కర్మ అనేది నిర్మూలించబడుతుంది మరియు రూపాంతరం చేయబడుతుంది. ఒకరు ఒక సంఘర్షణ ఎదుర్కున్నప్పుడు, ఒకరికి ఇంకొకరికి మధ్య ఒక పిన్ *పింగ్* సంకటంగా వ్యక్తం కావచ్చు. మీరు ఇది తట్టుకోగలిగితే, మీ కర్మ తొలగించబడుతుంది, మీ పిన్ *పింగ్* వృద్ధి చెందుతుంది, మరియు మీ గొంగ్ కూడా పెరుగుతుంది. ఇవన్నీ కలిసి వస్తాయి. గతంలో మనుషులు ఆరంభంలోనే చాలా ఎక్కువ డ మరియు మంచి పిన్ *పింగ్* కలిగి ఉండేవాళ్లు. వాళ్ళు ఎంతో కొంత కష్టాన్ని భరించినంత కాలం, వాళ్ళు వాళ్ళ గొంగ్ ను పెంచుకోగలిగే వాళ్ళు. ఈ రోజుల్లో మనుషులు అలా లేరు. బాధపడిన వెంటనే, వాళ్ళు కృషి సాధన చేయకూడదని అనుకుంటారు. ఇంతేకాకుండా, వాళ్ళ జ్ఞానోదయపు స్థాయి తగ్గిపోయింది, వాళ్ళు కృషి సాధన చేయడాన్ని ఇంకా కష్టతరంగా చేస్తూ.

కృషి సాధనలో, విశేషమైన సంఘర్షణలు లేక ఇతరులు మీ యెడల చెడ్డగా ప్రవర్తించిన విషయాన్ని వ్యవహరించడంలో అక్కడ రెండు రకాల పరిస్థితులు ఉండవచ్చు. ఒకటి ఏమిటంటే

ఈ వ్యక్తితో మీరు మీ పూర్వ జన్మలో చెడ్డగా వ్యవహరించి ఉండవచ్చు. మీ హృదయంలో మీరు అది అన్యాయమని అనుకుంటారు, "ఈ వ్యక్తి నాతో ఇలా ఎలా వ్యవహరించగలడు?" మరి మీరు ఈ వ్యక్తితో పూర్వ జన్మలో ఆ విధంగా ఎందుకు వ్యవహరించారు? మీరు అనవచ్చు మీకు యదార్థంగానే ఆ సమయంలో ఇది తెలీదని, మరియు ఈ జన్మకు ఆ జన్మకు ఎటువంటి సంబంధమూ లేదని. అది పనికి రాదు. ఇక్కడ ఇంకొక విషయం ఉంది. సంఘర్షణల్లో, కర్మను రూపాంతరం చేయడం అనే విషయం కలిసి ఉంది. అందువల్ల, విశేషమైన సంఘర్షణలతో వ్యవహరించడంలో సామాన్య మానవులలాగా ప్రవర్తించకుండా మనం క్షమించగలిగి ఉండాలి. పని స్థలంలో లేక ఇతర పని పర్యావరణాల్లోను ఇది వర్తింపజెయ్యాల్సి ఉంది. స్వయం ఉపాధి కలిగి ఉన్న మనుషుల విషయంలో కూడా ఇదే నిజం, ఎందుకంటే వాళ్ళకి కూడా సాంఘిక పరస్పర కలయికలు ఉంటాయి కాబట్టి. సమాజంతో పరస్పర కలయికలు లేకుండా ఉండడం అనేది అసంభవం, ఎందుకంటే కనీసం ఇంటి పక్క వాళ్లతోనైనా సంపర్కం అనేది ఉంటుంది కాబట్టి.

సాంఘిక పరస్పర కలయికల్లో ఒకరు అన్ని రకాల సంఘర్షణలు ఎదుర్కుంటారు. మామూలు వ్యక్తుల మధ్య ఎవరైతే కృషి సాధన చేస్తారో, మీరు ఎటువంటి వ్యాపారంలో ఉన్నారు అనేది పరిగణలోకి రాదు. మీకు ఎంత ధనం ఉంది అనే దానికి సంబంధం లేకుండా, మీ పదవి ఎంత ఉన్నత శ్రేణిలో ఉందో, లేక మీరు ఎటువంటి వ్యాపార సంస్థ నడుపుతున్నారు అది ఎటువంటి వ్యత్యాసము చేయదు, ఎందుకంటే మీరు న్యాయంగా వ్యాపారం చెయ్యాలి మరియు ఒక ధర్మభద్ధమైన మనసు నిర్వహించుకోవాలి. మానవ సమాజంలోని అన్ని వృత్తులూ ఉండాలి. వాళ్ళ వ్యాపారం కాదు, మానవ హృదయం ఏదైతే ఉందో అదే అక్రమమైనది. పాత రోజుల్లో ఒక సూక్తి ఉండేది: "పది మంది వ్యాపారుల్లో తొమ్మిది మంది మోసగాళ్ళు." ఇది మామూలు మనుషుల చేత తయారు చేయబడిన సూక్తి. ఇది మానవ హృదయానికి సంబంధించిన ఒక విషయమని నేను చెప్పగలను. మీ హృదయం అనేది ధర్మ బద్ధంగా ఉన్నంత కాలం మరియు మీరు న్యాయంగా వ్యాపారం చేసినంత కాలం, మీరు ఎక్కువ కష్టపడితే మీరు ఎక్కువ డబ్బు సంపాదించడానికి అర్హులు. ఇది ఎందుకంటే మామూలు మనుషుల మధ్య మీరు పడిన శ్రమకు ఇది ప్రతిఫలం కాబట్టి. నష్టం లేకుండా, లాభం లేదు. మీరు దానికోసం పని చేసారు. ఎటువంటి సామాజిక స్థాయిలోనైనా, ఒకరు ఇంకా ఒక మంచి మనిషిగానే ఉండవచ్చు. విభిన్నమైన సాంఘిక వర్గాల వాళ్ళకి విభిన్నమైన సంఘర్షణలు ఉంటాయి. ఆ ఉన్నత-వర్గ సమాజానికి ఉన్నత-వర్గం యొక్క సంఘర్షణలు ఉంటాయి, వాటిని అన్నిటినీ సరిగ్గా వ్యవహరించవచ్చు. ఎలాంటి సామాజిక వర్గంలోనైనా, ఒకరు మంచి మనిషిగా

ఉండొచ్చు మరియు విభిన్నమైన కోరికలు లేక బంధాలు గురించి తక్కువగా పట్టించుకోవాలి. విభిన్నమైన అంతస్థుల దగ్గర ఒకరు ఒక మంచి వ్యక్తిగానే ఉండొచ్చు, మరియు ఒకరు కృషి సాధన ఒకరి యొక్క స్వంత సామాజిక స్థాయిలో చేయవచ్చు.

ఈ రోజుల్లో, ఈ దేశంలో ఒక ప్రభుత్వం చేత-నడపబడే సంస్థ కానివ్వండి లేక ఇతర వ్యాపార సంస్థల్లో కానివ్వండి పరస్పర సంఘర్షణలు అనేవి చాలా విలక్షణంగా తయారయ్యాయి. ఇతర దేశాల్లోను మరియు చరిత్ర అంతటా, ఇటువంటి ఉత్పాతం ఎన్నడూ జరగలేదు. పర్యవసానంగా, స్వయం-ప్రయోజనాలకు సంబంధించిన సంఘర్షణలనేవి ప్రత్యేకంగా తీవ్రంగా ఉన్నట్టుగా చూపబడుతున్నాయి. మనుషులు చిన్నపాటి స్వప్రయోజనం కోసం మానసిక చెలగాటాలు ఆడ్తారు మరియు పోటీలు పడతారు: వాళ్ళకి ఉన్న ఆలోచనలు మరియు వాళ్ళు ఉపయోగించే కుయుక్తులు చాలా దుర్మార్గంగా ఉంటాయి. ఒక మంచి మనిషిగా ఉండడం కూడా కష్టమే. ఉదాహరణకి, మీరు మీ పనికి చేరుకుంటారు మరియు అక్కడ వాతావరణం సరిగ్గా లేనట్టు కనుగొంటారు. తరువాత, ఒక వ్యక్తి మీకు చెబుతాడు ఫలానా ఫలానా మిమ్మల్ని గురించి చెడు ప్రచారం చేశాడని మరియు పై అధికారికి మీ మీద చాడీలు చెప్పాడని, మిమ్మల్ని అధ్వాన్నమైన పరిస్థితుల్లో పడేస్తూ. ఇతరులు అందరు మీ వైపు ఒక వింత చూపుతో రెప్పలు ఆర్పకుండా చూస్తారు. ఒక మామూలు వ్యక్తి దాన్ని ఎలా భరించగలడు? ఒకరు అలాంటి దాన్ని ఎలా ఒప్పుకోగలరు? “ఎవరైనా నాకు సమస్యలు సృష్టిస్తే, నేను కూడా అదే చేస్తాను. అతనికి సహాయకులు ఉంటే, నాక్కూడా ఉంటారు. పోరాడుదాము రా.” మీరు ఇది మామూలు మనుషుల మధ్య చేస్తే, మీరు ఒక బలమైన వ్యక్తి అని అంటారు. సాధకుడిగా, ఏమైనా గాని, అది పూర్తిగా అధ్వాన్నం. మీరు ఒక సామాన్య మానవుడిలా పోటీపడి మరియు పోరాడితే, మీరూ ఒక సామాన్య మానవుడే. మీరు అతడిని ఓడిస్తే, మీరు ఆ సామాన్య మానవుడికంటే ఇంకా దారుణం.

ఈ విషయంతో మనం ఎలా వ్యవహరించాలి? ఈ ఘర్షణ ఎదుర్కున్న తరువాత, మనం, అన్నింటికంటే ముందుగా, ఒక చల్లని తల ఉంచుకోవాలి, మరియు మనం ఆ వ్యక్తి ఎలా ప్రవర్తించాడో అలా చేయకూడదు. అవశ్యంగా, మనం ఆ విషయాన్ని దయతో వివరించవచ్చు, మనం విషయాన్ని విశదీకరిస్తే అందులో ఎటువంటి సమస్యా లేదు. కాని మీరు దానికి మరీ బంధాన్ని పెంచుకోకూడదు. మనం ఈ సమస్యలు ఎదుర్కుంటే, మిగతా వాళ్ళ లాగ మీరు పోటీపడి పోరాడకూడదు. మీరు అ వ్యక్తి చేసిందే చేస్తే మీరు ఒక సామాన్య వ్యక్తి కాదా? మీరు అతడి లాగ పోటీపడి పోరాటం చేయకూడదనే కాకుండా,

మిమ్మల్ని ఎవరైతే బాధపెట్టారో ఆ వ్యక్తిని మీ హృదయంలో కూడా కోపగించుకోకూడదు. నిజంగానే, ఆ వ్యక్తిని ద్వేషించకూడదు. మీరు ఆ వ్యక్తిని ద్వేషిస్తే, మీరు కోపగించుకున్నట్లు కాదా? మీరు సహన గుణాన్ని పాటించలేదు. మనం జెన్-షాన్-రెన్ లను సాధన చేస్తాం, మరియు చెప్పుకోవాలంటే మీకు ఇంకా తక్కువ దయా గుణం ఉన్నట్లు. అందుకే మీరు అతడి లాగ ఉండకూడదు లేక అతని మీద నిజంగా కోపం తెచ్చుకోకూడదు, అతడు మీరు తల కూడా ఎత్తుకోలేని ఇంత అధ్వాన్నమైన పరిస్థితిలో మిమ్మల్ని పెట్టినా గాని. అతడి మీద కోపంగా ఉండడానికి బదులుగా, మీ హృదయంలో అతడికి మనస్ఫూర్తిగా కృతజ్ఞత చెప్పుకోవాలి. ఒక మామూలు వ్యక్తి ఇలా అనుకోవచ్చు: "అది ఆహ్ క్యు [1] లా ఉండడం కదు?" నేను మీకు చెబుతున్నాను అది అలా కాదు.

అందరూ, దాని గురించి ఆలోచించండి: మీరు సాధకులు. మీరు ఒక ఉన్నతమైన ప్రమాణాన్ని చేరుకోవాల్సిన అవసరం ఉందా లేదా? మామూలు మనుషుల సూత్రాలు మీకు వర్తించవు, కదు? ఒక సాధకుడిగా మీకు వచ్చేది అంతా ఏదో ఉన్నత స్థాయిలలోది కాదా? అనుగుణంగా, మీరు ఉన్నత స్థాయి సూత్రాలను అనుసరించాల్సిందే. ఆ వ్యక్తి చేసిందే మీరూ చేస్తే, మీరు కూడా అతడితో సమానం కాదా? మరి, మీరు అతనికి కృతజ్ఞత ఎందుకు చెప్పుకోవాలి? మీరే ఆలోచించండి: మీరు ఏం పొందుతారు? ఈ విశ్వంలో, ఒక సూత్రం ఉంది అది ఏమంటుంది అంటే: "నష్టం లేకుండా, లాభం లేదు." పొందాలంటే, ఒకరు తప్పక పోగొట్టుకోవాలి. ఆ వ్యక్తి మామూలు మనుషుల మధ్య మిమ్మల్ని అధ్వాన్నమైన పరిస్థితుల్లో పెట్టాడు, మరియు మీ వ్యయంతో లాభాన్ని పొందిన పక్షం అతడు. అతడు మిమ్మల్ని ఎంత దారుణమైన పరిస్థితులకు గురిచేస్తే మరియు దాని యొక్క ప్రభావం అంత ఎక్కువగా ఉంటుందో, మీరు ఎంత ఎక్కువగా భరిస్తే మరియు అతడు అంత *డ* ను కోల్పోతాడు. అటువంటి *డ* మీకు ఇవ్వబడుతుంది. మీరు దాన్ని అంతటిని భరిస్తుండగా, మీరు దాని గురించి తక్కువగా పట్టించుకోవాలి మరియు దాన్ని మీ మనసులో అంత తీవ్రంగా తీసుకోకూడదు.

ఈ విశ్వంలో, ఇంకొక సూత్రం ఉంది: మీరు చాలా ఎక్కువ బాధపడితే, మీ శరీరంలో ఉన్న కర్మ రూపాంతరం చెందుతుంది. మీరు బాధపడ్డారు కాబట్టి, మీరు భరించినదానికి సమానమైన మొత్తం అంతా *డ* లోకి రూపాంతరం చెందుతుంది. ఒక సాధకుడికి కావలసిఉంది కూడా ఈ డ కదు? మీరు రెండు విధాలుగా లబ్ధి పొందుతారు, ఎందుకంటే మీ కర్మ కూడా నిర్మూలించబడుతుంది కాబట్టి.

[1] ఆహ్ క్యు Ah Q(ah cue) చైనీయ నవలలో ఒక అమాయకపు పాత్ర .

ఆ వ్యక్తి మీ కోసం ఈ పరిస్థితి సృష్టించి ఉండకపోతే, మీరు మీ పిన్ *పింగ్* ఎలా అభివృద్ధి చేసుకోగలరు? మీరూ నేనూ ఇద్దరం ఒకరితో ఒకరు మంచితనంగా ఉండి మరియు సామరస్యంతో కూర్చొని ఉంటే, *గొంగ్* పెంచుకోవడం అనేది సాధ్యం ఎలా అవుతుంది? కచ్చితంగా ఆ వ్యక్తి మీ కోసం ఈ సంఘర్షణను సృష్టించాడు కాబట్టి మీకు మీ పిన్ *పింగ్* వృద్ధి చేసుకునే ఈ అవకాశం కలిగింది, మరియు మీరు దాన్ని ఉపయోగించి మీ స్వంత పిన్ *పింగ్* అభివృద్ధి చేసుకోవచ్చు. మీ పిన్ *పింగ్* ఈ విధంగా పెరగడం జరగలేదా? మీరు మూడు విధాలుగా లాభం పొందారు. మీరు ఒక సాధకుడు. పిన్ *పింగ్* యొక్క అభివృద్ధితో, మీ *గొంగ్* కూడా పెరగదా? ఒక్క దెబ్బతో మీరు నాలుగు విధాలుగా లాభం పొందారు. మీరు ఆ వ్యక్తికి ధన్యవాదాలు ఎందుకు చెప్పకూడదు? మీరు తప్పకుండా మనస్ఫూర్తిగా మీ హృదయపు లోతుల్లో నుండి ధన్యవాదాలు చెప్పాలి – ఇది వాస్తవంగా ఇంతే.

అవశ్యంగా, ఆ వ్యక్తి యొక్క ఆలోచన అనేది మంచిది కాదు, లేకపోతే అతడు మీకు *డ* ఇచ్చి ఉండడు. అతడు నిజంగానే మీ పిన్ *పింగ్* అభివృద్ధి చేసుకోవడానికి అవకాశాన్ని సృష్టించాడు. మరో విధంగా చెప్పాలంటే, మనం పిన్ *పింగ్* ని కృషి చేయడంపై తప్పకుండా ధ్యాస ఉంచాలి. అదే సమయంలో పిన్ *పింగ్* అనేది కృషి చేయబడింది, కర్మ నిర్మూలించబడింది మరియు *డ* గా రూపాంతరం చేయబడింది దాని ద్వారా మీరు ఉన్నత స్థాయిలకి అధిరోహించగలరని; ఇవన్నీ కలిసిమెలిసి ఉంటాయి. ఉన్నత-స్థాయి యొక్క దృక్పథం నుండి, ఈ సిద్ధాంతాలన్నీ మారిపోతాయి. ఒక సామాన్యుడైన వ్యక్తి దీన్ని అర్థం చేసుకోడు. ఈ సూత్రాలను ఉన్నత స్థాయిల నుండి మీరు చూసినప్పుడు, ప్రతిది విభిన్నంగా ఉంటుంది. మామూలు మనుషుల మధ్య మీకు ఈ సూత్రాలు సరైనవే అనిపించవచ్చు, కాని అవి వాస్తవానికి సరైనవి కావు. కేవలం పై స్థాయిల నుండి ఏదైతే చూడబడుతుందో అదే యదార్థంగా సరైనది. ఇది సాధారణంగా ఇలా ఉంటుంది.

నేను క్షుణ్ణంగా అందరికి సూత్రాలను వివరించాను, మరియు భవిష్యత్తు కృషి సాధనలో అందరు తమని తాము కృషి సాధకులుగా చూసుకొని మరియు స్వచ్ఛంగా కృషి సాధన చేస్తారని ఆశిస్తున్నాను, ఎందుకంటే సూత్రాలు అనేవి ఇప్పటికే ఇక్కడ సమర్పించబడ్డాయి కాబట్టి. బహుశ కొంతమంది మనుషులు, వాళ్ళు మామూలు మనుషుల మధ్య జీవిస్తారు కాబట్టి, ఇంకా ఆలోచిస్తారు ఏమిటంటే వాస్తవికమైన భౌతిక ప్రయోజనాల ముందు, మామూలు మనుషులుగా ఉండడమే ఆచరణీయం అని.

మామూలు వ్యక్తుల యొక్క ప్రవాహం మధ్య వాళ్ళు తమని తాము ఇంకా ఉన్నతమైన స్థాయిలతో నడిపించుకోలేరు. నిజానికి, మామూలు మనుషుల మధ్య మంచి మనిషిగా ఉండడానికి అక్కడ కథానాయకులు ఉన్నారు ఎవరైతే ఆదర్శంగా ఉపయోగపడతారో, కాని వాళ్ళు మామూలు మనుషుల మధ్య ఆదర్శాలు. మీరు ఒక సాధకుడు కావాలనుకుంటే, అంతా మీ హృదయాన్ని కృషి చేయడం మీద మరియు, మీ అంతట మీరు జ్ఞానోదయం కావడం మీద ఆధారపడి ఉంది ఎందుకంటే మీకు ఇక్కడ ఆదర్శమూర్తులు అనే వాళ్ళు ఎవ్వరూ లేరు కాబట్టి. అదృష్టం కొలది, ఈ రోజు మేము ఈ దాఫా ప్రజల ముందు ఉంచాము. గతంలో, మీరు కృషి సాధన చెయ్యాలని కోరుకుంటే, మీకు ఎవ్వరూ నేర్పించే వాళ్ళు కాదు. ఈ విధంగా, మీరు *దాఫా* ను అనుసరించవచ్చు మరియు బహుశ మీరు ఇంకా ఉత్తమంగా చేయగలరేమో. మీరు కృషి సాధన చేయగలరా లేక సాధించగలరా మరియు మీరు ఏ స్థాయికి చేరుకోగలరు అన్ని మీ మీద ఆధారపడి ఉంటాయి, మీ మీదే.

ఏమైనా గాని, కర్మ రూపాంతరం చెందే పద్ధతి మొత్తము నేను ఇప్పుడు వర్ణించినట్టే జరగదు; అది ఇతర ప్రదేశాల్లో సాక్షాత్కరించవచ్చు. అది సమాజంలోగాని లేక ఇంటి దగ్గర జరగొచ్చు. వీధిలో నడుస్తుండగా లేక ఇంకొక సామాజిక పర్యావరణంలో, ఒకరు కొన్ని సమస్యలను ఎదుర్కోవచ్చు. మామూలు మనుషుల మధ్య వదులుకోలేని ఆ బంధాలను అన్నిటినీ మీరు వదులుకునేలా చేయబడతారు. అవి అన్ని మీకు ఉన్నంత కాలం, విభిన్నమైన పర్యావరణాల్లో ఆ బంధాలు అన్ని తప్పక తొలగించబడాలి. మీరు జారిపడేలా చేయబడతారు, అందువల్ల మీరు ఆ ధావొ కు జ్ఞానోదయం కాగలరు. ఒకరు కృషి సాధన ద్వారా ఇలాగే వెళతారు.

ప్రత్యేకంగా అక్కడ ఇంకొక పరిస్థితి ఉంది. కృషి సాధన క్రమంలో *ఛిగొంగ్* సాధన చేసేటప్పుడు మీలో చాలామంది కనుగొంటారు ఏమిటంటే, మీ భాగస్వాములు తరచుగా చాలా అసంతృప్తులుగా అవుతారు. మీరు వ్యాయామాలు ప్రారంభించిన వెంటనే, మీ భాగస్వామి మీతో గొడవ పెట్టుకుంటారు. మీరు ఇంకేదైనా చేస్తే, మీ భాగస్వామి పట్టించుకోరు. మీరు *మా జాంగ్* [2] ఆట ఆడి ఎంత సమయం వృధా చేసినా గాని, మీ భాగస్వామికి కొంత కోపం రావచ్చు, కాని మీరు *ఛిగొంగ్* సాధన చేస్తే వచ్చినంత కోపం మాత్రం కాదు. మీ *ఛిగొంగ్* సాధన మీ భాగస్వామితో జోక్యం చేసుకోదు, మరియు అది ఎంత మంచి విషయం ఎందుకంటే మీరు మీ శరీరాన్ని వ్యాయామం చేసి ఆరోగ్యంగా

[2] మా జాంగ్ (Mah Jong)–నలుగురు మనుషులు ఆడే సాంప్రదాయకమైన చైనీయ ఆట.

ఉంటున్నారు, మరియు మీరు మీ భాగస్వామిని కదిలించడం కూడా లేదు. ఐనా గాని మీరు ఒక్కసారి *ఛిగొంగ్* సాధన ప్రారంభిస్తే, మీ భాగస్వామి సామాన్లు అటు ఇటు విసిరేస్తారు మరియు ఒక గొడవ మొదలు పెడతారు. కొంతమంది దంపతులు విడాకులు పుచ్చుకునేవరకు వెళతారు *ఛిగొంగ్* సాధన గురించిన గొడవలు కారణంగా. చాలామంది ఈ పరిస్థితి ఎందుకు ఏర్పడుతుంది అని ఆలోచించలేదు. "నేను *ఛిగొంగ్* సాధన చేస్తే నువ్వు అంత కోపం ఎందుకు తెచ్చుకుంటావు?" మీ భాగస్వామిని తరవాత అడిగితే, అతడు లేక ఆమె దాన్ని వివరించలేరు మరియు నిజమైన కారణాన్ని చెప్పలేక పోతారు. "నిజంగానే, అప్పుడు నాకు అంత కోపము మరియు ఆవేశం ఎందుకు వచ్చింది?" నిజానికి, విషయం ఏమిటి? ఒకరు *ఛిగొంగ్* సాధన చేసినపుడు, ఒకరియొక్క కర్మ రూపాంతరం చేయబడాలి. మీరు నష్టపోకుండా లాభాన్ని పొందలేరు, మరియు మీరు పోగొట్టుకునేవి ఏమిటంటే చెడ్డ విషయాలు. మీరు త్యాగం చెయ్యాల్సిందే.

బహుశ మీరు ఇంట్లోకి అడుగు పెట్టిన వెంటనే, మీ భాగస్వామి సూటిగా మీ మొహం మీదే తిట్ల వర్షం మొదలు పెడతారు. మీరు అది తట్టుకుంటే, ఈ రోజు మీ *ఛిగొంగ్* సాధన యొక్క ప్రయత్నం వ్యర్థం కాదు. కొంత మందికి *ఛిగొంగ్* సాధనలో ఒకరు *డ* కి ప్రాముఖ్యత ఇవ్వాలి అని కూడా తెలుసు. అందువల్ల, ఈ వ్యక్తి తన భాగస్వామితో చాలా బాగా కలిసిమెలిసి ఉంటాడు. అతడు అనుకుంటాడు: "సాధారణంగా నేను ఒక మాటంటే ఇక రెండో మాట ఉండదు, ఇవాళ ఏమిటి నా మాటకి ఎదురు చెబుతోంది?" అతడు కోపాన్ని ఆపుకోలేకపోతాడు మరియు ఒక గొడవ మొదలు పెడతాడు. దీంతో, ఆ రోజు సాధన వ్యర్థం అయిపోతుంది. అక్కడ కర్మ ఉంది కాబట్టి, ఆమె దాన్ని తొలగించడానికి అతనికి సహాయం చేస్తుంది. కాని అతడు దాన్ని స్వీకరించడు మరియు ఆమెతో ఒక గొడవ ఆరంభిస్తాడు. ఆ విధంగా కర్మ అనేది తొలగించబడలేదు. ఇక్కడ ఇటువంటి ఉదంతాలు చాలా ఎక్కువ ఉంటాయి మరియు మన సాధకులు చాలామంది వాటిని అనుభవించారు, కాని వాళ్ళు అవి అలా ఎందుకు జరిగాయి అనే దాని గురించి ఆలోచించలేదు. మీ భాగస్వామి మీరు ఇంకొకటి ఏది చేసినా గాని పట్టించుకోరు. *ఛిగొంగ్* సాధన అనేది నిజానికి ఒక మంచి విషయం అయ్యుండాలి, కాని ఆమె ఎప్పుడూ మీ తప్పు ఎంచుతుంది. నిజానికి, మీ భార్య మీ కర్మను తొలగించడంలో సహాయం చేస్తుంది, అది ఆమెకు కూడా తెలియకపోయినా. ఆమె మీతో ఏదో కేవలం పైపైన గొడవ పెట్టుకోవడం లేదు మరియు ఆమె హృదయంలో మీతో ఇంకా మంచితనంగా లేదు—అది అలా కాదు. అది హృదయపు లోతుల్లో నుండి వచ్చిన నిజమైన కోపం, ఎందుకంటే ఎవరైతే కర్మను పొందుతారో వాళ్ళకి అసౌకర్యంగా అనిపిస్తుంది. ఇది కచ్చితంగా ఇలాగే ఉండక తప్పదు.

షిస్ షింగ్ అభివృద్ధి చేయడం

గతంలో చాలామంది మంచి షిన్ *షింగ్* ను కాపాడుకోక పోవడం వల్ల, చాలా సమస్యలు వచ్చాయి. వారి సాధన ఒక నిర్దిష్ట స్థాయికి చేరుకున్న తరువాత, వాళ్ళు ముందుకు పురోగతి సాధించలేక పోయారు. కొంత మందికి ఆరంభించడానికే ఒక ఉన్నతమైన షిన్ *షింగ్* స్థాయి ఉంటుంది. సాధనతో వాళ్ళ దివ్య నేత్రాలు ఒక్కసారిగా తెరుచుకుంటాయి మరియు ఒక నిర్దిష్టమైన లోకాన్ని చేరుకోగలరు. ఈ వ్యక్తి తులనాత్మకంగా మంచి జన్మసిద్ధ స్వభావం మరియు ఉన్నతమైన షిన్ *షింగ్* స్థాయి కలిగి ఉన్నాడు కాబట్టి, అతని *గొంగ్* వేగంగా పెరుగుతుంది. అతని *గొంగ్* అతని షిన్ *షింగ్* స్థాయికి చేరుకునే సమయానికి, *గొంగ్* కూడా ఆ స్థాయికి పెరిగింది. అతడు *గొంగ్* పెంచుకోవడం కొనసాగించాలనుకుంటే, ఆ సంఘర్షణ కూడా చాలా తీవ్రంగా ఉంటుంది, ఎందుకంటే దానికి అతడు అతడి షిన్ *షింగ్* స్థాయిని అభివృద్ధి చేసుకోవడం కొనసాగించవలసిన ఆవశ్యకత ఉంది కాబట్టి. ఒక మంచి జన్మసిద్ధ స్వభావంగల వాళ్ళ విషయంలో ఇది ప్రత్యేకంగా నిజం. అతను అనుకోవచ్చు తన *గొంగ్* బాగా పెరుగుతుంది మరియు సాధన కూడా చాలా బాగా జరుగుతుందని. అకస్మాత్తుగా అన్నిరకాల సమస్యలు ఎందుకు వస్తాయి? అంతా గందరగోళం అవుతుంది. మనుషులు అతడితో తప్పుగా వ్యవహరిస్తారు, అతని పై అధికారి కూడా అతన్ని అనుగ్రహించడు. ఇంట్లో పరిస్థితులు కూడా చాలా ఆందోళనకరంగా మారిపోతాయి. అకస్మాత్తుగా ఎందుకు ఇన్ని రకాల సమస్యలు? ఈ వ్యక్తికి స్వయంగానే అర్థం కాకపోవచ్చు. అతడియొక్క మంచి జన్మసిద్ధ స్వభావం కారణంగా, అతడు ఒక నిర్దిష్ట స్థాయి ఏదైతే ఈ పరిస్థితిని తీసుకొస్తుందో అక్కడికి చేరుకున్నాడు. అయినా అది ఒక సాధకుడి యొక్క కృషిని పూర్తి చేయడానికి అంతిమ ప్రమాణం ఎలా కాగలదు? సాధన పూర్తి చేయడం నుండి అది ఎంతో దూరంలో ఉంది! మిమ్మల్ని మీరు అభివృద్ధి చేసుకోవడం తప్పక కొనసాగించవలసిందే. ఎందుకంటే ఆ చిన్న మొత్తం జన్మసిద్ధ స్వభావంయొక్క కారణంగా మీరు ఈ స్థితికి చేరుకున్నారు. ఇంకా పైకి ఎదగాలంటే, ఆ ప్రమాణం కూడా పెంచవలసిన అవసరం ఉంది.

ఎవరో ఒకరు అంటారు, "నేను నా కుటుంబాన్ని బాగా బందోబస్తు చేయడానికి ఇంకా కొంత డబ్బు సంపాదిస్తాను అప్పుడు నేను దేని గురించి ఆలోచించవలసిన అవసరం ఉండదు. ఆ తరువాత, నేను కృషి సాధన చేస్తాను." నేను అది మీ ఆశతో కూడిన ఆలోచన అని అంటాను. మీరు ఇతరుల యొక్క జీవితాల్లో జోక్యం చేసుకోలేరు, మరియు మీరు ఇతరుల విధి రాతలను మార్చను

కూడా లేరు, మీ భార్య, కుమారులు, కుమార్తెలు, తల్లి తండ్రులు, అన్నదమ్ములతో కలుపుకొని. మీరు ఆ సంగతులను నిర్ణయించగలరా? ఇంతే కాకుండా, మీకు ఎలాంటి కలతలు లేక సమస్యలు లేకపోతే మీరు కృషి సాధన ఎలా చేయగలరు? మీరు వ్యాయామాలను సుఖంగా మరియు విశ్రాంతి పూర్వకంగా ఎలా చేయగలరు? అటువంటి విషయం ఎలా ఉండగలదు? మామూలు మనుషుల దృక్పథం నుండి, మీరు అదే ఆలోచిస్తారు.

కృషి సాధన అనేది ఇబ్బందుల ద్వారానే జరగాలి ఎందుకంటే అలా మీరు వివిధ రకాల మానవ చిత్తవృత్తులు(sentiments) మరియు కోరికలను వదిలించుకోగలరా లేదా అని పరీక్షించడానికే. మీరు ఈ విషయాలకు బంధాన్ని కలిగి ఉన్నారు అంటే, మీరు కృషి సాధనలో సఫలత సాధించలేరు. ప్రతి దానికీ దాని యొక్క కర్మ సంబంధిత బాంధవ్యం ఉంటుంది. మానవులు మానవులుగా ఎందుకు ఉండగలరు? ఇది ఎందుకంటే మానవులకు చిత్తవృత్తి అనేది ఉంటుంది కాబట్టి. వాళ్ళు కేవలం ఈ చిత్తవృత్తి కోసమే జీవిస్తారు. కుటుంబ సభ్యుల మధ్య వాత్సల్యం, ఒక స్త్రీ ఒక పురుషుడు మధ్య ప్రేమ, తల్లిదండ్రుల యెడల ప్రేమ, మనోభావాలు, స్నేహం, స్నేహం కోసం పనులు చేయడం, మరియు మిగతావి అన్నీ ఈ చిత్తవృత్తికి సంబంధించినవే. ఒక వ్యక్తి ఏదైనా చేయడానికి ఇష్టపడతాడా పడడా, ఆనందంగా ఉన్నాడా లేడా, దేన్నైనా ప్రేమిస్తాడా లేక అసహ్యించుకుంటాడా మరియు యావత్తు మానవ సమాజంలో మిగతా అన్ని విషయాలు ఈ చిత్తవృత్తి నుండే వస్తాయి. ఈ చిత్తవృత్తి అనేది విసర్జించకపోతే, మీరు కృషి సాధన అనేది చేయలేరు. మీరు చిత్తవృత్తి నుండి స్వతంత్రులౌతే, మిమ్మల్ని ఎవ్వరూ ప్రభావితం చేయలేరు. ఒక సామాన్య మానవుడి మనసు మిమ్మల్ని కదిలించలేక పోతుంది. దాని స్థానాన్ని తీసుకునేది ఏమిటంటే ఉదార స్వభావం, ఏదైతే ఇంకా ఎంతో ఉదాత్తమైనదో. సహజంగానే, ఈ చిత్తవృత్తిని ఇప్పటికి ఇప్పుడే విడిచిపెట్టడం అనేది అంత తేలిక కాదు. కృషి సాధన అనేది ఒక దీర్ఘమైన ప్రక్రియ మరియు క్రమంగా ఒకరియొక్క బంధాలను విడిచిపెట్టే ఒక ప్రక్రియ. ఏమైతేనేమి, మీతో మీరు తప్పకుండా కఠినంగా ఉండాల్సిందే.

సాధకులుగా, మీరు అకస్మాత్తుగా సంఘర్షణలను ఎదుర్కుంటారు. మీరు చెయ్యాల్సింది ఏమిటి? మీరు ఎల్లప్పుడూ ఒక జాలి మరియు దయ గల హృదయాన్ని నిర్వహించుకోవాలి. అప్పుడు మీరు ఒక సమస్యను ఎదుర్కున్నప్పుడు, మీరు సవ్యంగా చేయగలుగుతారు ఎందుకంటే

అది సంఘర్షణతో వ్యవహరించడానికి మీకు తావు ఇస్తుంది. మీరు ఎల్లప్పుడూ ఇతరుల యెడల ఉదారత మరియు దయ కలిగి ఉండాలి, ఏది చేసినా గాని ఇతరుల గురించి ముందు ఆలోచించాలి. ఎప్పుడైనా మీరు సమస్యలను ఎదుర్కున్నప్పుడు, మీరు ఇతరులనే ముందు పరిగణలోకి తీసుకోవాలి వాళ్ళు ఈ విషయాన్ని తట్టుకోగలరా లేక అది ఎవరికైనా హాని కలిగిస్తుందా అని. అలా చేయడంతో, అక్కడ ఎటువంటి సమస్యలు ఉండవు. అందువలన, కృషి సాధనలో మీ కోసం మీరు ఇంకా ఇంకా ఉన్నతమైన ప్రామాణికాన్ని అలవరచుకోవాలి.

కొంతమంది తరచుగా ఈ విషయాలను అర్థంచేసుకోరు. ఒక వ్యక్తియొక్క దివ్య నేత్రం తెరుచుకొని ఉండి ఒక బుద్ధుడిని చూస్తే, అతడు ఇంటికి వెళ్తాడు మరియు బుద్ధుడికి పూజలు చేస్తాడు, మనసులో వేడుకుంటూ, "నాకు సహాయం చేయవచ్చు కద? దయచేసి నా కోసం ఈ సమస్య పరిష్కారం చెయ్యి." ఆ బుద్ధుడు, సహజంగానే, ఈ వ్యక్తి కోసం ఏమీ చేయడు ఎందుకంటే ఆ సమస్య ఆ బుద్ధుడి చేతనే ఏర్పాటు చేయబడింది, అతని *షిన్ షింగ్* మెరుగుపర్చి మరియు అతన్ని దుఃఖ మార్గం ద్వారా అభివృద్ధి చెయ్యాలనే ఉద్దేశ్యంతో. బుద్ధుడు ఆ సమస్యను మీ కోసం ఎందుకు తీరుస్తాడు? మీ కోసం ఆ సమస్య ససేమిరా తీర్చడు. ఆయన మీ సమస్యను తీర్చేస్తే మీ *గొంగ్* మీరు ఎలా పెంచుకోగలరు మరియు మీ *షిన్ షింగ్* మరియు స్థాయి ఎలా అభివృద్ధి చేసుకోగలరు? మీ *గొంగ్* పెంచుకోవడం అనేదే కీలకం. గొప్ప జ్ఞానోదయం పొందిన మనుషులకి, మానవుడిగా జీవించడం అనేది లక్ష్యం కాదు, మరియు ఒకరి జీవితం ఒక మానవుడిగా ఉండటానికి కాదు–ఇది మీ మూల స్థానానికి చేరుకోవడానికే ఇవ్వబడింది. మానవులు చాలా కష్టాలు పడతారు. ఆ జ్ఞానోదయం పొందిన మనుషులు ఎలా ఆలోచిస్తారంటే ఎంత ఎక్కువగా కష్టాలు పడితే, అంత మంచిదని, ఎందుకంటే ఒకరు ఋణాలు తీర్చడం అనే ప్రక్రియను వేగవంతం చెయ్యాలి కాబట్టి. వాళ్ళు ఆలోచించేది ఇదే. కొంతమంది దీన్ని అర్థం చేసుకోరు మరియు వాళ్ళ పూజలు పనిచేయక పోయే సరికి బుద్ధుడికి ఫిర్యాదులు చేయడం ఆరంభిస్తారు, "నాకు నువ్వు ఎందుకు సహాయం చేయవు? నేను నీకు రోజు అగరువత్తులు వెలిగించి సాష్టాంగ నమస్కారాలు చేస్తాను." దీని కారణంగా, ఒకరు బుద్ధుడి విగ్రహాన్ని నేలకేసి కొట్టొచ్చు మరియు ఆ తరువాత నుండి బుద్ధుడిని నిందించడం మొదలు పెడతారు. ఈ నిందించడం యొక్క ఫలితంగా, ఒకరి *షిన్ షింగ్* దిగజారిపోతుంది, మరియు ఒకరి *గొంగ్* అదృశ్యం అయిపోతుంది. ఆ వ్యక్తి అంతా పోయిందని తెలుసుకుంటాడు, అతడు బుద్ధుడిని ఇంకా ఎక్కువ కోపగించుకుంటాడు, బుద్ధుడు తనను నాశనం చేస్తున్నాడని నమ్ముతాడు. ఆ వ్యక్తి బుద్ధుడి *షిన్ షింగ్* ఒక సామాన్య మానవుడి ప్రామాణికాలతో కొలుస్తాడు. అలా పోల్చడం ఎలా కుదురుతుంది?

ఒక వ్యక్తి ఉన్నత-స్థాయి విషయాలను మామూలు మనుషుల ప్రమాణాలతో చూస్తే అది ఎలా కుదురుతుంది? అందువలన, మనుషులు తమ జీవితంలో వాళ్ళ కష్టాలనేవి అన్యాయం అన్నట్టుగా పరిగణించినప్పుడు చాలా మట్టుకు ఇటువంటి పరిస్థితులు జరుగుతాయి. చాలామంది మనుషులు ఈ విధంగా కిందికి దిగజారిపోతారు.

గత కొన్ని సంవత్సరాల్లో, ఎంతోమంది ఘనమైన *ఛిగొంగ్* గురువులు, బాగా పేరుగాంచిన వాళ్లని కలుపుకొని, నామరూపాలు లేకుండా పోయి పడిపోయారు. అయితే, ఆ స్వచ్ఛమైన *ఛిగొంగ్* గురువులు మాత్రం చరిత్రలో తమ లక్ష్యాలను సాధించిన పిమ్మట ఇప్పటికే వెళ్లిపోయారు. కేవలం కొంతమంది మాత్రమే వెనుకబడిపోయారు మరియు మామూలు మనుషుల మధ్య తప్పిపోయారు, ఇంకా చురుగ్గానే ఉన్నా గాని తగ్గిన *షిన్ పింగ్* స్థాయితో ఉన్నారు. ఈ మనుషులు ఎప్పుడో తమ *గొంగ్* ను పోగొట్టుకున్నారు. కొంతమంది *ఛిగొంగ్* గురువులు ఎవరైతే గతంలో పేరు-గాంచి ఉన్నారో వాళ్ళు ఇంకా సమాజంలో చురుకుగానే ఉన్నారు. వాళ్ళ గురువులు వాళ్ళు మామూలు మనుషుల మధ్య తప్పిపోయి ఉన్నారని మరియు తమని తాము పేరు ప్రతిష్ట మరియు స్వప్రయోజనాల మీద వ్యామోహం నుండి విడుదల చేసుకోలేక పోతున్నారని చూసినప్పుడు, వాళ్ళు ఎందుకు పనికి రాకుండా పోయిన తరువాత, వాళ్ళ గురువులు వాళ్ళ యొక్క సహాయక ఆత్మలను తీసుకుని వెళ్లిపోయారు. *గొంగ్* మొత్తం సహాయక ఆత్మయొక్క శరీరంలోనే అభివృద్ధి చేయబడింది. ఇటువంటి విలక్షణమైన ఉదాహరణలు చాలా ఎక్కువ ఉన్నాయి.

మన సాధనయొక్క పాఠశాలలో, ఇటువంటి సందర్భాలు చాలా తక్కువ. ఏమైనా కొన్ని ఉన్నా గాని, అవి అంత చెప్పుకోదగినవి కావు. *షిన్ పింగ్* మెరుగుపరచడం విషయానికి వస్తే మాత్రం ఇక్కడ అనేకమైన చెప్పుకోదగ్గ ఉదాహరణలు ఉన్నాయి. ఒక సాధకుడు *షన్ డోంగ్* ప్రదేశంలో ఒక నగరంలో ఉన్న బట్టల మిల్లులో పనిచేస్తాడు. *ఫాలున్ దాఫా* అధ్యయనం చేసిన తరువాత, ఇతర తోటి కార్మికులకు సాధన చేయడం నేర్పాడు. దాని ఫలితంగా, ఆ మిల్లు మొత్తం ఒక కొత్త రూపాన్ని సంతరించుకుంది. అతడు బట్టల మిల్లునుండి తువ్వాలు ముక్కలను ఇంటికి తీసుకుని వెళ్తుండే వాడు, మరియు అలాగే ఇతర కార్మికులు కూడా చేసే వాళ్ళు. *ఫాలున్ దాఫా* సాధన చేసిన తరవాత, సామాన్లు ఇంటికి తీసుకుని వెళ్లడానికి బదులుగా అతడు ఇంతకుముందు ఇంటికి తీసుకుని వెళ్లినవి మిల్లుకు తిరిగి తీసుకుని వచ్చాడు. మిగతా వాళ్ళు అతడు చేసిన పనులు చూసిన తరువాత, ఎవ్వరూ ఇకపై వస్తువులను ఇంటికి తీసుకుని వెళ్లేవారు కాదు. కొంతమంది ఉద్యోగులు వాళ్ళు కూడా ఇంతకు ముందు ఇంటికి తీసుకుని వెళ్లిన వాటిని వాపసు చేసారు. పూర్తి మిల్లు అంతటా ఈ పరిస్థితి ఏర్పడింది.

ఒక నగరంయొక్క *ఫా* శిక్షణ కేంద్రంలో ఒక స్వచ్ఛంద దర్శకుడు ఒక మిల్లుకు ఫాలున్ దాఫా సాధకులు తమ సాధన ఎలా చేస్తున్నారో అని చూడడానికి వెళ్లాడు. ఆ ఫ్యాక్టరీ మేనేజర్ అతన్ని కలవడానికి స్వయంగా బయటకు వచ్చాడు: "ఫాలున్ దాఫా అధ్యయనం చేసినప్పటి నుండి, ఈ కార్మికులు పనికి త్వరగా వచ్చి ఆలస్యంగా ఇంటికి వెళ్తున్నారు. వాళ్ళు చాలా శ్రద్ధగా పని చేస్తారు మరియు పై అధికారి ఏ పని చెప్పినాగాని చేస్తున్నారు. వాళ్ళు వ్యక్తిగత ప్రయోజనాల కోసం ఇకపై పోటీ కూడా పడడం లేదు. అలా చేయడం వల్ల, మొత్తం మిల్లు ఒక కొత్త రకంగా కనబడేలా చేసారు, మరియు ఫ్యాక్టరీ యొక్క ఆర్థిక రాబడులు కూడా మెరుగుపడ్డాయి. మీ సాధన ఎంతో శక్తివంతమైనది. మీ గురువుగారు ఎప్పుడు వస్తున్నారు? నేను కూడా ఆయన ప్రసంగాలకు హాజరు కావాలనుకుంటున్నాను." ఫాలున్ దాఫా కృషి చేయడానికి ప్రధానమైన ఉద్దేశ్యం మనుషులను ఉన్నతమైన స్థాయిలకి తీసుకురావడం. అది అలాంటి ఒక సంగతి చెయ్యాలనే ఉద్దేశ్యంతో లేకపోయినా, అయినప్పటికీ అది, సమాజంలో ఆధ్యాత్మిక నాగరికతను ప్రోత్సహించడం ద్వారా ఒక గొప్ప నిర్మాణాత్మకమైన పాత్రను పోషించగలదు. అందరూ అంతరంగికంగా శోధన చేసుకుంటే మరియు తనంతట అతడు లేక ఆమె అంతట ఆమె సవ్యంగా ఎలా నడుచుకోవాలో పరిగణ చేసుకుంటే, సమాజం నిలదొక్కుకుంటుంది మరియు మానవ నైతిక ప్రమాణం తిరిగి మెరుగుపడుతుంది అని నేను చెప్పగలను.

నేను *టాయ్ యుయన్* [3] లో ఫా మరియు సాధనను బోధిస్తున్నప్పుడు, ఏభై ఏళ్లకు పైన వయస్సు ఉన్న ఒక సాధకురాలు ఉంది. ఆమె మరియు ఆమె భాగస్వామి నా ప్రసంగాలకు హాజరు కావాలని వచ్చారు. వాళ్ళు రోడ్డు మధ్యకు నడిచి వచ్చేసరికి, ఒక కారు చాలా వేగంగా ప్రయాణిస్తూ వాళ్ళ ప్రక్కనుండి వెళ్లింది, మరియు దాని రేర్ వ్యూ మిర్రర్ (వాహనంలో వెనుక విషయాలను చూపించే అద్దం) ఆ వయస్సు మళ్లిన స్త్రీ యొక్క దుస్తులకు తగులుకుంది. ఆమె దుస్తులు కారుకి తగులుకుని ఉండగా, ఆమె పది మీటర్లకీ పైగా దూరం ఈడ్చుకుని వెళ్ళబడింది మరియు అక్కడ నేలమీద విసరబడింది. ఆ కారు ఇంకా ఇరవై మీటర్లు దూరం దాటి ప్రయాణం చేసి ఆగింది. డ్రైవర్ కార్లో నుండి బయటకు దిగాక చాలా కోపంతో ఉన్నాడు: "ఏయ్, నువ్వు ఎక్కడ నడుస్తున్నావో చూసుకోలేవా." ఈ రోజుల్లో, మనుషులు ఈ విధంగానే ప్రవర్తిస్తారు మరియు ఒక సమస్య ఎదుర్కున్నప్పుడు అన్నింటికంటే ముందు బాధ్యత నుండి తప్పించుకుంటారు, తప్పు ఎవరిదీ అనే దానికి

[3] టాయ్ యుయన్ Taiyuan (tie-yu-en)—శాంక్షీ ప్రాంతంయొక్క రాజధాని నగరం.

సంబంధం లేకుండా. కార్లో ఉన్న ప్రయాణికుడు అన్నాడు: "ఆమెకు బాగా దెబ్బ తగిలిందేమో కనుక్కో. ఆమెను ఆసుపత్రికి తీసుకుని వెళ్దాం". అప్పుడు డ్రైవరు తన స్పృహలోకి వచ్చి పరుగున వెళ్లి అడిగాడు: "అంతా ఎలా ఉంది మేడం? మీకేమన్నా దెబ్బ తగిలిందా? ఆసుపత్రికి వెళ్లి చూపిద్దాం రండి." సాధకురాలు మెల్లగా నేలమీద నుండి లేచి అంది: "నాకేం కాలేదు. మీరు వెళ్లవచ్చు." ఆమె తన బట్టల మీద దుమ్ము దులుపుకొని తన భర్తతో వెళ్లిపోయింది.

ఆమె తరగతికి వచ్చి నాకు ఈ కథ చెప్పింది, మరియు నేను చాలా సంతోషించాను. మన సాధకుల షిన్ షింగ్ నిజంగానే వృద్ధి చెందింది. ఆమె నాతో అంది: "టీచర్, నేను ఈ రోజు ఫాలున్ దాఫా అధ్యయనం చేసాను. నేను ఫాలున్ దాఫా అధ్యయనం చేయకుండా ఉండి ఉంటే, నేను ఈ రోజు ఈ ప్రమాదాన్ని ఈ విధంగా చూసే దాన్ని కాదు." దాని గురించి, అందరూ ఒక్కసారి ఆలోచించండి: ఒక ఉద్యోగ విరమణ చేసిన మనిషికి, ఈ రోజుల్లో వస్తువుల ధరలు ఎంతో ఎక్కువ, మరియు ప్రభుత్వ సంక్షేమ ప్రయోజనాలు కూడా లేవు. ఒక ఏభై ఏళ్ళ మనిషి అంత దూరం ఈడ్చబడి నేలమీద విసిరివేయబడింది. ఆమె శరీరానికి దెబ్బ ఎక్కడ తగిలి ఉండి ఉంటుంది? అన్ని చోట్లా. పైకి లేయవలసిన అవసరం లేకుండా ఆమె నేల మీదే పడి ఉండి ఉండొచ్చు. ఆసుపత్రికి వెళ్దామా? తప్పకుండా. ఆమె ఆసుపత్రిలోనే నివాసం ఉండి బయటకు కదలకుండా ఉండి ఉండవచ్చు. ఒక మామూలు మనిషి అయితే అలాగే ఉంటాడేమో, కాని ఆమె ఒక సాధకురాలు మరియు అది చేయలేదు. మేము చెప్పాము ఏమిటంటే మంచి లేక చెడు అనేది ఒక మనిషియొక్క ఆకస్మికమైన ఆలోచన నుండి వస్తుందని, ఆ క్షణంలో వచ్చిన ఆలోచన అనేది విభిన్నమైన పర్యవసానాలను తీసుకొస్తుంది. ఆమె యొక్క ముసలి వయస్సుతో, ఆమె ఒక మామూలు మనిషి అయ్యుండి ఉంటే, ఆమె గాయపడకుండా ఎందుకు ఉంటుంది? అయినప్పటికి ఆమె వంటి మీద గీత కూడా పడలేదు. మంచి కాని చెడు కాని ఆ తక్షణమైన ఆలోచన నుండే వస్తుంది. ఆమె అక్కడ క్రింద పడిపోయి ఉండి, ఇలా అనుకొని ఉంటే "ఓహ్ నాకు ఘోరంగా అనిపిస్తుంది. ఇక్కడ అక్కడ ఏదో తేడాగా ఉంది." అప్పుడు ఆమె యొక్క ఎముకలు నిజంగానే విరిగి ఉండేవి మరియు ఆమె నిస్త్రాణంగా అయిపోయి ఉండేది. ఆవిడికి ఎంత మొత్తం డబ్బు చెల్లించినా గాని, ఆమె తన మిగిలిన జీవితం ఆసుపత్రిలోనే గడుపుతూ సుఖంగా ఎలా ఉండగలదు? ఆ చుట్టుపక్కల నిలబడి ఉన్న వాళ్ళు ఆ ముసలావిడ ఆ పరిస్థితిని తన ప్రయోజనానికి ఎందుకు ఉపయోగించుకోలేదని ఆశ్చర్యపోయారు కూడా. ఈ రోజుల్లో, మానవ నైతిక విలువలు అనేవి వక్రమార్గం పట్టాయి. ఆ డ్రైవర్ నిజంగానే కారు మరీ వేగంగా నడిపాడు, కాని అతడు ఎవర్ని అయినా కావాలని ఎందుకు గుద్దుతాడు?

అతడు దాన్ని అనుకోకుండా చెయ్యలేదా? కాని మనుషులు ఈ రోజుల్లో ఇలాగే ఉన్నారు. అతడిని ఉపయోగించుకోకపోతే చుట్టుపక్కల ఉన్న వాళ్ళు కూడా అది అన్యాయమని అనుకుంటారు. మనుషులు ఇప్పుడు మంచికి చెడుకి మధ్య వ్యత్యాసాన్ని కనుక్కోలేక పోతున్నారని నేను చెప్పాను. అయితే ఒకరు ఇంకొక వ్యక్తికి నువ్వు ఏదో ఒక తప్పు చేస్తున్నావు అని చెప్తే, అతడు దాన్ని నమ్మడు. ఎందుకంటే మానవ నైతిక విలువలు మారిపోయాయి కాబట్టి మనుషులు స్వయం-ప్రయోజనం తప్ప దేన్ని కావాలనుకోరు మరియు డబ్బు గురించి ఏదైనా చేస్తారు. "ఒక వ్యక్తి స్వయం-ప్రయోజనం వెనుక పడకపోతే, భూమి మరియు ఆకాశం అతన్ని చంపేస్తాయి"—ఇది ఇప్పటికే ఒక మంత్రంలా అయిపోయింది!

బీజింగ్ లో ఒక సాధకుడు భోజనం తరువాత నడిచి వద్దామని అతడి పిల్లాడిని చ్యేన్ మెన్[4] కి తీసుకువెళ్లాడు మరియు ఒక లాటరి గురించి ప్రచారం చేస్తున్న ఒక వాహనాన్ని చూసాడు. పిల్లాడు దాని వైపు ఆకర్షితుడై తను లాటరి ఆడతాను అని అడిగాడు. అతడు ఆ పిల్లాడికి ఆడడానికి ఒక యుయన్ ఇచ్చాడు, మరియు ఆ పిల్లాడు రెండవ బహుమతిని గెలుచుకోవడం చేశాడు, అది ఒక ఖరీదైన చిన్నపిల్లల సైకిలు. ఆ పిల్లవాడు చాలా సంతోష పడిపోయాడు. అతడి తండ్రి మనసులో ఒక్కసారి ఒక ఆలోచన తళుక్కుమంది: "నేనొక సాధకుడిని. దీన్ని నేనెలా తీసుకోగలను? డబ్బిచ్చి కొనుక్కోనిది నేను తీసుకుంటే ఎంత *డ* ఇచ్చుకోవాల్సి వస్తుందో?" అతడు పిల్లాడితో అన్నాడు: "మనం దాన్ని తీసుకోవద్దు. నీకు కావాలంటే మనమే ఒక దాన్ని కొనుక్కోవచ్చు." ఆ పిల్లాడికి చాలా కోపం వచ్చింది: "ఒకటి కొనిపెట్టమని నేను నిన్ను బతిమిలాడాను, నువ్వు అది చెయ్యలేదు. ఇప్పుడేమో, నేనే స్వయంగా ఒకటి తెచ్చుకుంటే దాన్ని ఉంచుకోనివ్వవు." ఆ పిల్లాడు ఘోరంగా ఏడ్చి మొత్తుకున్నాడు. ఈ వ్యక్తి సైకిల్ ని ఇంటికి తీసుకుని వెళ్లడం తప్ప దాని గురించి ఏమీ చేయలేకపోయాడు. ఇంట్లో, దాని గురించి ఆలోచించే కొలది, అతడికి ఇంకా అంత అసహనంగా అనిపించింది. వాళ్ళకు తిరిగి డబ్బులు పంపించాలని ఆలోచించాడు. కాని అతను అనుకున్నాడు: "లాటరి టిక్కెట్లు అయిపోయాయి, మరియు ఆ డబ్బుల్ని వాళ్ళకి పంపిస్తే వాళ్లలో వాళ్ళు పంచుకుంటారు కదు? నేను డబ్బు నా పని స్థలానికి విరాళంగా ఇస్తాను."

అదృష్టం కొలది, అతని పని స్థలంలో చాలామంది ఫాలున్ దాఫా సాధకులు ఉన్నారు, మరియు అతని పై అధికారి అతన్ని అర్థం చేసుకున్నాడు. ఇది ఒక విలక్షణమైన పర్యావరణంలోనైనా లేక ఒక మామూలు పని స్థలంలో జరిగి ఉంటే, ఎక్కడైతే మీరు ఒక సాధకుడిని అని చెప్పి ఒక

[4] చ్యేన్ మెన్ Qianmen(chyen-mun)–బీజింగ్ లో ఒకానొక ప్రధానమైన వర్తక ప్రదేశం.

బహుమానంగా వచ్చిన సైకిలు వద్దని మరియు పని స్థలానికి డబ్బుల్ని విరాళంగా ఇస్తాను అంటారో, ఆ పై అధికారి కూడా మీకు మానసిక సమస్యలు ఉన్నాయని అనుకుంటాడు. ఇతరులు కూడా కొన్ని వ్యాఖ్యానాలు చేయవచ్చు: "ఈ మనిషి ఛిగొంగ్ సాధనలో దేవ తప్పాడా ఏమిటి లేక కృషి ఉన్మాదాన్ని అభివృద్ధి చేసుకున్నాడా?" నేను చెప్పాను నైతిక విలువలు అనేవి వక్రమార్గం పట్టాయని. 1950ల్లో మరియు 1960ల్లో అయితే ఇది అంత పెద్ద విషయం ఏమీ కాదు మరియు చాలా సామాన్యమైన విషయం—ఎవ్వరూ దీన్ని వింత గాను లేక విచిత్రం గాను అనుకోరు.

మేము చెప్పాము మానవ నైతిక విలువలు ఎంత ఎక్కువగా మారిపోయినా గాని, విశ్వంయొక్క ఈ లక్షణం, జెన్-షాన్-రెన్, అనేది ఎప్పటికీ మార్పు లేకుండా ఉండిపోతుందని. ఎవరైనా మీరు మంచివాళ్లని అంటే, మీరు నిజంగా మంచివాళ్లు కాకపోవచ్చు. ఎవరైనా మీరు చెడ్డ వాళ్ళు అని అంటే, మీరు నిజంగా చెడ్డ వాళ్ళు కాకపోవచ్చు. ఇది ఎందుకంటే మంచిని చెడును అంచనా వేసే ప్రామాణికాలు వక్రీకరించబడ్డాయి కాబట్టి. కేవలం ఒకరు ఎవరైతే విశ్వంయొక్క ఈ లక్షణంతో అంగీకరిస్తారో అతడే ఒక మంచి మనిషి. మరియు ఇది ఒకే ఒక ప్రామాణికం ఏదైతే ఒక మంచి లేక చెడు అనేదాన్ని నిర్ధారిస్తుందో, మరియు ఇది విశ్వంచేత గుర్తించబడింది. మానవ సమాజంలో గొప్ప మార్పులు జరిగిపోయినా గాని, మానవ నైతిక విలువలు అనేవి దారుణంగా దిగజారిపోయాయి. మానవ నైతికత అనేది రోజు రోజుకి దిగజారిపోతుంది, మరియు లాభాలు అనేవి ఒకే ఒక ప్రేరణగా అయిపోయాయి. అయినా విశ్వంలోని మార్పులు మానవాళిలో మార్పులకు అనుగుణంగా జరగవు. ఒక సాధకుడిగా, ఒకరు తమని తాము మామూలు మనుషుల ప్రమాణం ఆధారం చేసుకొని నడిపించుకోకూడదు. కేవలం మామూలు మనుషులు కొన్ని విషయాలను సరైనవి అనుకుంటున్నారు కాబట్టి మీరు వాటిని చేయడానికి అనుమతించబడదు. మామూలు మనుషులు అది మంచిదని చెప్పినప్పుడు, అది మంచిది కాకపోవచ్చు. మామూలు మనుషులు అది చెడ్డది అని చెప్పినప్పుడు, అది చెడ్డది కాకపోవచ్చు, కూడాను. ఈ కాలంలో ఎప్పుడైతే నైతిక విలువలు వక్రీకరించబడి ఉన్నాయో, మీరు ఎవరికైనా నువ్వు చెడు పని చేస్తున్నావు అని చెబితే, అతడు దాన్ని నమ్మడు! ఒక సాధకుడిగా, ఒకరు తప్పకుండా సంగతులను ఈ విశ్వంయొక్క లక్షణాలతోనే అంచనా వేసుకోవాలి. కేవలం అప్పుడే ఒకరు నిజంగా ఏది మంచిదో మరియు నిజంగా ఏది చెడ్డదో గుర్తించగలరు.

గ్వాన్డింగ్

సాధకుల సమాజంలో, *గ్వాన్డింగ్* అని పిలవబడే ఒక పరిస్థితి కూడా ఉంది. గ్వాన్డింగ్ అనేది బుద్ధ పాఠశాలలో తాంత్రిజం యొక్క కృషి మార్గంలో గల ఒక మత సంబంధమైన ఆచార కాండ. దాని యొక్క ఉద్దేశం ఏమిటంటే, *గ్వాన్డింగ్* యొక్క ప్రక్రియ ద్వారా, ఒక వ్యక్తి ఇకపై ఇతర పాఠశాలల కృషిని అనుసరించడు మరియు ఈ ప్రత్యేకమైన పాఠశాలలో ఒక నిజమైన శిష్యుడిగా అంగీకరించబడతాడు. ఇప్పుడు, దీంట్లో అంత వింత ఏముంది? ఈ మత సంబంధమైన ఆచారం *ఛిగొంగ్* సాధనల్లో కూడా ఉపయోగించబడుతుంది. ఇది కేవలం తాంత్రిజంలోనే సాధన చేయబడటం లేదు, ధావొ పాఠశాలలో కూడా ఉంది. తాంత్రిజం అనే పతాకం క్రింద సమాజంలో తాంత్రిజం యొక్క సాధన బోధించే వారందరినీ నేను మోసగాళ్లని అంటాను. ఇది ఇలా ఎందుకు చెప్పబడింది? ఇది ఎందుకంటే టాంగ్ తాంత్రిజం అనేది మన దేశంనుండి అదృశ్యం అయ్యి వెయ్యి సంవత్సరాల పైనే అయిపోయింది, మరియు ఇది ఇకపై ఉండదు. భాషా భేదం కారణంగా, హాన్[5] ప్రాంతాలకు, టిబెటియ తాంత్రిజాన్ని ఎన్నడు పూర్తిగా పరిచయం చేయలేక పోయారు. ప్రత్యేకంగా, ఎందుకంటే ఇది ఒక గోప్యమైన మతం కావడం వల్ల, ఇది మఠాల్లోనే రహస్యంగా సాధన చేయవలసి ఉంది. ఇది గురువు చేత కూడా రహస్యంగానే బోధించబడవలసి ఉంది, మరియు ఆ గురువు ఈ వ్యక్తిని రహస్యంగా సాధన చేయడానికి తీసుకుని వెళ్లాలి. ఇది చేయలేకపోతే, దీనిని ఎట్టి పరిస్థితుల్లోను బోధించడం అనేది కుదరదు.

చాలామంది *ఛిగొంగ్* అధ్యయనం చేయడానికి టిబెట్ దేశానికి ఈ కార్యక్రమాల పట్టికతో వెళతారు: వాళ్ళు భవిష్యత్తులో *ఛిగొంగ్* గురువులుగా అయ్యి ధనవంతులు గాను మరియు పేరుగాంచిన వాళ్ళుగా మారేందుకు టిబెట్ తాంత్రిజాన్ని నేర్చుకోడానికి ఒక గురువును వెతికి పట్టుకోవాలనుకుంటారు. దాని గురించి ఆలోచించండి, అందరూ: ఒక నిజమైన, సజీవంగా ఉన్న బౌద్ధమత లామా[6] ఎవరయితే స్వచ్ఛమైన బోధనలు అందుకున్నాడో శక్తివంతమైన అతీంద్రియమైన సామర్థ్యాలను కలిగి ఉంటాడు మరియు అటువంటి వ్యక్తియొక్క మనసు గ్రహించగలడు. ఆ వ్యక్తి ఇక్కడికి ఎందుకు వస్తాడు? ఆయనకి ఆ వ్యక్తి మనస్సు గ్రహించడం ద్వారా అప్పటికప్పుడే

[5] హాన్ Han (Hahn)–చైనీయ ప్రజలయొక్క అధిక సంఖ్యాక స్వజాతీయత.

[6] లామా Lama–టిబెట్ బౌద్ధమత సంప్రదాయంలో గురువు అలా పిలవబడతాడు.

తెలిసిపోతుంది: "నువ్వు ఇక్కడికి, సాధన అధ్యయనం చేసి డబ్బు మరియు ఖ్యాతిని గురించి *ఛిగొంగ్* గురువుగా మారాలని ఈ బుద్ధ పాఠశాల యొక్క కృషిని నాశనం చేయడానికి వచ్చావు." బుద్ధత్వం యొక్క కృషికి సంబంధించిన అంత గంభీరమైన సాధనకు, డబ్బు మరియు ఖ్యాతి సంపాదించాలనే నీ యొక్క యత్నంద్వారా అదేలా అంత తేలిగ్గా నాశనం చేయబడగలదు? నీ యొక్క ప్రేరణ ఏమిటి? అందువలన, ఆయన ఇతగాడికి ఏమీ బోధించడు, లేక ఆ వ్యక్తి ఎటువంటి నిజమైన బోధనలు అందుకోలేడు. అవశ్యంగా, చుట్టు ప్రక్కల అన్ని మఠాలు ఉండగా, ఒకరు కొన్ని అల్పమైన విషయాలను నేర్చుకోవచ్చు. ఒకరి యొక్క మనసు సరైనది కాకపోతే, *ఛిగొంగ్* గురువులుగా మారేందుకు చేసే ప్రయత్నంలో మరియు తప్పుడు పనులు చేయడం ద్వారా వాళ్ళు ఆత్మ లేక జంతు ఆవాహనలకు గురౌతారు. ఆవహించే జంతువులకు కూడా శక్తి ఉంటుంది, కాని అది టిబెట్ తాంత్రిజం నుండి మాత్రం కాదు. ఎవరైతే టిబెట్ కు ధర్మాన్ని వెతుక్కుంటూ సద్భావంతో వెళ్తారో ఒక్కసారి అక్కడికి చేరుకున్న తరువాత అక్కడే స్థిరపడిపోవచ్చు—వాళ్ళే నిజమైన సాధకులు.

ఎంతో విచిత్రంగా ఇప్పుడు చాలా ధావో సాధనలు కూడా *గ్వాన్డింగ్* ను ఆచరిస్తున్నాయి. ధావో పాఠశాల శక్తి వాహకాలను ఉపయోగిస్తుంది. అలా-పిలవబడే *గ్వాన్డింగ్* ను అది ఎందుకు సాధన చెయ్యాలి? నేను ఉపన్యాసాలు ఇవ్వటానికి దక్షిణ భాగానికి వెళ్లాను. నాకు తెలిసిన దాని బట్టి, అక్కడ ఒక పదికి పైగా *గ్వాన్డింగ్* చేసేటువంటి మత విరుద్ధ సాధనలు ఉన్నాయి, ముఖ్యంగా *గ్వాంగ్ డోంగ్*(Guangdong) ప్రదేశంలో. వాళ్ళు ఏం చేయడానికి ప్రయత్నిస్తున్నారు? ఒక గురువు మీకు *గ్వాన్డింగ్* చేస్తే, మీరు అతనికి శిష్యులు అవుతారు మరియు మీరు ఏ ఇతర సాధన నేర్చుకోలేరు. మీరు అలా చేస్తే, అతడు మిమ్మల్ని శిక్షిస్తాడు, అతడు చేసే పని అదే కాబట్టి. అది ఒక దుష్ట సాధన చేసినట్టు కాదా? అతడు బోధించేది ఏమిటంటే ఏదో ఒకటి చికిత్సలు మరియు శరీర దృఢత్వం కోసమే. జనం దీన్ని కేవలం వాళ్ళకు ఆరోగ్యకరమైన శరీరాలు కావాలి కాబట్టి నేర్చుకుంటున్నారు. అతను ఇలాంటి పనులు ఎందుకు చెయ్యాలి? ఎవరో ఒకరు అంటారు ఏమిటంటే జనం ఇతడి *ఛిగొంగ్* సాధన చేస్తే, వాళ్ళు ఏ ఇతర *ఛిగొంగ్* సాధన చేయడం కుదరదని. అతడు మనుషులను రక్షించగలడా మరియు వాళ్ళు కృషి సాధన పూర్తి చేసే అవకాశాన్ని కల్పించగలడా? అది ఏమిటంటే శిష్యులను తప్పుదారి పట్టించడమే. చాలామంది విషయాలు ఈ విధంగా చేస్తారు.

ధావో పాఠశాల ఎన్నడు *గ్వాన్డింగ్* బోధించదు, కాని ఇప్పుడు దానికి కూడా అలా-పిలవబడే *గ్వాన్డింగ్* ఉంది. నేను కనుగొన్నదేమిటంటే *ఛిగొంగ్* గురువు ఎవరైతే అందరికంటే *గ్వాన్డింగ్*

సాధన గురించి ఎక్కువ చప్పుడు చేస్తాడో అతడికి ఉన్న *గొంగ్* స్తంభం కేవలం ఒక రెండు అంతస్థుల నుండి మూడు అంతస్థుల భవంతి అంత ఎత్తే ఉందని. నేను అనుకునేది ఏమిటంటే అంత పేరుగాంచిన *ఛిగొంగ్* గురువుకి, అతడి *గొంగ్* చాలా దీనంగా తగ్గిపోయిందని. అతనిచేత *గ్వాన్డింగ్* చేయించుకోవాలని వందల మంది జనం బారులు తీరి ఉన్నారు. అతని *గొంగ్* అంత ఎత్తుకే పరిమితం అయ్యింది మరియు త్వరలో ఏమీ లేకుండా పడిపోతుంది. మరి అతడు ఆ తరువాత దేన్ని ఉపయోగించి *గ్వాన్డింగ్* చేస్తాడు? అతను జనాన్ని మోసం చేయడం లేదా? ఇతర పరిమాణం నుండి చూసినప్పుడు, స్వచ్ఛమైన గ్వాన్డింగ్ అనేది ఒకరి ఎముకలను తల నుండి కాళ్ల వరకు తెల్లని *జేడ్* (jade)లా కనబడేలా చేస్తుంది. ఇది *గొంగ్* లేక ఆ శక్తివంతమైన-పదార్థం ద్వారానే ఒకరి యొక్క శరీరం తల నుండి కాళ్ల వరకు శుద్ధి చేయబడుతుంది. ఈ *ఛిగొంగ్* గురువు అది చేయగలడా? అతని వల్ల కాదు. మరి అతను ఏం చేస్తాడు? అవశ్యంగా, బహుశ అతడు ఒక మతాన్ని ఆరంభించడానికి ప్రయత్నం చేయకపోవచ్చునేమో. అతని లక్ష్యం ఏమిటంటే మీరు ఎప్పుడైతే అతని సాధన అధ్యయనం చేసారో, మీరు అతని సొత్తు. మీరు అతని తరగతులకు హాజరయ్యి అతని సంగతులను అధ్యయనం చెయ్యాల్సిందే. మీ డబ్బు సంపాదించడం అనేదే అతడి ధ్యేయం. అతని సాధన ఎవ్వరూ అధ్యయనం చేయకపోతే అతను డబ్బు సంపాదించలేడు.

బుద్ధ పాఠశాలకు సంబంధించిన ఇతర కృషి సాధనల శిష్యులలా, *ఫాలున్ దాఫా* యొక్క శిష్యులు కూడా అనేకమైన పర్యాయాలు ఇతర పరిమాణాల్లో గల ఉన్నత-స్థాయి గురువులద్వారా *గ్వాన్డింగ్* ను అనుభవిస్తారు; కాని దీని గురించి మీకు చెప్పబడదు. అతీంద్రియ సామర్థ్యాలు గల వాళ్ళకి లేక ఎవరైతే సున్నితంగా ఉంటారో వాళ్ళకి నిద్రలోగాని లేక వేరే సమయంలోగాని ఇది అనిపించవచ్చు, ఎలాగంటే ఒక వెచ్చని కరెంటు అకస్మాత్తుగా తల పైభాగం నుండి శరీరం మొత్తం దిగి వచ్చినట్టు. *గ్వాన్డింగ్* యొక్క ఉద్దేశ్యం మీ దానికి అంతకంటే ఉన్నతమైన *గొంగ్* కలపడానికి కాదు, ఎందుకంటే అది మీ స్వంత కృషి సాధన ద్వారానే వృద్ధి చేసుకోవాల్సి ఉంది కాబట్టి. *గ్వాన్డింగ్* అనేది మీ శరీరాన్ని శుద్ధిచేసి మరియు మరి ఇంకా శుభ్రం చేసే ఒక బలపరిచే పద్ధతి. ఒకరు పలు మార్లు *గ్వాన్డింగ్* కు లోనవుతారు—మీ యొక్క శరీరం ప్రతి స్థాయిలోను శుభ్రం చేయవలసి ఉంది. ఎందుకంటే కృషి ఒకరి స్వంత ప్రయత్నం మీద ఆధారపడి ఉంది మీ *గొంగ్* యొక్క రూపాంతరం మాత్రం మీ గురువుద్వారా చేయబడుతుంది, మనం *గ్వాన్డింగ్* యొక్క ఆచారాన్ని పాటించం.

ఇక్కడ కొంతమంది మనుషులు ఉన్నారు ఎవరైతే అలా-పిలవబడే "ఆ గురువును పూజించడం" కూడా సాధన చేస్తారో. దీని గురించి చెప్పాలంటే, నేను ఇంకొక విషయాన్ని ప్రస్తావించాలి. చాలామంది మనుషులు నన్ను గురువుగా పూజించాలి అనుకుంటారు. చరిత్రలో మన ఈ కాలం చైనీయ భూ కామందు సమాజానికి విభిన్నమైనది. నేల మీద మోకరిల్లడం మరియు సాష్టాంగ నమస్కారాలు చేయడం అనేది ఎవర్నైనా గురువుగా అంగీకరించడం కిందికి వస్తుందా? మనం ఈ ఆచారాన్ని పాటించము. చాలామంది అనుకుంటారు: "నేను సాష్టాంగ నమస్కారం చేస్తే, అగరువత్తులు వెలిగిస్తే, మరియు బుద్ధుడిని నిజాయితీ గల హృదయంతో పూజిస్తే, నా యొక్క *గొంగ* పెరుగుతుంది" అని. నాకు ఇది చాలా హాస్యాస్పదంగా అనిపిస్తుంది. స్వచ్ఛమైన కృషి సాధన ఒక వ్యక్తి అతడు లేక ఆమె మీద పూర్తిగా ఆధారపడి ఉంటుంది, అందుకే దేని గురించైనా పూజించడం ఎందుకూ పనికిరాదు. మీరు బుద్ధుడిని పూజించనవసరం లేదు లేక అగరువత్తులు వెలిగించనూ అక్కర లేదు. సాధకుల ప్రమాణాలకు అనుగుణంగా మీరు నిజంగా కృషి సాధన చేసినంత కాలం, బుద్ధుడు మిమ్మల్ని చూసి ఆనందిస్తాడు. మీరు ఎల్లప్పుడూ వేరే చోట్ల తప్పుడు కార్యాలు చేస్తుంటే, ఆయన మిమ్మల్ని చూడడానికే అసహ్యించుకుంటాడు మీరు ఆయనకు అగరువత్తులు వెలిగించినా సాష్టాంగ నమస్కారాలు చేసినా గాని. ఇది నిజమా కాదా? స్వచ్ఛమైన కృషి సాధన ఆ మనిషి అతడు లేక ఆమె మీద స్వంతంగా ఆధారపడి ఉంటుంది. మీరు ఈ రోజు ఈ గుమ్మం దాటి బయటకు అడుగు పెట్టిన వెంటనే మీకు ఏం కావాలంటే అది చేస్తే మీరు గురువుకు సాష్టాంగ నమస్కారాలు చేసి మరియు పూజలు చేసి ఏం లాభం? మేము పిచ్చి మర్యాదలను గురించి అస్సలు పట్టించుకోము. మీరు నా పేరు ప్రతిష్ట కూడా నష్టపరచగలరు!

మేము అందరికి అనేకమైన విషయాలు ఇచ్చాం. మీ అందరికి కూడా, మీరు నిజంగా కృషి సాధన చేసి మిమ్మల్ని మీరు *ఫా* కి అనుగుణంగా కచ్చితంగా నడిపించుకున్నంత కాలం, నేను మిమ్మల్ని శిష్యులుగా చూసుకుంటాను. మీరు *ఫాలున్ ఫా* సాధన చేసినంత కాలం, మేము మిమ్మల్ని శిష్యులుగా చూసుకుంటాం. మీరు దీన్ని సాధన చేయకూడదని అనుకుంటే, మీకు మేము ఏమీ చేయలేం. మీరు కృషి సాధన చేయకపోతే, ఆ పదవిని ఉంచుకుని ఏం లాభం? మీరు మొదటి తరగతుల యొక్క సభ నుండి లేక రెండో తరగతుల యొక్క సభ నుండి అయితేనేం దానికి సంబంధం లేదు. ఊరికే వ్యాయామాలు చేసినంత మాత్రానికే మీరు మా సాధకులు ఎలా కాగలరు? ఒక ఆరోగ్యమైన శరీరాన్ని పొందడానికి మరియు నిజంగా ఉన్నత స్థాయిలకి పురోగతిని సాధించాలంటే, మీరు నిజంగా మా *షిన్ షింగ్* ప్రమాణాన్ని అనుసరించి కృషి సాధన చెయ్యాల్సి ఉంది.

అందువలన, మేము అటువంటి పిచ్చి మర్యాదలు కోసం పట్టించుకోము. మీరు కృషి సాధన చేసినంత కాలం, మన సాధన పాఠశాలలో మీరు సాధకులు. నా ఫాషన్ కి అన్ని తెలుసు–మీ మనసులో ఉన్నవన్నీ వాటికి తెలుసు, అవి ఏమైనా చేయగలవు. అవి మీరు కృషి సాధన చేయకపోతే మీ గురించి పట్టించుకోవు. మీరు కృషి సాధన చేస్తే, అవి మీకు చివరికి చేరుకునే వరకు సహాయం చేస్తూనే ఉంటాయి.

కొన్ని *ఛిగొంగ్* సాధనల్లో, సాధకులు ఎవరైతే వాళ్ళ గురువుని ఎన్నడూ చూడలేదో వాళ్ళు చెప్పేది ఏమిటంటే వాళ్ళు కొన్ని వందలు యుయన్లు చెల్లిస్తే మరియు ఒక నిర్దిష్టమైన దిక్కుకు తిరిగి సాష్టాంగ నమస్కారం చేస్తే, అదే సరిపోతుందని. ఇది మిమ్మల్ని మీరు స్వయంగా మరియు ఇతరులను కూడా మోసం చేసినట్టు కాదు? దానికి అదనంగా, ఈ మనుషులు అప్పటి నుండి చాలా భక్తిగా ఉంటారు మరియు వాళ్ళ సాధనలను మరియు గురువుని వెనుకేసుకొస్తారు లేక కాపాడడం మొదలు పెడతారు. వాళ్ళు ఇతరులకు వేరే సాధనలు అధ్యయనం చేయవద్దని కూడా చెబుతారు. నాకు ఇది చాలా హాస్యాస్పదంగా అనిపిస్తుంది. అలాగే, కొంతమంది ఏదో మోడింగ్[7] అని పిలవబడేది చేస్తారు. అతడు తాకిన తరువాత అక్కడ ప్రయోజనం ఏమిటో ఎవ్వరికీ తెలియదు.

కేవలం తాంత్రిజం పేరుతో ఎవరైతే వాళ్ళ సాధనలను బోధిస్తారో వాళ్ళు ఒక్కరే మోసగాళ్ళు కాదు; బౌద్ధమతం పేరుతో *ఛిగొంగ్* బోధించే వాళ్లందరూ కూడా అంతే. ఒక్కసారి ఆలోచించండి, అందరూ: కొన్ని వేల సంవత్సరాల నుండి, బౌద్ధమతంలో కృషి పద్ధతులు ఆ స్వరూపాలలో ఉన్నాయి. ఎవరైనా దాన్ని మరుస్తే అది ఇంకా బౌద్ధమతం ఎలా అవుతుంది? కృషి పద్ధతులు అనేవి గంభీరమైన బుద్ధ కృషి కోసం, మరియు అవి అత్యంత క్లిష్టమైనవి. ఒక చిన్న మార్పు అనేది ఒక గందరగోళానికి కారణం అవుతుంది. ఎందుకంటే *గొంగ్* యొక్క రూపాంతరం చాలా క్లిష్టమైనది, ఒకరు ఎలా అనుభూతి పొందుతారు అనేది దేనికి లెక్కల్లోకి రాదు. కృషిని ఒకరి అనుభూతిని ఆధారంగా చేసి ఒకరు సాధన చేయలేరు. సాదువుల కొరకు ఆ మత స్వరూపంలో ఉన్నది ఒక సాధన పద్ధతి; ఒక్కసారి ఇది మార్చబడితే, అది ఏదో ఆ పాఠశాలకు సంబంధించింది అవ్వదు. ప్రతి పాఠశాల పైన ఒక గొప్ప జ్ఞానోదయమైన వ్యక్తి ఆధీనం కలిగి ఉంటాడు, మరియు ప్రతి పాఠశాల అనేకమైన గొప్ప జ్ఞానోదయం పొందిన మనుషులను ఉత్పన్నం చేసింది. ఎవ్వరూ వాళ్ళ ఇష్టానికి ఆ పాఠశాల యొక్క కృషి పద్ధతిని

[7] మో డింగ్ (mo ding)–కొంతమంది *ఛిగొంగ్* గురువుల ప్రకారం ఒకరి తలను స్పర్శించి వాళ్లకి శక్తిని ఇవ్వడం.

మార్చడానికి సాహసం చేయరు. ఒక అల్పమైన *ఛిగొంగ్* గురువుకి ఒక గురువును ఎదిరించి బుద్ధత్వం కృషి యొక్క ఒక సాధనని మార్చడానికి ఎలాంటి గొప్ప సద్గుణం(virtue) ఉంది? అది నిజంగానే మార్చబడితే అది ఇంకా ఆ పాఠశాలే అవుతుందా? బూటకపు *ఛిగొంగ్* అనేది గుర్తించవచ్చు.

రహస్య రహదారియొక్క అమరిక

"రహస్య రహదారియొక్క అమరిక"(*xuangwan shewei*) దీన్ని "ఒక్క రహస్య రంధ్రం" (*xuangwan yiqiao*) అని కూడా అంటారు. ఈ పదజాలాలు దన్ జింగ్, ధావో జంగ్, మరియు షింగ్ మింగ్ గ్వెజీ [8] అనే పుస్తకాల్లో దొరకవచ్చు, అయితే ఇదంతా దేని గురించి ? చాలామంది *ఛిగొంగ్* గురువులు ఇది స్పష్టంగా వివరించలేరు. ఇది ఎందుకంటే ఒక సగటు ఛిగొంగ్ గురువు స్థాయిలో, అటు వాళ్ళు ఇది చూడలేరు, లేక ఇటు చూడడానికి అనుమతి ఇవ్వబడరు. ఒక సాధకుడు దీన్ని చూడాలనుకుంటే, ఈ వ్యక్తి తప్పక జ్ఞాన దృష్టికి పై స్థాయికి లేక ఇంకా పైకి చేరుకోవాల్సిందే. ఒక సాధారణ *ఛిగొంగ్* గురువు ఈ స్థాయి చేరుకోలేడు; అందువలన, దీన్ని చూడలేడు. చరిత్ర అంతట, సాధకుల సమాజం రహస్య రహదారి అంటే ఏమిటి, ఆ ఒక్క రంధ్రం ఎక్కడుంది, మరియు రహస్య రహదారిని దాని స్థానంలో ఎలా పెట్టాలి అనేది చర్చించుకుంటూనే ఉన్నారు. దన్ జింగ్, ధావో జంగ్, మరియు షింగ్ మింగ్ గ్వెజీ పుస్తకాల్లో, మీకు అసలు విషయాన్ని చెప్పకుండా ఆ సిద్ధాంతాలు చర్చించడాన్ని చూస్తారు. ఒక చర్చనుండి ఇంకో దానికి, అవి మిమ్మల్ని గందరగోళం చేస్తాయి. అవి సంగతులను స్పష్టంగా వివరించవు ఎందుకంటే ఆ సారం మామూలు మనుషులకి తెలియకూడదు కాబట్టి.

ఇక పోతే, ఇదంతా మీకు ఎందుకు చెబుతున్నానంటే మీరు *ఫాలున్ దాఫా* శిష్యులు కాబట్టి, నేను ఈ మాటలు చెబుతాను: "ఎన్నడు ఆ కుటిలమైన *ఛిగొంగ్* పుస్తకాలను చదవొద్దు." నేను శాస్త్రీయ గ్రంథాలను వదులుకోవడాన్ని గురించి సూచించడం లేదు, కాని ఈనాటి మనుషులు ద్వారా రాయబడిన ఆ బూటకపు *ఛిగొంగ్* పుస్తకాలను గురించి చెబుతున్నాను.

[8] షింగ్మింగ్ గ్వెజీ Xingming Guizhi–కృషి సాధన కోసం చైనీయ శాస్త్రీయ గ్రంథం.

మీరు వాటిని తెరవను కూడా తెరవకూడదు. మీ మనసులో ఈ ఆలోచన "అరే, ఈ వాక్యం సమంజసంగానే ఉందే", అని తళుక్కుమంది అంటే చాలు, దీంతో, ఆ పుస్తకంలోని ఆవహించే ఆత్మలు లేక జంతువులు మీ యొక్క శరీరానికి అంటుకు పోతాయి. పుస్తకాలు ఆవహించిన ఆత్మల లేక జంతువుల నియంత్రణ క్రింద రాయబడ్డ ఏవైతే మానవులయొక్క పేరు ప్రతిష్ఠ మరియు ధనం కోసం బంధాన్ని వినియోగించుకుంటాయో. ఇక్కడ ఎన్నో—ఎన్నెన్నో—బూటకపు *ఛిగొంగ్* పుస్తకాలు ఉన్నాయి. చాలామంది మనుషులు బాధ్యతారహితంగా ఉంటున్నారు మరియు ఆవహించిన ఆత్మలు లేక జంతువులు మరియు వాటిల్లో అస్తవ్యస్తమైన విషయాలు కలిగి ఉన్న వాటిని వ్రాస్తున్నారు. మామూలుగా, పైన ప్రస్తావించబడిన శాస్త్రీయ గ్రంథాలు లేక వాటికి సంబంధించిన ఇతర గ్రంథాలను కూడా చదవకుండా ఉంటేనే మంచిది, ఎందుకంటే ఒకే సాధనలో మనసు కేంద్రీకరించి ఉంచే విషయాన్ని కూడా ఇది కలుపుకొని ఉంది కాబట్టి.

చైనా *ఛిగొంగ్* శాస్త్ర పరిశోధక సమాజం నుండి ఒక అధికారి నాకు ఒక కథ చెప్పాడు అది విని నాకు నిజంగా నవ్వొచ్చింది. అతను చెప్పాడు *బీజింగ్ లో* ఒక వ్యక్తి ఉన్నాడని అతడు తరచూ *ఛిగొంగ్* గోష్టులకు హాజరు అవుతాడు. చాలా ప్రసంగాలు విన్న తరువాత, *ఛిగొంగ్* అంటే అక్కడ వినినదానికంటే ఎక్కువ ఏమీ కాదని అతడికి అనిపించింది. ఎందుకంటే అందరు ఒకే స్థాయిలో ఉన్నారు కాబట్టి, వాళ్ళు అందరు ఒకే విషయాన్ని గురించి మాట్లాడుతారు. ఇతర బూటకపు *ఛిగొంగ్* గురువులకు మల్లె, అతను *ఛిగొంగ్* లో ఉన్న విషయం అనేది అంతకంటే ఏమి లేదని ఆలోచించాడు! ఆ తరువాత అతను కూడా ఒక *ఛిగొంగ్* పుస్తకం వ్రాయాలని అనుకున్నాడు. దాని గురించి ఆలోచించండి, అందరు: ఒక సాధకుడు-కాని వాడు ఒక *ఛిగొంగ్* పుస్తకాన్ని వ్రాస్తాడు. ఈ రోజుల్లో, *ఛిగొంగ్* పుస్తకాలు ఒక దాంట్లో నుండి ఇంకొకటి నకలు చేయబడుతున్నాయి. అతని వ్రాత ముందుకు సాగే కొలది, రహస్య రహదారి యొక్క విషయానికి వచ్చి ఆగాడు. రహస్య రహదారి అంటే ఏమిటని ఎవరు అర్థం చేసుకుంటారు? స్వచ్ఛమైన *ఛిగొంగ్* గురువుల మధ్య కూడా, చాలా తక్కువమంది దీన్ని అర్థం చేసుకోగలరు. అతను అడగడానికి ఒక బూటకపు *ఛిగొంగ్* గురువు వద్దకు వెళ్లాడు. అతడికి తెలియదు అ వ్యక్తి మోసగాడని, ఎందుకంటే అతడు *ఛిగొంగ్* ను ఎలాగో అర్థం చేసుకోలేదు కాబట్టి. కాని ఈ బూటకపు *ఛిగొంగ్* గురువు ఈ ప్రశ్నకు సమాధానం చెప్పలేక పోతే, మిగతా వాళ్లందరికీ ఇతను ఒక మోసగాడు అని తెలిసిపోతుంది కద? అందువలన, అతడు కల్పితం చేయడానికి కూడా ధైర్యం చేశాడు మరియు చెప్పాడు ఏమిటంటే ఒక రహస్య రహదారి ఒకరి యొక్క పురుషాంగం కోన దగ్గర ఉందని. ఇది ఎంతో హాస్యాస్పదంగా అనిపిస్తుంది. మీరు నవ్వ వద్దు, ఎందుకంటే ఈ పుస్తకం ఇప్పటికే ముద్రించబడి సమాజంలో ఉంది. ఇదంతా ఈనాడు *ఛిగొంగ్* పుస్తకాలు ఎంత హాస్యాస్పదమైన మేరకు చేరుకున్నాయి అని చెప్పేందుకే. మీరు ఈ పుస్తకాలు

చదివి ఏం లాభం? ఇది ఎందుకు పనికిరాదు మరియు కేవలం హానికరమే కాగలవు.

"రహస్య రహదారి అమర్చడం" అంటే ఏమిటి? ఒకరి ముల్లోకాలలోని-ఫా సాధనలో, ఎప్పుడైతే ఒక వ్యక్తి యొక్క కృషి మధ్య స్థాయి దాటి ఉండి లేక ముల్లోకాలలోని-ఫా లో ఉన్నత-స్థాయిలో ఉంటే, ఈ వ్యక్తి చిరంజీవ శిశువును పెంచడం మొదలు పెడతాడు. మేము సంబోధించే ఈ చిరంజీవ శిశువు మరియు కృషి చేయబడ్డ శిశువు *(ying hai)* అవి రెండు విభిన్నమైన విషయాలు. కృషి చేయబడిన శిశువులు చిన్నవి మరియు ఆడుతూ పాడుతూ ఉంటాయి, మరియు ఆనందంగా చుట్టూరా పరుగులు తీస్తూ ఉంటాయి. చిరంజీవ శిశువు అనేది కదలదు. దాన్ని ఒకరి యొక్క ప్రథమ ఆత్మ ఆధీనంలోకి తీసుకోకపోతే, ఆ చిరంజీవ శిశువు ఒక కలువ పువ్వు మీద రెండు కాళ్లు ఒకదాని మీద ఇంకొకటి మడిచి మరియు రెండు చేతులు కలుపుకొని నిశ్చలంగా కూర్చొంటుంది. ఆ చిరంజీవ శిశువు *దన్ త్యెన్* నుండి పైకి పెరుగుతుంది మరియు ఒక సూక్ష్మమైన స్థాయిలో కనబడగలదు, ఒక సూది మొనకన్నా చిన్నదిగా ఉన్నప్పుడు కూడా.

అదనంగా, ఇంకో విషయాన్ని విశదీకరించవలసి ఉంది. ఇక్కడ కేవలం ఒకే ఒక స్వచ్ఛమైన *దన్ త్యెన్* ఉంటుంది, మరియు ఇదే *త్యెన్(tian)* [9] పొత్తికడుపు క్రింద భాగంలో ఉంటుంది. ఇది *హ్వాయిన్* [10] బిందువు పైన మరియు ఒకరియొక్క పొట్ట క్రింద శరీరంలోపల ఉంటుంది. *గొంగ్* యొక్క అనేకమైన స్వరూపాలు, అనేకమైన అతీంద్రియ సామర్థ్యాలు, అనేకమైన సామర్థ్యాలు, ఫాషన్, చిరంజీవ శిశువు, కృషి చేయబడిన శిశువులు, మరియు ఇంకా అనేకమైన జీవులు అన్ని ఈ త్యెన్ నుండి పెరుగుతాయి.

గతంలో, కొంతమంది సాధకులు పైన *దన్ త్యెన్*, మధ్య *దన్ త్యెన్* మరియు కింది *దన్ త్యెన్* గురించి మాట్లాడే వాళ్ళు. వాళ్ళు తప్పుగా చెప్పారని నేను అంటాను. కొంతమంది మనుషులు వాళ్ళ యొక్క గురువులు ఈ విధంగానే తరతరాలుగా తమకు బోధిస్తూ ఉన్నారని, మరియు పుస్తకాలు సహితం అదే చెబుతున్నాయి అని వాదిస్తారు. నేను అందరికి చెప్పేది ఏమిటంటే పురాతన కాలంలో కూడా చెత్త అనేది ఉంది. కొన్ని విషయాలు కొన్ని సంవత్సరాలుగా పారంపర్యంగా వచ్చినా గాని,

---

[9] త్యెన్ tian(tyen)—"క్షేత్రం"

[10] హ్వా యిన్ huiyin (hway-yeen)–మూలాధార (ఒకరి మలద్వారం మరియు జననాంగాల మధ్య ప్రాంతం) ప్రాంతం యొక్క మధ్య లోనున్న ఒక ఆక్యుపంక్చర్ బిందువు.

అవి సరైనవి కాకపోవచ్చు. ప్రపంచంలో కొన్ని అల్పమైన సాధన మార్గాలు మామూలు మనుషుల మధ్య ఎల్లప్పుడూ కిందికి పంపిణీ చేయబడుతూ ఉన్నాయి, కాని అవి కృషి కోసం కాదు మరియు ఇవి ఎందుకూ పనికి రావు. ఎప్పుడైతే వాళ్ళు దాన్ని పైన *దన్ త్యైన్*, మధ్య *దన్ త్యైన్* మరియు కింది *దన్ త్యైన్* అని దాన్ని అంటారో వాళ్ళు *దన్ త్యైన్* అనేది *దన్* ఎక్కడ పెరగగలిగితే అక్కడ *దన్ త్యైన్* ఉంది అంటున్నారు. ఇది ఒక పరిహాసం కాదు? ఎప్పుడైనా ఒక వ్యక్తియొక్క మనస్సు శరీరంలో ఎక్కడైనా ఎక్కువ సమయం కేంద్రీకరించబడి ఉంటే, ఒక శక్తియొక్క సమూహం అభివృద్ధి చెందుతుంది మరియు *దన్* ఏర్పడుతుంది. మీరు దీన్ని నమ్మకపోతే, మీ మనస్సును మీ చేతి మీద కేంద్రీకరించి ఉంచండి మరియు దీన్ని ఆ విధంగా చాలా సేపు ఉంచాలి మరియు అక్కడ *దన్* ఏర్పడుతుంది. అందువలన, కొంతమంది ఈ పరిస్థితిని చూసారు మరియు *దన్ త్యైన్* అనేది అన్ని చోట్ల ఉంది అని ప్రకటిస్తారు. ఇది ఐతే ఇంకా హాస్యాస్పదంగా అనిపిస్తుంది. వాళ్ళు అనుకుంటారు *దన్* ఎక్కడ ఏర్పడినా గాని అక్కడ *దన్ త్యైన్* ఉంటుందని. నిజానికి అది *దన్*, కాని ఒక *త్యైన్* కాదు. మీరు అనవచ్చు *దన్* అనేది అన్ని చోట్ల ఉందని, లేక పైన *దన్*, మధ్య *దన్* మరియు కింది *దన్* ఉంది అని. ఏది ఏమైనప్పటికీ, అక్కడ కేవలం ఒకే ఒక వాస్తవమైన *త్యైన్* ఉంది ఇది అసంఖ్యాకమైన ఫా అభివృద్ధి చేయగలదు, ఇది పొత్తికడుపు క్రింద ఉన్న ప్రదేశంలో ఉన్న ఆ ఒక్కటి. అందువల్ల, పైన *దన్ త్యైన్*, మధ్య *దన్ త్యైన్* మరియు కింది *దన్ త్యైన్* అనే మాటలు తప్పు. ఎక్కడైతే ఒకరియొక్క మనసు ఎక్కువ కాలం కేంద్రీకరించబడి ఉంటుందో, *దన్* ఏర్పడుతుంది.

చిరంజీవ శిశువు పొత్తికడుపు క్రింద ప్రాంతంలో ఉన్న *దన్ త్యైన్* నుండి మెల్లగా పెరిగి ఇంకా ఇంకా పెద్దది అవుతుంది. అది ఒక టేబుల్ టెన్నిస్ బంతి అంత పరిమాణానికి ఎదిగేటప్పటికి, దాని యొక్క పూర్తి శరీరంయొక్క ఆకారం ముక్కు మరియు కళ్ళు ఏర్పడి ఉండి చాలా దృష్టి గోచరంగా ఉంటుంది. అదే విధంగా చిరంజీవ శిశువు టేబుల్ టెన్నిస్ బంతి అంత పెద్దగా ఉన్నప్పుడు, ఒక చిన్న గుండ్రని బుడగ దాని పక్కన పుడుతుంది. పుట్టిన తరువాత, ఆ బుడగ చిరంజీవ శిశువుతో పాటే పెరుగుతుంది. చిరంజీవ శిశువు నాలుగు అంగుళాల పొడుగుకి చేరుకున్నప్పుడు, ఒక కలువ పువ్వు రేకు ప్రత్యక్షం అవుతుంది. చిరంజీవ శిశువు ఐదు లేక ఆరు అంగుళాల పొడవు పెరిగినప్పుడు, ఆ కలువ పూవు యొక్క రేకులు అనేవి ప్రాథమికంగా ఏర్పడతాయి, మరియు ఆ కలువ పూవు యొక్క ఒక వరుస ప్రత్యక్షం అవుతుంది. ఒక మెరుస్తున్న, బంగారపు చిరంజీవ శిశువు ఒక బంగారపు కలువ పువ్వు పళ్ళెం మీద కూర్చొంటాడు, చాలా అందంగా కనబడుతూ. ఇదే ఎన్నడు-క్షీణించని వజ్ర దేహం, దీన్నే "బుద్ధ-దేహం"

అని బుద్ధ పాఠశాలలోను, లేక "చిరంజీవ శిశువు" అని ధావో పాఠశాలలో అంటారు.

మన పాఠశాలయొక్క సాధన శరీరాలయొక్క రెండు ఆకృతులను కృషి చేస్తుంది మరియు ఆవశ్యకతను కలిగి ఉంది; *బెన్ టీ* కూడా రూపాంతరం చెయ్యాల్సి ఉంది. అందరికి తెలిసిన విషయం ఏమిటంటే ఒక బుద్ధ దేహం అనేది మామూలు మనుషుల మధ్య ప్రత్యక్షం అయ్యేందుకు అనుమతించబడదని. ఎంతో కష్టంతో, అది దాని యొక్క ఆకారాన్ని చూపగలదు మరియు మామూలు వ్యక్తి యొక్క కళ్లతో దాని యొక్క కాంతిని చూడవచ్చు. రూపాంతరం చెందిన పిదప, ఏమైనప్పటికీ, ఆ భౌతిక శరీరం మామూలు మనుషుల మధ్య ఒక సగటు మానవుడి శరీరంలాగానే కనిపిస్తుంది. ఒక మామూలు మనిషి తేడా చెప్పలేడు ఈ శరీరం పరిమాణాల మధ్య ప్రయాణం చేయగలిగినా గాని. చిరంజీవ శిశువు నాలుగు నుండి అయిదు అంగుళాలకు చేరుకున్నప్పుడు, అ గాలి బుడగ కూడా అదే ఎత్తుకి ఎదుగుతుంది, అది ఒక గాలి బెలూను లాగ పారదర్శకంగా ఉంటుంది. చిరంజీవ శిశువు అక్కడ చలనం లేకుండా కూర్చొని ఉంటుంది, ధ్యానం చేసే భంగిమలో. ఈ సమయానికి ఆ గాలి బుడగ *దన్ త్యెన్* వదిలి వెళ్లిపోతుంది. ఇది పెరిగి మరియు పరిపక్వత చెందింది కాబట్టి, అది అందువలన పైకి కదులుతుంది. ఇది పైకి కదిలి వెళ్లే ప్రక్రియ అనేది చాలా నెమ్మదైనది, కాని దీని యొక్క కదలికను ప్రతిరోజు గమనించవచ్చు. ఇది క్రమంగా పైకి మరియు ఇంకా పైకి కదిలి వెళ్తుంది. సావధానంతో కూడిన శ్రద్ధతో, దాని యొక్క ఉనికిని మనం అనుభూతి పొందవచ్చు.

ఆ గాలి బుడగ ఒకరి *టాన్ జోంగ్* [11] (tanzhong) బిందువుకి చేరుకున్న తరువాత, అది కొంత సమయం అక్కడే ఉంటుంది. ఎందుకంటే అక్కడ మానవ శరీరంయొక్క సారం చాలా ఎక్కువగా ఉంది కాబట్టి(హృదయం కూడా అక్కడే ఉంది), ఈ గాలి బుడగలో సంగతుల ఒక వ్యవస్థ ఏర్పడుతుంది. ఈ సారం ఆ గాలి బుడగలోకి పంపిణీ చేయబడుతుంది. కొంత సమయం తరువాత, అది మరలా పైకి కదల్తుంది. అది గొంతులో నుండి వెళ్లినప్పుడు, ఒకరికి రక్త వాహకాలు నిరోధించబడినట్టు ఊపిరి ఆడనట్టు అనిపిస్తుంది, మరియు ఒకరికి చాలా అసౌకర్యంగా ఉబ్బి పోయినట్టు అనిపిస్తుంది. ఇది ఇలా రెండు రోజుల వరకే ఉంటుంది. అ తరువాత ఈ గాలి బుడగ ఒకరి యొక్క తల పై భాగానికి కదిలి వెళ్తుంది, మరియు మనము దీన్ని "నీవన్ కి చేరుకోవడం" అంటాము. ఇది *నీవన్* కు చేరుకుంది అని చెప్పబడుతుంది కాని, వాస్తవానికి ఇది మీ మొత్తం తల అంత పెద్దదిగా ఉంటుంది. మీ తల వాచిపోయినట్టు అనిపిస్తుంది. నీవన్ అనేది ఒక మానవుడికి చాలా

[11] టాన్ జోంగ్: tanzhong–ఇంచుమించు ఛాతీయొక్క నడుమ ఉన్న ఆక్యుపంక్చర్ (acupuncture) బిందువు.

ముఖ్యమైన స్థానం కాబట్టి, దాని సారం కూడా తప్పక ఆ గాలి బుడగలో కూడా ఏర్పడాల్సిందే. ఆ తరువాత అ గాలి బుడగ దివ్య నేత్ర సొరంగంలో నుండి బయటకు దూరి వచ్చేయాలని ప్రయత్నిస్తుంది, మరియు ఇది చాలా అసౌకర్యంగా అనిపిస్తుంది. ఒకరి దివ్య నేత్రం నొప్పి పుట్టే వరకు పిసికి వేయబడుతుంది, మరియు ఒకరి యొక్క కణతలు ఉబ్బి పోయినట్టు కళ్ళు లోపలికి తవ్వుకుంటూ పోతున్నట్టు అనిపిస్తాయి. ఈ అనుభూతి ఆ గాలి బుడగ దివ్య నేత్ర సొరంగం నుండి బయటకు దారి చేసుకొని మరియు ఒకరి నుదుట ముందు భాగంలో వేళ్లాడే వరకు ఉంటుంది. దాన్ని రహస్య రహదారియొక్క అమరిక అని అంటారు, మరియు అది అక్కడ వేళ్లాడుతుంది.

ఈ సమయానికి, దివ్య నేత్రం తెరుచుకుని ఉన్న వాళ్ళు ఎవరైతే ఉన్నారో వాళ్ళు దేన్ని చూడలేరు. ఇది ఎందుకంటే, బుద్ధ పాఠశాల లేక ధావో పాఠశాలయొక్క కృషి సాధనలో, రహస్య రహదారి లోపలి విషయాలు అనేవి ఏర్పడడాన్ని త్వరితం చేయడానికి దాని యొక్క తలుపులు మూసి వేయబడతాయి. అక్కడ ముందు రెండు తలుపులూ వెనుక రెండు తలుపులూ ఉంటాయి, మరియు అవన్నీ మూసి వేయబడ్డాయి. బీజింగ్ లో టియనాన్ మెన్ యొక్క మార్గ ద్వారాలు మాదిరిగా, ఇక్కడ రెండు వైపులా రెండు పెద్ద తలుపులు ఉన్నాయి. రహస్య రహదారి త్వరగా ఏర్పడడానికి మరియు దృఢ పరచబడటానికి అనుగుణంగా, ఆ తలుపులు చాలా ప్రత్యేకమైన పరిస్థితులు ఉంటే గాని తెరవబడవు. దివ్య దృష్టి ద్వారా విషయాలను చూడగలిగే ఒకరు ఈ సమయంలో విషయాలను చూడలేరు, ఎందుకంటే దానికి అనుమతి లేదు కాబట్టి. అది అక్కడ అలా వేళ్ళాడటానికి ఉద్దేశ్యం ఏమిటి? మన శరీరంలో ఉన్న వందల కొద్ది శక్తి వాహకాలు ఇక్కడ కలుస్తాయి కాబట్టి, ఈ పాటికి అవన్నీ ఈ రహస్య రహదారిగుండా వలయాకారంలో తిరిగి మరియు ఆ తరువాత అందులో నుండి బయటకు వెళ్లిపోవాలి. అవి తప్పకుండా రహస్య రహదారి గుండానే వెళ్లాల్సి ఉంది, మరియు దీని లక్ష్యం ఏమిటంటే రహస్య రహదారి లోపల కొన్ని అదనమైన పునాదులు వెయ్యడం మరియు పదార్థాల వ్యవస్థను ఏర్పరచడం. ఎందుకంటే మానవ శరీరం అనేది ఒక చిన్న విశ్వం కాబట్టి, ఇది మానవ శరీరంయొక్క అన్ని అత్యవసరమైన విషయాలను దాని లోపల ఏర్పరిచి అక్కడ ఒక చిన్న ప్రపంచాన్ని ఏర్పరుస్తుంది. అయినా గాని ఇది ఇంకా కేవలం ఒక పూర్తిగా కార్యాచరణలో తీసుకురాలేని ఒక సమూహం మాత్రమే.

చిమెన్ పాఠశాల కృషి సాధనలో, రహస్య రహదారి తెరుచుకొని ఉంటుంది. రహస్య రహదారి బయటకు విసర్జించబడినప్పుడు, అది ఒక స్థూపాకారంలో ఉంటుంది, కాని క్రమంగా

గోళాకారంలోకి మారుతుంది. దాని యొక్క రెండు ప్రక్కలా ఉన్న తలుపులు ఈ విధంగా తెరుచుకుంటాయి. ఎందుకంటే ఛిమెన్ పాఠశాల బుద్ధత్వాన్ని గాని లేక ధావొని గాని కృషి చేయదు కాబట్టి, ఒకరు తమను తామే కాపాడుకోవాల్సి ఉంది. బుద్ధ పాఠశాలలోను మరియు ధావొ పాఠశాలలోను అక్కడ చాలామంది గురువులు ఉన్నారు, వీళ్లలో అందరు మీకు రక్షణ కల్పించగలరు. మీరు సంగతులను చూడనవసరం లేదు, లేక మీకు ఎటువంటి సమస్యలు కూడా రావు. కాని ఛిమెన్ పాఠశాలలో అలా కాదు, ఎందుకంటే వాళ్ళు తమను తామే రక్షించుకోవాలి కాబట్టి. అందువలన, ఒకరు విషయాలను చూడగలిగే సామర్థ్యాన్ని నిలబెట్టుకోవాలి. ఆ సమయంలో, ఒకరి దివ్య నేత్రం సంగతులను ఒక దుర్బిణిలా చూస్తుంది. ఈ వ్యవస్థ అనేది ఏర్పడిన తరువాత, సుమారు ఒక నెల రోజుల్లో, అది తిరిగి లోపలికి వెళ్లడం మొదలు పెడుతుంది. అది తల లోనికి తిరిగి వెళ్లిన పిదప, దీన్ని రహస్య రహదారి స్థానాల యొక్క మార్పిడి అని అంటారు.

రహస్య రహదారి లోపలికి తిరిగి వచ్చినప్పుడు, ఒకరి యొక్క తల కాయ వాచిపోయినట్టు గాను మరియు చాలా ఇబ్బందికరం గాను అనిపిస్తుంది. ఆ తరువాత అది ఒకరి *యూఝున్ బిందువు*[12] నుండి బయటకు దూరి వెళ్తుంది. ఈ బయటకు దూరేది కూడా ఒకరిని చాలా అసౌకర్యానికి గురిచేస్తుంది, ఎలాగంటే ఒకరి యొక్క తల రెండుగా చీలి తెరుచుకున్నట్టు అనిపిస్తుంది. రహస్య రహదారి ఒక్కసారిగా బయటకు వచ్చేస్తుంది, ఆ తరువాత వాళ్ళకి వెంటనే ఉపశమనంగా అనిపిస్తుంది. బయటకు వచ్చిన పిదప, రహస్య రహదారి ఒక అత్యంత లోతైన పరిమాణంలో వేళ్లాడుతుంది మరియు ఒక లోతైన పరిమాణం యొక్క శరీర స్వరూపంలో ఉంటుంది. అందువలన, నిద్రపోయే సమయంలో ఒకరు దానితో రాసుకోరు. కాని ఇక్కడ ఒక విషయం ఉంది: రహస్య రహదారియొక్క అమరిక మొదటిసారి జరిగినప్పుడు, ఒకరికి కళ్ళ ముందు ఏదో ఉన్నట్టుగా అనిపిస్తుంది. అది వేరే ఒక పరిమాణంలో ఉన్నా గాని, ఒకరికి ఎప్పుడూ కళ్ళు మసకగా ఉన్నట్లు ఏదో వాటిని మూసేస్తున్నట్టు అనిపిస్తుంది, ఒకరిని చాలా అసౌకర్యానికి గురి చేస్తుంది. ఎందుకంటే *యూఝున్* బిందువు ఒక చాలా ముఖ్యమైన రహదారి కాబట్టి, రహస్య రహదారి అక్కడ కూడా ఒక పదార్థాల వ్యవస్థను ఏర్పరచాల్సి ఉంది. అప్పుడు అది ఒకరి శరీరం లోపలికి మరలా తిరిగి వెళ్లిపోతుంది. ఒక రహస్య రంధ్రం నిజానికి రహస్య రహదారి యొక్క స్థానాన్ని సూచించదు, ఎందుకంటే ఇది అనేక మార్లు స్థానాలు మారాలి కాబట్టి. అది నీవన్ కు తిరిగి వెళ్లినప్పుడు,

[12] యూఝున్ *yuzhen* (yu-jhun) point *యూఝున్ బిందువు తలకి వెనుక కింది భాగాన ఉన్న* ఆక్యుపంక్చర్ (acupuncture) బిందువు

అది *మింగ్‌మెన్*[13] బిందువును చేరుకునే వరకు శరీరంలో కిందికి దిగడం ఆరంభిస్తుంది. *మింగ్‌మెన్* బిందువు దగ్గర, ఇది మరలా బయటకు వస్తుంది.

మానవ శరీరంలో *మింగ్‌మెన్* బిందువు అనేది అత్యంత ముఖ్యమైన మరియు ప్రధానమైన బిందువు. దీన్ని ధావో పాఠశాలలో "రంధ్రము" అని మరియు మన ద్వారా "రహదారి"(*guan*) అని పిలవబడుతుంది. ఇది ఒక ప్రధానమైన రహదారి ఏదైతే నిజంగానే ఒక ఇనుప ద్వారాన్ని పోలి ఉంటుందో, మరియు దీనికి అనేకమైన వరుసల ఇనుప ద్వారాలు ఉంటాయి. మానవ శరీరం అనేకమైన వరుసలను కలిగి ఉందనేది తెలిసిన విషయమే. మనయొక్క భౌతిక కణాలు ఒక వరుస అయితే, దాని లోపల ఉన్న అణువులు ఇంకొక వరుస. ప్రతి పరమాణువు యొక్క వరుసకి, ప్రొటాన్ల వరుసకి, ఎలక్ట్రానుల వరుసకి, చాలా సూక్ష్మమైన రేణువులు, అనంతమైన సూక్ష్మమైన రేణువులు, మరియు అనంతమైన సూక్ష్మమైన రేణువుల నుండి అత్యంత అనంతమైన సూక్ష్మమైన రేణువుల వరకు ఒక ద్వారం అమర్చబడి ఉంది. అందువలన, అక్కడ లెక్క లేనన్ని అతీంద్రియ సామర్థ్యాలు మరియు అనేకమైన విలక్షణమైన సామర్థ్యాలు విభిన్నమైన వరుసల యొక్క ద్వారాల లోపల బంధించి ఉంచబడ్డాయి. ఇతర సాధనలు *దన్* ని కృషి చేస్తాయి. *దన్* అనేది బ్రద్దలు అవబోతున్నప్పుడు, ఆ *మింగ్* మెన్ బిందువును ముందుగా పగలగొట్టి తెరవాలి. అది పగలగొట్టి తెరవకపోతే, అతీంద్రియ సామర్థ్యాలు అనేవి విడుదల చేయబడలేవు. రహస్య రహదారి *మింగ్* మెన్ బిందువు దగ్గర ఒక వ్యవస్థని ఏర్పరిచిన తరువాత, అది మరలా తిరిగి శరీరంలోకి వెళ్లిపోతుంది. అప్పుడు పొత్తికడుపు కింది భాగానికి తిరిగి చేరుకుంటుంది. దీన్నే "రహస్య రహదారి స్థానానికి తిరిగి రావడం" అని అంటారు.

అది తిరిగి వచ్చిన పిదప, రహస్య రహదారి దాని యొక్క మూల స్థానానికి చేరుకోదు. ఈ సమయానికి, చిరంజీవ శిశువు బాగా పెద్దదిగా పెరిగి ఉంటుంది. ఆ గాలి బుడగ చిరంజీవ శిశువును కప్పి మరియు ఆవరించుకుంటుంది. చిరంజీవ శిశువు పెరిగే కొద్ది, అలాగే రహస్య రహదారి కూడా పెరుగుతుంది. ధావో పాఠశాలలో, సామాన్యంగా చిరంజీవ శిశువు ఆరు లేక అయిదు సంవత్సరాల వయస్సు బిడ్డగా ఎదిగేటప్పటికి, దాన్ని ఒకరి శరీరాన్ని వదిలేయడానికి అనుమతించడం జరుగుతుంది; దీన్ని "చిరంజీవ శిశువు పుట్టుకకు రావడం" అని అంటారు. ఒకరి ప్రధమ ఆత్మ యొక్క ఆధ్వర్యంలో, అది ఒకరి శరీరానికి బయట చుట్టుపక్కల తిరగగలదు. ఒకరియొక్క భౌతికమైన శరీరం అనేది కదలదు, మరియు ఒకరి ప్రధమ ఆత్మ బయటకు వస్తుంది.

---

[13] మింగ్‌మెన్ *mingmen*(ming-muhn)point మింగ్‌మెన్ బిందువు–"ప్రాణం యొక్క ద్వారం"; వెనుక నడుముయొక్క మధ్య భాగంలో ఉన్న ఆక్యుపంక్చర్(acupuncture) బిందువు.

మామూలుగా బుద్ధ పాఠశాలలో, చిరంజీవ శిశువు ఆ వ్యక్తి అంత పెద్దగా అయ్యేంత వరకు కృషి చేయబడ్డాక చిరంజీవ శిశువు ఎటువంటి ప్రమాదంలోనూ ఉండదు. ఈ సమయంలో, అది శరీరాన్ని విడిచిపెట్టడానికి మరియు శరీరం బయటకు రావడానికి అనుమతించ బడుతుంది. ఈ పాటికి చిరంజీవ శిశువు స్వయంగా అతడు లేక ఆమె అంత పెద్ద వ్యక్తిగా ఎదిగిపోయి ఉంటుంది, దాని యొక్క తొడుగు కూడా పెద్దదిగా ఉంటుంది. ఆ తొడుగు ఒకరి యొక్క శరీరానికి బయట ఇప్పటికే వ్యాప్తి చెందింది – అదే రహస్య రహదారి. చిరంజీవ శిశువు అంత పెద్దగా ఎదిగిపోయాడు కాబట్టి, రహస్య రహదారి తప్పకుండా శరీరానికి బయట విస్తరిస్తుంది.

బహుశ మీరు చూసి మరియు కనుక్కొని ఉంటారు గుళ్లలో బుద్ధుని విగ్రహం ఎల్లప్పుడు ఒక గోళాకార వలయం లోపల ఉండటం అనేది. ప్రత్యేకంగా, ఒక బుద్ధుని చిత్రం ఎల్లప్పుడు ఒక వలయాకారాన్ని కలిగి ఉంటుంది ఎందులోనైతే ఆ బుద్ధుడు కూర్చొని ఉంటాడో. చాలా మేరకు బుద్ధుని చిత్రాలు అలాగే ఉంటాయి, మరియు ముఖ్యంగా పాత దేవాలయాల్లో ఉన్నవి అలా ఉంటాయి. బుద్ధుడు ఒక వలయంలో ఎందుకు కూర్చొంటాడు? ఎవ్వరు దీన్ని స్పష్టంగా వివరించి చెప్పలేరు. నేను చెబుతాను వినండి ఇదే ఆ రహస్య రహదారి, కాని ఈ కాలంలో దీన్ని ఇకపై రహస్య రహదారి అని పిలవడం లేదు. ఇది ఒక "స్వర్గం" అని పిలవబడుతుంది, నిజానికి ఇది ఇంకా ఒక స్వర్గం కాకపోయినా గాని, ఎందుకంటే దీనికి కేవలం ఒక సదుపాయం మాత్రమే ఉంది. ఇది సదుపాయం గల ఒక కర్మాగారం లాంటిది, కాని ఉత్పత్తి చేసే సామర్థ్యం లేనటువంటిది. అది ఉత్పత్తి చేయడానికి ముందు శక్తి సాధనాలు మరియు ముడి పదార్థాలు అక్కడ ఉండవలసి ఉంది. ఒక కొన్ని సంవత్సరాల క్రితం, చాలామంది సాధకులు అన్నారు: "నా *గొంగ* యొక్క స్థాయి బోధిసత్వులు దాని కన్నా ఎత్తులో ఉంది," లేక "నా *గొంగ* యొక్క స్థాయి బుద్ధుడి దాని కన్నా ఎత్తులో ఉంది." ఇది విన్న పిదప, ఇతరులు దీన్ని ఊహించనలవి కానిది గా అనుకుంటారు. నిజానికి, వాళ్ళు చెప్పింది ఏ విధంగాను ఊహించనలవి కానిది కాదు, ఎందుకంటే వాస్తవంగానే ఒకరి *గొంగ* మానవ ప్రపంచంలో ఒక చాలా ఉన్నత స్థాయికి కృషి చేయబడాల్సి ఉంది కాబట్టి.

ఇది ఇలా ఎలా ఉండగలదు: వాళ్ళు ఒక బుద్ధుడి కన్నా ఉన్నతమైన ఒక స్థాయిని ఎలా సాధించగలిగారు? దీన్ని అంత పై పైనే అర్థం చేసుకోవడం అనేది కుదరదు. అటువంటి వ్యక్తి యొక్క *గొంగ* వాస్తవంగానే చాలా ఒక ఉన్నతమైన స్థాయిలో ఉంది. అది ఎందుకంటే అతడి కృషి ఒక చాలా ఉన్నత స్థాయికి చేరుకున్నప్పుడు మరియు సంపూర్ణమైన జ్ఞానోదయం కలిగే క్షణంలో, అతని *గొంగ*

యొక్క స్థాయి వాస్తవంగానే ఎంతో ఉన్నతంగా ఉంటుంది. పూర్తి జ్ఞానోదయానికి కేవలం కొన్ని క్షణాల ముందు పదికి-ఎనిమిదవ వంతు *గొంగ్* అతని *పిన్ పింగ్* ప్రమాణాన్ని కలుపుకొని కిందికి తీసుకుని వెళ్ల బడుతుంది, మరియు ఈ శక్తి అతని యొక్క స్వర్గాన్ని బలోపేతం చేయడానికి ఉపయోగించబడుతుంది–అతని యొక్క ఒక స్వంత స్వర్గం. అందరికి తెలిసిన విషయం ఏమిటంటే అతని *పిన్ పింగ్* స్థాయికి అదనంగా, ఒక సాధకుడు యొక్క *గొంగ్* అనేది అనేకమైన జీవితకాలాలు ఇబ్బందులను భరించడం ద్వారా మరియు కష్టతరమైన పరిసరాలను అనుభవించడం ద్వారా కృషి చేయ బడుతుందని. ఇది అందువలన అత్యంత అమూల్యమైనది. పదిలో-ఎనిమిదవ వంతు ఈ అమూల్యమైన పదార్థం అతని స్వర్గాన్ని బలోపేతం చేయడానికే ఉపయోగించబడుతుంది. అందువల్ల, అతడు భవిష్యత్తు కృషిలో సఫలీకృతం అయినప్పుడు, అతడు ఏది కావాలనుకుంటే దాన్ని కేవలం తన చేయ చాపడం ద్వారానే పొందుతాడు, మరియు అతను కోరుకుంది ఏదైనా గాని అతనికి దొరుకుతుంది. అతను ఏది కావాలనుకుంటే అది చేయగలడు, మరియు అతడి స్వర్గంలో సకలము ఉంటుంది. అది అతని స్వంత బాధలు భరించడం ద్వారా కృషి చేయబడ్డ అతడి శక్తివంతమైన సద్గుణం.

ఈ వ్యక్తియొక్క శక్తి ఇష్టం వచ్చినట్టు ఎలా కావాలంటే అలా మార్పు చేయవచ్చు. అందువల్ల, ఒక బుద్ధుడు ఏదైనా కావాలనుకుంటే, తినాలనుకుంటే, దేనితోను అయినా ఆడుకోవాలనుకుంటే, అతడు చేయగలడు. అవి అతనియొక్క స్వంత కృషి కార్య సిద్ధి ద్వారా వస్తాయి, అది ఒకరి యొక్క బుద్ధ హోదా(*fowei*). ఇది లేకుండా, ఒక వ్యక్తి కృషిలో సఫలత సాధించలేడు. ఈ సమయానికి ఇది ఒకరి యొక్క స్వంత స్వర్గం అని అనవచ్చు. ఈ వ్యక్తికి ఇంకా తనయొక్క *గొంగ్* లో పదిలో రెండవ వంతు మాత్రమే మిగిలి ఉంటుంది కృషి పూర్తిచేయడానికి మరియు ధావొ ను పొందడానికి. కేవలం పదిలో రెండవ వంతు మాత్రమే *గొంగ్* మిగిలి ఉన్నా గాని, అతని శరీరానికి తాళం వేయబడదు. అతడు తన శరీరాన్ని విడిచిపెట్టవచ్చు లేక ఉంచుకోవచ్చు, కాని అతని శరీరం అప్పటికే ఉన్నత-శక్తి పదార్థం ద్వారా రూపాంతరం చేయబడి ఉంటుంది. ఈ సమయంలో, అతను తన గొప్ప దివ్యమైన శక్తులను వినియోగించవచ్చు, వీటికి తిరుగులేని సామర్థ్యాలు ఉంటాయి. కాని ఒక వ్యక్తి మామూలు మనుషుల మధ్య కృషి సాధన చేసినప్పుడు, అతడు సాధారణంగా ఎటువంటి పెద్ద సామర్థ్యాలు లేకుండా తాళం వేయబడి ఉంటాడు. అతడి *గొంగ్* స్థాయి ఎంత ఉన్నతమైనది ఐనా కానివ్వండి, అతడు ఇంకా పరిమితం చేయబడి ఉంటాడు. కాని ఇప్పుడు ఇది వేరే.

ఐదవ ప్రసంగం

ఫాలున్ చిహ్నము

మన ఫాలున్ దాఫా యొక్క గుర్తు ఫాలున్. అతీంద్రియ సామర్థ్యాలు గల వాళ్ళు ఎవరైతే ఉన్నారో వాళ్ళు ఈ ఫాలున్ పరిభ్రమణం చేయడాన్ని చూడగలరు. మన చిన్న ఫాలున్ బిళ్ళల విషయంలో కూడా ఇదే నిజం, అవి కూడా పరిభ్రమణం చేస్తూ ఉంటాయి. మన కృషి సాధన విశ్వంయొక్క లక్షణాలైన *జెన్-షాన్-రెన్*, మరియు జగత్తు యొక్క పరిణామ సూత్రాల ద్వారా మార్గదర్శకం చేయబడుతుంది. అందువల్ల, మనం కృషి చేసేది ఏదైతే ఉందో అది ఎంతో బృహత్తరమైనది. ఒక విధంగా, ఈ ఫాలున్ చిహ్నం అనేది విశ్వం యొక్క సూక్ష్మ స్వరూపం. బుద్ధ పాఠశాల ఈ విశ్వాన్ని ఒక నాలుగు ముఖాలు మరియు ఎనిమిది ప్రక్కలు ఉన్న పది దిక్కులు ప్రపంచంగా భావ గ్రహణం (conceptualizes) చేస్తుంది. బహుశ కొంతమంది ఫాలున్ కు పైన మరియు ఫాలున్ కు క్రింద ఒక నిలువైన శక్తి స్తంభాలను చూడగలరు. దాని పైన మరియు క్రింద కలుపుకొని, ఫాలున్ కచ్చితంగా పది దిక్కుల ప్రపంచాన్ని పూర్తి చేస్తుంది మరియు ఈ విశ్వాన్ని నిర్మించుకుంటుంది. ఇది బుద్ధ పాఠశాల యొక్క ఆ విశ్వంయొక్క సారాంశానికి ప్రాతినిధ్యం వహిస్తుంది.

ఈ విశ్వం, సహజంగానే, మన పాలపుంతను కలుపుకొని అనేకమైన తారామండలాలను కలిగి ఉంటుంది. మొత్తం విశ్వం గమనంలో ఉంది, మరియు ఇందులో ఉన్న అన్ని తారామండలాలు కూడా అంతే. అందువల్ల, చిహ్నంలో గల టైజీ (tie-jee) గుర్తులు మరియు చిన్న 卍 (శ్రీవత్స) గుర్తులు కూడా పరిభ్రమణం చేస్తూ ఉంటాయి. యావత్తు ఫాలున్ పరిభ్రమణం చేస్తూ ఉంటుంది, మరియు మధ్యలో ఉన్న ఆ పెద్ద 卍 గుర్తు కూడా పరిభ్రమణం చేస్తుంది. ఒక విధంగా ఇది మన పాలపుంతను సూచిస్తుంది. మనం బుద్ధ పాఠశాలకు చెందిన వాళ్లం కావున, మధ్యలో బుద్ధ పాఠశాల యొక్క గుర్తును ఉంచుకున్నాం; దాని యొక్క ఉపరితలం ఈ విధంగానే కనబడుతుంది. అన్ని రకాల విభిన్నమైన పదార్థాలు వాటియొక్క ఉనికికి సంబంధించిన స్వరూపాలను ఆ ఇతర పరిమాణాల్లో కలిగి ఉంటాయి ఎక్కడైతే వాటికి చాలా గణనీయమైన మరియు చాలా క్లిష్టమైన పరిణామ ప్రక్రియ మరియు ఉనికి స్వరూపాలు ఉంటాయో. ఈ ఫాలున్ చిహ్నం విశ్వం యొక్క సూక్ష్మ స్వరూపం. దానికి కూడా ఇతర అన్ని పరిమాణాల్లో దాని యొక్క స్వంత ఉనికి స్వరూపము

మరియు పరిణామ ప్రక్రియ కలిగి ఉంది. అందుకే నేను ఇది ఒక ప్రపంచం అంటాను.

ఫాలున్ కుడి వైపుకి(clockwise) తిరిగినప్పుడు, స్వతఃసిద్ధంగా అది విశ్వం నుండి శక్తిని గ్రహిస్తుంది. ఎడమ వైపుకి(counter-clockwise) తిరిగితే అది శక్తిని బహిర్గతం చేయగలదు. లోపలి వైపు(clockwise) భ్రమణం స్వయం ముక్తిని ప్రసాదిస్తుంది, బయట(counter-clockwise) వైపు భ్రమణం ఇతరులకు ముక్తి ప్రసాదిస్తుంది—ఇది మన సాధన యొక్క ఒక విశేషం. కొంతమంది అడిగారు "మనం బుద్ధ పాఠశాలకు సంబంధించిన వాళ్లం కాబట్టి, ఇక్కడ టైజీ కూడా ఎందుకు ఉంది? టైజీ ధావో పాఠశాలకు సంబంధించింది కదా?" ఇది ఎందుకంటే మనం సాధన చేసేది ఎంతో అపారమైనది కాబట్టి, ఇది పూర్తి విశ్వాన్ని సాధన చేసినదానికి సమానం. అప్పుడు ఒక్కసారి దాని గురించి ఆలోచించండి, అందరు: ఈ విశ్వంలో రెండు ముఖ్యమైన పాఠశాలలు ఉన్నాయి, బుద్ధ పాఠశాల, ధావో పాఠశాల. ఈ రెండిట్లో దేన్ని వదిలేసినా గాని, అది ఒక పరిపూర్ణమైన విశ్వాన్ని ఏర్పరచదు, దీన్ని పరిపూర్ణ విశ్వం అని పిలవలేం కూడా. పర్యవసానంగా, మేము ధావో పాఠశాలనుండి విషయాలను కలుపుకున్నాం. ఇదిగాక, కొంతమంది అన్నారు ఏమిటంటే ధావో పాఠశాలతో పాటు, ఇంకా క్రైస్తవ మతం, కన్ఫ్యూజనిజం, మరియు ఇతర మతాలు కూడా ఉన్నాయి కదా అని. నేను చెబుతాను వినండి అది ఏమిటంటే దాని యొక్క కృషి చాలా ఉన్నతమైన స్థాయికి చేరుకున్న తరువాత, కన్ఫ్యూజనిజం ధావో పాఠశాలకు చెందుతుంది, అనేకమైన పాశ్చాత్య మతపరమైన సాధనలు ఉన్నత స్థాయికి చేరుకున్నప్పుడు అవి మన వ్యవస్థకు సమానమైనటువంటి, బుద్ధ పాఠశాలకు చెందిన వ్యవస్థలుగా వర్గీకరించబడతాయి. అటువంటివి రెండే రెండు ప్రధానమైన పాఠశాలలు ఇక్కడ ఉన్నాయి.

అయితే రెండు టైజీ నమూనాలు పైన ఎరుపు రంగు క్రింద నీలం రంగు ఎందుకు కలిగి ఉన్నాయి, మరియు మిగిలిన రెండు టైజీ నమూనాలు పైన ఎరుపు రంగు క్రింద నలుపు రంగు ఎందుకు కలిగి ఉన్నాయి? మనం సాధారణంగా అర్థం నిశ్శబ్దంగా ది ఏమిటంటే టైజీ అనేది నలుపు తెలుపు యొక్క రెండు పదార్థాల చేతను, *యిన్* మరియు *యాంగ్* యొక్క *ఛి* చేతను తయారు చేయబడిందని. ఈ భావన ఒక చాలా కింది స్థాయి నుండి వస్తుంది, టైజీ వివిధ పరిమాణాల్లో విభిన్నమైన సాక్షాత్కారాలను కలిగి ఉంది కాబట్టి. అత్యున్నతమైన స్థాయిలో దాని యొక్క రంగులు ఈ విధంగా సాక్షాత్కరిస్తాయి. మనం సాధారణంగా అర్థం చేసుకునే ధావో ఏదైతే ఉందో దానికి పైన ఈ ఎరుపు మరియు క్రింద ఈ నలుపు ఉంటుంది. ఉదాహరణకి, కొంతమంది మన సాధకుల దివ్య నేత్రాలు

తెరుచుకుని ఉన్నాయి, మరియు వాళ్ళు మామూలు దృష్టితో చూసే ఎరుపు రంగు పక్కన ఉన్న పరిమాణంలో పచ్చ రంగు అని కనుగొన్నారు. బంగారపు రంగు ఇంకొక పరిమాణంలో వంగ పండు రంగులో(purple) చూడబడుతుంది, ఎందుకంటే దానికి ఇటువంటి విలోమం అనేది ఉంటుంది కాబట్టి. ఇంకొక విధంగా చెప్పాలంటే, ఒక పరిమాణం నుండి ఇంకొక పరిమాణానికి రంగులు మార్పు చెందుతుంటాయి. పైన ఎరుపు క్రింద నీలం రంగు గల ఆ *టైజీ* ఆ గొప్ప మౌలికమైన-ధావో పాఠశాలకు చెందింది, ఏదైతే *చిమెన్* పాఠశాల యొక్క కృషి సాధనలను కలుపుకొని ఉంటుందో. నాలుగు చిన్న 卍 గుర్తులు బుద్ధ పాఠశాల నుండి వచ్చినవి. ఇవి మధ్యలో ఏదైతే ఉందో దానికి సమానమైనవి, ఇది కూడా బుద్ధ పాఠశాల నుండి వచ్చిందే. ఈ రంగుల్లో *ఫాలున్* సాపేక్షికంగా కాంతివంతంగా ఉంటుంది, మరియు మనం దీన్ని *ఫాలున్ దాఫా* యొక్క చిహ్నంగా ఉపయోగిస్తాం.

దివ్య దృష్టి ద్వారా మనం చూసే *ఫాలున్* ఇదే రంగుల్లో ఉండనవసరం లేదు, ఎందుకంటే దాని యొక్క వెనుక ఉన్న రంగులు మారగలవు, దాని ప్రతిరూపం మాత్రం మారదు. మీ పొత్తికడుపులో నేను అమర్చిన *ఫాలున్* తిరిగినప్పుడు, మీ దివ్య నేత్రం దాన్ని, ఎరుపు, వంగ రంగు, ఆకుపచ్చ, లేక రంగు లేకుండా చూడవచ్చు. దాని వెనుక ఉన్న రంగు మారుతూ ఉంటుంది, ఎరుపు, నారింజ రంగు, పసుపు, ఆకుపచ్చ, నీలాకాశపు రంగు, మరియు వంగ పండు రంగు, ఈ క్రమంలో మారుతుంటుంది. ఫలితంగా మీరు రకరకాల రంగుల్ని చూడవచ్చు, కాని *శ్రీవత్స*[1] చిహ్నాలు లేక టైజీ యొక్క రంగులు మరియు లోపలి ప్రతిరూపం మాత్రం అలాగే ఉంటుంది. వెనుక ఉన్న రంగు చూడటానికి సాపేక్షికంగా బాగున్నది అని మేము కనుగొన్నాము, అందువల్ల మేము దాన్ని ఎంచుకున్నాం. అతీంద్రియ సామర్థ్యాలు గల వాళ్ళు ఈ పరిమాణాన్ని దాటి చాలా ఎక్కువ విషయాలను చూడగలరు.

కొంతమంది అంటారు: "ఈ చిహ్నం 卍 హిట్లర్ దాని లాగ ఉంది" అని. నేను చెప్పేది ఏమిటంటే ఈ గుర్తు దానికి అదే ఎటువంటి వర్గాలయొక్క భావనలు సూచించదని. కొంతమంది అంటారు: "దాని

[1] శ్రీవత్స srivatsa—"కాంతి చక్రం" (సంస్కృతం నుండి), ఈ చిహ్నం 2,500 సంవత్సరాల పైచిలుకు కాలానిది మరియు గ్రీకు దేశం, పెరూ, భారత దేశం, మరియు చైనా యొక్క సాంస్కృతిక అవశేషాల నుండి వెలికి తీయబడింది. శతాబ్దాలుగా ఇది సౌభాగ్యాన్ని సూచించింది, సూర్యుడికి ప్రాతినిధ్యం వహించింది, మరియు ఒక శుభ సూచకంగా చూడబడింది.

కోణాలు ఇలా వంగితే, ఇది హిట్లర్ యొక్క గుర్తు అవుతుంది" అని. ఇది అలా కాదు ఎందుకంటే, ఇది రెండు వైపులా తిరుగుతుంది కాబట్టి. మన మానవ సమాజం ఈ చిహ్నాన్ని గురించి విస్తృతంగా రెండువేల అయిదు వందల సంవత్సరాల క్రితం శాక్యముని కాలం నుండి తెలుసుకోవడం ఆరంభించింది. రెండవ ప్రపంచ యుద్ధం హిట్లర్ కాలం అయ్యి కేవలం కొన్ని దశాబ్దాలే అయ్యింది. అతడు దీన్ని ఇష్టానికి వినియోగించుకున్నాడు, కాని అతడు ఉపయోగించిన రంగు మన దానికి భిన్నం. అది నలుపు రంగు మరియు కోణం పైకి తిరిగి ఉంది మరియు నిట్ట నిలువు స్థితిలో ఉపయోగించబడింది. ఈ ఫాలున్ కి సంబందించినంతవరకు నేను ఇంతే సంబోధిస్తాను, నేను కేవలం దాని యొక్క బాహ్య స్వరూపాన్ని మాత్రమే ప్రస్తావించాను.

ఈ శ్రీవత్స 卐 అనేది బుద్ధ పాఠశాలలో దేన్ని సూచిస్తుంది? కొంతమంది అది సౌభాగ్యాన్ని సూచిస్తుందని చెబుతారు, ఇది మామూలు మనుషుల యొక్క నిర్వచనం. నేను చెబుతాను 卐 అనేది ఒక బుద్ధుని యొక్క స్థాయి సూచిస్తుందని. ఇది కేవలం ఆ బుద్ధ స్థాయిలోనే ఉంటుంది. ఒక బోధిసత్వ, లేక ఒక అర్హతుడు దీన్ని కలిగి ఉండరు. కాని పెద్ద బోధిసత్వులు, ఆ నలుగురు పెద్ద బోధిసత్వులు, దీన్ని కలిగి ఉన్నారు. ఈ పెద్ద బోధిసత్వులు సామాన్యమైన బుద్ధుల స్థాయి నుండి ఎంతో దూరం దాటిపోయారని మేము కనుగొన్నాము, మరియు వాళ్ళు తథాగతులకన్నా కూడా ఉన్నతమైన వాళ్ళు. తథాగత యొక్క ఆ స్థాయిని దాటిన, అనేకమైన బుద్ధులు ఉన్నారు. ఒక తథాగత కు కేవలం ఒకే ఒక్క 卐 గుర్తు ఉంటుంది. తథాగత స్థాయిని దాటి చేరుకున్న వాళ్ళకి ఇంకా ఎక్కువ 卐 గుర్తులు ఉంటాయి. ఒక బుద్ధుడు తథాగత స్థాయిని దాటి రెండు రెట్లు ఎదిగితే ఆయనకు రెండు 卐 గుర్తులు ఉంటాయి. ఇంకా కొంతమంది ఎవరైతే ఇంకా ఉన్నతంగా ఉన్నారో వాళ్ళకి మూడు, నాలుగు, అయిదు, శ్రీవత్సలు, మరియు ఇంకా అలా ఉంటాయి. కొంత మందికి ఎన్ని శ్రీవత్సలు ఉంటాయంటే అవి వాళ్ళ శరీరాలు అంతటా ఉంటాయి, వాళ్ళ తల, భుజాలు, మరియు మోకాళ్లను కలుపుకొని. అవి మరీ ఎక్కువైతే వాళ్ళ అర చేతుల్లోను, వేళ్లలోను, కాళ్ల పాదాలు, కాలి వేళ్లు మొదలగు వాటిమీద ప్రత్యక్షం అవుతాయి. ఒకరి యొక్క స్థాయి నిరంతరము ఎదిగే కొలది, ఒకరు ఇంకా ఇంకా 卐 గుర్తులను కలిగి ఉంటారు. అందువల్ల, ఆ 卐 గుర్తు ఒక బుద్ధుని అంతస్థుకు ప్రాతినిధ్యం వహిస్తుంది. ఒక బుద్ధుని స్థాయి ఎంత ఉన్నతమైనది అయితే అంత ఎక్కువ 卐 గుర్తులు ఒక బుద్ధుడికి ఉంటాయి.

ఛిమెస్ పాఠశాల[2]

బుద్ధ పాఠశాల మరియు ధావో పాఠశాలతోపాటు అదనంగా, ఇక్కడ ఆ ఛిమెన్ పాఠశాల ఒకటి ఉంది, ఇది దాన్ని ఛిమెన్ కృషి సాధన అని పిలుచుకుంటుంది. కృషి సాధనకు సంబందించినంతవరకు, మామూలు మనుషులకి ఈ అవగాహన ఉంది: పురాతన కాలపు చైనానుండి ఈ నాటి వరకు, జనం బుద్ధ పాఠశాల మరియు ధావో పాఠశాలలను సాంప్రదాయక కృషి మార్గాలుగా పరిగణించారు, మరియు వాళ్ళు వాటిని ధర్మభద్ధమైన కృషి సాధన పాఠశాలలు అని పిలుస్తారు. ఈ ఛిమెన్ పాఠశాల ఎన్నడు బహిరంగం చేయబడలేదు, మరియు చాలా తక్కువ మంది జనం దాని యొక్క ఉనికిని గురించి విన్నారు, గ్రంధాల్లో నుండి తెలుసుకోవడమే తప్ప.

ఛిమెన్ పాఠశాల అనేది ఉందా? ఉంది. నా కృషి సాధన క్రమంలో, ముఖ్యంగా తరువాత కాలంలో, నేను ఛిమెన్ పాఠశాలనుండి అత్యున్నత–సిద్ధి సాధించిన ముగ్గురు గురువులను కలవడం జరిగింది. వాళ్ళు నాకు తమ కృషియొక్క సారాన్ని తెలియజేశారు, చాలా అపూర్వమైనవి మరియు చాలా మంచివి అయిన విషయాలు. కేవలం అది చాలా అపూర్వమైనది కావడం చేతనే, అది కృషి చేసేది ఏదైతే ఉందో అది ఎంతో అసాధారణమైనది మరియా ఎక్కువమంది దీన్ని అర్థం చేసుకోలేరు. దీనికి అదనంగా వాళ్ళు తాము ఇటు బుద్ధ పాఠశాల అటు ధావో పాఠశాల దేనికి చెందిన వాళ్ళము కాదని ప్రకటిస్తారు. వాళ్ళు బుద్ధత్వాన్ని లేక ధావో ను దేన్ని కృషి చేయరు. వాళ్ళు బుద్ధత్వాన్ని లేక ధావోని కృషి చేయరని తెలిసి, జనం వాళ్లని "ప్రక్క ద్వారం మరియు అస్తవ్యస్తమైన మార్గం" *(pangmen zuodao)* అని అంటారు. వాళ్ళు తమని తాము ఛిమెన్ పాఠశాల అని పిలుచుకుంటారు. ప్రక్క ద్వారము మరియు అస్తవ్యస్తమైన మార్గము అనేది ఒక అవమానకరమైన గూడార్థాన్ని కలిగి ఉంది, కాని ఇక్కడ ఇది ఒక వ్యతిరేకతా భావనతో కాదు, కాబట్టి ఇది ఈ పాఠశాలను ఒక దుష్ట సాధనగా నిందించదు—అది మాత్రం నిశ్చయం. ఈ పదాల గ్రాంధిక నిర్వచనం కూడా దుష్ట సాధనని సూచించవు. చరిత్రలో బుద్ధ పాఠశాలను మరియు ధావో పాఠశాలను కృషి సాధనలో "సాంప్రదాయక పాఠశాలలుగా" పిలవబడేవి. ఈ సాధన జనంచేత అర్థం చేసుకోబడలేదు, మనుషులు దీన్ని "ప్రక్క ద్వారం" లేక ప్రక్క మార్గం మరియు ఒక అసాంప్రదాయకమైన పాఠశాల అని

[2] ఛిమెన్ Qimen (chee-mun) పాఠశాల—"అసాంప్రదాయకమైన పాఠశాల."

పిలిచారు. మరి “అస్తవ్యస్తమైన మార్గం” సంగతి ఏమిటి? అస్తవ్యస్తం అనేది మొరటుతనము లేక తికమక మార్గాన్ని సూచిస్తుంది. ప్రాచీన చైనాలో ఒక పదం అయిన "అస్తవ్యస్తం"(clumsy) తరచుగా మొరటుతనంగా ఉండటాన్ని సూచిస్తుంది. ప్రక్క ద్వారం మరియు అస్తవ్యస్త మార్గం ఈ అర్థాలను ప్రతిపాదిస్తాయి.

ఇది దుష్ట సాధన ఎందుకు కాదు? ఇది ఎందుకంటే దీనికి కూడా కచ్చితమైన *షిన్ షింగ్* ప్రమాణాలు ఉన్నాయి కాబట్టి. దీని యొక్క కృషి సాధన కూడా విశ్వంయొక్క గుణాలను అనుసరిస్తుంది. ఇది విశ్వంయొక్క గుణాలను మరియు ధర్మాన్ని ఉల్లంఘించదు మరియు ఇది తప్పుడు కార్యాలు చేసే కార్యక్రమాలను చేపట్టదు. అందువల్ల దీనిని ఒక దుష్ట సాధన అని పిలవకూడదు. బుద్ధ పాఠశాల మరియు ధావో పాఠశాల సాంప్రదాయకమైన పాఠశాలలు, ఎందుకంటే వీటి సాధనలకు విశ్వంయొక్క లక్షణాలు సరిపోయినందుకు కాదు, బుద్ధ పాఠశాల మరియు ధావో పాఠశాల ఈ రెండింటి సాధనలు విశ్వంయొక్క లక్షణాలను అనుసరిస్తాయి కాబట్టి. అయితే ఛిమెన్ పాఠశాలయొక్క కృషి సాధన కూడా విశ్వం యొక్క గుణాలకు లోబడి ఉంటే, ఇది ఒక దుష్ట సాధన కాదు, ఇది కూడా ఒక ధర్మభద్ధమైన పాఠశాల. ఇది ఎందుకంటే మంచి లేక చెడుకి మధ్య మరియు దయా గుణానికి మరియు దుష్టత్వానికి మధ్య వ్యత్యాసానికి ప్రామాణిక సూచన ఈ విశ్వంయొక్క గుణమే కాబట్టి. దీని యొక్క కృషి ఈ విశ్వం యొక్క గుణాలకు కట్టుబడి ఉంటుంది, అందుకే ఇది కూడా ఒక ధర్మభద్ధమైన మార్గమే, దీని యొక్క నియమాలు బుద్ధ పాఠశాలకు మరియు ధావో పాఠశాలకు భిన్నంగా ఉన్నా గాని. ఇది విస్తృతంగా శిష్యులకు బోధన చేయదు, మరియు ఇది చాలా తక్కువ జనాభాకి బోధించబడుతుంది. ధావో పాఠశాల చాలామంది శిష్యులకు బోధిస్తుంది, కాని ఒకే ఒక శిష్యుడు స్వచ్ఛమైన బోధన అందుకుంటాడు. బుద్ధ పాఠశాల అన్ని జీవుల ముక్తిని నమ్ముతుంది, అందుకే ఎవరైతే కృషి సాధన చేయగలరో వాళ్ళు దీన్ని చేయవచ్చు.

ఛిమెన్ పాఠశాల సాధన ఇద్దరు మనుషులకి ఒక్కసారిగా సంక్రమించడం అనేది కుదరదు, ఎందుకంటే ఇది చరిత్రలో ఎంతో దీర్ఘమైన కాల పరిధి తరువాత ఒకే ఒక ఎంచుకోబడిన వ్యక్తికి కిందికి ఇవ్వబడుతుంది. అందువల్ల, చరిత్ర అంతటా ఇది మామూలు మనుషులకి కనబడలేదు. సహజంగానే, *ఛిగొంగ్* జనాదరణను కలిగి ఉన్నప్పుడు, ఈ పాఠశాల నుండి కూడా కొంతమంది బోధించడానికి బయటకు వచ్చారని నేను తెలుసుకున్నాను. కొంత బహిరంగ బోధన తరువాత, ఏమైతేనేమి,

వాళ్ళు అది సాధ్యం కాదని తెలుసుకున్నారు ఎందుకంటే గురువు అందులో కొంత భాగాన్ని జనానికి నేర్పించటానికి ఒప్పుకోలేదు కాబట్టి. మీరు అది జనానికి నేర్పించాలంటే, మీరు శిష్యులను ఎంచుకోలేరు. దాన్ని నేర్చుకోడానికి వచ్చినవాళ్లు భిన్నమైన *పిన్ పింగ్* స్థాయిలు మరియు విభిన్నమైన మనస్తత్వాలను తీసుకొస్తారు, ఎందుకంటే మనుషులు అనేక రకాలు ఉంటారు కాబట్టి. బోధనలకు శిష్యుల్ని ఎంచుకోవడం అనేది కుదరదు. అందువల్లనే ఛిమెన్ పాఠశాల జనం మధ్య విస్తృతంగా బోధించడం అనేది కుదరదు. అలా చేయడంవలన ప్రమాదం జరగొచ్చు ఎందుకంటే దీని సాధన ఎంతో ప్రత్యేకమైంది కాబట్టి.

కొంతమంది అనుకుంటారు బుద్ధ పాఠశాల బౌద్ధత్వాన్ని కృషి చేస్తుండగా ధావో పాఠశాల ధావోని కృషి చేస్తుంది, మరి ఛిమెన్ పాఠశాలలో సాధకుడు కృషి సాధన పూర్తయ్యిన తరువాత ఎమౌతాడు? ఈ వ్యక్తి ఈ విశ్వంలో ఒక నిర్దిష్టమైన సరిహద్దు అనేది లేకుండా, ఒక విహరించే దేవత అవుతాడు. తథాగత శాక్యమునికి సహా స్వర్గం (Saha Paradise) అనేది గలదు అని అందరికి తెలిసిన విషయమే, బుద్ధ అమితాబునకు పరమానంద స్వర్గం (Paradise of Ultimate Bliss), మరియు వైద్య బుద్ధుడికి (Bhaiṣajya guru-sanskrit) మెరుగుల స్వర్గం (Glazed Paradise) గలదు. ప్రతి గొప్ప బుద్ధుడికి లేదా తథాగతుడికి అతడి లేక ఆమెయొక్క స్వంత స్వర్గం ఉంటుంది. ప్రతి గొప్ప జ్ఞానోదయమయిన మనిషి అతడు లేక ఆమెయొక్క స్వంత స్వర్గాన్ని నిర్మించుకుంటారు, అతడు లేక ఆమెయొక్క శిష్యులు అక్కడ జీవిస్తారు. అయితే ఛిమెన్ పాఠశాలనుండి వాళ్ళు మాత్రం ఈ విశ్వంలో ఒక నిర్ణీత సరిహద్దు లేకుండా ఉంటారు, మరియు ఈ వ్యక్తి ఒక విహరించే దేవతగా లేక ఒంటరి అమరజీవిలా ఉంటారు.

దుష్ట కృషి సాధన చేయడం

"దుష్ట కృషి సాధన" అంటే ఏమిటి? దీనికి అనేకమైన స్వరూపాలు ఉన్నాయి. దుష్ట కృషి సాధన చేయడంలో ప్రావీణ్యం సంపాదించిన వాళ్ళు కూడా ఉన్నారు, చరిత్ర అంతటా వీటిని వ్యాపింపజేసే మనుషులు కూడా ఉన్నారు. ఇవి ఎందుకు ఇలా వ్యాప్తి చేయబడుతున్నాయి? ఇది ఎందుకంటే వాళ్ళు మామూలు మనుషుల మధ్య ప్రతిష్టను, వ్యక్తిగత లాభాన్ని మరియు ధనాన్ని కోరుకుంటారు

కాబట్టి; వాళ్ళకి ఇవే కావలసినవి. అయితే అటువంటి వ్యక్తి ఉన్నతమైన *పిన్ పింగ్* కలిగి ఉండడు మరియు *గొంగ్* ను పొందలేడు. అయితే మరి ఏం పొందగలడు? కర్మ. ఎవరికైనా ఎక్కువ కర్మ ఉంటే అది కూడా ఒక రూపంలో శక్తిగా మారుతుంది. కాని ఈ వ్యక్తికి ఎటువంటి హోదా ఉండదు మరియు అతడిని ఒక సాధకుడితో పోల్చలేము. మామూలు మనుషులుతో పోలిస్తే మాత్రం, అతగాడు వాళ్లని కట్టుదిట్టం చేయగలడు ఎందుకంటే కర్మ అనేది కూడా ఒక విధమైన శక్తి. దాని యొక్క సాంద్రత చాలా ఎక్కువ అయినప్పుడు, అది ఒకరి శరీరంలో గల అతీంద్రియ సామర్థ్యాలను బలోపేతం చేయగలదు మరియు అటువంటి ప్రభావాన్ని ఉత్పత్తి చేయగలదు. అందువల్ల, చరిత్ర అంతటా కొంతమంది దీన్ని బోధిస్తూనే ఉన్నారు. అటువంటి వ్యక్తి ఇలా అంటాడు: "తప్పుడు కార్యాలు చేయడం ద్వారా, మరియు దుర్భాషలు ఆడడం ద్వారా, నేను *గొంగ్* ను పెంచుకోగలను." అతడు *గొంగ్* పెంచుకోవడం లేదు. నిజానికి, అతడు తన నల్లని పదార్థంయొక్క సాంద్రతను పెంచుకుంటున్నాడు, ఎందుకంటే చెడు కార్యాలు చేయడం అనేది కర్మ అనే నల్లని పదార్థాన్ని తెచ్చిపెడుతుంది కాబట్టి. ఈ వ్యక్తికి ఉన్న క్షుద్రమైన జన్మసిద్ధ అతీంద్రియ సామర్థ్యాలు ఈ కర్మ ద్వారా ప్రబలం కాగలవు. అతను కొన్ని స్వల్పమైన అతీంద్రియ సామర్థ్యాలను అభివృద్ధి చేయగలడు, అవి ఎటువంటి చెప్పుకోదగినదాన్ని దేన్ని చేయలేకపోయినా. ఈ మనుషులు చెడు కార్యాలు చేయడం ద్వారా, వాళ్ళు *గొంగ్* కూడా పెంచుకోగలమని నమ్ముతారు—అది వాళ్ళు చెప్పేది.

కొంతమంది చెబుతారు: "ధావో అనేవాడు ఒక్క అడుగు పొడుగు ఉండగా, ఒక రాక్షసుడు ఒక గజం ఎత్తు ఉంటాడు" అని. ఇది మామూలు మనుషుల తప్పుడు ప్రకటన. ఒక రాక్షసుడు ధావో కంటే ఎప్పటికి ఎత్తు ఉండబోడు. ఇక్కడ ఒక సత్యం ఉంది ఏమిటంటే మానవులుగా మనకు తెలిసిన విశ్వం అనేది అనేకమైన విశ్వాల్లో ఒక చిన్న విశ్వం, మనం దీన్ని ఒక్క మాటలో విశ్వం అని పిలుస్తాము. ప్రతి సారి మన విశ్వం ఒక గొప్ప సంఖ్య సంవత్సరాల కాలం దాటిన తరువాత, అది ప్రతి సారి ఒక గొప్ప ఉపద్రవాన్ని చవిచూస్తుంది ఏదైతే ఈ విశ్వంలో ఉన్న ప్రతి దాన్ని, గ్రహాలను మరియు అన్ని ప్రాణులను కలుపుకొని నాశనం చేస్తుందో. ఈ విశ్వంయొక్క గమనం ఒక ధర్మాన్ని అనుసరిస్తుంది. ఈ నాటి మన ఈ విశ్వంలో, కేవలం మానవ సంతతి ఒక్క జాతే కాదు భ్రష్టు పడడం జరిగింది. అనేకమైన జీవులు ఇప్పటికే ఒక పరిస్థితిని గమనించాయి అది ఏమిటంటే, ఇప్పటి కాలం విషయానికి సంబందించినంతవరకు, అతి సుదీర్ఘమైన కాలం క్రితం ఈ విశ్వంయొక్క అంతరాళాలలో ఒక గొప్ప విస్ఫోటనం జరిగింది. ఈ రోజు, ఖగోళ శాస్త్రజ్ఞులు దీన్ని చూడలేరు ఎందుకంటే మనం అత్యంత శక్తివంతమైన దుర్బిణి ద్వారా ఇప్పుడు చూడగలిగిన సంగతులు 150 వేల కాంతి

సంవత్సరాల వెనుకటివి. ప్రస్తుత జగత్ సంబంధిత వ్యవస్థ యొక్క మార్పులను చూడాలంటే, మనం 150 వేల కాంతి సంవత్సరాలు జరిగే వరకు వేచి ఉండాలి. అది ఒక ఎంతో సుదూరమైన యుగం.

ప్రస్తుతానికి, యావత్తు విశ్వం ఇప్పటికే ఒక గొప్ప మార్పుకు లోను అయింది. ఎప్పుడైనా అటువంటి ఒక మార్పు జరిగింది అంటే, మొత్తం విశ్వంలో ఉన్న అన్ని జీవులు సర్వనాశనం చేయబడతాయి మరియు శిథిలాలుగా మిగిలిపోతాయి. ఇటువంటి పరిస్థితి ఏర్పడిన ప్రతి సారి, కిందటి విశ్వంయొక్క లక్షణాలు మరియు లోపల ఉన్న పదార్థం మొత్తం ధ్వంసం చేయబడాలి. సామాన్యంగా, విస్ఫోటనంవల్ల అన్ని జీవులు చనిపోతాయి. అయినప్పటికీ ప్రతి సారి ఈ పేలుడులో అందరూ తుడిచి పెట్టుకు పోలేదు. సరికొత్త విశ్వంయొక్క పునర్నిర్మాణం అత్యంత ఉన్నత స్థాయిలో ఉన్న గొప్ప జ్ఞానోదయమయిన జీవుల ద్వారా పూర్తయ్యిన తరువాత, విస్ఫోటనం నుండి తప్పించుకున్న వాళ్ళు అక్కడ ఇంకా కొంతమంది ఉంటారు. గొప్ప జ్ఞానోదయం పొందిన జీవులు తమ స్వంత లక్షణాలు మరియు ప్రమాణాలకు అనుగుణంగా ఈ విశ్వాన్ని నిర్మిస్తారు. అందువల్ల, ఇది ఇంతకు ముందటి విశ్వంనుండి ఒక విభిన్నమైన లక్షణాన్ని కలిగి ఉంటుంది.

ఆ విస్ఫోటనం నుండి ఎవరైతే తప్పించుకున్నారో వాళ్ళు పూర్వపు విశ్వంయొక్క లక్షణాలు మరియు సిద్ధాంతాలను వదలకుండా ఈ విశ్వంలో కూడా విషయాలు చేయడం కొనసాగిస్తారు. కొత్తగా నిర్మించబడ్డ విశ్వం విషయాలను చేయడంలో ఆ కొత్త విశ్వంయొక్క లక్షణాలను మరియు సూత్రాలను అనుసరిస్తుంది. ఆ విధంగా విస్ఫోటనం నుండి తప్పించుకున్న వాళ్ళు ఆ విశ్వంయొక్క సూత్రాలతో జోక్యం చేసుకునే దానవులుగా మారిపోతారు. అయినప్పటికీ, వాళ్ళు అంత చెడ్డ వాళ్ళు కాదు ఎందుకంటే వాళ్ళు కేవలం అంతకు ముందటి యుగం విశ్వంయొక్క లక్షణాలకు కట్టుబడి ఉంటున్నారు కాబట్టి. వాళ్ళే ఎవరైతే ప్రజల చేత ప్రస్తావించబడే ఆ దివ్యమైన దానవులు. అయినప్పటికి, వాళ్ళ నుండి మామూలు మనుషులకి ఎటువంటి భయమూ లేదు, మరియు వాళ్ళు మానవులకు హాని తలపెట్టరు కూడా. వాళ్ళు కేవలం తమ సూత్రాలనే అంటిపెట్టుకొని పనిచేస్తారు. గతంలో మామూలు మనుషులు ఈ విషయాన్ని తెలుసుకోకూడదు. తథాగత స్థాయిని దాటిన అనేకమైన బుద్ధులు ఉన్నారని నేను చెప్పాను. ఆ దానవులు దేని లెక్కలోకి వస్తారు? పోల్చి చూస్తే వాళ్ళు చాలా సూక్ష్మం. వృద్ధాప్యం, అనారోగ్యం,

మరియు మరణం ఇవి కూడా దానవులయొక్క స్వరూపాలే, కాకపోతే ఇవి విశ్వంయొక్క లక్షణాలను కాపాడడం కోసం సృష్టించబడ్డాయి.

బౌద్ధమతం సంసారం అనేదాన్ని నమ్ముతుంది, ఇది *అసురుల* [3] గురించి ప్రస్తావన తీసుకువస్తుంది. నిజానికి ఇది విభిన్న పరిమాణాల్లో జీవుల గురించి ప్రస్తావన, కాని వాళ్ళు మానవులయొక్క జన్మసిద్ధ స్వభావాన్ని కలిగి ఉండరు. ఒక మహా జ్ఞానోదయమయిన మనిషికి, వాళ్ళు ఒక చాలా కింది స్థాయిలో ఉన్నట్టు మరియు చాలా అసమర్థులు అన్నట్టుగా. అయినప్పటికి మామూలు మనుషుల దృష్టిలో వాళ్ళు చాలా భయంకరంగా ఉంటారు ఎందుకంటే వాళ్ళకి ఒక కొంత మొత్తం శక్తి ఉంటుంది కాబట్టి. వాళ్ళు మామూలు మనుషులను జంతువులుగా పరిగణిస్తారు, అందుకే వాళ్ళు మనుషులను తినడానికి ఇష్టపడతారు. ఇటీవల కాలంలో వాళ్ళు కూడా *ఛిగొంగ్* నేర్పించడానికి బయటకి వచ్చారు. ఇవి ఎటువంటి విషయాలను కలిగి ఉంటాయి? వీళ్ళు మానవులవలె ఎలా కనబడగలరు? వాళ్ళు భయంకరంగా ఉంటారు. ఒక్కసారి వాళ్ళ విషయాలను నేర్చుకుంటే, మీరు వాళ్లతో వెళ్లి వాళ్ళ జాతిగా మారిపోవాలి. *ఛిగొంగ్* సాధనలో, కొంతమంది జనం చెడు ఆలోచనలు కలిగి ఉండి వాళ్ళ యొక్క మానసిక స్థితితో అంగీకరిస్తే, వాళ్ళు వచ్చి వీళ్లకి నేర్పిస్తారు. ఒక ధర్మభద్ధమైన మనస్సు ఒక వంద దుష్టత్వాలను అణగదొక్కగలదు. మీరు దేన్ని కోరుకోకుండా ఉంటే ఎవ్వరూ మిమ్మల్ని కదిలించడానికి ధైర్యం చేయరు. మీరు ఒక దుష్ట ఆలోచనను అభివృద్ధి చేసినా లేక ఏదైనా చెడు విషయం వెంట వెళ్లినా, వాళ్ళు చేయూతనివ్వడానికి వస్తారు, మరియు మీరు ఒక రాక్షస కృషి సాధనను అనుసరిస్తారు. ఇటువంటి సమస్య ఏర్పడవచ్చు.

ఇంకొక పరిస్థితిని "తెలియకుండా ఒక దుష్ట కృషి సాధన చేయడం" అని అంటారు. "తెలియకుండా ఒక దుష్ట కృషి సాధన చేయడం" అంటే ఏమిటి? ఇది ఒకరు తమకు తెలియకుండానే ఒక దుష్ట మార్గాన్ని సాధన చేయడం. ఈ సమస్య చాలా సామాన్యమైనది మరియు ఎంతో విస్తృతమైన దీనూ. ఇంతకుముందు రోజు నేను చెప్పినట్టుగా, చాలామంది మనుషులు *ఛిగొంగ్* యొక్క సాధన మనస్సులో తప్పుడు ఆలోచనలు పెట్టుకొని చేస్తారు. వాళ్ళు అక్కడ నిలబడి వ్యాయామం చేస్తూ వాళ్ళ యొక్క కాళ్లు చేతులు అలసటతో వణుకుతూ వున్నా గాని, వాళ్ళ మనసు మాత్రం విశ్రాంతి తీసుకోదు. ఒకరు ఆలోచిస్తున్నారు: "ధరలు పెరిగిపోతున్నాయి.

[3] అసురులు(*asura*)—"అపకార బుద్ధి గల ఆత్మ" (సంస్కృతం నుండి).

వ్యాయామం పూర్తిచేసిన తరువాత దుకాణానికి వెళ్లాలి. నేను త్వరగా వెళ్లకపోతే అన్ని సామాన్లు ఇంకా ఖరీదై పోతాయి." ఇంకొక వ్యక్తి ఆలోచిస్తాడు: "పని ప్రదేశంలో ఇళ్లు కేటాయిస్తున్నారు. నాకూ ఒకటి వస్తుందా? అపార్ట్‌మెంట్లు కేటాయించే అధికారికి నాకు ఎప్పుడూ చుక్కెదురే." దీని గురించి ఎక్కువగా ఆలోచించే కొలది అతనికి కోపం పెరిగిపోతూ ఉంటుంది: "అతడు నాకు తప్పకుండా ఇల్లు కేటాయించడు. అతగాడితో నేను ఎలా పోరాడాలి..." అన్ని ఆలోచనలు ముసురుకుంటాయి. నేను ఇంతకుముందు చెప్పినట్టు, వాళ్ళు కుటుంబ విషయాలనుండి దేశ వ్యవహారాలు అన్నిటి గురించి వ్యాఖ్యానిస్తారు. ఇబ్బందికరమైన విషయాలను గురించి మాట్లాడినప్పుడు, వాళ్ళకి ఇంకా కోపం ఎక్కువ అవుతుంది.

ఛిగొంగ్ సాధనలో ఎవరైనా *డ* కి ప్రాముఖ్యత ఇవ్వాల్సిన అవసరం ఉంది. వ్యాయామం చేసేటప్పుడు, మీరు మంచి విషయాలను గురించి ఆలోచించకపోయినా, కనీసం చెడు విషయాలను గురించి ఆలోచించకూడదు. మీరు దేని గురించి ఆలోచించకపోతే అన్నింటికంటే మంచిది. ఇది ఎందుకంటే తక్కువ-స్థాయి *ఛిగొంగ్* సాధన సమయంలో, ఒక పునాది అనేది తప్పకుండా వేయాలి. ఈ పునాది ఒక కీలకమైన పాత్రను పోషిస్తుంది, ఎందుకంటే మానవ మానసిక కార్యక్రమాలనేవి ఎంతో ముఖ్యమైన భాగాన్ని పోషించవలసి ఉంది కాబట్టి. దాని గురించి ఆలోచించండి, అందరు: మీ *గొంగ్* కి మీరు ఏం జతచేస్తున్నారు? మీరు ఏదైతే సాధన చేస్తున్నారో అది మంచి ఎలా కాగలదు? అది నల్లగా ఉండకుండా ఎలా ఉండగలదు? *ఛిగొంగ్* సాధన చేసే వాళ్ళు ఎవరైతే ఉన్నారో వాళ్లలో ఎంతమంది ఇటువంటి విధమైన ఆలోచనలు లేకుండా ఉంటున్నారు? మీరు *ఛిగొంగ్* ఎల్ల కాలము సాధన చేసినా గాని, మీ రోగాలు మటుమాయం ఎందుకు కాలేదు? కొంత మందికి వ్యాయామ స్థలంలో అటువంటి చెడు ఆలోచనలు లేకపోయినా, వాళ్ళు ఎల్లప్పుడూ అతీంద్రియ సామర్థ్యాలకు బంధంతో, దీని కోసమో లేక దాని కోసమో యత్నంతో, విభిన్నమైన మనస్తత్వాలతో, మరియు రకరకాల బలమైన కోరికలతో *ఛిగొంగ్* సాధన చేస్తుంటారు. నిజానికి, వాళ్ళు ఇప్పటికే తెలియకుండానే దుష్ట కృషి సాధన చేసి ఉన్నారు. మీరు ఈ వ్యక్తి దుష్ట మార్గాన సాధన చేస్తున్నాడని అంటే, అతడు లేక ఆమె బాధపడతారు: "ఎంతో పేరుగాంచిన *ఛిగొంగ్* గురువు నాకు నేర్పించాడు." కాని ఆ పేరుగాంచిన *ఛిగొంగ్* గురువు నిన్ను *డ* కు విలువ ఇవ్వమని చెప్పాడు. నువ్వు అది చేసావా? *ఛిగొంగ్* సాధన చేసేటప్పుడు, నువ్వు ఎల్లప్పుడూ కొన్ని చెడు ఆలోచనలు తెచ్చుకుంటావు. నువ్వు ఎలా అనగలుగుతావు సాధన నుండి నువ్వు మంచి విషయాలతో బయటపడతానని? ఇదీ ఇక్కడి సమస్య, మరియు ఇదే తెలియకుండా

దుష్ట కృషి సాధన చేయడం - ఇది ఏదైనా మరీ సామాన్యం.

ఒక స్త్రీ మరియు పురుషుడి జంట కృషి

సాధకుల సమాజంలో, స్త్రీ మరియు పురుషులయొక్క జంట కృషి అని పిలవబడే ఒక కృషి సాధన ఉంది. బహుశ మీరు టిబెటియ తాంత్రిజం (Tibetan Tantrism) యొక్క కృషి సాధనను చూసే ఉంటారు, ఎక్కడైతే, ఒక బుద్ధ విగ్రహంలోగాని లేక చిత్రపటంలోగాని ఒక పురుష ఆకారం కృషి సాధన చేస్తూ, ఒక స్త్రీ శరీరాన్ని పట్టుకొని ఉంటాడు. ఆ పురుష ఆకారం కొన్నిసార్లు ఒక బుద్ధుడిని పోలి ఉంటుంది, మరియు ఆయన ఒక నగ్నంగా ఉన్న ఒక స్త్రీని పట్టుకొని ఉంటాడు. కొన్ని బహుశ వజ్రుని యొక్క స్వరూపంలో ఉన్న గోవు-తల మరియు గుర్రం-ముఖంతో కొన్ని బుద్ధుడి యొక్క రూపాంతరాలు కావచ్చు, ఇక్కడ కూడా వివస్త్రగా ఉన్న ఒక స్త్రీని ఎత్తుకొని. ఇది ఇలా ఎందుకు ఉంటుంది? ముందుగా ఈ విషయాన్ని అందరికి వివరిస్తాం. మనయొక్క గ్రహం మీద కన్ఫ్యూజినిజం (Confucianism) ద్వారా ప్రభావితం అయినవాళ్ళు కేవలం చైనీయులు మాత్రమే కాదు. కొన్ని వందల సంవత్సరాల క్రితం మన యావత్తు మానవ జాతి సమానమైన నైతిక విలువలను కలిగి ఉండేది. అందువల్ల ఈ కృషి సాధన నిజానికి మనయొక్క ఈ గ్రహం నుండి వచ్చింది కాదు. ఇది ఇంకొక గ్రహం నుండి వచ్చింది, కాని ఈ పద్ధతి నిజంగానే ఒకరికి కృషి సాధన చేసే అవకాశాన్ని కల్పిస్తుంది. ఈ కృషి సాధన చైనాలో ఆ కాలంలో పరిచయం చేసినప్పుడు, అది స్త్రీ పురుషుల జంట కృషిని కలిగి ఉండడం మరియు ఒక రహస్య సాధన కావడం అనేటువంటి కచ్చితమైన కారణాలవల్ల ఇది చైనా ప్రజలకు వంటబట్టలేదు. అందువల్ల ఇది హాన్ ప్రదేశంలో *టాంగ్* సామ్రాజ్యం యొక్క *హ్వాంగ్* కాలంలో చక్రవర్తి ద్వారా నిషేధించబడింది. ఇది హాన్ ప్రదేశంలో బోధించబడకుండా నిషేధించడమైనది మరియు ఆ కాలంలో *టాంగ్* తాంత్రిజం అని పిలవబడేది. అయితే ఇది టిబెట్ యొక్క విశిష్టమైన పరిసరాల్లో ప్రచారం చేయబడింది, ఇది ఒక ప్రత్యేకమైన ప్రదేశం. వాళ్ళు కృషి సాధన ఈ విధంగా ఎందుకు చేస్తారు? స్త్రీ మరియు పురుషుని యొక్క జంట కృషి అనేది పరస్పర పరిపూర్ణత పరస్పర కృషి కోసం *యిన్* ను *యాంగ్* కు పూరణగా సేకరించడానికి మరియు *యాంగ్* కు *యిన్* ను పూరణగా సేకరించడానికి , *యిన్* మరియు *యాంగ్* ను సమతుల్యం చేసే ధ్యేయాన్ని సాధించే అవకాశాన్ని కల్పించడం కోసము.

బుద్ధ పాఠశాల లేక ధావో పాఠశాల ముఖ్యంగా ధావో సిద్ధాంతమైన *యిన్* మరియు *యాంగ్*, ప్రకారం మనకు తెలిసిందేమిటంటే, ఒక మానవ శరీరం స్వతఃసిద్ధంగా *యిన్* మరియు *యాంగ్* ను కలిగి ఉంటుందని. ఎందుకంటే ఒక మానవ శరీరం *యిన్* మరియు *యాంగ్* ను కలిగి ఉంది కాబట్టి, కృషి సాధన ద్వారా అది రకరకాల అతీంద్రియ సామర్థ్యాలను మరియు చిరంజీవ శిశువు, కృషి చేయబడ్డ శిశువులు, ఫాషన్, మొదలగు జీవులను అభివృద్ధి చేయగలదు. *యిన్* మరియు *యాంగ్* ఉండడం కారణంగా, ఒకరు కృషి ద్వారా అనేకమైన జీవులు, *దన్ త్యేన్* లో పెరగగలవు ఒకరి యొక్క శరీరం పురుష లేక ఆడ అనే ప్రమేయం లేకుండా—అది ఒక్కటే. ఈ సూత్రంలో నిజంగానే అర్థం ఉంది. ధావో పాఠశాల సాధారణంగా శరీరం పై భాగాన్ని *యాంగ్* గాను మరియు కింది భాగాన్ని *యిన్* గాను పరిగణిస్తారు. కొంతమంది వెనుక భాగాన్ని *యాంగ్* మరియు ముందు భాగాన్ని *యిన్* గా పరిగణిస్తారు. మిగతా వాళ్ళు ఎడమ ప్రక్క *యాంగ్* మరియు కుడి ప్రక్క *యిన్* అని పరిగణిస్తారు. చైనా దేశంలో ఒక నమ్మకం ఉంది అది శరీరం ఎడమ వైపు మగ మరియు కుడి వైపు ఆడ అని, మరియు ఇది కూడా దాన్నుండి చాలా బుద్ధి గల కారణాలతోనే ఉత్పన్నం చేయబడింది. మానవ శరీరం అనేది స్వతఃసిద్ధంగా యిన్ మరియు *యాంగ్* ను కలిగి ఉంటుంది కాబట్టి, *యిన్* మరియు *యాంగ్* యొక్క పరస్పర కలయికతో అది దానంతట అదే *యిన్* మరియు *యాంగ్ యొక్క* సమతుల్యాన్ని సాధించగలదు; ఇది ఈ విధంగా అనేకమైన జీవులకు జన్మని ఇవ్వగలదు.

ఇది ఆ విధంగా ఒక విషయాన్ని విశదీకరిస్తుంది: మగ మరియు ఆడ యొక్క జంట కృషిని ఉపయోగించకుండానే మనం కృషిలో ఇంకా చాలా ఉన్నతమైన స్థాయికి చేరుకోగలమని. ఆడ మరియు మగ యొక్క జంట కృషి పద్ధతిని ఉపయోగించే క్రమంలో, అది అక్రమంగా వాడితే, వాళ్ళు పైశాచిక జోక్యం బారిన పడతారు మరియు అది దుష్ట సాధనగా మారిపోతుంది. తాంత్రిజంలో, ఆడ మగ యొక్క జంట కృషిని చాలా ఉన్నత స్థాయిలో ఉపయోగించాలంటే, సాధువు కాని లామా కాని చాలా ఉన్నతమైన కృషి స్థాయికి తప్పకుండా చేరుకోవాల్సి ఉంది. ఆ సమయంలో, గురువు ఇటువంటి కృషి సాధనలో ఒక వ్యక్తికి మార్గదర్శకం చేయగలడు. ఈ వ్యక్తియొక్క *పిన్ పింగ్* స్థాయి ఎంతో ఉన్నతంగా ఉంది కాబట్టి అతడు దుష్టుడిగా మారకుండా తనని తాను సరిగ్గా నడిపించుకోగలడు. కాని తక్కువ *పిన్ పింగ్* స్థాయి గల వాళ్ళు మాత్రం ఈ పద్ధతిని ఉపయోగించకూడదు.

లేకపోతే ఆ వ్యక్తి తప్పకుండా ఒక దుష్ట సాధనను అనుసరిస్తాడు. పరిమితమైన షిన్ *షింగ్* స్థాయి కారణంగా మరియు అతడు మామూలు మనుషుల యొక్క వ్యామోహాలు మరియు కామం అనేది విడిచిపెట్టని కారణంగా, అతని షిన్ *షింగ్* కొలబద్ద అక్కడే ఉంటుంది, మరియు అది ఉపయోగిస్తే తప్పకుండా చెడుతుంది. అందువల్ల, మేం చెప్పాము ఏమిటంటే క్రమరహితంగా తక్కువ స్థాయిలో వ్యాప్తి చేసినప్పుడు, ఇది ఒక దుష్ట సాధన బోధించినట్టు అవుతుందని.

ఈ మధ్య కొన్ని సంవత్సరాలుగా కొంత మంది ఛిగొంగ్ గురువులు ఆడ మరియు మగ యొక్క జంట కృషిని బోధిస్తున్నారు. దీంట్లో అంత వింత ఏముంది? మగ మరియు ఆడ యొక్క జంట కృషి ధావో పాఠశాల యొక్క సాధనలో కూడా ప్రత్యక్షం అయ్యింది. అదనంగా, ఇది ఈనాడు ప్రారంభం కాలేదు, ఇది టాంగ్ సామ్రాజ్యంలో ఆరంభం అయ్యింది. ఆడ మరియు మగ యొక్క జంట కృషి ధావో పాఠశాలలో ఎలా ఉంటుంది? ధావో పాఠశాలలో *టైజీ* సూత్రం ప్రకారం, మానవ శరీరం స్వతఃసిద్ధంగా *యిన్* మరియు *యాంగ్* ను కలిగి ఉన్న ఒక చిన్న విశ్వం. అన్ని స్వచ్ఛమైన, గొప్ప ధర్మభద్ధమైన బోధనలు ఎంతో అతి దీర్ఘమైన కాలం నుండి కిందికి సంప్రాప్తం చేయబడుతున్నాయి. తోచినట్లుగా ఎటువంటి మార్పులు లేక చేర్పులు అయినా చేస్తే ఆ ప్రత్యేకమైన సాధన పాఠశాలను నాశనం చేస్తాయి మరియు కృషి సాధనను పూర్తి చేసే ఉద్దేశ్యాన్ని సాధించకుండా చేస్తుంది. అందుకే మీ సాధనలో ఆడ మగ యొక్క జంట కృషి అనేది లేకపోతే, మీరు ఎన్నడు కృషిలో దాన్ని చేయకూడదు. లేకపోతే, మీరు తప్పుదారి పట్టి సమస్యలను ఎదుర్కుంటారు. ముఖ్యంగా మన ఫాలున్ దాఫా పాఠశాలలో, ఆడ మరియు మగ యొక్క జంట కృషి అనేది లేదు, మనకు దాని అవసరం కూడా లేదు. ఈ విషయాన్ని మేము ఈ విధంగానే చూస్తాము.

మనస్సు మరియు శరీరంయొక్క కృషి

మనస్సు మరియు శరీరంయొక్క కృషి గురించి ఇప్పటికే మీ అందరికి వివరించబడింది. మనస్సు మరియు శరీరాన్ని కృషి చేయడం అనేది ఒకరి యొక్క షిన్ *షింగ్* ను మరియు అదే సమయంలో ఒకరి యొక్క శరీరాన్ని కూడా కృషి చేయడాన్ని సూచిస్తుంది. ఇంకొక మాటలో చెప్పాలంటే, *బెన్ టీ* (benti) అనేది రూపాంతరం చేయబడుతుంది. రూపాంతరం చేయబడే ప్రక్రియలో, మానవ కణాలు క్రమంగా ఆ ఉన్నత-శక్తి పదార్థంద్వారా భర్తీ చేయబడతాయి, మరియు వయస్సు పెరగడం అనేది

నెమ్మదిస్తుంది. ఒకరి యొక్క శరీరం క్రమంగా యౌవనానికి తిరిగి వెళుతున్నట్లు కనిపిస్తుంది మరియు క్రమమైన రూపాంతరానికి లోనై చివరికి అది పూర్తిగా ఉన్నత-శక్తి పదార్థం ద్వారా భర్తీ చేయబడుతుంది. ఈ సమయానికి ఈ వ్యక్తియొక్క శరీరం అప్పటికే ఇంకొక రకమైన పదార్థంతో ఉన్న శరీరముగా రూపాంతరం చెంది ఉంటుంది. ఆ శరీరం నేను ఇంతకుముందు చెప్పినట్టుగా పంచ భూతములను అధిగమిస్తుంది. ఇది పంచ భూతములకే పరిమితమై ఉండకపోవడం వల్ల ఆ వ్యక్తియొక్క శరీరం ఇకపై క్షీణించబోదు.

దేవాలయాల్లో కృషి సాధన అనేది కేవలం మనస్సు యొక్క కృషిని గురించి వ్యవహరిస్తుంది, అందుకే అది వ్యాయామాలు నేర్పించదు లేక శరీరాన్ని కృషి చేయదు. దీనికి నిర్వాణం అనేది అవసరం, శాక్యముని బోధించిన పద్ధతికి నిర్వాణం అవసరం. శాక్యముని స్వయంగా గొప్ప, ఉన్నత-స్థాయి ధర్మాన్ని కలిగి ఉన్నాడు, మరియు ఆయన తన *బెన్ టీ* ను పూర్తిగా ఉన్నత-స్థాయి శక్తి పదార్థంగా రూపాంతరం చేయగలిగి దాన్ని తన వెంట తీసుకుని వెళ్లిపోగలడు. ఈ కృషి సాధన పద్ధతిని ఇక్కడ వదిలి వెళ్లడానికి, అయన, తనంతట తాను నిర్వాణ మార్గాన్ని ఎంచుకున్నాడు. ఈ విధంగా ఎందుకు బోధించాడు? జనం చాతనైనంత మేరకు బంధాలను, అన్నింటినీ, చివరికి వాళ్ళ భౌతిక శరీరాలను కూడా విడిచి పెట్టాలని; అన్ని బంధాలు అనేవి త్యజించబడాలనే ఉద్దేశ్యంతో, ఆయన అలా చేశాడు. ఎంత ఎక్కువగా కుదిరితే అంత ఎక్కువగా జనం దీన్ని సాధించేలా చేయడానికే, ఆయన నిర్వాణ మార్గాన్ని ఎంచుకున్నాడు. అందువలన, చరిత్ర అంతటా బౌద్ధమత సాదువులు అందరు నిర్వాణ మార్గాన్నే ఎంచుకున్నారు. నిర్వాణానికి అర్థం ఒక సాధువు మరణించినప్పుడు అతడు తన భౌతిక శరీరాన్ని త్యజించి వేస్తాడు, మరియు అతని స్వంత ప్రథమ ఆత్మ అతని *గొంగ్* తోపాటు అధిరోహణ చేస్తుంది.

ధావో పాఠశాల శరీరాన్ని కృషి చేయడాన్ని ఉద్ఘాటిస్తుంది. ఎందుకంటే ఇది శిష్యులను ఎంచుకుంటుంది మరియు అన్ని జీవులకు ముక్తిని ప్రసాదించదు కాబట్టి, దీనికి ఎంతో విశిష్టతను కలిగిన శిష్యులు ఉంటారు. అందువల్ల అది ప్రాణాన్ని కృషి ఎలా చెయ్యాలి అనే దానికి తంత్రాలు మరియు సంగతులను బోధిస్తుంది. అయినా బుద్ధ పాఠశాలయొక్క ఈ ప్రత్యేకమైన కృషి సాధనలో, మరియు ముఖ్యంగా బౌద్ధమతం విషయంలో, ఇవి నేర్పబడవు. బుద్ధ పాఠశాలలో అన్ని సాధనలు దీన్ని నేర్పకుండా ఉండవు. బుద్ధ పాఠశాలలో ఇంకా అనేకమైన ఉన్నత-స్థాయి సాధనలు కూడా దీన్ని బోధిస్తాయి. మన సాధన యొక్క పాఠశాల దీన్ని బోధిస్తుంది. మన *ఫాలున్ దాఫా* కు *బెన్ టీ* మరియు చిరంజీవ శిశువు వీటి రెండింటి యొక్క అవసరము

ఉంది; ఇవి రెండు విభిన్నం. చిరంజీవ శిశువు అనేది కూడా ఒక ఉన్నత-శక్తి పదార్థంచేత తయారైన శరీరం, కాని దాన్ని క్రమరహితంగా మనయొక్క ఈ పరిమాణంలో చూపడానికి కుదరదు. ఈ పరిమాణంలో ఒక సామాన్య మానవుని స్వరూపాన్ని ఒక దీర్ఘకాల వ్యవధి వరకు ఉంచుకోడానికి, మనకు మన *బెన్ టీ* తప్పకుండా ఉండాలి. అందువల్ల ఈ *బెన్ టీ* యొక్క రూపాంతరం తరువాత, దాని యొక్క అణుసంబంధిత అమరికలు అనేవి మార్పు చెందవు, దాని యొక్క కణాలు ఉన్నత-శక్తి పదార్థం చేత భర్తీ చేయబడినా గాని. ఆ విధంగా ఈ శరీరం ఒక సామాన్య మానవుని శరీరానికి అంత విభిన్నంగా కనిపించదు. ఇంకా ఇక్కడ ఒక వ్యత్యాసం ఉంది: అనగా, ఈ శరీరం ఇతర పరిమాణాల్లోకి ప్రవేశించగలదు.

శరీరాన్ని మరియు మనస్సుని రెండిటిని కృషి చేసే సాధనలు ఒకరిని చూడటానికి చాలా వయస్సు తక్కువ ఉన్నట్టుగా కనిపించేలా చేస్తాయి, ఒకరు ఒకరి యొక్క అసలైన వయస్సుకంటే బొత్తిగా వ్యత్యాసంగా కనబడతారు. ఒక రోజు ఒక ఆమె నన్ను అడిగింది "గురువుగారు నా వయస్సు ఎంత ఉంటుందని మీరు అనుకుంటున్నారు?" నిజానికి ఆమె వయస్సు డెబ్భై సంవత్సరాలకు దగ్గర పడుతుంది, కేవలం నలభై ఏళ్ళకు పైన ఉన్నట్టుగా కనబడుతుంది. ఆమె ముఖం మీద ఒక్క ముడత కూడా లేదు, ఆమె తెల్లని గులాబీ వర్ణంతో వెలిగిపోతూ ఉంది. ఆమె డెబ్భై సంవత్సరాలకు దగ్గర పడుతున్న మనిషిలా అనిపించనే లేదు. మన ఫాలున్ దాపా సాధకులకు ఇలా జరుగుతుంది. ఒక హాస్య విషయం, వయస్సులో ఉన్న ఆడవాళ్ళు ఎప్పుడు ముఖానికి మేకప్ వేసుకోడానికి ఇష్టపడతారు మరియు తమ వర్ణాన్ని తెల్ల గాను ఇంకా చక్కగా చూసుకోవాలని కోరుకుంటారు. మీరు మనస్సు మరియు శరీరంయొక్క కృషిని స్వచ్ఛంగా అనుసరిస్తే, మీరు ప్రకృతి సిద్ధంగానే ఆ ధ్యేయాన్ని సాధించగలరని నేను చెప్పగలను. అనుమానం లేకుండా మీరు అలంకరణ సామగ్రి ఉపయోగించవలసిన అవసరమే ఉండదు. ఇంతకంటే ఎక్కువ ఇటువంటి ఉదాహరణలని మనము ఇవ్వము. పూర్వం, రకరకాల ఉద్యోగాల్లో నాతో పోలిస్తే వయస్సులో పెద్దవాళ్లైన నా సహోద్యోగులు ఉండడంవల్ల, నన్ను చిన్నవాడిగా చూసే వాళ్ళు. ఈ రోజుల్లో విషయాలు అనేవి బాగుపడుతున్నాయి, పోల్చి చూస్తే అన్ని వృత్తుల్లోను ఎక్కువ మంది యౌవనంలో ఉన్నవాళ్లే ఉంటున్నారు. నేను ఇంకా కుర్రవాణ్ణి ఏమీ కాదు. నేను యాభైకి దగ్గర పడుతున్నాను, నాకు ఇప్పటికే నలభై-మూడు ఏళ్ళు.

ఫాషన్

ఒక బుద్ధుని విగ్రహం చుట్టూ ఒక క్షేత్రం ఎందుకు ఉంటుంది? చాలామంది దీనికి సమాధానం చెప్పలేరు. కొంతమంది అంటారు: "ఒక బుద్ధుని విగ్రహానికి క్షేత్రం ఉంటుంది ఎందుకంటే సాదువులు దానికి శాస్త్రాలు వల్లిస్తారు కాబట్టి." మరో విధంగా చెప్పాలంటే, ఆ క్షేత్రం దాని ముందు సాదువులు చేసే కృషి సాధన నుండి వస్తుంది. ఇది సాదువుల యొక్క కృషి సాధన నుండి కావచ్చు లేక ఇంకేదైనా కావచ్చు, ఏది ఏమైనా, ఈ శక్తి వెదజల్ల బడి ఉండాలి మరియు దిశాత్మకం కాకుండా. ఆ దేవాలయంయొక్క నేల, కప్పు, మరియు గోడలూ, మొత్తం అదే క్షేత్రాన్ని కలిగి ఉండాలి. అయితే బుద్ధుని విగ్రహం మీద క్షేత్రం మాత్రమే అంత శక్తివంతంగా ఎందుకు ఉండాలి? అతి ముఖ్యంగా ఒక సుదూరమైన పర్వతం మీద, లేక గుహలోని లేక ఒక రాతి మీద ఉన్న బుద్ధుని విగ్రహం మీద, అక్కడ సాధారణంగా ఒక క్షేత్రం ఉంటుంది. ఈ క్షేత్రం అక్కడ ఎందుకు ఉంది? కొంతమంది దీన్ని అటు లేక ఇటు వివరిస్తారు కాని స్పష్టంగా వివరించలేరు. నిజానికి ఒక బుద్ధుని విగ్రహం ఒక క్షేత్రాన్ని ఎందుకు కలిగి ఉంటుందంటే అది దాని లోపల ఒక గొప్ప జ్ఞానోదయమైన వ్యక్తి యొక్క ఫాషన్ ను కలిగి ఉంటుంది కాబట్టి. ఆ గొప్ప జ్ఞానోదయం పొందిన వ్యక్తియొక్క ఫాషన్ అక్కడ ఉంది కావున దానికి శక్తి అనేది ఉంది.

అది శాక్యముని కానివ్వండి లేక బోధిసత్వ అవలోకితేశ్వర [4] కానివ్వండి, వాళ్ళు చరిత్రలో నిజంగానే ఉండి ఉంటే—దాని గురించి ఆలోచించండి, అందరూ—వాళ్ళ కృషి సాధన క్రమంలో వాళ్ళు కూడా సాధకులే కద? ఒక వ్యక్తి అత్యంత ఉన్నత స్థాయిలో ముల్లోకాతీత-ఫా యొక్క కృషి సాధన చేసినప్పుడు, అతడు లేక ఆమె ఫాషన్ ను అభివృద్ధి చేస్తారు. ఫాషన్ అనేది ఒకరి యొక్క దన్ త్యేన్ ప్రాంతంలో జన్మిస్తుంది ఫా మరియు *గొంగ్* చేత తయారు చేయబడుతుంది. అది ఇతర పరిమాణాల్లో ప్రత్యక్షం అవుతుంది. ఫాషన్ కి ఒక వ్యక్తి యొక్క శక్తి అనేది చాలా మేరకు ఉంటుంది, కాని దాని యొక్క మనస్సు మరియు ఆలోచనలు ఆ వ్యక్తి ద్వారానే నియంత్రణ చేయబడుతుంటాయి. అయితే ఫాషన్ కూడా ఒక పూర్తి, స్వతంత్రమైన మరియు యదార్థమైన ప్రాణి. అందువల్ల, అది దానికి అది స్వతంత్రంగా ఏదైనా చేయగలదు. ఫాషన్ అనేది ఆ వ్యక్తియొక్క ప్రధాన చైతన్యం ఏదైతే చేయమంటుందో కచ్చితంగా దాన్నే చేస్తుంది. ఒక వ్యక్తి ఏదైనా ఒక నిర్దిష్ట మార్గంలో చేస్తే, అతడు లేక

[4] బోధిసత్వ అవలోకితేశ్వర(Bodhisattva Avalokitesvara)—ఆమెయొక్క దయా గుణానికి ప్రసిద్ధి గాంచింది, ఈమె సంపూర్ణానంద స్వర్గంలో ఇద్దరు పెద్ద బోధిసత్వల్లో ఒకరు.

ఆమె ఫాషన్ కూడా అదే చేస్తుంది; ఇదే మనం సూచించే ఫాషన్. నేను చెయ్యాలి అనుకునేవి అన్ని నా ఫాషన్ చేయగలదు, ఎటు వంటివి అంటే నిజమైన సాధకుల శరీరాలను సరిదిద్దే టువంటి పనులు. ఫాషన్ అనేది ఒక సామాన్య మానవుడి శరీరాన్ని కలిగి ఉండదు కాబట్టి, అది ఇతర పరిమాణాల్లోనే దాన్ని అది వ్యక్త పరచుకుంటుంది. దాని యొక్క శరీరం ఒక స్థిరమైంది, ఏదైతే మార్పు చెందిందో కాదు; ప్రత్యామ్నాయంగా, అది పెద్దదిగా లేక చిన్నదిగా మారగలదు. కొన్నిసార్లు, అది చాలా పెద్దది అయిపోతుంది, ఎంత పెద్దది అంటే ఒకరు దాని యొక్క మొత్తం తలని చూడలేరు. కొన్నిసార్లు అది చాలా చిన్నదిగా మారిపోతుంది, ఒక కణంకన్నా ఇంకా చిన్నగా.

ప్రాణ ప్రతిస్థాపన

ఒక కర్మాగారంలో తయారు చేసిన ఒక బుద్ధ విగ్రహం కేవలం ఒక కళాత్మకమైన శిల్పం మాత్రమే. "ప్రాణ ప్రతిస్థాపన" ఒక బుద్ధ విగ్రహంలోకి ఒక బుద్ధుని ఫాషన్ ను ఆహ్వానించి ఏదైతే ఆ తరువాత మామూలు మనుషుల మధ్య ఒక ప్రత్యక్షమైన శరీరంగా పూజించబడుతుందో ఆ ఉద్దేశంతో చేసేది. కృషి సాధనలో, ఒక సాధకుడు ఈ గౌరవ పూర్వకమైన హృదయం కలిగి ఉన్నప్పుడు, బుద్ధ విగ్రహంపై ఉన్న ఆ ఫాషన్ ఈ వ్యక్తి కోసం ఫా ను పరిరక్షిస్తుంది, అతడిని లేక ఆమెను చూసుకుంటుంది మరియు రక్షణ కల్పిస్తుంది. అదే ప్రాణ ప్రతిస్థాపన యొక్క నిజమైన ధ్యేయం. ఇది కేవలం సాంప్రదాయకమైన ప్రాణ ప్రతిస్థాపన ఆచార కర్మకాండలో ధర్మభద్ధమైన ఆలోచనలు ఉచ్చరించడం ద్వారా, ఉన్నత స్థాయిలో ఒక గొప్ప జ్ఞానోదయం పొందిన వ్యక్తి సహాయంతోనే చెయ్యాలి, లేక ఒక చాలా ఉన్నత స్థాయి కృషిలో ఉన్న సాధకుడు ఎవరికైతే ఈ శక్తి ఉందో అతడి సహాయంతో చెయ్యాలి.

ఒక దేవాలయానికి దాని యొక్క బుద్ధుడి విగ్రహం ప్రాణ ప్రతిస్థాపన ప్రక్రియ జరిపించుకోవాల్సిన ఆవశ్యకత ఉంటుంది, మరియు మనుషులు అంటారు ఏమిటంటే ప్రాణ ప్రతిస్థాపన జరగకుండా, ఒక బుద్ధుడి విగ్రహం ఎందుకు పనికిరాదని. ఈనాడు, దేవాలయాల్లో సాదువులు—ఆ స్వచ్ఛమైన గొప్ప గురువులు—అందరూ వెళ్లిపోయారు. గొప్ప సాంస్కృతిక విప్లవం ఆరంభమైనప్పటి నుండి, కొంతమంది ఆ చిన్న సాదువులు ఎవరైతే ఎటువంటి నిజమైన బోధనలు అందుకోలేదో వాళ్ళు ఇప్పుడు మఠాధిపతులు అయిపోయారు. అనేకమైన విషయాలు కింది స్థాయికి ప్రాచుర్యం చేయబడలేదు. మీరు వాళ్లలో ఒకర్ని "ప్రాణ ప్రతిస్థాపన యొక్క ఉద్దేశ్యం ఏమిటి?" అని అడిగితే అతడు అంటాడు: "ప్రాణ ప్రతిస్థాపన చేసిన తరువాత బుద్ధుడి విగ్రహం పనిచేయడం మొదలు పెడుతుంది." అది కచ్చితంగా దేనికి ఉపయోగకరం అనేది స్పష్టంగా చెప్పలేదు,

అందుకే అతను కేవలం ఆ ఆచార కర్మ జరుపుతాడు అంతే. బుద్ధుని విగ్రహంలో ఒక బౌద్ధమత ధర్మ గ్రంథాన్ని ఉంచుతాడు. అప్పుడు అతను ఆ విగ్రహాన్ని ఒక కాగితంతో మూసేస్తాడు మరియు దానికి గ్రంథాలను వల్లిస్తాడు. దీన్ని అతడు ప్రాణ ప్రతిస్థాపన అని అంటాడు, కాని ప్రాణ ప్రతిస్థాపన అనే ధ్యేయం సాధించబడుతోందా? అది అతడు గ్రంథాలను ఎలా వల్లిస్తాడు అనే దాని మీద ఆధారపడి ఉంటుంది. శాక్యముని చెప్పింది ఏమిటంటే తనయొక్క కృషి సాధన యొక్క స్వర్గాన్ని కదిలించాలంటే తప్పకుండా ఒకరు గ్రంథాన్ని ధర్మభద్ధమైన మనస్సు మరియు చెదరని శ్రద్ధతో వల్లించాలని. కేవలం అలాగైతేనే గాని ఒక గొప్ప జ్ఞానోదయం పొందిన వ్యక్తి ఆహ్వానించబడతాడు. మరియు కేవలం ఒక గొప్ప జ్ఞానోదయం పొందిన వ్యక్తియొక్క ఫాషన్ బుద్ధుని విగ్రహం మీదకి చేరుకున్నప్పుడే ప్రాణ ప్రతిస్థాపన అనే ధ్యేయం పూర్తి కాగలదు.

అక్కడ గ్రంథాన్ని వల్లిస్తూ ఉండగా, కొంతమంది సాదువులు మనస్సులో ఇలా అనుకుంటున్నారు: “ప్రాణ ప్రతిస్థాపన అయ్యిన తరువాత, నాకు ఎంత డబ్బు ఇస్తారో?” లేక గ్రంథాలు వల్లిస్తున్నప్పుడు వాళ్ళు: “ఫలానా ఫలానా వాళ్ళు నన్ను చాలా దారుణంగా చూస్తారు.” వాళ్ళకి పరస్పర సంఘర్షణలు కూడా ఉంటాయి. ఇది ధర్మం-ముగింపుకు వచ్చే కాలం. ఇటువంటి వైపరీత్యం ఉందని నిరాకరించలేం. మనం ఇక్కడ బౌద్ధమతాన్ని విమర్శించడం లేదు. ఈ ధర్మం-అంతం అయ్యే కాలంలో కొన్ని దేవాలయాలు అసలు ప్రశాంతంగానే లేవు. ఒకరి మనసు నిండా ఇలాంటి విషయాలే ఉండి మరియు అటువంటి చెడు ఆలోచనలు వ్యక్తం చేస్తుంటే, ఒక గొప్ప జ్ఞానోదయం పొందిన వ్యక్తి ఎందుకు వస్తాడు? అప్పుడు ప్రాణ ప్రతిస్థాపన అనే ధ్యేయం సాధించే అవకాశం ససేమిరా లేదు. కాని ఇది నిర్దిష్టం కాదు, ఎందుకంటే ఇక్కడ కొన్ని మంచి దేవాలయాలు మరియు ధావో మత మఠాలు ఉన్నాయి కాబట్టి.

ఒక నగరంలో, నేను ఒక సాదువుని చూసాను ఎవరికైతే చాలా నల్లని చేతులు ఉన్నాయో. అతడు గ్రంథాన్ని బుద్ధుడి విగ్రహంలో ఉంచాడు మరియు నిర్లక్ష్యంగా మూసివేసాడు. కొన్ని పదాలు గొణిగిన తరువాత, ప్రాణ ప్రతిస్థాపన ప్రక్రియ ముగిసిపోయింది. ఆ తరువాత అతడు ఇంకొక బుద్ధుని విగ్రహాన్ని తీసుకుని మరలా కొన్ని పదాలు గొణిగాడు. అతడు ప్రాణ ప్రతిస్థాపన చేసిన ప్రతి సారి నలభై యుయన్లు వసూలు చేశాడు. ఈ రోజుల్లో సాదువులు ప్రాణ ప్రతిస్థాపనను వ్యాపారీకరణ చేసి దానిపై డబ్బు సంపాదించుకున్నారు. దాన్ని ఒక్కసారి చూసిన తరువాత, ప్రాణ ప్రతిస్థాపన అనేది జరగలేదని నేను కనుగొన్నాను ఎందుకంటే అతడు దాన్ని చేయలేడు కాబట్టి. ఈ రోజుల్లో సాదువులు ఇటువంటి పనులు కూడా చేస్తున్నారు. నేను ఇంకా ఏం చూసాను? ఒక వ్యక్తి,

ఒక లౌకిక బౌద్ధ మతస్థుడిలా ఉన్నాడు ఒక దేవాలయంలో ఒక బుద్ధుని విగ్రహానికి ప్రాణ ప్రతిష్ఠాపన చేస్తున్నాడంట. అతడు ఒక అద్దాన్ని ఎండలో ఉంచి దాని నుండి ప్రతిబింబించే సూర్యరశ్మిని బుద్ధుని విగ్రహం మీదకి ప్రసరింపజేశాడు. ఆ తరువాత ప్రాణ ప్రతిష్ఠాపన ముగిసిపోయిందని ప్రకటించాడు. ఇది ఒక పరిహాసంగా మారిపోయింది! ఈ రోజు బౌద్ధమతం ఈ పరిస్థితికి అభివృద్ధి చెందింది, మరియు ఇది ఒక చాలా సర్వసాధారణమైన ఉత్పాతం.

నాన్*జింగ్*[5]లో ఒక పెద్ద కాంస్య బుద్ధ విగ్రహం నిర్మించబడింది, అది హాంగ్ కాంగ్ లో గల లాంటావు ద్వీపం మీద ఉంచబడింది. అది ఒక బ్రహ్మాండమైన బుద్ధ విగ్రహం. ప్రపంచం అంతట నుండి అనేక మంది సాధువులు దానికి ప్రాణ ప్రతిష్ఠాపన చేయటానికి వచ్చారు. వాళ్లలో ఒక సాధువు ఎండలో అద్దం పట్టుకొని బుద్ధుని మొహం మీదకి సూర్యరశ్మి ప్రతిబింబింపజేసి దాన్ని ప్రాణ ప్రతిష్ఠాపన అన్నాడు. ఒక ఘనమైన ఇంతటి గంభీరమైన ఉత్సవంలో, అటువంటి కార్యం నిజంగా జరగడం. నేను అది చాలా శోచనీయమని భావిస్తాను! శాక్యముని చెప్పిన దాంట్లో ఆశ్చర్యమే లేదు: "ధర్మం-అంతం అయ్యే కాలానికి, సాధువులు ఇతరులకు ముక్తి ప్రసాదించడాన్ని పక్కన పెడితే తమని తాము రక్షించుకోవడమే కష్టం." దీనికి అదనంగా, చాలామంది సాధువులు బౌద్ధమత గ్రంథాలను తమ స్వంత దృక్పథాల నుండి వివరిస్తారు. మహిళా రాణి మాత యొక్క గ్రంథాలు కూడా దేవాలయాల్లోకి దారితీశాయి. అనేకమైన సంగతులు ఏవైతే బౌద్ధమతం యొక్క సాంప్రదాయకమైన సాధన వస్తువులు కాదో అవి కూడా దేవాలయాల్లోకి ప్రవేశించాయి, ఈ ప్రదేశాలను చాలా అధ్వాన్నంగా మరియు గందరగోళంగానూ మార్చేశాయి. అవశ్యంగా, ఇంకా కొంతమంది స్వచ్ఛంగా కృషి సాధన చేసే వాళ్ళు మరియు చాలా మంచివారైనా సాధువులు కూడా ఉన్నారు. ప్రాణ ప్రతిష్ఠాపన అనేది నిజానికి ఒక గొప్ప జ్ఞానోదయం పొందిన వ్యక్తియొక్క ఫొషన్ ను ఆహ్వానించి బుద్ధ విగ్రహం మీద ఉండేలా చేయడానికే. ఇదే ప్రాణ ప్రతిష్ఠాపన.

అందుకే ఈ బుద్ధ విగ్రహానికి ప్రాణ ప్రతిష్ఠాపన సఫలంగా జరగకపోతే, దాన్ని పూజించడం చేయకూడదు. అది పూజింపబడింది అంటే, తీవ్రమైన పరిణామాలు జరుగుతాయి. ఆ తీవ్రమైన పరిణామాలు ఏమిటి? ఈ రోజు, ఎవరైతే మానవ శరీరాన్ని అధ్యయనం చేస్తారో వాళ్ళు కనుగొన్నది ఏమిటంటే మానవ మానసిక ప్రక్రియలు లేక మానవ ఆలోచనలు ఒక పదార్థాన్ని ఉత్పత్తి చేయగలవని. చాలా ఉన్నత స్థాయిలో, మనం కనుగొన్నాము ఇది నిజంగానే ఒక పదార్థం అని, కాని

[5] నాన్ జింగ్ Nanjing(nahn-jing)—జియాంగ్ సూ ప్రదేశంయొక్క రాజధాని.

ఈ పదార్థం ఈ రోజుల్లో పరిశోధన ద్వారా కనుక్కున్నట్టు మెదడు యొక్క తరంగాల రూపంలో ఉండవు. బదులుగా, ఇదొక పూర్తి మానవ మెదడు రూపంలో ఉంది. ఉదాహరణకి, ఒక మామూలు మనిషి దేని గురించైనా ఆలోచించినప్పుడు, అతడు లేక ఆమె ఉత్పత్తి చేసేది ఏదో ఒక మెదడు రూపంలో ఉంటుంది. దానికి శక్తి ఉండదు కాబట్టి, ఆ తరువాత కొంత వ్యవధిలోనే చెదిరిపోతుంది. ఒక సాధకుడి శక్తి మాత్రం దీనికి విరుద్ధంగా, చాలా కాలం వరకు కాపాడబడగలదు. ఇది కర్మాగారంలో తయారు చేయబడిన తరువాత బుద్ధ విగ్రహానికి మనస్సు ఉందని చెప్పడానికి కాదు. లేదు, దానికి అది లేదు. కొన్ని బుద్ధ విగ్రహాలకు ప్రాణ ప్రతిస్థాపన ప్రక్రియను జరిపించలేదు, మరియు వాటిని దేవాలయానికి తీసుకుని వెళ్లిన తరువాత కూడా ప్రాణ ప్రతిస్థాపన చెయ్యాలి అనే ధ్యేయం పూర్తి కాలేదు. ప్రాణ ప్రతిస్థాపన అనేది ఒక బూటకపు *ఛిగొంగ్* గురువు ద్వారా గాని లేక ఒక దుష్ట సాధన నుండి వ్యక్తి ద్వారా గాని జరిగితే, అది ఇంకా ప్రమాదం, ఎందుకంటే ఒక నక్క గాని *వీజిల్* గాని బుద్ధుని విగ్రహం మీదకి దొంగతనంగా దూరవచ్చు.

ఒక బుద్ధ విగ్రహం దేనిదైతే ప్రాణ ప్రతిస్థాపన ప్రక్రియ జరగలేదో, దాన్ని పూజిస్తే, అది చాలా ప్రమాదకరం. ఇది ఎంత ప్రమాదకరంగా ఉంటుంది? నేను చెప్పాను మానవాళి ఈ నాటి వరకు పరిణమిస్తూ ఉంటే, ప్రతి విషయం దిగజారిపోతుంది. మొత్తం సమాజం మరియు పూర్తి విశ్వంలో ఉన్న అన్ని విషయాలు పారంపర్యంగా కలుషితం అయిపోతున్నాయి. సామాన్య మానవులకు జరుగుతున్న విషయం వాళ్ళంతట, వాళ్ళుగా చేసుకున్నదే. ఒక ధర్మభద్ధమైన మార్గం కనుగొనడం లేక అనుసరించడం అనేది రకరకాల మూల స్థానాల నుండి వచ్చే అడ్డంకుల కారణంగా, చాలా కష్టం అయిపోతుంది. ఒకరు బుద్ధుడికి పూజించాలి అనుకుంటారు, కాని ఒక బుద్ధుడు అంటే ఎవరు? పూజించడానికి ఒకరిని వెతికి పట్టుకోవడం అనేది చాలా కష్టం. మీరు దీన్ని నమ్మకపోతే, నేను వివరిస్తాను. ప్రాణ ప్రతిస్థాపన ప్రక్రియ జరగని ఒక బుద్ధ విగ్రహాన్ని మొదటి వ్యక్తి పూజించినప్పుడు అది దారుణంగా ఉంటుంది. ఈ కాలంలో ఎంత మంది కృషిలో సఫలత పొందడానికి బుద్ధుడిని పూజిస్తారు? అటువంటి వాళ్ళు మరీ తక్కువమంది ఉన్నారు. ఒక బుద్ధుడిని పూజించడానికి అధిక సంఖ్యాక ప్రజల యొక్క ప్రేరణ ఏమిటి? వాళ్ళ ఇబ్బందులను తీర్చమని కోరుకుంటారు, సమస్యలను పరిష్కరించ మంటారు, మరియు ధనవంతులుగా చేయమంటారు. ఈ విషయాలు అన్ని బౌద్ధమత గ్రంధాల నుండి వచ్చాయా? ఎట్టి పరిస్థితుల్లోను ఆ గ్రంధాలు వీటిని

కలిగి ఉండవు.

ఒకవేళ ఒక బుద్ధుడి భక్తుడు ఎవరైతే డబ్బు వెంట పడతాడో ఒక బుద్ధ విగ్రహం ముందు లేక ఒక బోధిసత్వ అవలోకితేశ్వర లేక ఒక తథాగతుడి ముందు తనని తాను సాగిల పడేసుకొని: "దయచేసి నాకు కొంత ధనం సంపాదించేందుకు సహాయం చెయ్యండి" అన్నాడు అనుకోండి. సరే, అక్కడ ఒక పూర్తి మెదడు ఏర్పడుతుంది. ఈ విన్నపం అనేది ఒక బుద్ధుని విగ్రహానికి చేయడం అయ్యింది కావున, ఇది తక్షణం అ బుద్ధ విగ్రహం మీదకి ప్రక్షేపించబడుతుంది. ఇంకొక పరిమాణంలో, ఒక వస్తువు పెద్దదిగా లేక చిన్నదిగా కావచ్చు. ఈ ఆలోచన ఈ సత్వం మీదకి చేరుకునేటప్పటికి, ఆ బుద్ధ విగ్రహానికి ఒక మెదడు మరియు మనస్సు ఉంటుంది, దానికి శరీరం ఉండదు. ఇతర ప్రజలు కూడా ఆ బుద్ధ విగ్రహాన్ని పూజించడానికి వస్తారు. ఇటువంటి పూజలతో, వాళ్ళు క్రమంగా దానికి కొంత మొత్తం శక్తి ఇస్తారు. ఒక సాధకుడు దీన్ని పూజిస్తే అది ఇంకా ప్రమాదకరం, ఎందుకంటే ఈ పూజలు క్రమంగా దానికి శక్తిని ఇచ్చి అది ఒక స్థూలమైన శరీరాన్ని ఏర్పరచుకునేలా చేస్తాయి. అయితే ఈ స్థూలమైన శరీరం ఇంకొక పరిమాణంలో ఏర్పడుతుంది. అది ఏర్పడిన తరువాత, అది ఇతర పరిమాణంలో ఉంటుంది మరియు విశ్వంయొక్క కొన్ని సత్యాలను కూడా తెలుసుకోగలదు. అందువల్ల, మనుషుల కోసం కొన్ని విషయాలను చేయగలదు. ఈ విధంగా, అది కొంత *గొంగ్* ను వృద్ధి చేయగలదు. కాని ఇది మనుషులకి కొన్ని షరతులతో మరియు మూల్యం కొరకు పని చేస్తుంది. ఇది ఇతర పరిమాణంలో స్వేచ్ఛగా తిరుగుతుంది మరియు మామూలు మనుషులను చాలా తేలికగా నియంత్రణ చేయగలదు. ఈ స్థూల శరీరం అచ్చం ఆ బుద్ధుని విగ్రహాన్ని పోలి ఉంటుంది. అంటే మానవుల పూజలే ఒక మోసపు బోధిసత్వ అవలోకితేశ్వర లేక బూటకపు తథాగతులను తయారు చేస్తాయి, ఇది అచ్చం బుద్ధ విగ్రహాన్ని పోలి బుద్ధుడి యొక్క రూపురేఖలు కలిగి ఉంటుంది. కాని అబద్ధపు బుద్ధ లేక అబద్ధపు బోధిసత్వ మనస్సు మిక్కిలి చెడ్డది మరియు అది డబ్బు వెంటే ఉంటుంది. ఇది ఇంకొక పరిమాణంలో జన్మించింది. ఒక మనస్సుతో, దీనికి కొంత సత్యం తెలుసు మరియు పెద్ద ఎత్తు తప్పుడు పనులు చేయడానికి సాహసించదు, కాని అది చిన్నపాటి చెడ్డ కార్యాలు చేయడానికి ధైర్యం చేస్తుంది. కొన్నిసార్లు ఇది జనానికి సహాయం కూడా చేస్తుంది; లేకపోతే ఇది పూర్తిగా దుర్మార్గమైనది మరియు చంపబడుతుంది. ఇది జనానికి ఎలా సహాయపడుతుంది? ఎవరైనా: "బుద్ధ దయచేసి నాకు సహాయం చెయ్యి, ఎందుకంటే నా ఇంట్లో ఫలానా వ్యక్తి అనారోగ్యంతో ఉన్నారు" అని పూజిస్తే, సరే, అది మీకు చేయుతనిస్తుంది. అది మిమ్మల్ని హుండీలో డబ్బు దానం చేసేలా చేస్తుంది ఎందుకంటే దాని మనసు డబ్బు వెంటే ఉంది

కాబట్టి. హుండీలో ఎంత ఎక్కువ డబ్బులు వేస్తారో, అంత త్వరగా ఆ వ్యాధి నయం అయిపోతుంది. దానికి కొంత శక్తి ఉంది కాబట్టి, అది, ఇంకొక పరిమాణం నుండి ఒక మామూలు మనిషిని మోసగించగలదు. ముఖ్యంగా ఒక సాధకుడు దీన్ని పూజ చేయడానికి వెళితే అది చాలా ప్రమాదకరం. ఈ సాధకుడు దేని కోసం ప్రార్థిస్తాడు? డబ్బు. దాని గురించి ఆలోచించండి, అందరు: ఒక సాధకుడు డబ్బు వెంట పడవలసిన అవసరం ఏముంది? కుటుంబ సభ్యుల అనారోగ్యం లేక దురదృష్టాన్ని తొలగించడానికి పూజలు చేయడం అనేది ఒకరి కుటుంబం మీద చిత్తవృత్తి అనే బంధం. మీరు ఇతరుల విధిని మార్చాలని అనుకుంటున్నారా? అందరికి అతని లేక ఆమెయొక్క స్వంత విధి అనేది ఉంటుంది! మీరు దాన్ని పూజించి: "దయచేసి నన్ను కొంత ధనం సంపాదించేలా చెయ్యి" అని గొణిగితే, సరే, అది మీకు సహాయం చేస్తుంది. అది మీరు ఇంకా ఎక్కువగా ధనం వెంటపడటానికి ఇష్టపడుతుంది, ఎందుకంటే మీరు అది ఎంత ఎక్కువగా కావాలి అనుకుంటారో, మీ దగ్గర నుండి అంత ఎక్కువగా విషయాలను తీసుకోగలదు. అది న్యాయమైన వ్యాపారం. ఇతర భక్తులు హుండీలో పుష్కలంగా డబ్బులు వేశారు, మరియు అది దాంట్లో మీకు కొంత వచ్చేలా చేస్తుంది. ఇది ఎలా చేయబడుతుంది? మీరు బయటకు వెళ్లగానే ఒక పర్స్ దొరకవచ్చు, లేకపోతే మీరు పని చేసే చోట మీకు బోనస్ ఇవ్వచ్చు. ఏమైతేనేమి, అది మీకు డబ్బు వచ్చేలా ఏర్పాటు చేస్తుంది. అది షరతులు లేకుండా సహాయం ఎలా చేస్తుంది? నష్టం లేకుండా, లాభం లేదు. దానికి అవసరమైతే అది మీ *గొంగ* లో కొంత భాగాన్ని తీసుకోగలదు, లేక మీరు కృషి చేసిన *ధన్* తీసేసుకుంటుంది. దానికి ఇటువంటివి కావాలి.

ఈ బూటకపు బుద్ధులు కొన్ని సార్లు చాలా ప్రమాదకరం. చాలా మంది దివ్య దృష్టి తెరుచుకుని ఉన్న మన సాధకులు తాము బుద్ధుడిని చూశాము అనుకుంటారు. ఒకరు ఈ రోజు ఒక బుద్ధుల సమూహం ఈ దేవాలయానికి వచ్చారు అని, ఒక ఫలానా అని పిలవబడే బుద్ధుడు ఆ గుంపుకు నాయకత్వాన్ని వహిస్తున్నారు అని అనవచ్చు. ఈ వ్యక్తి నిన్న ఆ గుంపు ఎలా ఉంది, ఇవాళ ఆ గుంపు ఎలా ఉంది, మరియు ఒక గుంపు వెళ్లిన కొంత సమయానికే, ఇంకొక గుంపు ఎలా ప్రవేశిస్తుంది వివరిస్తాడు. వాళ్ళంతా ఎవరు? వాళ్ళు కేవలం ఈ వర్గానికి చెందిన వారే – వాళ్ళు స్వచ్ఛమైన బుద్ధులు కారు, ఒక బూటకం. ఇలాంటి సంఘటనలు అనేకం.

ఇది ఒక దేవాలయంలో జరిగితే ఇంకా ప్రమాదకరం. సాదువులు దీన్ని పూజించారంటే, వాళ్లని స్వాధీనంలోకి తీసుకుంటుంది: "మీరు నన్ను పూజించడం లేదు? మరియు మీరు దాన్ని నిర్మలమైన మనస్సుతో చేస్తున్నారు! సరే, మీరు కృషి సాధన చెయ్యాలని అనుకోవడం లేదు?

నేను మిమ్మల్ని జాగ్రత్తగా చూసుకుంటూ మరియు కృషి సాధన ఎలా చెయ్యాలో చెబుతాను." అది వాళ్ళ కోసం ఏర్పాట్లు చేస్తుంది. వాళ్ళు కృషి పూర్తి చేసిన తరువాత ఎక్కడికి అని వెళతారు? కృషి సాధన దాని ద్వారా ఏర్పాటు చేయబడింది కాబట్టి, ఏ ఉన్నత స్థాయిలోని కృషి పాఠశాలలు మిమ్మల్ని అంగీకరించవు. అది మీకు అన్ని ఏర్పాట్లను చేస్తుంది కాబట్టి, మీరు భవిష్యత్తులో దాన్ని అనుసరించాల్సిందే. మీ కృషి వ్యర్థంగా మిగిలిపోదా? నేను ఇప్పుడే చెప్పాను మానవాళికి కృషిలో సఫల సిద్ధత సాధించడం అనేది చాలా కష్టం అని. ఈ వైపరీత్యం అనేది సర్వసాధారణం. మీలో చాలా మంది ఆ ప్రసిద్ధి గాంచిన పర్వతాల్లోనూ మరియు పెద్ద నదుల వెంట బుద్ధుని-కాంతిని చూసే ఉంటారు. అందులో ఎక్కువ శాతం ఈ వర్గానికి సంబంధించిందే. దానికి శక్తి ఉంది మరియు దాన్ని అది వ్యక్తం చేసుకోగలదు. ఒక స్వచ్ఛమైన గొప్ప జ్ఞానోదయం పొందిన వ్యక్తి ఆమె లేక అతడు తమని తాము అంత తేలికగా బహిర్గతం చేసుకోరు.

గతంలో, పోల్చి చూస్తే ఇంకా తక్కువ మంది అలా పిలవబడే ఐహిక బుద్ధులు ఐహిక ధావో లు ఉండేవాళ్లు. ఇప్పుడు, ఏమైనప్పటికీ, చాలా మంది ఉన్నారు ఇక్కడ. వాళ్ళు తప్పుడు కార్యాలు చేసినప్పుడు, ఆ ఇంకా ఉన్నతమైన జీవులు వాళ్లని హతం చేస్తారు. ఇది ఎప్పుడైతే జరగబోతుందో, అవి పారిపోతాయి మరియు బుద్ధ విగ్రహాల పైకి చేరుకుంటాయి. సాధారణంగా ఒక గొప్ప జ్ఞానోదయం పొందిన వ్యక్తి క్రమరహితంగా మామూలు మనుషుల సూత్రాలతో జోక్యం చేసుకోడు. ఒక గొప్ప జ్ఞానోదయం పొందిన వ్యక్తి స్థాయి ఎంత ఎక్కువగా ఉంటుందో, అంత తక్కువగా అతడు లేక ఆమె సామాన్య మానవ సూత్రాలను గురించి జోక్యం చేసుకోవడానికి ప్రయత్నిస్తారు, ఒక చిన్న తునక కూడా కాదు. ఏది ఏమైనా, ఈ ఉన్నతమైన జీవి అకస్మాత్తుగా ఒక బుద్ధ విగ్రహాన్ని పిడుగు చేత చిన్నాభిన్నం చేయడు, ఎందుకంటే అతడు లేక ఆమె అలాంటి పని చేయరు కాబట్టి. ఆ విధంగా ఆ ఉన్నతమైన జీవులు అవి బుద్ధ విగ్రహాల పైకి చేరిపోతే వాటిని అలాగే వదిలేస్తారు. అవి హతం చేయబడబోతున్నాయి అంటే వాటికి తెలిసిపోతుంది, అందుకే అవి తప్పించుకోడానికి ప్రయత్నిస్తాయి. పర్యవసానంగా, మీరు చూసేది వాస్తవమైన బోధిసత్వ అవలోకితేస్వరేనా? లేక మీరు చూసేది ఒక నిజమైన బుద్ధుడేనా? ఇది చెప్పడం అనేది చాలా కష్టం.

మీలో చాలామంది ఈ విషయాన్ని గురించి ఆలోచించవచ్చు: "ఇంట్లో ఉన్న బుద్ధ విగ్రహాల్ని మనం ఏం చెయ్యాలి?" బహుశ చాలా మంది నా గురించి ఆలోచించి ఉండవచ్చు. సాధకులకు కృషి సాధనలో సహాయం చేయడం కోసం, మీరు ఈ విధంగా చేయవచ్చని నేను చెబుతున్నాను.

బుద్ధ విగ్రహాన్ని చేతిలో పట్టుకొని ఉండగా, మీరు నా పుస్తకాన్ని తీసుకోవచ్చు(ఎందుకంటే ఈ పుస్తకం నా చిత్రాన్ని కలిగి ఉంది కాబట్టి) లేక నా ఫొటోనే తీసుకోవచ్చు. తరువాత మీరు పెద్ద తామర పుష్పం చేతి ముద్ర [6] వేసి ప్రాణ ప్రతిస్థాపన చేయమని గురువుతో విన్నపం చేసుకోవాలి, సరిగ్గా నాతో అభ్యర్థన ఎలా చేస్తారో అలాగే. ఇది అర నిమిషంలో అయిపోతుంది. నేను అందరికి చెప్పేది ఏమిటంటే ఇది కేవలం మన సాధకులకే చేయబడుతుంది. ఈ ప్రాణ ప్రతిస్థాపన మీ బంధువులకు లేక స్నేహితులకు పనిచేయదు, ఎందుకంటే మనము కేవలం సాధకులనే చూసుకుంటాం కాబట్టి. కొంతమంది చెబుతారు వాళ్ళు నా ఫోటో వాళ్ళ బంధువులు లేక స్నేహితుల ఇళ్లకు దుష్ట శక్తులను దూరంగా ఉంచేందుకు తీసుకుని వెళ్తాము అని. నేను ఇక్కడ మామూలు మనుషుల కోసం దుష్ట శక్తులను దూరంగా ఉంచడానికి లేను – అది గురువు యెడల అతి ఘోరమైన అవమానం భావం.

ఐహిక బుద్ధులు మరియు ఐహిక ధావొ లను గురించి చెప్పాలంటే, ఇక్కడ ఇంకొక విషయం ఉంది. ప్రాచీన చైనా దేశంలో, సుదూరమైన పర్వతాల్లో మరియు దట్టమైన అడవుల్లో కృషి సాధన చేస్తున్న వాళ్ళు ఎంతోమంది ఉండేవాళ్లు. ఈ రోజు ఎవ్వరూ లేరు ఎందుకని? నిజానికి, వాళ్ళు అదృశ్యం అయిపోలేదు. వాళ్ళు కేవలం మామూలు మనుషులను తెలుసుకోనివ్వరు, వాళ్లలో ఒక్కరు కూడా తక్కువ కాలేదు. ఈ మనుషులు అందరు అతీంద్రియ సామర్థ్యాలను కలిగి ఉన్నారు. వాళ్ళు ఈ కాలంలో చుట్టు ప్రక్కల లేరని కాదు—వాళ్ళు ఇంకా ఇక్కడే ఉన్నారు. ఈ రోజుకి వాళ్ళు ప్రపంచంలో కొన్ని వేల మంది ఉన్నారు. పోల్చి చూస్తే వారిలో ఎక్కువమంది మన దేశంలోనే ఉన్నారు, ముఖ్యంగా ఆ ప్రఖ్యాతి గాంచిన పెద్ద పర్వతాల్లోనూ మరియు పెద్ద నదుల వెంట. వాళ్ళు కొన్ని ఎత్తైన పర్వతాల పరిసరాల్లో కూడా ఉన్నారు, కాని వాళ్ళు తమ గుహలను అతీంద్రియ శక్తులతో మూసేస్తారు, ఎందుకంటే మీరు వాళ్లని చూడకూడదని. వాళ్ళ కృషి పురోగతి పోల్చి చూస్తే నెమ్మదిగా ఉంటుంది, మరియు వాళ్ళ పద్ధతులు కూడా పోల్చుకోవడానికి మొరటుగా ఉంటాయి ఎందుకంటే వాళ్ళు కృషి యొక్క సారాన్ని గ్రహించలేదు కాబట్టి. మనం, దీనికి ప్రత్యామ్నాయంగా, సూటిగా మీ మనసును గురిపెడతాం మరియు విశ్వంయొక్క అత్యున్నతమైన లక్షణాలకు మరియు విశ్వంయొక్క స్వరూపానికి అనుగుణంగా కృషి సాధన చేస్తాం. సహజంగానే, *గొంగ* చాలా త్వరగా పెరుగుతుంది. ఇది ఎందుకంటే కృషి సాధనలో మార్గాలు ఒక పిరమిడ్ (సూచ్యగ్రస్థూపం) లాంటివి;

[6] పెద్ద తామర పుష్పపు చేతి ముద్ర (Big Lotus Flower Hand Sign)—ప్రాణ ప్రతిస్థాపన కొరకు ఒక చేతి ముద్ర.

కేవలం మధ్య బాట మాత్రమే ప్రధానమైన మార్గం. ఆ ప్రక్క మరియు చిన్న బాటల్లో, కృషి సాధనలో ఒకరి షిన్ *పింగ్* స్థాయి అంత ఉన్నతంగా ఉండకపోవచ్చు. కృషిలో ఉన్నత స్థాయి అధిరోహించకుండానే ఒకరు జ్ఞానోదయాన్ని పొందవచ్చు. కాని వాళ్ళు, ఎలాగైనా గాని, ప్రధాన మార్గపు స్వచ్ఛమైన కృషి సాధన నుండి చాలా తక్కువగా ఉంటారు.

అటువంటి సాధన పాఠశాల నుండి కూడా ఒకరు శిష్యులను తీసుకుంటారు. ఎందుకంటే ఈ సాధన కొంత ఎత్తు కృషి స్థాయికి మాత్రమే చేరుకోగలదు మరియు ఒకరి షిన్ *పింగ్* స్థాయి కొంత ఎత్తు వరకే ఎదగగలదు కాబట్టి, శిష్యులు అందరు కేవలం ఈ స్థాయి వరకే కృషి సాధన చేస్తారు. ఒక ప్రక్క బాట సాధన, కృషి యొక్క పొలిమేరలకు ఎంత దగ్గరగా ఉంటే, దానికి అంత ఎక్కువ ఆవశ్యకతలు ఉంటాయి, మరియు దాని యొక్క కృషి సాధన అంత ఎక్కువ క్లిష్టంగా ఉంటుంది, ఎందుకంటే ఇది కృషియొక్క సారాన్ని గ్రహించలేదు కాబట్టి. కృషిలో, ఒకరు ప్రధానంగా ఒకరి యొక్క షిన్ *పింగ్* కృషి చేయవలసి ఉంది. వాళ్ళు ఇంకా దీన్ని అర్థం చేసుకోలేరు మరియు కృషి సాధన కేవలం కష్టాలను భరించడం ద్వారానే చేయగలము అని నమ్ముతారు. అందువల్ల, ఒక అతి దీర్ఘమైన కాల ప్రమాణం తరువాత అనేకమైన వందల సంవత్సరాల కాలం లేక వెయ్యి సంవత్సరాలకు పైన కృషి సాధన చేసినా గాని, వాళ్ళు ఒక చిన్న భాగం *గొంగ్* మాత్రమే పొందగలిగారు. నిజానికి వాళ్ళు *గొంగ్* ను పొందింది బాధలు పడడం ద్వారా కాదు. వాళ్ళు దాన్ని ఎలా సంపాదిస్తారు? ఇది ఒక సాధారణమైన మనిషి యొక్క పరిస్థితిని పోలి ఉంటుంది: ఒకరికి యౌవనంలో అనేకమైన బంధాలు ఉంటాయి, కాని ఒకరు వృద్ధులు అయ్యే పాటికి, కాలం యొక్క గమనంతో ఒకరి యొక్క భవిష్యత్తు నిరాశాజనకంగా అనిపిస్తుంది. ఆ బంధాలు అనేవి సహజంగానే వదిలి వేయబడతాయి మరియు తొలగిపోతాయి. ఈ ప్రక్క బాట సాధనలు కూడా ఈ పద్ధతినే ఉపయోగిస్తాయి. ఒకరు కూర్చొని ధ్యానం చేయడం మీద, తన్మయత్వం మీద, మరియు బాధలను భరించడం మీద కృషిలో పురోగతిని ఆధారంగా చేసుకుంటే, వాళ్ళు *గొంగ్* కూడా పెంచుకోగలమని తెలుసుకుంటారు. ఇంకను వాళ్ళకి తెలియంది ఏమిటంటే వారి సామాన్య మానవ బంధాలు ఒక సుదీర్ఘమైన మరియు కఠినమైన కాల పరిధిలో నెమ్మదిగా కరిగిపోతాయని, మరియు నెమ్మదిగా ఆ బంధాలను విడిచిపెట్టడం ద్వారానే గొంగ్ పెరిగిందని.

మన సాధనకు ఒక కేంద్రీకరణ ఉంది మరియు కచ్చితంగా ఆ బంధాలను ఎత్తి చూపుతుంది. వాటిని త్యజించడం ద్వారా, ఒకరు కృషిలో చాలా వేగవంతమైన పురోగతిని సాధించగలరు.

నేను కొన్ని ప్రదేశాలకి వెళ్లాను అక్కడ తరచుగా నాకు ఆ చాలా సంవత్సరాలుగా కృషి సాధన చేసిన వాళ్ళు ఎదురుపడ్డారు. వాళ్ళు అన్నారు: "మేము ఇక్కడ ఉన్నట్టు ఎవ్వరికీ తెలీదు. మీరు చేసేదాని విషయానికి వస్తే, మేము దాని జోలికి రాము లేక ఎటువంటి సమస్యా కలుగజేయము." ఈ వ్యక్తులు పోల్చి చూస్తే ఆ మంచివాళ్ల వర్గానికి సంబంధించిన వాళ్ళు.

మేము వ్యవహరించవలసి వచ్చిన వాళ్లలో కొంతమంది చెడ్డ వాళ్ళు కూడా ఉన్నారు. ఉదాహరణకి, నేను *గ్వేయ్ జో*[7]లో మొదటిసారి ఒక తరగతి నేర్పించినప్పుడు, నన్ను వెతుక్కుంటూ ఎవరో వచ్చి తన ఆది గురువు నన్ను కలవాలని అంటున్నారు అని చెప్పాడు. అతడు తన ఆది గురువుని వర్ణించాడు మరియు అతడు కృషి సాధన చాలా సంవత్సరాలుగా ఎలా చేసింది వివరించాడు. నేను ఈ వ్యక్తి చెడు ఛి కలిగి ఉన్నాడని గ్రహించాను మరియు అతడు పసుపు పచ్చ వర్ణం గల ముఖంతో చాలా క్రూరంగా కనబడ్డాడు. నాకు అతన్ని చూసేందుకు సమయం లేదని చెప్పి అతడిని నిరాకరించాను. పర్యవసానంగా, అతడి వృద్ధ గురువుకి కోపం వచ్చింది మరియు నాకు ఇబ్బందులను కలుగజేయడం ఆరంభించాడు, ప్రతిరోజు నాకు వదలకుండా ఇబ్బంది కలిగించాడు. నేను ఇతరులతో ఘర్షణ పడ్డం అనేది అసలు ఇష్టపడని వాడిని, మరియు అతను ఘర్షణపడటానికి తగినవాడు కూడా కాదు. అతడు నా మీదకి చెడు విషయాలను తెచ్చిన ప్రతిసారీ, నేను వాటిని మామూలుగా తొలగిస్తూ పోయాను. ఆ తరవాత నా ప్రసంగాన్ని తిరిగి ఆరంభించేవాడిని.

మింగ్ సామ్రాజ్యంలో [8] ఒక ధావో మతస్థుడు ఉండేవాడు, ఇతడు తనయొక్క ధావో మత కృషి సమయంలో ఒక సర్పం చేత ఆవహించబడ్డాడు. ఆ తరువాత, ఈ ధావో మతస్థుడు తన సాధన పూర్తి చేయకుండానే మరణించాడు. ఆ సర్పం ఆ ధావో మతస్థుడి శరీరాన్ని ఆధీనంలోకి తీసుకొని ఒక మానవ స్వరూపాన్ని కృషి చేసింది. ఆ వ్యక్తి యొక్క ఆది గురువే మానవ స్వరూపంలో ఉన్న ఆ సర్పం. అతని స్వభావం మారలేదు కాబట్టి, అతడు నాకు ఆపద కలిగించడానికి తనని తాను ఒక పెద్ద సర్పంగా మార్చుకున్నాడు. అతడు హద్దు మీరాడు అని నాకు అనిపించింది, అతడ్ని నా చేతులతో పట్టుకున్నాను. నేను చాలా శక్తివంతమైన ఒక *గొంగ్* ఏదైతే "కరిగించే *గొంగ్*" అని

[7] గ్వేయ్ జో (gway-jhoe)—నైరుతీ చైనా దేశపు ఒక ప్రాంతం.

[8] మింగ్ సామ్రాజ్యం the Ming Dynasty—చైనా చరిత్రలో 1368 A.D. మరియు 1644 A.D. ల మధ్య కాలం.

పిలవబడుతుందో దాన్ని ఉపయోగించి అతడి శరీర కింది భాగాన్ని నీళ్ళలా కరిగిపోయేలా చేసాను. అతడి శరీర పైభాగం ఇంటికి వెనుతిరిగి పారిపోయింది.

ఒక రోజు, *గ్వేయ్ జో* లో గల ఉపదేశ కేంద్రం యొక్క స్వచ్ఛంద దర్శకురాలిని ఆ వ్యక్తి యొక్క శిష్యుడు కలిసి తమ ఆది గురువు ఆమెను చూడాలి అనుకుంటున్నాడని చెప్పాడు. ఆ దర్శకురాలు అక్కడికి వెళ్లి ఒక చీకటి గుహలోకి ప్రవేశించింది ఒక కూర్చొని పచ్చని కాంతితో వెలుగుతున్న కళ్ళు ఒక నీడ తప్ప అక్కడ ఆమెకు ఏమీ కనిపించలేదు. అతడు కళ్ళు తెరిచినప్పుడు గుహ కాంతివంతం అయ్యేది. అతడు కళ్ళు మూసిన వెంటనే గుహ చీకటిమయం అయ్యేది. ఒక మాండలిక భాషలో (dialect): "లీ హోంగ్ జీ మళ్లీ తిరిగి వస్తాడు, మాలో ఎవ్వరూ మళ్లీ ఈసారి అటువంటి సమస్యలను సృష్టించం. నేను తప్పు చేసాను. లీ హోంగ్ జీ ప్రజలకు ముక్తి ప్రసాదించడానికి వస్తాడు" అన్నాడు. అతడి శిష్యుడు అడిగాడు "ఆది గురువా దయచేసి నిలబడు. మీ కాళ్లకు ఏమయింది." అతడు: "నా కాళ్లు దెబ్బతిన్నాయి కాబట్టి నేను ఇకపై నిలబడలేను" అని సమాధానం ఇచ్చాడు. అవి ఎలా దెబ్బతిన్నాయి అని అడిగినప్పుడు, అతడు కష్టాలకు గురిచేసిన విధానాన్ని వర్ణించడం మొదలుపెట్టాడు. *బీజింగ్* 1993 సంవత్సరంలో జరిగిన ఓరియంటల్ హెల్త్ ఎక్స్పో(Oriental Health Expo) లో, అతడు మళ్లీ నాతో కలగజేసుకున్నాడు. అతడు ఎల్లప్పుడూ చెడు కార్యాలు చేసి మరియు నా దాపా బోధనలతో జోక్యం చేసుకున్నాడు కాబట్టి, నేను అప్పుడు అతడిని పూర్తిగా నిర్మూలించి వేసాను. అతడు నిర్మూలించబడిన తరువాత, అతడి తోటి సహోదరులు మరియు సోదరీమణులు అందరు చర్య తీసుకోవాలనుకున్నారు. ఆ సమయంలో, నేను కొన్ని మాటలు ఉపయోగించాను. వాళ్లందరూ నివ్వెరపోయి మరియు ఎంతో భయభ్రాంతులకు లోనై వాళ్లలో ఒక్కరు కూడా ఏమీ చేయడానికి సాహసం చేయలేదు. వాళ్ళు కూడా ఏం జరుగుతుందో అర్థం చేసుకున్నారు. ఒక దీర్ఘమైన కాలం కృషి సాధన చేస్తున్నప్పటికి వాళ్లలో కొందరు పూర్తిగా సామాన్య మానవులే. ప్రాణ ప్రతిస్థాపన అనే విషయాన్ని సంబోధించడంలో ఇవి మీకు నేను ఇచ్చే కొన్ని ఉదాహరణలు.

జ్యుయో కహ్ [9]

జ్యుయో కహ్ అంటే ఏమిటి? సాధకులయొక్క సమాజంలో, *ఛిగొంగ్* బోధించే క్రమంలో చాలామంది దీన్ని కృషిలో ఒక తరగతిగా బోధిస్తారు. వాస్తవానికి, ఇది కృషి సాధనకు సంబంధించిన ఒక తరగతి కాదు. ఇది ఒక ఉపాయం, మంత్రాలు, మరియు సాంకేతిక ప్రక్రియలా బోధించబడుతుంది. ఇది చిహ్నాలను చిత్రించడం, అగరువత్తులు వెలిగించడం, కాగితాలను వెలిగించడం, మంత్రాలను వల్లించడం మొదలగు స్వరూపాలను వినియోగిస్తుంది. ఇది వ్యాధిని నయం చేయగలదు, మరియు దీని చికిత్స చేసే పద్ధతులు చాలా విచిత్రమైనవి. ఉదాహరణకి, ఎవరికైనా ఆమె ముఖం మీద ఒక గడ్డ పెరిగితే, ఆ సాధకుడు నేలమీద ఒక ఇంగిలీకం (cinnabar) చేత తయారు చేయబడిన సిరాలో ముంచిన కుంచె-కలంతో ఒక వృత్తాకారాన్ని (circle) గీస్తాడు మరియు ఆ వృత్తాకారం మధ్య ఒక "x" గుర్తును గీస్తాడు. ఆ వృత్తాకారం మధ్యలో ఆమెని నిలబడమని అడుగుతాడు. అప్పుడు అతను మంత్రాలను వల్లించడం ఆరంభిస్తాడు. ఆ తరువాత ఇంగిలీకం చేత తయారు చేయబడిన సిరాలో ముంచిన కుంచె-కలంతో ఆమె ముఖం మీద వృత్తాకారాలను గీయడానికి ఉపయోగిస్తాడు. గీతలు గీస్తూనే, అతడు మంత్రాలు వల్లిస్తాడు. అతను గీస్తూ ఉండి చివరికి గడ్డమీద కుంచె-కలంతో ఒక చుక్క పెడతాడు, మంత్రాలను వల్లించడం ఆగిపోతుంది. ఆమెకు ఇప్పుడు అది బాగుపడిందని చెబుతాడు. ఆమె గడ్డను ముట్టుకున్నప్పుడు, అది వాస్తవంగానే చిన్నది అయ్యిందని తెలుసుకుంటుంది మరియు ఇకమీదట నొప్పిగా ఉండదు, ఎందుకంటే ఇది ప్రభావశీలిగా ఉండగలదు కాబట్టి. అతడు చిన్నపాటి వ్యాధులను నయం చేయగలడు, కాని పెద్ద వాటికి చేయలేడు. మీ చేతికి నొప్పి వస్తే అతడు ఏం చేస్తాడు? అతడు మీ చేతులు చాపమని చెప్పి మంత్రాలు వల్లించడం ఆరంభిస్తాడు. అతడు మీ ఈ చేతి యొక్క హగూ (hegu)[10] బిందువు వద్ద ఒక్కసారి ఊది మరియు అది మీ రెండో చేతి హగూ (hegu) బిందువు నుండి బయటకి వచ్చేలా చేస్తాడు. మీరు గాలియొక్క ఒక స్పర్శను అనుభూతి పొందుతారు, మరియు మీ చేతిని మీరు ముట్టుకున్నప్పుడు, ఇంతకు ముందు ఉన్నంత నొప్పి ఉండదు. దానికి అదనంగా, కొంతమంది కాగితాలు వెలిగించే, చిహ్నాలను గీసే, చిహ్నాలను ముద్రవేసే, మొదలగు పద్ధతులను ఉపయోగిస్తారు. వాళ్ళు ఇలాంటివి చేస్తారు.

---

[9] జ్యుయో కహ్ Zhuyou Ke (jew-yo kuh)—విన్నపము యొక్క సాధన.

[10] హగూ*hegu* (huh-goo) point—చేతి వెనుక భాగాన ఉన్న ఒక ఆక్యుపంక్చర్ బిందువు, చూపుడువేలు బొటనవేలుకు మధ్య ఉన్నది.

ధావో పాఠశాలలోని ప్రాపంచిక ప్రక్క-బాట సాధనలు ప్రాణాన్ని కృషి చేయవు. అవి జోస్యం చెప్పడం, *ఫంగ్ షుయ్*[11], దుష్టశక్తులను పారద్రోలడము, మరియు అనారోగ్యాలకు చికిత్సలు చేయడంవంటి వాటికే పూర్తిగా అర్పితం అయిపోయాయి. వీటిలో అధిక భాగం ప్రాపంచిక ప్రక్క-బాట సాధనల ద్వారా ఉపయోగించబడతాయి. అవి వ్యాధులు నయం చేయగలవు, కాని ఉపయోగించే పద్ధతులు మాత్రం మంచివి కావు. వ్యాధికి చికిత్స చేయడానికి వాళ్ళు దేన్ని ఉపయోగిస్తారు అనేది మనం ఎత్తి చూపించము, కాని మన దాపా యొక్క సాధకులు వీటిని ఉపయోగించకూడదు ఎందుకంటే అవి చాలా అల్పమైన మరియు ఎంతో చెడ్డ సందేశాలను కలిగి ఉంటాయి కాబట్టి. ప్రాచీన చైనా దేశంలో, చికిత్స పద్ధతులను అంశాలుగా విభజించారు, ఎలా అంటే, విరిగిన ఎముకలను కట్టుకట్టే పద్ధతులు, ఆక్యుపంక్చర్, మాలీష్ (massage), కైరోప్రాక్టిక్ (chiropractic), ఆక్యుప్రెజర్ (acupressure), *చిగొంగ్* చికిత్స, ఔషధీయ చికిత్సలు (herbal treatments), మరియు మొదలగునవి. అవి అనేకమైన వర్గాలుగా విభజించబడ్డాయి. ప్రతి చికిత్స పద్ధతి ఒక అంశంగా (subject) పిలవబడుతుంది. ఈ *జ్యుయో కహ* అనేది పదమూడో అంశంగా విభజించబడింది. అందువల్ల, దీని పూర్తి పేరు "*జ్యుయో* యొక్క పదమూడో సంఖ్యాక అంశం." *జ్యుయో కహ* అనేది మన కృషిలో గల ఏదో ఒక విషయం కాదు, ఎందుకంటే ఇది కృషి సాధన ద్వారా సాధించిన *గొంగ్* కాదు. దానికి బదులు, ఇది ఏదో ఒక ఉపాయం లాంటిది.

[11] ఫంగ్ షుయ్ *fengshui* (fung-shway)—చైనాదేశపు వాస్తు, భూమి యొక్క సమతల ముద్రణ యొక్క సాధన.

ఆరో ప్రసంగం

కృషి ఉన్మాదం

కృషి చేసే వాళ్ళ సమాజంలో, కృషి ఉన్మాదం అనే ఒక పదం ఉంది. ఇది ప్రజలమీద చాలా బలమైన ప్రభావం కలిగి ఉంది. ముఖ్యంగా, కొంతమంది దీన్ని ఎంతగా ప్రచారం చేశారంటే కొంతమంది మనుషులు *ఛిగొంగ్* సాధన చెయ్యాలంటే భయ పడిపోయే అంతగా. మనుషులు *ఛిగొంగ్* సాధన చేస్తే అది కృషి ఉన్మాదానికి దారి తియ్యవచ్చు అని విననప్పుడు, వాళ్ళు దాన్ని ప్రయత్నించి చూడడానికి కూడా మరీ భయపడిపోతారు. నేను చెప్పగలను ఏమిటంటే కృషి ఉన్మాదం అనేది ఏది లేనేలేదు.

చాలామంది మనుషులు ఆత్మలు లేక జంతువుల ద్వారా ఆవాహనలకు గురి అయ్యారు ఎందుకంటే వాళ్ళ మనసులు ధర్మ బద్ధంగా లేవు కాబట్టి. వాళ్ళ ప్రాథమిక స్పృహలు వాటిని అవి నియంత్రించుకోలేక పోతున్నాయి మరియు వాటిని *గొంగ్* గా పరిగణిస్తాయి. వాళ్ళ శరీరాలు ఆవహించిన ఆత్మలు లేక జంతువుల ద్వారా ఆజ్ఞాపించబడతాయి, వాళ్లను మానసికంగా నిలకడ లేకుండా చేస్తూ లేక అరుపులూ కేకలూ పెట్టేలా చేస్తాయి. జనం *ఛిగొంగ్* సాధన అనేది అలా ఉంటుందని చూసిన తరువాత, వాళ్ళు సాధన చేయడానికి ఇంకా భయపడిపోతారు. మీలో చాలామంది ఇదే *ఛిగొంగ్* అని అనుకుంటారు, కాని ఇది *ఛిగొంగ్* సాధన ఎలా అవుతుంది? ఇది కేవలం చికిత్సలు మరియు శారీరక పుష్టియొక్క అతి కింది దశ, ఇంకను ఇది చాలా ప్రమాదకరం. మీరు ఈ మార్గానికి అలవాటు పడితే, మీ ప్రధాన చైతన్యం అనేది మిమ్మల్ని ఎప్పుడు నియంత్రించ లేకుండా పోతుంది. అప్పుడు మీ శరీరం మీ సహాయక చైతన్యం, పరాయి సందేశాలు, ఆవహించే ఆత్మలు లేక జంతువులు మొదలగువాటి చేత శాసించబడవచ్చు. మీరు కొన్ని ప్రమాదకరమైన పనులకు పాల్పడి కృషి చేసే వాళ్ళ సమాజానికి గొప్ప నష్టం వచ్చేలా చేయవచ్చు. దీని అంతటికీ కారణం ఒకరియొక్క అవినీతి భరితమైన మనసు మరియు ఎవరికి వారే ప్రదర్శించుకోవడం అనే బంధం – ఇది కృషి ఉన్మాదం కాదు. కొంతమంది మనుషులు అలా-పిలవబడే *ఛిగొంగ్* గురువులు ఎలా అయ్యారో ఎవ్వరికీ తెలీదు, ఎందుకంటే వాళ్ళు కూడా కృషి ఉన్మాదాన్ని నమ్ముతారు కాబట్టి. వాస్తవానికి, *ఛిగొంగ్* సాధన

అనేది ఒకరిని కృషి ఉన్మాదానికి తీసుకెళ్లదు. చాలామంది ఈ పదజాలాన్ని గ్రంథాలు, యుద్ధ కళల నవలలు మొదలగు వాటి నుండి నేర్చుకుంటారు. మీరు దీన్ని నమ్మకపోతే, ప్రాచీనమైన పుస్తకాలు లేక కృషి పుస్తకాల్లో మీరే చూసుకోవచ్చు, అక్కడ ఇటువంటి విషయాలే లేవు. అసలు కృషి ఉన్మాదం ఎలా ఉంటుంది? అటువంటి విషయం జరగడం అనేది అసంభవం.

కృషి ఉన్మాదానికి అనేకమైన స్వరూపాలు ఉన్నాయని అని మామూలుగా నమ్మబడుతుంది. నేను ఇప్పుడు ఉదహరించింది కూడా దాని యొక్క ఒక స్వరూపం. ఒకరి యొక్క మనస్సు ధర్మ బద్ధం కాని కారణంగా, ఒకరు ఆత్మ లేక జంతు ఆవాహనలకు గురి అవుతారు మరియు రకరకాల మనస్తత్వాలను కలిగి ఉంటారు ఎలా అంటే ప్రదర్శన చేసుకోడానికి ఒక *ఛిగొంగ్* స్థాయి కోసం యత్నించడం. కొంతమందైతే సూటిగా అతీంద్రియ సామర్థ్యాల వెంటే పడతారు లేక బూటకపు *ఛిగొంగ్* సాధన చేస్తారు. *ఛిగొంగ్* సాధన చేసేటప్పుడు, వాళ్ళు తమ ప్రధాన చైతన్యాన్ని వదిలి పెట్టేయడానికి అలవాటుపడిపోతారు. అన్ని విషయాలమీద స్పృహను పోగొట్టుకొని తమ శరీరాలను ఇతరులకు అప్పగించేస్తాడు. వాళ్ళు మానసికంగా నిలకడ లేకుండా అయిపోయి తమ శరీరాలను సహాయక చైతన్యంద్వారా లేక పరాయి సందేశాలద్వారా ఆజ్ఞాపించబడేలా చేసుకుంటారు. వాళ్ళు కొంత వింత ప్రవర్తనను ప్రదర్శిస్తారు. అటువంటి వ్యక్తి ఒక భవంతి మీద నుండి దూకేస్తాడు లేక నీళ్ళలోకి దూకుతాడు అతడికి అలా చేయమని ఆజ్ఞ ఇస్తే. అతడికి స్వయంగా జీవించాలనే కోరిక కూడా ఉండదు మరియు తన శరీరాన్ని ఇతరులకు అప్పగించేస్తాడు. ఇది కృషి ఉన్మాదం కాదు, ఇది *ఛిగొంగ్* సాధనలో తప్పుదారి పట్టడం, మరియు ఇది ఆరంభంలో కావాలని ఆ విధంగా ఒకరి యొక్క ప్రవర్తన ద్వారా వచ్చింది. చాలామంది తమ శరీరాలను స్పృహ లేకుండా ఊపడం అనేది *ఛిగొంగ్* సాధన అనుకుంటారు. వాస్తవానికి, ఇలాంటి స్థితిలో నిజంగా ఒకరు *ఛిగొంగ్* సాధన చేస్తే, అది ఎంతో తీవ్రమైన పరిణామాలకు దారితీయగలదు. అది *ఛిగొంగ్* సాధన కాదు, కాని మామూలు మనుషుల యొక్క బంధాలు మరియు ప్రయత్నాల యొక్క ఒక ఫలితం.

ఇంకొక ఉదంతం ఏమిటంటే *ఛిగొంగ్* సాధనలో, ఒకరు వాళ్ళ శరీరంలో ఛి ఎక్కడైనా కూడగట్టుకుంటే లేక ఛి తల పై నుండి కిందికి దిగి రాలేకపోతే భయపడిపోతారు. ఒక మానవ శరీరం అనేది ఒక చిన్న విశ్వం. ముఖ్యంగా ధావో సాధనలో, ఛి ఒక వాహకంలో నుండి వెళ్తున్నప్పుడు, ఒకరు ఈ సమస్యలని ఎదుర్కుంటారు. ఛి వాహకంలో నుండి వెళ్లలేకపోతే, అది అక్కడే ఆగిపోతుంది.

ఇది కేవలం తలలోనే కాదు, శరీర ఇతర భాగాల్లో కూడా జరగొచ్చు; అయినప్పటికి, ఒక వ్యక్తి యొక్క అత్యంత సున్నితమైన భాగం తల. ఛి తల పై భాగానికి ఎక్కుతుంది మరియు ఆ తరువాత తిరిగి కిందికి దిగుతుంది. ఛి ఒక వాహకం నుండి వెళ్లలేకపోతే, ఒకరు ఎటువంటి అనుభూతికి లోనవుతారు అంటే, తల కాయ బరువుగా మరియు వాచినట్టు అనిపిస్తుంది ఒక దట్టమైన ఛి చేత చేయబడిన టోపీ వేసుకున్నట్టు. కాని ఛి దేన్ని నియంత్రించ లేదు, మరియు అది కాక ఎటువంటి ఇబ్బంది లేక అనారోగ్యాన్ని కూడా తీసుకురాదు. కొంత మందికి *ఛిగొంగ్* ను గురించి నిజం తెలీదు, వాళ్ళు కొన్ని నిగూఢమైన ప్రకటనలను చేస్తారు, ఇది ఒక గందరగోళమైన పరిస్థితికి దారితీసింది. అనుగుణంగా, జనం అనుకునేది ఏమిటంటే ఛి తల పై భాగానికి వెళ్లి కిందికి దిగి రాలేకపోతే, ఒకరికి కృషి ఉన్మాదం వస్తుంది, దోవ తప్పుతారు అని, రకరకాలుగా అనుకుంటారు. దీని ఫలితంగా, చాలామంది మనుషులు వాళ్ళంతట వాళ్ళే భయపడ్తారు.

ఛి తల పై భాగానికి చేరుకొని మరియు కిందికి దిగి రాలేకపోతే, అది కేవలం ఒక తాత్కాలికమైన స్థితి మాత్రమే. కొంతమంది మనుషులకి, ఇది చాలా ఎక్కువ కాలం దాక లేక ఒక ఆరు నెలల దాకా ఉండవచ్చు, మరియు అది ఇంకా కిందికి దిగి రాకపోవచ్చు. అదే పరిస్థితి అయితే, ఒకరు నిజమైన *ఛిగొంగ్* గురువుని వెతకాలి ఆ ఛి కిందికి దిగేలా మార్గం చూపించడానికి, మరియు అది అలా కిందికి దిగ గలుగుతుంది. *ఛిగొంగ్* సాధనలో, మీలో ఎవరికైతే మీ ఛి ఒక వాహకం నుండి వెళ్ల లేకపోతుందో లేక కిందికి దిగి రావడం లేదో మీరు *పిన్ పింగ్* లోని కారణాలు వెతకాలి మీరు అదే స్థాయిలో చాలా కాలం చిక్కుకుని పోయారా మరియు మీరు మీ *పిన్ పింగ్* ని అభివృద్ధి చేసుకోవాలా అని నిర్ధారించుకోడానికి! ఒక్కసారి మీరు వాస్తవికంగా *పిన్ పింగ్* అభివృద్ధి చేసుకుంటే, మీరు ఆ ఛి కిందికి దిగి వస్తుంది అనేది చూస్తారు. మీరు *పిన్ పింగ్* వృద్ధిని ఉద్ఘాటించకుండా కేవలం భౌతిక వెళితే *గొంగ్* యొక్క రూపాంతరాన్ని యత్నించ లేరు. ఇది మీరు మీ *పిన్ పింగ్* అభివృద్ధి చేయడం కోసమే కాచుకొని ఉంది–కేవలం అప్పుడే మీరు ఒక సమగ్రమైన మార్పుని చేయగలరు. ఛి అనేది వాస్తవంగానే నిరోధించబడి ఉంటే, అది ఇంకా ఎటువంటి సమస్య కలుగజేయదు. ఇది మామూలుగా మీ స్వంత మానసిక తత్వాలు చేసే పని. ఇదిగాక, ఒక బూటకపు *ఛిగొంగ్* గురువుద్వారా ఛి తల పైభాగానికి చేరుకుంటే, ఒకరు తారుమారు అవుతారు అనే విషయాన్ని వింటే ఒకరు భయపడక మానరు. ఈ భయంతో, ఇది నిజంగానే ఈ వ్యక్తికి వాస్తవంగానే కొంత సమస్య తీసుకురావచ్చు. ఒక్కసారి మీరు భయపడితే, అది ఒక భయం అనే బంధం. అది ఒక బంధమా కాదా? ఒక్కసారి మీ బంధం బయటపడితే, అది తొలగించబడాలా వద్దా?

మీరు ఇదంటే ఎంత భయపడతారో, అంత జబ్బుపడిన వారిలా కనబడతారు. మీ యొక్క ఈ బంధం తప్పక తొలగించాల్సిందే. ఈ పాఠం ద్వారా మీరు నేర్చుకునేలా చేయబడతారు ఆ విధంగా మీ భయం పోగొట్టవచ్చు, మరియు మీరు ముందుకు వెళ్లగలరు.

సాధకులకు వాళ్ళ భవిష్యత్తులో చేసే కృషిలో శారీరకంగా సౌఖ్యం అనిపించదు, ఎందుకంటే వాళ్ళ శరీరాలు అనేక రకాల *గొంగ్* ను అభివృద్ధి చేస్తాయి కాబట్టి, అవన్నీ వాళ్ళ శరీరాల లోపల తిరుగుతూ ఉండే చాలా శక్తివంతమైన సంగతులు; అవి మిమ్మల్ని ఏదో ఒక విధంగా అసౌకర్యానికి లోనయ్యేలా చేస్తాయి. మీ అసౌకర్యానికి ముఖ్యమైన కారణం ఏమిటంటే మీరు ఎప్పుడూ ఏదో ఒక అనారోగ్యాన్ని తెచ్చుకుంటామని భయపడుతూ ఉండటమే. నిజానికి, మీ శరీరంలో అభివృద్ధి చేయబడిన ఆ సంగతులు ఎంతో శక్తివంతమైనవి, మరియు అవన్నీ *గొంగ్*, అతీంద్రియ సామర్థ్యాలు, మరియు అనేకమైన సజీవంగా ఉన్న ప్రాణులు. అవి అటూ ఇటూ తిరిగితే, మీకు శారీరకంగా దురదగా, నొప్పిగా, అసౌకర్యంగా మొదలగునవి అనిపిస్తాయి. నాడి వ్యవస్థయొక్క చిగుళ్లు అనేవి ముఖ్యంగా సున్నితంగా ఉంటాయి, మరియు అన్ని రకాల అనారోగ్య లక్షణాలు ఉంటాయి. ఉన్నత-శక్తి పదార్థాల ద్వారా మీ శరీరం పూర్తిగా మార్పు చెందనంత కాలం, మీకు ఈ విధంగానే అనిపిస్తుంది. ఏమైనా దీన్ని ఒక మంచి విషయంగానే చూడాలి. ఒక సాధకుడిగా మిమ్మల్ని మీరు ఒక మామూలు మనిషిగా చూసుకొని మీకు ఎల్లప్పుడూ అనారోగ్యాలు ఉన్నాయని అనుకుంటే, మీరు కృషి సాధన ఎలా చేయగలరు? కృషి సాధనలో ఒక ఇబ్బంది ఎదురైనప్పుడు, మిమ్మల్ని మీరు ఇంకా ఒక మామూలు మనిషిగానే చూసుకుంటే, మీ యొక్క *షిన్ షింగ్* ఆ క్షణంలో మామూలు మనుషుల స్థాయికి దిగజారి పోయిందని నేను అంటాను. కనీసం ఈ ప్రత్యేకమైన విషయంలో, మీరు మామూలు మనుషుల యొక్క స్థాయికి దిగజారిపోయారు.

నిజమైన సాధకులుగా, మనం విషయాలను మామూలు మనుషుల దృక్పథం నుండి బదులు చాలా ఉన్నత స్థాయినుండి పరిగణించాలి. మీరు అనారోగ్యంతో ఉన్నారని మీరు నమ్మితే, ఇది మిమ్మల్ని నిజంగానే అనారోగ్యం పాలు అయ్యేలా చేయవచ్చు. ఇది ఎందుకంటే ఒక్కసారి మీరు మీకు అనారోగ్యం ఉంది అని ఊహించుకుంటే, మీ *షిన్ షింగ్* స్థాయి ఒక మామూలు మనుషులకి ఎంత ఎత్తు ఉంటుందో అంత ఉంటుంది. *ఛిగొంగ్* సాధన మరియు నిజమైన కృషి సాధన

అనారోగ్యానికి దారి తీయదు, ముఖ్యంగా ఇటువంటి పరిస్థితుల్లో. నిజంగా మనుషులను అనారోగ్యం పాలు అయ్యేలా చేసేది డెబ్భై శాతం మానసికం మరియు ముప్పై శాతం శారీరకం. ఉదాహరణకి, అనారోగ్య పరిస్థితి అనేది విపరీతంగా ఇంకా చెడిపోయే ముందు ఒకరు మానసిక రుగ్మతను అనుభవిస్తారు, ఆ మనసు దీన్ని భరించలేదు, మరియు ఒక బరువైన మానసిక ఒత్తిడితో బాధపడతారు. మామూలుగా ఇది ఇలాగే ఉంటుంది. ఉదాహరణకి, ఒకానొక కాలంలో ఒక వ్యక్తి ఉన్నాడు అతడు ఒక మంచానికి కట్టి వేయబడ్డాడు. వాళ్ళు అతడి ఒక చేతిని తీసుకున్నారు మరియు దాన్ని కోసి రక్తం కారేలా చేస్తామని ప్రకటించారు. ఆ తరువాత అతడి కళ్లకు గంతలు కట్టారు మరియు అతడి మణికట్టు పై ఒకసారి గీశారు. (అతడ్ని కోయడం గాని రక్తం కారడం గాని జరగనే లేదు.) అతనికి నీటి చుక్కలు పడ్డం వినబడేలా ఒక నీళ్ళ కుళాయి తెరవబడింది, మరియు అతడు అందు మూలంగా అది తన రక్తమే కారుతుంది అని అనుకున్నాడు. ఆ మనిషి కొంత సమయం తరువాత చనిపోయాడు. వాస్తవానికి, అతడు కోయబడలేదు మరియు రక్తం కార్చలేదు–అది పారుతున్న నీళ్ళే ఏదైతే ఉన్నాయో అవే కారుతున్నాయి. అతని మానసిక కారణాలే అతని చావుకి దారితీశాయి. మీరు ఎల్లప్పుడూ అనారోగ్యంతో ఉన్నామని నమ్మితే, దాని ఫలితంగా బహుశ మిమ్మల్ని మీరు అనారోగ్యం పాలు చేసుకునే అవకాశం ఉంది. ఎందుకంటే మీ పిన్ *పింగ్* మామూలు మనుషుల యొక్క స్థాయికి పడిపోయింది కాబట్టి, ఒక సగటు మనిషికి, తప్పకుండా, రోగాలు ఉంటాయి.

ఒక సాధకుడిగా, మీరు ఎల్లప్పుడూ అది ఒక వ్యాధి అని అనుకుంటే, మీరు నిజానికి దాని కోసం కోరుకుంటున్నారు. మీరు ఒక వ్యాధిని కోరుకుంటే అది మీ శరీరంలోకి వస్తుంది. ఒక సాధకుడిగా, మీ పిన్ *పింగ్* స్థాయి ఉన్నతంగా ఉండాలి. మీరు ఎల్లప్పుడూ అదొక వ్యాధి అని వ్యాకుల పడకూడదు, ఎందుకంటే వ్యాధి అంటే ఈ భయం అనేది ఒక బంధం మరియు అది మీకు ఎలాగోలా కష్టాలను తెచ్చి పెడుతుంది. కృషి సాధనలో ఒకరు కర్మను నిర్మూలించవలసిన అవసరం ఉంది, మరియు అది బాధాకరమైనది. ఒకరు *గొంగ్* ను సుఖంగా ఉంటూ ఎలా పెంచుకోగలరు? లేకపోతే ఒకరు ఎలా ఒకరియొక్క బంధాలను తొలగించగలరు? నేను మీకు బౌద్ధమతం నుండి ఒక కథ చెబుతాను. ఒకానొక కాలంలో ఒక వ్యక్తి కృషిలో ఎంతో ప్రయత్నం చేసిన తరువాత ఒక అర్హతుడు అయ్యాడు. సరిగ్గా కృషిలో ఇక సరైన ఫలసిద్ధి సాధించి మరియు ఆర్హతుడుగా మారబోతున్న తరుణంలో, అతను ఆనందంగా ఉండకుండా ఎలా ఉండగలడు? అతడు ముల్లోకాలను అధిగమించబోతున్నాడు! అయినప్పటికి ఈ ఉత్సాహం అనేది కూడా ఒక బంధమే, హర్షోద్వేగం అనే బంధం. ఒక అర్హతుడు బంధాలనుండి విముక్తుడిగా

ఉండాలి, ఒక ప్రభావితం కాని హృదయంతో. కాని అతడు విఫలం అయ్యాడు మరియు అతడి సాధన వృధాగా మిగిలిపోయింది. అతడు విఫలం అయ్యాడు కాబట్టి, అతడు మొత్తం తిరిగి ఆరంభించాల్సి వచ్చింది. అతడు కృషిని తిరిగి ఆరంభించాడు, మరియు ఎంతో కష్టంతో కూడిన ప్రయత్నం తరువాత అతడు తిరిగి తన కృషిలో సఫలత సాధించాడు. ఈ సారి అతడు భయపడ్డాడు మరియు అతడికి అతడే మనస్సులో జ్ఞాపకం చేసుకున్నాడు: "నేను ఉత్సాహపడకూడదు. లేకపోతే, నేను మళ్లీ విఫలం అవుతాను." ఈ భయంతో, అతను మళ్లీ విఫలం అయ్యాడు. భయం కూడా ఒక విధమైన అనుబంధమే.

ఇక్కడ ఇంకొక పరిస్థితి కూడా ఉంది: ఒక వ్యక్తి మానసిక రోగిగా అయితే, ఈ వ్యక్తికి కృషి ఉన్మాదం ఉన్న వాడిగా ముద్ర వేస్తారు. నేను వాళ్ళ మానసిక రోగాన్ని చికిత్స చెయ్యాలని వేచి ఉండే మనుషులు కూడా కొంతమంది ఉన్నారు! ఈ మానసిక రుగ్మత అనేది వ్యాధి కాదని నేను అంటాను, మరియు అటువంటి సంగతులు గురించి పట్టించుకోడానికి నా దగ్గర సమయం కూడా లేదు. ఎందుకు? ఇది ఎందుకంటే మానసిక రుగ్మత గల వ్యక్తికి ఎటువంటి విష క్రిమి ఉండదు, అతడి శరీరానికి వ్యాధిగ్రస్త మార్పులు లేక అంటురోగాలు రెండూ లేవు; నా దృష్టిలో ఇది ఒక వ్యాధి కాదు. మానసిక రుగ్మత ఒకరి ప్రధాన చైతన్యం అనేది మరీ బలహీనం అయినప్పుడు కలుగుతుంది. అది ఎంత బలహీనం కాగలదు? ఇది ఎప్పటికి తన మీద తాను అధీనం చేసుకోలేని మనిషి లాంటిది. ఒక మానసిక రోగియొక్క ప్రధాన ఆత్మ సరిగ్గా అటువంటిదే. అది ఇకపై శరీరం మీద ఆధీనం చేయదల్చుదు. అది ఎప్పుడూ మబ్బుగా ఉంటుంది మరియు తెలివిలోకి రాలేక పోతుంది. ఇటువంటి సమయంలో, ఆ వ్యక్తియొక్క సహాయక చైతన్యం లేక పరాయి సందేశాలు అతనితో జోక్యం చేసుకుంటాయి. ప్రతి పరిమాణంలో అనేకమైన స్థాయులు ఉన్నాయి. అన్ని రకాల సందేశాలు అతన్ని భంగపరుస్తాయి. ఒకరియొక్క ప్రధాన ఆత్మ పూర్వ జన్మలో ఏదో తప్పుడుపని చేసి ఉండవచ్చు, మరియు అప్పులవాళ్ళు అతనికి హాని చెయ్యాలి అనుకోవచ్చు. అన్నిరకాల విషయాలు సంభవించవచ్చు. మానసిక రుగ్మత యొక్క విశేషాలు అన్ని ఇంతేనని మనం చెప్పుకోగలం. దీన్ని మీ కోసం ఎలా చికిత్స చేయగలను? నేను చెప్పగలను ఒకరు నిజానికి ఈ విధంగానే మానసిక రుగ్మతను తెచ్చుకుంటారు. దీని గురించి ఏం చేయవచ్చు? ఆ వ్యక్తికి అవగాహన కల్పించిన తరువాత తెలివిలోకి రావడానికి సహాయం చెయ్యాలి—కాని అలా చేయడం చాలా కష్టం. మీరు చూస్తారు ఒక మానసిక వైద్య శాలలో వైద్యుడు ఒక కరెంటు షాకు ఇచ్చే దండం అతడు లేక ఆమె

చేత బట్టగానే, తక్షణం, ఆ రోగి ఎటువంటి పిచ్చి ప్రేలాపనాలు చేయడానికి మరీ భయపడిపోతాడు. ఇది ఎందుకు? అ క్షణంలో, ఈ వ్యక్తియొక్క ప్రధాన ఆత్మ అప్రమత్తం అవుతుంది, మరియు అది కరెంటు షాకుకు భయపడుతుంది.

సాధారణంగా ఒక వ్యక్తి కృషి సాధన ద్వారంలోకి ప్రవేశించిన తరువాత, అతడు కొనసాగించాలని అనుకుంటాడు. అందరికి బుద్ధ-గుణం మరియు కృషి కోసం హృదయం అనేది ఉంది. అందువల్ల, అది నేర్చుకున్న పిదప, చాలామంది సాధకులు కృషిని తమ జీవితాంతం సాధన చేస్తారు. అతడు కృషిలో సఫలం అవుతాడా లేక ఫా పొందగలడా అనే దానికి సంబంధం లేదు. ఈ వ్యక్తికి ఏది ఏమైనా గాని ధావో ను అనుసరించడానికి హృదయం ఉంది మరియు ఎప్పటికి దాన్ని సాధన చెయ్యాలనుకుంటాడు. ఈ వ్యక్తి *ఛిగొంగ్* సాధన చేస్తాడని అందరికి తెలుసు. అతను పనిచేసే చోట ఉన్న మనుషులకి తెలుసు, పక్కింటి వాళ్ళ ద్వారా ఆ చుట్టూ పక్కల ఉన్న వాళ్లందరికీ కూడా తెలుస్తుంది. కాని దాని గురించి ఆలోచించండి, అందరు: నిజమైన కృషి సాధన విషయానికి వస్తే, ఇటువంటి దాన్ని కొన్ని ఏళ్ళ క్రితం ఎవరైనా చేసారా? ఎవ్వరూ చేయలేదు. ఒకరు కృషి సాధన కేవలం స్వచ్ఛంగా చేస్తేనే ఒకరి యొక్క జీవిత ప్రయాణం మార్చబడుతుంది. కాని ఒక సాధారణమైన వ్యక్తిగా, ఈ వ్యక్తి *ఛిగొంగ్* సాధన కేవలం చికిత్సలు లేక శారీరక దారుఢ్యం కోసమే చేస్తున్నాడు. ఇతడి జీవన మార్గాన్ని ఎవరు మారుస్తారు? ఒక సాధారణమైన వ్యక్తిగా, ఒక రోజు ఈ వ్యక్తి ఒక రోగం తెచ్చుకుంటాడు లేక ఇంకొక రోజు ఏదైనా సమస్యని ఎదుర్కుంటాడు. అతడు ఒక రోజు మానసిక రోగిగా అయిపోవచ్చు లేక పడి చనిపోవచ్చు. ఒక సాధారణమైన వ్యక్తియొక్క మొత్తం జీవితం అలాగే ఉంటుంది. మీరు ఒక వ్యక్తి పార్కులో *ఛిగొంగ్* సాధన చేస్తూ ఉండగా చూసినా గాని, వాస్తవికంగా, అతను నిజంగా కృషి సాధన అనేది చేయడం లేదు. అతడికి ఒక ఉన్నత స్థాయికి కృషి సాధన చెయ్యాలనే ఆశ ఉన్నా గాని, అతను ఒక ధర్మభద్ధమైన మార్గాన్ని అందుకోకుండా అది సాధించలేడు. అతనికి కేవలం ఒక ఉన్నత స్థాయిలో కృషి సాధన చెయ్యాలనే కోరిక మాత్రమే ఉంది. ఈ వ్యక్తి ఇంకా ఒక చికిత్సలు మరియు శారీరక దారుఢ్యం గురించిన తక్కువ స్థాయిలోని *ఛిగొంగ్* సాధకుడే. అతని జీవన మార్గాన్ని ఎవ్వరు మార్చరు, అందుకే అతనికి వ్యాధులు వస్తాయి. ఒకరు సద్గుణాలకు ప్రాముఖ్యత ఇవ్వని యెడల, ఒకరి యొక్క వ్యాధి అనేది నయం కూడా కాదు. ఒక్కసారి ఒక వ్యక్తి *ఛిగొంగ్* సాధన చేస్తే అతడు ఎటువంటి వ్యాధిని తెచ్చుకోడు, అనేది నిజం కాదు.

ఒకరు తప్పక స్వచ్ఛంగా కృషి సాధన చెయ్యాల్సిందే మరియు ఒకరి యొక్క పిన్ *పింగ్* పై ధ్యాస ఉంచాల్సి ఉంది. కేవలం స్వచ్ఛంగా కృషి సాధన చేయడం ద్వారానే ఒకరి వ్యాధి అనేది తొలగించబడుతుంది. ఎందుకంటే *ఛిగొంగ్* సాధన అనేది శారీరక వ్యాయామం కాదు కాని మామూలు మనుషులకి ఏదో అతీతమైనది, సాధకులకు తప్పకుండా ఒక ఉన్నతమైన సూత్రం మరియు ప్రమాణం ఉండాల్సిందే. లక్ష్యాన్ని సాధించడానికి ఒకరు దాన్ని తప్పకుండా అనుసరించాల్సి ఉంది. అయినా గాని చాలా మంది అలా చేయలేదు మరియు మామూలు మనుషులుగానే ఉండిపోతారు. అందువల్ల, సమయం ఆసన్నం అయినప్పుడు వాళ్ళు ఇంకా ఆ అనారోగ్యంతోనే ఉంటారు. ఈ వ్యక్తి ఒక రోజు అకస్మాత్తుగా ఒక సెరిబ్రల్ త్రోంబొసిస్ (cerebral thrombosis)తో బాధ పడవచ్చు, అకస్మాత్తుగా ఇది లేక అది వ్యాధి తెచ్చుకోవచ్చు, లేక మానసిక రోగి అయిపోవచ్చు. అందరికి తెలుసు అతను *ఛిగొంగ్* సాధన చేస్తాడని. ఒక్కసారి అతడు మానసిక రోగిగా అవ్వగానే, జనం: "అతనికి కృషి ఉన్మాదం ఉంది" అంటారు, మరియు ఆ ముద్ర అనేది నిలిచిపోతుంది. దాని గురించి ఆలోచించండి, అందరూ: ఇలా చేయడం అనేది సమంజసమా? ఒక లౌకికుడికి నిజం అనేది తెలీదు. వృత్తి నిపుణులకు లేక చాలామంది సాధకులకు కూడా దాని యొక్క నిజం తెలుసుకోవడం అనేది కష్టం. ఈ వ్యక్తి ఇంట్లో ఉన్నప్పుడు మానసిక రోగి అయితే, ఇది తక్కువ సమస్యాత్మకంగా ఉండగలదు ఏమో, ఇంకా ఇతరులు ఇది *ఛిగొంగ్* సాధన ద్వారానే వచ్చింది అని అన్నప్పటికీ. ఈ వ్యక్తి సాధన స్థలంలో మానసిక రోగిగా అయితే మాత్రం, అది దారుణంగా ఉంటుంది. దానిపై ఒక పెద్ద ముద్ర గుద్ది వేయబడుతుంది మరియు దాన్ని తొలగించడం అనేది అసంభవం, ఒకరు ఎంత ప్రయత్నించినా గాని. వార్తా పత్రికలు *ఛిగొంగ్* సాధన కృషి ఉన్మాదానికి దారి తీసిందని సమాచారం ఇస్తాయి. కొంతమంది మనుషులు దాన్ని చూడడం కూడా చేయకుండా *ఛిగొంగ్* ని వ్యతిరేకిస్తారు: "చూడు, ఇంతకు ముందే అక్కడ *ఛిగొంగ్* వ్యాయామం చేస్తూ అతడు బాగానే ఉన్నాడు, మరియు ఇప్పుడేమో ఇలా అయిపోయాడు." ఒక మామూలు మనిషిగా, అతనికి ఏదైతే జరగాలని ఉందో అది జరుగుతుంది. అతనికి ఇతర రోగాలు రావచ్చు లేక ఇతర సమస్యలు ఎదుర్కోవచ్చు. ప్రతి దానికి *ఛిగొంగ్* సాధనను నిందించడం సమంజసమేనా? ఇది ఆసుపత్రిలో ఒక వైద్యుడి లాగే: ఒకరు వైద్యులు కాబట్టి, ఒకరు ఈ జన్మకు ఎన్నడూ వ్యాధిగ్రస్తుడు కాకూడదు – ఇది ఎలా ఆ విధంగా అర్థం చేసుకోబడగలదు?

దీని ద్వారా, అందువలన, చెప్పవచ్చు ఏమిటంటే చాలామంది మనుషులు *ఛిగొంగ్* గురించి అసలైన నిజం తెలుసుకోకుండా లేక దాని వెనుక ఉన్న సూత్రాలను తెలుసుకోకుండా మతిలేని వ్యాఖ్యానాలు చేస్తారని. ఒక్కసారి ఏదైనా సమస్య వచ్చిందంటే, *ఛిగొంగ్* మీద అన్ని రకాల ముద్రలు విధించబడతాయి. *ఛిగొంగ్* అనేది చాలా కొంత కాలంగానే సమాజంలో జనాదరణను

పొందింది. ఎంతోమంది మనుషులు మూర్ఖపు దృక్పథాలు కలిగి ఉంటారు మరియు దీన్ని ఎల్లప్పుడూ ఖండిస్తారు, దూషిస్తారు, మరియు తోసిపుచ్చుతారు. వీళ్లకి ఎటువంటి మనస్తత్వాలు ఉన్నాయో అన్నది ఎవ్వరికీ తెలీదు. వాళ్ళు *ఛిగొంగ్* అంటే ఎంతో ఏవగింపుతో ఉంటారు, వాళ్ళకి ఏదో పెద్ద సంబంధం ఉన్నట్టు. *ఛిగొంగ్* అనే మాట ఎత్తితే చాలు, వాళ్ళు దీన్ని ఆదర్శపూర్వకం అని అంటారు. *ఛిగొంగ్* అనేది ఒక విజ్ఞాన శాస్త్రం, మరియు ఇది ఒక ఉన్నతమైన విజ్ఞాన శాస్త్రం. ఇది ఎందుకు జరుగుతుందంటే ఆ మనుషుల మనస్తత్వాలు అనేవి మరీ మూర్ఖమైనవి మరియు వాళ్ళ జ్ఞానం అనేది మరీ సంకుచితం కాబట్టి.

ఇక్కడ ఇంకొక పరిస్థితి ఉంది దీన్ని సాధకుల సమాజంలో "*ఛిగొంగ్* స్థితి" అని అంటారు. ఇటువంటి వ్యక్తికి మానసిక భ్రమలు ఉంటాయి, కాని కృషి ఉన్మాదం కాదు. ఈ స్థితిలో ఉన్న ఒక వ్యక్తి అనూహ్యంగా హేతుబద్దంగా ఉంటాడు. ముందుగా "*ఛిగొంగ్* స్థితి" అంటే ఏమిటో నన్ను పూర్తిగా వివరించనివ్వండి. *ఛిగొంగ్* సాధన ఒకరి జన్మసిద్ధ స్వభావంతో ముడిపడి ఉందన్న విషయం మనకు తెలిసిందే. ప్రపంచంలో ప్రతి దేశంలోనూ మతాన్ని నమ్మే ప్రజలు ఉన్నారు. కొన్ని వేల సంవత్సరాల నుండి చైనా దేశంలో బౌద్ధమతాన్ని లేక ధావో మతాన్ని నమ్మే మనుషులు ఉన్నారు. వాళ్ళు మంచి కార్యాలు చేయడం అనేది మంచి ప్రతిఫలాన్ని ఇస్తుందని, మరియు దుష్టులుగా ఉంటే దుష్ట ప్రతిఫలాన్ని ఇస్తుంది అని నమ్ముతారు. కాని కొంతమంది మనుషులు దీన్ని నమ్మరు. ముఖ్యంగా గొప్ప సాంస్కృతిక విప్లవం కాలంలో, ఇది విమర్శించబడింది మరియు ఒక మూఢనమ్మకంగా ముద్ర వేయబడింది. కొంతమంది వాళ్ళకి అర్థంకాని విషయాలన్నిటినీ, పాఠ్య పుస్తకాల నుండి ఏదైతే నేర్చుకోలేదో, ఏదైతే ఆధునిక విజ్ఞాన శాస్త్రం ఇంకా అభివృద్ధి చెయ్యలేదో, మరియు ఏదైతే ఇంకా అర్థం చేసుకోబడ లేదో అన్నిటినీ మూఢనమ్మకాలుగా పరిగణిస్తారు. ఇటువంటి వాళ్ళు కొన్నేళ్ళ క్రితం చాలామంది ఉండేవాళ్లు, కాని ఇప్పుడు వాళ్ళు కొంత తక్కువగానే ఉన్నారు. మీరు కొన్ని అద్భుతాలను అంగీకరించకపోయినా వాస్తవానికి అవి ఇప్పటికే మన పరిమాణంలో స్పష్టం అయ్యాయి. మీరు వాటిని గుర్తించడానికి ధైర్యం చేయరు, కాని ఇప్పుడు మనుషులు వాటి గురించి మాట్లాడటానికి ధైర్యం చూపుతున్నారు. వాళ్ళు *ఛిగొంగ్* సాధన గురించి కొన్ని వాస్తవాలను కూడా తెలుసుకున్నారు వాటి గురించి వినడము లేక చూడడం ద్వారా.

కొంత మందికి ఎంత మూర్ఖత్వం అంటే ఒక్కసారి మీరు *ఛిగొంగ్* అని ప్రస్తావిస్తే, వాళ్ళు మీ మీద వాళ్ళ అంతరాళాల లోతుల్లో నుండి నవ్వుతారు. మీరు మూఢనమ్మకంతో మరీ హాస్యాస్పదంగా

ఉన్నారని వాళ్ళు అనుకుంటారు. మీరు *చిగొంగ్* సాధనలో అద్భుతాలను గురించి ఎత్తిన వెంటనే, వాళ్ళు మిమ్మల్ని ఎంతో అజ్ఞాన అంధకారంలో ఉన్నవాళ్ళగా పరిగణిస్తారు. అటువంటి వ్యక్తి మూర్ఖత్వంగా ఉన్నప్పటికి, అతడి జన్మసిద్ధ స్వభావం అనేది చెడ్డది కాకపోవచ్చు. అతడు మంచి జన్మసిద్ధ స్వభావాన్ని కలిగి ఉండి మరియు *చిగొంగ్* సాధన చెయ్యాలి అనుకుంటే, అతడి దివ్య దృష్టి ఒక ఉన్నతమైన స్థాయిలో తెరుచుకోవచ్చు, మరియు అతడు అతీంద్రియ సామర్థ్యాలను కూడా కలిగి ఉండవచ్చు. అతడికి *చిగొంగ్* మీద నమ్మకం ఉండదు, కాని అతడు తాను అనారోగ్యం పాలు కానని కచ్చితంగా చెప్పలేడు. అతడు అనారోగ్యం పాలైనపుడు, అతడు ఆసుపత్రికి వెళ్తాడు. పాశ్చాత్య వైద్యంయొక్క వైద్యుడు అతనికి నయం చేయలేనప్పుడు, అతడు చైనీయ వైద్యంయొక్క వైద్యుడి దగ్గరకు వెళ్తాడు. చైనీయ వైద్యం యొక్క వైద్యుడు కూడా అతడి అనారోగ్యాన్ని నయం చేయలేనప్పుడు మరియు ఎటువంటి ప్రత్యేకమైన ఔషధ పత్రం పని చేయనప్పుడు, అప్పుడు అతను *చిగొంగ్* గురించి ఆలోచిస్తాడు మరియు యోచిస్తాడు: "*చిగొంగ్* నిజంగానే నా అనారోగ్యాన్ని బాగుచేస్తుందో లేదో చూసి నా అదృష్టాన్ని పరీక్షించుకుంటాను." అతడు చాలా సంకోచంతో వస్తాడు. అతని మంచి జన్మసిద్ధ స్వభావం కారణంగా, *చిగొంగ్* సాధన అనేది చేసిన వెంటనే, అతడు దాన్ని చాలా బాగా చేస్తాడు. బహుశ ఒక గురువు అతని మీద ఆసక్తి చూపించవచ్చు లేక ఇతర పరిమాణంలో గల ఒక ఉన్నతమైన జీవి అతనికి చేయూతని ఇవ్వవచ్చు. అకస్మాత్తుగా, అతని దివ్య నేత్రం తెరుచుకుంటుంది, లేక అతడు అర్ధ-జ్ఞానోదయపు స్థితిలో ఉంటాడు. చాలా ఉన్నతమైన స్థాయిలో తన దివ్య నేత్రం తెరుచుకొని ఉండి, అతను ఒక్కసారిగా ఈ విశ్వం యొక్క కొంత సత్యాన్ని చూడవచ్చు. ఇంతే కాకుండా, అతడు అతీంద్రియ సామర్థ్యాలను కలిగి ఉంటాడు. ఇటువంటి వ్యక్తి ఇలాంటి విషయాలను చూసినప్పుడు అతని మెదడు దాన్ని భరించగలదని మీరు అనుకుంటున్నారా? అతను ఎటువంటి మానసిక స్థితిలో ఉంటాడని మీరు అనుకుంటున్నారు? ఇతరులు దాని గురించి మాట్లాడినప్పుడు, ఏదైతే ఒకప్పుడు మూఢనమ్మకంగా చూడబడిందో, ఏదైతే పూర్తిగా అసంభవం, మరియు ఏదైతే హాస్యాస్పదం అనుకోబడిందో అది ప్రత్యక్షంగా తన కళ్ళ ముందే ఉంటుంది, మరియు అతడు వాస్తవంగా దానితో సంపర్కంలో ఉంటాడు. ఈ వ్యక్తియొక్క మనసు అప్పుడు దాన్ని భరించ లేకపోతుంది, ఆ మానసిక ఒత్తిడి ఊరికే మరీ ఎక్కువ కావడంవల్ల. అతను చెప్పేది ఏమిటో ఇతరులకు అర్థం కాదు, అతని మనసు హేతుబద్ధంగా ఉన్నా గాని. కాని అతడు ఈ రెండు ప్రక్కల మధ్య సంబంధాన్ని అస్సలు సరితూగేలా చేయలేకపోతాడు. అతడు మానవాళి చేసేది ఏదైతే ఉందో అది తప్పని కనుగొన్నాడు, అలాగే అవతలి వైపు చేసేది ఏదైతే ఉందో అది సాధారణంగా

సరైనది అని. తాను అటు వైపు చేసేదానికి అనుగుణంగా విషయాలను చేస్తే, మనుషులు అతను చేసింది తప్పంటారు. వాళ్ళు ఇతన్ని అర్థం చేసుకోలేరు, అందుకే వాళ్ళు ఇతనికి కృషి ఉన్మాదం ఉంది అని అంటారు.

నిజానికి, ఈ వ్యక్తికి కృషి ఉన్మాదం లేదు. మీలో చాలామంది ఎవరయితే *ఛిగొంగ్* సాధన చేస్తారో అసలు ఈ విధంగానే తయారవరు. కేవలం అటువంటి ఎంతో మూర్ఖపు మనుషులు మాత్రమే *ఈ ఛిగొంగ్* స్థితిని అనుభవిస్తారు. ప్రేక్షకుల్లో ఇక్కడ ఉన్న చాలామందికి దివ్య నేత్రం తెరవబడి ఉంది—ఒక పెద్ద సంఖ్యలోని మనుషులకి. వాళ్ళు వాస్తవంగానే ఇతర పరిమాణాల్లోని సంగతులను వీక్షించారు. వాళ్ళు ఆశ్చర్యపోలేదు, వాళ్ళు చాలా బాగానే ఉన్నారు, వాళ్ళ మెదడు పాకుకు గురికాలేదు, లేక వాళ్ళు ఈ *ఛిగొంగ్* స్థితిలో కూడా లేరు. ఒక వ్యక్తి *ఛిగొంగ్* స్థితిలో ఉన్న తరువాత, అతడు చాలా విచక్షణతో ఉంటాడు మరియు చాలా న్యాయంగా వివేకవంతమైన తర్కంతో మాట్లాడతాడు. అది కేవలం ఏమిటంటే మామూలు మనుషులు అతడు చెప్పేదాన్ని నమ్మరు అంతే. అతడు కొన్నిసార్లు తాను ఎవరైనా చనిపోయిన వాళ్లని చూశానని, మరియు ఆ వ్యక్తి తనకు ఏదో చేయమని చెప్పాడని చెప్పొచ్చు. మామూలు మనుషులు దీన్ని ఎలా నమ్మగలరు? తరువాత ఈ వ్యక్తి అర్థం చేసుకుంటాడు వాటి గురించి మాట్లాడే బదులు ఈ విషయాలను తనతోనే దాచుకోవాలని. రెండు ప్రక్కల మధ్య సంబంధాన్ని సౌమ్యంగా వ్యవహరించడం తెలుసుకున్న తరువాత, అంతా సర్దుకుంటుంది. ఆనవాయితిగా, ఈ మనుషులు అతీంద్రియ సామర్థ్యాలను కూడా కలిగి ఉంటారు, కాని ఇది కూడా కృషి ఉన్మాదం, కాదు.

“యదార్థ ఉన్మాదం” అని పిలవబడే ఇంకొక పరిస్థితి ఉంది, మరియు ఇది చాలా అరుదుగా కనిపిస్తుంది. మేము సూచించే ఈ “యదార్థ ఉన్మాదం” నిజంగా ఉన్మాదం గల వ్యక్తికి సంబంధించింది కాదు. అటువంటి అర్థానికి బదులు, ఇది “యధార్థం యొక్క కృషి” ని నిర్దేశిస్తుంది. యదార్థ ఉన్మాదం అంటే ఏమిటి? సాధకుల మధ్య, అటువంటి వ్యక్తి చాలా అరుదుగా కనబడతాడని నేను చెప్పగలను, బహుశ ఒక లక్ష మందిలో ఒకరు ఉండొచ్చు. దీని ఫలితంగా, ఇది అంత సర్వసామాన్యం కాదు మరియు సమాజం మీద దీని ప్రభావం ఎటువంటిదీ లేదు, కూడా.

సామాన్యంగా, “యదార్థ ఉన్మాదం” కోసం ముందుగా కావలసిఉంది ఒకటి ఉంది. అదేమిటంటే ఈ వ్యక్తికి అద్భుతమైన జన్మసిద్ధ స్వభావం ఉండాలి మరియు బాగా వయస్సు పైబడి ఉండాలి. వృద్ధుడుగా ఉండడం వల్ల, ఈ వ్యక్తికి కృషి సాధన చేయడానికి మరీ ఆలస్యం అయిపోతుంది.

అద్భుతమైన జన్మసిద్ధ స్వభావం గల వాళ్ళు సాధారణంగా ఇక్కడికి ఒక లక్ష్యంమీద మరియు ఉన్నత స్థాయి నుండి వస్తారు; ఈ సాధారణ మానవ సమాజాన్ని సందర్శించడానికి అందరూ భయపడ్తారు, ఎందుకంటే ఒకరియొక్క జ్ఞాపకశక్తి తుడిచి వేసిన తరువాత ఒకరు ఎవర్నీ గుర్తు పట్ట లేకుండా పోతారు. మామూలు మనుషుల యొక్క సామాజిక పరిసరాల్లోకి వచ్చిన తరువాత, మానవ జోక్యం అతడిని పేరు ప్రతిష్ట లేక ధనం వెంటపడేలా చేస్తుంది మరియు అతడు చివరికి మామూలు మనుషుల స్థాయికి పడిపోతాడు. అతడు ఇక్కడి నుండి తప్పించుకోడానికి ఒక్క రోజు కూడా ఉండదు. అందువల్ల ఎవ్వరు ఇక్కడికి రావడానికి సాహసం చేయరు, ఎందుకంటే అందరూ భయపడ్తారు కాబట్టి. అయినప్పటికి అలాంటి మనుషులు ఉన్నారు ఎవరైతే ఇక్కడికి వచ్చారో. ఇక్కడికి వచ్చిన తరువాత వాస్తవంగానే వాళ్ళు తమని తాము మామూలు మనుషుల మధ్య సరిగ్గా నడిపించుకోలేక పోతారు. వాళ్ళు వాస్తవంగానే తక్కువ స్థాయిలకి పడిపోతారు మరియు వాళ్ళ జీవిత కాలంలో అనేకమైన తప్పుడుపనులు చేస్తారు. ఒకరు స్వప్రయోజనాల కోసం పోటీపడటానికి జీవించినప్పుడు, ఒకరు చాలా చెడ్డ కార్యాలు చేస్తారు మరియు ఇతరులకు ఒక గొప్ప మొత్తం ఋణ పడతారు. అతడి గురువు అతడు కిందికి దిగజారబోతున్నాడు అని పసిగడతాడు. అయినప్పటికి అతడు ఒక ఫలసిద్ధి హోదా గల వాడు, అందుకే ఆ గురువు అతడిని అంత తేలికగా దిగజారనివ్వడు! చేయగలిగింది ఏముంది? అతడి గురువు చాలా వ్యధ చెందుతాడు మరియు అతడి చేత కృషి సాధన చేయించడానికి అతనికి వేరే మార్గం ఉండదు. ఈ సమయంలో ఒకరు గురువుని ఎక్కడని వెతకగలరు? అతడు ముందు నుండి కృషి సాధన చేసి తన అసలైన మూలానికి చేరుకోవాల్సి ఉంది. కాని అది అంత తేలికగా ఎలా చేయగలం? వృద్ధుడు కావడంవల్ల, అతడికి కృషి సాధన చేయడానికి మరీ ఆలస్యం అయిపోతుంది. మనసుకు శరీరానికి సంబంధించిన ఒక కృషి సాధన ఎక్కడని వెతకగలడు?

కేవలం అతనికి అద్భుతమైన జన్మసిద్ధ స్వభావం ఉంటేనే గాని, మరియు ఇటువంటి అపూర్వమైన పరిస్థితుల్లోనే, యదార్థ ఉన్మాదం అనే పద్ధతి అతనిపై ప్రయోగించబడుతుంది. ఇంకొక విధంగా చెప్పాలంటే, ఈ వ్యక్తి తనంతట తాను మూలానికి చేరుకునే ఆశ కచ్చితంగా లేనప్పుడు, అతన్ని ఉన్మాదిగా మార్చేందుకు ఈ పద్ధతి అనేది ఉపయోగించబడవచ్చు. అతని మెదడు లోపల కొన్ని ప్రక్రియలు ఆపు చేయబడతాయి. ఉదాహరణకి, మానవులుగా మనం చలి మరియు రోత అంటే

భయపడుతాము, మరియు అందుకే మెదడులో చలి మరియు రోత అంటే భయపడే ఆ భాగాలు ఆపు చేయబడతాయి. కొన్ని కార్యక్రమాలు పనిచేయకుండా చేయబడిన తరువాత, అతడు మానసికమైన సమస్యలు ఉన్నవాడి లాగా కనిపిస్తాడు మరియు నిజంగానే మానసిక ఉన్మాదం ఉన్నవాడిలా ప్రవర్తిస్తాడు. కాని సామాన్యంగా అతడు ఎటువంటి తప్పుడు పనులు చేయడు, మరియు అతడు జనాన్ని అవమానించడం లేక కొట్టడం లాంటివి కూడా చేయడు. బదులుగా, అతడు తరచుగా మంచి కార్యాలు చేస్తాడు, కాని అతడు తనపై తాను చాలా క్రూరంగా ఉంటాడు. ఎందుకంటే అతడు చలిగా ఉండడాన్ని ఎరగడు, చలికాలంలో మంచులో కాళ్లకి రక్షణ లేకుండా మరియు పలుచని దుస్తులను వేసుకొని అతను అటూ ఇటూ పరుగులు పెడతాడు. అతడి కాళ్లు భారీ రక్తస్రావం వచ్చే స్థాయికి చలికి బిగుసుకుపోతాయి. అతడు రోత అంటే ఎరగడు కాబట్టి అతడు మానవ విసర్జనను తినడానికి మరియు మానవ మూత్రాన్ని తాగడానికి కూడా సాహసం చేస్తాడు. ఒకప్పుడు నాకు అటువంటి వ్యక్తి ఒకరు తెలుసు, అతడు గుర్రపు విసర్జనని రుచికరంగా ఉన్నట్లు తినేవాడు, అది గట్టిగా బిగుసుకుపోయి ఉన్నా కూడా. ఒక మామూలు వ్యక్తి ఒక తెలివిలో ఉన్న మనసుతో పడలేని బాధలను అతడు భరించగలిగేవాడు. ఊరికే ఊహించుకోండి ఈ ఉన్మాదం అతడిని ఎంత బాధపడేలా చేసిందో. సహజంగా, ఇటువంటి మనుషులు సాధారణంగా అతీంద్రియ సామర్థ్యాలు కలిగి ఉంటారు; వీళ్లలో చాలామంది వయస్సు మళ్లిన మహిళలు. గతంలో ఒక వయస్సు మళ్లిన స్త్రీ ఉండేది ఎవరికైతే ఇంకా చిన్నవిగా అవడానికి ఆమె కాళ్లు బంధించబడ్డాయో, కాని ఆవిడ ఇంకా రెండు గజాలకంటే ఎత్తు గోడలను కూడా అవలీలగా దూక గలిగేది. ఆమె కుటుంబ సభ్యులు ఆమెకు పిచ్చి అని మరియు ఎల్లప్పుడూ ఇంట్లో నుండి పారిపోతుందని చూసి, వాళ్ళు ఆమెను ఇంట్లో పెట్టి తాళం వేసే వాళ్ళు. ఆమె ఆ తాళం పైపు కేవలం తన వేలు చూపించడం ద్వారానే తలపు తెరవగలిగేది. అప్పుడు ఆమె పారిపోయేది. ఆ తరువాత, వాళ్ళు ఆమెను ఇనుప గొలుసులతో కట్టేసే వాళ్ళు. అందరూ ఇల్లు వదిలి వెళ్లిన తరువాత, ఆమె ఆ గొలుసులను అవలీలగా విడిపించుకునేది. ఆమెను కట్టి పడేయడం అసాధ్యం అయ్యేది. దీంతో, ఆమె ఎంతో ఎక్కువ బాధలను అనుభవించేది. ఆమె ఎక్కువ మరియు చాలా కఠినమైన బాధలు భరించింది కాబట్టి, ఆమె చేసిన తప్పుడుపనులు నుండి ఋణాలను త్వరగా తీర్చగలుగుతుంది. ఇది ఎంత చేసినా గాని మూడు సంవత్సరాలు పట్టవచ్చు, మరియు సామాన్యంగా అయితే కేవలం ఒకటి లేక రెండు సంవత్సరాలు చాలు, భరించే బాధ చాలా ఘోరంగా ఉంది కాబట్టి. ఆ తరువాత, ఒక్కసారిగా ఏం జరిగిందో ఆమె అర్థం చేసుకోగలుగుతుంది. ఆమె తన కృషి పూర్తి చేసింది కాబట్టి, ఆమె తన *గొంగ్* తాళాన్ని అనేకమైన విధాల దివ్య సామర్థ్యాలు ఉద్భవించేలా వెనువెంటనే తెరుచుకోగలదు. ఇటువంటి ఉదంతాలు

చాలా అరుదుగా కనపడతాయి, కాని చరిత్ర అంతటా ఇటువంటివి కొన్ని ఉంటూనే ఉన్నాయి. ఒక సగటు జన్మసిద్ధ స్వభావాన్ని కలిగి ఉన్న మనుషులు ఈ విధంగా చేయటానికి అనుమతించబడరు. వాస్తవంగానే పిచ్చి సాదువులు లేక పిచ్చి ధావొ మతస్థులు చరిత్రలో లిఖితం చేయబడి ఉన్నారు అనేది తెలిసిన విషయమే, ఎటువంటి వారంటే చిన్ హ్వే[1] (Qin Hui) ను దేవాలయంలో నుండి ఒక చీపురు కట్ట ఉపయోగించి తరిమి వేసిన ఆ పిచ్చి సాధువు, మరియు పిచ్చి ధావొ మతస్థుల గురించి కథలు చాలా ఉన్నాయి. అటువంటి సాంప్రదాయకమైన కథలు చాలా ఉన్నాయి.

కృషి ఉన్మాదం విషయానికి వస్తే, అది కచ్చితంగా లేదని మేము చెప్పగలం. ఎవరైనా నిప్పుని పుట్టించ[2] గలిగితే, మరియు అది నిజంగానే అలా అయితే, ఈ వ్యక్తి ఎంతో సంభ్రమాశ్చర్యాలను కలిగించేవాడు అని నేను చెప్పగలను. ఒక వ్యక్తి నోరు తెరవడం ద్వారా లేక ఒక చేయి చాపడం ద్వారా ఒక నిప్పుని పుట్టించగలిగితే, లేక ఒక వేలితో ఒక సిగరెట్ వెలిగించగలిగితే, నేను దాన్ని ఒక అతీంద్రియ సామర్థ్యం అని అంటాను.

కృషిలో పైశాచిక జోక్యం

కృషిలో పైశాచిక జోక్యం అంటే ఏమిటి? అది మనం *చిగొంగ్* సాధనలో తరచుగా ఎదుర్కునే జోక్యం. *చిగొంగ్* సాధన పైశాచిక జోక్యాన్ని ఎలా ఆహ్వానిస్తుంది? ఒకరు కృషి సాధన చెయ్యాలి అనుకున్నప్పుడు నిజానికి అది ఎంతో కష్టంగా ఉంటుంది. నా ఫౌషన్ యొక్క రక్షణ అనేది లేకుండా ఒకరు స్వచ్ఛమైన కృషిలో తేలికగా సఫలత సాధించలేరు. మీరు ఇంటి గుమ్మం దాటి బయటకి అడుగు పెట్టిన వెంటనే, మీ జీవితం ప్రమాదంలో ఉండొచ్చు. ఒకరి ప్రధమ ఆత్మ నశించిపోదు. అప్పుడు, మీ పూర్వ జన్మలలో సాంఘిక కార్యకలాపాల్లో, మీరు ఒకప్పుడు ఇతరులకు ఋణపడి ఉండవచ్చు, ఇతరులను బెదిరించి ఉండవచ్చు, లేక ఇతర తప్పుదుపని చేసి ఉండవచ్చు. ఆ అప్పుల వాళ్ళు మీ గురించి వెతుకుతారు. బౌద్ధమతంలో ఇలా చెప్పబడుతుంది పాప ప్రక్షాళనం కారణంగానే ఒకరు జీవించి ఉంటారని. మీరు ఎవరికైనా ఏదైనా ఋణ పడి ఉంటే, అతడు దాన్ని వాపసు

[1] చిన్ హ్వే Qin Hui (chin hway)—దక్షిణ సొంగ్ సామ్రాజ్యంలో (1127 A.D.-1279 A.D.) రాజ దర్బార్ కు సంబంధించిన ఒక క్రూరమైన అధికారి.

[2] "నిప్పుని పుట్టించడం" "to produce fire"—"కృషి ఉన్మాదం" అనే ఇంకొక అర్థం గల ఒక చైనీయ పదం; దీన్ని ఇక్కడ ఉపమానం గాను మరియు శబ్దార్థం గాను రెండు విధాలుగా అర్థం చేసుకోవచ్చు.

తీసుకోడానికి మిమ్మల్ని వెతికి పట్టుకుంటాడు. కాని అతడికి మరీ ఎక్కువ తిరిగి చెల్లించబడితే, ఆ మిగిలినదాన్ని తిరిగి ఇవ్వటానికి అతడు వచ్చే మరొక సారి తిరిగి రావలసిన అవసరం ఉంది. ఒక కుమారుడు తన తల్లిదండ్రులని అవమానం చేస్తే, వాళ్ళు వచ్చే జన్మలో స్థానాలు మార్చుకుంటారు. ఇది ఈ చక్రం అలా అలా సాగుతూనే ఉంటుంది. కాని మేము నిజంగానే పైశాచిక జోక్యాన్ని గమనించాం, ఇది మిమ్మల్ని *ఛిగొంగ్* సాధన చేయకుండా అడ్డు పడుతుంది. వీటన్నిటికీ కర్మ సంబంధాలు ఉన్నాయి మరియు కారణం అనేది లేకుండా లేవు. అది కారణం లేకుండా అలా ఉండడానికి అనుమతించబడదు.

అతి సామాన్యమైన పైశాచిక జోక్యం ఈ విధంగా జరుగుతుంది. మీరు *ఛిగొంగ్* సాధన ఆరంభించే ముందు సాధారణంగా మీ పరిసరాలు ప్రశాంతంగా ఉంటాయి; మీరు *ఛిగొంగ్* నేర్చుకున్నారు కాబట్టి, మీరు ఎల్లప్పుడూ సాధన చేయడానికి ఇష్టపడతారు. మీరు ధ్యానం చేయడానికి కూర్చున్న వెంటనే, ఎలాగోలా, అకస్మాత్తుగా గది బయట చప్పుళ్ళు మొదలౌతాయి. కార్ల హారన్ల చప్పుడు, హాల్లో నడకలు, మాటలు, తలుపులు కొట్టుకోవడం, మరియు బయట నుండి రేడియో అన్ని. అకస్మాత్తుగా ఇక మీదట నిశ్శబ్దం అనేది ఉండదు. మీరు *ఛిగొంగ్* సాధన చేయకపోతే, పర్యావరణం చాలా ప్రశాంతంగా ఉంటుంది, కాని ఒక్కసారి *ఛిగొంగ్* సాధన ఆరంభిస్తే, ఇది ఇలా ఉంటుంది. మీలో చాలామంది దాని గురించి అంతగా ఎక్కువ ఆలోచించరు. నిజంగా ఏం జరుగుతుంది? మీరు కేవలం దాన్ని వింతగా ఉంది అనుకుంటారు మరియు *ఛిగొంగ్* సాధన చేయలేకపోయినందుకు మీరు చాలా నిరాశ చెందుతారు. ఈ "వింతదనం" మీ సాధనను నిలిపి వేస్తుంది. ఇది మీతో జోక్యం చేసుకుంటున్న ఒక పిశాచం, అది మనుషులను మిమ్మల్ని కలవర పరిచేలా ఉపయోగించుకుంటుంది కాబట్టి. ఇది జోక్యానికి అతి సామాన్యమైన ఆకృతి, మరియు ఇది మిమ్మల్ని *ఛిగొంగ్* సాధన చేయకుండా ఆపు చేసేలా చేసే లక్ష్యాన్ని సాధించగలదు. మీరు *ఛిగొంగ్* సాధన చేసి మరియు ధావో ను సాధించగలిగితే, మీరు ఇతరులకు ఇంకా చెల్లించని ఋణాల సంగతి ఏమిటి? వాళ్ళు ఇది జరగనివ్వరు, అందుకే వాళ్ళు మిమ్మల్ని *ఛిగొంగ్* సాధన చెయ్యనివ్వరు. ఇంకను ఇది ఒక నిర్దిష్ట స్థాయియొక్క సూచిక కూడా. కొంత కాల పరిమితి తరువాత, ఈ ఉత్పాతం ఉండడానికి అనుమతించబడదు. ఇంకో విధంగా చెప్పాలంటే, ఈ ఋణాలు కరిగిపోయిన తరువాత, వాళ్ళు మరలా వచ్చి జోక్యం చేసుకోవడానికి అవకాశం ఇవ్వబడదు. ఇది ఎందుకంటే ఎవరయితే మన ఫాలున్ దాఫా లో కృషి సాధన చేస్తారో వాళ్ళు వేగంగా పురోగతి సాధిస్తారు కాబట్టి, మరియు వాళ్ళు స్థాయిలలో వేగంగా అవరోధాలు అధిగమిస్తారు.

ఇక్కడ ఇంకొక రూపంలో పైశాచిక జోక్యం ఉంది. మీకు తెలుసు *ఛిగొంగ్* సాధనద్వారా మన దివ్య నేత్రం తెరుచుకోవచ్చని. దివ్య నేత్రం తెరుచుకుని ఉండగా, ఇంటి దగ్గర *ఛిగొంగ్* సాధనలు చేస్తున్నప్పుడు కొంతమంది కొన్ని భయంకరమైన దృశ్యాలను లేక భయం కొలిపే ముఖాలను చూడవచ్చు. కొన్నిటికి చెదరిన, పొడవైన జుట్టు ఉండి, మరియు కొన్ని మీతో కొట్లాట పెట్టుకోవాలని లేక చాలా భయపెట్టే విధంగా రకరకాల చేష్టలు కూడా చేస్తాయి. కొన్నిసార్లు ఒకరు అవన్నీ చాలా భయానకంగా కనిపిస్తూ, కిటికీ బయట పాకుతూ ఉండడాన్ని చూస్తారు. ఇటువంటి పరిస్థితి ఎలా ఏర్పడగలదు? ఇది ఒక రకమైన పైశాచిక జోక్యం. మన ఫాలున్ దాఫా పాఠశాలలో, ఎలాగోలా, ఇలాంటి ఉదంతాలు చాలా అరుదుగా కనిపిస్తాయి. ఇది వంద మందిలో బహుశ ఒకరికి జరుగుతుంది. చాలా మేరకు మనుషులు ఇటువంటి పరిస్థితిని ఎదుర్కోరు. ఎందుకంటే దీని ద్వారా మీ సాధనకు ఎటువంటి లాభమూ లేదు, ఈ విధంగా మీతో జోక్యం చేసుకోడానికి అది అనుమతించబడదు. ఇతర సాంప్రదాయకమైన సాధనల్లో, ఈ విధమైన జోక్యం అనేది చాలా సర్వసాధారణమైన ఉత్పాతం, మరియు ఇది చాలా కాలం వరకూ ఉంటూ ఉంటుంది. కొంతమంది కేవలం ఈ కారణంగానే భయపడిపోతారు మరియు *ఛిగొంగ్* సాధన చేయలేరు. ఒకరు సాధారణంగా *ఛిగొంగ్* సాధన రాత్రి నిశ్శబ్దమైన పరిసరాల్లో చేయడానికి ఎంచుకుంటారు. ఒకరు కళ్లకు ఎదురుగా ఒక వ్యక్తి సగం మనిషి సగం దెయ్యంలా నిలబడి ఉండగా చూస్తే, అతడు *ఛిగొంగ్* సాధన చేయడానికి మరీ భయపడిపోతాడు. సాధారణంగా, ఇటువంటి వైపరీత్యాలు మన ఫాలున్ దాఫా లో లేవు. కాని కొన్ని అత్యంత అరుదైన సంఘటనలు ఉన్నాయి, ఎందుకంటే కొంతమంది చాలా ప్రత్యేకమైన పరిస్థితులు కలిగి ఉంటారు కాబట్టి.

ఇంకొక విధమైన సాధన ఏమిటంటే అది రెండు అంతర్గత కృషి మరియు బాహ్య కృషి. దీనికి యుద్ధ కళలయొక్క సాధన మరియు అంతర్గత సాధన అవసరం. ఈ విధమైన సాధన సాధారణంగా ధావో పాఠశాలలో చూడగలం. ఒక్కసారి ఒక వ్యక్తి ఈ సాధన అధ్యయనం చేస్తే, ఇతడు తరచుగా ఈ పైశాచిక జోక్యాన్ని ఎదుర్కుంటాడు ఏదైతే సాధారణమైన సాధనల్లో ఎదురుపడదో, ఈ రెండు అంతరంగం మరియు బాహ్యం యొక్క, లేక ఆ యుద్ధ కళలయొక్క కృషిలో తప్ప. అంటే, అక్కడ అతడిని తమతో యుద్ధం చేయమని వెతుక్కుంటూ వచ్చే మనుషులు ఉంటారు. ఈ ప్రపంచంలో ధావో మత సాధకులు చాలామంది ఉన్నారు; వాళ్లలో చాలామంది యుద్ధ కళల విద్యార్థులు లేక, అంతర్గతాన్ని మరియు బాహ్యాన్ని రెండింటి యొక్క కృషిని చేసే విద్యార్థులు ఉన్నారు. ఒక యుద్ధ కళల విద్యార్థి కూడా *గొంగ్* అభివృద్ధి చేయగలడు. ఇది ఇలా ఎందుకు? ఒక వ్యక్తి

ఇతర బంధాలు ఎలాంటివి అంటే పేరుప్రతిష్ఠ మరియు స్వంత ప్రయోజనాల మీద తొలగిస్తే, అతడు కూడా *గొంగ్* ను పెంచుకోగలడు. అయితే పోటీ పడడం మీద ఉన్న బంధాన్ని వదిలించుకోవడానికి సమయం పడుతుంది, మరియు అది చాలా నెమ్మదిగా విసర్జించబడుతుంది. అందువల్ల, అతను తేలికగా అటువంటి విషయాన్ని చేస్తాడు, మరియు ఇది నిర్దిష్టమైన స్థాయిలలో కూడా జరగొచ్చు. అతడు పరవశంలో కూర్చొన్నప్పుడు, యుద్ధ కళలు ఎవరు సాధన చేస్తున్నారో అతనికి తెలుస్తుంది. అతని ప్రథమ ఆత్మ అతని శరీరాన్ని వదలి ఎవరి యుద్ధ కళలు ఉన్నతంగా ఉన్నాయో అని నిర్ధారించు కొనేందుకు ఇంకొక సాధకుడిని ఒక పోరాటానికి సవాలు చేయడానికి వెళ్తుంది, ఆ విధంగా ఈ పోరాటం ఆరంభం అవుతుంది. ఈ విషయాలు ఇతర పరిమాణాల్లో కూడా జరుగుతాయి ఎక్కడైతే ఇంకొకరు కూడా యుద్ధం చేయటానికి రావచ్చు. ఇతడు నిరాకరిస్తే, ఆ ఇంకొక వ్యక్తి ఇతడ్ని నిజంగానే చంపేస్తాడు. ఈ విధంగా వీళ్ళ ఇద్దరి మధ్య ఒక పోరాటం ఆరంభం అవుతుంది. ఒక్కసారి ఈ వ్యక్తి నిద్రలోకి వెళితే, ఎవరో ఒకరు యుద్ధం చేయడానికి అతడ్ని వెతుక్కుంటూ వస్తారు, మరియు ఇది అతని రాత్రికి విశ్రాంతి లేకుండా చేస్తుంది. నిజానికి, ఇదే సరైన సమయం అతని పోటీ మనస్తత్వ బంధాన్ని తొలగించడానికి. ఈ పోటీ మనస్తత్వం అనేది విడిచిపెట్టకపోతే, అతడు ఎప్పటికి ఇలాగే ఉండిపోతాడు. సమయం గడిచే కొలది, అనేకమైన సంవత్సరాలు తరువాత అతను ఇంకా ఈ స్థాయిని దాటి ముందుకు వెళ్లలేడు. అతను *ఛిగొంగ్* సాధన కొనసాగించలేని విధంగా తయారు చేయబడతాడు. మరీ ఎక్కువ శక్తి దుర్వినియోగం అయిపోవడంతో, అతని భౌతిక శరీరం కూడా ఇకపై తట్టుకోలేక పోతుంది మరియు తేలికగా వికలం అయిపోవచ్చు కూడా. ఆ విధంగా, అంతర్గతమైన మరియు బాహ్యమైన రెండింటి యొక్క కృషి సాధనలో, ఒకరు ఇటువంటి పరిస్థితిని ఎదుర్కోవచ్చు, మరియు ఇది చాలా సర్వసాధారణం కూడా. మన అంతర్గత కృషియొక్క సాధనలో, అటువంటి పరిస్థితి అనేది లేదు, మరియు ఇది జరగడానికి అనుమతించబడదు కూడా. ఇటువంటి నేను సూచించిన అనేకమైన రూపాలు సర్వసాధారణంగా ఉంటాయి.

ఇంకొక రకమైన పైశాచిక జోక్యం యొక్క స్వరూపం ఉంది ఏదైతే అందరూ, మన పాఠశాలలో ప్రతి ఒక్కరినీ కలుపుకొని, దాన్ని ఎదుర్కుంటారు: అది కామంయొక్క పిశాచం. ఇది చాలా తీవ్రమైన ఒక విషయం. సామాన్య మానవ సమాజంలో, ఈ సాంసారిక జీవితం కారణంగానే, మానవాళి దాని యొక్క వారసులని పుట్టించగలదు. మానవజాతి కేవలం ఈ విధంగానే పరిణమిస్తుంది, మరియు మానవ సమాజంలో చిత్తవృత్తి అనేది ఉంది. ఈ విధంగా, ఇటువంటి ఒక విషయం మామూలు మనుషులకి సంపూర్ణంగా సమంజసమైనది. మానవులకు చిత్తవృత్తి అనేది ఉంది కాబట్టి, కోపంగా ఉండడం అనేది చిత్తవృత్తి, అలాగే ఆనందం, ప్రేమ, ద్వేషం,

ఒక పని చేయడాన్ని ఇష్టపడడం, ఇంకొక పని చేయడానికి అయిష్టతను చూపడం, ఒక వ్యక్తిని కాదని ఇంకొక వ్యక్తిని ఇష్టపడడం, అభిరుచులు, మరియు అయిష్టాలు. ఇవన్నీ చిత్తవృత్తికి సంబంధించినవే, మామూలు మనుషులు కేవలం దీని కోసమే జీవిస్తారు. అప్పుడు, ఒక సాధకుడిగా మరియు వీటికి పైన మరియు అతీతంగా ఎదగవలసిన వాడిగా, విషయాలను నిర్ణయించడానికి ఇటువంటి మార్గాన్ని ఎంచుకోకూడదు, మరియు వాళ్ళు వీటి నుండి దూరంగా ఉండాలి. అందువల్ల, చిత్తవృత్తి ద్వారా ఏర్పడే అనేకమైన బంధాలకు సంబంధించినంత మేరకు, వాటిని తేలికగా తీసుకోవాలి మరియు చివరికి వాటిని విడిచిపెట్టాలి. కోరికలు, కామం మరియు ఇటువంటి విషయాలన్నీ మానవ బంధాలు, మరియు అవన్నీ కూడా విడిచి పెట్టాల్సి ఉంది.

మామూలు మనుషుల మధ్య కృషిని సాధన చేసే సాధకులు ఎవరయితే ఉన్నారో, మన సాధనయొక్క పాఠశాల మిమ్మల్ని ఒక సాదువుగానో లేక సాధ్విని గానో కాని మారమని చెప్పదు. యువ సాధకులకు ఇంకా కుటుంబాలు ఉండాలి. అయితే ఈ విషయాన్ని ఎలా పరిగణించాలి? నేను చెప్పాను మన సాధన పాఠశాల సూటిగా ఒకరి మనసును గురిపెడుతుందని. భౌతిక ప్రయోజనాల విషయానికి వస్తే ఇది నిజంగా మిమ్మల్ని ఏదీ పోగొట్టుకోనివ్వదు. బదులుగా మీరు మీ యొక్క *పిన్ పింగ్* ను మామూలు మనుషుల భౌతిక ప్రయోజనాల మధ్యనే మలుచుకోవాలి. నిజంగా అభివృద్ధి చేయబడింది ఏమిటంటే మీ పిన్ *పింగ్*. మీరు మీ బంధాన్ని విడిచిపెట్ట గలిగితే, మీరు అన్నిటినీ విసర్జించగలుగుతారు; మిమ్మల్ని భౌతిక ప్రయోజనాలను వదిలివేయమని అడిగినప్పుడు, మీరు అది తప్పకుండా చేయగలుగుతారు. మీరు బంధాలను వదల్లేకపోతే, మీరు దేన్ని వదులుకోలేరు. అందువల్ల, కృషిని చేయటానికి నిజమైన ఉద్దేశ్యం మీ హృదయాన్ని కృషి చేయడమే. దేవాలయాల్లో కృషి సాధనలు ఈ విషయాలను పోగొట్టడానికి తద్వారా మీ యొక్క బంధాలను వదిలించడానికి మిమ్మల్ని బలవంతం చేస్తాయి. మీరు వాటిని గురించి ఆలోచించకుండా చేయడం ద్వారా, వాళ్ళు మిమ్మల్ని వాటిని పూర్తిగా విసర్జించడానికి బలవంతం చేస్తారు; మరియు వాళ్ళు అటువంటి ఒక పద్ధతి అవలంబించారు. కాని మనకు మీరు అలా చేయవలసిన ఆవశ్యకత లేదు. మనము మిమ్మల్ని మీ ముందు ఉన్న భౌతిక ప్రయోజనాల గురించి తక్కువగా పట్టించుకోమని అడుగుతాం అంతే. ఈ విధంగా, ఎవరైతే మన పాఠశాల ద్వారా సాధన చేస్తారో వాళ్ళు అత్యంత పటిష్టంగా ఉంటారు. మేము మిమ్మల్ని సాదువుగానో సాధ్విగానో అయిపోమని అడగం. భవిష్యత్తులో మన సాధన ఇంకా

విస్తృతంగా వ్యాపించిన తరువాత, మామూలు మనుషుల మధ్య సాధన చేసేటువంటి మన సాధకులందరూ పాక్షిక-సాదువులుగా మారిపోకూడదు. ప్రతి ఫాలున్ దాఫా సాధకుడు ఇలా అయిపోవడానికి అనుమతించబడదు. సాధనయొక్క క్రమంలో, మాకు అందరి నుండి ఈ తరువాత విషయాల ఆవశ్యకత ఉంది: మీరు సాధన చేసి మీ భాగస్వామి సాధన చేయకపోయినా గాని, సాధన కారణంగా మీరు విడాకులను తీసుకోవడానికి అనుమతి లేదు. మరో విధంగా చెప్పాలంటే, మనం ఈ విషయాన్ని తేలికగా తీసుకోవాలి, మరియు మీరు దీనికి మామూలు మనుషులు ఇచ్చినంత ప్రాముఖ్యత ఇవ్వకూడదు. ముఖ్యంగా, ఈనాటి సమాజానికి సంబంధించిన అలా-పిలవబడే లైంగిక విశృంఖలత మరియు అశ్లీల సాహిత్యం ప్రజలతో జోక్యం చేసుకుంటున్నాయి. కొంతమంది అటువంటి వాటిమీద చాలా ఆసక్తిని కలిగి ఉన్నారు. సాధకులుగా, మనం వాటికి తక్కువగా ప్రాముఖ్యత ఆపాదించాలి.

ఒక ఉన్నత-స్థాయి దృక్పథం నుండి, మామూలు మనుషులు సమాజంలో ఉన్నప్పుడు అది అసహ్యం అని తెలుసుకోకుండా బురదతో ఆడుకుంటున్నారు. వాళ్ళు భూమి మీద ఉన్న బురదతో ఆడుకుంటున్నారు. మేము చెప్పాము ఈ విషయం కారణంగా మీరు మీ కుటుంబంలో అపశ్రుతులను జరగనివ్వకూడదని. అందువల్ల, ప్రస్తుత పరిస్థితిలో, మీరు దాని గురించి తక్కువగా పట్టించుకోవాలి. ఒక మామూలు పొందిక గల వైవాహిక జీవితాన్ని ఉంచుకోవడం అనేది మంచిది. భవిష్యత్తులో, మీరు ఒక స్థాయికి చేరుకున్న తరువాత, అప్పుడు ఆ స్థాయిలో ఇంకొక రకమైన పరిస్థితి ఉంటుంది. ప్రస్తుతానికి, ఇది ఈ విధంగానే ఉండాలి, మీరు ఈ ఆవశ్యకత పూర్తిచేస్తే సరిపోతుంది. సహజంగానే, సమాజంలో ఏదైతే జరుగుతుందో వాటిని మీరు అనుసరించకూడదు. అది ఎలా అనుమతించబడుతుంది?

ఈ విషయంలో ఇంకొక అంశం కూడా కలిసి ఉంది. మన సాధకుల శరీరాలు శక్తిని కలిగి ఉంటాయి అని మీకు తెలుసు. ఇప్పుడు, ఈ తరగతినుండి ఎనభై నుండి తొంభై శాతం మంది మనుషులు కేవలం వాళ్ళ అనారోగ్యాలకు చికిత్సలు చేయబడడమే కాదు, వాళ్ళ *గొంగ* ను కూడా అభివృద్ధి చేయించుకుంటారు. ఆ విధంగా, మీ శరీరం చాలా బలమైన శక్తిని కలిగి ఉంటుంది. మీ *గొంగ* మరియు ప్రస్తుత పిన్ *పింగ్* స్థాయి యథోచితంగా లేవు. మీ *గొంగ* తాత్కాలికంగా ఎక్కువగా ఉంది, హఠాత్తుగా అభివృద్ధి చేయబడడంవలన, మరియు ఇప్పుడు మీ పిన్ *పింగ్* అనేది అభివృద్ధి చేయబడుతుంది. క్రమంగా, మీ పిన్ *పింగ్* కూడా అందుకోగలుగుతుంది. ఈ కాల పరిధి లోపలే

ఇది చేరుకోగలదని కచ్చితంగా చెప్పవచ్చు. అంటే దీన్ని సమయానికి ముందే చేసేశాము. ఇంకొక విధంగా చెప్పాలంటే, మీకు కొంత మొత్తం శక్తి అనేది ఉంది. ఎందుకంటే ఒక ధర్మభద్ధమైన సాధన ద్వారా కృషి చేసిన శక్తి శుద్ధంగా ధర్మభద్ధమైనది మరియు దయా గుణం గలది కాబట్టి, ఇక్కడ కూర్చున్న వాళ్లందరూ ఒక ప్రశాంతత మరియు దయతో కూడిన వాతావరణాన్ని అనుభూతి పొందుతారు. నన్ను నేను ఈ విధంగా కృషి చేసుకున్నాను మరియు ఈ సంగతులను నాతో పాటు తీసుకుని వెళుతుంటాను. ఇక్కడ కూర్చున్న వాళ్లందరూ ఎటువంటి తప్పుడు ఆలోచనలు లేకుండా సామరస్యంతో ఉన్నారు, ఏ ఒక్కరూ ఒక సిగరెట్ తాగాలనే ఆలోచన కూడా చేయరు. భవిష్యత్తులో, మీరు మన దాపా యొక్క ఆవశ్యకతలను కూడా పాటించాలి, మరియు కృషి సాధన ద్వారా మీరు అభివృద్ధి చేసుకునే *గొంగ* కూడా ఈ విధంగానే ఉంటుంది. నిరంతరం-పెరుగుతున్న మీ *గొంగ* పాటవంతో, మీ శరీరంలో *గొంగ* నుండి వెదజల్లబడిన శక్తి కూడా చాలా శక్తివంతంగా ఉంటుంది. అది అంత శక్తివంతంగా లేకపోయినా గానీ, మీ క్షేత్ర పరిధిలో ఉన్న ఒక మామూలు మనిషి నియంత్రణ చేయబడతాడు. లేక మీరు ఇంట్లో ఉంటే, మీరు ఇతరులను కూడా నియంత్రణ చేస్తారు, మరియు మీ కుటుంబ సభ్యులు కూడా మీ చేత నియంత్రించబడవచ్చు. ఇది ఇలా ఎందుకు? ఇది చేయడానికి మీరు మీ మనసు కూడా ఉపయోగించనక్కర్లేదు. ఈ క్షేత్రం అనేది పూర్తి సామరస్యం, దయా గుణం మరియు సరైన నమ్మకంతో కూడి ఉన్నది. అందువల్ల, మనుషులు చెడు విషయాలను ఆలోచించడం లేక చెడు కార్యాలు చేయడానికి అవకాశం లేదు. ఇది ఈ ప్రభావాన్ని చూపించవచ్చు.

ఇంతకు ముందు రోజు బుద్ధ-కాంతి అనేది అన్నిచోట్లా కాంతివంతం చేస్తుంది మరియు అన్ని అసహజత్వాలను పరిశుద్ధం చేస్తుందని నేను చెప్పాను. మరో విధంగా చెప్పాలంటే, మన శరీరాలనుండి వెదజల్లబడిన శక్తి అన్ని అసహజమైన పరిస్థితులను పరిశుద్ధం చేయగలదు. అందువల్ల, ఈ క్షేత్రంయొక్క ప్రభావం చేత, ఈ విషయాలను గురించి మీరు ఆలోచించకపోతే, మీరు అసంకల్పితంగా మీ భాగస్వామిని కూడా నియంత్రణ చేస్తారు. మీరు వాటిని గురించి ఆలోచించక పోయినా మరియు ఆలోచించకూడదు అని అనుకున్నా, మీ భాగస్వామి కూడా వాటిని గురించి ఆలోచించరు. కాని ఇది నిర్దిష్టం కాదు, ఎందుకంటే ప్రస్తుత పరిస్థితుల్లో టీవీలో అన్నిరకాల విషయాలూ ఉంటున్నాయి ఏవైతే, దాన్ని పెట్టగానే, అది చాలా తేలికగా ఒకరి కోరికలను రేకెత్తించగలదు. కాని మామూలు పరిస్థితుల్లో, మీకు ఈ నియంత్రణ చేసే ప్రభావం ఉంది. భవిష్యత్తులో మీరు ఉన్నత-స్థాయి కృషి సాధనను చేరుకున్న తరువాత, నేను మీకు చెప్పకుండానే, ఏం చెయ్యాలో మీకు తెలుస్తుంది. అప్పటికి ఒక పొందికగా ఉండే జీవితం సాగించడానికి హామీ ఇచ్చే ఇంకొక పరిస్థితి అక్కడ ఏర్పడుతుంది.

అందువల్ల మీరు దీని గురించి అంత ఎక్కువగా పట్టించుకోకూడదు, ఎక్కువగా పట్టించుకోవడం కూడా ఒక బంధమే. అక్కడ భార్యా భర్తల మధ్య శృంగారం యొక్క ప్రశ్న కాదు, కాని కామం అనేది ఉంది. మీరు దాన్ని తేలికగా తీసుకోగలిగినంత కాలం మరియు మీ మనస్సులో ధర్మ బద్ధంగా అనిపించినంత కాలం, అది సమస్య కాదు.

అయితే ఒకరు కామం యొక్క ఎటువంటి పిశాచాలను ఎదుర్కుంటారు? మీ డింగ్[3] (ding) యొక్క సామర్థ్యం సరిపడా లేకపోతే, ఇది మీరు నిద్రపోతున్నప్పుడు స్వప్నాల్లో ప్రత్యక్షం అవుతుంది. మీరు నిద్రపోతున్నప్పుడు లేక ధ్యానంలో కూర్చొన్నప్పుడు, ఇది అకస్మాత్తుగా కనబడుతుంది. మీరు మగవాళ్లు ఐతే, ఒక అందగత్తె ప్రత్యక్షం అవుతుంది. మీరు ఆడవాళ్ళు అయితే, మీరు కలలుకనే ఆ మగాడు కనబడతాడు. అయితే వాళ్ళు నగ్నంగా ఉంటారు. ఒక్కసారి మీ మనసు దాన్ని గురించి ఆలోచిస్తే, మీకు స్ఖలనం అవుతుంది మరియు దాన్ని ఒక నిజం చేస్తారు. అందరూ, దాని గురించి ఒక్కసారి ఆలోచించండి: మన కృషి సాధనలో, శరీరంయొక్క సారం ఒకరి జీవితాన్ని కృషి చేయడానికి ఉపయోగించబడుతుంది; మీరు ఎల్లప్పుడూ ఈ విధంగా స్ఖలనం చేసుకోకూడదు. అలాగే, మీరు ఆ కామ పరీక్షలో సఫలం కాలేదు. ఇది ఎలా అనుమతించబడుతుంది? అందువల్ల, ప్రతివాళ్లు ఈ విషయాన్ని ఎదుర్కుంటారని నేను చెబుతున్నాను, ఇది కచ్చితంగా జరుగుతుంది. ఫా బోధించే సమయంలో, మీ మనసులో అతి శక్తివంతమైన సామర్థ్యాన్ని ముద్రిస్తున్నాను. మీరు ఈ గుమ్మం దాటిన తరువాత నేను ప్రత్యేకంగా ఏం చెప్పానో మీకు గుర్తు ఉండకపోవచ్చు, కాని మీరు వాస్తవంగా ఈ విషయాన్ని ఎదుర్కున్నప్పుడు, మీరు నేను చెప్పింది గుర్తు చేసుకుంటారు. మిమ్మల్ని మీరు ఒక సాధకుడిగా పరిగణించుకున్నంత కాలం, మీరు వెంటనే దాన్ని గుర్తు చేసుకుంటారు, మిమ్మల్ని మీరు నియంత్రించుకో గలుగుతారు, ఆ తరువాత మీరు ఈ పరీక్షలో ఉత్తీర్ణులు అవ్వగలుగుతారు. మీరు మొదటిసారి ఈ పరీక్షలో విఫలమైతే, రెండవ సారి దీన్ని దాటడం అనేది కష్టతరంగా ఉంటుంది. అయితే ఇక్కడ ఒక పరిస్థితి కూడా ఉంది, ఒకరు మొదటి సారి పరీక్షలో విఫలం అయినప్పుడు, నిద్రనుండి లేచిన తరువాత దాన్ని గురించి ఎంతో పశ్చాత్తాపం పడతారు. బహుశ ఈ మనస్తత్వం మరియు మానసిక పరిస్థితి మీ దాని గురించి ఆలోచనలను బలపరుస్తాయి. ఈ విషయం మరలా తలఎత్తినప్పుడు, మిమ్మల్ని మీరు నియంత్రించుకో గలుగుతారు మరియు పరీక్షలో సఫలం అవుతారు. కాని పరీక్షలో విఫలమైన వాళ్ళు దాని గురించి పట్టించుకోకపోతే, తరువాత దాంట్లో ఉత్తీర్ణులు కావడం ఇంకా కష్టం. ఇది తప్పకుండా ఇలాగే ఉంటుంది.

[3] డింగ్ *ding* (ding)—శూన్య స్థితిలో ఉన్నా గాని స్పృహలో ఉన్న ఒక మానసిక స్థితి.

ఈ స్వరూపంలో గల జోక్యం ఇటు రాక్షసులనుండి లేక గురువు దగ్గర నుండి అయినా రావచ్చు, వీళ్ళు మిమ్మల్ని పరీక్షించడానికి ఒక వస్తువుని ఇంకొక దాని లాగ మారుస్తారు. రెండు స్వరూపాలూ ఉంటాయి ఎందుకంటే అందరూ ఈ పరీక్షలో తప్పకుండా ఉత్తీర్ణులు కావాలి కాబట్టి. మనం మామూలు మనుషులు లాగ కృషి సాధన ఆరంభిస్తాం. మొదటి మెట్టు ఈ పరీక్షే, మరియు అందరు దీన్ని ఎదుర్కుంటారు. నేనొక ఉదాహరణ ఇస్తాను. నేను వూహాన్[4] లో తరగతి బోధిస్తున్నప్పుడు, అక్కడ ఒక ముప్పై ఏళ్ళ యువకుడు ఉండేవాడు. నేను ఈ ప్రసంగం చేసిన వెంటనే అతడు ఇంటికి వెళ్లి ధ్యానంలో కూర్చొన్నాడు. వెనువెంటనే డింగ్ స్థితికి చేరిపోయాడు. ఆ తరువాత, అకస్మాత్తుగా ఒక ప్రక్క బుద్ధ అమితాభ, ఇంకొక ప్రక్క లావో జు ప్రత్యక్షం అవ్వడాన్ని చూసాడు. తన అనుభవాల నివేదికలో అతడు ఇదే చెప్పాడు. వాళ్ళు కనబడిన తరువాత, ఇద్దరూ అతడిని ఒక్క మాట కూడా మాట్లాడకుండా చూసారు మరియు అప్పుడు అదృశ్యం అయిపోయారు. ఆ తరువాత బోధిసత్వ అవలోకితేశ్వర కనిపించింది, తెల్లని పొగ బయటకు వస్తున్న ఒక పాత్రను చేతబట్టి. అలా అక్కడ కూర్చొని అతడు అదంతా స్పష్టంగా చూసాడు, అతడు చాలా సంతోషించాడు. అకస్మాత్తుగా, ఆ పొగ కొంతమంది అందగత్తెలలా రూపాంతరం చెందింది; ఈ అందగత్తెలు ఎంతో ఆకర్షణీయంగా ఉన్న ఎగిరే దేవ కన్యలు. వాళ్ళు ఎంతో లాస్యంగా కదలికలను చేస్తూ అతని కొరకు నాట్యం చేసారు. అతను తనలో తాను: "నేను ఇక్కడ సాధన చేస్తున్నాను కాబట్టి, బోధిసత్వ అవలోకితేశ్వర నాకు బహుమతిగా నేను చూడటానికి కొంతమంది అందగత్తెలను రూపాంతరం చేసి మరియు ఎగిరే దేవ కన్యలను నాకోసం నాట్యం చేయడానికి పంపుతుంది." అతను ఈ ఆలోచనతో ఆనందిస్తుండగా, ఈ అందగత్తెలు అకస్మాత్తుగా నగ్నంగా అయిపోయారు మరియు అతడి వైపు విభిన్నమైన కదలికలు చేసారు, అతడి మెడ కౌగిలించడానికి మరియు నడుమును స్పర్శించడానికి వస్తూ. ఈ సాధకుడి షిన్ షింగ్ చాలా త్వరగా వృద్ధి చెందింది. ఆ సమయంలో, అతడు వెంటనే కంగారు పడ్డాడు. అతడికి వచ్చిన మొట్ట మొదటి ఆలోచన ఏమిటంటే: "నేను సామాన్య వ్యక్తిని కాదు, నేను ఒక సాధకుడిని. మీరు నన్ను ఈ విధంగా చేయకూడదు, ఎందుకంటే నేను ఒక ఫాలున్ దాఫా సాధకుడిని." ఒక్కసారి ఈ ఆలోచన ఉద్భవించిన వెంటనే, వాళ్లందరూ ఎలాగైనా రూపాంతరం చేయబడిన వారే కాబట్టి అకస్మాత్తుగా అంతా అదృశ్యం అయిపోయింది. అప్పుడు బుద్ధ అమితాభ మరియు లావో జు తిరిగి కనిపించారు. లావో జు ఈ సాధకుడిని చూపించి మరియు బుద్ధ అమితాబునితో నవ్వుతూ అన్నాడు:

[4] వూ హాన్ Wuhan (woo-hahn)—హుబే ప్రాంతంయొక్క రాజధాని.

"ఈ కుర్రవాడు బోధించదగిన వాడు." దీని అర్థం ఏమిటంటే ఇతగాడు మంచివాడు మరియు బోధన చేయవచ్చు అని.

చరిత్ర అంతటా, లేక ఉన్నత పరిమాణాలయొక్క దృక్పథం నుండి, ఒకరి కోరిక మరియు కామం అనే విషయం ఒకరు కృషి సాధన చేయగలరా లేదా అనేదాన్ని నిర్ధారించడానికి చాలా ముఖ్యమైనది. అందుకే మనం నిజాంగానే ఈ విషయాలను సమ భావంతో చూడాల్సి ఉంది. అయినప్పటికి, మనం కృషి సాధన మామూలు మనుషుల మధ్య చేస్తాం, మరియు అందుకే మిమ్మల్ని దీన్ని పూర్తిగా వదిలిపెట్టమని చెప్పం. కనీసం ప్రస్తుత పరిస్థితుల్లోనైనా, మీరు దీన్ని తేలికగా తీసుకోవాలి మరియు మీరు పూర్వం ఎలా ఉన్నారో దానికి పోలి ఉండకూడదు. ఒక సాధకుడిగా, ఒకరు ఈ విధంగా ఉండాలి. ఎప్పుడైనా ఛిగొంగ్ సాధనలో ఒక రకం లేదా ఇంకా ఏదో రకమైన జోక్యం కలిగితే, మీలో మీరు కారణాలను గురించి వెతుక్కోవాలి మరియు మీరు ఇంకా ఏది విడిచిపెట్ట లేదో నిర్ధారణ చేసుకోవాలి.

ఒకరి యొక్క స్వంత మనస్సులో నుండి పైశాచిక జోక్యం

"ఒకరి యొక్క స్వంత మనస్సులో నుండి పైశాచిక జోక్యం" అంటే ఏమిటి? ఒక మానవ శరీరం ప్రతి స్థాయి యొక్క పరిమాణంలో ఒక భౌతిక క్షేత్రాన్ని కలిగి ఉంటుంది. ఒక ప్రత్యేకమైన క్షేత్రంలో, విశ్వంలో ఉన్న ప్రతి విషయమూ మీ పరిమాణపు క్షేత్రంలోకి ప్రతిబింబించబడుతుంది, ఒక నీడవలె. అవి నీడలు అయినప్పటికి, అవి భౌతికమైన ఉనికి గలవి. మీ పరిమాణంయొక్క క్షేత్రంలో ఉన్నటువంటి ప్రతి విషయము మీ మెదడులో ఉన్న ఆలోచనలద్వారా నియంత్రించబడతాయి, అంటే, విషయాలను మీరు మీ దివ్య దృష్టితో ప్రశాంతంగా మరియు మీ మనస్సు ఉపయోగించకుండా చూస్తే, మీరు గమనించేది అంతా సత్యం. మీరు ఒక చిన్నగా ఆలోచించడం మొదలుపెడితే, మీరు చూసేది అంతా అబద్ధం. దీన్నే ఒకరియొక్క స్వంత మనస్సు నుండి పైశాచిక జోక్యం లేక "రూపాంతరం మానసిక సంకల్పాన్ని అనుసరిస్తుంది" అని అంటారు. ఇది ఎందుకు జరుగుతుందంటే సాధకులు తమని తాము సాధకులుగా చూసుకోలేక పోవడమే మరియు తమని తాము సరిగ్గా నడిపించుకోలేక పోవడమే. వాళ్ళు అతీంద్రియ సామర్థ్యాల వెంటపడతారు, మరియు క్షుద్రమైన నైపుణ్యాల మీద లేక ఇతర పరిమాణాల నుండి ఒక నిర్ణీతమైన విషయాలు వినడం మీద కూడా బంధం పెంచుకుంటారు.

వాళ్ళు ఇటువంటి విషయాల వెనుక ఉంటారు. ఇలాంటి వాళ్ళకి పైశాచిక జోక్యాలు తమ స్వంత మనస్సులో నుండి అభివృద్ధి కావడం మరియు కింది స్థాయిలకి దిగజారడం అనేది అతి తేలిక. ఒకరి కృషి సాధన స్థాయి ఎంత ఉన్నతమైనదిగా అయినా ఉండనివ్వండి, ఒక్కసారి ఈ సమస్య వచ్చిందంటే వాళ్ళు పూర్తిగా అట్టడుగు స్థాయికి దిగజారిపోతారు, చివరికి, నాశనం అయిపోతారు–ఇది అత్యంత గంభీరమైన విషయం. ఇది ఇతర అంశాలకు విభిన్నంగా ఎక్కడైతే ఒకరు ఒక *పిన్ పింగ్* పరీక్షలో ఈ సారి విఫలమైతే, ఒకరు ఆ పడటం నుండి పైకి లేచి తమ కృషి సాధనను కొనసాగించగలుగుతారో. కాని ఒకరి యొక్క స్వంత మనస్సు నుండి పైశాచిక జోక్యం వచ్చే ఈ విషయంలో అలా కాదు, అలా ఈ వ్యక్తియొక్క ఈ జీవితం నాశనం అయిపోతుంది కాబట్టి. అతి ముఖ్యంగా దివ్య నేత్రం నిర్దిష్ట స్థాయిలలో తెరుచుకుని ఉన్న ఆ సాధకులుకు, ఈ సమస్య తేలిగ్గా రాగలదు. అలాగే, కొంతమంది ఎప్పుడూ తమ జాగృతిలో పరాయి సందేశాల చేత జోక్యం చేసుకోబడతారు, మరియు పరాయి సందేశాలు ఏమి చెప్పినాగాని వాళ్ళు నమ్ముతారు; ఈ సమస్య కూడా రావచ్చు. అందువలన, దివ్య నేత్రం తెరుచుకొని ఉన్న మీలో కొంతమంది విభిన్న రకాలైన సందేశాల చేత జోక్యం చేసుకోబడతారు.

నేను మీకు ఒక ఉదాహరణ ఇస్తాను. ఒక తక్కువ స్థాయి కృషి సాధనలో ఒకరియొక్క మానసిక ప్రశాంతత భంగం కాకుండా ఉంచడం అనేది కష్టం. మీరు మీ గురువు ఎలా ఉంటారో స్పష్టంగా చూడలేక పోవచ్చు. మీరు అకస్మాత్తుగా ఒక పెద్ద, పొడవాటి అమరజీవిని(immortal) చూస్తారు. అతడు మీకు కొన్ని పొగడ్తలతో కలిసి ఉన్న మాటలు చెప్పి మరియు మీకు ఏదో నేర్పిస్తాడు. మీరు దాన్ని స్వీకరిస్తే, మీ *గొంగ* మొత్తం గందరగోళం అవుతుంది. ఒక్కసారి మీరు సంతోషంతో ఉప్పొంగి పోయి మరియు అతడ్ని మీ గురువుగా స్వీకరిస్తే, మీరు అతడితో వెళతారు. కాని అతడు కూడా, సరైన ఫలసిద్ధి సాధించలేదు. ఆ పరిమాణంలో, అతడి శరీరం చిన్నగా లేక పెద్దగా ఉండేలా రూపాంతరం చెందగలదు. ఇది మీ కళ్ళముందు ఉండి మరియు ఈ పెద్ద అమర జీవిని చూడడంతో, మీరు నిజంగానే చాలా ఉత్తేజితులు అయిపోతారు. ఈ ఉత్సాహంలో, అతడి దగ్గర నేర్చుకోకుండా ఉంటారా? ఒక సాధకుడు తనని తాను సరిగ్గా నడిపించుకోలేక పోతే అతన్ని రక్షించడం చాలా కష్టం. అతడు తనని తాను అవలీలగా నాశనం చేసుకోగలడు. దేవ లోకపు జీవులందరూ అమర జీవులే, అయినా, వాళ్ళు కూడా, సరైన ఫలసిద్ధి సాధించలేదు మరియు వాళ్ళు సంసారంలో నుండి అలాగే కొనసాగుతుంటారు అంతే. మీరు క్రమరహితంగా

అటువంటి జీవిని గురువుగా స్వీకరించి అతడిని అనుసరిస్తే, అతను మిమ్మల్ని ఎక్కడికి తీసుకుని వెళ్లగలడు? అతను సరైన ఫలసిద్ధి కూడా సాధించలేక పోయాడు. మీ కృషి అంతా వ్యర్థం కాదా? చివరికి, మీ స్వంత *గొంగ్* చెడిపోతుంది. ఒకరియొక్క మనసు భంగపడకుండా ఉంచుకోడం అనేది చాలా కష్టం. నేను అందరికి చెప్పేది ఏమిటంటే ఇది చాలా గంభీరమైన విషయం, మరియు మీలో చాలామంది ఈ సమస్యను తరువాత ఎదుర్కుంటారు. నేను మీకు ఫా బోధించాను; మిమ్మల్ని మీరు సరిగ్గా నడిపించుకోగలరా లేదా అనేది మీ చేతుల్లో ఉంది. నేను సంబోధిస్తున్నది కొన్ని పరిస్థితుల్లో ఒక దాన్ని. మీరు ఇంకొక కృషి సాధన పాఠశాల నుండి ఒక జ్ఞానోదయం పొందిన వ్యక్తిని చూసినప్పుడు మీరు మీ మనస్సు భంగపడకుండా చూసుకోండి. ఒక సాధన పాఠశాలతోనే ఉండండి. ఒక బద్ధుడైనా కానివ్వండి, ఒక ధావో, ఒక అమరజీవి, లేక ఒక దానవుడు ఎవరైనా గాని, వాళ్ళు మీ హృదయాన్ని కదిలించకూడదు. ఈ విధంగా ఎవర్ని వాళ్ళు నడిపించు కోవడం ద్వారా, సాఫల్యం కను చూపు మేరలోకి రావడం అనేది తప్పదు.

ఒకరి యొక్క స్వంత మనస్సు నుండి పైశాచిక జోక్యం ఇతర స్వరూపాల్లో కూడా ప్రత్యక్షం అవుతుంది. మీరు మీ చనిపోయిన ఒక బంధువు నుండి జోక్యాన్ని చూసే ఉండవచ్చు, మరియు ఈ వ్యక్తి ఏడుస్తాడు మరియు మిమ్మల్ని ప్రాధేయపడతాడు ఇది లేక అది చేయమని. అన్ని రకాల విషయాలూ జరగొచ్చు. మీ మనసు చలించకుండా ఉండగలదా? ఒకవేళ మీకు మీ యొక్క ఈ బిడ్డ అంటే చాలా ఇష్టం లేక మీ తల్లి తండ్రులంటే ఎంతో ప్రేమ ఉండొచ్చు, మరియు మీ తల్లితండ్రులు చనిపోయారు. వాళ్ళు మిమ్మల్ని కొన్ని పనులు చేయమన్నారు... అవన్నీ కూడా మీరు చేయకూడని పనులే. మీరు వాటిని చేస్తే, అది చెడు అవుతుంది. ఒక సాధకుడిగా ఉండడం అనేది ఎంతో కష్టం. బౌద్ధమతం అనేది గందరగోళంలో ఉందని చెప్పబడుతుంది. ఇది కన్ఫ్యూజనిజం (Confucianism) నుండి తల్లి తండ్రులను గౌరవించడం, మరియు పిల్లల మీద ప్రేమ లాంటివి కూడా విలీనం చేసుకుంది. బౌద్ధమతంలో ఇటువంటి విషయాలనేవి లేవు. దీనికి అర్థం ఏమిటి? ఒకరి నిజమైన జీవితం అనేది ఒకరియొక్క ప్రథమ ఆత్మది కాబట్టి, మీ యొక్క ప్రథమ ఆత్మకు ఎవరయితే జన్మని ఇస్తారో వారే మీ నిజమైన తల్లి. మీ యొక్క సంసార క్రమంలో, మీరు మానవజాతి మరియు మానవజాతి-కాని తల్లుల్ని కలిగి ఉన్నారు, మరియు వాళ్ళు లెక్కకి అందనంత మంది ఉన్నారు. మీ యొక్క విభిన్న జీవిత కాలాల్లో ఎంతమంది కొడుకులు మరియు కూతుళ్లు అనేది కూడా లెక్కకు మిక్కిలి గా ఉంటారు. మీ తల్లి ఎవరు? మీ కొడుకు లేక కూతురు ఎవరు? ఒకరు చనిపోయిన తరువాత

ఎవ్వరికీ తెలియదు. మీరు ఇతరులకు ఋణ పడి ఉన్నది ఎప్పటికైనా తిరిగి ఇవ్వక తప్పదు. మానవులు మాయలో జీవిస్తారు మరియు ఇటువంటి వాటిని అస్సలు వదిలి పెట్టలేరు. కొంతమంది తమ కూతుళ్లను మరియు కొడుకులను వదిలిపెట్టలేక పోతారు మరియు వాళ్ళు ఎంత మంచివాళ్లో చెబుతుంటారు, ఆ తరువాత వాళ్ళు చనిపోతారు. ఒకరు తమ తల్లి ఎంత మంచిదో అనే దాని గురించి మాట్లాడవచ్చు, కాని అప్పుడు ఆవిడ కూడా చనిపోతుంది. ఈ వ్యక్తి ఎంతో దుఃఖపడతాడు అంటే తన మిగిలిన జీవితం అంతా అతడు ఇంచుమించు ఆమెతో పాటే వెళ్లిపోవాలని అనుకుంటాడు. మీరు దీని గురించి ఎందుకు ఆలోచించరు? వాళ్ళు ఇక్కడికి మిమ్మల్ని హింసించడానికే రాలేదా? మిమ్మల్ని మంచి జీవితం గడపకుండా చేసేందుకే వాళ్ళు ఇటువంటి స్వరూపాన్ని ఉపయోగిస్తారు.

బహుశ మామూలు మనుషులు దీన్ని అర్థం చేసుకోక పోవచ్చు. మీరు దీన్ని బంధంగా మార్చుకుంటే, మీరు ఎట్టి పరిస్థితుల్లోను కృషి సాధన అనేది చేయలేరు. బౌద్ధమతం అందువల్ల అటువంటి అంశాలను కలిగి ఉండదు. మీరు కృషి సాధన చెయ్యాలనుకుంటే, మానవ చిత్తవృత్తిని విడిచిపెట్టాల్సిందే. అయితే, సామాన్య మానవ సమాజంలో కృషి సాధనను చేసేటప్పుడు, మనం తల్లిదండ్రులను గౌరవించి మన పిల్లలను విద్యావంతులను తప్పకుండా చెయ్యాలి. అన్నిరకాల పరిస్థితుల్లోను, మనం అందరితో మంచితనం మరియు దయతో ఉండాల్సి ఉంది, మన కుటుంబ సభ్యుల విషయమైతే చెప్పనక్కరలేదు. మనం అందరిని ఒకేలా చూసుకోవాలి. మనం మన తల్లిదండ్రులతో పిల్లలతో మంచితనంగా ఉండాలి మరియు అందరిని గురించి అన్ని విషయాల్లోనూ శ్రేయస్సు కోరి ఉండాలి. అటువంటి ఒక హృదయం ఆ విధంగా స్వార్థం లేకుండా ఉంటుంది, మరియు అది దయా గుణం మరియు ఉదార గుణం గల ఒక హృదయం. చిత్తవృత్తి అనేది మామూలు మనుషులకి సంబంధించినది, మరియు మామూలు మనుషులు కేవలం దానికోసమే జీవిస్తారు.

చాలామంది తమని తాము సరిగా నిర్వహించుకోలేక పోతారు, మరియు ఇది కృషి సాధనలో సమస్యలు తెచ్చిపెడుతుంది. ఒక వ్యక్తి తనకు ఒక బుద్ధుడు ఏదో చెప్పాడని అని చెప్పుకోవచ్చు. మీ ప్రాణానికి ముప్పు ఉండి మరియు దాన్ని ఎలా నిర్మూలించాలో మీకు చెప్పబడితేనే తప్ప, మిగతా వాళ్లందరూ ఎవరయితే మీకు ఈ రోజు విపత్తు ఉంటుంది మరియు జరగబోయే దాన్ని ఎలా తప్పించుకోవాలి, ఎవరయితే లాటరీలో మొదటి బహుమతి నెగ్గే అంకెలను చెప్పి మరియు దాన్ని ప్రయత్నించమని చెబుతారో, ఎవరయితే సామాన్య మానవ సమాజంలో మీరు మంచి విషయాలు పొందాలని అనుకుంటారో, వాళ్లందరూ, రాక్షసులే. మామూలు మనుషుల మధ్య ఎప్పుడూ మీరు అనుకున్నది అంత జరిగితే మరియు

ఈ పరీక్షను నెగ్గుకు రాలేకపోతే, మీరు పురోగతి సాధించరు. మీరు మామూలు మనుషుల మధ్య చాలా బాగా జీవిస్తే, మీరు కృషి సాధన ఎలా చేయగలరు? మీ కర్మ ఎలా రూపాంతరం చేయబడగలదు? మీ పిన్ *పింగ్* ను అభివృద్ధి చేయడానికి మరియు కర్మను రూపాంతరం చేయడానికి మీకు ఒక పర్యావరణం ఎలా దొరుకుతుంది? ప్రతి వాళ్లూ దీన్ని మనసులో పెట్టుకోడాన్ని మర్చిపోకూడదు. ఒక పిశాచము కూడా మిమ్మల్ని పొగిడి మీ స్థాయి ఎంత ఉన్నతమైనదో, మీరు ఎంత గొప్ప బుద్ధుడో లేక ఎంత గొప్ప ధావో నో, మరియు అది మీరు అద్భుతమైన వ్యక్తి అని అనుకుంటుందో అని మీకు చెప్పగలదు—అవన్నీ బూటకం. నిజంగా ఉన్నత స్థాయిలకి కృషి సాధన చేసే ఒకడిగా, మీరు అన్నిరకాల బంధాలనూ విడిచిపెట్టాల్సిందే. ఈ విషయాలను ఎదుర్కుంటున్నప్పుడు, మీరు అప్రమత్తంగా ఉండాలి.

కృషి సాధన చేసే క్రమంలో, మీ దివ్య నేత్రం తెరువబడుతుంది. దివ్య నేత్రం తెరుచుకొని ఉండి, ఒక వ్యక్తి కృషిలో అతనికి ఇబ్బందులు ఉంటాయి. దివ్య నేత్రం మూసుకొని ఉండి, ఒక వ్యక్తికి అతడి కృషిలో కూడా ఇబ్బందులు ఉంటాయి. ఈ రెండు పరిస్థితుల్లోనూ, కృషి సాధన చేయడం అంత తేలిక కాదు. మీ దివ్య నేత్రం తెరుచుకున్న తరువాత, రకరకాల సందేశాలు మీతో జోక్యం చేసుకుంటూ ఉండి, మిమ్మల్ని మీరు సరిగ్గా నడిపించు కోవడం అనేది వాస్తవంగానే చాలా కష్టం. ఇతర పరిమాణాల్లో, అన్ని విషయాలూ కళ్ళను మిరుమిట్లు గొల్పుతాయి, ఎంతో సుందరంగా మరియు చక్కగా, ఇవన్నీ కూడా మీ హృదయాన్ని ఆకట్టుకోవచ్చు. ఒక్కసారి మీరు దాని ద్వారా కదిలించబడితే, మీతో జోక్యం చేసుకోబడవచ్చు మరియు మీ *గొంగ్* గందరగోళం అవుతుంది—సాధారణంగా ఇది ఈ విధంగానే ఉంటుంది. ఆ విధంగా, తన స్వంత మనస్సు నుండి పైశాచిక జోక్యం ఉన్న ఒక వ్యక్తి తనని తాను సరిగా నడిపించుకోలేక పోతే, ఇటువంటి పరిస్థితి ఏర్పడవచ్చు. ఉదాహరణకి, ఒక్కసారి ఒక వ్యక్తి ఒక తప్పుడు ఆలోచన అభివృద్ధి చేస్తే, అది చాలా ప్రమాదకరం. ఒక రోజు అతని దివ్య నేత్రం తెరువబడుతుంది, మరియు అతడు విషయాలను చాలా స్పష్టంగా చూడగలగుతాడు. అతను అనుకుంటాడు: "ఈ వ్యాయామ స్థలంలో, కేవలం నా దివ్య నేత్రమే ఎంతో బాగా తెరుచుకొని ఉంది. బహుశ నేను ఒక అసాధారణమైన వ్యక్తినా? నేను లీ గురువుగారి ఫాలున్ దాఫా నేర్చుకోగలిగాను, మరియు దాన్ని చాలా బాగా చదివాను, మిగతా వాళ్ళు అందరికంటే ఉత్తమంగా. బహుశ నేను కూడా ఒక సాధారణమైన వ్యక్తిని కాదేమో." ఈ ఆలోచన అప్పటికే సరైనది కాదు. అతను ఆలోచిస్తాడు: "నేనూ ఒక బుద్ధుడిని కాబోలు. మంచిది నన్ను నేను చూసుకోనివ్వండి." అతడు తన్ని తాను చూసుకున్నప్పుడు, అతడు తన్ని తాను వాస్తవంగానే

బుద్ధుడు అని కనుగొంటాడు. ఇది ఎందుకు? ఇది ఎందుకంటే అతని శరీరం చుట్టూ ఉన్న ఈ పరిమాణపు క్షేత్రంలోని ఉన్న ప్రతి విషయము అతని ఆలోచనలకి అనుగుణంగా రూపాంతరం చెందుతుంది, ఏదైతే "రూపాంతరం ఒకరి మానసిక సంకల్పాన్ని అనుసరిస్తుంది" అని పిలవబడుతుందో.

విశ్వంలో నుండి ప్రతిబింబించబడే ప్రతి విషయమూ ఒకరి ఆలోచనలకు అనుగుణంగా రూపాంతరం చెందుతుంది, ఒక వ్యక్తియొక్క పరిమాణపు క్షేత్రంలో ఉన్న ప్రతి విషయమూ అతడు లేక ఆమెయొక్క ఆదేశంలో ఉంటాయి. అలాగే ప్రతిబింబించబడిన దృశ్యాలు కూడా, అవి కూడా భౌతికమైన ఉనికి ఉన్నవే. ఈ వ్యక్తి అనుకుంటాడు: "నేను ఒక బుద్ధుడిని కాబోలు, బహుశ నేను వేసుకునేది కూడా ఒక బుద్ధుడి అంగీయే కావచ్చు." అప్పుడు అతను ఏది వేసుకుంటాడో అది నిజంగానే బుద్ధుడి అంగీ అని అతను కనుగొంటాడు. "వావ్, నేను వాస్తవంగానే బుద్ధుడిని." అతను చాలా సంతోష పడిపోతాడు. "బహుశ నేను ఒక చిన్న బుద్ధుడిని కూడా కాదేమో." ఇంకొక చూపుతో, తను పెద్ద బుద్ధుడు అని తెలుసుకుంటాడు. "బహుశ నేను లీ హోంగ్ జీ కంటే గొప్ప వాడిని ఏమో!" అతను తిరిగి ఇంకొక సారి చూస్తాడు. "వావ్, నిజంగానే నేను లీ హోంగ్ జీ కంటే గొప్పవాడిని." కొంతమంది తమ చెవులద్వారా కూడా దీన్ని వింటారు. ఒక పిశాచము అతడితో జోక్యం చేసుకొని ఇలా అంటుంది: "నువ్వు లీ హోంగ్ జీ కొంటె గొప్పవాడివి. నువ్వు లీ హోంగ్ జీ కంటే చాలా గొప్పవాడివి." అతడు దీన్ని కూడా నమ్ముతాడు. భవిష్యత్తులో మీరు కృషి సాధన ఎలా చేస్తారో దాని గురించి ఎప్పుడైనా ఆలోచించారా? మీరు ఎప్పుడైనా కృషి సాధన చేసారా? మీకు కృషి సాధన ఎవరు నేర్పించారు? ఒక నిజమైన బుద్ధుడు అయినా గాని ఇక్కడికి ఒక లక్ష్యంతో వచ్చినపుడు, అతను కూడా తప్పకుండా ఆరంభం నుండి కృషి సాధన చెయ్యాల్సిందే. అతని అసలైన *గొంగ* అతనికి ఇవ్వబడదు, అది ఏమిటంటే ఆయన తన కృషి సాధనలో వేగంగా పురోగతి సాధిస్తాడు అంతే. అందువల్ల, ఈ సమస్య ఒక్కసారి అతడికి వచ్చింది అంటే, అతన్ని అతడు స్వంతంగా రక్షించుకోవడం అనేది కష్టతరం అవుతుంది; అతడు ఈ బంధం వెంటనే అభివృద్ధి చేసుకుంటాడు. ఈ బంధం అభివృద్ధి చెందిన తరువాత, అతడు ఏది అనడానికైనా ధైర్యం చేస్తాడు: "నేను ఒక బుద్ధుడిని, మీరు ఇతరుల దగ్గర నుండి నేర్చుకోవాల్సిన అవసరం లేదు. నేనే ఆ బుద్ధ, అందుకే మీరు ఏం చెయ్యాలో నేనే చెబుతాను." ఇలాంటి పనులు చేయడాన్ని మొదలుపెడతాడు.

మనకు *చాంగ్ చున్* లో అలాంటివాడు ఒక అతడు ఉండేవాడు కదు? ఆరంభంలో అతడు చాలా చక్కగా ఉండేవాడు. ఆ తరువాత, అతడు ఇలాంటి పనులు చేయడం ఆరంభించాడు. అతడు తాను ఒక బుద్ధుడు అని అనుకున్నాడు. చివరికి

వచ్చేసరికి, అతడు తన్ని తాను అందరికంటే గొప్పవాడిని అనుకున్నాడు. ఇది అతను తనని తాను సరిగ్గా నడిపించుకోలేక పోయినప్పుడు మరియు అతడు పెంపొందించుకున్న బంధం ద్వారా దీన్ని కొనితెచ్చుకున్నాడు. ఇటువంటి వైపరీత్యం అనేది ఎందుకు ఉంది? బౌద్ధమతం మీరు ఏది చూసినా గాని, దాన్ని అలక్ష్యం చెయ్యాలని బోధిస్తుంది, ఎందుకంటే ఇదంతా రాక్షస మాయ, మరియు ఒకరు కేవలం ధ్యానం ద్వారానే కృషిలో పురోగతి సాగించాలి. ఇది (బౌద్ధమతం) మిమ్మల్ని వాటిని ఎందుకు చూడనివ్వదు మరియు వాటికి బందీగా కానివ్వదు? ఈ విపత్తు జరగకుండా ప్రమాద సూచికలను ఇస్తుంది. బౌద్ధమత కృషి సాధనలో, బలోపేతం చేయబడిన కృషి సాధన పద్ధతి అనేది లేదు, మరియు దాని యొక్క గ్రంథాల్లో ఇటువంటి విషయాలు జరగకుండా ఆపేందుకు కూడా ఎటువంటి మార్గదర్శకాలు లేవు. శాక్యముని ఆ కాలంలో అటువంటి ధర్మాన్ని బోధించలేదు. ఒకరి యొక్క స్వంత మనస్సు నుండే పైశాచిక జోక్యం లేక రూపాంతరం మానసిక సంకల్పాన్ని అనుసరిస్తుంది అనే ప్రమాదాల్ని తప్పించడం కోసమే, ఆయన కృషి సాధనలో గమనించిన అన్ని దృశ్యాలను పైశాచిక జోక్యాలు అని అన్నాడు. అందుకే, ఒక్కసారి ఒక బంధం అనేది అభివృద్ధి చెందగానే, అది ఇటువంటి రాక్షస మాయకు దారి తీస్తుంది. ఒకరికి దాని నుండి దూరంగా ఉండడం అనేది చాలా కష్టం. దానితో సరిగ్గా వ్యవహరించకపోతే, ఒకరు నాశనం అయిపోతారు మరియు ఒక దుష్ట మార్గాన్ని అనుసరిస్తారు. అతడు తనని తాను ఒక బుద్ధ అని పిలుచుకున్నాడు కాబట్టి, అతడు అప్పటికే తనంతట తాను రాక్షసత్వం ఆపాదించుకున్నాడు. చివరికి, అతడు ఆత్మలద్వారా ఆవహించబడవచ్చు, లేక ఇతర సంగతులు అనుభవించవచ్చు మరియు పూర్తిగా నాశనం చేయబడవచ్చు. అతని హృదయం కూడా అవినీతిమయం అయిపోతుంది, మరియు అతడు పూర్తిగా దిగజారిపోతాడు. అటువంటి వాళ్ళు చాలామంది ఉన్నారు. ఈ తరగతిలో కూడా, చాలామంది వాళ్లను గురించి వాళ్ళు ఈ క్షణంలో చాలా ఉన్నతంగా అనుకుంటున్నారు, మరియు ఒక భిన్నమైన వైఖరితో మాట్లాడుతారు. బౌద్ధమతంలో కూడా ఒకరి గురించి అంతా తెలుసుకోవడం అనేది నిషిద్ధం. నేను ఇప్పుడే చెప్పింది ఏమిటంటే ఇంకొక రకమైన పైశాచిక జోక్యం, దీన్నే, "స్వంత మనస్సు నుండి పైశాచిక జోక్యం", లేక "రూపాంతరం మనస్సు యొక్క సంకల్పాన్ని అనుసరిస్తుంది" అని అంటారు. బీజింగ్ లో అటువంటి సాధకులు కొంతమంది ఉన్నారు, మిగతా ప్రాంతాల్లో కూడా కొంతమంది ఉన్నారు. దీనికి తోడు వాళ్ళు సాధకులకు చాలా తీవ్రమైన అడ్డంకులను కలుగజేశారు.

ఎవరో అడిగారు నన్ను: "గురువుగారూ, ఈ సమస్యను మీరు ఎందుకు నాశనం చేయరు?" దాని గురించి ఆలోచించండి, అందరు: మీ కృషి సాధన మార్గంలో సమస్యలు అన్ని మేము ఏరి పారేస్తే,

మీరు కృషి సాధన ఎలా చేయగలరు? పైశాచిక జోక్యంయొక్క పరిస్థితుల ప్రభావం క్రిందే మీరు కృషి సాధన కొనసాగించగలరా లేదా, ధావో కు నిజంగా జ్ఞానోదయం పొందగలరా లేదా, అడ్డంకుల వల్ల ప్రభావితం కాకుండా ఉండగలరా, మరియు ఈ పాఠశాల యొక్క సాధనలో అడుగులు తడబడకుండా నడవగలరా అనేది నిరూపించగలరు. ఆ గొప్ప కెరటాలు ఇసుకను కదిలిస్తాయి (The great waves shift the sand), మరియు కృషి సాధన అంటే అర్థం అదే. చివరకు ఏదైతే మిగులుతుందో అదే స్వచ్ఛమైన బంగారం. ఈ స్వరూపంలో అడ్డంకులు లేకుండా, ఒకరికి కృషి సాధన చేయడం అనేది మరీ తేలిక అని నేనంటాను. నా దృష్టిలో, ఇప్పటికే కృషి సాధన మరీ తేలిక అయిపోయింది. ఆ ఉన్నత-స్థాయి జీవులు దీన్ని ఇంకా అన్యాయం అని అనుకోవచ్చు: "నువ్వు ఏం చేస్తున్నావు? ఈ విధంగా అయినా నువ్వు మనుషులను రక్షిస్తుంది? కృషి మార్గంలో అడ్డంకులే లేవు, మరియు ఒకరు ఒకరి యొక్క కృషి సాధనలో సూటిగా చివరివరకూ చేరుకోగలుగుతారు. ఇదేనా కృషి అంటే? ఒకరు కృషి కొనసాగించే కొలది, ఒకరు అడ్డంకులే లేకుండా మరీ మరీ ఎక్కువ సౌఖ్యాన్ని పొందుతారు. ఇదెలా అనుమతించబడుతుంది?" అసలు విషయం ఇది, మరియు నేను కూడా దీని గురించే ఆలోచిస్తున్నాను. ప్రారంభంలో, అటువంటి రాక్షసులను ఎన్నింటినో నేను నిర్మూలించాను. నేను ఎప్పటికీ అలాగే చేస్తే, అది సరైనది కాదని నేను కూడా అనుకుంటాను. నాతో ఇలా కూడా చెప్పబడింది: "నువ్వు వాళ్ళ కృషి సాధన మరీ తేలిక చేసేశావు. మనుషులకి వాళ్ళకి స్వయంగా ఆ కొన్ని కష్టాలే ఉంటాయి. వాళ్ళ మధ్య కేవలం ఆ కొంత మేరకు సమస్యలే ఉన్నాయి. వాళ్ళకి ఇంకా విడిచిపెట్టలేనటువంటి అనేకమైన బంధాలు ఉన్నాయి! ఇటువంటి గందరగోళం మరియు ఇబ్బందుల మధ్య ఉండగా వాళ్ళు నీ దాపా ను అయినా అర్థం చేసుకోగలరా లేదా అనేది ఇంకా ఒక ప్రశ్నగానే మిగిలిపోతుంది." ఇది ఇటువంటి విషయాన్ని కలుపుకొని ఉంది, అందుకే ఇక్కడ అడ్డంకులు మరియు పరీక్షలు ఉంటాయి. నేను కేవలం ఇది పైశాచిక జోక్యంయొక్క ఒక స్వరూపమే అని చెప్పాను. ఒక వ్యక్తిని వాస్తవంగా రక్షించడం అనేది చాలా కష్టం, అయినా ఒక మనిషిని నాశనం చేయడం అనేది చాలా తేలిక. ఒక్కసారి నీ మనసు తిన్నగా లేకపోతే, మీరు అమాంతం నాశనం చేయబడతారు.

మీ ప్రధాన చైతన్యం ఆధిక్యతను కలిగి ఉండాలి

మనుషులు తమ విభిన్నమైన జీవిత కాలాల్లో కొన్ని తప్పుడు పనులు చేసారు కాబట్టి, అది మనుషులకి ప్రళయాలను తెచ్చిపెట్టింది మరియు సాధకులకు కర్మ సంబంధిత అవరోధాలను

సృష్టించింది. అందువల్ల, ఇక్కడ జననం, వృద్ధాప్యం, అనారోగ్యం, మరియు మరణం ఉంటాయి. ఇవి సాధారణమైన కర్మ. ఇంకొక శక్తివంతమైన కర్మ ఉంది ఏదైతే సాధకులను అధికంగా ప్రభావితం చేస్తుందో–దీన్ని ఆలోచన కర్మ అని అంటారు. మనుషులు తమ జీవితాలను నడిపించుకోవడంలో ఆలోచన అనేది చెయ్యాలి. ఎందుకంటే ఒకరు మామూలు మనుషుల మధ్య తప్పిపోయి ఉన్నారు కాబట్టి, ఒకరు తరచుగా ఒకరి యొక్క మనసులో పేరు ప్రతిష్ట, ప్రయోజనాలు, కామం, క్రోధం, మొదలగువాటిని గురించి ఆలోచనలను అభివృద్ధి చేసుకుంటారు. క్రమంగా, ఈ ఆలోచనలు శక్తివంతమైన ఆలోచన కర్మలుగా మారిపోతాయి. ఇతర పరిమాణాల్లో ప్రతి దానికి ప్రాణం ఉంటుంది కాబట్టి, కర్మ కూడా అంతే. ఒకరు ధర్మబద్ధమైన మార్గంలో కృషి సాధన చేయడం ఆరంభించినప్పుడు, ఒకరు తప్పక ఒకరియొక్క కర్మను నిర్మూలించాల్సిందే. కర్మను కరిగించాలి అంటే కర్మను తుడిచి వేయడం చేయించి మరియు రూపాంతరం చేయించాలి. కాకపోతే, కర్మ ప్రతిఘటన చేస్తుంది, మరియు అందుకే ఒకరికి ఇబ్బందులు మరియు అవరోధాలు కలుగుతాయి. కాని ఆలోచన కర్మ సూటిగా ఒకరియొక్క మనస్సుతో జోక్యం చేసుకుంటుంది. అందువల్ల, ఒకరియొక్క మనసు గురువు (టీచర్) ను మరియు దాపా ను దూషిస్తూ తిట్ల పదజాలాన్ని కలిగి ఉంటుంది, మరియు కొన్ని దుష్ట ఆలోచనలు లేక దూషణ పదాలను గురించి ఆలోచించవచ్చు. దీని ఫలితంగా, కొంతమంది సాధకులు ఏం జరుగుతుందో అర్థం చేసుకోలేరు మరియు ఈ ఆలోచనలన్నీ తమ నుండే వస్తున్నాయి అనుకుంటారు. కొంతమంది ఆవహించిన ఆత్మలు లేక జంతువులద్వారా వస్తున్నాయని కూడా నమ్ముతారు, కాని అవి ఆవహించిన ఆత్మలు లేక జంతువులనుండి రావు. బదులుగా, ఇవి ఒకరియొక్క మనస్సుపైన ఆలోచన కర్మ యొక్క ప్రతిబింబం ఫలితంగా వస్తాయి. కొంత మందికి ఒక చాలా బలమైన ప్రధాన చైతన్యం ఉండదు మరియు ఆలోచన కర్మకు లోబడతారు తప్పుడు పనులు చేయడానికి. అటువంటి మనుషులు నాశనం చేయబడతారు మరియు స్థాయిలలో దిగజారిపోతారు. అయినప్పటికి, చాలామంది మనుషులు తమ స్వంత బలమైన (ఒక బలమైన ప్రధాన చైతన్యం) ఆలోచనల ద్వారా దీన్ని తొలగించగలుగుతారు మరియు ప్రతిఘటించ గలుగుతారు. దీన్తో ఈ మనిషి రక్షించబడగలడు మరియు మంచికి చెడుకి మధ్య వ్యత్యాసాన్ని తెలుసుకోగలడు అనేదాన్ని సూచిస్తుంది. మరో విధంగా చెప్పాలంటే, ఈ వ్యక్తి మంచి జ్ఞానోదయపు స్వభావాన్ని కలిగి ఉన్నాడని అర్థం. నా ఫాషన్ చాలావరకు అటువంటి ఆలోచన కర్మను నాశనం చేయడానికి సహాయం చేస్తుంది. ఈ పరిస్థితి తరచుగా కనబడుతుంది. ఒక్కసారి ఇది సంభవిస్తే, అటువంటి చెడు ఆలోచనలను ఒకరు స్వయంగా అధిగమించగలరా అని చూడడానికి పరీక్షించబడతారు. ఒకరు పట్టుదలగా ఉంటే, కర్మ అనేది నిర్మూలించబడగలదు.

మీ మనసు సక్రమముగా ఉండవలసి ఉంది

సక్రమము కాని మనసు ఏది? ఇది ఒక వ్యక్తి తనని తాను ఎల్లప్పుడూ ఒక సాధకుడిగా చూసుకోలేక పోవడాన్ని సూచిస్తుంది. కృషి సాధనలో ఒక సాధకుడు ఇబ్బందులను ఎదుర్కుంటాడు. ఒక ఇబ్బంది వచ్చినప్పుడు, అది ఒక మానవ పరస్పర సంఘర్షణలా అవతరించవచ్చు. అక్కడ మానసిక కుయుక్తులు మరియు అటువంటివి కలిసి ఉంటాయి, అవి సూటిగా మీ *షిన్ షింగ్* ను ప్రభావితం చేస్తాయి. దీనికి సంబంధించి చాలా పరిస్థితులు ఉంటాయి. ఇంకా ఏమి ఎదుర్కుంటారు? మన శరీరాలు అకస్మాత్తుగా అసౌకర్యంగా అనిపించవచ్చు. ఇది ఎందుకంటే కర్మయొక్క ప్రాయశ్చిత్తం అనేది పలు విధాలుగా ప్రదర్శింపబడుతుంది కాబట్టి. ఒక నిర్దిష్టమైన సమయంలో, మీకు ఏదైనా ఒక విషయం నిజమో కాదో, మీ *గొంగ్* ఉందో లేదో, మీరు కృషి సాధన చేయగలరా మరియు పూర్తి చేయగలరా, లేక బుద్ధులు అనే వాళ్ళు ఉన్నారా మరియు వాళ్ళు నిజమేనా అనేది స్పష్టంగా గ్రహించ లేకుండా చేయబడతారు. భవిష్యత్తులో, మీకు అబద్ధపు అభిప్రాయం కలిగించడానికి మరియు మిమ్మల్ని అవేవీ లేవు మరియు అవన్నీ అబద్ధం అనుకునేలా ఈ పరిస్థితులు మరలా బయటకు వస్తాయి–ఇదంతా మీరు పట్టుదలగా ఉన్నారా అని చూడటానికి. మీరు అంటారు మీరు దృఢంగానూ మరియు తడబడకుండా ఉండాల్సి ఉంది అని. ఈ పట్టుదలతో, ఆ సమయంలో మీరు నిజంగానే దృఢమైన నిశ్చయంతో ఉండగలిగితే, మీరు సహజంగానే చక్కగా చేస్తారు ఎందుకంటే మీ *షిన్ షింగ్* అప్పటికే మెరుగుపడి ఉంటుంది. కాని ఇప్పుడు మీరు ఇంకా అంత స్థిరంగా లేరు. మీకు ఈ ఇబ్బంది వెంటనే ఇవ్వబడితే, మీరు దీనికి ఎంత మాత్రం జ్ఞానోదయం పొందకపోతే, మరియు మీరు ఎట్టి పరిస్థితుల్లోను కృషి సాధన అనేది చేయలేరు. ఇబ్బందులు విభిన్నమైన విధాలలో రావచ్చు.

కృషి సాధన క్రమ గమనంలో, ఒకరు ఉన్నత స్థాయిలకి ఎదగడానికి కృషి సాధన ఈ విధంగా చెయ్యాల్సిందే. ఆ విధంగా, ఎప్పుడైనా మీకు శారీరకంగా ఎక్కడైనా అసౌకర్యంగా అనిపిస్తే, మీరు అనుకుంటారు మీకు అనారోగ్యం అని. మిమ్మల్ని మీరు సాధకులుగా చూసుకోవడంలో ఎప్పుడు విఫలం అవుతారు, ఎందుకంటే ఇది మీకు జరిగితే, మీరు దీన్ని ఒక అనారోగ్యంగా పరిగణిస్తారు. ఇక్కడ అన్ని కష్టాలు ఎందుకని ఉన్నాయి? నేను చెప్పేది ఏమిటంటే మీ కోసం

అందులో చాలా మేరకు ఇప్పటికే తొలగించబడింది, మరియు మీ ఇబ్బందులు ఇప్పటికే చాలా అల్పమైనవి. అది మీ కోసం తొలగించకపోతే, మీరు ఆ సమస్యను ఎదుర్కొని ఉండి ఉంటే మీరు ఇప్పటికే పడి చనిపోయి ఉండేవాళ్లు, బహుశ మీరు మంచం మీద నుండి ఎప్పటికి లేవలేకుండా ఉండి ఉండే వారేమో. మీరు ఒక చిన్న సమస్య ఎదుర్కున్నప్పుడు, మీకు అసౌకర్యంగా అనిపిస్తుంది. అయినా గాని అది అంత సుఖంగా ఎలా ఉండగలదు? ఒక ఉదాహరణకి, నేను చాంగ్‌చున్ లో తరగతి బోధించినప్పుడు, అక్కడ ఒక వ్యక్తి ఉన్నాడు చాలా మంచి జన్మసిద్ధ స్వభావం కలిగి ఉండి, అతడికి నిజంగానే ఒక మంచి అవకాశం ఉంది. అతన్ని నేను చాలా మంచివాడుగా తెలుసుకున్నాను మరియు అతడు తన కర్మను త్వరగా ప్రక్షాళనం చేసుకొని మరియు జ్ఞానోదయం పొందగలడని అతడి ఇబ్బందుల మోతాదు కొంచెం పెంచాను–నేను దాన్ని ఈ విధంగా సిద్ధం చేస్తున్నాను. అయినప్పటికి ఒక రోజు అతడు అకస్మాత్తుగా సెరిబ్రల్ త్రోంబొసిస్ చేత బాధించబడినట్టుగా అనిపించింది మరియు నేలమీద కూలబడ్డాడు. అతడికి తాను కదల్లేనట్టుగా, మరియు తన నాలుగు అవయవాలూ పనికి రాకుండా పోయినట్టు అనిపించింది. అత్యవసర సంరక్షణ కొరకు అతడు ఆసుపత్రికి పంపబడ్డాడు. ఆ తరువాత అతడు తిరిగి నడవగలిగాడు. అందరూ, దాని గురించి ఆలోచించండి: సెరిబ్రల్ త్రోంబొసిస్ తో, ఒకరు ఎలా మరలా నడవగలిగి మరియు రెండు చేతులను, కాళ్లను అంత త్వరగా కదల్చగలిగాడు? బదులుగా, అతడు తనకి తప్పు జరగడానికి కారణంగా ఫాలున్ దాఫా ను నిందించాడు. అతడు దీని గురించి ఆలోచించలేదు: సెరిబ్రల్ త్రోంబొసిస్ నుండి అతడు అంత త్వరగా ఎలా కోలుకోగలిగాడు? అతడు ఆ సమయంలో ఫాలున్ దాఫా సాధన చేసి ఉండకపోతే, అతడు పడిపోయినప్పుడు నిజంగానే చనిపోయి ఉండేవాడు. బహుశ అతడు తన మిగిలిన జీవితం అంతా నిస్త్రాణంగా పడి ఉండేవాడు మరియు నిజంగానే సెరిబ్రల్ త్రోంబొసిస్ ను కలిగి ఉండేవాడో ఏమో.

ఒక మనిషిని రక్షించడం ఎంత కష్టమో అని చెప్పడానికే ఇదంతా. అతని కోసం అంత ఎక్కువ చేయబడింది, అతను ఇంకా దాన్ని తెలుసుకోలేదు; దానికి బదులు అతడు అటువంటి మాటలు అన్నాడు. కొంతమంది బహుకాల సాధకులు అంటారు: "గురువుగారు నాకు ఎందుకు శరీరం అంతటా అసౌకర్యంగా అనిపిస్తుంది? నేను ఎప్పుడూ ఆసుపత్రికి ఇంజెక్షన్ కోసం వెళ్తాను, కాని దానివల్ల లాభమే లేదు. మందులు వేసుకున్నాగాని పనిచేయడం లేదు." వాళ్ళు నాతో అది చెప్పడానికి సిగ్గు కూడా పడరు! సహజంగానే, అవి ఎటువంటి సహాయమూ చేయవు. అవి రోగాలు కావు. అవి ఎలా సహాయం చేయగలవు? మీరు తప్పకుండా వెళ్లవచ్చు మరియు ఒక శారీరక పరీక్ష చేయించుకోవచ్చు. అక్కడ ఎటువంటి సమస్యా

లేదు, కాని మీరు ఊరికే నొప్పి మాత్రం అనుభవిస్తారు. మనకు ఒక సాధకుడు ఉన్నాడు ఒక ఆసుపత్రిలో ఇతను కొన్ని సూదుల్ని విరగగొట్టాడు. చివరికి, ద్రవ రూపంలో ఉన్న మందు బయటకు చిమ్మింది, మరియు ఇంకను ఆ సూది లోపలికి ప్రవేశించలేక పోయింది. అతడు ఒక విషయం అర్థం చేసుకున్నాడు: "ఓహ్ నేను ఒక సాధకుడిని, మరియు నేను ఇంజెక్షన్లు తీసుకోకూడదు." అతను అప్పుడే తెలుసుకున్నాడు తాను ఇంజెక్షన్లు తీసుకోకూడదని. అందువల్ల, మీరు ఎప్పుడైనా ఇబ్బందులు ఎదుర్కున్నప్పుడు, ఈ విషయాన్ని తప్పక గమనించడం మరచిపోవద్దు. కొంతమంది అనుకుంటారు నేను వాళ్లని అస్సలు ఆసుపత్రికి వెళ్ళనివ్వను అని, అందుకే వాళ్ళు అనుకుంటారు: "మీరు నన్ను ఆసుపత్రికి వెళ్ళనివ్వకపోతే, నేను వెళ్లి ఒక *ఛిగొంగ్* గురువుని కలుస్తాను." వాళ్ళు ఇంకా దీన్ని ఒక వ్యాధిగానే పరిగణిస్తారు మరియు *ఛిగొంగ్* గురువును కలవాలనుకుంటారు. వాళ్ళు ఒక స్వచ్ఛమైన *ఛిగొంగ్* గురువుని ఎక్కడని వెతకగలరు? మీరు ఒక బూటకపు గురువుని కలిస్తే, మీరు వెంటనే నాశనం చేయబడతారు.

మేము అంటాము "మీరు ఒక బూటకపు *ఛిగొంగ్* గురువుకి నిజమైన వాళ్ళకి మధ్య వ్యత్యాసాన్ని ఎలా కనుగొంటారు?" చాలామంది *ఛిగొంగ్* గురువులు స్వయంగా చాటింపు చేసుకున్న వారే. నేను నిరూపించబడ్డాను మరియు నా చేతిలో దానికి సంబంధించిన వైజ్ఞానిక సంస్థల చేత చేయబడిన ప్రయోగాలయొక్క పత్రాలు ఉన్నాయి. చాలామంది *ఛిగొంగ్* గురువులు బూటకం మరియు స్వయంగా చాటింపు చేసుకున్న వారే. అబద్ధాలు చెప్పి మోసం చేసే వాళ్ళు చాలామంది ఉన్నారు. అటువంటి ఒక బూటకపు *ఛిగొంగ్* గురువు కూడా వ్యాధులకు చికిత్స చేయగలడు. అతను అలా ఎందుకు చేయగలడు? ఈ వ్యక్తి ఒక ఆత్మచేత గాని జంతువుచేత గాని ఆవహించబడి ఉంటాడు ఇది లేకపోతే అతడు మనుషులను మోసం చేయలేడు! ఆ ఆవహించిన ఆత్మ లేక జంతువు కూడా శక్తిని పంచగలదు మరియు వ్యాధులకు చికిత్సలు చేయగలదు. శక్తియొక్క ఉనికికి ఒక స్వరూపం కావడం కారణంగా, ఇది మామూలు మనుషులను అవలీలగా నియంత్రించ గలదు. కాని నేను చెప్పాను: "ఆ ఆవహించిన ఆత్మ లేక జంతువు మీ వ్యాధికి చికిత్స చేసినప్పుడు మీకు ఏమిస్తుంది?" చాలా సూక్ష్మ స్థాయిలో, ఇదంతా ఆ ఆవహించిన ఆత్మ లేక జంతువుయొక్క ప్రతిమ. ఇది మీకు ఇవ్వబడితే, మీరు ఏం చేస్తారు? "ఒక అమరజీవిని ఆహ్వానించడంకన్నా వదిలించుకోవడం కష్టం"[5] మామూలు మనుషుల గురించి మనం ఎక్కువగా పట్టించుకోనవసరం లేదు,

[5] "ఒక అమరజీవిని సాగనంపడంకన్నా ఆహ్వానించడం తేలిక" — చైనా దేశంలో వాడుకగా ఒక పరిస్థితి ఎందులోనైతే పడడం తేలిక, బయటపడడం కష్టమో దాన్ని వర్ణించడానికి ఉపయోగించే ఒక మాట.

ఎందుకంటే వాళ్ళు మామూలు మనుషులుగానే ఉండాలని అనుకుంటున్నారు మరియు తాత్కాలికమైన ఉపశమనాన్ని వెతుక్కుంటున్నారు కాబట్టి. మీరు, ఏది ఏమైనప్పటికీ, ఒక సాధకుడు. మీ శరీరాన్ని నిరంతరము శుద్ధి చేసుకోవాలని మీకు లేదా? ఇది మీ శరీరానికి అంటిపెట్టుకుని ఉంటే, మీరు దీన్ని ఎప్పుడు వదిలించుకోగలుగుతారూ? దీనికి అదనంగా, దానికి కొంత మొత్తం శక్తి కూడా ఉంది. కొంతమంది అనుకుంటుంటారు: "ఫాలున్ దీన్ని రావడానికి ఎందుకు అనుమతిస్తుంది? మనకు గురువుగారి ఫాషన్ లేదా మనల్ని రక్షించడానికి?" మన విశ్వంలో ఒక సూత్రం ఉంది: మీ అంతట మీరు ఏదైనా కావాలని కోరుకుంటే దానికి ఎవ్వరూ అడ్డుపడరు. ఎంత కాలం వరకు మీకు అదే కావాలి అనుకుంటారో అంత కాలం, ఎవ్వరూ అడ్డుపడరు. నా ఫాషన్ మిమ్మల్ని ఆపుతుంది మరియు మీకు సూచన ఇవ్వడానికి ప్రయత్నిస్తుంది. మీరు ఎప్పుడూ ఇలాగే ఉంటారు అని తెలుసుకుంది అంటే, ఇకపై అది మిమ్మల్ని పట్టించుకోవడం మానివేస్తుంది. ఒకరిని కృషి సాధన చేయమని బలవంతం చేయడం ఎలా కుదురుతుంది? మీరు కృషి సాధన చేసేలా చేయబడరు లేక బలవంతము చేయబడరు. వాస్తవంగా పురోగతి సాధించడం అనేది మీ చేతులలోనే ఉంది. మిమ్మల్ని మీరు మెరుగు పరచుకోవాలి అనుకోకపోతే దాని గురించి ఎవ్వరూ ఏమీ చేయలేరు. మీకు సూత్రాలు మరియు ఫా బోధించబడింది. మిమ్మల్ని మీరు అభివృద్ధి చేసుకోవాలి అని ఇంకా అనుకోకపోతే ఎవర్ని నిందించగలరు? మీకు ఏం కావాలి అనే దానికి సంబందించినంతవరకు, ఫాలున్ మరియు నా ఫాషన్ రెండూ అడ్డుపడవు – ఇది మాత్రం తప్పనిసరి. కొంతమందైతే ఇతర *ఛిగొంగ* గురువుల తరగతులకు కూడా వెళ్లారు మరియు ఇంటికి వెళ్లిన తరువాత చాలా అసౌకర్యానికి గురయ్యారు. ఇది మాత్రం తప్పదు. నా ఫాషన్ మీకు రక్షణ ఎందుకు కల్పించలేదు? మీరు అక్కడికి దేని కోసం వెళ్లారు? అక్కడ వినడానికి వెళ్లడం ద్వారా, మీరు ఏదో విషయం వెతకాలి అనుకోవడం లేదు? మీరు మీ చెవులతో వినకపోతే, అది మీ శరీరంలోకి ఎలా ప్రవేశించగలిగింది? కొంతమందైతే తమ ఫాలున్ ని విరూపం చేసుకున్నారు. నేను చెప్పేది ఏమిటంటే ఈ ఫాలున్ మీ ప్రాణంకన్నా ఎక్కువ విలువైనది. ఇది ఒక అధికోన్నతమైన జీవి ఏదైతే మీ ఇష్టానికి పాడు చేయకూడదో. ఇప్పుడు ఇక్కడ చాలామంది బూటకపు *ఛిగొంగ* గురువులు ఉన్నారు, మరియు వీళ్లలో కొంతమంది ఎంతో పేరు-గాంచిన వాళ్ళు. చైనా *ఛిగొంగ* విజ్ఞాన పరిశోధన సమాజంయొక్క నిర్వాహకులకు నేను చెప్పాను ఏమిటంటే ప్రాచీన కాలంలో, ఒకప్పుడు రాజు దర్బారు *దాజీ*[6] చేత పీడించబడింది. ఆ నక్క చాలా ఎక్కువ దుర్మార్గమైన పనులు చేసింది, కాని అది ఇంకా ఈ కాలపు బూటకపు *ఛిగొంగ* గురువులు చేసిన దానంత దారుణం మాత్రం కాదు వీళ్ళు ఊరికే మొత్తం

[6] దా జీ Da Ji(dah jee)—శాంగ్ సామ్రాజ్యానికి(1765 B.C.-1122 B.C.) సంబంధించిన ఆఖరి సామ్రాట్ యొక్క క్రూరమైన ఉంపుడుగత్తె, ఆమె ఒక నక్కయొక్క ఆత్మచేత ఆవహించబడింది అని నమ్ముతారు మరియు శాంగ్ సామ్రాజ్యం యొక్క వినాశనానికి కారణం అయ్యింది.

దేశానికే నష్టాన్ని తీసుకొచ్చారు. ఎంతమంది మనుషులు వీళ్లకి బలి అయ్యారు?! ఉపరితలం మీద చూడడానికి అంతా బాగానే ఉందని మీకు అనిపిస్తుంది, కాని ఎంతమంది మనుషులు ఆ విధమైన సంగతులను వాళ్ళ శరీరాల్లో కలిగి ఉన్నారో? వాళ్ళు దాన్ని మీకు పంచితే, మీకూ అది ఉంటుంది – వాళ్ళు ఊరికే మరీ ప్రబలంగా ఉన్నారు. అది అందువల్ల ఒక సామాన్య వ్యక్తికి ఆకారాల ద్వారా తేడా తెలుసుకోవడం కష్టం.

కొంతమంది అనుకోవచ్చు: "ఈ *ఛిగొంగ* సెమినార్లో పాల్గొన్న తరువాత మరియు ఇవాళ లీ హోంగ్ జీ చెప్పింది ఏదైతే ఉందో అది విన్న తరువాత, నేను *ఛిగొంగ* ఎంత గొప్పదో మరియు ఎంత ప్రగాడమైనదో తెలుసుకున్నాను! మరలా ఇంకా ఇతర *ఛిగొంగ* సెమినార్లు ఉంటే, నేను వాటికి కూడా హాజరు కావాలి." మీరు అక్కడికి కచ్చితంగా వెళ్లకూడదని నేను చెప్పగలను. మీరు వాటిని వింటే, మీ చెవుల్లోకి చెడు విషయాలు ప్రవేశిస్తాయి. ఒక మనిషిని రక్షించడం మరియు అతడి లేక ఆమెయొక్క ఆలోచనలను మార్చడము రెండూ కష్టమే. ఒక మనిషి శరీరాన్ని శుద్ధి చేయడం కూడా కష్టమే. ఇక్కడ మరీ ఎక్కువ మంది బూటకపు *ఛిగొంగ* గురువులు ఉన్నారు. ఒక ధర్మబద్ధమైన సాధన నుండి నిజమైన *ఛిగొంగ* గురువు అయినా సరే, అతడు నిజంగానే పరిశుద్ధంగా ఉన్నాడా? కొన్ని జంతువులు చాలా దుర్మార్గంగా ఉంటాయి. అవి అతడి శరీరానికి అంటిపెట్టుకుని ఉండలేక పోయినా, అతడు వాటిని తరమను కూడా లేడు. ఈ వ్యక్తి, మరియు ముఖ్యంగా అతడి విద్యార్థులు, ఒక పెద్ద ఎత్తున వీటిని ఎదుర్కొగలిగే సామర్థ్యం కలిగి లేరు. అతడు *గొంగ* పంచి పెట్టినప్పుడు, దాంతోపాటు అన్ని రకాల గందరగోళాల కలగరింపు ఉంటుంది. అతను స్వయంగా చాలా మంచివాడు అయినప్పటికి, అతడి విద్యార్థులు ధర్మబద్ధమైన వాళ్ళు కాదు మరియు విభిన్నమైన ఆత్మలు లేక జంతువుల ఆవాహనలను కలిగి ఉంటారు—అన్ని రకాలైన వాటిని.

మీరు నిజంగానే ఫాలున్ దాఫా లో కృషి సాధన చెయ్యాలి అనుకుంటే, మీరు వెళ్లకూడదు మరియు వాళ్ళు చెప్పేదాన్ని వినకూడదు. అయితే మీరు ఫాలున్ దాఫా లో కృషి సాధన చేయదల్చుకోలేదంటే మరియు అన్నిటినీ సాధన చెయ్యాలి అనుకుంటే, మీరు అలాగే కానివ్వండి; నేను మిమ్మల్ని ఆపను, ఎందుకంటే మీరు ఫాలున్ దాఫా శిష్యులు కాదు కాబట్టి. అయినా, ఏదైనా జరగకూడనిది జరిగితే మాత్రం, అది ఫాలున్ దాఫా సాధన ఫలితంగా జరిగింది అని చెప్పుకోవద్దు. కేవలం మీరు *షిన్ షింగ్* స్థాయిని అనుసరించి మరియు దాఫా కు అనుగుణంగా కృషి సాధన చేస్తేనే మీరు ఒక నిజమైన ఫాలున్ దాఫా

సాధకులు. ఎవరో అడిగారు: "నేను ఇతర *చిగొంగ్* సాధనల సాధకులతో సంబంధం పెట్టుకోవచ్చా?" నేను చెప్పేది ఏమిటంటే వాళ్ళు కేవలం *చిగొంగ్* సాధనే చేస్తున్నారు కాని మీరు దాఫా లో కృషి సాధన చేస్తున్నారు. ఈ తరగతికి హాజరు అయ్యిన తరువాత, మీరు స్థాయిల విషయానికి వస్తే వాళ్లను ఎంతో దూరం వెనుక వదిలి వెళ్లిపోతారు. ఈ ఫాలున్ అనేది అనేకమైన తరాలు కృషి సాధన చేయడం ద్వారా ఏర్పడింది మరియు అద్భుతమైన సామర్థ్యాలు కలిగి ఉంది. నిస్సందేహంగా, మీరు వాళ్లతో కలుసుకున్నప్పుడు, మీరు వాళ్ళ దగ్గర నుండి ఎటువంటిదీ స్వీకరించడం గాని లేక తీసుకోవడం గాని చేయకుండా సంబాళించ గలిగితే ఒక మామూలు స్నేహితుడిగా ఉండగలిగితే, అది అంతగా ఏమీ కాదు. కాని ఆ మనుషులు నిజంగా దేన్నైనా కలిగి ఉంటే మాత్రం, ఏమైనా గాని, అది చాలా చెడు చేస్తుంది, మరియు అటువంటి వాళ్లతో ఎటువంటి సంబంధం ఉండకుండా ఉంటేనే మంచిది. ఒక జంట విషయానికి వస్తే, మీ భాగస్వామి ఇతర *చిగొంగ్* సాధన చేసినా కూడా అది అంత పెద్దగా ప్రభావాన్ని చూపించదు అని నేను అనుకుంటున్నాను. కాని అక్కడ ఒక విషయం ఉంది: మీరు ఒక ధర్మబద్ధమైన సాధన చేస్తారు కాబట్టి, మీ సాధన ఇతరులకు మేలు చేస్తుంది. అయితే మీ భాగస్వామి ఒక దుష్ట సాధన చేస్తే, అతడు లేక ఆమె బహుశ శరీరం మీద చెడు విషయాలు కలిగి ఉండవచ్చు. మీ భద్రతకు హామీ ఇచ్చేందుకు అనుగుణంగా, అతడు లేక ఆమె శుద్ధి చేయబడాల్సి ఉంది. ఇతర పరిమాణాలలో అన్ని సంగతులు మీ కోసం శుద్ధి చేయబడతాయి. మీ ఇంటి పర్యావరణం కూడా శుద్ధి చేయబడుతుంది. మీ పర్యావరణం శుద్ధి చేయకపోతే మరియు మీతో అన్నిరకాల విషయాలు జోక్యం చేసుకుంటూ ఉంటే, మీరు కృషి సాధన ఎలా చేస్తారు?

అయినప్పటికి ఇక్కడ ఒక్క పరిస్థితిలో మాత్రం నా ఫాషన్ సంగతులు శుద్ధి చేయడంలో సహాయం చేయదు. మనకు ఒక సాధకుడు ఉన్నాడు అతడు నా ఫాషన్ తన ఇంటికి రావడం చూసాడు. అతను చాలా ఉత్తేజితుడు అయ్యాడు: "గురువుగారియొక్క ఫాషన్ వచ్చింది. గురువుగారు, దయచేసి లోపలికి రండి." నా ఫాషన్ అంది: "నీ గది మరీ గందరగోళంగా ఉంది, మరియు ఇక్కడ మరీ ఎక్కువ సంగతులు ఉన్నాయి." అప్పుడు, అది వెళ్లిపోయింది. మామూలుగా, ఇతర పరిమాణాల్లో ఎక్కువ దుష్ట ఆత్మలు ఉన్నప్పుడు, నా ఫాషన్ వాటిని మీ కోసం శుభ్రంగా తీసేస్తుంది. అతని గది, ఏమైనా గాని, విభిన్నమైన చెడ్డ *చిగొంగ్* పుస్తకాలతో నిండి ఉంది. అతడు దీన్ని అర్థం చేసుకున్నాడు మరియు పుస్తకాలను కాల్చేయ్యడం లేక అమ్మేయడం ద్వారా దాన్ని శుభ్రం చేసుకున్నాడు. నా ఫాషన్ తిరిగి అప్పుడు వచ్చింది. ఈ సాధకుడు నాకు ఇదే చెప్పాడు.

జాతకాలు చెప్పించుకునే వాళ్ళు కూడా కొంతమంది ఉంటారు. ఎవరో ఒకరు నన్ను అడిగారు: "గురువుగారు, నేను

ఇప్పుడు ఫాలున్ దాఫా సాధన చేస్తున్నాను. నాకు *జోయి* లేక జాతకాలు చెప్పడం వంటివి అంటే కూడా ఇష్టం. నేను ఇంకా వాటిని ఉపయోగించ వచ్చా?" ఇది నేను ఎలా చెప్పాలంటే, మీరు ఒక పెద్ద మొత్తంలో శక్తిని కలిగి ఉంటే, మీరు ఏది చెప్పినాగాని వాటికి ఒక ప్రభావం ఉంటుంది. ఏదైనా ఒక విషయం అలా లేకపోతే, కాని మీరు ఎవరో ఒకరికి అది అలా ఉందని చెప్పారు అనుకోండి, మీరు ఒక తప్పుడు కార్యం చేసి ఉండవచ్చు. ఒక మామూలు వ్యక్తి చాలా బలహీనుడు. అతని సందేశాలు నిలకడ లేనివి మరియు అవి మారిపోవచ్చు. అయితే మీరు నోరు తెరిచి అతడికి ఏదో ఒకటి చెబితే, ఆ ఇబ్బంది నిజం కావచ్చు. ఈ వ్యక్తికి అతడు ప్రక్షాళనం చేసుకోవాల్సిన కర్మ చాలా ఎక్కువగా ఉందనుకోండి, మీరు అతనికి మంచి అదృష్టం కలుగుతుందని చెబుతూ ఉంటే, అతను కర్మను ప్రక్షాళన చేసుకోలేకపోతే అది అనుమతించబడుతోందా? మీరు అతనికి హాని చేయడం లేదా? కొంతమంది ఇలాంటి విషయాలను వదిలిపెట్ట లేకపోతారు మరియు వాళ్ళకి ఏవో ప్రతిభలు ఉన్నట్టుగా వాటికి బంధాన్ని పెంచేసుకుంటారు. ఇదీ ఒక బంధం కాదా? ఇంతే గాక, మీకు నిజంగానే నిజం తెలిసినా గాని, ఒక సాధకుడిగా మీరు మీ యొక్క *షిన్ షింగ్* ను నిలబెట్టుకోవాలి మరియు క్రమరహితంగా ఒక దైవ రహస్యాన్ని ఒక మామూలు వ్యక్తికి బహిర్గతం చేయకూడదు. అది ఆ సూత్రం. ఒకరు *జోయి* ని జోస్యం చెప్పడానికి ఎలా ఉపయోగిస్తారు అనే దానికి సంబంధం లేదు, ఇప్పటికే దాంట్లో కొంత ఏమైనా గాని నిజం కాదు. ఈ విధంగా లేక ఆ విధంగా జోస్యం చెప్పి కొంత నిజం మరియు కొంత అబద్ధం, ఈ జ్యోతిష్యం-చెప్పడం అనేది సామాన్య మానవ సమాజంలో ఉండడానికి అనుమతి ఉంది. మీరు నిజమైన *గొంగ్* కలిగి ఉన్న వాళ్ళు కాబట్టి, ఒక నిజమైన సాధకుడు ఇంకా ఉన్నతమైన ప్రమాణాన్ని పాటించాలని నేను చెప్పగలను. అయినా కొంతమంది సాధకులు తమ జాతకాలను చెప్పించుకోడానికి ఇతరులను వెతుక్కుని మరియు వాళ్లని అడుగుతారు: "నువ్వు నాకు కొంత జాతకం చూసి నా పరిస్థితి ఏంటో చెప్పు? నా కృషి సాధన ఎలా జరుగుతుంది? లేకపోతే నాకు ఇబ్బందులు ఏమైనా ఉన్నాయా?" అని అడుగుతారు. వాళ్ళు ఈ సంగతులను ముందుగానే తెలుసుకోడానికి ఇతరులను వెతుక్కుంటారు. మీ యొక్క ఆ ఇబ్బందులను ముందే చెప్పేస్తే మిమ్మల్ని మీరు ఎలా అభివృద్ధి చేసుకుంటారు? ఒక సాధకుడి యావత్ జీవితం మరలా తిరిగి అమర్చబడింది. ఒకరి చేతి రాతలు చదవడం, ముఖాన్ని చదవడం, జన్మ సమాచారము, మరియు ఒకరియొక్క వెళితే అన్ని సందేశాలు అప్పటికే పూర్తిగా విభిన్నమైనవి మరియు అవి మార్చబడ్డాయి. మీరు జ్యోతిష్యుడు దగ్గరకు వెళితే, మీరు అతన్ని నమ్ముతారు. లేకపోతే ఇక దేని కోసం అది చేస్తారు? అతను చెప్పగలిగేది ఏమిటంటే మీ గతంనుండి కొన్ని పైపైన విషయాలు. అయినప్పటికి వాటి సారాంశం అప్పటికే మారిపోయింది.

అప్పుడు దాని గురించి ఆలోచించండి, అందరు: మీరు ఒక జ్యోతిష్యుడు దగ్గరకు వెళితే, అతని మాట వినడం మరియు నమ్మడం చేయడం లేదా? అప్పుడు, అది మీకు మానసిక ఒత్తిడి కలిగించడం లేదా? దాని గురించి ఆలోచించడం ద్వారా మీ మీద మీరు భారం వేసుకుంటే అది ఒక బంధం కాదా? అయితే ఈ బంధాన్ని ఎలా తొలగించగలం? మీ మీద మీరు ఒక అదనపు బంధాన్ని స్వయంగా విధించుకున్నారా లేదా? ఈ బంధాన్ని విడిపించుకోడానికి మీరు ఇంకా ఎక్కువ బాధ పడాలా వద్దా? ప్రతి పరీక్ష లేక ప్రతి ఇబ్బంది కృషిలో పురోగతి లేక తిరోగతికి సంబంధించిన విషయమే. ఇది ఇప్పటికే కష్టం, అయినా మీరు ఇంకా ఈ స్వయంగా విధించుకున్న ఇబ్బందిని కలుపుకుంటారు. మీరు దీన్ని ఎలా అధిగమించగలరు? దీని ఫలితంగా మీరు బాధలు మరియు ఆపదలు ఎదుర్కోవచ్చు. మీ మార్చబడిన జీవితంయొక్క మార్గం ఇతరుల ద్వారా చూడ బడడానికి అనుమతి లేదు. ఇది ఇతరులద్వారా చూడబడితే లేక ఒక ఇబ్బంది ఎప్పుడు వస్తుందో మీకు చెప్పబడితే, మీరు కృషి సాధన ఎలా చేయగలరు? అందువల్ల, అది చూడబడటానికి అస్సలు అనుమతి లేదు. ఇతర పాఠశాలల నుండి ఎవ్వరూ దీన్ని చూడటానికి అనుమతి లేదు, కూడా. ఒకే సాధన పాఠశాలనుండి తోటి శిష్యులు కూడా దీన్ని చూడటానికి అనుమతి లేదు. దీన్ని ఎవ్వరూ కూడా తప్పు లేకుండా చెప్పలేరు, ఎందుకంటే అలాంటి ఒక జీవితం మార్చబడింది మరియు ఇది కేవలం కృషి సాధన కోసమే.

ఎవరో ఒక అతను నన్ను అడిగాడు అతను ఇతర మతపరమైన గ్రంథాలు మరియు ఇతర *ఛిగొంగ్* పుస్తకాలు చదవవచ్చా అని. మనం చెప్పేది ఏమిటంటే మత గ్రంథాలు, ముఖ్యంగా బౌద్ధమతానికి చెందినవి, అన్ని మనుషులకి వాళ్ళ *షిన్ షింగ్* ఎలా కృషి చేసుకోవాలో నేర్పిస్తాయి. మనం కూడా బుద్ధ పాఠశాలలో ఒక వాళ్లం, అందుకే ఇక్కడ ఎటువంటి సమస్యా ఉండకూడదు. కాని ఒక్క విషయం మాత్రం వివరించాలి: గ్రంథాల్లో చాలా విషయాలు వాటిని తర్జుమా చేసే ప్రక్రియలో తప్పుడు తర్జుమాలు చేయబడ్డాయి. దీనికి అదనంగా, గ్రంథాలయొక్క అనేకమైన తర్జుమాలు కూడా విభిన్నమైన స్థాయిల దృష్టి కోణం నుండి చేయబడ్డాయి, మరియు నిర్వచనాలు క్రమరహితంగా చేయబడ్డాయి. అదే ధర్మాన్ని కొల్లగొట్టడం అంటే. క్రమరహితంగా తర్జుమాలు చేసిన ఆ మనుషులు బుద్ధుల స్థాయినుండి మరీ దూరంగా ఉన్నారు; వాళ్ళు ఆ గ్రంథాలయొక్క నిజమైన సారాన్ని అర్థం చేసుకోలేదు. అందువల్ల, వాళ్ళకి విషయాల మీద విభిన్నమైన అవగాహనలు ఉంటాయి. వాటిని సంపూర్ణంగా అర్థం చేసుకోవడం అనేది మీకు అంత తేలికగా ఉండదు, మరియు మీకు మీరు స్వయంగా వాటిని

గ్రహించుకోలేక పోతారు. కాని మీరు: "నాకు కేవలం గ్రంథాలు అధ్యయనం చేయడం మీదే ఆసక్తి ఉంది" అని అంటే, మరియు మీరు ఎల్లప్పుడూ ఆ గ్రంథాలను అధ్యయనం చేస్తే, మీరు ఆ సాధన పాఠశాలలోనే సాధన చేస్తుంటారు, ఎందుకంటే ఆ గ్రంథాలు ఆ సాధన పాఠశాలనుండి *గొంగ్* మరియు ఫా ను ఏకీకృతం చేసుకొని ఉంటాయి. మీరు ఒక్కసారి దాన్ని అధ్యయనం చేస్తే, మీరు ఆ సాధన పాఠశాలలోనే సాధన చేస్తుంటారు. ఇది ఈ విషయాన్ని కలిగి ఉంటుంది. మీరు దాన్ని లోతుకు వెళ్లి అధ్యయనం చేస్తే మరియు ఆ సాధన పాఠశాలను అనుసరిస్తే, మీరు మన దానికి బదులుగా ఆ సాధన పాఠశాలను స్వీకరించి ఉండొచ్చు. చరిత్ర అంతటా, కృషి సాధనలో ఒకరు రెండు పాఠశాలల సాధనను ఒక్కసారిగా చేపట్టకూడదు అనే ఆవశ్యకత ఉంది. మీరు ఈ పాఠశాల యొక్క సాధనను సాధన చెయ్యాలనుకుంటే, మీరు ఈ సాధన పాఠశాలయొక్క పాఠ్య అంశాలనే చదవాల్సి ఉంది.

ఛిగొంగ్ పుస్తకాలకు సంబందించినంతవరకు మాత్రం, మీరు కృషి సాధన చెయ్యాలని అనుకుంటే వాటిని చదవకూడదు. ముఖ్యంగా ఈ రోజుల్లో ప్రచురితం అయ్యే *ఛిగొంగ్* పుస్తకాల విషయంలో, మీరు వాటిని చదవకూడదు. పసుపు చక్రవర్తి గారి ప్రాచీన కావ్యం అంతర్గత రసవాదం, షింగ్ మింగ్ గ్వెజీ, లేదా ధావొ జంగ్ (The Yellow Emperor's Classic of Internal Alchemy, Xingming Guizhi, or Tao Zang) అనేటువంటి పుస్తకాల విషయంలో కూడా ఇదే నిజం. అవి ఆ చెడు సందేశాలను కలిగి ఉండకపోయినా గాని, అవి కూడా విభిన్నమైన స్థాయిలలో నుండి సందేశాలను కలిగి ఉంటాయి. అవి కూడా వాటికి అవే కృషి సాధనయొక్క మార్గాలు. మీరు ఒక్కసారి వాటిని చదివితే, అవి మీకు దేన్నో ఒక దాన్ని పంచుతాయి మరియు మీతో జోక్యం చేసుకుంటాయి. మీకు వాటి వాక్యాల్లో ఒక్కటి నచ్చినట్టు అనిపిస్తే సరిపోతుంది, మీ దగ్గరకు ఏదో ఒకటి వస్తుంది, అది మీ *గొంగ్* కి జోడించబడుతుంది. ఇది ఏదో ఒక చెడు విషయం కాకపోయినా, ఇతర ఏదో ఒక విషయం అకస్మాత్తుగా మీకు కలుపితే మీరు కృషి సాధన ఎలా చేయగలరు? అది కూడా సమస్యలు సృష్టించకుండా ఎలా ఉంటుంది? మీరు ఒక టీవీయొక్క ఎలక్ట్రానిక్ విభాగంలో ఒక అదనపు భాగాన్ని చేరిస్తే, ఆ టీవీకి ఏం జరుగుతుంది అనుకుంటున్నారు? అది మరు క్షణమే పాడై పోతుంది. ఇదీ ఆ సూత్రం. అదనంగా, ఈ రోజుల్లో చాలా *ఛిగొంగ్* పుస్తకాలు అంతా బూటకం మరియు పలు విధాల సందేశాలను కలిగి ఉంటాయి. మన సాధకుల్లో ఒకరు ఒక *ఛిగొంగ్* పుస్తకం పేజీలు తిప్పుతూ ఉంటే, ఒక పెద్ద పాము దాన్నుండి బయటకు ఉరికింది. కాకపోతే, నేను దీన్ని గురించి ఇంతకంటే వివరంగా చర్చించను. నేను

ఇప్పుడే సంబోధించినవి, సాధకులు తమని తాము సరిగ్గా నిర్వహించుకోలేక పోవడం ఫలితంగా వచ్చే కొన్ని సమస్యలు; అది ఏమిటంటే, ఇవన్నీ ఒక అక్రమమైన మనస్సు వల్ల ఏర్పడినవి. మనము ఇది ఎత్తి చూపించడం అనే దానివల్ల ప్రయోజనం ఉంది మరియు అందరికి ఏం చెయ్యాలి మరియు వాటిని ఎలా గుర్తించాలి అని తెలియజేయగలం ఎందుకంటే దీని కారణంగా భవిష్యత్తులో సమస్యలు కలగకుండా ఉండడానికి. నేను ఇప్పుడు చెప్పినవి అతిగా నొక్కి వక్కాణించకపోయినా, దీని గురించి అందరు శ్రద్ధ చూపించడం తప్పకుండా చెయ్యాలి, ఎందుకంటే ఈ విషయం మీదే సాధారణంగా సమస్యలు తలఎత్తతాయి, మరియు అవి ఇక్కడే పైకి వస్తాయి. కృషి సాధన అనేది అత్యంత కఠినమైనది మరియు చాలా గంభీరమైనది. మీరు ఒక్క క్షణం అప్రమత్తంగా లేకపోతే, మీరు తడబడవచ్చు మరియు మరుక్షణం నాశనం కావచ్చు. అందువల్ల, ఒకరి మనస్సు అనేది తప్పక సరిగ్గా ఉండాల్సిందే.

యుద్ధ కళల *ఛిగొంగ్*

అంతర్గత కృషి సాధనలకు అదనంగా, ఒక యుద్ధ కళల *ఛిగొంగ్* అనేది ఉంది. యుద్ధ కళల *ఛిగొంగ్* గురించి మాట్లాడేటప్పుడు, సాధకుల సమాజంలో అనేకమైన *ఛిగొంగ్* పద్ధతులున్నాయి అని చెప్పుకుంటున్నారు కాబట్టి నేను ఒక్క విషయాన్ని నొక్కి చెప్పాలి.

ఇప్పుడు అలా-పిలవబడే చిత్రకళ *ఛిగొంగ్*, సంగీత *ఛిగొంగ్*, కాలిగ్రఫి *ఛిగొంగ్*, మరియు నాట్య *ఛిగొంగ్* అని కూడా ఉన్నాయి—ఇక్కడ అన్ని రకాలవీ ఉన్నాయి. అవన్నీ *ఛిగొంగ్* అవుతాయా? నాకు ఇది చాలా ఇబ్బందికరంగా ఉంటుంది. నేను దీన్ని *ఛిగొంగ్* ని దోచుకోవడం అంటాను. ఇది కేవలం ఛిగొంగ్ ని దోచుకోవడమే కాదు, ఇది ఊరికే *ఛిగొంగ్* ని నాశనం చేయడం కూడా. వాళ్ళ సిద్ధాంత పరమైన పునాది ఏమిటి? ఒకరు చిత్రాలు గీస్తున్నప్పుడు, పాటలు పాడుతున్నప్పుడు, నాట్యం చేస్తున్నప్పుడు, లేక వ్రాస్తున్నప్పుడు ఒక పరవశమైన స్థితిలో లేక దేన్నైతే *ఛిగొంగ్* స్థితి అని పిలవబడుతుందో అలా ఉండాలని చెప్పబడుతుంది. ఇది దాన్ని *ఛిగొంగ్* చేసేస్తుందా? దాన్ని ఈ విధంగా అర్థం చేసుకోకూడదు. అది *ఛిగొంగ్* ని నాశనం చేయడం కాదు? *ఛిగొంగ్* అనేది మానవ శరీరంయొక్క కృషిపై ఒక విస్తారమైన మరియు ప్రగాఢమైన అధ్యయనం. ఓహో, పరవశమైన స్థితిలో ఉండడాన్ని *ఛిగొంగ్* అని ఎలా చెప్పగలుగుతారు? అయితే, పరవశమైన స్థితిలో టాయిలెట్ కు వెళ్లడాన్ని ఏమని పిలుస్తారో? అది అంతా *ఛిగొంగ్* ని నాశనం చేయడం కాదా? నేను దీన్ని *ఛిగొంగ్* ని నాశనం చేయడం

అని అంటాను. రెండేళ్ల క్రితం ఓరియంటల్ హెల్త్ ఎక్స్పో (Oriental Health Expo)లో, అలా-పిలవబడే కాలిగ్రఫి *ఛిగొంగ్* ఉంది. కాలిగ్రఫి *ఛిగొంగ్* అంటే ఏమిటి? నేను చూడటానికి అటు వైపు వెళ్లాను మరియు అక్కడ ఒక వ్యక్తి వ్రాస్తుంటే చూసాను. వ్రాసిన పిదప, అతడు ప్రతి అక్షరానికి తన చేతులతో తన ఛి ఇచ్చాడు, అతడు ప్రసరింపజేసే ఛి మొత్తం నల్లగా ఉంది. అతని మనసు డబ్బు మరియు పేరు ప్రతిష్ట మీద ధ్యాసతోనే నిండిపోయి ఉంది. అతనికి *గొంగ్* ఎలా ఉండగలదు? అతని ఛి మంచిది అయ్యే అవకాశం లేదు, కూడా. అతని రాతలు ఖరీదైన వెల చిట్టిలతో వెళ్ళాడు తీయబడి ఉన్నాయి. కాని అవన్నీ విదేశీయులకే అమ్మబడుతున్నాయి. ఎవరయితే వాటిని కొంటారో వాళ్ళు దుర్భరంగా ఉంటారని నేను చెప్పగలను. నల్లని ఛి మంచిది ఎలా కాగలదు? ఆ వ్యక్తి మొహం మొత్తం నల్లగా ఉంది. అతడు డబ్బును గురించి మద పిచ్చితో ఉన్నాడు మరియు కేవలం డబ్బును గురించే ఆలోచిస్తున్నాడు—అతడికి *గొంగ్* ఎలా ఉండగలదు? ఏది ఏమైనా, ఈ వ్యక్తియొక్క వ్యాపార ప్రచార కార్డు ఒక కుప్ప పదవులను కలిగి ఉంది, ఎలాంటివి అంటే అలా-పిలవబడే అంతర్జాతీయ కాలిగ్రఫి *ఛిగొంగ్* లాంటివి. ఇటువంటి దాన్ని *ఛిగొంగ్* అని ఎలా పిలవగలం అని నేను అడుగుతున్నాను?

దాని గురించి ఆలోచించండి, అందరూ, ఈ తరగతిలో ఎనభై నుండి తొంభైశాతం మందికి వాళ్ళ అనారోగ్యాలు చికిత్స చేయబడడమే కాకుండా, *గొంగ్* కూడా అభివృద్ధి చేసుకుంటారు—ఒక స్వచ్ఛమైన *గొంగ్*. మీ శరీరం మీద మీరు కలిగి ఉన్నది ఇప్పటికే ఎంతో అతీంద్రియమైనది. మీరు మీ అంతట మీరు స్వయంగా కృషి సాధన చేసుకుంటే, ఒక పూర్తి జీవిత కాలంలో కూడా కృషి ద్వారా దాన్ని మీరు అభివృద్ధి చేసుకోలేరు. ఒక యువకుడైన వ్యక్తి కూడా ఇప్పటికి ఇప్పుడు సాధన ఆరంభించినా గాని, ఈ జీవితకాలంలో నేను ఇచ్చింది ఏదైతే ఉందో దాన్ని అతడు అభివృద్ధి చేయలేడు, మరియు అతడికి ఇంకా ఒక నిజమైన, మరియు మంచి గురువు యొక్క మార్గదర్శకం ఆవశ్యకత ఉంటుంది. మాకు ఈ ఫాలున్ మరియు ఈ యాంత్రిక వ్యవస్థలను ఏర్పాటు చేయడానికి అనేకమైన తరాలు పట్టింది. ఈ సంగతులు అన్ని మీ శరీరంలో ఒక్కసారిగా అమర్చబడతాయి. అందువల్ల, అది అంత తేలికగా పొందారు కదా అని దాన్ని అంత తేలికగా పోగొట్టుకోవద్దు అని నేను చెబుతున్నాను. అవి అత్యంత అమ్ముల్యమైనవి మరియు వెల కట్టలేనివి. ఈ తరగతి తరువాత మీరు కలిగి ఉండేది ఏదైతే ఉందో అది నిజమైన *గొంగ్*, ఒక ఉన్నత-శక్తి పదార్థం. మీరు ఇంటికి వెళ్లి కొన్ని పదాలను రాసినప్పుడు—మీ చేతి వ్రాత ఎలాగైనా ఉండనివ్వండి—అది *గొంగ్* ను కలిగి ఉంటుంది! ఆ విధంగా, ఈ తరగతిలో ఉన్న వాళ్లందరూ "గురువు" అనే పేరుకు అర్హులా మరియు అందరూ

కాలిగ్రఫి *ఛిగొంగ్* గురువులు కాగలరా? ఇది అలా అర్థం చేసుకోకూడదు అని నేను చెప్పగలను. నిజమైన *గొంగ్* మరియు శక్తి కలిగి ఉన్న మనిషిగా, కావాలని మీరు దాన్ని పంచవలసిన అవసరం లేదు; మీరు దేన్ని ముట్టుకున్నా గాని దానిమీద శక్తిని వదులుతారు, మరియు అది కాంతివంతంగా మెరుస్తూ ఉంటుంది.

కాలిగ్రఫి *ఛిగొంగ్* తరగతులు ఆరంభించబడుతున్నాయి అనే ప్రకటన చేస్తూ ఒక పత్రికలో ఒక వార్తను నేను చూసాను. అది ఎలా నేర్పబడుతుందో అని తెలుసుకోడానికి దాన్ని క్లుప్తంగా చదివాను. ఒకరు మొట్టమొదట తమ శ్వాసను క్రమబద్ధం చేసుకోవాలి లేక ఉచ్ఛ్వాస-నిశ్వాసలు చెయ్యాలి అని వ్రాసి ఉంది. తరువాత, ఒకరు పదిహేన్నుండి ముప్పై నిమిషాలు కూర్చోనాలి, మనసును *దన్ త్యెన్* లో గల ఛి మీద ధ్యాస ఉంచి మరియు *దన్ త్యెన్* లో గల ఛి ని మోచేతికి చేర్చినట్టు ఊహించుకోవాలి. ఆ తరువాత, ఒకరు ఒక కుంచె-కలాన్ని చేతబట్టి నల్లని సిరాలో ముంచాలి. ఆ తరువాత, ఛి ని ఒకరి కుంచె-కలంయొక్క చివరికి చేర్చాలి. ఒకరియొక్క మానసిక-సంకల్పం అక్కడికి చేరుకునే సరికి, ఒకరు వ్రాత మొదలు పెట్టవచ్చు. ఇది జనాన్ని మోసం చేయడం కాదా? ఓహో, ఒకరు ఛి ని ఒక ప్రదేశానికి చేర్చగలిగితే, అది *ఛిగొంగ్* గా పరిగణించబడుతోందా? అలాగైతే, మనం తిండి తినే ముందు కొంచెం సేపు ధ్యానంలో కూర్చోనాలి. ఆ తరువాత చొప్ స్టిక్కులు (తినడానికి ఉపయోగించే పుల్లలు) చేతబట్టి మరియు తిండి తినడానికి చొప్ స్టిక్కుల చివరికి ఛి ని చేరుస్తాము. అది భోజనపు *ఛిగొంగ్* అని పిలవబడుతుంది, అవునా కాదా? మనం తీనేది కూడా అంతా శక్తే కావచ్చునేమో. మనం ఈ విషయం మీద కేవలం వ్యాఖ్యానం చేస్తున్నాం. నేను దాన్ని *ఛిగొంగ్* ని నాశనం చేయడం అని అంటాను, ఎందుకంటే వాళ్ళు *ఛిగొంగ్* అనేదాన్ని అంత లోతులేని దానిగా అనుకుంటున్నారు కాబట్టి. మనుషులు దీన్ని అందువలన ఈ విధంగా అర్థం చేసుకోకూడదు.

యుద్ధ కళల *ఛిగొంగ్*, ఏమైనప్పటికీ, ఇప్పటికే ఒక స్వతంత్రమైన *ఛిగొంగ్* సాధనగా పరిగణించబడవచ్చు. ఇది ఎందుకు? ఎందుకంటే దీనికి అనేకమైన వేల సంవత్సరాల పూర్వ చరిత్ర ఉంది కాబట్టి, ఒక సంపూర్ణమైన కృషి సిద్ధాంతాల వ్యవస్థ, మరియు ఒక సంపూర్ణమైన కృషి విధానాల వ్యవస్థని కలిగి ఉంది కాబట్టి, దీన్ని ఒక సంపూర్ణమైన వ్యవస్థగా పరిగణించవచ్చు. దానికి విరుద్ధంగా, యుద్ధ కళల *ఛిగొంగ్* అనేది అంతర్గత కృషి సాధనల్లో ఏదో ఒక అతి కింది స్థాయి సాధనగానే మిగిలిపోయింది. దృఢ *ఛిగొంగ్* అనేది సమావృత శక్తి-పదార్థంయొక్క ఒక స్వరూపం ఏదైతే కేవలం కొట్టడానికి మరియు దెబ్బతీయడానికే. ఒక ఉదాహరణ ఇస్తాను. మన దాఫా తరగతికి హాజరు అయిన తరువాత, *బీజింగ్* లో ఒక

సాధకుడు తన చేతులతో దేన్ని అయినా నొక్క లేకుండా అయ్యాడు. అతడు ఒక చంటి పిల్లల బండి కొంటున్నప్పుడు, అతడు తన చేతులతో దాని యొక్క దృఢత్వాన్ని పరీక్షించడానికి ప్రయత్నిస్తే అది పెద్ద శబ్దంతో కుప్ప కూలిపోవడాన్ని చూసి ఆశ్చర్యపోయాడు. అతడు ఇంటికి వెళ్లినప్పుడు ఒక కుర్చీలో కూర్చొంటే, దాన్ని తన చేతులతో నొక్క లేకపోయేవాడు. అలా చేస్తే ఆ కుర్చీ విరిగిపోయేది. అతడు ఏం జరుగుతుంది అని నన్ను అడిగాడు. నేను అతడికి ఏమీ చెప్పలేదు ఎందుకంటే అతడు బంధాన్ని పెంచుకోవడం అనేది నాకు ఇష్టంలేదు కాబట్టి. కేవలం అదంతా సహజం అని, అలాగే ఉండనివ్వమని, అదంతా మంచిదే కాబట్టి దాన్ని పట్టించుకోవద్దు అని నేను చెప్పాను. ఆ అతీంద్రియ సామర్థ్యాన్ని సరిగ్గా ఉపయోగిస్తే, చేతి గుప్పిట్లో బిగించి ఒక రాతి ముక్కను పిండి చేయవచ్చు. ఇది *ధృఢ ఛిగొంగ్* కాదా? ఏది ఏమైనప్పటికీ, అతడు దృఢత్వపు *ఛిగొంగ్* ని ఎప్పుడూ సాధన చెయ్యనే లేదు. అంతర్గత కృషి సాధనల్లో, సామాన్యంగా ఇటువంటి అతీంద్రియ సామర్థ్యాలను అభివృద్ధి చేయవచ్చు. కాని ఒకరి యొక్క *షిన్ షింగ్* ను సరిగ్గా వినియోగించుకోలేరు కాబట్టి, అవి అభివృద్ధి చేయబడినా గాని సాధారణంగా వాళ్ళకి వాటిని ఉపయోగించడానికి అనుమతి లేదు. ముఖ్యంగా, దిగువ స్థాయిలో కృషి సాధన చేసేటప్పుడు, ఒకరి *షిన్ షింగ్* అనేది స్థాయి పెరగడం జరగలేదు. ఆ విధంగా, దిగువ స్థాయిలో వృద్ధి చేయబడిన అతీంద్రియ సామర్థ్యాలు ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రసాదించబడవు. సమయం గడిచే కొలది మరియు మీ స్థాయి వృద్ధి చెందిన తరువాత, ఈ విషయాలు ఇకపై ఎందుకూ పనికి రావు మరియు అవి ఇవ్వవలసిన అవసరం లేదు.

యుద్ధ కళల *ఛిగొంగ్* అనేది ప్రత్యేకంగా ఎలా సాధన చేయబడుతుంది? యుద్ధ కళల *ఛిగొంగ్* సాధనలో, ఒకరు *ఛి* ని నిమంత్రించాల్సి ఉంది, కాని ఆరంభంలో *ఛి* నియంత్రించడం అనేది అంత తేలిక కాదు. ఒకరు *ఛి* ని నియంత్రించాలి అనుకున్నా గాని, వాళ్ళు అలా చేయలేకపోవచ్చు. ఒకరు ఏం చెయ్యాలి, అప్పుడు? వాళ్ళు తమ చేతులు, ఛాతీకి ఇరు ప్రక్కల, పాదాలకూ, కాళ్లూ, చేతులూ, మరియు తల అన్నిటికి వ్యాయామం చెయ్యాలి. వాటికి ఒకరు వ్యాయామం ఎలా చేస్తారు? కొంతమంది తమ చేతులతో లేక అర చేతులతో ఒక చెట్టును గుద్దుతారు, మరియు కొంతమంది తమ చేతులతో ఒక బండను మోదుతారు(slap). ఎముకలు అటువంటి దెబ్బ తింటే ఎంత నొప్పిగా ఉండి ఉండవచ్చు, ఎందుకంటే కేవలం కొంచెం ఒత్తిడిని ఉపయోగిస్తేనే అవి రక్తసిక్తమయి పోతాయి కాబట్టి! *ఛి* అనేది ఇంకా నియంత్రించబడదు. ఏం చెయ్యాల్సి ఉంది? ఒకరు తమ చేతులను ఊపడం మొదలు పెడతారు మరియు చేతులకు నెత్తురు తిరిగి వచ్చేలా చేసుకుంటారు,

మరియు ఆ విధంగా ఒకరి యొక్క చేతులు కాళ్లు ఉబ్బుతాయి. అవి వాస్తవంగా ఉబ్బి ఉంటాయి. ఆ తరువాత, ఒకరు బండను మోదినప్పుడు, ఎముకలు మెత్తగా కాపాడబడతాయి బండను సూటిగా తాకవు. ఆ విధంగా వాళ్ళకు అంత ఎక్కువగా నొప్పి అనిపించదు. ఒకరు అలా సాధన కొనసాగిస్తుంటే, గురువు ఈ వ్యక్తికి బోధిస్తాడు. సమయం గడిచే కొలది, అతను ఛి ని నియంత్రించడం నేర్చుకుంటాడు. అయినప్పటికి, ఛి ని మాత్రమే నియంత్రించే సామర్థ్యం సరిపోదు, ఎందుకంటే ఒక నిజమైన పోరాటంలో ప్రత్యర్థి మీ కోసం వేచి ఉండడు. సహజంగానే, ఒకరు ఛి ని నియంత్రించ గలిగితే, ఒకరు దాడుల్ని అడ్డగించవచ్చు మరియు ఒక లావైన దుడ్డు కర్రతో దెబ్బలు తిన్నా గాని నొప్పిగా అనిపించక పోవచ్చు. చేతుల్లోకి ఛి ని ప్రసరింపజేసిన తరువాత, చేతులు ఉబ్బుతాయి. కాని ఆరంభంలో, ఛి అనేది అత్యంత ఆదిమమైన(primitive) సంగతి మరియు ఒకరు సాధన కొనసాగించడం ద్వారా ఉన్నత-శక్తి పదార్థంగా రూపాంతరం చేయవచ్చు. అది ఒక ఉన్నత-శక్తి పదార్థంగా రూపాంతరం అయ్యిన తరువాత, అది క్రమంగా గొప్ప సాంద్రత గల ఒక శక్తి కూటమిగా ఏర్పడుతుంది మరియు ఈ శక్తి కూటమి అనేది వివేకాన్ని కలిగి ఉంటుంది. అందువల్ల, ఇది కూడా ఒక అతీంద్రియ సామర్థ్యపు కూటమి, లేక చెప్పాలంటే, ఒక విధమైన అతీంద్రియమైన సామర్థ్యం. ఈ కారణంగా, ఈ అతీంద్రియ సామర్థ్యం కేవలం దెబ్బలు కొట్టడానికి మరియు దెబ్బలను తప్పించుకోడానికే. అనారోగ్యాలకు చికిత్స చేయడానికి ఉపయోగిస్తే ఇది పనిచేయదు. ఎందుకంటే ఈ ఉన్నత-శక్తి పదార్థం ఇంకొక పరిమాణంలో ఉంటుంది కాబట్టి మరియు మన పరిమాణంలో ప్రయాణం చేయదు కాబట్టి, దాని యొక్క కాలం మన దానికంటే వేగంగా ప్రయాణిస్తుంది. మీరు ఎవర్నైనా గుద్దినప్పుడు, మీరు ఛి ని అక్కడికి పంపించనక్కర్లేదు లేక దాని గురించి ఆలోచించనక్కర్లేదు ఎందుకంటే *గొంగ* అప్పటికే అక్కడ ఉంటుంది కాబట్టి. ఒకరియొక్క దాడినుండి మీరు తప్పించుకోడానికి ప్రయత్నించినప్పుడు, *గొంగ* అక్కడ కూడా అప్పటికే చేరిపోతుంది. మీ గుద్దులు మీరు ఎంత వేగంగా విసిరినా గాని, అది మీ కంటే వేగంగా ప్రయాణిస్తుంది ఎందుకంటే సమయంయొక్క భావనలు రెండు ప్రక్కలా విభిన్నంగా ఉంటాయి కాబట్టి. యుద్ధ కళల *ఛిగొంగ* సాధన చేయడం ద్వారా, ఒకరు అలా-పిలవబడే, ఇనుప ఇసుక అర చేయి(Iron Sand Palm), సినబార్ అర చేయి(Cinnabar Palm), వజ్ర పాదం(Vajra Leg), అర్హతుని పాదం(Arhat Foot)[7]అభివృద్ధి చేయవచ్చు. ఇవన్నీ మామూలు మనుషుల నైపుణ్యాలు. సాధన ద్వారా, ఒక సామాన్య మానవుడు ఈ స్థాయిని సాధించవచ్చు.

[7] ఇనుప ఇసుక అర చేయి, సినబార్ అర చేయి, వజ్ర పాదం, అర్హతుని పాదం— Iron Sand Palm, Cinnabar Palm, Vajra Leg, Arhat Foot —చైనీయ యుద్ధ కళల నైపుణ్యాలు.

యుద్ధ కళల *ఛిగొంగ్* కు మరియు అంతర్గత కృషి సాధనకు మధ్య ఉన్న అతి పెద్ద వ్యత్యాసం ఏమిటంటే యుద్ధ కళల *ఛిగొంగ్* కు కదలుతూ సాధన చేయడం యొక్క ఆవశ్యకత ఉంది; ఆ విధంగా ఛి చర్మం క్రింద ప్రయాణం చేస్తుంది. ఇది కదలికతో సాధన చేసే ఆవశ్యకత కలిగి ఉంది కాబట్టి, ఒకరు ఒక ప్రశాంతమైన స్థితికి చేరుకోలేరు, లేక ఒకరి యొక్క *ఛి దన్ త్యెన్* లోకి ప్రవేశించదు. ఒకరి యొక్క ఛి చర్మం క్రింద నుండి మరియు కండరాల లోపలి నుండి ప్రయాణిస్తుంది. అందువలన, ఒకరు శరీరాన్ని లేక ఉన్నత-స్థాయి సామర్థ్యాలను కృషి చేయలేరు. మన అంతర్గత కృషి సాధన ఒక ప్రశాంతమైన స్థితిలో చేయవలసిన ఆవశ్యకత ఉంది. సాంప్రదాయక సాధనలో ఛి పొత్తికడుపు క్రింద భాగాన ఉన్న *దన్ త్యెన్* లోకి ప్రవేశించవలసిన ఆవశ్యకత ఉంది. వాటికి ప్రశాంత స్థితిలో సాధన మరియు *బెన్ టీ* యొక్క రూపాంతరం అనే ఆవశ్యకత ఉంది. అవి శరీరాన్ని కృషి చేయగలవు మరియు ఉన్నత స్థాయిలకి కృషి సాధన చేసేందుకు దారి చూపగలవు.

మీరు నవలల నుండి నేర్చుకునే ఉంటారు అలా-పిలవబడే బంగారపు గంట డాలు(Golden Bell Shield), ఇనుము వస్త్రపు చొక్కా(Iron Cloth Shirt), మరియు వంద అడుగుల దూరంనుండి రావి చెట్టు(poplar tree) గుండా దెబ్బకొట్టడం. లఘు(light) యుద్ధ కళలతో ఒకరు ఉన్నతమైన ప్రదేశాల్లో వెనక్కి మరియు ముందుకి ప్రయాణం చేయగలరు. కొంతమంది ఇంకొక పరిమాణంలో ప్రవేశించగలరు కూడా. అటువంటి యుద్ధ కళలు ఉన్నాయా? అవును, అది మాత్రం నిశ్చయం. అయినప్పటికి అవి మామూలు మనుషుల మధ్య ఉండవు. ఎవరైతే అంత అద్భుతమైన యుద్ధ కళలను నిజంగా కృషి చేసారో వాళ్ళు వాటిని జనం మధ్య ప్రదర్శించుకోకూడదు. ఎందుకంటే అటువంటి వ్యక్తి లఘు యుద్ధ కళలను మాత్రమే సాధన చేయడు మరియు మామూలు మనుషుల స్థాయికి అతీతంగా ఉంటాడు కాబట్టి, అతడు కృషి సాధన అంతర్గత కృషి చేయడం ద్వారా తప్పక సాధన చెయ్యాల్సి ఉంది. ఆ వ్యక్తి తన *పిన్ పింగ్* కి తప్పకుండా ప్రాముఖ్యత ఇచ్చి దాన్ని వృద్ధి చెయ్యాలి. భౌతికమైన ప్రయోజనాలు అనే వాటిగురించి చాలా తక్కువగా పట్టించుకోవాల్సి ఉంది. అతను అటువంటి యుద్ధ కళలను కృషి చేయగలిగినా గాని, ఆ తరువాత అతడు వాటిని ఇకపై క్రమరహితంగా మామూలు మనుషుల మధ్య ఉపయోగించలేడు. అది చూడటానికి చుట్టు ప్రక్కల ఎవ్వరూ లేనప్పుడు వాటిని అతడు ఉపయోగిస్తే అనుమతించబడుతుంది. ఆ నవలలు చదవడంలో, ఒక పాత్ర ఒక రహస్య ఖడ్గపు కళల చేతి పుస్తకం, నిధి, లేక మగువలు గురించి పోరాడి చంపుతాడు అని మీరు తెలుసుకుంటారు. నిగూఢముగా వెనక్కి ముందుకి ప్రయాణం చేస్తూ, అందరికి గొప్ప సామర్థ్యాలు ఉన్నట్టుగా చిత్రీకరించబడతారు. అందరు, దాని గురించి ఆలోచించండి: ఈ యుద్ధ కళ నైపుణ్యం నిజంగా ఉన్న వాళ్ళు వాటిని అంతర్గత

సాధన ద్వారా కృషి చేయవలసిన అవసరం లేదా? వాళ్ళు వాటిని కేవలం తమ షిన్ షింగ్ ను కృషి చేయడం ద్వారానే పొందగలరు, మరియు వాళ్ళు అప్పటికే ఎప్పటి నుండో పేరు ప్రతిష్ట, లాభం, మరియు విభిన్నమైన వ్యామోహాలు అన్నిటి మీద ఇష్టాన్ని పోగొట్టుకుని ఉండి ఉండాలి. వాళ్ళు ఇతరులను ఎలా చంపగలరు? వాళ్ళు ధనము మరియు సంపదలు గురించి ఎలా అంత ఎక్కువగా పట్టించుకుంటారు? ఇది పూర్తిగా అసంభవం. అవి అన్ని కళాత్మక అతిశయోక్తులు. జనం కేవలం మానసిక ఉత్తేజం వెంటపడతారు ఆ లాలస కోసం ఏదైనా చేస్తారు. కథకులు ఈ విషయం పై ధనార్జన చేసుకున్నారు మరియు మీరు కోరుకునే లేక మీకు నచ్చేవాటిని గురించి ఏది పడితే దాన్ని వ్రాయడానికి వాళ్ళు విశ్వప్రయత్నం చేస్తారు. ఆ రాతలు ఎంత ఊహకు అందనివిగా ఉంటే మీరు వాటిని అంతగా చదవాలనుకుంటారు. అవన్నీ కేవలం కళాత్మక అతిశయోక్తులు. ఈ యుద్ధ కళల సామర్థ్యాలు నిజంగా ఉన్న వాళ్ళు ఆ విధంగా ప్రవర్తించరు. అతి ముఖ్యంగా, వాటిని జనం మధ్య ప్రదర్శించడం చేయరు.

ప్రదర్శన చేసుకునే మనస్తత్వం

మామూలు మనుషుల మధ్య కృషి సాధన చేయడం కారణంగా, మన సాధకులు చాలామంది వాళ్ళ యొక్క అనేకమైన బంధాలను విడుదల చేయలేరు. అనేకమైన బంధాలు ఇప్పటికే ఒక సంపాదిత లక్షణాలుగా మారిపోయాయి, మరియు ఈ మనుషులు వాళ్ళంతట వాళ్ళు వాటిని గుర్తించ లేరు. ఈ ప్రదర్శించుకునే మనస్తత్వం ఎటువంటి పరిస్థితిలోనైనా ప్రత్యక్షం కావచ్చు; ఒక మంచి పని చేసేటప్పుడు కూడా బయటపడవచ్చు. పేరు ప్రతిష్ట సంపాదించడానికి, వ్యక్తిగత లాభం మరియు ఒక చిన్న ప్రయోజనం కోసం, కొంతమంది తమ గురించి తాము గొప్పలు చెప్పుకుంటారు మరియు ప్రదర్శన చేసుకుంటారు: "నేను చాలా సమర్థుడిని మరియు ఒక గెలుపుకు అలవాటు పడినవాడిని." మాకు ఇలాంటి పరిస్థితులు కూడా ఉంటాయి, అక్కడ ఎవరైతే ఇతరులకంటే కొంత ఉత్తమంగా సాధన చేసే వాళ్ళు, మెరుగైన దివ్య నేత్ర దృష్టి, లేక ఎవరి వ్యాయామ కదలికలు ఐతే ఉత్తమంగా ఉంటాయో వాళ్ళు కూడా ప్రదర్శించుకోవడానికి ఇష్టపడతారు.

ఒకరు: "నేను లీ గురువుగారి దగ్గర ఏదో ఒక విషయం విన్నాను" అని ప్రకటించవచ్చు. జనం ఇతన్ని చుట్టుముడతారు అతను చెప్పినదాన్ని వింటారు. అతడు ఆ వదంతి తాను స్వయంగా అర్థం చేసుకున్న దాంతో అలంకరించి ప్రచారం చేస్తాడు.

దీని యొక్క ఉద్దేశ్యం ఏమిటి? అది తనని తాను ప్రదర్శించుకోవడం కోసమే. ఇంకా కొంతమంది వదంతులను ఒకరికి ఒకరు పెద్ద ఎత్తు శ్రద్ధతో ప్రచారం చేస్తారు, ఎలాగంటే తమకు అన్ని బాగా తెలిసిన వాళ్ళ లాగ, మరియు మన సాధకుల్లో చాలామందికి అర్థం కాదన్నట్టు, లేక వాళ్ళకి తెలిసినంత ఎవ్వరికీ తెలియదు అన్నట్టుగా. ఇది వాళ్ళకి సహజం అయిపోయింది, బహుశ వాళ్ళు అంతట వాళ్ళే దీన్ని తెలుసుకోలేరో ఏమో. అంతరంగికంగా, వాళ్ళకి ఊరికే ఈ ప్రదర్శన చేసుకునే మనస్తత్వం అనేది ఉంటుంది అంతే. లేకపోతే వదంతులు ప్రచారం చేసే అవసరం ఎవరికి ఉంటుంది? కొంతమంది గురువుగారు పర్వతాల్లోకి ఎప్పుడు తిరిగి వెళ్లిపోతారు అనే విషయం మీద ఊసులాడు కుంటారు. నేను పర్వతాల్లో నుండి వచ్చిన వాడిని కాదు. నేను పర్వతాల్లోకి తిరిగి ఎందుకు వెళ్లాలి? ఇంకా కొందరు ఒక ఫలానా రోజు ఎవరికో ఏదో చెప్పానని గుసగుసలు ఆడుకుంటారు, మరియు ఆ వ్యక్తిని నేను చాలా ప్రత్యేకంగా చూసుకుంటానని. ఇటువంటి విషయాలను ప్రచారం చేయడం ద్వారా ఏం మంచి జరుగుతుంది? అది ఎటువంటి మంచి పని చేయదు. మేము చూసింది ఏమిటంటే, ఏది ఏమైనా, ఏమిటంటే అది వాళ్ళ బంధం—ఆ ప్రదర్శన చేసుకునే మనస్తత్వం.

కొంతమంది నా సంతకం(autograph) గురించి నా దగ్గరకు వచ్చారు. దీనివల్ల ప్రయోజనం ఏమిటి? ఎవరిదైనా సంతకం అనేది గుర్తుగా దాచుకోవడం అనేది మామూలు మనుషుల యొక్క ఆచారం. మీరు కృషి సాధన చేయకపోతే, నా సంతకం ఎందుకూ పనికిరాదు. నా పుస్తకంలో ప్రతి అక్షరం నా ప్రతిమను మరియు ఫాలున్ ని కలిగి ఉంటుంది, మరియు ప్రతి వాక్యం నా చేత పలకబడింది. మీకు ఇంకా నా సంతకంతో పని ఏమిటి? కొంతమంది ఊహించుకుంటారు: "ఈ సంతకంతో, గురువుగారి సందేశం నాకు రక్షణను కల్పిస్తుంది." వాళ్ళు సందేశాలలాంటి విషయాలను ఇంకా నమ్ముతారు. మనం సందేశాల గురించి పట్టించుకోము. ఈ పుస్తకం ఇప్పటికే వెల కట్ట లేనిది. మీరు ఇంకా దేని కోసం ఎదురు చూస్తున్నారు? అవన్నీ ఆ బంధాలయొక్క ప్రతిబింబాలు. అలాగే, నాతో ప్రయాణం చేసే శిష్యుల ప్రవర్తన చూసిన తరువాత, కొంతమంది వాళ్లను వాళ్ళు మంచివాళ్లా లేక చెడ్డవాళ్లా అని తెలుసుకోకుండానే వాళ్లను అనుకరిస్తుంటారు. నిజానికి, ఆ వ్యక్తి ఎవరు అనే దానికి ఎటువంటి సంబంధమూ లేదు—ఇక్కడ కేవలం ఒకే ఒక ఫా ఉంది. కేవలం ఈ ఫా ను శ్రద్ధగా గమనించడం ద్వారానే ఒకరు స్వచ్ఛమైన ప్రమాణాలను అందుకోగలరు. నా పక్కన పనిచేసే మనుషులు ఎవరైతే ఉన్నారో వాళ్ళు ఎటువంటి ప్రత్యేకమైన ఆదరణా అందుకోలేదు మరియు వాళ్ళు మిగతా అందరితో సమానం; వాళ్ళు కేవలం పరిశోధన సమాజంలో పనిచేసే

ఉద్యోగులు మాత్రమే. ఈ బంధాలను అభివృద్ధి చేసుకోవద్దు. చాలా సార్లు, ఈ బంధాలను ఏర్పరచుకున్న తరువాత, మీకు తెలియకుండానే మీరు దాఫా ను చెడగొట్టే పాత్రను పోషించవచ్చు. మీరు కల్పితం చేసిన ఈ సంచలనాత్మకమైన వదంతులు సంఘర్షణలకు లేక సాధకులకు గురువుగారు చెప్పేవి ఇంకా విషయాలు వినడానికి గూర్చి గురువుగారికి దగ్గర అవ్వాలనే బంధాలను రేపడంవంటి వాటికి దారితీయవచ్చు. ఇవన్నీ ఒకటే విషయం కాదా?

ఈ ప్రదర్శించుకునే మనస్తత్వం అవలీలగా ఇంకా ఎటువంటి వాటికి దారి తీయవచ్చును? నేను సాధనను రెండేళ్లుగా బోధిస్తున్నాను. మనలో ఉన్న కొంతమంది బహుకాల ఫాలున్ దాఫా సాధకులు త్వరలోనే *గొంగ్* యొక్క తాళం తెరుచుకునే స్థితికి చేరుకోవచ్చు. కొంతమంది క్రమంగా జ్ఞానోదయం పొందే చరణంలోకి ప్రవేశిస్తారు మరియు అకస్మాత్తుగా దాన్ని చేరుకుంటారు. వాళ్ళకి ఈ అతీంద్రియ సామర్థ్యాలు ఇంకా ముందుగా ఎందుకు లేవు? ఇది ఎందుకంటే నేను మిమ్మల్ని ఒక అంత ఉన్నత స్థాయికి ఒక్కసారిగా తోసినా గాని, అలా చేయడం అనేది అనుమతించబడదు, ఎందుకంటే మీ యొక్క మామూలు మనుషుల యొక్క బంధాలు ఇంకా పూర్తిగా తొలగించబడలేదు కాబట్టి. నిస్సందేహంగా, మీ యొక్క షిన్ *షింగ్* అనేది ఇప్పటికే విశేషంగా అభివృద్ధి చెందింది, అయినప్పటికీ అనేకమైన బంధాలు ఇంకా విడుదల చేయబడలేదు. అందువల్ల, ఆ అతీంద్రియ సామర్థ్యాలు మీకు ఇవ్వబడలేదు. ఈ చరణం అనేది ముగిసిన తరువాత మరియు మీరు నిలదొక్కుకున్న తరువాత, మీరు వెంటనే ఈ క్రమంగా జ్ఞానోదయం పొందే ఒక స్థితిలో ఉంచబడతారు. ఈ క్రమంగా జ్ఞానోదయం పొందే స్థితిలో మీ దివ్య దృష్టి ఒక చాలా ఉన్నతమైన స్థాయిలో తెరువబడుతుంది మరియు మీరు అనేకమైన అతీంద్రియమైన సామర్థ్యాలను అభివృద్ధి చేస్తారు. వాస్తవానికి, నేను మీకు చెప్పగలను ఏమిటంటే ఎప్పుడైతే మీరు స్వచ్ఛంగా కృషి సాధన చేస్తారో, మీరు ఇప్పటికే ఆరంభంలోనే అనేకమైన అతీంద్రియ సామర్థ్యాలను అభివృద్ధి చేసారు. మీరు ఇప్పటికే ఈ ఉన్నత స్థాయికి చేరుకున్నారు, అందుకే మీకు అనేకమైన అతీంద్రియ సామర్థ్యాలు ఉన్నాయి. ఈ పరిస్థితి మీలో చాలా మందికి ఇటీవలే జరిగి ఉంటుంది. కృషిలో ఒక ఉన్నతమైన స్థాయికి చేరుకోలేని వాళ్ళు కూడా కొంతమంది ఉన్నారు. వాళ్ళకి శారీరకంగా ఉన్నటువంటివి, వాళ్ళ తట్టుకునే శక్తితో పాటు, అది విధిచేత ముందే నిర్ణయించబడింది. పర్యవసానంగా, కొంతమంది *గొంగ్* యొక్క తాళాలు తెరుచుకోవడాన్ని అనుభూతి పొందుతారు లేక జ్ఞానోదయాన్ని పొందుతారు—సంపూర్ణంగా జ్ఞానోదయం—ఒక చాలా తక్కువ స్థాయిలో.

ఇటువంటి మనుషులు కూడా ఉంటారు.

నేను ఈ విషయాన్ని ఎందుకు ఎత్తి చూపుతున్నాను అంటే ఒక్కసారి అటువంటి ఒక వ్యక్తి ఉన్నాడంటే, మీరు ఆ వ్యక్తిని ఏదో అసాధారణమైన, జ్ఞానోదయం పొందిన వాడిగా పరిగణించకుండా ఉండవలసి ఉందని మీ అందరికి తెలియజెప్పడానికే. ఇది కృషి సాధనలో చాలా గంభీరమైన విషయం. కేవలం ఈ దాపా ను అనుసరించడం ద్వారానే మీరు విషయాలను సరిగ్గా చేయగలరు. అతనికి అతీంద్రియ సామర్థ్యాలు, అతీంద్రియమైన శక్తులూ ఉన్నాయి, లేక అతడు ఏవో కొన్ని విషయాలను చూడగలడు కాబట్టి, మీరు అతడ్ని అనుసరించడం గాని లేక అతని మాట వినడం గాని చేయకూడదు. మీరు అతనికి హాని చేస్తారు, ఎందుకంటే అతడు అతిభక్తి అనబడే బంధాన్ని అభివృద్ధి చేసుకుంటాడు మరియు చివరికి అన్ని పోగొట్టుకుంటాడు మరియు వాటిని నిలిపివేయబడడం జరుగుతుంది. చివరికి, అతడు తడబడతాడు. *గొంగ* ను తాళం తెరుచుకునే స్థితికి చేరుకున్న వాళ్ళు కూడా తడబడుతారు. ఒకరు తమని తాము సరిగ్గా నడిపించుకోలేక పోతే వాళ్ళు జ్ఞానోదయం పొందిన తరువాత కూడా తడబడుతారు. ఎప్పుడైతే విషయాలతో సక్రమముగా వ్యవహరించబడ లేదో, ఒక బుద్ధుడు కూడా జారిపడగలడు, మామూలు మనుషుల మధ్య సాధన చేసే మీ విషయం అయితే చెప్పనక్కరలేదు! అందువల్ల, మీరు ఎన్ని అతీంద్రియ సామర్థ్యాలను అభివృద్ధి చేసినా గాని , అవి ఎంత గొప్పవి అయినా గాని, లేక మీ దివ్య శక్తి ఎంత శక్తివంతమైనది అయినా గాని, మిమ్మల్ని మీరు తప్పక సరిగ్గా నడిపించుకోవాల్సి ఉంది. ఇటీవల, మనం ఇక్కడ కూర్చొని ఉన్న వాళ్లలో ఎవరో ఒకతను ఉన్నాడు ఇతడు ఒక క్షణం అదృశ్యం అవ్వగలడు మరుక్షణం తిరిగి ప్రత్యక్షం అవ్వగలడు. అది అలాగే ఉంది. ఇంకా గొప్ప అతీంద్రియ సామర్థ్యాలు అభివృద్ధి చేయబడతాయి. మీరు ఏం చేస్తారు? మా సాధకులుగా లేక శిష్యులుగా, భవిష్యత్తులో ఈ విషయాలు మీకు గాని లేక ఇతరులకు గాని జరిగినా, మీరు వాళ్లని ఆరాధించకూడదు లేక ఈ విషయాలను యత్నించకూడదు. ఒక్కసారి మీ మనసు తప్పుదారి పడితే, అంతా ముగిసిపోతుంది, మరియు మీరు తడబడుతారు. బహుశ మీరు వాళ్లకంటే ఇంకా ఉన్నత స్థాయిలో ఉన్నారేమో, కేవలం మీ అతీంద్రియ సామర్థ్యాలు మాత్రమే ఇంకా బయటకు రాలేదు అంతే. తక్కువలో తక్కువ, మీరు ఈ ప్రత్యేకమైన విషయంలో తడబడ్డారు. అనుగుణంగా, అందరూ ఈ విషయానికి తప్పకుండా ప్రత్యేకమైన శ్రద్ధను చూపించాలి. మేం దీన్ని చాలా ముఖ్యమైన విషయంగా పరిగణించాం ఎందుకంటే అటువంటి విషయం అనేది త్వరలోనే జరుగుతుంది. ఒక్కసారి ఇది జరిగితే, మిమ్మల్ని మీరు బాగా నడిపించుకోలేక పోవడం అనేది అనుమతించబడదు.

ఒక సాధకుడు ఎవరైతే *గొంగ్* ను అభివృద్ధి చేసుకున్నాడో మరియు *గొంగ్* ను తాళం తెరుచుకునే స్థితికి చేరుకున్నాడో లేక నిజంగానే జ్ఞానోదయం పొందాడో అతడు తనని తాను ఒక ప్రత్యేకత ఉన్నవాడిలా అనుకోకూడదు. అతను చూసింది ఏదైతే ఉందో అవి అతని స్వంత స్థాయికి పరిమితమై ఉంటాయి. అతడి కృషి ఈ స్థాయికి చేరుకుంది, ఎందుకంటే అతడి జ్ఞానోదయపు సామర్థ్యం, *పిన్ పింగ్* ప్రమాణం, మరియు జ్ఞానము ఈ స్థాయికి చేరుకున్నాయి కాబట్టి. ఇంకా ఉన్నత స్థాయి విషయాలకు సంబంధించినంతవరకు, అందువల్లే, అతడు అపనమ్మకంతో ఉండవచ్చు. కచ్చితంగా అతడు వాటిని నమ్మడు కాబట్టి, అతడు తాను చూసిందే పరిపూర్ణం అని మరియు కేవలం ఈ విషయాలే ఉన్నాయి అనుకుంటాడు. అది నిజానికి ఎంతో దూరం, ఎందుకంటే ఈ వ్యక్తియొక్క స్థాయి కేవలం ఇక్కడే ఉంది కాబట్టి.

కొంత మందికి ఈ స్థాయిలో *గొంగ్* తాళం తెరువబడుతుంది ఎందుకంటే వాళ్ళు ఇకపై కృషి సాధనలో ముందుకు వెళ్ళలేరు కాబట్టి. దీని ఫలితంగా, వాళ్ళు *గొంగ్* యొక్క తాళాన్ని తెరుచుకోవడాన్ని అనుభవించగలరు మరియు కేవలం ఈ స్థాయిలోనే జ్ఞానోదయాన్ని పొందగలరు. మీలో ఎవరైతే భవిష్యత్తులో కృషి సాధన పూర్తి చేస్తారో, కొంతమంది చిన్న ప్రపంచపు మార్గాల్లో జ్ఞానోదయాన్ని పొందుతారు, కొంతమంది విభిన్నమైన స్థాయిలలో జ్ఞానోదయాన్ని పొందుతారు, మరియు కొంతమంది సరైన ఫల సిద్ధితో జ్ఞానోదయం పొందుతారు. కేవలం సరైన ఫల సిద్ధితో జ్ఞానోదయం పొందిన వాళ్ళు మాత్రమే వాళ్ళ అత్యున్నత స్థాయిని సాధిస్తారు, విషయాలను చూడగలిగి మరియు తమని తాము విభిన్నమైన స్థాయిలలో సాక్షాత్కరించుకోగలగుతారు. ఎవరైతే ప్రాపంచిక మార్గాలకు అతి కింది స్థాయిలలో జ్ఞానోదయం పొందారో వాళ్ళు కూడా కొన్ని పరిమాణాలను మరియు కొంతమంది జ్ఞానోదయం పొందిన మనుషులను చూడగలరు, మరియు వాళ్లతో సంభాషించ గలుగుతారు కూడా. అలాంటప్పుడు, మీరు సంతుష్టులు అయిపోకూడదు ఎందుకంటే చిన్న ప్రపంచ మార్గాల్లో కింది స్థాయిలో జ్ఞానోదయం అనేది సరైన ఫలసిద్ధి సాధించదు– ఇది మాత్రం తప్పనిసరి. దాని గురించి ఏం చేయవచ్చు? అప్పుడు, ఒకరు కేవలం ఈ స్థాయిలోనే ఉండిపోవచ్చు. ఇంకా ఒక ఉన్నతమైన స్థాయికి కృషి సాధన చేయడం అనేది భవిష్యత్తుకు సంబంధించిన విషయం అవుతుంది. ఒకరి యొక్క కృషి అంత దూరమే వెళ్లగలదు కాబట్టి, ఒకరి *గొంగ్* ను తాళం వేసి ఉంచడంలో అర్థం ఏముంటుంది? మీరు మిమ్మల్ని మీరు ఈ విధంగానే కృషి చేసుకుంటూ ఉన్నా గాని, మీ కృషి ఇకపై పురోగతి సాధించలేదు, అందుకే మీకు మీ యొక్క *గొంగ్* తాళం తెరవబడి ఉంటుంది ఎందుకంటే మీరు మీ కృషియొక్క చివరికి చేరుకున్నారు కాబట్టి; అటువంటి మనుషులు చాలామంది

ఉంటారు. ఏది ఏమైనా గాని, ఒకరు తప్పక మంచి పిన్ *పింగ్* ను కాపాడుకోవాలి. కేవలం దాఫా ను ఆశ్రయించుకొని ఉండడం ద్వారానే ఒకరు వాస్తవంగా సక్రమంగా ఉండగలరు. మీ అతీంద్రియ సామర్థ్యాలు కానివ్వండి లేక మీ *గొంగ్* తాళం తెరుచుకోవడం కానివ్వండి, మీరు వాటిని దాఫా లో కృషి సాధన చేయడం ద్వారానే సాధించగలరు. మీరు దాఫా ని రెండవ స్థానంలో ఉంచి మీ అతీంద్రియ సామర్థ్యాలను ప్రథమ స్థానంలో ఉంచారంటే, లేక ఒక జ్ఞానోదయం పొందిన వ్యక్తిగా మీరు అర్థం చేసుకుంది ఎటు చూసినా గాని సరైనది అని నమ్మినా గాని, లేక మిమ్మల్ని మీరు గొప్ప వాళ్ళుగా మరియు దాఫా కు అతీతమైన వాళ్ళుగా పరిగణించుకున్నా గాని, మీరు ఇప్పటికే తడబడడం మొదలు పెట్టారని నేను చెప్పగలను. అది ప్రమాదకరంగా అవుతుంది మరియు మీరు నిత్యం ఇంకా చెడిపోతారు. అలాంటప్పుడు, మీరు నిజంగానే ఆపదలో ఉంటారు, మరియు మీ కృషి అంతా వ్యర్థంగా మిగిలిపోతుంది. విషయాలు సరిగ్గా చేయబడకపోతే, మీరు తడబడుతారు మరియు మీ సాధనలో విఫలం అవుతారు.

నేను చెప్పేది ఏమిటంటే ఈ పుస్తకం యొక్క సారం నేను అనేకమైన తరగతుల్లో బోధించిన ఫా ను సంయుక్తం చేసి రాయబడింది. ప్రతి సంగతి నా చేతనే బోధించబడింది, మరియు ప్రతి వాక్యం నా చేతనే వల్లించబడింది. ప్రతీ పదము టేపు రికార్డింగుల నుండి తీసుకోబడింది మరియు పదానికి పదం ప్రతివ్రాత చేయబడింది. నా శిష్యులు మరియు సాధకులు ప్రతి దాన్ని టేప్ రికార్డింగుల్లో నుండి ప్రతివ్రాత చేయడానికి సహాయం చేసారు. నేను దీన్ని పలు మార్లు మళ్ళీ మళ్ళీ సరిదిద్దాను. ఇది అంతా నా ఫా, మరియు నేను నేర్పించింది కేవలం ఈ ఒక్క ఫా నే.

ఏడవ ప్రసంగం

చంపడానికి సంబంధించిన విషయం

చంపడం అనే అంశం చాలా సున్నితమైనది. సాధకుల కోసం, జీవులను చంపకూడదు అనే కచ్చితమైన నియమాన్ని మనం పెట్టాము. అది బుద్ధ పాఠశాలకి అయినా, ధావొ పాఠశాలకి అయినా, లేక ఛిమెన్ పాఠశాలకి అయినా, ఏ పాఠశాల లేదా సాధన అనే దానికి సంబంధం లేకుండా, అదొక ధర్మభద్ధమైన కృషి సాధన అయినంత కాలం, అది ఈ విషయాన్ని అత్యంత నిర్దిష్టమైనదిగా పరిగణిస్తుంది మరియు చంపడం అనేదాన్ని నిషేధిస్తుంది—ఇది మాత్రం తప్పనిసరి. ఎందుకంటే ఒక జీవాన్ని చంపడం అనే దాని యొక్క పర్యవసానాలు చాలా తీవ్రమైనవి, మనం దీన్ని ఎంతో వివరంగా సంబోధించాలి. అసలైన బౌద్ధమతంలో, చంపడం అనేది ప్రధానంగా మానవ ప్రాణాన్ని తీసుకోవడాన్ని సూచిస్తుంది అది అత్యంత తీవ్రమైన కార్యం. ఆ తరువాత, పెద్ద-ప్రమాణం గల ప్రాణులు, పెద్ద పెంపుడు జంతువులు, లేక సాపేక్షికంగా పెద్ద జంతువులు, వీటిని అన్నిటినీ చంపడం అనేది చాలా తీవ్రమైనదిగా పరిగణించబడింది. సాధకుల సమాజంలో చంపడం అనే విషయం ఎందుకు అంత తీవ్రంగా పరిగణించబడింది? గతంలో, జీవులు ఏవైతే మరణించ కూడదో, అవి చంపబడితే, అవి ఒంటరి ఆత్మలు మరియు నీడలేని దెయ్యాలు అయిపోతాయని బౌద్ధమతం నమ్మేది. ఇంతకు ముందు, ఈ మనుషుల ఆత్మలను దుఃఖము నుండి విడుదల చేయడానికి కర్మకాండలను నిర్వహించే వాళ్ళు. ఇటువంటి కార్యాలు చేయకపోతే, ఈ ఆత్మలు ఎంతో దీనమైన పరిస్థితుల్లో జీవిస్తూ, ఆకలి దప్పికలతో బాధించబడతాయి. బౌద్ధమతం గతంలో ఇదే చెప్పింది.

మనం నమ్మేది ఏమిటంటే ఒకరు మరొక వ్యక్తి యెడల చెడు తలపెడితే, ఒకరు ఎంతో ఎక్కువ మొత్తం డ పరిహారంగా ఇవ్వాల్సిందే. ఇక్కడ, మనము సాధారణంగా ఇతరులకు సంబంధించిన విషయాలు ఇంకొకరు తీసేసుకోవడం మొదలగు విషయాలను సూచిస్తాము. అయినప్పటికి ఒక జీవితాన్ని అకస్మాత్తుగా ముగించి వేస్తే, అది ఒక జంతువు కావచ్చు లేక ఇంకొక జీవి కావచ్చు, ఇది ఎంతో ఎక్కువ కర్మను కలుగజేస్తుంది. గతంలో చంపడం అనేది ప్రధానంగా ఒక మానవ జీవితాన్ని అంతం చేయడాన్నే సూచించేది, అది ఒక పెద్ద మొత్తంలో కర్మకు కారణం కాగలదు. అయినా ఇతర అల్ప జీవులను చంపడం అనేది

తక్కువ పాపం ఏమీ కాదు, అది కూడా సూటిగా ఎంతో కర్మకు కారణం అవుతుంది. ముఖ్యంగా ఒక సాధకుడికి, కృషి సాధన క్రమంలో మీకు ప్రతి విభిన్న స్థాయిలలోనూ కొన్ని ఇబ్బందులు ఇవ్వబడతాయి. అవి అన్ని మీ స్వంత కర్మనుండి వస్తాయి మరియు మీ స్వంత ఇబ్బందులే, ఇవి విభిన్న స్థాయిలలో మిమ్మల్ని మీరు అభివృద్ధి చేసుకోవడానికి ఉంచబడతాయి. మీరు మీ పిన్ *పింగ్* ను మెరుగు పరచుకున్నంత కాలం, మీరు వాటిని అధిగమించగలుగుతారు. కాని మీరు అకస్మాత్తుగా అంతటి కర్మను పొందితే, మీరు దాన్ని ఎలా అధిగమించగలరు? మీ పిన్ *పింగ్* స్థాయితో, మీరు ఎట్టి పరిస్థితుల్లో సాధించలేరు. ఇది మిమ్మల్ని పూర్తిగా సాధన చేయనివ్వకుండా చేయగలదు.

మనం కనుగొన్నది ఏమిటంటే ఒక మనిషి జన్మించినప్పుడు, ఈ జగత్ సంబంధిత శూన్యంయొక్క ఒక నిర్దిష్టమైన పరిధిలో అతడితో పాటు ఇంకా ఎంతోమంది అదే మనిషి ఏకకాలంలో జన్మిస్తారని. వాళ్లందరూ ఒకేలా ఉండి ఒకే పేరు కలిగి ఉంటారు, మరియు వాళ్లందరూ ఒకే విధమైన పనులు చేస్తారు. అందువల్ల, వాళ్ళు అతని పూర్తి సత్వం(entity)యొక్క ఒక భాగం అని కూడా అనవచ్చు. ఇది ఇటువంటి విషయాన్ని కలుపుకొని ఉంటుంది, వాళ్లలో ఒకరు (ఇతర పెద్ద జంతువుల జీవితాల పరిస్థితుల్లానే) హఠాత్తుగా చనిపోతే ఇతర పరిమాణాల్లో అతడి మిగిలిన ఉన్న అతడి ప్రతిరూపాలు వాళ్ళ యొక్క విధిచేత రాయబడిన జీవిత ప్రయాణాలు ఇంకా పూర్తి చేయవలసి ఉంది మరియు జీవించడానికి ఇంకా అనేకమైన సంవత్సరాలు మిగిలి ఉంటాయి, ఈ చనిపోయిన వ్యక్తి ఒక నీడలేని పరిస్థితిలో ఉండి ఈ విశ్వంయొక్క శూన్యంలో తేలియాడుతూ ఉంటాడు. పూర్వం ఒంటరి ఆత్మలు మరియు నీడలేని దెయ్యాలు ఆకలి దప్పికలతో బాధపడి ఇతర ఇబ్బందులు ఎదుర్కుంటారని వర్ణించబడింది. ఇది నిజమే కావచ్చు. కాని మేము నిజంగానే గమనించింది ఏమిటంటే ఈ వ్యక్తి భరించాల్సిన దారుణమైన పరిస్థితి ఎందుకంటే అతడు తన ప్రతి ఇతర రూపం ప్రతి పరిమాణంలోను తన ప్రయాణాన్ని పూర్తి చేసే దాకా తన అంతిమ విధికొరకు వేచి ఉండాల్సి ఉంది కాబట్టి. అది ఎంత ఎక్కువ కాలమైతే, అతడు అంత ఎక్కువ బాధలు భరించాలి. అతడు ఎంత ఎక్కువ బాధలు పడితే, అంత ఎక్కువ అతడు పడిన బాధలద్వారా సృష్టించబడిన కర్మ అతడ్ని చంపినవాడి శరీరానికి జమ చేయబడుతుంది. దాని గురించి ఆలోచించండి: ఇంకా ఎంత కర్మను మీరు పోగు చేసుకోగలరో? అతీంద్రియ సామర్థ్యాలద్వారా మేము గమనించింది ఇదే.

మేము ఈ పరిస్థితిని కూడా గమనించాం: ఒక వ్యక్తి జన్మించినప్పుడు, అతని పూర్తి జీవితంయొక్క వివరాలు ఒక

నిర్దిష్టమైన పరిమాణంలో ఉనికి కలిగి ఉంటాయి. మరో విధంగా చెప్పాలంటే, అతడు తన జీవితంలో ఎక్కడ ఉన్నాడు మరియు అతడు ఏం చెయ్యాలి అన్ని దాంట్లో జత చేయబడి ఉంటాయి. అతని జీవితాన్ని ఎవరు అమర్చి ఉంచారు? అది సహజంగానే ఒక ఉన్నతమైన జీవిచేత చేయబడింది. ఉదాహరణకి, మన ఈ సామాన్య మానవ సమాజంలో, పుట్టిన తరువాత ఒకరు ఒక కుటుంబానికి, ఒక పాఠశాలకి, మరియు పెరిగిన తరువాత ఒక పని స్థలానికి చెందుతారు; ఒక వ్యక్తియొక్క ఉద్యోగం ద్వారా సమాజంలో రకరకాల పరిచయాలు ఏర్పడతాయి. అంటే, పూర్తి సమాజం యొక్క రూపురేఖలు ఈ విధంగా యోచించబడ్డాయి. అయితే హఠాత్తుగా ఈ జీవి అసలైన యోచనకు, కచ్చితమైన ఏర్పాటుకు విరుద్ధంగా చనిపోతే, లేక విషయాలు అనేవి మార్చబడితే, ఆ ఉన్నతమైన జీవి కలగజేసుకున్న వాళ్లని క్షమించడు. ఒక్కసారి, అందరు, దాని గురించి ఆలోచించండి: సాధకులుగా, మనం ఉన్నత స్థాయిలకి కృషి సాధన చెయ్యాలని అనుకుంటున్నాం. ఆ ఉన్నత-స్థాయి జీవి కూడా ఆ హంతకుడిని క్షమించడు. ఈ వ్యక్తి ఇంకా కృషి సాధన చేయగలడని మీరు అనుకుంటున్నారా? కొంతమంది గురువుల స్థాయి ఆ ఉన్నత స్థాయి జీవి ఎవరయితే ఈ ఏర్పాటు చేసారో వాళ్ళ యొక్క స్థాయిలో కూడా ఉండడు. అందువల్ల, ఆ వ్యక్తియొక్క గురువు కూడా శిక్షింపబడతాడు మరియు కింది స్థాయిలకి పంపించబడతాడు. ఒక్కసారి దీని గురించి ఆలోచించండి: ఇది ఒక సామాన్యమైన విషయమా? అందుకే ఒక్కసారి ఒక వ్యక్తి అటువంటి పని చేసినప్పుడు, కృషి సాధన చేయడం అనేది అతడికి గాని ఆమెకు గాని ఎంతో కష్టం.

ఫాలున్ దాఫా సాధకుల మధ్య, యుద్ధ కాలంలో పోరాటం చేసిన వాళ్ళు కొంతమంది ఉండి ఉండొచ్చు. మొత్తానికి ఆ యుద్ధాలు విశ్వానికి సంబంధించిన అపారమైన మార్పుల ద్వారా తీసుకుని రాబడిన పరిస్థితులు, మరియు మీరు ఆ పరిస్థితుల మధ్య కేవలం ఒక మూలకం మాత్రమే. విశ్వ సంబంధిత మార్పుల క్రింద మానవుల చర్యలూ అనేవి జరగకుండా, అటువంటి పరిస్థితులు ఈ మానవ సమాజంలోకి తీసుకుని రాబడి ఉండి ఉండవు, లేక అవి విశ్వ సంబంధిత మార్పులు అని పిలవబడి ఉండవు కూడా. ఆ ఉదంతాలు ఘనమైన మార్పులకు అనుగుణంగా ఉద్భవించాయి మరియు పూర్తిగా మీ పొరపాటు కూడా కాదు. ఒకరియొక్క స్వప్రయోజనాలు సాధించడంలో, స్వంత-స్వార్థం తృప్తి పరుచుకోవడం కోసం, ఒకరు తప్పుడు పనులు చేస్తానని పట్టుపట్టడం ద్వారా, లేక ఎప్పుడైతే ఒకరు ఏదో విధంగా ప్రభావితులు అవుతారో దాని ద్వార ఏర్పడిన కర్మను గురించి మనం ఇక్కడ చర్చించుకుంటున్నాము. అది యావత్తు అపారమైన శూన్యం మరియు సమాజంలో పెను మార్పులను కలుపుకొని ఎంతవరకు అయితే ఉంటుందో అంతవరకు,

అది మీ తప్పు కాదు.

చంపడం అనేది అపారమైన కర్మను తెచ్చిపెట్టవచ్చు. ఒకరు అనుకోవచ్చు: "మనం ఒక జీవిని చంపకూడదు, కాని నేను ఇంట్లో వంట చేస్తాను. నేను ప్రాణం తీయ లేకపోతే నా కుటుంబం ఏం తింటుంది?" ఈ విశేషమైన విషయంతో నాకు సంబంధం లేదు, ఎందుకంటే నేను ఊరికే మామూలు మనుషులకి ఎలా బ్రతకాలి అని నేర్పించడం లేదు సాధకులకి ఫా నేర్పిస్తున్నాను. ఒకరు ప్రత్యేకమైన విషయాలతో వ్యవహారం ఎలా చెయ్యాలి అనే విషయానికి వస్తే, దాన్ని మీరు దాఫా కి అనుగుణంగానే నిర్ణయించుకోవాలి. మీరు ఏది సరైనది అనుకుంటే ఆ విధంగానే పనులు చెయ్యాలి. మామూలు మనుషులు వాళ్ళకు ఏది కావాలంటే అది చేస్తారు, అది వాళ్ళకి సంబంధించిన విషయం; స్వచ్ఛంగా కృషి సాధన చేయడం అనేది అందరికి సాధ్యం కాదు. ఒక సాధకుడిగా, ఎలాగైనా గాని, ఒకరు ఇంకా ఉన్నతమైన ప్రమాణాన్ని అనుసరించాలి, అందుకే నేను ఇకపై సాధకుల కోసం ఆవశ్యకతలను మీ ముందు ఉంచుతున్నాను.

మానవులకు జంతువులకు అదనంగా, మొక్కలు కూడా జీవులే. ఎలాంటి పదార్థం యొక్క జీవితమైనా ఇతర పరిమాణాల్లో ప్రత్యక్షం కాగలదు. మీ దివ్య దృష్టి అనేది ఫా నేత్ర దృష్టి స్థాయికి చేరుకున్నప్పుడు, మీరు రాళ్లు, గోడలు, లేక ఏదైనా సరే మీతో మాట్లాడగలవు మరియు పలకరించగలవు అని కనుగొంటారు. బహుశ ఒకరు అనుకోవచ్చు: "మనం తినే గింజలు మరియు కూరగాయలు కూడా జీవులే. ఇంట్లో ఈగలు దోమలు కూడా ఉన్నాయి. మనం ఏం చెయ్యాలి?" వేసవి కాలంలో దోమచేత కుట్టించు కోవడం అనేది చాలా అసౌకర్యంగా ఉంటుంది, మరియు ఒకరు అది కుట్టడం చూస్తూ పట్టించుకోకుండా ఉండగలగాలి. ఒకరు ఒకరియొక్క ఆహారం మీద దాన్ని కలుషితం చేస్తూన్న ఈగని చూస్తే, వాళ్ళు దాన్ని చంపలేక పోతారు. మనం ఏ కారణము లేకుండా అనవసరంగా ఒక ప్రాణాన్ని తీసుకోకూడదని నేను చెప్పగలను. కాని మనం అతి-జాగ్రత్త సాధు జీవులుగా కూడా మారిపోకూడదు, ఎల్లప్పుడూ స్వల్పమైన విషయాల మీద దృష్టి కేంద్రీకరించి, నడిచేటప్పుడు కూడా గెంతుతూ, చీమలమీద కాలు మోపుతామే ఏమో అని కలవరపడుతూ. మీరు ఒక నీరసం తెప్పించే జీవితాన్ని జీవిస్తారని చెప్పగలను. అది కూడా ఒక బంధం కాదా? మీరు గెంతడంవల్ల చీమలను చంపక పోవచ్చు గాని, ఎంత లేదన్నా మీరు అనేకమైన సూక్ష్మ జీవులను చంపి ఉంటారు. సూక్ష్మ స్థాయిలో కీటకాలు మరియు సూక్ష్మ జీవులను కలుపుకొని ఇంకా చిన్న జీవులు అనేకమైనవి ఉన్నాయి; బహుశ మీరు వాటి మీద కూడా అడుగు వేసి ఎన్నింటినో

చంపి ఉంటారు. అటువంటి పరిస్థితిలో, అలాగైతే మనం జీవించడం మానేయవచ్చు. మనం అటువంటి మనుషులు అవ్వాలి అని అనుకోకూడదు, ఎందుకంటే అది కృషి సాధన అనేదాన్ని అసాధ్యం చేసేస్తుంది కాబట్టి. ఒకరు విశాలమైన దృక్పథంపై దృష్టి కేంద్రీకరించాలి మరియు కృషి సాధనను ఒక ధర్మభద్ధమైన మరియు గౌరవ పూర్వకమైన మార్గంలో చెయ్యాలి.

మానవులుగా, మనకు మానవ జీవితాలను కాపాడుకోవడానికి హక్కు ఉంది. అందువల్ల, మనం జీవించే పర్యావరణం మానవ జీవితాలయొక్క ఆవశ్యకతలకు సరిపోవాలి. మనం కావాలని జీవులకు హాని చేయడం లేక ప్రాణాలు తియ్యడం చేయకూడదు, కాని మనం ఈ స్వల్పమైన విషయాలను గురించి అతిగా పట్టించుకోకూడదు. ఉదాహరణకి, మనం పెంచే కూరగాయలు, గింజలు అన్ని జీవులే. దానికి ప్రాణం ఉంది కాబట్టి మనం ఒక దాన్ని తినడం గాని తాగడం గాని మానేయలేము, అలాగైతే మనం కృషి సాధన ఎలా చేయగలం? ఒకరు దాన్ని దాటి చూడాలి. ఉదాహరణకి, మీరు నడుస్తున్నప్పుడు, కొన్ని చీమలు లేక కీటకాలు మీ కాళ్ల క్రింద పడి చనిపోవచ్చు. మీరు వాటిని కావాలని చంపలేదు కాబట్టి బహుశ అవి మరణించవలసి ఉందేమో. జీవరాశులు మరియు సూక్ష్మ జీవరాశుల ప్రపంచంలో, పర్యావరణం యొక్క సమతుల్యత అనే విషయం కూడా ఉంది – ఎటువంటి జాతి అయినా మరీ ఎక్కువ సంఖ్యలో ఉండడం అనేది సమస్యాత్మకంగా ఉంటుంది. ఆ విధంగా మనం గౌరవప్రదంగానూ మరియు ధర్మ బద్ధం గాను కృషి సాధన చెయ్యాలి. మన ఇంట్లో ఈగలు దోమలు ఉన్నప్పుడు మనం వాటిని బయటకు తరిమి వేయవచ్చు లేక వాటిని లోపలికి రానివ్వకుండా కిటికీకి తెరను అమర్చుకోవచ్చు. కొన్నిసార్లు వాటిని బయటకు తరమడం కష్టం, మరియు అప్పుడు అవి నలిపి వేయబడితే, అలాగే కానివ్వండి. మానవులు జీవించే ప్రదేశంలో అవి వాళ్లని కుట్టి వాళ్ళకి హాని చేస్తే, ఒకరు వాటిని కచ్చితంగా తరిమి వేయాలి. వాటిని బయటకి తరమలేక పోతే, అవి అక్కడ మనుషులను కుడుతూ ఉంటే ఒకరు చూస్తూ ఉండలేరు. సాధకుడిగా, మీరు వాటిని పట్టించుకోరు మరియు మీరు వాటికి అతీతం, కాని మీ కుటుంబ సభ్యులు కృషి సాధన చేయరు మరియు అంటువ్యాధుల యొక్క బెడదను కలిగి ఉన్న మామూలు మనుషులు. ఒక దోమ ఒక శిశువు యొక్క ముఖంమీద కుడుతూ ఉంటే మనం ఏమీ చేయకుండా చూస్తూ ఊరుకోలేం.

నేను మీకొక ఉదాహరణ ఇస్తాను. శాక్యముని ఆయన వయసులో ఉన్న కాలంనుండి ఒక కథ ఉంది. ఒక రోజు ఒక

అడవిలో శాక్యముని స్నానం చేసుకోబోతున్నారు, మరియు ఆయన ఒక శిష్యుడిని స్నానాల తొట్టి శుభ్రం చేయమని అడిగాడు. ఆయన శిష్యుడు స్నానాల తొట్టి దగ్గరకు వెళ్లి ఆ స్నానాల తొట్టి నిండా అన్నిచోట్లా పురుగులు పాకుతూ ఉండడం చూసాడు. అతడు స్నానాల తొట్టిని శుభ్రం చేస్తే ఆ పురుగులు చనిపోతాయి. ఆ శిష్యుడు శాక్యముని దగ్గరకు వచ్చి ఇలా అన్నాడు: "స్నానాల తొట్టి నిండా పురుగులు ఉన్నాయి." శాక్యముని అతడి వైపు చూడకుండానే సమాధానం ఇచ్చాడు: "నువ్వు వెళ్లి స్నానాల తొట్టిని శుభ్రం చెయ్యాలి." ఆ శిష్యుడు స్నానాల తొట్టి దగ్గరకు తిరిగి వెళ్లిన తరువాత దాన్ని ఎలా శుభ్రం చెయ్యాలో అతడికి తోచలేదు ఎందుకంటే అలా చేస్తే పురుగులు చనిపోతాయి కాబట్టి. అతడు మళ్లీ శాక్యముని దగ్గరకు వచ్చి చెప్పాడు: "గురువుగారు స్నానాల తొట్టి నిండా పురుగులున్నాయి. దాన్ని నేను శుభ్రం చేస్తే, ఆ పురుగులు చనిపోతాయి." శాక్యముని అప్పుడు అతడ్ని చూసి చెప్పాడు: "నేను నిన్ను చేయమని అడిగింది ఏమిటంటే స్నానాల తొట్టిని శుభ్రం చేయమని." ఆ శిష్యుడికి ఒక్కసారిగా అర్థం అయ్యింది, అతడు వెళ్లి వెంటనే స్నానాల తొట్టిని శుభ్రం చేశాడు. ఈ కథ ఒక సూత్రాన్ని చెబుతోంది: కీటకాలు ఉన్నాయని మనం స్నానాలు చేయడం మానేయ కూడదు, లేక దోమలు ఉన్నాయని చెప్పి మనం ఉండడానికి ఇంకొక స్థలాన్ని వెతుక్కోనవసరం కూడా లేదు. గింజలూ, కూరగాయలూ రెండూ ప్రాణాన్ని కలిగి ఉన్నాయి కాబట్టి మనం మన గొంతును కట్టేసుకోవలసిన అవసరం లేదు మరియు తిండి తినడం లేక తాగడం మానేయవలసిన అవసరం లేదు. ఇది ఈ విధంగా ఉండకూడదు. మనం ఈ బాంధవ్యంతో సరైన విధంగా సర్దుకుని పోవాలి మరియు కృషిని గౌరవప్రదమైన మార్గంలో సాధన చెయ్యాలి. మనం ఏ జీవిని కావాలని హాని చెయ్యనంత కాలం ఏ సమస్యా లేదు. అలాగే మనుషులు మానవ జీవనానికి పరిసరాలు మరియు జీవన పరిస్థితులు కలిగి ఉండాలి, మరియు ఇవి కాపాడబడాలి కూడా. మానవులు ఇంకను తమ జీవితాలను కాపాడుకోవాల్సిన మరియు మామూలుగా జీవించవలసిన అవసరం ఉంది.

గతంలో, కొంతమంది బూటకపు *ఛిగొంగ్* గురువులు అన్నారు: "ప్రతి చంద్ర మాసం యొక్క ఒకటి మరియు పదిహేనవ రోజున జీవులను చంపవచ్చు" అని. కొంతమందైతే రెండు కాళ్ల జంతువులను చంపితే ఏమీ కాదని ప్రకటించారు అవి అసలు ప్రాణులే కాదు అన్నట్లుగా. అంటే ఒకటి, లేక పదిహేనవ తారీఖున చంపడం అనేది ప్రాణాలు తీసుకున్నట్టు కాదా? అంటే అది కేవలం భూమిని తవ్వినట్టు మాత్రమేనా, అంతేనా? కొంతమంది బూటకపు *ఛిగొంగ్* గురువులను వాళ్ళ ప్రసంగాల ద్వారా, ప్రవర్తన ద్వారా, లేక వాళ్ళు చెప్పేదాన్ని బట్టి మరియు వాళ్ళు వెంటపడేదాన్ని బట్టి గుర్తించవచ్చు. అటువంటి ప్రకటనలు చేసే *ఛిగొంగ్*

గురువులకు అందరికి ఆత్మ లేక జంతు ఆవాహన ఉంటుంది. ఒక నక్క చేత ఆవహించబడ్డ *ఛిగొంగ్* గురువు కోడిని ఎలా తింటాడో ఊరికే చూడండి. ఆ వ్యక్తి దాన్ని ఆత్రంగా తిన్న తరువాత ఎముకలను ఉయ్యడానికి కూడా అతనికి మనసు రాదు.

చంపడం అనేది కేవలం ఎంతో ఎక్కువ కర్మను మాత్రమే తీసుకురాదు, అది దయా గుణం అనే విషయాన్ని కూడా కలుపుకొని ఉంటుంది. మనం సాధకులుగా దయా గుణాన్ని కలిగి ఉండాలా వద్దా? మన దయా గుణం ఉద్భవించినప్పుడు బహుశ మనం అన్ని జీవులూ మరియు ప్రతి మనిషి బాధలను భరిస్తున్నట్టు గుర్తిస్తాం. ఇది జరిగి తీరుతుంది.

మాంసాహారానికి సంబంధించిన విషయం

మాంసాహారం కూడా చాలా సున్నితమైన విషయం, కాని మాంసాహారం అనేది ఒక జీవిని చంపడం కాదు. మీరు అందరూ ఫా అంత కాలం నుండి అధ్యయనం చేసినా, మనము అందర్నీ మాంసాహారం మానివేయమని కోరలేదు. చాలామంది *ఛిగొంగ్* గురువులు వాళ్ళ తరగతిలోకి ప్రవేశించిన వెంటనే మాంసాహారాన్ని మానివేయ మంటారు. మీరు అనుకోవచ్చు: "నేను ఒక్కసారిగా మాంసాహారం మానెయ్యడానికి ఇంకా మానసికంగా సిద్ధం కాలేదు." ఈ రోజు ఇంట్లో తయారుచేసిన భోజనంలో వేయించిన కోడి లేక చేపల వేపుడు అయి ఉండవచ్చు. అవి ఎంతో మంచి సువాసనలను కలిగి ఉన్నా గాని, వాటిని తినడానికి మీకు అనుమతి లేదు. మతపరమైన కృషి పద్ధతుల్లో కూడా ఏవైతే మాంసాహారం చేయకూడదని ఒకరిని బలవంతంగా కట్టడి చేస్తాయో అక్కడ కూడా ఇదే జరుగుతుంది. బుద్ధ పాఠశాలలో సాంప్రదాయకమైన సాధనలు మరియు ధావో పాఠశాలలో కొన్ని సాధనలు కూడా ఇదే చెప్పి మాంసాహారం మానేయమని ఒకరిని కట్టడి చేస్తాయి. మేము ఇక్కడ మిమ్మల్ని అలా చేయమనడం లేదు, కాని మేము కూడా ఈ విషయాన్ని గురించి పట్టించుకుంటాం. అయితే, మనకు అవసరమైంది ఏమిటి? ఎందుకంటే మన సాధన అనేది ఎటువంటిది అంటే ఇందులో ఫా సాధకులను కృషి చేస్తుంది, దీనికి అర్థం ఏమిటంటే *గొంగ్* మరియు ఫా నుండి కొన్ని పరిస్థితులు ఏర్పడతాయని. సాధన క్రమంలో, విభిన్న స్థాయిలు విభిన్నమైన పరిస్థితులను కలిగిస్తాయి. ఏదో ఒక రోజు లేక ఇవాళ నా ప్రసంగం తరువాత, కొంతమంది ఇటువంటి స్థితిలోకి ప్రవేశించవచ్చు: వాళ్ళు మాంసాన్ని తినలేరు, మరియు మాంసం వెగటు పుట్టించే వాసన రావచ్చు. దాన్ని వాళ్ళు తింటే, వాళ్ళకి దాన్ని వాంతి చేసుకోవాలనిపిస్తుంది. మీరు ఎవరిచేత బలవంతం చేయబడరు,

లేక మిమ్మల్ని మీరు కూడా మాంసం తినకుండా ఉండేందుకు బలవంతం చేసుకోరు. దానికి బదులు, ఇది మీ స్వంత మనసులో నుండి వస్తుంది. ఈ స్థాయికి చేరుకున్న తరువాత, మీరు మాంసాన్ని తినలేక పోతారు, ఎందుకంటే అది *గొంగ్* నుండి ప్రతిబింబించబడుతుంది కాబట్టి. మీరు నిజంగా మాంసాన్ని మింగితే, మీరు వాస్తవంగానే వాంతులు చేసుకుంటారు.

మన బహుకాల సాధకులకు అందరికి తెలుసు మన ఫాలున్ దాఫా కృషి సాధనలో ఇటువంటి పరిస్థితి ఏర్పడుతుందని, ఎందుకంటే విభిన్న స్థాయిలు విభిన్నమైన పరిస్థితులను కలుగజేస్తాయి కాబట్టి. కొంతమంది సాధకులకు మాంసాహారం చెయ్యాలని బలమైన కోరిక మరియు బలమైన బంధమూ ఉంటుంది—వాళ్ళు సాధారణంగా చాలా ఎక్కువ మాంసాన్ని తింటారు. ఇతరులకు మాంసం చాలా అసహ్యకరంగా అనిపించినప్పుడు, వాళ్ళకి ఆ విధంగా అనిపించదు మరియు దాన్ని ఇంకా తినగలరు. ఈ బంధాన్ని తొలగించాలంటే, ఏం చెయ్యాలి? మాంసాహారం చేసిన తరువాత ఈ వ్యక్తికి కడుపు నొప్పి వస్తుంది. మాంసాహారం నుండి దూరంగా ఉంటే, అతనికి లేక ఆమెకు కడుపు నొప్పి రాదు. ఈ పరిస్థితి ఏర్పడుతుంది, దీని అర్థం ఏమిటంటే ఒకరు మాంసాహారాన్ని తినకూడదని. అంటే దీనికి అర్థం ఆ తరువాత మన సాధన పాఠశాల మాంసం విషయంలో ఎటువంటి సంబంధమూ లేకుండా ఉంటుంది అనా? అదేం కాదు. ఈ విషయంతో మనం ఎలా వ్యవహరించాలి? మాంసం తినలేక పోవడం అనేది ఒకరి స్వంత హృదయంలో నుండి వస్తుంది. దీని యొక్క ప్రయోజనం ఏమిటి? దేవాలయాల్లో కృషి సాధనలు ఒకరిని మాంసాహారం తినకుండా బలవంతం చేస్తాయి. ఇది, మన సాధనలో ప్రతిబింబించబడినట్టు మాంసం తినలేక పోవడాన్ని కూడా కలుపుకొని, ఇవి రెండు మాంసాహారం అనే ఈ మానవ బంధాన్ని తొలగించే ఉద్దేశ్యంతోనే ఉంటాయి.

వాళ్ళ పళ్ళాలలో మాంసం అనేది లేకపోతే, కొంతమంది మనుషులు అసలు భోజనం చేయరు అంతే. అది ఒక మామూలు వ్యక్తి యొక్క కోరిక. ఒక ఉదయం *చాంగ్* చున్ లో ట్రయంఫ్ పార్క్ వెనుక ద్వారం గుండా వెళుతుంటే, ముగ్గురు మనుషులు వెనుక ద్వారం నుండి గట్టిగా అరుస్తూ బయటకు వచ్చారు. వాళ్లలో ఒకరు: "ఇదేం *ఛిగొంగ్* ఇది మాంసం కూడా తినకుండా సాధన చెయ్యాలంట? మాంసం తినడం కోసం నా జీవితకాలంలో పదేళ్లు అయినా ఇచ్చేయగలను!" అది ఎంత బలమైన కోరిక! అందరూ, దాని గురించి ఆలోచించండి: ఈ కోరిక తొలగించవలసిన అవసరం ఉందా లేదా? ఇది తప్పకుండా తొలగించాలి. కృషి సాధన చేసే క్రమంలో, ఒకరు విభిన్నమైన కోరికలు మరియు బంధాలు విడిచి పెట్టాల్సి ఉంది. మామూలుగా చెప్పాలంటే, మాంసాహారం చెయ్యాలనే కోరిక

అనేది తొలగించకపోతే, ఇది ఆ బంధాన్ని వదిలించుకోలేనట్టే కద? ఒకరు కృషి ఎలా పూర్తి చేయగలరు? అందువల్ల, అది ఒక బంధం అయినంత కాలం దాన్ని తప్పక తొలగించాల్సిందే. కాని దీనికి అర్థం ఒకరు ఇంకెప్పుడు మాంసం తినరని కాదు. మాంసాహారం మానివేయడం అనేదే లక్ష్యం కాదు. ఈ బంధం మీకు ఉండకూడదు అనేదే ఉద్దేశం. మాంసాహారం తినలేని కాలంలో మీరు ఈ బంధాన్ని వదిలించుకోగలిగితే, ఆ తరువాత మీరు దీన్ని మరలా తినగలిగే అవకాశం ఉంది. మాంసం అసహ్యకరంగా వాసన రాదు లేక దారుణమైన రుచి కలిగి ఉండదు. ఆ సమయంలో, మీరు మాంసం తింటే, అది ఏమీ కాదు.

మీరు మరలా మాంసాహారం తినగలిగినప్పుడు, మాంసం కోసం మీ బంధం మరియు వ్యామోహం రెండు అప్పటికే వదిలేసి ఉంటారు. ఒక పెద్ద మార్పు జరుగుతుంది, ఏది ఏమైనా గాని, మాంసం ఇకపై రుచికరంగా ఉండదు కాబట్టి. అది ఇంట్లో వండారు అంటే, మీ కుటుంబంతోపాటు మీరూ తింటారు. ఇంట్లో అది వండకపోతే మీరు దాన్ని గురించి ఆలోచించరు. మీరు దాన్ని తిన్నా గాని, అది మీకు రుచికరంగా అనిపించదు. ఇటువంటి పరిస్థితి ఏర్పడుతుంది. కాని మామూలు మనుషుల మధ్య కృషి సాధన చేయడం అనేది ఎంతో క్లిష్టతరం. మీ కుటుంబంలో ఎప్పుడూ మాంసమే వండితే, కొంతకాలం తరువాత మీకు అది మరలా రుచికరంగా ఉన్నట్టు అనిపిస్తుంది. అటువంటి తిరిగి రావడాలు భవిష్యత్తులో జరుగుతాయి, పూర్తి కృషి సాధన క్రమంలో అనేకమైన పర్యాయాలు అవి మళ్లీ మళ్లీ తిరిగి జరుగుతాయి. మీరు అకస్మాత్తుగా మాంసం తినలేక పోవచ్చు. మీరు దాన్ని తినలేక పోయినప్పుడు దాన్ని తినకూడదు. మీరు దాన్ని నిజంగానే తినలేక పోతారు, మరియు దాన్ని తిన్న పిదప మీరు వాంతి చేసుకుంటారు. మీరు మరలా తిరిగి మాంసం తినగలిగెంతవరకు వేచి ఉండండి మరియు ప్రకృతియొక్క క్రమాన్ని అనుసరించండి. మాంసాహారం తినడమా లేదా అనేదే ఉద్దేశ్యం కాదు–ఆ బంధాన్ని విడిచిపెట్టడం అనేదే కీలకం.

మన ఫాలున్ దాఫా పాఠశాల ఒకరికి వేగంగా పురోగతిని సాధించే అవకాశాన్ని కలిగిస్తుంది. మీరు మీ *షిన్ షింగ్* అభివృద్ధి చేసుకున్నంత కాలం, మీరు ప్రతి స్థాయిలోను వేగంగా అవరోధాలు అధిగమిస్తారు. కొంతమంది మొదటి నుండే మాంసంపై ఇష్టాన్ని కలిగి ఉండరు మరియు వాళ్ళ భోజనంలో మాంసం ఉన్నా లేక పోయినా పెద్దగా పట్టించుకోరు. వీరికి ఈ బంధాన్ని తిరిగించుకోడానికి ఒకటి రెండు వారాలు పడుతుంది. కొంతమంది ఒకటి, రెండు, లేక మూడు మాసాలు,

లేక బహుశ ఒక అర్ధ సంవత్సరం ఇది చేయడానికి తీసుకోవచ్చు. చాలా అరుదైన పరిస్థితుల్లో తప్ప, ఒకరు మాంసాన్ని మరల తిరిగి తినగలగడానికి ఒక సంవత్సరంకంటే ఎక్కువ కాలం తీసుకోదు. ఇది ఎందుకంటే మాంసం ఇప్పటికే మనుషులకి నిత్యాహారం అయిపోయింది కాబట్టి. ఏది ఏమైనా గాని, దేవాలయాల్లోని వృత్తి పరమైన సాధకులు మాంసాన్ని తినకూడదు.

బౌద్ధమతం మాంసాహారాన్ని ఎలా పరిగణిస్తుందో మనం మాట్లాడు కుందాం. మును ముందటి మౌలికమైన బౌద్ధమతం మాంసాన్ని తినడం నిషేధించ లేదు. శాక్యముని తన శిష్యులను కష్టాలు ద్వారా కృషి సాధన చేయించడానికి అరణ్యంలోకి తీసుకుని వెళ్లినప్పుడు, మాంసాహారాన్ని నిషేధిస్తూ ఎటువంటి నిబంధనా లేదు. అటువంటి ఒక నిషేధం ఎందుకు లేదు? ఇది ఎందుకంటే శాక్యముని రెండు వేల అయిదు వందల సంవత్సరాల క్రితం తన ధర్మాన్ని బోధించినప్పుడు, మానవ సమాజం అనేది ఎంతో వెనుకబడి ఉంది. కొన్ని ప్రాంతాలు వ్యవసాయాన్ని కలిగి ఉన్నాయి మరి కొన్ని వాటిల్లో ఇంకా లేదు. సేద్యం చేయబడిన పంట భూములు చాలా తక్కువగా ఉండేవి, మరియు ఎక్కడ పడితే అక్కడ అడవులే. ఆహార ధాన్యాల సరఫరా తక్కువగా మరియు అత్యంత అరుదుగా ఉండేది. మానవులు ఒక అనాది సమాజం నుండి అప్పుడే బయటకు వచ్చారు మరియు ప్రధానంగా వేటాడటం ద్వారానే బతికే వారు; చాలా ప్రాంతాల్లో ప్రధానంగా మాంసాన్నే తినేవారు. మానవ బంధనాలను ఎంత కుదిరితే అంతగా వదిలించడానికి, శాక్యముని తన శిష్యులను ఎటువంటి సంపద, వస్తు సంబంధిత విషయాలు, మొదలగునవి అందుబాటులో లేకుండా నిర్బంధించాడు. ఆయన శిష్యులను తనతో పాటు తిండికోసం భిక్షం అడుక్కోడానికి తీసుకుని వెళ్లేవాడు. వారికి ఏది దానం చేయబడితే దాన్ని తినేవారు, ఎందుకంటే సాధకులుగా వాళ్ళకి దానం చేయబడ్డ ఆహారాన్ని వారు ఎంచుకోలేరు కాబట్టి, దీంట్లో మాంసం కూడా కలిసి ఉండొచ్చు.

మౌలికమైన బౌద్ధమతంలో హున్[1] యొక్క నిషేధం ఉంది. ఈ హున్ యొక్క నిషేధం అనేది మౌలికమైన బౌద్ధమతం నుండి వచ్చింది, కాని ఇప్పుడు మాంసాహారం అనేది హున్ గా చెప్పబడుతుంది. వాస్తవానికి, ఆ కాలంలో హున్ అనేది మాంసాహారాన్ని సూచించలేదు, కాని ఉల్లిపాయలు, అల్లం, వెల్లుల్లి, అటువంటి వాటి గురించి. అవి హున్ గా ఎందుకు పరిగణించబడ్డాయి? ఈ రోజుల్లో, చాలామంది సాదువులు కూడా దీన్ని స్పష్టంగా వివరించలేరు. ఎందుకంటే వాళ్లలో చాలామంది స్వచ్ఛంగా కృషి సాధన చేయరు కాబట్టి, వాళ్లకి అనేకమైన విషయాల గురించి స్పష్టత లేదు. శాక్యముని ఏదైతే

[1] హున్ (huhn)—బౌద్ధమతంలో నిషిద్ధమైన ఆహారం.

బోధించారో అది "ఉపదేశం, సమాధి, జ్ఞానం" అని పిలవబడేది. ఉపదేశం అనేది మామూలు మనుషులకి సంబంధించిన అన్ని బంధాలను విడిచిపెట్టడాన్ని సూచిస్తుంది. సమాధికి అర్థం ఏమిటంటే ఒక సాధకుడు కూర్చొని చేసే ధ్యానంలో పూర్తిగా పరవశంలో ఉండి కృషి సాధన చేయడం ఒకరు తప్పక పూర్తిగా పరవశంలో ఉండవలసి ఉంది. ఒకరి పరవశము మరియు కృషి పై ప్రభావాన్ని చూపేది ఏదైనా గాని ఒక తీవ్రమైన జోక్యంగా పరిగణించబడేది. ఎవరైతే ఉల్లి, అల్లం, మరియు వెల్లుల్లి తిన్నారో వాళ్ళ దగ్గర ఘాటైన వాసన వస్తుంది. ఆ కాలంలో, సాదువులు సామాన్యంగా అడవుల్లోగాని ఒక గుహాలోగాని ఉండే వాళ్ళు. ఏడు ఎనిమిది మంది ఒక వృత్తాకారంలో కూర్చొనే వాళ్ళు, మరియు వాళ్ళు అనేకమైన వృత్తాకారాలుగా ఏర్పడి ధ్యానం చేసే వాళ్ళు. ఎవరైనా ఈ పదార్థాలను తింటే, ఈ పదార్థాలు చాలా ఏవగింపును కలిగించే వాసనను పుట్టిస్తాయి వాళ్ళ సాధనతో తీవ్రంగా జోక్యం చేసుకుంటూ, పరవశంలో కూర్చున్న వాళ్లని భంగపరుస్తాయి. ఆ విధంగా ఈ నిబంధన అనేది విధించడం అయింది; అటువంటి ఆహారం హున్ గా పరిగణించబడింది, మరియు అది నిషిద్ధం చేయబడింది. ఒకరి శరీరంలో నుండి కృషి చేయబడిన అనేకమైన జీవులు అటువంటి ఘాటైన వాసనల కారణంగా తరిమి వేయబడతాయి. ఉల్లి, అల్లం, వెల్లుల్లి– ఒకరి యొక్క ఆకలిని పెంచుతాయి. వాటిని ఎవరైనా ఎక్కువగా తింటే, అది ఒకరికి వ్యసనం అయ్యే అవకాశం ఉంది, మరియు అందుకే అవి హున్ గా పరిగణించబడతాయి.

గతంలో, కృషిలో చాలా ఉన్నతమైన స్థాయిలకి చేరుకున్న తరువాత మరియు *గొంగ్* తాళం తెరుచుకునే స్థితికి లేక *గొంగ్* తాళం తెరుచుకునే స్థితికి సగం చేరుకున్న తరువాత, చాలామంది సాదువులు కూడా కృషి సాధన క్రమంలో ఆ నిబంధనలు నిజంగా అవసరంలేదని గ్రహించారు. ఆ బంధాన్ని విడిచిపెట్టకపోతే, ఆ పదార్థం దానికదే స్వయంగా ఎటువంటి ప్రభావము కలిగి ఉండదు. నిజంగా ఆ వ్యక్తితో జోక్యం చేసుకునేది ఏమిటంటే బంధం మాత్రమే, అందువల్ల, చరిత్ర అంతటా నిష్ణాతులైన సాదువులు ఒకరు మాంసాహారం చేస్తున్నారా లేదా అనేది అంత విశేషమైన సంగతి కాదని తెలుసుకున్నారు. కీలకమైన ప్రశ్న ఏమిటంటే బంధం అనేది విడిచిపెట్టగలమా లేదా అనేదే. ఒకరికి ఎటువంటి బంధం లేకపోతే, కడుపు నింపుకోడానికి ఏది తిన్నా గాని పర్వాలేదు. దేవాలయాల్లో కృషి సాధనలు ఒక నిషిద్ధమైన పద్ధతిలో ఉన్నాయి కాబట్టి, చాలామంది మనుషులు ఇప్పటికే దానికి అలవాటు పడిపోయారు. దీనికి అదనంగా, ఇకపై ఇది ఒక నిబంధన అనే ఒక తేలికైన విషయం ఒక్కటే కాదు, కాని ఒకరు ముమ్మాటికి మాంసాహారం చేయకూడదనే దేవాలయాల్లో ఒక శాసన పూర్వకమైన చట్టం. అందుకే మనుషులు ఈ కృషి మార్గానికి అలవాటు పడిపోయారు. మనం *జీగొంగో* సాదువుని

గురించి మాట్లాడు కుందాం ఎవరైతే సాహిత్యపు పుటలద్వారా చాలా ప్రఖ్యాతి గల వాడిగా చేయబడ్డాడో. సాధువులు మాంసాహారం తినకూడదు, కాని అతడు మాంసాహారాన్ని తిన్నాడు మరియు ఆ విధంగా ఎంతో గుర్తింపు పొందేటట్లు చేయబడ్డాడు. నిజానికి, అతడు *లింగ్ యిన్* దేవాలయం నుండి బహిష్కరించబడ్డాడు కాబట్టి, సహజంగానే అతనికి తిండి పదార్థాలు ఒక పెద్ద సమస్య అయ్యి కూర్చొన్నాయి దాంతో బ్రతుకుతెరువు అనేది కష్టం అయిపోయింది. తన పొట్ట నింపుకునేందుకు, అతనికి ఏది దొరికితే అది తినేవాడు; అది విషయమేమీ కాదు, అతడు కేవలం పొట్టనే నింపుకోవాలి అనుకున్నంత కాలం మరియు ఎటువంటి ఆహారానికి ప్రత్యేకమైన బంధం లేనంత కాలం. కృషిలో ఆ స్థాయికి చేరుకున్న తరువాత, అతడు ఈ సిద్ధాంతాన్ని అర్థం చేసుకున్నాడు. నిజానికి, *జీగొంగ్* మాంసాన్ని కేవలం ఒకటి రెండు సందర్భాలలో మాత్రమే తిన్నాడు. ఒక సాధువు మాంసం తినడాన్ని గురించి విన్న పిదప, రచయితలు ఉత్తేజితులు అయ్యారు. అంశం ఎంత ఆశ్చర్య జనకంగా ఉంటే, పాఠకులు అంత కుతూహలాన్ని చూపిస్తారు. సాహిత్యపు పుటల నిజ జీవితాలను ఆధారం చేసుకొని ఆ తరువాత దాన్ని అధిగమించి పోతాయి: ఈ విధంగా అతడు ప్రచారం చేయబడ్డాడు. నిజానికి, ఆ బంధం అనేది నిజంగానే వదిలి వేయబడితే, ఒకరు పొట్ట నింపుకోడానికి ఏం తిన్నా గాని అది పెద్ద విశేషం ఏమీ కాదు.

ఆగ్నేయ ఆసియా లేక చైనా దేశపు దక్షిణ ప్రాంతాలు ఎటు వంటివి అంటే గ్వాంగ్ డోంగ్, మరియు గ్వాంగ్ షీ[3] ప్రాంతాల్లో కొంతమంది లౌకిక బౌద్ధ మతస్థులు వారి సంభాషణల్లో తమని తాము బౌద్ధ మతస్థులుగా పిలుచుకోరు, ఏదో అది మరీ పాత చింతకాయ పచ్చడిలా వినిపిస్తుంది కాబట్టి. వాళ్ళు మేము బౌద్ధుల ఆహారాన్ని తింటాము అని లేక మేము శాకాహారులము అని చెబుతారు, ఇది వాళ్ళు శాకాహార బౌద్ధ మతస్థులు అని సూచిస్తుంది. వాళ్ళు బుద్ధ కృషిని అంత తేలిక అయినదిగా తీసుకుంటారు. శాకాహారిగా ఉండడం అనేది ఒకరిని బుద్ధత్వాన్ని కృషి చేసేలా ఏ విధంగా చేస్తుంది? అందరికి తెలుసు మాంసాహారం అనేది కేవలం ఒక బంధం మరియు ఒక కోరిక– ఇది కేవలం ఒక బంధం. శాకాహారిగా ఉండడం కేవలం ఈ ఒక్క బంధాన్నే తొలగిస్తుంది. ఒకరు ఇంకా ఈర్ష్య, పోటీ మనస్తత్వం, అతి భక్తి (zealotry) బంధం, ప్రదర్శన చేసుకునే మనస్తత్వం, మరియు వివిధ ఇతర బంధాలను వదిలించుకోవాలి; ఇక్కడ లెక్క లేనన్ని మానవ బంధాలు ఉన్నాయి. కేవలం

[2] జీ గొంగ్ (jee-gong)—ప్రసిద్ధి గాంచిన బౌద్ధ సాధువు దక్షిణ సాంగ్ సామ్రాజ్యంలో (1127 A.D.-1279 A.D.).

[3] గ్వాంగ్ డోంగ్ (gwang-dong) మరియు గ్వాంగ్ షీ (gwang-shee)—దక్షిణ చైనాలో రెండు రాష్ట్రాలు.

అన్ని బంధాలు మరియు కోరికలు తొలగించడం ద్వారానే ఒకరు ఒకరియొక్క కృషి సాధన పూర్తి చేయగలరు. కేవలం మాంసాహారం యొక్క ఈ ఒక్క బంధాన్ని విడిచిపెట్టడం ద్వారా బుద్ధత్వాన్ని ఒకరు ఎలా కృషి చేస్తారు? అటువంటి ప్రకటన అనేది సరైనది కాదు.

ఆహారంయొక్క విషయానికి వస్తే, మాంసాహారాన్ని పక్కన పెడితే ఒకరికి ఏ ఇతర ఆహారానికి అయినా కూడా బంధం, ఉండకూడదు. ఇతర విషయాల్లో కూడా ఇదే నిజం. కొంతమంది తమకు ఒక ప్రత్యేకమైన ఆహారం తినడమే ఇష్టం అని అంటారు – అది కూడా ఒక కోరిక. కృషిలో ఒక నిర్దిష్ట స్థాయికి చేరుకున్న తరువాత, ఒక సాధకుడు ఈ బంధాన్ని కలిగి ఉండడు. అయితే, మన ఫా అనేది ఎంతో ఉన్నత స్థాయిలో బోధించబడింది మరియు విభిన్న స్థాయిలని జోడించడంద్వారా సేర్పబడుతుంది. ఒకరికి ఈ మెట్టు మీదకి ఉన్నపళంగా చేరుకోవడం అనేది అసంభవం. మీరు కేవలం ఆ ప్రత్యేకమైన ఆహారాన్నే తినాలని ఉందని చెప్పవచ్చు, కాని మీ కృషి ఆ బంధాన్ని విడిచిపెట్టవలసిన సమయానికి నిజంగానే చేరుకుంటే, మీరు దాన్ని తినలేక పోతారు. మీరు దాన్ని తింటే, అది సరైన రుచి కలిగి ఉండదు, మరియు అది ఏదో రకమైన రుచితో ఉండవచ్చు. ఆ కాలంలో నేను పనికి వెళ్లేటప్పుడు, పని ప్రదేశంలో ఉన్న ఫలహార శాల ఎప్పుడూ నష్టాల్లో నడిచేది మరియు ఆ తరువాత మూతపడింది. ఆది మూసేసిన తరువాత, అందరూ పనికి భోజనాన్ని తెచ్చుకునే వాళ్ళు. తెల్లవారు జామునే భోజనం తయారు చేసుకోవడం ఎంతో కష్టంగానూ హడావిడి గాను ఉండేది. కొన్నిసార్లు, నేను రెండు ఆవిరితో వండిన బన్నులు ఒక సోయ్(soy) వ్యంజనంలో(sauce) ఊరబెట్టిన పన్నీరు(tofu) ముక్క కొనుక్కునే వాడిని. సిద్ధాంతపరంగా, అది చాలా తేలికైన ఆహారం, కాని దాన్నే ప్రతిరోజు తినడం అనేది కూడా మంచిది కాదు, ఎందుకంటే ఆ బంధం తొలగించబడాలి కాబట్టి. ఆ తరువాత తిరిగి నేను పన్నీరు చూడగానే, అది నాకు వెగటు పుట్టించేలా చేసేది. తరువాత మరలా ప్రయత్నించినా గాని నేను దాన్ని తినలేక పోయేవాడిని, నేను ఈ బంధాన్ని అభివృద్ధి చేసుకుంటానో ఏమోనని. సహజంగా, ఇది కేవలం ఎవరైనా కృషి సాధనలో ఒక నిర్దిష్ట స్థాయికి చేరుకున్న తరువాతే జరగగలదు. అది ఆరంభంలో ఈ విధంగా ఉండదు.

బుద్ధ పాఠశాల మద్యపానాన్ని అనుమతించదు. మీరు ఎప్పుడైనా ఒక బుద్ధుడు సారా సీసాని పట్టుకుని ఉండడం చూశారా? లేదు. నేను చెప్పాను ఒకరు మాంసాన్ని తినలేక పోవచ్చని, కాని ఒకరు మామూలు మనుషుల మధ్య కృషి సాధన క్రమంలో ఆ బంధాన్ని వదిలేసిన తరువాత దాన్ని వాళ్ళు తిరిగి తినడం అనేది ఒక సమస్య కాదు.

కాని మద్య పానం మానేసిన తరువాత, ఏది ఏమైనా గాని ఒకరు మరలా తిరిగి తాగకూడదు. ఒక సాధకుడి శరీరంలో *గొంగ* ఉంటుందా లేదా? మీ శరీరంయొక్క ఉపరితలంపైన విభిన్న రూపాల్లో *గొంగ* మరియు కొన్ని అతీంద్రియ సామర్థ్యాలు కనబడతాయి, మరియు అవన్నీ స్వచ్ఛమైనవి. మీరు మద్య పానం చేసిన వెంటనే, అవన్నీ మీ శరీరాన్ని వదిలి వెంటనే వెళ్లిపోతాయి. ఒక క్షణకాలంలో, మీ శరీరం మీద ఏమీ మిగలకుండా పోతుంది, ఎందుకంటే అవన్నీ ఆ వాసన అంటే భయపడతాయి కాబట్టి. మీరు ఈ అలవాటుకి బానిస అయితే అది ఎంతో అసహ్యకరం, ఎందుకంటే మద్యపానం చేయడం అనేది ఒకరిని అవివేకిని చేస్తుంది. కొన్ని గొప్ప ధావో మత కృషి సాధనలు మద్యపానం చేయవలసిన అవసరాన్ని ఎందుకు కలిగి ఉంటాయి? ఇది ఎందుకంటే వాళ్ళు ఒకరి ప్రధాన ఆత్మను కృషి చేయరు, మరియు మద్యపానం ఒకరి ప్రధాన ఆత్మను స్పృహ కోల్పోయేలా చేస్తుంది.

కొంతమంది మద్యాన్ని తమ ప్రాణంతో సమానంగా ప్రేమిస్తారు. కొంతమంది మద్యం సేవించడాన్ని ఇష్టపడతారు. కొంతమంది మద్యపానాన్ని చేయడంద్వారా ఇప్పటికే విషపూరితం అయిపోయారు, మరియు మద్యపానం చేయకుండా వాళ్ళ అన్నం గిన్నె కూడా ఎత్తలేరు – వాళ్ళు తాగుడు లేకుండా ఉండలేరు. సాధకులుగా, మనం ఈ విధంగా ఉండకూడదు. మద్యపానం చేయడం అనేది తప్పకుండా వ్యసనాత్మకం. ఇది ఒక కోరిక మరియు ఒకరి వ్యసన పరమైన నాడులను ఉత్తేజ పరుస్తుంది. ఒకరు ఎంత ఎక్కువగా తాగితే వాళ్ళు దానికి అంత ఎక్కువగా బానిస అయిపోతారు. దాని గురించి మనం ఆలోచిద్దాం: సాధకులుగా, మనం ఈ బంధాన్ని విడిచిపెట్టాలి కదా? ఈ బంధం కూడా తొలగించాలి. ఒకరు అనుకోవచ్చు: "ఇది అసంభవం ఎందుకంటే ఖాతాదారులకు ఆతిథ్యము ఇవ్వాల్సింది నేనే." లేక "వ్యాపార సంపర్కాలను ఏర్పాటు చేసే బాధ్యత నాదే. మద్యపానం లేకుండా లావాదేవీలు చేయడం అనేది అంత తేలిక కాదు." అది తప్పనిసరిగా అలాగే చేయవలసిన అవసరంలేదని నేను చెప్పగలను. సాధారణంగా, వ్యాపార పరమైన లావాదేవీలు చేయడంలో, అతి ముఖ్యంగా విదేశీయులతో వ్యాపారం చేయడంలోగాని, లేక విదేశీయులతో వ్యవహరించడంలోగాని, మీరు ఒక సోడా కావాలని అడగొచ్చు, అతడు లేక ఆమె మినరల్ వాటర్ పుచ్చుకోవచ్చు, మరియు ఇంకొక వ్యక్తి బీరు తీసుకోవచ్చు. ఎవ్వరూ మిమ్మల్ని మద్యపానం చేయమని బలవంతం చేయరు. మీకు మీరే స్వంత నిర్ణయం తీసుకొని ఎంత కావాలంటే అంతే తాగవచ్చు. ముఖ్యంగా మేధావుల మధ్య, ఇటువంటి పరిస్థితి అరుదుగా జరుగుతుంది. సాధారణంగా ఇది ఇలానే ఉంటుంది.

పొగ త్రాగడం అనేది కూడా ఒక బంధమే. కొంతమంది పొగ త్రాగడం తమకు ఉపశమనాన్ని కలిగించగలదని అంటారు, కాని నేను దీన్ని మిమ్మల్ని మీరు మభ్యపెట్టు కోవడం మరియు ఇతరులను మోసం చేయడం అని అంటాను. పని చేసినప్పుడు లేక ఏదైనా రాసినప్పుడు అలసట చెందితే, ఒకరు ఒక సిగరెట్ త్రాగడం ద్వారా విరామం తీసుకోవాలని అనుకోవచ్చు. సిగరెట్ పీల్చిన తరువాత, ఒకరికి ఉపశమనం పొందినట్టు అనిపిస్తుంది. వాస్తవానికి, ఇది నిజం కాదు. ఇది ఎందుకంటే వాళ్ళు విరామం తీసుకున్నారు కాబట్టి. మానవ మనస్సు ఒక అబద్ధపు అభిప్రాయాన్ని మరియు మాయను సృష్టించగలదు ఇది ఆ తరువాత పొగ త్రాగడం తమకు ఉపశమనాన్ని కలిగిస్తుందని నిజంగా ఒక భావనగానూ లేక అబద్ధపు అభిప్రాయం గానూ ఏర్పడి పోతుంది. ఇది ముమ్మాటికి అలా చేయలేదు, లేక ఇటువంటి ప్రభావాన్ని కూడా కలిగించలేదు. పొగ త్రాగడం మానవ శరీరానికి ఎటువంటి మంచి చేయదు. ఒక వ్యక్తి చాలా కాలం పొగ త్రాగడం అనేది చేస్తే, శవపరీక్ష చేసే సమయంలో ఒక వైద్యుడు అతడు లేక ఆమెయొక్క శ్వాసకోశం మరియు ఊపిరితిత్తులు పూర్తిగా నల్లగా ఉన్నాయని కనుగొంటాడు.

మనం సాధకులము మన శరీరాలను శుద్ధి చేసుకోవాలని అనుకుంటామా లేదా? మనం నిరంతరము మన శరీరాలను శుద్ధి చేసుకోవాలి మరియు నిరంతరము ఉన్నత స్థాయిల వైపు పురోగతి చెందాలి. అయినప్పటికి మీరు మీ శరీరాల్లో దాన్ని నింపుతారు, మీరు మా నుండి వ్యతిరేక దిశలో వెళ్లడం లేదా? దీనికి తోడు, ఇది ఒక బలమైన కోరిక కూడా. కొంత మందికి ఇది మంచిది కాదని కూడా తెలుసు, కాని వాళ్ళు దాన్ని ససేమిరా మానలేరు. నిజానికి, వాళ్ళకి తమని తాము మార్గదర్శకం చేసుకోవడానికి సరైన ఆలోచనలు లేవని నేను చెబుతాను, ఆ మార్గాన్ని విడిచిపెట్టడం వాళ్ళకి అంత తేలిక కాదు. ఒక సాధకుడిగా, మీరు దాన్ని వదిలించుకోవాల్సిన ఒక బంధంగా ఎందుకు తీసుకోరు, మరియు దాన్ని మానగలరా అని ఎందుకు ప్రయత్నించరు. నేను అందరికి సలహా ఇస్తున్నాను మీరు నిజంగా కృషి సాధన చెయ్యాలంటే ఇప్పటి నుండి పొగ త్రాగడం మానెయ్యాలి, మీరు కచ్చితంగా మానివేయగలరు. ఈ తరగతియొక్క క్షేత్రంలో, ఎవ్వరు సిగరెట్ తాగాలని ఆలోచించరు. మీరు మానాలనుకుంటే, అది కచ్చితంగా మీరు చేయగలరు. మీరు మరలా ఒక సిగరెట్ తాగితే అది సరిగ్గా రుచి ఉన్నట్టుగా ఉండదు. మీరు పుస్తకంలో ఈ ప్రసంగాన్ని చదివితే, అది కూడా అటువంటి ప్రభావాన్ని చూపిస్తుంది. అయితే, మీరు కృషి సాధన చెయ్యాలి అనుకోకపోతే, మేము ఆ విషయాన్ని పట్టించుకోము. నేను అనుకునేది ఏమిటి అంటే సాధకులుగా మీరు, దాన్ని మానెయ్యాలి. నేను ఒకసారి ఈ ఉదాహరణను ఉపయోగించాను: మీరు ఎప్పుడైనా అక్కడ ఒక బుద్ధుడిని గాని ధావొని గాని సిగరెట్ నోట్లో పెట్టుకొని ఉండగా చూశారా? అది ఎలా సాధ్యం కాగలదు? ఒక సాధకుడిగా,

మీ లక్ష్యం ఏమిటి? మీరు దాన్ని మానెయ్యాలి కదా? అందువల్ల, నేను చెప్పాను మీరు కృషి సాధన చెయ్యాలంటే, మీరు పొగ త్రాగడం అనేది మానెయ్యాలి అని. అది మీ శరీరానికి హానిచేస్తుంది మరియు అది ఒక కోరిక కూడా. అది మన సాధకుల ఆవశ్యకతలకు సరిగ్గా వ్యతిరేకం.

అసూయ

నేను ఫా బోధించేటప్పుడు, నేను తరచుగా అసూయ గురించి ప్రస్తావన తీసుకొస్తుంటాను. ఇది ఎందుకు? ఇది ఎందుకంటే చైనాలో అసూయ చాలా బలంగా ప్రదర్శించబడుతుంది కాబట్టి. అది ఎంత బలమైనది అంటే అది స్వాభావికం అయిపోయింది మరియు ఒకరికి అది ఉన్నట్టుగా కూడా అనిపించదు. చైనా దేశపు ప్రజలకు ఈ బలమైన అసూయ ఎందుకు ఉంది? దీనికి దాని యొక్క మూలాలు ఉన్నాయి. చైనా దేశపు ప్రజలు పూర్వం కన్ఫ్యూజనిజం(Confucianism) చేత బలంగా ప్రభావితులు అయ్యారు, మరియు వాళ్ళు తమ ఆలోచనలను తమలోనే దాచుకునే మనస్తత్వాన్ని అలవరచుకున్నారు. వాళ్ళు కోపంగా లేక ఆనందంగా ఉన్నప్పుడు, వాళ్ళు దాన్ని ప్రదర్శించరు. వాళ్ళు స్వయం-నియంత్రణ మరియు సహనాన్ని నమ్ముతారు. ఎందుకంటే వాళ్ళు ఈ పద్ధతికి అలవాటు పడిపోయారు కాబట్టి, మన జాతీయత ఒక సమూహంగా చాలా ఎక్కువగా ఆలోచనలు దాచుకునే ఒక మనస్తత్వాన్ని అలవరచుకుంది. తప్పకుండా, దీనికి ఉండవలసిన ప్రయోజనాలు దీనికి ఉన్నాయి, ఎలాగంటే ఒకరు అంతరంగికంగా ఉన్న తమ శక్తులను ప్రదర్శించుకోక పోవడం లాంటివి. కాని దానికి దాని యొక్క అనర్థాలు కూడా ఉన్నాయి, మరియు ఇది వ్యతిరేకమైన చెడు ఫలితాలను కూడా తీసుకురాగలదు. ముఖ్యంగా ఈ ధర్మం-అంతమయ్యే కాలంలో, దీని యొక్క దుష్టత్వపు దృక్కోణాలు ఇంకా ఎక్కువ గుర్తింపదగినంతగా మార్పు చెందాయి మరియు ఒకరి అసూయ యొక్క మోతాదును ఇంకా పెంపొందింపజేసే అవకాశం ఉంది. ఎవరో ఒకరికి సంబంధించిన మంచి వార్త ప్రజల్లో వెల్లడి చేయబడితే, ఇతరులు వెంటనే అసూయ పాలు అవుతారు. కొంతమందైతే తమ బిరుదులు లేక తమ పని స్థలంనుండి లేక ఇంకేక్కడ నుండి అయిన గాని ఏదైనా కొన్ని ప్రయోజనాలను ఇతరులు ఆ వార్తను విన్న పిదప అసహనం పాలు అవుతారు ఏమోనని, దాన్ని ప్రస్తావించడానికి కూడా భయపడ్తారు. పాశ్చాత్యులు దీన్ని “ప్రాచ్య అసూయ” లేక “ఆసియా ప్రాంత అసూయ” అని అంటారు. పూర్తి ఆసియా ప్రాంతం అంతా కొద్దో గొప్పో ఈ విధంగానే ఉంటుంది, చైనా దేశపు కన్ఫ్యూజనిజం యొక్క ప్రభావం కారణంగా. ముఖ్యంగా చైనాలో, ఇది చాలా బలంగా ప్రదర్శించబడుతుంది.

ఈ అసూయ అనేది ఒకప్పుడు సాధన చేయబడిన సంపూర్ణ సమసమాజ వాదానికి ఏదో

ఒక రకంగా సంబంధం కలిగి ఉంది: ఏది ఏమైనా, ఆకాశం విరిగిపడితే, అందరూ కలిసి మరణించాల్సిందే; ఏదైనా మంచిది ఉంటే అందరూ సమానంగా పంచుకోవాలి; వేతనం అనేది అందరికి సమానంగా పెంచాలి, పెంచిన శాతం అనే దానికి సంబంధం లేకుండా. అందరిని సమానంగా వ్యవహరించడంవలన, ఈ మనస్తత్వం చూడటానికి న్యాయంగానే అనిపిస్తుంది. వాస్తవానికి మనుషులు అందరూ ఒకేలా ఎలా ఉండగలరు? వాళ్ళు చేసే ఉద్యోగాలు వేరు, అలాగే వాళ్ళు మోసే బాధ్యతల బరువులు వేరు. ఈ విశ్వంలో, "నష్టం లేకుండా, లాభం లేదు" అని పిలవబడే ఒక సూత్రం ఉంది. లాభం పొందాలంటే ఒకరు నష్టపోవాల్సిందే. మామూలు మనుషుల నడుమ నమ్మేది ఏమిటంటే ఒకరు ఒక దాని కోసం పనిచేయకపోతే ఒకరు దాన్ని పొందలేరని. ఎక్కువ పనికి అర్థం ఎక్కువ లాభాలు, తక్కువ పనికి అర్థం తక్కువ లాభాలు. ఒకరు ఎంత ఎక్కువ ప్రయత్నం చేస్తే, వాళ్ళు అంత ఎక్కువ ప్రతిఫలానికి అర్హులు. గతంలో సాధన చేయబడిన సంపూర్ణ సమసమాజ వాదం అందరు సమానంగానే జన్మించారని వాదించింది, మరియు ఒక వ్యక్తియొక్క జన్మాంతర జీవితం అతడు లేక ఆమెను మారుస్తుందని చెబుతోంది. నాకు ఈ ప్రకటన మరీ నిరంకుశంగా ఉందని అనిపిస్తుంది. ఏ విషయం అయినా గాని మరీ నిరంకుశంగా చేయబడితే, అది తప్పుగా మారుతుంది. కొంతమంది ఆడ మరి కొంతమంది మగవాళ్లుగా ఎందుకు పుడతారు? వాళ్ళు ఎందుకు ఒకేలా ఉండరు? మనుష్యులు ఒకేలా జన్మించరు, ఎందుకంటే కొంతమంది అనారోగ్యం లేక అంగవైకల్యంతో పుడతారు. ఉన్నత స్థాయిల నుండి, ఒకరి యావత్తు జీవితం ఇంకొక పరిమాణంలో ఎక్కడైతే ఉంటుందో అది మనం చూడగలం. వాళ్లందరూ ఒకేలా ఎలా ఉంటారు? మనుషులు అందరూ సమానంగా ఉండాలని కోరుకుంటారు. ఏదైనా ఒకటి ఒకరియొక్క జీవితంలో ఒక భాగం కానప్పుడు, వాళ్లందరూ సమానంగా ఎలా చేయబడగలరు? మనుషులు అంతా ఒక్కటి కాదు.

పాశ్చాత్య దేశాల్లో మనుషుల యొక్క వ్యక్తిత్వాలు పోల్చిచూస్తే భావ ప్రకాశంగా ఉంటాయి. ఒకరు వాళ్ళు కోపంగా ఉన్నారా లేక ఆనందంగా ఉన్నారా అనేది చెప్పగలరు. దీనికి దాని యొక్క ప్రయోజనాలున్నాయి, కాని దానికి దాని దుష్ప్రయోజనాలు కూడా ఉన్నాయి మరియు హద్దులు ఉండకుండా పోయే అవకాశం ఉంది. ఎందుకంటే ఈ రెండు స్వభావాలు విభిన్నమైన మనస్తత్వాలు కాబట్టి, పనులు చేసేటప్పుడు అవి విభిన్నమైన పర్యవసానాలను తీసుకొస్తాయి. ఒక చైనీయ వ్యక్తి అతడి పై అధికారిచేత ప్రశంసించబడడం లేక అతడికి ఏమైనా మంచి వస్తువులు ఇస్తే, ఇతరుల మనసులు వ్యాకులత చెందుతాయి. అతనికి ఇంకా ఎక్కువ బోనసు వచ్చింది అంటే, అది ఇతరులకు తెలియకుండా రహస్యంగా జేబులో కూడా పెట్టుకుంటాడు. ఈ రోజుల్లో, ఒక ఆదర్శ ఉద్యోగిగా ఉండడం అనేది కష్టం. "నువ్వు ఆదర్శ ఉద్యోగివి. నువ్వు అది

చేయగలవు. నువ్వు పనికి తెల్లవారుజామునే త్వరగా వచ్చి మరియు ఇంటికి రాత్రికి ఆలస్యంగా తిరిగి వెళ్లు. నువ్వు ఈ పనంతా చేయగలవు ఎందుకంటే దాంట్లో నిపుణుడువి కాబట్టి. మేము దీనికి సరి కాము." మనుషులు వ్యంగ్యంగా మరియు ఇతరులని ద్వేషించే విధంగా ఉంటారు, మరియు అందుకే మంచి మనిషిగా ఉండటం అనేది కూడా కష్టమే.

ఇది ఇతర దేశాల్లో జరిగితే, అది పూర్తి విభిన్నంగా ఉంటుంది. ఒక అధికారి ఈ ఉద్యోగి బాగా పనిచేస్తాడని ఈ రోజు తెలుసుకుంటే, ఆ అధికారి అతడికి ఒక ఇంకా పెద్ద బహుమానం ఇవ్వవచ్చు. అతడు ఇతరుల ముందు ఆనందంగా డబ్బులు లెక్క పెట్టుకుంటాడు: "వావ్, యజమాని నాకు ఇవాళ ఎంత డబ్బు ఇచ్చాడో" అని. అతడు ఇతరులకు ఆనందంగా చెప్పుకోగలడు ఎటువంటి పరిణామం లేకుండా. కాని చైనాలో ఎవరైనా అదనంగా బహుమానం సంపాదించడం అనేది జరిగితే, ఆ వ్యక్తికి అతని యజమానే దాన్ని దాచిపెట్టుకోమని ఎవ్వరికీ చూపించవద్దని చెబుతాడు. ఇతర దేశాల్లో ఒక పిల్లవాడు ఒక పరీక్షలో ఒక వంద మార్కులు సంపాదిస్తే, వాడు ఆనందంగా ఇంటికి పరుగెత్తి వెళ్తూ కేకలు వేస్తాడు: "ఇవాళ నేను వంద మార్కులు సాధించాను! నేను వంద మార్కులు సాధించాను!" పిల్లాడు పాఠశాల నుండి ఇంటి వరకూ పరుగున వెళ్తాడు. ఒక పక్కింటి ఆవిడ తన ఇంటి తలుపు తెరిచి ఇలా అంటుంది: "హే, టామ్, మంచి పిల్లాడు." ఇంకొక ఇరుగుపొరుగు వారు తమ కిటికీ తెరవచ్చు: "హే, జాక్ మంచి పని చేసావు. మంచి పిల్లాడివి" అని అనవచ్చు. ఇదే చైనాలో జరిగితే, అది ఒక పెద్ద ప్రళయమే అవుతుంది. "నేను వంద మార్కులు సంపాదించాను, నేను వంద మార్కులు సంపాదించాను" పిల్లాడు పాఠశాల నుండి ఇంటికి పరుగు పెడతాడు. తన ఇంటి తలుపు తెరవక ముందే పక్క ఇంటతను ఇంట్లోనే తిట్లు మొదలు పెడతాడు: "వంద తెచ్చుకుంటే ఏం గొప్పంట? గొప్పలు పోతున్నాడు! వంద మార్కులు ఎవ్వరు సంపాదించ లేదా?" ఈ రెండు మనస్తత్వాలు విభిన్నమైన ఫలితాలను తీసుకొస్తాయి. ఇది ఒకరి అసూయను ప్రేరేపించవచ్చు, ఎందుకంటే ఎవరైనా బాగుపడితే, అతడు లేక ఆమెను గురించి ఆనందించడం పోయి, మనుషులు యొక్క మనసులకి అసౌకర్యంగా అనిపిస్తుంది. ఇది ఇటువంటి సమస్యలకు దారి తియ్యవచ్చు.

ఒక కొన్నేళ్ళ క్రితం, సంపూర్ణ సమతా వాదం సాధన చేయబడింది, మరియు అది మనుషుల యొక్క ఆలోచనలు మరియు విలువలు వక్రీకరించింది. మీకు ఒక నిర్దిష్టమైన ఉదాహరణ ఇస్తాను. పని ప్రదేశంలో, ఒక వ్యక్తి ఇతరులు తనంత సామర్థ్యం గల వాళ్ళు కాదని అనుకోవచ్చు. అతడు ఏం చేసినా గాని, అది బాగా చేస్తాడు. అతడు తన్ని తాను వాస్తవంగానే

గుర్తించదగిన వాడిగా అనుకుంటాడు. అతడు తనలో తాను అనుకుంటాడు: "నేను ఒక ఫ్యాక్టరీ డైరెక్టరుగానో మేనేజరుగానో ఉండడానికి, లేక అంతకన్నా ఉన్నతమైన పదవికి అర్హత గల వాడిని. నేను ప్రధాన మంత్రిని కూడా కాగలను అని అనుకుంటాను." ఆ యజమాని కూడా ఈ వ్యక్తి నిజంగా సమర్థుడు మరియు ఏదైనా సాధించగలడు అని అనవచ్చు. తోటి పనివాళ్లు కూడా అతడు నిజంగానే సమర్థుడు మరియు నైపుణ్యం గల వాడని ప్రకటించవచ్చు. ఏమైనా గాని, అక్కడ ఇంకొక వ్యక్తి అతడితో పనిచేసే అదే సమూహంలో లేక అదే కార్యాలయాన్ని పంచుకుంటూ ఏ పనిచేయడంలోనూ సమర్థత లేకుండా లేక ఎందుకూ పనికి రాకుండా ఉండి ఉండొచ్చు. అయినప్పటికి ఒక రోజు ఈ అసమర్థుడైన వ్యక్తి ఇతనికి బదులుగా పదోన్నతిని సంపాదిస్తాడు మరియు అతనికి పై అధికారిగా కూడా నియమించబడవచ్చు. అతడు తన మనసులో అది చాలా అన్యాయమని తలచి తన యజమాని, తోటి పనివాళ్ల దగ్గర ఎంతో మన వ్యధ చెంది మరియు అసూయతో, అసంతృప్తిని వెల్లడి చేస్తాడు.

మామూలు మనుషులు గుర్తించలేని ఈ సూత్రాన్ని నేను మీకు చెబుతున్నాను. మీరు అన్ని విషయాల్లోను యోగ్యులని అనుకోవచ్చు, కాని మీ జీవితంలో అది లేదు. ఆ వ్యక్తి ఎందుకూ పనికి రాడు, అతని జీవితంలో అది ఉంది, మరియు అతను ఒక యజమాని అవుతాడు. మామూలు మనుషులు ఏమని అనుకున్నా గాని, అది కేవలం మామూలు మనుషుల దృక్పథం మాత్రమే. ఒక ఉన్నత జీవి దృష్టి కోణం నుండి చూస్తే, మానవ సమాజంయొక్క అభివృద్ధి అనేది అభివృద్ధి యొక్క ఒక ప్రత్యేకించబడిన ధర్మాన్ని అనుసరించి పురోగమిస్తుంది. అందువల్ల, ఒకరు తమ జీవితంలో ఏం చేస్తారు అనేది ఒకరి యొక్క సామర్థ్యాన్ని ఆధారంగా చేసుకొని ఉండదు. బౌద్ధమతం కర్మ సంబంధిత ప్రక్షాళనం అనే సూత్రాన్ని నమ్ముతుంది. ఒకరియొక్క జీవితం అనేది ఒకరి యొక్క కర్మకు అనుగుణంగా అమర్చబడి ఉంటుంది. మీరు ఎంత సామర్థ్యం గల వారైనా అయ్యి ఉండవచ్చు, మీకు డ అనేది లేకపోతే, బహుశ మీకు ఈ జీవితంలో ఏది ఉండకపోవచ్చు. మీరు ఇంకొక వ్యక్తి ఎందుకూ పనికిరాడని అనుకోవచ్చు, కాని అతడికి ఎంతో డ ఉంది. అతడు ఒక ఉన్నత స్థాయి అధికారి కావచ్చు లేక ఒక పెద్ద ధనవంతుడు కావచ్చు. ఒక సామాన్యమైన వ్యక్తి ఈ విషయాన్ని చూడలేడు మరియు ఎప్పటికి అతను ఏం చేయగలుగుతున్నాడో కచ్చితంగా అదే చెయ్యాలని అనుకుంటాడు. అందువల్ల, ఒక బాగా-గాయపడిన హృదయంతో జీవితాంతం పోటీపడి పోరాడుతూ ఉంటాడు. అతడు ఎప్పటికీ విషయాలను అన్యాయమని తలుస్తూ, చాలా చేదు అనుభవంతో మరియు నీరస పడిపోవచ్చు. సరిగ్గా తిండి తినలేక నిద్రపోలేక, అతడు దుఃఖముతో మరియు అసంతృప్తితో ఉంటాడు.

అతడికి వయస్సు మళ్లిన తరువాత, అతడి ఆరోగ్యం చెడిపోతుంది మరియు అన్నిరకాల రోగాలు బయటపడతాయి.

ఆ విధంగా, మన సాధకులు ఈ విధంగా అసలే ఉండకూడదు, ఒక సాధకుడిగా ప్రకృతియొక్క గమనాన్ని అనుసరించాలి. ఏదైనా మీదైతే మీరు దాన్ని పోగొట్టుకోరు. ఏదైనా మీది కాకపోతే, మీరు దాని గురించి పోరాడినా గాని అది మీకు రాదు. అయితే, ఇది నిర్దిష్టం కాదు. అది అంత నిర్దిష్టమే అయితే, తప్పుడు కార్యాలు చేయడం అనే విషయమే ఉండదు. ఇంకో విధంగా చెప్పాలంటే, కొన్ని నిలకడ లేని తత్వాలు ఉంటాయి. కాని ఒక సాధకుడిగా, మీరు సిద్ధాంతపరంగా టీచరుగారి యొక్క ఫోషన్ ద్వారా రక్షణ కలిగి ఉంటారు. ఇతరులు ఏదైనా గాని మీదైతే వాళ్ళు దాన్ని తీసుకుని వెళ్లాలి అని అనుకున్నా గాని, దాన్ని తీసుకుని వెళ్ళలేరు. మనము అందువల్లనే ప్రకృతియొక్క గమనాన్ని అనుసరించడాన్ని నమ్ముతాం. కొన్నిసార్లు, మీరు ఏదో ఒకటి మీది కావాలని అనుకుంటారు, మరియు ఇతరులు కూడా అది మీదే అని చెబుతారు. నిజానికి, అది మీది కాదు. మీరు నమ్మి ఉండొచ్చు అది మీదే అని, కాని చివరకు అది మీది కాదు. దీని ద్వారా, మీరు దాన్ని వదులుకోగలరా లేదా అని చూడవచ్చు. మీరు దాన్ని వదల్లేకపోతే, అది ఒక బంధం. స్వంత-ప్రయోజనం అనే దాని మీద మీ బంధాన్ని వదిలించడానికి ఈ పద్ధతిని తప్పక ఉపయోగించాల్సి ఉంది. అసలు విషయం ఇది. ఎందుకంటే మామూలు మనుషులు ఈ విషయానికి జ్ఞానోదయాన్ని పొందలేదు కాబట్టి, వాళ్లందరూ లాభాల ముందు పోటీపడి పోరాడుతూ ఉంటారు.

మామూలు మనుషుల మధ్య, అసూయ అనేది చాలా దారుణంగా ప్రదర్శించబడుతుంది. ఇది సాధకుల సమాజంలో కూడా చాలా గమనించ తగినంత ఉంది. విభిన్నమైన *ఛిగొంగ్* సాధనల మధ్య గౌరవ మర్యాదలు లేవు, ఎటు వంటివి అంటే "మీ సాధన మంచిది" లేక "అతడి సాధన మంచిది"–మంచి లేక చెడు రెండు రకాల వ్యాఖ్యానాలూ చేయబడతాయి. నా దృష్టిలో, అవన్నీ చికిత్సలు, మరియు శారీరక పుష్టి స్థాయికి చెందినవే. ఒకరితో ఇంకొకరు పోరాడే అటువంటి సాధనల్లో, చాలావరకు గందరగోళమైన, ఆవహించిన ఆత్మలు లేక జంతువుల చేత ఉత్పన్నం చేయబడిన సాధనలే, మరియు అవి పిన్ *షింగ్* ను అలక్ష్యం చేస్తాయి. ఒక వ్యక్తి ఇరవై సంవత్సరాలకు పైగా ఎటువంటి అతీంద్రియ సామర్థ్యాలను అభివృద్ధి చేయకుండా *ఛిగొంగ్* సాధన చేసి ఉండొచ్చు, ఇలా ఉండగా ఇంకొక వ్యక్తి సాధన ఆరంభించిన వెంటనే వాటిని పొందుతాడు. ఈ వ్యక్తి దాన్ని అన్యాయంగా తలుస్తాడు: "నేను ఇరవై సంవత్సరాలకు పైగా ఎటువంటి అతీంద్రియ సామర్థ్యాలను అభివృద్ధి చేయకుండా

సాధన చేసాను, మరియు అతను వాటిని అభివృద్ధి చేశాడు. అతడికి ఎటువంటి అతీంద్రియ సామర్థ్యాలున్నాయి?" ఈ వ్యక్తి కోపోద్రిక్తుడు అయిపోతాడు: "అతనికి ఆత్మ లేక జంతు ఆవాహనం ఉంది మరియు అతడు కృషి ఉన్మాదాన్ని అనుభవిస్తున్నాడు!" ఒక *చిగొంగ* గురువు ఒక తరగతిని బోధిస్తున్నప్పుడు, ఎవరో ఒకరు అక్కడ మర్యాద లేకుండా కూర్చొని ఉండవచ్చు: "అయ్యో, ఇతను ఒక *చిగొంగ* గురువా? అతను చెబుతోంది వినడానికే నాకు ఆసక్తి కలగడం లేదు." ఆ చిగొంగ్ గురువు నిజంగానే ఈ వ్యక్తి మాట్లాడగలిగిన అంత బాగా మాట్లాడలేక పోవచ్చు. ఏమైతేనేమి, ఆ చిగొంగ్ గురువు మాట్లాడేది ఏదైతే ఉందో అది కేవలం తన స్వంత సాధన పాఠశాలకు సంబంధించింది. ఈ వ్యక్తి అన్ని చదివేస్తాడు మరియు ప్రతి *చిగొంగ్* గురువుయొక్క తరగతికి హాజరు అయ్యి ఒక యోగ్యతా పత్రాల గుట్టను కలిగి ఉంటాడు. వాస్తవంగానే, ఈ వ్యక్తి ఆ గురువుకంటే ఎంతో ఎక్కువగా తెలుసుకొని ఉండవచ్చు. కాని ఏం లాభం? అది అంతా చికిత్సలు మరియు శరీర పుష్టిని గురించే. దానితో ఆ వ్యక్తి ఎంత ఎక్కువగా నిండి ఉంటే, ఆ సందేశాలు అనేవి అంత ఎక్కువ గందరగోళంగా మరియు క్లిష్టంగా తయారౌతాయి, మరియు కృషి సాధన చేయడం అనేది అంత కష్టంగా ఉంటుంది– అదంతా చిందరవందర. స్వచ్ఛమైన కృషి సాధన అనేది ఒకే మార్గాన్ని అనుసరించడాన్ని నేర్పిస్తుంది, మరియు దారి తప్ప కూడదని నేర్పిస్తుంది. ఇది నిజమైన సాధకుల మధ్య కూడా జరుగుతుంది, ఒకరు అంటే ఒకరికి అగౌరవం మరియు పోటీ మనస్తత్వానికి ఉన్న బంధాన్ని నిర్మూలించక పోవడం అనేది తేలికగా అసూయకు దారితీయగలదు.

నేనొక కథ చెబుతాను. దేవతలయొక్క పదవీ ఆరోహణ (Investiture of the Gods)[4] అనే పుస్తకంలో షన్ *గొంగ్ బావ్* [5] *జ్యంగ్ జుయా* [6] వృద్ధుడు మరియు అసమర్థుడు రెండూను అనుకుంటాడు. కాని దేవ లోకపు ప్రాచీనమైన దేవుడు *జ్యంగ్ జుయా* ను అమర జీవులకు బిరుదులను ప్రసాదించమని అడిగాడు. షన్ గొంగ్ బావ్ మనసులో అది అన్యాయం అని తలచాడు: "అమర జీవులకు బిరుదులను ప్రసాదించమని అతడ్ని ఎందుకు అడిగారు? నేను ఎంత సమర్థుడినో మీరే చూడండి. నా తల నరికిన తరువాత కూడా నేను దాన్ని భుజాల మీద తిరిగి పెట్టుకోగలను. అమర జీవులకు బిరుదులు

[4] దేవతలయొక్క పదవి ఆరోహణ(Investiture of the Gods)—ఒక ప్రాచీన చైనీయ కాల్పనిక సాహిత్యం.

[5] షన్ *గొంగ్ బావ్* (shun gong-baow) —దేవతలయొక్క పదవి ఆరోహణలో(Investiture of the Gods) ఒక అసూయ పరమైన పాత్ర

[6] జ్యంగ్ జుయా (jyang dzz-yah) — దేవతలయొక్క పదవి ఆరోహణలో(Investiture of the Gods) ఒక పాత్ర

ప్రసాదించడానికి నన్ను ఎందుకు అడగలేదు?" అతడికి ఎంత అసూయ అంటే అతడు ఎల్లప్పుడూ *జ్యంగ్ జుయా*కు కష్టాలను సృష్టిస్తూ ఉండేవాడు.

శాక్యముని యొక్క కాలంలో ఉన్న మౌలికమైన బౌద్ధమతం అతీంద్రియ సామర్థ్యాలను గురించి మాట్లాడింది. ఈ రోజుల్లో బౌద్ధమతంలో అతీంద్రియ సామర్థ్యాలను గురించి ప్రస్తావించడానికి ఇకపై ఎవ్వరు సాహసం చేయరు. మీరు అతీంద్రియ సామర్థ్యాల గురించి ప్రస్తావిస్తే, వాళ్ళు మీకు కృషి ఉన్మాదం ఉందని అంటారు. "ఏ అతీంద్రియ సామర్థ్యాలు?" వాటిని ఎట్టి పరిస్థితుల్లోను గుర్తించరు. ఇది ఇలా ఎందుకు? ప్రస్తుతం సాదువులకు కూడా వాటి సంగతి ఏమిటో ఏమీ తెలీదు. శాక్యమునికి పదిమంది ప్రధానమైన శిష్యులు ఉండేవాళ్లు, వాళ్లలో *మూ జ్యేన్ ల్యేన్* [7] (Mujianlian) అతీంద్రియ సామర్థ్యాల్లో మొదటి శ్రేణి వాడని ఆయన చెప్పాడు. శాక్యముని దగ్గర ఆడ శిష్యులు కూడా ఉండేవాళ్లు, వాళ్లలో *లియన్ హ్వాస* [8] (Lianhuase) అతీంద్రియ సామర్థ్యాల్లో మొదటి శ్రేణిలో ఉండేది. బౌద్ధమతం చైనాలో పరిచయం చేసినప్పుడు కూడా ఇదే నిజం. చరిత్ర అంతటా, ఎంతోమంది నిష్ణాతులైన సాదువులు ఉండేవాళ్లు. బోధిధర్మ చైనాకు వచ్చినప్పుడు, ఒక నదిని దాటడానికి ఆయన ఒక గడ్డి పోచ మీద సవారి చేస్తూ వచ్చాడు. చరిత్ర అనేది అభివృద్ధి అయ్యే సరికి, ఏది ఏమైతేనేమి, అతీంద్రియ సామర్థ్యాలను నిరాకరించడం పెరుగుతూ వచ్చింది. ప్రధానమైన కారణం ఏమిటంటే పెద్ద సాదువులు, పర్యవేక్షణ అధికారులు, లేక దేవాలయాల్లో మఠాధిపతులు వంటి వాళ్ళు ఆవశ్యకతకు తగినట్టుగా గొప్ప జన్మసిద్ధ సద్గుణాలను కలిగి ఉండేవాళ్లు కాదు. వాళ్ళు మఠాధిపతులు మరియు పెద్ద సాదువులు అయినా గాని, ఇవి కేవలం మామూలు మనుషుల పదవులే. వాళ్ళు కూడా సాధకులే, కాకపోతే వాళ్ళు వృత్తి పరమైన సాధకులు అంతే. మీరు ఒక ఔత్సాహికులుగా ఇంట్లో సాధన చేస్తారు. ఒకరు కృషిలో సఫలత సాధిస్తారా లేదా అనేది అంతా హృదయాన్ని కృషి చేయడం మీదే ఆధారపడి ఉంది. అందరికి ఇదే వర్తిస్తుంది, మరియు ఒకరు పిసరంత కూడా వెనుకబడకూడదు. కాని ఒక చిన్న సాధువు ఎవరయితే వంటలు వండుతాడో అతడు అల్పమైన జన్మసిద్ధ స్వభావం గల వాడు కాకపోవచ్చు. అ చిన్న సాధువు ఎంత ఎక్కువగా బాధలు

[7] మూ జ్యేన్ ల్యేన్ (moo-j'yen-l'yen)—బుద్ధ శాక్యముని యొక్క ప్రధానమైన పదిమంది మగ శిష్యులలో ఒకడు.

[8] లియన్ హ్వాస (l'yen-hwa-szz)—బుద్ధ శాక్యముని యొక్క ప్రధానమైన పదిమంది ఆడ శిష్యులలో ఒకతె.

భరిస్తాడో, *గొంగ్* యొక్క తాళం తెరుచుకోవడం అనేది సాధించడం అంత తేలికగా ఉంటుంది. పెద్ద సాదువుల జీవితం ఎంత సుఖమయంగా ఉంటుందో, *గొంగ్* తాళం తెరుచుకునే స్థితికి చేరుకోవడం అనేది అంత కష్టం అవుతుంది ఎందుకంటే అక్కడ కర్మయొక్క రూపాంతరం అనే విషయం ఉంది కాబట్టి. ఆ చిన్న సాధువు ఎప్పుడు కష్టపడి మరియు అలుపు లేకుండా పనిచేస్తాడు. అతడికి తన కర్మ ప్రక్షాళనం చేసుకోవడం మరియు జ్ఞానోదయం కావడం అనేది ఇంకా త్వరగా జరుగుతుంది. బహుశ ఒక రోజు అతడు అకస్మాత్తుగా అతడు *గొంగ్* యొక్క తాళం తెరుచుకోవడం సాధించవచ్చు. ఈ *గొంగ్* యొక్క తాళం తెరుచుకోవడం, జ్ఞానోదయం, లేక అర్ధ-జ్ఞానోదయంతో, అతడి అతీంద్రియ సామర్థ్యాలు కూడా ఉద్భవిస్తాయి. దేవాలయంలో సాదువులు అందరు ప్రశ్నలు అడగడానికి అతని దగ్గరకు వస్తారు, మరియు అందరు అతనికి మర్యాద ఇస్తారు. కాని ఆ మఠాధిపతి దాన్ని భరించలేక పోతాడు: "ఇంకా నేను మఠాధిపతిగా ఎలా ఉండగలను? జ్ఞానోదయం ఏమిటి? అతడికి కృషి ఉన్మాదం వచ్చింది. ఇక్కడి నుండి బయటకు పంపించండి." ఆ దేవాలయం ఆ విధంగా ఆ చిన్న సాదువుని బహిష్కరిస్తుంది. అలా సమయం గడిచే కొలది, చైనీయ బౌద్ధమతం నుండి ఎవ్వరూ అతీంద్రియ సామర్థ్యాలను గురించి ప్రస్తావించడానికి ధైర్యం చేయరు. మీకు తెలుసు *జీగోంగ్* ఎంత సామర్థ్యం గలవాడో. అతడు *అమే* [9] పర్వతం నుండి వృక్షపు బోదెలను కదిలించగలడు మరియు ఒక నూతిలో నుండి ఒక దాని తరువాత ఒకటి ఆ దుంగలను బయటకు విసరగలడు. అయినప్పటికి చివరికి అతడు ఇంకను *లింగ్ యిన్* దేవాలయం నుండి తరిమివేయబడ్డాడు.

అసూయ అనే విషయం చాలా గంభీరమైనది ఎందుకంటే ఇది సూటిగా మీరు కృషి సాధన పూర్తి చేయగలరా లేదా అనే విషయాన్ని కలుపుకొని ఉంటుంది కాబట్టి. అసూయ అనేది నిర్మూలించబడకపోతే, మీరు కృషి చేసిన విషయాలు అన్ని చాలా బలహీనం అయిపోతాయి. ఇక్కడ ఈ నిబంధన ఉంది: కృషి సాధన చేసే క్రమంలో అసూయ అనేది విడిచిపెట్టకపోతే, ఒకరు సరైన ఫలసిద్ధి స్థాయిని పొందలేరు – ఎట్టి పరిస్థితుల్లోను కుదరదు. బహుశ మీరు ఇంతకు ముందు వినే ఉంటారు బుద్ధ అమితాబుడు కర్మతో పాటు ఒక స్వర్గానికి వెళ్లడాన్ని గురించి మాట్లాడాడు అని. కాని అసూయ విడిచిపెట్టకుండా మాత్రం అది జరుగబోదు. ఒకరు ఇంకేదైనా చిన్న విషయాలలో వెనుకబడి కర్మతో పాటు స్వర్గానికి ఇంకా కృషి చేయటానికి వెళ్లడం జరగవచ్చునేమో. కాని అసూయను వదల్లేకపోతే అది ఎట్టి పరిస్థితుల్లోనూ అసంభవం. ఈ రోజు నేను సాధకులకు చెబుతున్నాను ఏమిటంటే దీనికి జ్ఞానోదయం పొందకుండా మిమ్మల్ని మీరు అంధకారంలో ఉంచుకోకూడదని.

[9] అమే పర్వతం(uh-may)-అనేది లింగ్ యిన్ నుండి ఒక వెయ్యి మైళ్ల దూరం ఎక్కడైతే నుయ్యి ఉందో.

మీరు సాధించాలి అనుకునే లక్ష్యం ఏమిటంటే ఉన్నతమైన స్థాయిలకి కృషి సాధన చేయడమే. అసూయయొక్క బంధాన్ని తప్పక విడిచిపెట్టాల్సిందే, అందుకే ఈ ప్రసంగంలో ఈ విషయాన్ని ప్రత్యేకంగా వివరించాను.

వ్యాధి నయం చేయడానికి సంబంధించిన విషయం

వ్యాధి నయం చేయడం విషయానికి వస్తే, వ్యాధులు నయం చేయమని నేను మీకు బోధించడం లేదు. స్వచ్ఛమైన ఫాలున్ దాఫా శిష్యుల్లో ఎవ్వరూ ఇతరుల కోసం వ్యాధులు నయం చేయకూడదు. ఒక్కసారి మీరు ఒక వ్యాధి నయం చేస్తే, మీ శరీరంలో ఫాలున్ దాఫా నుండి వచ్చిన అన్ని విషయాలూ తిరిగి నా ఫాషన్ చేత తిరిగి తీసుకోబడతాయి. ఈ విషయం ఎందుకు ఇంత తీవ్రంగా తీసుకో బడుతుంది? ఇది ఎందుకంటే ఇది దాఫా ను నాశనం చేసే ఒక వైపరీత్యం కాబట్టి. మీ స్వంత ఆరోగ్యానికి అంటే ఎక్కువ నష్టాన్ని కలుగజేస్తారు. కొంతమంది మనుషులు ఒక వ్యాధి నయం చేసిన వెంటనే, వాళ్ళకి అది మళ్లీ చెయ్యాలని దురద పట్టుకుంటుంది. వాళ్ళు వ్యాధులు నయం చేయడానికి ఎవరు కనబడితే వాళ్లని దొరకబుచ్చుకుంటారు మరియు తమని తాము ప్రదర్శన చేసుకుంటారు. ఇది ఒక బంధం కాదా? ఇది ఒకరి కృషి సాధనకు తీవ్రమైన ఆటంకాన్ని కలుగజేస్తుంది.

చాలామంది *ఛిగొంగ్* గురువులు మామూలు మనుషుల యొక్క *ఛిగొంగ్* నేర్చుకున్న తరువాత రోగులకు చికిత్స చెయ్యాలనే కోరికను అదనుగా తీసుకున్నారు. వాళ్ళు మీకు ఈ విషయాలను నేర్పిస్తారు మరియు ఛి ని ప్రసరింపజేయ్యడం ద్వారా ఒకరు వ్యాధులను చికిత్స చేయగలరని చెబుతారు. ఇది ఒక ఎగతాళి కాదా? మీకు ఛి ఉంది, మరియు ఆ ఎదుటి వ్యక్తికి కూడా ఛి ఉంటుంది. మీరు మీ ఛి తో అతడికి చికిత్స ఎలా చేయగలరు? బహుశ అతని ఛి మీ దాన్నే అణిచి వేయవచ్చు ఏమో! ఆ ఛి కి ఈ ఛి కి మధ్య ఎటువంటి అదుపూ లేదు. ఒకరు ఉన్నత-స్థాయి కృషి ద్వారా *గొంగ్* ను అభివృద్ధి చేసినప్పుడు, ఒకరు ఉత్పత్తి చేసేది ఏమిటంటే ఆ ఉన్నత-శక్తి పదార్థం, ఇది వాస్తవంగానే ఒక వ్యాధిని నయం చేయడం, అణిచి వేయడం, మరియు అదుపులోకి తీసుకురావడం చేయగలదు, కాని ఆ మూలకారణాన్ని మాత్రం తొలగించలేదు. అందువల్ల, ఒక వ్యాధిని నిజంగా నయం చేయడానికి మరియు పూర్తిగా చికిత్స చేయడానికి అతీంద్రియ సామర్థ్యాల అవసరం ఉంది. ప్రతి వ్యాధిని నయం చేయడానికి ఒక ప్రత్యేకమైన అతీంద్రియ సామర్థ్యం ఉంది. వ్యాధులను నయం చేసే అతీంద్రియ సామర్థ్యాల విషయానికి వస్తే,

అవి ఒక వెయ్యికంటే ఎక్కువ విధాలైనవి ఉన్నాయని నేను చెప్పగలను, మరియు ఎన్ని వ్యాధులు అయితే ఉన్నాయో అన్ని అతీంద్రియ సామర్థ్యాలు ఉన్నాయి. ఈ అతీంద్రియ సామర్థ్యాలు లేకుండా ఇది పనికిరాదు, మీ చికిత్స ఎంత నైపుణ్యమైనది అయినా కానివ్వండి.

ఇటీవల సంవత్సరాల్లో, కృషి సాధకుల సమాజాన్ని కొంతమంది చాలా గందరగోళం చేసేశారు. ఆరంభంలో ప్రజల ముందుకు వచ్చి చికిత్సలకోసం మరియు శారీరక పుష్టి కోసం మార్గాన్ని సుగమం చేసిన ఆ స్వచ్ఛమైన *ఛిగొంగ్* గురువుల్లో నుండి, ఎవరైనా రోగులకు చికిత్సలు చేయడాన్ని నేర్పారా? వాళ్ళు ఎప్పుడూ మీ వ్యాధికి చికిత్స చేయడం గాని లేక కృషి సాధన ఎలా చెయ్యాలి మరియు దృఢంగా ఎలా ఉండాలో చూపించారు. వాళ్ళు మీకు ఒక వ్యాయామాల క్రమాన్ని నేర్పించారు, అప్పుడు మీ స్వంత సాధన ద్వారా మీ అనారోగ్యాన్ని మీరే నయం చేసుకోవచ్చు. ఆ తరవాత, బూటకపు *ఛిగొంగ్* గురువులు జనం మధ్యకు వచ్చారు మరియు ఎంతో రభస చేసారు. *ఛిగొంగ్* తో ఎవరయితే రోగులకు చికిత్స చెయ్యాలి అనుకుంటున్నారో వాళ్ళు ఆత్మ లేక జంతు ఆవాహనను ఆకర్షిస్తారు—ఇది తప్పకుండా ఇలాగే జరుగుతుంది. అటువంటి పరిస్థితుల్లో ఆ కాలంలో, కొంతమంది *ఛిగొంగ్* గురువులు రోగులకు చికిత్స చేసారు అనేది నిజమే. అది ఆ సమయంలో జగత్ సంబంధిత వాతావరణానికి సహాయకారిగా ఉండేందుకు చేసింది. అయినా *ఛిగొంగ్* అనేది మామూలు మనుషులకి సంబంధించిన ఒక నైపుణ్యం కాదు, మరియు ఆ ఉత్పాతం ఎప్పటికీ అలాగే ఉండబోదు. ఇది ఆ కాలంలో జగత్ సంబంధిత వాతావరణ మార్పుల ఫలితంగా జరిగింది; అది కేవలం ఆ కాల పరిధియొక్క ఉత్పత్తి మాత్రమే. ఆ తరువాత, కొంతమంది తమకి తాము ఇతరులకు వ్యాధి నయం చేయడాన్ని నేర్పడంలో నిపుణులు అయ్యారు, తద్వారా ఒక గందరగోళాన్ని సృష్టిస్తూ. ఒక మామూలు మనిషి మూడు లేక అయిదు రోజుల్లో ఒక వ్యాధి నయం చేయడాన్ని ఎలా నేర్చుకోగలడు? ఎవరో ప్రకటిస్తారు: "నేను ఈ వ్యాధి నయం చేయగలను లేక ఆ వ్యాధి నయం చేయగలను" అని. నేను చెప్పేది ఏమిటంటే ఈ మనుషులు అందరూ ఆవహించే ఆత్మలు లేక జంతువులు కలిగి ఉంటారని. వాళ్ళకి తెలుసా వాళ్ళ వెనుక అంటుకొని ఏం ఉందో? వాళ్ళకి ఆత్మ లేక జంతు ఆవాహన ఉంటుంది, కాని వాళ్ళకి అలా అనిపించదు లేక తెలుసుకోలేరు కూడా. ఇంకా, వాళ్ళకి చాలా బాగా అనిపించవచ్చు మరియు వాళ్ళు తాము సమర్థులు అనుకుంటారు.

నిజమైన *ఛిగొంగ్* గురువులు ఈ లక్ష్యాన్ని సాధించాలంటే వాళ్ళ కృషిలో అనేకమైన సంవత్సరాలు కష్టంతో కూడిన పని చెయ్యాలి. మీరు ఒక రోగికి చికిత్స చేసినప్పుడు, మీరు ఎప్పుడైనా ఆలోచించారా మీకు ఈ వ్యక్తియొక్క కర్మను

నిర్మూలించేందుకు ఈ శక్తివంతమైన అతీంద్రియమైన సామర్థ్యాలు ఉన్నాయా అని? మీరు ఎప్పుడైనా ఎలాంటివి అయినా స్వచ్ఛమైన బోధనలు అందుకున్నారా? మూడు లేక అయిదు రోజుల్లో వ్యాధులు నయం చేయడం నేర్చుకోగలమని ఎలా అనుకున్నారు? ఒక సామాన్యమైన మనిషియొక్క చేతులతో ఒక వ్యాధిని ఎలా నయం చేయగలరు? అయినప్పటికి, అటువంటి బూటకపు *ఛిగొంగ్* గురువులు మీ యొక్క బలహీనతలను మరియు మనుషుల యొక్క బంధాలను ప్రయోజనంగా తీసుకున్నారు. మీరు వ్యాధులు నయం చెయ్యాలని కోరుకోలేదా? అంతే, ఈ వ్యక్తి ప్రత్యేకంగా కొన్ని చికిత్స పద్ధతులను నేర్పించే ఒక చికిత్సల తరగతిని ఏర్పాటు చేస్తాడు, ఎలాంటి వంటే ఛి సూది, కాంతిని వెలిగించే పద్ధతి, ఛి విసర్జన, ఛి భర్తీ, అలా-పిలవబడే ఆక్యుప్రెజర్, మరియు అలా-పిలవబడే చేతితో-దొరకపుచ్చుకొనే పద్ధతి. మీ డబ్బు తీసుకునే లక్ష్యంతో అక్కడ నానా రకాల పద్ధతులున్నాయి.

మనం చేత్తో-దొరకపుచ్చుకొనే పద్ధతిని గురించి మాట్లాడు కుందాం. మేము చూసింది ఏమిటంటే ఇలాంటి పరిస్థితి. మనుషులు వ్యాధిగ్రస్తులు ఎందుకు అవుతారు? ఒకరు అనారోగ్యంతో ఉండడం మరియు ఒకరియొక్క దౌర్భాగ్యం అంతటికీ ఆ మూలాధారమైన కారణం అనేది కర్మ మరియు ఆ నల్లని పదార్థంయొక్క కర్మ సంబంధిత క్షేత్రం. ఇది అదొక రకమైన ప్రతికూలం మరియు చెడు. ఆ దుష్ట జీవులు కూడా ఒక రకంగా ప్రతికూలం, మరియు అవి అన్ని నలుపు. ఆ విధంగా, అవి రాగలవు ఎందుకంటే ఈ పర్యావరణం వాటికి అనుకూలిస్తుంది కాబట్టి. ఒకరియొక్క వ్యాధి రావడానికి ఇదే మూలాధారమైన కారణం; వ్యాధులకు ఇది అత్యంత ప్రధానమైన జన్మస్థానం. అవశ్యంగా, ఇంకా రెండు ఇతర స్వరూపాలు కూడా ఉన్నాయి. దాంట్లో ఒకటి ఎంతో సూక్ష్మమైన జీవి అది అత్యంత సాంద్రతతో ఒక కర్మయొక్క సమూహంలా ఉంటుంది. ఇంకొకటి ఎలా అంటే ఒక గొట్టం ద్వారా సరఫరా చేయబడినట్టు ఉంటుంది, కాని ఇది చాలా అరుదుగా కనబడుతుంది; ఇదంతా ఒకరియొక్క పూర్వీకుల నుండి సేకరించబడుతుంది. ఇటువంటి పరిస్థితులు కూడా ఇక్కడ ఉన్నాయి.

మనం అత్యంత సర్వసాధారణమైన వ్యాధులను గురించి చెప్పుకుందాం. ఒకరికి ఒంట్లో ఎక్కడో ఒకచోట ఒక గడ్డ, క్రిమి దోషం, ఆస్టియోఫైటోసిస్, మొదలగునవి ఉండి ఉండొచ్చు. ఇది ఎందుకంటే ఇంకొక పరిమాణంలో ఆ స్థానంలో ఒక జీవి ఉంటుంది కాబట్టి. ఆ జీవి చాలా లోతైన పరిమాణంలో ఉంటుంది. ఒక సాధారణమైన *ఛిగొంగ్* గురువు లేక ఒక సాధారణమైన అతీంద్రియ సామర్థ్యం దాన్ని పసిగట్టలేదు; వాళ్ళు కేవలం ఒకరి యొక్క శరీరంలో నల్లని ఛి మాత్రమే చూడగలరు. నల్లని ఛి ఎక్కడ ఉంటే అక్కడ అనారోగ్యం ఉందని చెప్పడం సమంజసమే. కాని నల్లని ఛి అనేది ఒక వ్యాధికి మూలకారణం కాదు.

ఇది ఎందుకంటే ఒక ఇంకా లోతైన పరిమాణంలో ఒక జీవి ఈ క్షేత్రాన్ని ఉత్పత్తి చేస్తుంది కాబట్టి. అందుకే కొంతమంది ఛి విసర్జించడం మరియు తొలగించి వేయడాన్ని గురించి మాట్లాడ్తారు—అలాగే కానివ్వండి మీకు ఇష్టం వచ్చినట్టు విసర్జించండి! ఆ తరువాత కొంత సమయానికే, అది మరలా తిరిగి ఉత్పత్తి చేయబడుతుంది, ఎందుకంటే కొన్ని జీవులు ఎంతో శక్తివంతమైనవి మరియు అది ఛి ని తొలగించిన వెనువెంటనే దాన్ని తిరిగి తీసుకోగలదు; అవి దాన్ని వాటికి అవే స్వయంగా తిరిగి తీసుకోగలవు. ఏ విధంగా ప్రయోగించబడినా గాని చికిత్సలు అనేవి అసలు పని చేయవు.

అతీంద్రియ సామర్థ్యాలతో చూడగలిగే ఒకరి ప్రకారం, ఎక్కడెక్కడ నల్లని ఛి ఉంటే, ఆ స్థలం వ్యాధిగ్రస్త ఛి ని కలిగి ఉన్నట్టు పరిగణించబడుతుంది. చైనీయ వైద్యంయొక్క వైద్యుడు ఆ స్థలంలోని శక్తి వాహకాలు పూరుకు పోయినట్టు కనుగొంటాడు, ఎందుకంటే ఛి మరియు నెత్తురు ప్రసరించటం లేదు మరియు శక్తి వాహకాలు ఇరుకు అయిపోయాయి కాబట్టి. పాశ్చాత్య వైద్యానికి చెందిన వైద్యుడికి, ఆ స్థలం ఒక అల్సర్, గడ్డ, ఆస్టియోమైటోసిస్, లేక తాపం మొదలగు వాటియొక్క సూచనలు చూపించవచ్చు. అది ఈ పరిమాణంలో ప్రత్యక్షం అయినప్పుడు, అది ఈ రూపంలో ఉంటుంది. మీరు ఆ జీవిని తొలగించిన తరువాత, ఈ పరిమాణంలో శరీరంలో ఎటువంటి సమస్యా లేదని కనుగొంటారు. అది బయటకు పొడుచుకుని వచ్చిన లంబార్ ఇంటర్ వెర్టెబ్రెల్ డిస్క్ కానివ్వండి లేక ఆస్టియో మైటోసిస్ కానివ్వండి, మీరు ఆ పదార్థాన్ని తొలగించి, ఆ క్షేత్రాన్ని శుభ్రం చేసిన తరువాత, అది వెంటనే నయం అయినట్టు కనుగొంటారు. మీరు ఇంకొక ఎక్స్-రే (x-ray) తీయవచ్చు మరియు ఆస్టియోమైటోసిస్ మాయమైపోయిందని కనుక్కోవచ్చు. దానికి మూలకారణం ఏమిటంటే ఆ జీవి ఒక ప్రభావం సృష్టిస్తుంది కాబట్టి.

కొంతమంది ప్రకటిస్తారు మీకు చేత్తో-దొరకపుచ్చుకొనే పద్ధతిని నేర్పించడం ద్వారా, కేవలం మూడు లేక అయిదు రోజుల్లో మీరు వ్యాధులను నయం చేయగలుగుతారని. మీ చేత్తో-దొరకపుచ్చుకొనే పద్ధతిని చూపించండి! ఆ జీవి ఎంతో బలమైనది కాగా మానవులు అనే వాళ్ళు అందరికంటే బలహీనులు. అది మీ మనస్సును స్వాధీనం చేసుకోగలదు మరియు తేలిగ్గా మిమ్మల్ని దానికి ఇష్టం వచ్చినట్టు వాడుకోగలదు. అది మీ జీవితాన్ని తేలికగా అంతం కూడా చేయగలదు. మీరు దాన్ని దొరక పుచ్చుకోగలనని ప్రకటిస్తారు. మీరు దాన్ని ఎలా దొరకబుచ్చుకుంటారు? మీ యొక్క సామాన్య మానవ హస్తాలతో దాన్ని అందుకో లేరు. మీరు అక్కడ దారి తెన్నూ లేకుండా దేవులాడవచ్చు, అది మిమ్మల్ని అలక్ష్యం చేస్తుంది మరియు మిమ్మల్ని చూసి మీ వెనుక నవ్వుకుంటుంది—దారి తెన్ను లేకుండా దేవులాడ్డం అనేది ఎంతో హాస్యాస్పదం.

మీరు దాన్ని నిజంగా ముట్టుకోగలిగితే, అది మీ చేతులకు ఉన్నపళంగా అపకారం చేస్తుంది. అది నిజంగా గాయం అవుతుంది! నేను ఇంతకుముందు కొంత మందిని చూసాను వాళ్ళ రెండు చేతులు ఎటువంటి పరీక్షలోనైనా గాని సాధారణంగానే కనబడతాయి. వాళ్ళ శరీరాలు మరియు వాళ్ళ రెండు చేతులు రెండింటికి కూడా వ్యాధి లేదు, కాని వాళ్ళు తమ చేతులను లేప లేకపోయే వాళ్ళు అవి ఇలాగే వేళ్లాడుతూ ఉండేవి. నేను అటువంటి ఒక రోగిని కలిశాను: అతడి ఇతర పరిమాణంలో ఉన్న శరీరం గాయపడింది—ఆ పరిస్థితుల్లో అతడు నిజంగానే నిస్త్రాణమై పోయాడు. మీ యొక్క ఆ శరీరం అనేది గాయపడితే, మీరు నిస్త్రాణమై పోరా? కొంతమంది నన్ను అడుగుతారు: "టీచర్, నేను *ఛిగొంగ* సాధన చేయగలనా? నేను సంతాన నిరోధక శస్త్రచికిత్స చేసుకున్నాను." లేక "నేను నా శరీరంనుండి ఏదో ఒకటి తీసివేయించుకున్నాను." నేను వాళ్లతో చెప్పాను, "అది ఏమీ కాదు ఎందుకంటే నీ శరీరం ఇంకొక పరిమాణంలో శస్త్ర చికిత్స చేసుకోలేదు కాబట్టి, మరియు *ఛిగొంగ* సాధనలో ఆ శరీరం మీదే అన్ని పనులు జరపబడతాయి." అందువల్ల, నేను ఇప్పుడే చెప్పాను మీరు దాన్ని దొరక పుచ్చుకోడానికి ప్రయత్నించినప్పుడు, దాన్ని అందుకోలేకపోతే అది మిమ్మల్ని అలక్ష్యం చేస్తుంది. మీరు దాన్ని ముట్టుకుంటే, అది మీ చేతులకి గాయం చేయవచ్చు.

ప్రభుత్వం-నిర్వహించిన ఒక ముఖ్యమైన ఛిగొంగ్ కార్యక్రమానికి సహాయం అందించడానికి, నేను కొంతమంది శిష్యులను తీసుకొని *బీజింగ్* లో ఓరియంటల్ హెల్త్ ఎక్స్పోలో పాల్గొనడానికి వెళ్లాను. అక్కడ జరిగిన రెండు ఎక్స్పోల్లోను, మనదే అత్యంత శ్రేష్టమైన సాధన. మొదటి ఎక్స్పోలో, మన ఫాలున్ దాఫా "స్టార్ *ఛిగొంగ్* పాఠశాలగా" గౌరవించబడింది. రెండవ ఎక్స్పోలో, మన స్థలం జనాభాతో ఎంత కిక్కిరిసి పోయిందంటే మేము అసలు దాన్ని తట్టుకోలేకపోయాం. ఇతర ఎగ్జిబిషన్ స్థలాల్లో ఎక్కువ మంది జనమే లేరు, కాని మన స్థలం మాత్రం జనంతో నిండిపోయింది. అక్కడ మూడు వరుసల్లో జనం వేచి ఉన్నారు: మొదటి వరుస పొద్దుట చికిత్సల కోసం తెల్లవారు జామునే పేర్లు రాయించుకున్న వాళ్ళ వరస, రెండవ వరస మధ్యాహ్నం చికిత్సలు కోసం పేర్లు రాయించడానికి నిలబడ్డ వాళ్ళ వరస, మూడోది నా ఆటోగ్రాఫ్ కోసం వేచి ఉన్న వాళ్ళు అది. మనము వ్యాధులను నయం చెయ్యము. మరి ఇది ఎందుకు చేసాము? ఎందుకంటే ఇది ప్రభుత్వం-నిర్వహించిన ఒక ముఖ్యమైన ఛిగొంగ్ కార్యక్రమానికి సహాయం అందించడానికి మరియు ఈ కారణానికి తోడ్పడటానికే, మనం దాంట్లో పాల్గొన్నాము.

నాతో పాటు అక్కడ ఉన్న శిష్యులకు నా *గొంగ్* పంచిపెట్టాను. ప్రతి ఒక్కరికి ఒక భాగం ఏదైతే ఒక వందకు పైగా అతీంద్రియ సామర్థ్యాలు కలిగి ఉన్న ఒక శక్తి సమూహమో అది వచ్చింది.

నేను వాళ్ళ చేతులను *గొంగ* తో మూసి వేసాను, అలా చేసినా గాని, కొంతమంది చేతులు పొక్కిపోయే దాకా లేక రక్తం వచ్చే లాగ కొరికి వేయబడ్డాయి; ఇది చాలా తరచుగా కూడా జరిగింది. ఆ జీవులు ఎంతో క్రూరమైనవి. ఒక సామాన్య మానవుడి చేతులతో వాటిని ముట్టుకోడానికి సాహసం చేయవచ్చని మీరు అనుకుంటున్నారా? ఇది కాకుండా, మీరు దాన్ని అందుకో లేరు. అటువంటి అతీంద్రియమైన సామర్థ్యం లేకుండా అది పని చేయదు. ఇది ఎందుకంటే ఇంకొక పరిమాణంలో మీరు ఏం చేయాలని అనుకున్నా గాని అది దానికి తెలిసిపోతుంది—మీరు దాని గురించి ఆలోచించిన వెంటనే. మీరు దాన్ని దొరక పుచ్చుకోడానికి ప్రయత్నం చేసినప్పుడు అది అప్పటికే అక్కడి నుండి పారిపోయి ఉంటుంది. రోగి తలుపు దాటి బయటకు వెళ్లినప్పుడు, అది తక్షణం తిరిగి అక్కడికి వెళ్లిపోతుంది, మళ్లీ ఆ వ్యాధి తిరిగి వస్తుంది. దాంతో వ్యవహరించడానికి ఎటువంటి అతీంద్రియ సామర్థ్యం కావాలంటే మీరు చేతులు చాపిన వెంటనే "ధడేలున!" దాన్ని అక్కడే నొక్కిపెట్టాలి. దాన్ని అక్కడ నొక్కిపెట్టిన తరువాత, మాకు ఇంకొక అతీంద్రియమైన శక్తి ఉంది అది ఒకప్పుడు "గొప్ప ఆత్మలను-పట్టుకునే పద్ధతి" అని పిలవబడేది మరియు ఆ అతీంద్రియ సామర్థ్యం ఇంకా ఎక్కువ శక్తివంతమైనది. అది ఒకరి ప్రధమ ఆత్మను బయటకి తీసేయగలదు, మరియు మరుక్షణం ఆ వ్యక్తి కదలలేడు. ఈ అతీంద్రియ సామర్థ్యం దాని యొక్క ప్రత్యేకమైన నిమిత్తము కలిగి ఉంది, మరియు మనము దీన్ని కేవలం దొరక పుచ్చుకోడానికే గురిపెడతాం. అందరికి తెలుసు మీరు *సన్ వుకొంగ*[10] చాలా పెద్ద అనుకున్నా గాని, ఆ తథాగతుడు తన చేతిలో చిప్పని ఉపయోగించి అతనిని కప్పి వేయడం ద్వారా *సన్ వుకొంగ* ను చాలా చిన్నగా మార్చి వేయగలడు. ఈ అతీంద్రియ సామర్థ్యం ఇటువంటి ప్రభావాన్ని కలుగజేయగలదు. ఈ జీవి ఎంత పెద్దది లేక చిన్నది అనే దానికి సంబంధం లేకుండా, ఇది తక్షణం చేతిలో దొరుకుతుంది మరియు చాలా చిన్నది అయిపోతుంది.

అదనంగా, ఒకరియొక్క హస్తం ఒక రోగియొక్క భౌతిక శరీరంలోకి తవ్వడానికి మరియు దేన్నైనా వెలికి తియ్యడానికి అనుమతించబడదు. అది సామాన్య మానవ సమాజంలో మనుషుల యొక్క మనసులకు కలత తీసుకురాగలదు, మరియు అది పూర్తిగా బహిష్కరించబడింది. అది సంభవం అయినా గాని, అలా చేయడానికి వీల్లేదు. ఒకరు తవ్వడానికి ఉపయోగించే హస్తం అనేది ఇంకొక పరిమాణంలో ఉన్న ఆ హస్తం. ఉదాహరణకి, ఎవరో ఒకరికి ఒక గుండె జబ్బు ఉందనుకోండి. ఈ హస్తం ఆ గుండె వైపు ఆ జీవిని పట్టుకోడానికి కదిలినప్పుడు, ఇంకొక పరిమాణంలో ఉన్న హస్తం

[10] సన్ వుకొంగ — "కోతుల రాజు"గా కూడా పిలవబడే, ప్రాచీన చైనీయ కాల్పనిక సాహిత్యం పశ్చిమానికి ప్రయాణం (Journey to the West) లో ఒక పాత్ర.

ఆ శరీరం లోపల కదులుతుంది, మరియు అది తక్షణం దొరికిపోతుంది. బయట ఉన్న మీ హస్తం దాన్ని దోరకపుచ్చుకునేప్పుడు, రెండు చేతులు కలుసుకొని దాన్ని పట్టుకుంటాయి. అది చాలా దుర్మార్గమైనది, కొన్నిసార్లు మీ చేతుల్లో కదులుతుంది మరియు వాటి లోనికి తొలిచి వేయడానికి ప్రయత్నిస్తుంది, మరియు కొన్నిసార్లు కరుస్తుంది మరియు అరుస్తుంది. అది మీ చేతుల్లో చాలా చిన్నది అనిపించినా, దాన్ని చేతుల్లో నుండి వదిలితే చాలా పెద్దది అవుతుంది. ఇది ఎవరు పడితే వాళ్ళు పట్టుకోగలిగింది కాదు. ఆ అతీంద్రియ సామర్థ్యం లేకుండా, ఒకరు దాన్ని ముట్టుకోనే ముట్టుకోలేరు. ఇది మనుషులు తేలిక అని ఊహించిన దానికి పూర్తిగా వ్యతిరేకం.

అయితే, ఈ స్వరూపంలో ఉన్న *ఛిగొంగ్* చికిత్స భవిష్యత్తులో ఉండడానికి అనుమతించే అవకాశం ఉంది అనుకోండి, ఎందుకంటే గతంలో అది ఎప్పుడూ ఉంది. కాని ఇక్కడ ఒక నియమం ఉండాల్సి ఉంది: ఈ వ్యక్తి ఒక సాధకుడు అయ్యి ఉండాల్సిందే. కృషి సాధన చేసే క్రమ గమనంలో, దయా గుణంచేత ఈ వ్యక్తి కొంతమంది మంచి మనుషులకి ఇది చేయడానికి అనుమతి ఇవ్వబడుతుంది, కాని అతడు వాళ్ళ కర్మని పూర్తిగా నిర్మూలించలేడు ఎందుకంటే అతడికి సరిపడా గొప్ప సద్గుణం లేదు కాబట్టి. అందువల్ల, ఇబ్బందులు అనేవి ఇంకా ఉంటూనే ఉంటాయి, కాని ఆ ప్రత్యేకమైన వ్యాధులు నయం అయిపోతాయి. ఒక మామూలు *ఛిగొంగ్* గురువు కృషి సాధనలో ధావొ ను పొందిన ఒక వ్యక్తి కాడు. అతడు కేవలం ఆ వ్యాధిని వాయిదా వేయగలడు లేక బహుశ అతడు వాటిని రూపాంతరం చేయవచ్చు. అతడు వాటిని ఇతర దురదృష్టాలుగా రూపాంతరం చేయవచ్చు, అయితే అతనికి, స్వయంగానే ఈ వాయిదా పద్ధతి గురించి తెలియక పోయి ఉండవచ్చు. అతడి సాధన సహాయక చైతన్యాన్ని కృషి చేసేది అయితే, ఇది అతని సహాయక చైతన్యం ద్వారా చేయబడుతుంది. కొన్ని సాధనల్లోని సాధకులు చాలా పేరు గాంచిన వాళ్ళుగా కనబడతారు. ఎంతోమంది పేరుగాంచిన *ఛిగొంగ్* గురువులు *గొంగ్* ను కలిగి ఉండరు ఎందుకంటే వాళ్ళ *గొంగ్* వాళ్ళ సహాయక చైతన్యాల శరీరాల మీద పెరుగుతుంటుంది కాబట్టి. ఎలా అంటే, కొంతమంది వాళ్ళ కృషి సాధన క్రమంలో అటువంటి విషయాలు చేయడానికి అనుమతించబడతారు ఎందుకంటే వాళ్ళు ఈ స్థాయిలోనే ఉండడం కొనసాగిస్తారు కాబట్టి. వాళ్ళు ఒక దశాబ్దం కంటే ఎక్కువ లేక అనేకమైన దశాబ్దాలుగా సాధన చేస్తూ ఉండి మరియు ఇంకను ఈ స్థాయి దాటి వెళ్ళలేరు. అందుకే వాళ్ళ జీవితాంతం వాళ్ళు ఎప్పుడూ రోగులను చూస్తూనే ఉంటారు. వాళ్ళు ఈ స్థాయిలో ఉంటారు కాబట్టి, వాళ్ళకి అది చేయడానికి అనుమతించబడుతుంది. ఫాలున్ దాఫా శిష్యులు రోగులకు చికిత్స చేయడాన్ని

పూర్తిగా నిషేధించడం అయ్యింది. మీరు ఒక రోగికి ఈ పుస్తకాన్ని చదివి వినిపించవచ్చు. ఆ రోగి దాన్ని స్వీకరించగలిగితే, ఇది వ్యాధిని నయం చేయగలదు. ఫలితాలు మాత్రం ఆయా వ్యక్తుల కర్మ యొక్క మొత్తం మీద ఆధారపడి మారుతూ ఉంటుంది.

ఆసుపత్రి చికిత్స మరియు ఛిగొంగ్ చికిత్స

ఆసుపత్రి వైద్యానికి మరియు *ఛిగొంగ్* చికిత్సకు మధ్య సంబంధాన్ని గురించి మనం చెప్పుకుందాం. పాశ్చాత్య వైద్యంలో కొంతమంది వైద్యులు *ఛిగొంగ్* ను గుర్తించరు, మరియు వాళ్లలో అధిక సంఖ్యాకులు ఇదే విధంగా ఉంటారని మీరు చెప్పొచ్చు. వాళ్ళ ఉద్దేశ్యం ఏమిటంటే *ఛిగొంగ్* అనేది వ్యాధి నయం చేయగలిగితే, మనకు ఆసుపత్రులయొక్క అవసరం ఏం ఉంది? అని. "మా ఆసుపత్రులను మీరు పునఃస్థాపించాలి! ఇంజెక్షన్ల, మందుల, మరియు ఆసుపత్రి పాలయ్యే అవసరం లేకుండా మీ *ఛిగొంగ్* ఒక చేతి సైగతో వ్యాధిని నయం చేయగలదు కాబట్టి, మీరు మా ఆసుపత్రులను పునఃస్థాపన చేయగలిగితే ఎంత బావుండును?" ఈ ప్రకటన అటు హేతుబద్ధము కాదు ఇటు సమంజసము కాదు; కొంత మందికి *ఛిగొంగ్* అంటే ఏమిటో తెలీదు. నిజానికి *ఛిగొంగ్* చికిత్సలు సామాన్య మానవుల వైద్యాన్ని పోలి ఉండకూడదు, ఎందుకంటే ఇది సామాన్య మానవులకు సంబంధించిన నైపుణ్యం కాదు–ఇది అతీంద్రియమైనది. అయితే దానంత అతీంద్రియమైన దాని చేత ఒక పెద్ద ఎత్తున సామాన్య మానవ సమాజంతో జోక్యం చేసుకోవడానికి ఎలా అనుమతించబడుతుంది? ఒక బుద్ధ అద్భుతమైన సామర్థ్యం కల వాడు, మరియు తన చేతి సైగతో మొత్తం మానవాళి యొక్క వ్యాధులు అన్ని తుడిచి పెట్టగలడు. ఆయన అలా ఎందుకు చేయడు? అదే కాకుండా, చాలా మంది బుద్ధులు ఉన్నారు. మీ వ్యాధులను నయం చేయడం ద్వారా వాళ్ళు ఎందుకు కనికరం చూపించరు? ఇది ఎందుకంటే సామాన్య మానవ సమాజం ఇలాగే ఉండాలి కాబట్టి. జననం, వృద్ధాప్యం, అనారోగ్యం, మరియు మరణం అన్ని కేవలం ఇటువంటి పరిస్థితులే. వాటన్నిటికీ కర్మ సంబంధిత కారణాలున్నాయి మరియు కర్మ ప్రక్షాళనానికి సంబంధించినవి. ఋణం అనేది ఉంటే మీరు దాన్ని తిరిగి తీర్చాల్సిందే.

మీరు ఒకరి వ్యాధి నయం చేస్తే, అది ఆ సూత్రాన్ని ఉల్లంఘించినదానికి సమానం, ఎందుకంటే ఒకరు తిరిగి చెల్లించవలసిన అవసరం లేకుండానే తప్పుడు కార్యాలు చేయగలుగుతారు. అది ఎలా సాధ్యం కాగలదు? కృషి సాధనలో ఉన్న ఒక మనిషిగా, మీకు ఈ సమస్యను పరిపూర్ణంగా తీర్చడానికి సంబంధించిన ఈ గొప్ప సామర్థ్యం మీకు లేనప్పుడు,

దయా గుణం చేత మీరు ఒక రోగికి వైద్యం చేయడానికి అనుమతించబడుతుంది. ఎందుకంటే మీ యొక్క దయా గుణం అనేది ఉద్భవించింది కాబట్టి, మీరు అలా చేయడానికి అనుమతి ఇవ్వబడింది. కాని మీరు నిజంగానే ఈ విధమైన సమస్యను తీర్చగలిగితే, మీరు దాన్ని ఒక పెద్ద ఎత్తున చేయడానికి అనుమతించబడదు. ఆ పరిస్థితిలో, మీరు సామాన్య మానవ సమాజానికి తీవ్రమైన నష్టాన్ని కలిగిస్తారు—అది అనుమతించబడదు. అందువల్ల మామూలు మనుషుల యొక్క ఆసుపత్రులను *ఛిగొంగ్* చేత పునఃస్థాపన చేయడం అనేది ససేమిరా పనిచేయదు, ఎందుకంటే *ఛిగొంగ్* అనేది ఒక అతీంద్రియమైన ఫా కాబట్టి.

చైనాలో *ఛిగొంగ్* ఆసుపత్రులను స్థాపించడానికి అనుమతించబడితే మరియు ఎంతోమంది గొప్ప *ఛిగొంగ్* గురువులు చికిత్సలు చేయడానికి బయటకు వస్తే, అది ఎలా ఉంటుందని మీరు అనుకుంటున్నారు? అది అనుమతించబడదు, ఎందుకంటే వాళ్లందరూ సామాన్య మానవ సమాజంయొక్క స్థితిని కాపాడ్తారు కాబట్టి. *ఛిగొంగ్* ఆసుపత్రులు, *ఛిగొంగ్* క్లినిక్ లు, *ఛిగొంగ్* హెల్త్ సెంటర్లు మరియు ట్రీట్‌మెంట్ రిసార్టులు అన్ని స్థాపించబడితే, *ఛిగొంగ్* గురువుల వైద్యం చేసే సామర్థ్యం గణనీయంగా పడిపోతుంది, మరియు చికిత్సలయొక్క ఫలితాలు అన్ని ఉన్నపళంగా బాగుండవు. ఇది ఎందుకు? ఎందుకంటే ఈ విషయాల్ని మామూలు మనుషుల మధ్య చేస్తారు కాబట్టి, వాళ్ళ ఫా అనేది మామూలు మనుషులది ఎంత ఎత్తుంటే అంత ఎత్తుకి సమానంగానే ఉండాల్సి ఉంది. వాళ్ళు మామూలు మనుషుల స్థితికి సమానమైన స్థాయిలో ఉండాల్సిందే. వాళ్ళ చికిత్సల సామర్థ్యం ఒక ఆసుపత్రి దానికి సమానంగా ఉండాలి. అందుకే వాళ్ళ చికిత్సలు అంత బాగా పనిచేయవు, మరియు వాళ్ళకి కూడా ఒక వ్యాధిని నయం చేయడానికి అనేకమైన అలా-పిలవబడే "తెరపి సెషన్ల" అవసరం పడుతుంది. సామాన్యంగా ఇది ఈ విధంగానే ఉంటుంది.

ఛిగొంగ్ ఆసుపత్రులు ఉన్నా లేకపోయినా, *ఛిగొంగ్* వ్యాధులను నయం చేయగలదు అనే విషయాన్ని ఎవ్వరూ కాదన లేరు. *ఛిగొంగ్* అనేది ప్రజల్లో ఎంతో కాలం నుండి ప్రజాదరణ కలిగి ఉంది. చాలా మంది మనుషులు నిజంగానే సాధనద్వారా వ్యాధులను నయం చేసుకోవడం మరియు శరీరాన్ని దృఢంగా ఉంచుకోవడం అనే లక్ష్యాన్ని సాధించారు. అనారోగ్యం ఒక *ఛిగొంగ్* గురువు ద్వారా వాయిదా వేయబడిందా లేక ఏదో విధంగా అది నయం చేయబడినా గాని, ఆ వ్యాధి అనేది మాత్రం తుదకు మాయం అయ్యింది. మరో విధంగా చెప్పాలంటే, ఎవరైనా గాని *ఛిగొంగ్* అనేది వ్యాధులను నయం చేయగలదు అనే విషయాన్ని కాదన లేరు. చాలా వరకు మనుషులు ఎవరైతే *ఛిగొంగ్* గురువులను సంప్రదించారో వాళ్ళు క్లిష్టమైన

దుర్భరమైన వ్యాధులు ఏవైతే ఒక ఆసుపత్రిలో చికిత్స చెయ్యలేనివో అటువంటివి ఉన్నవాళ్లే. వాళ్ళు తమ అదృష్టాన్ని పరీక్షించుకోడానికి *చిగొంగ* గురువుల వద్దకు వెళతారు, మరియు ఆ వ్యాధులు చివరికి నయం చేయబడతాయి. ఎవరి వ్యాధులైతే ఆసుపత్రులలో నయం చేసుకో గలుగుతారో వాళ్ళు *చిగొంగ* గురువుల వద్దకు వెళ్లరు. ముఖ్యంగా ఆరంభంలో, మనుషులు అందరూ ఇలాగే ఆలోచించారు. అందువల్ల *చిగొంగ* వ్యాధులను నయం చేయగలదు, కాదంటే ఇది మానవ సమాజంలో మిగతా విషయాలను చేసినట్టు దీన్ని ఉపయోగించలేం. పెద్ద-ఎత్తు జోక్యం అనేది ససేమిరా అనుమతించకపోగా, దాన్ని చిన్న-మొత్తంలో చేయడం లేక అది పెద్ద ప్రభావాన్ని కలిగి ఉండకుండా ఉండి మరియు నిశ్శబ్ద సాధనగా ఉండడం అనేది అనుమతించబడగలదు. కాని అది పూర్తిగా వ్యాధిని నయం చేయదు—ఇది కూడా నిశ్చయం. ఒకరియొక్క వ్యాధి నయం చేసుకోవడానికి శ్రేష్ఠమైన మార్గం ఏమిటంటే ఒకరు స్వయంగా *చిగొంగ* సాధన చేసుకోడమే.

ఆసుపత్రుల చికిత్సల సామర్థ్యం అటువంటిదీ మరియు ఇటువంటిదీ అని, ఆసుపత్రులు వ్యాధులను నయమే చేయలేవని అనే *చిగొంగ* గురువులు కూడా కొంతమంది ఉన్నారు. మేం దీని గురించి ఎలా మాట్లాడాలి? సహజంగానే, ఇది అనేకమైన అంశాల నుండి కారణాలని కలుపుకొని ఉంటుంది. నా దృష్టిలో, ప్రధానమైనది ఏమిటంటే మానవ నైతిక విలువలు అట్టడుక్కి చేరుకున్నాయి, ఒక నానా విధమైన వింత వ్యాధులు వేటినైతే ఆసుపత్రులు కూడా నయం చెయ్యలేదో వాటికి దారితీస్తూ. మందులు తీసుకోవడం అనేది పనిచేయకుండా పోయింది. ఇక్కడ అనేకమైన బూటకపు ఔషధాలు కూడా ఉన్నాయి. ఇదంతా మానవ సమాజం ఎంత మేరకు కలుషితమై పోయింది అనే దాని కారణంగానే జరుగుతుంది. దీని గురించి ఎవ్వరూ ఇంకొకరిని నిందించకూడదు, ఎందుకంటే అందరూ అగ్గికి ఆజ్యం వేశారు కాబట్టి. పర్యవసానంగా, కృషి సాధనలో ప్రతివాళ్లు ఇబ్బందులను ఎదుర్కుంటారు.

కొన్ని వ్యాధులను ఆసుపత్రిలో పసిగట్ట లేరు, మనుషులు నిజంగానే అనారోగ్యంతో ఉన్నా గాని. కొంతమంది పేరు కూడా లేని వ్యాధులను కలిగి ఉన్నట్టు నిర్ధారించబడతారు, వాటిని ఇంతకు ముందు ఎన్నడు చూడలేదు కాబట్టి. ఆసుపత్రులు వాటన్నిటినీ "ఆధునికమైన వ్యాధులు" అంటారు. ఆసుపత్రులు వ్యాధులను నయం చేయగలవా? తప్పకుండా చేయగలవు. ఆసుపత్రులు వ్యాధులను నయం చేయలేకపోతే, జనం వాటిని ఎందుకు నమ్ముతారు మరియు వైద్యం కోసం అక్కడికి ఎందుకు వెళతారు? ఆసుపత్రులు ఇంకా వ్యాధులకు చికిత్సలు చేయగలుగుతున్నాయి, కాని వాటి వైద్య విధానాలు మామూలు మనుషుల స్థాయికి సంబంధించి ఉన్నాయి కాని వ్యాధులు మాత్రం అతీంద్రియమైనవి. కొన్ని వ్యాధులు

ఎంతో తీవ్రమైనవి, మరియు అందు కారణంగా ఒకరికి అటువంటి వ్యాధులుంటే వాటికి ఆసుపత్రులు ముందుగానే వైద్యం చెయ్యాల్సిన అవసరం ఉంది. అది మరీ తీవ్రతరం అయిపోతే, ఆసుపత్రులు నిస్సహాయంగా అయిపోతాయి, ఎందుకంటే మందులయొక్క మోతాదు ఎక్కువ అయినా గాని అది ఒక మనిషికి విషంగా మారవచ్చు కాబట్టి. ప్రస్తుత వైద్య చికిత్సలు కూడా శాస్త్ర జ్ఞానం మరియు సాంకేతిక జ్ఞానం స్థాయిలోనే ఉన్నాయి–అవన్నీ మామూలు మనుషుల స్థాయిలోనే ఉన్నాయి. ఆ విధంగా, వాటికి అంత మేరకే నయం చేసే సామర్థ్యాన్ని కలిగి ఉన్నాయి. ఒక విషయాన్ని స్పష్టం చేయవలసిన అవసరం ఉంది ఏమిటంటే సగటు *చిగొంగ్* చికిత్సలు మరియు ఆసుపత్రి చికిత్సలు అనేవి వ్యాధులను కేవలం మిగిలిన సగం జీవితానికి వాయిదా వేస్తాయి లేక ఆ వ్యాధియొక్క మూలకారణాలైన ఇబ్బందులను తరువాతకి వాయిదా వేస్తాయి అంతే. ఆ కర్మ అనేది నిర్మూలించబడనే లేదు.

మనం చైనీయ వైద్యం గురించి మాట్లాడు కుందాము. చైనీయ వైద్యం *చిగొంగ్* వైద్యానికి చాలా దగ్గరగా ఉంటుంది. ప్రాచీన చైనాలో, అతీంద్రియ సామర్థ్యాలు అనేవి సర్వసాధారణం ఇంచుమించు అందరు చైనీయ వైద్యులకు, ఆ గొప్ప వైద్య శాస్త్రజ్ఞులకు: *సన్ సు మ్యా, హ్వాటో, లీ పిజెన్, బ్యన్ చుయె.*[11] వాళ్లందరికీ అతీంద్రియ సామర్థ్యాలు ఉన్నాయి అవి అన్ని వైద్య గ్రంథాల్లో లిఖితం చేయబడి ఉన్నాయి. అయినప్పటికి ఈ అద్భుతమైన భాగాలు తరచుగా విమర్శలకు గురౌతున్నాయి. చైనీయ వైద్యం వారసత్వంగా పొందినది ఏమిటంటే కేవలం ఆ వైద్య చిట్కాలు లేక పరిశోధనల నుండి అనుభవమే. ప్రాచీన చైనీయ వైద్యం ఎంతో అభివృద్ధి చెందింది, మరియు దాని పురోగతియొక్క ప్రమాణం ప్రస్తుత వైద్య శాస్త్రాన్ని మించి ఉంది. కొంతమంది ఆధునిక వైద్యం సీటీ స్కానులను కలిగి ఉండి మానవ శరీరం లోపల కూడా పరీక్షించగలిగి మరియు దాని యొక్క అల్ట్రాసౌండు, ఫోటోగ్రఫీ, మరియు ఎక్స్-రేలను కలిగి ఉండడం మూలంగా ఎంతో పురోగమించిందని అనుకోవచ్చు. ఈ ఆధునిక పరికరాలు ఎంతో పురోగమించి ఉండవచ్చు, నా దృష్టిలో ఇది ఇంకా చైనీయ వైద్యానికి తక్కువైనదే.

హ్వాటో ట్సొ ట్సావ్ (Cao cao)[12] మెదడులోన ఒక గడ్డను చూసాడు మరియు దానికి శస్త్ర చికిత్స

[11] సన్ సు మ్యా, హ్వాటో, లీ పిజెన్, బ్యన్ చుయె—చైనీయ వైద్య చరిత్రలో ప్రసిద్ధి చెందిన వైద్యులు.

[12] ట్సొ ట్సావ్ (Cao cao)(tsaow-tsaow)—మూడు రాజ్యాల్లో ఒకదాని యొక్క చక్రవర్తి (220 A.D.-265 A.D.).

చెయ్యాలి అనుకున్నాడు. ట్సౌ ట్సావ్, హ్వాటో తనను హతం చెయ్యాలని ప్రయత్నం చేస్తున్నాడని అనుకున్నాడు, అందుకే అతడ్ని కారాగారంలో బంధించాడు. దీని ఫలితంగా, హ్వాటో కారాగారంలోనే మరణించాడు. ట్సౌ ట్సావ్ యొక్క వ్యాధి తిరిగి వచ్చినప్పుడు, అతడు హ్వాటోను గుర్తు చేసుకున్నాడు అతని గురించి వెతికాడు, కాని అప్పటికే హ్వాటో చనిపోయాడు. ఆ తరువాత, ట్సౌ ట్సావ్ నిజంగానే తన వ్యాధి కారణంగా చనిపోయాడు. హ్వాటోకి ఇది ఎందుకు తెలిసింది? అతడు దాన్ని చూసాడు కాబట్టి. ఇది మన మానవ అతీంద్రియ సామర్థ్యం ఇది పూర్వకాలంలో గొప్ప వైద్యులు అందరికి ఉండేది. దివ్య నేత్రం తెరుచుకున్న తరువాత, ఒకరు ఒకే ప్రక్కనుండి, ఒకేసారి, మానవ శరీరంయొక్క నాలుగు ప్రక్కలనూ చూడగలరు. వాళ్ళు వెనుక భాగం, ఎడమ భాగం, కుడి మరియు ముందు భాగం అంతా చూడగలరు. ఒకరు ఒక పొర తరువాత ఇంకొక పొర లేక ఈ పరిమాణాన్ని దాటి ఒక వ్యాధియొక్క మూలకారణాన్ని చూడగలరు. ఆధునిక వైద్య పరికరాలు అది చేయగలవా? దానికి ఎంతో దూరం, ఇంకా వెయ్యి సంవత్సరాలు పడుతుంది! సిటీ స్కానులు, అల్ట్రా సౌండ్, మరియు ఎక్స్-రేలు కూడా మానవ అంతర్భాగాన్ని పరీక్షించగలవు, కాని పరికరాలనేవి మరీ బరువైనవి, మరియు అటువంటి భారీ పరికరాలను కదిలించడం అనేది కష్టం; లేక అవి విద్యుత్ శక్తి లేకుండా కూడా పని చేయవు. ఈ దివ్య దృష్టి, ఏమైనప్పటికీ, ఒకరు ఎక్కడికి వెళ్లగలిగితే అక్కడకు వెళ్లగలదు, మరియు దీనికి విద్యుత్ శక్తియొక్క అవసరం లేదు. వాటికి పోలిక ఎక్కడుంది?

కొంతమంది ఆధునిక వైద్యం గురించి ఎంత అద్భుతమైనదో అని మాట్లాడుతారు. నేను చెప్పగలను అది అలా కాదని, ఎందుకంటే ప్రాచీన చైనీయ మూలికలు, వాడకం తరువాత, నిజంగానే వ్యాధులను నయం చేస్తాయి. అనేకమైన విషయాలు ఉన్నాయి ఏవైతే మనకు పారంపర్యంగా సంక్రమించ లేదో, కాని వాటిల్లో చాలా ఇంకా పూర్తిగా అదృశ్యం అయ్యి ఉండకపోవచ్చు మరియు ఇంకా మనుషుల్లో వాడుకలోనే ఉండవచ్చు. నేను చీచీహార్ [13] లో తరగతి బోధించినప్పుడు, వీధిలో ఒక విక్రయ శాల వేసుకొని ఉన్న ఒక వ్యక్తిని చూసాను అతడు జనానికి పళ్ళు పీకుతున్నాడు. ఈ వ్యక్తి దక్షిణ భాగం నుండి వచ్చాడని ఎవరైనా అవలీలగా చెప్పగలరు, ఎందుకంటే ఇతను ఈశాన్యానికి సంబంధించిన వాళ్ళ లాగ దుస్తులు ధరించలేదు కాబట్టి. అతని దగ్గరకు వచ్చిన వాళ్లని ఎవరిని నిరాకరించేవాడు కాదు. అతడి దగ్గరకు ఎవ్వరు వచ్చినా వాళ్లందరికీ పళ్ళను తొలగించేవాడు, అతడు అక్కడ ఒక కుప్ప పీకిన పళ్ళను ఉంచాడు. అతని ఉద్దేశ్యం పళ్ళను తొలగించడం కాదు, తన దగ్గర ద్రవ రూపంలో ఉన్న ఔషధాన్ని అమ్మాలన్నదే ముఖ్య ఉద్దేశం. ఆ ద్రావకం దట్టమైన పసుపు పచ్చని ఆవిర్లు చిమ్మేది. ఒక పంటిని

[13] చీచీహార్ (chee-chee-har)—ఈశాన్య చైనాలో ఒక నగరం.

తొలగిస్తున్నప్పుడు, అతడు ఔషధంయొక్క సీసా మూత తెరిచి దాన్ని రోగియొక్క పంటిని తొలగిస్తున్న దవడ మీద ఆనించేవాడు. రోగిని ఆ పసుపు పచ్చని ద్రావకంయొక్క ఆవిర్లు పీల్చమని చెప్పేవాడు, అది ఖర్చే అయ్యేది కాదు. ఆ ద్రావకం సీసా మూత మూసి పక్కన ఉంచబడేది. ఆ వ్యక్తి తన జేబులో నుండి ఒక అగ్గిపుల్లను బయటకు తీసేవాడు. తన ఔషధాన్ని గురించి మాట్లాడుతూనే, అతడు ఆ చెడిపోయిన పంటిని అగ్గిపుల్లతో తోసేవాడు మరియు అది బయటకి వచ్చేసేది. అది నొప్పిగా కూడా ఉండేది కాదు. ఆ పన్ను కేవలం కొన్ని నెత్తుటి మరకలు కలిగి ఉండేది, కాని రక్తస్రావం అనేదే ఉండేది కాదు. దాని గురించి ఆలోచించండి, అందరు: ఎక్కువ బలం ఉపయోగిస్తే ఒక అగ్గిపుల్ల విరిగిపోతుంది కద, కాని అతడు చాలా తక్కువ ఒత్తిడితో దాన్ని ఉపయోగించి ఒక పంటిని తొలగించగలిగాడు.

నేను అన్నాను చైనాలో ఇంకా పారంపర్యంగా జనం మధ్య కొన్ని విషయాలు ప్రాచుర్యంలో ఉన్నాయని, వేటితో అయితే పాశ్చాత్య వైద్యానికి సంబంధించిన సూక్ష్మ పరికరాలు కూడా సరితూగలేవో. మనం చూద్దాం ఎవరి చికిత్స మంచిదో. అతని అగ్గిపుల్ల ఒక పంటిని తొలగించగలదు. పాశ్చాత్య వైద్యపు వైద్యుడు ఒక పంటిని తొలగించాలి అనుకుంటే, ఆ వైద్యుడు మొట్టమొదట ఆ రోగికి ఎక్కడెక్కడో మత్తు ఇంజెక్షన్లు ఇస్తాడు. ఆ ఇంజెక్షన్లు చాలా బాధాకరంగా ఉంటాయి, మరియు ఆ మత్తు మందులు పనిచేసేవరకు ఒకరు వేచి ఉండాల్సి ఉంది. ఆ తరువాత ఆ వైద్యుడు ఒక పటకారు పుచ్చుకొని పంటిని పీకుతాడు. ఎంతో సమయం మరియు ప్రయాస తరువాత, వైద్యుడు జాగ్రత్తగా లేకపోతే, పంటి మూలంయొక్క ముక్క విరిగి చిగుళ్లలో చిక్కుకోవచ్చు. అప్పుడు వైద్యుడు దాన్ని తవ్వి తీయడానికి ఒక సుత్తి మరియు ఒక డ్రిల్లు (రంధ్రాలు పెట్టే పరికరం) ఉపయోగిస్తాడు, ఇది రోగికి భయంతో మరియు ఆత్రుతతో గుండెదడ పుట్టేలా చేస్తుంది. తరువాత, ఒక సూక్ష్మమైన పరికరాన్ని తవ్వడానికి ఉపయోగిస్తాడు. కొంతమంది ఈ తవ్వకంతో ఎంత నొప్పితో ఉంటారంటే వాళ్ళు ఎగిరి గెంతినంత పని చేస్తారు. ఆ దంతం నుండి ఎంతగానో నెత్తురు స్రవిస్తుంది, మరియు రోగి చాలా సేపటివరకు నెత్తురు ఊస్తూనే ఉంటాడు. మీరు ఎవరి చికిత్స మంచిదని అంటారు? ఎవరిది ఎక్కువగా పురోగమనం చెందింది? మనం కేవలం పరికరాలయొక్క ఆకారాన్నే చూడకూడదు, వాటియొక్క ఉపయోగాన్ని కూడా చూడాలి. ప్రాచీన చైనీయ వైద్యం అనేది చాలా ప్రగతి చెందింది, మరియు ప్రస్తుత-కాలపు పాశ్చాత్య వైద్యం దాన్ని అందుకోవడం రాబోయే అనేకమైన సంవత్సరాల వరకు కుదరదు.

ప్రాచీన చైనీయ విజ్ఞాన శాస్త్రం మనం పాశ్చాత్యులనుండి నేర్చుకున్న మన ప్రస్తుత విజ్ఞాన శాస్త్రం నుండి విభిన్నమైనది, ఎందుకంటే అది ఒక విభిన్నమైన ఒక స్థితిని తీసుకురాగల ఇంకొక మార్గాన్ని ఎంచుకుంది కాబట్టి. అందువల్ల, ప్రాచీన చైనీయ విజ్ఞాన శాస్త్రం మరియు సాంకేతిక జ్ఞానాన్ని మనం ప్రస్తుతం విషయాలు అర్థం చేసుకునే మార్గంలో అర్థం చేసుకోలేము. ఎందుకంటే ప్రాచీన చైనీయ విజ్ఞాన శాస్త్రం సూటిగా మానవ శరీరం, జీవితం మరియు విశ్వం మీదే దృష్టి కేంద్రీకరించింది మరియు అది ఈ అంశాలను సూటిగా అధ్యయనం చేసింది, అది ఒక విభిన్నమైన మార్గాన్ని ఎంచుకుంది. ఆ కాలంలో, విద్యార్థులు పాఠశాలకు వెళ్లినప్పుడు, వాళ్ళు ధ్యానంలో కూర్చోవడము మరియు మంచి భంగిమను ఉద్ఘాటిస్తూ సాధన చేసే వాళ్ళు. వాళ్ళు తమ కుంచె-కలాలను చేతబట్టినప్పుడు, వాళ్ళు తమ శ్వాసను మరియు చి ని నియంత్రించే వాళ్ళు. అన్ని వృత్తులు మనసును శూన్యంగా చేసుకోవడాన్ని మరియు శ్వాసను నియంత్రించడాన్ని నమ్మేవి, ఎందుకంటే సమాజంలో మొత్తం ఇదే పరిస్థితి ఉండేది కాబట్టి.

ఎవరో ఒకరు అన్నారు: “మరి మనం ప్రాచీన చైనీయ విజ్ఞాన శాస్త్రాన్నే అనుసరించి ఉండి ఉంటే మనకు కార్లూ మరియు రైళ్లూ ఉండేవా? మనకు ఈ కాలపు ఆధునికత ఉండేదా?” ఈ పర్యావరణంయొక్క దృక్పథం నుండి ఇంకొక రకమైన స్థితిగతులను మీరు అర్థం చేసుకోలేరని నేను చెప్పగలను. మీ ఆలోచనల్లో ఒక విప్లవం అనేది ఉండాలి. టెలివిజన్ సెట్లు లేకుండా, మనుషులుకి వాళ్ళ నుదురు లోపలే వాటిని కలిగి ఉంటారు, మరియు వాళ్ళు చూడాలి అనుకున్న దాన్ని దేన్నైనా చూడగలుగుతారు. వాళ్ళకి అతీంద్రియమైన సామర్థ్యాలు కూడా ఉంటాయి. రైళ్లూ విమానాలూ లేకుండా, మనుషులు కూర్చున్న చోటు నుండే, ఆకాశంలో ఎగురగలుగుతారు, ఒక ఎలివేటర్ ఉపయోగించకుండానే. అదొక విభిన్నమైన పరిస్థితి గల సామాజిక వికాసాన్ని తీసుకొస్తుంది, మరియు అది ఇదే మౌలికమైన వ్యవస్థకు కట్టుబడి ఉండాల్సిన అవసరం లేదు. గ్రహాంతర వాసులయొక్క ఎగిరే పళ్ళాలు ఊహించనలవి కాని వేగంతో ముందుకి వెనక్కి ప్రయాణం చేయగలవు మరియు చిన్నవిగా లేక పెద్దవిగా కాగలవు. వాళ్ళు ఇంకొక ప్రత్యామ్నాయ వికాసం యొక్క విధానాన్ని ఎంచుకున్నారు, ఏదైతే ఇంకొక విధమైన శాస్త్రీయమైన మార్గమో.

ఎనిమిదవ ప్రసంగం

బీగూ[1]

కొంతమంది *బీగూ* అనే విషయాన్ని ప్రస్తావనకి తీసుకువచ్చారు. *బీగూ* అనే ఈ ఉత్పాతం ఒకటి ఉంది. ఇది కేవలం సాధకుల సమాజంలోనే ఉండడం కాదు, మన మానవ సమాజం అంతటా ఒక అధిక సంఖ్యాకమైన మనుషుల మధ్య కూడా ఉంది. కొంతమంది కొన్ని ఏళ్ళ వరకు లేక ఒక దశాబ్దానికి పైగా తినకుండా మరియు తాగకుండా ఉంటారు, అయినప్పటికి వాళ్ళు చాలా బాగా జీవిస్తారు. కొంతమంది *బీగూ* ఒక నిర్దిష్ట స్థాయికి ఒక ప్రామాణికం అన్నట్టుగా మాట్లాడుతారు, ఇంకొంతమంది అయితే ఇది శరీరంయొక్క పరిశుద్ధతకి ఒక సూచిక అని కూడా నమ్ముతారు. ఇది కొంతమంది చేత ఒక ఉన్నత-స్థాయి కృషి సాధన ప్రక్రియగా కూడా పేర్కొన బడుతుంది.

నిజానికి, ఇది పైన చెప్పినవి ఏవీ కాదు. అయితే, ఇది ఏమిటి? *బీగూ* ఒక నిర్దిష్టమైన పర్యావరణంలో ఒక ప్రత్యేకమైన కృషి పద్ధతిని సూచిస్తుంది. ఇది ఎటువంటి పరిస్థితుల్లో ఉపయోగించబడుతుంది? ప్రాచీన చైనాలో అతి ముఖ్యంగా మతాలయొక్క స్థాపనకు ముందు, చాలామంది సాధకులు ఒక రహస్య సాధన లేక ఏకాంత కృషి స్వరూపాన్ని సుదూర పర్వతాల మధ్య, లేక మానవ సంచారానికి దూరంగా ఉన్న గుహల్లో ఉపయోగించే వాళ్ళు. ఒక్కసారి వాళ్ళు ఈ విధంగా దాన్ని చెయ్యాలి అని నిర్ణయించుకున్నాక, అది ఆహార నిల్వల యొక్క సమస్యను కలుపుకొని ఉండేది. ఒకరు *బీగూ* పద్ధతిని ఉపయోగించకపోతే, ఒకరు కృషి సాధన ససేమిరా చేయలేకపోయే వాళ్ళు మరియు వాళ్ళు అక్కడే ఆకలి దప్పికలతో చనిపోయే వాళ్ళు. నేను *చోంగ్ చింగ్*[2] నుండి వూహాన్ కి ఫా బోధించడానికి వెళ్లాను, నేను *యాంగ్ ట్జే* (Yangtze) నదిలో తూర్పు దిక్కుగా ప్రయాణించే పడవ ఎక్కాను. నేను మూడు లోయల(Three Gorges) యొక్క ఇరు ప్రక్కలా పర్వతాల మధ్య భాగంలో కొన్ని గుహలను చూసాను; అనేకమైన ప్రఖ్యాతి గాంచిన పర్వతాల్లో కూడా ఇవి ఉంటాయి. గతంలో,

[1] బీగూ (bee-goo)—"ఆహార ధాన్యాల వికర్షణ"; ఆహారం మరియు నీటినుండి ఉపవాసానికి ఒక ప్రాచీనమైన పదం.

[2] చోంగ్ చింగ్ (chong-ching)—నైరుతి చైనాలో అత్యంత జనసాంద్రత గల నగరం.

ఒక గుహలోకి ఒక తాడు సహాయంతో ఎక్కిన తరువాత, ఒక సాధకుడు ఆ గుహలో సాధన చేయడానికి తాడు కోసి తీసేవాడు. ఈ వ్యక్తి కృషిలో సఫలత సాధించలేక పోతే, అందులోనే చనిపోయేవాడు. ఆహారము నీరు లేక, ఇటువంటి చాలా విశేషమైన పరిస్థితుల్లోనే ఇటువంటి ప్రత్యేకమైన కృషి పద్ధతిని అతడు అనుసరించాడు.

చాలా సాధనలు ఈ సంక్రమించుకున్న ప్రక్రియను అనుసరించాయి, మరియు అందుకే అవి *బీగూ* ని కూడా కలుపుకున్నాయి. అధిక సంఖ్యాక సాధనలు *బీగూ* ని కలుపుకోవు. ఈ రోజు, అధిక సంఖ్యాకమైన సాధనలు ఏవైతే జనాల మధ్యకు వచ్చాయో అవి *బీగూ* ని కలుపుకోవు. మనం ఒకరు ఒక సాధనలోనే మనసంతా కేంద్రీకరించి ఉండాలని చెప్పాము, మరియు మీరు మానవులుగా ఏం చెయ్యాలని కోరిక పుడితే అది చేసెయ్యకూడదు. మీరు *బీగూ* అనేది మంచిది అని తలచి దాన్ని యత్నం చేయవచ్చు. అది మీకు ఎందుకోసం కావాలి? కొంతమంది అది మంచిది అనుకుంటారు మరియు దాని గురించి ఆసక్తి పెంచుకుంటారు, మరియు బహుశ వాళ్ళకి ఉన్న తంత్రాలు అనేవి ప్రదర్శించుకోనే స్థాయికి సరిపోతాయని అనుకుంటారు. అన్నిరకాల మనస్తత్వాలు ఉన్న మనుషులు ఇక్కడ ఉంటారు. ఈ పద్ధతిని కృషి సాధనలో ఉపయోగించినా గాని, ఒకరు ఈ భౌతిక శరీరాన్ని తమ స్వంత శక్తిని ఉపయోగించుకోవడం ద్వారానే కాపాడుకోవాలి. అందువల్ల, ప్రయాసకు సరిపడ ఫలితం ఉండదు. మీకు తెలుసు ముఖ్యంగా మతాలయొక్క స్థాపన తరువాత, ఒకరికి దేవాలయంలో కూర్చొని ధ్యానం చేసే సమయంలో లేక ఏకాంత కృషి చేసినప్పుడు ఆహారమూ మరియు టీ సరఫరా చేయబడేది అని. అది ఈ విషయాన్ని కలుపుకోదు. అతి ముఖ్యంగా, మనం సామాన్య మానవ సమాజం మధ్య కృషి సాధన చేస్తాం. మీరు ఈ పద్ధతిని ఉపయోగించవలసిన అవసరం ఏ మాత్రమూ లేదు. దీనికి అదనంగా, మీ యొక్క సాధన పాఠశాల దీన్ని కలుపుకొని ఉండకపోతే, మీరు క్రమరహితంగా ఏదో ఒకటి ఇష్టం వచ్చినట్లుగా చేయకూడదు. మీరు నిజంగానే *బీగూ* ని సాధన చెయ్యాలి అనుకుంటే, ఎలాగైతేనేం, మీరు అలాగే కానివ్వండి. నాకు తెలిసినంతవరకు, సాధారణంగా ఒక గురువు ఒక ఉన్నతస్థాయి సాధన స్వచ్ఛంగా బోధిస్తే మరియు స్వచ్ఛంగా శిష్యుడికి మార్గదర్శకం చేస్తే, మరియు ఒకరి పాఠశాల అనేది *బీగూ* ను కలిగి ఉంటే, ఇలాంటి ఉత్పాతం ఏర్పడవచ్చు. ఏది ఏమైనప్పటికీ, ఒకరు దీన్ని జనం మధ్య ప్రచారం చేయకూడదు; ఒకరు సర్వసాధారణంగా దాన్ని రహస్యంగానో లేక ఏకాంతంలోనో సాధన చేయడానికి శిష్యుడిని తీసుకుని వెళ్లిపోతారు.

ఇప్పుడు *బీగూ* ని బోధించే *ఛిగొంగ్* గురువులు కూడా ఉన్నారు. *బీగూ* అనేది జరిగిందా? చివరికి, నిజంగా జరగలేదు. దాంతో సఫలత ఎవరు పొందారు? నేను ఆసుపత్రి పాలు అయిన వాళ్లను, మరియు చాలామంది మనుషుల జీవితాలు ప్రమాదంలో ఉండగా చూసాను. మరి, అక్కడ ఇటువంటి పరిస్థితి ఎందుకు ఉంది? *బీగూ* అనే ఉత్పాతం ఉందా లేదా? అవును, అది ఉంది. ఏది ఏమైనప్పటికీ, ఇక్కడ ఒక విషయం ఉంది: క్రమరహితంగా మన సామాన్య మానవ సమాజ పరిస్థితులను చెడగొట్టడానికి ఎవ్వరికీ అనుమతి లేదు–దాన్ని భంగ పరచడానికి అనుమతించబడదు. దేశం మొత్తం మీద తినడం మరియు తాగడం అవసరం లేనివాళ్లు ఎంతమంది ఉంటారో చెప్పనవసరమే లేదు, చాంగ్ చున్ ప్రదేశంలో మనుషులు తాగడం తినడం అవసరం లేకపోతే అది విషయాలను ఎంతో సులభతరం చేస్తుందని నేను చెప్పగలను! మనం ఆహారం వండడాన్ని గురించి చింతించనవసరం లేదు. రైతులు పొలాల్లో చాలా చెమటోడ్చి పనిచేస్తారు, ఇప్పుడు ఎవ్వరూ తిండి తిననవసరం లేదు. అది నిజంగానే విషయాలను చాలా సులభతరం చేయగలదు, ఎందుకంటే మనుషులు తిండి తినవలసిన అవసరం లేకుండా కేవలం పనే చేస్తారు. అది ఎలా అనుమతించబడగలదు? అది మానవ సమాజం అవుతుందా? అది కచ్చితంగా నిషిద్ధమైంది, ఎందుకంటే మానవ సమాజంతో అంత పెద్ద-ఎత్తు జోక్యం అనేది అనుమతించబడదు కాబట్టి.

కొంతమంది *ఛిగొంగ్* గురువులు *బీగూ* బోధించినప్పుడు, చాలామంది జీవితాలు అపాయంలో పడ్డాయి. కొంతమంది కేవలం *బీగూ* ని యత్నించాలనే బంధంతో ఉంటారు, అయినప్పటికి ఈ బంధం తొలగించబడలేదు, మామూలు మనుషుల అనేకమైన ఇతర బంధాల మధ్య. ఏదైనా రుచికరమైన ఆహారాన్ని చూసినప్పుడు అటువంటి ఒక వ్యక్తియొక్క నోరు ఊరుతూ ఉంటుంది. ఒక్కసారి ఈ కోరిక ప్రేరేపించబడింది అంటే, అతను దాన్ని నియంత్రణ చేసుకోలేడు మరియు దాన్ని తినాలని ఆత్రపడిపోతాడు. అతడి ఆకలి పెరిగినప్పుడు, అతడికి తినాలనిపిస్తుంది; లేకపోతే అతడికి ఆకలౌతుంది. ఏది ఏమైనప్పటికీ, అతడు తిండి తిన్నాడంటే వాంతులు చేసుకుంటాడు. అతడు తినలేడు కాబట్టి, అతడు ఎంతో తత్తర పడతాడు మరియు చాలా భయపడిపోతాడు. చాలామంది ఆసుపత్రుల పాలయ్యారు, వాస్తవానికి, చాలామంది జీవితాలు అపాయంలో పడ్డాయి. నా గురించి వెతికి నన్ను వాళ్ళ యొక్క గందరగోళాన్ని సరిచేయమని అడిగే వాళ్ళు కూడా కొంతమంది ఉన్నారు, మరియు అది చేయడానికి నేను సిద్ధంగా లేను. కొంతమంది *ఛిగొంగ్* గురువులు ఊరికే విషయాలను బాధ్యతారహితంగా చేస్తారు. వాళ్ళ కోసం ఈ సమస్యలను తీర్చడానికి ఎవ్వరూ సిద్ధంగా లేరు.

దీనికి తోడు, *బీగూ* సాధన చేస్తూ మీరు సమస్యల్లో ఇరుక్కుంటే, ఇది మీ స్వంత యత్నం నుండే కద జరిగింది? మేం చెప్పాం ఇలాంటి ఉత్పాతాలు ఉంటాయని, కాని అవి అలా-చెప్పబడిన "ఉన్నత స్థాయి స్థితి" లేక అలా-పిలవబడే "ప్రత్యేకమైన ప్రతిచర్యలు" కాదు. ఇది కేవలం ఒక ప్రత్యేకమైన పరిస్థితుల్లో ఉపయోగించబడే సాధన పద్ధతి, అందుకే దీన్ని విస్తారంగా ప్రచారం చేయకూడదు. అధిక సంఖ్యాక జనం *బీగూ* వెంటబడి మరియు దాన్ని అలా పిలవబడే *బీగూ* లేక మధ్యస్థ *బీగూ*, మరియు దానికి విభిన్న స్థాయుల్లోని శ్రేణులను ఇస్తారు. కొంతమంది తాము కేవలం నీరు తాగవలసిన అవసరమే ఉంది అంటారు, అలాగే ఇంకొంత మంది తాము కేవలం పండ్లు తింటే చాలని ప్రకటించుకుంటారు. ఇవన్నీ బూటకపు *బీగూ*, మరియు సమయం గడుస్తున్న కొద్ది, అవి విఫలం కావలసిందే. ఒక స్వచ్ఛమైన సాధకుడు తినకుండా తాగకుండా గుహల్లో నివసిస్తాడు–అదే నిజమైన *బీగూ* అంటే.

ఛి దొంగిలించడం

ఛి దొంగిలించడాన్ని గురించి మాట్లాడినప్పుడు, ఏదో ఒక పులి గురించి మాట్లాడినట్టు కొంత మందికి ముఖం పాలిపోతుంది, మరియు వాళ్ళు *ఛిగొంగ్* సాధన చేయడానికి మరీ భయపడిపోతారు. కృషి ఉన్మాదం, ఛి దొంగిలించడం మొదలగువాటి గురించి వినిపించే పుకార్లు కారణంగా, కృషి సాధకుల సమాజంలో చాలామంది సాధన చేయడానికి లేక తెలుసుకొనే ప్రయత్నం చేయడానికి మరీ భయపడిపోతారు. ఈ దృక్పథాలు లేకపోతే, బహుశ ఇంకా ఎక్కువ మంది *ఛిగొంగ్* సాధన చేసేవారేమో. అయినప్పటికి అధమమైన షిన్ షింగ్ కలిగి ఉన్న *ఛిగొంగ్* గురువులు ఉన్నారు వీళ్ళు ప్రత్యేకంగా ఈ విషయాలనే బోధిస్తారు. అది కృషి సాధకుల సమాజాన్ని ఎంతో గందరగోళం చేసేస్తుంది. నిజానికి, ఇది వాళ్ళు వర్ణించినంత భయంకరమైనది కాదు. మేము చెప్పాము ఛి అనేది కేవలం ఛి అని, మీరు దీన్ని "మిశ్రమ మౌలికమైన ఛి" మరియు ఆ ఛి ఈ ఛి, అని పిలిచినా గాని. ఒక మనిషి యొక్క శరీరం ఛి ని కలిగి ఉన్నంత కాలం, అతడు చికిత్సలు మరియు దృఢత్వం స్థాయిలోనే ఉంటాడు మరియు ఇంకా ఒక సాధకుడు కాడు. అతడికి ఛి ఉన్నంత కాలం, అతని శరీరం అత్యున్నతంగా శుద్ధి చేయబడలేదు మరియు ఇంకా వ్యాధిగ్రస్తమైన ఛి కలిగి ఉన్నాడని అర్థం—ఇది మాత్రం తప్పనిసరి. ఛి దొంగిలించే వ్యక్తి కూడా ఛి స్థాయిలోనే ఉన్నాడు. మన సాధకుల్లో, ఆ అశుద్ధమైన ఛి ఎవరికి కావాలి? ఒక సాధకుడు-కాని వాడి ఛి అనేది ఎంతో అశుద్ధం, అది *ఛిగొంగ్* సాధన ద్వారా కొంత కాంతివంతం అయినప్పటికి. అందుకే అనారోగ్యం ఉన్న ప్రదేశం

అధిక-సాంద్రత గల నల్లని పదార్థంయొక్క చాలా పెద్ద సమూహాన్ని చూపిస్తుంది. సాధన కొనసాగించడం ద్వారా, ఆ వ్యక్తి నిజంగానే వ్యాధి నయం చేసుకొని దృఢంగా తయారైతే, అతని ఛి క్రమంగా పసుపు రంగులోకి మారుతుంది. అతను ఇంకా సాధన చేస్తూ ముందుకు పోతే, ఆ వ్యాధి నిజంగానే నయం అవుతుంది, మరియు అతని ఛి కూడా అదృశ్యం అయిపోతుంది. అతడు పాల-తెలుపు శరీరంయొక్క స్థితికి చేరుకుంటాడు.

దీని ద్వారా చెప్పేది ఏమిటంటే, ఒకరికి ఛి ఉందంటే, వాళ్ళకి ఇంకా వ్యాధులు ఉన్నాయని అర్థం. మనం సాధకులము—మనకు సాధనలో ఛి తో ఏం పనుంటుంది? మన స్వంత శరీరాలు శుద్ధి చేయబడాల్సి ఉంది. మనకు ఆ అశుద్ధమైన ఛి ఎందుకు కావాలి? ససేమిరా వద్దు. ఛి కావాలనుకునే వ్యక్తి ఇంకా ఛి స్థాయిలోనే ఉంటాడు. ఛి స్థాయిలోనే ఉండడం కారణంగా, అతడు మంచి ఛి కి మరియు చెడ్డ ఛి కి ఉన్న వ్యత్యాసాన్ని కనుక్కోలేడు, ఎందుకంటే అతడికి ఆ సామర్థ్యం లేదు కాబట్టి. మీ శరీరంయొక్క *దన్ త్యేన్* లో ఉన్న స్వచ్ఛమైన ఛి అతని చేత తీసుకోబడదు ఎందుకంటే ఆ మౌలికమైన ఛి అనేది కేవలం ఉన్నత స్థాయి సామర్థ్యాలు ఉన్నవాళ్లు చేతనే తీయబడగలదు. మీ శరీరంలో ఉన్న అశుద్ధమైన ఛి విషయానికి వస్తే, దాన్ని దొంగిలించుకోమనండి—అది పెద్ద విషయమేమీ కాదు. సాధన క్రమంలో, నన్ను నేను ఛి చేత నింపుకోవాలనుకుంటే, కేవలం దాని గురించి ఆలోచించడం ద్వారానే, కొంత సమయంలోనే నా పొట్ట అంతా దాంతో నిండిపోతుంది.

ధావో పాఠశాల నిలబడి చేసే *టియన్ జి జ్వాంగ్* [3] అనే వ్యాయామాన్ని బోధిస్తుంది అలాగే బుద్ధ పాఠశాల తల పైభాగం నుండి ఛి పోయడాన్ని బోధిస్తుంది. ఈ విశ్వంలో రోజు మిమ్మల్ని మీరు నింపుకోడానికి ఎంతో ఛి ఉంది. *లావొగొంగ్* బిందువు మరియు *బాయ్ హ్వా* [4] బిందువు తెరుచుకొని ఉండగా, *దన్ త్యేన్* మీద ధ్యానం ఉంచుతూ మిమ్మల్ని మీరు మీ చేతులద్వారా ఛి తో నింపుకోవచ్చు. కొంత సమయంలోనే మీరు దాంతో నిండిపోతారు. మీరు ఎంత ఎక్కువగా ఛి తో నిండిపోయినా గాని, దానివల్ల ఉపయోగం ఏముంది? కొంతమంది ఎంతగానో ఛి సాధన చేసిన తరువాత, వాళ్ళ వేళ్లు మరియు

[3] టియన్ జి జ్వాంగ్ (tyen-dzz jwahng)—ధావో పాఠశాలలో ఒక విదమైన నిలబడి చేసే వ్యాయామం.

[4] బాయ్ హ్వా (buy-hway)—ఒకరి తల శిఖరం మీద ఉన్న ఆక్యుపంక్చర్ బిందువు.

శరీరము ఉబ్బిపోయినట్టుగా అనిపిస్తుంది. ఇతరులు అటువంటి మనిషి దగ్గరకు వచ్చినప్పుడు, అతని చుట్టూ ఒక క్షేత్రం ఉన్నట్టు వాళ్ళకి అనిపిస్తుంది: "వావ్, నువ్వు నిజంగా ఎంతో బాగా సాధన చేసావు." అది ఏమీ కాదని నేను చెప్పగలను. మీ *గొంగ్* ఎక్కడుంది? ఇది ఇంకా ఛి యొక్క సాధనే, ఒకరికి ఎంత ఛి ఉన్నా గాని ఇది *గొంగ్* ను భర్తీ చేయలేదు. ఛి సాధన చేయడం అనే దాని లక్ష్యం ఒకరి శరీరంలో ఉన్న ఛి బయట నుండి మంచి ఛి తో మార్పిడి చేసుకోవడమే, మరియు శరీరాన్ని శుద్ధి చేసుకోవడం. ఒకరు ఛి దేని కోసం సేకరించుకుంటారు? ఈ స్థాయిలో, ఎటువంటి మౌలికమైన మార్పు అనేది లేకుండా, ఛి ఇంకా *గొంగ్* కాదు. మీరు ఎంత ఛి దొంగిలించినా గాని, మీరు ఒక ఛి తో నిండిన సంచి తప్ప ఇంకేమీ కారు. దానికి ఎటువంటి ఉపయోగం ఉంది? అది ఇంకా ఆ ఉన్నత-శక్తి పదార్థంగా రూపాంతరం చెందలేదు. అందుకే, మీరు దేని గురించి భయపడుతున్నారు? అతడు నిజంగానే ఛి దొంగిలించాలి అని అనుకుంటే దొంగిలించుకోనివ్వండి.

దాని గురించి ఆలోచించండి, అందరు: మీ శరీరంలో ఛి ఉంటే, దానికి వ్యాధులు ఉంటాయి. అప్పుడు, ఆ వ్యక్తి మీ ఛి దొంగిలించినప్పుడు, అతడు మీ రోగగ్రస్త ఛి కూడా దొంగిలించడం లేదా? అతను ఆ విషయాల్లో వ్యత్యాసాన్ని అస్సలు కనుక్కోలేడు, ఎందుకంటే ఎవరికైతే ఛి కావాలో వాళ్ళు కూడా ఛి స్థాయిలోనే ఉండి ఎటువంటి శక్తి-సామర్థ్యాలు కలిగి ఉండరు. ఒక వ్యక్తి ఎవరికైతే *గొంగ్* ఉంటుందో అతడికి ఛి అనేది అవసరం లేదు–అందులో మాత్రం అనుమానం లేదు. మీరు దాన్ని నమ్మకపోతే, మనం ఒక ప్రయోగం చేయవచ్చు. ఒక వ్యక్తి నిజంగానే మీ ఛి దొంగిలించాలి అనుకుంటే, మీరు అక్కడ నిలబడి అతడ్ని దొంగిలించుకోనివ్వండి. మీరు మీ మనసును విశ్వం నుండి ఛి తో మీ శరీరాన్ని నింపడం మీద కేంద్రీకరించవచ్చు అతడు మీ వెనుక నుండి మీ ఛి ని దొంగిలిస్తూ ఉండగా. మీరే చూస్తారు అది ఎంత మంచి బేరమో, ఎందుకంటే అది మీ శరీరంయొక్క శుద్ధి ప్రక్రియను త్వరితం చేస్తుంది కాబట్టి, మరియు మీరు మీ శరీరం నుండి ఛి నింపుకోడం ఖాళీ చేయడం లాంటివి చేయనవసరం లేదు. ఎందుకంటే అతడు చెడు ఆలోచన కలిగి ఉండి ఇతరుల నుండి ఏదో దొంగిలిస్తున్నాడు కాబట్టి, అతడు ఏదో మంచిది కాని దాన్ని దొంగిలించినప్పటికీ, అతడు డ ను పోగొట్టుకునే ఒక కార్యం చేశాడు. అందువల్ల, అతడు మీకు డ ఇస్తాడు. అది ఒక వలయాన్ని ఏర్పరుస్తుంది ఎలా అంటే అతడు మీ ఛి ఇక్కడ తీసుకుంటూ ఉండగా, అక్కడ మీకు డ ఇస్తూ ఉంటాడు. ఛి దొంగిలించే ఆ వ్యక్తికి ఇది తెలీదు—అతడికి అది తెలిసుంటే, అది చేయడానికి అతడు సాహసం చేయడు!

ఛి దొంగతనం చేసే ఆ మనుషులు అందరి ముఖాలు నీలం రంగులో ఉంటాయి, మరియు

వాళ్ళందరిదీ ఇదే దారి. చాలామంది ఎవరయితే *చిగొంగ్* సాధన కోసం పార్కులకి వెళ్తారో వాళ్ళు వ్యాధులను నిర్మూలించాలని ఆశపడతారు, మరియు వాళ్ళకి అన్ని రకాల వ్యాధులు ఉంటాయి. ఒకరి వ్యాధులను నయం చేస్తున్నప్పుడు, ఒకరు తప్పకుండా వ్యాధిగ్రస్త ఛి విసర్జించడానికి ప్రయత్నం చెయ్యాలి. అయితే ఒక వ్యక్తి ఎవరయితే ఛి దొంగిలిస్తాడో అతడు ఛి విసర్జించడు మరియు అన్ని రకాల వ్యాధిగ్రస్త ఛి అతడి శరీరం అంతటా సేకరిస్తాడు. అతని శరీర అంతర్భాగం కూడా చాలా నల్లగా అయిపోతుంది. అతడు ఎల్లప్పుడూ *డ* ను పోగొట్టుకుంటూనే ఉంటాడు కాబట్టి, అతని స్వరూపం మొత్తం నల్లగా ఉంటుంది. ఒక పెద్ద కర్మ క్షేత్రంతో మరియు *డ* యొక్క గొప్ప నష్టంతో, అతడు లోపలా బయటా నల్లగా అయిపోతాడు. ఛి ని దొంగతనం చేసే ఆ వ్యక్తి తనకి తాను ఈ మార్పుకు లోనవడం తెలుసుకోగలిగితే మరియు ఈ మూర్ఖపు పని చేసి ఇతరులకు *డ* ఇస్తున్నట్టు గ్రహించినట్టైతే, అతడు ఎట్టి పరిస్థితుల్లోను అది చేయడు.

కొంతమంది ఛి గురించి అవసరమైన దానికంటే ఎక్కువగా చేసి చెబుతారు: "నువ్వు అమెరికాలో ఉంటే, నేను ప్రసరింపజేసే ఛి నువ్వు అందుకోగలవు." "నువ్వు గోడకు అవతలి వైపు వేచి ఉండవచ్చు, మరియు నువ్వు నేను ప్రసరింపజేసిన ఛి అందుకుంటావు." కొంతమంది చాలా సున్నితంగా ఉంటారు మరియు ఛి ప్రసరింపజేసినప్పుడు దాన్ని పసిగట్ట గలుగుతారు. కాని ఛి ఈ పరిమాణంలో ప్రయాణం చేయదు. అది ఇంకొక పరిమాణంలో కదులుతుంది ఎక్కడైతే అటువంటి గోడ అనేది లేదో. ఒక *చిగొంగ్* గురువు ఒక బహిరంగ ప్రదేశంలో ఛి పంపించినప్పుడు మీకు ఎందుకు ఏమీ అనిపించదు? ఇతర పరిమాణంలో అక్కడ ఒక విభాగిని ఉంటుంది కాబట్టి. ఆ విధంగా, ఛి కి జనం వర్ణించినంతగా చొచ్చుకుపోయే శక్తి అనేది ఉండదు.

నిజంగా పని చేసేది ఏమిటంటే *గొంగ్* ఒక్కటే. ఒక సాధకుడు *గొంగ్* ను ప్రసరింప చేయగలిగినప్పుడు, అతడు లేక ఆమెకు ఇకపై ఛి అనేది ఉండదు మరియు ఉన్నత-శక్తి పదార్థాన్ని పంచగలుగుతారు, దివ్య దృష్టి ద్వారా ఇది కాంతి స్వరూపంలో చూడబడుతుంది. ఇది ఇంకొక వ్యక్తిని చేరుకున్నప్పుడు, ఆ వ్యక్తికి వెచ్చదనం అనిపించేలా చేస్తుంది; ఒక సామాన్య మానవుడిని అది నియంత్రించ గలదు. ఏది ఏమైనా, అది వ్యాధులను నయం చేసే లక్ష్యాన్ని పూర్తిగా సాధించలేదు, ఎందుకంటే అది కేవలం అణచివేసే ప్రభావమే కలిగి ఉంటుంది కాబట్టి. నిజంగా వ్యాధులకు చికిత్స చెయ్యాలంటే, అతీంద్రియ సామర్థ్యాలు తప్పనిసరిగా ఉండాల్సిందే. ప్రతి వ్యాధికి ఒక ప్రత్యేకమైన అతీంద్రియ సామర్థ్యం ఉంది. ఎంతో సూక్ష్మ స్థాయిలో, *గొంగ్* యొక్క ప్రతి సూక్ష్మ పదార్థమూ మీ స్వంత ప్రతిరూపాన్ని ఆపాదించుకుంటుంది. అది మనుషులను గుర్తు పట్టగలదు

మరియు తెలివి కలిగి ఉంటుంది, ఎందుకంటే ఇది ఉన్నత-శక్తి పదార్థం కాబట్టి. ఎవరైనా దీన్ని దొంగిలిస్తే, అది అక్కడ ఎలా ఉండగలదు? అది అక్కడ ఉండదు మరియు అక్కడ ఉంచడం అనేది సాధ్యం కాదు, ఎందుకంటే అది ఆ వ్యక్తి యొక్క స్వంత సొత్తు కాదు కాబట్టి. అందరు నిజమైన సాధకుల విషయానికి వస్తే, వాళ్ళు *గొంగ* అభివృద్ధి చేసుకున్న తరువాత వాళ్ళ గురువుల చేత రక్షణ కలిగి ఉంటారు. మీ గురువు మీరు చేస్తున్నది అంతా చూస్తూ ఉంటాడు. మీరు ఇంకొక వ్యక్తి దగ్గర నుండి విషయాలను తీసుకోవాలని ప్రయత్నం చేస్తే, ఆ వ్యక్తియొక్క గురువు కూడా దాన్ని జరగనివ్వడు.

ఛి సేకరించడం

ఉన్నత స్థాయిలలో కృషి సాధన బోధించడంలో, ఛి దొంగిలించడం మరియు ఛి సేకరించడం లాంటి విషయాలు పరిష్కరించడంలో అందరికి సహాయం చేయము. ఇది ఎందుకంటే నాకు కృషి సాధనల ప్రతిష్ట తిరిగి నిలబెట్టాలని మరియు కొన్ని మంచి కార్యాలు చెయ్యాలనే ఉద్దేశ్యం ఇంకా ఉంది కాబట్టి. అటువంటి చెడు ఉత్పాతాలను నేను బహిర్గతం చేస్తాను, వేటినైతే గతంలో ఎవ్వరూ సంబోధించ లేదో. మీరు అందరు ఇది తెలుసుకోవాలని నేను అనుకుంటున్నాను ఎందుకంటే ఈ విధంగానైన కొంతమంది మనుషులు ఎల్లకాలం చెడు కార్యాలే చేయకుండా ఉంటారని. *ఛిగొంగ* యొక్క సత్యం తెలియని వాళ్ళు కొంతమంది ఎప్పుడూ దాని గురించి మాట్లాడటానికి భయపడ్డారు.

విశ్వంలో ఛి సమృద్ధిగా ఉంది. కొంతమంది దివ్యమైన *యాంగ్ ఛి* మరియు ఐహిక *యిన్ ఛి* గురించి మాట్లాడుతారు. మీరు కూడా ఈ విశ్వంలో ఒక మూలకం కాబట్టి, మీరు వెళ్లి ఛి పోగు చేసుకోవచ్చు. కాని కొంతమంది విశ్వంలో ఛి సేకరించరు. వాళ్ళు మొక్కలనుండి ఛి సేకరించడం జనానికి నేర్పడంలో నైపుణ్యం సంపాదిస్తారు. వాళ్ళు తమ అనుభవాన్ని క్రోడీకరించారు కూడా: ఈ ఛి ఎప్పుడు ఎలా సేకరించాలి, రావిచెట్టు యొక్క ఛి తెల్లగా ఉంటుంది, లేక దేవదారు వృక్షం యొక్క ఛి పసుపు రంగులో ఉంటుంది. కొంతమంది ఇలా కూడా ప్రకటన చేస్తారు: “మా ఇంటి ముందు ఒక చెట్టు ఉంది. నేను దాని ఛి సేకరిస్తే అది చనిపోయింది.” ఇది ఏ రకమైన సామర్థ్యం? అది ఒక చెడు కార్యం కాదా? మన అందరికి తెలిసిన విషయం ఏమిటంటే మనం నిజంగా కృషి సాధన చేసినప్పుడు, మనకు సాత్వికమైన సందేశాలు మరియు విశ్వంయొక్క లక్షణాలను సమీకరించుకోవడం అనేది కావాలి. మీరు షాన్ యొక్క సాధన చెయ్యాలి కద? విశ్వంయొక్క లక్షణాలు జెన్, షాన్, రెన్ లను

సమీకరించుకోవాలంటే, ఒకరు తప్పక షాన్ సాధన చెయ్యాలి. మీరు ఎప్పుడూ చెడు కార్యాలే చేస్తే, మీరు *గొంగ్* ఎలా పెంచుకోగలరు? మీ వ్యాధి ఎలా నయం అవుతుంది? ఇది మన సాధకులు చేయవలసినదానికి వ్యతిరేకం కాదా? అది కూడా జీవులను చంపడం మరియు చెడు కార్యాలు చేయడమే! ఎవరో ఒకరు అనవచ్చు: "మీరు ఎంత ఎక్కువగా చెబితే, అది అంత ఊహించలేని విధంగా ఉంది–ఒక జంతువుని చంపడం అనేది ఒక ప్రాణిని చంపడం, మరియు ఒక మొక్కను చంపడం కూడా ఒక ప్రాణిని చంపడమే." నిజానికి, అది అంతే. బౌద్ధమతం సంసారాన్ని గురించి మాట్లాడింది. మీరు సంసార చక్రంలో ఒక మొక్కగా పునర్జన్మ పొంది ఉండవచ్చు. బౌద్ధమతంలో ఇలాగే చెప్పబడింది. ఇక్కడ మనం దాని గురించి అలా మాట్లాడం, కాని మేము అందరికి చెట్లు కూడా ప్రాణులని చెబుతాం. వాటికి కేవలం ప్రాణం ఉండడమే కాదు, వాటికి ఎంతో ఉన్నత-స్థాయి ఆలోచన క్రియ కూడా ఉంటుంది.

ఉదాహరణకి, అమెరికాలో ఒక వ్యక్తి ఉన్నాడు ఇతడు ఎలక్ట్రానిక్ పరిశోధనల్లో నైపుణ్యాన్ని సాధించాడు మరియు ఇతరులకు అబద్ధాలను పసిగట్టే పరికరాన్ని ఎలా ఉపయోగించాలో నేర్పిస్తాడు. ఒక రోజు, అతనికి అకస్మాత్తుగా ఒక ఆలోచన తట్టింది. అబద్ధాలు పసిగట్టే పరికరం యొక్క రెండు చివర్లను ఒక తొట్లో ఉన్న డ్రాగన్ మొక్కకి తగిలించాడు మరియు దాని వేర్లకీ నీళ్ళు పోశాడు. అప్పుడు అతను అబద్ధాలు పసిగట్టే పరికరంయొక్క ఎలక్ట్రానిక్ పెన్ను వెంటనే ఒక వక్ర రేఖను గీయడం గమనించాడు. ఈ రేఖ మానవ మెదడు ఒక క్షణికమైన ఉత్సాహం లేక ఆనందం పొందినప్పుడు గీయబడే గీతను పోలి ఉంది. ఆ క్షణంలో అతడు ఆశ్చర్యపోయాడు. ఒక మొక్కకి భావాలు ఎలా ఉండగలవు? అతడికి: "మొక్కలకు భావాలు ఉన్నాయి!" అని వీధుల్లో పడి కేకలు పెట్టాలి అనిపించింది. ఈ సంఘటన ద్వారా జ్ఞానోదయం పొంది, అతను ఈ రంగంలో పరిశోధనలను కొనసాగించాడు మరియు అనేకమైన ప్రయోగాలు చేశాడు.

ఒకసారి అతడు రెండు మొక్కలను ఒక దగ్గర ఉంచాడు మరియు తన విద్యార్థుల్లో ఒకరిని ఒక మొక్కని ఇంకొక మొక్క ముందే తొక్కి చంపేయమని అడిగాడు. ఆ తరువాత ఆ రెండో మొక్కను ఒక గదిలోకి తీసుకువెళ్లి దాన్ని అబద్ధాలు పసిగట్టే పరికరానికి తగిలించాడు. అతడు తన అయిదుగురు శిష్యులను ఒకరి తరవాత ఒకర్ని గదిలోకి రమ్మని అడిగాడు. మొదటి నలుగురు విద్యార్థులు గదిలోకి వచ్చినప్పుడు మొక్క దగ్గర నుండి ఎటువంటి ప్రతిస్పందన లేదు. ఐదవ విద్యార్థి—ఎవరైతే మొక్కను నాశనం చేశాడో—గదిలోకి ప్రవేశించినప్పుడు, అతడు మొక్క దగ్గరకు నడవక ముందే,

ఆ ఎలక్ట్రానిక్ కలం వేగంగా ఒక వక్ర రేఖను గీసింది ఈ గీత కేవలం ఒక వ్యక్తి భయపడినప్పుడే ప్రత్యక్షం అవుతుంది. అతడు నిజంగానే ఆశ్చర్యపోయాడు! ఈ సంఘటన చాలా ముఖ్యమైన విషయాన్ని సూచిస్తుంది: మనం ఎల్లప్పుడూ మానవుడు ఒక ఉన్నత-స్థాయి జీవి విషయాలను పసిగట్ట గలిగే జ్ఞానేంద్రియ కార్య సంగ్రహం కలిగి ఉన్నవాడు అని మరియు విషయాలను విశ్లేషించగలిగే ఒక మెదడు గల వాడని నమ్ముతాం. మొక్కలు విషయాలను ఎలా గ్రహించగలవు? ఇది వాటికి కూడా జ్ఞానేంద్రియాలు ఉన్నాయన్న విషయాన్ని సూచించడం లేదా? గతంలో, ఎవరైనా మొక్కలకి జ్ఞానేంద్రియాలు, ఆలోచించే మెదడు, భావాలు, మరియు మనుషులను గుర్తించగలిగే శక్తి ఉన్నాయని అంటే, ఈ వ్యక్తి మూఢనమ్మకాలు ఉన్న వాడిగా పిలవబడేవాడు. వీటికి అదనంగా, మొక్కలు కొన్ని విషయాల్లో ఈనాటి మనుషులను కూడా దాటేసినట్టు ఉన్న ఆధారాలు కనిపిస్తున్నాయి.

ఒక రోజు అతడు ఒక మొక్కకి ఒక అబద్దాలను పసిగట్టే పరికరాన్ని తగిలించి ఆలోచించడం మొదలు పెట్టాడు: "నేను ఎటువంటి ప్రయోగం చేయను? దాని ఆకులకు నిప్పు పెట్టి చూద్దాం అది ఎలా స్పందిస్తుందో." ఈ ఆలోచనతో—ఆ ఆకులను కాల్చక ముందే—ఎలక్ట్రానిక్ పెన్ను వేగంగా ఒక వక్ర రేఖను గీసింది ఇది కేవలం ఒకరు రక్షించమని కేక పెట్టినప్పుడు గీసే గీతకు సమానం. ఈ అతి జ్ఞానేంద్రియ కార్యాన్ని గతంలో మనసును చదవడం అనే వాళ్ళు; ఇది ఒక అంతర్గతమైన మానవ కార్య సంగ్రాహక మరియు అది ఒక స్వాభావికమైన సామర్థ్యం. అయినప్పటికి ఈ రోజు మానవాళి అంతా కలుషితం అయిపోయింది. వాటిని తిరిగి పొందడానికి, మీరు మొదటి నుండి కృషి సాధన చెయ్యాలి మరియు మీ యొక్క మౌలికమైన, నిజ స్థితికి లేక మీ అసలైన స్వభావానికి తిరిగి చేరుకోవాలి. అయినా గాని మొక్కలకు అవి ఉన్నాయి, మరియు దానికి మీ మనసులో ఏముందో కూడా తెలుసు. ఇది చాలా ఊహించలేని విషయంగా అనిపిస్తుంది, కాని ఇది ప్రత్యక్షంగా ఒక శాస్త్రీయ ప్రయోగం. అతడు విభిన్నమైన ప్రయోగాలు చేశాడు, దూర-ప్రాంతాల్లో పరోక్ష నియంత్రణల సామర్థ్యాల మీద కూడా కలుపుకొని. అతడి పత్రాలు ప్రచురించబడిన తరువాత, ప్రపంచం అంతటా చాలా సంచలనాన్ని సృష్టించాయి.

విభిన్నమైన దేశాల్లో ఉన్న వృక్ష శాస్త్రజ్ఞులు మన దేశంలో ఉన్న వాళ్లని కూడా కలుపుకొని ఈ క్షేత్రంలో పరిశోధనలను ఆరంభించారు, మరియు ఇది ఇకపై ఏదో ఒక మూఢనమ్మకంగా పరిగణించబడడం లేదు. ఇంతకు ముందు రోజు నేను మన మానవాళి చేత అనుభవించబడినది, ఆవిష్కరించబడినది, మరియు కనుగొనబడినది మన ప్రస్తుత పాఠ్య పుస్తకాలను

మార్చివేయడానికి సరిపోతుంది అని చెప్పాను. సాంప్రదాయకమైన మనస్తత్వాల ప్రభావం కారణంగా, ఏమైనప్పటికీ, మనుషులు వాటిని అంగీకరించడానికి వెనుకాడుతున్నారు. ఈ విషయాలను క్రమబద్ధంగా అమర్చడం కూడా ఎవ్వరూ చేయడం లేదు.

ఈశాన్యంలో ఉన్న ఒక పార్కులో, ఒక దేవదారు వృక్షాల సమూహం చనిపోయి ఉండడాన్ని గమనించాను. కొంతమంది అక్కడ ఎటువంటి *ఛిగొంగ్* సాధన చేస్తున్నారో కూడా ఎవ్వరికీ తెలీదు: వాళ్ళు నేలమీద అంతా పొర్లిన ఆ తరువాత ఛి సేకరించేవాళ్లు ఒక వైపుకి కాళ్లు మరియు ఇంకొక వైపుకి చేతులు ఉంచి. ఆ తరువాత తొందరలోనే అక్కడి దేవదారు వృక్షాలన్నీ పసుపు రంగులోకి మారి చనిపోయాయి. వాళ్ళు చేసింది మంచి పనా చెడ్డ పనా? మన సాధకుల దృష్టిలో, అది జీవుల్ని చంపడమే. మీరు ఒక సాధకుడు. ఆ విధంగా, క్రమంగా విశ్వంయొక్క లక్షణాలకు సమీకరించుకొని మరియు మీ యొక్క ఆ చెడు విషయాలను విసర్జించి, మీరు ఒక మంచి మనిషిగా ఉండాల్సి ఉంది. ఒక సామాన్య మానవుడి దృక్పథం నుండి, కూడా, అది ఒక మంచి పని కాదు. అది ప్రజల సొమ్ము యొక్క దుర్వినియోగం, మరియు పచ్చని వృక్ష సంపద మరియు పర్యావరణ వ్యవస్థయొక్క సమతుల్యాన్ని విధ్వంసం చేయడం. ఏ దృక్పథం నుండి అయినా గాని అది ఒక మంచి కార్యం కాదు. ఈ విశ్వంలో సమృద్ధిగా ఛి ఉంది, మీకు ఎంత కావాలంటే అంత పోగుజేసుకోవచ్చు. కొంతమంది మనుషులుకి ఎంతో ఎక్కువ శక్తి ఉంటుంది. కొంత స్థాయిలో సాధన చేసిన తరువాత, వాళ్ళు నిజంగానే ఒక్కసారి చేయి ఊపడం ద్వారా ఒక విస్తారమైన ప్రదేశంలో ఉన్న మొక్కల యొక్క ఛి ని సేకరించగలరు. అయినప్పటికీ, అది ఛి తప్ప ఇంకేమీ కాదు. దాన్ని ఎవరు ఎంత మొత్తం సేకరించినా గాని, దానివల్ల ప్రయోజనం ఏముంది? కొంతమంది మనుషులు పార్కుకి వెళ్లినప్పుడు, వాళ్ళు ఇంకే పని చేయరు. ఒకరు ప్రకటిస్తారు: "నేను *ఛిగొంగ్* సాధన చేయనవసరం లేదు. నేను అటూ ఇటూ తిరుగుతూ ఛి పోగు చేసుకుంటే చాలు, దాంతో నా సాధన పూర్తి అవుతుంది. కేవలం ఛి తెచ్చుకుంటేనే చాలు." వాళ్ళు అనుకుంటారు ఆ ఛి అంటే *గొంగ్* అని. మనుషులు ఈ వ్యక్తికి దగ్గరగా నడిచినప్పుడు, వాళ్ళకి అతడి శరీరం చాలా చల్లగా ఉన్నట్టుగా అనిపిస్తుంది. మొక్కల యొక్క ఛి *యిన్* స్వభావాన్ని కలిగి ఉంటుంది కద? ఒక సాధకుడు *యిన్* మరియు *యాంగ్* యొక్క సమతుల్యతను కాపాడాలి. ఈ వ్యక్తియొక్క శరీరం దేవదారు నూనె వాసన వచ్చినా గాని, అతడు తాను సాధన ఎంతో బాగా చేస్తున్నాను అని అనుకుంటాడు.

కృషి సాధన ఎవరైతే చేస్తారో వాళ్ళు గొంగ్ ను పొందుతారు

గొంగ్ సాధన ఎవరు చేస్తారు మరియు ఎవరు *గొంగ్* పొందుతారు అనే విషయం చాలా ముఖ్యమైనది. ఫాలున్ దాఫా యొక్క ప్రయోజనాలు ఏమిటి అని నన్ను అడిగినప్పుడు, నేను ఏమని చెబుతానంటే *ఫాలున్ దాఫా* అనేది *గొంగ్* సాధకుడిని కృషి చేసేందుకు అవకాశాన్ని కల్పిస్తుంది మరియు అలా సాధన కోసం అవసరమైన కాలాన్ని తగ్గిస్తుంది అని. అది ఒకరియొక్క సాధన చేసేందుకు సమయం లేకపోవడం మరియు అయినప్పటికి నిరంతరం కృషి చేయబడడం అనే సమస్యను పరిష్కరిస్తుంది. అలాగే, మనది మనసు మరియు శరీరంయొక్క స్వచ్ఛమైన కృషి సాధన. మన భౌతిక శరీరాలు గొప్ప మార్పులకు లోనవుతాయి. ఫాలున్ దాఫా కి ఇంకా ఒక ప్రయోజనం ఉంది, అన్నింటికంటే గొప్పది నేను ఇంతకు ముందు ప్రస్తావించ లేనిది. కేవలం ఈ రోజే దాన్ని మనం వెల్లడి చేస్తాం. అది ఎందుకంటే చారిత్రాత్మక ప్రాముఖ్యతగల ఒక పెద్ద విషయాన్ని కల్పించుకొని ఉంది మరియు కృషి సాధకుల సమాజం మీద ఎంతో పెద్ద ప్రభావాన్ని కలిగి ఉంటుంది కాబట్టి, చరిత్ర అంతటా ఎవ్వరు దీన్ని బయటపెట్టడానికి సాహసం చేయలేదు, మరియు ఎవ్వరికీ దీన్ని బహిర్గతం చేయడానికి అనుమతి కూడా లేదు. అయినప్పటికి నాకు వేరే దారి లేదు దాన్ని తెలియజెయ్యడం తప్ప.

కొంతమంది శిష్యులు ఇలా అన్నారు: “మాస్టర్ లీ హోంగ్ జీ గారు వల్లించిన ప్రతి వాక్యం ఒక దివ్య రహస్యం మరియు దివ్య రహస్యాలయొక్క వెల్లడి.” మనం అయితే, ఏదో విధంగా, స్వచ్ఛంగా మనుషులను ఉన్నత స్థాయిలకి తీసుకొస్తున్నాం, ఇది ఎందుకంటే మనుషులను రక్షించడానికే. అందరి యెడల బాధ్యతగా ఉండడమనే బాధ్యతను మేము తీసుకోగలిగాం. ఆ విధంగా, ఇది దివ్య రహస్యాలను వెల్లడి చేయడం కాదు. ఒకరు దాన్ని గురించి బాధ్యతా రహితంగా మాట్లాడితే, అది దివ్య రహస్యాలను వెల్లడి చేయడం అవుతుంది. ఈ రోజు మనము ఎవరు *గొంగ్* సాధన చేస్తారు మరియు ఎవరు గొంగ్ పొందుతారు అనే విషయాన్ని ప్రజలకు తెలియజేస్తాం. నా దృష్టిలో, ఈ కాలపు అన్ని సాధనల–చరిత్ర అంతటా బుద్ధ పాఠశాల, ధావో పాఠశాల, మరియు ఛిమెన్ పాఠశాల సాధనలు అన్ని కలుపుకొని–ఒకరి సహాయక ఆత్మనే కృషి చేశాయి, మరియు సహాయక ఆత్మే *గొంగ్* పొందేది. ఇక్కడ మేము సూచిస్తున్న ప్రధాన ఆత్మ మన స్వంత మనస్సును గురించి సూచిస్తుంది. ఒకరు తాము ఏమని ఆలోచిస్తున్నామో లేక ఏం చేస్తున్నామో అనే దాని మీద అవగాహన కలిగి ఉండాలి – అదే మీ నిజమైన ఆత్మ. కాని మీకు

మీ సహాయక ఆత్మ ఏం చేస్తుందో అనేది ఏ మాత్రము తెలీదు. మీరూ అదీ ఒక్కసారిగా ఒకే పేరుతో, ఒకే స్వరూపంతో జన్మించినా గాని, మరియు ఒకే శరీరాన్ని నియంత్రించినా గాని, కచ్చితంగా చూస్తే అది మీరు కాదు.

ఇక్కడ ఈ విశ్వంలో ఒక సూత్రం ఉంది: ఎవరైతే నష్టపోతారో లాభం పొందుతారు. ఎవరైతే కృషి సాధన చేస్తారో *గొంగ్* పొందుతారు. చరిత్ర అంతటా, అన్ని సాధనలు మనుషులకి సాధన సమయంలో పరవశంలో ఉండాలని, మరియు ఒకరు దేని గురించి ఆలోచించకూడదు అని బోధించాయి. తరువాత ఒకరు గాఢమైన పరవశంలో ఉండి ఎంతవరకు అంటే, చివరికి, ఒకరు అన్ని విషయాల్లోనూ స్పృహ కోల్పోవాలి. కొంతమంది మనుషులు ధ్యానంలో మూడు గంటలు కేవలం ఒక్క క్షణ కాలమే గడిచింది అన్నట్టుగా కూర్చుంటారు. ఇతరులు ఈ వ్యక్తి పరవశంలో ఉండే సామర్థ్యాన్ని మెచ్చుకోవచ్చు. అతను నిజంగానే సాధన చేశాడా? అది అతనికే స్వయంగా ఎట్టి పరిస్థితుల్లోను తెలియదు. అతి ముఖ్యంగా, ధావో పాఠశాల షీషెన్ (shishen) [5] అనేది చనిపోతుందని మరియు ప్రథమ ఆత్మ జన్మిస్తుంది అని బోధిస్తుంది. "షీషెన్" అనేది దేన్నయితే సూచిస్తుందో దాన్ని మనం "ప్రధాన ఆత్మ" అని అంటాము మరియు అది సూచించే ప్రథమ ఆత్మని మనం "సహాయక ఆత్మ" అని అంటాము. మీ షీషెన్ అనేది నిజంగానే చనిపోతే, మీరు వాస్తవంగానే చనిపోతారు, మీకు నిజంగానే ఒక ప్రధాన ఆత్మ ఉండదు. ఎవరో ఇంకొక సాధన నుండి వచ్చిన ఒక అతను నాకు చెప్పాడు: "టీచర్, నేను సాధన చేసినప్పుడు ఇంట్లో ఉన్న వాళ్లని ఎవర్ని గుర్తుపట్ట లేకపోతున్నాను." ఇంకా ఇంకొక వ్యక్తి నాకు చెప్పాడు: "నేను ఇతరులు సాధన చేసినట్టు తెల్లవారుజామునో లేక రాత్రి ఆలస్యంగానో సాధన చేయను. నేను ఇంటికి వెళ్లిన తరువాత, సోఫాలో పడుకుంటాను సాధన చేయడానికి నాలో నుండి నేను బయటకు వెళ్తాను. అక్కడ పడుకొని ఉండగా నన్ను నేను సాధన చేసుకోడాన్ని చూసుకుంటాను." నాకు ఇది ఎంతో దుఃఖదాయకం అనిపించింది, కాని ఇది అంత దుఃఖదాయకం కూడా కాదు.

వాళ్ళు సహాయక ఆత్మను ఎందుకు రక్షిస్తారు? *ల్యు డొంగ్ బిన్*[6] ఒకసారి ఒక వ్యాఖ్యానం చేశాడు: "నేను ఒక మానవుడిని రక్షించడానికి అంటే ఒక జంతువును రక్షించడమే ఉత్తమం." వాస్తవంగానే, మనుషులకి జ్ఞానోదయం పొందడం అనేది అత్యంత కష్టతరం, ఎందుకంటే మామూలు మనుషులు సామాన్య మానవ సమాజం ద్వారా వంచింపబడ్డారు కాబట్టి.

---

[5] షీ షెన్ (shr-shuhn)—ఒకరి ప్రధాన ఆత్మకు ధావో మతానికి సంబంధించిన ఒక పదం.

[6] ల్యు డొంగ్ బిన్ (lyu dong-bin)—ధావో పాఠశాలలో ఎనిమిదిమంది దేవతల్లో ఒకరు.

వ్యవహారిక ప్రయోజనాలు వాళ్ళ ముందు ఉండగా, వాళ్ళు ఆ బంధాన్ని వదులుకోలేరు. మీరు దాన్ని నమ్మకపోతే, ఈ తరగతి ముగిసిన పిదప, కొంతమంది ఈ సభా స్థలం నుండి తిరిగి మామూలు మనుషులుగానే బయటకు నడిచి వెళతారు. ఎవరైనా గాని వాళ్ళకి ఆగ్రహం తెప్పిస్తే లేక వాళ్లని గుద్దుకుంటే, వాళ్ళు దాన్ని సహించలేరు. కొంతకాలం తరవాత, వాళ్ళు తమని తాము అస్సలు సాధకుల్లానే నడిపించుకోరు. చరిత్రలో చాలామంది ధావో మతస్థులు ఈ విషయాన్ని గ్రహించారు: మానవులు అనే వాళ్లను రక్షించడం చాలా కష్టం, ఎందుకంటే వాళ్ళ ప్రధాన ఆత్మలు విపరీతంగా తప్పిపోయాయి కాబట్టి. కొంత మందికి మంచి జ్ఞానోదయపు ప్రమాణాలు ఉంటాయి మరియు వాళ్ళు ఒక చిన్న సూచనతోనే వెంటనే అర్థం చేసుకుంటారు. కొంత మందికి మీరు ఎన్ని చెప్పినాగాని వాళ్ళు మిమ్మల్ని నమ్మరు. వాళ్ళు మీరు కట్టు కథలు చెబుతున్నారు అని అనుకుంటారు. మనం ఒకరియొక్క *పిన్ పింగ్* ను కృషి చేయడాన్ని గురించి ఎంతగానో మాట్లాడుతున్నాం, అయినప్పటికి, ఈ వ్యక్తి ఒక్కసారి మామూలు మనుషుల మధ్యకు వెళ్లగానే మళ్లీ యథావిధిగానే ప్రవర్తన చేస్తాడు. అతడికి అందుబాటులో ఉన్న నిజమైన స్పర్శించ గలిగిన ప్రయోజనాలు అనేవే ఉపయోగకరం అని ఆలోచిస్తాడు, మరియు వాటినే యత్నిస్తాడు; టీచర్ దగ్గర నుండి ఫా కూడా సమంజసంగానే ఉంటుంది, కాని అనుసరించడమే కష్టం. మానవ ప్రధాన ఆత్మను రక్షించడం అన్నింటికంటే కష్టం, అలాగే సహాయక ఆత్మ ఇతర పరిమాణాల్లో దృశ్యాలను చూడగలిగి ఉంటుంది. అందువల్ల వాళ్ళు ఆలోచిస్తారు: "నేను నీ ప్రధాన ఆత్మను ఎందుకు రక్షించాలి? నీ సహాయక ఆత్మ అనేది కూడా నువ్వే. నేను దాన్ని రక్షించినా ఒకటే కద? అదంతా నువ్వే, దాన్ని ఎవరు పొందినా గాని అది దాన్ని నువ్వు పొందిన దానికి సమానం."

వాళ్ళ సాధనయొక్క పద్ధతులను నేను ప్రత్యేకించి వర్ణిస్తాను. ఒకరికి దూర దృష్టి అనే అతీంద్రియ సామర్థ్యం ఉంటే, వాళ్ళు బహుశ ఈ దృశ్యాన్ని చూడగలరు: మీరు ధ్యానంలో కూర్చొన్నప్పుడు, మీరు పరవశంలోకి వెళ్లిన వెంటనే, మీ స్వరూపాన్నే కలిగి ఉన్న ఎవరో ఒకరు అకస్మాత్తుగా మీ శరీరాన్ని వదిలి వెళ్లిపోతారు. మీరు ఎవరు ఎవరని కనుక్కోడానికి ప్రయత్నిస్తే, మీ యొక్క స్వంత ఆత్మ ఎక్కడుంది? మీరు ఇక్కడే కూర్చొని ఉన్నారు. మీరు ఆ వ్యక్తి మీ శరీరాన్ని వదిలి వెళ్లడం చూసిన తరువాత, ఆ గురువు ఈ వ్యక్తిని కృషి సాధన చేయడానికి ఆ గురువు చేతనే రూపాంతరం చేయబడిన ఒక పరిమాణానికి తీసుకుని వెళ్తాడు. అది ఇంతకు ముందు అంతరించి పోయిన సమాజం, ఈనాటి సమాజం లేక ఇతర పరిమాణంలో ఉన్న సమాజం స్వరూపంలో ఉండవచ్చు. ఈ వ్యక్తికి సాధన బోధించబడుతుంది మరియు రోజుకి ఒకటి లేక

రెండు గంటలు అనేకమైన బాధలను అనుభవిస్తాడు. ఆ వ్యక్తి సాధన నుండి తిరిగి వచ్చినప్పుడు, మీరు కూడా పరవశంలో నుండి మేలుకుంటారు. ఎవరైతే చూడగలుగుతారో వాళ్ళ పరిస్థితి ఇది.

ఒకరు చూడలేకపోతే అది ఇంకా దయనీయమైన పరిస్థితి. అటువంటి వ్యక్తి రెండు గంటలు పరవశంలో కూర్చున్న తరువాత మేలుకుంటాడు ఒక మత్తులో ఏమని తెలుసుకోలేకుండా. సాధన చేయడానికి ఒక పద్ధతిగా, కొంతమంది ఒకటి లేక రెండు గంటలు నిద్రపోతారు మరియు తమని తాము పూర్తిగా ఇతరులకు సమర్పించేసుకుంటారు. ఇది రోజు ఒక నిర్దిష్ట సమయంలో కూర్చొని ధ్యానం చేయడం ద్వారా మధ్య మధ్యలో జరుగుతుంది. ఇంకొక విధమైనది ఒక్కసారిగా పూర్తి చేయబడుతుంది. అందరూ బోధిధర్మ గురించి వినే ఉంటారు, ఎవరైతే ఒక గోడ ముందు తొమ్మిదేళ్లు కూర్చున్నాడో. గతంలో, ఒక దశాబ్దం పాటు కూర్చున్న వాళ్ళు కూడా చాలామంది సాదువులు ఉన్నారు. చరిత్రలో, అతి ఎక్కువ కాలం కూర్చున్న దానికి రికార్డు తొంభై ఏళ్లకంటే ఎక్కువే. దీనికంటే ఎక్కువ కాలం కూర్చున్న వాళ్ళు కూడా కొంతమంది ఉన్నారు. వాళ్ళు కనురెప్పల మీద దట్టమైన ధూళి పేరుకుపోయినా గాని, మరియు వాళ్ళ శరీరాల మీద గడ్డి మొలిచినా గాని, వాళ్ళు అక్కడ కూర్చోడాన్ని కొనసాగించేవాళ్లు. ధావో పాఠశాలలో కొంతమంది కూడా దీన్ని బోధిస్తారు. అతి ముఖ్యంగా, చిమెన్ పాఠశాలలో కొన్ని సాధనలు నిద్రని సాధనకు ఒక స్వరూపంగా బోధిస్తారు. ఒకరు దశాబ్దాలుగా పారవశ్య స్థితినుండి బయటకు రాకుండా నిద్రపోగలరు, మరియు వాళ్ళు నిద్రనుండి మేల్కోరు. కాని సాధన అనేది ఎవరు చేసారు? ఆ వ్యక్తియొక్క సహాయక ఆత్మ సాధన చేయడానికి బయటకి వెళ్లింది. అతడు దాన్ని చూడగలిగితే, ఒక గురువు తన సహాయక ఆత్మను సాధన కొరకు ఎక్కడికో తీసుకుని వెళ్లిపోవడాన్ని చూస్తాడు. సహాయక ఆత్మ కూడా ఎంతో కర్మను ఋణ పడి ఉండొచ్చు, మరియు ఆ గురువుకి ఆ కర్మను అంతటిని నిర్మూలించే సామర్థ్యం లేదు. అందువల్ల, గురువు దానికి చెబుతాడు: "నువ్వు ఇక్కడ సాధన గట్టిగా చెయ్యాలి. నేను వెళ్లి కొంత సమయంలో తిరిగి వచ్చేస్తాను, నువ్వు నా గురించి వేచి ఉండు."

ఆ గురువుకి ఏం జరుగబోతుంది అనేది కచ్చితంగా తెలుసు, కాని అతడు దీన్ని ఇంకా ఈ విధంగానే చెయ్యాలి. చివరికి, ఈ వ్యక్తిని భయపెట్టడానికి ఒక రాక్షసుడు వస్తాడు లేకపోతే దాన్ని వశం చేసుకోడానికి ఒక అప్సరసలా రూపాంతరం చెందుతాడు – అక్కడ అన్ని రకాల విషయాలూ ఉంటాయి. ఆ రాక్షసుడు అప్పుడు గ్రహిస్తాడు అది నిజంగానే కొంచెం అయినా ఎటువంటి ప్రభావానికి లోను కాలేదని. ఇది ఎందుకంటే పోల్చిచూస్తే సహాయక ఆత్మకు కృషి సాధన చెయ్యాలంటే ఇంకా తేలిక, ఎందుకంటే అది సత్యాన్ని గ్రహించగలదు కాబట్టి. అసహనంగా ఉండడంవల్ల, ఆ రాక్షసుడు పగ తీర్చుకోడానికి దాని ప్రాణాన్ని

తీయడానికి ప్రయత్నిస్తాడు, మరియు వాస్తవంగానే దాన్ని చంపేస్తాడు. దాంతో, దాని ఋణం అంతా ఒక్కసారిగా తీరిపోతుంది. మరణం తరువాత, ఆ సహాయక ఆత్మ గాల్లో తేలే ఒక పొగమంచులా ఉద్భవించి అటూ ఇటు తేలుతూ ఒక చాలా పేద కుటుంబంలో తిరిగి జన్మిస్తుంది. ఆ శిశువు చిన్న వయస్సు నుండే బాధలను అనుభవించడం ఆరంభిస్తుంది. అది పెద్దదిగా పెరిగేటప్పటికి, గురువు తిరిగి వస్తాడు. సహజంగానే, ఆ శిశువు గురువును గుర్తుపట్టదు. అతీంద్రియ సామర్థ్యాలను ఉపయోగించి, ఆ గురువు దాని యొక్క దాచి ఉంచబడిన జ్ఞాపక శక్తిని తాళం తీస్తాడు. అది ఒక్కసారిగా అంతా జ్ఞాపకం చేసుకుంటుంది. "ఇది నా గురువు కద?" ఆ గురువు దానికి చెబుతాడు: "ఇప్పుడు, సాధన ప్రారంభించడానికి సమయం అయ్యింది." ఆ విధంగా, అనేకమైన సంవత్సరాల తరువాత ఆ గురువు దానికి బోధనలు ప్రసాదిస్తాడు.

ఉపదేశం తరువాత, గురువు దానికి మరలా చెబుతాడు: "నీకు ఇంకా తొలగించవలసిన బంధాలు అనేకం ఉన్నాయి. నువ్వు అలా సంచరించడానికి బయటకు వెళ్లాలి." సమాజంలో అలా సంచరించడం అనేది ఎంతో యాతన. అది తిండి కోసం యాచన చెయ్యాలి మరియు అన్ని రకాల మనుషులను కలుసుకోవాలి ఎవరైతే దాన్ని దూషిస్తారో, అవమానిస్తారో మరియు అవసరానికి వాడుకుంటారో. అది అన్నిరకాల విషయాలను ఎదుర్కోవచ్చు. అది దాన్ని ఒక సాధకునిగా చూసుకొని ఇతరులతో దాని సంబంధాలను సమతుల్యంగా ఉంచుకుంటుంది, ఎల్లప్పుడూ *పిన్ పింగ్* ను కాపాడుకుంటూ మరియు అభివృద్ధి చేసుకుంటూ. అది మామూలు మనుషుల మధ్య రకరకాల ప్రయోజనాల యొక్క ప్రలోభాలకు చలించదు. అనేకమైన సంవత్సరాల తరువాత, అది సంచరించడం నుండి తిరిగి వస్తుంది. ఆ గురువు చెబుతాడు: "నువ్వు ఇప్పటికే ధావో ను పొందావు మరియు కృషిని పూర్తి చేసావు. నీకు చేయడానికి ఏమీ లేకపోతే, నువ్వు మూటా ముల్లె సర్దుకోవచ్చు మరియు బయల్దేరడానికి సిద్ధం కావచ్చు. ఇంకా ఏదైనా చేయడానికి మిగిలి ఉంటే, నువ్వు వెళ్లి ఆ సామాన్య మానవ వ్యవహారాన్ని పూర్తి చేయవచ్చు." అనేకమైన సంవత్సరాల తరువాత, ఆ సహాయక ఆత్మ తిరిగి వస్తుంది. సహాయక ఆత్మ తిరిగి రావడం పిదప, ఆ ప్రధాన ఆత్మ కూడా పరవశ స్థితినుండి బయటకు వస్తుంది, మరియు ఆ ప్రధాన చైతన్యం మేల్కుంటుంది.

అయితే ఈ వ్యక్తి నిజానికి కృషి సాధన చేయలేదు. సహాయక ఆత్మే దాన్ని సాధన చేసింది, అందుకే సహాయక ఆత్మ *గొంగ్* ను పొందుతుంది. కాని ప్రధాన ఆత్మ కూడా బాధలు భరించింది. ఏది ఏమైనా, ఆ వ్యక్తి తన పూర్తి యౌవనాన్ని అక్కడ కూర్చోడానికి అంకితం చేశాడు, మరియు ఒక సామాన్య మానవుడిగా ఈ జీవిత కాలం అంతా ముగిసిపోయింది.

అయితే ఏం జరుగుతుంది? పరవశం నుండి మేల్కున్న తరువాత, ఈ వ్యక్తి తన సాధన ద్వారా తాను *గొంగ్* పొందినట్టు మరియు అతీంద్రియ సామర్థ్యాలను సాధించినట్టు అనుభూతి పొందుతాడు. అతడు ఒక రోగిని నయం చెయ్యాలనుకున్నా గాని లేక ఏదైనా చెయ్యాలి అనుకున్నా గాని, అతను చేయగలుగుతాడు, ఎందుకంటే సహాయక ఆత్మ అతన్ని తృప్తిపరచాలి అని ప్రయత్నిస్తుంది కాబట్టి. ఎందుకంటే ఈ వ్యక్తే ప్రధాన ఆత్మ కాబట్టి, ఏదిఏమైనా, ఆ ప్రధాన ఆత్మ శరీరాన్ని నియంత్రిస్తుంది మరియు నిర్ణయాలు తీసుకుంటుంది. దీనికి అదనంగా, అతను ఎన్ని సంవత్సరాలు ఇక్కడ కూర్చొని గడిపాడు అంటే అతడి ఈ జీవిత కాలం గడిచిపోయింది. ఈ వ్యక్తి చనిపోయినప్పుడు, ఆ సహాయక ఆత్మ ఎగిరిపోతుంది. ఒక్కొక్కరు ఒకరియొక్క వేర్వేరు మార్గాల్లో వెళ్లిపోతారు. బౌద్ధమతం ప్రకారం, ఈ వ్యక్తి ఇంకా సంసార కొనసాగించాలి. అతని శరీరంలో ఒక గొప్ప జ్ఞానోదయం పొందిన వ్యక్తి సఫలంగా కృషి చేయబడ్డాడు కాబట్టి, ఈ వ్యక్తి కూడా ఎంతో డ ను పోగు చేసుకున్నాడు. అలా అయితే ఏం జరుగుతుంది? అతడు ఒక ఉన్నత-శ్రేణి అధికారి కావచ్చు లేక తరువాత జన్మలో ఒక పెద్ద ధనరాశి గడించవచ్చు. అది కేవలం ఇలాగే ఉండగలదు. అతని కృషి వృధాగా మిగిలిపోలేదా?

ఈ విషయాన్ని స్పష్టం చేసేందుకు అనుమతి పొందడానికి మాకు ఎంతో కష్టపడాల్సి వచ్చింది. నేను ఒక అనంతమైన రహస్యాన్ని బహిర్గతం చేసాను—ఇది రహస్యాలకు రహస్యం ఏదైతే ఎట్టి పరిస్థితుల్లోనూ వెల్లడి చేయకూడదో. నేను చరిత్ర అంతటా అన్ని విభిన్నమైన కృషి సాధనల మూలాన్ని వెల్లడి చేసాను. నేను చెప్పాను కద అది ఎంతో లోతుగా చారిత్రాత్మకమైన పరిగణలను కలిగి ఉందని? ఇవే ఆ కారణాలు. దాని గురించి ఆలోచించండి: ఏ సాధన లేక పాఠశాల కృషిని ఈ విధంగా సాధన చేయదు? మీరు వెనక్కి మరియు ముందుకి సాధన చేస్తారు, కాని *గొంగ్* అనేది పొందరు. మీకు బాధగా లేదా? అయితే ఎవర్ని నిందించాలి? మానవులు ఎంతగా తప్పిపోయారు అంటే వాళ్ళు దానికి జ్ఞానోదయం కాలేక పోతున్నారు, వాళ్ళకి ఎన్ని సూచనలు ఇచ్చినా గాని. ఏదైనా విషయం ఒక ఉన్నతమైన దృక్పథం నుండి విశదీకరిస్తే, వాళ్ళకు అది ఊహించలేనిదానిలా అనిపిస్తుంది. ఏదైనా విషయం ఒక కింది స్థాయి దృక్పథం నుండి వివరిస్తే వాళ్ళు ఏదైతే ఉన్నతమైనదో దానికి జ్ఞానోదయాన్ని పొందలేరు. నేను ఇది ఈ విధంగా వివరణ ఇచ్చినా గాని, కొంతమంది ఇంకా నేను వాళ్ళ వ్యాధులకు చికిత్సలు చెయ్యాలి అనుకుంటారు. నాకు నిజంగానే వాళ్ళకి ఏం చెప్పాలో తెలియడం లేదు. మేము కృషి సాధన బోధిస్తాం, మరియు మేము కేవలం ఎవరైతే ఉన్నత స్థాయిలకి కృషి సాధన చేస్తారో వాళ్ళకే రక్షణ కల్పించగలం.

మన సాధన పాఠశాలలో, ప్రధాన చైతన్యం అనేదే *గొంగ్* ను పొందుతుంది. అయితే, మీరు చెప్పినంత మాత్రాన ప్రధాన చైతన్యం *గొంగ్* ను పొందగలుగుతుందా? దానికి అనుమతి ఎవరు ఇస్తారు? అది అలా కాదు, ఎందుకంటే అక్కడ ముందస్తు అర్హత అనేది ఉండాల్సిందే. ప్రతి ఒక్కరికి తెలుసు ఏమిటంటే మన సాధన పాఠశాల కృషి సాధన చేయడంలో సామాన్య మానవ సమాజాన్ని తోసిపుచ్చదని, మరియు ఇది సంఘర్షణల నుండి తప్పించుకోదు లేక దూరంగా పారిపోదని. ఇటువంటి క్లిష్ట తరమైన మామూలు మనుషులు యొక్క పర్యావరణంలో, మీరు స్పష్టమైన మనస్సు కలిగి ఉండి మరియు తెలిసి ఉండి కూడా లాభాలకు సంబంధించినంత వరకు నష్టపోవాలి. మీ యొక్క స్వంత-లాభం ఇతరుల చేత తీసుకోబడినప్పుడు, ఇతరులకు మల్లే పోటీపడటానికి మరియు దానికోసం పోరాటం చేయడానికి మీరు వెళ్లరు. విభిన్నమైన *షిన్ షింగ్* జోక్యంతో, మీరు నష్టాలను అనుభవిస్తారు. ఈ కష్టతరమైన పర్యావరణంలో, మీ యొక్క చిత్తాన్ని నియంత్రణ చేసుకుంటారు మరియు మీ *షిన్ షింగ్* ను అభివృద్ధి చేసుకుంటారు. మామూలు మనుషుల నుండి వచ్చే విభిన్నమైన చెడు ఆలోచనల ప్రభావం మీ మీద ఉండగా, మీరు పైకి మరియు అన్నిటినీ అధిగమించి చేరుకోగలుగుతారు.

దాని గురించి ఆలోచించండి, అందరు: మీరే కద తెలిసి కూడా కష్టాలను అనుభవిస్తున్నది? మీ ప్రధాన ఆత్మే కద ఆ త్యాగాలన్నీ చేసేది? మామూలు మనుషుల మధ్య మీరు ఏదైతే పోగొట్టుకున్నారో దాని విషయానికి వస్తే, మీకు తెలిసే కద అది పోగొట్టుకున్నది? అప్పుడు ఈ *గొంగ్* మీకే దక్కాలి, ఎందుకంటే ఎవరైతే పోగొట్టుకున్నారో, పొందుతారు. అందువల్ల, ఈ కారణంగానే మన పాఠశాల ఈ మామూలు మనుషుల యొక్క ఈ క్లిష్టమైన పర్యావరణంలో కృషి సాధన చేయడం నుండి తప్పించుకోదు. మనం మామూలు మనుషుల సంఘర్షణల మధ్య సాధన ఎందుకు చేస్తాం? ఇది ఎందుకంటే మనకు మనమే *గొంగ్* పొందబోతున్నాము కాబట్టి. ఆ దేవాలయాల్లో భవిష్యత్తు వృత్తిరీత్యా సాధకులు, వాళ్ళ కృషి సాధనలో, మామూలు మనుషుల మధ్య సంచరించవలసిన ఆవశ్యకతను కలిగి ఉంటారు.

కొంతమంది మనుషులు అడిగారు: “ఇప్పుడు ఉన్న ఇతర సాధనలు కూడా మామూలు మనుషుల మధ్యనే సాధన చేయడం లేదా?” కాని ఆ సాధనలు చికిత్సలు మరియు శారీరక దారుఢ్యాన్నే ప్రచారం చేస్తున్నాయి. ఒక ఒంటరి శిష్యుడిని ఏకాంతంగా తీసుకువెళ్లడం తప్ప ఎవ్వరు జనాల మధ్య ఉన్నతమైన స్థాయిలకి స్వచ్ఛంగా సాధన బోధించలేదు. ఎవరైతే స్వచ్ఛంగా తమ శిష్యులకు బోధిస్తారో వాళ్ళు ఇప్పటికే వాళ్లని ఏకాంతంగా శిక్షణ ఇవ్వడానికి తీసుకుని వెళ్లిపోయారు.

ఇన్ని సంవత్సరాలు, ఈ విషయాలను గురించి ఎవరైనా జనం మధ్య మాట్లాడారా? ఇది ఎవ్వరూ చేయలేదు. మన సాధనయొక్క పాఠశాల ఈ విధంగానే బోధన చేసింది, ఎందుకంటే కచ్చితంగా ఇదే పద్ధతిలో మనం కృషి సాధన చేస్తాం కాబట్టి, మరియు కచ్చితంగా ఇదే పద్ధతిలో మనం *గొంగ్* పొందుతాం. ఈలోగా, మన సాధన పాఠశాల వందలు మరియు వేల విషయాలను అన్ని నిజంగా మీ ప్రధాన ఆత్మకి *గొంగ్* ను పొందే అవకాశం కల్పించడానికి మీకు ఇస్తుంది. నేను చెప్పాను ఇంతకు ముందు ఎప్పుడు జరగని ఒక దాన్ని నేను చేసానని మరియు అతి వెడల్పైన ద్వారాన్ని తెరిచాను. కొంతమంది మనుషులు నా యొక్క ఈ మాటలను అర్థం చేసుకున్నారు, ఎందుకంటే నేను చెప్పిందేమీ నిజంగా అంత ఊహకు అతీతమైన విషయం ఏమీ కాదు. ఒక వ్యక్తిగా, నాకు ఒక అలవాటు ఉంది: నాకు ఒక గజం ఉంటే దాని గురించి ఒక అంగుళమే చెప్తాను, ఇంకను మీరు నేను గొప్పలకు పోతున్నానని ప్రకటించవచ్చు, కాని ఏదైతే చెప్పబడిందో అది నిజానికి ఒక చిన్న భాగం మాత్రమే. స్థాయిలలో ఉన్న ఆ గొప్ప ఆంతర్యం కారణంగా, నేను మీకు ఒక ముక్క కూడా దీనికంటే ఉన్నతమైన దాపా ను తెలియజెప్పలేను.

మన పాఠశాల కృషిని ఈ విధంగా సాధన చేస్తుంది, మీ అంతట మీరు నిజంగానే *గొంగ్* పొందే విధంగా, అవకాశాన్ని కల్పిస్తూ. అది స్వర్గం మరియు భూమి యొక్క ఆరంభం నుండి ఇంతవరకు జరగలేదు–మీరు చరిత్రను పరీక్షించుకోవచ్చు. ఇది మంచిది ఎందుకంటే *గొంగ్* ను మీకు మీరే పొందుతారు కాబట్టి, కాని ఇది చాలా కష్టమైంది కూడా. మామూలు మనుషుల సంక్లిష్టమైన వాతావరణంలో మరియు దాని యొక్క పరస్పర పిన్ *పింగ్* రాపిడుల మధ్య, మీరు పై పైకి మరియు అన్నిటికి అతీతంగా ఎదగగలుగుతున్నారు–ఇది అత్యంత కష్టతరమైన విషయం. దాంట్లో ఇంకా కష్టమైనది ఏమిటంటే మీకు తెలిసే మీ యొక్క స్వార్థ ప్రయోజన అభిమతాలను మామూలు మనుషుల మధ్య పోగొట్టుకోగలుగుతున్నారు. మీ యొక్క సంకట పూరితమైన స్వంత-ప్రయోజనాల మధ్య, మీరు చలించారా? పరస్పర మానసిక కుయుక్తుల మధ్య, మీరు చలించారా? మీ యొక్క స్నేహితులు లేక కుటుంబ సభ్యులు బాధ పడినప్పుడు, మీరు చలించారా? మీరు వాటిని ఎలా కొలుస్తారు? సాధకుడిగా ఉండాలంటే అది ఇంత కష్టం! ఎవరో నాతో అన్నారు: "టీచర్, మామూలు మనుషుల మధ్య మంచి మనిషిగా ఉంటే సరిపోతుంది కదు. కృషిలో సఫలత ఎవరు సాధించగలరు?" అది విన్న తరువాత, నేను నిజంగానే నిరాశకి గురి అయ్యాను! నేను అతనితో ఒక్క మాట కూడా మాట్లాడలేదు. ఇక్కడ అన్నిరకాల పిన్ *పింగ్* లు ఉన్నాయి. ఒకరు ఎంత ఎత్తుకు జ్ఞానోదయం అయితే అంత ఎత్తుకు కాగలరు; ఎవరైతే జ్ఞానోదయం కాగలరో వాళ్ళు సంపాదిస్తారు.

లావో జు చెప్పారు: "ధావో అనేది అనుసరించగలిగే ఒక మార్గం, కాని అది ఒక సాధారణమైన మార్గం కాదు." ధావో అనేదాన్ని ఒకరు నేలమీద ఎక్కడ నుండి పడితే అక్కడ ఏరుకొని మరియు దాన్ని సాధన చేయడంలో సఫలమైతే అది అమూల్యమైనది అవ్వదు. మన సాధనయొక్క పాఠశాల సంఘర్షణల ద్వారా *గొంగ్* సాధించడాన్ని బోధిస్తుంది. అందువల్ల, మనం మామూలు మనుషులుతో ఎంత ఎక్కువ సాధ్యమైతే అంత మేరకు అన్వయించుకోవాలి. భౌతికంగా, మీరు నిజంగానే ఏ సంగతి కోల్పోయేలా చేయబడరు. కాని ఈ భౌతిక పర్యావరణంలో మీరు మీ యొక్క *షిన్ షింగ్* ను అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరం ఉంది. ఈ కారణంగానే ఇది అనుకూలమైనది. మన సాధన పాఠశాల అనేది అత్యంత అనుకూలమైనది, ఎందుకంటే ఒకరు ఒక సాధువు లేక సాధ్విని అవ్వడానికి బదులుగా మామూలు మనుషుల మధ్య దీన్ని సాధన చేయగలరు కాబట్టి. ఇది ఈ కారణంగానే అత్యంత కష్టతరమైంది కూడా, ఎందుకంటే ఒకరు కృషి సాధన అనేది ఈ అత్యంత క్లిష్టమైన మామూలు మనుషుల పర్యావరణంలో చేస్తారు కాబట్టి. దానికి తోడుగా, ఇది ఈ కారణంగానే అన్నింటికంటే ఉత్తమమైనది, ఇది ఎందుకంటే ఒకరికి స్వయంగా *గొంగ్* పొందేందుకు అవకాశాన్ని కల్పిస్తుంది కాబట్టి. మన సాధనయొక్క పాఠశాలలో ఇది అత్యంత కీలకమైన సంగతి, మరియు ఈ రోజు దాన్ని నేను అందరికి వెల్లడి చేసాను. సహజంగానే, ఆ ప్రధాన ఆత్మ *గొంగ్* ను పొందినప్పుడు, ఆ సహాయక ఆత్మ కూడా దాన్ని పొందుతుంది. ఇది ఇలా ఎందుకు? మీ శరీరంలో అన్ని సందేశాలు, సజీవమైన ప్రాణులు, మరియు కణాలు *గొంగ్* పొందగలిగినప్పుడు, ఆ సహాయక ఆత్మ అనేది కూడా తప్పకుండా దాన్ని పొందుతుంది; కాకపోతే, దాని యొక్క *గొంగ్* స్థాయి మీ దాని అంత స్థాయిని దాటి ఎప్పటికీ ఉండదు. మీరు ఒక యజమాని కాగా అది ఫా యొక్క రక్షకురాలు అవుతుంది.

దీని గురించి మాట్లాడుతుండగా, నేను జోడించి చెప్పాలనుకున్నది ఏమిటంటే సాధకుల సమాజంలో ఉన్నతమైన స్థాయిలకి సాధన చెయ్యాలని ఎల్లప్పుడూ ప్రయత్నం చేసిన వాళ్ళు చాలామంది ఉన్నారు. వాళ్ళు అన్ని చోట్లకి ప్రయాణాలు చేసారు మరియు ఎంతో డబ్బు ఖర్చు చేసారు. వాళ్ళకి ఆ ప్రసిద్ధి-గాంచిన గురువులు దేశం మొత్తం తిరిగినా గాని దొరకలేదు. ప్రసిద్ధిగాంచిన వాళ్ళుగా ఉండడం అంటే వాళ్ళకి నిజంగానే అన్ని విషయాలు బాగా తెలుసని అర్థం కాదు. చివరికి, ఈ మనుషులు వెనక్కి మరియు ముందుకి తిరిగారు, ఎంతో డబ్బు మరియు ప్రయాస దేనికి పనికి రాకుండా ఖర్చు చేసారు. ఈ రోజు మేము ఈ గొప్ప సాధన మీకు బహిరంగం చేసాము. నేను ఇప్పటికే దీన్ని మీ ఇంటి గుమ్మం ముందు ఉంచాను. మీరు కృషి సాధన చేయగలరా మరియు సాధించగలరా అనేది మీ చేతులలోనే ఉంది. మీరు అది చేయగలిగితే, మీరు మీ

కృషిని కొనసాగించవచ్చు. మీరు అది చేయలేకపోతే లేక కృషి సాధన చేయలేకపోతే, ఇప్పటి నుండి మీరు కృషి సాధన చేయడాన్ని గురించి మర్చిపోవచ్చు. మిమ్మల్ని మోసగించే ఆ దుష్ట రాక్షసులు తప్ప, ఇంకేవ్వరు మీకు బోధించరు, మరియు భవిష్యత్తులో మీరు కృషి సాధన చేయలేరు. నేను మిమ్మల్ని రక్షించలేక పోతే, ఇక ఎవరి వల్లా కాదు. నిజంగా చెప్పాలంటే, ఒక సాంప్రదాయకమైన ఫా నుండి మీకు బోధించడానికి ఒక నిజమైన గురువుని వెతికి పట్టుకోవడం అనేది స్వర్గానికి మెట్లు ఎక్కడంకంటే కష్టం. పట్టించుకునే వాళ్ళు కూడా ఎవ్వరు లేరు. ధర్మం ముగిసే కాలంలో, చాలా ఉన్నత స్థాయిలు కూడా వినాశనానికి అంచుల్లో ఉన్నాయి. మామూలు మనుషులను గురించి ఎవ్వరూ పట్టించుకోవడం లేదు. ఇది అత్యంత అనుకూలమైన సాధనయొక్క పాఠశాల. దానికి అదనంగా, ఇది సూటిగా విశ్వంయొక్క లక్షణాలను అనుసరించి సాధన చేయబడుతుంది. ఇది అతి వేగవంతమైన, అత్యంత సూటి మార్గం, మరియు ఇది సరిగ్గా ఒకరియొక్క హృదయానికే గురిపెడుతుంది.

దివ్యమైన వలయం

ధావో పాఠశాలలో, మహత్తరమైన మరియు చిన్న దివ్యమైన వలయాలు అనేవి నేర్పబడతాయి. "దివ్యమైన వలయం" అంటే ఏమిటో మనం వివరిస్తాం. మనం సాధారణంగా సూచించే దివ్యమైన వలయం అనేది రెండు శక్తి వాహకాలైన రెన్ మరియు డూ లను కలపడమే. ఈ దివ్యమైన వలయం అనేది కేవలం శరీర ఉపరితలం లేక చర్మంయొక్క మందపు లోతుల్లోనే ఉండేది ఇది అంత ముఖ్యమైనది కాదు చికిత్సలకు మరియు శారీరక దారుఢ్యం కోసమే తప్ప. ఇది చిన్న దివ్యమైన వలయం అని పిలవబడుతుంది. ఇంకొక దివ్యమైన వలయం ఏదైతే ఇటు "చిన్న దివ్యమైన వలయము" కాక అటు "గొప్ప దివ్యమైన వలయం" అని కూడా పిలవబడదు, ఇది ధ్యానంలో సాధన చేయడానికి ఉపయోగపడే ఒక దివ్యమైన వలయంయొక్క స్వరూపం. ఒకరి శరీరంలో ప్రారంభమై, ఇది నీవన్ చుట్టూ తిరిగి లోపలి నుండి క్రింద దన్ త్యెన్ కు వస్తుంది, ఇక్కడ కూడా చుట్టూ తిరిగి పైకి కదులుతుంది. ఇది ఒక అంతరంగికమైన ప్రసరణము. ధ్యానంలో కృషి సాధన చేయడానికి ఇదే నిజమైన దివ్యమైన వలయం. ఈ దివ్యమైన వలయం ఏర్పడిన తరువాత, ఇది ఒక శక్తి వాహకం ద్వారా చాలా బలమైన శక్తి

[7] శక్తి వాహకాలు energy channels—చైనీయ వైద్యంలో, అవి ఛి కాలువలు అని చెప్పబడతాయి ఒక సంక్లిష్టమైన శక్తిని ప్రసరింపజేసే అనుసంధాన వ్యవస్థను ఇముడ్చుకొని ఉండి.

ప్రవాహంలా మారుతుంది ఏదైతే ఆ తరువాత వందలకొలది శక్తి వాహకాలను గమనంలోకి తీసుకొస్తుందో, ఇది ఎందుకంటే అన్ని ఇతర శక్తి వాహకాలనూ తెరవాలి కాబట్టి. ధావో పాఠశాల దివ్యమైన వలయాన్ని బోధిస్తుంది, కాని బౌద్ధమతం అది చేయదు. బౌద్ధమతం దేన్ని బోధిస్తుంది? శాక్యముని తన ధర్మాన్ని బోధించినప్పుడు, ఆయన వ్యాయామాల సాధనను వివరించలేదు, లేక వాటిని బోధించలేదు కూడా. అయినా గాని కృషి సాధనలో ఆయన సాధనకి కూడా ఆయన యొక్క స్వంత పరివర్తన స్వరూపం ఉంది. బౌద్ధమతంలో శక్తి వాహకం గమనం ఎలా చేస్తుంది? ఇది *బాయ్ హ్వే* ఈ బిందువులో ఆరంభం అవుతుంది మరియు అందులో నుండి ప్రయాణం చేస్తుంది. అప్పుడు అది ఒకరి యొక్క తల పై శిఖరం నుండి శరీరం కింది భాగానికి ఒక వలయాకారంలో వృద్ధి చెందుతుంది మరియు, చివరికి, ఇది వందల కొలది శక్తి వాహకాలను గమనంలోకి తీసుకుని వస్తుంది మరియు వాటిని తెరిచి పెడుతుంది.

తాంత్రిక మతంలో కేంద్రీయ శక్తి వాహకం కూడా ఈ కార్యాన్నే నిర్వర్తిస్తుంది. ఎవరో అన్నారు "కేంద్రీయ శక్తి వాహకం అనేదే లేదు. అయితే తాంత్రిక మతం ఎందుకు ఈ కేంద్రీయ శక్తి వాహకాన్ని అభివృద్ధి చేయగలదు?" నిజానికి, మానవ శరీరంలో అన్ని శక్తి వాహకాలను ఒకటిగా చేర్చిన తరువాత, అవి వందలు లేక పదుల వేల సంఖ్యలో ఉంటాయి. అచ్చం రక్త వాహకాల లాగే అవి నిలువుగా అడ్డంగా ఒక దాన్ని ఒకటి ఖండించుకుంటాయి, మరియు అవి సంఖ్యలో రక్త వాహకాలకన్నా కూడా ఎక్కువే; అంతర్గతమైన అవయవాల మధ్య రక్త వాహకాలు లేవు, కాని అక్కడ శక్తి వాహకాలు ఉన్నాయి. అవి అడ్డంగా మరియు నిలువుగా ఒకరి తల పైభాగం నుండి శరీరంలో విభిన్నమైన భాగాలకు కలపబడతాయి. బహుశ అవి ఆరంభంలో నిట్ట నిలువుగా ఉండకపోవచ్చు, మరియు అవి కలప బడటానికి తెరవబడతాయి. అవి ఆ తరువాత క్రమంగా సాగి మెల్లగా నిట్ట నిలువు శక్తి వాహకంగా ఏర్పడతాయి. ఈ శక్తి వాహకం అనేది ఒక మధ్య బిందువుగా, ఇది దానికదే అనేకమైన అడ్డంగా భ్రమణంలో ఉన్న ఊహాత్మకమైన చక్రాలను చలనంలోకి తీసుకురావడానికి పరిభ్రమణం చేస్తుంది. దీని యొక్క లక్ష్యం కూడా శరీరంలో అన్ని శక్తి వాహకాలను తెరవడమే.

మన ఫాలున్ దాఫా లో కృషి సాధన ఒక శక్తి వాహకం వందల శక్తి వాహకాలను గమనంలోకి తీసుకురావడం చేయదు.

మొట్టమొదట నుండే, మనకు వందల శక్తి వాహకాలు తెరవబడి ఒక్కసారిగా భ్రమణం చేయవలసిన అవసరం ఉంది. ఒక్కసారిగా, మనం చాలా ఉన్నత స్థాయిలో సాధన చేస్తాం మరియు తక్కువ-స్థాయి విషయాలకు దూరంగా ఉంటాం. కొంతమంది మనుషులకి అన్ని వందల శక్తి వాహకాలను ఒక శక్తి వాహకం చేత తెరుచుకోడానికి, ఒక పూర్తి జీవితకాలం కూడా సరిపోక పోవచ్చు. కొంతమంది తప్పకుండా కొన్ని దశాబ్దాలు కృషి సాధన చెయ్యాలి, మరియు అది చాలా కష్టతరం. చాలామంది సాధకులు చెప్పారు కృషిలో సఫలం కావడానికి ఒక జీవితకాలం సరిపోదని, అదే విధంగా ఉన్నత-స్థాయి సాధనల్లో తమ జీవితాలను పొడిగించుకోగలిగే వాళ్ళు ఎంతోమంది సాధకులున్నారు–వాళ్ళు జీవితాన్ని కృషి చేసుకోడాన్ని గురించి మాట్లాడరా? వాళ్ళు తమ జీవితాలను కృషి సాధన చేయడానికి పొడిగించుకోగలరు, ఇది చాలా ఎక్కువ కాలం తీసుకుంటుంది.

చిన్న దివ్యమైన వలయం అనేది ప్రాథమికంగా చికిత్సలకి మరియు శరీర దృఢత్వం కోసం, అలాగే గొప్ప దివ్యమైన వలయం *గొంగ్* సాధన కోసం—అది ఒకరు నిజంగానే కృషి సాధన చేసినప్పుడు. ధావో పాఠశాల సూచించే గొప్ప దివ్యమైన వలయం ఏదైతే వాహకాలన్నిటినీ ఒక్కసారిగా తెరుస్తుందో, అది మన దానంత శక్తివంతంగా రాదు. ధావో పాఠశాల సూచించే గొప్ప దివ్యమైన వలయంయొక్క పరిభ్రమణం అనేకమైన శక్తి వాహకాలు ఏవైతే ఒక్కసారి ఒకరియొక్క చేతిలో మూడు యిన్ మరియు మూడు యాంగ్ [8] వాహకాల నుండి వాళ్ళ కాళ్లయొక్క కింది భాగానికి అక్కడి నుండి రెండు కాళ్లకి, జుట్టుకి, మరియు పూర్తి శరీరం అంతటా ప్రయాణం చేసి రావడాన్ని సూచిస్తుంది. ఇదే గొప్ప దివ్యమైన వలయం భ్రమణంలో ఉండడం. గొప్ప దివ్యమైన వలయం భ్రమణం మొదలుపెట్టిన వెంటనే, ఇదే *గొంగ్* ను సాధన చేయడం. అందువల్ల, కొంతమంది *ఛిగొంగ్* గురువులు గొప్ప దివ్యమైన వలయాన్ని బోధించరు, ఎందుకంటే వాళ్ళు బోధించేది అంతా కేవలం చికిత్సలు మరియు శరీర దృఢత్వాన్ని గురించే. కొంతమంది గొప్ప దివ్యమైన వలయాన్ని గురించి కూడా మాట్లాడారు, కాని వాళ్ళు మీ శరీరంలో ఎటువంటి విషయం అమర్చలేదు, మరియు వాటిని మీరు స్వయంగా తెరుచుకోలేరు. ఒక వ్యవస్థ అమర్చబడకుండా, విషయాలు ఒకరి మానసిక-సంకల్పం మీదే ఆధారపడి తేలికగా ఎలా తెరవబడతాయి? ఇది ఏదో ఏరోబిక్స్ చేస్తున్నట్టు గానే – అది

[8] మూడు యిన్ మూడు యాంగ్ Three Yin and Three Yang—చేతులు కాళ్లు రెండింటికి సంబంధించిన మూడు యిన్ మరియు మూడు యాంగ్ ల మధ్య రేఖలకు(మెరిడియన్ లకు) ఒక ఉమ్మడి నామకరణం.

వాటిని ఎలా తెరవగలదు? కృషి అనేది వ్యక్తిగతంగా చేసే ప్రయత్నాల మీద ఆధారపడి ఉంటుంది అదే విధంగా *గొంగ్* ను రూపాంతరం చేసే పని గురువు చేత చేయబడుతుంది. కేవలం అంతరంగ "యంత్రాంగం" అనేది మీకు పూర్తిగా ఇవ్వబడిన తరువాతే, అక్కడ ఇటువంటి ప్రభావం అనేది ఉండగలదు.

చరిత్ర అంతటా ధావో పాఠశాల మానవ శరీరాన్ని ఒక చిన్న విశ్వంలా పరిగణిస్తూ వచ్చింది: అది ఆ విశ్వం లోపల ఉన్నంత పెద్దగా బయట కూడా అంతే పెద్దగా ఉంటుంది అని, దాని బయట కూడా లోపలి భాగాన్నే పోలి ఉంటుంది అని నమ్ముతుంది. ఈ దృక్పథం ఊహాతీతమైనదిగా అనిపిస్తుంది మరియు అంత తేలికగా అర్థం కాదు. ఈ విశ్వం అనేది ఎంతో పెద్దది—ఒక మానవ శరీరంతో అది ఎలా పోల్చబడగలదు? మేము ఈ అభిప్రాయాన్ని వ్యక్త పరుస్తున్నాం: మన ప్రస్తుత భౌతిక శాస్త్రం పదార్థంయొక్క మూలకాలను కణాలనుండి, అణువులు, ఎలక్ట్రానులు, ప్రోటానులు, మరియు క్వార్క్ముల నుండి న్యూట్రినోల వరకు అధ్యయనం చేస్తుంది, ఇంకా కిందికి పోతే ఏ ప్రమాణము ఉంది? ఒక సూక్ష్మదర్శిని దాన్ని ఆ తరువాత గుర్తించ లేదు, దాన్ని దాటి ఇంకా కిందికి వెళితే ఆ చాలా సూక్ష్మమైన పదార్థం ఏమని అయి ఉంటుంది? అది కూడా గుర్తించబడలేదు. నిజానికి మన భౌతిక శాస్త్రం అర్థం చేసుకోగలిగింది అనేది మామూలుగా విశ్వంయొక్క అతి చిన్నది అయిన సూక్ష్మ పదార్థం నుండి ఎంతో దూరంలో ఉంది. ఒక్కసారి ఒకరికి ఈ మాంసపు శరీరం అనేది లేకపోతే, ఒకరి కళ్ళు భూతద్దపు దృష్టితో చూడగలవు మరియు ఆ సూక్ష్మ స్థాయిని చూడగలుగుతాయి. ఒకరి స్థాయి ఎంత ఉన్నతమైనది అయితే, ఒకరు అంత గురుతరమైన సూక్ష్మ స్థాయిని చూడగలరు.

ఆయన యొక్క స్థాయిలో, శాక్యముని మూడువేల లోకాల సిద్ధాంతాన్ని తీసుకొచ్చాడు, దీని ద్వారా చెప్పేది ఏమిటంటే ఈ పాలపుంతలో ఇంకా కొంతమంది మన మానవ జాతిలానే మాంసపు దేహాలు ఉన్న మనుషులు ఉన్నారని. ఆయన ఒక ఇసుక రేణువులో మూడువేల లోకాలు ఉన్నాయని కూడా ప్రస్తావించాడు, మరియు ఇది మనయొక్క ఆధునిక భౌతిక శాస్త్రంయొక్క నమ్మకంతో అంగీకరిస్తుంది. ఎలక్ట్రాన్లు కేంద్రకం చుట్టూ పరిభ్రమించడానికి మరియు భూమి సూర్యుని చుట్టూ పరిభ్రమించడానికి వ్యత్యాసం ఏముంది? అందువల్లనే శాక్యముని చెప్పింది ఏమిటంటే సూక్ష్మ స్థాయిలో, ఒక ఇసుక రేణువు మూడువేల లోకాలను కలిగి ఉంటుందని. ఇది అచ్చం విశ్వంలానే జీవం మరియు పదార్థాన్ని అంతర్లీనంగా కలిగి ఉంటుంది. ఇదే నిజమైతే, దాని గురించి ఆలోచించండి: ఆ ఇసుక రేణువుయొక్క లోకంలో ఇసుక ఉందా? ఆ ఇసుక

రేణువులో ఉన్న ఇసుకలో మూడువేల లోకాలున్నాయా? అయితే ఆ ఇసుక నుండి ఇసుకయొక్క మూడువేల లోకాల్లో ఇసుక ఉందా? ఈ అన్వేషణ కిందికి కొనసాగుతూ పోతే, దీనికి అంతం ఉండదు. అందువల్లనే ఒక తథాగత స్థాయిలో కూడా, శాక్యముని ఈ ప్రకటన చేశాడు: "ఇది అపారమైనది, బాహ్యం అనేదే లేకుండా, మరియు ఇది ఎంతో చిన్నది, అంతరంగం అనేదే లేకుండా." ఇది ఎంత అపారమైనది అంటే ఆయన విశ్వంయొక్క సరిహద్దుని చూడలేకపోయాడు, అయినా ఎంత చిన్నదంటే ఆయన పదార్థంయొక్క మూల స్థానంలో అత్యంత సూక్ష్మమైన పదార్థాన్ని పసిగట్ట లేకపోయాడు.

ఒక *చిగొంగ* గురువు చెప్పాడు: "ఒక స్వేద రంధ్రంలో కదిలే రైలు బళ్లు మరియు కార్లు ఉన్న ఒక నగరం ఉంది." ఇది ఏదో ఊహించలేని విధంగా ఉంటుంది. కాని మనం దీన్ని శాస్త్ర జ్ఞానం యొక్క దృక్పథం నుండి పరిశీలిస్తే మనం ఈ ప్రకటన అంత ఊహాతీతమైంది కాదని అని తెలుసుకోవచ్చు. ఇంతకు ముందు రోజు దివ్య నేత్రం తెరవడాన్ని గురించి నేను మాట్లాడినప్పుడు, చాలామంది వాళ్ళ దివ్య నేత్రం తెరుచుకునే సమయంలో ఈ పరిస్థితి ఎదుర్కున్నారు: వాళ్ళ నుదురు మధ్య ఉన్న ఒక సొరంగం వెంబడి వాళ్ళు వేగంగా ప్రయాణిస్తున్నారు దాని యొక్క చివరకు చేరుకోలేము ఏమో అన్నట్టుగా. ప్రతిరోజు వాళ్ళ సాధన సమయంలో వాళ్ళు ఇరు ప్రక్కల పర్వతాలు నదులు ఉండి ఒక పెద్ద రహదారిగుండా వేగంగా బయటకు పరుగు తీస్తున్నట్టు అనిపిస్తుంది. ఇలా పరుగు పెడుతున్నప్పుడు, వాళ్ళు నగరాలగుండా ప్రయాణిస్తారు మరియు చాలామంది మనుషుల్ని కూడా చూస్తారు, మరియు వాళ్ళు దాన్ని ఒక మాయగా కూడా అనుకోవచ్చు. అసలు విషయం ఏమిటి? ఏదైతే చూడబడిందో అది ఎంతో స్పష్టంగా ఉంటుంది మరియు అదొక మిథ్య కాదు. నేను చెప్పాను ఒకరి శరీరం సూక్ష్మ స్థాయిలో నిజంగానే అంత అపారమైనదిగా ఉందంటే, అది ఒక మాయ కాదు. ఎందుకంటే, ధావో పాఠశాల ఎప్పుడూ మానవ శరీరాన్ని ఒక విశ్వంగా భావించింది. అది నిజంగానే ఒక విశ్వం అయ్యి ఉంటే, నుదురు నుండి పీనియల్ నాడికి ఉన్న దూరం అనేది 108 వేల లీ కంటే ఎక్కువగా ఉంటుంది. మీరు వెలుపలకి దూసుకుపోతూ ఉండొచ్చు, కాని అది ఎంతో సుదూరమైన దూరం.

కృషి సాధన క్రమంలో గొప్ప దివ్యమైన వలయం పూర్తిగా తెరవబడింది అంటే, అది సాధకుడికి ఒక అతీంద్రియమైన శక్తిని తీసుకొస్తుంది. ఏటువంటి అతీంద్రియమైన శక్తి? గొప్ప దివ్యమైన వలయాన్ని "మెరిడియన్ దివ్యమైన వలయం"

"చ్యేన్ కున్ [9] భ్రమణం" లేక "హచ భ్రమణం" [10] అని కూడా పిలుస్తారని మీకు తెలుసు. చాలా తక్కువ స్థాయిలో, గొప్ప దివ్యమైన వలయంయొక్క భ్రమణం ఒక శక్తి ప్రవాహంగా ఏర్పడుతుంది, ఇది క్రమంగా ఇంకా కేంద్రీకరించబడుతుంది, ఉన్నత స్థాయిలకి రూపాంతరం చెందుతుంది మరియు ఒక విస్తారమైన, ఉన్నత-సాంద్రత గల శక్తి పట్టీ లాగ మారుతుంది. శక్తి పట్టీకి వలయాకార భ్రమణం ఉంటుంది. దాని యొక్క భ్రమణంలో, మనం, ఒకరి శరీరంలో ఛి స్థలాలను మార్చుకునేలా చేస్తుందని, ఒక అతి తక్కువ-స్థాయి దివ్య నేత్రంతో చూడవచ్చు. హృదయంలో గల ఛి పేగుల్లోకి వెళ్లవచ్చు, లేక కాలేయం దగ్గర ఛి పొట్టలోకి ప్రయాణం చేయవచ్చు... ఒక సూక్ష్మమైన స్థాయిలో అది ఏ విషయాన్ని అయితే కలిగి ఉందో అది చాలా పెద్దది అని మనం చూడగలం. ఈ శక్తి పట్టా ఒకరి శరీరం బయటకు విడుదల చేయబడింది అంటే, ఇదే టెలిపోర్టేషన్ (పదార్థాన్ని ఒక ప్రదేశం నుండి ఇంకొక ప్రదేశానికి దివ్య శక్తి ద్వారా ప్రత్యక్షం అయ్యేలా చేయడం) అనే సామర్థ్యం. చాలా బలమైన *గొంగ్* గల వాళ్ళు ఏదైనా చాలా పెద్ద పదార్థాన్ని కూడా కదిలించగలరు, మరియు గొప్ప టెలిపోర్టేషన్ ఇదే (Great Teleportation). ఒకరు చాలా బలహీనమైన *గొంగ్* ను కలిగి ఉంటే వాళ్ళు ఏదైనా చిన్న విషయాన్ని కదిలించగలరు, ఇది చిన్న టెలిపోర్టేషన్ అని పిలవబడుతుంది. ఇవే టెలిపోర్టేషన్ లో రకాలు మరియు వాటియొక్క ఉత్పత్తి.

గొప్ప దివ్యమైన వలయం అనేది సూటిగా *గొంగ్* సాధన చేయడాన్ని కలుపుకొని ఉంటుంది. అందువల్ల, అది *గొంగ్* యొక్క విభిన్నమైన స్థితులను మరియు స్వరూపాలను తీసుకొస్తుంది. ఇది ఒక చాలా ప్రత్యేకమైన స్థితిని కూడా తీసుకొస్తుంది. ఈ స్థితి ఏమిటి? ఈ పదాన్ని అందరూ చదివే ఉంటారు "పట్ట పగలు గాల్లో ఎగరడం" (*బాయ్ రి ఫే షంగ్*) "అమర జీవుల జీవిత చరిత్ర" దన్ జింగ్, ధావొ జంగ్, లేక షింగ్ మింగ్ గ్వెజీ లాంటి ప్రాచీనమైన గ్రంథాల్లో. ఒక వ్యక్తి పట్ట పగలు గాల్లోకి ఎగరగలడని దీని అర్థం. నిజానికి, ఒక్కసారి గొప్ప దివ్యమైన వలయం అనేది తెరవబడిన తరువాత ఒక మనిషి గాల్లోకి ఎగరగలడని నేను అంటాను—అది అంత తేలిక. కొంతమంది అనుకుంటారు అన్ని సంవత్సరాలుగా సాధన చేసిన తరువాత ఎంతో మందికి గొప్ప దివ్యమైన వలయాలు తెరుచుకొని ఉండి ఉంటాయి. పదుల వేల సంఖ్యలో ఈ స్థాయికి చేరుకున్నారంటే

[9] చ్యేన్ కున్ (chyen-kuhn)—"భూమి మరియు స్వర్గం."

[10] హ చ (huh-chuh)—"నదిలో ప్రయాణం చేసే ఒక వాహనం."

ఊహకు అతీతమైన విషయం ఏమీ కాదని నేను చెప్పగలను, ఎందుకంటే గొప్ప దివ్యమైన వలయం అనేది, తుదకు, కృషి సాధనలో కేవలం ఆ మొదటి మెట్టు మాత్రమే.

అయితే, ఈ మనుషులను ఎగురుతుండగా లేక ఆకాశంలోకి దూసుకుపోతుండగా ఎవ్వరూ ఎందుకు చూడ లేదూ? సామాన్య మానవుడి సమాజంయొక్క స్థితిని భంగపరచకూడదు కాబట్టి, మరియు అది కాకుండా సామాన్య మానవ సమాజంయొక్క స్వరూపాన్ని అనాలోచితంగా చెడగొట్టకూడదు లేక మార్పు చేయకూడదు కాబట్టి. అందరూ గాల్లోకి ఎగిరేందుకు ఎలా అనుమతించబడుతుంది? అది సామాన్య మానవ సమాజం అవుతుందా? ఇది ఒక ప్రాథమికమైన దృష్టి కోణం. ఇంకొక దృక్పథం నుండి చూస్తే, మానవులు మామూలు మనుషుల మధ్య మానవుడిగా ఉండడానికే జీవించరు, వాళ్ళ అసలైన, నిజ స్థితికి చేరుకోవడానికే జీవిస్తారు. అందుకే దానికి జ్ఞానోదయాన్ని పొందడం అనే విషయం కూడా ఒకటి ఉంది. ఒకరు అంత మందిని నిజంగానే ఎగరడం చూస్తే, వాళ్ళు కూడా కృషి సాధన చెయ్యాలనుకుంటారు మరియు జ్ఞానోదయం పొందడం అనే విషయమే ఉండదు. అందువల్ల, మీరు కృషి సాధన ద్వారా గాల్లోకి ఎగురగలిగితే, మీరు దాన్ని అలవోకగా ఇతరులకు చూపించకూడదు లేక ఇతరులకు ప్రదర్శన చేయకూడదు, వాళ్ళు కూడా కృషి సాధన చెయ్యాల్సిన అవసరం అనేది ఉంది కాబట్టి. పర్యవసానంగా, మీ గొప్ప దివ్యమైన వలయం తెరుచుకున్న తరువాత, మీ యొక్క వేలు చివరి భాగమో, కాలు వేలు చివరి భాగమో, మీ శరీరంలో ఏదో ఒక నిర్దిష్టమైన భాగం బంధించి వేయబడింది అంటే మీరు గాల్లోకి ఎగరలేరు.

ఎప్పుడైతే మన గొప్ప దివ్యమైన వలయం తెరుచుకోబోతోందో, ఒక పరిస్థితి ఏర్పడుతుంది ఎలాగంటే కొంతమంది ధ్యానం చేసే క్రమంలో ముందుకు వాలడాన్ని చేస్తారు. ఎందుకంటే ఒకరి వెనుక భాగంయొక్క ప్రసరణము ఇంకా బాగా తెరుచుకుంటుంది కాబట్టి, ఒకరి వెనుకటి భాగం చాలా తేలికగా ఉండగా వాళ్ళ శరీరం ముందు భాగం బరువుగా అనిపిస్తుంది. కొంతమంది వెనక్కి వాలడం చేస్తారు మరియు వాళ్ళ వెనుక భాగం బరువుగా ఉండగా ముందు భాగం తేలికగా అయిపోతుంది. మీ పూర్తి శరీరం బాగా తెరుచుకోబడితే, మీరు పైకి లేపబడుతున్నట్టు, భూమిమీద నుండి తేలుతున్నట్టు అనుభూతిని పొందుతారు. ఒక్కసారి మీరు నిజంగానే తేలగలిగితే, మీరు తేలడానికి అనుమతించబడదు—కాని ఇది నిర్దిష్టం కాదు. ఎవరైతే అతీంద్రియ సామర్థ్యాలను అభివృద్ధి చేస్తారో వాళ్ళు ఇరు ప్రక్కలా చివర్లో ఉంటారు: చిన్న పిల్లలకి బంధాలు అనేవి ఉండవు, అటు వయస్సు మళ్లిన మనుషులకి కూడా ఉండవు—ప్రత్యేకంగా వయస్సు మళ్లిన స్త్రీలకు. వాళ్ళు ఈ సామర్థ్యాన్ని చాలా తేలికగా అభివృద్ధి చేయగలరు మరియు కాపాడుకోగలరు. మగవాళ్లకి ముఖ్యంగా యువకులకి, ఒక్కసారి

ఈ సామర్థ్యం అనేది వచ్చిందంటే వాళ్ళ ప్రదర్శన చేసుకునే మనస్తత్వాన్ని ఆపుకోలేరు. అదే సమయంలో వాళ్ళు దీన్ని మామూలు మనుషుల మధ్య పోటీ పడటానికి ఒక సాధనంగా ఉపయోగించవచ్చు. అందుకే ఇది ఉండడానికి అనుమతించబడదు మరియు సాధన క్రమంలో అది అభివృద్ధి చేయబడిన వెంటనే బంధించబడుతుంది. శరీరంలో ఒక భాగం బంధించబడితే, ఈ వ్యక్తి గాల్లోకి తేలలేడు. దీనివల్ల మిమ్మల్ని నిర్దిష్టంగా ఈ స్థితిని ఉంచుకోనివ్వకుండా బహిష్కరించబడతారని చెప్పడం కాదు. మీరు దీన్ని ప్రయత్నించడానికి అనుమతించవచ్చు, మరియు కొంతమంది దీన్ని ఉంచుకో గలుగుతారు కూడా.

నేను ఎక్కడెక్కడ ప్రసంగాలు చేసినా గాని ఈ పరిస్థితులు ఏర్పడతాయి. నేను *షన్ డోంగ్* లో తరగతి బోధించినప్పుడు, అక్కడ బీజింగ్ మరియు జీనాన్[11] నుండి సాధకులు ఉన్నారు. ఎవరో అడిగారు: "గురువుగారూ నాకేం జరిగింది? నడుస్తున్నప్పుడు, నేను భూమిని వదిలి వెళ్తూ ఉన్నట్టుగా అనిపిస్తుంది. నేను ఇంట్లో నిద్రపోతున్నప్పుడు తేలిపోతున్నట్టు అనిపిస్తుంది. మంచం మీద దుప్పట్లు కూడా బెలూన్ల లాగ ఎగిరిపోతున్నాయి." నేను గ్వేయ్ యాంగ్ [12]లో ఒక తరగతి బోధించినప్పుడు అక్కడ ఒక వయస్సు మళ్లిన ఒకావిడ సాధకురాలిగా ఉండేది ఆవిడ *గ్వేయ్ జౌ* నుండి వచ్చింది. ఆవిడ గదిలో రెండు మంచాలున్నాయి ఒక మంచం ఒక గోడకు ఆనుకొని ఇంకొక మంచం ఇంకొక గోడకు ఆనుకొని ఉండి. ఆవిడ ధ్యానంలో ఒక మంచం మీద కూర్చొని ఉండగా, తాను తేలిపోతున్నట్టు అనుభూతి పొందింది మరియు కళ్ళు తెరిచి చూస్తే తాను ఇంకొక మంచం మీదకి తేలుతూ వెళ్లినట్టు తెలుసుకుంది. ఆవిడ తనలో తాను అనుకుంది, "నేను నా మంచం మీదకి తిరిగి వెళ్లిపోవాలి" అలాగే మళ్లీ వెనక్కి ఎగురుతూ తిరిగి వెళ్లింది.

చింగ్‌డావ్ [13] లో ఒక సాధకుడు ఉన్నాడు అతడు తన ఆఫీసులో మధ్యాహ్న భోజన విరామ సమయంలో ఎవరూ లేని సమయంలో తన మంచం మీద ధ్యానంలో కూర్చొన్నాడు. అతను అలా కూర్చున్న వెంటనే, అతడు ఒక గజం ఎత్తు వరకు పైకి తేలడం ఆరంభించి, పైకి కిందికి దురుసుగా కదలడం ఆరంభించాడు. లేచిన తరువాత అతడు కిందికి దిగుతూ ఉండేవాడు, మరియు ఇది జరుగుతూనే ఉంది. మంచం మీద దుప్పటి కూడా నేల మీదకి తోసి వేయబడింది. అతడికి కొంచెం ఆనందం

[11] జీనాన్ (jee-nahn)—షన్ డోంగ్ ప్రాంతం యొక్క రాజధాని.

[12] గ్వేయ్ యాంగ్ (gway-yahng)—గ్వేయ్ జౌ ప్రాంతం యొక్క రాజధాని.

[13] చింగ్ డావ్ (ching-dow)— షన్ డోంగ్ ప్రదేశంలో ఒక సముద్ర తీర నగరం.

మరియు కొంత మేరకు భయం కూడా అనిపించింది. ఈ కిందికి పైకి కదలడం విరామ సమయం మొత్తం నడిచింది. చివరికి ఆఫీసు గంట మోగింది, అతడు తనలో తాను అనుకున్నాడు: "నేను ఇతరులను దీన్ని చూడనివ్వకూడదు. వాళ్లందరూ 'ఇక్కడ ఏం జరుగుతుందో' అని అనుకుంటారు నేను వెంటనే ఆగిపోవాలి." అతడు ఆగిపోయాడు. ఇందు చేతనే వయస్సు మళ్లిన వాళ్ళు తమని తాము సరైన విధంగా నడిపించుకుంటారు. ఇదే ఒక వయస్సులో ఉన్నవారికి జరిగితే, ఆఫీసు గంట మోగినప్పుడు అతడు అనుకుంటాడు: "మీరందరూ వచ్చి నన్ను తేలుతూ ఉండడం చూడాలి." ఇక్కడే ఒకరు తమ ప్రదర్శించుకునే మనస్తత్వాన్ని నియంత్రణలో ఉంచుకోలేరు: "చూడండి నేను ఎంత బాగా సాధన చేసానో–నేను గాల్లోకి తేలగలను" ఒక్కసారి ఒకరు దాన్ని ప్రదర్శన అనేది చేసుకుంటే, ఆ సామర్థ్యం అదృశ్యం అయిపోతుంది, ఎందుకంటే అది ఈ విధంగా ఉండడానికి అనుమతించబడదు కాబట్టి. అన్ని చోట్లా సాధకుల మధ్య అలాంటి పరిస్థితులు అనేకం ఉన్నాయి.

ఆరంభం నుండే మనకు వందలకొలది శక్తి వాహకాలు తెరుచుకొని ఉండాల్సిన అవసరం ఉంది. ఈ రోజు వరకూ, ఎనభై నుండి తొంభై శాతం మంది మన సాధకులు ఒక స్థితికి చేరుకున్నారు ఎక్కడైతే వాళ్ళ శరీరాలు ఎంతో తేలికై పోయి మరియు వ్యాధి నుండి విముక్తిని పొందాయో. ఇదే సమయంలో, మనము ఈ తరగతిలో చెప్పాం మీరు కేవలం మీ శరీరాన్నే పూర్తిగా శుద్ధి చేయబడ్డ స్థితికి మాత్రమే తోయబడలేదు, దాంతోపాటు మీ శరీరంలో అనేకమైన విషయాలు అమర్చబడ్డాయి ఎందుకంటే ఈ తరగతిలో మీరు *గొంగ్* ను అభివృద్ధి చేసుకోగలగాలి కాబట్టి. ఇది నేను మిమ్మల్ని పైకి లేపి మరియు ఎంతో ముందుకి పంపించడానికి సమానం. నేను తరగతిలో అందరికి ఫా బోధిస్తున్నాను, మరియు అందరి షిన్ *షింగ్* కూడా నిరంతరమూ మార్పు చెందుతూనే ఉంది. ఈ ఆడిటోరియం దాటి బయటకు నడిచిన తరువాత మీలో చాలామంది కొత్త మనుషుల లాగ అనుభూతి పొందుతారు, మీ వైఖరి మారుతుంది అనడంలో అనుమానమే లేదు. మిమ్మల్ని మీరు భవిష్యత్తులో ఎలా నడిపించుకోవాలో మీకే తెలుస్తుంది, మీరు ఇకపై దిక్కు తోచని విధంగా ఉండరు. ఇది ఇలా ఉండడం అనేది కచ్చితం. అందువల్ల, మీ షిన్ *షింగ్* ఈపాటికే అందిపుచ్చుకోవడం అనేది జరిగింది.

గొప్ప దివ్యమైన వలయాన్ని గురించి చెప్పుకోవాలంటే, మీకు గాల్లో తేలడానికి అనుమతి లేకపోయినా, మీకు మీ శరీరం తేలికగా ఉన్నట్టుగా అనిపిస్తుంది, ఎలాగంటే గాలిమీద అడుగులు వేసినట్టు. ఇంతకు ముందు మీరు కొన్ని అడుగులు

నడుస్తేనే అలసిపోయే వాళ్ళు, కాని ఇప్పుడు మీరు ఎంత దూరం నడిచినా గాని అది ఎంతో తేలిక. సైకిలు నడుపుతుంటే మిమ్మల్ని ఎవరో వెనుకనుండి తోస్తున్నట్టు అనిపిస్తుంది, మరియు మీరు మెట్లు మీద పైకి ఎక్కుతున్నప్పుడు మీరు అలసిపోరు—ఎన్ని అంతస్థులు ఉన్నా గాని సంబంధం లేదు. ఇది ఇలాగే ఉంటుంది అనేది కచ్చితం. ఎవరైతే ఈ పుస్తకాన్ని చదువుతారో మరియు స్వంతంగా కృషి సాధన చేస్తారో వాళ్ళు కూడా ఇదే స్థితికి చేరుకోగలరు, అనుకున్నట్టు గానే. నేను ఎటువంటి వాడిని అంటే ఏది చెప్పకూడదు అనుకుంటానో వాటిని నేను చెప్పను, కాని నేను చెప్పింది ఏదైతే ఉందో అది నిజమే అయ్యుండాలి. అతి ముఖ్యంగా ఈ పరిస్థితుల్లో, ఫా ను బోధిస్తూ ఉన్నప్పుడు నేను నిజాన్ని చెప్పకపోతే, లేక నేను ఊహకు అతీతమైన ప్రకటనలను చేస్తే, లేక గురి లేకుండా మరియు యథాలాపంగా మాట్లాడితే, నేను ఒక దుష్ట ఫా ని నేర్పించినవాడిని అవుతాను. ఈ కార్యాన్ని చేయడం అనేది నాకు ఒక తేలికైన విషయమే కాదు, ఎందుకంటే మొత్తం విశ్వం అనేది గమనిస్తుంది కాబట్టి. ఒకరు దారి తప్పడం అనే దానికి అనుమతి లేదు.

ఒక మామూలు మనిషి కేవలం ఈ గొప్ప దివ్యమైన వలయాన్నే తెలుసుకుంటాడు, మరియు అది అంతవరకే. నిజానికి, ఇది సరిపోదు. శరీరం భర్తీ చేయబడి మరియు పూర్తిగా ఉన్నత-శక్తి పదార్థంచేత ఎంత త్వరగా కుదిరితే అంత త్వరగా పూర్తిగా రూపాంతరం చేయబడాలంటే, అక్కడ ఇంకొక దివ్యమైన వలయం ఉండాలి మీ శరీరంలో ఉన్న అన్ని శక్తి వాహకాలను చలనంలోకి ప్రేరేపించడానికి. ఇదే "*మావ్ యొ*[14] దివ్యమైన వలయం" అని పిలవబడుతుంది, మరియు బహుశ ఎంతో తక్కువ మందికే దీని గురించి తెలిసి ఉంటుంది. ఈ పదాన్ని అప్పుడప్పుడూ పుస్తకాల్లో ప్రస్తావించడం జరిగింది, కాని ఎవ్వరూ దీన్ని వివరించలేదు లేక మీకు చెప్పలేదు. ఇది కేవలం ఒక సూత్రంగానే చర్చించబడింది, ఎందుకంటే ఇది రహస్యాలకే రహస్యం కాబట్టి. మేము దాని గురించి మీకు ఇక్కడ పూర్తిగా వెల్లడి చేస్తాం. ఇది *బాయ్ హ్వా* బిందువు నుండి ఆరంభం కావచ్చు (లేక *హ్వాయిన్* బిందువు నుండి కూడా), మరియు ఇది యిన్ మరియు *యాంగ్ యొక్క* సరిహద్దు రేఖతో సమానంగా ప్రయాణం చేయడం కోసం బయటకు వస్తుంది. అది ఆ తరువాత చెవి నుండి క్రింద భుజానికి ప్రయాణిస్తుంది, ప్రతి చేతివేలు వెంట వెళ్తూ, శరీరం ప్రక్కగా, మరియు ఆ తరువాత కిందికి కాలియొక్క పాదాన్ని చేరుకుని. తరువాత ఒక తొడ లోపలి భాగంగుండా పైకి వెళ్లి ఇంకొక తొడ లోపలి భాగం ద్వారా కిందికి వెళ్తుంది, ఇంకొక కాలి పాదానికి అడ్డంగా వెళ్తూ మరియు మీ శరీరంయొక్క అవతలి ప్రక్క పైకి వస్తుంది. అది మళ్లీ అన్ని వేళ్లగుండా వెళ్లి తలయొక్క పైభాగానికి

[14] మావ్ యొ (maow-yo)—శరీరంలో యిన్ మరియు యాంగ్ ప్రక్కలకు మధ్యనున్న సరిహద్దు రేఖ.

చేరుకుంటుంది, ఒక పూర్తి వలయాన్ని పూర్తిచేస్తూ. ఇదే మూవ్ యొ దివ్యమైన వలయం. ఇతరులు దీని గురించి ఒక పుస్తకాన్ని వ్రాయగలరు, మరియు నేను దీన్ని కొన్ని పదాల్లోనే క్రోడీకరించాను. ఇది ఒక దివ్యమైన రహస్యంగా పరిగణించకూడదని నేను అనుకుంటాను, గాని ఇతరులు ఈ విషయాలు చాలా అమూల్యమైనవి అనుకుంటారు మరియు వాటిని శిష్యులకు స్వచ్ఛంగా బోధించినప్పుడు తప్ప చర్చించరు. నేను దీన్ని వెల్లడి చేసినా గాని, మీలో ఎవ్వరూ సాధనలో దాన్ని మార్గదర్శకం చేయడానికి లేక నియంత్రించడానికి మానసిక-సంకల్పాన్ని ఉపయోగించకూడదు. మీరు అలా చేస్తే, మీరు మన ఫాలున్ దాఫా సాధన చేయడం లేదు. ఉన్నత స్థాయిలకి స్వచ్ఛమైన సాధన అనేది ఒక వూవే స్థితిలో మరియు ఎటువంటి మానసిక కార్యక్రమాలూ లేకుండా చెయ్యాలి. ప్రతి విషయం ముందే-తయారు చేయబడి, మీ శరీరంలో అమర్చబడి ఉంది. అవి అన్ని స్వతసిద్ధంగానే ఏర్పడతాయి, మరియు ఈ అంతర్లీనమైన యంత్రాంగాలు మిమ్మల్ని కృషి చేస్తాయి; అవి సమయం ఆసన్నం అయినప్పుడు స్వయం-భ్రమణం చేస్తాయి. ఒకరోజు సాధన చేస్తున్నప్పుడు మీ తల అటు ప్రక్కకి ఇటు ప్రక్కకి ఊగవచ్చు. మీ తల ఇటు ప్రక్కకి ఊగితే, అది ఇటు వైపుకి తిరుగుతుంది. మీ తల అటు వైపుకి ఊగితే అది అటు వైపుకి తిరుగుతుంది. అది రెండు వైపులా తిరుగుతుంది.

ఆ గొప్ప లేక చిన్న దివ్యమైన వలయాలు తెరుచుకున్నప్పుడు, కూర్చొని సాధన చేసే సమయంలో ఒకరి యొక్క తల ఊగుతుంది, మరియు ఇది శక్తియొక్క ప్రసరణం జరుగుతుంది అనే దానికి ఒక సూచన. మనం సాధన చేసే ఫాలున్ దివ్యమైన వలయం విషయంలో కూడా ఇదే నిజం; మనం కేవలం దీన్ని ఇలాగే సాధన చేస్తాం. నిజానికి, మీరు సాధన చేయకుండా ఉన్నప్పుడు, అది దానికదే పరిభ్రమణం చేస్తుంది. ఇది నిరంతరము ఎప్పటికి పరిభ్రమణం చేస్తూనే ఉంటుంది; మీరు సాధన చేసినప్పుడు, మీరు యంత్రాంగాల్ని బలవర్ధకం చేస్తున్నారు. ఫా సాధకులను కృషి చేయడాన్ని గురించి మనం మాట్లాడుకోలేదా? మామూలుగా, మీరు మీ యొక్క దివ్యమైన వలయం అనేది ఎల్లప్పుడూ పరిభ్రమణం చేస్తూనే ఉంటుందని కనుగొంటారు. మీరు సాధన చేయకపోయినా గాని, మీ శరీరం బయట అమర్చబడిన ఈ శక్తి యంత్రాంగాల వరుస, అదేమిటంటే, వెలుపల ఉండే ఒక విశాలమైన వాహకాల ఒక వరుస, అనేవి సాధనలో మీ శరీరాన్ని నడిపిస్తున్నాయి—ఇదంతా స్వయంచాలకం(యాంత్రికం). అది వెనుకకు కూడా భ్రమణం చేయగలదు, అది రెండు వైపులా పరిభ్రమిస్తుంది కావున మరియు అది నిరంతరం మీ శక్తి వాహకాలను తెరుస్తూనే ఉంటుంది.

అయితే దివ్యమైన వలయాన్ని తెరవడం యొక్క లక్ష్యం ఏమిటి? దివ్యమైన వలయాన్ని తెరవడం అనేది దానికి అదే సాధన యొక్క ఉద్దేశ్యం కాదు.

మీ యొక్క దివ్యమైన వలయం తెరుచుకున్నా గాని, అది ఇంకా ఏమీ కాదని నేను చెప్పగలను. ఒకరి కృషి ఇంకా ముందుకి కొనసాగితే, దివ్యమైన వలయం అనే పద్ధతి ద్వారా ఒకరు ఒక శక్తి వాహకం ద్వారా వందల శక్తి వాహకాలను తెరవడమే ధ్యేయం, మరియు ఒకరు తద్వారా శరీరంలో అన్ని వాహకాలు తెరవచ్చు. మనం ఇప్పటికే ఇది చేయడాన్ని ప్రారంభించాం. ఇంకా సాధన చేస్తూ ముందుకి పోతే, ఒకరు గొప్ప దివ్యమైన వలయం తిరగడంలో శక్తి వాహకాలు ఒక వేలు మందంలో వెడల్పుగా మరియు లోపల చాలా విశాలంగా అవ్వడం కనుగొంటారు. ఎందుకంటే పాటవం కూడా చాలా శక్తివంతం అయిపోయింది కాబట్టి, శక్తియొక్క ఈ ప్రవాహం ఏర్పడిన తరువాత, అది చాలా వెడల్పుగానూ మరియు కాంతివంతంగా మారుతుంది. ఇది కూడా ఇంకను ఏమీ కాదు. సాధన సరిపోతుంది అని ఎప్పుడు చెప్పబడుతుంది? ఒకరి వందల శక్తి వాహకాలు క్రమంగా ఇంకా వెడల్పుగా కావాల్సి ఉంది, శక్తి ఇంకా బలంగా మరియు ఇంకా కాంతివంతం కావడంతో. చివరికి, వేల సంఖ్యలో శక్తి వాహకాలు ఒకటిగా చేరతాయి మరియు ఒకరి శరీరాన్ని ఎటువంటి శక్తి వాహకాలు లేక ఆక్యుపంక్చర్ బిందువులు లేని శరీరంగా మార్పు చేస్తాయి; అవి ఒకటిగా కలిసి ఒక పూర్తి శరీరాన్ని ఏర్పరుస్తాయి. శక్తి వాహకాలు తెరవడానికి అంతిమ ఉద్దేశ్యం అనేది ఇదే. దాని లక్ష్యం ఏమిటంటే మానవ శరీరాన్ని ఉన్నత-శక్తి పదార్థం చేత పూర్తిగా రూపాంతరం చేయడమే.

ఈ సమయానికి, ఒకరి శరీరం ప్రాథమికంగా ఉన్నత-శక్తి పదార్థంచేత రూపాంతరం చేయబడి ఉంటుంది. మరో విధంగా చెప్పాలంటే, ఒకరు ముల్లోకాలలోని-ఫా కృషియొక్క అత్యున్నతమైన స్థాయికి చేరుకున్నారని అర్థం. మానవ మాంసపు శరీరం అనేది అత్యంత ఉన్నతమైన పరిధికి కృషి చేయబడి ఉండి ఉంటుంది. ఈ సమయంలో ఒకరు ఇంకొక విధమైన పరిస్థితి అనుభూతి పొందుతారు. ఇది ఎటువంటి పరిస్థితి? ఈ వ్యక్తి చాలా ఉత్తమమైన *గొంగ్* ను అభివృద్ధి చేసి ఉంటాడు. ఒక సామాన్య మానవ శరీరాన్ని కృషి చేయడంలో లేక ముల్లోకాలలోని-ఫా కృషి క్రమంలో, అన్ని మానవ అతీంద్రియ సామర్థ్యాలు(సంభావనీయమైన సామర్థ్యాలు) మరియు అన్ని విషయాలు అభివృద్ధి చేయబడతాయి. అయినా గాని, మామూలు మనుషుల మధ్య సాధన చేసేటప్పుడు, వాటిల్లో చాలా మట్టుకు బంధించబడి ఉంటాయి. దీనికి అదనంగా, ఒకరియొక్క గొంగ్ స్తంభం చాలా ఎత్తుకు ఎదుగుతుంది. అన్ని స్వరూపాల్లోనూ ఉన్న గొంగ్ కూడా శక్తిశాలి అయిన గొంగ్ చేత బలోపేతం చేయబడుతుంది, ఎంతో శక్తివంతంగా మార్పుచెందుతూ. కాని అవి కేవలం మన ఈ పరిమాణంలోనే పనిచేస్తాయి, మరియు

ఇతర పరిమాణాల్లోని దేని పైనా పనికి రావు ఎందుకంటే అవి మన సామాన్య మానవ మాంసపు శరీరాల నుండి కృషి చేయబడ్డ అతీంద్రియ సామర్థ్యాలే కాబట్టి. అయినప్పటికి, అవి ఇప్పటికే చాలా దృఢంగా ఉంటాయి. విభిన్నమైన పరిమాణాల్లో, మరియు విభిన్నమైన పరిమాణాల శరీరంయొక్క ఉనికి స్వరూపాల విషయానికి వస్తే, అక్కడ అనేకమైన మార్పులు ఉంటాయి. పరిమాణాల ప్రతి స్థాయిలోనూ ఈ శరీరం కలిగి ఉండే విషయాలనేవి ఎంతో ధృడమైనవి మరియు చాలా భయపెట్టేలా కనిపిస్తాయి. కొంతమంది మనుషులకి వాళ్ళ శరీరాలు అంతటా కళ్ళు ఉంటాయి, వాళ్ళ శరీరాల్లో ఉన్న స్వేద రంధ్రాలన్నీ నేత్రాలుగా మారిపోతాయి. ఈ వ్యక్తియొక్క యావత్తు పరిమాణపు క్షేత్రంలోని నేత్రాలే ఉంటాయి. అది బుద్ధ పాఠశాల నుండి వచ్చిన గొంగ్ కాబట్టి, కొంతమంది మనుషులు వాళ్ళ శరీరాల అంతటా బోధిసత్వ లేక బుద్ధుని యొక్క ప్రతిరూపాలను కలిగి ఉంటారు. అన్ని స్వరూపాల్లోని *గొంగ్* ఒక ధృఢమైన విస్తారానికి చేరుకొని ఉండి ఉంటుంది. దీనికి అదనంగా, అనేకమైన సజీవ ప్రాణులు వాటిని అవే సాక్షాత్కరించుకుంటాయి.

ఈ సమయంలో, "మూడు పుష్పాలు తల పైకి చేరుకోవడం" అనే ఒక పరిస్థితి ఏర్పడుతుంది. ఇది ఒక చాలా స్పష్టమైన స్థితి అది కంటికి-ఇంపుగా కూడా ఉంటుంది. ఒక తక్కువ స్థాయి దివ్య దృష్టితో కూడా ఒకరు దాన్ని చూడగలరు. ఒకరు తలకి పైన మూడు పుష్పాలను కలిగి ఉంటారు. అందులో ఒకటి ఒక తామర పుష్పం, కాని అది మన భౌతిక పరిమాణంలో ఉన్న తామర పుష్పం కాదు. ఆ మిగతా రెండు పుష్పాలు కూడా వేరే ఇంకొక పరిమాణంలోనివే మరియు అత్యద్భుతమైన సౌందర్యాన్ని కలిగి ఉంటాయి. ఈ మూడు పుష్పాలు ఒకదాని తరువాత ఒకటి ఒకరియొక్క తలపైన పరిభ్రమణం చేస్తూ ఉంటాయి. అవి సవ్యదిశకు లేక గడియారం వ్యతిరేక దిశగా గాని తిరుగుతాయి, మరియు ఒక్కొక్క పుష్పం దానికి అదే తిరగగలదు. ఒక్కొక్క పుష్పము ఆ పుష్పం యొక్క వ్యాసం అంత దళసరి ఒక పెద్ద స్తంభాన్ని కలిగి ఉంటుంది. ఈ మూడు పెద్ద స్తంభాలు ఆకాశపు చివరివరకు చేరుకుంటాయి, కాని అవి *గొంగ్* స్తంభాలు కాదు—అవి కేవలం ఈ స్వరూపంలో ఉన్నాయి అంతే మరియు అద్భుతమైన సౌందర్యతో ఉంటాయి. మీరు వాటిని చూడగలిగితే, మీరు కూడా ఆశ్చర్యపోతారు. ఒకరి కృషి ఈ స్థితికి చేరుకున్న తరువాత, ఒకరి శరీరం తెల్లగా మరియు పరిశుద్ధంగా ఉంటుంది, మరియు చర్మం శ్వేత వర్ణంలోను మరియు మృదువుగా ఉంటుంది. ఈ సమయానికి, ఒకరు ముల్లోకాలలోని-ఫా కృషి యొక్క అత్యున్నతమైన స్వరూపానికి చేరుకొని ఉండి ఉంటారు, అయినప్పటికి ఇది అంతిమ ముగింపు కాదు. ఒకరు కృషి సాధన ఇంకా కొనసాగించవలసిన అవసరం ఉంది

మరియు ముందుకి వెళ్లవలసిన అవసరం ఉంది.

ఒకరు ముందుకు వెళ్లే కొలది వాళ్ళు ముల్లోకాలలోని-ఫా మరియు ముల్లోకాతీత-ఫా కు మధ్యనున్న మధ్యస్థ స్థాయికి చేరుకుంటారు, పవిత్రమైన-తెల్లని దేహం (స్పటికపు-తెల్లని దేహం అని కూడా అంటారు) అని పిలవబడుతుంది. భౌతిక శరీరంయొక్క కృషి ముల్లోకాలలోని-ఫా లో అత్యున్నతమైన స్వరూపానికి చేరుకున్నప్పుడు, అది కేవలం ఏమిటంటే మానవ మాంసపు శరీరం అత్యున్నతమైన స్వరూపానికి రూపాంతరం చెందింది అని అర్థం. మొత్తం శరీరం అనేది స్వచ్ఛంగా ఈ స్వరూపంలో ఉన్నప్పుడు, ఇది పూర్తిగా ఉన్నత-శక్తి పదార్థంచేత కూర్చబడి ఉంటుంది. ఇది పవిత్రమైన-తెల్లని శరీరం అని ఎందుకు పిలవబడుతుంది? ఇది ఎందుకంటే ఈ శరీరం ఇప్పటికే అత్యున్నతమైన శ్రేణి కలిగి ఉన్న పరిపూర్ణమైన స్వచ్ఛతకు చేరుకుంది కాబట్టి. ఇది దివ్య దృష్టితో చూసినప్పుడు, యావత్తు శరీరం పారదర్శకంగా ఉంటుంది—అచ్చం పారదర్శకమైన గాజులాగా. మీరు దాని వైపు చూస్తే అక్కడ ఏమీ ఉండదు, ఎందుకంటే ఇది ఇటువంటి స్థితిని ప్రదర్శిస్తుంది కాబట్టి. తేటతెల్లం చేసి చెప్పాలంటే, ఈ శరీరం ఈపాటికే ఒక బుద్ధ-దేహం. ఇది ఎందుకంటే ఉన్నత-శక్తి పదార్థం చేత కూర్చబడి ఉన్న శరీరం ఇది ఇప్పటికే మన భౌతిక శరీరాల నుండి విభిన్నమైనది. ఈ పాటికి, అన్ని అతీంద్రియ సామర్థ్యాలూ మరియు అతీంద్రియ నైపుణ్యాలూ ఒక్కసారిగా విసర్జించబడతాయి. అవి ఒక లోతైన పరిమాణంలో ఉంచబడతాయి, ఎందుకంటే అవి పనికి రావు మరియు ఇకపై ఎలాంటి ఉపయోగము లేదు కాబట్టి. భవిష్యత్తులో ఒక రోజు మీరు కృషిలో సఫలం అయ్యిన తరువాత, మీరు వెనక్కి తిరిగి వాటిని బయటకు తీసి చూసుకోవడం ద్వారా మీ కృషి సాధన ప్రయాణాన్ని నెమరవేసుకోవచ్చు. ఈ సమయానికి, కేవలం రెండు విషయాలు మాత్రమే మిగులుతాయి: *గొంగ్* స్తంభం ఇంకా మిగులుతుంది, మరియు కృషి చేయబడ్డ చిరంజీవ శిశువు చాలా పెద్దదిగా పెరిగిపోయి ఉంటుంది. అయినా రెండూ ఒక లోతైన పరిమాణంలో ఏదైతే ఒక సగటు-స్థాయి దివ్య దృష్టి గల వ్యక్తిచేత చూడలేనిదో అక్కడ ఉంటాయి. ఒకరు చూడగలిగింది అంతా ఏమిటంటే ఈ వ్యక్తియొక్క శరీరం పారదర్శకంగా ఉందని.

ఎందుకంటే పవిత్రమైన-తెల్లని దేహం అనేది కేవలం మధ్యస్థ స్థాయే కాబట్టి, మున్ముందు కృషి సాధనతో ఒకరు వాస్తవంగా ముల్లోకాతీత-ఫా యొక్క కృషిని ఆరంభిస్తారు, ఇది బుద్ధ-దేహం యొక్క కృషి అని కూడా పిలవబడుతుంది. ఆ శరీరం మొత్తం *గొంగ్* చేతనే కూర్చబడి ఉంటుంది. ఈపాటికే ఒకరి యొక్క *పిన్ పింగ్* అనేది నిలకడగా అయ్యి ఉండవచ్చు.

ఒకరు కృషి సాధన ఒక కొత్త ప్రారంభంతో మొదలుపెడతారు మరియు అతీంద్రియ సామర్థ్యాలు తిరిగి మరలా అభివృద్ధి చేస్తారు మరియు అవి ఇకపై "అతీంద్రియ సామర్థ్యాలు" అని పిలవబడవు. వాటిని "బుద్ధ ఫా యొక్క దివ్య శక్తులు" అని పిలవాలి ఎందుకంటే అవి వాటియొక్క అనంతమైన శక్తితో అన్ని పరిమాణాల మీద పనిచేయగలవు కాబట్టి. భవిష్యత్తులో మీరు కృషి సాధన చేయడం కొనసాగిస్తూ ఉంటే, మీరు, స్వయంగానే ఉన్నత స్థాయిలోని విషయాలు, కృషి సాధన ఎలా చెయ్యాలి, మరియు కృషి సాధనల యొక్క ఉనికి స్వరూపాలు తెలుసుకోగలుగుతారు.

అతిభక్తి యొక్క బంధం

అతిభక్తి యొక్క బంధానికి సంబంధించిన ఒక విషయాన్ని నేను సంబోధిస్తాను. చాలామంది *ఛిగొంగ్* ను ఎంతో కాలంనుండి సాధన చేసారు. ఎన్నడు దాన్ని సాధన చేయని మనుషులు కూడా ఉన్నారు, కాని ఎవరైతే సత్యాన్ని మరియు మానవ జన్మకు అర్థాన్ని వెతికారో మరియు యోచించారో. ఒక్కసారి వాళ్ళు మన ఫాలున్ దాఫా నేర్చుకున్నారంటే, జీవితంలో వాళ్ళు అర్థం చేసుకోవాలని కోరుకున్న ప్రశ్నలు ఎన్ని అయితే ఉన్నాయో కాని సమాధానం చెప్పలేకపోయారో వాటన్నిటినీ వాళ్ళు ఒక్కసారిగా అర్థం చేసుకుంటారు. బహుశ వాళ్ళ మనసులు సమున్నతం చేయబడడంతో పాటు, వాళ్ళు చాలా ఉత్సాహభరితులు కూడా అవుతారు—ఇది మాత్రం తప్పదు. నాకు తెలుసు ఒక నిజమైన సాధకుడు దాని యొక్క విలువ తెలుసుకుంటాడు మరియు దాన్ని పదిలపరచుకుంటాడు అని. అయినప్పటికి తరచుగా ఒక సమస్య ఏర్పడుతుంది: మానవ ఉత్సాహం కారణంగా, ఒకరు అనవసరమైన అతిభక్తిని అభివృద్ధి చేసుకుంటారు. ఒకరి యొక్క పనులు చేసే తీరులో, సామాన్య మానవ సమాజంలో ఇతరులతో పరస్పర చర్యల్లో పాల్గొనేప్పుడు, లేక సామాన్య మానవ సమాజంయొక్క పర్యావరణంలో ఇది ఒకరిని అసహజంగా ప్రవర్తించేలా చేస్తుంది. ఇది సమ్మతమైనది కాదని నేనంటాను.

మన సాధన పాఠశాలలో అధిక సంఖ్యాక జనం కృషి సాధన సామాన్య మానవ సమాజంలోనే చేస్తారు, అందుకే మీరు సామాన్య మానవ సమాజం నుండి మిమ్మల్ని మీరు దూరం చేసుకోకూడదు మరియు మీరు కృషి సాధనను ఒక స్వచ్ఛమైన మనసుతోనే చెయ్యాలి. ఒకరికి ఇంకొకరికి మధ్య సంబంధాలను మామూలుగా ఉంచుకోవాలి. అయితే తప్పకుండా, మీకు

ఎంతో ఉన్నతమైన పిన్ *పింగ్* స్థాయి మరియు ఒక న్యాయబద్ధమైన మనసు ఉందనుకోండి. మీరు మీ యొక్క స్వంత పిన్ *పింగ్* ను మరియు మీ స్వంత స్థాయిని అభివృద్ధి చేసుకుంటారు; మీరు తప్పుడు పనులు చేయరు మరియు కేవలం మంచి కార్యాలే చేస్తారు—కేవలం ఇవే అటువంటి ఒక సాక్షాత్కారాలు. కొంతమంది తమని తాము అటు మానసికంగా ఏదో తేడా ఉన్నట్టుగానో లేక ఇటు వాళ్ళు ఈ ఐహిక ప్రపంచాన్ని చూసింది ఇక చాలు అన్నట్టుగానో వాళ్ళు ప్రవర్తిస్తారు. వాళ్ళు ఇతరులు అర్థం చేసుకోలేని మాటలు మాట్లాడుతుంటారు. ఇతరులు అంటారు కూడా: "ఇదేమిటో ఫాలున్ దాఫా నేర్చుకున్న ఒక మనిషి ఇలా అయిపోతాడు? ఇతనికి ఏదో మానసిక సమస్య ఉన్నట్టుగా ఉంది." నిజానికి, అది అలా కాదు. అతడికి ఊరికే ఉత్సాహం మరీ ఎక్కువ అయిపోయింది అందుకే అవివేకంగా ఉన్నట్టుగా అనిపిస్తాడు ఇంగితజ్ఞానం అనేది లేకుండా. అందరూ, ఒక్కసారి ఆలోచించండి: మీరు ఇలా ప్రవర్తించడం అనేది కూడా తప్పే, మరియు మీరు ఇంకొక విధమైన అతిశయానికి వెళ్లిపోయారు–మరలా ఇదొక బంధము. మీరు దీన్ని విడనాడాలి మరియు మిగతా వాళ్ళందరిలాగే సాధారణంగా మామూలు మనుషుల మధ్యనే జీవిస్తూ కృషి సాధన చెయ్యాలి. మీరు మామూలు మనుషుల మధ్య ఉన్నప్పుడు ఇతరులు మీకు పిచ్చి పట్టిందని పరిగణిస్తే, వాళ్ళు మీతో కలుసుకోరు మరియు మీ నుండి దూరంగా ఉంటారు. ఎవ్వరూ మీ పిన్ *పింగ్* మెరుగుపరచుకోవడానికి అవకాశాన్ని ఇవ్వరు, లేక మిమ్మల్ని ఒక మామూలు మనిషిగా కూడా చూడరు–ఇది సరైనది కాదు అని నేను చెప్పగలను! అందువల్ల, అందరు తప్పనిసరిగా ఈ విషయంపై శ్రద్ధ వహించి మరియు అతడు లేక ఆమె ఎవర్ని వారు మంచితనంగా నడిపించుకోవాలి.

మన సాధన సాధారణమైన సాధనల లాగ కాదు ఒకరిని పరధ్యానంలోకి, పరవశంలోకి వెళ్లే లాగ లేక వ్యామోహంలో పడేలా చేయడానికి. మన సాధనకు పూర్తిగా స్పృహలో ఉండి మిమ్మల్ని మీరు కృషి సాధన చేసుకోవాల్సిన ఆవశ్యకత ఉంది. ఎవరో ఒకరు ఎప్పుడూ అంటారు: "టీచర్, ఒక్కసారి నేను నా కళ్ళు మూసుకుంటే నా శరీరం ఊగడం మొదలు పెడుతుంది." ఇది అవశ్యంగా ఇలాగే ఉండాల్సిన అవసరంలేదని నేను చెప్పగలను. మీరు ఇప్పటికే మీ ప్రధాన చైతన్యాన్ని విడిచి పెట్టే ఒక అలవాటు అభివృద్ధి చేసుకున్నారు. ఒక్కసారి మీరు కళ్ళు మూసుకుంటే మీ ప్రధాన చైతన్యాన్ని నిద్రపుచ్చేస్తారు, మరియు అది అదృశ్యం అయిపోతుంది. మీరు ఇప్పటికే ఈ అలవాటును అభివృద్ధి చేసుకున్నారు. ఇక్కడ కూర్చొని ఉండగా, మీ శరీరం ఎందుకు ఊగదు? మీరు కళ్ళు తెరుచుకొని ఉన్నప్పటికి స్థితినే కాపాడుకుంటే, మీ కళ్ళు కొంచెం మూసుకోగానే మీ శరీరం ఊగుతోందా? కచ్చితంగా ఊగదు. మీరు అనుకుంటున్నారు *ఛిగొంగ్* సాధన ఇలాగే చెయ్యాలని మరియు మీరు ఈ భావనను

ఏర్పరుచుకున్నారు. ఒక్కసారి మీరు కళ్ళు మూసుకుంటే, మీరు ఎక్కడున్నారో మీకు తెలియకుండానే అదృశ్యం అయిపోతారు. మనం చెప్పాము మీ ప్రధాన చైతన్యం తప్పకుండా స్పృహతో ఉండాలని, ఎందుకంటే ఈ సాధన మీ స్వంతాన్నే కృషి చేస్తుంది కాబట్టి. మీరు జాగృత మనస్సుతోనే తప్పకుండా పురోగమనం సాధించాలి. మనకు ధ్యానంతో కూడిన వ్యాయామం కూడా ఉంది. మనం ధ్యానాన్ని ఎలా చేస్తాం? మేము అందరి నుండి కోరుకునేది ఏమిటంటే మీరు ఎంత లోతుగా ధ్యానం చేసినా గాని, ఇక్కడ సాధన చేస్తుంది మీరేనని మీకు తప్పకుండా తెలియాలి. మీరు ఒక పరవశ స్థితిలో ఉండడం అనేది కచ్చితంగా నిషేధించబడింది ఎక్కడైతే మీకు ఏమీ తెలియని పరిస్థితి ఉంటుందో. అయితే, ఎటువంటి ప్రత్యేకమైన స్థితి అనేది కలుగుతుంది? మీరు అక్కడ కూర్చొన్నప్పుడు, మీకు అద్భుతంగానూ మరియు ఎంతో సుఖంగానూ అనిపించాలి ఎలాగంటే మీరు ఒక గుడ్డు గుల్ల లోపల కూర్చొని ఉన్నట్టుగా; మీ అంతట మీరు ఆ వ్యాయామం సాధన చేస్తున్నట్టు మీకు స్పృహ ఉంటుంది, కాని మీకు మీ శరీరం మొత్తం కదల్చ లేనట్టు అనిపిస్తుంది. మన సాధనలో ఇదే తప్పకుండా జరగాలి. ఇంకొక స్థితి ఉంది ఇందులో ఒకరు కొంత సేపు కూర్చున్న తరువాత, వాళ్ళ కాళ్లు అదృశ్యం అయినట్టు కనుగొంటారు, మరియు కాళ్లు ఎక్కడికి వెళ్లాయో ఆలోచించ లేరు; శరీరం కూడా వెళ్లిపోయింది; భుజాలు కూడా పోయాయి; చేతులు కూడా పోయాయి—కేవలం తలే మిగిలింది. ఒకరు సాధన కొనసాగిస్తుంటే, వాళ్ళు తల కూడా వెళ్లిపోయిందని కనుగొంటారు కేవలం ఒకరి స్వంత మనసునే వదిలేసి, అది వాళ్ళు ఇక్కడ సాధన చేస్తున్నారని ఒక చిన్న ఆలోచన. మనం ఈ స్థితిని సాధించామంటే చాలు. ఇది ఎందుకు? ఈ స్థితిలో ఒకరు సాధన చేసినప్పుడు, శరీరం అనేది పూర్తిగా రూపాంతరం చేయబడుతుంది, మరియు ఇది పూర్తిగా అనుకూలమైన స్థితి. అందుకే మేము మీరు ఈ ప్రశాంతమైన స్థితిని సాధించాలని కోరుకుంటున్నాం. ఏమైనప్పటికీ, మీరు నిద్రపోకూడదు, లేక స్పృహ కోల్పోకూడదు, లేకపోతే మంచి విషయాలు అనేవి ఎవరిచేతో సాధన చేయబడవచ్చు.

మన సాధకులందరూ మామూలు మనుషుల మధ్య ఎన్నడు చాలా వింతగా ప్రవర్తించకుండా చాలా జాగ్రత్త వహించాలి. మీరు మామూలు మనుషుల మధ్య ఒక చెడు పాత్రను పోషిస్తే, ఇతరులు అనవచ్చు: “ఎవరైతే ఫాలున్ దాఫా నేర్చుకుంటారో ఎందుకీ మనుషులు అందరూ ఈ విధంగా ప్రవర్తిస్తారు?” ఇది ఫాలున్ దాఫా యొక్క ప్రతిష్టని చెడగొట్టినదానికి సమానం. అందుకే తప్పకుండా ఈ విషయాన్ని జాగ్రత్తగా గమనించడం మాత్రం గుర్తుంచుకోండి. ఇతర విషయాల్లో మరియు

కృషి సాధన క్రమంలో, ఒకరు జాగ్రత్త వహించాలి అతిభక్తి అనే బంధాన్ని వృద్ధి చేసుకోకుండా—ఇటువంటి మనస్తత్వం చాలా తేలికగా దుష్టశక్తులచేత ఉపయోగించబడవచ్చు.

మాటయొక్క కృషి

గతంలో మతాలకు మాటయొక్క కృషి ఆవశ్యకత కూడా ఉండేది. ఏమైనప్పటికీ, మతాలు సూచించే మాటయొక్క కృషి ప్రధానంగా కొంతమంది వృత్తి పరమైన సాధకులకే ఆపాదిస్తుంది—సాదువులు మరియు ధావొ మతస్థులు ఎవరైతే మాట్లాడటానికి నోరు తెరవరో. వాళ్ళు వృత్తి పరమైన సాధకులు కాబట్టి, వాళ్ళు మానవ బంధాలను ఇంకా ఎక్కువ మోతాదులో వదిలించుకోవాలని అనుకుంటారు. వాళ్ళు నమ్మేది ఏమిటంటే ఒక్కసారి వాళ్ళు ఆలోచించడం చేస్తే, అది కర్మ అని. మతాలు కర్మను "మంచి కర్మ" మరియు "పాపిష్టి కర్మ" క్రింద విభజించాయి. అది మంచి కర్మ, లేక పాపిష్టి కర్మ, అనే దానికి సంబంధం లేకుండా, బుద్ధ పాఠశాల యొక్క శూన్య భావ మార్గం కానివ్వండి లేక ధావొ పాఠశాలయొక్క ఏమీ లేనితనం బోధనలు నుండి గాని, దాన్ని ఉత్పత్తి చేయకూడదు అంతే. అందువల్ల, వాళ్ళు తాము ఏమీ చేయము అని పేర్కొన్నారు ఎందుకంటే వాళ్ళు వ్యవహారాల యొక్క కర్మ సంబంధాలను చూడలేరు కాబట్టి, అది ఏమిటంటే, ఆ సంగతులు మంచివా లేక చెడ్డవా, లేక ఎటువంటి కర్మ సంబంధాలు ఉన్నాయో. ఒక సాధారణమైన సాధకుడు ఎవరైతే అంత ఉన్నతమైన స్థాయికి చేరుకోలేదో ఈ విషయాలను చూడలేడు, అందుకే అతడు ఏదైనా ఒక విషయం ఉపరితలంలో మంచి దానిగా అనిపించినా గాని, ఒక్కసారి జరిగిపోయిన తరువాత అది చెడు విషయం కావచ్చునేమో అని మనస్తాపం చెందుతూ ఉంటాడు. అందువల్ల, ఒకరు వూవే (wuwei) సాధన చేయడానికి వాళ్లకి చేతనైనంతవరకు ప్రయత్నం చేస్తారు మరియు ఏ విషయము చేయరు ఎందుకంటే కర్మను ఉత్పత్తి చేయడాన్ని తప్పించుకోవచ్చని. ఇది ఎందుకంటే ఒక్కసారి కర్మ ఉత్పత్తి అయిందంటే, ఒకరు దాన్ని నిర్మూలించాలి మరియు దాని వల్ల బాధపడాలి కాబట్టి. ఉదాహరణకి, మన సాధకులకి ఏ స్థాయిలో వాళ్ళు జ్ఞానోదయాన్ని పొందుతారో ముందుగానే నిర్ణయించబడుతుంది మీరు అనవసరంగా మధ్య దారిలో ఏదైనా దూరిస్తే, అది మీ పూర్తి కృషి సాధనకే సమస్యలను తీసుకువస్తుంది. అందువల్లనే ఒకరు వూవే సాధన చేస్తారు.

బుద్ధ పాఠశాలలో మాటయొక్క కృషి అవసరం ఉంది, అంటే, ఒకరి మాట ఒకరి యొక్క ఆలోచనలద్వారా

నియంత్రించబడుతుంది. అనుగుణంగా, ఒకరి ఆలోచనలకు ఆశయాలు ఉంటాయి. ఒకరి మనసు దానికి అదే కొంత మేరకు ఆలోచించుకోవాలి అనుకుంటే, చెప్పాలి అనుకుంటే, ఏదైనా చెయ్యాలి అనుకుంటే, ఒకరి ఇంద్రియాలను మరియు నాలుగు అవయవాలని మార్గదర్శకం చేయాలన్నా గాని, మామూలు మనుషుల మధ్య అది ఒక బంధం అయ్యి ఉండవచ్చు. ఉదాహరణకి, ఒకరికి ఇంకొకరికి సంఘర్షణలు ఉంటాయి, ఎటు వంటివి అంటే "నువ్వు మంచివాడివి, కాని అతడు మంచివాడు కాదు" లేక "నీ కృషి అనేది మంచిది, కాని అతనిది కాదు." ఇవి వాటిల్లో అవే సంఘర్షణలు. మనం ఏదైనా ఒక సర్వసాధారణమైన దాని గురించి మాట్లాడదాము, ఎటువంటిది అంటే "నాకు ఇది చెయ్యాలని ఉంది అది చెయ్యాలని ఉంది," లేక "ఈ విషయాన్ని ఇప్పుడు ఈ విధంగానే లేక ఆ విధంగానే చెయ్యాలి." బహుశ ఇది అనుకోకుండా ఎవరో ఒకరిని బాధించవచ్చు. ఎందుకంటే పరస్పర సంఘర్షణలు అన్ని చాలా క్లిష్టమైనవి కాబట్టి, ఒకరు అనుకోకుండా కర్మను ఉత్పత్తి చేయవచ్చు. దీనికి పర్యవసానంగా, ఒకరు మొత్తానికే తమ నోటికి తాళం వేసేసుకోవాలి అని మరియు ఏదీ మాట్లాడకూడదని అనుకోవచ్చు. గతంలో, మతాలు మాటయొక్క కృషిని చాలా గంభీరంగా తీసుకునే వాళ్ళు, మరియు ఇదే మతాల్లో బోధించబడేది.

మన ఫాలున్ దాఫా సాధకుల్లో అధిక సంఖ్యాకులు (వృత్తి పరమైన సాధకులను తప్పిస్తే) మామూలు మనుషుల మధ్య కృషి సాధన చేస్తారు. వాళ్ళు అందువల్ల సామాన్య మానవ సమాజంలో ఒక మామూలు జీవితాన్ని సాగించడం మరియు సమాజంతో పరస్పర చర్యలను చేయడం నుండి తప్పించుకోలేరు. అందరికి ఒక ఉద్యోగం ఉంటుంది మరియు దాన్ని తప్పక బాగా చెయ్యాల్సిందే. కొంతమంది వాళ్ళ ఉద్యోగం మాట్లాడడం ద్వారా చెయ్యాల్సి ఉంది. అయితే అది విరుద్ధం కాదా? అది విరుద్ధం కాదు. అది విరుద్ధం ఎందుకు కాదు? మనం సూచించే మాటయొక్క కృషి ఇతరుల దానికంటే చాలా విభిన్నమైనది. కృషి మార్గాల్లో ఉన్న వ్యత్యాసం కారణంగా, ఆ ఆవశ్యకతలు కూడా విభిన్నమైనవే. మనం అందరం ఒక సాధకుడి పిన్ పింగ్ కి అనుగుణంగా సంఘర్షణలు సృష్టించకుండా లేక సక్రమం కాని దాన్ని దేన్ని పలకకుండా మాట్లాడాలి. సాధకులుగా, ప్రత్యేకమైన విషయాలు అనవచ్చా లేదా అని నిర్ణయించుకోడానికి మనల్ని మనం ఫా యొక్క ప్రమాణంతో కొలుచుకోవాలి. ఒకరు ఫా కి అనుగుణంగా సాధకుల పిన్ పింగ్ ప్రామాణికానికి లోబడి ఉంటే ఏదైతే చెప్పాల్సిన అవసరం ఉందో అది ఎటువంటి సమస్యా సృష్టించదు. దీనికి అదనంగా, మనం ఫా ను గురించి మాట్లాడాలి మరియు ప్రచారం చెయ్యాలి, అందుకే మాట్లాడకుండా ఉండడం అనేది అసంభవం. మనం బోధించే మాటయొక్క కృషిని సూచించేది: ఏదైతే ఒకరి

ప్రతిష్ట మరియు స్వయం ప్రయోజనాన్ని కలుపుకొని ఉంటుందో ఏదైతే మామూలు మనుషుల మధ్య విడిచిపెట్టలేక పోతామో, అది ఏదైతే సమాజంలో సాధకులయొక్క నిజమైన పనితో ఎటువంటి సంబంధము లేకుండా ఉంటుందో, ఒకే సాధన పాఠశాల నుండి సాధకుల మధ్య మతిలేని సోది కబుర్లు, ఒకరిని ప్రదర్శన చేసుకునేలా చేసే బంధాలు, వదంతులు లేక పుకార్లు చాటించడం, లేక కొన్ని సామాజిక పరిస్థితులపైన ఎటువంటి చర్చలంటే వేటిగురించి అయితే ఒకరు ఉద్రిక్తులు అయ్యి ఉంటారో. ఇవి అన్నీ మామూలు మనుషుల యొక్క బంధాలు అని నేను నమ్ముతాను. ఈ సందర్భాలలో మనం ఏం మాట్లాడుతున్నాము అని మనం జాగ్రత్త వహించాలి—అదే మనం సూచించే మాటయొక్క కృషి. గతకాలంలో సాదువులు ఈ విషయాలను చాలా గంభీరంగా తీసుకునే వాళ్ళు, ఎందుకంటే ఒక్కసారి ఒకరు ఆలోచించడం మొదలుపెడితే వాళ్ళు కర్మను ఉత్పత్తి చేస్తారు కాబట్టి. అందువల్లనే వాళ్ళు "శరీరము, వాక్కు, మరియు మనస్సు" కృషి చేసే వాళ్ళు. వాళ్ళు మాట్లాడే శరీరంయొక్క కృషికి ఒకరు తప్పుడు కార్యాలు చేయరాదు అని అర్థం. మాటయొక్క కృషికి ఒకరు మాట్లాడకూడదు అని అర్థం. మనస్సు యొక్క కృషికి అర్థం ఒకరు ఆలోచించడం కూడా చేయకూడదు అని. గతంలో, దేవాలయాల్లో వృత్తి పరమైన కృషికి ఈ విషయాల్లో కఠినమైన నిబంధనలు ఉండేవి. మనము ఒక సాధకుడి *పిన్ పింగ్* ప్రమాణానికి అనుగుణంగా మనల్ని నడిపించుకోవాలి. ఒకరు ఏది అనవచ్చో ఏది అనకూడదో అనేదాన్ని అర్థం చేసుకున్నంత కాలం ఎటువంటి సమస్యా లేదు.

తొమ్మిదవ ప్రసంగం

ఛిగొంగ్ మరియు శారీరక వ్యాయామాలు

ఒక సామాన్యమైన స్థాయిలో, మనుషులు *ఛిగొంగ్* అంటే సూటిగా శారీరక వ్యాయామాలకు సంబంధించిందే అని తేలికగా అనుకుంటారు. ఒక ఆరోగ్యవంతమైన శరీరాన్ని పొందడం విషయానికి వస్తే *ఛిగొంగ్* మరియు శారీరక వ్యాయామం తక్కువ స్థాయిలో రెండూ ఒకటే. అయినప్పటికి, దీని యొక్క ప్రత్యేకమైన వ్యాయామ పద్ధతులు మరియు అలవరచుకున్న విధానాలు శారీరక వ్యాయామాలకు సంబంధించిన వాటికి గొప్ప వ్యత్యాసం కలిగి ఉంటాయి. శారీరక వ్యాయామం ద్వారా ఆరోగ్యవంతమైన శరీరాన్ని పొందడానికి, ఒకరు వ్యాయామం చేసే మోతాదును పెంచాలి మరియు శారీరక అభ్యాసాన్ని తీవ్రతరం చెయ్యాలి. *ఛిగొంగ్* సాధన, ఎలాగైనా గాని, దీనికి పూర్తి వ్యతిరేకం, ఎందుకంటే ఇందులో ఒకరు కదలవలసిన అవసరం లేదు. ఏదైనా కదలిక ఉన్నా గాని, అది మృదువుగాను, నెమ్మదిగానూ, మరియు వంపులు తిరిగినట్టు ఉంటుంది. ఇది కదలిక లేకుండా మరియు తటస్థంగా కూడా ఉంటుంది—ఇది స్వరూపం విషయంలో పెద్దగానే వ్యత్యాసం కలిగి ఉంటుంది. ఒక ఉన్నత స్థాయి దృక్పథం నుండి చూస్తే, *ఛిగొంగ్* అనేది చికిత్సలకు మరియు శారీరక పుష్టికే పరిమితమై లేదు, ఎందుకంటే అది ఏదో ఒక ఉన్నతమైన స్థాయిలలో ఉన్న దాన్ని మరియు ఇంకా లోతు గల విషయాలను రూపొందించుకుంటుంది కాబట్టి. *ఛిగొంగ్* అనేది మామూలు మనుషుల స్థాయిలో చిన్నచిన్న విషయాలయొక్క కలగలుపు కాదు. ఇది అతీంద్రియమైనది మరియు విభిన్న స్థాయిలలో విభిన్నమైన సాక్షాత్కారాలను కలిగి ఉంటుంది. ఇది మామూలు మనుషులను దాటి ఎంతో దూరంలో ఉన్నటువంటి ఒక సంగతి.

వ్యాయామాల స్వభావం విషయానికి వస్తే, అవి కూడా విపరీతమైన భిన్నత్వాన్ని కలిగి ఉంటాయి. శరీరాన్ని ఈ ఆధునిక స్థాయి పోటీకి సిద్ధం చెయ్యాలంటే మరియు దాని ప్రమాణాలకు అందుకోవాలంటే, క్రీడాకారుడు, అతి ముఖ్యంగా ఈ రోజుల్లో క్రీడాకారుడు, వ్యాయామం చేసే మోతాదు పెంచాల్సిన అవసరం ఉంది. అందువల్ల ఒకరు ఎల్లప్పుడూ శరీరాన్ని శ్రేష్టమైన ఆకారంలోనే ఉంచుకోవాలి. ఈ లక్ష్యాన్ని సాధించాలంటే, శరీరంలో రక్త ప్రసరణం సరిపడేట్టుగా ఉంచాలంటే, ఒకరి జీవక్రియను మెరుగు పరుచుకోవడానికి, మరియు శరీరాన్ని ఎల్లప్పుడూ వృద్ధి చెందుతున్న స్థితిలోనే ఉంచాలంటే ఒకరు తప్పకుండా వ్యాయామంయొక్క మోతాదును పెంచాల్సిందే. జీవక్రియను ఎందుకు మెరుగుపర్చాలి? ఇది ఎందుకంటే ఒక క్రీడాకారుడి శరీరం ఎల్లప్పుడూ వృద్ధి చెందుతూనే ఉండాల్సి ఉంది మరియు పోటీ కోసం ఉత్తమమైన స్థితిలో ఉండాలి కాబట్టి. మానవ

శరీరం అనేకమైన కణాల చేత పొందుపరచబడి ఉంటుంది. వీటన్నిటికీ ఈ విధమైన ప్రక్రియ ఉంటుంది: కొత్తగా విభజన జరిగిన కణాలయొక్క జీవితం చాలా సత్తువ కలిగి ఉంటుంది మరియు ఆ కణం ఎదుగుదలకు ఒక ప్రత్యక్ష రూపాన్ని దాలుస్తుంది. అది అంతిమ దశకు పెరిగిన తరువాత, అది ఇక పైన ఎదగలేదు మరియు దాని అతి కింది స్థాయికి మాత్రమే దిగజారగలదు. ఆ తరువాత దాన్ని ఒక కొత్త కణం భర్తీ చేస్తుంది. ఉదాహరణకి దాన్ని వర్ణించడానికి పగటి పూట పన్నెండు గంటలను ఉపయోగించుకుందాము. ఒక కణం ఉదయం 6 గంటలకు విభజించబడుతుంది మరియు ఒక ఎదుగుదల స్థితిని సంతరించుకుంటుంది. అది 8 గంటలు, 9 గంటలు లేక 10 గంటలకి చేరుకునేటప్పటికి, ఇవి అన్ని చాలా మంచి సమయాలు. మధ్యాహ్న కాలం వచ్చేటప్పటికి, అది ఇకపై పైకి వెళ్లలేదు, మరియు కింది స్థాయికి మాత్రమే వెళ్లగలదు. ఈ సమయంలో, కణానికి మిగిలిన జీవిత కాలం ఇంకా సగమే ఉంటుంది, కాని ఈ మిగిలిన సగం ఒక క్రీడాకారుడి పోటీ పరిస్థితికి అనుకూలమైనది కాదు.

అయితే అప్పుడు ఏం చెయ్యాలి? ఒకరు అభ్యాసాన్ని తీవ్రతరం చెయ్యాలి మరియు రక్త ప్రసరణం పెంచాలి, అప్పుడే కొత్తగా విభజన జరిగిన కణాలు పాత వాటిని భర్తీ చేయగలవు. ఇది ఈ మార్గాన్ని ఎంచుకుంటుంది. అంటే చెప్పేది ఏమిటంటే కణం యొక్క పూర్తి ప్రయాణం ముగిసే లోపలే లేక కేవలం దాని జీవితం సగమే అయిన వెంటనే, అది భర్తీ చేయబడుతుంది. ఆ శరీరం ఆ విధంగా ఎప్పటికి బలాన్ని పోషించుకుంటుంది మరియు మెరుగు పరచుకుంటూ ఉంటుంది. అయినా గాని మానవ కణాలు ఎప్పటికి ఈ విధంగా విభజించబడుతూనే ఉండలేవు, ఎందుకంటే కణ విభజనలకు అంతం అనేది ఉంటుంది కాబట్టి. ఉదాహరణకి ఒక కణం ఒకరి జీవిత కాలంలో మొత్తం మీద ఒక వంద సార్లే విభజన చేయబడగలదు అనుకోండి. వాస్తవానికి, అది పది లక్షల సారులకంటే పైగా విభజన కాగలదు. మరియు ఉదాహరణకి ఒక మామూలు మనిషికి ఒక కణం వంద సార్లు విభజన జరిగినప్పుడు, అతడు వంద సంవత్సరాలు జీవించగలడు. కాని ఇప్పుడు ఒక కణం కేవలం దాని జీవిత కాలంలో సగమే జీవించింది, అందుకే అతడు కేవలం ఏభై ఏళ్లు మాత్రమే జీవించగలడు. అయినా గాని ఈ క్రీడాకారులకు ఎటువంటి పెద్ద సమస్య అనేది రావడం మనం చూడలేదు ఎందుకంటే క్రీడాకారులు ఈ రోజుల్లో ముప్పై ఏళ్లు రాక ముందే విరమణ తీసుకోవాలి కాబట్టి. అతి ముఖ్యంగా ఇప్పుడు పోటీ స్థాయి అనేది ఎంతో ఎక్కువగా ఉంది, మరియు విరమణ తీసుకున్న క్రీడాకారుల సంఖ్య కూడా ఎక్కువ. ఒక క్రీడాకారుడు ఆ విధంగా ఒక సామాన్యమైన జీవితాన్ని తిరిగి ఆరంభిస్తాడు మరియు చూడటానికి అంత ఎక్కువగా ప్రభావానికి గురైనట్లు కనిపించడు. సిద్ధాంతపరంగా, ఇది అవశ్యంగా ఈ విధంగానే ఉంటుంది. శారీరక వ్యాయామం ఒకరిని ఆరోగ్యమైన శరీరాన్ని ఉంచుకోవడానికి అవకాశాన్ని కల్పిస్తుంది, కాని అది ఒకరి జీవితంయొక్క నిడివి కూడా

తగ్గిస్తుంది. చూడడానికి ఒక క్రీడాకారుడు లేత వయసులోనే ఉన్నా గాని ఇరవై సంవత్సరాల వాడిలా కనిపిస్తాడు, అదే విధంగా ఇరవై సంవత్సరాల వయస్సులో ముప్పై సంవత్సరాలు ఉన్నట్టుగా కనబడతాడు. ఒక క్రీడాకారుడు సాధారణంగా త్వరగా వయస్సు మళ్లినట్టు కనిపిస్తాడు. ఏదైనా ప్రయోజనం అనేది ఉంటే, అది ఉండి ఉండొచ్చు—తార్కిక దృక్పథం నుండి—ఒక ప్రతికూలం. వాస్తవానికి, ఇది ఈ మార్గాన్ని ఎంచుకుంటుంది.

చిగొంగ్ సాధన అనేది శారీరక వ్యాయామాలకు పూర్తి వ్యతిరేకం. దీనికి తీక్షణమైన కదలికల అవసరం లేదు. ఏదన్నా కదలిక ఉన్నా గాని, అది మృదువుగా, నెమ్మదిగా మరియు వంపులు తిరిగినట్టు ఉంటుంది. ఇది ఎంత మృదువుగా మరియు నెమ్మదిగా ఉంటుందంటే అది కదలికే లేనట్టు లేక తటస్థంగా కూడా ఉంటుంది. పరవశంలో కూర్చొని చేసే కృషి సాధన పద్ధతికి ఆ తటస్థ స్థితియొక్క అవసరం ఉందని మీకు తెలుసు. ప్రతీది, ఎటువంటిది అంటే హృదయ స్పందన మరియు రక్త ప్రసరణం, అన్నిటి వేగమూ తగ్గిపోతాయి. భారత దేశంలో, చాలా మంది యోగవిద్య గురువులు ఉన్నారు వాళ్ళు నీటి మధ్యలో కూర్చొనగలరు లేక భూమిలో కప్పి వేయబడి చాలా రోజులు ఉండగలరు. వాళ్ళు తమని తాము పూర్తిగా తటస్థంగా చేసుకోగలరు తమ హృదయ లయలను కూడా నియంత్రించగలరు. ఉదాహరణకి ఒకరియొక్క కణాలు రోజుకి ఒక్కసారి విభజన అవుతాయి అనుకోండి. ఒక సాధకుడు తన శరీర కణాలను రెండు రోజులకు ఒకసారి, వారానికి ఒకసారి, అర్ధ మాసానికి ఒకసారి లేకపోతే ఇంకా ఎక్కువ కాల పరిధి వరకూ విభజన అయ్యేలా చేయగలడు. అతడు ఇప్పటికే తన జీవిత కాలాన్ని పొడిగించుకున్నాడు, అప్పుడు. ఇది కేవలం మనసును కృషి చేస్తూ శరీరాన్ని కృషి చేయకుండా ఉండే సాధనలను సూచిస్తుంది, వాళ్ళు దీన్ని సాధించగలిగి మరియు ఒకరి జీవితాన్ని కూడా పొడుగించగలరు కాబట్టి. ఎవరైనా ఒకరు అనుకోవచ్చు: "ఒకరి జీవితం లేక జీవితకాలం ముందే నిర్ధారించబడి ఉంటుంది కద? ఒకరు శరీరాన్ని కృషి చేయకుండా ఇంకా ఎక్కువ కాలం ఎలా జీవించగలరు?" నిజమే. ఒక సాధకుడి స్థాయి ముల్లోకాలను అధిగమించి చేరుకుంటే, అతని జీవితం పొడిగించబడగలదు, కాని బయటకి మాత్రం అతడు ఎంతో ముసలివాడిలాగా కనిపిస్తాడు.

ఒక నిజమైన సాధన ఏదైతే శరీరాన్ని కృషి చేస్తుందో అది నిరంతరము సేకరించబడిన ఉన్నతమైన-శక్తి పదార్థాన్ని ఒకరి శరీరంయొక్క కణాల్లో సేకరిస్తుంది మరియు దాని సాంద్రతను క్రమంగా పెంచుతుంది ఆ సామాన్య మానవ కణాలను క్రమంగా అణచివేస్తుంది మరియు భర్తీ చేస్తుంది. ఈ సమయంలో అక్కడ ఒక గుణాత్మకమైన మార్పు జరుగుతుంది, మరియు ఈ వ్యక్తి శాశ్వతంగా యౌవనంగానే ఉంటాడు. సహజంగానే, కృషి ప్రక్రియ అనేది చాలా నెమ్మదైనది మరియు క్రమంగా జరిగేది, మరియు ఒకరు తప్పక చాలా ఎక్కువగా త్యాగాలు చెయ్యాల్సి ఉంది. ఒకరు తమని

తాము స్వయంగా మానసికంగా శారీరకంగా నిగ్రహించు కోవడం అనేది మరీ అంత తేలిక కాదు. ఒకరు ఇతరులతో *పిన్ పింగ్* సంఘర్షణలో ప్రశాంతంగా ఉండగలరా? ఒకరి వ్యక్తిగతమైన, స్వార్థ ప్రయోజనాత్మక ఆసక్తులు నష్టపోయేలా ఉంటే ఒకరు ఏమీ జరగనట్టు ఉండగలరా? ఇది చేయడం అనేది చాలా కష్టం, అందుకే, ఇది ఒకరు ఈ లక్ష్యాన్ని సాధించాలి అనుకున్నంత కాలం, వాళ్ళు దీన్ని సాధించేయగలరు అని కాదు. కేవలం ఒకరి *పిన్ పింగ్* మరియు *డ* అనేవి అభివృద్ధి చేయబడిన తరువాతే ఒకరు ఈ లక్ష్యాన్ని సాధించగలరు.

చాలామంది మనుషులు *ఛిగొంగ్* అనేది సాధారణమైన శారీరక వ్యాయామం అని అనుకుంటారు, కాని నిజానికి వ్యత్యాసం అనేది అత్యంత మహత్తరమైనది; అవి ఒకే సంగతి కానే కాదు. కేవలం *ఛి* అత్యంత తక్కువ స్థాయిలో, ఏదైతే చికిత్సలు మరియు శారీరక దృఢత్వం కోసం మరియు ఒక ఆరోగ్యకరమైన శరీరాన్ని కాపాడుకోడానికి సాధన చేసినప్పుడే, ఈ అతి కింది స్థాయి లక్ష్యం అనేది శారీరక వ్యాయామానికి పోలిక కలిగి ఉంటుంది, ఒక ఉన్నత స్థాయిలో, ఎలాగైనా గాని, అవి పూర్తిగా విభిన్నమైన విషయాలు. *ఛిగొంగ్* లో ఆ శరీరం శుద్ధి చేయడం అనే దానికి కూడా దాని యొక్క ఉద్దేశం ఉంది, మరియు, దానికి పైగా, సాధకులు సామాన్య మానవ సూత్రాలను కాకుండా అతీంద్రియమైన సూత్రాలతో అంగీకరించవలసిన ఆవశ్యకత ఉంది. కాని శారీరక వ్యాయామాలు అనేవి కేవలం మామూలు మనుషుల కొరకే.

మానసిక-సంకల్పం

మానసిక-సంకల్పం విషయానికి వస్తే, ఇది మానవ మానసిక కార్యక్రమాలను సూచిస్తుంది. కృషి సాధకుల సమాజంలో, మెదడులోన మానసిక కార్యక్రమాలు అనేవి ఎలా చూడబడతాయి? అది విభిన్నమైన స్వరూపాల్లో ఉన్న మానవ ఆలోచనలను(మానసిక-సంకల్పాన్ని) ఎలా చూస్తుంది? మరియు అవి ఎలా వ్యక్తం అవుతాయి? ఆధునిక వైద్యం దాని మానవ మెదడుయొక్క అధ్యయనంలో అనేకమైన ప్రశ్నలను ఇంకా పరిష్కారం చేయలేకపోతుంది, ఎందుకంటే ఇది మన శరీర ఉపరితలాన్ని అధ్యయనం చేసినంత తేలికైన విషయం కాదు కాబట్టి. ఇంకా లోతైన స్థాయిలో, విభిన్నమైన పరిమాణాలు విభిన్నమైన స్వరూపాలను ఆపాదించుకుంటాయి. కాని ఇది కొంతమంది *ఛిగొంగ్* గురువులు చెప్పినట్టుగా కూడా కాదు. కొంతమంది *ఛిగొంగ్* గురువులకు వాళ్ళకే ఏం జరుగుతుందో తెలియదు, లేక వాళ్ళు దాన్ని స్పష్టంగా వివరించను కూడా లేరు. ఒక్కసారి మనసును ఉపయోగించి ఒక ఆలోచన అనేది అభివృద్ధి చేస్తే, ఏదైనా గానీ చేయగలమని వాళ్ళు అనుకుంటారు.

వాళ్ళు ఆ పనులు వాళ్ళ ఆలోచనలు లేక వాళ్ళ మానసిక-సంకల్పం ద్వారా చేయబడిందని ప్రకటిస్తారు. నిజానికి, ఆ విషయాలు వాళ్ళ యొక్క మానసిక-సంకల్పం ద్వారా చేయబడనే లేదు.

మొట్టమొదట, ఒకరి ఆలోచనలు అనేవి ఎక్కడ మొదలౌతాయి అనే దాని గురించి మాట్లాడదాము. ప్రాచీన చైనాలో, ఒక వాక్యం ఉండేది "హృదయంతో-ఆలోచించడం" అనేది. ఇది ఎందుకు హృదయంతో-ఆలోచించడం అని పిలవబడుతుంది? ప్రాచీన చైనీయ విజ్ఞాన శాస్త్రం చాలా పురోగమనం చెందింది ఎందుకంటే దాని యొక్క పరిశోధన సూటిగా మానవ శరీరము, జీవితము, మరియు విశ్వం అనే వాటిని లక్ష్యంగా చేసుకున్నాయి కాబట్టి. కొంతమంది మనుషులకి వాస్తవంగానే తమ హృదయం ఆలోచిస్తుంది అనిపిస్తుంది, అలాగే ఇతరులు తమ మెదడు ఆలోచిస్తుందని అనుకుంటారు. ఇటువంటి పరిస్థితి ఇలా ఎందుకు ఉంటుంది? కొంతమంది తమ హృదయంతో-ఆలోచించడాన్ని గురించి మాట్లాడటం అనేది ఎంతో సమంజసం. ఇది ఎందుకంటే ఒక మామూలు మనిషియొక్క ప్రథమ ఆత్మ అనేది ఎంతో చిన్నది అని మేము కనుగొన్నాము కాబట్టి, మరియు మానవ మెదడు నుండి వచ్చిన నిజమైన సందేశాలనేవి మానవ మెదడు యొక్క స్వంత కార్యక్రమం కాదు–అవి మెదడుచేత ఉత్పత్తి చేయబడలేదు, కాని ఒకరి ప్రథమ ఆత్మచేత చేయబడ్డాయి. ఒకరి ప్రథమ ఆత్మ అనేది కేవలం నీవన్ భవనంలోనే నివసించదు. ధావొ పాఠశాలలో నీవన్ భవనం మన ఆధునిక వైద్యం ఇప్పటికి అర్థం చేసుకో గలిగిన పీనియల్ నాడి. ఒకరి ప్రథమ ఆత్మ నీవన్ భవనంలో ఉంటే, ఒకరు నిజంగానే ఆ మెదడే దేని గురించైనా ఆలోచిస్తుందని అనుకుంటారు లేక సందేశాలు పంపిస్తుందని అనుకుంటారు. అది ఒకరి యొక్క హృదయంలో ఉంటే, ఒకరు నిజంగానే తమ హృదయం దేని గురించో ఆలోచిస్తుందని అనుకుంటారు.

మానవ శరీరం అనేది ఒక చిన్న విశ్వం. సాధకుడి శరీరంలో అనేకమైన జీవులు స్థానాలను మార్పిడి చేసుకోగలగొచ్చు. ప్రథమ ఆత్మ దాని యొక్క స్థానాన్ని మార్చుకున్నప్పుడు, అది ఒకరి యొక్క ఉదరంలోకి వెళితే, ఒకరు వాళ్ళ ఉదరం నిజంగానే ఏదో ఆలోచిస్తుందని అనుకుంటారు. ప్రథమ ఆత్మ ఒకరి యొక్క పిక్కకి లేక మడానికి కదిలితే, ఒకరు నిజంగానే ఆ పిక్క లేక మడం అనేది దేని గురించో ఆలోచిస్తుందని అనుకుంటారు. ఇది అంత నమ్మశక్యంగా లేనప్పటికీ, ఇది కచ్చితంగా ఇలాగే ఉంటుంది. మీ కృషి సాధన స్థాయి అంత ఉన్నతమైనది కానప్పుడు, మీరు ఈ ఉత్పాతం అనేది ఉన్నట్టుగా

కనుగొంటారు. ఒక మానవ శరీరానికి ప్రథమ ఆత్మ అనేది లేకపోతే మరియు ప్రత్యేకమైన గుణం, శీలం, మరియు వ్యక్తిత్వము అనేవి లేకపోతే, అది కేవలం ఒక మాంసపు ముద్ద మాత్రమే కాని ఒక వ్యక్తిత్వం గల ఒక సంపూర్ణమైన మనిషి కాలేడు. అయితే మానవ మెదడుకు ఎటువంటి కార్యక్రమాలు ఉంటాయి? నేను చూసిన దాన్ని బట్టి, ఈ భౌతిక పరిమాణపు స్వరూపంలో, ఆ మానవ మెదడు అనేది కేవలం ఒక కార్య విశ్లేషణా కర్మాగారం మాత్రమే. నిజమైన సందేశం అనేది ఒకరియొక్క ప్రథమ ఆత్మ ద్వారా పంపించబడుతుంది. ఏదైతే ప్రసారం చేయబడిందో, అది భాష కాదు, అది ఒక నిషిద్ధమైన అర్థాన్ని సూచిస్తున్న విశ్వంయొక్క ఒక సందేశం. అటువంటి ఆదేశాన్ని అందుకున్న తరువాత, మన మెదడు దాన్ని మన ప్రస్తుత భాష లేక అటువంటి భావ ప్రకటన స్వరూపాల్లోకి విశ్లేషణ చేస్తుంది; మనము దాన్ని చేతి సైగలు, కళ్లతో, పూర్తి కదలికల ద్వారా వ్యక్త పరుస్తాం. మెదడు అనేది కేవలం ఇటువంటి ప్రభావమే కలిగి ఉంటుంది. ఆ వాస్తవమైన ఆదేశాలు మరియు ఆలోచనలు అనేవి ఒకరియొక్క ప్రథమ ఆత్మ నుండే వస్తుంది. మనుషులు సాధారణంగా అవి మెదడుయొక్క ప్రత్యక్షమైన మరియు స్వతంత్రమైన కార్యక్రమాలని నమ్ముతారు. నిజానికి, ఆ ప్రథమ ఆత్మ కొన్ని సార్లు హృదయంలో ఉంటుంది, అందుకే కొంత మందికి నిజంగానే వాళ్ళ హృదయాలు ఆలోచిస్తున్నాయి అని అనిపిస్తుంది.

ప్రస్తుత కాలంలో, మానవ శరీరం మీద ప్రయోగాలు చేసే ఆ మనుషులు నమ్మేది ఏమిటంటే మానవ మెదడు ప్రసరింపజేసేది ఒక విద్యుత్తు తరంగంలాంటిది అని. మనం ఆరంభంలోనే నిజంగా ప్రసారం చేయబడుతుంది ఏమిటి అనేది సంబోధించము, కాని వాళ్ళు అది ఒక విధమైన భౌతిక ఉనికి అని ఒప్పుకున్నారు. ఆ విధంగా, ఇది మూఢనమ్మకం కాదు. ఈ పదార్థం ఎటువంటి ప్రభావాలు కలిగి ఉంది? కొంతమంది *ఛిగొంగ్* గురువులు ప్రకటన చేస్తారు: "నేను నా మానసిక-సంకల్పం ఉపయోగించి టెలిపోర్టేషన్(పదార్థాన్ని ఒక ప్రదేశం నుండి ఇంకొక ప్రదేశానికి కదిలించగల శక్తి), మీ దివ్య నేత్రాన్ని తెరవడం, మీ వ్యాధులకు చికిత్స చేయడం మొదలగునవి చేయగలను" అని. వాస్తవానికి, కొంతమంది *ఛిగొంగ్* గురువుల విషయానికి వస్తే, అది వాళ్ళకి తెలియను కూడా తెలీదు, లేక వాళ్ళకి తమకి ఉన్న అతీంద్రియ సామర్థ్యాలేమిటో వాళ్ళకే తెలీదు. వాళ్ళకి కేవలం తెలిసింది ఏమిటంటే, వాళ్ళు దాని గురించి ఆలోచించినంత కాలం, ఏది కావాలంటే అది చేయగలమని. యధార్థంగా అయితే, అది వాళ్ళ మానసిక-సంకల్పం చేస్తున్న పని: అతీంద్రియ సామర్థ్యాలు అనేవి మెదడుయొక్క మానసిక-సంకల్పం ద్వారా మార్గదర్శకం చేయబడతాయి, మరియు ఒక ప్రత్యేకమైన కార్యాన్ని మానసిక-సంకల్పం యొక్క ఆజ్ఞాపనల క్రింద నిర్వర్తించబడతాయి. అయినా మానసిక-సంకల్పం అనేది దానికి అదే ఏమీ చేయలేదు. ఒక సాధకుడు ప్రత్యేకంగా ఏదైనా చేస్తే, అది అతడు లేక ఆమెయొక్క

అతీంద్రియ సామర్థ్యాలు ఆ పని చేస్తాయి.

అతీంద్రియ సామర్థ్యాలు అనేవి మానవ శరీరంయొక్క శక్యర్థకమైన(potential) సామర్థ్యాలు. మానవ సమాజం యొక్క పురోగమనంతో, వాస్తవికతకు ఇంకా ఎక్కువ ప్రాధాన్యత ఆపాదిస్తూ మరియు అలా-పిలవబడే ఆధునిక పరికరాల మీద ఇంకా ఆధారపడిపోతూ, ఆ మానవ మెదడు మరీ మరీ క్లిష్టతరం అయిపోయింది. పర్యవసానంగా, మానవుల జన్మతః వచ్చే సామర్థ్యాలు అనేవి క్రమంగా పనికి రాకుండా పోయాయి. ధావో పాఠశాల అసలైన, నిజస్థితికి తిరిగి వెళ్లడాన్ని బోధిస్తుంది. కృషి సాధన క్రమ గమనంలో, మీరు తప్పక నిజాన్ని అన్వేషించాలి, మరియు చివరికి మీ యొక్క అసలైన, నిజస్థితికి మరియు మీ సహజసిద్ధమైన నైజానికి చేరుకోవాలి. కేవలం అప్పుడే మీ యొక్క జన్మ సిద్ధమైన సామర్థ్యాలను వెల్లడి చేయగలరు. నిజానికి అవన్నీ మానవ జన్మసిద్ధ సామర్థ్యాలు అయినప్పటికి ఇవాళ మనం వాటిని "అతీంద్రియ సామర్థ్యాలు" అని అంటాము. మానవ సమాజం పురోగతి సాధించినట్టు అనిపిస్తుంది, కాని నిజానికి అది తిరోగమిస్తుంది మరియు విశ్వంయొక్క లక్షణాల నుండి ఇంకా దూరంగా కదిలి వెళ్లిపోతుంది. ఇంతకు ముందు రోజు నేను ప్రస్తావించాను *జూంగ్ గ్యోలావ్* గాడిద మీద వెనక్కి తిరిగి సవారీ చేశాడని, కాని మనుషులు దీనికి అర్థం ఏమిటో దాన్ని అర్థం చేసుకొని ఉండరు. అతడు కనుగొన్నాడు ముందుకు వెళ్లడం అంటే వెనక్కి వెళ్లడం అని, మరియు మానవాళి అనేది విశ్వంయొక్క లక్షణాలనుండి దూరంగా వెళ్లిపోతుందని. విశ్వంయొక్క పరిణామ క్రమంలో మరియు అతి ముఖ్యంగా ప్రస్తుత ముడిసరుకుల ఆర్థిక వ్యవస్థయొక్క పెద్ద అలలో కలిసిన తరువాత, చాలామంది నైతికంగా చాలా కలుషితమై పోయారు, మరియు వాళ్ళు ఈ విశ్వంయొక్క లక్షణం *జెన్-షాన్-రెన్,* నుండి ఇంకా దూరంగా వెళ్లిపోతున్నారు. మామూలు మనుషుల యొక్క ప్రవాహంలో కొట్టుకుపోతున్న వాళ్ళు ఎవరైతే ఉన్నారో వాళ్ళు మానవాళి యొక్క నైతిక కళంకాన్ని తెలుసుకోలేరు. అందుకే కొంతమంది పరిస్థితులు బాగున్నాయి అని కూడా అనుకుంటారు. కృషి సాధన ద్వారా ఎవరి *షిన్ షింగ్* స్థాయి అయితే పెంచబడిందో వాళ్ళే గుర్తించగలుగుతారు, వెనక్కి తిరిగి చూడడం ద్వారా, ఆ మానవ నైతిక విలువలు ఇంత దారుణమైన స్థితికి క్రుళ్లిపోయాయని.

కొంతమంది *ఛిగొంగ్* గురువులు ప్రకటన చేసారు: "నేను మీ అతీంద్రియ సామర్థ్యాలను అభివృద్ధి చేయగలను అని." వాళ్ళు ఎటువంటి అతీంద్రియ సామర్థ్యాలను అభివృద్ధి చేయగలరు? శక్తి లేకుండా, ఒకరి అతీంద్రియ సామర్థ్యాలు అనేవి

పనిచేయవు. మీరు అది లేకుండా వాటిని ఎలా అభివృద్ధి చేయగలరు? ఒకరి యొక్క స్వంత శక్తి చేత ఒకరియొక్క అతీంద్రియ సామర్థ్యాలు సృష్టించబడనప్పుడు మరియు రక్షించబడనప్పుడు, మీరు వాటిని ఎలా అభివృద్ధి చేయగలరు? అది పూర్తిగా అసంభవం. వాళ్ళు అతీంద్రియ సామర్థ్యాలు అభివృద్ధి చేయడం గురించి ఏదైతే చెప్పారో అది ఏమీ కాదు, కాని అది అప్పటికే ఏర్పడిన అతీంద్రియ సామర్థ్యాలను మీ మెదడుతో కలపడమే. అవి మీ మెదడుయొక్క మానసిక-సంకల్పం ఆజ్ఞతో పని చేస్తాయి. అతీంద్రియ సామర్థ్యాలు అభివృద్ధి చేయడం విషయానికి వస్తే వాళ్ళు చేసేది ఇంత మాత్రమే. నిజానికి, వాళ్ళు మీ అతీంద్రియ సామర్థ్యాలు ఎలాంటివి అభివృద్ధి చేయలేదు, కాని ఈ కొంత భాగం పని చేసారు అంతే.

ఒక సాధకుడికి, అతీంద్రియ సామర్థ్యాల చేత పనులు చేయించడానికి ఒకరియొక్క మానసిక-సంకల్పం ఆజ్ఞాపిస్తుంది. ఒక మామూలు మనిషికి, ఒకరియొక్క మానసిక-సంకల్పం నాలుగు అవయవాలు మరియు జ్ఞానేంద్రియాలు పనిచేయడానికి మార్గదర్శకం చేస్తుంది, కేవలం ఒక కర్మాగారంలో ఉత్పత్తి కార్యాలయంలా పనిచేస్తుంది: ఆ *డైరెక్టర్* యొక్క ఆఫీసు ప్రత్యేకమైన పనులు నిర్వర్తించే ఒకొక్క విభాగానికి బాధ్యతలను పూర్తి చేయడానికి ఆజ్ఞలు పంపిస్తుంది. ఇది ఒక సైన్య ప్రధాన కార్యాలయంలా కూడా: కమాండరు కార్యాలయం ఆజ్ఞలను జారీచేసి మొత్తం సైన్యాన్ని ఒక కార్యాన్ని నిర్వహించేలా చేస్తుంది. నేను ప్రసంగాలు ఇస్తూ ఊళ్లో లేనప్పుడు, నేను తరచుగా ఈ విషయం స్థానిక *ఛిగొంగ* సంఘాల కార్య నిర్వహణ అధికారులతో చర్చించే వాడిని. వాళ్లందరూ చాలా ఆశ్చర్యపోయారు: "మేము మానవ మెదడుకి ఎంతటి శక్తి సామర్థ్యం మరియు ఊహా శక్తి ఉందనే విషయాన్నే అధ్యయనం చేస్తూ ఉండేవాళ్లం." వాస్తవానికి, అది అలా కాదు. వాళ్ళు మొట్టమొదటి నుండే తప్పు దారిలో ఉన్నారు. మానవ శరీరంయొక్క శాస్త్రాన్ని అధ్యయనం చెయ్యాలంటే ఒకరు ఒకరి యొక్క ఆలోచనలను విప్లవాత్మకంగా మార్చుకోవాల్సి ఉంది. ఆ అతీంద్రియమైన సంగతులను అర్థం చేసుకోవాలంటే, ఒకరు మామూలు మనుషుల అనుమానిత(deductive) పద్ధతులు మరియు వాళ్ళ విషయాలను అర్థం చేసుకునే విధానాన్ని ఉపయోగించలేరు.

మానసిక-సంకల్పం గురించి చెప్పాలంటే, దానికి అనేకమైన స్వరూపాలు ఉన్నాయి, ఉదాహరణకి, కొంతమంది అస్పష్టమైన అవగాహన(vague awareness), ఉప జాగృతి(subconscious), ప్రేరణ(inspiration), స్వప్నాలు, మొదలగువాటిని గురించి ఎత్తుతారు. స్వప్నాలను గురించి చెప్పాలంటే, ఏ ఒక్క *ఛిగొంగ* గురువు వివరించడానికి

ఇష్టపడరు. ఎందుకంటే పుట్టుకతోనే మీరు ఒకేసారి విశ్వంయొక్క అనేకమైన పరిమాణాల్లో కూడా జన్మిస్తారు, ఈ మీ యొక్క ఇతర స్వంతాలు మీతో కలిసి ఒక సంపూర్ణమైన, ఏకీకృతమైన జీవిగా ఏర్పడి మరియు మీతో ఒకరితో ఒకరికి మానసికంగా కలిసి ఉండి, పరస్పర సంబంధాలు కలిగి ఉంటారు. దీనికి అదనంగా, మీ శరీరంలో మీకు మీ ప్రధాన ఆత్మ, సహాయక ఆత్మ, మరియు ఇతర విభిన్నమైన జీవుల స్వరూపాలు ఉంటాయి. ఇతర పరిమాణాల్లో ఉనికి స్వరూపాలుగా, ప్రతి కణమూ మరియు లోపలి అవయవాలు అన్ని మీ ప్రతిరూపంయొక్క సందేశాలను కలిగి ఉంటాయి. ఆ విధంగా, ఇది అత్యంత క్లిష్టమైనది. ఒక స్వప్నంలో, విషయాలు ఒక్క క్షణం ఈ విధంగా ఉండొచ్చు ఇంకొక క్షణం మరో విధంగా ఉండొచ్చు. ఏమైనా గాని, అవి ఎక్కడ్నుంచి వస్తున్నాయి? వైద్య శాస్త్రంలో ఇది ఒకరి మస్తిష్క పట్టకంలో(cerebral cortex) మార్పులు జరగడంవల్ల అని చెప్పబడుతుంది. ఇది ఈ భౌతిక స్వరూపంలో ప్రత్యక్షం అయిన ఒక ప్రతి చర్య. వాస్తవానికి, ఇది ఇతర పరిమాణంలో నుండి వచ్చిన సందేశాలను అందుకున్న దాని యొక్క ఫలితం. అందువల్ల, మీరు స్వప్నం చూసినప్పుడు మీకు ఏమీ అర్థం కాకుండా ఉంటుంది. దీంతో మీకు ఎటువంటి సంబంధము లేదు, మరియు మీరు దీన్ని పట్టించుకోనవసరం లేదు. మీకు సూటిగా సంబంధాన్ని కలిగి ఉన్న ఒక విధమైన స్వప్నం ఒకటి ఉంది. మనం అటువంటి స్వప్నాన్ని "స్వప్నం" అని పిలవకూడదు. మీ ప్రధాన చైతన్యం లేక ప్రధాన ఆత్మ మీ కుటుంబ సభ్యులు ఒకరు మీ దగ్గరకు వచ్చినట్టు ఒక కలలో చూసి ఉండొచ్చు, లేక మీరు నిజంగానే ఏదైనా అనుభూతిని పొంది ఉండవచ్చు, లేక మీరు దేన్నైనా చూసి ఉండవచ్చు లేక చేసి ఉండొచ్చు. ఈ పరిస్థితుల్లో, ఇది ఏమిటంటే మీ ప్రధాన ఆత్మ అనేది వాస్తవంగానే ఇతర పరిమాణంలో ఏదైనా చేయడం గాని లేక చూడడం గాని చేసిందని అర్థం, ఎందుకంటే మీ యొక్క స్పృహ స్పష్టంగానూ మరియు స్వచ్ఛంగా ఉంటుంది కాబట్టి. ఈ విషయాలు నిజంగానే ఉంటాయి, కాకపోతే అవి ఇంకొక భౌతిక పరిమాణంలో జరుగుతాయి మరియు అవి ఇంకొక కాల-ప్రమాణంలో చేయబడతాయి అంతే. దాన్ని స్వప్నం అని ఎలా అనగలరు? ఇది కాదు. ఇక్కడి మీ భౌతిక శరీరం నిజానికి నిద్రలోనే ఉంది, అందుకే మీరు దాన్ని కేవలం ఒక స్వప్నము అనే పిలవగలరు. కేవలం అటువంటి స్వప్నాలే మీతో సూటిగా ఏదైనా సంబంధాన్ని కలిగి ఉంటాయి.

మానవ ప్రేరణ గురించి, ఉప జాగృతి, అస్పష్టమైన అవగాహన, అలా అన్నిటి గురించి చెప్పాలంటే ఈ పదాలు శాస్త్రజ్ఞుల చేత ప్రతిపాదించబడలేదని నేను చెప్పగలను. ఈ పదాలు రచయితల చేత సృష్టించబడి మరియు మామూలు మనుషుల ఆచారాల మీద ఆధారం చేసుకోబడ్డాయి—అవి అశాస్త్రీయం. మనుషులు సూచించే ఈ "అస్పష్టమైన అవగాహన" అంటే ఏమిటి?

దీన్ని స్పష్టంగా వివరించడం కష్టం మరియు ఇది ఎంతో సందిగ్ధ అర్థాన్ని కలిగి ఉన్నది, ఎందుకంటే రకరకాల మానవ సందేశాలు అనేవి క్లిష్టమైనవి కాబట్టి, మరియు అవి మబ్బుగా ఉండే జ్ఞాపకాల పీలికలలాగా కనిపిస్తాయి. మనుషులు సూచించే ఆ ఉప జాగృతి విషయానికి వస్తే, దాన్ని మేము తేలికగా వివరించగలం. ఉప జాగృతి యొక్క నిర్వచనం ప్రకారం, ఇది సాధారణంగా ఒక వ్యక్తి తెలియకుండానే ఏదైనా చేయడాన్ని సూచిస్తుంది. ఇతరులు సామాన్యంగా ఆ వ్యక్తి దీన్ని ఉప జాగృతితో చేశాడని, మరియు అసంకల్పితంగా చేశాడని అంటారు. ఈ ఉప జాగృతి కచ్చితంగా మనం సూచించిన సహాయక చైతన్యం లాంటిదే. ఒకరియొక్క ఆ ప్రధాన చైతన్యం విశ్రాంతి తీసుకున్నప్పుడు మరియు మెదడును నియంత్రించకుండా ఉన్నప్పుడు, ఒకరికి స్పష్టమైన స్పృహ ఉండదు, ఒకరు నిద్రపోయినట్టు. ఒక కలలోగాని లేక అపస్మారక స్థితిలోగాని ఉన్నప్పుడు, ఒకరు సహాయక చైతన్యం లేక సహాయక ఆత్మ చేత తేలికగా నియంత్రణ చేయబడతారు. అలాంటప్పుడు, సహాయక చైతన్యం కొన్ని విషయాలను చేయగలదు, అది చెప్పేది ఏమిటంటే మీరు ఒక స్పష్టమైన మనసు లేకుండా పనులు చేస్తుంటారని. అయినప్పటికి ఈ పనులు తరచుగా ఎంతో బాగా చేయబడతాయి, ఎందుకంటే సహాయక చైతన్యం ఇంకొక పరిమాణం నుండి పదార్థంయొక్క స్వభావాన్ని చూడగలదు మరియు మన సామాన్య మానవ సమాజం ద్వారా తప్పుదారి పట్టదు కాబట్టి. అందువల్ల, ఒకరు తాము ఏం చేసాము అనేది తెలుసుకున్న తరువాత, వాళ్ళు తిరిగి గుర్తు చేసుకుంటారు: "నేను ఆ పని అంత చెత్తగా ఎలా చేయగలిగాను? ఒక స్పష్టమైన మనస్సుతో నేను ఇలా చేసేవాడిని కాదు." మీరు ఇప్పుడు అది బాలేదని అనవచ్చు, కాని పది పదిహేను రోజుల తరువాత మీరు వెనక్కి తిరిగి చూస్తే, మీరే అంటారు: "వావ్! అది ఎంత బాగా చేయబడింది! నేను అప్పుడు ఎలా చేసాను?" ఈ విషయాలు తరచుగా జరుగుతుంటాయి. ఎందుకంటే సహాయక చైతన్యం ఆ క్షణంలో ఫలితాన్ని గురించి పట్టించుకోదు, ఎంత కాదన్న, అది తప్పకుండా, భవిష్యత్తులో మంచి ఫలితాన్నే ఇస్తుంది. ఇంకా కొన్ని విషయాలు అప్పటికప్పుడే ప్రభావాన్ని చూపించి భవిష్యత్తులో ఎటువంటి పర్యవసానాలు లేకుండా కూడా ఉంటాయి. ఒక సహాయక చైతన్యం ఈ విషయాలు చేసినప్పుడు, అప్పటికప్పుడే ఎంతో మంచి పని చేయవచ్చు.

అక్కడ ఇంకొక స్వరూపం ఉంది: అనగా, మీలో ఎవరికైతే చాలా మంచి జన్మసిద్ధ స్వభావం ఉంటుందో వాళ్ళు చాలా

తేలికగా ఉన్నతమైన జీవుల ద్వారా విషయాలను చేయడానికి నియంత్రణ చేయబడగలరు. అయితే, ఇది వేరే విషయం, మరియు అది ఇక్కడ సంబోధించబడదు. మనం ముఖ్యంగా మన స్వంత ప్రతిరూపాల నుండి వచ్చే ఆలోచనల గురించే చర్చిస్తాం.

"ప్రేరణ" విషయానికి, వస్తే అది కూడా రచయితల చేత ప్రతిపాదించబడ్డ ఒక పదమే. ప్రేరణ విషయంలో సాధారణంగా నమ్మేది ఏమిటంటే, అది ఒకరియొక్క జీవితం పొడవునా కూడగట్టుకున్న జ్ఞానం, ఒక్క క్షణంలో ఒక మిరుమిట్లు కొలిపే మెరుపుతో బయటకు తన్నుకుని వస్తుందని. భౌతికవాదం[1] యొక్క దృక్పథానికి అనుగుణంగా నేను చెప్పగలను ఒకరి జీవితంలో ఒకరు ఎంత ఎక్కువ జ్ఞానాన్ని కూడబెట్టుకుంటే, ఒకరు అంత ఎక్కువగా మెదడు ఉపయోగిస్తారు, మరియు అది అంత ఎక్కువ పదునుగా తయారవుతుంది. అతడు దాన్ని ఉపయోగించే సమయానికి, అది ఆగకుండా బయటకు వస్తూనే ఉండాలి, మరియు ఇక్కడ అసలు ప్రేరణ అనే విషయమే ఉండకూడదు. అలా పిలవబడే ప్రేరణ అంతా, అది వచ్చినప్పుడు, అది ఈ స్థితిలోనే ఉండదు. సామాన్యంగా ఒక వ్యక్తి మెదడును ఉపయోగించినప్పుడు, దాన్ని ఎంతవరకు ఉపయోగిస్తూ పోతాడు అంటే అతనికి జ్ఞానం అంతా క్షీణించి పోయినట్టు మరియు అతడికి వివేకపు అంచుల్లో ఉన్నట్టుగా అనిపించే దాకా ఉపయోగిస్తాడు. అతడు ఆ పత్రాన్ని వ్రాయడం కొనసాగించలేక పోతాడు, సంగీతంలో ఒక భాగాన్ని సమకూర్చే ప్రయత్నంలో ఆలోచించలేని పరిస్థితికి చేరుకుంటాడు, లేక శాస్త్రజ్ఞ పరిశోధన ప్రణాళికను పూర్తి చేయలేకపోతాడు. ఈ సమయానికి, ఒక మనిషి సాధారణంగా అలసిపోతాడు, మెదడు అంత వృధా అయ్యి మరియు సిగరెట్ పీకలు మొత్తం నేలమీద వెదజల్ల బడి. అతడు ఇరుకులో పడతాడు, తలనొప్పి వస్తుంది, మరియు అతనికి ఇక ఎటువంటి ఆలోచనలు రావు. చివరికి ఎటువంటి పరిస్థితుల్లో అతనికి ప్రేరణ అనేది కలుగుతుంది? అతడు అలసిపోతే అనుకుంటాడు: "పోతే పోనీ. ఇక నేను విశ్రాంతి తీసుకుంటాను." ఎందుకంటే అతడి ప్రధాన చైతన్యం అతడి మెదడును ఎంత నియంత్రణలో ఉంచితే అంత తక్కువగా ఇతర జీవులు లోనికి రాగలవు, ఈ విరామంతో మరియు అతడి మనస్సుకి విశ్రాంతి లభించడం కారణంగా, ఒక్కసారి అకస్మాత్తుగా అతడు అసంకల్పితంగా తన మెదడులో నుండి ఏదైనా విషయాన్ని గుర్తు చేసుకోగలడు. చాలా మట్టుకు ప్రేరణలు ఈ విధంగానే వస్తాయి.

ఈ సమయంలో ప్రేరణ ఎందుకు వస్తుంది? ఎందుకంటే ఒకరియొక్క మెదడు ప్రధాన చైతన్యం చేత నియంత్రణ చేయబడినప్పుడు, ఒకరు మెదడు ఎంత ఎక్కువగా ఉపయోగిస్తే, ప్రధాన చైతన్యానికి అంత ఎక్కువ నియంత్రణ ఉంటుంది,

[1] భౌతికవాదం materialism—కేవలం భౌతిక పదార్థము దాని యొక్క ప్రక్రియలు మరియు గమనం అనేదే వాస్తవం అని; ఈ విశ్వంలో ప్రతి దాన్ని, మనోభావాలు మరియు ఆలోచనలతో పాటు కలుపుకొని, అన్నిటినీ భౌతిక ధర్మాల ద్వారా వివరించవచ్చు అని నమ్మే ఒక తార్కిక సిద్ధాంతం.

మరియు అంత తక్కువగా సహాయక చైతన్యం లోపలికి రాగలదు. ఒకరు ఆలోచిస్తున్నప్పుడు, తలనొప్పి వచ్చి బాధపడినప్పుడు, సహాయక చైతన్యం కూడా బాధపడుతుంది మరియు ఎంతో బాధాకరమైన తలనొప్పిని కలిగి ఉంటుంది. ఈ శరీరంలో ఒక భాగంగా మరియు ఒకే తల్లి గర్భంలో ఒకేసారి జన్మించడంవల్ల, అది కూడా ఈ శరీరంలో ఒక భాగాన్ని నియంత్రణ చేస్తుంది. ఒకరి ప్రధాన చైతన్యం విశ్రాంతి తీసుకున్నప్పుడు, సహాయక చైతన్యం దానికి తెలిసిన విషయాన్ని మనసులోకి పంపిస్తుంది. ఎందుకంటే అది ఇంకొక పరిమాణంలో పదార్థంయొక్క స్వభావాన్ని చూడగలదు కాబట్టి, ఆ పని, దానికి అనుగుణంగా, చేయబడుతుంది, ఒక పత్రం వ్రాయ బడడం, లేక సంగీతం సమకూర్చ బడడం అనేది జరుగుతుంది.

కొంతమంది అంటారు: "ఈ పరిస్థితుల్లో, మనం సహాయక చైతన్యాన్ని తప్పకుండా ఉపయోగించుకోవాలి." ఇది ఎలా అంటే ఇప్పుడే ఎవరో ఒక చీటీలో ఏదో అడిగినట్టు: "ఆ సహాయక చైతన్యాన్ని మేము కలవడం ఎలా?" మీరు దాన్ని కలుసుకోలేరు ఎందుకంటే మీ సాధన ఇప్పుడే ఆరంభం అయ్యింది మరియు మీకు ఎటువంటి సామర్థ్యాలు లేవు. మీరు ఎటువంటి సంపర్కం చేయకుండా ఉంటేనే మీకు మంచిది, ఎందుకంటే మీ సంకల్పం ఒక బంధంగా తప్పకుండా మారుతుంది. కొంతమంది ఆలోచించవచ్చు: "సహాయక చైతన్యాన్ని మన కోసం ఇంకా సంపదను సృష్టించడానికి మరియు సమాజంయొక్క అభివృద్ధిని త్వరితం చేయడానికీ ఉపయోగించ వచ్చా?" కూడదు! ఎందుకు కూడదు? ఇది ఎందుకంటే మీ సహాయక చైతన్యానికి తెలిసింది ఇంకా చాలా పరిమితమైనదే. పరిమాణాలయొక్క సంక్లిష్టమైన నిర్మాణం మరియు అన్ని అనేకమైన స్థాయిలతో, విశ్వం యొక్క నిర్మాణ క్రమం చాలా క్లిష్టమైనది. సహాయక చైతన్యం కేవలం దాని పరిమాణంలో ఉన్నది ఏదో దాన్నే తెలుసుకోగలదు మరియు దాని యొక్క పరిమాణానికి అతీతమైనది దేన్ని తెలుసుకోలేదు. దీనికి అదనంగా, అనేకమైన విభిన్న నిలువైన స్థాయిలు మరియు పరిమాణాలు ఉన్నాయి. మానవాళి యొక్క ఆ అభివృద్ధి కేవలం ఒక చాలా ఉన్నతమైన స్థాయిలో ఉన్న ఉన్నత జీవుల చేతనే నియంత్రించబడగలదు, మరియు దాని యొక్క అభివృద్ధికి సంబంధించిన ధర్మాన్ని బట్టి అది పురోగమనం చేస్తుంది.

మన సామాన్య మానవ సమాజం చరిత్ర యొక్క అభివృద్ధి యొక్క ధర్మానికి అనుగుణంగానే పురోగమిస్తుంది. మీరు అది ఒక ప్రత్యేకమైన విధంగా వృద్ధి చెందాలని మరియు ఒక ప్రత్యేకమైన లక్ష్యాన్ని సాధించాలని కోరుకోవచ్చు, కాని ఆ ఉన్నతమైన జీవులు దాన్ని అలా పరిగణించరు. ప్రాచీన కాలంలో ఉన్న మనుషులు ఈనాటి విమానాలు, రైలు బండ్లు,

మరియు బైకుల గురించి ఆలోచించలేదు అనుకుంటున్నారా? నేను చెప్పగలను వాళ్ళు అలా చేయలేదు అనేది అసంభావ్యం అని. ఎందుకంటే చరిత్ర ఆ స్థితికి పరిణామం చెందలేదు గనుక వాళ్ళు వాటిని కనుగొన లేకపోయారు. ఉపరితలం మీద, లేక సాంప్రదాయకమైన సిద్ధాంతాలు మరియు ప్రస్తుత మానవ పరిజ్ఞానంయొక్క దృక్పథం నుండి, ఇది ఎందుకంటే మానవ శాస్త్ర విజ్ఞానం అనేది ఆ కాలంలో ఇంకా ఈ స్థాయికి ఎదగలేదు అందుకే వాటిని వాళ్ళు కనుగొన లేకపోయారు. వాస్తవానికి, మానవ శాస్త్ర జ్ఞానం ఎలా అభివృద్ధి చెందాలి దాని వేగం అనేది కూడా చరిత్రయొక్క అమరికకు అనుగుణంగా నియంత్రించబడుతుంది. మీరు మానవుడిగా ఒక ప్రత్యేకమైన లక్ష్యాన్ని సాధించాలి అంటే అది సాధ్యం కాదు. అది కాకుండా, కొంతమంది మనుషులు ఉన్నారు ఎవరి సహాయక చైతన్యం అయితే తేలికగా ఒక పాత్ర పోషించగలదో. ఒక రచయిత ప్రకటిస్తాడు: "నా పుస్తకం కొరకు అస్సలు అలసిపోకుండా నేను రోజుకి పదుల వేల పదాలు వ్రాయగలను. నేను కావాలనుకుంటే, దాన్ని చాలా తొందరగా రాసేయగలను, మరియు ఇతరులు దాన్ని ఒక్కసారి చదివితే వాళ్ళకి అది నిజంగానే బాగ ఉన్నట్టు అనిపిస్తుంది." ఫలితం, ఎందుకంటే అతడి సహాయక చైతన్యం కూడా సగం బాధ్యతను తీసుకోగలదు కాబట్టి. కాని ఇది అన్ని సమయాల్లోనూ అలా కాదు. చాలావరకు సహాయక చైతన్యాలు అస్సలు కల్పించుకోవు. మీరు అది ఏదో చెయ్యాలి అనుకుంటే అది మంచిది కాదు, ఎందుకంటే మీకు వ్యతిరేకమైన ఫలితాలు వస్తాయి కాబట్టి.

ఒక స్పష్టమైన మరియు స్వచ్ఛమైన మనసు

చాలామంది సాధన సమయంలో ఒక ప్రశాంతమైన మానసిక స్థితి సాధించ లేరు, మరియు *చిగొంగ్* గురువులను అడగడానికి అన్నిచోట్లా తిరుగుతారు: "టీచర్ నేను ఏ విధంగా సాధన చేసినా గాని ప్రశాంతత పొందలేక పోతున్నాను. ఒక్కసారి నేను స్థిరంగా కూర్చొన్నాక, వింతైన భావాలు మరియు ఆలోచనలతో సహా, నాకు అన్ని విషయాలు గుర్తుకొస్తాయి." అది సముద్రాలు నదులు అల్లకల్లోలం అయినట్టు మరియు అన్ని విషయాలూ ఉపరితలానికి వచ్చినట్లుగా, మరియు ఒకరు ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రశాంతత పొందలేరు. ఒకరు ప్రశాంతత ఎందుకు పొందలేక పోతున్నారు? కొంతమంది దాన్ని అర్థం చేసుకోలేరు మరియు దానికి ఏదో ఒక రహస్య కిటుకులు ఉంటాయి అని నమ్ముతారు. వాళ్ళు పేరు-గాంచిన గురువులను వెతికి పట్టుకుంటారు: "ఒక ప్రశాంతమైన మనసును ఉంచుకోడానికి దయచేసి నాకు అగ్ర స్థాయి కిటుకులు కొన్ని నేర్పించండి." నా దృష్టిలో, అది బయట నుండి సహాయాన్ని వెతుక్కోవడమే.

మిమ్మల్ని మీరు మెరుగు పరచుకోవాలి అనుకుంటే, మీరు మీ అంతరంగాన్ని శోధన చేసుకోవాలి మరియు మీ హృదయం పైన కష్టపడి శుద్ధి చేసుకోవాలి—కేవలం అప్పుడే మీరు నిజంగా ఎదగగలరు మరియు కూర్చొని చేసే ధ్యానంలో ప్రశాంతత సాధించగలరు. ప్రశాంతత సాధించగలిగే సామర్థ్యం అనేది *గొంగ్*, మరియు *డింగ్* యొక్క లోతు అనేది ఒకరి యొక్క స్థాయిని సూచిస్తుంది.

ఒక సామాన్య మానవుడు కోరుకోగానే ప్రశాంతత ఎలా సాధించగలడు? ఒకరికి ఎంతో మంచి జన్మసిద్ధ స్వభావం ఉంటే గాని వాళ్ళు దాన్ని అసలు చేయలేరు. ఇంకొక మాటలో చెప్పాలంటే, ఒకరు ప్రశాంతత పొందలేకపోవడం అనే దానికి మూలకారణం ఒక క్రియ విధానాల లోపం అనే విషయమే కాదు, అది మీ మనసు మరియు హృదయం స్వచ్ఛంగా లేవు అని అర్థం. సామాన్య మానవ సమాజంలో మరియు పరస్పర సంఘర్షణల్లో, మీరు వీటి కోసం పోటీపడటం మరియు పోరాడటం చేస్తారు స్వంత ప్రయోజనాలు, అన్నిరకాల మానవ చిత్తవృత్తి, మరియు కోరికలకి మీ బంధాలు. మీరు ఈ విషయాలను వదిలిపెట్టకపోతే మరియు వాటిని తేలికగా తీసుకోకపోతే, మీరు తేలికగా ప్రశాంతత ఎలా సాధించగలరు? *ఛిగొంగ్* సాధన చేస్తున్నప్పుడు ఎవరో ఒకరు అంటారు: "నేను దీన్ని అసలు నమ్మను. నేను నెమ్మదించాలి మరియు ఆలోచించడం మానెయ్యాలి అంతే." అది అన్న వెంటనే, అన్ని ఆలోచనలు మరలా పైకి తన్నుకుని వస్తాయి, ఎందుకంటే మీ మనసు అనేది స్వచ్ఛతను కలిగి ఉండకపోవడం వల్లే. మీరు అందువల్లనే ఒక ప్రశాంతమైన మనసు పొందలేక పోతున్నారు.

నా నమ్మకంతో కొంతమంది ఏకీభవించక పోవచ్చు: "కొంతమంది *ఛిగొంగ్* గురువులు మనుషులకి కొన్ని ప్రత్యేకమైన క్రియ విధానాలను ఉపయోగించమని నేర్పిస్తారు కద? ఒకరు దృష్టి కేంద్రీకరణ చేయవచ్చు, దేన్నైనా ఊహించుకోవచ్చు, ఒకరి మనసు *దన్ త్యేన్* మీద కేంద్రీకరించవచ్చు, *దన్ త్యేన్* వైపు అంతర్గతంగా చూడవచ్చు, బుద్ధుని నామస్మరణ చేయవచ్చు మరియు అలా అలా." ఇవి క్రియ విధానాలయొక్క రకాలు. అయినా అవి కేవలం క్రియ విధానాలే కాదు, అవి ఒకరియొక్క సామర్థ్యాల యొక్క ప్రతిబింబాలు కూడా. అనుగుణంగా, ఈ సామర్థ్యాలు అనేవి నేరుగా మన *షిన్ షింగ్* కృషికి మరియు మన అభివృద్ధి స్థాయికి సంబంధాన్ని కలిగి ఉన్నాయి. దీనికితోడు, కేవలం ఈ క్రియ విధానాలను ఉపయోగించడం ద్వారానే ఒకరు ప్రశాంతత పొందలేరు. మీరు ఇది నమ్మ లేకపోతే, మీరు దాన్ని ఒకసారి ప్రయత్నించవచ్చు. విభిన్నమైన బలమైన కోరికలతో మరియు బంధాలతో మరియు అన్నిటినీ వదులుకోలేని పరిస్థితుల్లో, మీరు ప్రశాంతత పొందడానికి ప్రయత్నం చేసి చూడవచ్చు. కొంతమంది అంటారు బుద్ధుడియొక్క నామస్మరణ చేస్తే పనిచేస్తుందని. మీరు బుద్ధుడియొక్క నామస్మరణ

చేసి ప్రశాంతత పొందగలరా? ఎవరో ఒకరు ప్రకటన చేస్తారు: "బుద్ధ అమితాబుని సాధన పాఠశాలలో సాధన చేయడం తేలిక. కేవలం బుద్ధుడి పేరు స్మరించడంతోనే అది పనిచేస్తుంది." మీరు అలా స్మరించడాన్ని ఎందుకు ప్రయత్నించకూడదు? నేను దాన్ని ఒక సామర్థ్యం అంటాను. మీరు అది తేలిక అని అంటారు, కాని అది తేలిక కాదని నేనంటాను, ఎందుకంటే ఏ పాఠశాలయొక్క సాధన తేలిక కాదు.

అందరికి తెలుసు శాక్యముని "సమాధి" బోధించారని. సమాధికి ముందు దేన్ని బోధించారు? ఆయన "ఉపదేశం" మరియు అన్ని కోరికలు మరియు అన్ని వ్యసనాలను ఏది మిగలకుండా ఉండే దాక వదిలించుకోవడాన్ని బోధించాడు—అప్పుడు ఒకరు సమాధి సాధించగలరు. అది అటువంటి సూత్రం కాదా? కాని "సమాధి" అనేది ఒక సామర్థ్యం కూడా, మీరు "ఉపదేశాన్ని" పూర్తిగా ఒక్కసారిగా సాధించ లేరు కాబట్టి. అన్ని చెడు విషయాల యొక్క క్రమమైన విసర్జనతో, ఒకరియొక్క దృష్టి కేంద్రీకరించే సామర్థ్యం కూడా లోతులేని దాన్నుండి లోతైన దానిగా అభివృద్ధి చెందుతుంది. ఒకరు బుద్ధుడియొక్క నామస్మరణ చేసినపుడు, వాళ్ళు తప్పనిసరిగా దాని మీదే మనసును లగ్నంచేసి మెదడులో ఇతర భాగాలు మొద్దుబారిపోయి మనసులో ఇక ఎటువంటి ఆలోచనా లేకుండా మరియు ఒకరు ఏమీ తెలియని స్థితిలో ఉండాల్సి ఉంది, ఒక ఆలోచన ఇతర వేల ఆలోచనలను భర్తీ చేస్తూ, లేక "బుద్ధ అమితాభ" యొక్క ఒక్కొక్క పదం ఒకరి కంటి ముందు కనిపించే వరకు. ఇది ఒక సామర్థ్యం కాదా? ఒకరు దీన్ని మొట్ట మొదటే చేయగలరా? వాళ్ళు అది చేయలేరు. ఒకరు అది చేయలేకపోతే, ఒకరు తప్పకుండా ప్రశాంతత సాధించ లేరు. మీరు అది నమ్మలేక పోతే, మీరు దాన్ని ఒకసారి ప్రయత్నించవచ్చు. ఒకరియొక్క నోటితో, బుద్ధుడియొక్క పేరు మళ్లీ మళ్లీ స్మరణం చేస్తుండగా, ఒకరియొక్క మనస్సు అన్ని విషయాల గురించి ఆలోచిస్తుంటుంది: "పని స్థలంలో నా బాస్ నన్ను ఎందుకంత అసహ్యించుకుంటాడు? ఈ నెలలో నా బోనసు చాలా తక్కువ." ఒకరు దాని గురించి ఎంత ఎక్కువగా ఆలోచిస్తే, ఒకరి కోపం అంతగా పెరిగిపోతూ ఉంటుంది, ఒకరి యొక్క నోరు ఇంకా బుద్ధుడియొక్క నామస్మరణ చేస్తూనే ఉంటుంది. ఆ వ్యక్తి *ఛిగొంగ్* సాధన చేయగలడని మీరు అనుకుంటున్నారా? ఇది సామర్థ్యానికి సంబంధించిన ఒక విషయం కాదా? ఇది మీ మనస్సు స్వచ్ఛంగా లేదనే విషయానికి సంబంధించిందే కద? కొంతమంది యొక్క దివ్య నేత్రాలు తెరుచుకొని ఉంటాయి, మరియు వాళ్ళు అంతర్గతంగా *దన్ త్యెన్* ను చూడగలరు. ఒకరి పొత్తి కడుపు కింది భాగంలో పోగయ్యే *దన్* విషయానికి వస్తే, ఈ శక్తి పదార్థం ఎంత ఎక్కువ స్వచ్ఛంగా ఉంటే, అది అంత కాంతివంతంగా తయారు అవుతుంది. ఎంత తక్కువ స్వచ్ఛత కలిగి ఉంటే, అంత ఎక్కువ పారదర్శకత

తగ్గి మరియు అంత చీకటిగా ఉంటుంది. ఒకరు కేవలం అంతర్గతంగా *దన్ త్యెన్* లో *దన్* ని చూడడం ద్వారానే ప్రశాంతత పొందగలరా? ఒకరు దాన్ని పొందలేరు. ఇది క్రియ విధానానికి సంబంధించిందే కాదు. ఒకరి మనసు మరియు ఆలోచనలు స్పష్టంగా మరియు స్వచ్ఛంగా లేవు అనేది కీలకమైన విషయం. మీరు అంతర్గతంగా *దన్ త్యెన్* చూసినప్పుడు, దన్ అనేది కాంతివంతంగానూ అందంగానూ కనిపిస్తుంది. ఒక్క క్షణంలో, అది ఒక అపార్ట్‌మెంట్ లా మారిపోతుంది: "ఈ గది నా కొడుకుకి వాడు పెళ్లి చేసుకున్న తరువాత. ఆ గది నా కూతురికి. ఒక ముసలి జంటగా, మేము ఇంకో గదిలో ఉంటాం, ఆ మధ్యలో ఉన్న గది ఒక హాలు గదిలా ఉంటుంది. ఇది ఎంత గొప్పగా ఉందో! ఈ అపార్ట్‌మెంట్ నాకు కేటాయించబడుతోందా? నేను దాన్ని ఎలా సంపాదించాలో ఒక మార్గాన్ని ఆలోచించాలి. ఏం చేస్తే కుదురుతుంది?" మనుష్యులు వీటితో కేవలం బంధాలు పెంచేసుకున్నారు అంతే. ఈ విధంగా మీరు ప్రశాంతత సాధించగలమని అనుకుంటున్నారా? ఇలా చెప్పబడింది: "నేను ఈ సామాన్య మానవ సమాజంలోకి వచ్చినప్పుడు, అది కొన్ని రోజుల కోసమే ఒక సత్రంలో బస చేసినట్టు. ఆ తరవాత నేను తొందరగా వెళ్లిపోతాను." కొంతమంది ఈ చోటుతో వ్యామోహంలో పడిపోయారు అంతే మరియు వాళ్ళ యొక్క స్వంత ఇళ్లను మర్చిపోయారు.

ఒక స్వచ్ఛమైన కృషి సాధనలో ఒకరు తమ హృదయాన్ని మరియు అంతర్గత చేతనను కృషి చేసుకోవాల్సి ఉంది. ఒకరు బాహ్యంగా కాకుండా తమ స్వంత అంతరంగాన్నే శోధన చేసుకోవాలి. కొన్ని సాధనయొక్క పాఠశాలలు బుద్ధుడు ఒకరియొక్క హృదయంలో ఉన్నాడని చెబుతాయి, మరియు దీంట్లో కూడా కొంత నిజం ఉంది. కొంతమంది ఈ ప్రకటనను అపార్థం చేసుకున్నారు మరియు తమ హృదయంలో ఒక బుద్ధుడు ఉన్నాడని చెబుతారు, ఎలాగంటే వాళ్ళే బుద్ధులు అన్నట్టుగా, లేక వాళ్ళ హృదయాల్లోనే ఒక బుద్ధుడు ఉన్నట్టుగా–వాళ్ళు దాన్ని ఈ విధంగా అర్థం చేసుకున్నారు. అది తప్పు కాదా? అది అలా ఎలా అర్థం చేసుకోబడగలదు? దీనికి అర్థం ఏమిటంటే మీరు కృషిలో సఫలత సాధించాలి అంటే మీరు తప్పకుండా మీ హృదయాన్ని కృషి చెయ్యాల్సిందే– అది ఈ సిద్ధాంతాన్ని చెబుతోంది. మీ శరీరంలో ఒక బుద్ధుడు ఎలా ఉండగలడు? మీరు సఫలత సాధించడానికి మీరు తప్పకుండా కృషి సాధన చెయ్యాల్సిందే.

మీరు ప్రశాంతత సాధించకపోవడానికి కారణం మీ మనస్సు అనేది ఖాళీ లేకుండా ఉండడం మరియు మీరు అంత ఉన్నత స్థాయికి చేరుకోక పోవడమే, ఇది కేవలం ఒక్కొక్క మెట్టుగానే సాధించగలం. ఇది మీ అభివృద్ధి యొక్క స్థాయితో సమానంగా వెళ్తుంది. మీరు బంధాలు విడిచిపెట్టినప్పుడు, మీ స్థాయి అనేది అభివృద్ధి చేయబడుతుంది, మరియు

మీ దృష్టి కేంద్రీకరించే సామర్థ్యం కూడా అభివృద్ధి చెందుతుంది. మీరు ఏదో తంత్రం లేక పద్ధతి ద్వారా ప్రశాంతత పొందాలనుకుంటే, నేను దాన్ని బయట సహాయాన్ని గురించి వెతకడం అని అంటాను. *ఛిగొంగ* సాధనలో, ఏదైనా గాని, దారి తప్పడం మరియు ఒక దుష్ట మార్గాన్ని అనుసరించడం అనేది కేవలం మనుషులు బయట సహాయాన్ని కోరుకోవడాన్నే సూచిస్తుంది. ముఖ్యంగా బౌద్ధమతంలో, మీరు సహాయం కోసం బయట వెతికితే, మీరు ఒక దుష్ట మార్గాన్ని తీసుకున్నట్టు చెప్పబడుతుంది. స్వచ్ఛమైన కృషి సాధనలో ఒకరు తప్పకుండా హృదయాన్ని కృషి చెయ్యాల్సి ఉంది: కేవలం మీ *షిన్ షింగ్* మీరు అభివృద్ధి చేసుకున్నప్పుడే మీరు ఒక స్వచ్ఛమైన మరియు స్పష్టమైన మనస్సు పొందగలరు, మరియు ఉద్దేశ్య రహితమైన స్థితికి(వూవే) మీరు చేరుకుంటారు. కేవలం మీ *షిన్ షింగ్* అభివృద్ధి చెందినప్పుడే మీరు ఈ విశ్వంయొక్క లక్షణాలకు సమీకరించబడగలరు మరియు విభిన్నమైన మానవ కోరికలను, బంధాలను, మరియు ఇతర చెడు విషయాలను తొలగించగలరు. కేవలం అప్పుడే మీలో ఉన్న చెడు విషయాలను విసర్జించి పైకి ఎదగగలరు ఆ ప్రకారంగా మీరు విశ్వంయొక్క లక్షణాలచేత పరిమితం చేయబడరు. అప్పుడు *డ* యొక్క పదార్థం *గొంగ్* గా రూపాంతరం చేయబడగలదు. అవి ఒకదానిపై ఇంకొకటి ఆధారపడి ఉండవా? ఇది సరిగ్గా అటువంటి సూత్రం!

ఒక మనిషి వ్యక్తిగతంగా ప్రశాంతత ఎందుకు పొందలేక పోతున్నాడు అనే దానికి ఇది కారణం, ఎందుకంటే అతడు ఒక సాధకుడి ప్రమాణాలను చేరుకోలేక పోతున్నాడు కాబట్టి. బాహ్యంగా ఉన్న విషయాలకు వస్తే, ప్రస్తుతానికి ఇక్కడ ఉన్నత స్థాయిలకి చేరుకోవడానికి చేసే కృషి సాధనలో ఒక పరిస్థితి మీతో తీవ్రంగా జోక్యం చేసుకుంటుంది, మరియు ఇది సాధకులను తీవ్రంగా ప్రభావితం చేస్తుంది. మీకు తెలుసు సంస్కరణలు మరియు పారదర్శకత్వంతో, ఆర్థిక వ్యవస్థ అనేది సరళమైపోయిందని మరియు విధానాలనేవి నిర్బంధించడాన్ని తక్కువ చేశాయని. అనేకమైన కొత్త సాంకేతిక పరిజ్ఞానాలు పరిచయం చేయబడ్డాయి మరియు మనుషుల యొక్క జీవన ప్రమాణాలు అనేవి అభివృద్ధి చెందాయి. మామూలు మనుషులు అందరూ అది మంచి విషయమని అనుకుంటారు. కాని విషయాలనేవి తార్కికంగా చూడబడాలి, రెండు వైపుల నుండి. సంస్కరణలు మరియు పారదర్శకత్వం అనేది రావడంతో, వివిధ స్వరూపాల్లో చెడు విషయాలు కూడా దిగుమతి చేయబడుతున్నాయి. ఏదైనా సాహిత్య సంబంధమైన పుస్తకం ఎంతోకొంత లైంగిక పరమైన విషయాన్ని కలిపి వ్రాయకపోతే, ఆ పుస్తకాన్ని అమ్మకం చేయడం కష్టం అవుతుంది ఎందుకంటే అమ్మకాల సంఖ్య అనే విషయం కలిసి ఉంటుంది కాబట్టి. సినిమాలూ టీవీ కార్యక్రమాలు పడకగది సన్నివేశాలను చూపించకపోతే, ప్రేక్షకులకు నచ్చడం అనే విషయంలో ఎవ్వరూ

వాటిని చూడకపోవడం జరుగుతుంది. చిత్రకళల విషయానికి వస్తే అది నిజమైన కళా లేక ఏదైనా ఇంకొకటా ఎవ్వరూ చెప్పలేక పోతున్నారు. మన ప్రాచీన చైనీయ సాంప్రదాయక కళల్లో అటువంటి విషయాలే లేవు. మన చైనా జాతీయ సాంప్రదాయాలు ఏ ఒక్క వ్యక్తి చేత కనుగొనబడలేదు లేక సృష్టించబడలేదు. చరిత్ర పూర్వ సంస్కృతిని గురించి సంబోధించేటప్పుడు, నేను ప్రస్తావించాను ప్రతి దానికి ఒక మూలం ఉంటుందని. మానవ నైతిక విలువలు అనేవి వక్రీకరించబడ్డాయి మరియు మార్చబడ్డాయి. మంచిని చెడును కొలిచే ప్రమాణాలన్నీ మారిపోయాయి. అవన్నీ మామూలు మనుషుల సంగతులు. అయినప్పటికి ఈ విశ్వంయొక్క లక్షణం, *జెన్-షాన్-రెన్*, మంచి మరియు చెడు మనుషులను గుర్తించడానికి ఒకే ఒక ప్రామాణికంగా మార్పు లేకుండా మిగిలి ఉంటుంది. ఒక సాధకుడిగా, పై పైకి మరియు అన్నిటికి అతీతంగా ఎదగాలంటే, మీరు ఈ ప్రామాణికాన్నే ఉపయోగించాలి—మామూలు మనుషుల ప్రామాణికాన్ని కాదు—విషయాలను అంచనా వేయడానికి. ఆ విధంగా, ఈ బాహ్యమైన జోక్యాలు అనేవి ఉన్నాయి. దీనికి ఇంకా ఉంది, ఎటు వంటివి అంటే, స్వలింగ సంపర్కం, లైంగిక స్వేచ్ఛ మరియు మాదక ద్రవ్యాల దుర్వినియోగం.

ఎప్పుడైతే మానవ సమాజం ఈనాడు ఈ మెట్టుకు అభివృద్ధి చెందిందో, ఒక్కసారి ఆలోచించండి: ఇది ఇదే విధంగా కొనసాగుతూ ఉంటే ఏం జరుగుతుంది? ఇది ఇలాగే ఎప్పటికి ఉండటానికి అనుమతించబడుతోందా? మానవాళి దీని గురించి ఏదో ఒకటి చేయకపోతే, దాన్ని దేవ లోకం చేస్తుంది. ఎప్పుడైనా మానవాళి ఉపద్రవాలను ఎదుర్కుంది అంటే, అది ఎల్లప్పుడూ అటువంటి పరిస్థితుల్లోనే. అన్ని ప్రసంగాలు చేసినా గాని, నేను ఎప్పుడూ మానవాళి యొక్క గొప్ప ఉపద్రవాలను గురించిన విషయాలు ఎత్తలేదు. ఈ వేడివేడి అంశం మతాల్లో మరియు ఎంతోమంది మనుషుల ద్వారా చర్చించబడింది. నేను అందరికి ఈ ప్రశ్న లేవనెత్తుతున్నాను, అందుకే దాని గురించి ఆలోచించండి, అందరు: మన సామాన్య మానవ సమాజంలో, మానవ నైతిక ప్రామాణికము అటువంటి ఒక మార్పుకు లోను అయ్యింది! ఒకరి మధ్య ఒకరికి విభేదాలు అంతటి స్థాయికి చేరుకున్నాయి! మీకే అనిపించడం లేదా ఇది ఒక అత్యంత ప్రమాదకరమైన పరిస్థితికి చేరుకుందని? అందువల్ల, ఇప్పుడు ప్రస్తుతం, భౌతికంగా ఉన్న పర్యావరణం మన సాధకుల ఉన్నతమైన స్థాయిలకి కృషి సాధన చేయడానికి తీవ్రమైన అవరోధాన్ని కలుగజేస్తుంది. నగ్న చిత్రాలు, వీధుల మధ్య నట్టనడుమ ఎక్కడ పడితే అక్కడే ప్రదర్శించబడుతున్నాయి. ఒక్కసారి తలఎత్తితే, మీరు వాటిని చూస్తారు.

లావో జు ఒకసారి ఈ ప్రకటన చేసారు: "ఒక వివేకవంతమైన మనిషి ధావోని గురించి తెలుసుకుంటే, ఈ వ్యక్తి దాన్ని పట్టుదలగా సాధన చేస్తాడు" ఒక వివేకవంతమైన మనిషి ధావో ను గురించి తెలుసుకున్నప్పుడు, అతను అనుకుంటాడు: "చివరికి నేను ఒక ధర్మబద్ధమైన కృషి పద్ధతిని పొందాను. ఈ రోజే సాధన ప్రారంభించకుండా వేచి ఉండడం దేనికి?" ఆ క్లిష్టమైన పర్యావరణం అనేది, నా దృష్టిలో, అదొక మంచి విషయం. అది ఎంత క్లిష్టంగా ఉంటే, అది అంత గొప్ప మనుషులను ఉత్పత్తి చేస్తుంది. ఒకరు తనని స్వయంగా పైకి మరియు దానికి అతీతంగా ఎదిగేలా చేసుకోగలిగితే, ఒకరి యొక్క కృషి అత్యంత దృఢమైన దానిగా ఉంటుంది.

ఒక సాధకుడు ఎవరైతే కృషి సాధన చేయడానికి నిజంగా పట్టుదలతో ఉన్నాడో, అతడికి అది ఒక మంచి విషయంగా మారుతుంది అని చెప్పగలను. సంఘర్షణలు తలఎత్తకుండా లేక మీ పిన్ *పింగ్* అభివృద్ధి చేసుకోవడానికి అవకాశాలు లేకుండా, మీరు పురోగతి సాధించ లేరు. ప్రతివాళ్లు ఒకరితో ఒకరు మంచితనంగా ఉంటే, మీరు కృషి సాధన ఎలా చేయగలరు? ఎవరైతే సాధారణమైన సగటు సాధకులై ఉంటారో, ఒకరు "ధావో ను గురించి విన్న ఒక సగటు మనిషి" మరియు ఆ ఒకరికి ఎవరికైతే సాధన చేసినా లేక చేయకపోయినా ఏదైనా ఒకటే అవుతుందో; అతడు కృషి సాధనలో విఫలం అవడానికి ఎక్కువ అవకాశం ఉంది. ఇక్కడ కూర్చొని వింటున్న కొంత మందికి టీచరుగారు చెప్పేది సమంజసంగానే ఉంటుంది. సామాన్య మానవ సమాజానికి తిరిగి వెళ్లిన పిదప, వాళ్ళు అనుకుంటారు ఇంకా ఆ తక్షణ లాభాలే ఎక్కువ ఉపయోగ్యమైనవి మరియు నిజమైనవి అని. అవి నిజమైనవే. కేవలం మీరే కాదు, ఎంతోమంది పాశ్చాత్య కోటీశ్వరులు మరియు ధనవంతులైన వారు చనిపోయిన తరువాత ఏదీ మిగలలేదని కనుగొన్నారు. భౌతిక సంపద పుట్టుకతో రాదు, మరియు మీరు చనిపోయిన తరువాత మీ తోడుగా రాదు—అవి అన్ని చాలా వెలితైనవి. అయినా *గొంగ్* అనేది ఎందుకు అంత అమూల్యమైనది? ఇది ఎందుకంటే అది మీ ప్రథమ ఆత్మయొక్క శరీరానికి అంటిపెట్టుకొని ఉంటుంది కాబట్టి, అది మీ పుట్టుకతో మీతో వస్తుంది మరియు మీరు చనిపోయిన తరువాత కూడా మీతోపాటే వెళ్తుంది. మేము చెప్పాము ఒకరి ప్రథమ ఆత్మ అనేది నాశనం కాదని, మరియు ఇది ఒక మూఢనమ్మకం కాదు. మీ భౌతిక శరీరంలో కణాలు చనిపోయిన తరువాత, ఆ కణాలకంటే సూక్ష్మమైన అణువులు ఇతర భౌతిక పరిమాణాల్లో నశించిపోలేదు. కేవలం ఒక గుల్ల మాత్రమే తొలగిపోయింది.

నేను ఇప్పుడే సంబోధించినది అంతా ఒకరియొక్క పిన్ *పింగ్* విషయానికి సంబంధించిందే.

శాక్యముని ఒకసారి ఈ ప్రకటన చేసారు, అదే విధంగా బోధిధర్మ కూడా: "ఈ ప్రాచ్య ప్రదేశమైన చైనా ఒక ప్రదేశం ఎక్కడైతే గొప్ప పుణ్యాత్ములైన మనుషులు ఉత్పన్నం చేయబడతారో." చరిత్రం అంతటా, ఎంతోమంది సాదువులు మరియు ఎంతోమంది చైనీయ ప్రజలు దీని గురించి ఎంతో గర్వంగా అనుకున్నారు; అది వాళ్ళు ఉన్నత-స్థాయి *గొంగ్* కృషి చేయ గలగడాన్ని సూచిస్తుంది అనిపిస్తుంది, మరియు ఆ విధంగా చాలామంది మనుషులు సంతోషపడ్డారు మరియు తబ్బిబ్బు అయిపోయారు: "సరే మన చైనా దేశీయులు! చైనా దేశంయొక్క భూమి గొప్ప జన్మసిద్ధ సద్గుణాలు గల వాళ్లని మరియు గొప్ప పుణ్యాత్ములను పుట్టిస్తుంది." నిజానికి, చాలా మంది దాని వెనుక నున్న అర్థాన్ని గ్రహించలేక పోయారు. చైనా యొక్క భూమి గొప్ప పుణ్యాత్ములైన మనుషులను మరియు ఉన్నత-స్థాయి *గొంగ్* ను ఎందుకు తయారు చేస్తుంది? చాలామంది ఆ ఉన్నత-స్థాయి మనుషులు చెప్పిన మాటలు ఏవైతే ఉన్నాయో వాటి నిజమైన సారాంశాన్ని అర్థం చేసుకోలేరు, మరియు ఉన్నత స్థాయిలలోని మరియు ఉన్నతమైన లోకాలలోని ఆ మనుషుల యొక్క లోకాన్ని లేక మనస్తత్వాన్ని కూడా అర్థం చేసుకోలేరు. అయితే, మేము చెప్పాము దానికి అర్థం ఏమిటి అనేది మేము ఎత్తి చూపించమని. దాని గురించి ఆలోచించండి, అందరూ: కేవలం అత్యంత క్లిష్టమైన మానవుల సమూహం మధ్యనే మరియు అత్యంత క్లిష్ట తరమైన పర్యావరణంలోనే ఒకరు ఉన్నత-స్థాయి *గొంగ్* ను కృషి చేయగలరు—అది దీన్ని ప్రతిపాదిస్తుంది.

జన్మసిద్ధ స్వభావం

ఒకరి యొక్క జన్మసిద్ధ స్వభావం అనేది ఇంకొక పరిమాణంలో ఒకరి యొక్క శరీరంలో ఉన్న డ అనే పదార్థం మొత్తం ద్వారా నిర్ధారించబడుతుంది. తక్కువ డ మరియు ఎక్కువ నల్లని పదార్థం ఉంటే, ఒకరి యొక్క కర్మ సంబంధిత క్షేత్రం పెద్దదిగా ఉంటుంది. ఈ పరిస్థితిలో ఒకరి జన్మసిద్ధ స్వభావం అనేది అల్పంగా ఉన్నట్టు. ఎక్కువ డ లేక తెల్లని పదార్థం ఉంటే ఒకరి యొక్క కర్మ క్షేత్రం చిన్నదిగా ఉంటుంది. అనుగుణంగా, ఈ వ్యక్తి మంచి జన్మసిద్ధ స్వభావం గల వాడు. ఒకరి యొక్క తెల్లని పదార్థం మరియు నల్లని పదార్థం ఒక దాన్నుండి ఇంకొక దానికి మార్పు చేయవచ్చు. అవి ఎలా మార్పు చేయబడగలవు? మంచి కార్యాలు చేయడం అనేది తెల్లని పదార్థాన్ని ఉత్పత్తి చేస్తుంది, తెల్లని పదార్థం అనేది బాధలు భరించడం ద్వారా, దుర్భాగ్యాలను భరించడం ద్వారా, లేక మంచి కార్యాలు చేయడం ద్వారా సంపాదించబడుతుంది కాబట్టి. నల్లని పదార్థం అనేది తప్పుడు మరియు చెడు కార్యాలు చేయడం ద్వారా ఉత్పత్తి చేయబడుతుంది, మరియు అది కర్మ. అది అటువంటి ఒక

రూపాంతర ప్రక్రియను అనుసరిస్తుంది. అలాగే, దానికి ఒక ముందుకు-తీసుకుని వెళ్లే సంబంధం కూడా కలిగి ఉంటుంది. ఎందుకంటే ఇది సూటిగా ఒకరియొక్క ప్రథమ ఆత్మను అనుసరిస్తుంది కాబట్టి, ఇది ఏదైనా ఒక్క జీవిత కాలంనుండే కాదు, అది కాక ఇది ఒక దీర్ఘమైన కాలంనుండి సేకరించబడింది. అందువల్ల, మనుషులు కర్మను పోగు చేసుకోవడం డ ని వెనుక వేసుకోవడాన్ని గురించి మాట్లాడ్తారు. దీనికి అదనంగా, ఇది పూర్వీకులనుండి కూడా పారంపర్యంగా రావచ్చు. అప్పుడప్పుడూ, ప్రాచీన చైనీయ ప్రజలు లేక పెద్దలు చెప్పిన మాటలు నాకు జ్ఞాపకానికి వస్తాయి: "ఒకరి యొక్క పూర్వీకులు *డ* ను పోగుచేశారు. *డ* ను పోగు చేసుకో లేక *డ* ను పోగొట్టుకో." అది ఎంతో సమంజసంగా చెప్పబడింది! వాస్తవంగానే, అది చాలా నిజం.

ఒక మనిషియొక్క మంచి లేక అల్పమైన జన్మసిద్ధ స్వభావం అతడి జ్ఞానోదయంయొక్క నాణ్యత మంచిదా లేక అల్పమైనదా అని నిర్ధారించగలదు. ఒక వ్యక్తియొక్క అల్పమైన జన్మసిద్ధ స్వభావం అతని జ్ఞానోదయపు నాణ్యతను కూడా ఎంతో అల్పమైన దానిగా చేయగలదు. ఇది ఎందుకిలా? ఇది ఎందుకంటే మంచి జన్మసిద్ధ స్వభావం ఉన్నవాళ్లకు చాలా ఎక్కువ తెల్లని పదార్థం ఉంటుంది ఏదైతే మన విశ్వంతోను మరియు *జెన్-షాన్-రెన్* లతో ఎటువంటి అడ్డంకి లేకుండా సమీకరించబడి ఉంటుందో. ఈ విశ్వంయొక్క లక్షణం సూటిగా మీ శరీరం మీదే అవతరించి మరియు మీ శరీరానికే అంటిపెట్టుకొని ఉండగలదు. కాని నల్లని పదార్థం దీనికి పూర్తి వ్యతిరేకం. ఎందుకంటే అది చెడు కార్యాలు చేయడం ద్వారా సంపాదించింది కాబట్టి, ఇది మన విశ్వంయొక్క లక్షణాలకు వ్యతిరేకంగా వెళ్తుంది. అందువల్ల, ఈ నల్లని పదార్థం మన విశ్వంయొక్క లక్షణాలనుండి విడిపోయి దూరం అవుతుంది. ఈ నల్లని పదార్థం ఒక పెద్ద మొత్తానికి పోగయినప్పుడు, అది ఒకరి శరీరాన్ని చుట్టుముట్టి ఒక క్షేత్రాన్ని ఏర్పరుస్తుంది మరియు ఒకరిని దీని లోపలే చుట్టేస్తుంది. ఈ క్షేత్రం ఎంత పెద్దది అయితే, దాని యొక్క సాంద్రత మరియు మందం అంత ఎక్కువగా ఉంటుంది, మరియు ఇది ఒకరియొక్క జ్ఞానోదయపు నాణ్యత అంత అధ్వాన్నంగా తయారయ్యేలా చేస్తుంది. ఇది ఎందుకంటే ఒకరు విశ్వంయొక్క లక్షణాలు *జెన్-షాన్-రెన్* లను స్వీకరించ లేకపోతున్నారు, ఎందుకంటే వాళ్ళు నల్లని పదార్థాన్ని తప్పుడు కార్యాలు చేయడంద్వారా పొందారు కాబట్టి. సాధారణంగా, అటువంటి వ్యక్తికి కృషి సాధనలో నమ్మకం కలగడం ఇంకా కష్టం. అతని జ్ఞానోదయపు నాణ్యత ఎంత అల్పం అయితే, అంత ఎక్కువగా కర్మ సంబంధిత ప్రతిఘటన అతడు ఎదుర్కుంటాడు. ఎంత ఎక్కువ కష్టాలను అతను భరిస్తే, అతను అంత తక్కువగా దాన్ని నమ్ముతాడు మరియు అతడికి కృషి సాధన చేయడం అనేది అంత కష్టంగా ఉంటుంది.

ఎక్కువ తెల్లని పదార్థం ఉన్న ఎవరికైనా కృషి సాధన చేయడం అనేది ఇంకా తేలికగా ఉంటుంది. ఇది ఎందుకంటే కృషి చేసే క్రమంలో, ఈ వ్యక్తి విశ్వంయొక్క గుణాలకు సమీకరించుకొని ఉన్నంత కాలం మరియు అతడి పిన్ *పింగ్* మెరుగు పడినంత కాలం, అతడి *డ* నేరుగా *గొంగ్* గా రూపాంతరం చేయబడుతుంది. ఎక్కువ నల్లని పదార్థం ఉన్నవాళ్లకు, ఎలాగైనా గాని, ఇంకొక అదనపు ప్రక్రియ ఉంటుంది. ఇది అచ్చం ఒక కర్మాగారంలో తయారు చేయబడిన వస్తువులానే: ఇతరులు అందరూ ముందే-తయారు చేయబడిన పదార్థంతో వస్తారు, అలాగే ఈ వ్యక్తి పరిశుద్ధం చేయవలసి ఉన్న ముడి పదార్థంతో వస్తాడు. అది ఈ ప్రక్రియ ద్వారానే శుద్ధి చేయబడాలి. అందువల్ల, అతడు ముందుగా బాధలు అనుభవించాలి మరియు కర్మను తొలగించుకోవాలి, తద్వారా దాన్ని తెల్లని పదార్థంగా రూపాంతరం చేసి డ యొక్క పదార్థాన్ని సృష్టిస్తూ. కేవలం అప్పుడే అతడు ఆ ఉన్నత స్థాయి *గొంగ్* ను అభివృద్ధి చేయగలడు. కాని అటువంటి వ్యక్తి సాధారణంగా మంచి జన్మ సిద్ధ జ్ఞానోదయపు స్వభావాన్ని కలిగి ఉండడు. అతన్ని ఇంకా ఎక్కువ కష్టాలు అనుభవించమని అడిగితే, దాన్ని ఇంకా తక్కువగా నమ్ముతాడు మరియు దాన్ని భరించడం అతడికి ఇంకా కష్టంగా ఉంటుంది. అందువల్ల, చాలా ఎక్కువ నల్లని పదార్థం ఉన్నవాడికి కృషి సాధన చేయడం అనేది కష్టం. అదే విధంగా, ధావో పాఠశాల లేక ఒకే ఒక శిష్యుడికి సాధన నేర్పే సాధన పాఠశాలలు ఒక గురువు అనే వాడికి శిష్యుడిని వెతుక్కోవాల్సిన ఆవశ్యకత పడేది ఒక శిష్యుడు గురువును వెతుక్కోవడానికి బదులు. ఇది ఈ విషయాలను ఎంతవరకు ఆ శిష్యుడి శరీరం కలిగి ఉంది అనే దాని ద్వారా నిర్ణయించబడుతుంది.

జన్మసిద్ధ స్వభావం ఒకరి యొక్క జ్ఞానోదయపు నాణ్యతను నిర్ణయిస్తుంది, కాని ఇది నిర్దిష్టం కాదు. కొంత మందికి అంత మంచి జన్మసిద్ధ స్వభావం ఉండదు, కాని వాళ్ళ ఇంటి పర్యావరణం చాలా బాగుంటుంది; చాలామంది కుటుంబ సభ్యులు కృషి సాధన చేస్తారు. వాళ్లలో కొంతమంది మతపరమైన నమ్మకాలను కూడా కలిగి ఉంటారు మరియు కృషి సాధన సంగతులను చాలా ఎక్కువగా నమ్ముతారు. ఈ పర్యావరణంలో, వాళ్లకి అందులో నమ్మకం కలిగేలా చేయబడతారు, మరియు ఇది జ్ఞానోదయపు నాణ్యత పెంపొందించుకోడానికి అవకాశాన్ని కల్పిస్తుంది. అందుకే ఇది నిర్దిష్టం కాదు. కొంత మందికి చాలా మంచి జన్మసిద్ధ స్వభావం ఉంటుంది, కాని వాళ్ళు మన యొక్క ప్రయోజనాత్మక సమాజంలో ఆ కొంత భాగం జ్ఞానంతో విద్యావంతులు కావడంతో , మరియు అతి ముఖ్యంగా కొన్నేళ్ళ క్రితపు ఆదర్శవంతమైన విద్యావిధానాల నిర్దిష్ట పద్ధతుల

కారణంగా, వాళ్ళు చాలా సంకుచితమైన-మనస్తత్వాన్ని పెంపొందించుకునేలా చేయబడ్డారు మరియు వాళ్ళ పరిజ్ఞానాన్ని దాటి ఉన్న విషయాన్ని దేన్నైనా నమ్మరు. ఇది వాళ్ళ జ్ఞానోదయపు నాణ్యతను చాలా తీవ్రంగా ప్రభావితం చేయగలదు.

ఉదాహరణకి, నేను దివ్య నేత్రం తెరుచుకోవడాన్ని ఒక తరగతిలో రెండవ రోజున నేర్పించాను. ఉన్నపళంగా, ఒక మంచి జన్మసిద్ధ స్వభావం ఉన్న వ్యక్తి దివ్య నేత్రం చాలా ఉన్నతమైన స్థాయిలో తెరుచుకుంది. అతడు ఇతరులు చూడలేని అనేకమైన దృశ్యాలను చూసాడు. అతడు ఇతరులకు చెప్పాడు: "వావ్, పూర్తి ఆడిటోరియం అంతటా ప్రేక్షకులయొక్క శరీరాలపై ఫాలున్ మంచు బిందువులలా పడటం చూసాను. టీచర్ లీ గారి యొక్క నిజమైన శరీరం ఎలా ఉంటుందో చూసాను, టీచర్ లీ యొక్క తల చుట్టూ ఉండే పరివేషం, ఫాలున్ ఎలా ఉంటుందో, మరియు ఎన్ని ఫాషన్ లు ఉన్నాయో నేను చూసాను." అతడు టీచర్ విభిన్నమైన స్థాయిలలో కూడా ప్రసంగాలను ఇవ్వడం చూసాడు మరియు ఫాలున్ సాధకుల శరీరాలను ఎలా సరిదిద్దుతుందో చూసాడు. అతడు ప్రసంగం చేసే క్రమంలో అది *టీచర్* యొక్క గొంగ్‌షన్[2] ప్రతి విభిన్న పరిమాణంలోనూ ప్రసంగం చేస్తుందని కూడా చూసాడు. దీనికి అదనంగా, అతడు దేవ కన్యలు పుష్పాలు జల్లడం, అటువంటివి కూడా చూసాడు. ఇంత అద్భుతమైన కొన్ని విషయాలు అతడు చూసాడు, అతని జన్మసిద్ధ స్వభావం అనేది చాలా బాగుంది అని సూచిస్తూ. అలా చెప్పి చెప్పి ఆ తరవాత, చివరికి అతడు ఇలా అన్నాడు: "నేను ఈ విషయాలు నమ్మను." వీటిలో కొన్ని విషయాలు ఇప్పటికే శాస్త్ర విజ్ఞానంద్వారా ఋజువు చేయబడ్డాయి, మరియు ఇంకా అనేకమైన విషయాలను ఆధునిక శాస్త్ర విజ్ఞానం ద్వారా కూడా వివరించవచ్చు; మనం వాటిలో కొన్ని విషయాలు చర్చించాం కూడా. ఇది ఎందుకంటే *ఛిగొంగ్* దేన్నయితే అర్థం చేసుకోగలదో అది వాస్తవంగానే ఆధునిక శాస్త్ర విజ్ఞానం అర్థం చేసుకునేదానికి ఎంతో మించి ఉంది–ఇది మాత్రం కచ్చితం. ఈ దృక్పథంలో, ఒకరియొక్క జన్మసిద్ధ స్వభావం ఒకరి యొక్క జ్ఞానోదయపు నాణ్యతను పూర్తిగా నిర్ణయించదు.

జ్ఞానోదయం

"జ్ఞానోదయం" అంటే ఏమిటి? "జ్ఞానోదయం" అనేది మతాలనుండి వచ్చిన ఒక పదం. బౌద్ధమతంలో, ఇది ఒక సాధకుడికి బౌద్ధ ధర్మం యెడల ఉన్న అవగాహనను సూచిస్తుంది, అవగాహనకు సంబంధించిన ఆ జ్ఞానోదయం, మరియు పరిపూర్ణమైన

[2] గొంగ్ షన్ *gongshen* (gong-shuhn)—*గొంగ్* చేత తయారు చేయబడిన శరీరం.

ఆ జ్ఞానోదయం. దీనికి అర్థం వివేకంయొక్క జ్ఞానోదయం. అయినప్పటికి, ఇది ఇప్పటికే ఈ రోజుల్లో మామూలు మనుషులకి ఆపాదించబడుతుంది. ఇది ఆ వ్యక్తి చాలా తెలివైనవాడు మరియు అతడి పై అధికారి యొక్క మనసులోని విషయాన్ని చదవగలగడాన్ని సూచిస్తుంది. అతడు విషయాలు త్వరగా నేర్చుకోగలడని మరియు అతడికి పై అధికారిని ఎలా సంతోషపెట్టాలా తెలుసు అని సూచిస్తుంది. మనుషులు దాన్ని మంచి జ్ఞానోదయపు నాణ్యత అని అంటారు, సాధారణంగా ఇది అలాగే అర్థం చేసుకోబడుతుంది. ఒక్కసారి మీరు మామూలు మనుషుల స్థాయి కన్నా కొంచెం ఎత్తుకి ఎదిగినప్పుడు, ఎలాగైనా గాని, మీరు ఈ స్థాయిలోని సూత్రాలు, మామూలు మనుషుల ద్వారా అర్థం చేసుకోబడినట్టు, అవి సాధారణంగా తప్పని కనుగొంటారు. మనం సూచించే జ్ఞానోదయం ససేమిరా ఇది కాదు. అది కాకుండా, ఒక తెలివైన వ్యక్తియొక్క జ్ఞానోదయపు నాణ్యత అనేది మంచిది కాదు, ఎందుకంటే ఎక్కువ తెలివి గల వ్యక్తి తన బాస్ చేత గాని పై అధికారి చేత గాని పొగడ్తలు సంపాదించడానికి పై పైనే పనిచేస్తాడు. ఈ పరిస్థితుల్లో, నిజమైన పని ఇతరుల చేతనే చేయబడుతుంది కదు? దీనికి అనుగుణంగా ఈ వ్యక్తి ఇతరులకు ఋణ పడతాడు. ఎందుకంటే ఇతడు తెలివైనవాడు కాబట్టి ఇతరులను మెప్పించడం ఇతడికి తెలుసు, ఇతరులు ఎక్కువ నష్టాలు భరిస్తుండగా ఇతడు ఎక్కువ ప్రయోజనాలను పొందుతాడు. అతడు తెలివైనవాడు కాబట్టి అతడు ఎక్కువగా నష్టాలు పాలు అవ్వడు, అది కాక తేలిగ్గా ఏదీ పోగొట్టుకోడు. పర్యవసానంగా, ఇతరులు తప్పకుండా నష్టాలను ఎదుర్కోవాలి. అతడు ఈ చిన్న ముక్క ప్రయోజనాత్మక లబ్ధి కోసం ఎంత ఎక్కువగా పట్టించుకుంటాడో, అంత ఎక్కువ సంకుచిత మనస్తత్వం గల వాడిగా మారిపోతాడు, మరియు అతడు మామూలు మనుషుల యొక్క వస్తు సంబంధిత సంపాదనలనేవి తాను వదులుకోలేను అని అంత ఎక్కువగా అనుకుంటాడు. అందుకే అతడు తన్ని తాను ఎంతో వ్యవహారికమైన వాడిగా అనుకుంటాడు, మరియు అతడు ఎటువంటి నష్టాలను భరించడు.

కొంతమందైతే ఈ వ్యక్తిని చూసి అసూయ కూడా పడతారు! నేను చెబుతున్నాను అతన్ని చూసి అసూయ పడవద్దు. మీకు తెలియదు అతడు ఎంతటి నీరసం కలిగించే జీవితాన్ని గడుపుతాడో: అతడు సరిగ్గా తినలేడు లేక నిద్రపోలేడు; అతడు స్వప్రయోజనాన్ని పోగొట్టుకోడానికి కలలో కూడా భయపడతాడు, మరియు అతడు స్వప్రయోజనం కోసం దేనికి వెనుకాడడు. మీరు అనరా అతడు నీరసం కలిగించే జీవితాన్ని గడుపుతాడని, ఎందుకంటే అతని జీవితం మొత్తం దీని కోసమే ధారపోస్తాడు కాబట్టి? మేము ఏమని చెబుతాం అంటే ఒక సంఘర్షణలో మీరు ఒక్క అడుగు వెనక్కి వేస్తే మీరు ఆకాశాలకి సముద్రాలకి అవధులే లేనట్టు తెలుసుకోగలరు అని, మరియు అది తప్పకుండా ఇంకొక పరిస్థితిగా మారుతుంది. అటువంటి వ్యక్తి మాత్రం, ఏమైనా గాని

వెనుకాడడు, మరియు అత్యంత అలుపు తెప్పించే టువంటి జీవితాన్ని గడుపుతాడు. మీరు అతన్ని చూసి నేర్చుకోకూడదు. కృషి సాధకుల సమాజంలో చెప్పబడుతుంది: "అటువంటి వ్యక్తి పూర్తిగా తప్పిపోయాడు. అతడు మామూలు మనుషుల మధ్య వస్తు సంబంధిత ప్రయోజనాలకోసం పూర్తిగా కోల్పోయాడు." అతన్ని డ కాపాడుకోమని చెప్పడం అంత తేలిక కాదు! అతడిని కృషి సాధన చేయమని అడిగితే, అతడు మిమ్మల్ని నమ్మడు: "కృషి సాధన చెయ్యాలా? సాధకులుగా మిమ్మల్ని కొట్టినా తిట్టినా మీరు తిరిగి పోరాటం చేయరు. మిగతా వాళ్ళు మిమ్మల్ని కష్టపెడితే, వాళ్ళు మిమ్మల్ని బాధపెట్టినట్టు వాళ్ళకు తిరిగి ఏమీ చేయకుండా, మీ మనసులో, మీరు వాళ్ళకి ధన్యవాదాలు కూడా చెప్పాలి. మీరందరూ *ఆహ్ క్యు* లా మారిపోతున్నారు! మీరందరూ మానసికంగా వ్యాధిగ్రస్తులు అయ్యారు!" ఆ వ్యక్తి విషయానికి వస్తే, అతడు కృషి సాధన అర్థం చేసుకోవడం ఎట్టి పరిస్థితుల్లోనూ కుదరదు. మీరు ఊహకు అందని వాళ్ళు మరియు మూర్ఖులు అని అతడు అంటాడు. అతడ్ని రక్షించడం కష్టం అని మీరు అంటారా అనరా?

మనం సూచించే జ్ఞానోదయం ఇది కాదు. దానికి బదులు, ఈ వ్యక్తి దేన్నయితే "తెలివితక్కువతనం" అని స్వయం-ప్రయోజనం విషయంలో అంటాడో, మనం మాట్లాడిన జ్ఞానోదయం అది. అయితే, అటువంటి వ్యక్తి నిజంగానే తెలివితక్కువ వాడు కాదు. మనం స్వంత మరియు స్వార్థ ప్రయోజనాల యొక్క విషయాన్ని ఊరికే అనాసక్తితో చూస్తాము అంతే, కాని మిగతా విషయాల్లో మనం ఎంతో వివేకవంతంగా ఉంటాం. శాస్త్ర పరిశోధనా ప్రణాళికలు నిర్వహించే విషయంలో లేక మన పైన పర్యవేక్షణ అధికారి నుండి పనులు మరియు ఇతర బాధ్యతలు పూర్తి చేసే విషయంలో, మనం చాలా మానసికమైన స్పష్టతను కలిగి ఉండి వాటిని చాలా బాగా నిర్వర్తిస్తాం. కేవలం మన స్వంత ప్రయోజనాలు లేక పరస్పర సంఘర్షణల విషయాలలోనే అంతగా పట్టించుకోము. మిమ్మల్ని తెలివితక్కువ వాళ్లని ఎవరు అంటారు? ఎవ్వరు మిమ్మల్ని తెలివి తక్కువ వాళ్లని అనరు - అది అలా ఉండడం అనేది కచ్చితం.

నిజంగానే ఒక తెలివి తక్కువ మనిషి గురించి మాట్లాడు కుందాము, ఎందుకంటే ఈ సూత్రం ఉన్నత స్థాయిలలో పూర్తిగా తారుమారు అవుతుంది కాబట్టి. ఒక తెలివి తక్కువ మనిషి మామూలు మనుషుల మధ్య పెద్దగా తప్పుడు కార్యాలు చేయడం అనే దానికి అవకాశం తక్కువ, దానికి తోడు అతడు స్వంత-ప్రయోజనం కోసం పోటీ పడటం మరియు పోరాడటం కూడా చేసే అవకాశం లేదు. అతడు ప్రతిష్టను కోరుకోడు లేక డ ను పోగొట్టుకోడు, కాని ఇతరులు అతడికి డ ఇస్తారు. అతన్ని కొట్టడం మరియు అతడ్ని తిట్టడం రెండూ అతడికి డ ని ఇస్తాయి, మరియు ఈ పదార్థం ఎంతో అమూల్యమైనది.

మన విశ్వంలో, ఈ సూత్రం ఉంది: నష్టం లేకుండా, లాభం లేదు. పొందాలి అంటే, ఒకరు తప్పకుండా పోగొట్టుకోవాల్సిందే. ఇతరులు ఈ తెలివి తక్కువ మనిషిని చూసినప్పుడు, వాళ్ళు అతన్ని మాటల ద్వారా దూషిస్తారు: "నీకు అసలు తెలివి లేదు." ఈ నోటి దుర్భాషల ద్వారా, ఒక డ భాగం అక్కడకు విసరబడుతుంది. అతని మీద అవకాశాన్ని తీసుకోవడం ద్వారా, మీరు లాభం పొందిన వాళ్ళు అవుతారు, అందుకే మీరు ఏదో ఒకటి పోగొట్టుకోవాల్సిందే. అయితే ఒకరు అతని దగ్గరకు వెళ్లి అతన్ని ఒక తన్ను తన్ని అంటారు: "నువ్వు పెద్ద మూర్ఖుడువి." అంతే, మళ్లీ ఒక పెద్ద ముక్క డ అతనికి విసరబడుతుంది, ఎవరైనా అతన్ని దబాయించడం లేక తన్నడం చేస్తే, అతడు కేవలం నవ్వుతాడు అంతే: "ఇంకా ఇవ్వండి. ఏమైతేనేమి మీరు నాకు డ ఇస్తున్నారు, నేను ఒక్క ముక్కకూడా దాన్ని కాదనను!" అప్పుడు ఉన్నత స్థాయిలలో ఉన్న సూత్రాల ప్రకారం, మీరే ఆలోచించండి, తెలివైనవాళ్లు ఎవరు? ఈ వ్యక్తి తెలివైనవాడు కాదా? అతనే అందరికంటే తెలివైనవాడు, ఎందుకంటే అతను ఏ మాత్రం డ పోగొట్టుకోడు. మీరు ఈ వ్యక్తికి డ ని విసిరినప్పుడు, దాన్ని ఎట్టి పరిస్థితుల్లో కొంచెం కూడా కాదనడు. అతడు దాన్ని మొత్తం తీసుకుంటాడు మరియు దాన్ని నవ్వుతూ స్వీకరిస్తాడు. అతడు ఈ జీవితంలో తెలివి తక్కువ వాడు కావచ్చు, కాని వచ్చే జన్మలో కాదు—అతడి ప్రథమ ఆత్మ అనేది తెలివి తక్కువది కాదు. మతాల్లో చెప్పబడింది ఏమిటంటే ఎంతో డ కలిగి ఉండి, ఒక మనిషి ఒక ఉన్నత-పదవి గల అధికారిగానో లేక అతడి వచ్చే జీవిత కాలంలో ఒక పెద్ద ధనవంతుడో అవుతాడు; ఈ రెండు విషయాలూ ఒకరి డ ను మార్పిడి చేయడం ద్వారానే జరుగుతాయి.

మనం చెప్పాము డ ని సూటిగా *గొంగ* గా రూపాంతరం చేయవచ్చని. ఈ డ రూపాంతరం చేయడం ద్వారానే కదా మీ కృషి సాధన యొక్క స్థాయి వచ్చేది? అది సూటిగా *గొంగ* గా రూపాంతరం చేయవచ్చు. *గొంగ* అనేదే కద ఒకరి స్థాయిని నిర్ధారించేది మరియు ఈ పదార్థంచేత *గొంగ* పాటవం రూపాంతరం చేయబడేది? మీరు అనరా ఇది ఎంతో అమూల్యమైనదని? అది పుట్టుకతో వచ్చి మరణంతో తోడుగా వెళ్లగలదు. బౌద్ధమతంలో చెప్పబడింది ఏమిటంటే మీ కృషి సాధన స్థాయి అనేదే మీ ఫలసిద్ధి అని. మీరు ఎంత ఎక్కువగా త్యాగం చేస్తే అంత మొత్తాన్ని మీరు పొందుతారు—ఇది కేవలం అటువంటి ఒక సూత్రం. మతాల్లో చెప్పబడింది ఏమిటంటే డ తో వచ్చే జన్మలో ఒకరు ఉన్నత-పదవి అధికారిగా కావడమో లేక ఒక పెద్ద సంపద కూడగట్టుకోవడమో చేస్తారని. తక్కువ డ తో, ఒకరికి తిండి కోసం అడుక్కోవడం కూడా కష్టం అవుతుంది ఎందుకంటే ఇచ్చి పుచ్చుకోడానికి డ అనేది లేదు కాబట్టి. నష్టం లేకుండా, లాభం లేదు! కొంత డ అయినా లేకుండా, ఒకరు శారీరకంగా మరియు ఆత్మగా రెండింటికి సంబంధించి నశించిపోతారు:

ఒకరు నిజంగానే చనిపోతారు.

గతంలో, ఒక *ఛిగొంగ్* గురువు ఉండేవాడు ఎవరి స్థాయి అయితే మొట్ట మొదటిసారిగా జనంలోకి వచ్చినప్పుడు చాలా ఉన్నతమైనదో. ఈ *ఛిగొంగ్* గురువు ఆ తరువాత ప్రతిష్ట మరియు స్వప్రయోజనాల మీద పిచ్చిని పెంచుకున్నాడు. అతడి గురువు అతడి సహాయక ఆత్మను తీసుకుని వెళ్లిపోయాడు ఎందుకంటే అతడు ఆ సహాయక ఆత్మలను కృషి చేసే వాళ్లలో ఒకడు కాబట్టి. అతడి సహాయక ఆత్మ ఇంకా ఇక్కడే ఉన్నప్పుడు, అతడు అతని సహాయక ఆత్మ చేత నియంత్రించబడేవాడు. ఉదాహరణకి, అతడు పనిచేసే చోట ఒక ప్లాటు కేటాయించడానికి నిర్ణయించింది. ఆ పర్యవేక్షణ అధికారి చెప్పాడు: "ప్లాటు అవసరం ఉన్న వాళ్ళు అందరూ మీలో ఒక్కొక్కరికి ప్లాటు ఎందుకు అవసరమో మీ పరిస్థితులు వివరించడానికి ఇక్కడికి రండి." అందరు తమ స్వంత కారణాలు సమకూర్చారు ఈ వ్యక్తి మాత్రం ఒక్క మాట కూడా మాట్లాడలేదు. చివరికి, పర్యవేక్షణ అధికారి ఈ వ్యక్తికే మిగతా వాళ్లకంటే ప్లాటుయొక్క అవసరం ఎక్కువగా ఉందని గుర్తించాడు, మరియు ఆ ప్లాటు అతనికే ఇవ్వాలని నిర్ణయించాడు. మిగతా జనం వాదించారు: "లేదు, ఆ ప్లాటు అతనికి ఇవ్వడానికి వీల్లేదు. అది నాకే ఇవ్వాలి ఎందుకంటే నాకే దాని అవసరం చాలా ఎక్కువగా ఉంది." ఈ వ్యక్తి అన్నాడు: "అయితే మీరే తీసుకోండి." ఒక మామూలు మనిషి అతడిని తెలివితక్కువ వాడిగా చూడవచ్చు. కొంతమంది అతడు ఒక సాధకుడని తెలుసు అతన్ని అడిగారు: "ఒక సాధకుడిగా, నీకు ఏమీ వద్దు. మరి నీకు ఏం కావాలి?" అతడు సమాధానంగా, "ఇతరులకు అవసరం లేనిది ఏమైనా ఉంటే దాన్ని తీసుకుంటాను." నిజానికి, అతడు అస్సలు తెలివితక్కువ వాడు కాదు మరియు ఎంతో తెలివిగలవాడు. కేవలం స్వంత స్వార్థ ప్రయోజనాల విషయంలోనే అతడు ఈ విధంగా ఉంటాడు. అతడు ప్రకృతియొక్క గమనాన్ని అనుసరించడాన్ని నమ్మాడు. మిగతా వాళ్ళు అతన్ని మళ్లీ అడిగారు: "ఈ రోజుల్లో ఎవ్వరికీ అవసరం లేనిది ఏముంది?" అతడు బదులిచ్చాడు: "అందరూ ఇక్కడికి అక్కడికి తంతూ ఉండే నేలమీద పడిన రాళ్ల ముక్కలు ఎవ్వరికీ అవసరం లేదు. అందుకే నేను దాన్ని ఏరుకుంటాను." మామూలు మనుషులకి ఇది ఊహకు అతీతమైన విషయంగా అనిపిస్తుంది మరియు సాధకులను అర్థం చేసుకోలేరు. వాళ్ళు దాన్ని అర్థం చేసుకోలేరు, ఎందుకంటే వాళ్ళ ఆలోచనా తలాలు ఒకదానికి ఒకటి అంత దూరంగా ఉన్నాయి మరియు వాళ్ళ స్థాయిల మధ్య అంతరం కూడా మరీ ఎక్కువ కాబట్టి. అయితే, అతడు నిజంగానే ఆ బండ ఏరుకోవడం లేదనుకోండి. అతడు ఒక మామూలు మనిషి అర్థం చేసుకోలేని ఒక సూత్రాన్ని చెప్పాడు అంతే: "మామూలు మనుషుల మధ్య నేను దేన్ని కోరుకోను."

మనం ఆ రాయని గురించే మాట్లాడు కుందాము. మీకు తెలుసు బౌద్ధమత గ్రంథాల్లో ఇలా వ్రాయ బడి ఉందని: "పూర్ణానంద స్వర్గంలో, వృక్షాలు బంగారంతో చేయబడ్డాయి, మరియు నేల, పక్షులు, పువ్వులు మరియు ఇళ్లు కూడా బంగారంతోనే తయారు చేయబడ్డాయి. బుద్ధుని-శరీరం కూడా బంగారంతో మిలమిలా మెరుస్తుంది." ఒకరికి అక్కడ చిన్న రాతి ముక్క కూడా దొరకదు. అక్కడ చెలామణి అయ్యే కరెన్సీ(నాణాలు) కూడా రాళ్లే అని చెప్పబడతాయి. అతడు అక్కడకు వెళ్తూ ఒక రాతి ముక్క తీసుకుని వెళ్లడు, కాని మామూలు మనుషులు అవగాహన చేసుకోలేని ఈ సూత్రాన్ని మాత్రమే చెప్పాడు. వాస్తవంగానే, సాధకులు అంటారు: "సామాన్య ప్రజలకు వాళ్ళ కోరికలు వాళ్ళకి ఉంటాయి, మరియు మేము వాటిని యత్నించము. సామాన్య జనులకు ఉన్న దాని విషయానికి వస్తే, మాకు కూడా పట్టింపు లేదు. అయినా మాకు ఉన్నది మాత్రం సామాన్య జనులు పొందలేరు, వాళ్ళు దాన్ని కావాలని అనుకున్నా గాని.

నిజానికి, మనం ఇప్పుడే సంబోధించిన జ్ఞానోదయం ఇంకా కృషి సాధన క్రమ గమనంలో వచ్చే విధమైన జ్ఞానోదయాన్ని గురించే సూచిస్తుంది, మరియు ఇది మామూలు మనుషులకి సంబంధించిన దానికి కచ్చితంగా వ్యతిరేకం. మేము వాస్తవానికి సూచించే జ్ఞానోదయం కృషి సాధన క్రమ గమనంలో ఒకరి గురువుచేత బోధించబడిన ఫా లేక ధావొ మత గురువుద్వారా బోధించబడిన ధావొ కు జ్ఞానోదయం పొంది మరియు గ్రహించుకోగలరా అనే విషయాన్నే, ఇబ్బందులను ఎదుర్కొన్నప్పుడు వాళ్ళు తమని తాము సాధకులుగా చూసుకోగలరా, మరియు కృషి సాధన చేసేటప్పుడు వాళ్ళు ఫా ను అనుసరించి ఉండగలరా అనేదే. కొంతమంది విషయానికి వస్తే, వాళ్ళకి దాన్ని ఏ విధంగా చెప్పినాగాని, వాళ్ళు ఇంకా నమ్మరు మరియు సామాన్య మానవుడిగా ఉండడమే భావ్యం అని యోచిస్తారు. వాళ్ళు తమ మొండి పట్టుదల నమ్మకాలను విసర్జించడానికి బదులు వాటినే పట్టుకొని వేళ్లాడ్తారు, మరియు ఇది వాళ్లని నమ్మకం లేని వాళ్ళుగా తయారుచేస్తుంది. కొంతమంది కేవలం వ్యాధులే నయం చెయ్యాలి అనుకుంటారు. నేను ఒక్కసారి ఇక్కడ *ఛిగొంగ* ఎట్టి పరిస్థితుల్లోనూ వ్యాధులు నయం చేయడానికి ఉపయోగించబడదని చెప్పగానే, వాళ్ళ మనసులు దానికి వ్యతిరేకంగా స్పందిస్తాయి మరియు, ఆ తరువాత బోధించినదాన్ని దేన్ని వాళ్ళు నమ్మరు.

కొంతమంది తమ జ్ఞానోదయపు నాణ్యతని అస్సలు అభివృద్ధి చేసుకోలేరు. వాళ్ళు క్రమరహితంగా నా పుస్తకం మీద గుర్తులు పెడతారు. మన సాధకుల్లో దివ్య నేత్రం తెరుచుకొని ఉన్న వాళ్ళు ఎవరైతే ఉంటారో వాళ్ళు ఈ పుస్తకం

చాలా రంగు రంగులుగా, బంగారు రంగులో, మరియు మెరుస్తూ ఉందని కనుగొంటారు. ప్రతి పదమూ నా ఫాషన్ యొక్క ప్రతిరూపాన్ని కలిగి ఉంటుంది. నేను అబద్దాలు చెబితే, నేను అందర్నీ మోసం చేస్తున్నట్లే. మీరు పెట్టిన గుర్తు చాలా నల్లగా కనిపిస్తుంది. క్రమరహితంగా దానిమీద గుర్తులు పెట్టడానికి మీకు ఎంత ధైర్యం? మనం ఇక్కడ ఏం చేస్తున్నాం? మేము మిమ్మల్ని ఉన్నత స్థాయిలకి కృషి సాధన చేయడానికి మార్గదర్శకం చేయడం లేదా? మీరు కూడా ఆలోచించవలసిన విషయాలు కొన్ని ఉన్నాయి. ఈ పుస్తకం మీరు కృషి సాధన చేయడానికి మార్గదర్శకం చేయగలదు. మీకు ఇది అమూల్యమైనదని అనిపించడం లేదా? బుద్ధుడిని పూజించడం ద్వారా మీరు నిజంగానే కృషి సాధన చేయగలరా? మీరు ఎంతో భక్తి గౌరవాలను కలిగి ఉండి మరియు బుద్ధుడి విగ్రహాన్ని కొంచెం ముట్టుకోడానికే ధైర్యం చేయరు దీనికి ప్రతిరోజూ అగరువత్తులు కూడా వెలిగిస్తారు, అయినప్పటికి మీ కృషి సాధనను ఏదైతే స్వచ్ఛంగా మార్గదర్శకం చేయగలదో ఆ దాఫా ని పాడు చెయ్యడానికి మాత్రం మీరు ధైర్యం చేస్తారు.

ఒకరియొక్క జ్ఞానోదయపు నాణ్యతను గురించి చెప్పాలంటే, ఇది కృషి సాధన క్రమంలో విభిన్న స్థాయిలలో జరిగే ఒక విషయాన్ని, లేక ఆ గురువు బోధించిన ఒక నిర్దిష్టమైన ఫా ని మీరు ఎంత లోతుగా అవగాహన చేసుకోగలరు అనేదాన్ని సూచిస్తుంది. అయినా ఇది ఇంకా మేము సూచించే మౌలికమైన జ్ఞానోదయం కాదు. మేము మాట్లాడే మౌలికమైన జ్ఞానోదయం దీన్ని సూచిస్తుంది: ఒకరియొక్క జీవిత కాలంలో, కృషి సాధన ఆరంభించినప్పుడు నుండి ఒకరు నిరంతరం పైకి ఎదుగుతారు మరియు మానవ బంధాలు మరియు పలు విధాల కోరికలను విడిచిపెడతారు, మరియు ఒకరి యొక్క *గొంగ్* కూడా కృషి సాధనయొక్క ఆ చివరి మెట్టు వరకు నిరంతరం పెరుగుతూనే ఉంటుంది. ఈ డ పదార్థం అనేది సంపూర్ణంగా ఎప్పుడైతే *గొంగ్* గా రూపాంతరం చెందుతుందో మరియు గురువుచేత యోచించబడిన ఈ వ్యక్తియొక్క కృషి ప్రయాణం ఎప్పుడైతే ఒక ముగింపుకు వస్తుందో, "భూం" అన్ని తాళాలూ అదే క్షణంలో బ్రద్దలయ్యి తెరుచుకుంటాయి. అతని దివ్య దృష్టి అతనియొక్క స్థాయికి అత్యున్నతమైన స్థానానికి చేరుకుంటుంది, మరియు అతని స్థాయిలో విభిన్నమైన పరిమాణాలయొక్క ఆ సత్యాన్ని, విభిన్నమైన కాల–ప్రమాణాలలో విభిన్నమైన జీవుల మరియు పదార్థంయొక్క ఉనికి స్వరూపాలను అతను చూడగలగుతాడు, మరియు మన విశ్వంయొక్క సత్యాన్ని చూడగలుగుతాడు. అతడి యొక్క దివ్య శక్తులన్నీ ఉద్భవిస్తాయి, మరియు అతడు వివిధ రకాల జీవులను కలుసుకోగలుగుతాడు. ఈ పాటికి, ఈ వ్యక్తి ఒక గొప్ప జ్ఞానోదయం పొందిన మనిషి లేక కృషి సాధన ద్వారా జ్ఞానోదయం పొందిన ఒక వ్యక్తి కాడా? దీన్ని ప్రాచీన భారతీయ భాషలోకి అనువాదం చేస్తే, ఇతడు ఒక బుద్ధుడు.

మనము సూచించే జ్ఞానోదయం అనేది ఈ మౌలికమైన జ్ఞానోదయం ఇది ఆకస్మికమైన జ్ఞానోదయపు కోవకు చెందుతుంది. ఆకస్మిక జ్ఞానోదయం అంటే ఒక వ్యక్తి అతడి జీవితం పొడవునా కృషి క్రమంలో తాళం వేయబడి ఉన్నాడని అర్థం, మరియు తన *గొంగ్* స్థాయి ఎంత ఎత్తులో ఉంది లేక తన కృషి చేయబడ్డ *గొంగ్* ఏ రూపంలో ప్రత్యక్షం అవుతుంది అనేది అతడికి తెలీదు. అతడికి ఎటువంటి అనుభూతీ ఉండదు, మరియు అతడి శరీరంలోని కణాలు అన్ని కూడా తాళం వేయబడి ఉంటాయి. అతడు కృషి చేసిన *గొంగ్* చివరి మెట్టు వరకు తాళం వేయబడి ఉంటుంది, మరియు కేవలం అప్పుడే అది విడుదల చేయబడగలదు. కేవలం గొప్ప జన్మసిద్ధ స్వభావం ఉన్న వాళ్ళు మాత్రమే ఇది చేయగలరు, ఎందుకంటే ఈ కృషి సాధన ఎంతో బాధాకరమైనది కాబట్టి. ఒకరు ఒక మంచి మనిషిగా ఉండడం ద్వారానే ప్రారంభించాలి. ఒకరు ఎల్లప్పుడూ *షిన్ షింగ్* అభివృద్ధి చేస్తూనే ఉండాలి, ఎల్లప్పుడూ కష్టాలతో బాధపడాలి, కృషిలో నిరంతరమూ ఎదగాలి, ఒకరు ఒకరి యొక్క స్వంత *గొంగ్* ను చూడలేక పోయినా గాని. కృషి అనేది అటువంటి ఒక వ్యక్తికి అత్యంత కష్టతరమైనది, మరియు అతడు లేక ఆమె ఒక గొప్ప జన్మసిద్ధ స్వభావం కలిగిన వారై ఉండాలి. ఈ వ్యక్తి ఏ విషయం తెలియకుండానే అనేకమైన సంవత్సరాల వరకు కృషి సాధన చేస్తాడు.

ఇక్కడ క్రమమైన జ్ఞానోదయం అని పిలవబడే ఇంకొక విధమైన జ్ఞానోదయం ఉంది. ఆరంభం చేసినప్పటి నుండే, చాలామంది మనుషులుకి ఫాలున్ భ్రమణం చేయడం తెలిసింది. అదే సమయంలో, నేను అందరి దివ్య నేత్రాలు కూడా తెరిచాను. రకరకాల కారణాల వల్ల, కొంతమంది భవిష్యత్తులో విషయాలను చూడగలగుతారు, ఇప్పుడు చూడలేక పోయినా గాని. వాళ్ళు విషయాలను లీలగా చూడడం నుండి విషయాలను స్పష్టంగా చూడడం వరకూ చేరుకుంటారు, మరియు వాళ్ళు దాన్ని ఉపయోగించ లేకుండా ఉండడం నుండి ఎలా ఉపయోగించాలో తెలుసుకునే వరకూ చేరుకుంటారు. ఒకరియొక్క స్థాయి నిరంతరం పెరుగుతుంది. మీ షిన్ *షింగ్* మెరుగుపడుతూ మరియు విభిన్నమైన బంధాలు అనేవి విసర్జించబడుతుంటే, వివిధమైన అతీంద్రియ సామర్థ్యాలు అనేవి అభివృద్ధి చేయబడుతున్నాయి. కృషి సాధనయొక్క పూర్తి రూపాంతరం ప్రక్రియ మరియు శరీరంయొక్క రూపాంతర ప్రక్రియ అన్ని మీరు వాటిని చూడగలిగే లేక అనుభూతి పొందగలిగే పరిస్థితుల్లోనే జరుగుతాయి. ఆఖరి మెట్టు వరకు మీరు ఎప్పుడైతే సంపూర్ణంగా విశ్వంయొక్క సత్యం తెలుసుకోగలుగుతారో అప్పటివరకు,

మరియు కృషిలో మీరు చేరుకోవాల్సిన అత్యంత ఉన్నతమైన స్థానాన్ని చేరుకునే దాకా మార్పులు కొనసాగుతూనే ఉంటాయి. *బెన్ టీ* యొక్క రూపాంతరం మరియు అతీంద్రియ సామర్థ్యాలయొక్క బలోపేతం అనేవి ఒక నిర్దిష్టమైన ప్రమాణానికి చేరుకొని ఉంటాయి మరియు క్రమంగా ఈ లక్ష్యాన్ని సాధిస్తాయి. ఇదే క్రమమైన జ్ఞానోదయం అంటే. ఈ క్రమంగా జ్ఞానోదయాన్ని పొందే ఈ కృషి పద్ధతి కూడా తేలిక ఏమీ కాదు. అతీంద్రియ సామర్థ్యాలు కలిగి ఉండి, కొంతమంది తమ బంధాలు విడిచిపెట్ట లేరు మరియు వాటిని ప్రదర్శించుకునే అవకాశం కూడా ఉంది లేక ఏదైనా చెడు కార్యాలు చేసే అవకాశం ఉంది. మీరు ఆ విధంగా *గొంగ్* ను పోగొట్టుకుంటారు, మరియు మీ కృషి సాధన వ్యర్థం అయిపోతుంది మరియు శిథిలాలుగా మిగిలిపోతుంది. కొంతమంది మనుషులు విభిన్నమైన జీవులయొక్క విభిన్న స్థాయిల సాక్షాత్కారాల్ని గమనించగలరు మరియు చూడగలరు. ఒకరు మిమ్మల్ని ఇది గాని లేక అది గాని చేయమని అడగొచ్చు. ఆ వ్యక్తి మిమ్మల్ని అతని సంగతులు సాధన చేయమని అడగొచ్చు మరియు మిమ్మల్ని తన శిష్యుడిగా తీసుకోవచ్చు, కాని అతడు మీరు సరైన ఫలసిద్ధి సాధించడంలో సహాయం చేయలేడు ఎందుకంటే, అతడు కూడా, సరైన ఫలసిద్ధి పొందలేదు కాబట్టి.

అదనంగా, ఇంకా పైనున్న పరిమాణాల్లో అన్ని జీవులు అమర జీవులు ఎవరైతే చాలా పెద్దగా ఎదగగలిగి మరియు తమ అతీంద్రియ సామర్థ్యాలను పూర్తిగా ప్రదర్శించగలరో. మీ మనసు అనేది ధర్మ బద్ధంగా లేకపోతే, మీరు వాళ్లను అనుసరించరా? ఒక్కసారి మీరు వాళ్లను అనుసరించారంటే, మీ కృషి సాధన అనేది వ్యర్థంగా మిగిలిపోతుంది. ఆ జీవి ఒక స్వచ్ఛమైన బుద్ధుడు లేక ఒక స్వచ్ఛమైన ధావో అయినా గాని, మీరు ఇంకా కృషి సాధన అనేది తప్పక మొదటి నుండి ఆరంభించాల్సిందే. వాళ్ళు ఎంతటి స్థాయిలలో ఉన్న స్వర్గం నుండి వచ్చినా గాని వాళ్ళు ఇంకా అమర జీవులా కాదా? కేవలం ఒకరు కృషిలో చాలా ఉన్నత స్థాయికి చేరుకున్న తరువాత మరియు లక్ష్యాన్ని సాధించిన తరువాతే ఒకరు పై పైకి మరియు అన్నిటికి అతీతంగా ఎదగగలరు. ఒక సామాన్య మానవుడికి, ఏది ఏమైనా, ఒక అమరజీవి తప్పకుండా పొడుగ్గా, మహా కాయుడిగా, మరియు చాలా సామర్థ్యము గల వాడిలా కనిపిస్తాడు. అయినప్పటికి ఆ జీవి సరైన ఫలసిద్ధి సాధించి ఉండకపోవచ్చు, కూడా. పలు విధాల సందేశాలయొక్క జోక్యంతో మరియు పలు విధాల దృశ్యాలయొక్క వికర్షణలతో, మీరు చలించకుండా ఉండగలరా? అందువల్ల, దివ్య నేత్రం తెరుచుకొని ఉండగా కృషి సాధన చేయడం అనేది కూడా కష్టతరమే, మరియు మీ షిన్ *షింగ్* ను సరిగ్గా నియంత్రణ చేసుకోవడం అనేది ఇంకా కష్టం. అదృష్టం కొలది, ఎలాగైనా గాని, ఎంతోమంది మన సాధకుల అతీంద్రియ సామర్థ్యాలు వాళ్ళ కృషి సాధన ప్రక్రియలో సగానికి–చేరుకునే లోగానే తెరవబడతాయి, మరియు

వాళ్ళు అప్పటి నుండి క్రమమైన జ్ఞానోదయపు స్థితికి చేరుకుంటారు. అందరియొక్క దివ్య నేత్రము తెరువబడుతుంది, కాని చాలామంది మనుషుల అతీంద్రియ సామర్థ్యాలు బయటకు రావడానికి అనుమతించబడదు. మీ షిన్ *షింగ్* క్రమంగా ఒక స్థాయికి చేరుకున్న తరువాత మరియు మిమ్మల్ని మీరు ఒక స్థిరమైన మనసుతో సరిగ్గా నడిపించుకోగలిగినప్పుడు, అవన్నీ ఒక్కసారిగా బ్రద్దలయి తెరవబడతాయి. ఒక నిర్దిష్టమైన స్థాయిలో, మీరు క్రమమైన జ్ఞానోదయపు స్థితిలోకి ప్రవేశిస్తారు, మరియు ఈ సమయానికి మిమ్మల్ని మీరు సరిగా నడిపించు కోవడం అనేది తేలికగా ఉంటుంది. విభిన్నమైన అతీంద్రియమైన సామర్థ్యాలు బయటకు వస్తాయి. మీరు కృషిలో స్వయంగా పైకి ఎదుగుతారు ఎంతవరకూ అంటే, చివరికి అవన్నీ తాళం తెరవబడతాయి. మీరు కృషి సాధనలో సగానికి చేరుకునే సరికి వాటిని ఉంచుకోవడానికి అనుమతించబడుతుంది. మన సాధకుల్లో చాలామంది ఈ వర్గానికి చెందిన వారే, అందుకే మీకు విషయాలను చూడాలనే ఆత్రం ఉండకూడదు.

అందరు వినే ఉండి ఉంటారు జెన్ బౌద్ధమతం కూడా అకస్మాత్తు జ్ఞానోదయానికి మరియు క్రమమైన జ్ఞానోదయానికి మధ్య అంతరాన్ని గురించి మాట్లాడుతుందని. *హ్యానంగ్*, జెన్ బౌద్ధమతం యొక్క ఆరవ ఆది గురువు, అకస్మాత్తు జ్ఞానోదయాన్ని బోధించగా షెన్ *హ్యో*[3] ఉత్తరాది జెన్ బౌద్ధ పాఠశాలనుండి క్రమమైన జ్ఞానోదయాన్ని బోధించాడు. వీరు ఇద్దరి మధ్య బౌద్ధమత అధ్యయనాల గురించిన వివాదాలు చరిత్రలో చాలా కాలం నడిచాయి. నేను దీనికి అర్థంలేదు అంటాను. ఎందుకు? ఇది ఎందుకంటే వాళ్ళు సూచించింది కృషి సాధన క్రమంలో కేవలం ఒక సూత్రంయొక్క అవగాహన మాత్రమే. ఈ సూత్రం విషయానికి వస్తే, కొందరు ఒక్కసారిగా అర్థం చేసుకోవచ్చు, అదే విధంగా ఇతరులు దానికి క్రమంగా జ్ఞానోదయాన్ని పొంది అవగాహన చేసుకోవచ్చు. ఒకరు జ్ఞానోదయం ఎలా పొందారు అనేది అంత ముఖ్యమా? ఒకరు అంతా ఒక్కసారిగా అర్థం చేసుకోవడం మంచిదే, కాని ఒకరు క్రమంగా జ్ఞానోదయం పొందినా గాని అది కూడా మంచిదే. ఈ రెండు పరిస్థితులూ జ్ఞానోదయమే కాదా? రెండూ జ్ఞానోదయమే, అందుకే రెండిట్లో ఏదీ తప్పు కాదు.

[3] షెన్ హ్యో Shenxiu (shuhn-shyo)—టాంగ్ సామ్రాజ్యంలో జెన్ బౌద్ధమత ఉత్తరాది పాఠశాలయొక్క స్థాపకుడు.

గొప్ప జన్మసిద్ధ స్వభావం కలిగి ఉన్న మనుషులు

"గొప్ప జన్మసిద్ధ స్వభావం" కలిగి ఉన్న ఒక మనిషి అంటే ఏమిటి? గొప్ప జన్మసిద్ధ స్వభావం ఉన్నవాళ్లకు మరియు మంచి లేక అల్పమైన జన్మసిద్ధ స్వభావం ఉన్నవాళ్లకు మధ్య ఇక్కడ ఇంకా వ్యత్యాసాలు ఉన్నాయి. గొప్ప జన్మసిద్ధ స్వభావం ఉన్నవాళ్ళని వెతికి పట్టుకోవడం అనేది అత్యంత క్లిష్టతరం, ఎందుకంటే అటువంటి వ్యక్తి జన్మించడానికి ఒక దీర్ఘమైన చారిత్రాత్మక కాలం పడుతుంది కాబట్టి. అయితే, ఒక గొప్ప జన్మ సిద్ధ స్వభావం గల వ్యక్తి మొట్టమొదటగా గొప్ప మొత్తంలో డ ని కలిగి ఉండాలి మరియు ఈ తెల్లని పదార్థంయొక్క ఎంతో విస్తారమైన క్షేత్రాన్ని కలిగి ఉండాలి—ఇది తప్పనిసరి. ఇది ఇలా ఉండగా, ఈ వ్యక్తి అన్నింటికంటే అతి కఠినమైన కష్టాలు భరించగలిగి ఉండాలి. అతడికి తప్పనిసరిగా గొప్ప సహన శక్తి గల మనసు ఉండాలి, కూడా, మరియు త్యాగం చేయగలిగి ఉండాలి. దాంతో పాటు అతడు తప్పనిసరిగా డ ను కాపాడుకోవాలి, మంచి జ్ఞానోదయపు నాణ్యతను కూడా కలిగి ఉండాలి, మరియు ఇంకా ఎన్నో.

అన్నింటికంటే అతి కఠినమైన కష్టం ఏది? బౌద్ధమతంలో మానవుడిగా ఉండడం అనేది కష్టాలను అనుభవించడానికే అని నమ్మబడుతుంది—మీరు మానవుడిగా ఉన్నంత కాలం, మీరు తప్పకుండా కష్టాలను భరించాల్సిందే. అది అన్ని ఇతర పరిమాణాల్లో ఉన్న జీవులకు మన సామాన్య మానవ శరీరాలు ఉండవు అని నమ్ముతుంది. వాళ్ళు అందువల్లనే వ్యాధిగ్రస్తులు కారు, లేక జన్మించడం, వృద్ధాప్యం, అనారోగ్యం, మరియు మరణంలాంటి సమస్యలు కూడా ఉండవు. ముందుగా వాళ్ళకి అటువంటి బాధలు అనేవే ఉండకపోవచ్చు. ఇతర పరిమాణాల్లో మనుషులు గాల్లో ఎగరగలరు, ఎందుకంటే వాళ్ళు బరువు లేని మరియు చాలా అద్భుతమైన వాళ్ళు కాబట్టి. ఈ శరీరం కారణంగానే, మామూలు మనుషులు ఈ సమస్యను ఎదుర్కుంటారు: వాళ్ళు చలి, వేడి, దాహం, ఆకలి మరియు అలసిపోవడాన్ని తట్టుకోలేరు, ఐనా గాని వాళ్ళకి ఇంకా జననం, వృద్ధాప్యం, అనారోగ్యం, మరియు మరణం ఉంటాయి. ఎటువంటి పరిస్థితిలో అయినా, ఒకరు సుఖంగా ఉండరు.

నేను ఒక వార్తా పత్రికలో చదివాను *టాంగ్ షన్*[4] ప్రదేశంలో భూకంపం వచ్చినప్పుడు, భూకంపంవల్ల ఎంతోమంది మనుషులు చనిపోయారు, కాని కొంతమంది రక్షించబడ్డారు. ఈ వర్గానికి చెందిన మనుషుల మీద ప్రత్యేకమైన సంఘంచేత విచారణ జరపబడింది. వాళ్లను అడిగారు: "చనిపోబోయే ఆ పరిస్థితిలో మీకు ఏమనిపించింది?" ఆశ్చర్యకరంగా, ఈ

[4] టాంగ్ షన్ Tangshan (tahng-shahn)— హూబే ప్రదేశంలో ఒక నగరం.

మనుషులు అందరూ ఒకే విలక్షణమైన పరిస్థితిని గురించి ఏకీభవించి మాట్లాడారు. అనగా, సరిగ్గా చనిపోయే ముందు వాళ్ళకి భయం అనిపించలేదు; దానికి విరుద్ధంగా, వాళ్ళు అకస్మాత్తుగా ఒక ఉపశమన భావాన్ని అనుభూతి పొందారు, ఉప జాగృతిలో ఒక విధమైనటువంటి ఉత్సాహంతో. కొంతమంది శరీరంయొక్క సంకెళ్ళ నుండి విముక్తిని అనుభవించారు మరియు చాలా తేలికగానూ మరియు అద్భుతంగానూ గాల్లో తేలగలిగారు; వాళ్ళు తమ స్వంత-దేహాలను చూడగలిగారు. కొంతమంది ఇతర పరిమాణాల్లో జీవులను కూడా చూడగలిగారు, ఇంకా కొంతమంది ఇంకెక్కడికో వెళ్లిపోయారు. వాళ్లందరూ ఆ ఒక్క క్షణంలో ఒక ఉపశమన భావం కలగడాన్ని ప్రస్తావించారు, మరియు బాధ అనే ఎటువంటి అనుభూతి లేనటువంటి ఉప జాగృతిలో ఒక విధమైన ఉత్సాహం. ఇది సూచించేది ఏమిటంటే ఈ మానవ భౌతిక శరీరంతో ఒకరు బాధలు భరిస్తారని. కాని అందరూ తల్లి గర్భం నుండి ఇదే విధంగా వస్తారు కాబట్టి, ఎవ్వరికీ ఇది బాధ అని తెలీదు.

ఒకరు అన్నింటికంటే అతి కఠినమైన కష్టాలు భరించాలని నేను ప్రస్తావించాను. ఇంతకు ముందు రోజు మానవాళి యొక్క కాల-ప్రమాణ భావన అనేది ఇతర, ఇంకా విస్తారమైన కాల-ప్రమాణానికి విభిన్నంగా ఉంటుంది అని చెప్పాను. ఇక్కడ, ఒక షీచన్ అనేది రెండు గంటలు, ఇదే ఆ పరిమాణంలో ఒక సంవత్సరం. ఒక వ్యక్తి ఈ కఠినమైన పరిస్థితిలో కృషి సాధన చేస్తే, అతడు నిజంగా అసాధారణమైన వాడిగా పరిగణించబడతాడు. ఈ మనిషి ధావో కొరకు ఆ హృదయాన్ని అభివృద్ధి చేసినప్పుడు మరియు కృషి సాధన చెయ్యాలి అనుకున్నప్పుడు, అతడు తప్పకుండా గొప్పవాడు అంతే. అటువంటి కష్టాలతో, అతడు ఇంకా తన మౌలికమైన స్వభావాన్ని పోగొట్టుకోలేదు మరియు కృషి సాధన ద్వారా తన మూలానికి తిరిగి వెళ్లాలి అనుకుంటున్నాడు. సాధకులకు ఎటువంటి షరతులు లేకుండా సహాయం ఎందుకు చేయవచ్చు? అది కేవలం ఇందు కారణంగానే. ఈ వ్యక్తి ఒక్క రాత్రి ఈ మామూలు మనుషుల పరిమాణంలో ధ్యానంలో కూర్చొన్నప్పుడు, ఇది చూసిన పిదప, ఇతరులు అంటారు అతడు నిజంగా అసాధారణమైన వాడని ఎందుకంటే అతడు అప్పటికే అక్కడ ఆరు సంవత్సరాల పాటు కూర్చొన్నాడు కాబట్టి. ఇది ఎందుకంటే మనయొక్క ఒక షీచన్ అక్కడి ఒక సంవత్సరానికి సమానం కాబట్టి. మన మానవజాతి యొక్క పరిమాణం అనేది ఒక అత్యంత విలక్షణమైనది.

ఒకరు అన్నింటికంటే అత్యంత కఠినమైన కష్టాలను ఎలా భరించగలరు? ఉదాహరణకి, ఒక రోజు ఒక వ్యక్తి పనికి వెళ్తాడు మరియు ఆ పని స్థలంలో పరిస్థితి అంత బాగా లేదు. ఈ పరిస్థితి ఇక మీదట కొనసాగడం కుదరదు ఎందుకంటే

మనుషులు వాళ్ళ ఉద్యోగాలు చేయడం లేదు కాబట్టి. ఆ పని స్థలం సంస్కరించబడి కాంట్రాక్టు పనివాళ్లను ఉపయోగించబోతుంది. అదనంగా ఉన్న ఉద్యోగులు తొలగించబడతారు, ఎవరి అన్నపు పాత్రలు అయితే అకస్మాత్తుగా తొలగించబడుతున్నాయో వాళ్లలో ఈ వ్యక్తి ఒకడు. అతనికి ఎలా అనిపిస్తుంది? ఒక ఆదాయం సంపాదించడానికి వేరే చోటు లేదు. అతను జరుగుబాటు ఎలా చేసుకోగలడు? అతనికి ఇక వేరే ఇతర నైపుణ్యాలు లేవు, అందుకే అతడు బాధగా ఇంటికి వెళ్తాడు. అతడు ఇంటికి చేరుకున్న వెంటనే, అతడి ఇంట్లో ఒక వయసు మళ్లిన తల్లిదండ్రుల్లో ఒకరు అనారోగ్యంతో ఉండి ప్రమాదకరమైన పరిస్థితుల్లో ఉన్నారు. మనస్థాపం చెంది, అతడు వయస్సు మళ్లిన తల్లినో తండ్రినో కంగారుగా ఒక ఆసుపత్రికి తీసుకుని వెళ్తాడు. ఆసుపత్రిలో చేర్పించడానికి డబ్బులు అప్పు తీసుకోడానికి ఎంతో కష్టపడతాడు. అతడు తరువాత ఇంటికి తిరిగి వెళ్తాడు తన వయస్సు మళ్లిన తల్లి లేదా తండ్రి కోసం ఏదైనా వండడానికి. అతను ఇంటికి చేరుకున్న వెంటనే, ఒక బడి పంతులు వచ్చి తలుపు కొడతాడు: "మీ పిల్లాడు ఒక గొడవలో ఎవర్నో గాయ పరిచాడు, నువ్వు తొందరగా వచ్చి ఒక్కసారి చూడు." ఆ సమస్యను పరిష్కరించి ఇంటికి వచ్చిన వెంటనే, అప్పుడే అతడు కూర్చొంటూ ఉండగా, ఒక ఫోను కాల్ వస్తుంది, అతనికి ఇలా చెబుతోంది: "మీ భాగస్వామి ఎవరితోనో అక్రమ సంబంధాన్ని పెట్టుకున్నారు." నిజానికి, మీరు ఇటువంటి పరిస్థితులను ఎదుర్కోరు అనుకోండి. ఒక సామాన్య మానవుడు అటువంటి కష్టాలను భరించలేడు మరియు ఆలోచిస్తాడు: "ఎందుకు నాకు ఈ బ్రతుకు? నన్ను నేను ఉరి వేసుకోడానికి ఒక తాడుని వెతుక్కొని దీని అంతటికీ ఒక ముగింపు ఇస్తే పోతుంది?" నేను ఊరికే ఒకరు తప్పకుండా అన్నింటికంటే కఠినమైన కష్టాలను భరించగలగాలని చెబుతున్నాను. నిజానికి, అవి ఈ రూపంలో రాక పోవచ్చు. ఏది ఏమైనప్పటికీ, ఒక్కొక్కరి మధ్య సంఘర్షణలు, మీ *పిన్ పింగ్* ని పదును పెట్టే రాపిడులూ, మరియు స్వప్రయోజనాల కొరకు పోటీలు అనేటివంటివి ఈ సమస్యలకంటే ఏ విధంగాను తేలికైనవి కాదు. చాలామంది మనుషులు కేవలం వాళ్ళ మాటను నిరూపించుకోడానికో లేక వాళ్ళ పరువును నిలబెట్టుకోడానికో జీవిస్తారు మరియు విషయాలను ఇక సహించలేకపోతే వాళ్ళు ఉరి వేసుకుంటారు. అందుకే మనం ఈ క్లిష్టమైన పర్యావరణంలో కృషి సాధన చెయ్యాల్సి ఉంది మరియు అన్నింటికంటే కఠినమైన కష్టాలను భరించగలిగి ఉండాలి. అలాగే, గొప్ప సహన గుణం గల ఒక హృదయాన్ని కలిగి ఉండాలి.

ఒక "గొప్ప సహన గుణం గల హృదయం" అంటే ఏమిటి? ఒక సాధకుడిగా, మీరు చేయగలిగిన మొట్టమొదటి విషయం ఏమిటంటే మిమ్మల్ని కొట్టినప్పుడు తిట్టినప్పుడు తిరిగి పోరాటం చేయకుండా ఉండాలి—మీరు తప్పక సహనంతో

ఉండాల్సిందే. లేకపోతే, మీరు ఏ రకమైన సాధకులు అవుతారు? ఎవరో ఒకరు అంటారు: "సహనంతో ఉండడం నిజంగానే కష్టం, నాకు ఒక చెడ్డ కోపం కూడా ఉంది." మీ స్వభావం మంచిది కాకపోతే, మీరు దాన్ని మార్చుకోవాలి, ఎందుకంటే ఒక సాధకుడు సహనశీలి అయ్యుండాలి. కొంతమంది వాళ్ళ పిల్లల్ని క్రమ శిక్షణ చేయడంలో వాళ్ళ సహనాన్ని కోల్పోతారు మరియు వాళ్ళ మీద కేకలు పెడతారు, ఒక పెద్ద రభస చేస్తూ. మీరు పిల్లల్ని క్రమశిక్షణ చేయడంలో అలా ఉండకూడదు, అలా కాక మీరు మీరే స్వయంగా నిజంగా కోపం తెచ్చుకోకూడదు. మీరు పిల్లలకి హేతుబద్ధంగా బోధన చెయ్యాలి అలా అయితే మీరు వాళ్ళకి నిజంగానే బాగా నేర్పించగలరు. మీరు చిన్న విషయాలు అధిగమించ లేకపోతే మరియు మీ సహనాన్ని తేలికగా కోల్పోతే, మీరు మీ *గొంగ* ఎలా పెంచుకోగలం అనుకుంటున్నారు? ఎవరో ఒకరు అంటారు: "నేను వీధిలో నడుస్తూ ఉన్నప్పుడు నన్ను ఎవరైనా తంతే మరియు అక్కడ నాకు తెలిసినవాళ్లు ఎవ్వరూ లేకపోతే, నేను దాన్ని సహించగలను." అది సరిపోదని నేనంటాను. బహుశ భవిష్యత్తులో మీరు రెండుసార్లు చెంప దెబ్బలు తినవచ్చు, మరియు మీరు ఎవరైతే అది చూడకూడదని అనుకుంటారో వాళ్ళ ముందే మీ పరువు పోవచ్చు. ఇది మీరు ఈ విషయంతో ఎలా వ్యవహరిస్తారు అని చూడడానికే, మరియు మీరు దాన్ని సహించగలరా అని చూడడానికే. మీరు దాన్ని సహించగలిగితే మరియు అయినా అది మీ మనసును కలవరపెడుతూ ఉంటే, అది కూడా ఇంకా సరిపోదు. మీకు తెలుసు, ఒక వ్యక్తి ఆ అర్హతుడు స్థాయికి చేరుకొనేటప్పుడు, అతని హృదయంలో అతను దేని గురించి పట్టించుకోడని. అతని హృదయంలో ఎటువంటి సామాన్య మానవ సంబంధిత విషయం గురించి ఎటువంటి పట్టింపు ఉండదు, అతడు ఎల్లప్పుడూ నవ్వుతూ ఉంటాడు మరియు మంచి హుషారుగా ఉంటాడు. అతనికి ఎంత నష్టం కలిగినా గాని, అతను ఇంకా నవ్వుతూనే ఉంటాడు మరియు ఎటువంటి నిమిత్తమూ లేకుండా హుషారుగా ఉంటాడు. మీరు ఇది నిజంగానే చేయగలిగితే, మీరు ఇప్పటికే అర్హతత్వం యొక్క ప్రవేశ-స్థాయి ఫలసిద్ధి చేరుకున్నట్టే.

ఎవరో అన్నారు: "అంతటి స్థాయికి సహనాన్ని సాధన చేస్తే, మామూలు మనుషులు మీరు మరీ పిరికివాళ్లని అంటారు మరియు మరీ తేలికగా మిమ్మల్ని వాడుకుంటారు." నేను దాన్ని పిరికితనంగా ఉండడం అనను. దాని గురించి ఆలోచించండి, అందరూ: మామూలు మనుషుల మధ్యలో కూడా, మధ్య-వయస్కులు లేక వయస్సు మళ్లిన వాళ్ళు మరియు ఎవరైతే ఉన్నత-స్థాయి విద్యాభ్యాసం చేసిన వాళ్ళు ఉన్నారో వాళ్ళు కూడా స్వయం-నియంత్రణ పాటిస్తారు మరియు ఇతరులతో గొడవలు పడడం మానుకుంటారు, మన సాధకుల విషయం అయితే చెప్పనవసరమే లేదు. ఇది పిరికితనంతో ఉండడంగా ఎలా తీసుకో బడుతుంది? అది గొప్ప సహన గుణం యొక్క ప్రతిబింబం మరియు ఒక బలమైన

సంకల్పానికి అది సూత్రీకరణ. కేవలం ఒక సాధకుడే ఈ గొప్ప సహన శీలమైన హృదయాన్ని కలిగి ఉండగలడు. ఇక్కడ ఒక సూక్తి ఉంది: "ఒక సామాన్య మానవుడు అవమానం పాలైతే, అతడు పోరాడటానికి కత్తి దూస్తాడు." ఒక సామాన్య మానవుడికి, నువ్వు నన్ను తిడితే నేను నిన్ను తిడతాను, మరియు నన్ను కొడితే నేను నిన్ను తిరిగి కొడతాను. అది ఒక సామాన్య మానవుడు చేసేది. అతడు ఒక సాధకుడు అని పిలవబడగలడా? ఒక సాధకుడిగా, ఒక బలమైన సంకల్పం మరియు స్వయం-నియంత్రణ లేకుండా, మీరు ఇది చేయలేకపోతాడు.

మీకు తెలుసు ప్రాచీన కాలంలో హాన్ షిన్ [5] అని పిలవబడే ఒక అతను ఉండేవారని, ఎవరైతే *లియు బాంగ్* [6] కు ఒక ఉన్నతమైన సైనికాధికారిగా మరియు దేశానికి ఒక వెన్నెముకగా చాలా సమర్థత గల వాడు అని చెప్పబడతాడో. అతడు ఆ గొప్ప కార్యాలు ఎందుకు సాధించాడు? హాన్ షిన్ ఒక అసాధారణమైన వ్యక్తి అని చెప్పబడతాడు, చిన్న వయస్సులో కూడా. హాన్ షిన్ గురించి ఒక కథ ఉంది, అది ఏం చెబుతోంది అంటే అతడు ఒకరి కాళ్ల మధ్య నుండి పాకవలసిన అవమానాన్ని భరించగలిగాడని. హాన్ షిన్ తన యౌవనంలో యుద్ధ కళలు సాధన చేయడానికి ఇష్టపడేవాడు, మరియు యుద్ధ కళ సాధకుడు సాధారణంగా ఒక కత్తి వెంటబెట్టుకుని ఉండేవాడు. ఒక రోజు అతడు వీధి వెంట నడుస్తుండగా, ఒక వీధి రౌడీ అతని దారికి అడ్డం పడ్డాడు నడుం మీద చేతులు ఆనించి: "నువ్వు కత్తి ఎందుకు మోస్తున్నావు? నువ్వు ఎవర్నైనా చంపడానికి సాహసం చేయగలవా? అలా చేయగలిగితే, నా తల నరికి వెయ్యి." అంటూనే తల ముందుకు చాపాడు. హాన్ షిన్ అనుకున్నాడు: "నీ తల నేను ఎందుకు నరకాలి?" ఆ రోజుల్లో కూడా, ఎవర్నైనా చంపడం అనేది ప్రభుత్వానికి ఫిర్యాదు చేయబడేది మరియు ఒకరు ఆ ప్రాణాన్ని తిరిగి చెల్లించవలసి ఉండేది. ఒకర్ని ఇంకొకరు ఇష్టానికి ఎలా చంపెయ్యగలరు? ఆ రౌడి హాన్ షిన్ తనని చంపడానికి సాహసం చేయలేకపోవడాన్ని చూసి, ఇలా అన్నాడు: "నువ్వు నన్ను చంపడానికి సాహసం చేయలేకపోతే, నా కాళ్ల మధ్య నుండి పాకవలసి ఉంది." హాన్ షిన్ నిజంగానే అతడి రెండు కాళ్ల మధ్య నుండి పాకాడు. హాన్ షిన్ కి గొప్ప సహన శీలమైన హృదయం ఉందని దీని ద్వారా చూడవచ్చు. అతడు మామూలు మనుషుల నుండి భిన్నమైన వాడు కాబట్టి, అతడు అంత గొప్ప కార్యాలు సాధించగలిగాడు. ఒక సామాన్య మానవుడి యొక్క

[5] హాన్ షిన్ Han Xin (hahn-sheen)—లియు బాంగ్ యొక్క ప్రధాన సైన్యాధిపతి.

[6] లియు బాంగ్ Liu Bang (leo bahng)—హాన్ సామ్రాజ్యం(206 B.C.-23 A.D.) యొక్క సామ్రాట్ మరియు స్థాపకుడు.

ఆదర్శ వాక్యం ఏమిటంటే ఒకరు ఒకరి యొక్క అభిప్రాయాన్ని నిరూపించడానికి లేక పరువు నిలబెట్టుకోవడానికే జీవించాలి అని. దాని గురించి ఆలోచించండి, అందరూ: "ఒకరి యొక్క ఏదో ఒక విషయాన్ని నిరూపించడానికి జీవించడం లేక పరువు కాపాడుకోవడానికే జీవించడం - అది అలుపు తెప్పించదు? అది బాధాకరం కాదూ? ఇది అంత విలువైనదా? హాన్ షిన్ అనేవాడు ఎంత అయిన గానీ ఒక మామూలు మనిషి. సాధకులుగా, మనం అతనికంటే ఎంతో ఉన్నతంగా ఉండాలి. మన లక్ష్యం సామాన్య మానవుల స్థాయికంటే పైకి మరియు అతీతంగా ఎదగడం మరియు ఉన్న స్థాయిల వైపు శ్రమించాలి. మనము అటువంటి పరిస్థితి ఎదుర్కోము. అయినప్పటికీ ఒక సాధకుడు సహించే ఆ అవమానము మరియు తలవంపులు అనేవి దానికంటే ఏ విధంగాను తేలిక కాదు. షిన్ *షింగ్* కు పదును పెట్టే ఆ ఒకరికి ఇంకొకరికి మధ్య జరిగే రాపిడి దానికంటే ఏ విధంగాను తేలిక కాదు మరియు ఇంకా ఎక్కువ దుర్భరంగా ఉండవచ్చు అని నేను చెప్పగలను—అది చాలా కష్టం కూడా.

అది అలా ఉండగా, ఒక సాధకుడు అనేవాడు విభిన్నమైన మామూలు మనుషుల బంధాలు మరియు కోరికలు త్యజించి, త్యాగాలు చేయగలిగి ఉండాలి. అంతా ఒక్కసారిగా చేయగలగడం అనేది అసంభవం, అందుకే మనం దాన్ని క్రమంగా చేయగలుగుతాం. మీరు అది ఈ రోజు చేయగలిగితే, మీరు ఇప్పుడే ఒక బుద్ధుడు అయిపోతారు. కృషి సాధన చేయడానికి సమయం పడుతుంది, కాని మీరు పట్టు సడలించకూడదు. మీరు అనవచ్చు: "టీచరు గారే అన్నారు కృషి సాధన అనేది సమయం తీసుకుంటుందని—మనం దీన్ని మెల్లగా చేద్దాం." అది అలా కుదరదు! మీతో మీరు ఖండితంగా ఉండాలి. బుద్ధ ఫా యొక్క కృషిలో, మీరు గట్టి ప్రయత్నంతో ముందుకు శ్రమించాలి.

మీరు *డ* ను కూడా పదిలంగా చూసుకోగలగాల్సి ఉంది, షిన్ *షింగ్* ను నిలుపుకోవాలి మరియు ఇష్టం వచ్చినట్టు పనులు చేయకూడదు. మీరు క్రమరహితంగా ఏది కావాలనుకుంటే అది చేయకూడదు, మరియు మీరు తప్పక మీ యొక్క షిన్ *షింగ్* ను నిలబెట్టుకోగలగవలసి ఉంది. మామూలు మనుషుల మధ్య, ఈ ప్రకటన అనేది తరచుగా వినిపిస్తుంది: "మంచి కార్యాలు చేయడం అనేది *డ* ను పోగుచేస్తుంది." ఒక సాధకుడు *డ* ను పోగుచేయడానికి సాధన చేయడు, ఎందుకంటే మనం *డ* ను కాపాడ్డాన్ని నమ్ముతాం కాబట్టి. మనం *డ* ను కాపాడ్డాన్ని ఎందుకు నమ్ముతాం? ఇది ఎందుకంటే మనం ఈ పరిస్థితిని చూశాము కాబట్టి: *డ* ను సేకరించడం అనేది మామూలు మనుషులు నమ్మేది, ఎందుకంటే వాళ్ళు *డ* ను పోగు చెయ్యాలని మరియు మంచి కార్యాలు చెయ్యాలని వాళ్ళ వచ్చే జన్మలో మంచి జీవితాన్ని జీవించాలని అనుకుంటారు కాబట్టి. కాని మనకు ఈ విషయం లేదు. మీరు కృషి సాధనలో సఫలత సాధిస్తే మీరు ఆ *ధావొ* ను పొందుతారు మరియు

అక్కడ మీ మరు జన్మ అనే విషయం ఉండదు. మనం *డ* కాపాడుకోవడాన్ని గురించి ఇక్కడ మాట్లాడినప్పుడు, దానికి ఇంకొక వర్ణంలో ఉన్న ఒక అర్థం ఉంది, అనగా, మన శరీరంలో కలిగి ఉన్న ఈ రెండు పదార్థాలు ఈ ఒక్క జన్మలో పోగుచేసుకున్నవి కాదు—అవి ఒక సుదీర్ఘమైన కాలం నుండి సంక్రమించినవి. మీరు సైకిలు ఎక్కి ఊరంతా తిరిగినా గాని మీరు చేయడానికి కొన్ని మంచి కార్యాలు ఎదురు పడకపోవచ్చను. మీరు రోజు ఇదే విధంగా చేసుకుంటూ పోయినా గాని, మీకు అటువంటి అవకాశాలు ఎదురు పడకపోవచ్చను.

అది ఇంకా ఇంకొక వర్ణంలో ఉన్న అర్థాన్ని కలిగి ఉంటుంది: *డ* పోగుచేసే ప్రయత్నంలో, మీరు అనుకోవచ్చు ఏదో ఒక విషయం మంచి కార్యం అని, కాని అది మీరు చేస్తే, అది ఒక చెడు కార్యం కావచ్చు. మీరు దేన్నో దాన్ని ఒక చెడు విషయంగా పరిగణించి అందులో మీరు జోక్యం చేసుకుంటే, అది ఒక మంచి విషయం అయ్యి ఉండవచ్చు. ఎందుకు? ఇది ఎందుకంటే మీరు దాని యొక్క కర్మ విషయమైన సంబంధాన్ని చూడలేరు కాబట్టి. మామూలు మనుషుల వ్యవహారాలను చట్టాలు నియంత్రణ చేస్తాయి, ఇదొక సమస్య కాదు. సాధకుడుగా ఉండడం అనేది అతీంద్రియం, అందుకే ఒక అతీంద్రియమైన మనిషిగా, మీరు మిమ్మల్ని అతీంద్రియమైన సిద్ధాంతాలను అనుసరించి నడిపించుకోవాలి మామూలు మనుషుల వాటితో మిమ్మల్ని మీరు కొలుచు కోవడాన్ని చేయకుండా. మీకు ఒక అంశం యొక్క కర్మ విషయమైన సంబంధం తెలియకపోతే, మీరు దానితో తప్పుగా వ్యవహరించే అవకాశం ఉంది. అందువల్లనే, మేము వూవే ను బోధిస్తాం, మరియు మీరు ఊరికే ఏదో ఒకటి చెయ్యాలి అనుకుంటే దాన్ని చేసెయ్యకూడదు. కొంతమంది అంటారు: "నేను కేవలం చెడ్డవార్ని శిక్షించాలి అనుకుంటున్నాను." మీరు ఒక పోలీసువాడిగా మారిపోవడం మంచిది అని నేనంటాను. కాని మేము మీరు ఒక హత్యో లేక నిప్పంటించడాన్నో చేసేటప్పుడు జరిగేది చూసి కూడా పట్టించుకోకుండా ఉండమని అడగడం లేదు. నేను అందరికి చెప్పేది ఏమిటంటే ఒక పరస్పర సంఘర్షణ అనేది జరిగినప్పుడు లేక ఒకరు ఇంకొకరిని తన్నడం గాని కొట్టడం గాని జరిగినప్పుడు, ఈ మనుషులు గతంలో ఒకరికి ఒకరు ఋణపడి ఉన్న అవకాశం ఉంది, మరియు వాళ్ళు తమ ఋణాన్ని తీర్చుకుంటున్నారు. మీరు అడ్డంపడి దాన్ని ఆపితే, వాళ్ళు ఋణం తీర్చుకునే అవకాశాన్ని కోల్పోతారు మరియు దాన్ని తీర్చుకోడానికి ఇంకొక సారి కోసం వేచి ఉండాలి. దీనికి అర్థం ఏమిటంటే కర్మ విషయమైన సంబంధాన్ని మీరు చూడలేకపోతే, మీరు తేలికగా చెడు కార్యాలు చేయవచ్చు మరియు దీనికి పర్యవసానంగా *డ* ను పోగొట్టుకుంటారు.

ఒక మామూలు మనిషి మామూలు మనుషుల వ్యవహారాల్లో కలగజేసుకున్నా గాని అది పర్వాలేదు, ఎందుకంటే అతడు లేక ఆమె మామూలు మనుషుల సిద్ధాంతాలను ఉపయోగించి విషయాలను అర్థం చేసుకుంటారు కాబట్టి. మీరు విషయాలను చూడటానికి తప్పకుండా అతీంద్రియమైన సిద్ధాంతాలని ఉపయోగించాలి. మీరు ఒక హత్యను గాని నిప్పు అంటించడానికి ప్రయత్నాలు గాని జరుగుతున్నప్పుడు చూసి జరగకుండా ఆపకపోతే అదొక షిన్ షింగ్ కి సంబంధించిన విషయం అవుతుంది. లేకపోతే మీరు ఒక మంచి మనిషి అని ఇక ఏవిధంగా నిరూపించగలరు? మీరు ఒక హత్యను ఆపడం గాని మంటల్ని ఆర్పడము గాని చేయకపోతే, మీరు ఇక ఎందులో కల్పించుకుంటారు? అయినప్పటికి ఇక్కడ ఒక విషయం చెప్పాల్సి ఉంది: ఈ విషయాల్లో నిజంగానే మన సాధకులకు ఎటువంటి సంబంధమూ లేదు. మీరు వాటిని ఎదుర్కోవాలని ఏర్పాటు చేయబడక పోవచ్చు. మేము చెప్పాము డ ను కాపాడుకోవడం అనేది మీకు తప్పులు చేయకుండా తప్పించుకునే అవకాశం కల్పిస్తుంది అని. బహుశ మీరు కొంచెం ఏదో ఒక విషయాన్ని చేస్తే, మీరు ఒక చెడు కార్యాన్ని చేయవచ్చు, అప్పుడు మీరు డ ను కోల్పోతారు. ఒక్కసారి మీరు డ ని కోల్పోతే మీరు మీ స్థాయిని అభివృద్ధి ఎలా చేసుకోగలరు? మీ యొక్క అంతిమ లక్ష్యాన్ని ఎలా సాధించగలరు? ఇది అటువంటి విషయాలని కలుపుకొని ఉంటుంది. దీనికి అదనంగా, ఒకరు తప్పక మంచి జ్ఞానోదయపు నాణ్యత కలిగి ఉండాల్సి ఉంది. మంచి జన్మసిద్ధ స్వభావం ఒకరికి మంచి జ్ఞానోదయపు నాణ్యతను కలుగజేసే అవకాశం ఉంది. పర్యావరణం యొక్క ప్రభావం కూడా ఒక పరిణామం తీసుకుని రాగలదు.

మేము ఇది కూడా చెప్పాము ఏమిటంటే మనలో ప్రతి ఒక్కరు తమ అంతర్గత చైతన్యాన్ని కృషి చేసుకుంటే, వచ్చే సారి ఉత్తమంగా ఉండడానికి, తన స్వంత షిన్ షింగ్ ను పరీక్షించుకుని తప్పుడు కార్యాలకు కారణాలను వెతుక్కుంటే, మరియు ఏదైనా చర్య చేపట్టే ముందు ఇతరులను ముందుగా పరిగణిస్తే, మానవ సమాజం ఉత్తమంగా మారుతుంది మరియు నైతిక ప్రమాణాలు మరలా ఎత్తుకి ఎదుగుతాయి. ఆ ఆధ్యాత్మిక నాగరికత [7] కూడా ఉత్తమంగా అవుతుంది, మరియు అలాగే జన సంరక్షణ కూడా. బహుశ అప్పుడు ఎటువంటి పోలీసులు ఉండకపోవచ్చు. ఎవరిని పరిపాలించనవసరం లేదు, ఎందుకంటే అందరు అతనిని లేక ఆమెను క్రమశిక్షణ చేసుకుంటారు మరియు అంతర్గత చైతన్యాన్ని పరిశోధించుకుంటారు కాబట్టి. ఇది గొప్పగా ఉంటుందని మీరు అనరా? మీకు తెలుసు చట్టాలు ఇంకా విస్తృతంగా మరియు పకడ్బందీగా అవుతున్నాయని. అయినా ఇంకా చెడు కార్యాలు చేసే మనుషులు ఎందుకు ఉన్నారు? వాళ్ళు చట్టాలతో

[7] ఆధ్యాత్మిక నాగరికత spiritual civilization—ఇది సమకాలీన చైనాలో ఒక ప్రజాదరణ పొందిన ఒక పదం. ఇది మనుషులను మానసికంగాను నైతికంగానూ ఉద్ధరించడాన్ని సూచిస్తుంది. చైనాలో ఇది "భౌతికవాద నాగరికతకు" వ్యతిరేక పదంగా ఉపయోగించబడుతుంది.

ఎందుకు అంగీకరించరు? ఇది ఎందుకంటే మీరు వాళ్ళ హృదయాలను పాలించ లేరు. వాళ్ళు ఎవ్వరికీ కనబడకుండా ఉన్నప్పుడు, వాళ్ళు ఇంకా చెడు కార్యాలు చేస్తారు. కాని అందరు తమ అంతర్గత చేతనను కృషి చేసుకుంటే, అది పూర్తిగా విభిన్నంగా ఉంటుంది. న్యాయాన్ని కాపాడవలసిన అవసరం అనేది మీకు కలగదు.

ఈ ఫా ఈ స్థాయి వరకే బోధించడానికి కుదురుతుంది. ఏదైతే ఇంకా ఉన్నతమైన స్థాయిలో ఉందో దాన్ని పొందాలంటే అది మీ కృషిపై ఉంది. కొంతమంది అడుగుతున్న ప్రశ్నలు ఎక్కువ నిర్దిష్టంగా ఉంటున్నాయి. మీ జీవితంలో అన్ని ప్రశ్నలకు సమాధానం నేనే వివరిస్తే, మీకు కృషి చేయడానికి ఇక ఏం మిగులుతుంది? మీరు తప్పక కృషి సాధన చేసి మరియు స్వయంగా జ్ఞానోదయాన్ని పొందాల్సి ఉంది. నేనే మీకు అంతా చెప్పేస్తే, మీరు కృషి చేయడానికి ఏదీ మిగలదు. అదృష్టం కొలది, దాఫా అనేది ఇప్పటికే బహిర్గతం చేయబడింది, మరియు మీరు *దాఫా* కి అనుగుణంగా విషయాలు చేయవచ్చు.

*　　*　　*

నేను అనుకుంటుంది ఏమిటంటే ఫా బోధించడానికి నా సమయం వాస్తవికంగా ఒక ముగింపుకు వచ్చేసింది. అందువల్ల, అందరికి నేను స్వచ్ఛమైన విషయాలను వదిలి వెళ్లాలని అనుకుంటున్నాను ఎందుకంటే అందరిని భవిష్యత్తు కృషి సాధనలో మార్గదర్శకం చేయడానికి ఫా అనేది ఉంటుంది కాబట్టి. ఈ ఫా బోధించే పూర్తి క్రమ గమనం అంతటా, నేను అందరికి మరియు సమాజానికి బాధ్యత వహించే సూత్రానికి అనుగుణంగా విషయాలను చెయ్యాలనే ఉద్దేశంతో ఉన్నాను. వాస్తవంగానే, మనం ఈ సూత్రాన్నే అనుసరించాం. ఫలితం విషయానికి వస్తే నేను ఏమీ మాట్లాడను. అది నిర్ణయించే బాధ్యత ప్రజలదే. నా ఉద్దేశం ఏమిటంటే ఈ *దాఫా* ని ప్రజల ముందు ఉంచాలని మరియు ఇంకా ఎక్కువ మంది మనుషులు లాభం పొందేలా చెయ్యాలని, ఎవరైతే స్వచ్ఛంగా కృషి సాధన చెయ్యాలని అనుకుంటున్నారో వాళ్ళు ఫా ను అనుసరించడం ద్వారా తమ సాధన పురోగమనం చేసుకునే అవకాశాన్ని కల్పించడం కోసం. ఫా బోధించే అదే సమయంలో, మేము ఒక మానవుడిగా ఉండడం అనే దాని యొక్క సూత్రాలు కూడా వివరించాము, మరియు ఆశించేది ఏమిటంటే ఈ తరగతి తరువాత కృషి సాధన చేయడానికి ఈ *దాఫా* ను అనుసరించలేక పోయినా గాని, మీరు కనీసం ఒక మంచి మనిషిగా అయినా ఉండగలరు అని. ఇది మన సమాజానికి లాభదాయకం అవుతుంది. నిజానికి, ఒక మంచి మనిషిగా ఎలా ఉండాలి అనేది మీకు ఇప్పటికే తెలుసు. ఈ తరగతి తరువాత, మీరు ఒక మంచి మనిషిగా ఉంటారు.

ఫా బోధించే క్రమంలో, సాఫీగా సాగని విషయాలు కూడా ఉన్నాయి, మరియు విభిన్నమైన రకాల ఎంతో అపారమైన అడ్డంకులు వచ్చాయి. ఆతిథ్యం ఇచ్చిన సంఘాలయొక్క అద్భుతమైన సహాయం, విభిన్నమైన వృత్తుల్లో ఉన్న కార్య నిర్వహణాధికారులు, మరియు సదస్సు ఉద్యోగుల యొక్క ప్రయత్నాల కారణంగా, మన తరగతులు మంచి సఫలం అయ్యాయి.

నేను ప్రసంగాల్లో చెప్పింది అంతా అందర్నీ కృషి సాధన ఉన్నత స్థాయిలలో చేసేందుకు మార్గదర్శకం చేయడం కోసమే. గతంలో, ఎవ్వరూ ఈ విషయాలు తమ ఉపదేశంలో బోధించలేదు. మేము ఏదైతే బోధించామో అది ఎంతో స్పష్టమైనది మరియు ఆధునిక శాస్త్ర జ్ఞానాన్ని మరియు మానవ శరీరంయొక్క ప్రస్తుత శాస్త్రాన్ని మిశ్రమం చేయబడింది. దీనికి అదనంగా, ఏదైతే బోధించబడిందో అది ఎంతో ఉన్నతమైన స్థాయిలోది. అది ప్రాథమికంగా భవిష్యత్తులో అందరు ఫా ను స్వచ్ఛంగా పొందేందుకు మరియు కృషి సాధన ద్వారా ఆరోహణ చేయడానికి ఉద్దేశించి చేయబడింది – ఇది నా ఉద్దేశం. ఫా ను మరియు *గొంగ* బోధించే క్రమంలో, ఎంతో మందికి ఫా అనేది చాలా బాగా అనిపించింది, కాని దాన్ని అనుసరించడం అనేది చాలా కష్టం అనిపించింది. నిజానికి, అది కష్టమో లేక కాదో అనేది ఆ వ్యక్తి మీద ఆధారపడి ఉంటుందని నేను అనుకుంటాను. ఒక మామూలు మనిషికి ఎవరైతే కృషి సాధన చేయకూడదు అని అనుకుంటాడో, అతడికి కృషి సాధన అనేది మరీ కష్టం, అర్థం కానిది, లేక అసంభవమైనదిగా అనిపిస్తుంది అంతే. ఒక మామూలు మనిషిగా, అతడు కృషి సాధన చేయకూడదు అనుకుంటున్నాడు మరియు దీన్ని చాలా కష్టతరమైనది గా కనుగొంటాడు. *లావో జు* అన్నారు: "ఒక తెలివైన వ్యక్తి ఫా వినినప్పుడు, ఈ వ్యక్తి పట్టుదలగా సాధన చేస్తాడు. ఒక సగటు మనిషి దీన్ని వినినప్పుడు, ఈ వ్యక్తి దీన్ని అప్పుడప్పుడూ సాధన చేస్తాడు. ఒక మూర్ఖపు వ్యక్తి దీన్ని వింటే, ఈ వ్యక్తి దాన్ని గురించి బిగ్గరగా నవ్వుతాడు. ఈ వ్యక్తి దీన్ని గురించి బిగ్గరగా నవ్వకపోతే, అది ధావొ కాదు." ఒక స్వచ్ఛమైన సాధకుడికి ఇది చాలా తేలిక అని నేను చెప్పగలను మరియు చేరుకోడానికి ఏదో మరీ ఎత్తు కూడా కాదు. నిజానికి, అనేకమంది దీర్ఘకాల సాధకులు ఇక్కడ కూర్చున్న వాళ్ళు లేక ఇక్కడ లేని వాళ్ళు ఇప్పటికే వాళ్ళ కృషి సాధనలో చాలా ఉన్నతమైన స్థాయిలకి చేరుకున్నారు. నేను మీకు అలా చెప్పలేదు, లేకపోతే మీరు ఏదైనా ఒక బంధం అభివృద్ధి చేసుకుంటారో లేక విరామంగా తయారు అవుతారో అని. అది మీ యొక్క

గొంగ్ పాటవంయొక్క అభివృద్ధిపై ప్రభావం చూపిస్తుంది. ఒక నిజంగానే - పట్టుదల ఉన్న సాధకుడిగా, ఒకరు ప్రతి దాన్ని భరించగలిగి మరియు రకరకాల స్వంత-ప్రయోజనాల ముందు ఎటువంటి బంధాన్ని అయినా విడిచిపెట్టడం గాని లేక తేలిగ్గా తీసుకోడం గాని చేయగలరు. ఒకరు దీన్ని చెయ్యగలిగినంత కాలం, అది కష్టంగా ఉండదు. ఆ మనుషులు ఈ విషయాలను వదులుకోలేరు కాబట్టి దాన్ని కష్టం అనుకుంటారు. కృషి సాధన అనేది దానికదే కష్టం కాదు, మరియు ఒకరి స్థాయిని ఉన్నతికి తీసుకుని వెళ్లడం అనేది దానికి అదే కష్టం కాదు. ఇది ఎందుకంటే వాళ్ళు తమ మానవ నైజాన్ని వదులుకోలేరు కాబట్టి దాన్ని కష్టం అని అంటారు. ఇది ఎందుకంటే వ్యవహారిక లాభం ముందు దేన్నైనా త్యజించడం అనేది చాలా కష్టం కాబట్టి. లాభాలు కళ్ళ ముందే కనబడుతుంటాయి, అందుకే మీరు ఈ బంధాలు ఎలా త్యజించగలరు? వాస్తవానికి దీని కారణంగానే ఒకరు దీన్ని కష్టంగా తలుస్తారు. ఒక పరస్పర సంఘర్షణ జరిగినప్పుడు, మీరు సహన గుణాన్ని సాధన చేయలేకపోతే లేక దాంతో వ్యవహరించడంలో మిమ్మల్ని మీరు ఒక సాధకుడిగా చూసుకోకపోతే, అది అంగీకరించరానిది అని నేను అంటాను. గతంలో నేను కృషి సాధన చేసినప్పుడు, ఎంతోమంది గొప్ప గురువులు నాకు ఈ మాటలు చెప్పారు, వాళ్ళు ఇలా చెప్పారు: "ఎప్పుడైతే భరించడానికే కష్టంగా ఉందో, నువ్వు భరించగలవు. ఎప్పుడైతే చేయడం అసంభవమో, నువ్వు అది చేయగలవు." నిజానికి, అది అలాగే ఉంటుంది. ఇంటికి తిరిగి వెళ్లిన తరువాత మీరు దాన్ని ఎందుకు ప్రయత్నించకూడదు. మీరు ఒక నిజమైన కష్టాన్ని లేక ఇబ్బందిని అధిగమిస్తున్నప్పుడు, మీరు ప్రయత్నించి చూడండి. దాన్ని భరించడం కష్టం అనిపించినప్పుడు, భరించడానికి ప్రయత్నించండి. అది అసంభవం అనిపించినప్పుడు మరియు అది అసంభవం అని చెప్పబడినప్పుడు, దాన్ని ప్రయత్నించి చూడండి అది సంభవమేనా అని. మీరు నిజంగానే అది చేయగలిగితే, మీరు వాస్తవంగానే: "నీడ ఇచ్చిన విల్లో వృక్షాలను దాటిన తరువాత, అక్కడ ముందు ఆకర్షణీయమైన పుష్పాలు మరియు ఇంకొక గ్రామం ఉంటుంది" అని కనుగొంటారు!

నేను అంతగా మాట్లాడాను కాబట్టి, అన్ని విషయాలు ప్రస్తావించబడిన కారణంగా అందరికి అది గుర్తు ఉంచుకోడం కష్టంగా ఉంటుంది. నేను ముఖ్యంగా కొన్ని ఆవశ్యకతలు ఏర్పరుస్తాను: భవిష్యత్తు కృషి సాధనలో మీరందరూ మిమ్మల్ని మీరు సాధకులుగా చూసుకుంటారని మరియు నిజంగానే మీ కృషి సాధన కొనసాగిస్తారని నేను ఆశిస్తున్నాను. దీర్ఘకాల సాధకులు మరియు కొత్త సాధకులు ఇద్దరూ దాఫా లో కృషి సాధనను చేయగలిగి దాంట్లో సఫలత సాధించగలరని ఆశిస్తున్నాను! అందరూ ఇంటికి వెళ్లిన తరువాత అతడు లేక ఆమె యొక్క సమయాన్ని ఉత్తమంగా ఉపయోగించి స్వచ్ఛమైన కృషి సాధన చేస్తారని నేను ఆశిస్తున్నాను.

.....

ఉపరితలం మీద, జువాన్ ఫాలున్ భాష విషయానికి వస్తే లక్షణంగా ఉండదు. ఇది ఆధునిక వ్యాకరణాన్ని కూడా అనుసరించక పోవచ్చు. నేను దాఫా యొక్క ఈ పుస్తకాన్ని కూర్చడానికి ఆధునిక వ్యాకరణాన్నే ఉపయోగిస్తే, ఏమైనప్పటికీ, ఈ పుస్తకం యొక్క భాష నిర్మాణ క్రమం మంచి ప్రమాణాలు కలిగి ఉండి లక్షణంగా ఉన్నా గాని ఒక తీవ్రమైన సమస్య తలఎత్తగలదు, అది ఒక ఇంకా ప్రగాఢమైన మరియు ఉన్నతమైన సారాంశాన్ని ఇముడ్చుకోలేదు. ఇది ఎందుకంటే ఆధునికమైన, మరియు ప్రామాణికరణం చేయబడ్డ పదజాలం దాఫా యొక్క మార్గదర్శకాన్ని విభిన్నమైన ఉన్నతమైన స్థాయిలలో మరియు ఫా యొక్క సాక్షాత్కారాన్ని ప్రతి స్థాయిలోను వ్యక్త పరచలేదు: లేక అది సాధకుల యొక్క *టెన్ టీ* మరియు *గొంగ్* యొక్క రూపాంతరాన్ని, లేక ఇతర అటువంటి మౌలికమైన మార్పులను తీసుకురాలేదు.

.....

లీ హోంగ్ జీ

జనవరి 5, 1996

పద పట్టిక

ఆహ్ క్యు Ah Q — ఒక చైనీయ నవలలో ఒక మూర్ఖుడూ లేక అమాయకుడు అయిన పాత్ర.

అర్హతుడు Arhat — బుద్ధ పాఠశాలలో ఫల సిద్ధత కలిగి ఉన్న ఒక జ్ఞానోదయం పొందిన జీవి మరియు ఎవరైతే ఈ "ముల్లోకాలను" అధిగమించారో.

సహాయక ఆత్మ — ఒకరి రెండవ ఆత్మ(లు); సహాయక చైతన్యం.

అసురులు(*asura*) — "అపకార బుద్ధి గల ఆత్మ" (సంస్కృతం నుండి).

బాయ్ హ్వే (buy-hway) — ఒకరి తల శిఖరంమీద ఉన్న ఆక్యుపంక్చర్ బిందువు.

బెన్ టీ *benti* (bun-tee) — ఒకరి భౌతిక శరీరం మరియు ఇతర పరిమాణాల్లో ఉన్న శరీరాలు.

బ్యన్ చుయె (Bian Que) — చైనీయ వైద్య చరిత్రనుండి ఒక పేరు-గాంచిన వైద్యుడు.

పెద్ద తామర పుష్ప చేతి ముద్ర Big Lotus Flower Hand Sign — ప్రాణ ప్రతిస్థాపన కొరకు ఒక చేతి ముద్ర.

బీగూ(bee-goo) — "ఆహారధాన్యాల వికర్షణ"; ఆహారం మరియు నీటినుండి ఉపవాసానికి ఒక ప్రాచీనమైన పదం.

బోధిసత్వ Bodhisattva — బుద్ధ పాఠశాలలో ఫలసిద్ధి ఉన్న జ్ఞానోదయం పొందిన జీవి, అర్హతుని కంటే పైన కాని తథాగత కంటే తక్కువ స్థాయి.

బోధిసత్వ అవలోకితేశ్వర(Bodhisattva Avalokitesvara) — ఆమెయొక్క దయా గుణానికి ప్రసిద్ధిగాంచింది, ఈమె సంపూర్ణానంద స్వర్గంలో ఇద్దరు పెద్ద బోధిసత్వల్లో ఒకరు.

మార్పులయొక్క గ్రంథం Book of Changes — (క్రి. పు.1100 – క్రి. పు.221) జౌ సామ్రాజ్య కాలానికి చెందిన ఒక పురాతనమైన చైనీయ భవిష్య దర్శనానికి సంబంధించిన గ్రంథం.

ట్సా ట్సావ్(Cao cao)(tsaow-tsaow) — మూడు రాజ్యాల్లో ఒక దాని యొక్క చక్రవర్తి(220 A.D.-265 A.D.)

దివ్య నేత్రం Celestial Eye — "మూడో నేత్రంగా" కూడా మనకు తెలుసు.

చాంగ్ చున్ Changchun (chahng-choon) — జీలిన్ ప్రదేశంయొక్క రాజధాని నగరం.

చోంగ్ చింగ్ (chong-ching) — నైరుతి చైనాలో అత్యంత జనసాంద్రత గల నగరం.

దాజీ Da Ji (dah jee) — శాంగ్ సామ్రాజ్యానికి (1765 B.C.-1122 B.C.) సంబంధించిన ఆఖరి సామ్రాట్ యొక్క క్రూరమైన ఉంపుడుగత్తె. ఆమె ఒక నక్కయొక్క ఆత్మచేత ఆవహించబడింది అని నమ్ముతారు మరియు శాంగ్ సామ్రాజ్యం యొక్క వినాశనానికి కారణం అయ్యింది.

దాఫా Dafa (dah-fah) — "మహత్తర ధర్మం" లేక "మహత్తరమైన మార్గం"; సూత్రాలు.

దన్ *dan* (dahn) — ఇతర పరిమాణాల నుండి సేకరించబడ్డ, కృషి సాధకుడి శరీరంలో ఉన్న శక్తి సమూహం.

దన్ *జింగ్* Dan Jing(dahn jing), **ధావో జంగ్** Tao Zang(daow zang) — కృషి సాధన కొరకు సాంప్రదాయకమైన చైనీయ ప్రతులు.

దన్ త్యెన్ *dantian* (dahn-tyen) — "దన్ యొక్క క్షేత్రం"; పొత్తి కడుపు కింది భాగం.

డ *de* (duh) — "సద్గుణం," "సుకృతం"; ఒక అమూల్యమైన తెల్లని పదార్థం.

ధర్మం (Dharma) — బుద్ధ శాక్యముని యొక్క బోధనలు.

ధర్మం అంతమయ్యే కాలం Dharma-ending Period — బుద్ధ శాక్యముని ప్రకారం, ఆయన మరణించిన అయిదు వందల సంవత్సరాల తరువాత ధర్మం-అంతమయ్యే కాలం ఆరంభం అవుతుంది, ఆ తరువాత ఆయన ధర్మం ఇకపై మనుషులను రక్షించలేదు.

వజ్ర సూత్రం Diamond Sutra — బౌద్ధమతంలో ఒక ప్రాచీనమైన గ్రంథం.

"ఎద్దు కొమ్ములోకి తవ్వడం" "digging into a bull's horn" — ఇక ముందుకు వెళ్ళలేని మార్గం గుండా ప్రయాణం చేసే ప్రక్రియను వివరించే చైనీయ ఒక పదం.

డింగ్ *ding*(ding) — ఒక శూన్య స్థితిలో ఉన్నా గాని స్పృహలో ఉన్న మానసిక స్థితి.

ఎనిమిది మంది దేవతలు — చైనీయ చరిత్రలో ప్రసిద్ధి గాంచిన ధావో లు.

ఎనిమిది ట్రయాగ్రాంలు Eight Triagrams — మార్పులయొక్క గ్రంథం నుండి, ఒక చరిత్ర పూర్వ విపుల చిత్రం ప్రకృతి యొక్క మార్పుల క్రమాన్ని వెల్లడి చేస్తాయని నమ్మబడుతుంది.

శక్తి వాహకాలు energy channels — చైనీయ వైద్యంలో, అవి శక్తిని ప్రసరణం కోసం ఒక సంక్లిష్టమైన వ్యవస్థను ఇముడ్చు కొన్న ఛి యొక్క వాహకాలు అని చెప్పబడతాయి.

అమే పర్వతం(uh-may) Mount Emei అనేది *లింగ్ యూన్* నుండి ఒక వెయ్యి మైళ్ల దూరం ఎక్కడైతే ఆ భావి ఉందో అక్కడ ఉంది.

ఫా Fa – బుద్ధ పాఠశాలలో ధర్మము మరియు సూత్రాలు.

ఫాషన్ *fashen* (fah-shun) — "ధర్మ దేహం"; *గొంగ్* మరియు ఫా చేత తయారు చేయబడిన ఒక శరీరం.

ఫంగ్ ష్వే *fengshui* (fung-shway) — చైనాదేశపు వాస్తు, భూమి యొక్క సమతల ముద్రణ యొక్క సాధన.

పంచ భూతములు Five Elements — లోహం, చెక్క, నీరు, అగ్ని, మరియు భూమి.

ఫలసిద్ధి Fruit Status — బుద్ధ పాఠశాలలో ఒకరు సాధించిన స్థాయి, ఉదా; అర్హత, బోధిసత్వ, తథాగత, మొదలగునవి.

ఫూ టూ Fu Tu — "బుద్ధ" కోసం సాంప్రదాయకమైన చైనీయ పదం.

ఫో టో Fo Tuo — "బుద్ధ" కోసం సాంప్రదాయకమైన చైనీయ పదం.

గొప్ప సాంస్కృతిక విప్లవం Great Cultural Revolution — సాంప్రదాయక విలువలను మరియు సంస్కృతిని తూలనాడే కమ్యూనిజానికి సంబంధించిన ఒక రాజకీయ ఉద్యమం(1966-1976).

గొంగ్ (*gong*) — 1. కృషిద్వారా వచ్చే శక్తి ; 2. ఒక సాధన అటువంటి శక్తి కృషి చేసేది.

గొంగ్ షన్ *gongshen* (gong-shuhn) — *గొంగ్* చేత తయారు చేయబడిన శరీరం.

గొప్ప జేడ్ చక్రవర్తి Great Jade Emperor — చైనీయ పురాణాల్లో, ముల్లోకాలను పర్యవేక్షించే దేవుడు.

గ్వాన్డింగ్ *guanding* (gwan-ding) — ఒకరి తల మకుటంలోకి శక్తిని ధార పోయడం; ఆరంభ ఆచార కాండ.

గ్వాంగ్ డోంగ్ (gwang-dong) — దక్షిణ చైనాలో రెండు రాష్ట్రాలు.

గ్వాంగ్‌షీ (gwang-shee) — దక్షిణ చైనాలో ఒక ప్రదేశం

గ్వేయ్ యాంగ్ (gway-yahng) — గ్వే జౌ ప్రాంతంయొక్క రాజధాని.

గ్వన్ యిన్ తెగ Guanyin (gwan-yeen) sect — "దయా గుణం గల దేవత", బోధిసత్వ అవలోకితేశ్వర పేరు మీద ఏర్పడిన ఒక మతపరమైన తెగ.

గ్వేయ్ జౌ(gway-jhoe) — నైరుతీ చైనా దేశపు ఒక ప్రాంతం.

హాన్(hahh) – చైనా ప్రజలయొక్క అధిక సంఖ్యాక జాతీయత.

హాన్ షిన్ Han Xin(hahn-sheen) — లియుబాంగ్ యొక్క ప్రధాన సైన్యాధిపతి.

హ చ(huh-chuh) — "నదిలో ప్రయాణం చేసే ఒక వాహనం."

హగూ*hegu* (huh-goo) point — చేతి వెనుక భాగాన ఉన్న ఒక ఆక్యుపంక్చర్ బిందువు, చూపుడు వేలు బొటన వేలుకు మధ్య ఉన్నది.

హ తూ(huh-too) — ఒక చరిత్ర పూర్వ విపుల చిత్రంగా, ఇది ప్రకృతి యొక్క గమనంలో వచ్చే మార్పులను వెల్లడి చేస్తుంది.

హీనయానం Hinayana — "చిన్న వాహన బౌద్ధమతం."

హ్వాటో (hwa-twoah) — చైనీయ వైద్య చరిత్రలో ఒక పేరు-గాంచిన వైద్యుడు.

హ్వే యిస్ (hway-yeen) — మూలాధార బిందువు యొక్క మధ్య ప్రాంతంలో ఒక ఆక్యుపంక్చర్ బిందువు (ఒకరి జననాంగం మరియు మల ద్వారానికి మధ్యనున్న ప్రదేశం)

హున్(huhn) — బుద్ధ మతంలో నిషిద్ధమైన ఆహారం.

మూడు లోకాలలోని-ఫా In-Triple-World-Fa — బౌద్ధమతం ఒకరు మూడు లోకాలలోని-ఫా కృషిని లేక ముల్లోకాలను అధిగమించకపోతే ఒకరు తప్పకుండా సంసార చక్రాన్ని(పునర్జన్మ చక్రం) కొనసాగించాలని నమ్ముతుంది.

దేవతలయొక్క పదవి ఆరోహణ (Investiture of the Gods) — ఒక ప్రాచీన చైనీయ కాల్పనిక సాహిత్యం.

ఇనుప ఇసుక అర చేయి, సినబార్ అర చేయి, వజ్రుని కాలు, అర్హతుని పాదం - Iron Sand Palm, Cinnabar Palm, Vajra Leg, Arhat Foot — చైనీయ యుద్ధ కళల నైపుణ్యాలు.

జ్యంగ్ జుయా (jyang dzz-yah) — దేవతలయొక్క పదవి ఆరోహణ (Investiture of the Gods)లో ఒక పాత్ర.

జీగోంగ్ (jee-gong) — ప్రసిద్ధి గాంచిన బౌద్ధ సాధువు దక్షిణ సాంగ్ సామ్రాజ్యంలో(1127 A.D.-1279 A.D.).

జీనాస్ (jee-nahn) — షన్ డోంగ్ ప్రాంతంయొక్క రాజధాని.

కల్ప *kalpa* — రెండు వందల కోట్ల సంవత్సరాలు ఉండే ఒక కాల సమయం; ఇక్కడ ఈ పదం ఒక సంఖ్యగా ఉపయోగించబడుతుంది.

కర్మ – గడిచిన కాలంలో చేసిన తప్పుడు పనుల పర్యవసానంగా ఏర్పడిన ఒక నల్లని పదార్థం.

మహిళా రాణీ మాత Lady Queen Mother — చైనీయ పురాణాల్లో, మూడు లోకాల్లో అత్యున్నతమైన-స్థాయి మహిళా దేవత.

లావో జు(డ్జు) Lao Zi(laow-dzz) — ధావో పాఠశాలయొక్క సంస్థాపకుడు మరియు ధావో డ జింగ్ (ధావో ట చింగ్) యొక్క రచయత, మరియు చైనాలో క్రి. పు. 5వ లేక 4వ శతాబ్దంలో జీవించి బోధనలు చేసేవాడు అని నమ్మబడుతుంది.

లావోగోంగ్ *laogong* (laow-gong) point — అర చేతి మధ్యలో ఉన్న ఒక ఆక్యుపంక్చర్ బిందువు.

ఆఖరి ఉపద్రవం Last Havoc — కృషి సాధకుల సమాజంలో ఈ విశ్వానికి మూడు విడతలుగా వికాసాన్ని కలిగి ఉంటుందని నమ్ముతారు (మొదటి ఉపద్రవం, మధ్య ఉపద్రవం, చివరి ఉపద్రవం), మరియు ఇప్పుడు చివరి ఉపద్రవంయొక్క ఆఖరి కాలం నడుస్తుంది.

లే ఫంగ్ Lei Feng(lay fung) — 1960లో చైనీయ నైతిక ఉదాహరణం.

లీ *li* (lee) — దూరానికి చైనా దేశపు ప్రామాణికం (=0.5 కి. మీ). చైనా దేశంలో, ఎంతో ఎక్కువ దూరాన్ని వర్ణించడానికి సాధారణంగా "108 వేల లీ" అని సంబోధించడం జరుగుతుంది.

లీ షీ జున్ (lee shr-jun) – చైనీయ వైద్య చరిత్రలో ఒక పేరు-గాంచిన వైద్యుడు.

లియన్ హ్వాస(l'yen-hwa-szz) — బుద్ధ శాక్యముని యొక్క ప్రధానమైన పదిమంది ఆడ శిష్యులలో ఒకతె.

లియు బాంగ్ Liu Bang(leo bahng) — హాన్ సామ్రాజ్యం(206 B.C.-23 A.D.)యొక్క సామ్రాట్ మరియు స్థాపకుడు.

ల్యు డోంగ్‌బిన్(lyu dong-bin) — ధావో పాఠశాలలో ఎనిమిదిమంది దేవతల్లో ఒకరు.

లో షు(luoa-shew) — ప్రాచీన చైనా దేశంలో ప్రత్యక్షమైన చరిత్ర పూర్వ విపుల చిత్రాలు మరియు అవి ప్రాకృతిక గమనంలో మార్పుని సూచిస్తుంది.

మా జాంగ్ – చైనా దేశంలో నలుగురు మనుషులు కలిసి ఆడే ఒక ఆట.

మహాయాన Mahayana — "మహా వాహనం బౌద్ధమతం".

మావ్ యు(maow-yo) — శరీరంలో యింగ్ మరియు యాంగ్ ప్రక్కలకు మధ్యనున్న సరిహద్దు రేఖ.

పాల తెలుపు శరీరం milky white body — శుద్ధి చేయబడ్డ ఛి లేని ఒక శరీరం.

మింగ్ సామ్రాజ్యం the Ming Dynasty — చైనా చరిత్రలో 1368 A.D.మరియు 1644 A.D. ల మధ్యకాలం.

మింగ్ మెన్ *mingmen* (ming-muhn) point *మింగ్* మెన్ బిందువు — నడుముయొక్క కింది భాగములో *ఉన్న* ఆక్యుపంక్చర్(acupuncture) బిందువు

మోడింగ్ (mo ding) - కొంతమంది *ఛిగొంగ్* గురువుల ప్రకారం ఒకరి తలను స్పర్శించి వాళ్ళకి శక్తిని ఇవ్వడం.

మూజ్యేన్ ల్యేన్ (moo-j'yen-l'yen) — బుద్ధ శాక్యముని యొక్క ప్రధానమైన పదిమంది మగ శిష్యులలో ఒకడు.

భౌతికవాదము materialism — కేవలం భౌతిక పదార్థం దాని యొక్క ప్రక్రియలు మరియు గమనం అనేదే వాస్తవం అని; ఈ విశ్వంలో ప్రతి దాన్ని, మనోభావాలు మరియు ఆలోచనలతో పాటు కలుపుకొని, అన్నిటినీ భౌతిక ధర్మాల ద్వారా వివరించవచ్చు అని నమ్మే ఒక తార్కిక సిద్ధాంతం.

నాన్‌జింగ్ Nanjing(nahn-jing) — జియాంగ్‌సూ ప్రదేశం యొక్క రాజధాని.

నిర్వాణము nirvana — (సంస్కృతం నుండి) ఈ భౌతిక దేహం లేకుండా ఈ మానవ లోకం నుండి నిష్క్రమించడం, బుద్ధ శాక్యముని పాఠశాలలో కృషిని పూర్తిచేసే పద్ధతి.

నీవస్ భవనం *niwan*(nee-wahn) palace సుషుమ్న నాడి — సుషుమ్న నాడియొక్క ధావో మతానికి సంబంధించిన పదం.

ప్రథమ ఆత్మ Primordial Spirit — ఇది ప్రధమ ఆత్మ గాను (జు యుయన్ షన్) మరియు సహాయక ఆత్మ(ఫు యుయన్ షన్)గాను తిరిగి విభజన చేయబడుతుంది. చైనీయ సాంప్రదాయక ఆలోచనల్లో, శరీరంలో అనేకమైన ఆత్మలు ఉంటాయని నమ్మబడుతుంది, కొన్ని నిర్దిష్ట ప్రక్రియలను మరియు కార్యక్రమాలపైన ఆధిపత్యాన్ని వహిస్తూ(ఉదాహరణకు, చాలామంది కాలేయంలో ఒక ఆత్మ నివసిస్తూ దాని కార్యక్రమాలపైన ఆధిపత్యం వహిస్తుందని నమ్మే వాళ్ళు).

పరిశుద్ధమైన తెల్లని శరీరం – పీ జియాన్ ఫా కృషి సాధనలో అత్యున్నతమైన స్థాయిలో ఉండే ఒక పారదర్శకమైన దేహం.

ఛి *qi* (chee) — చైనీయ సంస్కృతిలో, ఇది "ప్రాణ శక్తిగా" నమ్మబడుతుంది; *గొంగ్* తో పోలిస్తే, శక్తిలో తక్కువ స్థాయి స్వరూపం.

చ్యేస్ కుస్(chyen-kuhn) — భూమి - స్వర్గము.

చ్యేస్‌మెన్ — *బీజింగ్‌లో ఒకానొక* ప్రధానమైన దుకాణాల (షాపింగ్) ప్రదేశం.

ఛిగొంగ్ *qigong* (chee-gong) — ఛి లేక "మౌలిక శక్తిని" కృషి చేసే సాంప్రదాయకమైన చైనీయ వ్యాయామానికి ఒక స్వరూపం.

ఛిజీ *qijj* (chee-jee) — "శక్తి యంత్రాంగాలు."

ఛిమెస్ – Qimen (chee-mun) పాఠశాల — "అసాంప్రదాయకమైన పాఠశాల."

చిస్ హ్వే Qin Hui (chin hway) — దక్షిణ సొంగ్ సామ్రాజ్యంలో(1127 A.D.-1279 A.D.) రాజు దర్బార్ కు సంబంధించిన ఒక క్రూరమైన అధికారి.

చింగ్ డావ్ (ching-dow) — షన్ డోంగ్ ప్రదేశంలో ఒక సముద్రతీర నగరం.

చీచీహార్ (chee-chee-har) — ఈశాన్య చైనాలో ఒక నగరం.

రెస్ (Ren) – సహన శక్తి, ఓర్పు, సహనము.

సంపూర్ణ ఫలసిద్ధి Right Fruit — బుద్ధ పాఠశాలలో ఫలసిద్ధి స్థాయి.

శాక్యముని (Sakyamuni) — చారిత్రాత్మక బుద్ధుడు, గౌతమ సిద్ధార్థ.

సమాధి — బౌద్ధమతంలో పరవశంతో చేసే ధ్యానం.

సంసారం — బౌద్ధమతంలో పునర్జన్మ యొక్క ఆరు మార్గాలు. (ఒకరు పునర్జన్మ ద్వారా ఒక మానవునిగానో, ఒక జంతువుగానో, లేక పదార్థం యొక్క ఇతర స్వరూపాలు గానో మారవచ్చు.)

"ఒక శారీరక మూస మరియు కొలిమిని స్థాపించి మరియు ఔషధీయ మూలికలను ఉపయోగించడం దస్ తయారుచేయడానికి" – అంతర్గత రసవాదమునకు ధావో మతానికి సంబంధించిన ఉపమానము ("setting up a bodily crucible and furnace to make dan using gathered medicinal herbs"—Taoist metaphor for internal alchemy.)

షాస్(shan) – దయా గుణం, ఉదార గుణం, కరుణ.

షస్‌గన్ బిందువు *shangen* (shahn-ghun) point — ఒకరి కనుబోమల మధ్యనున్న ఒక ఆక్యుపంక్చర్ బిందువు.

షున్ *గొంగ్ బావ్* (shun gong-baow) — దేవతలయొక్క పదవి ఆరోహణలో (Investiture of the Gods) ఒక అసూయ పరమైన పాత్ర.

షెన్ షో Shenxiu (shuhn-shyo) — టాంగ్ సామ్రాజ్యంలో జెన్ బౌద్ధమత ఉత్తరాది పాఠశాలయొక్క స్థాపకుడు.

షిచన్ *shichen* (shr-chuhn) — రెండు గంటల సమయాన్ని సూచించే చైనీయ అంకం.

షిషెన్ (shr-shuhn) — ఒకరియొక్క ప్రధాన ఆత్మకు ధావో మతానికి సంబంధించిన ఒక పదం.

సున్ సి మ్యో – చైనా దేశపు వైద్య చరిత్రలో ఒక పేరు-గాంచిన వైద్యుడు.

సన్‌వుకొంగ్ — "కోతుల రాజు" గా పిలవబడే ప్రాచీన చైనీయ కాల్పనిక సాహిత్యం పశ్చిమానికి ప్రయాణం (Journey to the West) లో ఒక పాత్ర.

శ్రీవత్స *srivatsa* — "కాంతి చక్రం" సంస్కృతం నుండి, ఈ చిహ్నం 2,500 సంవత్సరాల పైచిలుకు కాలానిది మరియు గ్రీకు దేశం, పెరూ, భారత దేశం, మరియు చైనాయొక్క సాంస్కృతిక అవశేషాల నుండి వెలికి తీయబడింది. శతాబ్దాలుగా ఇది మంచి భాగ్యాన్ని సూచించింది, సూర్యుడికి ప్రాతినిధ్యం వహించింది, మరియు ఒక శుభసూచకంగా చూడబడింది.

ఆత్మల ఫలకం spirit tablet — పూర్వీకుల లేక ఇతర ఆత్మల పూజలకోసం ఇంట్లో స్థాపించబడిన చెక్క ఫలకం.

ఆధ్యాత్మిక నాగరికత spiritual civilization — ఇది సమకాలీన చైనాలో ఒక ప్రజాదరణ పొందిన ఒక పదం ఇది మనుషులను మానసికంగాను నైతికంగానూ ఉద్ధరించడాన్ని సూచిస్తుంది. చైనాలో ఇది "భౌతికవాద నాగరికతకు" వ్యతిరేక పదంగా ఉపయోగించబడుతుంది.

టైజీ Taiji(tie-jee) — ధావో పాఠశాలయొక్క చిహ్నం, పశ్చిమ దేశాల్లో "యిన్ - యాంగ్" చిహ్నంగా ప్రజాదరణ పొందింది."

టాయ్ యుయన్(Taiyuan) శాంక్షీ ప్రదేశంయొక్క రాజధాని నగరం.

టాంగ్ సామ్రాజ్యం Tang (tahng) Dynasty — చైనా చరిత్రలో అత్యంత భాగ్యవంత మైన యుగం (618 A.D.-907 A.D.).

టాంగ్ షన్ Tangshan (tahng-shahn) — హీబే ప్రదేశంలో ఒక నగరం.

తాంత్రిజం — బౌద్ధమతంలో ఒక రహస్య(గోప్యమైన)మైన కృషి మార్గం.

టాస్ జోంగ్ : tanzhong - ఇంచుమించు ఛాతీయొక్క నడుమ ఉన్న ఆక్యుపంక్చర్ (acupuncture) బిందువు.

ధావో(tao) — 1. "ధావో" గా కూడా పిలవబడుతుంది, ప్రకృతి మరియు ఈ విశ్వం యొక్క ప్రవృత్తికి ఒక ధావో మతానికి సంబంధించిన పదం; 2. ఈ ధావో సాధించిన ఒక జ్ఞానోదయం పొందిన జీవి.

తథాగత(Tathagata) — బుద్ధ పాఠశాలలో ఫలసిద్ధి కలిగి ఉండి బోధిసత్వ మరియు అర్హత లకు పై స్థాయిలో ఉన్న ఒక జ్ఞానోదయం పొందిన జీవి.

"పది దిక్కుల ప్రపంచం" "the world of ten directions" — బౌద్ధమతంలో ఈ విశ్వంయొక్క ఒక తలంపు.

త్యెన్ (tian) — "క్షేత్రం"

టియనాన్‌మెన్ (Tiananmen) — బీజింగ్ నగరంలో ఫోర్బిడెన్ సిటీ ముందు ఉన్న స్వర్గతుల్యమైన శాంతి ద్వారం.

టియన్ జి జ్వాంగ్ (tyen-dzz jwahng) — ధావో పాఠశాలలో ఒక విధమైన నిలబడి చేసే వ్యాయామం.

గురువు Teacher — (మాస్టర్ అని కూడా పిలుస్తారు) చైనాలో మర్యాదపూర్వకంగా బోధకుడిని సంబోధించే విధానం.

మూడు యిన్ మూడు యాంగ్ Three Yin and Three Yang — చేతులూ కాళ్లు రెండింటికి సంబంధించిన మూడు *యిన్* మరియు మూడు *యాంగ్*ల మధ్య రేఖలకు ఒక ఉమ్మడి నామం.

వూ హాన్ Wuhan (woo-hahn) — హూబే ప్రాంతం యొక్క రాజధాని.

వూవే *wuwei* (woo-way) — "క్రియ - లేనితనం", క్రియా శూన్యత, ఉద్దేశ్యం లేనితనం.

షీన్ జ్యాంగ్ Xinjiang (sheen-jyang) — వాయువ్య చైనాలో ఒక ప్రదేశం.

షింగ్‌మింగ్ గ్వెజీ (Xingming Guizhi) — కృషి సాధన కొరకు ఒక సాంప్రదాయకమైన చైనీయ పాఠ్య గ్రంధము.

షిన్ షింగ్ *xinxing* (shin-shing) — మనసు లేక హృదయం యొక్క స్వభావం: నైతిక ప్రవృత్తి.

యిన్ మరియు యాంగ్ *yin* (yeen) and *yang* (yahng) — ధావో పాఠశాల ప్రతి విషయము *యిన్* మరియు *యాంగ్* అనబడే పరస్పర వ్యతిరేక సామర్థ్యాలను కలిగి ఉంటుందని అవి పరస్పరంగా

ప్రత్యేకతను కలిగి ఉండి, అయినా ఒక దాని మీద ఒకటి ఆధారపడి ఉంటాయి, ఉదాహరణకు ఆడ (*యిన్*) మరియు మగ (*యాంగ్*).

యుయన్ *yuan* (yu-en) — చైనా దేశపు ద్రవ్యం (కరెన్సీ)యొక్క ఒక్క ఎకాంశం (సుమారుగా.= USD $ 0.12)

యూఝున్ *yuzhen* (yu-jhun) point *యూఝున్ బిందువు* — *తలకి వెనుక కింది భాగాన ఉన్న* ఆక్యుపంక్చర్ (acupuncture) బిందువు

జాంగ్ గ్వోలావ్ (Zhang Guolao) — ధావో పాఠశాలలో ఎనిమిది దేవతల్లో ఒకరు.

జెన్ (Zen) — సత్యము, సత్యసంధత్వం.

జెన్-షాన్-రెన్ (Zen-Shan-Ren) — సత్యనిష్టత-దయా గుణము—సహన శీలత.

ప్రథమ ఆత్మ Main Spirit — ఒకరి ప్రధానమైన ఆత్మ; మౌలికమైన జాగృతి.

జ్యయో కహ్ Zhuyou Ke (jew-yo kuh) — విన్నపము యొక్క సాధన.

"నిప్పు పుట్టించడం" "to produce fire" — "కృషి ఉన్మాదం" అనే ఇంకొక అర్థం గల ఒక చైనీయ పదం; దీన్ని ఇక్కడ ఉపమానం గాను మరియు శబ్దార్థం గాను రెండు విధాలుగా అర్థం చేసుకోవచ్చు.

"ఒక అమరజీవిని సాగనంపడంకన్నా ఆహ్వానించడమే తేలిక" — చైనా దేశంలో సాధారణంగా ఒక పరిస్థితి ఎందులోనైతే పడడం తేలిక బయటపడడం కష్టమో దాన్ని వర్ణించడానికి ఉపయోగించబడుతుంది.